వేదాంగాలు

నిఘంటువు

శబ్దార్ధ చంద్రిక


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2990100061788

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శబ్దార్థచంద్రిక

అను

ఆంధ్రనిఘంటువు

మహాకాళి సుబ్బారాయనిచే

వ్రాయఁబడినది.

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ

ప్రకటితము.

1942.

పీఠిక

నేను 1893-వ సంవత్సరమునందు చిన్న తెనుఁగు నిఘంటు వొకదానిని శబ్దార్థ చంద్రిక యని పేరిడి ప్రచురపఱచియుంటిని. ముద్రితములైన వేయిప్రతులును ఒక సంవత్సరకాలమునకు లోపుగానే వెలపోయి యుండుటచేత నంతకంటె పెద్దదగు నొకనిఘంటువును సిద్ధముచేయుట యగత్యమని తలఁచి దయతోఁడఁ గొందఱు పత్త్రికాధిపతులు మొదలగువారు దయచేసిన యభిప్రాయముల ననుసరించి దానియందుఁ గల లోపములను సవరణచేయుచు గ్రంథము పెద్దదిగఁ జిరకాలముక్రిందటనే వ్రాసియు ద్రవ్యాభావముచే వెంటనే యచ్చొత్తింపఁ జాలనైతిని. కొంతకాల మైనపిమ్మట చెన్నపట్టణములోని శ్రీ వేమూరు వేంకటకృష్ణమసెట్టి కంపెనీవారు నాతోఁ గొన్ని యేర్పాటులు చేసికొని దీనిని 1905-వ సంవత్సరములో ముద్రించిరి.

వారు ముద్రించిన రెండువేలప్రతులు సుమారు 5 సంవత్సరములకాలములో వెల పోయినవి. మరల మూఁడవసారి యచ్చొత్తించుటకై రెండవసారి ముద్రణమునకై యేర్పఱచుకొన్న యేర్పాటుప్రకారము ముద్రింపవలసిన దని వారిని వేఁడగా వారు తమకు స్వంతపను లధికముగా నున్న వనియు, నీపనిని చేయఁబూనుకొనఁజాలమనియు వ్రాత్రుచ్చిరి. మరల కొంతకాల మైనపిమ్మటనయితము నేను స్వంతముగా నచ్చు వేయించుకొనఁ జాలను గనుక మెసర్సు వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు వారి కీ గ్రంథవిషయమైన సర్వస్వాతంత్ర్యముల నమ్మి వారిచే దీనిని 1913-వ సంవత్సరములో ముద్రించితిని.

ఈ గ్రంథమును సిద్ధముచేయుటలో నాకీక్రిందినిఘంటువులు విశేషసహాయ మొసఁగె నని కృతజ్ఞతతో నొప్పుకొనుచున్నాఁడను.

1. 'Vamana Shivaram Apte's Sanskrit-English Dictionary, 2. Arthur A. Macdonell's Sanskrit-English Dictionary, 3. Brown's Telugu-English Dictionary, 4. బ్రహ్మశ్రీ బ. సీతారామాచార్యులవారిచే రచింపఁబడిన శబ్దరత్నాకరము, 5. ఆంధ్రపదపారిజాతము, 6. ఆంధ్రభాషార్ణవము, 7. ఆంధ్రదీపిక, 8. దేశ్యనామార్థకోశము, 9. అమరకోశము, 10. నానార్థనిఘంటువు, 11. శబ్దార్థకల్పతరువు, 12. అగస్త్యశబ్దసంగ్రహము, 13. ద్విరూపకోశము, 14. వేంకటేశాంధ్రము, 15. ఆంధ్రనామశేషము, 16. లక్ష్మీనారాయణీయ మను శుద్ధాంధ్ర ప్రతిపదార్థపర్యాయపదనిఘంటువు.

గ్రంథనియమములు.

---

1. క్ష అను నక్షర మాదియందుఁ గల పదములు క అను నక్షరముతోఁ జేరి వచ్చు నచ్చులును హల్లులును అయిన పిమ్మట వ్రాయఁబడి యున్నవి.

2. ళకార యుక్తపదములు అనఁగా దళము, నళ, వళులు మొదలగునవి యాయాయక్షరముల కడపట వ్రాయఁబడి యున్నవి.

3. క్రియాపదములకు ధాతురూపములును, నామపదములకుఁ బ్రథమైకవచన రూపములును మాత్రము వ్రాయఁబడెను.

4. బాలురు సులభముగ సమాసార్థములను గ్రహింపలేని సామాన్య సమాసపదములుసయితము వ్రాయఁబడియున్నవి.

5. సంస్కృతము అనఁగా తత్సమము, తద్భవము, దేశ్యము, గ్రామ్యము వీని కాయాయి సంజ్ఞలు స. త. దే. గ్రా. ఈవిధముగా ప్రతిపదాంతమందు వ్రాయఁబడియున్నవి. అన్యదేశ్యపదములు గ్రామ్యములలోఁ జేర్పఁబడినవి గాన వానికిఁ బ్రత్యేకముగ గుఱుతు వ్రాయఁబడదు.

6. లింగములును, అంతములును వ్రాయక విడిచిపెట్టితిని.

7. రూపాంతరములు గల శబ్దములు సాధ్యమైనమట్టుకు వాని మొదటిరూపము దగ్గఱనే వ్రాయఁబడియెను.

8. అర్థభేదమును గలిగించు బహువచనరూపములు అవి వ్రాయవలసిన తావుల యందు వ్రాయఁబడియెను.

9. బాలురకుఁ జక్కఁగఁ దెలియుటకై అర్థములు తఱచుగ వాఁడుకపదముల తోడను సంధిలేకయు వ్రాయఁబడి యున్నవి.

10. వ్యాజ్యెము మొదలగు కొన్ని అచ్చ తెలుఁగుపదములు వాడుకలో వ్యాజ్యము అనియున్నను నిఘంటువులలో వ్రాయఁబడిన రీతిని పైయట్లు వ్రాసితిని. కాళా గజ్జ మొదలగు కొన్ని పదములను వాడుకలో నెట్లు వినుచున్నామో అట్లు వ్రాసితిని.

11. సంపుటము మొదలగు కొన్ని పదములకు అర్థము స్పష్టమగుటకై కడపట వాల్యూమ్ అనియు మిగుల సామాన్యములగు కొన్ని యింగ్లీషుపదములు అక్కడక్కడ నిదే యుద్దేశముతోఁ దెలుఁగక్షరములతో వ్రాయఁబడియున్నవి.

12. దేశమందలివాడుకనుబట్టి బాణలి, బూరెలమూఁకుడు మొదలైనవి అర్థములుగాఁగలచోట్ల రెండు పదములును వ్రాయఁబడి యున్నవి.

13. వండుచు మొదలగు శత్రర్థక చువర్ణకములను కొన్ని స్థలములయందు మాత్రము ఇట్లు చు అని వ్రాసి తక్కినచోట్ల వాడుకవలనఁ గనిపెట్టఁగలరని చు అని యిట్లు వ్రాసితిని.

14. కాగితమునకు కాకితము అనియు, జాగ్రత్తకు జాగ్రత అనియు, శోభకు శోభి అనియు, కుష్ఠకు కుష్ఠు అనియు, న్యాయతీర్పరి మొదలగు వాడుకలోని గ్రామ్య పదములును కొన్నిచోట్ల అర్థమునకై యుపయోగింపఁబడెను.

15. ఆవలు దీనికి ననేకచోట్ల ఆవాలు అని వ్రాయఁబడియున్నది.

16. క్రంప, క్రుళ్లు మొదలగువానికి, కంప, కుళ్లు మొదలగు రూపాంతరములు వ్రాయఁబడియున్నవి.

17. నెయ్యి, నేయి, నుయ్యి, నూయి, నెమలి, నెమిలి ఈమొదలైనవాని రెంటిలో నేదియో యొకరూపము ఉపయోగింపఁబడుచుండెను.

18. పుత్త్రుఁడు, పుత్త్రిక, పత్త్రిక మొదలయిన తకారద్విత్వశబ్దములు ద్విత్వము లేకుండ వ్రాయఁబడియెను. ఇట్టిచోట్ల నుచ్చారణలో భేదములేదు గనుక ఏకద్విత్వము గాని అనేకద్విత్వములుగాని నిరుపయోగములుగదా?

19. కొన్నిచోట్ల చిన్నమొక్కలను సయితము చెట్లు అని వాడవలసివచ్చెను.

20. పీకె, పీక, తీఁగె, తీఁగ ఇట్లు రూపాంతరములుగల శబ్దములకు అచ్చటచ్చట నేదియోయొకరూపము వాడఁబడుచుండెను.

21. చోఁప మొదలగు నిట్టి కొన్నిపదములకు అదేపదము నుపయోగించుచు అర్థవివరణము చేయఁబడియెను.

22. నాథుఁడు, నాధుఁడు, ఇట్లురెండురూపములున్నను విశేషముగా వాడుకలో నాధుఁడు అని వాడఁబడుచుండుటచే దాదాపుగా నన్నిచోట్లను అదేవిధముగ వ్రాయఁబడియెను.

23. జవాజిపిల్లి = సంకుపు. ఇట్టిచోట్ల వివరించిచెప్పుట అనగత్యము గనుక బాలురు తత్సమపదములను తెలిసికొనుటకు, కొన్నిచోట్ల పర్యాయపదములను దెలిసికొనుటకును మూలపదములకంటె కఠినమగునర్థపదములు కొన్నిచోట్ల వ్రాయఁబడియున్నవి.

24. అనేకచోట్ల బిళ్ల, బిల్ల, ఇట్టివి సమానార్థకములుగానే యుండును.

25. మూలపదములు తత్సమములుగా నున్నపుడు వీలైనమట్టుకు వాని తద్భవ రూపములను, తద్భవములుగా నున్నప్పుడు వాని తత్సమరూపములనుగూడ నంతమందు వ్రాసియున్నాను.

26. అర్థములు వ్రాయుటలో ననేకచోట్ల వ్యాకరణమునుబట్టి సంధి, సరళాదేశము, నకారాగమము మొదలైనవానిని బాలురును, వ్యాకరణము తెలియనివారును, గ్రహించుట కష్టమని విడిచిపెట్టితిని.

27. సాధ్యమైనమట్టుకు పదములకు నానార్థములు వ్రాయఁబడియున్నవి.

28. సామాన్యములగు సులభపదములకు సైతము అర్థములుగా పర్యాయపదములను, తద్భవపదములకు ప్రకృతులును, కొన్నిచోట్ల ప్రకృతులకు సైతము తద్భవ రూపములను వ్రాసియుంటిని.

29. సమాసపదములలో ఒకపదము తద్భవముగాను మఱియొకటి దేశ్యముగాను ఉన్నపుడు ఆపదమంతయు దేశ్యముగా వ్రాయఁబడియున్నది.

30. తెలుఁగువారిచే విశేషముగా వాడఁబడుచుండునట్టియు వ్యవహారములో వాడుకలోనున్నట్టియు నన్యదేశ్యపదములకు గ్రామ్యములని గుఱుతిడఁబడియెను.

31. కొన్నిపదములకు విశేషణార్థములు వ్రాయునపుడు పదము నపుంసక లింగరూపముగాను అర్థములు పుంలింగ స్త్రీలింగరూపములుగలవిగాను వ్రాయఁబడి యున్నవి. ఉదా. చిపిటము=చప్పట ముక్కుగలవాఁడు, చప్పటముక్కుగలది.

32. దుర్భిక్షము, త్రిలింగదేశము, తిలపుష్పము, పౌరభాగ్యము మొదలగు నిట్టిపదములు కొన్నిప్రయోగశరణంబులుగాకయు, వానియునికి సందేహాస్పదముగఁ దోఁచుచున్నను మెక్డానల్సు సంస్కృతాంగ్లేయ నిఘంటువున వ్రాయఁబడియుండుట చేత నేనును వానిని ఆదేరూపముతో నిఘంటువులో వ్రాసితిని.

33. ప్రతిశబ్దమునకుఁ బ్రయోగమున్నదో లేదో కనుఁగొని వ్రాయుటకు నాబోటి వానికి దుస్తరము గనుక కొన్నిపదములకై నిఘంటువులనే నమ్మి వ్రాసితిని.

34. అప్రసిద్ధార్థములును, నిషిద్ధరూపములును, దుష్టరూపములును దీనియం దేవేని ఉన్నయెడల తెలియమిచే వ్రాసినందులకు నన్ను మన్నింపుఁడని ప్రణామపూర్వకముగఁ బండితుల వేఁడుకొనుచున్నాఁడను.

సంజ్ఞావివరణము.

స. తత్సమము. ఇందు సంస్కృత ప్రాకృతములలోనుండి వచ్చిన సమస్త తత్సమశబ్దములును చేరియున్నవి.

త. తద్భవము. ఇందు సంస్కృతప్రాకృతభవములు ఇమిడియున్నవి.

దే. దేశ్యము. ఇందు దేశపదములును, తద్భవాదులతోఁ జేరిన మిశ్రమపదములును, సమాసపదములును జేర్పఁబడియున్నవి.

గ్రా. గ్రామ్యము. ఇందు నింద్యానింద్య గ్రామ్యములును, అన్యదేశ్యపదములును జేరియున్నవి.

శ్రీరస్తు.

శబ్దార్థచంద్రిక.

అ

అ. త. ఒకయక్షరము. బొత్తిగా అనునర్థమును, తనంతట అనునర్థమును తెలుపును. స. అభావార్థకమైన లేదనుట, కాదనుట అనువానిని దెలుపును

అంక. దే. పార్శ్వము, ప్రక్క, ఆణక

అంకకాఁడు. దే. చేలముపట్టువాఁడు, కలహప్రియుఁడు

అంకణము. త. నలుచేదరపుచోటు, రెండు దూలముల మధ్యప్రదేశము, కక్ష్య

అంకనము. స. గుఱుతు, చిహ్నము, గుఱుతు వేయుట

అంకపాళి. స. కవుఁగిలి, తొడ, తిన్నె

అంకపాళిక. స. కౌఁగిలి

అంకపొంకములు. దే. కోపము, ఉగ్రము, విరోధము

అంకము. స. చిహ్నము, నాటకములోని యొకభాగము, ఒడి, అంకె, యుద్ధము, సమీపము

అంకము. దే. ఆక్షేపము

అంకపంక. దే. మృదుత్వము

అంకపన్నియ, అంకపన్నె. దే. కాలుపెట్టి గుఱ్ఱము మీఁదికి ఎక్కెడి అంకెము

అంకవిద్య. స. గణితము

అంకాపొంకములు. దే. కోపము, ఉగ్రము, విరోధము

అంకించు. దే. సంతోషించు, మీఁదికెత్తు, ఆడించు, జళిపించు, త్రిప్పు, అపహరించు, పట్టుకొను, అవలంబించు, పొగడు

అంకించు. స. నుతించు

అంకిణీలు. దే. గుఱ్ఱపుజీనుకు వేయునలంకారము

అంకితము. స. గుఱుతువేయఁబడినది, ఎంచఁబడినది, ఒకగ్రంథమును వ్రాసి మఱియొకని పేర కృతియిచ్చుట

అంకితుఁడు. స. గుఱుతిడఁబడినవాఁడు

అంకియ. త. ఒకటి మొదలగుసంఖ్య, అంకె, వశము

అంకియము. దే. ఎద్దుమీఁదియొకవైపుగోనె

అంకిలి. దే. విఘ్నము, ఆపద, కలఁత, సాధకబాధకములు, వ్యాకులము, తాలుమూలము

అంకిలిపడు. దే. అడ్డిపడు, అభ్యంతరమగు

అంకిలిపెట్టు. దే. అడ్డగించు

అంకిళ్లు. దే. దౌడక్రిందికీళ్లు

అంకు. దే. అంకమ్మ, గ్రామదేవత, తాలుమూలము

అంకుటము. స. కుంచెకోల

అంకుఁడు. స. చిహ్నముగలవాఁడు

అంకుఁడు. దే. దేవుఁడు

అంకురము. స. మొలక, నీళ్లు, వెంద్రుక

అంకురించు. స. మొలచు, కలుగు

అంకురితము. స. మొలకెత్తినది

అంకుశము. దే. ఏనుఁగును నడపించుటకై కుంభస్థలమునందుఁ బొడిచెడి ఆయుధము, అంకుసము

అంకుసంబుమాద్రి. దే. మూలానక్షత్రము

అంకుసము. త. అంకుశము

అంకుసంకులు. దే. సాధ్యము

అంకూరము. స. అంకురము, మొలక

అంకూరితము. స. మొలకెత్తినది, ఉద్భవించినది

అంకూర్యము. స. మొలక

అంకె. త. అంకము, వశము, సమయము

అంకె. దే. అణక, ఎద్దులు అంకెవేయుట

అంకెకాఁడు. దే. ముఖ్యుఁడు

అంకెగోను. దే. కప్పుకోను

అంకెన. దే. ఒకానొకఫలవృక్షము

అంకెము. దే. గుఱ్ఱమునెక్కుట కిరుప్రక్కల నమర్చిన యినుపమెట్టు, ఎద్దుమీఁది యొకవైపుగోనె

అంకెపన్నియ }
అంకెపన్నె } దే. అంకెము

అంకోలము. స. ఊడుగుచెట్టు [దగినది

అంక్యము. స. ఒకవిధమగుమద్దెల, ఎంచఁ

అంగ. దే. కాలుచాఁచి పెట్టిన అడుగు

అంగకము. స. శరీరము, అవిక, చొక్కాయ

అంగక్రియ. స. తలంటుకొనుట

అంగజ. స. కూఁతురు

అంగజము. స. వెంద్రుక, మదము, దేహమునఁ బుట్టినది, నెత్తురు

అంగజుఁడు. స. మన్మథుఁడు, కొడుకు

అంగజోల }
అంగజోలుఁడు } దే. అంతఃపురపు కావలివాఁడు

అంగడి. దే. దుకాణము, సభ, రచ్చ, దివాణము, అగసాలె లోనగువారు పని చేయుచోటు

అంగణము. స. ముంగిలి

అంగద. దే. ఆపద, ఆఁకలి, ఉపద్రవము, కోపము, దుఃఖము [ఏనుఁగు

అంగద. స. దక్షిణదిక్కునందలి ఆఁడు

అంగదము. స. భుజమునకుఁగట్టుకొను నొకనగ, బాహుపురి

అంగదట్టము. దే. పావడ

అంగదుఁడు. స. ఒకానొకవానరుఁడు

అంగన. స. ఆఁడుది, ఉత్తరదిక్కునందలి ఆఁడుఏనుఁగు

అంగనము. స. ముంగిలి

అంగబిల్ల. దే. ఆఁడుపిల్లలమొలనుగట్టెడి వెండిబంగారములబిల్ల

అంగభవుఁడు. స. మన్మథుఁడు

అంగమచ్చము. దే. గుఱుతు, జాడ

అంగము. దే. అందము, విధము, అంగము. స. అవయవము, దేహము, ఒకానొక దేశము, ఉపాయము, సమీపించినది

అంగమొల. దే. గుడ్డలేనిమొల, దిసమొల

అంగమొలవేల్పు. దే. శివుఁడు

అంగరక. దే. చొక్కా
అంగరాగము. స. గంధాదులపూఁత
అంగరుహము. స. వెండ్రుక
అంగరేఖ. త. చొక్కాయ, అంగరక
అంగరొల్లెలు. దే. భక్ష్యవిశేషము
అంగలారుచు / అంగలార్చు } దే. దుఃఖించు, భయముచే నలచు
అంగలారుపు / అంగలార్పు } దే. దుఃఖము
అంగళ్లవాడ. దే. బజారు
అంగవించు. దే. ఉత్సహించు, అతిక్రమించు, యత్నించు
అంగహారము. స. అవయవములకదలిక
అంగారకము. స. నిప్పు, గుంటగలగరమొక్క, బొగ్గు
అంగారకవారము. స. మంగళవారము
అంగారకుఁడు. స. ఒకానొకగ్రహము
అంగారధానిక. స. కుంపటి
అంగారము. స. నిప్పు, బొగ్గు
అంగారవల్లరి. స. ఒకదినుసు కానుగుచెట్టు
అంగారవల్లి. స. బారంగిమొక్క
అంగారశకటి. స. కుంపటి
అంగారిక. స. చెఱుకుగడ, మోదుగుమొగ్గ
అంగారిణి. స. కుంపటి
అంగి. త. మోఁగాళ్లదాఁక జోలుగల చొక్కాయ
అంగి. స. అవయవములు గలది, ముఖ్యము
అంగిక. స. రవిక, చొక్కాయ
అంగిటిముల్లు. దే. కుత్తుకలోపలఁ గలిగెడి రోగవిశేషము, గళాంకురము

అంగిలి. దే. లోకుత్తుక, జిహ్వామూలోర్ధ్వ భాగము, అంతర్గళము
అంగిలిగుంట. దే. గళగర్తము, వావిక
అంగీ. త. చొక్కాయ, చీలమండలదనుక వ్రేలుచొక్కాయ
అంగీకరించు. స. సమ్మతించు, పుచ్చుకొను
అంగీకారము. స. సమ్మతి
అంగీకృతము. స. అంగీకరింపఁబడినది
అంగు దే. అందము, విధము
అంగుటము. త. బొటనవ్రేలు, అంగుష్ఠము
అంగుడుదుడిపి / అంగుడుదుడుపు } దే. అక్కడిమాట ఇక్కడ ఇక్కడిమాట అక్కడ చెప్పువాఁడు, తంత్రగొట్టు, తంటాలమారి
అంగుళము. స. వ్రేలు, బొటనవ్రేలు, ఒక అడుగులో పండ్రెండవభాగము
అంగుళి. స. వ్రేలు, తొండముచివర
అంగుళిత్రము / అంగుళీత్రాణము } స. హస్తకవచము, అనఁగా వ్రేళ్లకు దెబ్బలు తగులకుండ విలుకాఁడు కట్టుకొనుచర్మము, అత్తెము
అంగుళిముద్ర. స. ముద్దుటుంగరము
అంగుళీమానము. స. అంగుళము, మూరమొదలగుకొలత
అంగుళీయకము / అంగులీయకము } స. వ్రేలి ఉంగరము
అంగుష్ఠము. స. బొటనవ్రేలు
అంగూరు. దే. ద్రాక్షావిశేషము
అంఘ్రి. స. కాలు, వేరు
అంఘ్రిపము. స. చెట్టు

అంఘ్రిపర్ణిక. స. కోలపొన్నచెట్టు
అంచలము. స. కొంగు, చిగురు
అంచించు. దే. అంచెనవేయు, ఫలపరిమితి నూహించు
అంచితము. స. పూజింపఁబడినది
అంచియ, అంచె } దే. పత్రికలు తీసికొని పోవువారును, బండ్లు లోనగునవియును చేయుమకాము, టపా
అంచెలు. దే. వరుస
అంచె. త. హంస, సమీపము
అంచెన, అంచనా } దే. ఇంత పండును అనికాని ఇంత వెలయగుననికాని యూహించుట
అంచెనదారుఁడు. దే. అంచెనవేయువాఁడు
అంచెపదము. త. హంసపాదము, గుఱుతు
అంచెయాన. త. హంసవలెనడుచునాఁడుది
అంచెరవుతు. త. బ్రహ్మ
అంచేల. దే. ప్రక్క
అంచేలము. దే. కోపము
అంచు. దే. పుచ్చు, పంపించు, అనుచు, ఆజ్ఞాపించు, విధము
అంచు. త. తుద, బండికంటియాకు
అంచులవాఁడు. దే. చిత్తరువు వ్రాయువాఁడు, చిత్రకారుఁడు, ముచ్చి
అంజన. స. హనుమంతుని తల్లి
అంజనకాఁడు. దే. అంజనమువేసి పోయిన వస్తువులను కనుఁగొనుమాంత్రికుఁడు
అంజనము. స. కాటుక, పడమటిదిక్కునందలి ఏనుఁగు, మంత్రగానికాటుక, రసాంజనము, తలంటు, సిరా, నిప్పు, వక్రతలేనిది, మర్యాదగలది

అంజనావతి. స. ఈశాన్యపు దిక్కునందలి ఆఁడుఏనుఁగు
అంజని. స. కాటుకపెట్టుకొనినస్త్రీ
అంజనిక. స. నలికండ్లపాము
అంజలి. స. చేమోడుపు, దోసిలి
అంజిక. దే. భయము
అంజె. త. పాదము, అడుగు
అంజె. త. సమీపము
అంజెమెడపట్టు. దే. మల్లబంధవిశేషము
అంజెలిగుంజెలి. దే. శ్రమమునొందినది
అంజోయించు. దే. సందేహించు
అంజు. దే. భయపడు
అంజూరు. దే. అత్తిమ్రాను, మేడిచెట్టు సీమ అత్తిపండు
అంట. దే. అనుట, కట్టుడాకు, అడ, త్వరకు
అంటఁగట్టు. దే. చేర్చికట్టు, బిగించు
అంటగు. దే. బహిష్ఠయగు
అంటరానివేల్పు. దే. అగ్ని
అంటలు. దే. గుంపు
అంటలుగట్టు. దే. గుంపులుకూడు
అంటసిల్లు. దే. చేరు
అంటి. దే. అరఁటి
అంటించు. దే. అతికించు, చేర్చు, తేలుకుట్టు, అంటఁజేయు
అంటిగది. దే. అంకులాఁడి, కులట
అంటిస. దే. తృణవిశేషము, సంబంధము
అంటు. దే. తాఁకు, రాచు, కూడిక, స్పర్శము, ముట్టు, మైల, స్నేహము, కొమ్మవంచిపాఁతినచెట్టు, బాంధవ్యము, అశుచి, స్నేహితుఁడు

అంటుకత్తియ. దే. ప్రియురాలు, అంటుకత్తె

అంటుకాఁడు. దే. ప్రియుఁడు

అంటుకొనిపోవు. దే. దొంగిలించు

అంటుకొను. దే. కఱచుకొను, తగులుకొను, అగ్నిముట్టుకొను

అంటుజోడు. దే. కర్ణభూషణము

అంటునూనియ, అంటునూనె } దే. తలంటుకొనునూనె

అంటుపడు. దే. అశుచియగు

అంటుపూస. దే. ముత్తెపుఁజిప్పయందంటిన ముత్తెము

అంటుపేను. దే. ఒకదినుసుచిన్నపేను

అంటుపోఁగులు. దే. చెవులనంటియుండెడు అంటుజోడు

అంటుప్పు. దే. ఒకవిధమైనయుప్పు

అంటుమెడ. దే. పొట్టిమెడ

అంటుఱాయి. దే. సూదంటుఱాయి

అంటెలు. దే. బొంత, కంథ

అంట్రింత. దే. గుడ్డనుఅంటుకొనెడు ఒకదినుసుగడ్డి, అంటిస

అంట్లు దే. వండి తోమనిపాత్రలు; లేక ఆపాత్రలలో అంటుకొనియుండునది, అంటుపేలు

అండ. దే. సమీపము, వెనుక, ఆశ్రయము

అండకోశము. స. వృషణము

అండగొట్టు. దే. ఆలస్యముచేయు

అండగొను. దే. ఆలస్యముచేయు, ఆశ్రయించు

అండజ. స. కస్తూరి

అండజము. స. పక్షి, చేప, పాము

అండనము. స. బెత్తము లోనగువానిచేఁ జేయఁబడిన కేడెము, అడ్డనము

అండము. స. గ్రుడ్డు, వృషణము [అండి

అండా. దే. నీళ్లుకాఁచుకొను పెద్దపాత్ర,

అండి, అండీ } దే. పాత్రవిశేషము, పూజ్యవాచియైనశబ్దము

అండియ, అండె } దే. వసంతములాడెడు గొట్టము

అండియము, అండెము } దే. ఎద్దుమీఁదవైచిన సరకు గోనెలు రెంటిలో నొకవైపుగోనె.

అండీరుఁడు. స. చక్కఁగాబలిసినమనుజుఁడు

అంత. త. సర్వము, ఆకొలఁది, పరిమాణార్థకము, సంఖ్యార్థకము, పిమ్మట, అప్పుడు

అంతంత. త. కొంతదూరమున

అంతఃకరణము. స. మనస్సు, దయ

అంతఃపురము. స. రాణివాసపుస్త్రీలుండుచోటు, అంతిపురము

అంతఃపురి. స. అంతఃపురము, అంతిపురి

అంతకము. దే. మొత్తము, అంతు

అంతకుఁడు. స. యముఁడు

అంతట. దే. అనంతరము, అంత

అంతము. స. తుద, చావు

అంతరంగము. స. హృదయము

అంతరంగుఁడు. స. మిగుల నమ్మఁదగినస్నేహితుఁడు

అంతరదామర. దే. ఒకదినుసునాఁచు

అంతరపల్లటి. దే. ఒకజాతిపావురము

అంతరము. స. ఎడము, భేదము, సమయము, సందు, మఱుగు, అన్యము, తారతమ్యము, మధ్యప్రదేశము

అంతరాత్మ. స. జీవాత్మతోఁ జేరియుండెడి పరమాత్మ, మనస్సు
అంతరాయము. స. విఘ్నము, పనిచెఱుపు
అంతరాళము. స. ఎల్లదిక్కులకు నడిమి చోటు
అంతరించు. స. చచ్చు, నశించు, చెడు, దాఁటు
అంతరిక్షగము, స. పక్షి
అంతరిక్షము } స. ఆకాశము
అంతరీక్షము }
అంతరితము. స. వేఱుచేయఁబడినది, దాఁచేఁ బడినది
అంతరీపము. స. ద్వీపము
అంతరీయము. స. కట్టువస్త్రము
అంతరువు. త. తారతమ్యము, మఱుఁగు చోటు
అంతర్గతము. స. మఱచిపోఁబడినది, నడుమ పొందఁబడినది, హృదయము
అంతర్ధ. స. మఱుఁగు
అంతర్ధానము. స. మఱుఁగుపాటు
అంతర్ధి. స. మఱుఁగు
అంతర్భూతము. స. లోపల నడఁగినది
అంతర్భౌమము. స. భూమిక్రిందిది
అంతర్మనుఁడు } స. వ్యాకులచిత్తుఁడు
అంతర్మనస్కుఁడు }
అంతర్ముఖుఁడు. స. నిగుఱుగప్పిన నిప్పువలె నుండువాఁడు
అంతర్యాగము. స. మానసపూజ
అంతర్యామి. స. పరమాత్మ, లోపలనుండు వాఁడు
అంతర్లాపి. స. ఉత్తరము లోపల నడఁగి యుండునట్లు అడుగునట్టి విషమసమస్య
అంతర్వంశికుఁడు. స. అంతఃపురమున కధి కారి
అంతర్వత్ని. స. గర్భిణి స్త్రీ
అంతర్వాణి. స. శాస్త్రము నెఱిఁగినవాఁడు
అంతర్వాహిని. స. భూమిలోపలఁ బ్రవ హించెడు ఏఱు
అంతర్హితము. స. మఱుఁగుపడినది
అంతలపొంతలవాఁడు. దే. దూరపుచుట్టము
అంతవట్టు. దే. అంతయు, అంతపర్యంతము
అంతశయ్య. స. చావు, శ్మశానము, భూ శయ్య
అంతశ్ఛిద్రములు. స. లోపలిలోపములు
అంతస్తు. త. మఱుఁగుచోటు, మిద్దె, తార తమ్యము, ఒకటిమీఁద నొక్కటిగా నుండెడుకట్టు, కక్ష్య, పరువు, మూల
అంతస్థ. స. లంచము
అంతస్థములు. స. య, ర, ల, వ వీని వ్యాకరణమందు పేరు
అంతావసాయి. స. మాలవాఁడు, మంగలికి
అంతిక. స. ప్రాయ్యి, నాట్యపరిభాష యందు అక్క
అంతికము. స. సమీపము, ఎదుట
అంతికలు } దే. చోఁపవలె నల్లినకసవు తడికలు
అంతికెలు }
అంతిపురము } త. అంతఃపురము
అంతిపురి }
అంతిమము. స. కడపటిది, సమీపించినది
అంతియ. దే. అంతమాత్రము
అంతు. త. మొత్తము, అంతకము

అంతె } త. అంటియ
అంతే }

అంతేవాసి. స. శిష్యుఁడు, మాలవాఁడు, సమీపమున నున్నవాఁడు

అంత్యకులుఁడు } స. మాలవాఁడు
అంత్యజుఁడు }

అంత్యము. స. కడపటిది, అధమము, చివర

అంత్రము. స. ప్రేగు

అందంద. త. అక్కడక్కడ, మఱిమఱి

అందంబుగూడుకొను. దే. కలసికొను

అందకత్తియ } దే. సౌందర్యవతి
అందకత్తె }

అందగాఁడు. దే. సౌందర్యవంతుఁడు

అందగించు. దే. రమ్యమగు, అందపడు

అందగింపు. దే. సొగసు

అందదుకు. దే. మిక్కిలి అదుకుగలది, సంపూర్ణము కానిది

అందనుక. దే. అందాఁక

అందపడు. దే. రమ్యమగు

అందము. దే. చక్కఁదనము, సౌందర్యము

అందఱు. దే. ఎల్లవారు

అందలము. త. పల్లకి, ఆందోళికము

అందలములు. దే. బాలక్రీడావిశేషము

అందాఁక. దే. అంతపర్యంతము

అందిక. దే. సమీపము

అందిపొందినవాఁడు. దే. దూరపుచుట్టము

అందియ } దే. ఆఁడువాండ్రు కాళ్ల
అందె } యందు ధరించెడు నగ

అందు. దే. గ్రహించు, పొందు, అచ్చోట, ఒకప్రత్యయము

అందుకము. స. అందె, ఏనుఁగుసంకెల

అందుకొను. దే. కైకొను, చేఁచిపుచ్చుకొను

అందుకోలు. దే. అందుకొనుట, అతిసమీపము

అందుగు. దే. ఒకజాతిచెట్టు

అందుపాటు. దే. సమీపము

అందుబడి. దే. ప్రాప్తము, సమీపము

అందులకు. దే. దానికి, అచ్చోటికి

అందువు. దే. అందుగుచెట్టు, ఏనుఁగు సంకెల, అందె

అందె. దే. అందియ

అందెబందెలు. దే. చిక్కులు

అందోఱు. దే. అందఱు

అంధకము. స. గ్రుడ్డి

అంధకరిపువు. స. శివుఁడు

అంధకారము. స. చీఁకటి

అంధకుఁడు. స. గ్రుడ్డివాఁడు

అంధకురాలు. స. గ్రుడ్డిది

అంధకూపము. స. పాడునూయి

అంధతమసము. స. గాఢాంధకారము, కటిక చీఁకటి

అంధము. స. చీఁకటి, గ్రుడ్డిది

అంధస్సు. స. అన్నము

అంధిక. స. చీఁకటి

అంధుఁడు. స. గ్రుడ్డివాఁడు

అంధువు. స. నూయి

అంధ్రము. స. తెలుఁగుదేశము, తెలుఁగు

అంధ్రుఁడు. స. కిరాతుఁడు

అంప. దే. బాణము

అంపకము. దే. అంపుట, ప్రేషణము

అంపకాఁడు. దే. విల్లు చేతఁబట్టినవాఁడు, గుఱితప్పక అమ్మువేయువాఁడు

అంపకోల. దే. బాణము

అంపగరి. దే. బాణమునకుఁ గట్టినయీఁకలు

అంపఱ. దే. బాణసమూహము

అంపాచోరము. త. జలప్రవాహము

అంపియ
అంపె } దే. చింపిగుడ్డ

అంపు. దే. పంపించే, ఆజ్ఞాపించే, జాతర

అంపుదోడు. దే. ప్రయాణమై పోవువారికి తోడుగా అంపఁబడువాఁడు

అంబ. స. అమ్మ, పార్వతీదేవి

అంబకము. స. కన్ను, బాణము

అంబకళము. దే. అంబలి

అంబటిజోరిగాఁడు. దే. పక్షివిశేషము

అంబరము. స. ఆకాశము, వస్త్రము, పరిమళద్రవ్యము

అంబరాంబరుఁడు. స. శివుఁడు

అంబరీషము. స. యుద్ధము, మంగలము

అంబరీషుఁడు. స. ఒకానొకరాజు, శివుఁడు, సూర్యుఁడు

అంబరు. త. ఒకపరిమళద్రవ్యము

అంబలము. దే. కలకలధ్వని

అంబలి. దే. ఒకవిధమైనజావ

అంబష్ఠ. స. అడవిమొల్ల, పులిచింత

అంబష్ఠుఁడు. స. మంగలవాఁడు

అంబస్తు. దే. కపటములేనివాఁడు, దమ్మఁడు

అంబారము. దే. ధాన్యరాశి

అంబారి. దే. ఏనుఁగుమీఁది పీఠము

అంభారు. దే. అంబారము

అంబారుపిడుజు. దే. పశువుల దేహమున నంటుకొని రక్తముపీల్చెడి జంతువిశేషము

అంబాళము. త. ఆమ్రాతకవృక్షము

అంబిక. స. తల్లి, పార్వతి, ధృతరాష్ట్రునితల్లి

అంబు. త. బాణము

అంబుజగర్భుఁడు. స. బ్రహ్మ

అంబుజము. స. తామర, గన్నేరుచెట్టు

అంబుదము. స. మేఘము

అంబుధి. స. సముద్రము

అంబుపక్కెర. దే. మత్స్యవిశేషము

అంబుభృత్తు. స. మేఘము

అంబువాహిని. స. నీళ్లు పోవుటకు తూముగా పెట్టఁబడిన తొలిచిన తాటిమ్రాను లోనగునది, దోనె

అంబువు. స. ఉదకము

అంబుస్ఫోటము. స. నీటిబుగ్గ

అంబూకృతము. స. తుంపరగలది

అంబే. త. ఆవుల దూడలకూఁత

అంబేద. దే. దిట్టతనములేనివాఁడు, మెత్తనివాఁడు, అప్రయోజకుఁడు

అంభ. స. ఆవుకూఁత, అంబే

అంభస్సు. స. నీరు

అంభోజము
అంభోజిని } స. కమలము

అంభోదము. స. మేఘము

అంభోధి
అంభోనిధి
అంభోరాశి } స. సముద్రము

అంభోరుహము. స. పద్మము

అంశకుఁడు. స. పాలికాఁపు

అంశనము. స. విభాగించే
అంశము. స. పాలు, వంతు, విషయము
అంశయిత. స. భాగించువాఁడు
అంశి. స. భాగముగలవాఁడు
అంశుకము. స. ఉత్తరీయము, వస్త్రము, సన్నవస్త్రము [తుఁడు
అంశుమంతుఁడు. స. సూర్యుఁడు, ధనవం
అంశుమతి. స. ముయ్యాకుపొన్న
అంశుమత్ఫల. స. అరఁటిచెట్టు
అంశుమాలి. స. సూర్యుఁడు
అంశులము. స. ప్రకాశమానమయినది
అంశువు. స. కాంతి, కిరణము
అంస. స. మూఁపు, అంశము
అంసకూటము. స. ఎద్దుమూఁపురము
అంసలుఁడు. స. బలిసినవాఁడు
అంహతి. స. ఈవి, తెగులు, విడుపు
అంహస్సు. స. పాపము, దోషము
అఁట. దే. వృత్తాంతమును చెప్పుటను దెలుపును, మహత్త్వమును దెలుపును
అఋణి. స. అప్పులేనివాఁడు, అనృణి
అక. త. అక్క, పూజ్యస్త్రీ, పాచకురాలు
అకంటకము. స. ముండ్లులేనిది, శత్రువులు
అకచము. స. బట్టతల [లేనిది
అకట, అకటా } దే. అయ్యో
అకటవికటము, అకటావికటము } దే. తాఱుమాఱు, విరుద్ధమైనది
అకము. స. దుఃఖము, పాపము
అకరణము. స. చేయకపోవుట
అకరణి. స. పాపము, తిట్టు, తప్పిపోవుట, ఆశాభంగము

అకరు, అకరువు } దే. తామరపువ్వులోని కింజల్కము
అకర్ణము. స. చెవుడుగలది
అకర్మకము. స. కర్మలేనిది
అకర్మణ్యము. స. పనిచేయలేనిది, చేయనర్హముకానిది [సోమరి
అకర్మశీలుఁడు. స. పని చేయనివాఁడు,
అకల్కము. స. స్వచ్ఛమయినది, దోషరహితమయినది
అకల్పము. స. అధికారమునకుఁగాని విధులకుఁగాని లోఁబడనిది, బలములేనిది, పోల్చశక్యము కానిది
అకస్మాత్తుగా. స. ఉన్నట్టుండి
అకాముఁడు. స. కామములేనివాఁడు
అకారణము స. కారణములేనిది
అకార్యకరణము. స. చేయఁగూడనిపని
అకార్యము. స. చెడుపని [చేయుట
అకాలము. స. సరికానికాలము, అసమయమైనది
అకించనుఁడు. స. దరిద్రుఁడు
అకించిజ్ఞుఁడు. స. ఏమియు నెఱుఁగనివాఁడు
అకీర్తనీయము. స. చెప్పశక్యముకానిది
అకీర్తి. స. అవమానము
అకుతోభయుఁడు. స. దేనికిని జడియనివాఁడు
అకులజుఁడు. స. నీచజాతిలో జన్మించిన
అకులత. స. నీచజన్మము [వాఁడు
అకూపారము. స. సముద్రము
అకృతకము. స. స్వభావసిద్ధమైనది
అకృతము. స. చేయఁబడనిది, సిద్ధము కానిది, పక్వముకానిది, పూర్తికానిది

అకృతకృత్యుఁడు. స. తనకువిధాయకకృత్యమును చేయనివాఁడు
అకృతశ్రముఁడు.స.శ్రమనుపొందనివాఁడు
అకృత్యము. స. చేయరానిపని
అకృష్ణకర్ముఁడు. స. సత్ప్రవర్తనగలవాఁడు
అకో. దే. సంశయార్థకము
అకోటము. స. పోఁకమ్రాను
అక్క. త. తనకంటె పెద్దదియగు తోఁడఁ బుట్టినది, పూజ్యస్త్రీ, ఔర, వంటలక్క
అక్కజపడు. త. ఆశ్చర్యపడు [శక్యము
అక్కజము. త. అధికము, ఆశ్చర్యము, అ
అక్కజుఁడు. త. అధికుఁడు
అక్కజురాలు. త. అధికురాలు
అక్కట, అక్కటా } దే. అయ్యో
అక్కటి. దే. దయకలవాఁడు, దయకలది
అక్కటిక, అక్కటికము } దే. కనికరము
అక్కడ. దే. ఆస్థలమందు, ఆవల
అక్కరము. త. అక్షరము
అక్కఱ. దే. అపేక్ష, ప్రయోజనము, శ్రద్ధ, ఆవశ్యకకార్యము, కార్యము
అక్కఱకాఁడు. దే. అక్కఱగలవాఁడు
అక్కఱగండఁడు. దే. శ్రద్ధకలవాఁడు
అక్కఱపడు. దే. అక్కఱగొను
అక్కఱపాటు. దే. అక్కఱపడుట
అక్కలకర. దే. జ్వరదోషమునకుఁ బనికి వచ్చునొక మూలిక
అక్కలి. దే. ఆల
అక్కలించు, అక్కళించు } దే. కడుపు వెన్నున అంటుకొనునట్లు సగ్గించు

అక్కసము. దే. దయ, సంతాపము
అక్కసి. దే. ఆగ్రహవంతుఁడు, అక్కసుగలవాఁడు
అక్కసు. దే. కోపము, ఆగ్రహము
అక్కసుకాఁడు. దే. ఆగ్రహవంతుఁడు
అక్కి. దే. బిడ్డలకు లేచెడు ఒకగజ్జి
అక్కిబిక్కిదండ. దే. బాలక్రీడావిశేషము
అక్కిలి. దే. కలఁత, అంకిలి
అక్కిలిపడు. దే. కలఁతపడు
అక్కు. దే. ఱొమ్ము
అక్కుళ్లు. దే. ధాన్య విశేషము, ఆత్రగడలు
అక్తము. స. చేరినది,పోయినది,స్పష్టమైనది
అక్రమము. స. క్రమముకానిది, నేరము, దుర్మార్గమైనది, అన్యాయమయినది
అక్రియ. స. పనిచేయకపోవుట
అక్రియమాణము. స. చేయఁబడనిది
అక్రూరము. స. క్రూరముకానిది, శాంతమయినది
అక్రోధనుఁడు. స. కోపములేనివాఁడు
అక్లిష్టము. స. శ్రమనొందనిది, శిథిలముకానిది, క్రొత్తది
అక్షతము. స. నొప్పింపఁబడనిది
అక్షతలు. స. పసుపుగాని కుంకుమగాని రాచిన బియ్యపుగింజలు, సేసఁబ్రాలు
అక్షదర్శకుఁడు. స. దివాణమునందలి న్యాయ విచారణకర్త
అక్షదేవి. స. జూదమాడువాఁడు
అక్షద్యూతము. స. పాచికలాట [హము
అక్షద్యూతికము. స. జూదమునందలి కల
అక్షధూర్తిలము. స. ఎద్దు

అక్షధూర్తుఁడు. స. జూదరి
అక్షమాల. స. జపమాల
అక్షముఁడు. స. అసమర్థుఁడు
అక్షము. స. పాచిక, బండికన్ను, బండి, రుద్రాక్షము, తాండ్రచెట్టు, వ్యవహారము, పదునారుమాషములయెత్తు, తెలియఁబడిన యర్థము
అక్షయ. స. ఒకసంవత్సరము
అక్షయము. స. నాశముకానిది
అక్షయలోకము. స. స్వర్గము
అక్షరచణుఁడు. స. వ్రాఁతకాఁడు
అక్షరచుంచువు. స. వ్రాఁతకాఁడు
అక్షరజ్ఞుఁడు. స. విద్వాంసుఁడు
అక్షరము. స. అక్కరము, పరబ్రహ్మము, ముక్తి, నాశములేనిది
అక్షరుఁడు. స. చెడనివాఁడు, విష్ణువు, శివుఁడు
అక్షవతి. స. జూదము [చోటు
అక్షవాటము. స. జెట్టు సాధకముచేయు
అక్షసరము } స. జపమాల
అక్షసూత్రము }
అక్షాంతి. స. ఓర్వలేనితనము
అక్షి. స. కన్ను
అక్షింతలు. గ్రా. అక్షతలు
అక్షిగతము. స. గోచరము
అక్షిగతుఁడు. స. పగఁగొనఁదగినవాఁడు
అక్షితము. స. చెడనిది, శిథిలముకానిది
అక్షిబము. స. మునగచెట్టు
అక్షీణము. స. ఎడతెగనిది, తఱుగనిది
అక్షీబము. స. మునగచెట్టు, పండింపక గలుగు ఉప్పు, క్రొవ్వనిది
అక్షీయమాణము. స. తఱుగనిది
అక్షుఁడు. స. రావణునికొడుకు
అక్షోటము. స. కొండగోనుగు
అక్షోభము. స. కలఁతలేమి, ఏనుఁగును కట్టుకంబము
అక్షౌహిణి. స. (21870 రథములు, అన్ని ఏనుఁగులు, 65610 గుఱ్ఱములు 109350 కాల్బలమునుగల) సేనా విశేషము
అఖండము. స. సమస్తము, ఖండముకానిది, నిరంతరము వెలుఁగుచుండెడిదీపము
అఖండితము. స. ఖండింపఁబడనిది, అనశ్వరమైనది
అఖండుకము. స. పొట్టిటెంకాయచెట్టు
అఖర్వము. స. విస్తారము
అఖాతము. స. మనుష్యులచేత త్రవ్వఁబడని కోనేఱు మొదలగు నీటిటెంకి
అఖిలము. స. సమస్తము
అగచరము. స. కోఁతి
అగచాట్లపోతు. దే. అనేక ఆపదలను పొందినవాఁడు
అగచాట్లమారి. దే. అగచాట్లపోతు
అగచాట్లు. దే. ఆపద, కడగండ్లు, తిప్పలు
అగచ్ఛము. స. చెట్టు
అగజాత. స. పార్వతి
అగడారు. దే. నింద, అపవాదము
అగడిత. త. కోటచుట్టు త్రవ్వఁబడిన జలాధారము
అగడు. దే. నింద, రవ్వ, అపకీర్తి, అల్లరి
అగడుపడు. దే. దూఱుపడు, తొట్రుపడు
అగడ్త. త. అగడిత, పరిఖ
అగణ్యము. స. ఎంచఁదగనిది
అగణితము. స. విస్తారమైనది

అగతికుఁడు. స. గతిలేనివాఁడు
అగత్యము. త. అవశ్యము, ఆవశ్యకత
అగదంకారుఁడు. స. వైద్యుఁడు
అగదము. స. మందు, ఆరోగ్యము, వ్యాధిలేమి
అగప. దే. టెంకాయచిప్పగరిటె, అబక
అగపడు. దే. కనఁబడు, దొరకు, చిక్కు, అధీనమగు
అగపాటు. దే. అగపడుట
అగమము. స. కొండ, చెట్టు
అగము. స. కొండ, చెట్టు, పాము
అగమ్యము. స. పో శక్యముకానిది
అగరువు. స. చందనవిశేషము, అగలు
అగలు. త. అగరువు
అగలు. దే. పెల్లగిల్లు, పగులు
అగలుచు. దే. పెల్లగించు, పగులఁగొట్టు
అగవాళ్ళు. దే. తేలికయైన ఓరట్టుచెప్పులు
అగవు. దే. కార్యము, పని
అగసాలి, అగసాలె } దే. కమసాలివాఁడు, స్వర్ణకారుఁడు
అగస్తి. స. అగిసెచెట్టు, అగస్త్యుఁడు
అగస్త్యము. స. అవిసెచెట్టు
అగస్త్యుఁడు. స. ఒకఋషి
అగాదు. దే. తుపాకిపిరంగిలోనగు వాని యందు నిప్పుఁదగిలించుట
అగాధము. స. మిక్కిలి లోఁతుగలది, బొక్క
అగారము, ఆగారము } స. ఇల్లు
అగావు. దే. కుదువ, ముందు రూకలిచ్చుట
అగిని. త. అగ్ని
అగిసియ, అగిసె } దే. అగిసెచెట్టు

అగు. దే. అవు, కలుగు
అగుఁగదే. దే. ఆశ్చర్యమును తెలుపును
అగుఁగాక. దే. అంగీకారమును తెలుపును
అగుఁబొమ్ము. దే. సరే, ఔను
అగుణజ్ఞుఁడు. స. గుణమును గనిపెట్టలేనివాఁడు
అగుణి. స. సుగుణములులేనివాఁడు
అగుదెంచు. దే. అగు
అగుర, అగురా } దే. అవుర
అగురు. దే. అవురుగడ్డి, వీరణము
అగురువు. స. బరువులేనిది, చిన్నది, అగలు
అగులు. దే. ఊడు, పగులు
అగోచరము. స. కనఁబడనిది
అగౌకసము. స. పక్షి, సింహము
అగ్గపడు. దే. అగపడు, అధీనమగు
అగ్గపాటు. దే. అగపడుట, అగ్గపడుట
అగ్గము. దే. అధీనము, గోచరము
అగ్గలము. దే. అధికము, దుస్సహము
అగ్గలించు. దే. ఎక్కువగు, ఉత్సహించు
అగ్గలిక, అగ్గలికము } దే. ఆధిక్యము, పూనిక, పరాక్రమము, విలాసము
అగ్గి. త. నిప్పు, అగ్ని
అగ్గించు. త. స్తోత్రముచేయు
అగ్గింపు. త. స్తోత్రము
అగ్గికంటి. దే. శివుఁడు
అగ్గిచూలి. దే. కుమారస్వామి
అగ్గితత్తడి. దే. పొట్టేలు
అగ్గిబోడి. దే. కరదీపము, ఇలాయి
అగ్గువ. త. వెలతక్కువ, చౌక
అగ్ని. స. నిప్పు, చిత్రమూలము
అగ్నికణము. స. నిప్పుకణము

అగ్నికార్యము. స. అగ్నిహోత్రమును [చేయుట

అగ్నిచిత్తు. స. సోమయాజి

అగ్నిజ్వాల. స. నిప్పుమంట, ఆరెచెట్టు

అగ్నిభువు. స. కుమారస్వామి

అగ్నిమంథము. స. నెల్లిచెట్టు

అగ్నిముఖము. స. జీడిచెట్టు

అగ్నిముఖుఁడు. స. బ్రాహ్మణుఁడు, వేల్పు

అగ్నిశిఖ. స. నిప్పుమంట, వెన్నవెదురుకూర

అగ్నిశిఖము. స. కుంకుమపువ్వు

అగ్నిష్టోమము. స. యాగవిశేషము

అగ్నిహోత్రము. స. అగ్ని, హోమము

అగ్రగణ్యము. స. శ్రేష్ఠమైనది

అగ్రజన్ముఁడు }
అగ్రజుఁడు } స. బ్రాహ్మణుఁడు, అన్న, బ్రహ్మ

అగ్రణి. స. శ్రేష్ఠుఁడు, మొదటివాఁడు, ముఖ్యము

అగ్రతస్సరుఁడు. స. మొదటివాఁడు, ముందు నడచువాఁడు

అగ్రబీజము. స. ముంతమామిడిచెట్టు

అగ్రము. స. చివర, ముఖ్యము, ఎదురు, సమీపము, మొదటిది, ముందు

అగ్రసరుఁడు. స. మొదటివాఁడు, ముందు నడచువాఁడు

అగ్రహారము. స. బ్రాహ్మణుల ఇండ్లవరుస

అగ్రిమము. స. ప్రధానమైనది

అగ్రిముఁడు. స. మొదటివాఁడు, అన్న

అగ్రియము }
అగ్రీయము } స. ముఖ్యము

అగ్రేదిధిషువు. స. మాఱుమనువుదాని మొదటిమగఁడు

అగ్రేసరుఁడు. స. మొదటివాఁడు, శ్రేష్ఠుఁడు

అగ్ర్యము. స. ముఖ్యము

అఘటనము. స. దుర్ఘటము

అఘటితము. స. అశక్యము

అఘమర్షణము. స. స్నానము చేయుఁనపుడు జపించేమంత్రము

అఘము. స. పాపము, దుఃఖము

అఘోరము. స. మిగుల భయంకరము

అఘోరించు. స. దుఃఖించు

అఘ్న్య. స. ఆవు

అచండి. స. సాధువైనయావు

అచరము. స. స్థావరము

అచల. స. భూమి

అచలము. స. కొండ, కదలనిది, మేకు

అచలుఁడు. స. కదలనివాఁడు

అచింత్యము. స. చింతింపరానిది

అచిత్తి. స. అజ్ఞానము, తెలివిలేమి

అచిరద్యుతి. స. మెఱపు

అచుంబితము. స. ముద్దుపెట్టుకొనఁబడనిది

అచేతనము. స. ప్రాణములేనిది

అచ్చిక }
అచ్చికము } దే. కొఱత

అచ్చికబుచ్చిక. దే. కల్పుకోలుతనము, భేదములేకయుండుట

అచ్చివచ్చు. దే. అయివచ్చు, మేలైవచ్చు

అచ్చెరియము. త. ఆశ్చర్యము

అచ్చెరుపడు. త. ఆశ్చర్యపడు

అచ్చెరుపాటు. త. ఆశ్చర్యపడుట

అచ్యుతాగ్రజుఁడు. స. బలరాముఁడు

అచ్యుతుఁడు. స. విష్ణువు, స్థిరమైనవాఁడు

అచేట }
అచేటు } దే. ఆచోటు

అచోటు. డే. ఆస్థలము

అచ్చ. దే. అచ్చము [స్ఫటికమాల

అచ్చగుండ్లపేరు. దే. ముత్యాలహారము,

అచ్చట }
అచ్చటు } దే. ఆస్థానము

అచ్చనగండ్లు }
అచ్చనగాయలు } దే. బాలికలు గచ్చకాయలతో ఆడు ఒకఆట

అచ్చనగుండ్లు. దే. అచ్చనలు ఆడుగుండ్లు, లేక కాయలు, అచ్చనగుండ్లాట

అచ్చనలు. దే. అచ్చనగండ్లు

అచ్చము. త. స్వచ్ఛము, తెల్లనిది, కేవలము

అచ్చర. త. అప్సరస్త్రీ

అచ్చరము. త. అక్షరము

అచ్చలము. దే. కోపము, పూనిక

అచ్చలించు. దే. ఆగ్రహించు

అచ్చాళు. దే. జంజాటములేనివాఁడు

అచ్చు. దే. అప్పుపడు, ఇచ్చు, దండుగిచ్చు

అచ్చు. త. ముద్ర, విధము, బెల్లము మొదలైనవాని అచ్చురూపము, ప్రతిబింబము, సాలెవానిసాధనవిశేషము, శుద్ధము

అచ్చుఁగూటము. దే. ముద్రాక్షరశాల

అచ్చుకట్టు. దే. ఏర్పఱచు, మడిమడిగా గట్టువేయు

అచ్చుకుప్ప. దే. ధనవంతుఁడు

అచ్చుకొను. దే. తానియ్యవలవని ధనాదికమును ఇచ్చుటకు ఒప్పుకొను

అచ్చుటెద్దు. దే. అచ్చువేసి విడిచినఎద్దు

అచ్చుదల. దే. అచ్చి వచ్చుట, అప్పు

అచ్చుపడు. దే. స్పష్టమగు, ముద్రింపఁబడు

అచ్చుపాటు. దే. అచ్చుపడుట, ఏర్పాటు

అచ్చోటు }
అచ్చోఁటు } దే. అక్కడ, ఆస్థానము, ఆఁడుగుఱి

అచ్చొత్తు. దే. అచ్చువేయు, ముద్రించు

అచ్ఛభల్లము. స. ఎలుఁగుగొడ్డు

అచ్ఛము. స. ఎలుఁగుగొడ్డు, స్వచ్ఛము

అచ్ఛాచ్ఛము. స. మిక్కిలి స్వచ్ఛమయినది

అజ. స. ప్రకృతి, ఆఁడుమేఁక

అజగంధిక. స. వాయింట మొక్క

అజగరము. స. పెనుఁబాము

అజగర్దము. స. నీరుపాము

అజగవము. స. శివునివిల్లు

అజన్యము. స. తోఁకచుక్క మొదలగు ఉత్పాతము, జన్యముకానిది

అజప. స. సగము మగపోలిక సగము ఆఁడు పోలిక గల ఆకృతి

అజపుఁడు. స. వైదికములు కాని గ్రంథములను చదువువాఁడు

అజభక్షము. స. బొబ్బలిచెట్టు

అజము. స. మగమేఁక

అజమోద. స. ఒకదినుసుఓమము

అజయ్యము. స. జయింపశక్యముగానిది

అజరుఁడు. స. ముసలితనములేనివాఁడు

అజశృంగి. స. జొట్టుపుఁజెట్టు

అజస్రము. స. ఎల్లప్పుడు

అజహ. స. దూలగొండిచెట్టు

అజాండము. స. బ్రహ్మాండము

అజాగ్రత్త. స. జాగ్రత్తలేమి

అజాజి. స. జీలకఱ్ఱ

అజాజీవుఁడు. స. మేఁకలమేఁపువాఁడు

అజాతశత్రువు. స. ధర్మరాజు, శత్రువులు
లేనివాఁడు
అజానేయము. స. మంచిగుఱ్ఱము
అజితము. స. జయింపఁబడనిది
అజితుఁడు. స. బ్రహ్మ, విష్ణువు, శివుఁడు,
జయింపఁబడనివాఁడు
అజినపత్ర. స. గబ్బిలము, చివుకపిట్ట
అజినము. స. తోలు
అజిరము. స. కప్ప, గాలి, ముంగిలి
అజిహ్మగము. స. బాణము
అజిహ్మము. స. కప్ప, సరియైనది
అజిహ్వము. స. కప్ప, నాలుకలేనిది
అజీగవము } స. ఆజగవము, శివునివిల్లు
అజీగావము
అజీర్ణము } స. అన్నాదులు అఱుగక పోవుట
అజీర్తి
అజీవనము } స. మరణము
అజీవని
అజీవము. స. ప్రాణములేనిది
అజుఁడు. స. బ్రహ్మ, విష్ణువు, శివుఁడు,
మన్మథుఁడు, ఒకానొకరాజు
అజేయము. స. గెలువశక్యముకానిది
అజ్ఝట. స. నేలయుసిరికచెట్టు
అజ్ఞత. స. తెలివిలేనితనము, అజ్ఞత్వము
అజ్ఞానము. స. తెలివిలేమి
అజ్ఞుఁడు. స. మూర్ఖుఁడు, తెలివిలేనివాఁడు
అజోరము. దే. మొగసాల, చావడి
అజ్జ. దే. పాదము, సమయము, బళీ, నేర్పు
అజ్జము. త. కొన్నిపనసలుగల వేదభాగము
అజ్జరె. దే. బళిరే
అజ్జవాలు. దే. కోడి, చరణాయుధము

అజ్జో. దే, బళీ
అజ్జోరె } దే. బళీయను ప్రశంసనార్థకము
అజ్జోరే
అట. దే. అక్కఁడ, అవుల
అటకలి. దే. నలుగుపిండి, నూనెజిడ్డును
పోఁగొట్టెడువస్తువు
అటతాళము. స. తాళభేదము
అటనము. స. తిరుగుట, సంచారము
అటని. స. వింటిచివర
అటను. దే. భయము [అసత్యము
అటమట. దే. వంచన, దుఃఖము, వ్యర్థము,
అటమటకాఁడు. దే. అటమటీఁడు, వంచ
కుఁడు [చలించు
అటమటించు. దే. వంచు, అపహరించు,
అటమటీఁడు. దే. మోసకాఁడు
అటమర. దే. వ్యర్థము, పలాయనము
అటమరించు. దే. అటమటించు
అటరూషము. స. అడ్డసరపుచెట్టు
అటవి. స. అడవి, అరణ్యము [గుట
అటాట్య. స. భిక్షలోనగువానికొఱకు తిరు
అటె. దే. అట్టి
అటెక. దే. చిన్నకుండ
అటెకమామిడి. దే. వృక్షవిశేషము
అటు. దే. ఆప్రకారము, అక్కఁడికి
అటుక. దే. ఇంటిలోపల గోడలమీఁద కొ
య్యలతో నేర్పఱచఁబడినమంచె, అటక
అటుకులు. దే. వడ్లునానబోసి వేయించి
అటులు. దే. ఆప్రకారము [కొట్టినవి
అటువంటి. దే. అట్టి
అటువలె. దే. అట్లు [పెడిపదము
అటె. దే. ఆశ్చర్యమును, దుఃఖమును తెలి

అట్ట. దే. తలతెగినశరీరము, చెప్పులకు అడుగున వేయుచర్మము, త్వక్కు
అట్టచెమ్మ. దే. నాలుగుగవ్వలతో నాడెడు నొకానొకఆట
అట్టడి. త. కోఁటబురుజుమీఁదియిల్లు
అట్టము. స. వంటకము, వంటచెఱకు, మేడ వెనుకటియిల్లు, అతిశయము
అట్టము. త. వేదకాండము, అట్ఠము
అట్టహాసము. స. పెద్దనవ్వు
అట్నము. దే. కోటబురుజు
అట్టాలకము. స. కోటబురుజు, నగరు
అట్టి. దే. అటువంటి
అట్టిఁడు. దే. అటువంటివాఁడు
అట్టిక. దే. అటుక
అట్టియ. దే. గుంపు [కారము
అట్టు. దే. పిండివంటలోనిభేదము, ఆప్ర
అట్టుక. దే. అటిక
అట్టుపుట్టానవాలు. దే. యావత్తువివరము
అట్టుప్పు. దే. ఒకదినుసుఉప్పు
అట్టులు. దే. ఆప్రకారము, అట్లు
అట్టువ. దే. అటుక [పెడిపదము
అట్టె. దే. ఆశ్చర్యమును దుఃఖమును తెలి
అట్టెడ. దే. పూడికయెత్తుటకు ఉపయోగింపఁబడుతట్ట, జల్లెడవంటితడిక, వంతెన, కోటలోని యొకభాగము
అట్ఠము. త. వేదభాగము, అష్టకము
అట్లు. దే. ఆప్రకారము
అట్లొట్లు. దే. వాన వెలిసినపిమ్మట చూరు నుండి పడెడినీటిబొట్లు, నట్టొట్లు, వంగుళ్లు
అడ. దే. ముద్ద, ఆకృతి

అడఁకువ. దే. వినయము, నమ్రత
అడఁగారు. దే. అడఁగు, ఉపశమిల్లు
అడఁగించు. దే. అణఁగించు
అడఁగు. దే. తగ్గు, ఉపశమిల్లు, నశించు, లోఁబడు, నమ్రమగు
అడఁచు. దే. అడఁగఁజేయు
అడకత్తు, అడకత్తెర } దే. అడకొత్తు, పూగదళని
అడకము. దే. లోపలనణఁగినది
అడకర. దే. తాలిమి, ఓర్పు
అడకించు. దే. అపహసించు, మోసపుచ్చు
అడకొత్తు. దే. పోఁకొత్తు, పోఁకలను ముక్కలుచేయు సాధనము, శంకుల
అడగొను. దే. అడకట్టు, ముద్దకట్టు
అడగోలుకొను. దే. అపహరించు
అడజెడి. దే. అలజెడి, దుఃఖము
అడజెడిపెట్టు. దే. దుఃఖపఱచు
అడది. త. పచ్చేఁదనము
అడప. దే. అడప ముంచికొనియుండు ఆఁడుది, పశుపాదరోగము
అడపకత్తె, అడపకత్తియ } దే. అడపముంచికొని యుండునది, తాంబూలము మడిచియిచ్చునది
అడపకాఁడు. దే. అడపము నుంచుకొను వాఁడు
అడపము. దే. వక్కలాకులతిత్తి,మంగలతిత్తి
అడపఱ. దే. అడ, ముద్ద
అడపు. దే. పట్టుకొను
అడపొడ. దే. జాడ
అడబాల. త. వంటవాఁడు, వంటలక్క
అడరించు. దే. బాణమును ప్రయోగించు, వేయు

అడరు. దే. అతిశయించు, కలుగు, పూను, త్వరపడు, వృద్ధిపొందు, వ్యాపించు, ఆధిక్యము, ఒప్పు, కష్టము
అడరుచు } దే. అడరించు
అడర్చు }
అడరుదెంచు. దే. అతిశయించు
అడలించు దే. గద్దించు, గదుము
అడలు. దే. ఏడ్చు, దుఃఖించు, శోకము, భీతి, భయపడు
అడలుకొను. దే. అడలు, శోకించు
అడవి. త. అరణ్యము, కాన
అడవికాఁపు. దే. వానప్రస్థుఁడు
అడవికుక్క. త. తోఁడేలు
అడవితిరుగుడు. దే. కోఁతి
అడవినెలవరి } దే. వనవాసి
అడవిమనికిపట్టు }
అడసాల. త. వంటయిల్లు
అడి. త. వ్యర్థము, అధికము [ఱాళ్లు
అడిగండ్లు. దే. మలువఁగా నడుగుననిలిచిన
అడిగము. దే. ఎడ్లమీఁదవేయు కంట్లముల లోని భేదము
అడిగఱ్ఱ. దే. పాదుక
అడిగొట్టు. దే. అడిగొంటు, కల్పితుఁడు
అడిచిపడు. దే. త్వరపడు, మండిపడు, మిడిసిపడు
అడిచిపాటు. దే. త్వర
అడితి. దే. వర్తకములో నూటికింతయని పుచ్చుకొనెడు తఱుగు
అడిత్రాగుడు. దే. కఱవు, దుర్భిక్షము
అడిదపుమెకము. దే. ఖడ్గమృగము
అడిదము. దే. ఖడ్గము, కత్తి
అడిబండ. దే. దుష్టుఁడు, తుంటరి
అడిబీరము. దే. కావరము, మత్తు
అడియఁడు. దే. పాదసేవకుఁడు
అడియరి. దే. కింకరుఁడు, లోభి
అడియాలము. దే. గుఱుతు
అడియాస. దే. అర్థాశ, దురాశ
అడియొత్తు. దే. పాదుక
అడిసాట. దే. తరుగుబేరము, అనావతు బేరము
అడుకు. దే. దొంతిగనిడు, దొంతి, భయము
అడుకులు. దే. అటుకులు
అడుగంటు. దే. పట్టిపోవు
అడుగంట్లు. దే. అడుగున నిల్చినవి
అడుగు. దే. ప్రశ్నముచేయు, యాచించు, క్రింద, పాదము, పాదప్రమాణము, అధమము
అడుగుకొను. దే. ప్రార్థించు, యాచించు
అడుగుకోలు. దే. ప్రార్థన, యాచన, బిచ్చము
అడుగుపడు. దే. అధమమగు
అడుగుపుట్టువు. దే. శూద్రుఁడు, గంగ
అడుచు. దే. కొట్టు, పంపు
అడుజు. దే. ఒకజాతిడేగ [రోగము
అడుప. దే. పశువులకాళ్లయందుఁ గలిగెడు
అడుపు. దే. దెబ్బ, కొట్టు, తాడనము
అడువ. దే. ప్రాంత
అడువు. దే. అడుగు, పాదము
అడువుఁబుట్టువు. దే. కాఁపువాఁడు, గంగ
అడుసు. దే బురద
అడ్గు. దే. అడుగు
అడ్డ. త. కుంచెములో సగము

అడ్డంకి. దే. అడ్డి, ఆటంకము

అడ్డకట్ట. దే. నీళ్లు పోకయుండుటకు అడ్డముగా కట్టెడుకట్ట

అడ్డకట్టు. దే. అడ్డగించు

అడ్డకత్తి. దే. ఆయుధవిశేషము

అడ్డకమ్మి. దే. ద్వారబంధపులక్ష్మికమ్మి

అడ్డకట్టి. దే. అడ్డి, విఘ్నము

అడ్డకొడమ. దే. చేపలనుపట్టు ఒకానొక సాధనము

అడ్డగాలు. దే. అడ్డకట్టి

అడ్డగించు. దే. నిలుపు, నిరోధించు

అడ్డచోపు. దే. అడ్డవాసపుదూలము

అడ్డనము. త. డాలు, కేడెము

అడ్డపట్టు. దే. అడ్డముగా పట్టు

అడ్డపట్టె. దే. మడి చేదునుపఱచెడి పలక, అడ్డపట్టియ

అడ్డపడు. దే. అడ్డమువచ్చు, అభ్యంతరమగు

అడ్డపాటు. దే. అడ్డపడుట, నిరోధము

అడ్డపాప. దే. శిశువు

అడ్డపెట్టు. దే. నిరోధించు, ఈడుపెట్టు

అడ్డబాస. దే. స్త్రీలు ముక్కునకు పెట్టుకొనునత్తు, బులాకి

అడ్డమాడు. దే. విరుద్ధముగాఁ బలుకు

అడ్డమాను. దే. అడ్డపట్టె

అడ్డము. దే. నిరోధము, వ్యవధానము, చోటు, తాకట్టు, తిర్యక్కు, పూఁట

అడ్డరిక. స. పోళీ, ఇడ్డెన

అడ్డవాట్లు. దే. అభ్యంతరములు

అడ్డవాలియమ్ము. దే. ఒకదినుసుబాణము

అడ్డవేడెము. దే. పామునడకవంటి గుఱ్ఱపునడక

అడ్డసరము. త. అటరూషము, ఒకానొక చెట్టు

అడ్డసారెలు / అడ్డసాళులు / అడ్డసాళ్లు } దే. పాచికలు

అడ్డాదిడ్డి. దే. అక్రమము

అడ్డి. దే. అక్రమము

అడ్డి. దే. అడ్డంకి, నిరోధము

అడ్డిగ. దే. అడ్డుగ

అడ్డిగలు. దే. ఆఁడువారు మెడనుంచుకొనెడు ఒకనగ

అడ్డిపడు. దే. అభ్యంతరమగు

అడ్డు. దే. అడ్డగించు, అడ్డగింత, చోటు

అడ్డుగ. త. రూకలో సగము, చిన్నములో సగము

అడ్డుగట్టి. దే. అడ్డకట్టి, గడియమ్రాను, విఘాతము

అడ్డుగొను. దే. అడ్డపడు

అడ్డేఁడు. దే. రెండుమానికలసరకు

అణఁకువ. దే. అడఁకువ

అణఁగారు. దే. అడఁగారు, ఉపశమిల్లు

అణఁగు. దే. నశించు, తగ్గు, లోఁబడు, ఉపశమిల్లు, నమ్రమగు

అణఁచు. దే. అడఁచు, అణఁగించు

అణక. దే. మెడమీఁదనున్న కాఁడిని మెడక్రిందికి తెచ్చుకొనుట

అణకించు. దే. అడకించు, అపహసించు

అణకుఁడు. స. అధముఁడు, కుత్సితుఁడు

అణవీనము / అణవ్యము } స. అణువులుపండుపొలము

అణి. స. ఇరుసుతుదిచీల, అంచు

అణిమ. స. అణుత్వము, ఒకయైశ్వర్యము

అణీయము. స. మిక్కిలి యణువు
అణీయుఁడు. స. అతిసూక్ష్మమైనవాఁడు
అణుకుఁడు. స. అల్పుఁడు, నేర్పరి
అణుజే. దే. అడుజే, ఒకవిధమైన డేగ
అణువు. స. చిఱువడ్లు, లేశము, అల్పము
అతంద్రిత. స. అలసటలేమి, జాగరూకత
అతఁడు. దే. ఆయన, ఆతగాఁడు
అతకరించే. త. క్రిందుపఱుచే, అతిక్రమించే
అతగుఁడు. దే. దుర్బలుఁడు, బీద
అతత్త్వము. స. నిజేముకానిది
అతనుఁడు. స. మన్మథుఁడు, గొప్పవాఁడు
అతర్కణము. త. నేరము, దుర్మార్గము, మట్టుమీఱినకార్యము
అతర్క్యము. స. ఊహింపఁగూడనిది
అతలకుతలము, అతలాకుతలము } దే. నలుగుట, శ్రమము, చెదరిపోవుట [ము
అతలము. స. భూలోకమునకు క్రిందిలోక
అతలస్పర్శము.స. మిక్కిలి లోఁతైనది
అతసి. స. అగిసెచెట్టు
అతికల్యాణము. స అందముకానిది
అతికించే. దే. అంటించే [బడినది
అతికృతము. స. మిగులనధికముగాఁ జేయఁ
అతిక్రమము. స. మీఱుట, దుర్మార్గము
అతిక్రమించే. స. మీఱు
అతిక్రాంతము. స. మీఱినది, అతీతము
అతిక్రాంతి. స. అతిక్రమము
అతిగండము. స. ఒకయోగము, దొడ్డచెంప గలది [కము
అతిగంధము. స. విశేషవాసన గలది, గంధ

అతిగహనము, అతిగహ్వరము } స. చొరశక్యము కానిది
అతిగుణము. స. శ్రేష్ఠమైనది, ఉత్తమగుణములు కలది
అతిచర. స. మెట్టదామర
అతిచరణము. స. విశేషవాడుక, అత్యధికముగఁ జేయుట [వేగము
అతిచారము. స. మీఱుట, గ్రహగమన
అతిచ్ఛత్ర. స. సదాపమొక్క
అతిచ్ఛత్రము. స. గుడ్డికామంచిమొక్క
అతిజనము. స. కాఁపురము లేనిది
అతిథి. స. విందు, భోజనార్థము ఇంటికి పచ్చిన యాచకుఁడు
అతిదుర్మనాయమానము. స. విశేషముగా దుఃఖించునది
అతిదేశము. స. బదులు, రూపనిష్పత్తి
అతిధృతి. స. అత్యంతధృతి గలవాఁడు, ఒకఛందస్సు
అతినువు. స. ఓడఁగడచినది, ఓడదిగినది
అతిపథము. స. మంచిత్రోవ
అతిపన్నము. స. కడచినది, తప్పిపోయినది
అతిపాతము. స. అతిక్రమము
అతిప్రసంగము, అతిప్రసక్తి } స. అధికప్రేమ,గర్వము, అవమానము
అతిబల. స. ఒకదినుసుమొక్క, విశ్వామిత్రుఁ డుపదేశించిన ఒకవిద్య, మిక్కిలి బలము గలది
అతిబాల. స. రెండేండ్లువయస్సుగలయావు
అతిబాలకుఁడు. స. శిశువు
అతిబ్రహ్మచర్యుఁడు. స. స్త్రీసంగమాదులు చేయుచే బ్రహ్మచర్యవ్రతము మానినవాఁడు

అతిభూమి. స. అతిశయము
అతిమతి. స. గర్వము
అతిమధురము. స. ఒకతియ్యనిమందు దినుసు, మంచిరుచిగలది
అతిమాత్రము. స. అధికము, మిక్కిలి
అతిమానము. స. లెక్కింపశక్యముకానిది, గర్వము
అతిమానుషము. స. మనుష్యశక్తికిమించినది
అతిముక్తము. స. పువ్వులగురివిందచెట్టు, కూడికలేనిది
అతిరథుఁడు. స. పెక్కు విలుకాండ్రతో పోరెడి యోధుఁడు
అతిరభసము. స. విశేషవేగము, తొందర
అతిరసము. స. భక్ష్యవిశేషము, అరిసె
అతిరిక్తము. స. హెచ్చినది
అతిరూపము. స. రూపములేనిది, మిగుల నందమైనది
అతిరేకము. స. ఆధిక్యము, అధికమైనది
అతిరోగము. స. క్షయరోగము
అతిలోకుఁడు. స. లోకాతీతుఁడు, మిగుల దొడ్డవాఁడు
అతివ. దే. ఆఁడుది, వనిత
అతివర్తనము. స. మన్నింపఁదగిన నేరము, దండనలేనిది [మీఱినవాఁడు
అతివర్ణాశ్రమి. స. వర్ణాశ్రమధర్మములను
అతివస. త. ఒకమందుదినుసు, అతివిష
అతివాదము. స. కఠినముగా మాటాడుట
అతివాసము. త. శ్రాద్ధదినమునకు ముందు దినము
అతివిష. స. అతివస [చ్చువాన
అతివృష్టి. స. దేశమునకు హానికరమైన హె
అతివేలము. స. అతిశయము, పెల్లు
అతిశయము. స. ఆధిక్యము, ఎక్కువ
అతిశయిల్లు. స. అగ్గలించు
అతిశాయి. స. అతిశయించినది
అతిశేషము. స. మిగిలియున్నకొంచెము
అతిసంచయము. స. ద్రవ్యము నధికముగ పోగుచేయుట
అతిసంధానము. స. మోసము
అతిసర్గము. స. కోరికనిచ్చుట, తీసివేయుట
అతిసర్జనము. స. ఈవి, కొల
అతిసారకి. స. అతిసారరోగము గలవాఁడు
అతిసారము. స. రోగవిశేషము
అతీంద్రియము. స. ప్రత్యక్షముకానిది
అతీకాశము. స. ప్రకాశము
అతీతము. స. అతిక్రాంతము, కడచినది
అతీతుఁడు. స. కడచినవాఁడు
అతీర్థము. స. తప్పుత్రోవ, అననుకూల కాలము
అతుకు. దే. అంటుకొను, అతికినతావు, అతికించు, అతికించినది
అతులము } స. సరిలేనిది
అతులితము }
అతుష్టి. స. అతృప్తి
అతేజస్కము. స. కాంతివిహీనమైనది
అత్త. దే. మగనియొక్కతల్లి, భార్యయొక్కతల్లి, తండ్రిసోదరి, మేనమామ భార్య
అత్తడి. దే. ఆఁడుగుఱ్ఱముయొక్క ఋతు కాలము
అత్తపత్తి. దే. తాఁకిన ముడుచుకొను నాకులుగల మొక్క, సిగ్గాకు
అత్తమిల్లు. త. అస్తమించు, ఒఱగు, శయనించు, వ్యాపించు
అత్తము. దే. అరఁటిపండ్లగెల, సమూహము

అత్తరము. దే. త్వర, ఆత్రము

అత్తరు / అత్తరువు } దే. సుగంధతైలము

అత్తలము / అత్తళము } దే. ఈటె

అత్తి. దే. మేడిచెట్టు

అత్తిక. స. నాట్యపరిభాషయందు అక్క

అత్తు. దే. కలియు, కూడు, తగు, పైనపు గుడ్డ

అత్తైము. త. డేగకాలిగోళ్లు తగులకుండు నట్లు చేతికిఁ గట్టుకొనుచర్మము, హస్త కవచము

అత్తెసరు. దే. గంజివార్చకుండ నన్నములో నిమిడిపోవునట్లు పెట్టఁబడి యుడికిన యన్నము

అత్యంతము. స. అధికము, మిక్కిలి [డు

అత్యంతీనుఁడు. స. విచ్చలవిడిగనడచేవాఁ

అత్యయము. స. అతిక్రమము, కష్టము, దుఃఖము, చేటు

అత్యరాళము. స. మిక్కిలి వంకరైనది

అత్యర్థము. స. అధికము

అత్యాకారము. స. తిరస్కారము

అత్యారూఢము. స. ఉన్నతపదవి

అత్యాశ. స. పేరాస

అత్యాహితము. స. మిక్కిలివెఱపు, కూడఁ బడినది, ప్రదుకుఁ గోరనిపని, గొప్ప యాపద [ఇంగువ

అత్యుగ్రము. స. మిగుల భయంకరమైనది,

అదండ్యము. స. దండింపఁదగనిది [లేనిది

అదంతము. స. దంతములురానిది,దంతములు

అదంత్యము. స. దంత్యముకానిది, పండ్లకు హానికరమైనది [అతంత్రము

అదంత్రము. త. స్వాతంత్ర్యముతప్పినది,

అదంభము. స. మోసములేనిది, మరియాద

అదంష్ట్రము. స. దంతములులేనిది, కోఱలు తీసినపాము

అదక. దే. ప్రాఁతచెప్పు

అదటు. దే. గర్వము

అదత్త. స. పెండ్లికానిపడుచు

అదత్తము. స. ఈయఁబడనిది, చెల్లనియీవి

అదనబదన. దే. చెక్కుచెదరకుండ, పోఁడి మిగా

అదను. దే. సమయము, కాలము

అదనైనవాఁడు. దే. ఆఁకొన్నవాఁడు, క్షుధితుఁడు

అదభ్రము. స. ఎక్కువది, విస్తారమైనది

అదయుఁడు. స. దయలేనివాఁడు

అదరము. త. పెదవి, అధరము

అదరించు. దే. గదుము, అదలించు

అదరు. దే. చలించు, చలనము, భయము, భయపడు

అదరుగడ. దే. బెదరు

అదరులు. దే. విస్ఫులింగములు, నిప్పులు

అదర్శనము. స. చూడమి, కల

అదలించు. దే. బెదరించు, గద్దించు

అదలు. దే. బెదరు, భయపడు

అదలుచు / అదల్చు } దే. అదలించు, బెదరించు, కోపముచేగద్దించు, తర్జించు

అదలుపు / అదల్పు } దే. అదలించుట, తర్జనము

అదవ. దే. అడ్వి, కోన

అదవద. దే. కలఁత, చింత, వ్యత్యస్తము

అదవదపడు. దే. కలఁతపడు, వ్యాకులపడు
అదాటు. దే. అకస్మాత్తు, ఉన్నట్టుండి
అదారుఁడు. స. భార్యలేనివాఁడు
అదాసుఁడు. స. దాసుఁడుకానివాఁడు
అదాహ్యాము. స. కాల్పఁబడనిది, పరమాత్మ
అది. దే. తదర్థకము
అదిగొ. దే. కనఁబడుచున్నదానిఁ జూపుట, అదిగో
అదితి. స. దేవతలతల్లి
అదితినందనుఁడు. స. అమరుఁడు
అదిర } దే. బొరా
అదిరా }
అదిరిపడు. దే. ఉలికిపడు, గర్వపడు
అదిరిపాటు. దే. ఉన్నట్టుండి, ఏమరిపాటు, గర్వము
అదుకు. దే. అతుకు, అలికినతావు
అదుము. దే. అణఁచు [ట
అదుముడు. దే. అనుముట,ఒత్తుట, కుక్కు
అదురు. దే. చలించు, అదరు
అదురుఁగ్రోవి. దే అదురువేటు
అదురుఁద్రిక్కు. దే. పశురోగవిశేషము
అదురుగడ. దే. అదిరిపాటు
అదురుగుండియ. దే భయపడుస్వభావము కలవాఁడు
అదురువేటు. దే. ఇనుపగొట్టములో మందు గట్టించి అదురునటుల ప్రేసెడువేటు
అదువ. దే. అస్థిరము
అదృకుక్కు. స. గ్రుడ్డివాఁడు
అదృశ్యత. స. కనఁబడకపోవుట
అదృశ్యము. స. దృశ్యముకానిది
అదృష్టము. స. భాగ్యము, చూడఁబడనిది
అదృష్టి. స. కోపముచేఁ గ్రూరమైనచూపు
అదె. దే. అదిగో
అదేవుఁడు. స. దేవుఁడుకానివాఁడు, నిరీశ్వరుఁడు
అదేశము. స. చెడ్డదేశము, తప్పుతావు
అదేశ్యము. స. ఆజ్ఞాపింపఁదగనిది
అద్ద. త. సగము, అరసోల, వరికుప్పలోని క్రింది సగముభాగము
అద్దకము. దే. వస్త్రమునకు వేయురంగు
అద్దగోడ. త. సగముగోడ, మఱుఁగుగోడ
అద్దమరేయి. త. అర్ధరాత్రి
అద్దము. త. సగము,ముఖము చూచుకొనెడి గాజుబిళ్ల
అద్దరి. దే. ఆదరి, ఆవల, అక్కడ
అద్ది. దే. అది, అయ్యది
అద్దికము. దే. కావలి, రక్షణము
అద్దిను. దే. అద్దె, బాడుగ
అద్దిర } దే. బొరా
అద్దిరా }
అద్దిరపడు. దే. ఆశ్చర్యపడు
అద్దిరపాటు. దే. అద్దిరపడుట
అద్దిరయ్య. దే. బొరా
అద్దు. దే. రంగువేయు, తోఁచు
అద్దువ. దే. అస్థిరము, అదువ
అద్దె. దే. బాడుగ
అద్భుతము. స. ఆశ్చర్యము, ఆశ్చర్యకరము
అద్మరుఁడు. స. తిండిపోతు
అద్యతనీయము. స. నేఁటిది, ఈకాలపుది
అద్యతనుఁడు. స, ఇప్పటివాఁడు

అద్యత్వము. స. ఇప్పుడు
అద్రవ్యము. స. పనికిమాలినవస్తువు
అద్రి. స. కొండ, చెట్టు, సూర్యుడు
అద్రిరాజము. స. హిమవత్పర్వతము
అద్రుచే. దే. అదురు, కంపించే [గుడు
అద్వంద్వుడు. స. తత్త్వజ్ఞుడు, నిస్సం
అద్వయవాది. స. జైనులదేవత
అద్వయుడు. స. సాటిలేనివాడు, దేవుడు
అద్వితీయము. స. అసమానము
అద్వేషరాగి. స. ఇష్టానిష్టములులేనివాడు
అద్వైతము. స. అభేదము, జీవేశ్వరుల
 కైక్యము చెప్పెడి మతము
అధఃకరణము. స. క్రిందుపఱచుట
అధఃకరించే. స. తక్కువపఱచే
అధఃకారము. స. క్రిందుపఱచుట
అధఃకృతము. స. తక్కువపఱుపబడినది
అధనుడు. స. నిర్ధనుడు
అధమము. స. తక్కువైనది, నీచము
అధమర్ణుడు. స. అప్పుతీసికొన్నవాడు,
 అప్పుపడ్డవాడు
అధముడు. స. నీచుడు
అధరము. స. పెదవిక్రిందిది, తక్కువైనది
అధరాంబరము. స. కట్టువస్త్రము
అధరితము. స. క్రిందుపఱుపబడినది
అధర్మము. స. ధర్మముకానిది
అధర్వము. స. ఒకవేదము
అధర్వణుడు. స. అధర్వవేదము తెలిసిన
 బ్రాహ్మణుడు, పురోహితుడు
అధర్వుడు. స. బ్రాహ్మణుడు
అధవ. స. విధవ
అధవా. స. లేనిపక్షమందు
అధార్మికుడు. స. అన్యాయమయినవాడు
అధికమాసము. స. ఒకసంవత్సరములోనే
 రెట్టింపుగా వచ్చెడునెల
అధికము. స. అతిశయము, ఎక్కువ
అధికరణము. స. ఆధారము
అధికరణికుడు. స. న్యాయాధిపతి, అధికారి
అధికరణ్యము. స. అధికారము, శక్తి
అధికరించే. స. చేదువు, అతిశయించే
అధికాంగము. స. నడికట్టు
అధికామము. స. బలముగుకోరిక
అధికారము. స. ప్రక్రియ, చెల్లుబడి, స్వ
 తంత్రము, యోగ్యబాధ్యత, దొరతనము
అధికారి. స. అధికారము కలవాడు,
 ప్రభువు
అధికుడు. స. గొప్పవాడు, దొడ్డవాడు
అధికృతుడు. స. అధికారి
అధిక్రియ. స. అధికారము [బడినది
అధిక్షిప్తము. స. ఉంచబడినది, ఆక్షేపింప
అధిక్షేపము. స. ఆక్షేపించుట, దూఱుట
అధిక్షేపించే. స. ఆక్షేపించే, దూఱు, బెద
 రించే
అధిగంత. స. పొందువాడు
అధిగతము. స. చేదువబడినది, పొందబడి
 నది [లాభము
అధిగమము. స. చేదువుట, పొందుట,
అధిగమించే. స. చదువు, పొందు, గ్ర
 హించే, నేర్పు
అధిగవము. స. ఆవువలన గలిగినది
అధిగుణము. స. ఉత్తమగుణములుగలది,
 ఎక్కువగుణము

అధిచరణము. స. ఒకవస్తువుమీఁదనడచుట
అధిజనము. స. జన్మము, పుట్టుక
అధిజ్యము. స. ఎక్కుపెట్టినది
అధిత్యక. స. కొండమీఁదినేల
అధిదంతము. స. ఎక్కువపల్లుగలది
అధిదేవత. స. సంరక్షించుదేవత
అధిదేవనము. స. జూదమాడుపలక
అధిపతి, అధిపుఁడు, అధిభువు. స. ప్రభువు, ఏలిక
అధిభోజనము. స. అధికభోజనము, మంచి భోజనము
అధిమండపము. స. న్యాయసభ
అధిమంథము. స. నేత్రరోగము
అధియజ్ఞము. స. గొప్పయజ్ఞము
అధియోగము. స. మంచిముహూర్తము
అధిరథుఁడు. స. రథమునెక్కినవాఁడు
అధిరాజు. స. గొప్పరాజు
అధిరోహణము. స. ఆరోహణము,ఎక్కుట
అధిరోహించు. స. ఆరోహించు, ఎక్కు
అధిరోహిణి. స. నిచ్చెన
అధివక్త. స. పక్షపాతముగమాటాడువాఁడు
అధివసించు. స. నివసించు, ఉండు
అధివాసము. స. ఉనికి, గృహమును ధూపాదులచేత సంస్కరించుట
అధివాసరము. స. అతివాసము
అధివిన్న. స. మొదటిపెండ్లాము
అధివేత్త. స. భార్యయుండఁగాఁ బెండ్లాడినవాఁడు
అధివేదనము. స. భార్యయుండఁగా మరలఁ బెండ్లియాడుట
అధిశ్రయణి. స. ప్రొయ్యి
అధిశ్రయము. స. నిప్పుపై నుడుకఁబెట్టుట
అధిష్ఠాత. స. అధిష్ఠించువాఁడు, ముఖ్యుఁడు
అధిష్ఠానదేవత. స. అధిదేవత
అధిష్ఠానము. స. ఆక్రమించుట, బండికన్ను, ప్రభావము, దగ్గఱనిలుచుట, నివసించుట, స్థానము, అధికారము, రాజ్యము
అధిష్ఠించు. స. ఆశ్రయించియుండు
అధిస్త్రీ. స. గొప్పయాఁడుది
అధీతము. స. అధ్యయనింప బడినది,చేదువఁబడినది
అధీతి. స. అధ్యయనము చేసినవాఁడు
అధీనము. స. ఆయత్తము, స్వాధీనము
అధీయానుఁడు. స. వేదముచేదువువిద్యార్థి
అధీవాసము. స. శరీరమునంతను కప్పు
అధీశుఁడు. స. రాజు,ప్రభువు [చేొక్కా
అధీశ్వరుఁడు. స. సమస్తసామంతులచేత సేవింపఁబడురాజు
అధునాతనము. స. ప్రస్తుతకాలమునకు సంబంధించినది
అధూమకము. స. పొగలేనిది
అధృతి. స. ధైర్యములేమి
అధృష్ణుఁడు. స. అసమర్థుఁడు
అధృష్యము. స. సమీపింపశక్యముకానిది, జయింపశక్యముకానిది [యావు
అధేనువు. స. ఇంకను యీని పాలియ్యని
అధైర్యము. స. ధైర్యములేమి
అధోంశుకము. స. కట్టువస్త్రము
అధోక్షజుఁడు. స. విష్ణువు
అధోగతి. స. తక్కువస్థితి, నాశనము [డు
అధోగతుఁడు. స. తక్కువస్థితినిపొందినవాఁ

అధోదృష్టి. స. క్రిందిచూపు.
అధోభువనము. స. పాతాళము
అధోముఖము. స. దిగుముఖముగలది
అధౌతము. స. కడుగఁబడనిది
అధ్యంసము. స. భుజముపైనున్నది
అధ్యక్షము. స. గోచరమగునది
అధ్యక్షించు. స. పరిపాలించు, ఏలు
అధ్యక్షుఁడు. స. అధికారి, ప్రత్యక్షమైన వాఁడు
అధ్యగ్నికృతము. స. వివాహవేళ అగ్నిహోత్రునిసన్నిధియందు చదివింపఁబడు స్త్రీధనము
అధ్యధిక్షేపము. స. విశేషనింద
అధ్యయనము. స. గురుముఖమున వేదము చదువుట
అధ్యయనించు. స. అధ్యయనముచేయు
అధ్యవసానము. స. నిశ్చయము, పూనిక
అధ్యవసాయము. స. ఉత్సాహము, పూనిక, శ్రద్ధ
అధ్యశనము. స. విశేషముగాతినుట
అధ్యష్టము. స. స్థైర్యములేనిది
అధ్యస్తము. స. ఒకదానిపై నుంచఁబడినది, తప్పుగాఁ దలఁపఁబడినది
అధ్యాఖ్యానము. స. కల్లజగడము, అభ్యాఖ్యానము
అధ్యాత్మదృక్కు. స. అంతరాత్మను తెలిసికొన్నవాఁడు
అధ్యాత్మము. స. జ్ఞానము, ఆత్మసంబంధమైనది
అధ్యాపకుఁడు. స. వేదమును చదివించువాఁడు
అధ్యాపనము. స. వేదమును చదివించుట
అధ్యాపించు. స. వేదమును చదివించు
అధ్యాయనము. స. అధ్యయనము
అధ్యాయము. స. గ్రంథభాగవిశేషము, ప్రకరణము

అధ్యారోపము. స. పొరపాటున నొకదానిగుణమును మఱియొకదానియం దుండునట్లు తలఁచుట
అధ్యావాపము. స. విత్తులుచల్లుట
అధ్యాస. స. మిథ్యాజ్ఞానము, తప్పుతలఁపు
అధ్యాసనము. స. ఆక్రమించుట
అధ్యావాహనికము. స. పుట్టినింటనుండి అత్తవారింటికిఁ బోవునపు డీయఁబడు నట్టి స్త్రీధనము
అధ్యాహారము. స. లేనిపదములను కొన్నిటిని తెచ్చుకొనుట, ఊహ
అధ్యూఢ. స. మొదటిపెండ్లాము
అధ్యూఢుఁడు. స. శివుఁడు
అధ్యేత. స. చదువువాఁడు
అధ్యేషణ. స. సత్కారపూర్వకముగా నొకనిని ఒకపనియందు నియోగించుట
అధ్వగ. స. ఆకాశగంగ
అధ్వగుఁడు. స. దారినడచువాఁడు, సూర్యుఁడు
అధ్వనీనుఁడు, అధ్వన్యుఁడు } స. దారినడచువాఁడు
అధ్వపుఁడు. స. మార్గములమీఁది అధికారి
అధ్వము. స. త్రోవ, కాలము
అధ్వరము. స. యాగము
అధ్వరుఁడు. స. ఒకవసువు
అధ్వర్యుఁడు. స.యజ్ఞమునందు యజుర్వేద తంత్రమును నడపువాఁడు
అధ్వాంతము. స. కనుచీఁకటి, ప్రయాణాంతము
అధ్వానము. స. అమార్గము, పాడు
అన. దే. ఆనకట్ట, అన్న, లేఁతకొమ్మ
అనంగకము. స. మనస్సు

అనంగము. స. ఆకాశము, హృదయము
అనంగుఁడు. స. మన్మథుఁడు, అంగము లేనివాఁడు
అనంత. స. భూమి, పార్వతి, ఉసిరికచెట్టు, తిప్పతీఁగ, గఱిక
అనంతము. స. ఆకాశము, మేరలేనిది, సంఖ్యా పరిమాణము
అనంతరము. స. పిమ్మట, వెనుకటిది
అనంతవిజయము. స.ధర్మరాజుయొక్క శంఖము,లెక్కకుమీఱిన జయములుగలది
అనంతశయనుఁడు. స. విష్ణువు [వాఁడు
అనంతుఁడు. స. శేషుఁడు, విష్ణువు,తుదలేని
అనఁగు. దే. కలయు
అనఁటి. దే. అరఁటి
అనకట్ట. దే. ఆనకట్ట, అడ్డకట్ట
అనక్షరము. స. ఉచ్చరింపఁగూడనిది, తిట్టు
అనక్షి. స. బలహీనమైనకన్ను
అనగ్ని. స. నిప్పుకానిది, అగ్నినుంచేని, అగ్నికార్యములుచేయని
అనగ్నిదగ్ధము. స. నిప్పుచేఁ గాల్పఁబడనిది
అనఘము. స. నిర్మలము, రమ్యము
అనఘుఁడు. స. పాపరహితుఁడు, నిర్దోషి
అనడ్వాహము. స. ఎద్దు
అనతి. స. కొద్దిపాటిదిగానుండు
అనద. త. అనాథ, అల్పుఁడు, విధవ
అనదతనము. త. అనాథత్త్వము
అనద్యతనము. స. నేఁటిదికానిది
అనధీయానుఁడు. స. వేదముచేదువనివాఁడు
అనధ్యాయము. స. చేదువరానిదినము, ఆటవిడుపు
అననము. స. ఊపిరివిడుచేట
అననుభావుకము.స.గ్రహింపశక్యముకానిది

అనన్యగతికుఁడు. స. వేఱేగతిలేనివాఁడు
అనన్యజుఁడు. స. మన్మథుఁడు
అనన్యము. స. అనితరము
అనన్యవృత్తి. స. ఒకటమనస్సుచెల్లినవాఁడు
అనన్యాదృశము, అనన్యాదృశ్యము } స. మఱియొకటితో సమానముకానిది, అసమానము
అనన్వయము. స. అన్వయములేనిది
అనపత్యము. స. సంతానములేమి
అనపత్యుఁడు. స. బిడ్డలులేనివాఁడు
అనపరాధి. స. అపరాధికానివాఁడు
అనపాయము, అనపాయి } స. అపాయములేనిది
అనభిశస్తి. స. నిర్దోషమైనది
అనము. స. ఊపిరి [ఎల్లప్పుడు, మఱిమఱి
అనయము. దే. అత్యంతము, అవశ్యము,
అనయము. స. అశుభము, నీతికానిది,ఆపద
అనరు. దే. సంకటము
అనరులు. దే. జీవస్థానము, మర్మము
అనర్గళము. స. అడ్డంకిలేనిది
అనర్ఘము. స. వెలలేనిది
అనర్ఘ్యము. స. అర్ఘ్యముకానిది, వెలలేనిది
అనర్థకము. స. పరస్పరాన్వయము లేనిది
అనర్థము. స. కీడు, అర్థములేనిది
అనర్హము. స. అర్హముకానిది
అనలము. స. అగ్ని, ఉత్పాతము
అనలుఁడు. స. అగ్నిదేవుఁడు, ఒకవసువు
అనల్పము. స. విస్తారము
అనవగ్రహము. స. నివారింపశక్యముకానిది
అనవచ్ఛిన్నము. స. అతిశయము, విచ్ఛిన్నముకానిది

అనవటిల్లు. దే. అన్నము పక్వమై చేల్లారు, ఉమ్మగిల్లు
అనవద్యము. స. నింద్యముకానిది, లోపము లేనిది
అనవద్యాంగి. స. సుందరి
అనవధానత. స. తప్పుట
అనవధి. స. మేరలేమి
అనవనము. స. రక్షింపమి
అనవభ్రమ. స. శిథిలముకానిది, చాల కాల ముండునది
అనవరతము. స. ఎల్లప్పుడు, ఎడతెగనిది
అనవరార్థ్యము. స. ముఖ్యము
అనవరోధము. స. నిరాటంకము
అనవశేషము. స. మిగతలేనిది
అనవశ్యము. స. అనగత్యము
అనవసరము. స. అవసరములేమి
అనవస్కారము. స. కడిగిశోధింపఁబడినది
అనవసానము. స. అంతములేనిది
అనవసితము. స. ముగింపనిది, నిశ్చయింపఁ బడనిది
అనవస్థ. స. అనిశ్చయము, అక్రమము
అనవస్థానము. స. నిలుకడలేనిది
అనవస్థితము. స. చంచలమైనది, విశ్వాసము లేనిది
అనవేక్షణము. స. అశ్రద్ధ
అనశనము. స. ఉపవాసము
అనశ్వరము. స. నశింపనిది
అనసూయ. స. అసూయలేమి
అనస్థికము. స. ఎముకలేనిది
అనస్సు. స. బండి
అనహంకారము. స. గర్వములేమి
అనాకారము. స. రూపములేనిది, కురూపము
అనాకృతము. స. అనివారితము
అనాగతము. స. భవిష్యత్కార్యము
అనాగతార్తవ. స. సమర్తాడనిపడుచే
అనాగము. స. పాపములేనిది
అనాచారము. స. ఆచారములేమి, ఆచారములేనిది
అనాజ్ఞాతము. స. తెలియఁబడనిది
అనాతపము. స. నీడ
అనాతురము. స. ఆతురములేనిది, అలయనిది, రోగములేనిది
అనాత్మజ్ఞుఁడు. స. అజ్ఞాని
అనాత్మ్యము. స. తనకుటుంబముమీఁద ప్రేమలేకయుండుట
అనాదరణము. స. అమర్యాదగా ప్రవర్తించుట, తిరస్కారము
అనాదరము. స. ఆదరములేమి
అనాది. స. ఆదిలేని, నిత్యమైనది
అనాదీయము. స. పూర్వికపుది
అనాదృతి. స. ఆదరములేమి
అనాదేయము. స. తీసికొనఁబడఁదగనిది
అనాదేశము. స. ఆజ్ఞాపింపఁబడనిది
అనాద్యము. స. తినఁగూడనిది
అనాథ. స. నాథుఁడు లేనిది
అనాధారుఁడు. స. ఆధారము లేనివాఁడు
అనాధి. స. చింతలేనిది
అనాప్తము. స. పొందఁబడనిది, తగనిది
అనామకుఁడు. స. పేరులేనివాఁడు, అప్రసిద్ధుఁడు
అనామధేయము. స. పేరులేనిది
అనామధేయుఁడు. స. పేరులేనివాఁడు, అప్రసిద్ధుఁడు
అనామయము. స. నిరోగిత్వము

అనామిక. స. ఉంగరపువ్రేలు
అనావృతము. స. చోవులేనిది
అనామృష్టము. స. తాఁకఁబడనిది
అనాయత్తము. స. స్వతంత్రజీవనము
అనాయాసము. స. ఆయాసములేమి, ఆయాసములేనిది, సులభము
అనాయుష్యము. స. దీర్ఘాయుష్యమునియ్యనిది
అనారంభము. స. ఆరంభములేమి
అనారతము. స. అనవరతము
అనారాధ్యుఁడు. స. పూజ్యుఁడు కానివాఁడు [ము
అనారోగ్యము. స. ఆరోగ్యములేమి, రోగ
అనార్జవము. స. దుష్ప్రవర్తన, కపటము
అనార్తవ. స. రజస్వలకానిపడుచు
అనార్యతిక్తము. స. నేలవేము
అనార్యము. స. మర్యాదహీనము, నీచము
అనార్యుఁడు. స. శూద్రుఁడు, మ్లేచ్ఛుఁడు, మర్యాదహీనుఁడు
అనార్షము. స. ఋషిసంబంధముకానిది
అనాలంబము. స. ఆధారములేనిది
అనాలంబుక. స. ముట్టుది
అనాలస్యము. స. ఆలస్యములేమి, శ్రద్ధ
అనాలస్యుఁడు. స. ఆలస్యము చేయనివాఁడు, అలసటలేనివాఁడు
అనాలాపము. స. మాటాడకయుండుట
అనాలోచితము. స. ఆలోచింపఁబడనిది
అనావర్తి, అనావృత్తము } స. మరలరానిది
అనావిద్ధము. స. హాని చేయఁబడనిది
అనావిలము. స. నిర్మలము
అనావృష్టి. స. దేశమునకు హాని కలుగునట్లు బొత్తిగా వానలేకపోవుట, వఱపు

అనాశ్రయము. స. ఆధారములేమి
అనాశ్రవము. స. విననిది, లక్ష్యపెట్టనిది
అనాస. దే. మొగలిపనసచెట్టు
అనాసాదితము. స. పొందఁబడనిది
అనాస్థ. స. శ్రద్ధలేమి, నమ్మకములేమి
అనాస్రావము. స. హానిలేనిది
అనాస్వాదము. స. రుచిలేమి
అనాస్వాదితము. స. రుచిచూడఁబడనిది
అనాహతము. స. చేలువచేయనిది
అనాహారము. స. నిరాహారము
అనాహార్యము. స. తినఁగూడనిది
అనాహూతము. స. పిలువఁబడనిది
అని. దే. యుద్ధము, అల్లిక మొదలు, ప్రకారమును దెలుపునది, ప్రసిద్ధిని దెలుపును
అనికి. దే. మూతివెడల్పుగలకుండ, అల్లిక
అనిక్నువు. స. నల్లచెఱకు
అనిచిపుచ్చు. గ్రా. పంపించు
అనిత్యము. స. నిత్యముగానిది [రము
అనిదంపూర్వము. స. అపూర్వము, అబ్బు
అనిపించు. దే. తోఁచు, చెప్పించు
అనిభృతము. స. రహస్యముకానిది, ధైర్యమైనది
అనిమానము. స. విస్తారము
అనిమిత్తము. స. హేతువులేమి, దుశ్శకునము
అనిమిషము. స. చేఁప
అనిమిషుఁడు. స. దేవత
అనిమేషత్వము. స. దేవత్వము
అనియంత్రణము. స. ఆఁబడనిది, స్వేచ్ఛయైనది
అనియతము. స. క్రమములేనిది, నిశ్చయములేనిది
అనియమము. స. నియమములేమి
అనియమితము. స. అక్రమమైనది

అనిరుద్ధుఁడు. స. మన్మథునికొడుకు, అడ్డగింపఁబడనివాఁడు
అనిర్దిష్టము. స. నిర్దేశింపఁబడనిది
అనిర్దేశ్యుఁడు. స. ఈశ్వరుఁడు
అనిర్వాణము. స. స్నానముచేయనిది, కడుగఁబడనిది
అనిర్వాహము. స. పూర్తికానిది, జీవనాధారమునకు చాలమి
అనిర్వృతము. స. సుఖములేనిది
అనిర్వృత్తి. స. సుఖములేమి, చింత, దారిద్ర్యము
అనిర్వేదము. స. నిర్వేదములేమి, ధైర్యము తెచ్చుకొనుట
అనిలము. స. గాలి
అనిలుఁడు. స. వాయుదేవుఁడు, ఒకవసువు
అనిలోడితము. స. అనుభవములేనిది, ఆలోచింపఁబడనిది
అనివర్తుఁడు. స. మరలఁబడనివాఁడు
అనివార్యము. స. నివార్యముకానిది, పోఁగొట్టఁగూడనిది
అనిశము. స. అనవరతము
అనిష్టము. స. ఇష్టముకానిది, చెఱుపు
అనీకము. స. యుద్ధము, సేన
అనీకస్థము. స. గుఱుతు, వీరమర్దళము
అనీకస్థుఁడు. స. యుద్ధమునందు నిల్చినవాఁడు
అనీకిని. స. సేనాభేదము
అనీహ. స. నిర్లక్ష్యము, అజాగ్రత్త
అను. దే. చెప్పు, అనియడుగు
అనుఁగు. దే. ముఖ్యుఁడు, మొదటిది, రమ్యము, చెలికాఁడు
అనుఁగుఁగత్తియ. దే. చెలికత్తె
అనుఁగుఁడు. స. సేవకుఁడు
అనుఁగుఁదనము. దే. స్నేహభావము, మైత్రి
అనుకంప. స. కనికరము
అనుకథనము. స. అధికారులకుఁ దెలియఁజేయుట, చెప్పుట
అనుకము. స. మోహము, కామము
అనుకరణము. స. అనుకరించుట
అనుకరించు. స. అనుకరణముచేయు, పోలు
అనుకరుఁడు. స. సహాయుఁడు
అనుకర్త. స. అనుకరించువాఁడు
అనుకర్షము. స. నొగచివర భూమిమీఁద ఆనకుండునట్లు పెట్టఁబడినకొయ్య, ఆకర్షణము
అనుకల్పము. స. ముఖ్యకల్పమునకంటె నధమమైన వేదవిధానము
అనుకాంక్ష. స. కోరిక
అనుకామము. స. కోరిక
అనుకామీనుఁడు. స. విచ్చలవిడి నడచువాఁడు
అనుకారము. స. పోలిక
అనుకారి. స. పోలునది
అనుకాలము. స. సరియైనకాలమందు
అనుకీర్తనము. స. ప్రకటనచేయుట
అనుకు. దే. ముద్దగాక పలుచేగా నుండునది
అనుకుఁడు. స. ఇచ్ఛగలవాఁడు, కాముకుఁడు
అనుకూలము. స. ఇష్టము, ఆనుకూల్యముగలది
అనుకూలించు. స. అనుకూలమగు, ఒదవు
అనుకూలుఁడు. స. ఆనుకూల్యము గలవాఁడు
అనుకృతి. స. పోలిక, అనుకారము

అనుక్తము. స. చెప్పఁబడనిది
అనుక్రందనము. స. బదులుగ నఱచుట
అనుక్రమణిక. స. విషయసూచిక
అనుక్రమము. స. ఒకటివెంబడిఒకటి
అనుక్రోశము. స. దయ, కనికరము
అనుక్షణము. స. ప్రతిక్షణము
అనుఖ్యాత. స. కనిపెట్టువాఁడు
అనుఖ్యాతి. స. చూచుట, కనిపెట్టుట
అనుగంత. స. వెంబడించువాఁడు
అనుగతము. స. పొందఁబడినది
అనుగతి } స. వెంబడించుట
అనుగమనము }
అనుగమము. స. ఒకలక్షణము, పెక్కింటికి సరిదాఁకుట
అనుగమించు. స. వెంబడించు
అనుగము. స. వెంబడించునది
అనుగలము. త. అనుకూలము, సమానము, సహాయము
అనుగవీనుఁడు. స. గొల్లవాఁడు
అనుగామి. స. వెంటవచ్చువాఁడు
అనుగుణత్వము. స. అనుకూలము
అనుగుణము. స. తగినది, అర్హము
అనుగ్రహము. స. కరుణ, ఏలుకొనుట
అనుగ్రహించు. స. దయచేయు, ఏలుకొను
అనుగ్రాహ్యము. స. అనుగ్రహింపఁదగినది
అనుచరుఁడు. స. సహాయుఁడు, దాసుఁడు
అనుచారకుఁడు. స. వెంబడించువాఁడు, భృత్యుఁడు
అనుచింతనము. స. జ్ఞప్తికిఁ దెచ్చుకొనుట
అనుచితము. స. ఉచితముకానిది

అనుచు } దే. పుచ్చు, పంపు, ఆజ్ఞాపించు
అన్చు }
అనుచ్ఛిత్తి. స. నాశముకామి [క్రొత్తది
అనుచ్ఛిష్టము. స. ఉపయోగింపఁబడనిది,
అనుజన్ముఁడు. స. తమ్ముఁడు
అనుజాత. స. చెల్లెలు
అనుజీవి. స. సేవకుఁడు
అనుజుఁడు. స. తమ్ముఁడు
అనుజ్ఞ. స. ఆజ్ఞ, సెలవు
అనుజ్ఞాతుఁడు. స. ఆజ్ఞాపింపఁబడినవాఁడు
అనుజ్ఞానము. స. అనుజ్ఞ
అనుజ్ఞాపకుఁడు. స. ఆజ్ఞాపించువాఁడు [డు
అనుజ్యేష్ఠుఁడు. స. జ్యేష్ఠునికి తరువాతవాఁ
అనుతర్షము. స. ఆశ, కల్లుమీఁదిఆశ, కల్లు త్రాగుట, కల్లుత్రాగెడుగిన్నె
అనుతర్షణము. స. కల్లుత్రాగెడుపాత్ర
అనుతాపము. స. పశ్చాత్తాపము, వగపు
అనుత్తమము. స. ముఖ్యము, మిక్కిలి శ్రేష్ఠము, సాటిలేనిది
అనుత్తరము. స. మాఱుమాటలేనిది, శ్రేష్ఠము కానిది, శ్రేష్ఠము
అనుత్పత్తి. స. ఉత్పత్తిలేమి
అనుత్పన్నము. స. పుట్టనిది
అనుత్సుకము. స. శాంతమైనది
అనుదగ్రము. స. ఉన్నతముకానిది, మెత్తనిది
అనుదర్శనము. స. పరీక్షించుట
అనుదాత్తము. స. వేదమునందలి స్వరవిశేషము [వాఁడు
అనుదారుఁడు. స. భార్యకులోఁబడియుండు

అనుదినము. స. ప్రతిదినము
అనుదృష్టి. స. అనుకూలదృష్టి
అనుదేశము. స. ఆజ్ఞ, మరలఁగనుపఱచుట
అనుద్యోగము. స. పనిలేమి
అనుద్విగ్నము. స. చింతలేనిమనసుగలది
అనుద్వేగము. స. బాధలేమి
అనుధావనము. స. కూడపరుగెత్తుట, విచారించుట
అనుధ్యాయుఁడు. స. మంచినికోరువాఁడు
అనునయము. స. ఊఱట, దుఃఖోపశమనము, వేఁడుకొనుట, మర్యాదచేయుట
అనునయించు. స. ఊఱడించు
అనునాసికము. స. ముక్కుతోఁ బలుకఁబడునది
అనునీతుఁడు. స. ఊఱడింపఁబడినవాఁడు
అనుపక్షితము స. హానిచేయఁబడనిది, చెడఁగొట్టఁబడనిది
అనుపగీతము. స. పొగడఁబడనిది
అనుపజీవనీయము. స. జీవనాధారములేనిది
అనుపతనము } స. వెంబడించుట, త్రయరాశికము
అనుపాతము }
అనుపథము. స. మంచిదారి
అనుపధి. స. కపటములేనిది
అనుపదము. స. వెంబడించునది, ఎడపదడప
అనుపదీన. స. కాలికి కొద్దియైనచెప్పులు
అనుపనీతుఁడు. స.ఉపనయనముకానివాఁడు
అనుపన్యాసము. స. చెప్పకపోవుట, ఋజువు చేయలేమి
అనుపపత్తి. స. ఉపపత్తిలేమి, అననుకూలము, సహేతుకముకానిది,దారిద్ర్యము, ఇబ్బంది
అనుపపన్నము. స. యుక్తముకానిది

అనుపమ. స. నైరృతిమూలయందలి యేనుఁగు, మేలైనది, చక్కనిది
అనుపమము. స. ఉపమానరహితము
అనుపయుక్తము. స. ఉపయుక్తము కానిది
అనుపరి. దే. సుంకముతీయువాఁడు
అనుపలబ్ధము. స. చూడఁబడనిది
అనుపల్లవము. స. పల్లవి వెంబడిచరణము
అనుపసూది. దే. గుండుసూది
అనుపస్కృతము. స. మెఱుఁగు పెట్టఁబడనిది, వండఁబడనిది
అనుపస్థితము. స. లేనిది
అనుపస్థితి. స. దగ్గఱలేకయుండుట
అనుపహతము. స. చెడనిది, క్రొత్తది
అనుపాతకము. స. గొప్పపాతకము
అనుపానము. స. మందుతోఁగూడ చేర్చిపుచ్చుకొనెడి వస్తువు, అన్నముతోఁగూడ తినఁదగిన కూర మొదలగు సాధనము
అనుపాలి. స. పాలించువాఁడు
అనుపు. దే. ఆజ్ఞాపించు, సుంకము, పంపు, ప్రయాణమందు తోడుపంపుట
అనుపురుషుఁడు. స. కూడవచ్చువాఁడు
అనుపూర్వము. స. క్రమముకలది
అనుప్రేతుఁడు. స. గురువునొద్ద చేదువనారంభించినవాఁడు
అనుప్రాణనము. స. ఊపిరివిడుచుట
అనుప్రాసము.స. శబ్దసామ్యముకలిగియుండునట్లుచెప్పిన యొక శబ్దాలంకారము, పోలునది
అనుప్లవుఁడు. స. అనుచరుఁడు, తోడు

అనుబంధము. స. అనువర్తించుట, తప్పు బయలుపఱచుట, కట్టు, చుట్టఱికము
అనుబంధించు. అస. నువర్తించు
అనుబంధుఁడు. స. చెప్పినట్టు విని నడచువాఁడు, చుట్టము
అనుబలము. స. వెనుకనున్న సేన
అనుబింబించు. స. ప్రతిఫలించు
అనుబోధనము. స. జ్ఞప్తి
అనుబోధము. స. అత్తరు, ప్రబోధనము
అనుభవము. స. అనుభవించుట, కుడుపు
అనుభవి. స. అనుభవముగలవాఁడు
అనుభవించు. స. అనుభవముచేయు, భోగించు, కుడుచు
అనుభావము. స. నిశ్చయము, ప్రభావము, మాహాత్మ్యము
అనుభావ్యము. స. అనుభవింపఁదగినది
అనుభుక్తము. స. అనుభవింపఁబడినది
అనుభుక్తి. స. అనుభవము, కుడుపు
అనుభూతము. స. అనుభవింపఁబడినది
అనుభూతి, అనుభోగము } స. అనుభవము, అనుభవించుట, కుడుపు
అనుభోగి. స. మంచిభోగమనుభవించువాఁడు
అనుభ్రాత. స. చిన్నతమ్ముఁడు
అనుమఁడు. త. హనుమంతుఁడు
అనుమతము. స. సమ్మతింపఁబడినది
అనుమతి. స. సమ్మతి, ఒకకళతక్కువైన చంద్రుఁడు గలపున్నమ
అనుమరణము. స. ఒకరిచావు ననుసరించి చేచ్చెడుచావు, సహగమనము
అనుమానపడు. దే. సందేహపడు
అనుమానము. దే. సందేహము
అనుమానము. స. ఊహించుట, సందేహము, ఎఱుఁగుటకై పనికివచ్చు సాధారము, ఊహ, సంబంధము
అనుమానించు. స. సందేహించు
అనుమితి. స. ఊహింపఁబడినది
అనుము. దే. ఒప్పు, సస్యవిశేషము
అనుములు. దే. ధాన్యవిశేషము
అనుమేయము. స. ఊహింపఁదగినది
అనుమోదము. స. సంతోషము, సమ్మతి
అనుమోదించు. స. సంతోషించు, సమ్మతించు
అనుయాత. స. వెంబడించువాఁడు
అనుయాత్రికుఁడు. స. వెంబడించువాఁడు
అనుయానము. స. వెంబడించుట
అనుయాయి. స. వెంబడించువాఁడు
అనుయుక్తము. స అడుగఁబడినది, ఆజ్ఞాపింపఁబడినది, దూషింపఁబడినది
అనుయోక్త. స. పరీక్షించువాఁడు
అనుయోగము. స. అడుగుట, ప్రశ్నము
అనుయోజనము. స. ప్రశ్నము, విచారణము
అనుయోజ్యుఁడు. స. విధేయుఁడగుభృత్యుఁడు
అనురక్తము. స. అనురాగముకలది
అనురక్తి, అనురాగము } స. ప్రేమ, కూరిమి
అనురక్తుఁడు. స. ప్రీతిగలవాఁడు
అనురతి. స. అనురాగము
అనురాధ, అనూరాధ } స. పదియేడవ నక్షత్రము
అనురూపము. స. అనుగుణము, తగినది
అనురోదనము. స. కూడ నేడ్చుట

అనురోధము } స. అనుసరించి నడచుట,
అనురోధనము } అనువర్తించుట

అనులాపము. స. మాటిమాటికిఁ జెప్పెడు మాట

అనులాపము. స. నెమలి

అనులేపనము. స. పూఁత

అనులోమము. స. ఆరోహణక్రమముగలది

అనువంశము. స. వంశవృక్షము [సము

అనువచనము. స. అప్పగించుట, ఉపన్యా

అనువదించు. స. ఒకరుచెప్పినదానిని మరలఁ జెప్పు

అనువయించు. స. గుడ్డలునేయు

అనువరి. దే. ఉపాయశాలి

అనువర్తనము. స. అనుసరించుట

అనువర్తించు. స. అనుసరించినడచు

అనువాకము. స. అధ్యాయము, కొన్నిపనసలు గల వేదభాగము

అనువాదము. స. ఒకరుచెప్పినదానిని మరల చెప్పుట

అనువాసనము. స. పరిమళమునుగలిగించుట

అనువాసి. స. సమీపమందు నివసించు వాఁడు

అనువిద్ధము. స. సంబంధించినది, కూడినది

అనువిధానము. స. విధేయత

అనువు. దే. ఉపాయము, యుక్తము, విధము, అనుకూలము, అవకాశము

అనువుచేయు. దే. సిద్ధపఱచు

అనువుపడు. దే. యుక్తమగు

అనువృత్తి. స. అంగీకారము, విధేయత

అనువేశనము. స. ప్రవేశము, అన్నయుండఁగా జరిగిన తమ్ముని పెండ్లి

అనువ్రజనము. స. అతిథిని సాగనంపుట

అనువ్రతుఁడు. స. ఒకరివ్రతమునను సరించి చేయు వ్రతముకలవాఁడు

అనుశయము. స. అనుబంధము, ద్వేషము, పశ్చాత్తాపము

అనుశాయి. స. పుణ్యపాపరూపకర్మములకు ఫలభూతములైన స్వర్గనరకాదులను అనుభవించినపిమ్మట శేషించిన పుణ్య పాపముల వాసనగలవాఁడు

అనుశాసకుఁడు. స. దండించువాఁడు, ఆజ్ఞాపించువాఁడు

అనుశాసనము. స. ఆజ్ఞ, ఆనతి

అనుశాసించు. స. ఆజ్ఞాపించు

అనుశీలనము. స. విశేషవాడుక

అనుశ్రుతము. స. నిరంతరము [వినికి

అనుశ్రుతి. స. ఇతరజన సంభాషణముల

అనుషంగము. స. చేరిక, దయ

అనుషక్తము. స. అనురాగముగలది, సంబంధించినది

అనుష్టుప్పు. స. ఒకఛందస్సు

అనుష్ఠానము. స. ఆచారము, నడవడి, ఆచరణము, వాడుక

అనుష్ఠాపనము. స. ఆచరింపఁజేయుట

అనుష్ఠించు. స. ఆచరించు, నడపు

అనుష్ఠేయము. స. అనుష్ఠింపఁదగినది

అనుష్ణుఁడు. స. వేఁడిమిలేనివాఁడు, సోమరి

అనుసంధానము. స. కూర్పు, మోక్షగ్రంథములను చదువుట [బరించు

అనుసంధించు. స. కూర్చు, భక్తిగ్రంథములఁ

అనుసమాపనము. స. క్రమముగా పరిపూర్తిచేయుట

అనుసరణము. స. చేరుట, అనుసరించుట

అనుసరించు. స. అనువర్తించు

అనుసర్పము. స. సర్పమువలెనున్న జంతువు
అనుసాయము. స. ప్రతిసాయంకాలమందు
అనుసారణి. స. రెండవసారణి అనఁగా వీణెకుఁ గలరెండవతంతి
అనుసారము. స. అనుసరణము
అనుసారి. స. అనుసరించువాఁడు
అనుసు. దే. ఇనుపకడియము
అనుస్తరణి. స. తోలుమొదలగు నాచ్ఛాదనము
అనుస్మరణము. స. తలఁపు
అనుస్యూతము. స. ఎడతెగనిది
అనుస్వారము. స. బిందువు, సున్న
అనుహారము. స. అనుకారము, పోలిక
అనూకము. స. కులము, పూర్వజన్మము, స్వభావము
అనూచానము. స. వినయము
అనూచానుఁడు. స. సాంగ వేదాధ్యయనము చేసినబ్రాహ్మణుఁడు, వినయము గలవాఁడు
అనూఢ. స. పెండ్లిలేనిది
అనూనము } స. అంతయు వెలితిలేనిది
అనూనకము }
అనూపము. స. ఎనుఁబోతు, జలసమృద్ధిగల నేల
అనూరుఁడు. స. గరుత్మంతుని యన్న
అనూర్జితము. స. అస్థిరము
అనృజుఁడు. స. శఠుఁడు, మోసకాఁడు
అనృణత్వము. స. ఋణములేమి
అనృణము. స. అప్పులేమి
అనృతకుఁడు } స. అసత్యమాడువాఁడు
అనృతి }
అనృతము. స. అసత్యము, కృషి
అనృతవాది. స. అసత్యమాడువాఁడు
అనేకపము. స. ఏనుఁగు
అనేకము. స. పెక్కు
అనేడమూకుఁడు. స. చెవిటిమూఁగ, మోసకాఁడు
అనేహస్సు. స. సమయము, తఱి
అనోకహము. స. చెట్టు, తరువు
అనౌచిత్యము. స అనర్హత
అనౌజస్యము. స. బలములేమి
అనౌద్ధత్యము. స. గర్వములేమి, వినయము
అన్న. దే. అగ్రజుఁడు, తండ్రి
అన్నగళ } దే. నపుంసకుఁడు
అన్నగళి }
అన్నన్న. దే. ఆశ్చర్యమును దెలుపునది
అన్నప్రాశనము. స. బిడ్డలకు మొట్టమొదట అన్నము తినిపించెడి యొక శుభకర్మము
అన్నభేది. స. ఒకదినుసుమందు
అన్నము. స. కూడు, తినఁబడినది
అన్నా. దే. ఆశ్చర్యార్థకము
అన్ని. దే. సమస్తము, అంతసంఖ్యగలవి
అన్ను. దే. ఒప్పిదుఁగమి, స్త్రీ
అన్నుకొను. దే. పరవశమగు
అన్నువ. దే. అల్పము, అఁదుది
అన్నువు. దే. పారవశ్యము
అన్నెకాఁడు. దే. అన్యాయకారి
అన్నెకారి. త. అన్యాయకారిణి
అన్నెము. త. ఇతరము, అన్యాయము
అన్యతమము. స. అనేకములలోనొకటి

అన్యతరము. స. రెంటిలోనొకటి
అన్యథా. స. వేఱువిధముగా
అన్యథాకరించు. స. వేఱుసేయు
అన్యము. స. వేఱయినది, సరిలేనిది
అన్యాదృశము. స. మఱియొకటితో సరి యైనది
అన్యాపదేశము. స. ఒకటిని నెపముపెట్టు కొనిచెప్పుట
అన్యాయము. స. న్యాయములేనిది, నీతి లేనిది
అన్యుఁడు. స. ఇతరుఁడు
అన్యోన్యము. స. పరస్పరము
అన్వక్షు } స. వెంబడించువాఁడు
అన్వక్షుఁడు }
అన్వయము. స. కులము, పొందిక
అన్వయించు. స. పొందికపఱచు, అర్థము చెప్పు
అన్వర్థము } స. పొసఁగినయర్థముకలది, సార్థకమైనది
అన్వర్థకము }
అన్వవాయము. స. వంశము
అన్వారోహణము. స. సహగమనమునకై స్త్రీ చితినెక్కుట
అన్వాసనము. స. సేన, చింత
అన్వాహార్యము. స. ప్రతినెలకుఁ జేయఁ దగిన పిండపితృయజ్ఞాదికము
అన్వితము. స. కూడుకొనినది
అన్వితుఁడు. స. కూడుకొన్నవాఁడు
అన్విష్టము. స. వెదకఁబడినది
అన్వీక్షకి. స. తర్కవిద్య
అన్వీక్షణము. స. వెదకుట, చూచుట
అన్వీతము. స. కూడుకొనినది
అన్వేషణ. స. వెదకుట
అన్వేషించు. స. వెదకు
అన్వేషితము. స. వెదకఁబడినది
అన్వేష్ట. స. వెదకెడివాఁడు
అప. త. తండ్రి, తల్లి, అక్క
అప. స. విరుద్ధార్థము నిచ్చు ఉపసర్గము
అపక. దే. అబక, అగప
అపకరణము. స. అపకారము చేయుట, తప్పుగాఁ జేయుట
అపకరించు. స. గెంటుటవలన నవమాన పఱచు, హానిచేయు
అపకర్త } స. అపకారముచేయు వాఁడు, శత్రువు
అపకారకుఁడు }
అపకర్తనము. స. ముక్కలుగా కోయుట
అపకర్షము. స. ఆకర్షణము, తక్కువపాటు
అపకలంకము. స. గొప్పకళంకము
అపకారము. స. కీడు
అపకారి. స. అపకారము చేయువాఁడు
అపకీర్తి. స. చెడుపేరు
అపకృతి. స. కీడు
అపకృతుఁడు. స. అపకారము చేయఁబడిన వాఁడు
అపకృష్టము. స. అధమము
అపకృష్టి. స. అపకర్షణము, ఆకర్షణము
అపక్రమము. స. క్రమభంగము, యుద్ధము నుండి పాఱుట
అపక్రమించు. స. యుద్ధమునుండి పాఱి పోవు
అపక్రోశము. స. తిట్టు
అపక్వము. స. పండనిది, పచ్చిది
అపక్షయము. స. తగ్గుట, నాశము
అపక్షీణము. స. తగ్గినది
అపఖ్యాతి. స. అపకీర్తి

అపగతము. స. పోయినది
అపగమము. స. గమనము, పోక
అపఘనము. స. శరీరము, అవయవము
అపఘాతము. స. కొట్టుట, చంపుట, బలవన్మరణము
అపచయము. స. తక్కువ, పువ్వులను గోయుట, హాని, నష్టము
అపచయించు. స. పువ్వులఁగోయు
అపచరించు. స. పెద్దలయెడ తప్పుచేయు
అపచాయితుఁడు స. పూజింపఁబడినవాఁడు
అపచారము. స. పెద్దలయెడఁ జేసినతప్పు, లోపము, హాని, చావు
అపచితి. స. హాని, పూజ
అపచితుఁడు. స. పూజింపఁబడినవాఁడు
అపచుఁడు. స. చేతకానివంటవాఁడు
అపజయము. స. పరాజయము, ఓటమి
అపజాతుఁడు. స. దుష్టపుత్రుఁడు
అపజ్ఞానము. స. లేదనుట, మఱుగుపఱచుట
అపటి. స. తెర
అపటువు. స. బాలుఁడు, తెవులుగొంటు
అపణ్యము. స. అమ్మఁగూడనిది
అపతల్పకము. స. అర్ధచంద్రాకారమైన తలగడ
అపతోక. స. ఈఁచుకపోయినయావు
అపత్నీకుఁడు. స. భార్యపోయినవాఁడు
అపత్యము. స. సంతానము, బిడ్డ
అపత్రప. స. పరులవలనఁ గలిగినసిగ్గు, సిగ్గుమాలినతనము
అపత్రపిష్ణువు. స. సిగ్గుగలవాఁడు
అపథము. స. తప్పుత్రోవ
అపథ్యము. స. పథ్యముకానిది
అపదాంతరము. స. కదిసినది
అపదానము. స. కడచినపని, సద్వృత్తి
అపదార్థము. స. శూన్యత
అపదిశము. స. రెండుదిక్కులమధ్యభాగము, విదిక్కు
అపదూఱు. దే. ఊరక మోసినదూఱు
అపదేవత. స. పిశాచము
అపదేశము. స. నెపము, నిమిత్తము, కపటము
అపధ్వస్తము. స. తిట్టఁబడినది, తిరస్కరింపఁబడినది, విడువఁబడినది
అపధ్వస్థుఁడు. స. తిరస్కరింపఁ బడినవాఁడు
అపనమ్మిక. దే. అవిశ్వాసము
అపనయనము, అపనయము } స. తొలఁగించుట, కీడు
అపనయించు. స. తొలఁగించు, పోఁగొట్టు
అపనింద. స. వృథాదూషణము
అపనీతము. స. తొలఁగింపఁబడినది
అపనుదము. స. తొలఁగించునది
అపనెపము. దే. అపవాదము
అపనేయము. స. తొలఁగింపఁదగినది
అపనోదము. స. తొలఁగించుట
అపనోది. స. తొలఁగించునది
అపపాఠము. స. చేదువుటలోని తప్పు, తప్పుపాఠము
అపపాడి. దే. అన్యాయము
అపపాత్రుఁడు, అపపాత్రితుఁడు } స. కులముచెడినందున తన బంధువుల పాత్రలతో నీళ్లు త్రాగనీయఁబడనివాఁడు
అపపాదత్రము. స. లాడముకొట్టని గుఱ్ఱము మొదలగునది

అపపీడ. స. హఠాత్తుగాఁ గలుగువ్యాధి
అపప్రజాత. స. గర్భవిచ్ఛిత్తి గలిగిన స్త్రీ
అపప్రథ. స. చెడ్డపేరు, అపకీర్తి
అపప్రదానము. స. లంచము
అపభ్రంశము. స. అపశబ్దము, జాఱుట, భాషావిశేషము
అపభాషణము. స. నింద, తిట్టు
అపభూతి. స. అపజయము, నష్టము
అపమర్దము. స. బాధ, దుమ్ము
అపమానము. స. అవమానము
అపమార్గము. స. ప్రక్కత్రోవ
అపమిత్యకము. స. కుదువయుంచి యెరువు తెచ్చుకొన్నది [చావు, గండము
అపమృత్యువు. స. అకస్మాత్తుగాఁ గలిగిన
అపమృషితము. స. తెలియఁబడనిది, సహింపఁ గూడనిది
అపయశము. స. అపఖ్యాతి [బోవుట
అపయానము. స. అపక్రమము, వెనుకకుఁ
అపరంజి. దే. కుందనము, మేలిమిబంగారు
అపర. స. మావి
అపరక్తము. స. రంగులేనిది, రక్తములేనిది, తృప్తిలేనిది
అపరక్రియ. స. చేచ్చినవానినిగుఱించి నుకచేయు కర్మము
అపరగిరి. స అస్తాద్రి
అపరజలధి. స. పశ్చిమసముద్రము
అపరతి. స. అతృప్తి
అపరనామము. స. రెండవపేరు
అపరపక్షము. స. కృష్ణపక్షము
అపరభాగము. స. వెనుకటిభాగము
అపరము. స. ఇతరము, క్రిందిది, మీఁదిది
అపరవము. స. కలహము, అపకీర్తి
అపరస్వరము. స. ఎడతెగనిక్రియ
అపరాంగము. స. దేహముయొక్క వెనుకటిభాగము
అపరాగము. స. విరోధము, అతృప్తి
అపరాజిత. స. పార్వతి, విష్ణుక్రాంతము
అపరాజితము. స. ఇంద్రరథము, జయింపఁబడనిది [గెలువఁబడనివాఁడు
అపరాజితుఁడు. స. విష్ణువు, శివుఁడు,
అపరాతిరి. దే. అర్ధరాత్రము
అపరాధము. స. తప్పు, దండన
అపరాధి. స. తప్పుగలవాఁడు
అపరాద్ధపృషత్కుఁడు. స. గుఱితప్పిన బాణముగలవాఁడు
అపరాద్ధము. స. తప్పినది [కర్మలు
అపరాలు. దే. కాయధాన్యము, అపర
అపరాహ్ణము. స. దినము మూఁడుభాగములు చేయఁగా కడపటిభాగము
అపరిగ్రహము. స. ఒకరివలన నెద్దియుఁ గొన నిష్టములేమి
అపరిచ్ఛిన్నము. స. కనుఁగొనఁబడనిది, సంబంధము గలది [బడనిది
అపరినిష్ఠితము. స. యుక్తముగా నుంచేఁ
అపరిమితము. స. పరిమితముకానిది
అపరిశేషము స. మిగతలేనిది
అపరిష్కృతము. స. నునుపుచేయఁబడనిది, ముతక అయినది
అపరిహార్యము. స. పోఁగొట్టఁగూడనిది
అపరీక్షితుఁడు. స. ఆలోచన లేక చేయు
అపరూపము. స. వికృతాకారము [వాఁడు
అపరోక్షము. స. గోచరము, సమక్షము

అపరోధము. స. నిషేధము
అపర్ణ. స. పార్వతి
అపర్యాప్తము. స. చాలనిది, అమితము
అపర్యాప్తి. స. చాలమి
అపలపించు. స. మఱుఁగుపుచ్చు
అపలభ. స. బుద్ధివిశేషము
అపలాపము. స. మఱుఁగుమాట, ఎఱిఁగియుండఁగా నెఱుఁగననుట
అపలాపి. స. మాటనుమఱుగుపఱచువాఁడు, ఎఱిఁగియుండి యెఱుఁగననువాఁడు
అపల్యూలనము. స. కడుగకుండుట, ఉతకకుండుట
అపవచనము. స. దుర్భాషలాడుట
అపవనము. స. తోఁట
అపవరకము. స. లోగది
అపవరణము. స. కప్పుట, వస్త్రము
అపవర్గము. స. మోక్షము, ఈవి
అపవర్జనము. స. విడుపు, మోక్షము, ఈవి
అపవర్తనము. స. మిక్కిలి తక్కువపనుల నుండి మరలుట
అపవాదము. స. దూఱు, ఆజ్ఞ
అపవారణము. స. మఱుఁగు
అపవాహము, అపవాహనము } స. తీసికొనిపోవుట, తొలఁగించుట
అపవిఘ్నము. స. విఘ్నములేనిది
అపవిత్రము. స. పవిత్రముకానిది, అపరిశుద్ధమైనది
అపవిద్య. స. అజ్ఞానము, మాయ
అపవిష. స. అతివస
అపవృత్తి. స. తుద

అపవేళ. స. అసమయము
అపవోఢ. స. మోసికొనిపోవువాఁడు
అపవ్యయము. స. పాడువ్యయము
అపశదుఁడు. స. నీచుఁడు
అపశబ్దము. స. అపభ్రంశము, వ్యాకరణవిరుద్ధమైన పదము
అపశ్రయము. స. తలగడ
అపష్ఠువు. స. ప్రతికూలము, కాలము
అపసత్యము. స. అప్రమాణము
అపసధ్యము. స. ఔపాసనాగ్ని
అపసరణము. స. తీసివేయుట
అపసరము. స. తొలఁగుట
అపసరిల్లు. స. తొలఁగు
అపసర్జనము. స. విడుపు, ఈవి
అపసర్పుఁడు. స. వేగులవాఁడు
అపసవ్యము. స. కుడిభాగము, ప్రతికూలము
అపసారము. స. అపసరము, తొలఁగుట
అపసిద్ధాంతము. స. తప్పుసిద్ధాంతము
అపస్కరము. స. రథముయొక్క యేదేని అవయవము
అపస్నాతుఁడు. స. చావునిమిత్తము స్నానము చేసినవాఁడు
అపస్నానము. స. చావునిమిత్తపుస్నానము
అపస్మారము. స. దుఃఖాదులచేఁ గలిగెడి యావేశము, రోగవిశేషము
అపస్మారి. స. అపస్మారముకలవాఁడు
అపస్మృతి. స. అపస్మారము
అపస్వరము. స. తప్పుస్వరము
అపహతము. స. నాశముచేయఁబడినది, చంపఁబడినది

అపహాము. స. చెఱచేసినది, పోఁగొట్టునది
అపహారణము. స. మోసపుచ్చి తీసికొని పోవుట
అపహరించు. స. మోసపుచ్చితీసికొనిపోవు
అపహర్త. స. అపహరించువాఁడు
అపహసించు. స. నవ్వు, గేలిచేయు
అపహసితము. స. అపహాసము
అపహారము. స. అపహరించుట, హాని
అపహాసము } స. ఎగతాళి
అపహాస్యము }
అపహృతము. స. అపహరింపఁబడినది
అపహృతి. స. అపహరణము
అపహ్నవము. స. మఱుఁగుమాట, స్నేహము
అపహ్నవించు. స. మర్మపెట్టు
అపాఙ్క్తేయుఁడు. స. పంక్తిలో నుండుట కర్హుఁడుకానివాఁడు
అపాంగము. స. కడకన్ను, అంగహీనము
అపాంపతి. స. సముద్రము
అపాకరణము. స. తొలగించుట, తోలి వేయుట
అపాకరించు. స. తొలఁగించు
అపాకర్మ. స. అప్పుతీర్చుట, తీర్చివేయుట
అపాటవము. స. అశక్తి, దౌర్బల్యము, రోగము
అపాత్రము. స. పనికిమాలిన పాత్రము, అయోగ్యమయినది
అపాత్రుఁడు. స. అయోగ్యుఁడు [అది
అపాదానము. స. ఎందుండి పాయునో
అపాననము. స. ఊపిరి లోనికిఁదీయుట
అపానము. స. ముడ్డి లేక మూడి, మూడి గాలి, ఊపిరివిడుచుట, క్రిందికి పోవు వాయువు, ముడ్డి
అపానృతము. స. అసత్యముకానిది, నిజమైనది
అపామార్గము. స. ఉత్తరేనుమొక్క
అపాయము. స. హాని, చెఱుపు
అపారపారము. స. సముద్రము
అపారము. స. ఈవలిదరి, దరిలేనిది
అపార్థము. స. తప్పర్థము
అపావృతము. స కప్పఁబడినది, విచ్చలవిడియైనది, తెఱవఁబడినది
అపావృతుఁడు స. స్వతంత్రుఁడు
అపావృత్తము. స. మరలినది, త్రిప్పఁబడినది
అపాశ్రయము. స. ఒఱగుదిండు, ప్రాపు పోయినది
అపాసనము. స. వధము
అపాసనము. స. తోసివేయుట, విడుచుట, చంపుట
అపాసువు. స ప్రాణములేనిది, చచ్చినది
అపాస్తము. స. నివర్తింపఁబడినది
అపితృకము. స. తండ్రిదికానిది, తండ్రి లేనిది
అపిధానము. స. తిరోధానము, మఱుఁగు
అపినద్ధము. స. కట్టఁబడినది (వస్త్రము)
అపీతము. స. త్రాగనిది
అపుంసుఁడు. స. పురుషుఁడుకానివాఁడు, ఖోజ్జావాఁడు
అపుంస్క. స. మగఁడులేని స్త్రీ
అపుడు. దే. అప్పుడు
అపుణ్యము. స. దుష్టమైనది
అపునర్భవము. స. మోక్షము [లేనిది,అరుదు
అపురూపము. త. అపూర్వము, పూర్వము
అపుష్పము. స. మేడిచెట్టు
అపూపము. స. పిండివంట
అపూరణి. స. బూరుగుచెట్టు
అపూర్వము. స. అపురూపము
అపూర్వవాది. స. మీమాంసకుఁడు

అపృష్టము. స. అడుగఁబడనిది
అపేక్ష. స. కోరిక, కాంక్ష
అపేక్షించు. స. కోరు, కాంక్షించు
అపేక్షితము. స. కోరఁబడినది
అపేక్ష్యము. స. కోరఁదగినది
అపేతము. స. తొలఁగినది
అపేయము. స. త్రాగఁదగనిది
అపోగండుఁడు. స. శిశువు, చొట్టపోయిన శరీరముగలవాఁడు, పళులుగలవాఁడు
అపోసానము. త. ఆపోశనము
అపోహము. స. లేనిది ఊహించుట
అపౌరుషేయము. స. అమానుషశక్తి, పిఱికితనము
అప్పు. దే. అప్పుడు
అప్ప. త. తండ్రి, తల్లి, అక్క, అన్న, ఆశ్చర్యమును దెల్పునది
అప్పగించు. త. ఒప్పగించు, అధీనముచేయు
అప్పగింత. త. ఒప్పగింత, అర్పణము
అప్పచి } దే. అపూపము
అప్పచ్చి }
అప్పచ్చులు. దే అపూపములు, ఒకఆట
అప్పటము. దే. కలపడములేనిది, అచ్ఛము
అప్పటి. దే. మరల
అప్పడము. త. భక్ష్యవిశేషము, అర్పటము
అప్పతి. స. వరుణుఁడు, నీటిఱేఁడు
అప్పన. త. అనుమతి, ఆజ్ఞ
అప్పనము. త. అర్పణము, కప్పము, కానుక, కరము
అప్పనసేయు. త. ఒప్పగించు
అప్పము. త. భక్ష్యవిశేషము, గుడాపూ[పము
అప్పళము. త. అప్పడము, ఆస్ఫాలనము, శీఘ్రము
అప్పళించు. త. యత్నించు, చేఱుచు, కప్పు, గ్రహించు, తుడుచు, మెత్తు, ఆక్రమించు, పూను, తాఁకు
అప్పళింత. త. చేఱుపు
అప్పసము. దే. సతతము
అప్పిత్తము. స. నిప్పు
అప్పు. దే. ఋణము
అప్పు. స. జలము
అప్పుడు. దే. ఆకాలము
అప్పుపడు. దే. ఋణపడు
అప్పులకాఁపు } దే. అప్పు పుచ్చుకొన్నవాఁడు
అప్పులపోతు }
అప్పులవాఁడు. దే. అప్పిచ్చినవాఁడు
అప్యము. స. నీటిసంబంధమైనది
అప్రకాశత. స. తెలియరామి
అప్రగుణము. స. చెదిరినది, ఆకులము
అప్రతర్క్యము. స. విచారింపఁబడనిది
అప్రతికారము. స. కృతఘ్నత
అప్రతిగ్రాహకుఁడు. స. ఒకరివలన నెద్దియేనియుఁ గొననివాఁడు
అప్రతిద్వంద్వుఁడు. స. అసమానుఁడైనవాఁడు
అప్రతిపత్తి. స. అంగీకారము, తెలివిలేమి, అజాగరూకత, కలవరము
అప్రతిభటుఁడు } స. సాటిలేనిశూరుఁడు
అప్రతిరథుఁడు }
అప్రతిరథము. స. నిరుపమానము
అప్రతిష్ఠ. స. అగౌరవము, అపకీర్తి
అప్రతిహతము. స. అనివార్యము, అడ్డమాడఁగూడనిది
అప్రదక్షిణము. స. ఎడమప్రక్కగా చుట్టి వచ్చుట
ప్రమాణము. స. తప్పుప్రమాణము

అప్రమాదము. స. జాగ్రత్త
అప్రమేయము. స. మితిచెప్పఁదగనిది
అప్రయుక్తము. స. ఉపయోగింపఁబడనిది
అప్రయోజకుఁడు. స. ప్రయోజకుఁడు కానివాఁడు
అప్రయోజనము. స. ప్రయోజనము లేమి
అప్రవృత్తి. స. పనిచేయకుండుట, మాంద్యము, విరేచనబద్ధము
అప్రశస్తము. స. ప్రశస్తముకానిది
అప్రసక్తము. స. అడుగఁబడనిది, సంబంధములేనిది
అప్రసాదము. స. అనుగ్రహములేమి
అప్రసిద్ధము. స. ప్రసిద్ధముకానిది
అప్రస్తుతము. స. అర్హముకానిది, సంబంధములేనిది
అప్రహతము. స. దున్ననినేల
అప్రాకరణికము. స. అంశమునకు సంబంధింపనిది
అప్రాకృతము. స. సామాన్యముకానిది, విశేషమైనది
అప్రాప్తవ్యవహారుఁడు. స. వ్యవహారదశకు రానివాఁడు
అప్రాప్యము. స. పొందశక్యముకానిది
అప్రామాణికము. స. నమ్మఁదగనిది
అప్రామాణికుఁడు. స. ప్రామాణికుఁడు కానివాఁడు
అప్రాశ్యుఁడు. స. పంక్తియందు భుజింపఁదగనివాఁడు
అప్రియము. స. ప్రియముకానిది
అప్సరస. స. అప్సరస్త్రీ, అచ్చేర
అబందర. త. క్రమభంగము, చేక్కున చెడినది

అబక. దే. కొయ్యతెడ్డు
అబద్ధము. స. అనర్థకము, పొసఁగనిమాట
అబల. స. స్త్రీ
అబాధము. స. అడ్డపాటులేనిది
అబాధితము. స. నిరాక్షేపమైనది
అబిసీలు. దే. సికారు, వాహ్యాళి
అబోధవేళ. స. అపరాత్రి, అనధ్యయనసమయము
అబ్జజుఁడు. స. బ్రహ్మ, తమ్మిచూలి
అబ్జబాంధవుఁడు. స. సూర్యుఁడు
అబ్జము. స. తామర, ఉప్పు, శంఖము
అబ్జయోని. స బ్రహ్మ
అబ్జారి. స. చంద్రుఁడు
అబ్జిని. స. సరస్సు
అబ్జుఁడు. స. చంద్రుఁడు
అబ్దము. స. ఏఁడు, అద్దము, మబ్బు
అబ్ధి. స. సముద్రము
అబ్ధికఫము. స. నురుఁగు
అబ్ధిజ. స. లక్ష్మీదేవి
అబ్ధిజీవి. స. చేపలనుబట్టి జీవించువాఁడు
అబ్ధిపల్లవము. స. పగడము
అబ్ధిమేఖల. స. భూమి
అబ్బ. త. తండ్రి, బాధను ఆశ్చర్యమును దెల్పునది
అబ్బకాఁడు. దే. మూఢుఁడు
అబ్బరము. త. అపారము
అబ్బాటు. దే. జనసమ్మర్దమువలనఁ గలిగెడు కాఁక, ఆకస్మికము
అబ్బాలాడు. దే. తడఁబడు
అబ్బు. దే. దొరకు
అబ్బురపడు, అబ్బురపాటు } త. ఆశ్చర్యపడుట

అబ్బురము. త. ఆశ్చర్యము, అపూర్వము
అబ్బెంద. దే. ఒకానొకచెట్టు
అబ్బెసము. త. అలవాటు, అభ్యాసము
అబ్భక్షణము. స. నీళ్లు త్రాగియుండు నొక ఉపవాసము
అబ్రపడు. దే. ఆశ్చర్యపడు
అబ్రము. త. ఆశ్చర్యము, అపురూపము
అబ్రహ్మచర్య. స. సంభోగము
అబ్రహ్మణ్యము. స. చంపఁదగననుమాట, బ్రాహ్మణునికిఁదగనిది
అబ్రాసి. స. సముద్రము, నీరుకుప్ప
అబ్రాహ్మణుఁడు. స. బ్రాహ్మణుఁడు కాని వాఁడు
అబ్రాహ్మణ్యము. స. బ్రాహ్మణాచారములను మీఱుట
అబ్లింగము. స. జలకణములు, జలములో వాయురూపమగు జలభాగము
అభంగము. స. భంగములేనిది,అలలులేనిది
అభంగురము. స. నశింపనిది, చెడనిది, నిరంతరమైనది, దృఢమైనది
అభక్ష్యము. స. తినఁగూడనిది
అభముశుభము స. శుభాశుభములు,మంచి చెడ్డలు
అభయ. స. కరకచెట్టు
అభయము. స. వట్టివేరు, భయములేనిది
అభర్తృక. స. విధవ, పెండ్లికాని స్త్రీ
అభవము. స. జన్మరాహిత్యము, మోక్షము, నాశము
అభవుఁడు. స. ఈశ్వరుఁడు, పుట్టుకలేని వాఁడు
అభాండము. గ్రా. అపవాదము
అభాగ్యము. స. భాగ్యములేమి, భాగ్యము లేనిది
అభావము. స. లేమి, చావు
అభాషణము. స. మాటలేమి, మౌనము
అభికము. స. కామము
అభికామము. స. కోరిక
అభికుఁడు. స. ఇచ్ఛగలవాఁడు
అభిక్రందము. స. అఱపు
అభిక్రమము. స. దండెత్తిపోవుట
అభిక్రోశకుఁడు. స. తిట్టువాఁడు
అభిఖ్య. స. పేరు, కీర్తి
అభిఖ్యానము. స. కీర్తి
అభిగంత. స. స్త్రీసంబంధముగలవాఁడు
అభిగతము. స. పొందఁబడినది
అభిగమనము, అభిగమము } స. పొందు, ఎదురుగాఁ బోవుట, సమీపించుట, కలియుట
అభిగమ్యము. స. పొందఁదగినది
అభిగామి. స. పోవువాఁడు, పొందువాఁడు
అభిగుప్తి. స. రక్షణము
అభిగోప్త. స. కాపాడువాఁడు
అభిగ్రహము. స. శత్రువు నెదిరించుట, దొంగలు దారిగట్టికొట్టుట
అభిఘరించు. స. నెయ్యిరాల్చు
అభిఘాతము. స. కొట్టు, దెబ్బ, హాని
అభిఘాతి. స. శత్రువు, అభిఘాతకుఁడు
అభిఘారము. స. అభిఘరించుట
అభిచరించు. స. తిరుగు
అభిచరుఁడు. స. సహాయుఁడు, తోడు వచ్చినవాఁడు
అభిచారము. స. హింసార్థమైన హోమ కర్మము, పంపు
అభిచారికుఁడు. స. గారడీవిద్యవాఁడు
అభిజనము. స. పుట్టుచోటు, కులము, పొగడ్త, గోత్రము, గొప్పకులమువారు

అభిజనుఁడు. స. కులశ్రేష్ఠుఁడు
అభిజాతుఁడు. స. మంచికులంబునఁ బుట్టిన వాఁడు, చేదువరి
అభిజిత్తు. స. పగటఁ బదునాల్గుగడియల మీఁద రెండు గడియలకాలము
అభిజ్ఞానము. స. గుఱుతు, తెలివి
అభిజ్ఞుఁడు. స. తెలివిగలవాఁడు, నేర్పరి
అభితశ్చరులు. స. పరివారము
అభిదర్శించు. స. చూచు
అభిద్యమానము. స. వేఱుకానిది, కూడియున్నది
అభిద్రవిణము. స. ముట్టడి
అభిధ. స. సంకేతితములగు పదపదార్థముల సంబంధమును దెలియఁ జేయు నొక శబ్దవృత్తి
అభిధానము } స. పేరు
అభిధేయము }
అభిధ్య. స. పరద్రవ్యమునం దపేక్ష
అభినందనము. స. సంతోషించుట
అభినందించు. స. సంతోషించు, పొగడు
అభినంద్యము. స. సంతోషపెట్టఁబడినది
అభినయము. స. అంగన్యాసాదులచే అర్థమును సూచించుట
అభినయించు. స. అర్థమును సూచించు
అభినవము. స. క్రొత్త
అభిని. త. నల్లమందు, అహిఫేనము
అభినియుక్తము. స. పనిగలది
అభినిరతి. స. రుచి, చేరువ
అభినిర్ముక్తము. స. విడిచిపెట్టఁబడినది
అభినిర్ముక్తుఁడు. స. సూర్యుఁ డస్తమించువేళ నిద్రించువాఁడు
అభినిర్యాణము. స. బయలుదేఱుట, ప్రయాణము
అభినివిష్టము. స. శ్రద్ధగలది, పట్టుదల
అభినివేశము. స. చేరువ, పట్టు, శ్రద్ధ, ప్రేమ, కాంక్ష, నిశ్చితబుద్ధి
అభినిష్పత్తి. స. పూర్తి
అభినీతము. స. న్యాయముతోఁగూడినది
అభినుతము. స. స్తుతింపఁబడినది
అభినుతి. స. స్తుతి
అభినుతించు స. పొగడు
అభినేత. స. నటుఁడు, వేషధారి
అభినేత్రి. స. నటి, వేషమువేయు స్త్రీ
అభినేయము } స. నాటకమునందు ప్రదర్శింపఁదగినది
అభినేతవ్యము }
అభిన్యాసము. స. సన్నిపాతరోగవిశేషము
అభిపన్నుఁడు. స. అంగీకరింపఁబడినవాఁడు. శరణుఁజొచ్చినవాఁడు, ఆపదపొందినవాఁడు
అభిపాతము. స. పడుట
అభిపుష్పము. స. పుష్పములతో నిండియున్నది, ఉత్తమపుష్పము
అభిపూజనము. స. గౌరవించుట
అభిపూరణము. స. నింపుట
అభిప్రణయము. స. ప్రేమ
అభిప్రాయము. స. తాత్పర్యము, తలఁపు
అభిప్రేతము. స. తలఁపఁబడినది, సమ్మతము
అభిప్లవము. స. ఆపద, వఱద
అభిభవనము. స. తిరస్కారము,అభిమానము
అభిభవించు స. తిరస్కరించు
అభిభూతము. స. తిరస్కరింపఁబడినది
అభిభూతి. స. శ్రైష్ఠ్యము

ప్ర

అభిమంత్రణము. స. పిలుపు, మంత్రాహ్వానము
అభిమంత్రించే. స. పిలుచే
అభిమంత్రితము. స. అభిమంత్రింపఁబడినది
అభిమతము. స. సమ్మతి, సమ్మతము
అభిమతి. స. గర్వము, మర్యాద, కోరిక
అభిమరము. స. చంపుట, యుద్ధము
అభిమర్దము. స. యుద్ధము, రాయిడి
అభిమర్శనము. స. నిమురుట, ప్రేమచేత శరీరమును దువ్వుట
అభిమర్శించే. స. ప్రేమచే శరీరమును తడవు, నిమురు
అభిమాదము. స. మత్తు
అభిమానపుత్త్రుఁడు. స. కుమారునివలె రక్షింపఁబడువాఁడు
అభిమానము. స. గర్వము, అజ్ఞానము, సంరక్షణ ప్రేమము
అభిమాని. స. అభిమానముగలవాఁడు
అభిమానించే. స. గొప్పపఱచే, గారవించే
అభిముఖత. స ఎదుట, సమీపము, అనుకూలత
అభిముఖము. స. ఎదురు మొగమైనది
అభియాతి. స. శత్రువు
అభియానము. స. ఎదురుకొనిపోవుట
అభియుక్తుఁడు } స. శత్రువు నెదిరించినవాఁడు, వాది
అభియోక్త }
అభియోక్తవ్యము. స. వ్యాజ్యేము లేఁబడఁదగినది
అభియోగము. స. పగ కెదిరించేట, పూనిక
అభియోగి. స. అభియోక్త
అభియోగించే. స. పగ కెదిరించే

అభిరతి. స. అపేక్ష, ప్రీతి
అభిరామము. స. ఒప్పిదమైనది
అభిరుచి. స. అత్యాసక్తి
అభిరుచిరము. స. మిగుల ముచ్చటైనది, మనోహరమైనది
అభిరూపుఁడు. స. ఒప్పిదము గలవాఁడు, తెలివిగలవాఁడు
అభిలషించే. స. కోరు, వాంఛించే
అభిలాపము. స. శబ్దము
అభిలావము. స. కోఁత
అభిలాష. స. కోరిక
అభిలాషి. స. అభిలాషకలవాఁడు
అభిలాషుకుఁడు. స. కోరికగలవాఁడు
అభిలేఖితము. స. పత్త్రము
అభివందనము. స. నమస్కారము
అభివంద్యులు. స. పూజ్యులు
అభివాదకుఁడు. స. మ్రొక్కువాఁడు
అభివాదనము. స. గోత్రనామములు చెప్పి పాదములు సోఁక మ్రొక్కుట
అభివిఖ్యాతము. స. అందఱకుఁ దెలియఁబడినది, ప్రసిద్ధికెక్కినది
అభివినీతము. స. చక్కనిపద్ధతులు గలది, చక్కని ప్రవర్తనగలది, స్వచ్ఛమైనది
అభివృద్ధి. స. పెంపు
అభివ్యంజకము. స. కనఁబఱచేనది
అభివ్యక్తము. స. ప్రకటము
అభివ్యక్తి. స. ప్రతిబింబము, ప్రకాశము
అభివ్యాహరణము. స. ఉచ్చరించేట, పలుకుట
అభిశంసనము. స. నింద
అభిశస్త. స. విరోధి, హానిచేయువాఁడు
అభిశస్తము. స. నింద మోపఁబడినది

అభిశస్తి. స. దూఱుట, వేఁడుట
అభిశస్తుఁడు. స. నిందింపఁబడినవాఁడు
అభిశాపనము. స. శపించుట
అభిశాపము. స. అపదూఱు
అభిశోచనము. స. అమితదుఃఖము
అభిశ్రవణము. స. శ్రాద్ధకాలమందు భోక్తలు భుజించుచుండఁగా నితరబ్రాహ్మణులు వేదమంత్రములఁ జదువుట
అభిశ్రావము. స. చెవియిచ్చి వినుట
అభిషంగము } స. అవమానము, తిట్టు,
అభిసంగము } చేరిక, ఆపద, ఒట్టు కౌఁగిలి, దయ్యముపట్టుట [జ్ఞము
అభిషవము. స. కల్లుతేట, స్నానము, య
అభిషిక్తుఁడు. స. అభిషేకింపఁబడినవాఁడు
అభిషుతము. స. పులియఁబెట్టిన కడుగునీరు
అభిషువు. స. కిరణము
అభిషేకము. స. స్నానము, మునుక
అభిషేకించు. స. మునిఁగించు
అభిషేచనము. స. నీళ్లుచిలుకరించుట, కట్టుట
అభిషేణనము. స. దండెత్తిపోవుట
అభిష్టుతము. స. పొగడఁబడినది
అభిష్యందము. స. నేత్రరోగము, మిక్కిలి కాఱుట
అభిష్వంగము. స. అభిరుచి, అత్యాసక్తి
అభిసంచారము. స. విశేషముగ సంచరించుట
అభిసంధము. స. కంటితెవులు
అభిసంధానము. స. మోసపుచ్చుట
అభిసంధి. స. మాట, దేశము, అభిప్రాయము
అభిసంపాతము. స. యుద్ధము, పోరు
అభిసంబంధము. స. కూడిక, కలయిక
అభిసంయోగము. స. చేరిక
అభిసమవాయము. స. చేరిక, కలయిక
అభిసరించు. స. ప్రియులు ఒకరినొకరు
అభిసరుఁడు. స. స్నేహితుఁడు [ఉద్దేశించు
అభిసర్గము. స. సృష్టి
అభిసర్జనము. స. దానము, వధ
అభిసర్పణము. స. సమీపించుట
అభిసారణము. స. ప్రియుని కలసికొనుటకుఁ బోవుట
అభిసారి. స. ఒకటి నుద్దేశించిపోవువాఁడు
అభిసారిక. స. ప్రియునిఁ గూర్చి సంకేతస్థలమునకుఁ బోయెడుస్త్రీ
అభిహారము. స. పగ కెదిరించుట, హొంగిలించుట
అభిహితము. స. చెప్పఁబడినది, కొట్టఁబడినది
అభీకుఁడు. స. నిర్భయుఁడు, ఇచ్ఛగలవాఁడు, క్రూరుఁడు
అభీప్సితము. స. అభీష్టము, కోరఁబడినది
అభీరుఁడు స. గొల్లవాఁడు
అభీరుపత్రి. స. పిల్లపీఁచేరమొక్క
అభీరువు. స. పిల్లపీఁచేరతీఁగ, భీరువుకానిది
అభీశువు. స. ప్రకాశముగలది
అభీషంగము. స. తిట్టు
అభీషువు. స. కిరణము, పగ్గము
అభీష్టము. స. కోరఁబడినది, ప్రియము
అభుక్తము. స. అనుభవింపఁబడనిది
అభూతము. స. జరగనిది, లేనిది
అభూతి. స. ప్రపంచములో లేనిది
అభేదము. స. భేదములేమి
అభేద్యము. స. భేదింపఁదగనిది [హారము
అభోజనము. స. పస్తుపడియుండుట, నిరా
అభ్యంగము } స. తలంటు, దేహమునకు
అభ్యంజనము } చేమురు రాచుకొనుట, తైలము

అభ్యంతరము. స. దిక్కులన్నిటికి నడిమి చోటు, అలస్యము, సాకు, నడిమి చోటు, విఘ్నము, లోపలిది

అభ్యంతరీకరణము. స. పరిచయముచేయుట, చేర్చుకొనుట [యినది.

అభ్యక్తము. స. చేరినది, స్పష్టమైనది, పో

అభ్యగ్రము. స. దాపు, దాపైనది

అభ్యతీతము. స. చచ్చినది, గతించినది

అభ్యనుజ్ఞ. స. సెలవు, ఆజ్ఞ [గొంటు

అభ్యమితుఁడు. స. ఆతురుఁడు, తెవులు

అభ్యమిత్రీణుఁడు
అభ్యమిత్రీయుఁడు
అభ్యమిత్ర్యుఁడు } స. శత్రువు నెదుర్కొని పోవువాఁడు

అభ్యర్చన. స. అర్చన, పూజ

అభ్యర్చించు. స. పూజించు

అభ్యర్చితుఁడు. స పూజింపఁబడినవాఁడు

అభ్యర్థనము. స. కోరిక, వేఁడుట

అభ్యర్థనీయము. స. కోరఁదగినది

అభ్యర్థించు. స. కోరు, వేఁడు

అభ్యర్థితుఁడు. స. కోరఁబడినవాఁడు

అభ్యర్దనము. స. బాధించుట

అభ్యర్ణము. స. సమీపము [తగినది

అభ్యర్హితము. స. గౌరవింపఁబడినది,

అభ్యర్హితుఁడు. స. తగినవాఁడు

అభ్యవకర్షణము. స. ముల్లును ఊడఁదీయుట, కలుపుతీయుట

అభ్యవకాశము. స. బహిరంగమైన తావు

అభ్యవస్కందనము. స. దోఁపుడు, ముట్టడి

అభ్యవహరణము
అభ్యవహారము } స. ఆహారము, తిండి, భక్షణము

అభ్యవహరించు. స. ఆహరించు, తిను

అభ్యవహృతము. స. తినఁబడినది

అభ్యసనము. స. అభ్యాసము, అలవాటు

అభ్యసనీయము. స. అభ్యసింపఁదగినది

అభ్యసించు. స. అలవాటుచేయు, నేర్చు

అభ్యస్తము. స. అభ్యసింపఁబడినది [కొను

అభ్యాంతుఁడు. స. తెవులుగొంటు

అభ్యాఖ్యానము. స. కల్లజగడము, లేనిది ఆక్షేపించుట [యతిథి

అభ్యాగతుఁడు. స. భోజనమప్పుడువచ్చిన

అభ్యాగమనము. స. వచ్చుట, సమీపించుట

అభ్యాగమము. స. ఎదురుకొని లేచుట, కొట్టు, పోరు

అభ్యాగారికుఁడు. స. కుటుంబమునందు మిక్కిలి ఆసగలవాఁడు

అభ్యాదానము. స. ప్రారంభము

అభ్యాపాతము. స. ఆపద

అభ్యామర్దము. స. యుద్ధము

అభ్యాశము. స. సమీపము

అభ్యాసము. స. సమీపము, అలవాటు

అభ్యాసాదనము. స. దోఁపుడు

అభ్యుత్థానము. స. ఎదురుకొని లేచుట

అభ్యుదయము. స. శుభోదయము, మేలుకాన్పు, సంపద్వృద్ధి

అభ్యుదితుఁడు. స. సూర్యుఁ డుదయించెడువేళ నిద్రించువాఁడు

అభ్యుద్గమము. స. లేచి ఎదురుగాపోవుట

అభ్యుద్ధరించు. స. పెల్లగించు, మీఁదికెత్తు

అభ్యుపగమము. స. అంగీకారము

అభ్యుపగమించు. స. అంగీకరించు

అభ్యుపపత్తి. స. అనుగ్రహము, సాహాయ్యముచేయుటకై సమీపించుట

అభ్యుపపాదనము. స. కాపాడుట
అభ్యుపాయనము. స. కానుక, లంచేము
అభ్యుపాయము. స. వాగ్దానము, ఆధారము
అభ్యుషితుఁడు. స. యజమానుని కాచుకొనియుండు సేవకుఁడు
అభ్యూషము. స. గుగ్గిళ్లు, ఒకపిండివంట
అభ్రంకషము. స. ఆకాశమును తాఁకుచున్నది
అభ్రంలిహము. స. ఆకాశమునంటునది
అభ్రకము. స. గనులలోఁబుట్టు ఒకవిధమగు తెల్లని రేకులు
అభ్రగము. స. పక్షి
అభ్రపుష్పము. స. ప్రబ్బచెట్టు
అభ్రమణి. స. సూర్యుఁడు
అభ్రమాతంగము. స. తెల్లయేనుఁగు
అభ్రము. స. ఆకాశము, మబ్బు, బంగారు
అభ్రముపు. స. తూర్పుదిక్కునందుండెడి ఆఁడేనుఁగు
అభ్రావకాశికుఁడు. స. వానకు తడియువాఁడు
అభ్రి. స. కొయ్యగుద్దలి
అభ్రియము. స. మబ్బునఁబుట్టినది
అభ్రేషణము. స. కోరుట
అభ్రేషము. స. న్యాయము, పాడి
అమ. త. అమ్మ, పూజ్యస్త్రీ
అమ. స. అమావాస్య
అమంగళము. స. అశుభము, అశుభమైనది
అమండము. స. ఆముదపుచెటు
అమంత్రకము. స. మంత్రములేనిది
అమంత్రము. స. కంచుపాత్రము, కుండ
అమందము. స. గొప్పది, క్రూరమైనది

అమందారముగ. స. విస్తారముగ
అమడలు. త. కవబిడ్డలు
అమనస్కము. స. మనస్సులేనిది, తెలివిలేనిది, శ్రద్ధలేనిది, ప్రేమలేనిది
అమన్యమానము. స. తలఁపఁబడనిది
అమయు. దే. ఉపయుక్తమగు
అమర. స. అమరావతి, కంబము, గరిక
అమరంమన్యుఁడు. స. తాను దేవుఁడనని తలఁచువాఁడు
అమరము. స. పాదరసము, పొగడచెట్టు, చావనిది
అమరము. దే. ఈనాముభూమి
అమరావతి. స. ఇంద్రునిపట్టణము
అమరిక. దే. అందము, అనుకూల్యము
అమరు. దే. ఒప్పు, కుదురు, సిద్ధమగు
అమరుఁడు. స. వేల్పు, చావనివాఁడు
అమరుచు } దే. అమరఁజేయు
అమర్చు }
అమర్త్యుఁడు. స. వేల్పు
అమర్యాద. స. మర్యాదలేమి, మర్యాదలేనిది
అమర్షణుఁడు. స. కోపముగలవాఁడు
అమర్షము. స. కోపము, ఓర్వలేనితనము
అమల. స. లక్ష్మి, బొడ్డుకాఁడ, నేలయుసిరికచెట్టు
అమలము. స. నిర్మలము, అభ్రకము
అమలినము. స. స్వచ్ఛమైనది
అమవస. త. అమాస, అమావాస్య
అమాంతగాఁడు. దే. చిల్లరబేరముఁ జేయువాఁడు
అమాంతము. దే. చిల్లరబేరము, అకస్మాత్తు
అమాంసుఁడు. స. బక్కవాఁడు, బలములేనివాఁడు

అమాత్యుఁడు. స. మంత్రి

అమాననము. స. అమర్యాద, అవమానము, అవిధేయత

అమానస్యము. స. దుఃఖము, నోగులు

అమాని. దే. దొరతనమువారి స్వతంత్ర విచారణకలది

అమానిత్వము. స. వినయము

అమానుషము. స. మనుష్యకృతముకానిది

అమాయికము. స. మాయలేనిది, నిష్కపటమైనది

అమారు. దే. ఓడలంగరుమోకు

అమావసి / అమావాసి / అమావస్య } స. అమావాస్య, దర్శతిథి

అమాస. త. అమావాస్య

అమిజి. దే. వెట్టి, కూలిలేమి

అమితము. స. విస్తారము

అముద్రితము. స. ముద్రవేయఁబడనిది, అచ్చువేయఁబడనిది

అమూర్తము. స. రూపములేనిది

అమూల్యము. స. వెలలేనిది

అమృణాళము. స. వట్టివేరు

అమృత. స. ఉసిరికచెట్టు, కరకచెట్టు, తిప్పతీఁగ, పిప్పలితీఁగ

అమృతకరుఁడు. స. చంద్రుఁడు

అమృతకలశము. స. అమృతపుకుండ, భక్ష్యవిశేషము

అమృతత్వము. స. చావులేమి

అమృతము. స. సుధ, నీళ్లు, నెయ్యి, మోక్షము, మధురము, పాలు, మజ్జిగ, చావనిది, నాశముకానిది, శాశ్వతమైనది, అందమైనది, స్వర్గము, సోమరసము, విషమునకు విరుగుడు, యజ్ఞశేషము, ఆహారము, అన్నము, మనోహరపదార్థము, మిఠాయి, బంగారు, పాదరసము, విషము, వసనాభి, గరళము, పరబ్రహ్మము, ప్రకాశము

అమృతాంధసుఁడు. స. వేలుపు

అమృతాంశువు. స. చంద్రుఁడు

అమృతుఁడు. స. వేలుపు, ధన్వంతరి

అమేధ్యము. స. పవిత్రముకానిది, మలము

అమేయము. స. మితిపెట్టఁదగనిది, అపరిమితము

అమోఘు. స. వాయువిడంగము

అమోఘము. స. తప్పనిది, వ్యర్థముకానిది

అమ్మ. త. తల్లి, పూజ్యస్త్రీ, ఔరా

అమ్మకచెల్ల. దే. ఔరా

అమ్మకము. దే. విక్రయము

అమ్మక్క. త. ఔరా

అమ్మచెల్ల. దే. ఔరా

అమ్మనబోంట్లు. గ్రా. దొంగతొత్తులు

అమ్మనలు / అమ్మనములు } దే. ఆఁడుపిల్లలు ఆడుకొను ఆట

అమ్మయము. స. జలమయము

అమ్మరొ / అమ్మరో } దే. ఔరా

అమ్మవారు. దే. స్త్రీదేవత, బ్రాహ్మణస్త్రీ, స్ఫోటకము. స్ఫోటకరోగాధిష్ఠానదేవత

అమ్మాయి / అమ్మి } త. బాలిక

అమ్మిక. త. పార్వతి, అంబిక

అమ్ము. దే. విక్రయించు

అమ్ము. త. బాణము

అమ్ముడు. దే. విక్రయము, అమ్మకము

అమ్ముడువోవు. దే. వెలపోవు

అమ్ముపేటునేల. దే. బాణము పోయిపడు నంత దూరముగలభూమి
అమ్మెత్తు. దే. పీడనము, అదుముడు
అమ్మెయి. దే. ఆప్రకారము, ఆశరీరము
అమ్లము. స. పులుసు, పుల్లనిది
అమ్లానము. స. వాడనిది, మాయనిది
అమ్లిక. స పులుసు, చింతపండు, పులిచింత
అయ. త. తండ్రి, అయ్య, పూజ్యుఁడు
అయత్నము. స. యత్నములేమి
అయథార్థవర్ణుఁడు. స. వేగులవాఁడు, చారుఁడు
అయనము. స. మార్గము, సూర్యునిదక్షిణోత్తరదిశలపోక
అయము. స. మేలుగలుగఁజేసెడికర్మము
అయశము. స. అపకీర్తి
అయస్కాంతము. స. సూదంటుఱాయి
అయస్కారము. స. ఏనుఁగు పిక్కముందటిచోటు
అయస్కారుఁడు. స. కమ్మరవాఁడు
అయస్సు. స. ఇనుము
అయాచితము. స. అడుగనిది
అయారె } దే. ఔర
అయారే }
అయుక్తము. స. యుక్తముకానిది, కట్టఁబడనిది, చేర్పఁబడనిది, తగనిది, చెడినది
అయుగ్మము. స. బేసి
అయుతము. స. పదివేలు, కూడుకొననిది, అనేకము
అయో. దే. అయ్యో
అయోగము. స. ఎడఁబాటు, కూడికలేమి
అయోగ్యత. స. అయోగ్యత్వము
అయోగ్యుఁడు. స. యోగ్యుఁడుకానివాఁడు
అయోగ్రము. స. రోఁకలి, ముసలము
అయోఘనము. స. ఇనుపసుత్తె
అయోధ్య. స. జయింప శక్యముకానిది, ఒకానొకపట్టణము
అయోని. స. ఆధారము లేనిది, యోని నుండి పుట్టనిది, యోనికానిది
అయోనిజ. స. సీత
అయోనిజుఁడు } స. గర్భమునందుఁ బుట్టనివాఁడు
అయోనిసంభవుఁడు }
అయోమయము. స. ఇనుముది, కఠినము
అయోముఖము. స. రోఁకలి
అయోహృదయుఁడు. స. ఇనుమువలె కఠిన హృదయముకలవాఁడు
అయౌక్తికము. స. యుక్తిలేనిది, హేతువు లేనిది
అయ్య. త. తండ్రి, పూజ్యుఁడు, కొన్ని చోట్ల వ్యతిరేకమును ప్రశ్నమును దెలుపును. కలుగునయ్య, పాడియయ్య మొదలగునవి
అయ్యగారు } దే. ఆచార్యుఁడు, పూజ్యుఁడగు బ్రాహ్మణుఁడు
అయగారు }
అయ్యది. దే. అది
అయ్యయో. దే. అయ్యయ్యో
అయ్యరె } దే. ఔర
అయ్యరే }
అయ్యవారు. దే. పూజ్యుఁడు, బ్రాహ్మణుఁడు, ఉపాధ్యాయుఁడు, ఆచార్యుఁడు
అయ్యారె } దే. ఔర
అయ్యారే }
అయ్యు. దే. అయినను
అయ్యొ } దే. అయో
అయ్యో }
అర. త. సగము, అర్ధము
అరఁగు } దే. తిన్నె
అరుఁగు }

అరఁటి. దే. అనఁటి, కదళి
అరక. దే. ఎద్దులఁగట్టి దున్నుటకు సిద్ధపఱచిన నాఁగలి, ఏరు, స్కంధము
అరకాఁడు. దే. పయిరుపెట్టువాఁడు
అరగడము. దే. వయసుచెల్లినది, వృద్ధు
అరగన్ను. దే. సగముమూయఁబడినకన్ను
అరగలి. దే. సందేహము, పెడమోము
అరగలిగొను. దే. సందేహించు [గూఁడు
అరగూఁడు. దే. గోడయందు దేర్పఱచిన
అరచేట్ట. దే. చొక్కాయ, పావడ
అరడ. దే. ఒకవిధమయిన తెప్ప
అరణము. దే. అల్లునకును గూఁతునకును ఈయఁబడు ధనము, హారణము
అరణి. స. మథించి నిప్పుఁబుట్టించెడికొయ్య
అరణ్యము. స. అడవి, వనము
అరణ్యరోదనము. స. వృథాపని, అడవిలో నేడ్చుట
అరణ్యశునకము, స. తోఁడేలు
అరణ్యాని. స. పెద్దయడవి
అరత. త. సమీపమందు [లేమి
అరతము. స. మందము, తృప్తిలేనిది, రతి
అరతి. స. విరామము
అరత్ని. స. చిటికెనవ్రేలుచాఁచిన పిడికిమూర
అరదండ. దే. రెండుచేతులకుఁ దగిలించెడు సంకెల
అరదము. త. తేరు, రథము
అరదేశి. దే. పరదేశి
అరప. దే. మంచె
అరపది. దే. అయిదు, ఐదు
అరపమీసలు. దే. నరసినమీసములు
అరమర / అరమరము / అరమరిక } దే. సందేహము, భేదము
అరమీటుమొన. దే. మల్లబంధవిశేషము
అరము. స. బండికకంటికియాకు, త్వరితము; వడిగలది
అరమోడ్పు. దే. సగము మూసికొన్న
అరమోముచేయు. దే. ముఖము త్రిప్పుకొను, అలక్ష్యముచేయు
అరయిక. దే. అరయుట
అరయు. దే. విచారించు, వెదకు
అరరము / అరరి } స. తలుపు
అరవ. దే. పర్వతమార్గము
అరవడి. దే. ఋణము, అచ్చుదల
అరవరలు. దే. ఎండినవి, తునుకలు
అరవరి. దే. అప్పులకాఁపు
అరవాయి. త. ఆశ్చర్యము, సంకోచము న్యూనత
అరవాయిగొను. దే. ఆశ్చర్యపడు, వెనుదీయు, సంకోచించు
అరవిందము. స. పద్మము, తామర
అరవిరి. దే. సగము విరిసినమొగ్గ
అరవుడు. దే. తునుక
అరసంజె. దే. అర్ధాస్తమయము, ప్రదోషకాలము
అరసము. త. ప్రీతి, హర్షము
అరసావు. దే. మూర్ఛ
అరళము. స. తలుపు
అరళువు. స. దుండిగపుచెట్టు
అరాజకము. స. రాజులేనిది
అరాతి. స. శత్రువు
అరాళము. స. వంకరయినది [ము
అరి. దే. కప్పము, వింటినారియొక్క మధ్య
అరి. స. చక్రము, శత్రువు
అరిందముఁడు. స. శత్రువునుగొట్టువాఁడు
అరికట్టు. దే. అడ్డగించు, పరివేష్టించు

అరికట్లు. దే. దుప్పటిమెలిపెట్టి రెండుభుజములయందును జందెపువాటుగా వైచి కట్టినకట్లు

అరిగ. దే. కేడెము, డాలు, ఒకబిరుదు

అరిగాఁపు. దే. కప్పముకట్టువాఁడు

అరిగాపు. దే. కనిపెట్టఁబడియుండుట, కట్టుకావలి

అరిగాళ్లు. దే. ద్వారపు గుజ్జపు పీఁటలకు వెనుకటి భాగమున ఊఁతగానుంచెడు కమ్ములు, నిలువులు

అరిగొను, దే. అడ్డపడు

అరిగోలు. దే. ఏఱుదాఁటించుసాధనము

అరిణ. దే. నీళ్లుపోవుటకు తాటిదోనె

అరితి. దే. ప్రేమము

అరిత్రము.స.ఓడనడపెడుతెడ్డు, చుక్కాని

అరిదళము. త. హరిదళము, హరితాళము

అరిది. దే. అశక్యము, దుర్లభము, దుస్సహము

అరిపడు, దే. అడ్డపడు

అరిమి. దే. బిడ్డలకు గొంతులోఁ గలిగెడు వ్యాధి

అరిమేదము. స. తుమ్మచెట్టు

అరివాణము. త. గిన్నె, హరివాణము

అరివోయు. స. బాణమునుసంధించు

అరిష్టతాతి. స. మేలుచేయువాఁడు

అరిష్టము. స. కీడు, పురిటిల్లు, మజ్జిగ, దేశోపద్రవము, కల్లు, శుభము, కాకి, కుంకుడుచెట్టు, వెల్లుల్లి, చావుగుఱుతు, మేలు, రాపులుఁగు, వేపచెట్టు

అరిసూదనుఁడు. స. శత్రునాశకుఁడు

అరుంతుదము. స. మర్మమును నొప్పించునది

అరుంధతి. స. వసిష్ఠునిభార్య, అరంజ్యోతి

అరుగు. దే. పోవు. గమించు

అరుగుదెంచు. దే. వచ్చు, పోవు

అరుచి. స. రుచిలేమి

అరుచి. దే. మాంసము

అరుజు. దే. మత్స్యవిశేషము

అరుణ. స. తెల్లతెగడ, అతివస

అరుణము. స. కొంచెము ఎఱుపు, సంధ్యారాగము

అరుణిమ స. ఎఱుపు

అరుణుఁడు. స. అనూరుఁడు, సూర్యుఁడు, సూర్యసారథి

అరుణోదయము. స. వేకువజాము

అరుదు. దే. ఆశ్చర్యము, అపూర్వము

అరుదుపడు. దే. ఆశ్చర్యపడు

అరుదెంచు. దే. వచ్చు, పోవు

అరులు. దే. వాత్సల్యము

అరులుమరులు. దే. ముదిమిచేఁ దెలివిలేకయుండుట

అరువది. దే. అప్పుపడ్డవాఁడు

అరువము. దే. ఆశ

అరువు. దే. ధాన్యాదులయప్పు, తెలివి

అరువుఁద్రిక్క. దే. పశురోగవిశేషము

అరువుఁబూఁట. దే. రొక్కపుపూఁట

అరుష్కరము. స. జీడిచెట్టు, వ్రణమును కలుగఁజేయునది

అరుసము. త. హర్షము

అరుసు. త. రాజు

అరుస్సు. స. పుండు, వ్రణము

అరుహుఁడు. త. అర్హుఁడు

అరె
అరే } దే. ప్రశంసను దెలుపును

అరోకము. స. కాంతిలేనిదివాచంద్రాదులు

అరోచకము. స. రుచింపకపోవుట, ప్రకాశింపనిది, ఆఁకలిలేమి, అసహ్యము

అరౌద్రము. స. భయంకరము కానిది

అర్కజుఁడు. స. శని

అర్కబంధువు. స. బుద్ధుఁడు

అర్కము. స. జిల్లేడు, రాగి

అర్కలి. దే. రొండి

అర్కుఁడు. స. సూర్యుఁడు, ఇంద్రుఁడు

అర్గళము. స. గడియమ్రాను, ప్రతిబంధము, పెద్దయల

అర్గు. దే. పోవు

అర్ఘము. స. వెల, పూజించుట

అర్ఘ్యము. స. పూజకుఁదగినది, వెలగలది, మర్యాదగలది

అర్చ. స. పూజ, ప్రతిమ, కిరణము, కాంతి

అర్చకుఁడు. స. పూజచేయువాఁడు

అర్చన, అర్చనము } స. పూజ, గౌరవించుట

అర్చి. స. మంట, వెలుఁగు

అర్చించు. స పూజించు

అర్చితుఁడు. స. పూజింపఁబడినవాఁడు

అర్జనము. స సంపాదించుట

అర్జునకుఁడు. స. బోయవాఁడు, తెల్లఁదనము గలవాఁడు

అర్జునము. స. బంగారు, తెలుపు, నెమలి, తెల్లనిది, ఏఱుమద్దిచెట్టు, కసవు

అర్జునుఁడు. స. కృతవీర్యునికొడుకు, పాండురాజు కొడుకు

అర్ణము. స. ఉదకము, ప్రవాహము

అర్ణవము, అర్ణోరాశి } స. సముద్రము

అర్తనము. స. రోయుట, రోఁత

అర్తి. స. దుఃఖము, పీడ

అర్థజ్ఞుఁడు. స. తెలివిగలవాఁడు, తెలివరి

అర్థన. స. యాచన, వేఁడుకొనుట

అర్థనీయము. స. వేఁడఁదగినది

అర్థపుఁడు. స. కుబేరుఁడు

అర్థప్రయోగము. స. వడ్డిచేతిబ్రతుకు

అర్థము. శబ్దార్థము, కారణము, ధనము, ప్రయోజనము, న్యాయము, వస్తువు

అర్థవంతుఁడు. స. అర్థముకలవాఁడు

అర్థవతి. స. అర్థముకలది

అర్థవాదము స. స్తుతి

అర్థశాస్త్రము. స. నీతిశాస్త్రము, ద్రవ్యమునుగుఱించిన శాస్త్రము

అర్థహీనుఁడు. స. ధనములేనివాఁడు

అర్థాపత్తి. స. కార్యమునుబట్టి కారణమునూహించుట

అర్థి. స. యాచకుఁడు, వేఁడువాఁడు, ధనవంతుఁడు, వాది, ఆశ

అర్థించు. స. కోరు, వేఁడు

అర్థితము. స. కోరఁబడినది

అర్థ్యము. స. వేఁడఁదగినది, సిలాజిత్తు

అర్దన, అర్దనము } స. అర్థన, వేఁడుకొనుట, బాధ, బాధపెట్టుట

అర్దితము. స. అడుగఁబడినది, బాధింపఁబడినది, ఒకవాతరోగము

అర్ధచంద్రము. స. ఒకవిధమగుబాణము, మెడపట్టి త్రోయుటకు ఏర్పఱిచేఁబడిన అర్ధచంద్రాకృతిగలచేయి

అర్ధతూరము. స. యుద్ధారంభవాద్యధ్వని

అర్ధము. స. తునుక, సగము, అర

అర్ధరథుఁడు. స. ఒక్కవిలుకానితోఁ బోర లేనివాఁడు

అర్థహారము. స. అఱువదినాలుగు పేటలు గల హారము
అర్థాంగి. స. భార్య
అర్థేందువు. స. అరచేందురుఁడు
అర్థోరుకము. స. చేల్లడము, లాఁగు
అర్పటము. స. అప్పడము
అర్పణము. స. అర్పించుట, అప్పనము
అర్పించు. స. అప్పగించు
అర్పితము. స. అర్పింపఁబడినది
అర్బుదము. స. వేయికోట్లు
అర్భకుఁడు. స. బాలుఁడు, మూర్ఖుఁడు
అర్మము. స. నేత్రరోగము
అర్మిలి. దే. అపేక్ష, ప్రేమము
అర్య. స. కోమటిది
అర్యముఁడు. స. సూర్యుఁడు
అర్యాణి. స. కోమటిది
అర్యి. స. కోమటియొక్క పెండ్లాము
అర్యుఁడు. స. కోమటి, స్వామి
అర్లు. దే. అరులు, వాత్సల్యము
అర్వము. స. గుఱ్ఱము, అధమము [టిది
అర్వాచీనము. స. క్రిందనుండునది, ఇప్ప
అర్శము. స. మూలరోగము
అర్శసుఁడు. స. మూలరోగము కలవాఁడు
అర్శోఘ్నము. స. మీఁగడపెరుఁగు, కంద
అర్శోఘ్ని. స. నేలతాటిచెట్టు
అర్షము. త. సంతోషము, హర్షము
అర్హణ. స. పూజ, అర్చ
అర్హణము. స. పూజ, గౌరవించుట
అర్హత. స. యోగ్యత
అర్హము. స. తగినది, అనురూపము

అర్హితుఁడు. స. అర్చితుఁడు
అర్హ్యము. స. పూజింపఁదగినది
అఱ. దే. గది, పెట్టెలోనగువాని లోపలి యఱ, హస్తాదితలము
అఱ. త. సగము, కొఱత, భేదము, మోసము, కీడు, చింపి
అఱక. దే. మూఁపు, స్కంధము
అఱకడ
అఱకడము } దే. మూఁపునందు
అఱకము. దే. అఱుకువ, అకీర్తి
అఱకాలు. దే. పాదము క్రిందిభాగము
అఱగొండెతనము. దే. గుండెధైర్యము
అఱగొండెము. దే. సాహసకృత్యము
అఱగొడ్డియము
అఱగొడ్డెము
అఱగొట్టెము } దే. అకార్యము, దుండగము
అఱగొఱ. దే. న్యూనత, న్యూనము [చేయు
అఱచు. దే. కూయు, విలపించు, రోదన
అఱచేయి. దే. కరతలము
అఱజాతి. దే. దుష్టుఁడు
అఱడా
అఱడు } దే. జెడకుచ్చుమీఁది పూస, స్త్రీలు మెడనుకట్టుకొనుపూస
అఱపు. దే. కూఁత [కూను
అఱపోటుఁడు. దే. పొట్టివాఁడు, అఱిగిన
అఱమర
అఱమరిక } దే. సందేహము, భేదము
అఱవ. దే. సాధువుకాని ఆవు, దుష్టము, దుష్టుఁడు
అఱవత. దే. ద్రావిడస్త్రీ
అఱవదు. దే. సస్యవిశేషము
అఱవము. త. ద్రావిడభాష

అఱవఱలు. దే. చిన్నతునుకలు

అఱవఱసేయు. దే. ఖండించు, ధ్వంసించు

అఱవలు. త. ద్రావిడులు, కరిసులు, అఱవవారు

అఱిముఱి. దే. సంభ్రమము, కలఁత [డు

అఱిముఱిపడు. దే. సంభ్రమించు, కలఁతప

అఱిమెనకుండలు. దే పెండ్లికుండలు

అఱిసియ } దే. ఒకదినుసుపిండివంట, అతి
అఱిసె } రసము

అఱు. దే. నశించు, క్షయించు, అఱ్ఱు, కంఠము, సమీపము

అఱుఁదెవులు. దే. క్షయరోగము

అఱుకువ. దే. అజీర్ణము, అపక్వము

అఱుక్రమ్ము. దే. కవియు, చుట్టుకొను

అఱుగు. దే. జీర్ణించు, క్షయించు

అఱుగుఁదెవులు. దే. క్షయరోగము

అఱుగుళ్లు. దే. శిథిలము

అఱుగుపడు. దే. క్షయించు, హీనమగు

అఱుత. దే. సమీపమునందు, కంఠమందు

అఱుపు. దే. దక్కించు

అఱుపుకొను. దే. అజీర్ణము చేసికొను, దక్కించుకొను

అఱుము. దే. ఆక్రమించు, ప్రతీక్షించు, ఆక్రమణము

అఱువంద్రు, దే. అఱువదిమంది

అఱువది. దే. ఆఱుపదులు

అఱువు. దే. అఱుగు

అఱువుఁదెవులు. దే. క్షయరోగము

అఱువుళ్లు. దే. శిథిలము, అఱుగుళ్లు

అఱ్ఱి. దే. గడి, ప్రయాసమున పాలుపిదుక నిచ్చు ఆవు, అఱి

అఱ్ఱము. దే. ముండ్లమోపు

అఱ్ఱాఁక. దే. మిక్కిలినిర్బంధము, మఱుఁగు

అఱ్ఱాఁకలి. దే. మిక్కిలి యాఁకలి

అఱ్ఱాడు. దే. చుట్టిచుట్టితిరుగు, విహరించు

అఱ్ఱావు. దే. అడవియావు

అఱ్ఱియము. దే. అజీర్తి

అఱ్ఱు. దే. కంఠము, సమీపము, పశువుల మెడవంపు

అఱ్ఱెము. దే. అజీర్తి

అల. దే. తరంగము, ప్రసిద్ధిని దెలుపునది

అలంకరించు. స. సింగారించు, శృంగారించు

అలంకరిష్ణువు. స. అలంకారమందు ఇష్టము గలవాఁడు

అలంకర్త. స. అలంకరించువాఁడు

అలంకర్మీణుఁడు. స. పనియందు నేర్పరి యయినవాఁడు

అలంకారము. స. అలంకరించుట, ఆభరణము, ఉపమాద్యలంకారములు

అలంకృతము. స. శృంగారింపఁబడినది

అలంకృతి. స. అలంకారము

అలంకృతుఁడు. స. అలంకరింపఁబడినవాఁడు

అలంక్రియ. స. అలంకారము

అలంగము. దే. కోటగోడకు ఆధారముగా వేసినకొఱడు, వప్రము

అలంఘనీయము } స. దాఁట శక్యము
అలంఘ్యము } కానిది

అలంజరము. స. నీళ్లకాఁగు, మణికము

అలంజుఁడు. స. నిరర్థక జన్మముగలవాఁడు

అలఁగు. దే. వెనుదీయు, శ్రమపడు, దుఃఖించు

అలఁచు. దే. శ్రమపఱచు

అలఁత. దే. బాధ, శోకము, శ్రమము

అలఁతి. దే. అల్పము, తేలిక

అలఁదు. దే. పూయు

అలఁదురు. దే. దుఃఖించు, దుఃఖము

అలక. దే. సూక్ష్మము

అలక. స. కుబేరునిపట్టణము, నెఱికురులు, ముంగురులు

అలకన. దే. సూక్ష్మత, సూక్ష్మము

అలకి. త. కుండ, చిన్నపాత్ర

అలకువ. దే. అయాసము, వైముఖ్యము

అలక్తము. స. లత్తుక, లక్క

అలక్షితము. స. చూడఁబడనిది, గుఱుతు లేనిది

అలక్ష్యము. స లక్ష్యముకానిది, చూడఁబడనిది, గుఱుతువేయఁబడనిది, ముఖ్యము కానిది

అలక్ష్యముచేయు. దే. అనాదరించు

అలగర్దము / అలగర్ధము స. నీరుపాము

అలఘుఁడు స. గొప్పవాఁడు

అలఘువు. స. చులకనకానిది, గుర్వక్షరము

అలచేందలు. త. అలసాంద్రములు, రాజమాషములు

అలజడి. దే. ఆపద, చింత

అలపు. దే. శ్రమము, బడలిక, బాధించు, అలయునట్లుచేయు

అలబలము. దే. కలకలము, సందడి

అలభ్యము. స. పొందశక్యముకానిది

అలమట. దే. చింత

అలమటపడు / అలమటించు / అలమరు దే. చింతపడు, చింతించు

అలమారుచు. దే. బండికి ఎడ్లనుమార్చికట్టు

అలము. దే. ఆక్రమించు, వ్యాపించు, కౌఁగిలించు, శీఘ్రము, ఆక్రమణము, శాకవిశేషము, కలుపుగడ్డి, పట్టించు

అలము. స తేలుకొండి

అలముకొను. దే. కవియు,వ్యాపించు,పైకొను

అలయించు. దే. శ్రమపెట్టు

అలయిక. దే. అలసట

అలయు. దే. శ్రమపడు, విసుగు, ఆలస్యము చేయు

అలరారు. దే. ప్రకాశించు, ఒప్పు

ఆవ. దే. పల్లపునేల, ఆవగింజే, చీడ, జ్ఞాపకము

ఆవకము. స. కాపాడునది

ఆవకాయ. దే. మామిడికాయ ఊరుఁగాయ

ఆవజేము. త. రుంజెయనువాద్యవిశేషము

ఆవటము. దే. పొందిక, పద్ధతి

ఆవటముచేయుం. దే. పొందికపఱచే

ఆవటించే. దే. తీసికొను

ఆవటిల్లు. దే. పొందుపడు

ఆవడ. దే. చేఁదుబీఱచెట్టు, ఆమవడ

ఆవడి. దే. ఉపద్రవము

ఆవపనము. స. పాత్రము, క్షౌరము

ఆవపాఱు. దే. జ్ఞప్తికివచ్చు, తోఁచే

ఆవము. త. కుండలు ఇటికలు మొదలైనవి కాల్చుచోటు, సూళ, ఆవాపము

ఆవరకము. స. ఆచ్ఛాదనము, ముసుఁగు

ఆవరణము. స. ఆచ్ఛాదనము, ఇంటిచుట్టు నుండు ప్రదేశము, మూఁత

ఆవరించే. స. చుట్టుకొను

ఆవర్జనము. స. ఆకర్షణము

ఆవర్తనము. స. మరలుట, పారముయొక్క వర్తె

ఆవర్తనీయము. స. మరలింపఁదగినది, వల్లింపఁదగినది

ఆవర్తము. స. గుఱ్ఱపుసుడి, నీటిసుడి, మరలుట, పారముయొక్కవర్తె

ఆవర్తించే. స. పారమును వల్లించే

ఆవర్తితము. స. వల్లింపఁబడినది, మరలినది

ఆవల. దే. ఆప్రక్క, పిమ్మట

ఆవలి. దే. ఉపద్రవము

ఆవలి. స. పఙ్క్తి, సమూహము

ఆవలితము. స. కొంచెము త్రిప్పఁబడినది

ఆవలు. దే. ఆవాలు

ఆవశ్యకత. స. అగత్యము

ఆవశ్యకము. స. అక్కఱ, అక్కఱైనది

ఆవశ్యకము. స. అగత్యమైనది

ఆవసతి. స. అర్ధరాత్రము

ఆవసితము. స. ముగిచినది, ముగిసినది

ఆవస్థికము. స. అవస్థకుఁదగినది, స్థితికిఁదగినది

ఆవహనము. స. సమీపమునకుఁ దెచ్చుట, కలుగఁజేయుట

ఆవహము. స. కలిగించునది

ఆవహిల్లు. స. కలుగు

ఆవళి. దే. ఆవడి, హావడి, ఉపద్రవము, అధికము

ఆవాపకము. స. అందుదాని చేతిమట్టిగాజు

ఆవాపము. స. పాదు, విత్తులుచల్లుట, ఆవము, పరరాష్ట్రచింతన

ఆవాయకము. స. మట్టిగాఁజు

ఆవాలము. స. పాదు

ఆవాల. దే. ఆవలు, సర్షపములు

ఆవాసము. స. ఇల్లు

ఆవాహనము. స. ఆహ్వానము, పిలుపు, మంత్రోచ్చారణ, దైవశక్తిని విగ్రహాదుల యందుఁ బ్రవేశింపఁజేయుట

ఆవాహము. స. పెండ్లియాడుట
ఆవాహితము. స. పిలువఁబడినది
ఆవి. స. మట్టుది, గర్భిణీస్త్రీ, ప్రసూతి వేదన
ఆవి. దే శ్వాసము, తాపము, ఆవిరి
ఆవించు. దే. వాసెనమీఁదఁబెట్టి ఆవిరితోఁ బక్వముచేయు
ఆవికము. స. గొఱ్ఱెచర్మము, కంబళి
ఆవిగ్నము. స. ఆవేగమునొందినది, కలివి చెట్టు, బాధింపఁబడినది
ఆవిడ. దే. ఆమె
ఆవిధము. స. తొలిచెడుసాధనము
ఆవిద్ధము. స. తొలువఁబడినది, వంకరైనది
ఆవిపట్టు. దే. ఆవిరి నాఘ్రాణించు
ఆవిరి. దే. ఊష్మము
ఆవిరిల్లు. దే. చెమర్చు
ఆవిర్భవము. స. పుట్టుక
ఆవిర్భవించు. స. పుట్టు
ఆవిర్భావము. స. పుట్టుక
ఆవిర్భూతము. స. పుట్టినది, స్పష్టము
ఆవిర్భూతి. స. పుట్టుక
ఆవిలము. స. కలఁకఁబాఱినది, కలుషము
ఆవిలి. దే. మాంత్రికుఁడు ఉపయోగించెడు కాచపాత్రవిశేషము
ఆవిష్కరణము. స. ప్రకటనము, వెల్లడి
ఆవిష్కరించు. స. ప్రకటించు, వెలయించు
ఆవిష్కృతము. స. ప్రకటింపఁబడినది
ఆవిష్కృతి } స. ఆవిష్కరణము
ఆవిష్క్రియ }
ఆవిష్టము. స. ఆవేశముకొన్నది
ఆవు. దే. గోవు

ఆవుతుఁడు. స. నాట్యపరిభాషయందు తండ్రి
ఆవృత్తుఁడు. స. నాట్యపరిభాషయందు బావ
ఆవురు. దే. రోదనమందగు ధ్వన్యనుకరణము
ఆవులించు. దే. ఆవులింత విడుచు, జృంభించు
ఆవులింత. దే. ఆవులించుట
ఆవృతము. స. చుట్టుకొనఁబడినది
ఆవృత్తము. స. తిరుగుడుపడినది
ఆవృత్తి. స. తిరుగుడు, తడవ, వల్లె
ఆవృత్తు. స. అనుక్రమము, సారిది
ఆవేగము. స. తొట్రుపాటు, చింత
ఆవేగి. స. బొద్దికూర
ఆవేదకుఁడు. స. తెలిపెడువాఁడు, వాది, వ్యాజ్యము తెచ్చువాఁడు
ఆవేదనము. స. తెలుపుట, వ్యాజ్యకారణము వ్రాయఁబడినకాగితము
ఆవేదించు. స. తెలుపు
ఆవేదితము. స. తెలుపఁబడినది
ఆవేదితుఁడు. స. తెలియఁజేయఁబడినవాఁడు
ఆవేశనము. స. శిల్పిశాల, ప్రవేశము, ఒల్లెటుఁగమి, కోపము, ఇల్లు, పిశాచముపట్టుట
ఆవేశము. స. తొందర, ఒల్లెఱుఁగమి, ప్రవేశించుట, గర్వము, కోపము, పిశాచముపట్టుట
ఆవేశించు. స. ప్రవేశించు
ఆవేశికుఁడు. స. అతిథి
ఆవేష్టకము. స. ముండ్లకంచె
ఆవేష్టనము. స. ఏవస్తువుమీఁదగాని మఱి యొకటి వేసిచుట్టుట

ఆశ. స. ఆస, దిక్కు
ఆశంక. స. సందేహము, భయము, అనుమానము
ఆశంకనీయము. స. శంకింపఁదగినది, భయపడఁదగినది
ఆశంసనము. స. కోరుట
ఆశంసిత. స. కోరువాఁడు
ఆశంసితము. స. కోరఁబడినది
ఆశంసువు. స. కోరువాఁడు
ఆశక్తము. స. శక్తిగలది
ఆశక్తి. స. శక్తి
ఆశపడు. దే. అపేక్షపడు
ఆశయము. స. అభిప్రాయము, ఆధారము, మనస్సు, పడకయిల్లు, విశ్రాంతి
ఆశయిత. స. తినిపించువాఁడు
ఆశరుఁడు. స. అగ్ని, రాక్షసుఁడు
ఆశాపాతకుఁడు. స. అత్యాశగలవాఁడు
ఆశాబంధము. స. ఊఱట, ఆశయొక్క ముడి, సాలెపట్టు
ఆశాసనము. స. ఆశీర్వాదము
ఆశాసించు. స. ఆశీర్వదించు
ఆశాస్యము. స. ఆశీర్వదింపఁదగినది
ఆశి. స. పాముయొక్క కోఱ
ఆశించు. స. అపేక్షించు
ఆశితము. స. తినఁబడినది
ఆశీర్వదించు. స. దీవించు
ఆశీర్వాదము. స. దీవన
ఆశీవిషము. స. పాము
ఆశీస్సు. స. హితముకోరుట, ఆశీర్వాదము, పాముయొక్క కోఱ
ఆశుకవిత్వము. స. యోచనలేకుండ వేగముగఁ జెప్పుకవిత్వము

ఆశుగము. స. బాణము, గాలి
ఆశువు. స. వేగము, ఎఱ్ఱజిలమవడ్లు
ఆశుశుక్షణి. స. అగ్ని
ఆశోషణము. స. ఎండఁబెట్టుట, శుష్కింపఁజేయుట
ఆశౌచము. స. అశుచిత్వము, అంటు
ఆశ్చర్యము. స. అచ్చెరువు
ఆశ్మికము. స. రాతితోఁ జేయఁబడినది
ఆశ్రమము. స. బ్రహ్మచర్యముమొదలైనవి, పర్ణశాల, మఠము, అడవి, గుడిసె, పాఠశాల
ఆశ్రమస్వీకారము. స. సన్నసించుట
ఆశ్రమికము. స. ఆశ్రమసంబంధమైనది
ఆశ్రయణము. స. ఆశ్రయించుట
ఆశ్రయము. స. ప్రాపు, బలవంతునాశ్రయించుట, ఇల్లు, విశ్రాంతిస్థానము, ఆధారము, శరణాలయము, సాహాయ్యము, సంబంధము, సమీపము
ఆశ్రయాశుఁడు. స. అగ్ని, ప్రాపుచెఱచువాఁడు
ఆశ్రయించు. స. అండగొను
ఆశ్రవము. స. అంగీకారము, క్లేశము, వాగ్దానము, వినయముగలది, ఒడంబడిక, తప్పు
ఆశ్రవుఁడు. స. మాటదాఁటనివాఁడు, వినయముగలవాఁడు
ఆశ్రి. స. కత్తివాదర
ఆశ్రితము. స. ఆశ్రయింపఁబడినది
ఆశ్రితుఁడు. స. ఆశ్రయించుకొనియున్నవాఁడు
ఆశ్రుతము. స. అంగీకరింపఁబడినది
ఆశ్లిష్టము. స. కౌఁగిలింపఁబడినది
ఆశ్లేషము. స. ఆలింగనము, ఒకానొకనక్షత్రము
ఆశ్లేషించు. స. కౌఁగిలించు

ఆశ్వత్థము. స. రావిపండు
ఆశ్వము. స. గుఱ్ఱములగుంపు
ఆశ్వయుజము. స. ఒకానొకమాసము
ఆశ్వసించు. స. ఆశ్వాసించు, ఊఱడించు
ఆశ్వసితము. స. ఊఱడింపఁబడినది
ఆశ్వాసనము. స. ఓదార్చుట, ప్రోత్సాహము కలుగఁజేయుట
ఆశ్వాసము. స. ఓదార్చుట, పరిచ్ఛేదము
ఆశ్వాసించు. స. ఆశ్వసించు
ఆశ్వాసితము. స. ఊఱడింపఁబడినది
ఆశ్వికుఁడు. స. గుఱ్ఱపురౌతు
ఆశ్వినము. స. ఆశ్వయుజమాసము
ఆశ్వినేయులు. స. అశ్వినీదేవతలు
ఆశ్వినము. స. గుఱ్ఱము ఒకదినము నడవఁదగినదూరము
ఆశ్వీయము. స. గుఱ్ఱములగుంపు
ఆషాఢము. స. ఒకమాసము, బ్రహ్మచారి ధరించెడు మోదుగకోల
ఆష్టమము. స. ఎనిమిదవభాగము
ఆస. త. అపేక్ష, దిక్కు
ఆసంగము. స. ఆసక్తి, ఆశ్రయము
ఆసందిక. స. చిన్నకుర్చీ
ఆసకప్పెరగాఁడు. దే. పక్షివిశేషము
ఆసక్తి. స. అపేక్ష, ఆశ
ఆసక్తుఁడు. స. ఆసగొన్నవాఁడు
ఆసచేయు. దే. ఆశించు
ఆసత్తి. త. ఆశ
ఆసత్తి. స. లాభము, సంగమము
ఆసన. స. కూర్చుండుట, ఉనికి

ఆసనము. స. పీట, స్వస్తికాదిఆసనములు, దండెత్తిపోకనిలుచుట
ఆసన్నప్రసవము. స. ప్రసవకాలము సమీపించినది
ఆసన్నము. స. దాపైనది, దాపు
ఆసన్నుఁడు. స. సమీపమందున్నవాఁడు
ఆసపడు } త. అపేక్షపడుట, ఆశ
ఆసపాటు }
ఆసము. స. పీఁట, విల్లు, సమీపము
ఆసరా. త. ప్రాపు, ఆశ్రయము
ఆసవము. స. కల్లు, పూఁదేనె
ఆసాదనము. స. పొందు, ప్రాప్తి
ఆసాది. దే. మాదిగవాఁడు
ఆసాదించు. స. పొందు, సిద్ధముచేయు
ఆసాదితము. స. ప్రాప్తము, పొందఁబడినది
ఆసాద్యము. స. ప్రాప్యము, పొందఁదగినది
ఆసాధనము. స. పొందుట, నెఱవేర్చుట
ఆసారము. స. జడివాన, మిత్రబలము
ఆసించు. త. అపేక్షించు
ఆసికుఁడు. స. ఖడ్గాయుధుఁడు
ఆసితము. స. ఉనికిపట్టు, కూర్చుండినది
ఆసిద్ధము. స. అడ్డగింపఁబడినది, చేక్కగా సిద్ధమయినది
ఆసిధారము. స. అసిధారావ్రతము
ఆసీనము. స. కూర్చుండినది
ఆసీనుఁడు. స. కూర్చున్నవాఁడు
ఆసు } దే. నేఁతగాని యుపకరణము
ఆసుఁగ్రోవి }
ఆసుమ్రాను. దే. సాలెవాని ఒకపనిముట్టు
ఆసురము. స. ధనమిచ్చి కన్యనుగొని చేసికొనెడు వివాహము

ఆసురి. స. నల్లావాలు

ఆసురీణము. స. నల్లావాలుపండుపొలము

ఆసురుఁడు. స. నిర్ఋతి

ఆసువోయు. దే. పోఁగువాటించు

ఆసేకము. స. చెల్లుట, తడుపుట

ఆసేచనకము. స. ఎంతచూచినను తనివి తీరనిది

ఆసేచనము. స. చెల్లుట, కోరఁబడినది

ఆసేధము. స. అడ్డగింత

ఆసేధించు. స. అడ్డగించు

ఆసేధ్యము. స. అడ్డగింపఁదగినది

ఆసేవ, ఆసేవనము } స. విశేషవాడుక, తఱుచుగా చేయుట

ఆస్కందనము. స. యుద్ధము, తిరస్కారము, ఇంకుట, ఎక్కుట, ముట్టడి

ఆస్కందితము. స. అశ్వగతిభేదము

ఆస్తరణము. స. ఆసనము, పఱచినది, ఎఱ్ఱకంబళి, పఱపు

ఆస్తరము. స. ఆసనము, పఱపు

ఆస్తి. దే. కూడఁబెట్టినధనము, ధనము

ఆస్తికత, ఆస్తికత్వము } స. ఆస్తిక్యము

ఆస్తికాఁడు, ఆస్తికాఁపు } దే. ధనవంతుఁడు

ఆస్తికుఁడు. స. భగవంతుఁ డున్నాఁడని నమ్మువాఁడు, శ్రద్ధగలవాఁడు

ఆస్తిక్యము. స. ఆస్తికునిభావము

ఆస్తీర్ణము. స. పఱపఁబడినది

ఆస్థ. స. ఉనికి, ప్రయత్నము, అపేక్ష, కోరిక, లక్ష్యము

ఆస్థానమండపము. స. కచ్చేరిచావడి

ఆస్థానము, ఆస్థాని } స. సభ, రాజసభ

ఆస్పదము. స. చోటు, పని, నెలవు

ఆస్ఫాలనము, ఆస్ఫాలము } స. చేఱపు

ఆస్ఫాలించు. స. చేఱచు

ఆస్ఫాలితము. స. చేఱవఁబడినది

ఆస్ఫోట. స. అడవిమల్లె

ఆస్ఫోటనము. స. చేఱపు, పోటు, చీలిక

ఆస్ఫోటని. స. రత్నములకు బెజ్జమువేసెడి సూది

ఆస్ఫోటము. స. జిల్లేడుచెట్టు

ఆస్ఫోటించు. స. చేఱచు, పొడుచు, చీల్చు

ఆస్ఫోటితము. స. చేఱవఁబడినది, పొడువఁబడినది, చీల్చఁబడినది

ఆస్య. స. ఉనికి, కూర్చుండుట

ఆస్యము. స. మొగము, నోరు

ఆస్రము. స. నెత్తురు, కన్నీరు

ఆస్రవము. స. క్లేశము, అలసట, ప్రవహించుట, కాఱుట, తప్పు, అన్నము ఉడుకునపుడు దానిమీఁదినురుగు

ఆస్వదనము. స. అనుభవించుట, చవిచూచుట

ఆస్వదించు. స. అనుభవించు, చవిచూచు

ఆస్వాదనము. స. ఆస్వదనము

ఆస్వాదించు. స. ఆస్వదించు

ఆస్వాదితము. స. అనుభవింపఁబడినది, చవిచూడఁబడినది

ఆహంకార్యము. స. అహంకారభావము

ఆహాకము. దే. కుదువ

ఆహాకము. స. ముక్కునఁ గలుగురోగము
ఆహతము. స. తప్పెట, కలుగనేరనిది, కొట్టఁబడినది, క్రొత్తగుడ్డ
ఆహతలక్షణుఁడు. స. గుణములచేతఁ బ్రసిద్ధి జెందినవాఁడు, కృతలక్షణుఁడు
ఆహతి. స. వధ, దెబ్బ
ఆహరణము. స. దగ్గఱకుఁ దెచ్చుట, తీసి పోవుగర్వము
ఆహరించు. స. ఆకర్షించు, అపహరించు, ఆరగించు
ఆహర్త. స. ఆహరించువాఁడు
ఆహవనము. స. యజ్ఞము
ఆహవనీయము. స. త్రేతాగ్నులలోనొకటి
ఆహవము. స. యుద్ధము, పిలుపు
ఆహా. త. ఔరా
ఆహారము. స. భోజనము, వంటకము, అపహారణము
ఆహారి. స. తినువాఁడు
ఆహారించు. స. ఆరగించు
ఆహార్యము. స. తెచ్చుకొనఁదగినది
ఆహావము. స. పశువులు నీళ్లుత్రాఁగుటకై బావివద్దనుండుతొట్టి, యుద్ధము
ఆహికము. స. ప్రతిదినమువచ్చెడుజ్వరము
ఆహితము. స. ఉంచఁబడినది, చేయఁబడినది
ఆహితాగ్ని. స. అగ్నిహోత్రము నుంచుకొని యుండువాఁడు, సోమయాజి
ఆహితుండికుఁడు. స. పాములవాఁడు
ఆహుతము. స. వేల్వఁబడినది
ఆహుతి. స. అగ్నియందు వేల్చుట
ఆహూతప్రపలాయి. స. కోర్టువారి సమనుకు హాజరుకానివాఁడు
ఆహూతవ్యుఁడు. స. పిలిపింపఁదగినవాఁడు
ఆహూతి. స. పిలుచుట
ఆహూయకుఁడు. స. పిలుచువాఁడు, వార్తాహరుఁడు
ఆహేయము. స. పాముసంబంధమైనది
ఆహేరువు. స. పిల్లపీఁచెర మొక్క
ఆహోపురుషిక. స. వీరాలాపము, బడాయి, అహోపురుషిక
ఆహ్నికము. స. పగలుచేయఁదగినకర్మము, ఆహారము, దినసంబంధమైనది, ప్రతిదినము చేయఁబడునది
ఆహ్లాదనము. స. సంతోషపఱచుట
ఆహ్లాదము. స. సంతోషము
ఆహ్వ, ఆహ్వయము } స. పేరు, పిలుపు
ఆహ్వాయకుఁడు. స. వర్తమానము తెచ్చువాఁడు
ఆహ్వానము. స. పిలుపు
ఆహ్వానయము. స సమను, కోర్టువారు పిలిపించుట
ఆళి. స. పఙ్క్తి, చెలికత్తె, అడ్డకట్ట, తేలు, నిర్మలమైన మనస్సుగలది
ఆళిందకి. స. ఉడుత
ఆళిందము. స. అళిందము
ఆళుగ, ఆరువ } దే. ముత్తెపుచిప్పలవంటి ముండ్లు దేహమందుఁగల ఒక విధముగుపంది
ఆళువరి, ఆడువరి } దే. అలంగము
ఆళువారు. దే. హరిభక్తుఁడు, గరుత్మంతుఁడు
ఆళ్లకోస. దే. ఒకదినుసుకాకి
ఆళ్లు. దే. ఆరుగలు
ఆళ్వారు. దే. ఆళువారు

ఇ

ఇ. ఒకయక్షరము
ఇంకు. దే. వట్టు, శోషిల్లు
ఇంకుడు. దే. ఇంకుట, ఇంకినది, ఎండినది
ఇంకువ. దే. గుఱుతు, మెట్ట
ఇంగము. స. అభిప్రాయము, తెలివి, తిరుగునది, ఆశ్చర్యము
ఇంగలము. త. నిప్పు, నిప్పుబొగ్గు
ఇంగాలము. స. ప్రాకృతము, బొగ్గు
ఇంగితము. స. అభిప్రాయము
ఇంగిలము. త. ఇంగలము
ఇంగిలాయలు. దే. దివిటీలు, కరదీపికలు
ఇంగిలాయి. దే. మత్స్యభేదము
ఇంగిలికము, ఇంగిలీకము } స. తాళివంటి ఎఱ్ఱనివస్తువు, హింగుళము
ఇంగుది. స. గారచెట్టు
ఇంగువ. త. చేరుమొదలగువానిలో నుపయోగపడు నొకవస్తువు, హింగువు
ఇంచిమంచి. స. రుచిగలపిండివంట
ఇంచు. దే. ఇంపగు, కోరు
ఇంచు. త. చెఱకు
ఇంచుబోడి. దే. ఆడుది
ఇంచుక. దే. కొంచెము
ఇంచుపాలకడలి. దే. ఇక్షుసముద్రము
ఇంచుమించు. దే. ఎచ్చుతగ్గు
ఇంచుమ్రాను. దే. చెఱకుచెట్టు
ఇంచువిలుతుఁడు, ఇంచువిల్తుఁడు } దే. మన్మథుఁడు
ఇంజేటి. దే. ఒకదినుసుకంద, ఈఁజేటి
ఇంటరము. దే. ఇఱుకు, సంకటము
ఇంటికాఁపు. దే. గృహస్థుఁడు
ఇంటిపట్టు. దే. గృహస్థధర్మము, స్వగృహమందు
ఇంటిపాప. దే. వెలకుఁగొన్నదాసి
ఇంటియాతఁడు, ఇంటాతఁడు } దే. పెనిమిటి
ఇంటిల్లిపాద్ది. దే. ఇంటిలోనుండువారందఱు
ఇంటివాఁడు. దే. గృహస్థుఁడు
ఇంట్రపడు. దే. సంకటపడు
ఇంట్రము. దే. ఇంటరము
ఇండు. దే. ఈఁతచెట్టు
ఇండె. దే. చీలిక, ఎముకకీలు
ఇండెవాయు. దే. చీలు
ఇంత. దే. ఈకొలఁది, ఇదియంతయు
ఇంతలు. దే. ఇంతలేసి
ఇంతవట్టు, ఇంతవడి } దే. ఇంతపర్యంతము, ఇంతమాత్రము
ఇంతి. దే. స్త్రీ
ఇంతియ, ఇంతె, ఇంతే } దే. ఇంతమాత్రము
ఇందనుక. దే. ఇంతపర్యంతము, ఇందాఁక
ఇందము. దే. ఇదిగో తీసికొనుము
ఇందఱు. దే. ఇంతమంది
ఇందాఁక. దే. ఇంతపర్యంతము
ఇంది, ఇందిర } స. లక్ష్మి
ఇందిందిరము స. తుమ్మెద
ఇందీవరము. స. నల్లగలువ
ఇందీవరి. స. పిల్లపీఁచరమొక్క
ఇందీవరుఁడు. స. విష్ణువు
ఇందు. దే. అడఁగు, ఇముడు, ఇచ్చోట
ఇందుఁడు. స. చంద్రుఁడు
ఇందుగు. దే. చిల్లగింజ, కతకము

ఇందుప్పు. దే. సైంధవలవణము, ఱాతి యుప్పు
ఇందులకు. దే. దీనికి, ఇచ్చోటికి
ఇందువారము. స. సోమవారము
ఇందువు. దే. చిల్లచెట్టు, చిల్లగింజ
ఇందువు. స. పలమెత్తువెండి
ఇంద్ర. స. మరువము
ఇంద్రకీలము. స. మందరపర్వతము
ఇంద్రకోశము. స. మంచె
ఇంద్రగోపము. స. ఆరుద్రపురుగు, మెఱుఁగుడుపురుగు
ఇంద్రజాలము. స. కనుకట్టువిద్య [వాఁడు
ఇంద్రజాలికుఁడు. స. ఇంద్రజాలముచేయు
ఇంద్రజిత్తు. స రావణునికొడుకు
ఇంద్రతూలము. స. దూదిప్రోవు
ఇంద్రద్రువు. స. ఏఱుమద్దిచెట్టు
ఇంద్రనీలము. స. నీలమణి
ఇంద్రలుప్తకము.స.బట్టతల, పేనుకొఱికినది
ఇంద్రలుప్తకుఁడు. స. బట్టతలగలవాఁడు
ఇంద్రవల్లి. స. ఇల్లిందచెట్టు
ఇంద్రవారుణి. స. పెద్దపాఁపరచెట్టు
ఇంద్రసురసము. స. వావిలిచెట్టు
ఇంద్రాణి. స. ఇంద్రునిభార్య, వావిలిచెట్టు
ఇంద్రాయుధము. స. మేఘములందు అనేక వర్ణములుగలదై ప్రతిఫలించుచు ధనురాకారముగాఁగనుపడు సూర్యకిరణము, ఇంద్రధనుస్సు
ఇంద్రారి. స. రాక్షసుఁడు
ఇంద్రావరజుఁడు. స. విష్ణువు [రేతస్సు
ఇంద్రియము. స. త్వక్కు మొదలైనవి,
ఇంద్రుఁడు. స. దేవేంద్రుఁడు, శ్రేష్ఠుఁడు
ఇంధనము. స. చిదుగు, వంటచెఱకు
ఇంపితము. దే. ఇంపైనది
ఇంపు. దే. ఆనందము, ఇచ్ఛ, ఇష్టము
ఇంపెసలార. దే. ఇంపుగా
ఇంపొలయు. దే. తగియుండు, మనోహరముగానుండు
ఇంబు. దే. ఇంపు
ఇఁక } దే. ఇఁకముందు, మఱియు
ఇఁగ } [ము
ఇఁడి. దే. అభావార్థమందువచ్చుప్రత్యయ
ఇక్క. దే. స్థానము, ఇల్లు
ఇక్కట్టు. దే. సంకటము
ఇక్కడ. దే. ఈచోట
ఇక్కము. దే. ఇఱుకటము, సంకటము
ఇక్కుపాటు. దే. ఇక్కట్టు [స్థానము
ఇక్కువ. దే. ఉనికి, జాడ, స్థానము, కళా
ఇక్షుగంధ స.పల్లేరు, తెల్లు, గొలిమెడిచెట్టు
ఇక్షుధన్వుఁడు. స. మన్మథుఁడు
ఇక్షునాళిక. స. నల్లచెఱకు [కుగడ
ఇక్షురము. స. ములుగొలిమిడిచెట్టు, చెఱ
ఇక్షువనము. స. చెఱకుతోట
ఇక్షువు. స. చెఱకు, ఇంచే
ఇక్షుశరాసనుఁడు. స. మన్మథుఁడు
ఇక్షుశాకటము } స. చెఱకు పండెడు పొలము
ఇక్షుశాకినము }
ఇక్షుసాయకుఁడు. స. మన్మథుఁడు
ఇక్షూదము. స. చెఱకుసముద్రము
ఇక్ష్వాకుఁడు } స. సూర్యవంశపు రాజులలో నొకఁడు
ఇక్ష్వాకువు }
ఇగము. త. మంచు, శైత్యము, హిమము
ఇగిరించు. దే. చిగిరించు, ఎఱ్ఱనగు
ఇగిరిక. దే. హావిస్సు, అత్తెసరు
ఇగిలించు. దే. పండ్లనువెలిపఱచు
ఇగిలింత. దే. ఇగిలించుట
ఇగురుఁబోఁడి. దే. ఆఁడుది
ఇగురు. దే. ఇంకు, నిర్జలముగు, చిగురు, అంకురము, పండ్లచెట్టు నుండెడుకండ

ఇగురుకూర. దే. పులుసులేక వండినకూర

ఇగురుగొను
ఇగురుచు
ఇగుర్చు } దే. చిగిరించు

ఇగురొత్తు. దే. ప్రేమకలదియగు, చిగిరించు

ఇగులుచు
ఇగుల్చు } దే. ఇగిలించు

ఇగో. దే. ఇదిగో

ఇగ్గు. దే. వెనుకకు ఒఱగు, ఈగు

ఇగ్గులాట. దే. ఇగ్గులాడుట

ఇగ్గులాడు. దే. ఒకరినొకరు లాగికొను, వెనుకకీడ్చు

ఇగ్రుచు. దే. ఇగురుచు

ఇచ్చిపుచ్చుకోలు. దే. ఇచ్చిపుచ్చుకొనుట

ఇచట
ఇచటు
ఇచోటు } దే. ఇక్కడ

ఇచ్చ. త. ఇచ్ఛ, చిత్తము, కాంక్ష

ఇచ్చకము. త. ప్రియవచనము, ప్రియము

ఇచ్చకములాడు. దే. ముఖప్రీతిగాఁబలుకు

ఇచ్చకుఁడు
ఇచ్చకాలమారి } త. ఇచ్చకము లాడు వాఁడు

ఇచ్చగించు. త. ఇచ్ఛించు, ఇచ్ఛయించు, అంగీకరించు

ఇచ్చగింత. త. అంగీకారము

ఇచ్చగొండి. త. ఇచ్చకములాడువాఁడు

ఇచ్చట
ఇచ్చటు } త. ఈచోటు

ఇచ్చు. దే. ఒసఁగు, దానముచేయు, అంగీకరించు

ఇచ్చోట
ఇచ్చోటు
ఇచ్చొట
ఇచ్చొటు
ఇచ్చో } దే. ఇక్కడ

ఇచ్ఛ. స. కోరిక, వాంఛ

ఇచ్ఛయించు. స. కోరు

ఇచ్ఛావతి. స. సంభోగముతప్ప తక్కిన విషయములయందు ఇచ్ఛగలస్త్రీ

ఇజ్జలము. స. ఎఱ్ఱగన్నేరుచెట్టు

ఇజ్య. స. పూజ, ఈవి, యజ్ఞము, సంగమము

ఇజ్యుఁడు. స. బృహస్పతి, గురువు

ఇజుకు. దే. శ్రమము, సంకటము

ఇట. దే. ఇక్కడ

ఇటఁబట్టి. దే. ఇదిమొదలుకొని

ఇటమీఁద. దే. ఈపైన

ఇటిక. త. బంకమట్టితోఁజేసి కాలవేయఁబడినఱాయి, ఇష్టిక

ఇటికపగడము. త. మట్టిపగడము, లిక్కణిక

ఇటీవల. దే. అదిమొదలు, ఇంతకుమునుపు

ఇటు
ఇటులు
ఇట్టు } దే. ఇక్కడికి, ఈప్రకారము

ఇటువంటి. దే. ఇట్టి

ఇటువలె. దే. ఈలాగు

ఇట్చరము. స. ఆఁబోతు

ఇట్టట్టు. దే. ఇటునటు, అవలీవల

ఇట్టలము. దే. అధికము, విస్తారము

ఇట్టి. దే. ఇటువంటి

ఇట్టిఁడు. దే. ఇటువంటివాఁడు

ఇట్టిక. త. ఇటిక

ఇట్టు
ఇట్టులు
ఇట్టువోలె
ఇటు } దే. ఈప్రకారము

ఇడ. స. ఒకనాడి, నేల, బుధునిపెండ్లాము, పురోడాశపాత్రము, ఆవు

ఇడాఫలము. స. ఒకవిధమగునారింజపండు, ఈడెపండు
ఇడి. దే. భక్ష్యవిశేషము, సేవియ
ఇడిపడక. దే. భక్ష్యవిశేషము
ఇడిక్కము. స. పొట్టేలు, ఏడకము
ఇడియఁగొట్టు. దే. కొట్టిపడఁద్రోయు
ఇడియం. దే. చీలు, భేదిల్లు
ఇడిసిపోవు. దే. బద్ధలగు, ఇడియు
ఇడు. దే. ఇచ్చు, ఉంచు
ఇడుగడ. దే. అసూయ, హీనత్వము
ఇడుపు. దే. చీలిక, గోడయిరుపార్శ్వము మీఁదిచోటు, పార్శ్వము
ఇడుమ. దే. ఆపద, అలసట
ఇడుమపాటు. దే. ఇడుమపడుట
ఇడ్డెన. దే. వాసెనకుడుము, అడ్డరిక
ఇతఁడు. దే. ఈతఁడు
ఇతఃపరము. స. ఇఁకమీఁద
ఇతకరి. త. హితమైనది
ఇతము. త. హితము
ఇతము. స. తలఁపఁబడినది, పొందఁబడినది
ఇతరము. స. అన్యము
ఇతరుఁడు. స. అన్యుఁడు, అధముఁడు
ఇతరేతరము. స. పరస్పరము
ఇతవరి. త. హితముచెప్పువాఁడు
ఇతవు. త. హితము
ఇతవుఁడు. త. హితుఁడు
ఇతికర్తవ్యత. స. ఇట్లు చేయఁదగినదనుట
ఇతిహాసము. స. పూర్వపుకథ
ఇత్తడి, ఇత్తళి } త. ఒకలోహము
ఇత్తిగ. దే. ఆఱు, పాచికలమీఁది మూఁడు బొట్లజత
ఇత్త్రాలము. స. కరబుజేముచెట్టు

ఇత్వరము. స. ఆఁబోఁతు
ఇత్వరి. స. జారస్త్రీ
ఇత్వరుఁడు. స. బాటసారి, నీచుఁడు, దరిద్రుఁడు
ఇది. దే. ఇద్ది
ఇదిగో, ఇదిగో, ఇదుగో } దే. చూపుటను దెలుపును
ఇదె. దే. ఇదిగో
ఇద్దఱు. దే. ఇరువురు
ఇద్ది. దే. ఇద్ది
ఇద్దుగ. దే. పాచికలమీఁది రెండుబొట్ల జత
ఇద్దుము. దే. రెండుతూములు
ఇద్ధము. స. ప్రకాశము, పరిశుద్ధము
ఇధ్మము. స. సమిధ
ఇని. దే. ఇన్ని
ఇను. దే. సమాసమందు రెండు అనిఅర్థము
ఇనుఁడు. స. సూర్యుఁడు, రాజు, మగఁడు
ఇనుకు. దే. బొంతుధాన్యము
ఇనుపకచ్చడము. దే. ఇనుపగోఁచి, ఇంద్రియనిగ్రహత్వము
ఇనుపచిట్టెము. దే. మండూరము
ఇనుమడి. దే. రెట్టి
ఇనుమడించు. దే. రెట్టించు
ఇనుమద్ది. దే. నల్లమద్దిచెట్టు
ఇనుమనుమఁడు. దే. మనుమనికొడుకు
ఇనుమనుమరాలు. దే. మనుమనికూఁతురు
ఇనుమాఱు. దే. రెండుమాఱులు
ఇనుమిక్కిలి. దే. అత్యధికము
ఇనుము. దే. ఒకలోహము
ఇన్ని, ఇన్నిటి } దే. ఇంతసంఖ్యగలవి
ఇన్నూఱు. దే. రెండునూఱులు

ఇన్మడి. దే. ఇనుమడి

ఇన్మడించు. దే. ఇనుమడించు

ఇపుడు } దే. ఇప్పుడు
ఇష్డు

ఇప్ప. దే. ఇప్పచెట్టు, మధూకము

ఇప్పపూరాజేనములు. దే. శాలిధాన్యవిశేషము

ఇప్పుడు. దే. ఈకాలము

ఇబ్బంది. దే. మిక్కిలినిర్బంధము, అడవిపందికిని ఊరపందికిని బుట్టినపంది, కష్టము

ఇబ్బందిగాఁడు. దే. పెద్దపులికిని చిఱుతపులికిని పుట్టినపులి, ఎలుఁగుగొడ్డు

ఇబ్బడి. దే. ఇనుమడి

ఇబ్బడించు } దే. ఇనుమడించు
ఇమ్మడించు

ఇబ్బెడ. దే. వృక్షవిశేషము

ఇభనిమీలిక. స. నేర్పు

ఇభమాచలము. స. సింహము

ఇభము. స. ఏనుఁగు

ఇభి. స. ఆఁడేనుఁగు

ఇభ్య. స. ఆఁడేనుఁగు, ఒడయురాలు

ఇభ్యుఁడు. స. ధనికుఁడు, ఒడయుఁడు

ఇమిడిక. దే. పొందిక, చేరియుండుట

ఇముడు. దే. అడఁగు, పొందుపడు, ఉండు

ఇముడుకొను. దే. ఇముడ్చుకొను

ఇముడుచు } దే. ఇముడఁజేయు
ఇముడ్చు

ఇమ్మడి. దే. ఇనుమడి, ద్విగుణము

ఇమ్ము. దే. స్థానము, ఇంపు, ఆనుకూల్యము, ఉపాయము, సుఖము, యుక్తము, స్పష్టము, గృహము, విశాలము

ఇమ్ముకొను. దే. వసించు

ఇమ్ముదప్పు. దే. సంకటము

ఇయత్త. స. కొలఁది

ఇయ్యకొను. దే. ఈయకొను, అంగీకరించు

ఇయ్యకొలుపు. దే. సమ్మతింపఁజేయు

ఇయ్యకోలు. దే. ఈయకోలు, అంగీకారము

ఇయ్యది. దే. ఈయది

ఇయ్యసేయు. త. సమ్మతించు

ఇర. స. ఉదకము, కల్లు, మాట, భూమి, సరస్వతి

ఇరణము. స. చవుటినేల, ఎడారి

ఇరమ్మదము. స. మేఘమండలియగ్ని

ఇరవారు. దే. స్థిరపడు

ఇరవు. దే. స్థానము, స్థిరము

ఇరవుకొను. దే. నెలకొను, స్థిరపడు

ఇరవుపట్టు. దే. స్థానము, గృహము

ఇరవుపడు. దే. ఇరవుకొను

ఇరవొందు. దే. చక్కనగు, ఒప్పు, అమరు

ఇరాఱు. దే. ఈరాఱు, పండ్రెండు

ఇరింగణము. స. వడిగాలి

ఇరిణము. స. చేవుటినేల, పాడైనది

ఇరివిలి. దే. పోఁగర, పోఁగరతోఁ జేయఁబడిన రంధ్రము

ఇరు. దే రెండు

ఇరుకాటము. దే. ఇఱుకుచోటు

ఇరుగడ } దే. ఉభయపార్శ్వములు
ఇరుగెలఁకులు

ఇరుఁదలపాము. దే. రెండుప్రక్కలఁ దలలు గలపాము

ఇరుఁదలపులుఁగు. దే. గండభేరుండపక్షి

ఇరుఁబుట్టువు. దే. పక్షి, బ్రాహ్మణుఁడు

ఇరుగు. దే. ప్రక్కయిల్లు, పార్శ్వము

ఇరుగుడు. దే. శింశుపావృక్షము
ఇరుగురు. దే. ఇద్దఱు
ఇరుతిగ. దే. ఆఱు, షట్సంఖ్య
ఇరుదంతి. దే. ఏనుఁగు
ఇరులు. దే. చీఁకటి, అంధకారము
ఇరులుకొను. దే. చీఁకటిపడు
ఇరులుగొంగ. దే. సూర్యుఁడు
ఇరువండ్రు. దే. ఇరువదిమంది
ఇరువది, ఇరువయి } దే. రెండుపదులు
ఇరువాఁగు. దే. ఉభయసేన
ఇరువాయికట్టు. దే. మలమూత్రబంధరోగము
ఇరువాయిపక్కి. దే. గండభేరుండపక్షి
ఇరువు. దే. పక్కయిల్లు, పక్కస్థానము
ఇరువురు. దే. ఇరుగురు
ఇరుస. దే. రెండుకుంచములు
ఇరుసు. దే. బండియక్షము
ఇర్వది. దే. ఇరువది
ఇఱికి. దే. బాలక్రీడావిశేషము
ఇఱియు. దే. కదియు, సన్నగిల్లు, నలఁగు
ఇఱుకటము. దే. ఇఱుకుచోటు
ఇఱుకు. దే. కొంచెపుచోటున అడఁగు, రెంటిసందున చిక్కి అదుముపడు, ఇఱుకటము, గొంది, రెంటిసందునఁ జిక్కఁబట్టి యదుము
ఇఱుకుమ్రాను. దే. తోఁటలోపలికిఁ బోవు ద్వారమునందు ఒక్కొక్క మనుష్యుఁడుగా సంకటపడిపోఁదగినట్లు నాటిన పంగగల గుంజె లోనగునది
ఇఱుము. దే. మఱుఁగు
ఇఱుముకొను. దే. మఱుఁగుపడు
ఇఱ్ఱి. దే. జింక, హరిణము
ఇఱ్ఱింకులు. దే. మిక్కిలియింకుటలు
ఇఱ్ఱిగోఱజెము. దే. కస్తూరి
ఇఱ్ఱియులు. దే. పార్శ్వము
ఇల. స. భూమి, బుధునిపెండ్లాము, ఆవు
ఇలకఱచు. దే. ఆయాస భయములచే గట్టిగ పండ్లుబిగించు, ప్రాణము బిగఁబట్టు
ఇలకోడి. దే. ఈలపురుగు
ఇలాయి. దే. చుట్టపత్తులువేయుదివ్వటి
ఇలి. దే. అన్నము, మెతుకు
ఇలు. దే. ఇల్లు
ఇలుకు. దే. కీళ్లనరము బెడఁకుట
ఇలుగు. దే. ఈలుగు, చేచ్చు
ఇలుదొర, ఇలుఱేఁడు } దే. గృహస్థుఁడు
ఇలువడి. దే. కులీనత, మంచినడత
ఇలువరము. దే. చిన్నగుడిసె
ఇలువరుస. దే. వంశానుక్రమము, గృహక్రమము
ఇలువారము. దే. ఇలువరము
ఇలువేలుపు, ఇలువేల్పు } దే. కులదేవత
ఇల్లంట్రము, ఇల్లటము } దే. అల్లుఁడు మామగారింటనే వాసముగానుండుట
ఇల్లడ. దే. దాఁపురము, అప్పగింత
ఇల్లము. దే. రెండుపలములు
ఇల్లరి. దే. ఇంటిపన్ను, అద్దె
ఇల్లఱికము. దే. ఇల్లటము
ఇల్లప. దే. ఒకదినుసుచేప
ఇల్లామల్లి. దే. కొండెగాఁడు
ఇల్లాలు. దే. భార్య, గృహిణి
ఇల్లి. దే. ఉపవాసము

ఇల్లిందు. దే. ఇంద్రవల్లీవృక్షము

ఇల్లిగ్గులు. దే. మిక్కిలి వెనుకకు ఒఱగుటలు, అధైర్యము, హృదయము కుంగిపోవుట

ఇల్లిముక్కు. దే. పగిలి నెత్తురు కాఱెడు ముక్కులోపలి భాగము

ఇల్లు. దే. గృహము, ఉనికిపట్టు

ఇల్లెము. దే. మత్స్యవిశేషము

ఇల్వడి. దే. ఇంటివరుస

ఇవక. త. శైత్యము, చెమ్మ

ఇవతల. దే. ఈవలి ప్రదేశము, ఈపిమ్మట

ఇవతళించు } దే. చల్లనగు
ఇవతాళించు }

ఇవతాళింపు. దే. శైత్యము

ఇవము. త. మంచు

ఇవముకొను. దే. తడియు

ఇవముమేపరి } దే. సూర్యుఁడు
ఇవముహూడు }

ఇవల. దే. ఈవల

ఇవిక. స. భూమి

ఇవిరించు దే. చిగిరించు, ఎఱ్ఱనగు

ఇవురు. దే. ఇంక, చిగురు

ఇవురుచు } దే. ఇగురుచు, చిగిరించు
ఇవుర్చు }

ఇవులుచు } దే ఇగులుచు, ఇగిలించు
ఇవుల్చు }

ఇవ్వల. దే. ఈవల, ఈగట్టు

ఇషణము. స. ఇచ్ఛ

ఇషము. స. ఆశ్వయుజమాసము

ఇషిక } స. ముంజదుబ్బు, ఱెల్లు, బాణము, చిత్తరువువ్రాసెడుకుంచె, మూసలో బంగారు కరిగినదో లేదో యని కలియఁబెట్టు నినుపశలాక
ఇషీక }

ఇషుధి. స. అమ్ములపొది

ఇషువు. స. బాణము

ఇష్టక. స. ఇటిక

ఇష్టకాపథము. స. నీటివట్టివేరు

ఇష్టగంధము. స. మంచివాసనగలది, నూఁగుదోస

ఇష్టదేవత. స. కులదేవత

ఇష్టపడు. దే. కోరు, సమ్మతించు

ఇష్టము. స యజ్ఞకర్మము, సమ్మతమైనది, కోరఁబడినది, గౌరవింపఁబడినది

ఇష్టాపూర్తము. స. సత్కార్యము

ఇష్టి. స. యజ్ఞము, కోరిక

ఇష్టించు. దే కోరు

ఇష్టుఁడు. స. ప్రియుఁడు, స్నేహితుఁడు

ఇష్వాసము. స. విల్లు

ఇష్వాసుఁడు స. విలుకాఁడు

ఇసడిలు. దే. విసుగు, అలయు

ఇసిరో } దే. ఇసీ
ఇసీరో }

ఇసిఱింతలు. దే. చలనము

ఇసిఱింతలువారు. దే చలించు, అదరు

ఇసీ. దే. ఛీ

ఇసుకదాసరి. దే. ఒకదినుసుకూర, సైకతశాకము

ఇసుదిన్నియ } దే. ఇసుకదిబ్బ
ఇసుకదిన్నె }

ఇసుకదొండు. దే. మత్స్యవిశేషము

ఇసుకపులకండము. దే. కండచక్కెర

ఇసుకబేలు. దే. ఒకానొకతీఁగ

ఇసుకమ్రాను. దే. ఉలిమిరిచెట్టు

ఇసుమంత. దే. కొంచెము

ఇసుము. దే ఇసుక

ఇసుళ్లు. దే. క్రిమివిశేషము, చెక్కచెదలు

ఇస్తువు. దే. సొత్తు, ఆస్తి

ఇస్సీ. దే. ఇసి
ఇహము. స. ఇహలోకము
ఇహిహీ. దే. నవ్వుటయందలి అనుకరణ ధ్వని, ఇసీ
ఇళ. స. బుధునిభార్య, తావు, మాట, భూమి

ఈ

ఈ. దే. ఎదుటనుండువానిని దెలుపును
ఈండ్ర. దే. తాటిచెట్టు లోనగువానిని గీఁచెడుజాతి
ఈండ్రము. దే. పీడనము
ఈండ్రవాఁడు. దే. ఈడిగవాఁడు
ఈండ్రించు. దే. పీడించు
ఈఁక. దే. పక్షియొఱుక
ఈఁకు. దే. ఇంకు
ఈఁగ. దే. మక్షిక
ఈఁగపులి. దే. సాలెపురుగు
ఈఁగు. దే. ప్రవేశించు, నివర్తిల్లు, తొలఁగించు, ఓడు, డస్సిపోవు, చెచ్చిపోవు
ఈఁజేటి. దే. ఒకదినుసుకంద, ఇంజేటి
ఈఁటియ. దే. ఈటె, కుంతము
ఈఁటెకాఁడు. దే. ఈటెను ఆయుధముగాఁ గలవాఁడు
ఈఁడు. దే. కలఅనుఅర్థమునందు వచ్చెడి ఒక పుంప్రత్యయము
ఈఁత. దే. ఈఁదుట, ఈనుట, ఈఁతచెట్టు
ఈఁతకాఁడు. దే. ఈఁదెడువాఁడు
ఈఁతకొట్టు. దే. ఈఁదు
ఈఁద. దే. ఈఁదర, చలిగాలి
ఈఁదాడు. త. గిఱకతాడిచెట్టు
ఈఁదు. దే. ఈఁతకొట్టు, దాఁటు, ఈఁతచెట్టు, వాయువు
ఈఁదులాడు. దే. ఈఁతకొట్టు, ప్రేలాడు

ఈకడ. దే. ఇక్కడ
ఈకువ. దే. తడి
ఈకె. దే. ఈమె
ఈకొను. దే. ఇయ్యకొను
ఈకోలు. దే. అంగీకారము
ఈక్షకుఁడు. స. చూచువాఁడు
ఈక్షణము. స. కన్ను, చూపు
ఈక్షణిక. స. దైవజ్ఞ, వెల్పుసాని
ఈక్షణికుఁడు. స. దైవజ్ఞుఁడు, సోదెచెప్పువాఁడు
ఈక్షించు. దే. చూచు
ఈక్షిక. స. కన్ను, చూపు
ఈక్షితము. స. చూడఁబడినది, చూపు
ఈగడ. దే. జోడ, పోబడి
ఈగి. దే. ఈవి
ఈగికాఁడు. దే. త్యాగశీలుఁడు
ఈగిమ్రాను. దే. కల్పవృక్షము
ఈగు. దే. వెనుకకొఱగు, ఇగ్గు
ఈచే. దే. కాలుసేతులవంకర
ఈచేపడు, ఈచఁబోవు } దే. కాళ్లుచేతులువంకరగు, సన్నగిల్లు
ఈచు. దే. పాలుపట్టిపోవు, అడుగంటు
ఈచుకపోవు. దే. చావుదూడను వేయు
ఈటు. దే. వ్యర్థము, శూన్యము
ఈటుపోవు. దే. వ్యర్థమగు, శూన్యమగు
ఈటేరు. దే. అన్నము చెల్లార్చు
ఈడ. దే. ఇక్కడ, ఒకదినుసు ఎఱ్ఱకిత్తలి
ఈడ. స. స్తోత్రము
ఈడఁబోవు. దే. వెనుదీయు, తగ్గు
ఈడాడు. దే. మార్కొను
ఈడిక. దే. గడ్డిఁదెచ్చుకొనెడి యొకవిధమగు బండి
ఈడిగవాఁడు. దే. ఈండ్రవాఁడు

ఈడిగిలఁబడు. దే. మొండివేసికొని కూర్చుండు, చేతికిలఁబడు
ఈడిగిల్లు. దే. ఈడిగిలఁబడు
ఈడితము. స. స్తోత్రము చేయఁబడినది
ఈడు. దే. చాఁగు, జాఱు, పాలుపిదుకు, సమానము, వయస్సు, యౌవనము, జీవితకాలము
ఈడుచే, ఈడ్చు } దే. ఆకర్షించు, లాగు
ఈడుపడు. దే. సమానముచేయు, సరిపోల్చిచూచు
ఈడుపాయము. దే. జవ్వనము
ఈడుపు. దే. ఆకర్షణము
ఈడుపులు. దే. బుగడలగొలుసు
ఈడుపెట్టు. దే. తాకట్టుపెట్టు
ఈడుముంత. దే. పాలుపితుకుకుండ
ఈడేఱు. దే. వృద్ధిపొందు, నెఱవేఱు, సిద్ధించు, ప్రథమరజస్వలయగు
ఈడ్గిలఁబడు. దే. ఈడిగిలఁబడు
ఈడ్యము. స. పొగడఁదగినది
ఈడ్వడు. దే. సమమగు
ఈతఁడు, ఈతగాఁడు } దే. ఇతఁడు
ఈతల. దే. ఈవలిప్రదేశము
ఈతి. స. ఉపద్రవము, అతిబాధ
ఈదృశము. స. ఇటువంటిది
ఈన, ఈనపుడక } దే. చీఁపురుపుల్ల
ఈనిక. దే. పశువులు ఈనుట
ఈనియ. దే. ఈనె
ఈను. దే. పశ్వాదులు ప్రసవించు, కలిగించు
ఈనె. దే. ఆకులనరము
ఈపి. దే. తనయందుండెడి ఈరు
ఈపె. దే. ఈమె
ఈప్స. స. ఇచ్ఛ, కోరిక
ఈప్సితము. స. కోరఁబడినది
ఈబరి, ఈబరిగొట్టు } దే. నిష్ప్రయోజకుఁడు
ఈబిడ. దే. ఈమె
ఈమిరి. దే. తడి
ఈము. త. ఇవము
ఈమె. దే. ఈబిడ
ఈయ. త. అపేక్ష
ఈయకొను. దే. అంగీకరించు
ఈయకోలు. దే. అంగీకారము
ఈయది. దే. ఇది
ఈయన. దే. ఈతఁడు
ఈయప, ఈయమ } దే. ఈకె
ఈరణము. స. చలనము, తోలుట, పోవుట
ఈరము. దే. పొదరిల్లు
ఈరస. త. ఈర్ష్య, కోపము, పగ
ఈరసించు. త. ఈర్ష్యపడు, కోపించు, ద్వేషించు
ఈరాఱు. దే. పండ్రెండు
ఈరిక. దే. మొలక, అంకురము
ఈరిణము. స. ఇరిణము, చవుటినేల, పాడైనది, ఎడారి
ఈరితము. స. చెప్పఁబడినది, త్రోయఁబడినది
ఈరు. దే. అల్పము, హీనము, పేనుగ్రుడ్లు, మీరు

ఈరుచు / ఈర్చు } దే. ఈర్పెనతో ఈళ్లు ఈడ్చు

ఈరుపెన / ఈర్పెన } దే. ఈళ్లనీడ్చెడు దువ్వెన

ఈరువాఱు. దే. విహారము

ఈరువు. దే. మాంసము

ఈరె. దే. పంటెరు జుట్టితీసిన నూలు

ఈరెండ. దే కొంచెపాటిఎండ, నీరెండ

ఈరెలుఁగు. దే. హీనస్వరము

ఈరేడు. దే. పదునాలుగు

ఈరేను. దే. పది

ఈర్మము. స. కఱుపు, గాయము

ఈర్య. స. ధ్యానమౌనాదివ్రతములయందు చాంచల్యములేక స్థిరుఁడై యుండుట

ఈర్ష్య. స. ఓర్వలేనితనము

ఈర్ష్యాళువు. స. ఓర్వలేనివాఁడు

ఈఱతాఱులు. దే. ఎచ్చుతగ్గులు, వక్రము

ఈఱమి / ఈఱము } దే. తీఁగలు మొదలగువాని తఱచే, జొంపము, సాంద్రము

ఈల. దే ఒకకూఁత, చిమ్మటకూఁత, సిగ్గు

ఈలకఱచే. దే. ప్రాణము బిగఁబట్టు

ఈలకూఁతలు. దే. బాలక్రీడావిశేషము

ఈలగ్రద్ద. దే. ఒకదినుసుడేగ, లాఖి

ఈలపురుగు. దే. ఇలకోడి, చిమ్మట

ఈలి. స. ఒకయాయుధము

ఈలుగు / ఈల్గు } దే. చేచ్చు

ఈలువు. దే. పాతివ్రత్యము, మానము, ధైర్యము

ఈవ. దే. ఈఁగ

ఈవర్తి. దే. ఈవికాఁడు

ఈవల. దే. ఈప్రక్క, ఇటుపిమ్మట

ఈవి. దే. ఈగి

ఈవికాఁడు. దే. ఈగికాఁడు, దాత

ఈవు. దే. నీవు

ఈవులమొదవు. దే. కామధేనువు

ఈవులమ్రాను. దే కల్పవృక్షము

ఈవులరతనము. దే. చింతామణి

ఈశ. స. నాఁగటి ఏఁడికోల

ఈశానము. స. వెలుతురు

ఈశానుఁడు. స. శివుఁడు, రాజు

ఈశాన్యభూమి. స. శ్మశానభూమి

ఈశాన్యము. స. ఒకదిక్కు

ఈశిత. స. ప్రభువు

ఈశుఁడు. స. రాజు, శివుఁడు

ఈశ్వర. స. ఒకసంవత్సరము

ఈశ్వరి. స. పార్వతి

ఈశ్వరుఁడు. స. శివుఁడు, పరమాత్మ, ప్రభువు, శ్రేష్ఠవాచకము

ఈష. స. నాఁగటియేఁడికోల

ఈషణ. స. వేగము, త్వర

ఈషణము. స. కోరిక, ప్రేమ

ఈషిక. స. ఏనుఁగుకనుగ్రుడ్డు, బాణము, కుంచెకోల

ఈసడము. దే. నింద

ఈసడించే. దే. అసహ్యపడు, నిందించే, కోపించే

ఈసపిట్ట. దే. ఒకదినుసు చేఁప

ఈసపోవు / ఈసరపోవు } దే. శుష్కించే, సన్నగిల్లు, వ్యర్థమగు

ఈసరుఁడు. త. ఈశ్వరుఁడు

ఈసు. త. ఈర్ష్య, కోపము, వైరము

ఈసుకాఁడు. త. ఉడుకుఁబోతు

ఈహ. స. కోరిక, కడఁక

ఈహాము. స. ప్రయత్నము

ఈహామృగము. స. తోఁడేలు
ఈహితము. స. కోరఁబడినది, యత్నింపఁబడినది
ఈహీ. దే ఇసీ
ఈళిక. స. కత్తిపీఁట, చురకత్తి
ఈళితము. స. పొగడఁబడినది

ఊ

ఊ. ఒకయక్షరము
ఊంకించు. దే. యత్నించు
ఊంకు. దే. ఎరుగు, సమ్మతి
ఊంకుటుంగరము. దే. పెండ్లియందు వధూవరులు పరస్పరము మార్చుకొనెడి యుంగరము
ఊంకువ. దే. అల్లుఁడు కన్యకొఱకు మామకిచ్చెడి ద్రవ్యము, శుల్కము, ఓలి
ఊంగ. దే ఉగ్గు, శిశువులకుఁ బోసెడి ఆముదము మొదలైనవి
ఊంగరము. దే. చేతివ్రేలియాభరణము
ఊంగడి, ఊంగిడ } దే. జొన్నమొక్కలను ఆముదపుఆకులను మేయుటచేఁ గలుగు పశురోగవిశేషము
ఊంగుటము. త. బొటనవ్రేలు. అంగుష్ఠము
ఊంగ్రము. దే. ఊంగరము
ఊంచు. దే. ఉండఁజేయు, పెట్టు, నిలువయుంచు
ఊంచుకొను. దే. పెట్టుకొను
ఊంఛము, ఊంఛవృత్తి } స. ఓళ్లదగ్గరఁగాని, పొలములలోఁగాని పడియున్న ధాన్యపుగింజలను ఏఱుకొని బ్రతుకుట, లేకి బ్రతుకు
ఊంట. దే. ఉండ, ఉండుట, గుండ్రము
ఊంటగాలము. దే. సీసపు గుండు కట్టిన యొకదినుసు గాలము
ఊండ. దే. మన్ను మొదలగువానితోఁ జేయఁబడు గుళిక, గుండ్రము
ఊండక్రోవి. దే. చేతికఱ్ఱ
ఊండసురియ. దే. ఆయుధవిశేషము
ఊండు. దే. వసించు, మిగులు
ఊండ్ర. దే. చేండ్రచెట్టు
ఊండ్రము. దే. గుండ్రము, వర్తులము
ఊండ్రములు, ఊండ్రాలు } దే. ఉడికినపిండియుండలు, మోదకములు
ఊండ్రస. దే. చేండ్రచెట్టు
ఊందురము, ఊందురువు } స. ఎలుక, పందికొక్కు
ఊంపడము. దే. వేశ్యనుంచుకొనుట, ఉంచుకొనఁబడిన వేశ్య
ఊంపుడుకత్తె. దే. ఉంచుకొన్న స్త్రీ
ఊంబ. త. ఎద్దుకూఁత
ఊంబళి. దే. పన్నులేని గ్రామము
ఊంభనము. స. నిండించుట
ఊంభితము. స. నిండింపఁబడినది
ఊకుణము. స. నల్లి
ఊక్క. దే. తాపము, ఉమ్మ, వేఁడి, ధీరుఁడు
ఊక్కఁబట్టు. దే. వదలు
ఊక్కడఁగు, ఊక్కుమడఁగు } దే. ఉక్కుచెడు, చేచ్చు, క్షీణపడు
ఊక్కడఁచు. దే. ఊక్కడఁగఁజేయు
ఊక్కడము. త. గొప్ప, దుస్సహత్వము
ఊక్కడీఁడు. త. శూరుఁడు
ఊక్కణము. దే. కావలి, రక్షణము
ఊక్కరి. దే. శౌర్యవంతుఁడు
ఊక్కఱు. దే. ఊక్కడఁగు
ఊక్కలుఁడు. త. ఓర్వఁగూడనివాఁడు, ధురంధరుఁడు

ఉక్కళము. దే. దండెత్తివచ్చుటను దెలిసికొనుటకై యుంచు కావలి

ఉక్కళము. స. పురాభిముఖరాజమార్గము, ఉపనిష్కరము

ఉక్కిరిబిక్కిరి. దే. ఊపిరితిరుగనిది

ఉక్కివము. దే. కపటము

ఉక్కివుఁడు. దే. కుత్సితుఁడు, కపటము గలవాఁడు

ఉక్కిస. దే. పొడిదగ్గు, కాసరోగము

ఉక్కీఁడు. దే. మూర్ఖుఁడు

ఉక్కు. దే. చేచ్చు,నలఁగు, అయస్సారము, దృఢత్వము, శౌర్యము

ఉక్కుతీఁగ. దే. ఉక్కుతంతి

ఉక్కుతునియ. దే. ఉక్కుతునుక, శూరుఁడు

ఉక్కురోషము. దే. అధికగర్వము, అధికరోషము

ఉక్కెఱ. త. చక్కెర కలిపి వేయించిన పిండి

ఉక్తము. స చెప్పఁబడినది

ఉక్తి. స. వాక్కు

ఉక్తుఁడు. స. చెప్పఁబడినవాఁడు

ఉక్థము. స. సామవేదము

ఉక్షము. స. ఎద్దు

ఉక్షాలము. స. కోఁతి

ఉక్షితము. స. చల్లఁబడినది, తడుపఁబడినది

ఉఖ. స. వంటకుండ

ఉఖ్యము. స. ఉఖయందు వండఁబడినది

ఉగము. దే. ఆయువు

ఉగాది. దే. సంవత్సరాది

ఉగ్గ. దే. బిగువైన

ఉగ్గపట్టు. దే. బిగఁబట్టు, నిశ్చయించుకొను

ఉగ్గడించు. త. పలుకనారంభించు, చెప్పు, మ్రోఁగు

ఉగ్గడువు. త. అధికము, త్వర

ఉగ్గము. త. పట్టుకొనిపోవుటకు అనుకూలముగా చెంబుమొదలైనవానికిఁ గట్టు త్రాఁడు, ఉద్గ్రాహము

ఉగ్గళించు. త. నట్టువుఁడు కొలిపించు

ఉగ్గాడు. దే. నాశముచేయు

ఉగ్గించు. దే. పడుగు పేకలపోఁగులను దట్టముగానేయు, భూషించు

ఉగ్గు. దే. ముడుత, బిడ్డలకుఁ గలిపిపోసెడి చేదుఁబాలాముదము

ఉగ్గుడు. దే. మర్యాద, మేర

ఉగ్గుపడు. దే. ముడుతపడు

ఉగ్గులువాఱు. దే. నూలిపోఁగులుమెలివడు

ఉగ్మలి. దే. స్త్రీ

ఉగ్ర. స. వస, భయంకరురాలు

ఉగ్రంపశ్యుఁడు. స భయంకరుఁడు, క్రూరుఁడు

ఉగ్రగంధ. స. ఒకదినుసుఓమము, వస

ఉగ్రము. స. భయంకరము

ఉగ్రాక్షుఁడు. స. శివుఁడు

ఉగ్రాణము. దే. సామగ్రులుంచెడుగది, బొక్కసము

ఉగ్రుఁడు. స. శివుఁడు, భయంకరుఁడు

ఉచిఁత, ఉచ్చిఁత } దే. ఉస్తెచెట్టు

ఉచితజ్ఞుఁడు. స. ఉచితము నెఱిఁగినవాఁడు

ఉచితము. స. తగినది, ఉంచేఁబడినది, ఊరక, ఎఱుఁగఁబడినది

ఉచ్చండము. స. త్వరగలది, ఆగ్రహము గలది

ఉచ్చంద్రము. స. అపరరాత్రము

ఉచ్చటం. స. వట్రువముస్తె, గర్వము, వాడుక

ఉచ్చత. స. ఎత్తు, ఆధిక్యత

ఉచ్చము. స. ఉన్నతము, పొడవు, గ్రహగతియొక్క పైభాగమును
ఉచ్చయము. స. సమూహము, పోఁకముడి
ఉచ్చరణము. స. ఉచ్చరించుట
ఉచ్చరించు. స. చెప్పు
ఉచ్చరితము. స. ఉచ్చరింపఁబడినది
ఉచ్చాటనము. స. వేళ్లతోఁ బెఱుకుట, పిశాచములను పాఱఁదోలుట
ఉచ్చారణము. స. ఉచ్చరించుట
ఉచ్చారము. స. మలము, పురీషము
ఉచ్చావచము. స. నానావిధములైనది
ఉచ్చి. దే. బ్రహ్మరంధ్రము, సోఁడు
ఉచ్చైశ్శ్రవము. స. ఇంద్రునిగుఱ్ఱము
ఉచుకరించు. దే. అనాదరముచే ఉచుక్కమను
ఉచ్చె. త. మూత్రము, కాలుమడి
ఉచ్చెబుడ్డ. దే. ఉచ్చె చేరుపట్టి తిత్తి
ఉచ్చెమల్లి. దే. దిసమొలఆఁడుది
ఉచ్చు. దే. ఉరి, పక్షిబంధనము, నాటి బయలువెడలు
ఉచ్ఛిన్నము. స. నాశము చేయఁబడినది
ఉచ్ఛిష్టము. స. తినఁగా మిగిలినది, ఎంగిలి
ఉచ్ఛిష్టుఁడు. స. భోజనానంతరము నోటిని చేతులును కడుగుకొనక యశుచిగానుండువాఁడు
ఉచ్ఛూనము. స. దట్టము
ఉచ్ఛృంఖలము. స. అడ్డులేనిది
ఉచ్ఛేత్త. స. నాశకుఁడు
ఉచ్ఛేదనము. స. నాశముచేయుట
ఉచ్ఛేషము. స. మిగత
ఉచ్ఛ్రియము }
ఉచ్ఛ్రాయము } స. పొడవు

ఉచ్ఛ్రితము. స. పెరిఁగినది, పొడవైనది
ఉచ్ఛ్వసనము. స. ఊపిరివిడుచుట, నిట్టూర్పు విడుచుట
ఉచ్ఛ్వసితము. స. ఊపిరి బయటకు విడుచుట, విడువఁబడినదియు
ఉచ్ఛ్వాసము. స. ఊపిరిబయటకు విడుచుట, ఊఱట, ఒకపరిచ్ఛేదము
ఉచ్ఛ్వాసనిరోధము }
ఉచ్ఛ్వాసావరోధము } స. ఊపిరిగొట్టు
ఉజ్జయిని. స. ఒకానొకపట్టణము
ఉజ్జాసనము. స. వధము
ఉజ్జి. దే. ఉద్ది, పోటి, జేత
ఉజ్జీవనము. స. జీవనము, బ్రతుకు, మరల ప్రాణమువచ్చుట
ఉజ్జీవించు. స. జీవించు, బ్రతుకు
ఉజ్జృంభితము. స. చేష్ట, పగిలినది
ఉజ్జ్వలము. స. సింగారము, ప్రకాశించునది, తెల్లనిది
ఉజ్జె. దే ఊహ
ఉజ్జగము. త. విసర్జనము
ఉజ్జగించు. త. తొలఁగించు, విడుచు
ఉజ్జగిల్లు. త. తొలఁగు
ఉజ్జగొను. దే. ఊహించు
ఉజ్జనము. త. విడుపు, ఉత్సర్జనము
ఉజ్జనసేయు. త. విడుచు
ఉజ్జని. త. ఉజ్జయని, ఒకానొకపట్టణము
ఉజ్జాయించు. దే. ఊహించు
ఉజ్జెవకల్లు. దే. అగ్నిపర్వతములో నుండి బయలుపడినఱాయి
ఉజ్జృంభణము. స. ఆవులించుట
ఉజ్ఝనము స. విడుచుట

ఉజ్ఝితము. స. విడువఁబడినది
ఉటంకము. స. సంగ్రహము
ఉటంకి. దే. స్థైర్యముగలవాఁడు
ఉటంకించు. దే. సంగ్రహముచేయు
ఉటంకు. దే. ఉటంకి
ఉటజము. స. ఋషులయొక్క పర్ణశాల
ఉటము. స. ఆకు, గడ్డి
ఉట్టంకణము. స. స్థాపనము
ఉట్టంకితము. స. స్థాపింపఁబడినది
ఉట్టి. దే. ఒకవిధమైనచిక్కము, శిక్యము, చింతపండులోని పీఁచు
ఉట్టిచీల. దే. ఇరుప్రక్కల తలలుగల చీల
ఉట్టిపడు. దే. ఉన్నట్టుండికలుగు, అతిశయించు
ఉట్టు. దే. ఉప్పుపండఁదగిన నేల, కాఱు, స్రవించు
ఉట్రవడియము. దే. ఒకదినుసు వడియము, ఒకదినుసు పిండివంట
ఉట్లబొద్ది. దే. ఒకానొకచెట్టు
ఉరాణి. దే. గొప్ప, ఉన్నతము
ఉడికించు. దే. ఉడుకునట్లుచేయు, నొప్పించు, బాధించు, అవమానపఱచు
ఉడికిలించు. దే బాధించు
ఉడికిల్లు. దే. ఉడుకు, తపించు
ఉడిగము. దే. పరిచర్య, సేవ, ఊడిగము
ఉడివోవు. దే వ్యర్థమగు, తొలఁగు
ఉడుఁబోతు. దే. ఉడుగువాఁడు
ఉడుఁబోతుపిందె. దే. చెట్టుకాపుడిగిన పిమ్మట పుట్టుపిందె
ఉడుక. త. వాద్యవిశేషము, ఉడుక్కము
ఉడుకాటము. దే. ఉడుకాడుట
ఉడుకాడు. దే. ఉడికిల్లు
ఉడుకు. దే. తపించు, తాపము, పచనమగు, వేఁడి
ఉడుకుఁబోతు. దే. ఓర్వలేనివాఁడు
ఉడుకువ. దే. ఊఱట, మానుట
ఉడుక్క. త. ఉడుక
ఉడుగర. దే. బహుమానము, కానుక, కట్నము
ఉడుగు. దే. మాను, చాలించు, చిక్కిపోవు
ఉడుత. దే. ఒకజంతువు, చిక్రోడము
ఉడుపకుక్క. స. వేటకుక్క
ఉడుపము. స. తెప్ప
ఉడుపు. దే. వస్త్రములదుస్తు, ఉడిగించుట
ఉడుపుఁడు. స. చంద్రుఁడు
ఉడుపుష్పము. స అశోకవృక్షము, దాసనచెట్టు
ఉడుము. దే. బల్లివంటి ఒక పెద్దజంతువు
ఉడువు. దే ఉడుగు
ఉడువు. స. నక్షత్రము
ఉడుసర. దే. కాఁచిచెట్టు
ఉడ్కువ. దే. ఉడుకువ
ఉడ్డ. దే. నాలుగు, రాశి
ఉడ్డకేలువేలుపు. దే. విష్ణువు, చతుర్భుజుఁడు
ఉడ్డమోమువేలుపు. దే. బ్రహ్మ, చతుర్ముఖుఁడు
ఉడ్డా. దే. కుప్ప, ఉడ్డ
ఉడ్డాడు. దే. కలఁగు
ఉడ్డీనము. స. పక్షి క్రిందనుండి పైకెగరుట
ఉడ్డుగుడుచు.దే. ఊపిరిత్రిప్పలేకబాధపడు
ఉడ్లపల్లంచి. దే. బాలికాక్రీడావిశేషము
ఉతక. దే. ఉత్తరాసి తిరిగెడుకొయ్య
ఉతము. స. ఊతము, నేసినది, కోరిక
ఉతుకు. దే. ఉదుకు, గుంజు

ఉత్కంచుకము. స. రవికలేనిది
ఉత్కంఠ. స. కోరినవస్తువు పొందుటకు కలుగు వేగిరపాటు
ఉత్కంపించు. స. వణఁకు
ఉత్కటము. స. అధికమైనది, మదించినది
ఉత్కటుఁడు. స. దుస్సహుఁడు
ఉత్కము. స. ఉత్కంఠగలది
ఉత్కరము. స. సమూహము, ధాన్యరాశి
ఉత్కర్షము. స. శ్రైష్ఠ్యము, అతిశయము, మేలు, అభివృద్ధి, బడాయి, సంతోషము
ఉత్కలము. స. ఒకానొకదేశము, అతిశయమైనది, జాలిగలది
ఉత్కలిక. స. ఉత్కంఠ, గొప్పతరంగము
ఉత్కలితము. స. విడువఁబడినది, వికసించినది, వృద్ధిపొందినది
ఉత్కలుఁడు. స. నిర్వాహకుఁడు
ఉత్కారము. స. ధాన్యము తూర్పాఱఁబోయు
ఉత్కీలితము. స. మేకులు కొట్టఁబడినది
ఉత్కుణము. స. నల్లి
ఉత్కృష్టము. స. శ్రేష్ఠము, మేలుచేయి, అఱచుట, అఱచి పిలుచుట
ఉత్కోచము. స. లంచము
ఉత్క్రమణము. స. పైకెక్కి పోవుట, చావు
ఉత్క్రాంతము. స. పోయినది, చచ్చినది
ఉత్క్రోశము. స. లకుముకిపిట్ట, ఉద్రేకము, సంకటము, సముద్రవ్యాధి
ఉత్క్షిప్తము. స. ఎగఁజిమ్మఁబడినది
ఉత్క్షేపము. స. ఎగఁజిమ్ముట
ఉత్ఖాతము. స. గజక్రీడ, పెల్లగింపఁబడినది
ఉత్త. దే. శూన్యము, రిక్తము

ఉత్తండములు, ఉత్తండాలు } దే. ఆఁడువారు పెడను గట్టుకొను ఒకనగ
ఉత్తంభనము. స. నిలుపుట
ఉత్తంభించు. స. నిలుపు, పొడిగించు
ఉత్తంభితము. స. నిలుపఁబడినది
ఉత్తంసము. స. కర్ణభూషణము, శిరోభూషణము
ఉత్తంసుఁడు. స. గొప్పవాఁడు
ఉత్తటము. స. గట్టుమీఁదికి ప్రవహించుచున్నది
ఉత్తప్తము. స. ఎండినమాంసము, కాఁచఁబడినది
ఉత్తమ. స. ఉత్తమురాలు, చిఱుపాలమొక్క, ముఖ్యము, కడపటిది
ఉత్తమము. స. ముఖ్యము, శ్రేష్ఠము(వ్యాకరణమునందు) కడపటిది
ఉత్తమర్ణుఁడు. స. అప్పిచ్చినవాఁడు
ఉత్తమాంగము. స. తల
ఉత్తమీయము. స. మిగుల శ్రేష్ఠమైనది
ఉత్తము. స. తడిసినది
ఉత్తముఁడు. స. శ్రేష్ఠుఁడు
ఉత్తర. స. ఒకనక్షత్రము, ఉత్తరపుదిక్కు, విరాటునికూఁతురు
ఉత్తరంగము. స. ద్వారముమీఁది లక్ష్మికమ్మి, లేచునట్టి అలలుగలది
ఉత్తరకాయము. స. శరీరముయొక్క ఊర్ధ్వభాగము
ఉత్తరక్రియ. స. అపరకర్మము
ఉత్తరడొక్కరము. దే. మల్లబంధవిశేషము
ఉత్తరణము. స. దాఁటుట
ఉత్తరదోఃకరము. స. ఉత్తరడొక్కరము
ఉత్తరపక్షము. స. సిద్ధాంతము

ఉత్తరఫల్గుని. స. నక్షత్రవిశేషము
ఉత్తర భద్రపద. స. నక్షత్రవిశేషము
ఉత్తరము. స. మాఱుమాట, జాబు, ఉత్తరపుదిక్కు, మీఁదిది
ఉత్తరవాదము. స. ఉత్తరీయము
ఉత్తరవాది. స. ప్రతివాది
ఉత్తరసభ. స. పైన్యాయస్థలము
ఉత్తరసాక్షి. స. సాక్షులగుటకుసాక్షి
ఉత్తరాపథము. స. ఉత్తరదేశము
ఉత్తరాయణము. స. సూర్యోత్తరస్థితి
ఉత్తరాషాఢ. స. ఒకానొకనక్షత్రము
ఉత్తరాసంగము. స. ఉత్తరీయము
ఉత్తరాసి. దే. తలపుక్రింద తిరిగెడు కుబుసము
ఉత్తరించు. స. దాఁటు
ఉత్తరించు. దే. ఖండించు
ఉత్తరిగ. స. ఒకవిధమగుసరము
ఉత్తరీయము. స. పైబట్ట, పైఁట
ఉత్తరుఁడు. స. విరాటునికొడుకు, ఉత్తముఁడు
ఉత్తరువు. త. సెలవు, ఆజ్ఞ
ఉత్తరేను. దే. ఒకానొకమొక్క; చంద్రచెట్టు, అపామార్గము
ఉత్తరోత్తరము. స. పైపై
ఉత్తలపడు. దే. త్వరపడు, చింతపడు, వ్యత్యస్తమగు
ఉత్తలపాటు. దే. త్వరపడుట, పరితాపపడుట, వ్యత్యస్తమగుట
ఉత్తలపెట్టు. దే. త్వరపఱచు, పరితాపపఱచు, వ్యత్యస్తముచేయు
ఉత్తలము. దే. త్వర, పరితాపము, వ్యత్యాసము, భయము
ఉత్తానము. స. లోఁతులేనిది, వెలికిలినది
ఉత్తానశయుఁడు. స. వెలికిలి పండుకొను బిడ్డ
ఉత్తారకుఁడు. స. దాఁటించువాఁడు
ఉత్తార్యము. స. దాఁటఁదగినది [గలది
ఉత్తాలము. స. పొడవైనది, తొట్రుపాటు
ఉత్తి. దే. ఈదు, ప్రతినిధి
ఉత్తీర్ణము. స. దాఁటఁబడినది
ఉత్తీర్ణుఁడు. స. విద్యలను చదివిముగించిన వాఁడు, తెలివిగలవాఁడు
ఉత్తుంగము. స. పొడవైనది
ఉత్తుండి. స. గురజెచెట్టు
ఉత్తుఁడు. త. తగినవాఁడు, యుక్తుఁడు, సమర్థుఁడు
ఉత్తేజనము. స. ప్రేరేపించుట, వాఁడిచేయుట, నడపుట
ఉత్తేజితము. స. ప్రేరేపింపఁబడినది, వాఁడిచేయఁబడినది
ఉత్థము. స. నిలిచినది, పుట్టినది
ఉత్థానము. స కూర్చుండిలేచుట, సైన్యము, ప్రయత్నము, సంతోషము
ఉత్థాపకము. స. లేపునది
ఉత్థాపనము. స. లేపుట
ఉత్థాపితము. స. లేపఁబడినది
ఉత్థితము. స. లేచినది, పుట్టినది
ఉత్పతనము. స. ఎగయుట, పుట్టుక
ఉత్పతిత. స. ఎగిరెడుస్వభావముగలవాఁడు
ఉత్పతితము. స. ఎగసినది, పుట్టినది
ఉత్పతిష్ణువు. స. ఎగిరెడు స్వభావముగల వాఁడు
ఉత్పత్తి. స. జననము, పుట్టుక
ఉత్పథము. స. ఆకాశమార్గము, కాలిత్రోవ
ఉత్పన్నము. స. పుట్టినది
ఉత్పలపత్త్రము. స. కలువఱేకు

ఉత్పలము. స. కలువ

ఉత్పలశారిబ. స. మామెనచెట్టు

ఉత్పశ్యుఁడు. స. మీఁదుచూచువాఁడు

ఉత్పాటనము. స. పెల్లగించుట

ఉత్పాటించు. స. పెల్లగించు

ఉత్పాటితము. స. పెల్లగింపఁబడినది

ఉత్పాతము. స. అపశకునము, తెలియకుండవచ్చెడి కీడు

ఉత్పాదకము. స. కలిగించునది

ఉత్పాదకుఁడు. స. కలుగఁజేయువాఁడు, పుట్టించువాఁడు, తండ్రి

ఉత్పాదనము. స. కలిగించుట

ఉత్పాదిక. స. చెదపురుగు, తల్లి

ఉత్పాదితము. స. కలిగింపఁబడినది

ఉత్పాదిల్లు. స. కలుగు

ఉత్ప్రసవము. స. గర్భస్రావము

ఉత్ప్రాసము. స. మనస్సు నొచ్చునట్లు ఆడునట్టి అపహాస్యవచనము

ఉత్ప్రేక్ష. స. ఒక అర్థాలంకారము

ఉత్ప్రేక్షించు. స. ఉత్ప్రేక్షకలుగఁజెప్పు

ఉత్ఫుల్లము. స. వికసించినది

ఉత్సంగము. స. ఒడి, తొడ

ఉత్సన్నము. స. చెడినది, నాశమునొందినది, విడువఁబడినది, పెల్లగింపఁబడినది, శిథిలమైనది

ఉత్సము. స. ఊట, కొండయూట

ఉత్సర్గము }
ఉత్సర్జనము } స. దానము, విడుపు

ఉత్సర్జించు. స. విడిచిపెట్టు

ఉత్సర్జితము. స. విడువఁబడినది

ఉత్సవము. స. పండుగ, [illegible]

ఉత్సహించు. స. యత్నించు, సంతోషించు

ఉత్సాదనము. స. నలుఁగు, పెల్లగించుట, [illegible]పైకెగొట్టుట, పుండుమాన్పుట

ఉత్సాదము. స. [illegible], నష్టము

ఉత్సాదించు. స. పెల్లగించు, పైకెత్తు

ఉత్సాదితము. స. పెల్లగింపఁబడినది, నలుఁగుపెట్టఁబడినది, పైకెత్తఁబడినది

ఉత్సారకుఁడు. స. గుంపులో మనుష్యులను పొండనుచు దారిచేయువాఁడు, ద్వారపాలకుఁడు

ఉత్సారణము. స. కదలించుట

ఉత్సారించు. స కదలించు

ఉత్సారితము. స. కదలింపఁబడినది

ఉత్సాహము స. ప్రయత్నము, సంతోషము, బలము, కోరిక, పట్టుదల, ప్రభుశక్తి, శక్తి, స్థైర్యము, సౌఖ్యము

ఉత్సాహవర్ధనము. స. వీరరసము

ఉత్సాహించు. స. ప్రయత్నించు

ఉత్సిక్తము. స. అతిశయించినది, గర్వించినది

ఉత్సుకత. స. కౌతూహలము, ప్రేమ, చింత

ఉత్సుకుఁడు. స. ఇష్టమైనపనియందు ప్రయత్నించువాఁడు

ఉత్సృష్టము. స. విడిచిపెట్టఁబడినది, ఈయఁబడినది

ఉత్సేకము. స. అతిశయము, గర్వము, ప్రోక్షణము

ఉత్సేకించు. స. అతిశయించు. గర్వించు, ప్రోక్షించు

ఉత్సేధము. స. శరీరము, పొడవు

ఉదంచనము. స. మూఁకుడు, విజృంభించుట, పైకివైచుట

ప్ర

ఉదంచితము. స. విజృంభించినది, పైకెత్తఁబడినది, గౌరవింపఁబడినది
ఉదంతము. స. వృత్తాంతము
ఉదంతుఁడు. స. మంచిమనుష్యుఁడు, వర్తకుఁడు
ఉదకము. స. జలము, నీరు
ఉదకేచరము. స. జలజంతువు
ఉదక్తము. స. చేఁదఁబడినది
ఉదక్య. స. రజస్వల, ముట్టుది
ఉదగ్రము. స. పొడవైనది, భయంకరమైనది, పెద్దది, రమణీయమైనది, బలమైనది
ఉదజము. స. పశువులను దోలుట, నీటియందుఁ బుట్టినది
ఉదధి. స. సముద్రము
ఉదన్య. స. నీళ్లత్రాగనిచ్ఛ
ఉదన్వంతము. స. సముద్రము
ఉదపానము. స. నుయ్యి
ఉదయనము. స. ఉదయించుట
ఉదయనీయ. స. సమాప్తేష్టి
ఉదయము. స. పుట్టుక, తూర్పుకొండ, ప్రాతఃకాలము, ఉన్నతి
ఉదయించు. స. పుట్టు, లేచు, ఆరంభించు
ఉదరంభరి. స. తనపొట్టపోసికొనువాఁడు
ఉదరము. స. కడుపు, లోపలిభాగము, పెరిఁగినపొత్తికడుపు, రోగవిశేషము, వధ
ఉదరిపడు. దే. అదరిపడు
ఉదరిపాటు. దే. అదరిపాటు, ఉలికిపాటు
ఉదరు. దే. అదరు, చలించు
ఉదర్కము. స. రాఁగలకాలము, భవిష్యత్ఫలము
ఉదర్చి. స. అగ్ని, పైకెగయుమంటలుగలది
ఉదవసితము. స. ఇల్లు
ఉదశ్విత్తు. స. సగము నీళ్లుకలసిన మజ్జిగ, లేక చేల్ల
ఉదస్తము. స. లేవఁగొట్టఁబడినది
ఉదస్తుఁడు. స. తొలఁగింపఁబడినవాఁడు, దేశభ్రష్టుఁడు
ఉదాకరము. స. సముద్రము
ఉదాత్తము. స. వేదమందలి యూర్ధ్వస్వరము, ధారాళము, ఎత్తైనది, గౌరవము కలది, ఈవి, ప్రియమైనది
ఉదాత్తుఁడు. స. గొప్పవాఁడు, దయగలవాఁడు
ఉదానము. స. కంఠమునందలిగాలి, బొడ్డు
ఉదారము. స. గొప్పది
ఉదారుఁడు. స. ఇచ్చువాఁడు, గొప్పవాఁడు
ఉదాసము. స. తగులమి
ఉదాసించు. స. తిరస్కరించు
ఉదాసీనము. స. తటస్థముగా నున్నది, సంబంధము లేనిది
ఉదాసీనుఁడు. స. తగులనివాఁడు, పరాయివాఁడు, నిశ్చింతభావము కలవాఁడు, తటస్థుఁడు [వేగులవాఁడు
ఉదాస్థితుఁడు. స. వాకిటి కావలివాఁడు,
ఉదాహరణము. స. దృష్టాంతము, ఉపమానము
ఉదాహరించు. స. ఉదాహరణపఱచు
ఉదాహారము. స. ఉదాహరణము
ఉదాహితము. స. ఎత్తైనది
ఉదాహృతము. స. ఉదాహరింపఁబడినది
ఉదితము. స. చెప్పఁబడినది, పుట్టినది
ఉదియ. త. ఉద్దియ, యత్నము

ఉదియగొను. దే. యత్నించు
ఉదిరి. దే. అపరంజి, తప్తము, దృఢము
ఉదిరిగొను. దే. తపించు
ఉదిల. దే. పరితాపము, భయము
ఉదిలకొను } దే. పరితపించు, భయపడు
ఉదిలపడు
ఉదీచి. స. ఉత్తరపుదిక్కు
ఉదీచీనము } స. ఉత్తరపుదిక్కుది
ఉదీచ్యము
ఉదీరణము. స. పలుకుట, చెప్పుట
ఉదీర్ణము. స గొప్పది, ఉదారము
ఉదుంబరపర్ణి. స. దంతిచెట్టు
ఉదుంబరము. స. రాగి, గడప, మేడిచెట్టు
ఉదుంబరుఁడు. స. నపుంసకుఁడు, పేడి
ఉదుకు. దే. ఉతుకు, గుంజు
ఉదుటు. దే. దృఢము, నీటు, ఉద్ధతి
ఉదురు. దే. ఉదుటు
ఉదురుమిడుకు. దే. ఉద్ధతుఁడు, దుర్వి
నీతుఁడు
ఉదూఖలము. స. ఱోలు
ఉదూఢము. స. పెండ్లియైనది, బలిసినది
ఉద్గతము. స. భేదించుకొని బయటకువచ్చి
నది
ఉద్గతి. స. ఎగపు, పుట్టుక
ఉద్గమనీయము. స. ఉదికినదోవతి, ఎగయఁ
దగినది
ఉద్గమము. స. ఎగపు, పుట్టుక
ఉద్గమించు. స. ఎగయు, వెడలు
ఉద్గరణము. స. క్రక్కుట, త్రేపు
ఉద్గాఢము. స. అధికము
ఉద్గాత. స. యజ్ఞమునందు సామవేద
తంత్రము నడపువాఁడు
ఉద్గారము. స. వెళ్లఁగ్రక్కుట, త్రేఁపు
ఉద్గారించు. స. త్రేఁచు, వెళ్లఁగ్రక్కు
ఉద్గిరణము. స. క్రక్కుట
ఉద్గీథము. స. సామవేదభాగము
ఉద్గీర్ణము. స. క్రక్కఁబడినది
ఉద్గూర్ణము. స. పైకెత్తఁబడినది
ఉద్గ్రంథము. స కట్టువిప్పఁబడినది, గ్రంథ
ములోని భాగము
ఉద్గ్రాహము. స. ఉగ్గము, ఎత్తిపట్టుట
ఉద్గ్రీవుఁడు. స. పైకెత్తఁబడిన మెడగల
వాఁడు, గర్వముగలవాఁడు
ఉద్ఘనము. స. కఱ్ఱుచెక్కునపుడు దాని
క్రిందనూఁతగానుంచుకొనుకఱ్ఱ, దాయి
ఉద్ఘము. స. శ్రేష్ఠవాచకము
ఉద్ఘాటనము. స. ఏతము, ఛేదించుట,
ఎత్తుట, తెఱచుట, తాళముచెవి
ఉద్ఘాటించు. స. ఎత్తు, వెల్లగించు, ఛేదించు
ఉద్ఘాటితము. స. ఛేదింపఁబడినది
ఉద్ఘాతము. స. ఇనుపగుదియ, ఆరంభము,
దెబ్బ
ఉద్ఘుష్టము. స. ఉద్ఘోషింపఁబడినది
ఉద్ఘోషము. స. మొఱ
ఉద్ఘోషించు. స. మొఱపెట్టు
ఉద్ద. దే మిక్కిలి
ఉద్దండము. స పొడవైనది, ఎక్కువైనది
ఉద్దండించు స. ఎక్కువగు, పొడవగు
ఉద్దంశము. స. నల్లి
ఉద్దరి. దే. వాటమై పొడవైనగట్టు, నదిలోఁ
దిగుటకు యుక్తముకానిదరి
ఉద్దరువు. దే. తాకట్టుపెట్టి తీసుకొనెడి
వడ్డిలేనియప్పు

ఉద్దవడి } దే. అత్యంతవేగము, క్రమము
ఉద్దవిడి }

ఉద్దానము. స. కట్టు

ఉద్దాముఁడు. స. స్వతంత్రుఁడు

ఉద్దాలము. స. విరిగిచెట్టు

ఉద్దాలు. దే. చెప్పులు

ఉద్ది. దే. జేత, సమానము

ఉద్దించు. దే. జేతపఱచు, పోలు

ఉద్దికాఁడు. దే. చెలికాఁడు, జేతకాఁడు

ఉద్దితము. స. కట్టఁబడినది

ఉద్దినము. స. పట్టపగలు

ఉద్దియ. త. యత్నము

ఉద్దియసేయు. త. యత్నించు

ఉద్దిష్టము. స. ఉద్దేశింపఁబడినది

ఉద్దీఁడు. దే. ఉద్దికాఁడు

ఉద్దీపకము. స. కొండచీమ, వెలిఁగించేనది

ఉద్దీపనము. స. వెలుఁగుట

ఉద్దీపితము. స. వెలిఁగింపఁబడినది

ఉద్దేశము. స. తలంపు, నిశ్చయము, గుఱి

ఉద్దేశించు. స. తలంచు

ఉద్దేశ్యము. స. తలఁపఁబడినది

ఉద్ద్యోతించు. స. ప్రకాశించు

ఉద్ద్రావము స. వెనుదీయునది, ఈడఁబోక

ఉద్ద్రుతము. స. వెనుదీయఁబడినది

ఉద్ధతము. స. గర్వించినది, ఎత్తఁబడినది, కదల్పఁబడినది, అతిశయమైనది, కఠినమైనది

ఉద్ధతి. స. గర్వము

ఉద్ధతుఁడు. స. దుడుకుకాఁడు

ఉద్ధరణము. స. మీఁదికెత్తుట

ఉద్ధరణి. స. నీళ్లు చేతిలోపోసికొనుటకు తగిన లోహసాధనవిశేషము

ఉద్ధరించు. స. పెల్లగించు, మీఁదికెత్తు

ఉద్ధర్త. స. ఉద్ధరించువాఁడు

ఉద్ధర్షము. స. ఉత్సవము, పండుగ

ఉద్ధవము. స. పండుగ

ఉద్ధానము. స. ప్రొయ్యి

ఉద్ధారకుఁడు. స. ఉద్ధరించేవాఁడు

ఉద్ధారణము. స. ఉద్ధరించుట

ఉద్ధారము. స. వడ్డిలేనియప్పు, పైకెత్తుట, కాపాడుట

ఉద్ధురము. స. దట్టమైనది, బరువైనది

ఉద్ధూతము. స. కదలింపఁబడినది

ఉద్ధృతము. స. పైకెత్తఁబడినది, చేఁదఁబడినది, నిర్మూలము చేయఁబడినది, వేఱు చేయఁబడినది

ఉద్ధృతి. స. గర్వము, పైకెత్తుట

ఉద్ధృతుఁడు. స. పైకెత్తఁబడినవాఁడు

ఉద్బుద్ధము. స. మేలుకొన్నది, తెలియఁజేయఁబడినది

ఉద్బోధకుఁడు. స. తలఁపునకుఁ దెచ్చేవాఁడు, మేలుకొలుపువాఁడు

ఉద్బోధకము } స. తలఁపునకుఁ దెచ్చుట
ఉద్బోధనము }

ఉద్బోధము. స. తలఁపు, మేలుకోలు

ఉద్భటము. స. అధికము, తాఁబేలు

ఉద్భటుఁడు. స. అధికుఁడు, సూర్యుఁడు

ఉద్భవము. స. పుట్టుక

ఉద్భవించు } స. పుట్టు
ఉద్భవిల్లు }

ఉద్భాసితము. స. ప్రకాశింపఁజేయఁబడినది
ఉద్భిజ్జము } స. భూమిని భేదించుకొని
ఉద్భిదము } పుట్టు చెట్టు మొదలైనది
ఉద్భిన్నము. స. వికసించినది
ఉద్భూతము. స. పుట్టినది
ఉద్భేదము. స. బద్దలగుట, పుట్టుక
ఉద్భ్రమము. స. ఉబ్బించేట, చమత్కారము
ఉద్భ్రాంతము. స. తిరుగుడుపడినది
ఉద్యతము. స. యత్నించినది, ఎత్తఁబడ్డది
ఉద్యతి } స. యత్నము
ఉద్యమము }
ఉద్యమనము. స. లేవనెత్తుట
ఉద్యమించే. స. యత్నించే
ఉద్యానకము. స. తోఁట
ఉద్యానము. స. రాజుయొక్కతోఁట, వెడలుట
ఉద్యాపనము. స. వ్రతసమాప్తి, వెడలించుట
ఉద్యావము. స. మిశ్రమము, కలుపుట
ఉద్యుక్తము. స. ఉద్యోగించినది
ఉద్యుక్తుఁడు. స. యత్నించేవాఁడు, సిద్ధముగా నున్నవాఁడు
ఉద్యేల్లితము. స. కదల్పఁబడినది
ఉద్యోగము. స. యత్నము, పని, అధికారము
ఉద్యోగి. స. ఉద్యోగము కలవాఁడు
ఉద్యోగించే. స. యత్నించే
ఉద్యోతించే. స. ప్రకాశించే
ఉద్యోతితము. స. ప్రకాశితము
ఉద్రంగము. స. అంతరముననిలుచువస్తువు
ఉద్రము. స. నీరుపిల్లి

ఉద్రిక్తము. స. ఉద్రేకించినది,అతిశయించినది
ఉద్రేకము. స. అతిశయము, విజృంభణము
ఉద్రేకించే. స. అతిశయించే, విజృంభించే
ఉద్వర్తనము. స. నలుఁగుఁబిండి,ఎగయుట, అతిక్రమించిన నడతగలది, నలుగు
ఉద్వహా. స. కూఁతురు
ఉద్వహనము. స. పైకెఁబట్టుట, పెండ్లియాడుట, ధరించుట, తీసికొనిపోవుట
ఉద్వహించే. స. పైకెఁబట్టు, మోచే
ఉద్వహుఁడు. స. కొడుకు, పైకెత్తువాఁడు
ఉద్వాంతము. స. క్రక్కఁబడినది
ఉద్వాసనము. స. లేవఁగొట్టుట, తొలఁగించేట
ఉద్వాసించే } స. వెడలఁగొట్టు
ఉద్వాసనముచేయు }
ఉద్వాహనము. స. పెండ్లాడుట, ఎత్తుట, చింత
ఉద్వాహము. స. పెండ్లి
ఉద్వాహిని. స. త్రాడు
ఉద్విగ్నము. స. వెఱపునొందినది, చింతగలది, దుఃఖమునొందినది
ఉద్వీక్షణము. స. మీఁదుచూచేట
ఉద్వృత్తము. స. గర్వించినది
ఉద్వృత్తి. స. ఉద్ధతి, గర్వము
ఉద్వేగము. స. ఉబ్బించేట, భయము, చమత్కారము, పోఁక
ఉద్వేగిల్లు. స. భీతిల్లు
ఉద్వేజనము. స. వెఱపు చింత, దుఃఖము
ఉద్వేజితము. స. వెఱపింపఁబడినది
ఉద్వేలము. స. గట్టుదాఁటి ప్రవహించేనది, మేరమీఱినది, అధికము

ఉద్వేష్టనము. స. చుట్టుకొనుట
ఉద్వేష్టితము. స. చుట్టుకొనఁబడినది
ఉధ్మానము. స. ప్రొయ్యి
ఉనికి. దే. ఉండుట, స్థితి, నివాసము
ఉనికిపట్టు. దే. నివాసగృహము, ఇల్లు
ఉనుకువ. దే. ఉనికి
ఉనుచు. దే. ఉంచు
ఉన్నతము. స. పొడుగైనది
ఉన్నతి. స. పొడుపు, వృద్ధి
ఉన్నమనము. స. పైకెత్తుట
ఉన్నమితము. స. పైకెత్తఁబడినది
ఉన్నయము. స. పైకెత్తుట
ఉన్నరూపు. దే. యథార్థము
ఉన్నవాఁడు. దే. ఉన్నట్టివాఁడు, అఢ్యుఁడు
ఉన్నాయము. స. పైకెత్తుట
ఉన్నాహము. స. పుల్లనీళ్లు, తరవాణి, పైకుబికియున్నది
ఉన్ని. దే. గొఱ్ఱెబొచ్చు
ఉన్నిద్రము. స. మేలుకొన్నది
ఉన్నె, ఉన్నే } దే. ఉండునా
ఉన్మంథనము. స. కదిలించుట, చంపుట
ఉన్మంథము. స. చిలుకుట, చంపుట
ఉన్మంథితము. స. కదలింపఁబడినది
ఉన్మత్తము. స. వెఱ్ఱెత్తినది
ఉన్మత్తుఁడు. స. వెఱ్ఱివాఁడు
ఉన్మదితుఁడు, ఉన్మదిష్ణువు } స. చిత్తవిభ్రమముకలవాఁడు
ఉన్మనుఁడు. స. ఉత్కంఠగలవాఁడు
ఉన్మాథము. స. జంతువులను బట్టుబోను, చంపుట
ఉన్మాథుఁడు. స. చంపువాఁడు
ఉన్మాదకుఁడు స. వెఱ్ఱివాఁడు
ఉన్మాదము. స. చిత్తవిభ్రమము
ఉన్మానము. స. కొలుచుట, తూఁచుట
ఉన్మార్గము. స. చెడ్డనడత, తప్పుత్రోవ
ఉన్మితము. స. కొలువఁబడినది
ఉన్మిషితము. స. వికసించినది
ఉన్మీలనము. స. వికసించుట
ఉన్మీలితము. స. వికసించినది
ఉన్ముఖము. స. పైకిచూచునది
ఉన్ముద్రము. స. వికసించినది
ఉన్మూలము. స. వేరుతెగినది
ఉన్మూలించు. స. పెల్లగించు
ఉన్మూలితము. స. వేరుత్రెంపఁబడినది, నాశము చేయఁబడినది
ఉన్మేషము. స. కన్నువిచ్చుట, వికాసము
ఉన్మేషించుట. స. వికసించుట
ఉన్మోచనము. స. కటువిప్పుట
ఉపకంఠము. స. సమీపము
ఉపకథ. స. కథలోవచ్చుకథ
ఉపకరణము. స. సాధనము, పనిముట్టు
ఉపకర్ణనము. స. వినుట
ఉపకరించు. స. ఉపయుక్తమగు
ఉపకర్ణిక. స. వదంతి
ఉపకర్త. స. మేలుచేయువాఁడు
ఉపకారము. స. మేలు
ఉపకారి. స. ఉపకర్త
ఉపకారిక. స. ఉపకారముచేసెడు స్త్రీ, డేరా, రాజులవిడిదియిల్లు, ఉక్కెఱ

ఉపకార్యా. స. డేరా, ఉపకరింపఁదగినది
ఉపకుంచిక. స. నల్లజీలకఱ్ఱ, సన్నఏలకులు
ఉపకుల్య. స. పిప్పలిచెట్టు
ఉపకృతము. స. ఉపకరింపఁబడినది
ఉపకృతి. స. ఉపకారము
ఉపక్రమము. స. ప్రారంభించు
ఉపక్రమించు. స. మొదలుపెట్టు
ఉపక్రీడ. స ఆడుకొనుచోటు
ఉపక్రోశము. స. నింద
ఉపగతము. స. అంగీకరింపఁబడినది
ఉపగతి. స. ప్రాప్తి
ఉపగతుఁడు. స. పొందినవాఁడు
ఉపగమము. స. అంగీకారము,సమీపించుట
ఉపగిరి. స. పర్వతసమీపమందున్నదేశము
ఉపగురువు. స. సహాయోపాధ్యాయుఁడు
ఉపగూఢము. స. కౌఁగిలింపఁబడినది, దాఁచఁబడినది
ఉపగూహనము. స. ఆలింగనము, దాఁచుట
ఉపగ్రహము. స. ఉపయోగము, చెఱఁబడ్డది
ఉపగ్రాహ్యము. స. కానుక
ఉపఘృష్టము స. ప్రతిధ్వనిగలది, మ్రోఁగునది
ఉపఘ్నము. స. సమీపాశ్రయము, ప్రాఁకు
ఉపచయము. స. వృద్ధి, పొడవు
ఉపచరము. స. గోమహిష్యాదిగర్భగ్రహణము, వెద
ఉపచరించు. స. సమ్మానించు, సేవించు
ఉపచరితుఁడు. స. సేవింపఁబడినవాఁడు
ఉపచర్య. స. సేవ, చికిత్స
ఉపచాయ్యము. స. యాగాగ్నియందు ఉపయోగింపఁదగిన పేరు
ఉపచారము. స. సమ్మానము, సేవ, లంచము, పూజించుట, మర్యాదగా మాటలాడుట, అంజలి, చికిత్స, వాడుక, పుష్పసమర్పణము, ఒకదానియందుండు ధర్మమును మఱియొకదానియం దారోపించుట
ఉపచితము. స. కాలినది, కూడఁబెట్టినది, వృద్ధిపొందింపఁబడినది
ఉపచిత. స. సమూహము
ఉపచిత్ర. స. ఎలుకజీడిమొక్క
ఉపచ్యవము. స. ఇంటిలోనుండి గదిలోనికిఁ బోవుట, సంభోగార్థమై సమీపించుట
ఉపజననము. స. అభివృద్ధి
ఉపజనము. స. అధికము, చేర్చఁబడినది
ఉపజాతి. స. జాతిలోఁ జేరినభాగము
ఉపజాపకము. స. రాజద్రోహము చేయునది
ఉపజాపకుఁడు. స. భేదముపుట్టించువాఁడు
ఉపజాపము, ఉపజాప్యము } స. భేదోపాయము, కలహించుమని చెవిలోఁ జెప్పి దుర్బోధన చేయుట
ఉపజిహ్వక. స. కొండనాలుక
ఉపజీవి. స. ఒకరిననుసరించి జీవించువాఁడు
ఉపజీవిక, ఉపజీవిత } స. జీవనోపాయము
ఉపజీవ్యుఁడు. స. పోషకుఁడు
ఉపజ్ఞ. స. ఉపదేశములేక తనంతటనే మొట్టమొదట పుట్టెడుజ్ఞానము
ఉపతప్త. స. రోగము
ఉపతప్తము. స. కాఁగినది,బాధింపఁబడినది, తొందర
ఉపతాపము. స. సంతాపము, రోగము

ఉపతాయి. దే. మల్లవిజ్ఞానము
ఉపత్యక. స. పర్వతసమీపభూమి
ఉపద. స. కానుక
ఉపదంశము. స. ఊరుఁగాయ, కొఱుకు రోగము
ఉపదర్శకుఁడు. స. తప్పుజరుగకుండఁ గని పెట్టువాఁడు, బోధించువాఁడు
ఉపదర్శనము. స. వ్యాఖ్యానము
ఉపదానము. స. కానుక
ఉపదిశ. స. విదిక్కు
ఉపదిష్టము. స. ఉపదేశింపఁబడినది
ఉపదేశకుఁడు. స. ఉపదేశించేవాఁడు, బోధించేవాఁడు
ఉపదేశనము. స. ఉపదేశించుట
ఉపదేశము. స. నేర్పుట, హితవచనము
ఉపదేశించు. స. ఉపదేశముచేయు
ఉపదేశి. స. ఆలోచన చెప్పువాఁడు, బోధకుఁడు
ఉపదేష్ట. స. ఉపదేశకుఁడు
ఉపదేహిక. స. చెదపురుగు
ఉపదోహము. స. పాలకుండ, ఆవుచేను మొన
ఉపద్రవము. స. దేశోపద్రవము, పీడ, హాని, కష్టము
ఉపద్రవి. స. బాధకుఁడు, ఉపద్రవము చేయువాఁడు
ఉపద్రష్ట. స. కార్యములను విచారించు కొనువాఁడు
ఉపధ. స.మంత్రి మొదలగునుద్యోగములకై పరీక్షించుట, (వ్యాకరణమున) కడపటియక్షరమునకుముందున్నయక్షరము
ఉపధర్మము. స. పాషండధర్మము
ఉపధానము. స. తలగడ,విషము, స్నేహము
ఉపధావించు. స. పరుగెత్తు
ఉపధి. స. కపటము
ఉపధూపితము. స. పొగవేయఁబడినది
ఉపధ్వస్తము. స. నాశముచేయఁబడినది
ఉపధ్మానము. స. పెదవి
ఉపనఖము. స. గోరుచుట్టు
ఉపనగరము. స. పేఁట
ఉపనతము. స. కదిసినది, వంచేఁబడినది, సంభవించినది
ఉపనయనము / ఉపనయము } స. వడుగు
ఉపనాహము. స. గాయమునకు వేయు మందు
ఉపనిధి. స. దాఁచిపెట్టినసొమ్ము
ఉపనిషత్తు. స. వేదాంతగ్రంథము
ఉపనిష్కరము / ఉపనిష్కరము } స. రాజమార్గము
ఉపనీతుఁడు. స. వడుగైనవాఁడు, సమీపమునకుఁ దేఁబడినవాఁడు
ఉపనృత్యము. స. నాట్యముచేయుచోటు
ఉపన్యసించే. స. ఉంచే, ఉపన్యాసము చేయు, చెప్పు
ఉపన్యాసము. స. దేనినిగురించియైనను విస్తరించి చెప్పుట
ఉపపట్టణము. స. పేఁట
ఉపపతి. స. జారుఁడు, అంకుమగఁడు
ఉపపత్తి. స. కలిమి, అనుకూలము, కారణము, అంతము, పుట్టుక, దృష్టాంతము
ఉపపత్ని. స. ఉంచుకొన్నభార్య
ఉపపన్నము. స. ఉపపత్తిగలది, పుట్టినది
ఉపపన్నుఁడు. స. భాగ్యవంతుఁడు
ఉపపాతకము. స. మహాపాతకములకుఁ దగ్గిన పాతకము

ఉపపాతము. స. అపాయము, ఆపద
ఉపపాదకము. స. కలిగించేనది
ఉపపాదనము. స. కలిగించేట
ఉపపాదించే. స. కలిగించే, తెలుపు, చెప్పు
ఉపపాదితము. స. కలిగింపఁబడినది
ఉపపాలనము. స. పోషించేట, పెంచేట
ఉపపురాణము. స. పురాణముకంటె తక్కువది
ఉపప్రదానము. స. కానుక, లంచేము
ఉపప్లవము. స. చంద్రాదిగ్రహణము, ఉపద్రవము
ఉపప్లావి. స. బాధనొందినవాఁడు
ఉపబర్హము. స. తలగడ
ఉపబలము. స సహాయము
ఉపబృంహణము. స. సంవృద్ధి
ఉపబృంహితము. స. చేక్కఁగా వృద్ధిఁ బొందినది
ఉపభుక్తము. స. అనుభవింపఁదగినది
ఉపభృత్తు స. స్రుగ్భేదము
ఉపభోగము. స. అనుభవము
ఉపభోగ్యము. స. అనుభవింపఁదగినది
ఉపమంథని. స. నిప్పుకలియతీసెడికఱ్ఱ
ఉపమ. త. ఉపాయము
ఉపమ. స. ఒకఅర్థాలంకారము, పోలిక, పోల్పఁదగిన చంద్రుఁడు మొదలైనవి
ఉపమరి. త. ఉపాయశాలి
ఉపమాత. స. దాది, ఉపమానముచెప్పెడివాఁడు
ఉపమానము. స. పోలిక, పోల్పఁదగిన చంద్రుఁడు మొదలైనవి
ఉపమించే స. పోల్చు
ఉపమితము. స. పోల్పఁబడినది
ఉపమితి. స. ఉపమానము
ఉపమేయము. స. పోల్పఁదగినది, పోలికయందలి విషయము
ఉపయంత. స. మగఁడు, భర్త
ఉపయమము. స. పెండ్లి
ఉపయాచితకము. స. మ్రొక్కుబడిసొమ్ము
ఉపయానము. స. సమీపించేట
ఉపయామము. స. పెండ్లి
ఉపయుక్తము. స. అనుకూలమైనది, సరిపడుట
ఉపయోగత. స. అర్హత, ఉపయోగము
ఉపయోగము. స. అనుకూలము, ఒదవుబడి
ఉపయోగించే. స. సరిపడు, వాడుకొను
ఉపయోజనము. స. గుఱ్ఱమునకు సామానువేసి బండికట్టుట
ఉపరంధ్రము. స. మృగముల వెనుకకాలి మూలమునకును ప్రక్కకు నడిమిచోటు
ఉపరక్తము స. బాధింపఁబడినది, గ్రహణముకలిగినది, రంగువేయఁబడినది
ఉపరక్తుఁడు. స. రాహువుచేఁ బట్టబడినవాఁడు, ఖిన్నుఁడు, శరీరపీడగలవాఁడు
ఉపరక్షణము. స. బెత్తములవారు సందడిలేక తోలఁగించేట
ఉపరతము. స ఉడిగినది
ఉపరతి. స. నిలుపుదల, పురుషాయితము
ఉపరథ్య. స. పుంత
ఉపరసము. స. మందులోఁ చేర్పఁబడు అనుపానరసము
ఉపరాగము. స. గ్రహణము, వ్యసనము, అన్యాయము
ఉపరామము. స. నిలుపుదల
ఉపరితలము. స. మీఁదిభాగము

ఉపరుద్ధము. స. అడ్డగింపఁబడినది
ఉపరోధము. స. అడ్డగింత
ఉపరోధించే. స. అడ్డగించే
ఉపల. స. పొత్రము
ఉపలంభము. స. అనుభవము
ఉపలక్షణము. స. ఒకటి నుద్దేశించిచెప్పినది, సామాన్యధర్మముచే తదితరస్థలముల యందును ప్రవర్తించేట
ఉపలక్షించే. స. చూచే
ఉపలబ్ధము. స. పొందఁబడినది, తెలియఁబడినది
ఉపలబ్ధి. స. బుద్ధి, తెలివి, ప్రాప్తి
ఉపలము. స. ఱాయి, రత్నము
ఉపలాలనము. స. బుజ్జగము
ఉపలాలించే. స. బుజ్జగించే
ఉపలాలితము. స. బుజ్జగింపఁబడినది
ఉపలింగము. స. ఉపద్రవము
ఉపలిప్తము. స. అలుకఁబడినది
ఉపలేపనము. స. అలుకుట
ఉపవడము. దే. మేలుకోనుట
ఉపవనము. స. తోఁట
ఉపవర్ణనము. స. విశదముగ వివరించిచెప్పుట
ఉపవర్తనము. స. దేశము
ఉపవసథము. స. గ్రామము
ఉపవసించే. స. పస్తుండు, భోజనము లేకుండు
ఉపవస్తము } స. పస్తు
ఉపవాసము }
ఉపవస్త. స. ఉపవాసముచేయువాఁడు
ఉపవాహ్యము. స. రాజెక్కెడి ఏనుఁగు
ఓకరింత. త. ఓకరించుట, రోఁత
ఓకస్సు. స. స్థానము, ఇల్లు
ఓకిలి. త. ఓకర
ఓకిలించే. త. వాంతిచేయు, ఓకరించు
ఓకిలింత. త. ఓకరింత, రోఁత
ఓక్యము. స. ఇంటికనుకూలమైనది, మంచితావు
ఓగాత్యము. త. అశుభము, అమంగళము
ఓగితము. త. యోగ్యము
ఓగిరము. త. అన్నము
ఓగు. దే. కీడు, మూర్ఖుఁడు, అశుభమైనది
ఓగులాడుచే. దే. దేవురించు
ఓఘము. స. సమూహము, ప్రవాహము
ఓచెల, ఓచెల్ల } . సంతాపమును దెలుపును
ఓజము. స. జ్యోతిశ్శాస్త్రమునందు బేసి
ఓజస్సు. స. తేజము, బలము,పరాక్రమము, ఉత్సాహము, వెలుఁగు, ఎండ, శ్రేష్ఠత, పటిమ [ఆజ్ఞ
ఓజె. దే. క్రమము, విధము, స్వభావము,
ఓజె. త. ఉత్సాహము, భయము, ఉపాధ్యాయుఁడు
ఓజెపడు. దే. క్రమపడు
ఓజెబంతి. త. ఒజ్జెబంతి
ఓజే. దే. కంసాలి
ఓట. దే. భయము, సంకోచము
ఓటమి దే. భయము, భంగము, ఓడిపోవు
ఓటము. దే. అపజయము [వాఁడు
ఓటరి. .దే అపజయము, ఆటయం దోడిన
ఓటఱు, ఓటాఱు } దే. నిస్సత్త్వమగు
ఓటెల్లు. దే. ఓడు, సంకోచించే
ఓటెల్లుచిందఱ. దే. బాలురాడుకొను నొకయాట
ఓటు. దే. అపజయము, భంగము, ప్రశ్నమును దెలుపుచు
ఓటుపడు. దే. అపజయమునొందు, మోసపోవు, కోలుపోవు, పోకడపెట్టు

ఓటుపాటు. దే. ఓటుపడుట
ఓటువోవు. దే. ఓటుపడు
ఓటుసేయు. దే. భంగపఱచు
ఓడ. త. నావ
ఓడంగి. త. ఓడవాఁడు
ఓడిగించు. దే. జయించు
ఓడిక. దే. ప్రవాహము
ఓడిగించు. దే. పూర్తిగా పోసివేయు
ఓడిగిల్లు. దే. ప్రవహించు, పరుగెత్తు, కాఱు
ఓడినక్క. దే. పొట్టినక్క
ఓడు. దే. అపజయమునొందు, భయపడు, సంకోచించు, పాఱు, కుండలోనగువాని బొక్క
ఓడుబిళ్ల. దే. ఇంటిపైఁగప్పెడు పెంకు
ఓఢ్యాణము. స. ఆసనవిశేషము, భూషావిశేషము
ఓఢ్రపుష్పము. స. దాసనపుచెట్టు
ఓఢ్రము. స. ఒకానొకదేశము, ఆదేశపు భాష, దాసనపుచెట్టు
ఓఢ్రుఁడు. స. ఓఢ్రదేశస్థుఁడు, ఒడ్డెవాఁడు
ఓణి, ఓణి } దే. ఉత్తరీయము, ఉత్తరీగము
ఓతప్రోతము. స. నిలువుగాను, అడ్డముగాను, అంతటను వ్యాపించియున్నది
ఓతము. స. నేయఁబడినది
ఓతువు. స. పిల్లి
ఓదనము. స. అన్నము
ఓదము. త. ఏనుఁగులను పట్టుకొనుటకై చేయఁబడిన పల్లము
ఓదారుచు, ఓదార్చు } దే. ఊరార్చు

ఓదియ, ఓదె } దే. చేనియందు కోఁతకోసి అక్కడక్కడ ఉంచఁబడిన పన
ఓదెకొంగ, దే. పాటకాలములో వచ్చు ఒకదినుసు కొంగ
ఓదెకొఱుకు. దే. ఓదెకొంగ
ఓనికట్టు. దే. కొండలనడిమి గొందిదారి
ఓపమి. దే. ప్రాలుమాలిక, బద్ధకము, అశక్తత
ఓపిక. దే. శక్తి, సహనము, క్షమ
ఓపు. దే. చాలు, ఓపిక
ఓపె. దే. ఓమె, స్త్రీసంబోధన
ఓమటి. దే. అన్నము
ఓమనగాయలు. దే. ఓమనగుంట లాడు గింజలు
ఓమనగుంటలు. దే. బాలికలాడు ఒక ఆట
ఓమనపీఁట. దే. ఓమనగుంటలాడు పీఁట
ఓమము. దే. వాము, ఒకానొకయంగడి దినుసు
ఓము. దే. రక్షించు
ఓయన. దే. ఒయ్యన
ఓయారము. దే ఒయ్యారము
ఓయారి. దే. ఒయ్యారి
ఓయి, ఓయీ } త. పురుష సంబోధనమునందు వచ్చునది
ఓయిరము. త. అన్నము
ఓర. దే. అంచుప్రక్క గట్టు, వంగినది
ఓర. త. అహోరాత్రము
ఓరంతప్రొద్దు. త. దినమంతయు, ఎల్ల కాలము, ఆసాయము, రవంత, ఇసుమంత
ఓరగచ్చె. దే. ప్రక్కలుఁదీసిన కౌపీనము
ఓరగించు. దే. త్రిప్పు
ఓరగిల్లు. దే. ఒరగు, ఒదుఁగు
ఓరచూపు. దే. వక్రదృష్టి, వాలుచూపు

ఓరచ్చేలు. దే. గుదికాలుంచెడు చోట ఎత్తుగా అట్టలువేసికుట్టిన ఓరట్టచెప్పులు
ఓరణము. దే. డేగ
ఓరపాక. దే. పాక
ఓరపాటు. దే. ఒరగుడు
ఓరపారము దే. హెచ్చుతగ్గు
ఓరవోవు. దే. ఒరగు, వంగు
ఓరసింపు. త. తొలఁగుట
ఓరసిల్లు. త. ఓరసిల్లు, తొలఁగు
ఓరిమి. దే. ఓర్పు, క్షమ
ఓరు. దే. గోడలయడుగున తీర్చెడు ఎట్టిమట్టిపట్టె
ఓరు. త. వర్షవాతాదిధ్వని, పెద్ద
ఓరుగాలి. దే. మిక్కిలిబలిమిగలవాయువు
ఓరుచు, ఓర్చు } దే. క్షమించు, సహించు, ఓడించు
ఓరుతీయు. దే. ఎట్టిమట్టితో పట్టెలువేయు
ఓరుపరి, ఓర్పరి } దే. క్షమించువాఁడు
ఓరుపు, ఓర్పు } దే. క్షమ, జయము, సహనము
ఓరెము. త. అన్నము
ఓర్త, ఓర్తి, ఓర్తు, ఓర్తుక } త. ఒకతె
ఓర్వమి. దే. సహింపలేమి, ఈర్ష్య
ఓల. దే. జలవిహారమునం దుత్సాహముచేఁ బలికెడు శబ్దము, అపజయము
ఓలగందము దే. పూఁతపసుపు
ఓలగము. దే. సభ, కొలువు, కొలువుకూటము
ఓలగించు. దే. కొలుచు, సేవించు

ఓలచెంగనాలు. దే. అపజయము
ఓలమాసగొను. దే. మఱుఁగుపడు, పరాఙ్ముఖుఁడగు, పాఱిపోవు
ఓలము. దే. చోటు, రక్షణ, దాఁగెడుస్థలము, దేహము
ఓలము. స. తడిసినది, కంద
ఓలలాడు. దే. జలక్రీడచేయు, మునుఁగు
ఓలాకు. దే. అలయిక, శ్రమము
ఓలాకుపడు. దే. అలయు
ఓలాడు. దే. మునుగు, తేలు
ఓలి. దే. ఉంకువ, శుల్కము
ఓలి. త. వరుస, క్రమము
ఓలిమి. దే. మఱుఁగుచోటు, ఓలము
ఓల్లము. స. అల్లము, కంద
ఓవరి. త. చంద్రశాల, లోపలిగది
ఓవు. దే. ఒవ్వు, సరిపడు
ఓషధి. స. ఫలించినతోడనే నశించెడి యరఁటి మొదలగునవి, మందుచెట్టు
ఓషధీశుఁడు. స. చంద్రుఁడు
ఓషము. స. కాలుట, కాల్చుట
ఓష్ఠము. స. పెదవి
ఓష్ఠ్యము. స. పెదవులకుఁదగిలి పలుకునది
ఓష్ణము. స. నులివెచ్చనిది
ఓష్ణ్యము. స. కొంచెము వేఁడిగలది
ఓసరించు. దే. తొలఁగించు, తప్పించు
ఓసరింత. త. తొలఁగుట
ఓసరిల్లు, ఓసరిలు } త. తొలఁగు, అపసరిల్లు, అల్పతనొందు, అలయు
ఓసరు. త. ఓసరిల్లు
ఓహాటము. దే. వెనుదీయుట

ఓహాటించే } దే. వెనుదీయు, ఓడు, తొలఁగు
ఓహాటిల్లు }

ఓహారిసాహారి. దే. తండోపతండముగా, అహమహమిక

ఓహో. దే. సంబోధనమునందు వచ్చునది, ఏమి

ఓహో. త. బళీ

ఔ.

ఔ. ఒకయక్షరము. దే. అగు, అంగీకారమును తెలుపును, ప్రశంసను తెలుపును, అవు

ఔఁగదె. దే. ఔరా, అవుఁగదె

ఔఁగాక. దే. అట్లేకాని, అవుఁగాక

ఔఁగు. దే. భక్ష్యవిశేషము, అవుఁగు

ఔకాఁపు. దే. అద్దెకాపురము, అవుకాఁపు

ఔక్షకము. స. ఉక్షముల అనఁగా ఎద్దుల [సమూహము

ఔఖ్యము. స. కుండలో వండినది

ఔగాములు. దే. కలిమిలేములు, యుక్తాయుక్తతలు, మేలుగీళ్లు, అవుగాములు

ఔగ్ర్యము. స. ఉగ్రభావము, క్రూరము

ఔఘము. స. ప్రవాహము, వరద

ఔచితి } స. యోగ్యత, సత్యము
ఔచిత్యము }

ఔజసము. స. బంగారు

ఔజసికుఁడు. స. శూరుఁడు, బలముగలవాఁడు

ఔజ్జ్వల్యము. స. ఉజ్జ్వలత్వము

ఔజే. దే. కాలువ, పనివాఁడు, అవుజేదు

ఔటుగుండు. దే. పిరంగిగుండు

ఔడవము. స. నక్షత్రసంబంధమయినది

ఔడు. త. పెదవిక్రిందిచోటు, అవుడు

ఔడుకఱచు. దే. కోపముచేతఁబెదవులఁగొఱకు

ఔత్కంఠ్యము. స. ఉత్కంఠ, తహతహ

ఔత్కర్ష్యము. స. ఉత్కర్షము, మేలు

ఔత్కృష్ట్యము. స. ఉత్కర్షము, మేలు

ఔత్తరేయుఁడు. స. పరీక్షిత్తు

ఔత్తరాహులు } స. ఉత్తరాదివారు
ఔత్తర్యులు }

ఔత్తానపాది. స. ధ్రువుఁడు

ఔత్పత్తికము. స. పుట్టినప్పుడే కలిగినది, స్వభావసిద్ధమైనది

ఔత్సుక్యము. స. ఉత్సుకత్వము

ఔదకము. స. ఉదకసంబంధమైనది

ఔదనికుఁడు. స. వంటవాఁడు

ఔదరి. దే. కాలువ, అవుదరి

ఔదరికుఁడు. స. పొట్టపోసికొనువాఁడు

ఔదల. దే. శిరస్సు, నడితల, అవుదల

ఔదార్యము. స. ఉదారత్వము

ఔదాసీన్యము. స. అలక్ష్యము, ఒంటరితనము, ఐహికమందు వైరాగ్యము

ఔదు. దే. కాలువ, జాజే, అవుదు

ఔదుంబరము. స. రాగి, మేడిచెట్టు సంబంధమైనది

ఔద్దాలకము. స. పుట్టలోపెట్టిన తేనె

ఔద్దేశికము. స. ఉద్దేశమునుగనఁబఱచునది

ఔద్వాహికము. స. వివాహసంబంధమైనది, వివాహకాలమందు కన్యకకుఇచ్చిన బహుమానము

ఔద్ధత్యము. స. ఉద్ధతత్వము, ఏపు

ఔధస్యము. స. పాలు

ఔపకార్యము. స. డేరా

ఔపచారము. స. ఉపచారమువలన అనగా ఒకదానియందుండు ధర్మమును మఱి యొకదానియం దారోపించుటచేఁ గలిగినది

ఔపచారికము. స. ఉత్ప్రేక్షింపఁబడినది, అముఖ్యమైనది

ఔపద్రష్టవ్యము. స. పైవిచారణ

ఔపధర్మ్యము. స. పాషండధర్మము

ఔపనిషదుఁడు. స. ఉపనిషత్తు తెలిసినవాఁడు

ఔపపత్తికము. స. సిద్ధముగనందుబాటులో నున్నది, తగినది

ఔపమ్యము. స. పోలిక

ఔపయికము. స. యుక్తము, న్యాయముతోఁగూడినది

ఔపరాజికము. స. ఉపరాజసంబంధమైనది

ఔపలము. స. రాతితోఁ జేయఁబడినది, రాతిసంబంధమైనది, రాళ్లమీఁదిపస్పు

ఔపవస్తము }
ఔపవాస్యము } స. ఉపవాసము, పస్తు

ఔపవాహ్యము. స. రాజెక్కెడి ఏనుఁగు

ఔపస్థానికుఁడు. స. కాచియుండిగాని పూజచేసిగాని జీవించువాఁడు

ఔపస్థికుఁడు. స. స్త్రీసంగమముచేసి డబ్బు సంపాదించి జీవించువాఁడు

ఔపహారికము. స. నైవేద్యము, బలి

ఔపాధికము. స. స్థిరముకానిది, ఉపాధి వలనఁగలిగినది

ఔపాసనము. స బ్రాహ్మణుఁడు చేయు అగ్నియుపాసన

ఔర. దే. ఆశ్చర్యమును దెలుపును

ఔరడి }
అవురడి } దే. తిరస్కారము, నిర్లక్ష్యము

ఔరభ్రకము. స. ఉరభ్రముల అనఁగా గొఱ్ఱెల సమూహము

ఔరభ్రికుఁడు స. గొల్లవాఁడు

ఔరసుఁడు }
ఔరస్యుఁడు } స. తనకుధర్మపత్నియందుఁ బుట్టినకొడుకు

ఔర్జిత్యము. స. గొప్పతనము

ఔర్ణము. స. ఉన్నితోఁ జేయఁబడినది

ఔర్ధ్వదేహము. స. చచ్చినవానికిఁ జేయఁబడు కర్మము

ఔర్ధ్వదేహికము. స. చచ్చినవారికిఁ జేయఁబడుకర్మకు సంబంధించినది

ఔర్ధ్వదైహికము. స. మృతులైనవారిని గుఱించినదానము

ఔర్వము. స. బడబాగ్ని

ఔర్వరము. స. భూమిసంబంధమైనది

ఔర్వవ్రతి. స. జలాహారనియమము గలవాఁడు

ఔర్వశేయుఁడు. స. అగస్త్యముని

ఔల. దే. అవుల, ఆవల, అవల

ఔలానము. స. నీరుటెంకి, ఆధారము

ఔలు. దే. అగులు, అవులు, ఊఁడు

ఔలూకము. స. ఉలూకముల అనఁగా గుడ్లగూబలగుంపు

ఔలెమ్మ }
ఔలే } దే. అవునులెమ్మ, అవులెమ్మ

ఔల్బణ్యము. స. అతిశయము

ఔశీరము. స. చామరదండము, శయనము, ఆసనము, వట్టివేరువలనఁ బుట్టినది

ఔషధము. స. మందు

ఔషరము. స. జాతియుప్పు

ఔషసి. స. ప్రాతఃకాలము

ఔష్ట్రకము. స. ఉష్ట్రముల అనఁగా ఒంటెలగుంపు

ఔష్ఠ్యము. స. పెదవులకుఁదగిలిపలుకునది, పెదవికి సంబంధించినది

ఔష్ణము } స. వేఁడి
ఔష్ణ్యము

ఔసు. దే. సొగసు, హాసు, అవుసు

ఔసుకాఁడు. దే. సీటుకాఁడు, అవుసుకాఁడు

క.

క. ఒకయక్షరము

కంకటము. స. కవచము

కంకటి. త. మంచెము

కంకటిరజ్జువు. దే. నులక

కంకణము. దే. ఒకానొకనీటిపక్షి, రాపులుఁగు

కంకణము. స. ఆఁడువారు చేతికి ధరించు కొనునొకనగ, జలబిందువు, చేతఁగట్టుకొనెడు తోరము

కంకణగ్రహణము. స. వలయాకారముగనుండు పెద్దగ్రహణము

కంకణాయి. దే. ఒకానొకనీటిపక్షి

కంకతము } స. దువ్వెన
కంకతిక

కంకపత్త్రము. స. బాణము

కంకము. స. రాపులుఁగు, పద్మము

కంకముఖము. స. పటుకాఱు

కంకర. త. శిలావిశేషము, కఠినము

కంకరగాడిద. త. కంచరగాడిద

కంకరతల. దే. మూర్ఖుఁడు

కంకాళము. స. డొక్క, చర్మమాంసరహితమైన ఒడలియెముకల గూఁడు

కంకి. దే. జొన్న మొదలగువానివెన్ను

కంకు. దే. గద్దించు, తిట్టు

కంకులుపెట్టు. దే. తిట్టు

కంకుఁడు. స. యముఁడు, కపటబ్రాహ్మణుఁడు, రాపులుఁగులను చంపితినెడు బోయ, ధర్మరాజు

కంకేళి. స. అశోకవృక్షము

కంఖాణము. స. గుఱ్ఱము

కంగటి. త. కంకటి, మంచెము

కంగటికాళ్లు. దే. పంగకాళ్లు, దొడ్డికాళ్లు

కంగవ. దే. స్థానము

కంగాణము. దే. కళ్లమునందలి కావలి

కంగారి. దే. చీదఱగానుండు, తాఱుమాఱు

కంగారు } దే. యుద్ధము, పోట్లాట
కంగిస

కంగు. దే. నూలిపోఁగుతో వంకరగానేర్పఱచినకన్ను, శిశువులకుఁబోసెడుఉగ్గు, ధ్వనివిశేషము

కంగునీపత్త్రము. స. తుత్తిరిచెట్టు

కంగువు. స. కొఱ్ఱలు

కంగేలి. త. అశోకవృక్షము

కంగోరు. దే. నిడుపుకాసె

కంచి. త. కాంచీపురము, పెద్ద

కంచిమేఁక. దే. పెద్దపొదుఁగుగలయొక దినుసుమేఁక

కంచియ. దే. పశువులు మేయుటకై దున్నకనిలిపిన పొలము, తోఁటచుట్టు వేయఁబడిన వెలుగు

కంచుకము. స. ఱవిక, చొక్కాయ, పాము యొక్క కుబుసము, కవచము

కంచుకి. స. అంతఃపురము కావలివాఁడు, పాము

కంచులిక. స. కంచుకము

కంచె. దే. కంచియ

కంచెకోట. దే. కోటకుచుట్టువేయఁబడిన ఆవరణము

కంచెగోడ. దే. కంపపాఁతినగోడ
కంచెల. త. అవిక
కంచేము. త. భోజనపాత్రము
కంచేర. త. కంచుపనిచేసి బ్రతికెడుజాతి
కంచేరగాడిద. త. కంచరమునకుఁబూన్చెడు ఒకదినుసుగాడిద
కంచేరము. త. రథవిశేషము, బండి
కంచేరవాఁడు } త. కంచుపనిచేయువాఁడు
కంచేరి }
కంచు త. ఒకలోహము, కాంస్యము
కంచుకంటు. దే. బాణలి, బూరెలమూఁకుడు, పెనము
కంచుమించు. దే. అగోచరము, కాలివ్రేలికి వేసికొను వలయము
కంచుమించుగా. దే. వేగముగా
కంజజుఁడు. స. బ్రహ్మ
కంజము. స. తామర, అమృతము, వెంద్రుక
కంజయోని. స. బ్రహ్మ
కంజాతము. స. పద్మము, నీటిపుట్టుగు
కంజుఁడు. స. బ్రహ్మ
కంజు. త. కౌఁజుపిట్ట
కంట. దే. కనుట, కనుఁగొనుట, నాట్యబంధము
కంటక. స. ఎఱ్ఱతుమ్మెద, కడుఁదురిగ
కంటకపుంఖలి. స. ములువెంపలిచెట్టు
కంటకఫలము. స. పనసచెట్టు
కంటకము. స. ముల్లు, కాకి, రోమాంచము, వెదురు, సూదిమొన, బాధకరము చుఱుక్కుమనునొప్పి, తప్పిదము
కంటకము. దే. విరోధోక్తి, విరుద్ధము
కంటకారిక. స. వాఁకుడుచెట్టు
కంటకితము. స. గగుర్పాటుగలది
కంటకుఁడు. స. క్షుద్రశత్రువు, కఠినుఁడు
కంటగించు. దే. విరోధించు, నొచ్చు
కంటగిల్లు. దే. నొచ్చు
కంటలము. దే. ఎద్దులమీఁద వేసెడు సంచులజేత, దూడిమూట
కంటసము. దే. విరోధోక్తి
కంటసరి. త. మెడనుధరించెడు నొకానొక సొమ్ము
కంటాణి } దే. కాగితపు పుస్తకములు
కంటాళము } కుట్టుకొనుసాధనము
కంటిపాప. దే. కంటిలోని నల్లగ్రుడ్డు
కంటియ. త. కంటె
కంటివాలు. దే. చక్రాయుధము
కంటివిన్కరి. దే. సర్పము
కంటు. దే. పగ, విరోధము
కంటె. దే. ఒకానొక విభక్తి
కంటె. త. కంఠాభరణము
కంట్లము. దే. కంటలము
కంఠగుణిక. స. వీణె
కంఠపాఠము. స. పుస్తకము చూడకయె అప్పగింపఁగల పాఠము
కంఠమణి. స. కుత్తుకయందుఁ బైకిఁ గనఁబడు బుడిపి
కంఠమాల. స. గండమాల, కంఠముచుట్టు పుండ్లుగా లేచి యుబ్బునట్టి వ్యాధివిశేషము
కంఠము. స. కుత్తుక, కుత్తుకయొక్క ధ్వని, సమీపము
కంఠసరి. స. కంఠాభరణవిశేషము
కంఠసూత్రము. స. మంగళసూత్రము
కంఠస్థము. స. కంఠమందున్నది, కంఠపాఠముగా వచ్చినది
కంఠస్నానము. స. తల తడపకుండ చేయు [స్నానము
కంఠి } స. కంటె, మెఱపు
కంఠిక }

కంఠీరథము. స. బాలకాదుల క్రీడాశకటము, పల్లకి
కంఠీరవము. స. సింహము
కంఠేకాలుఁడు. స. శివుఁడు
కంఠేరథము. స. పల్లకి
కంఠేరుఁడు. స. దరిద్రుఁడు
కండ. త. మాంసఖండము, మాంసము,పటికబెల్లము, ఇసుక పులకండము
కండకన్నులు. దే. దుర్మాంసము పెరిగిన నేత్రములు
కండచక్కెర. త. కలకండ, పటికబెల్లము
కండచీమ. దే. పెద్దనల్లచీమ
కండచేక్క. త. కడుపులో కుడిప్రక్కనల్లనైయుండెడు మాంస విశేషము, కాలఖండము
కండనము. స. తవుడు
కండని. స. ఓలు
కండపట్టు. దే. బలియు
కండర. స. గొప్పనరము
కండిక. త. భూమిలోకొంతభాగము
కండియ. త. నూలికండె
కండువా. దే. వెడల్పుగలయంగవస్త్రము, అడ్డదూలము
కండువు
కండూతి } స. తీఁట, దురద
కండూయ
కండూయిత. స. గోఁకుకొనువాఁడు
కండూర. స. దూలగొండిచెట్టు
కండూరము. స. కంద
కండె. త. జొన్నకంకి, నూలిచుట్టు
కండెము. త. సాముచే మిక్కిలిగట్టిపడిన భుజముఖము
కండోలము. స. గంప
కండోలవీణ. స. మాలవీణ, కిన్నెర

కంఠి. త. గడ్డవలెఁబుట్టెడురోగ విశేషము, దద్దు
కంతు. దే. గడువు
కంతుఁడు. స మన్మథుఁడు
కంతువు. స. గాదె
కంథ. స. బొంత, చింపిగుడ్డ, మట్టిగోడ
కంథటిక. స. బొంత
కంథావాటము. స. ప్రాకారము
కంద. స. కందగడ్డ
కందకము. దే. అగడిత, పరిఖ
కందణము. దే. మల్లబంధవిశేషము
కందనగాయ. దే. గుండియ
కందము. త. పశుజాతిమూఁపు
కందము. స. గడ్డ, మబ్బు, పద్యవిశేషము, కందగడ్డ దుంప, హారతికర్పూరము
కందమూలము. స. గడ్డ, దుంప
కందరము
కందర } స. గుహ
కందరాలము. స. కొండగోనుగుచెట్టు, కలజువ్విచెట్టు
కందర్పుఁడు. స. మన్మథుఁడు
కందళము. దే. గంత
కందళము. స. క్రొత్తమొలక, నింద, చెంప, మధురధ్వని, అరఁటిచెట్టు, గుంపు, బంగారు, యుద్ధము
కందళి. స. టెక్కెము, ఒకదినుసులేడి, ఒకవిధమైన పొద
కందళించు. స. అంకురించు
కందళిక. స. పుట్టుక, కనఁబడుట
కందళికము. దే. గంత
కందళితము. స. అంకురించినది, వికసించినది
కందాయము. స. సంవత్సరమునందు మూఁడవభాగము

కంది. దే. సస్యవిశేషము
కందు. దే. తపించు, నలుపగు, తాపము, బిడ్డ, కమలు, నలుపు
కందుఁడు. త. కుమారస్వామి
కందుకము
కందూకము } స. చెండు, బంతి
కందురు. త. కందురీఁగ
కందులు. దే. ధాన్యవిశేషము, ఆఢకములు
కందువ. దే. జోడ, సంకేతస్థలము, ఋతువు, ఏకాంతము, చమత్కారము, ప్రదేశము, సామర్థ్యము, తెగ, చలోక్తి, ముచ్చటైనది, వింతైనది, మాయ
కందువాఱు. దే. మలినమగు
కందువు. దే. బిడ్డ
కందువు. స. పెనము
కందెన. దే. బండియిరుసునకుఁ బూసెడు మసి
కందెఱ. దే. తెప్ప
కంధర
కంధరము } స. మబ్బు, మెడ
కంధి. స. సముద్రము
కంప. దే. ముండ్లమండ
కంపకోట. దే. కంచెకోట
కంపగోడ. దే. కంపపాఁతినగోడ
కంపణము. స. ఆయుధవిశేషము
కంపనము. స. కదలుట, వణఁకు
కంపము. స. వణఁకు
కంపరము. దే. పాడె, శవమును మోసి కొనివెళ్లుసాధనము
కంపించు. స. వణఁకు
కంపితము. స. వణఁకెత్తినది
కంపు. దే. గంధము, దుర్గంధము
కంపుఁదుమ్మ. దే. తెల్లతుమ్మచెట్టు
కంపుగొట్టు. దే. వాసనవేయు
కంపె. దే. తాంబూలపాత్రము
కంపెలుక. దే. చుంచు
కంప్రము. స. కదలునది
కంబడి. త. కంబళి
కంబమయ్య. త. నృసింహమూర్తి
కంబము. త. స్తంభము
కంబమురాయఁడు. త. కంబమయ్య
కంబవల్లి. త. ఉపనయనమునందుఁ గడపటి దినము చేయు స్తంభపూజలోనగునది
కంబళము. స. నీరు, కంబళి, ఉత్తరీయము, కంబళిపురుగు, గంగడోలు
కంబళి. త. కంబళము
కంబళి. స. ఎద్దు
కంబళిపండు. దే. పట్టుపురుగుచెట్టుపండు
కంబళిపురుగు. త. శూకకీటము
కంబాలాట. దే. నాలుగుస్తంభాలాట
కంబి. స. వెదురుకమ్మి, గరిటె
కంబు. దే. సజ్జపైరు
కంబు. స. నీరు, తల, సుఖము
కంబుగ్రీవ. స. మూఁడుముడుతలుగలమెడ
కంబులు. దే. సజ్జలు
కంబువు. స. శంఖము, ఏనుఁగు, కడియము నత్తగుల్ల
కంబూకము. స. తవుడు
కంసము. స. చెంబు, కంచు, కంచుగిన్నె ఒకకొలత
కంసారాతి. స. కృష్ణుఁడు
కంసికము. స. కంచుతోఁజేయఁబడినది
కంసీయము. స. కంచు

కంసుఁడు. స. ఒకరాక్షసుఁడు
కకందము. స. బంగారు
కకపాల. త. సన్న్యాసులసంచి
కలివిలు / కకావికలు } త. యథాయథలు
కకుత్తు / కకుదము } స. ఎద్దుమూఁపురము, శ్రేష్ఠము
కకుద్మంతము. స. ఎద్దు, గొప్పమూఁపురము గలది
కకుద్మతి. స. పిఱుఁదు
కకుప్పు. స. దిక్కు, శోభ
కకుభము. స. మద్దిచెట్టు, దిక్కు, కాంతి, అందము, సంపెఁగపువ్వులదండ, శిఖరము, ఊపిరి
కక్కపాల. త. కకపాలము
కక్కర. త. కర్కరేటుపక్షి
కక్కరము. త. కఱకు
కక్కసపడు. త. బాధపడు
కక్కసపెట్టు. త. బాధపెట్టు
కక్కసము. త. కళ, బాధ, సంకటము, కఠినము, కష్టము
కక్కసములాడు. దే. మోటుతనముగానుండు
కక్కసించు. త. బాధించు
కక్కిరిబిక్కిరి. దే. తాఱుమాఱు
కక్కు. దే. కడుపులోనిదివెలిపుచ్చు, అంపముఱాయిమొదలగువానికిఁ గలుగఁజేసెడిగఱుకు, వెడలించు
కక్కుఁడెవులు. దే. వాంతిరోగము
కక్కుడు. దే. కక్కుట
కక్కుపెట్టు. దే. అంపముమొదలైనవానికి పదనుపెట్టు
కక్కుఱితి. దే. అశ్రద్ధ, లోభము [లోభి
కక్కుఱితికాఁడు. దే. అశ్రద్ధగలవాఁడు,
కక్కువాయి. దే. కాసరోగవిశేషము
కక్కువేయు. దే. ఱోలుమొదలైనవానికి కక్కులువేయు
కక్కెర. త. పక్షివిశేషము
కక్ష. స. కచ్చ, పోటి, ఒడ్డాణము, చెట్టుగోడ, లోపలిగది, నడుము, ఆక్షేపము
కక్షపాల. స. కకపాల
కక్షము, స. చేంక, పొద, బురదనేల, గడ్డి, ఎండినయడవి, దాఁగుచోటు, అంతఃపురము, ప్రక్క, ప్రహరిగోడ
కక్ష్య. స. తొట్టికట్టు, మొలనూలు, భూమధ్యరేఖ
కగ్గము. త. ఖడ్గము
కగ్గు. దే. రంగుతగ్గు
కగ్గులు. దే. అగ్నికణములు
కచ. స. ఆఁడేనుఁగు
కచంకనము. స. సంత
కచంగల. స. జంతువులు మిక్కిలి తఱచుగాఁగలనేల
కచము. స వెంట్రుక, ఎండినపుండు
కచాకచి. స. ఒకరినొకరుజుట్టుపట్టుకొని పోట్లాడుట
కచుఁడు. స. బృహస్పతికొడుకు
కచేలము. స. జాబుమడుపు
కచోలము. స. మానవిశేషము
కచ్చురము. స. మయిలది, ముఱికి
కచ్చి. దే. సాలెవాఁడు కొయ్యలను పడుగునందుఁ జొప్పించెడు సందు
కచ్చించు. దే. సారెలు మొదలగువానిని నడుపు, చదరంగపుకాయలుజరుపు
కచ్చించు. త. కచ్చెఁగట్టు, చదరంగములోనొకకాయనుజరుపు, కోపముగానుండు
కచ్చింపు. దే. కచ్చించుట, మత్సరత్వము

కచ్చిక. దే. కాలినపిడక
కచ్చితము. త. ఎచ్చుతక్కువలులేకసరిగా నుండునది
కచ్చియ } త. కలహము
కచ్చె
కచ్చెపోతు. దే. కలహశీలుఁడు
కచ్చేరి. త. న్యాయవిచారణస్థలము, వినోద గోష్ఠి, కాలీచి
కచోరము. త. కచ్చూరకము
కచ్చే. త. గోఁచి, గోఁచిగాపెట్టఁబడుదో వతికొంగు, కాసె
కచ్చేడము. దే. దూడి మొదలగువానిఁ దెచ్చెడుబండి
కచ్చేడము. త. గోఁచి, కౌపీనము
కచ్చు. దే. సారెలు లోనగువానినడపు, గర్వము, రేకు, పూలగుత్తి, సిగబంతి, పెద్దవాసము
కచ్చు. త. ఆస, గర్వము
కచ్చుకొను. దే. ఆశించు
కచ్ఛ. స. చిమ్మట
కచ్ఛటిక. స. గోఁచి
కచ్ఛపము. స. తాఁబేలు, ఒకనిధి
కచ్ఛపి. స. ఆఁడుతాఁబేలు, సరస్వతి యొక్కవీణె, మొటిమ
కచ్ఛము. స. వెనుకఁబెట్టు దోవతికొంగు, గోఁచి, ప్రక్క, దరి
కచ్ఛుర. స. గంట్లకచోరము, వాకుఁడు చెట్టు, రేగడిమాల
కచ్ఛురుఁడు. స. జారుఁడు, గజ్జిగలవాఁడు
కచ్ఛువు. స. గజ్జి
కచ్ఛుంకము } స. కచోరము
కచ్ఛూరము
కజ్జలము. స. కాటుక, చీఁకటి, మబ్బు
కజ్జాయము }
కజ్జాయము } త. భక్ష్యము
కజ్జము }
కజ్జూరము. త. ఖర్జూరము
కట }
కటా } దే. అయ్యో, సంతాపమును
కటకట } తెల్పును
కటకటా }
కటంకటము. స. నిప్పు, బంగారు
కటంబకుఁడు. స. కూరలువండువాఁడు
కటంభర. స. ఆఁడేనుఁగు, కటుకరోహిణి
కటకటఁబడు. దే. కోపించు, బాధపడు
కటకటము. స. ఉత్తమము
కటకటాత్కారము. దే. కటకటమని పండ్లు కొఱకు
కటకటాలు. దే. ఇనుపకమ్ములు మొదలగు వానిచే నేర్పఱచెడియడ్డు
కటకము. స. కడియము, కొండనడుము, రాజధాని, ఒడ్డాణము, చాఁప, ఉప్పు, ఉన్నతభూమి, సేన, ఇల్లు, ఉత్కలదేశ పురాజధాని
కటకరము. త. ఒకానొకమృగము
కటకాముఖము. స. అభినయహస్తవిశేషము
కటకారుఁడు. స. చాఁపలల్లువాఁడు, మేదర వాఁడు
కటభి. స. మానేరుతీఁగ
కటము. స. పిఱుఁగుచెక్కిలి, చాఁప, అతి శయము, కణత, పీనుఁగు, మొల, శ్మశా నము, కొయ్యచెక్క
కటాక్షము. స. కడకన్ను, కడకంటిచూపు
కటాక్షించు. స. కడకంటఁజూచు, అను గ్రహించు

కటాదము. స. దున్నపోతు
కటారి. త. కత్తి, బాఁకు
కటారికత్తియ. త. కటారిగలయాఁడుది
కటారికాఁడు. త. కటారిగలవాఁడు
కటారు. త. కత్తి, బాఁకు
కటాహము. స. కడవ, తాఁబేటివెన్నుచిప్ప
కటి. స. మొల, పిప్పలిచెట్టు
కటిక. త. మాంసమమ్మువాఁడు, వెండిబెత్తమువాఁడు
కటికమెకము. త. ఖడ్గమృగము
కటికి. దే. అధికము, కఠినము, దట్టము
కటినము. స. పండ్లుంచెడుబుట్ట
కటిల్లకము. స. కప్ప, కాఁకర
కటిసూత్రము. స. మొలత్రాడు
కటీరము. స. మొల, గుహ, తొఱ్ఱ
కటుంభర } స. కటుకరోహిణి
కటుక }
కటుకము. స. సొంటిపిప్పలిమిరియములు
కటుతుంబి. స. చేదుగలసొరకాయ
కటుమరలు. దే. చెక్కిళ్లమీఁదిభాగములు
కటురోహిణి. స. కటుకరోహిణి
కటువు. త. పాడె
కటువు. స. కటుకరోహిణి, కూడనిపని, కారము, వాసన, ఇంపుకానిది, కారముగలది, వాసనగలది, మచ్చరము గలది, వాఁడిమిగలది
కటోర. స. లోఁతులేనిగిన్నె
కటోరము. స. మట్టిపాత్ర
కటోలవీణ. స. మాలవీణె, కిన్నర
కట్ట. దే. మోపు, చెఱువులోనగు వాని కట్ట, గుంపు
కట్ట } దే. సంతాపమును దెలుపునది
కట్టా }
కట్టకడ. దే. అన్నిటికిఁగడ
కట్టడ. దే. నియమము, మర్యాద, తీరు ఉత్తరువు
కట్టడచేయు. దే. ఆజ్ఞాపించు
కట్టడము. దే. కట్టఁబడిన గొప్పయిండ్లు
కట్టనము. దే. కానుక, బంధనము, వస్త్రము
కట్టరము. త. నాట్యబంధనము, కంట
కట్టిఁడి. దే క్రూరుఁడు, క్రూరము, కఠినము
కట్టిక. త. వెండిబెత్తమువాఁడు
కట్టియ. త. కఱ్ఱ, బాణము, కాష్ఠము
కట్టు. దే. పశువులుగర్భముధరించు, కట్టఁబడు, బంధించు, కూడఁబెట్టు, నిర్మించు, వస్త్రమును ధరించు, బంధము, తోట్టికట్టు, వస్త్రధారణము, నిర్బంధము, మితి, ప్రదేశము, ఉడికినకంది పప్పు మొదలగువానిరసము, మంత్రించు, ఐకమత్యము, దోషమును మోపు, చెల్లించే, విధించే, ఋతువు
కట్టుఁగంబము. దే. పశువులు మొదలయిన వానిఁగట్టుస్తంభము
కట్టుఁగొంగు. దే. కోకయొక్క కట్టుకొను చెఱఁగు
కట్టుఁగొమ్మ. దే. అనకట్ట
కట్టుఁగొయ్య. దే. నాఁగటిమేఁడి
కట్టుఁగోక. దే. కట్టుకొనుకోక
కట్టుక. దే. పశుగర్భస్రావము
కట్టుగడ. దే. చేర్చిపెట్టఁబడిన వస్తువులు
కట్టుదొన. దే. కోనేఱు
కట్టుపకాసు. దే. యుద్ధమునకు సిద్ధముగా నుండుశూరుఁడు, ఆచలుఁడు
కట్టుపడు. దే. బద్ధమగు
కట్టుపాటు. దే. కట్టుపడుట, నిబంధనము, ఏర్పాటు

కట్టుపాటుచేయు. దే. ఆజ్ఞాపించు
కట్టుపోతు. దే. దయ్యాలు పెట్టువాఁడు
కట్టుబండి. దే. సకలపరికరములతో నున్న బండి
కట్టుబట్ట. దే. కట్టుకొనుబట్ట
కట్టుబడి. దే. బంటున కిచ్చెడు మాన్యము
కట్టుమట్టు. దే. పశువులను గట్టుచోటు, ఉనికితావు, ఏర్పాటు
కట్టుమామిడి. దే. బుట్టలతో పండ్లుమూసి కట్టఁబడినమామిడి
కట్టుమ్రాను. దే. తెప్ప
కట్టువ. దే. వెలుగు, కంచె
కట్టువర్గము. దే. ధరించువస్త్రాదికము
కట్టె. త. కట్టియ, కఱ్ఱ
కట్టెచీమ. దే. పెద్దనల్ల చీమ
కట్టెడ. దే. మధ్యమధ్యకట్లుగలసర్పము
కట్టెపండు. దే. గింజలతో నున్న చింతపండు
కట్టెవిఱుపుమాట. దే. పరుషవచనము
కట్నము. దే. కానుక
కట్ఫలము. స. పినగుమ్మడు మొక్క
కట్లగుదియ. దే. ఆయుధవిశేషము
కట్లజెఱ్ఱి. దే. కట్లుగల పెద్దజెఱ్ఱి
కట్లదండ. దే. మధ్యమధ్య బంగారుకట్లు గ్రుచ్చిన నల్లపూసల సరము
కట్లపురుగు. దే. కట్లపాము
కట్లమారి. దే. కట్లుగలది
కట్లి. త. మంచేపుడోలి
కట్లియ, కట్లె } దే. బంగారుతూఁచెడుగుండ్లు
కట్వాంగము. స. దుండిగపు మొక్క
కట్వరము, కంకరము } స. నీరు కలసిన మజ్జిగ

కఠరము. స. కంఠస్వరము
కఠారము. స. కత్తి, బాఁకు
కఠింజరము. స. నల్లగగ్గెరచెట్టు
కఠిన. స. బెల్లపుచక్కెర, మిఠాయి
కఠినము. స. వంటకుండ, గట్టి, క్రూరము, బాధకలుగఁజేయునది
కఠిని. స. బలపము
కఠిల్లకము. స. కప్ప, కాఁకర
కఠేరుఁడు. స. దురవస్థలో నున్నవాఁడు, నిరుపేదవాఁడు
కఠోరము. స. కఠినము, గట్టి, క్రూరము, పూర్తియయినది, నిండినది
కడ. త. దిక్కు, అంతము, దూరము, చావు, ప్రక్క, సమీపము, స్థానము, అంత్యము
కడంగరము. స. ధాన్యముయొక్క పొల్లు
కడంగరీయము. స. పొల్లుగడ్డిమేసెడి ఎద్దు
కడంబము. స. కలంబము, కూరనార
కడఁక. దే. యత్నము
కడఁగు. దే. యత్నించు
కడఁజే. దే. గోకర్ణమృగము
కడఁత. దే. కంటిదగ్గిరచోటు, కణఁత
కడఁతి. దే. గంధర్వమృగము
కడఁతి. త. కంతి, గ్రంథి
కడఁబడు. దే. తగ్గు
కడకుఁబోవు. దే. బహిష్ఠయగు
కడకట్టు. దే. యత్నించు
కడకొఱవి. దే. కాలగా మిగిలినకట్టె
కడగండ్లమారి. దే. కష్టశీలుఁడు
కడగండ్లు. దే. కష్టము

కడగట్టు. దే. నిర్ణయించు
కడగన్ను. దే. కటాక్షము
కడగొట్టు. దే. చచ్చు, కడపటి
కడచేను. దే. చచ్చు, నశించు, ముగియు, దాఁటు
కడచు. దే. గతించు, చచ్చు, నశించు, మేరమీఱు, హెచ్చు, దాఁటు, జెరగు
కడచుక్క. త. రేవతీనక్షత్రము
కడతెగు. దే. సమాప్తమగు
కడతేఱు. దే. చచ్చు, తీఱు, సమాప్తమగు
కడతేర్చు. దే. రక్షించు
కడప. దే. ఇంటిగడప
కడప. త. కదంబవృక్షము
కడపల. త. అంతము
కడపు. దే. ఈయకపొమ్మను, త్రోలు, చంపు, వదలు, జెరపు
కడపుఁజేయి. దే. పడవయొక్కచుక్కాని
కడమ. దే. కొఱఁత, మిగత, ఇతరము
కడమపడు. దే. కొఱఁతపడు
కడముంత. దే. చిన్నమట్టిపాత్రము
కడముట్టు. దే. సమాప్తమగు, సిద్ధించు
కడయిల్లు. దే. కడపటియిల్లు, తరువాతి లోకము, స్వర్గము
కడయెత్తు. దే. ఇంటియొక్కచుట్టుగోడల మీఁద వేయు దూలము
కడలి. దే. సముద్రము
కడలికూఁతురు. దే. లక్ష్మి
కడలిఱేఁడు. దే. వరుణుఁడు
కడలివెన్న. దే. చంద్రుఁడు
కడలు. దే. అల

కడలుకొను, కడల్కొను. దే. అతిశయించు, ఉప్పొంగు, వ్యాపించు
కడలొత్తు. దే. వ్యాపించు
కడవ. త. పెద్దకుండ
కడవఁబడు. దే. గతించు, కడచు
కడవతీటు. దే. తుడుముఅనువాద్యవిశేషము
కడవసము. దే. చర్మము
కడవాఁడు. దే. అన్యుఁడు, కనిష్ఠుఁడు
కడవెళ్లు. దే. సమాప్తమగు, దాఁటు
కడసరము. దే. శ్యేనవిశేషము
కడాని. దే. అపరంజి, మేలిమి
కడారము. స. గోరోజనమువంటివర్ణము
కడాసము. దే. చర్మము
కడి. దే. కబళము, పేఁడకడి, వాసన
కడిఁది. దే. ఆపద, అధికము, అశక్యము, కఠినము, కష్టము, శౌర్యము, దుర్లభము
కడికండలు. దే. ఖండఖండములు
కడిగొను. దే. కబళించు
కడితము. త. నల్లగుడ్డనంటించిన లెక్కపుస్తకము, కవిలె
కడితి. దే. గోకర్ణమృగము
కడిమి. దే. అతిశయము, ఆధిక్యము, పరాక్రమము
కడిమి. త. కడపచెట్టు
కడిమిడి. దే. పచ్చికనేల
కడియపుటట్టు. దే. భక్ష్యవిశేషము, చేక్కలము
కడియము. త. కంకణము
కడిలము. త. వృక్షవిశేషము
కడివోవు. దే. చెడు, అడఁగు
కడు. దే. అత్యంతము
కడుఁదురు. త. కందురీఁగ
కడుకొను. దే. అతిశయించు, ఉత్సహించు, యత్నించు

కడుగు. దే. ప్రక్షాళించు, బియ్యముకడిగిన నీరు
కడుజు. దే. డేగ
కడుపు. త. గర్భము, గర్భములోని పిండము
కడుపుమంట. దే ఓరువలేనితనము
కడుపూఁద. దే. పశువులకు కడుపు ఉబ్బనట్టిరోగము, ఈర్ష్య
కడుపేడు. దే. మేదరవాఁడు కట్టుటకుపయోగించు సన్ననివెదురుపేడు
కడెము. త. కడియము
కడ్గు. దే. కడుగు
కడ్డాయము. దే. బలాత్కారము
కడ్డి, కడ్డీ } త. బలపపుఁగోపు, దళముగులోహపుఁదీఁగ
కడ్పు. దే. గర్భము
కడ్మి. దే. కడిమి
కఱఁక. దే. కడఁక, ప్రయత్నము
కఱఁకు. దే. ఇంగలము, నిప్పు
కఱఁగు. దే. కడఁగు
కఱఁజము. త. ధాన్యముంచెడు పాఁతఱ, లేకకొట్టు
కఱఁజు. దే. కడఁజు
కఱఁత. దే. కడఁత
కఱఁతి. దే. కడఁతి
కఱఁతి. త. రోగవిశేషము, కంతి
కణ. స. ఒకదినుసు ఈగ, జీలకఱ్ఱ
కణము. స. నీటిబొట్టు, లేశము, నూక
కణయము. స. బల్లెము
కణిక. స. నీటిబొట్టు, గోదుమరవ, కోలగానుండువస్తువు
కణితము. స. నొప్పిచేత ఏడ్చుట
కణితి. దే. కడితి
కణిశము. స. సస్యమంజరి, ఎన్ను
కణిష్ఠము, కణీయస్సు } స. మిక్కిలి కొంచెము
కఱుఁదురు. త. కడుదురీఁగ
కఱుఁజు. దే. కడుజు
కణ్వము. స. పాపము
కణ్వుఁడు. స. ఒకానొకఋషి
కత. త. కథ, వృత్తాంతము
కతకము. స. చిల్లగింజ
కతకఫలము. స. చిల్లగింజచెట్టు
కతన. త. కారణముచేత
కతము. త. కారణము, గురుతు
కతిపయ. స. కొన్ని, అనేకము
కతుకు. దే. కుక్క ద్రవపదార్థమును నాలుకతో పీల్చు
కత్తరి. దే. నానావర్ణములు గలది, వర్ణసాంకర్యముగలది
కత్తరిగలయు. దే. సంకరమగు
కత్తరిల్లు. దే. చలించు
కత్తలాని, కత్తళేఁడు } త. ఒకదినుసు గుఱ్ఱము
కత్తళము. దే. కవచము
కత్తళీఁడు. దే. కవచముదొడిఁగినవాఁడు
కత్తి. త. ఖడ్గము, మంగలికత్తి, చాకు
కత్తికాసు. త. వడ్లవాని ఆయుధవిశేషము
కత్తిపిడిక. త. ఈండ్రవానికత్తులబుట్ట
కత్తిపీఁట. త. కూరలు తఱుఁగుటకుఁ బీఁటయం దమిర్చిన కత్తి
కత్తిమందు. దే. కుఱుపులకుపూయుమందు
కత్తియ, కత్తె } త. ఒకానొకస్త్రీప్రత్యయము
కత్తియము, కత్తెము } దే. అంకెలయడ్డబంతి

కత్తిరించు. త. వస్త్రము మొదలగువానిని ఛేదించు
కత్తివాటు. దే. కత్తిచేతఁగలిగినగాయము
కత్తివాలియమ్ము. త. అర్ధచంద్రబాణము
కత్తువ. దే. మన్ను పెల్లగించెడుగసిక, గనియ
కత్తృణము. స. కామంచిగడ్డి, నాఁచు
కత్తెర. త. కత్తిరించెడిఆయుధము, కృత్తికా నక్షత్రము, కుక్క కియ్యఁబడిన పేరు. భరణి మూఁడు నాలుగు పాదముల యందును కృత్తికయందును రోహిణి మొదటిపాదమందును సూర్యుఁ డుండు కాలము
కత్తెరకాలు. దే. అందలపుకాళ్లకు అడుగున పోటిగ నమర్చెడు మార్పుకాలు
కత్తెరగడ్డము. దే. చివరలు కత్తిరింపఁబడిన గడ్డము
కత్తెరగాయము. దే. గవాక్షవిశేషము
కత్తెరదొంగ. దే. కత్తిరించుకొనిపోవుదొంగ
కత్తెరబావిలి. దే. స్త్రీకర్ణభూషావిశేషము
కత్తెరయెండ. దే. విశేషమగు నెండ
కత్తెరవంగ. త. పెద్దవంగచెట్టు
కత్తెరవాసము. దే. ఎదురుగాఁ గత్తెరవలె నుండెడువాసము
కత్థనము. స. బడాయి చెప్పుట
కత్రించు. త. కత్తిరించు
కత్రి. దే. ఒకానొక యాట
కథ. స. కొంచెము నిజము గల్గి కల్పిత మైన వృత్తాంతము
కథకుఁడు. స. కథచెప్పువాఁడు, చెప్పెడు వాఁడు
కథనము. స. చెప్పుట
కథానకము. స. చిన్నకథ
కథావశేషుఁడు, కథాశేషుఁడు } స. మృతినొందినవాఁడు
కథించు. స. చెప్పు
కథికుఁడు. స. కథచెప్పువాఁడు
కథితము. స. చెప్పఁబడినది
కద, కదా } దే. ప్రసిద్ధిని దెలిపెడి
కద. త. కథ, వృత్తాంతము
కదంబకము. త. మిశ్రము
కదంబకము. స. గుంపు, తెల్లావాలు
కదంబము. త. మిశ్రము
కదంబము. స. గుంపు, కడిమిచెట్టు, తెల్లావాలు
కదంబించు. త. మిళితమగు, మిళితము చేయు
కదధ్వము. స. చెడుత్రోవ
కదనము. స. యుద్ధము, పాపము, హింస
కదన్నము. స. చెడ్డకూడు
కదము. త. గుఱ్ఱపునడకభేదము, ఆస్కందితము
కదము. స. మేఘము
కదరము. స. వెలిచేండ్రచెట్టు, అంపము
కదర్యుఁడు. స. పిసినిగొట్టు
కదలాడు. దే. చలించు
కదలిక. దే చలనము, యత్నము
కదలు. దే. చలించు, యత్నించు, ప్రయాణమగు, చలనము, యత్నము
కదలుచు, కదల్చు } దే. కదలించు
కదలుడు. దే. ప్రయాణము
కదళ. స. కోలపొన్నచెట్టు, బూరుగుచెట్టు, దొండచెట్టు
కదళము. స. అరఁటిచెట్టు
కదళి. స. అరఁటిచెట్టు, ఒకదుప్పులేడి
కదించు, కదియించు } దే. కదియఁజేయు

కదియఁబడు. దే. కదియు
కదియు. దే. దగ్గఱవచ్చు, సమానమగు, చేరు
కదుకొను. దే. అతిశయించు
కరుగు. దే. భయపడు, సంకోచించు
కదుపు. త. సజాతీయపశుపక్ష్యాది సమూహము, గోసమూహము, కులము
కదుము. దే. ఆక్రమించు, దెబ్బతగిలిన చోటనెత్తురుకూడుకొనినవాఁపు, బొప్పి
కదురు. దే. నూలువడికెడుకదురు, విజృంభించు, అతిశయించు, కలుగు
కదుష్ణము. స. ఇంచుకవేఁడిమి
కద } దే. ప్రసిద్ధి దెలుపునది
కదే
కద్దు. దే. కలదు
కద్దుము. దే. దట్టము
కద్రువ. స. పన్నగులతల్లి
కద్రువు. స. గోరోజనమువంటివర్ణము
కద్వదుఁడు. స. నిందింపఁదగుమాటలాడు వాఁడు
కనకచ్ఛద. స. మొగలిచెట్టు
కనకతప్పెట. దే. పటహము
కనకన. దే. నిప్పువందలియధికప్రకాశము
కనకనమను } దే. నిప్పు మిక్కిలిమండు
కనకనలాడు
కనకము. స. బంగారు, ఉమ్మెత్తచెట్టు, సంపెంగచెట్టు
కనకాక్షి. స. ఒకవిధమగుపక్షి
కనత్. స. ప్రకాశమానమైన
కనరు. దే. ఒగరు, అహితము
కనలు. దే. కోపగించు, మండు, కోపము, మంట
కనారిలు. దే. కోపగించు
కనికరము. దే. కరుణ, శోకము
కనికరించు. దే. కరుణించు, శోకించు
కనిపట్టు. దే. వెదకిపట్టుకొను
కనిపించు. దే. కనఁజేయు, కనఁబడు
కనిపెట్టు. దే. ఎదురుచూచు, కాచియుండు
కనియు. దే. మాఁగు, మెత్తఁబడు
కనిష్ఠ. స. చిటికెనవ్రేలు
కనిష్ఠము. స. నీచము, చిన్నది
కనిష్ఠిక. స. చిటికెనవ్రేలు [డు
కనిష్ఠుఁడు. స. తమ్ముఁడు, మిక్కిలియల్పుఁ
కనీనక. స. బాలిక, కంటిపాప
కనీనకము. స. కంటిపాప
కనీనకుఁడు. స. బాలుఁడు
కనీనిక. స. కంటినల్లగ్రుడ్డు, చిటికెనవ్రేలు
కనీయుఁడు. స. మిక్కిలి యల్పుఁడు, తమ్ముఁడు, మిక్కిలి కొంచెమయినవయస్సుగలవాఁడు
కనీసము. త. అధమము
కను. దే. కన్ను, చెఱకులోనగువానిగనుపు, క్రిందిగుంట, చూచు, ప్రసవించు, తెలియు, పొందు
కనుఁగొను. దే. చూచు, తెలిసికొను
కనుఁబాటు. దే. దృష్టి, దృష్టిదోషము
కనుఁబ్రాము. దే. మోసముజేయు
కనుక. దే. హేతువునుదెలుపును, కాఁబట్టి
కనుకట్టు. దే. జాలవిద్యావిశేషము
కనుకని } దే. సంభ్రమము, అక్కఱ
కన్కని
కనుకను. దే. జాగ్రత్తగానుండు
కనుకలి. దే. చూపు

కనుకుట్టు. దే. బాధకుఁడు
కనుకుట్టుఁదనము. దే. ఈర్ష్య
కనుకూళి. దే. పనివాండ్రకిచ్చు వస్తురూపకమయినబత్తెము
కనుగవ. దే. కన్నులజత
కనుగిలుపు
కనుగిల్పు
కనుగీఁటు } దే. కంటితోఁ జేయఁబడిన సంజ్ఞ, కంటితో సంజ్ఞ చేయు
కనుచీఁకటి. దే. సంధ్యాకాలమందలి లేఁజీఁకటి
కనుచోటు. దే. కనుమఱుఁగు, రహస్యము
కనుదోయి. దే. నేత్రద్వయము
కనుపట్టు. దే. అగపడు
కనుపపులు. దే. ఱెల్లుగడ్డి
కనుపాప. దే. కంటిలోని ప్రతిమ
కనుపు. దే. గనుపు, పర్వము
కనుపుగొట్టు. దే. ఖండించు, భంగపఱచు
కనుపెట్టు. దే. ఎదురుచూచు, కనిపెట్టు, ఈకడపటిపదము వాడుకలోనిది
కనుపొట్టలు. దే. కంటిపైక్రిందిఱెప్పలు
కనుబంటి. దే. జీలుగుపక్షి
కనుబడి. దే. ఉత్పత్తి
కనుబొమ
కనుబొమ్మ } దే. కంటికిపైభాగమందువిల్లు వంటి యాకారముగల ప్రదేశము, భృకుటి
కనుమ. దే. సందు, కొండసందు త్రోవ. గండి
కనుమబ్బు. దే. కొంచెముచీఁకటి
కనుమరి. దే. కమ్మరి
కనుమఱుఁగు
కనుమఱువు } దే. చోటు, కన్నులకుఁ గట్టినగంత
కనుము. దే. మకరసంక్రమణమునకుమరుసటిదినము, ఱెల్లు
కనుమాయు. దే. వంచించు
కనుమూసిగంతలు. దే. కన్నులుగప్పి యాడెడియాట, దాఁగిలిమూఁతలు
కనుమొఱఁగు. దే. వంచించు, అదృశ్యమగు
కనుఱెప్ప. దే. కంటిఱెప్ప
కనువిచ్చు. దే. కనుతెఱచు
కనువినికి. దే. పాము
కనువెచ్చ. దే. నులివెచ్చ
కనుసన్న. దే. కంటితోచేయఁబడినసంజ్ఞ
కన్గంట. దే. ప్రత్యక్షముగా
కన్గవ. దే. కనుదోయి
కన్గొను. దే. కనుఁగొను
కన్దోయి. దే. రెండుకండ్లు
కన్న. దే. ఒకానొకప్రత్యయము, కంటె, [కనిన
కన్నగాఁడు. దే. కన్నమువేసి దొంగిలించెడు
కన్నడ. దే. ఉపేక్ష [దొంగ
కన్నడము. త. భాషావిశేషము
కన్నడి. త. కర్ణాటదేశస్థుఁడు
కన్నడించు. దే. ఉపేక్షించు
కన్నడీఁడు. దే. ఉపేక్షచేయువాఁడు
కన్నపుఁగత్తి. దే. దొంగకన్నమువేయుకత్తి
కన్నపెట్టు. దే. కన్నమువేయు
కన్నపోవు. దే. కన్నమువేయఁబడు
కన్నము. త. బొక్క, దొంగ లోపలికిఁబోవుటకై గోడయందుఁజేసెడుసొరంగము
కన్నయ్య. త. కృష్ణుఁడు, కన్నతండ్రి
కన్నఱ. దే. దుఃఖము
కన్నఱి. దే. దుఃఖితుఁడు
కన్నళవు. దే. ఉపేక్ష
కన్నవిటి. దే. చీకు, అంధుఁడు

కన్నాకు. దే. తములపాకు కట్టయందు మొదటనుండెడియాకు, అగ్రేసరుఁడు, ముఖ్యుఁడు, శ్రేష్ఠము
కన్నాత. దే. మల్లవిద్యావిశేషము
కన్నియ. త. కన్నె, పెండ్లికానిపడుచే, కూఁతురు, ఒకానొకరాశి, ఆఁడుది, క్రొత్త, చిన్న
కన్నియలేడి. దే. కారండవపక్షి
కన్నీరు. దే. కన్నులయందుండి కాఱెడు నీరు
కన్ను. దే. నేత్రము, చూపు, జాడ, వెదురులోనగువానిగనుపుక్రిందిగుంట, బండిచక్రము, నెమలిపురికన్ను, మద్దెలమీఁదిగుండ్రనినీలమండలము, వలయందలిరంధ్రము, వ్రణాదిరంధ్రము, వంతెనద్వారము
కన్నుదోయి. దే. నేత్రద్వయము
కన్నునీరు. దే. కన్నీరు
కన్నుమొఱఁగు. దే. వంచించు
కన్నులఁగప్పుకొను. దే. దయాదృష్టిచేతఁ జూచు
కన్నులమ్రాను. దే. చెఱకు
కన్నులవిలుకాఁడు. దే. మన్మథుఁడు
కన్నువేయు. దే. ఆశించు
కన్నె. త. కన్నియ, క్రొత్త, చిన్న
కన్నెకయ్యము. దే. యుద్ధారంభము
కన్నెబావి. దే. నీళ్లులేనినూయి
కన్నెమఁ. దే. కోడిగుండెకాయ
కన్నెఱికము. దే. కన్యాత్వము, వారకన్యాప్రథమసంగమము
కన్నెలేడి. దే. కారండవపక్షి
కన్నోటు. దే. జడుపు, భయము
కన్పట్టు. దే. కనుపట్టు
కన్మొఱఁగు. దే. కనుమొఱఁగు
కన్య. త. క్రొత్త, చిన్న
కన్య. స. పెండ్లికానిపడుచు, కూఁతురు, ఒకరాశి, ఆఁడుది, కలబంద
కన్యక. స. పెండ్లికానిపడుచే, చెల్లెలు
కన్యాకుబ్జము. స. పురవిశేషము
కపటము. స. కైతవము, కవుడు, మాయ
కపటించు. స. కపటమెంచు
కపటికుఁడు. స. మోసగాఁడు
కపర్దము. స. శివునిజడముడి, గవ్వ
కపర్ది. స. శివుఁడు
కపాటము. స. తలుపు, కవాటము
కపాలభృత్తు. స. శివుఁడు
కపాలము. స. తలపుఱ్ఱె, కుండలోనగు వానిపెంచిక, గుంపు, గిన్నె, యాచకునిభిక్షాపాత్రము, మూఁత, గ్రుడ్డుయొక్కపైచిప్ప
కపాలమోక్షము. స. సన్యాసుల శవశిరస్సును టెంకాయలతోఁపగులఁగొట్టుట
కపాలి. స. శివుఁడు, యాచకుని భిక్షాపాత్రము
కపి. స. కోఁతి, సూర్యుఁడు, విష్ణువు, ఏనుఁగు
కపింజలము. స. కముఁజుపిట్ట
కపిచూతము. స. అంబాళపుచెట్టు
కపిత్థము. స. వెలఁగచెట్టు
కపిధ్వజుఁడు. స. అర్జునుఁడు
కపిల. స. ఆగ్నేయదిశయందలి యాఁడేనుఁగు, పుల్లావు
కపిలము. స. గోరోజనమువంటి వర్ణము, చామనచాయ
కపిలుఁడు. స. ఒకానొకముని, అగ్ని

కపిలె. దే. ఎడ్లనుకట్టితోలి నీరెత్తెడియంత్ర విశేషము, మోట
కపిలోహము. స. ఇత్తడి
కపివల్లి. స. గజపిప్పలి
కపిశ. స. చిన్న యెఱ్ఱచీమ
కపిశము. స. పసుపుమీఱిన ఎఱుపు, కందు వర్ణము
కపిశీర్షము. స. కోటకొమ్మ, గోడపయి చివర
కపీతనము. స దిరిసెనపుచెట్టు, రావిచెట్టు
కపురము. త. కర్పూరము
కపోణి స. మోఁచేయి
కపోతపాలిక. స. కొణిగయందేర్పఱచిన పావురపుగూడు
కపోతము. స. పావురము, గువ్వ
కపోతాంఘ్రి. స. గువ్వగుత్తిచెట్టు
కపోలము. స. చెక్కిలి
కప్ప. దే. జలజంతువిశేషము
కప్పకుఱుపు. దే. కారకముచే అఱకాలి యందు లేచెడిగుల్ల
కప్పచిప్ప. దే. నీటియందలిగుల్ల
కప్పడము. దే. వస్త్రము, చినిఁగినవస్త్రము
కప్పతాళము. దే. ముద్దబీగము
కప్పనావురు. దే. చిఱుకప్పకాటుచేత పసులకుఁ గలిగెడు పాసనపురోగము
కప్పము. దే. ప్రజలురాజునకిచ్చెడిధనము, పన్ను
కప్పరపడు. దే. సంభ్రమపడు
కప్పరపాటు. దే. కప్పరపడుట
కప్పరము. దే. తొట్రుపాటు, సంభ్రమము
కప్పలి. త. ఓడ, నావ
కప్పారు. దే. ప్రకాశమానమయినసలుపు

కప్పి. దే. బరువులెత్తుటలోఁ నుపయోగింపఁబడు యంత్రవిశేషము
కప్పిరి. దే. చీఁకటిగల, నల్లని
కప్పు. దే. కమ్ము, ఆచ్ఛాదించు, ఇంటిపై కప్పు, నలుపు, చీఁకటి, వస్తువుమీఁది పైభాగము, పండ్లకు వేసికొనునల్లరంగు
కప్పుఁగుత్తుకపుల్గు. దే. నెమలి
కప్పుఁదెరువరి. దే. అగ్ని
కప్పుడు. దే. ఆచ్ఛాదనము
కప్పుదెంచు. దే. క్రమ్ము
కప్పుబల్ల. దే. ద్వారముమీఁదిబల్లచెక్క
కప్పుమల. దే. కాటుకకొండ
కప్పుమేనిగాము. దే. శనిగ్రహము
కప్పురగంది } దే. కర్పూరవాసనవంటివాసనగలస్త్రీ
కప్పురగంధి }
కప్పురపుటనఁటి. దే. కర్పూరకదలీవృక్షము
కప్పురపుబెండ. దే. ఒకానొకబెండ
కప్పురబోగి. త. సస్యవిశేషము
కప్పురము. త. కర్పూరము
కప్పుఱాయి. దే. నీలమణి
కప్పెర. త. కపాలము, భిక్షాపాత్రము, కమండలువు
కప్రము. త. కర్పూరము
కప్రమొలక. దే. కప్పురపువంగమొక్క
కఫము. స శ్లేష్మ, తెమడ
కఫి. స. కఫరోగము గలవాఁడు
కబంధము. స. నీరు, తలతెగిన శరీరము, సముద్రము, కడుపు, మేఘము
కబంధుఁడు. స. ఒకానొక రాక్షసుఁడు, కేతువు
కబరము. స. మిశ్రము, కలసినది
కబరి. స. కొప్పు, వాయింటచెట్టు

కబళనము. స. మ్రింగుట
కబళము. స. గ్రాసము, ముద్ద
కబళించు. స మ్రింగు
కబాడము. దే. ఎద్దుమీఁద తెచ్చెడు గడ్డి మొదలగువాని జంటమోపు
కబాయి } దే. అంగీ
కబాయీ }
కబోది. దే. కన్నులులేనివాఁడు
కబ్బపుఁగూరుపరి. దే. కావ్యము రచించువాఁడు, కవి
కబ్బము. త. కావ్యము, ప్రబంధము
కబ్బిలి. దే. కల్లమ్మువాఁడు
కమండలము. త. సన్న్యాసులు జలముంచుకొనుపాత్ర, కమండలువు
కమండలువు. స. సన్న్యాసు లుంచుకొనెడు మట్టిపాత్ర
కమటము. దే. అగసాలెవాని కుంపటి
కమఠము. స. భిక్షాపాత్రము, తాఁబేలు
కమఠి. స. ఆఁడుతాఁబేలు
కమతకాఁడు. దే. కమతముచేయువాఁడు
కమతము. దే. అనేకులుచేరిచేయుసేద్యము
కమతీఁడు. దే. కమతకాఁడు
కమనీయము. స. మనోహరము
కమనుఁడు.స.ఇచ్ఛగలవాఁడు, కాముకుఁడు
కమరు. దే. కాలినకంపు, కాలు, కాలి నల్లనగు, మొలనూలు
కమరుచు } దే. కమరఁజేయు, కాల్చు
కమర్చు }
కమల. స లక్ష్మి, ఉత్తమురాలు
కమలచ్ఛదము. స. పక్షివిశేషము, రాపులుఁగు
కమలము. స. తామర, నీరు, మందు, రాగి
కమలాకరము. స. సరస్సు
కమలాప్తుఁడు. స. సూర్యుఁడు
కమలాఫలము. స. ఒకవిధమగునారింజపండు (నీరు అనఁగా రసముగలది)
కమలాలయ. స. లక్ష్మి
కమలాసనుఁడు. స. బ్రహ్మ
కమలించు } దే. కాలు, కాలి నల్లనగు
కమరించు } నట్లుచేయు
కమలిని. స. తామరకొలను, తామరతీఁగ
కములు. దే. కందు, కాలు
కమలుఁడు. స. బ్రహ్మ
కమలోత్తరము. స. కుసుమపువ్వు
కమలోద్భవుఁడు. స. బ్రహ్మ
కమసాలవాఁడు. త. లోహకారుఁడు
కమి. దే. కమికిలి
కమికిలి. దే వంపఁబడిన వ్రేళ్లుగలపుడిసిలి
కమిత. స. ఇచ్ఛగలవాఁడు
కమితము. స. ప్రేమింపఁబడినది
కమియు దే కవియు, నలఁగు, మాఁగు
కముఁజు. త. కపింజలపక్షి, కౌఁజుపిట్ట
కముచు. దే. గ్రహించు, మ్రింగు
కమ్మ. దే. స్త్రీకర్ణభూషణము, పత్త్రిక, తాళపత్త్ర విశేషము, శాఖనాళము, పులుసులేనిది, మధురము, వాసనగలది, సొగసైనది
కమ్మగాడ్పు. దే. మలయమారుతము
కమ్మచ్చు. త. అగసాలెవాఁడు, కమ్మితీసెడి పనిముట్టు
కమ్మటము. దే. అగసాలెవానికుంపటి
కమ్మటీఁడు. దే. అగసాలెవాఁడు
కమ్మతము. దే. అనేకులుచేరి చేయుసేద్యము
కమ్మతీఁడు. దే. కమతకాఁడు
కమ్మన. దే. కమ్మఁదనము, మాధుర్యము, సౌరభము

కమ్మనిమ్మ. దే. నిమ్మపండువంటి రంగుగల కిచ్చెలిపండు
కమ్మనీరు. దే. మకరందము సుగంధోదకము
కమ్మనూనియ, కమ్మనూనె } దే. సంపెఁగ మొదలగువానిఁజేర్చి చేసెడు తైలము
కమ్మపంజోలు. దే. రత్నములు చెక్కిన కమ్మలు, పంజోలకమ్మ
కమ్మపిల్లి. దే. పునుఁగుపిల్లి, మార్జాలిక
కమ్మర. త. ఇనుముపనిచేసి బ్రదికెడుజాతి
కమ్మరము. త. ఇనుపపని
కమ్మరి, కమ్మరీఁడు } త. కమ్మరవాఁడు, బాణకారుఁడు
కమ్మరు. దే. కమరు, మొలనూలు
కమ్మరుబొందు. దే. రెండుగాడికమ్ముల నడిమి బిగిబద్ధ
కమ్మరేను. దే. కశేరుకవృక్షము
కమ్మవిలుకాఁడు, కమ్మవిలుతుఁడు, కమ్మవిల్తుఁడు } దే. మన్మథుఁడు
కమ్మి. త. వెదురులోనగువానికమ్మి, బంగారులోనగువానికమ్మి, వస్త్రపుఁగమ్మి, బండి కంటికడకమ్మి
కమ్మిరించు. దే. మూయు
కమ్ము. త. కమ్మిగా చాఁగఁగొట్టు
కమ్ము. దే. మూయు, ఆక్రమించు
కమ్ముకొను. దే. చుట్టుకొను, ఆక్రమించు, వ్యాపించు
కమ్ముసీళ్లు. దే. చేకలవాఁడు వస్త్రములను శుభ్రపఱచుట కుపయోగించునట్టియున్న మును చౌడును కలసిననీళ్లు
కమ్మెరాకు. దే. కారపు నల్లతమలపాకు

క్రమ్రము. స. ఇంపైనది, ఇచ్చగలది
క్రమ్రుఁడు. స. స్త్రీకాముకుఁడు, కోరికగలవాఁడు
కయూహము. స. ఎనుపదూడ, గేదెదూడ
కయి. దే. చేయి
కయి. త. కవి
కయిత, కయితము } త. కవిత్వము
కయివారము. త. స్తోత్రము
కయివారము. దే. గనిమయంచు
కయివాసరుఁడు. త. కవీశ్వరుఁడు
కయ్య. దే. ఊరిదగ్గిరనుండు చిన్న కాలువ, మడి
కయ్యపుఁదిండి. దే. నారదుఁడు
కయ్యము. దే. జగడము, యుద్ధము
కయ్యర. దే. హీనజాతి ముత్యము
కయ్యాటము. దే. పోట్లాట
కయ్యాలక్రచ్చు. దే. కలహశీలుఁడు
కర. దే. తీరము, గట్టు, ఆవరణము
కర. త. తీక్ష్ణము
కరంకము. స. డొక్క, తల, చిప్ప
కరంజము. స. కానుగుచెట్టు, పులిగోరు
కరండము. స. కత్తి, కరాటము, తేనెపెర
కరంబము. స. మంచివస్తువుల మేళనము
కరంబితము. స. కలుపఁబడినది
కరంభము. స. పెరుఁగుతోఁ గలిపిన పేలపిండి
కరఁగు. దే. ద్రవించు, కరఁగించు
కరఁగువడు. దే. కరఁగు
కరఁచు. దే కరఁగఁజేయు
కరక. దే. కరకకాయ
కరక. స. వడగల్లు
కరకంచు. దే. కరకకాయనీటితో వ్రాసిన యంచు

కరకణీ. దే. వేఁటాడుటకుఁ ఉపయుక్తమగు సాధనవిశేషము
కరకము. స. పుట్టగొడుగు, గిండివంటి పాత్రము, దాళిమ్మచెట్టు
కరకర. దే. వ్రాయుటయందును, కోయుట యందును, నమలుటయందును, అగు ధ్వన్యనుకరణము
కరకరి. దే. క్రూరభావము, ద్వేషము, కోపము
కరకరించు. దే. మండిపడు, కోపముగా నుండు
కరక్కాయ. దే. కరకచెట్టుకాయ
కరగసము. త. అంపము
కరగోడ. దే. పొడిమట్టితో సేర్పఱిచిన గోడ
కరజము. స. కానుగుచెట్టు, పులిగోరుచెట్టు, గోరు
కరటఁడు. స. నాస్తికుఁడు, నీచుఁడు, నీచ బ్రాహ్మణుఁడు
కరట. స. ప్రయాసముచేత పితుకఁదగిన యావు, కాఁచిచెట్టు
కరటము. స. కాకి, ఏనుఁగుచెక్కిలి, నింద్య జీవనము
కరటి. స. ఏనుఁగు
కరడము. దే. అల
కరడు. దే. అల, పక్షివిశేషము
కరణకమ్మలు. దే. బ్రాహ్మణులలో నొకజాతి
కరణము. స. లెక్కవ్రాయువాఁడు, పని ముట్టు, బవబాలవ మొదలయినవి, కారణము, క్రియాభేదము, పని, క్షేత్రము, ఇంద్రియము, శరీరము, చేయుట, వ్రాయఁబడిన పత్త్రము, పరమాత్మ, పొలము, వ్రాఁతపనిచేయుజాతి
కరణి. దే. విధము

కరణికము }
కరణీకము } త. కరణమువానిపని
కరణీయము. స. చేయఁదగినది
కరతలము. స. అరచేయి
కరతలామలకము. స. అవలీల, సులభము (అరచేతిలోనున్నయుసిరికకాయవలె)
కరతాళము. స. ఒకవిధమగు తాటిచెట్టు, చేతులతో తాళము వేయుట, చేప్పట్లు కొట్టుట
కరతిత్తి. త. వస్త్రపుసంచి
కరతోయ. స. పార్వతీవివాహకాలమున జలధారపోయునపు డీశ్వరునిహస్తము వలనఁ బుట్టిన యొకనది
కరదము. స. కానుక
కరదివియ }
కరదివ్వియ } దే. దివ్వటీ
కరదివ్వె }
కరదీపిక. స. దివ్వటీ
కరపక్క. దే. వర్ణహీనమయిన కెంపుఱాయి
కరపత్త్రము. స. అంపము
కరపుచ్చ. దే. సోమకర్కటివృక్షము
కరఫలము. స. గుఱ్ఱమునుదో మెడుగొఱపము
కరబుజము. దే. ఇత్రాలవృక్షము
కరభము. స. మనికట్టు మొదలు చిటికెన వ్రేలిదాఁకఁగల చేతివెలుపలిచోటు, ఒంటెపిల్ల
కరమర్దము. స. కలివెచెట్టు
కరము. దే. అత్యంతము
కరము. స. చేయి, కిరణము, తొండము, వడగల్లు, కప్పము
కరరుహము. స. గోరు
కరవటము. త. బరణి

కరవాఁక. దే. సముద్రపుఒడ్డుననుండు బురదనేల
కరవాఁడి. దే. మిక్కిలివాఁడి
కరవాయి. దే. అగసాలెవాని పనిముట్టు
కరవాలము. స. ఖడ్గము, కత్తి
కరవాలు. త. కత్తి
కరవాళిక. స. కత్తిపీఁట
కరవీరము. స. కత్తి, గన్నేరుచెట్టు
కరశాఖ. స. వ్రేలు
కరసాన. త. రత్నములు మొదలగువానిని సానఁబెట్టెడు చక్రాకారమయినసాన
కరహాటము. స. తామరదుంప
కరా. త. వాఁడిగలది
కరాంగణము. స. సంత, పన్నువసూలు చేయుతావు
కరాచేరకత్తి, కరాచేరి, కరాచూరి } త. ఖడ్గము
కరాటము. త. బరణి
కరాపువు. త. లవంగము
కరాళము. స. వెన్నెముక, భయంకరము, పొడవయినది, తెఱవఁబడినది, వెడల్పైనది, గొప్పది, మొనగలది, కఠినమైనది, విశాలమైనది, కురూపియైనది
కరాళించు. దే. బొబ్బరించు, సకిలించు, నిందించు
కరి. దే. నిదర్శనము, మేర, సాక్షి
కరి. స. ఏనుఁగు, కోఁతి
కరిఖలము. స. వేడుకగానాడెడుజూదము
కరిణి. స. ఆఁడేనుఁగు
కరిడి. దే. చర్మవాద్యవిశేషము
కరిపిప్పలి. స. గజపిప్పలి
కరిమాచలము. స. సింహము
కరివె. దే. వీణకాయముఖమందుండునది
కరివెద. దే. నేలదున్నివిత్తుటకు వానకయి యెదురుచూచుట
కరిసనము. త. కృషి
కరిసించు. త. ఘర్షించు
కరిసె. త. కాలుఁపలము, పలములోనాలుగవవంతు
కరీరము. స. వెదురుమొలక, కుండ, మొలక, ముండ్లపొద, చిన్నమిడుత
కరీరిక. స. ఏనుఁగుకొమ్ము మొదలు, చిమ్మట
కరీషము. స. ఎరువు, ఏఱుపిడక, పిడక
కరుగు. దే. పోఁతపోసెడియచ్చు, పరిపొట్టకట్టు
కరుడు. దే. గట్టిపడినముద్ద, ప్రతిదినము వ్రాసెడు సంకీర్ణపులెక్క
కరుడుగట్టు. దే. గట్టిముద్దయగు
కరుణ. స. కనికరము
కరుణము. స. ఒకానొకచెట్టు, ఒకరసము, దయగలది, జాలిపుట్టించునది, విచారకరమైనది, జాలి, దయ, దుఃఖము
కరుణించు. స. కనికరించు
కరుమల. త. కమ్మర
కరువ. త. కొండ
కరువలి. దే. గాలి
కరువలిపట్టి. దే. భీముఁడు, హనుమంతుఁడు
కరువలిరిక్క. దే. స్వాతీనక్షత్రము
కరువలివిందు. దే. వాయుసఖుఁడు, అగ్ని
కరువు. దే. కరుగు, మట్టిముద్ద
కరువు. త. గర్భము అనఁగా గర్భస్థపిండము
కరుసు. త. పరుషోక్తి
కరుసు. దే. పచ్చిచర్మము
కరూశము. స. ఒకానొకదేశము

కరేకరము. స. పిడికిటిపోటు
కరేటువు. స. పెద్దకక్కెర
కరేణువు. స. ఆడేనుగు, ఏనుగు
కరోటకము. స. వస్త్రములుపెట్టెడుపెట్టె, బొక్కెస
కరోటి. స. తలయెముక, పుఱ్ఱె
కర్కంధువు. స. రేగుచెట్టు
కర్కటకము. స. కర్కటము
కర్కటకి. స. గొడ్డుకాకర మొక్క
కర్కటము. స. ఎండ్రి. కొక్కెర, ఒక రాశి, నూగుదోస, చెఱకు
కర్కటి. స. దోసమొక్క
కర్కము. స. అందము, అద్దము, కుండ, తెల్లగుఱ్ఱము, నిప్పు, ఎండ్రి, తెల్లనిది
కర్కరము. స. కంకరఱాయి, అద్దము, కఠినమైనది
కర్కరి. స. దోసచెట్టు, గిండివంటిమట్టి పాత్రము
కర్కరేటువు. స. పెద్దకక్కెర
కర్కశము. స. చెఱకు, కనికరములేనిది, కఠినమైనది, గట్టిది, తెగువగలది,నొప్పిం చునది, కంపిల్లవృక్షము, పొలములసరి హద్దుల విషయమై జరుగు కలహము
కర్కశుఁడు. స. కఠినుఁడు, నిర్దయుఁడు
కర్కారుకము. స. పుచ్చచెట్టు, గుమ్మడి చెట్టు
కర్కారువు. స. గుమ్మడితీఁగ
కర్కోటకము. స. ఒకానొకపాము, మారేడుచెట్టు
కర్కోటకుఁడు. స. కఠినుఁడు, దుర్జనుఁడు
కర్కోటము. స. మట్టుకాఁకర
కర్కోలకము }
కర్కోలికము } స. తక్కోలపుచెట్టు
కర్చూరము. స. కచోరము, బంగారము
కర్జకాయ. దే. భక్ష్యవిశేషము
కర్జము. త. కార్యము
కర్ణజపము. స. కొండెములుచెప్పుట
కర్ణజలూక }
కర్ణజలౌకము } స. చెవిఁజోరుపాము
కర్ణధారుఁడు. స. ఓడనడపువాఁడు
కర్ణపత్రము. స. చెవికమ్మ
కర్ణపూరము. స. చెవికమ్మ, నల్లగలువ
కర్ణమంత్రము. స.చావఁబోవువానిచెవిలోఁ జెప్పుమంత్రము
కర్ణము. స. చెవి, కన్నము, చుక్కాని
కర్ణలత. స. చెవితమ్మె
కర్ణవేష్టనము. స. కుండలము, పోఁగులు
కర్ణాకర్ణి. స. వినికివరుస
కర్ణాటకము }
కర్ణాటము } స. కన్నడదేశము, కన్నడ భాష
కర్ణిక. స. చెవికమ్మ, తొండముచివర, తామరదుద్దు, చేతినడిమివ్రేలు, చెవిలకాఁకు
కర్ణికారము. స. కొండగోఁగు
కర్ణీరథము. స. పిల్లలాడుకొనుబండి
కర్ణుఁడు. స. కుంతియొక్క మొదటికొడుకు
కర్ణేజపుఁడు. స. కొండెకాఁడు
కర్త. స. బ్రహ్మ, చేయువాఁడు, అధికారి, ప్రభువు
కర్తనము. స. కత్తిరించుట, కోయుట, రాట్నమువడుకుట
కర్తము. స రంధ్రము
కర్తరి. స. కత్తెర, భరణి మూఁడునాలుగు పాదములయందును, కృత్తిక నాలుగు పాదములయందును, రోహిణి మొదటి పాదమందును, సూర్యుఁ డుండుకాలము

కర్తరీముఖము. స. అభినయహస్తవిశేషము
కర్తలాణము. స. ఒకవిధమగు గుఱ్ఱము, కత్తలాని
కర్తవ్యము. స. చేయఁదగినది
కర్తారి. స. కత్తెరవంగచెట్టు
కర్తృకము. స. చేయుట, పని
కర్తృత్వము. స. చేయునధికారము
కర్దమము. స. అడుసు
కర్పటము. స. వస్త్రము
కర్పరము. స. తలపుఱ్ఱె, భిక్షాపాత్రము, పెద్దకాఁగు, శస్త్రభేదము, పెనము, వెన్నెముక, మరక
కర్పరాలము. స. కొండగోనుగుచెట్టు
కర్పరి. స. మ్రానిపసుపున వండిన అంజన విశేషము
కర్పాసము. స. ప్రత్తిచెట్టు
కర్పూరగంధి. స. కప్పురగంది
కర్పూరము. స. కప్పురము
కర్బుర. స. కలిగొట్టుచెట్టు
కర్బురము. స. నీరు, బంగారము, పాపము, చిత్రవర్ణము, చిత్రవర్ణముగలది
కర్బురుఁడు. స. రాక్షసుఁడు
కర్మ. స. పని, విధాయకకృత్యము, మత విషయికమగుకార్యాచరణము, కర్మఫలము, దురదృష్టము, వ్యాకరణమునఁ గ్రియాఫలమును బొందునది
కర్మంది. స. సన్యాసి
కర్మకరుఁడు. స. పనివాఁడు
కర్మకారుఁడు. స. కమ్మరవాఁడు, వెట్టికిఁ బనిఁజేయువాఁడు
కర్మఠుఁడు. స. సెలవేరుదాఁక నొకపనిఁ జేయువాఁడు, కర్మమందు దాసక్తికలవాఁడు
కర్మణ్యా. స. కూలి, జీతము
కర్మము. స. పని, కారకవిశేషము, షట్కర్మములు
కర్మయుగము. స. కలియుగము
కర్మసాక్షి. స. సూర్యుఁడు
కర్మాంతరము. స. అపరకర్మము
కర్మారము. స. వెదురు
కర్మారుఁడు. స. కమ్మరవాఁడు
కర్మి. స కర్మముచేయువాఁడు
కర్మిష్ఠుఁడు. స. పనిలో తెలివిగలవాఁడు
కర్మేంద్రియములు. స. చేతులు కాళ్ళు మొదలయిన యింద్రియములు
కర్వలి. దే. కరువలి, గాలి
కర్షకుఁడు. స. ఈడ్చువాఁడు, దున్నుకొని బ్రతుకువాఁడు
కర్షణము. స. ఈడ్చుట, దున్నుట, ఒరయుట
కర్షణి. స. జారస్త్రీ
కర్షఫలము. స. తాండ్రచెట్టు
కర్షము. స. ఇరువది చిన్నములయెత్తు, ఒరయిక
కర్షితము. స. ఈడువఁబడినది, దున్నఁబడినది, ఒరయఁబడినది
కర్షువు. స. కాలువ, పిడకనిప్పు
కర్సనము. త. కరిసనము, కృషి
కఱ. త. నలుపు, మఱక
కఱకంఠుఁడు. గ్రా. శివుఁడు, గరళకంఠుఁడు
కఱకరి. త. కరినుఁడు
కఱకఱ. దే. తఱుఁగుట, ప్రొద్దుపోడుచేట లోనగువానియందగు ననుకరణము
కఱకఱి. దే. బాధ
కఱకు. త. కారిన్యము, కఠినము
కఱకుగిలు. త. బిరుసగు

కఱకట్లు దే. కట్టుకట్టు, ఇనుపసలాకయందు గ్రుచ్చికాల్చెడు మాంసఖండము
కఱకుదుమ్ము. దే. ఇసుక
కఱకులు. త. పరుషవచనములు
కఱచే. దే. అభ్యసించే, కాటుచేయు
కఱటి. దే. వంచకుఁడు, దుర్జనుఁడు
కఱత. త. దుశ్చేష్ట
కఱతలాఁడు. త. దుశ్చేష్టుఁడు
కఱద. త. బుద్ధి, కోరిక
కఱదూపము. త. గృహధూమము, పొగ చూరినదూగర
కఱపు. దే. బోధించే, దుర్బోధన
కఱవాడు. దే. ఎండినచేప
కఱవు. దే. క్షామము, పూరియిండ్లుకప్పు నపుడు ఏర్పఱచేకొనుకొంత ప్రదేశము
కఱి. త. నల్లనిది, పశుమోవి, ఇంద్రుఁడు
కఱిపక్కము. త. కృష్ణపక్షము
కఱియ. త. కృష్ణవర్ణము
కఱివేము. దే. కఱివేపాకుచెట్టు, కాలశాకము
కఱివేలుపు. దే. కృష్ణుఁడు
కఱివేల్పురిక్క. దే. శ్రవణనక్షత్రము
కఱుకు. దే. రాచే, శౌర్యము, మందాకు మాడ్చిరాచినపొడి, తీక్ష్ణము
కఱుకట్లు. దే. కట్టుకట్లు, ఇనుప సలాక యందు గ్రుచ్చికాల్చెడు మాంసపు ముక్క
కఱుకోల. దే. వాతవేయు ఇనుపకమ్మి
కఱుదు. త. నేర్పు
కఱుదులాఁడు. త. నేర్పరి
కఱ్ఱు. దే. కొయ్య
కఱ్ఱు. త. నలుపు, మఱక
కఱ్ఱుకట్లు. దే. కఱకట్లు
కఱ్ఱుమడ. దే. త్రవ్వుటకుపయోగించు పని [ముట్టు

కఱ్ఱి. త. అర్జునుఁడు, నల్లనివాఁడు
కఱ్ఱు. దే. నాఁగటిదుంపయందువేసి దున్ను నది
కఱ్ఱుకట్లు. దే. కఱకట్లు
కల. దే. స్వప్నము
కల. స. ముప్పదికాష్ఠలకాలము, చంద్రునిలో పదునాఱవభాగము, భాగము, అవ్యక్తమధురము, శిల్పము, లావణ్యము, రేతస్సు, మొదలిసొమ్ముపడ్డి
కలంక, కలంకు } త. కలుషము, చిహ్నము
కలంకము. స. గుఱుతు, నింద, ఇనుపచిట్టెము
కలంకారి. దే. వ్రాఁతపనివస్త్రము
కలంజము. స. గంజాయి
కలంబము. స. బాణము, కూరనార, కలహము
కలంబి. స. తీఁగబచ్చలి
కలఁక. దే. కలఁగుట నేత్రరోగము
కలఁకఁబాఱు. దే. కలఁతపడు
కలఁకపాటు. దే, కలఁతపడుట
కలఁకు. త. స్థానము, కళ్ళము, యుద్ధము, కలనుయొక్కరూపాంతరము
కలఁకువ. దే. కలఁత
కలఁగఁబడు. దే. కలఁగు, సంక్షోభించే
కలఁగఁబాఱు. దే. కలఁగు
కలఁగు. దే. కలఁకఁబాఱు, కలఁతపడు
కలఁచియాడు. దే. కలంచే
కలఁచే. దే. కలఁగఁజేయు
కలఁత. దే. క్షోభము
కలఁతపడు. దే. కలఁగు, సంక్షోభించే
కలకంఠము. స. అవ్యక్తమధురధ్వని, పావురము, కోకిల, హంస

కలకండ. దే. పటికబెల్లము, చక్కెర
కలకల. దే. నవ్వుటయందగు ధ్వన్యనుకరణము
కలకలము. స. గుంపునపుట్టిన పెద్దధ్వని
కలకాలము. దే. ఎల్లప్పుడు
కలగర. దే. గుంటకలగర
కలగలపు, కలగల్పు } దే కలుపుఁగోలుతనము, రెండుమూఁడు దినుసులుగలసినది
కలగుండు. దే. కలఁత, క్షోభము
కలగుండుగొను. దే. కలఁగు
కలగుండుపడు. దే. కలఁగు
కలగుండువెట్టు. దే. కలఁచు
కలగూర. దే. పెక్కుదినుసులు గలిసినకూర
కలగొను. దే. కలఁగు, వ్యాపించు
కలజువ్వి. దే. కందరాలవృక్షము
కలతెఱఁగు. దే. నిజము, ఉన్నరీతి
కలధౌతము. స. వెండి, బంగారు
కలధ్వని. స. కోకిల, అవ్యక్తమధురధ్వని
కలన, కలనము } స. ఎఱుఁగుట, పొందుట, చేయుట
కలను. త. కళ్లము, స్థానము, యుద్ధము
కలప. దే. ఇల్లుగట్టుట కుపయోగించెడు కఱ్ఱలు, నాఁగటిసామాను
కలపకట్టియ. త. వ్రాసెడుకలము
కలపడము. దే. ఒకటితోనొకటికలియుట
కలపతాల్పు. దే. బలరాముఁడు, శూద్రుఁడు
కలపనగంప. త. కలహశీలుఁడు
కలపనఁబిండి. దే. క్షోభము
కలపము. దే. కలపుట, పరిమళద్రవ్యములను గలిపిన చందనము
కలపు. దే. కలయఁజేయు, కలపుట

కలబంద. దే. ఒకానొకమందుచెట్టు
కలభము. స. ఏనుఁగుగున్న
కలమము. స. వ్రాసెడుకలము, వరిపైరు
కలమరి. దే. ఓడయెక్కిపోవువాఁడు
కలము. దే. ఓడ, పండ్రెండుతూములపరిమాణము
కలము. త. వ్రాసెడుకలము, లేఖిని
కలము. స. రేతస్సు
కలముఁడు. స. దొంగ
కలయ. దే. అంతట
కలయంపి. దే. దుమ్మడగుటకైచల్లెడు నీరు, పేఁడనీరు, కలాపి
కలయఁబడు. దే. కలయు
కలయిక. దే. సంగమము, రతి, కలిసికొనుట
కలయు. దే. కూడు, చేరు
కలరవము. స. పావురము
కలరు. దే. కలవారు
కలరూపు. దే. యాథార్థ్యము
కలలము. స. గర్భపిండము, మావి
కలవ. దే. కలసినది, కలయుట
కలవంటకము. దే. చిత్రాన్నము
కలవడము. దే. పేడనీళ్లు
కలవడు దే. కలయు
కలవరపడు. దే. కలఁతపడు
కలవరపోవు. దే. కలవరపడు
కలవరము. దే. కలఁత, చింత
కలవరించు. దే. మైమఱచిమాటాడు
కలవరింత. దే. మైమఱచినమాట, స్వప్నభాషణము
కలవాఁడు. దే. ఆఢ్యుఁడు, ధనవంతుఁడు, శక్తుఁడు
కలవింకము. స. ఊరఁబిచ్చిక
కలశము. స. కుండ, జాడీ, కవ్వము, గోపురముమీఁది శిఖరము

కలశాబ్ధి. స. పాలసముద్రము
కలశి. స. పెరుఁగుజిలికెడు కుండ
కలహంస } స. ధూమ్ర వర్ణములయిన
కలహంసము } ముక్కుకాళ్లు ఱెక్కలు
గల హంస, రాజహంస, రాజశ్రేష్ఠుఁడు
కలహకంటి. దే. పోట్లాడు స్వభావముగల యాఁడుది, (కలహమందు కన్నుగలది)
కలహకంఠి. స. పోట్లాడు స్వభావముగల యాఁడుది (కలహము కంఠమందు అనఁగా మాటయందుఁ గలది)
కలహము. స. పోట్లాట, యుద్ధము
కలహాంతరిత. స. ముందుకోపముచేతఁ బ్రియునివిడిచిపెట్టి వెనుక విచారపడెడు నాయిక
కలహాశనుఁడు. స. నారదుఁడు
కలహించు. స. జగడమాడు
కలాచి. స. తమ్మపడిగము
కలాదుఁడు. స. అగసాలెవాఁడు, చంద్రుఁడు
కలాపకము. స. ఏనుఁగు మెడసంకెల
కలాపన. దే. కలఁత
కలాపము. దే. కలఁత
కలాపము. స. ఇరువదియైదు పేటలుఁగల స్త్రీల యొడ్డాణము, నెమలిపురి, అమ్ముల పొది, భూషణము, సమూహము
కలాపి. దే. కలయంపి
కలాపి. స. నెమలి, జువ్విచెట్టు
కలాయము. స గుండ్రనిసెనగలు
కలి. దే. పులియఁబెట్టిన కడుగునీరు
కలి. స. కశ్మలము, జగడము, ఒకయుగము
కలిక. స. మొగ్గ, జ్వాల, కశ్మలము
కలికము. దే. కంటికి వేసెడుమందు
కలికారము. స. ఒకానొకపక్షి, నెమలి యడుగుచెట్టు
కలికి. దే మనోజ్ఞురాలగునాఁడుది, స్త్రీ, సుందరము
కలికితనము. దే. మనోహరత్వము
కలిగొట్టు. దే. పాటలవృక్షము
కలితనము. దే. సామర్థ్యము
కలితము. స. పొందఁబడినది, ఎఱుఁగఁబడినది, మనోహరము, పట్టుకొనఁబడినది, పగిలినది, కలుపఁబడినది, వేఱుచేయఁబడినది, కూడుకొన్నది
కలిద్రుమము. స. తాండ్రచెట్టు
కలిమము. దే. మాంసము
కలిమారకము. స. నెమలియడుగుచెట్టు
కలిమి } దే. కలుగుట, సంపద
కల్మి }
కలిమిచెలి. దే. లక్ష్మి
కలిమిదండుగ. దే. నేరములేకున్నను ధనవంతునియొద్ద రాజేపుచ్చుకొనెడు ధనము, వచ్చుబడి, పన్ను
కలియఁబడు. దే. మీఁదఁబడు
కలియఁబెట్టు. దే. కలుపు
కలియు. దే. పొందు, అంటు, కవయు
కలిలము. స. ఎఱుఁగరానిది, చొరరానిది
కలివె. దే. కరమర్దవృక్షము
కలీయము. స. కస్తీము
కలు. దే. బండిచక్రము, ఱాయి
కలు } త. మద్యము
కల్లు }
కలుఁగానుగు. దే. కలుక్రాంతవృక్షము
కలుఁగు. దే. బొక్క, గుహ

కలుఁజే. దే. చెఱువులోనగువాని నీళ్లు పోవుటకు ఱాతితోఁ గట్టినమార్గము

కలుక్కు. దే. మనస్సునొచ్చుటయం దగు ననుకరణము

కలుగచ్చె. దే. ఒకదినుసుగచ్చ

కలుగు, కల్గు. దే. అగు, ఉండు, ఓపు, పుట్టు, కూడు, పొందు

కలుచే. త. దోషము, కలఁత, క్రోధము

కలుచేపడు. త. కలఁతపడు

కలుపు. దే. కలియఁజేయు, పైరులోని కసవులోనగునది, పెరుఁగు

కలుపుఁగోలు, కల్పుఁగోలు. దే. అభేదము

కలుపుఁగోలుతనము. దే. అభిన్నత్వము

కలుము. దే. కలుషగంధము

కలువ. త. ఒకానొక జలపుష్పము

కలువకంటి. దే. కలువరేకులవంటి కన్నులు గలయాఁడుది, ఆఁడుది

కలువడము. త. ధ్వజస్తంభమునకు వ్రేలాడఁ గట్టు పూదండ

కలువము. దే. మందునూఱెడు ఱాయి

కలువరాయఁడు. త. చంద్రుఁడు

కలువఱేకు. దే. కలువపూఱేకు

కలువఱేకులు. దే. పిఱుఁదులమీఁది నఖక్షతములు

కలువలదాయ. త. సూర్యుఁడు

కలువవిందు. దే. చంద్రుఁడు

కలువు. దే కలఁగు

కలుషము. స. పాపము, దున్నపోతు, కలఁకఁబాఱినది

కలుషించు. స. కలఁకఁబాఱు

కలుసుఁగూర. దే. అనుకుగావండిన కూర,

కల్కము. స. కపటము, పాపము, మడ్డి, మలము, కషాయము

కల్కి. దే. కలికి

కల్కి. స. విష్ణుని పదియవ యవతారము

కల్పన. స. ఆయిత్తము సేయుటకై యేనుఁగునకుఁ గట్టిన నిడుత్రాడు, ఏర్పాటు, అలంకరించుట, చేయుట, వాక్యరచన, లేనిది కలుగఁజేయుట, తలంపు, యుక్తి

కల్పనము. స. రచన, ఏర్పాటు

కల్పము. స. బ్రహ్మదినము, న్యాయము, ప్రళయము, శాస్త్రము, సమానమైన వస్తువు, వ్రతకల్పము, కల్పము, శక్యమైనది, తగినది, బలముగలది, నిబంధనము, నిశ్చయము, పద్ధతి, వేయియుగములు, చికిత్స, వేదాంగములలోనొకటి

కల్పవృక్షము. స. కోరినవస్తువులనిచ్చెడు దేవవృక్షము

కల్పాంతము. స. ప్రళయము

కల్పించు. స. కలిగించు, రచించు

కల్పితము. స. కల్పింపఁబడినది

కల్మషము. స. పాపము, నలుపు, నల్లనిది

కల్మాషము. స. చిత్రవర్ణము, నలుపు, నల్లనిది

కల్య. స. మద్యము

కల్యపాలుఁడు. స. కల్లుగీఁచువాఁడు

కల్యము. స. వేకువ, చెవిటిమూఁగ, నేర్పరి, మంచిమాట, రోగములేనిది, సంపాదింపఁబడినది, కల్లు

కల్యవర్తము. స. ప్రాతర్భోజనము

కల్యాణము. స. శుభము, చొక్కపు బంగారు, పెండ్లి

కల్ల. దే. అసత్యము, తప్పు, మోసము, కరినపుమాట, కంచె
కల్లచ్చు. దే. ఒరగల్లు, మూస
కల్లత. స. చెవుడు, అస్పష్టత
కల్లతనము. దే. చెడ్డనడత, వంచనత్వము ములు
కల్లము. స. చెవుడుగలది
కల్లము. దే. మల్లబంధవిశేషము, పాన్పు
కల్లరి. దే. అసత్యము చెప్పువాఁడు, దుష్టుఁడు, వంచకుఁడు, తప్పు చేసినవాఁడు
కల్లరీఁడు. దే. కల్లరి
కల్లరుజే. దే. మత్స్యవిశేషము
కల్లు. దే. కన్ను, బండికన్ను, ఱాయి
కల్లు. త. మద్యము
కల్లుపెంట. దే. కల్లమ్మెడుచోటు
కల్లువడు. దే. స్తంభించు
కల్లెలుక. దే. పొలములోని ఎలుక
కల్లెడు. దే. పక్షివిశేషము
కల్లేఱు. దే. సెలయేఱు
కల్లోలము. స. పెద్దయల, సంతోషము, దుఃఖము
కల్లోలవతి. స. నది
కల్లోలిని. స. నది
కల్లోలుఁడు. స. శత్రువు
కల్వ. త. కలువ
కల్వము. దే. కలువము
కల్హారము. స. ఇంచుకయెఱుపును డెలుపునుగలిగి, మిక్కిలి పరిమళముగలకలువ
కవ. దే. జేత, యుగళము
కవచము. స. బొందలము, తప్పెట
కవట. దే. పెద్దకొమ్మ, లేఁత
కవడె. దే. వాద్యవిశేషము
కవణకాఁడు. దే. మల్లగమనమును డెలిసినవాఁడు
కవణము. త. గుఱ్ఱములకు వేయుసాహారము
కవనము. స. కవిత్వము, నీళ్లు
కవను. దే. గడ్డి
కవయు. దే. కలియు, సంభోగించు
కవలము. స. నోరుపట్టఁదగిన అన్నపుముద్ద
కవలవారు. దే. యమళశిశువులు
కవలితము. స. తినఁబడినది, మ్రింగఁబడినది
కవలు. దే. వేదపారసంకేతము, కుశలవులు, నకుల సహదేవులు
కవలులు. దే. పాచికలు
కవాటము. స. తలుపు
కవి. స. కఠ్లెము, కవిత్వము చెప్పువాఁడు, పండితుఁడు, శుక్రుఁడు, వాల్మీకి
కవించు. దే. కవియించు, కవియఁజేయు
కవిక. స. కళ్లెము
కవిచేయు. దే. కవియు, వ్యాపించు, సహాగమనముచేయు
కవిత. స. కవిత్వము, కావ్యము
కవిత్వము. స. కవి చెప్పిన పద్యాదికము
కవియు. దే. పర్వు, వ్యాపించు
కవియుఁడించు. దే. కవియు
కవిరి. త. కాఁచు; అనఁగా పోకచెక్కల మడ్డి
కవిల. త. కపిలవర్ణము
కవిలియ. దే. కవిలె
కవిలె. దే. లెక్కవ్రాయు తాటాకులపుస్తకము
కవోష్ణము. స. కొంచెమువేఁడి
కవ్యము. స. పితృదేవతలకీయఁదగిన యన్నము
కవ్యవాహనుఁడు. స. అగ్నిహోత్రుఁడు

కవ్వడి. దే. రెండుచేతుల వడిగలవాఁడు, అర్జునుఁడు
కవ్వపుఁగొండ. దే. మంథాద్రి
కవ్వము. దే. పెరుఁగుఁజిలికెడుసాధనము
కవ్వు. దే. కబళించు, అపహరించు
కశ. స. చేబుకు, కొరడా
కశిపువు. స. అన్నవస్త్రములు, పఱుపు
కశేరుక. స. వెన్నెముక
కశ్మలము. స. మూర్ఛ, మలినము
కశ్యము. స. మద్యము, గుఱ్ఱపునడుము
కషణము. స. ఒరయిక
కషము. స. ఒరగల్లు, సాన
కషాయము. స. ఒగరు, ఔషధరసము, చందనాదులపూఁత, ఎఱ్ఱనిది, వాసన గలది
కషాయిగ. స. నీరుదోమ
కషితము. స. హాని చేయఁబడినది
కషుఁడు. స. సానపెట్టుట మొదలగు పనులచే జీవించెడు నొకనికృష్టపుజాతి వాఁడు
కష్టపడు. దే. దుఃఖపడు, శ్రమపడు
కష్టపాటు. దే. కష్టపడుట
కష్టము. స చెడ్డ, హీనస్థితి, దుఃఖము, బాధ, శ్రమము, పాపము, ప్రయత్నము, అశక్యము, హానికర మగునది, దుఃఖము కలది
కసటు. త. పాపము, మాలిన్యము
కసమస. దే. తొట్రుపాటు
కసరు. దే. చలించు, కోపించు, కోపము, వానగాలి, సిగ్గు, తిట్టు
కసపు. త. గడ్డి, ఇంటిపెంట
కసవుఁగుప్ప. దే. చీపురుతో నూడ్చి చేర్చిన పెంట, గడ్డివామి

కసాయి. దే. కటికవాఁడు
కసి. దే. కోపము, దురద, కోరిక, పచ్చి, లేఁత, అల్పము
కసింద. త. కాసమర్దవృక్షము
కసిడి. దే. అల్పము
కసిమసఁగు. దే. విజృంభించు, ఖండించు, చేఁపు
కసిమసి. దే. తొట్రుపాటు
కసిమిరి. దే. తీఁట
కసీసము. త. నల్లనిది
కసు. దే. లేఁత, పచ్చి
కసుఁగందు. దే లేఁతబిడ్డ, నలుపు
కసుగందు. దే. మిక్కిలి వాడు
కసుగందులు. దే. మిక్కిలి వాడుటలు
కసుగాయ. దే. లేఁతకాయ, కసురు
కసుగు. దే. నలఁగు, పులుము, బాధించు
కసుమాలము. త. మలినము, నీచము
కసురు. దే. లేఁతకాయ
కసెము. త. కషాయము, బురదనేల
కస్తి. దే. దుఃఖము, ఆపద
కస్తురి. త. కస్తూరి
కస్తురిపట్టియలు. దే. పుష్పవిశేషము, ధాన్యవిశేషము
కస్తురిపిల్లి. త. గంధమృగము
కస్తూరి. దే. కుక్కపేరు
కస్తూరి. స. కస్తురి, మృగమదము
కస్సెము త. బురదనేల, కషాయము
కహకహ. దే. యుద్ధమందు శూరుని కేక
కహారము. స. ఇంటినడిమి కంబము, నిట్రాడు
కహ్వము. స. కొంగ
కళ. దే. మూర్ఛ, రెమ్మ, నకారమంతమందు లేనిశబ్దము

కళ. స. ముప్పదికాష్ఠలకాలము, చంద్రుని లోపలపదునాఱవభాగము, భాగము, శిల్పము, విద్య, శోభ, స్త్రీరజస్సు, మొదలిసొమ్మువడ్డి
కళత్రము. స. పెండ్లాము, పిఱుఁదు, కోట
కళపెళ. దే. ఉడుకుటయందగు ననుకరణము
కళవరము. దే. మల్లబంధవిశేషము
కళవసము. దే. తోలు
కళవళపడు. దే. కలఁతపడు
కళవళపాటు. దే. కలఁతపాటు, తొట్రుపాటు
కళవళము. దే. కలఁత, తొట్రుపాటు
కళవళించు. దే. కలఁతపడు, తొట్రుపడు
కళాచిక. దే. తమ్మపడిగము
కళానిధి. స. చంద్రుఁడు
కళాయి. దే. సీలిమందుకాఁచెడు గంగాళము, ఇత్తడిపాత్రలు మొదలగువానికిఁ బూసెడు తగరపుఁబూఁత
కళావంతుఁడు. స. శిల్పి, నటుఁడు, మోసగాఁడు
కళావతి. స. కళలను దెలిసినయాఁడుది, వేశ్య, తుంబురుని వీణ
కళాసము. దే. తోలు
కళాసించు. దే. అలయు
కళింగ. స. ఆఁడుది
కళింగము. స. ఒకానొకదేశము, ఒకానొకపక్షి
కళుకు. దే. కాంతి, పొడి
కళేబరము. స. శరీరము, పీనుఁగు
కళ్యము. త. కల్లెము
కళ్ల. దే. శైత్యముచేత గట్టిపడిన యుమ్మి
కళ్లము. త. ధాన్యము నుఱిచెడుచోటు
కళ్లాము. త. కళ్లము
కళ్లియము. త. కళ్లెము
కళ్లెము. త. గుఱ్ఱమునోటఁ దగిలించి త్రిప్పుసాధనము

కా

కా. దే. కదా
కా. స. కాకియొక్క ధ్వని, కుత్సితమగు
కాంక్ష. స. కోరిక
కాంక్షించు. స. కోరు
కాంక్షితము. స. కోరఁబడినది
కాంచనము. స. బంగారు, ఉమ్మెత్త, సంపెగ
కాంచనము. త. కోవిదారవృక్షము
కాంచనారము. స. కోవిదారవృక్షము
కాంచని. స. పసుపు
కాంచి. స. మొలనూలు, ఒడ్డాణము, ఒకానొక పట్టణము
కాంచికము. స. పులియఁబెట్టినకడుగు
కాంచు. దే. చూచు, పొందు, బిడ్డనుకను, భాగ్యముఁ బొందు
కాంజికము. స. కలి, పులియఁబెట్టినకడుగు
కాండపటము. స. తెఱ
కాండపృష్ఠుఁడు. స. ఆయుధములచే బ్రదుకువాఁడు
కాండము. స. గ్రంథములోని నొకభాగము, సమూహము, ఉదకము, బాణము, ఆకుయొక్క ఈనె, కాఁడ, వరిపోఁచె, చెట్టుబోదె, గుఱ్ఱము, సమయము, ముండ్లదుబ్బు, దండము, ఏకాంతము
కాండీరుఁడు. స. బాణమునుధరించినవాఁడు
కాండేక్షువు. స. ములుగోలిమిడిచెట్టు
కాంద్ర. దే. ఒకానొక దినుసుగడ్డి
కాంద్రించు. దే. ఉమియుటలోకేసరించు, సకిలించునట్లు శబ్దించు
కాంద్రు. దే. పులికూఁతయొక్క ధ్వన్యనుకరణము

కాంత. స. కోరఁదగినయాఁడుది, ఆఁడుది, ప్రేంకణపుఁదీఁగ

కాంతము. స. ఇనుము, ఱాయి, మనోహరము

కాంతలకము. స. నందివృక్షము

కాంతారము. స. అడవి, పోరానిత్రోవ, తెలుపుకలసిన పచ్చిచెఱకు

కాంతాళపడు. దే. ఈర్ష్యపడు

కాంతాళము. దే. ఈర్ష్య, తాలిమిలేమి, కోపము

కాంతి. స. జిగి, శోభ, కోరిక

కాంతుఁడు. స. మగఁడు, చక్కనివాఁడు, ఒప్పిదము గలవాఁడు

కాందవికుఁడు. స. పిండివంటలు చేయువాఁడు

కాందిశీకుఁడు. స. భయముచేఁ బాఱెడువాఁడు

కాంపిల్యము. స. కంపిల్లవృక్షము

కాంబవము. స. శంఖసంబంధము

కాంబవికుఁడు. స. పూసలు మొదలగునవి చేసి యమ్మెడువాఁడు

కాంబళము. స. కంబళిచేతఁ గప్పఁబడినది

కాంబోది. దే. సస్యవిశేషము

కాంభోజము. స. ఒకానొక దేశము, కాంభోజదేశపు గుఱ్ఱము, పొన్నచెట్టు

కాంభోజి. స. ఒకానొకరాగము, కాఱుమినుము

కాంస్యకారుఁడు. స. కంచెరవాఁడు

కాంస్యము. స. కంచు, పానపాత్రము

కాఁక. దే. జ్వరము, తాపము, తపము, కోపము, వేఁడిమి

కాఁకర. త. కారవేల్లము, ఒకానొకతీఁగ

కాఁకరవత్తి. త. బాణసంచువిశేషము

కాఁకవెలుఁగు. దే. సూర్యుఁడు, ఉష్ణరశ్మి

కాఁగు. దే. తపించు. కోపపడు, పెద్దబాన

కాఁగుడు. దే తపించుట

కాఁచేర. త. కాసరచెట్టు

కాఁచి. త. కాకమాచివృక్షము

కాఁచు. దే. కాఁగఁజేయు, కవిరి

కాఁచువడియము. దే. కవిరియుండ

కాఁజేయు. దే. సాధించు, అపహరించు, వ్యయముచేయు

కాఁడ. త. తూరాకులోనగువాని కామ, తొడిమ

కాఁడి. దే. పులియఁబెట్టిన కడుగునీరు, బండిలోనగు వాని యుగము

కాఁడిగట్టు. దే. ఒకరొకరి నేలలకుహద్దుగా నేర్పఱచినకట్ట

కాఁడు. దే. ఒకానొక ప్రత్యయము, నాటు

కాఁదారి. దే. అర్ధరాత్రము

కాఁదారిమాఁదారి. దే. అర్ధరాత్రము

కాఁపడము. దే. నొప్పిగలచోట్లవేఁడివస్తువుతోఁగాఁచుట

కాఁపత. దే. కాఁపుది

కాఁపు. దే. కాఁపురము, గృహస్థుఁడు, సేద్యము చేయువాఁడు, శూద్రుఁడు

కాఁపుడు. దే. కాఁచుట

కాఁపురము. దే. నివాసము, సంసారము

కాఁపురించు. దే. కాఁపురముచేయు, వసించు

కాఁబట్టి. దే. కనుక

కాఁబట్టు. దే. కావలసియుండు

కాఁబడు. దే. అగు

కాఁబోలు. దే. ఔనేమో

కాక. దే. ఆశీరాద్యర్థముచు, తప్పయను నర్థమును దెలుపును

కాక. స. కాఁచిచెట్టు, కాకిదొండచెట్టు
కాకచించ. స. గురిజెచెట్టు
కాకజంఘ. స. కాకిదొండచెట్టు
కాకజంబుక. స. కాకినేరేడుచెట్టు
కాకతాళీయము. స. కాకివ్రాలఁగాఁ దాటి పండుపడినవిధమువంటిది, హఠాత్తుగా కలిగినది
కాకతిందుకము. స. కాకి తుమ్మికచెట్టు
కాకతుండఫల. స. కాకిదొండచెట్టు
కాకతుండము. స. అగరువు, వాద్యవిశేషము, బాణవిశేషము
కాకదంతపరీక్ష. స. పనికిమాలినపని
కాకనాసికము. స. కాకిదొండచెట్టు
కాకపక్షము. స. పిల్లజుట్టు
కాకపీలుకము. స. కారి తుమ్మికచెట్టు
కాకపుష్టము. స. కోవెల
కాకమల్లి. స. అడవి మల్లెమొక్క
కాకమాచి. స. కాఁచిచెట్టు
కాకము. స. కాకి, కాకుల సమూహము, అల్పము
కాకముద్గ. స. కాకిపెసర మొక్క
కాకరుహము. స. నువ్వులు
కాకరూకము. స. పిఱికి
కాకలము. స. కాగితము
కాకలి. స. సూక్ష్మమైన యవ్యక్తమధుర ధ్వని
కాకాంగి. స. కాకిదొండ
కాకాక్షిన్యాయము. స. కాకిచూపువలె రెండుప్రక్కలలో నేప్రక్కకైననొఱగుట
కాకాదు. దే. కాదు
కాకి. త. కాకము, అల్పము
కాకి. స. ఆఁడుకాకి, కాఁచిమొక్క

కాకికలువ. త. అల్లిపువ్వు
కాకిచిప్ప. దే నత్తగుల్ల
కాకిచెఱకు. దే. చెఱకువంటితృణవిశేషము
కాకిచెమ్మ. దే. మూర్ఛ
కాకిచోవు. దే. ఆకస్మికపుమృతి
కాకిణి. స. కర్షణమునందు నాల్గవపాలు, ఒకగవ్వ
కాకితీపు. దే. మూర్ఛావిశేషము
కాకితుమ్మికి. దే. నల్లతుమ్మికి
కాకిదొండ. త. అడవిదొండ
కాకిని. స. గవ్వ
కాకిబంగారు. దే. పీతాభ్రకము
కాకిఱెక్కలు. దే. ధాన్యవిశేషము
కాకిఱెల్లు. దే. తృణవిశేషము
కాకిసొమ్మ. త. కాకితీపు, మూర్ఛావిశేషము
కాకు. దే. గాసి, తిరస్కారము, వ్యర్థము, శూన్యము
కాకుఁడు. స. కాళ్లులేనివాఁడు
కాకుదము. స. దవుడ
కాకుస్నె. దే. నిశ్చయమును దెలుపును
కాకువు. స. శోకభయాదులచేఁ గలిగెడు ధ్వనివికారము
కాకృత్యము. స. అకార్యము, పశ్చాత్తాపము
కాకేందువు. స. కాకితుమ్మికిచెట్టు
కాకేమి. దే. కాకయేమి
కాకోత్పలము. స. కాకికలువ, అల్లిపువ్వు
కాకోదరము. స. పాము
కాకోదుంబరిక. స. కాకిమేడిచెట్టు
కాకోలము. స. విషభేదము, మాలకాకి
కాకోలుఁడు. స. కుమ్మరి
కాక్షము. స. ప్రక్కచూపు, కోపదృష్టి
కాక్షి. స. తొగరిచెట్టు, ఒకపరిమళద్రవ్యము

కాగడా. దే. చేతిదివ్వటి
కాగితము. త. కాకలము,పటనిర్మితపత్రము
కాచకారుఁడు. స. గాజుపనివాఁడు
కాచనకము. స. కాగితములను కట్టగాకట్టు దారము, లేక నాడా
కాచము. స. గాజుప్పు, గాజుపూస, కావడి, యుట్టి
కాచస్థాలి. స. కలిగొట్టుచెట్టు
కాచికోలు. దే. రక్షణము
కాచితము. స. ఉట్టియందుంచఁబడినది
కాచు. దే. కాయకాచు, ఎండకాయు, రక్షించు, ఎదురుచూచు, సహించు, కావలియుండు
కాజి. దే. ఒకానొకచెట్టు
కాటకము. దే. కఱవు
కాటా. దే. గొప్పబరువులను తూఁచుట కుపయోగించు త్రాసు [ముండువాఁడు
కాటికాఁపరి. దే. శ్మశానమందుఁ గాఁపుర
కాటిగాఁడు. దే. పక్షివిశేషము
కాటిపాపఁడు. దే. గొల్లవాఁడు
కాటిపాపలవాండ్రు. దే. హస్తలాఘవము చేయు ఆటవికజనులు
కాటిఱేఁడు. దే. శివుఁడు
కాటు. దే. కఱచుట, కఱచిన గాయము, మాఁడి యడుగంటుట
కాటుక. దే. అంజనము
కాటుకకొండ. దే. అంజనపర్వతము
కాటుకపట్టు. దే. నలుపుపాటు
కాటుకపిట్ట. దే. ఖంజరీటము
కాటుకఱాయి. దే. సౌవీరాంజనము
కాటులాడు. దే. కలహించు
కాటువోవు. దే. మాఁడియడుగంటు

కాట్రగడ. దే. కంపకోట, ఊరిచుట్టు వేయఁబడు కంచె
కాట్రేఁడు. దే. శివుఁడు
కాఠము. స. ఱాయి
కాడారంబము. దే. మెట్టవ్యవసాయము
కాడు. త. శ్మశానము, అడవి, నాశము
కాడుచేయు. త. నాశముచేయు
కాడుపడు. త. కలఁతపడు, కనఁబడకపోవు, నష్టమగు
కాడ్పడు. త. కాడుపడు
కాణము. దే. గుఱ్ఱపుమేఁత
కాణము. స కాకి
కాణయాచి } దే. చిరకాలవాసస్థానము
కాణాచి
కాణాదము. స. కణాదఋషిచే రచియింపఁ బడిన న్యాయశాస్త్రము
కాణుఁడు. స. ఒంటికంటివాఁడు
కాత. దే. తద్ధర్మార్థక క్రియలకు ఆశీరర్థము నందు వచ్చు ప్రత్యయము
కాతరుఁడు. స. భయశీలుఁడు
కాతర్యము. స. భయము, పిఱికితనము
కాతాళము. దే. కోపము
కాత్యాయని. స. పార్వతి, సగమువయస్సు చెల్లి యెఱ్ఱచీరఁ గట్టిన విధవ
కాథికుఁడు. స. కథలను జెప్పువాఁడు, లేక వ్రాయువాఁడు
కాదంబము. స. ధూమ్రవర్ణములైనముక్కు కాళ్లు ఱెక్కలుగల హంస, బాణము
కాదంబరి. స. మద్యము, ఒకానొకకావ్యము, ఆఁడుకోవెల, సరస్వతి, మదజలము
కాదంబిని. స. మేఘపంక్తి
కాదాచిత్కము. స. ఒకానొకప్పుడుకలుగునది

కాదే. దే. కదా
కాద్రవేయుఁడు. స కద్రువకొడుకు,పాము
కాన. దే. కనుక
కాన. త. అడవి
కానఁబట్టు. దే. కనఁబడు
కానకము. స. బంగారుతోఁ జేయఁబడినది
కాననము. స. అడవి, ఇల్లు
కాననివాఁడు. దే అంధుఁడు
కాని. దే. వికల్పమును దెలియఁజేయును
కాని. దే. అంగీకారమును దెలుపును
కాని. త. మూఁడుదమ్మిడీలు
కానిక. దే. కానుక
కానిపించు. దే. ప్రత్యక్షమగు, కనఁజేయు
కానీనుఁడు. స. కన్యకకొడుకు, వ్యాసుఁడు, కర్ణుఁడు
కాను. దే. నీళ్లుకలియని మజ్జిగ
కానుక. దే. కానిక, రాజదర్శనార్థము తెచ్చిన ద్రవ్యము
కానుగు. దే. ఒకానొకచెట్టు
కానుపు. దే. ప్రసవము, వీక్షణము
కాన్క. దే. కానుక
కాన్పించు, కానిపించు } దే. కన్పట్టు, అగపఱచు
కాపంతము. దే. కుక్కను గట్టెడికొయ్య
కాపటికము. స. కపటముకలది
కాపటికుఁడు. స. కపటముగలవాఁడు, మోసము చేయువాఁడు, స్తోత్రము చేయువాఁడు, విద్యార్థి
కాపట్యము. స. కపటము
కాపథము. స. కుచ్చితపుత్రోవ, నీటి వట్టి వేరు

కాపరి. దే. రక్షకుఁడు
కాపాడు. దే. రక్షించు
కాపాలికత్వము. స. క్రౌర్యము
కాపాలికుఁడు. స. ఒకశైవ మతస్థుఁడు, మనుష్య పుఱ్ఱెలను దండగా వేసికొని తిరుగువాఁడు
కాపికము. స. కోఁతివంటిది
కాపిలము స. సాంఖ్యశాస్త్రము
కాపిశము, కాపిశాయనము } స. కల్లు
కాపిశేయము. స. పిశాచము
కాపు. దే. కాయలుకాచుట, రక్షించుట
కాపుగడ. దే. రక్షణము
కాపురుషుఁడు. స. కుత్సితపురుషుఁడు
కాపేయము. దే. కృపణత, లోభితనము
కాపేయము. స. కపిస్వభావము, కోఁతిచేష్ట
కాపోతము. స. కపోతముల సమూహము
కాప్యకారము. స. మనస్సునఁబాపముంచి మాటాడుట, చేసినపాపమును ఒప్పుకొనుట
కాప్యకారుఁడు. స. పశ్చాత్తాపముగలవాఁడు
కామ. దే. తామర లోనగువానికాఁడ, గొడుగు లోనగువానిదండము, మగగుఱి, కనుమొన
కామంచి. త. కామంచిగడ్డి
కామంజిక. స. కామంచిగడ్డి
కామకూటము. స. వేశ్యాస్నేహము
కామకృతము. స. మనఃస్ఫూర్తిగా చేసినపని
కామకేళి. స. సురతము
కామదేవుఁడు. స. మన్మథుఁడు

కామధేనువు. స. కోరినవస్తువులిచ్చెడు వేల్పుటావు
కామన. స. ఇచ్ఛె
కామనము. స. ఇచ్ఛెగలది, చెక్కనిది, అశోకవృక్షము, కోరిక
కామనుఁడు. స. ఇచ్ఛెగలవాఁడు, చక్కని వాఁడు
కామపాలుఁడు. స. బలరాముఁడు
కామభోగము. స. సంభోగము
కామము. స. ఇచ్ఛె, కోరిక, రేతస్సు, మోహము, ఇచ్ఛవచ్చినట్టి, ప్రేమ, సంభోగేచ్ఛ
కామయిత. స. కాముకుఁడు
కామరూపి. స. తనకిష్టమువచ్చినరూపమును బొందువాఁడు
కామలము. స. మరుభూమి, పైత్యరోగము, విషయేచ్ఛగలది, వసంతఋతువు
కామలుఁడు. స. కాముకుఁడు
కామవాదము. స. ఇష్టమువచ్చినట్లుమాటాడుట
కామశాస్త్రము. స. రతిశాస్త్రము
కామాంకుశము. స. గోరు, కామమును వృద్ధిపఱచు మందు
కామాంగము. స. మామిడిచెట్టు
కామాటము. త. మోటపని
కామాటి. త. మోటపనిచేయువాఁడు
కామాల. త. రోగవిశేషము
కామాలి. స. కామాలరోగము గలవాఁడు
కామి. స. కాముకుఁడు, పావురము, ఇచ్ఛ
కామికము. స. కోరఁబడినది, కోరిక
కామిని. స. ఆఁడుది, ఆడుపావురము
కాముఁడు. స. మన్మథుఁడు
కాముకము. స. ఇచ్ఛెగలది
కాముకి. స. కామముగల ఆఁడుది
కాముకుఁడు. స. ఇచ్ఛెగలవాఁడు
కామ్య. స. కోరిక, ప్రార్థన
కామ్యము. స. కోరఁదగినది, మనోహరమైనది
కాయ. దే. చెట్టునఁగాచెడు కాయ, చేతులయందుఁ గాచెడుకాయ, నేత్ర రోగ విశేషము, వీణసొరకాయ, జూదము నందలిపాచిక, కందులు లోనగువాని పైతోలు
కాయకంటి. దే. కుబేరుఁడు
కాయకన్ను. దే. కాయకాచినకన్ను
కాయకము. దే. జీవనము
కాయజలము. స. మూత్రము
కాయజుఁడు. స. మన్మథుఁడు
కాయదండము. స. శరీరమును స్వాధీనము చేసికొనుట
కాయధాన్యములు. దే. పెసలు, కందులు మొదలగునవి
కాయమానము. స. పందిరి, గడ్డిగుడిసె
కాయము. దే. బాలెంతకిచ్చెడు మందు
కాయము. స. శరీరము, సమూహము
కాయస్థ. స. ఉసిరికచెట్టు, కరకచెట్టు
కాయస్థుఁడు. స. కరణమువాఁడు, పరమాత్మ
కాయక } కాయిక } దే. నానాఁటివడ్డి, శరీరసంబంధమైనది
కాయు. త. ఎండ, వెన్నెల, ప్రకాశించు
కాయువు } కాయ్వు } దే. అనురాగము
కార. స. చెరసాల, దూతిక
కారండవము. స. ఒకానొకపక్షి

కారంధమి. స. కంచుపనివాఁడు
కారంభ. స. ప్రేంకణపుతీఁగ
కారకము. స. చేయునది
కారకము. దే. కాఁక, వేఁడి
కారగ్గి. త. దావానలము
కారడుగు. త. రెండవకారు, అల్పధాన్యము
కారణ. స. యాతన
కారణము. స. హేతువు, పనిముట్టు, ఉద్దేశము, సాధనము, పని, వధము, తండ్రి
కారణికుఁడు. స. పరీక్షకుఁడు
కారపుఁజెక్క. త. ద్రాక్షత్వక్కు
కారపుఁబదుగు. దే. గట్టినూలిపదుగు
కారము. త. షడ్రసములలో నొకటి, కటువు, చేవుదు, బిడ్డలకుఁ బోసెడు మందు
కారము. స. కష్టము, యత్నము, నిశ్చయము, వధము
కారయిత. స. చేయించువాఁడు
కారవము. స కాకి
కారవి. స. ఇంగువమ్రాను, నల్లజీలకఱ్ఱ
కారవేల్లము. స. కాఁకరతీఁగ
కారాకు. దే. పండుటాకు
కారాకూలము. దే. కలఁగినది
కారాగృహము. స. చెఱసాల
కారాట. దే. వ్యాపనము
కారించు. స. బాధించు
కారిక. స. సూత్రాదివివరణశ్లోకము, యాతన
కారికము. దే. చేలువచేయని క్రొత్తవస్త్రము
కారిజెము. త. కడుపులో నీరుతిత్తి క్రింద నుండెడు మాంసఖండ విశేషము
కారిత. స. అప్పు తీసికొన్నవాఁడు తన యక్కఱకొలఁదిని తానుగా నేర్పఱచుకొన్నవడ్డి, ఒడఁబాటువడ్డి
కారీషము. స. కరీషముల (పిఱుపిడకల) సమూహము
కారు. దే. అడవి,ఎండకాలమందుఁ జల్లెడు వరిధాన్యము, ముదిమి, నసచేవుఁడు
కారు. త. కాలము, వర్షాకాలము, జ్యేష్ఠమాసము మొదలు నాలుగేసి నెలల కాలము, నలుపు
కారుకొను. దే. కల్లఁబాఱు
కారుకొమ్ముమెకము. దే. దుప్పి
కారుకొఱ్ఱి } త. కాకోలివృక్షము
కారుకొల్లి }
కారుకోడి. దే. అడవికోడి
కారుచిచ్చు. దే. దావానలము
కారుచు } దే. కారించు, కాఱఁజేయు
కార్చు }
కారుణికుఁడు. స. కనికరముగలవాఁడు
కారుణ్యము. స. దయ, కనికరము
కారునూవు. దే. జెర్తిలపు మొక్క
కారుపెసర. దే. ముద్గపర్ణి మొక్క
కారుపోఁక. దే. శైలపూగము
కారుపోతు. దే. అడవిదున్న
కారుబుడమ. దే. తీవ్రగంధపుమొక్క
కారుమునగ. దే. వనశిగ్రువృక్షము
కారువు. స. విశ్వకర్మ, శిల్పి, చేయువాఁడు
కారూరు. దే. అడవిపల్లె
కారె. త. క్షారతృణము
కారెము. దే. మళ్లకునీళ్లుతోడెడు తాటిదోనె
కారెలకి. దే. ఏలాపర్ణి మొక్క
కారోత్తమము. స. కల్లుతేట

కార్కరకము. స. పాలసురుగు
కార్కశ్యము. స. కఱకుఁదనము, కాఠిన్యము
కార్కొను. దే. నల్లఁబాఱు, సందడించు
కార్చిచ్చు. దే. కారుచిచ్చు
కార్ణము. స. చెవిలోని గులిమి, పోఁగులు
కార్తయుగము. స. కృతయుగసంబంధమైనవి
కార్తస్వరము. స. బంగారము
కార్తాంతికుఁడు. స. జ్యోస్యుఁడు
కార్తికము } స. ఒకానొక నెల
కార్తికికము }
కార్తికేయుఁడు. స. కుమారస్వామి
కార్తె. త. కృత్తికానక్షత్రము, సూర్యుఁడుండు నక్షత్రము
కార్పటికుఁడు. స. కోమటి, తీర్థము మోసికొనిపోయెడి బాటసారి
కార్పణ్యము. స. కృపణత్వము, లోభితనము, దారిద్ర్యము, దుస్థితి, జాలి
కార్పాసము. స. నూలిబట్ట, ప్రత్తి
కార్పాసి. స. ప్రత్తిచెట్టు
కార్పాసికము. స. దూదితో చేయఁబడినది
కార్మణము. స. మూలికచేతఁ జేసెడి యుచ్చాటనాదిక్రియ, చిల్లింగి, నెఱవేఱు దాఁకఁ బనిచేయునది
కార్మికము. స. పనిగలది
కార్ముఁడు. స. కర్మశీలుఁడు
కార్ముకము. స. విల్లు, వెదురు, పనియందు [నేర్పరి
కార్యదర్శి. స. పని నిర్వహించువాఁడు
కార్యము. స. పని, హేతువు, సంగతి, విధాయకకృత్యము, మతసంబంధమగు కర్మము, అవసరము, వివాదము, వ్యాజ్యము, ఫలము

కార్శ్యము. స. చిక్కుట, కృశించుట
కార్ష్ణము. స. కృష్ణసంబంధమైనవి
కార్ష్ణ్యము. స. నలుపు
కార్షాపణము } స. కర్షమెత్తు వెండిచే
కార్షికము } చేయఁబడిన టంకము
కార్షుఁడు. స. దున్నుకొని బ్రదుకువాఁడు
కార్ష్యము. స. మద్దిచెట్టు
కాఱియ. త. యాతన, బాధ
కాఱియపడు. త. యాతనపడు
కాఱియపెట్టు. త. యాతనపఱచు
కాఱు. దే. స్రవించు, రాలు, అజ్ఞానము కల్గు, అగసాలెవాని పనిముట్టు, పరుషవచనము, దట్టము, వ్యర్థవచనము
కాఱుకొను. దే. సందడించు
కాఱులు. దే. అనృతవచనములు
కాఱొడ్డెము. దే. పరుషవచనము
కాల. స. నల్లజీలకఱ్ఱ, నీలిచెట్టు
కాలకంఠము. స. నెమలి, ఊరఁబిచ్చుక, కాటుకపిట్ట
కాలకంఠిక. స. పెద్దమ్మ
కాలకంఠుఁడు. స. శివుఁడు, యముఁడు
కాలకము. స. పుట్టుమచ్చ
కాలకూటము. స. విషభేదము
కాలక్రయము. స. అప్పటిధర
కాలక్షేపము. స. కాలమును గడపుట
కాలఖండము. స. కడుపులోనీరు తిత్తిక్రిందనుండెడు మాంసఖండవిశేషము
కాలజ్ఞము. స. కోడి, కోవెల
కాలజ్ఞాని. స. కోడి

కారంధమి. స. కంచుపనివాఁడు
కారంభ. స ప్రేంకణపుతీఁగ
కారకము. స. చేయునది
కారకము. దే. కాఁక, వేఁడి
కారగ్గి. త. దావానలము
కారడుగు. త. రెండవకారు, అల్పధాన్యము
కారణ. స. యాతన
కారణము. స. హేతువు, పనిముట్టు, ఉద్దేశము, సాధనము, పని, వధము, తండ్రి
కారణికుఁడు. స. పరీక్షకుఁడు
కారపుఁజెక్క. త. ద్రాక్షత్వక్కు
కారపుఁబడుగు. దే. గట్టినూలిపడుగు
కారము. త. షడ్రసములలో నొకటి, కటువు, చేవుడు, బిడ్డలకుఁ బోసెడు మందు
కారము. స. కప్పము, యత్నము, నిశ్చయము, వధము
కారయిత. స. చేయించువాఁడు
కారవము. స కాకి
కారవి. స. ఇంగువమ్రాను, నల్లజీలకఱ్ఱ
కారవేల్లము. స. కాఁకరతీఁగ
కారాకు. దే. పండుటాకు
కారాకూలము. దే. కలఁగినది
కారాగృహము. స. చెఱసాల
కారాట. దే. వ్యాపనము
కారించు. స. బాధించు
కారిక. స. సూత్రాదివివరణశ్లోకము, యాతన
కారికము. దే. చేలువచేయని క్రొత్తవస్త్రము
కారిజేము. త. కడుపులో నీరుతిత్తిక్రింద నుండెడు మాంసఖండ విశేషము
కారిత. స. అప్పు తీసికొన్నవాఁడు తన యక్కఱకొలఁదిని తానుగా నేర్పఱచుకొన్నవడ్డి, ఒడఁబాటువడ్డి
కారీషము. స. కరీషముల (పిడకల) సమూహము
కారు. దే. అడవి,ఎండకాలమందుఁ జల్లెడు వరిధాన్యము, ముదిమి, నసచేవుఁడు
కారు. త. కాలము, వర్షాకాలము, జ్యేష్ఠమాసము మొదలు నాలుగేసి నెలల కాలము, నలుపు
కారుకొను. దే. కల్లఁబాఱు
కారుకొమ్ముమెకము. దే. దుప్పి
కారుకొఱ్ఱి } త. కాకోలివృక్షము
కారుకొల్లి
కారుకోడి. దే. అడవికోడి
కారుచిచ్చు. దే. దావానలము
కారుచు } దే. కారించు, కాఱఁజేయు
కార్చు
కారుణికుఁడు. స. కనికరముగలవాఁడు
కారుణ్యము. స. దయ, కనికరము
కారునూవు. దే. జెర్తిలపు మొక్క
కారుపెసర. దే. ముద్గపర్ణి మొక్క
కారుపోఁక. దే. శైలపూగము
కారుపోతు. దే. అడవిదున్న
కారుబుడమ. దే. తీవ్రగంధపుమొక్క
కారుమునగ. దే. వనశిగ్రువృక్షము
కారువు. స. విశ్వకర్మ, శిల్పి, చేయువాఁడు
కారూరు. దే. అడవిపల్లె
కారె. త. క్షారతృణము
కారెము. దే. మళ్లకునీళ్లుతోడెడు తాటిదోనె
కారేలకి. దే. ఏలాపర్ణి మొక్క
కారోత్తమము. స. కల్లుతేట

కార్కరకము. స. పాలసురుఁగు
కార్కశ్యము. స. కఱకుఁదనము, కాఠిన్యము
కార్కొను. దే. నల్లఁబాఱు, సందడించు
కార్చిచ్చు. దే. కారుచిచ్చు
కార్ణము. స. చెవిలోని గులిమి, పోఁగులు
కార్తయుగము. స. కృతయుగసంబంధమైనవి
కార్తస్వరము. స. బంగారము
కార్తాంతికుఁడు. స. జ్యోస్యుఁడు
కార్తికము } స. ఒకానొక నెల
కార్తికికము }
కార్తికేయుఁడు. స. కుమారస్వామి
కార్తె. త. కృత్తికానక్షత్రము, సూర్యుఁడుండు నక్షత్రము
కార్పటికుఁడు. స. కోమటి, తీర్థము మోసికొనిపోయెడి బాటసారి
కార్పణ్యము. స. కృపణత్వము, లోభితనము, దారిద్ర్యము, దుస్థితి, జాలి
కార్పాసము. స. నూలిబట్ట, ప్రత్తి
కార్పాసి. స. ప్రత్తిచెట్టు
కార్పాసికము. స. దూదితో చేయఁబడినది
కార్మణము. స. మూలికచేతఁ జేసెడి యుచ్చాటనాదిక్రియ, చిల్లింగి, నెఱవేఱుదాఁకఁ బనిచేయునది
కార్మికము. స. పనిగలది
కార్ముఁడు. స. కర్మశీలుఁడు [నేర్పరి
కార్ముకము. స. విల్లు, వెదురు, పనియందు
కార్యదర్శి. స. పని నిర్వహించువాఁడు
కార్యము. స. పని, హేతువు, సంగతి, విధాయకకృత్యము, మతసంబంధమగు కర్మము, అవసరము, వివాదము, వ్యాజ్యము, ఫలము
కార్శ్యము. స. చిక్కుట, కృశించుట
కార్ష్ణము. స. కృష్ణసంబంధమైనవి
కార్ష్ణ్యము. స. నలుపు
కార్షాపణము } స. కర్షమెత్తు వెండిచేత
కార్షికము } చేయఁబడిన టంకము
కార్షుఁడు. స. దున్నుకొని బ్రదుకువాఁడు
కార్ష్యము. స. మద్దిచెట్టు
కాఱియ. త. యాతన, బాధ
కాఱియపడు. త. యాతనపడు
కాఱియపెట్టు. త. యాతనపఱచు
కాఱు. దే. స్రవించు, రాలు, అజ్ఞానము, కట్టు, అగసాలెవాని పనిముట్టు, పరుషవచనము, దట్టము, వ్యర్థవచనము
కాఱుకొను. దే. సందడించు
కాఱులు. దే. అనృతవచనములు
కాఱొడ్డెము. దే. పరుషవచనము
కాల. స. నల్లజీలకఱ్ఱ, నీలిచెట్టు
కాలకంఠము. స. నెమలి, ఊరఁబిచ్చుక, కాటుకపిట్ట
కాలకంఠిక. స. పెద్దమ్మ
కాలకంఠుఁడు. స. శివుఁడు, యముఁడు
కాలకము. స. పుట్టుమచ్చ
కాలకూటము. స. విషభేదము
కాలక్రయము. స. అప్పటిధర
కాలక్షేపము. స. కాలమును గడపుట
కాలఖండము. స. కడుపులోనీరు తిత్తిక్రిందనుండెడు మాంసఖండవిశేషము
కాలజ్ఞము. స. కోడి, కోవెల
కాలజ్ఞాని. స. కోడి

కాలజ్ఞుఁడు. స. జ్యోస్యుఁడు
కాలధర్మము. స. చావు
కాలపత్త్రి. స. గచ్చ మొక్క
కాలపాశికుఁడు. స. ఉరితీయువాఁడు
కాలపృష్ఠము. స. కర్ణునివిల్లు, విల్లు, రాపులుఁగుపక్షి
కాలప్రవృత్తి. స. విరేచనము
కాలమిత్తి. దే. కాలమృత్యువు
కాలము. స. సమయము, నలుపు, చావు, నల్లనిది, దురదృష్టము
కాలమేషి. స. కారుగచ్చమొక్క
కాలమేషిక. స. నల్లతెగడ
కాలయాపనము. స. ప్రొద్దు పుచ్చుట, ఆలస్యము
కాలరి. దే. పదాతి, దూత, నడచేవాఁడిచ్చెడుపన్ను
కాలవహ్ని. స. ప్రళయకాలమందలియగ్ని
కాలశాకము. స. కఱివేఁపచెట్టు
కాలశేయము. స. గోరసము, చల్ల
కాలసూత్రము. స. ఇనుపతంతులుగల నరకవిశేషము
కాలస్కంధము. స. చీఁకటిమ్రాను
కాలస్థాలి. స. కలిగొట్టుచెట్టు
కాలాంతకుఁడు. స. శివుఁడు
కాలానుసార్యము. స. ఇరుగుడుచెట్టు
కాలాయసము. స. ఇనుము
కాలావసానము. స. మరణము, కాలము యొక్కతుద
కాలిక. స. పార్వతి, ద్రౌపది, బొగ్గు, నలుపు, చీఁకటి, ఆఁడుకాకి, మద్యము, నెలపడ్డి, తేలుకొండి, పొగగుమి
కాలికము. స. కాలసంబంధమైనది
కాలిత్రోవ. దే. ఒకఁడునడచిపోఁదగిన మార్గము
కాలినడ. దే. పాదచారము
కాలిపుట్టువు. దే. శూద్రుఁడు
కాలిబంటు. దే. పదాతి
కాలిబోను. దే. మృగములనుబట్టు యంత్రము
కాలిమ. స. నలుపు
కాలియ. త. పిశాచము
కాలియము. స. కాలసంబంధమగునది, కలియుగము
కాలీచి. స. న్యాయవిచారణస్థలము
కాలీనము. స. ఒకనిర్ణీతకాలమునకు సంబంధించినది
కాలీయము స. కాలసంబంధమైనది
కాలు. దే. దగ్ధమగు, పాదము, పాతిక, మంచపుఁగోడు మొదలైనది
కాలుఁడు. స. యముఁడు, శివుఁడు, శనైశ్చరుఁడు
కాలుకొను, కాల్కొను } దే. కాలూఁదు
కాలుచు, కాల్చు } దే. దహించు
కాదివియు. దే. కాఁగడా
కాలుద్రవ్వు. దే. కారణములేకయే పోట్లాటకు యత్నించు
కాలుద్రొక్కు, కాల్ద్రొక్కు } దే. కదియు
కాలుబలము. దే. పదాతిసేన
కాలుమడి. దే. మూత్రము
కాలుమడుచు, కాల్మడుచు } దే. మూత్రవిసర్జనము చేయు
కాలుమానిసి. దే. పదాతి
కాలువ. దే. నీళ్లుపాఱుటకుఁ ద్రవ్విన మార్గము, పరంపర

కాలుష్యము. స. కలంక
కాలేయకము. స. మ్రానిపసుపు, రోగభేదము
కాలేయము. స. కాలఖండము, కలియుగసంబంధమగునది
కాలేయులు. స. కాలకేయు లనెడురాక్షసులు
కాల్ద్రివ్వ. దే. కాలుద్రవ్వ
కాల్నడ. దే. కాలినడ
కాల్పనికము. స. కల్పింపఁబడినది, నిజేము గాలేనిది
కాల్మడి. దే. కాలుమడి
కాల్యకము. స. కచోరము
కాల్యము. స. వేకువ, కచోరము, కాలమునందు యోగ్యమైనది
కాల్యాణకము. స. మంగళప్రదమైనది
కాల్వ. దే. కాలువ
కాల్వురు. దే. పదాతి
కావచికము. స. కవచముఁ దొడిగిన వారిసమూహము
కావటి. స. కావడి
కావడి. త. నీళ్లు మొదలైనవి మోసికొనివచ్చుటకై రెండుకొనలయందును ఉట్లమర్చిన వెదురుబద్ద
కావడించు. త. కావడియందెత్తు
కావరము. దే. క్రొవ్వు, మదము
కావరి. దే. ధూర్తుఁడు
కావరించు. దే. మదించు
కావరుఁడు. దే దుర్మదుఁడు
కావలము. దే. పాపము [అపేక్ష్యమగు
కావలయు. దే. అగుట యావశ్యకమగు,
కావలి. దే. రక్షణము
కావలికాఁడు. దే. రక్షకుఁడు
కావా. దే. అశ్వమండలగతి
కావాది. స. మొగలాకు లోనగువానితో నేర్పఱుపఁబడిన గొడుగు
కావి. దే. ఎఱుపు, కాషాయవస్త్రము
కావించు. దే. కాఁజేయు
కావిగొను. దే. ఎఱ్ఱనగు
కావితాలుపు. దే. సన్యాసి
కావిరి. దే. నలుపు
కావిరిబొట్టు } దే. బిడ్డలకురక్షగానుంచెడు
కావిలిబొట్టు } నల్లని తిలకము
కావిజాయి. దే. ఎఱ్ఱని సుద్దజాయి
కావు. దే. ఏడ్చుట లోనగువానియందగు ననుకరణము, కావిరిబొట్టు, పాఁతలు లోనగువాని పైకప్పు
కావుట. దే. అగుట
కావుత. త. కాత
కావున. దే. కనుక
కావులు. దే. కాషాయవస్త్రము
కావేరి. స. ఒకానొకయేఱు, పసుపు, వెలయాలు
కావేషము. గ్రా. ఓర్వలేమి, విరోధము
కావ్యము స. కబ్బము, సౌఖ్యము, క్షేమము
కావ్యుఁడు. స. శుక్రుఁడు
కాశము. స. ఱెల్లు
కాశి. స. ఒకానొకపట్టణము, శ్రమము
కాశ్మరి } స. గుమ్ముడుచెట్టు
కాశ్మర్యము }
కాశ్మీరజన్మము. స. కుంకుమపువ్వు
కాశ్మీరము. స. ఒకానొకదేశము, కుంకుమపువ్వు, మెట్టతామరదుంప
కాశ్యపి. స. భూమి, అనూరుఁడు
కాషాయము. స. కావిచీర

కాష్ఠ. స. పదునెనిమిది రెప్పపాట్లకాలము, దిక్కు, మేర, ప్రానిపసుపు
కాష్ఠతక్షుఁడు. స. వడ్లవాఁడు
కాష్ఠము. స. కట్టె
కాష్ఠికుఁడు. స. కట్టెలు మోయువాఁడు
కాష్ఠీల. త. అరఁటిచెట్టు
కాస. త. కాసె, దట్టి
కాసమర్దము. స. కసిందచెట్టు
కాసము. స. దగ్గు
కాసర. త. ఒకానొకచెట్టు
కాసరము. స. దున్నపోతు
కాసరవడ్లు. దే. శాలిధాన్యవిశేషము
కాసా. దే దాసీపుత్త్రుఁడు
కాసారము. స. సరస్సు
కాసించు. త. కాసెగాఁగట్టు
కాసిక. స. దగ్గు
కాసియ. త. కాసె
కాసీఁడు. దే. ఊౘిపనివాఁడు
కాసీసము. స. మయిలుతుత్తము
కాసు. త. ధనము, దమ్మిడీలో సగము
కాసె. దే. ఊయితోలుచుపని
కాసె. త. దట్టి, కాసెకోక
కాసెనిల్కడ. దే. మల్లబంధవిశేషము
కాసెయులి. దే. ఊయితొలిచెడునులి
కాసెవోయు. దే. వస్త్రపు చెంగును గోఁచి వలె వెనుకకుఁ బెట్టుకొను
కాహళ. స. వాద్యవిశేషము
కాహళము. స కోడె, సద్దు, చెడ్డది, ఎండినది
కాహళి / కాహళిక } స. వాద్యవిశేషము
కాహళికుఁడు. స. కాహళియూఁదువాఁడు
కాళంజి. త. తమ్మపడిగము
కాళయుక్తి. స. ఒకసంవత్సరము
కాళరాత్రి. స. ప్రళయకాలమందలి గొప్పరాత్రి
కాళి. స. పార్వతి, బొగ్గు, రాత్రి
కాళింగము. స. ఏనుఁగు
కాళింగి. స. పుచ్చచెట్టు
కాళింది. స. యమునానది
కాళిందీభేదనుఁడు. స. బలరాముఁడు
కాళిక. స. పార్వతీదేవి, కాలిక
కాళియ / కాళె } త. వాద్యవిశేషము
కాళీయుఁడు. స. సర్పవిశేషము

కి

కి. దే. షష్ఠివిభక్తియందువచ్చెడు ప్రత్యయము
కింక. దే. కోపము, పశువులకు వచ్చెడు రోగవిశేషము
కింకరుఁడు. స. పరిచారకుఁడు, బంటు
కింకర్తవ్యతామూఢుఁడు. స. ఏమిచేయుటకును తోఁచనివాఁడు, కలవరపడినవాఁడు
కింకిణి. స. గజ్జె, చిఱుగంట
కింకిరాటము / కింకిరాతము } స. కోయిల, చిలుక
కింకిరాటుఁడు / కింకిరాతుఁడు } స. మన్మథుఁడు
కింకిరి. దే. కోపము, రోఁత
కింకిరిపడు. దే. కోపగిల్లు, రోఁతపడు
కింకిరిపాటు. దే. కోపపడుట, రోఁతపడుట
కింకుర్వాణుఁడు. స. సేవకుఁడు, ఏమిచేయుదునని విచారించువాఁడు

కింక్షణుఁడు. స. సోమరి
కింగాణి. దే. కొఱగానిది, పని
కింగిరి. దే. అల్పము
కించ. దే. వ్యాకులము, దుఃఖము
కించిజ్ఞుఁడు. స. కొంతతెలిసినవాఁడు
కించిత్తు. స. కొంచెము
కించులికము. స. ఎఱ్ఱ, మహీలత
కించేలుకము. స. మీఁదిగాలి
కించే. త. అల్పుఁడు
కింజల్కము. స. తామరపువ్వులోని కేసరములు
కింజుఁడు స. నిరర్థకజన్మముకలవాఁడు
కింపచానుఁడు. స. లోభి
కింపాకము. స. కాంజీరవృక్షము
కింపాకుఁడు. స. నిరర్థకుఁడు, మూఢుఁడు
కింపురుషము. స. భారతాదివర్షములలో నొకటి
కింపురుషుఁడు. స. అశ్వముఖమును నరశరీరమును గల దేవవిశేషము, చెడ్డమనుష్యుఁడు, నీచుఁడు
కింప్రభువు. స. చెడ్డరాజు
కింవదంతి. స జనులాడుకొనుమాట, నానుడి
కింవరాటకుఁడు. స. లక్ష్యములేక ధనవ్యయము చేయువాఁడు
కింశారువు. స. బాణము, వరిముల్లు
కింశుక. స. బాణము, వరిముల్లు
కింశుక. స. మానేరుచెట్టు
కింశుకము. స. మోదుగుచెట్టు
కింసఖుఁడు. స. చెడ్డస్నేహితుఁడు
కింస్తుఘ్నము. స. బవాదికరణములలోనొకటి
కికకిక
కికాకిక } దే. నవ్వుటయందగు ధ్వన్యనుకరణము

కికి
కికీదివి } స. పాలపిట్ట
కికురించు. దే. వంచించు
కికురింత
కికురు } దే. మోసము, వంచన
కికురువెట్టు
కికురువాడుచే } దే. మోసము చేయు
కిక్కస. దే. తృణవిశేషము
కిక్కురించు. దే. కికురించు
కిక్కురింత
కిక్కురు } దే. కికురు
కిక్కురువెట్టు. దే. కికురువెట్టు
కిక్కెస. దే. మిక్కిలికదియిక, బలాత్కారము
కిఖి. స. కొంకనక్క
కిగ్గాడి. త. క్షుద్రుఁడు, అంబేద
కిచ్చిలిచెట్టు. దే. నారింజచెట్టు
కిచేకిచే. దే. పక్షులుమొదలగువాని కూఁత
కిచేకొట్టు. దే. కూయు
కిచ్చిడి. దే. చిత్రాన్నవిశేషము, పులగము
కిటి. స. పంది
కిటికీ. దే. గవాక్షము
కిటుకు. దే. కపటము, చిక్కు, మర్మము
కిట్టమి. దే. వైరము, విరోధము
కిట్టము. స. మలము, సామాన్యము
కిట్టిమము. స. ఉప్పునీళ్లు
కిట్టు. దే. సమీపించు, అనుకూలమగు
కిణము. స. చేతియందు కాచెడుకాయ, మచ్చ, పుట్టుమచ్చ, పులిపిరికాయ
కిణిహి. స. ఉత్తరేనుమొక్క
కిణ్వము. స. పాపము, సారాయములు చేయుటలో పొంగుటకై యుపయోగింపఁబడు నొకమూలిక

కిత. దే. దేవతార్పణమునకై కళ్లమున నొకదెసఁ బోసెడు మూఁడుదోసిళ్ల ధాన్యరాశి
కితము. దే. పూర్వము
కితవము. స. ఉమ్మెత్తచెట్టు, మోసము, మాయ
కితవుఁడు. స. జూదరి, వంచకుఁడు
కిత్తనార. దే. చేఁగనార
కిత్తలి. దే. కిచ్చిలిచెట్టు
కిత్తి. త. అగ్ని
కిదుకు. దే. బిడ్డలు నిద్ర లేచునపుడు ఆలస్యముచే నొకవిధముగా మూలుగు, బిడ్డలు మారాముచేయు
కినియు. దే. కోపించు, సమీపించు
కినుక. దే. కోపము
కినుకకాఁడు. దే. కోపముగలవాఁడు
కినుపు. దే. కోపము
కినువడు, కిన్వడు } దే. కోపపడు
కిన్క. దే. కినుక
కిన్నర. స. వీణావిశేషము
కిన్నరుఁడు. స. దేవతావిశేషము, చెడ్డమనుష్యుఁడు, కురూపి
కిన్నరేశుఁడు. స. కుబేరుఁడు
కిన్నెర. త. వీణావిశేషము
కిముడు. దే. అల్పము
కిమ్మీరము. స. చిత్రవర్ణముగలది, నారదబ్బ
కిమ్మీరుఁడు. స. ఒకానొకరాక్షసుఁడు
కియ్య, కియ్యవడి } దే. ఒకయక్షరము క్రింది యకారము
కిరణము. స. మయూఖము
కిరము. స. పంది
కిరాటుఁడు. స. కోమటి

కిరాతము. స. అల్పతనువు, నేలవేము
కిరాతతిక్తము. స. నేలవేము
కిరాతి. స. కిరాతస్త్రీ, పార్వతి
కిరాతుఁడు. స. అడవియందుతిరిగెడుబోయ
కిరి. దే. చిన్న
కిరి. స. పంది
కిరీటము. స. ఒకవిధమైన రాజులతలపాగ
కిరీటి. స. అర్జునుఁడు, కోడి
కిరీటిపచ్చ. త. మరకతము
కిరుదెస. త. నడుములోని వాతరోగము
కిరుసు. దే. రెండుప్రక్కలపదనుగలకత్తి
కిర్లి. దే. మల్లబంధవిశేషము
కిఱకిఱ. దే. రథనేమిధ్వని
కిఱుఁజెప్పు, కిఱ్ఱుఁజెప్పు } దే. కిఱ్ఱుమనుచెప్పు
కిఱుకు. దే. త్రిప్పు, వంచన
కిఱుకుపొడుచు. దే. తిరుగు
కిఱుదు. దే. హీనము
కిఱ్ఱు. దే. ధ్వన్యనుకరణవిశేషము
కిలకిల. దే. నవ్వుటయందగుధ్వని
కిలకిలలాడు. దే. కిలకిలధ్వనిచేయు
కిలకొట్టు. దే. మ్రోఁగు, శబ్దించు
కిలాతము. దే. గఱ్ఱము
కిలారము. దే. పశువులమంద
కిలారి. దే. గొల్లవాఁడు
కిలారించు, కిలారుచు, కిలార్చు } దే. కిలకిలమని మ్రోఁగు
కిలాసము. స. సిబ్బెము, దేహమందుఁ గలుగుపొడ
కిలాసి. స. సిబ్బెముగలవాఁడు

కిలింజకము. స. చాఁప, కటము

కిలికించితము. స. రోషాశ్రుహర్ష భీత్యాదుల సంకరరూపమగు స్త్రీయొక్క శృంగార చేష్టావిశేషము, తత్తరపాటు

కిల్బిషము. స. పాపము, తప్పు, రోగము

కిల్లాకు. దే. చీటి

కివకివ. దే. ధ్వన్యనుకరణవిశేషము

కివ్వు. దే. మడియు, చచ్చు

కిశోరము. స. గుఱ్ఱపుపిల్ల, మృగాదులపిల్ల

కిశోరి. స. కన్యక

కిశోరుఁడు. స. సూర్యుఁడు, యౌవనవంతుఁడు, 15 సంవత్సరములలోనిబాలుఁడు, అప్రాప్తవ్యవహారుఁడు

కిష్కువు. స. జేన, మూర, మునేయి

కిసమస. దే. వ్యథ

కిసరు. దే. పసిబిడ్డలకుఁగలిగెడి దోషము, కోపవికారము

కిసలము } స. చిగురు
కిసలయము }

కిసుమిసు. దే. లఘుద్రాక్ష

కీ

కీఁచేట్లాడు. దే. కలహించు

కీఁచు. దే. ఒకవిధమగు ధ్వని

కీఁచుబిళ్ల } దే. పిల్లవాండ్రు ఆడుకొను కీఁచుకీఁచనునట్లు తోలు తోఁజేయఁబడిన ఒక వస్తువు, అదిమితే కీఁచు కీఁచుమను తలగడ
కీఁచుబుఱ్ఱ }

కీఁచుఱాయి. దే. ముదురుకుమ్మరపురుగు, ఇలకోడి

కీకటము. స. గుఱ్ఱము, పేదవాఁడు

కీకటుఁడు. స. మోటువాఁడు

కీకసము. స. ఎముక, నులిపురుగు

కీకారణ్యము. దే. దట్టమగునడవి

కీచకము. స. గాలికి ధ్వనించెడునొకానొక సన్నవెదురు

కీచకుఁడు. స. ఒకానొకరాక్షసుఁడు

కీచేరబాచేర. దే. కలవరము, గాబరా

కీటకము. స. పురుగు, కఠినము

కీటమణి స. మిడుఁగురుఁబురుగు

కీటము. స. పురుగు, కఠినము, నింద్యము

కీటరాజము. స. కుమ్మరపురుగు

కీటు. దే. గోడపెట్టునపుడు ఒకతడవయుంచెడు మట్టిపొడవు, ఉపేక్ష

కీడు. త. అశుభము, ఆపద, తప్పు, దోషము, అధమము, అశుభకరము, అపకారము, పాపము

కీడుపడు } త. తక్కువపడు
కీడ్పడు }

కీడుపాటు } త. తక్కువపాటు, అశుభము
కీడ్పాటు }

కీత. దే. తక్కువ, నికృష్టము

కీతు. దే. కొబ్బరియాకుచాఁప, మట్ట

కీదృశము. స. ఎటువంటిది

కీనాశము. స. పేదయైనది, చిన్నది

కీనాశుఁడు. స. యముఁడు, రాక్షసుఁడు, పేదవాఁడు

కీరము. స. చిలుక

కీరవాణి. స. స్త్రీ

కీరితి. త. యశము, కీర్తి

కీర్ణము. స. కప్పఁబడినది, చెదరినది

కీర్తన. స. పాటచెప్పుట, కీర్తి, పాట

కీర్తనము. స. స్తుతి, చెప్పుట

కీర్తనీయము. స. పొగడఁదగినది

కీర్తన. స. యశము, బిరుద, ప్రకాశము
కీర్తించు. స. పొగడు, చెప్పు
కీర్తితము. స. పొగడఁబడినది
కీల. స. అగ్నిజ్వాల
కీలక. స. ఒకసంవత్సరము
కీలకము. స. పసులఁగట్టెడుగూటము
కీలకము. దే. మర్మము
కీలము. స. మేకు, మోఁచేయి, లేశము, మంట
కీలరి. త. కీలెఱిఁగినవాఁడు
కీలారము. దే. పసులమంద
కీలారి. దే. గొల్లవాఁడు
కీలాలము. స. నెత్తురు, నీళ్లు
కీలి. స. అగ్ని, నిప్పు
కీలించు. స. తగుల్చు
కీలితము. స. కట్టఁబడినది, కూర్పఁబడినది
కీలు. త. మఱ, మర్మము, ఉపాయము, అవయవసంధి, కఱ్ఱపైపూసెడిఒకానొక నల్లని ద్రవద్రవ్యము, సూత్రము
కీలుకత్తి. దే. మడిచెడుకత్తి, మంగలకత్తి
కీలుకాఁడు. త. సూత్రధారి
కీలుకొను. దే. తగులు, నాఁటు
కీలుకొలుపు. దే. చేర్చు, నేయు, ఉంచు, కూడుకొను
కీలుగంటు. దే. జాఱుగాముడిచినవెండ్రుకల దూముడి
కీలుపడు. త. తగులు
కీశపర్ణి. స. ఉత్తరేనుమొక్క
కీశము. స. కోఁతి, దిసమొలది
కీశవల్లి. స. ఉత్తరేనుమొక్క
కీస. దే. కొంచెము
కీసర. దే. సంచిలోనగువాని లోపలిపొర, అల్పము

కు.

కు. దే. షష్ఠీవిభక్తియందువచ్చెడు ప్రత్యయము
కుంక. దే. బాలవిధవ
కుంకటి. త. జోట్టు, పిల్లజోట్టు, ప్రధానము
కుంకటివేరు. దే. ప్రధానమైనవేరు
కుంకట్లు. దే. ముంగురులు
కుంకుడు. దే. ఒకానొకచెట్టు
కుంకుడుఁబురుగు. దే. ఎఱ్ఱని ఒకపురుగు
కుంకుమపువ్వు. దే. ఒకానొక పరిమళద్రవ్యము
కుంకుమము. స. కుంకుమపూవు
కుంకుమము. త. నుదుటఁ బెట్టికొను ఎఱ్ఱని [పొడి
కుంచనము. స. ముడుఁచుకొనుట
కుంచము. స. తూములో నాల్గవభాగము, కుంచెము
కుంచిక. స. కుంచెకోల
కుంచితము. స. వంకరైనది
కుంచిని. దే. పటచిత్రకారులు వ్రాయు తూలిక
కుంచియ. త. కుచ్చు, చిత్రము వ్రాసెడు తూలిక, చామరము, సాలెవాఁడు పడుగు సరిచేసెడు సాధనము
కుంచె. త. కుంచియ, గోడకు సున్నము కొట్టెడు మట్ట
కుంచెకోల. దే. కుంచిక
కుంచెము. త. తూములో నాల్గవభాగము
కుంచు. దే. క్రుంగఁజేయు
కుంజము. స. పొదరిల్లు, ఏనుఁగుకొమ్ము
కుంజర. స. కలిగొట్టుచెట్టు
కుంజరము. స. ఏనుఁగు, వెండ్రుక, శ్రేష్ఠము
కుంజరాశనము. స. రావిచెట్టు
కుంజలము. స. పులియఁబెట్టిన కడుగునీరు

కుంట. త. కొలను, పల్లము, భూపరిమాణ విశేషము

కుంటదూలము. దే. కడదూలమునకును గోడకును నడ్డముగానుంచే చిన్నదూలము

కుంటి. దే. కాలువిఱిగినవాఁడు, కాలులేని వాఁడు

కుంటిగాము. దే. శనిగ్రహము

కుంటు. దే. కాలుచక్కఁగా నేలమీఁద మోఁపకనడఁచే, కాలులేనివాఁడు

కుంటుగించే. దే. కుంటు

కుంటుపడు. దే. కుంటియగు, చెడు, తగ్గు, తెగు

కుంటుపిచ్చుక. దే. కాలులేనివాఁడు, పిచ్చుకకుంటు

కుంటువాఱు. దే. బలహీనమగు

కుంటెన. త. తార్చెడువాఁడు

కుంటెనకత్తె. త. తార్చునట్టి స్త్రీ

కుంటెనకాఁడు. త. తార్చువాఁడు

కుంటెనకుచ్చెలు. దే. ఈడ్పులనెడు కర్ణ భూషావిశేషము

కుంటెనముడి. దే. తాటాకుల పుస్తకము దారము నడుమనుండెడు ముడి

కుంటెనీఁడు. త. కుంటెనకాఁడు

కుంఠనము. స. మొక్కపోవుట

కుంఠితము. స. మొక్కపోయినది

కుంఠుఁడు. స. మూఢుఁడు, సోమరి

కుండ. త. మట్టిపాత్రము, బండి చక్రపు నడిమిగుబ్బ, మేడమీఁది కలశము

కుండకీటుఁడు. స. చెడిపోయిన బ్రాహ్మణ స్త్రీకొడుకు, దాసిని కామించినవాఁడు

కుండగోఁకరి. దే. వంటవాఁడు

కుండపోఁగులు. దే. కుండలవిశేషము

కుండమార్చు. దే. ఒకటినిచ్చిమఱియొకటిని బుచ్చుకొను

కుండమార్పు. దే. ఒకటినిచ్చిమఱియొకటిని బుచ్చుకొనుట, వినిమయము

కుండము. స. వంటకుండ, నిప్పులగుండము, కొండ

కుండలము. స. పోఁగులు, గుండ్రన, త్రాడు

కుండలి. స. తిప్పతీఁగె, పాము, నెమలి, పోఁగులు గలవాఁడు, నృత్యము

కుండలించే. స. సున్నచేట్టు

కుండలీకరణము. స. సున్నచుట్టుట, ఒక దినుసు గుఱుతు

కుండలు. త. ఏనుఁగు కుంభస్థలము, మట్టి పాత్రములు

కుండి, కుండిక. స. కమండలువు, గిండి

కుండుఁడు. స. మగఁడుండఁగా ఱంకుమగనికిఁ బుట్టినకొడుకు

కుంద్రుణాచి. స. తెల్లబల్లి

కుంతము. స. ఈఁటె

కుంతలము. స వెండ్రుక, నాఁగలి, ఒకా నొకదేశము

కుంతాలము. స. శ్రీతాళపుఁజెట్టు

కుంతి స. పాండురాజు పెండ్లాము

కుంథనము. స. మూలుగు

కుంద. త. స్తంభము

కుందకము. దే. లోపము, అభ్యంతరము

కుందనము. దే. మేలిమిబంగారు, అపరంజి

కుందము. స. మొల్లచెట్టు

కుందారము. స. పంది.

కుంది. దే. ఱాతిఱోటిమీఁద వస్తువుచెదిరి క్రిందఁబడకుండునటుల నమర్చినఱాతి వలయము, ఱాతికుదురు, ఱోలగుంట

కుందించు. దే. దుఃఖింపఁజేయు, అణఁచు
కుందికాళ్లు. దే. బాలక్రీడావిశేషము
కుందియన. దే. కుంది, ఒకానొకచెట్టు
కుందిరికి. స. అందుగుచెట్టు
కుందు. దే. క్రుంగు, తగ్గు, శోకించు, దుఃఖించు, ఒంటికాలితో నడచు, తక్కువ, దుఃఖము
కుందుఁడు. స. వెన్నుఁడు
కుందుఱెల్లు. దే. ఇక్ష్వారికవృక్షము
కుందెన. దే. కుంది, ఒకానొకచెట్టు
కుందెనగుడి. దే. బాలక్రీడావిశేషము
కుందెలు. దే. కుందేలు
కుందేటికొమ్ము. దే. గడ్డదినుసు, శశశృంగము, శూన్యము
కుందేలు. దే. చెవులపిల్లి
కుంపటి. దే. చేలికాఁచుకొనుట మొదలగు వానికై నిప్పులుండెడు పాత్రవిశేషము
కుంపె. దే. తాంబూలపాత్రము
కుంపెరుఁగు. దే. కుండఅడుగు పెరుఁగు
కుంబ. స. యజ్ఞశాలకుఁజుట్టు వేయఁబడిన కంచె
కుంభకము. స. ఊపిరిబిగఁబట్టుట
కుంభకారుఁడు. స. కుమ్మరి
కుంభము. స. కుండ, ఏనుఁగుకుంభస్థలము, ఒకానొకరాశి, పరిమాణవిశేషము, దేవాదులకువేయు బల్యన్నము
కుంభసంభవుఁడు. స. అగస్త్యుఁడు, ద్రోణుఁడు
కుంభాండము. స. గుమ్మడిచెట్టు
కుంభి. స. వంటకుండ, ఏనుఁగు, కుమ్మరవాఁడు, మొసలి
కుంభిక. స. నాఁచు
కుంభించు. స. ఊపిరిబిగఁబట్టు
కుంభిని. స. భూమి, నేల
కుంభీనసము. స. పాము
కుంభీరకుఁడు. స. దొంగ
కుంభీరము. స. మొసలి
కుంభుఁడు. స. శృంగారనాయకుఁడు
కుకరుఁడు. స. ఈచఁబోయిన చేయిగలవాఁడు
కుకవి స. చెడ్డకవి
కుకీలము. స. చిన్నకొండ
కుకుందరము. స. పిఱుఁదిమీఁదిగుంత
కుకూలము. స. కుమ్ము
కుక్క. త. శునకము, కుత్సితము
కుక్కగొడుగు. దే. పుట్టగొడుగు
కుక్కతులసి. త. ఫణిర్జకవృక్షము
కుక్కపాల. దే. వటపత్త్రికవృక్షము
కుక్కముల్లు. దే. పొక్కులవ్యాధి
కుక్కమూతిపిందె. దే. కాపుడిగినప్పుడు కలిగెడు కుక్కమూతివంటి మూతిగల పిందె
కుక్కి. దే. పల్లము, త్రాళ్లువదలి పల్లము పడినమంచము, లోఁతు
కుక్కిపడు. దే. పల్లముపడు
కుక్కుటము. స. కోడి, కుక్క, కపటము
కుక్కుటి. స. ఆఁడుకోడి
కుక్కుడు. దే. అదుముడు, పీడనము
కుక్కుభము. స. గంపపులుఁగు
కుక్కురము. స. మాచిపత్త్రి, కుక్క
కుక్షి. స. కడుపు
కుక్షింభరి. స. పొట్టపోసికొనువాఁడు
కుగ్రామము. దే. చిన్నపల్లె
కుచందనము. స. ఎఱ్ఱగందము
కుచము. స. స్తనము

కుచరుఁడు. స. పరులదోషమును జెప్పెడి వాఁడు
కుచర్య. స. దుష్టప్రవర్తన
కుచాననము. స. కుచాగ్రము, చనుమొన
కుచితము. స. మూయఁబడినది, సన్నమైనది, ముడుఁచుకొన్నది
కుచోద్యము. దే. అపహాస్యము, మోసము
కుచ్ఛితము. త. కుత్సితము, నాలి
కుచ్ఛితుఁడు. త. చెనఁటి, కుత్సితుఁడు
కుచ్చె. త. కుప్ప, వస్త్రభంగము, సెఱి
కుచ్చెతీయు. దే. రత్నములను సానఁబట్టు
కుచ్చెల. దే. ఎనిమిది గొఱ్ఱులభూమి, కం కులుగల జొన్న చొప్పపోగు
కుచ్చెళ్లు. త. వస్త్రపుకుచ్చెళ్లు
కుచ్చెలిగంత } త. సన్యాసులులోనగు
కుచ్చెలిబొంత } వారుధరించెడుబొంత
కుచ్చు. త. పట్టులోనగువానికుచ్చు, జడ కుచ్చు
కుచ్చులమెకము. త. చమరీమృగము
కుచ్చులు. త. కొనచెవినుంచుకొనెడిభూషణ విశేషము
కుజ. స. సీత. పార్వతి
కుజంభిరుఁడు. స. చంపిదోఁచుకొనుదొంగ
కుజనుఁడు. స. కుత్సితపురుషుఁడు
కుజము. స. చెట్టు
కుజుఁడు. స. అంగారకుఁడు
కుటజము. స కొండమల్లె
కుటజుఁడు. స. అగస్త్యుఁడు, ద్రోణుఁడు
కుటన్నటము. స. దుండిగపుచెట్టు
కుటపము. స. ఇంటితోఁట
కుటము. స. గుడిసె, చెట్టు, నీళ్లకుండ
కుటరము, స. పెరుఁగుచిలికెడు కంబము
కుటాక. దే. పక్షివిశేషము
కుటి. స. బుడిపి, గుడిసె, నీళ్లుమోసెడు పని కత్తె
కుటిక. స. గుడిసె
కుటిల. స. ఒకానొక ఏఱు, వంకరైనది
కుటిలము. స. వంకర, మోసము, జబ్బు
కుటిలిక. స. మంగలవాఁడు వెండ్రుకలూడఁ దీసెడు సాధనము, తండసము
కుటిలుఁడు. స. దుర్మార్గుఁడు, కపటముగల వాఁడు
కుటీరము. స. గుడిసె
కుటుంబము. స. పెండ్లాము బిడ్డలులోనగు వారు
కుటుంబి. స. కుటుంబ పోషకుఁడైనవాఁడు
కుటుంబిని. స. కుటుంబపోషకురాలైనస్త్రీ
కుటుఁడు. స ఊళిపనివాఁడు
కుట్టకుఁడు. స. ఛేదించువాఁడు
కుట్టడము. దే. కుట్టుపని
కుట్టనము. స. ఛేదనము
కుట్టని. స. కుంటెనకత్తె
కుట్టమితము. స. స్త్రీలయొక్క శృంగార చేష్టావిశేషము
కుట్టాకుఁడు. స. ఛేదించువాఁడు
కుట్టారము. స. పర్వతము
కుట్టారుగలు. దే. చిన్నఅరుగలు
కుట్టావలు. దే. సన్నావాలు
కుట్టిమము. స. ఊతికట్టడపునేల, తిన్నె
కుట్టియ. దే. గుదస్థానము
కుట్టు. దే. ఆకుకుట్టు, గుడ్డలుకుట్టు, తేలు లోనగునవికుట్టు, కుట్టుడు, ప్రాయిలో దట్టముగా నుండుబూడిద, కొంచెము కడుపునొప్పి, అసూయ. చెవికి కుట్టిన బెజ్జము
కుట్టుకాఁడ. దే. చెవికుట్టుకమ్మి, కుట్టుపోగు

కుట్టుడాకు. దే. పుల్లియ, విస్తర
కుట్టుడు. దే. కుట్టుట
కుట్టుతేలు. దే. ముల్లు, క్షుద్రుఁడు
కుట్టుపోఁగులు. దే. ఉంగరమువంటి పట్టి పోఁగులు
కుట్టుపోయు. దే. కుట్టు
కుట్టుసుఱు. దే. కొంచెము మిగిలియున్న ప్రాణము
కుట్టె. దే. గుదస్థానము
కుట్మలము. స. మొగ్గ
కుట్ర. దే. కుత్సితము, మోసము, తంత్రము
కుట్రపువాఁడు. దే. కుట్టుపని చేయువాఁడు
కుఠరము. స. కుటరము
కుఠారము. స. గొడ్డలి
కుఠారికుఁడు. స. కట్టెలు కొట్టువాఁడు
కుఠేరకము. స. నల్లగగ్గెరచెట్టు
కుడక. దే. గంధము మొదలగునవి యుంచు పాత్ర
కుడపము. స. మానిక
కుడి. దే. కుడుపు, అపసవ్యము
కుడిలి. దే. బియ్యములోనగు వాని కడుగు నీరు
కుడిపేరు. దే. త్రాఁగఁదగినజలము
కుడిపి. త. కురూపి
కుడిమివాఁడు. దే. విషవైద్యుఁడు, పాముల వాఁడు
కుడిశము. స. మత్స్యవిశేషము
కుడుంగము. స. పొదరిల్లు
కుడుక. దే. తక్కెడతట్ట
కుడుచు. దే. అనుభవించు, తిను, త్రాగు
కుడుపరి. దే. అనుభవించువాఁడు, భుజించు వాఁడు [భోజనము
కుడుపు. దే. కడుపఁజేయు, అనుభవము,
కుడుము. దే. భక్ష్యవిశేషము

కుడ్పు. దే. కుడుచు
కుడ్యకారుఁడు. స. గోడపెట్టువాఁడు
కుడ్యమత్స్యి. స. బల్లి
కుడ్యము. స. గోడ, పూఁత
కుణకము. స. పిల్ల
కుణపము. స. పీనుఁగు, దుర్గంధము
కుణి. స. ఈచఁబోయనచేయిగలవాఁడు
కుఝుంజము. స. చెంచలికూర
కుతపము. స. కంబళి, వాద్యము
కుతపుఁడు. స. తోడఁబుట్టినదానికొడుకు, సూర్యుఁడు, ద్విజుఁడు, అగ్ని, అతిథి, కూఁతురు కొడుకు
కుతర్కము. స. సహేతుకముగానివాదము
కుతలము. స. భూమి, ప్రపంచము, ఒక లోకము
కుత్స్యము. స. అసభ్యమగుమాట
కుతిక. దే. కంఠము
కుతికంటు. దే. స్త్రీభూషణవిశేషము
కుతిసీ. దే. ఒకవిధమగుపట్టు
కుతిల. దే. బాధ
కుతిలపడు. దే. బాధపడు
కుతిలపాటు. దే. కుతిలపడుట
కుతిలపెట్టు. దే. బాధపెట్టు, కుతిలపఱచు
కుతుక. దే. కంఠము
కుతుకము. స. అనుభవింపవలెననియాస
కుతుపము. స. చేతిసిద్దె, కుతపము
కుతువు. స. సిద్దె
కుతూహలము. స. కుతుకము, ఆశ్చర్యకరమైనది, శ్రేష్ఠమైనది, సంతోషము
కుత్కీలము. స. కొండ

కుత్తిక } దే. కంఠము
కుత్తుక

కుత్స } స. నింద
కుత్సనము

కుత్సకుఁడు. స. దుర్మార్గుఁడు

కుత్సించు. స. రోఁతపడు, నిందించు

కుత్సితము. స. నికృష్టము, నీచము

కుత్సితుఁడు. స. నికృష్టుఁడు

కుథము. స. దర్భ, ఏనుఁగుమీఁదఁబఱచెడి యెఱ్ఱకంబళి

కుదప. దే. రొంపిదుక్క, పెరుఁగుగడ్డ

కుదరము. స. గుజ్జము

కుదించు. దే. కుదియించు, గట్టిగాకదలించు

కుదికిలఁబడు } దే. గొంతుకూర్చుండు
కుదికిలు

కుదియఁబట్టు. దే. గట్టిగా పట్టుకొను

కుదియు. దే. అడఁగు, క్రుంగు, తగ్గు, మరలు

కుదిర. త. గుజ్జము

కుదిరిక. దే. నిలుకడ, నెమ్మది, అమరిక

కుదిలించు. దే. కుదించు

కుదిలిక. దే. కుదులుట

కుదుకనగోలు. దే. వంచన

కుదుచు. దే. కుదించు

కుదుటఁబడు. దే. యథాస్థితికివచ్చు, శాంతి నొందు

కుదుప. దే. దుర్మాంసపిండము, వంచన

కుదుపు. దే. స్వభావమునఁ గాలులేనివాఁడు

కుదురు. దే. అనుకూలమగు, స్థిరమగు, స్వస్థమగు, అమరిక, నిలుకడ, నెమ్మది, అగసాలెవాని కుంపటి, కుండలు మొదలైనవానిక్రింద నుంచుసాధనము, పాదు, ప్రాపు, వంశము

కుదురుకొను. దే. నెలకొను, కదలకనిలుచు

కుదురుచు } దే. కుదిరించు
కుదుర్చు

కుదురుపడు } దే. నెలకొను, స్థిరపడు
కుదుర్పడు

కుదురుపాటు. దే. కుదురుపడుట

కుదులు. దే. అదరు, చలించు

కుదువ. దే. తాకట్టు, ఆధి

కుదువపెట్టు. దే. తాకట్టుంచు

కుద్దాలము. స. గుద్దలి, ఒకానొకవృక్షము

కుధరము. స. పర్వతము

కునటి. స. మణిసిల

కునాశకము. స. తీఁటకసిందమొక్క

కుని. దే. సన్ననిభూభాగము

కునికిపడు. దే. తూఁగిపడు

కునికిపాటు. దే. తూఁగిపడుట

కునుకు. దే. తూఁగు, నిద్రించు

కునుష్టు. దే. ప్రజ్ఞలేనివాఁడు, పంగువు

కున్న. త. కూన

కున్నఁడు. త. బాలుఁడు

కున్ననము. స. గాజుచిప్ప, పెద్దకుండ

కుపసము. త. అరచట్ట, ఆవిక, పాము యొక్కపైతోలు

కుపితుఁడు. స. కోపించినవాఁడు

కుపుత్రుఁడు. స. అంగారకుఁడు

కుప్రాయము. స. కుత్సితము, నీచము

కుప్రాయుఁడు. స. జాత్యాచారాదులచేత నిందితుఁడు

కుప్ప. దే. ధాన్యము మొదలగువానిరాశి

కుప్పఁగూర. దే. కుప్పవడుట

కుప్పకోలుగొన. దే. విశేషముగ

కుప్పతిలు. దే. కుప్పవడు
కుప్పతెప్పలుగ. దే. విశేషముగ
కుప్పనఁగూర. దే. కుప్పవడుట
కుప్పము. దే. గ్రామము, బెస్తవారిపల్లె
కుప్పవడు. దే కుప్పగాఁజేరు
కుప్పసము. త. అరచేట్ట, అవిక, పాము యొక్కపైతోలు
కుప్పి. తే. అవాక్పుష్పివృక్షము
కుప్పించు. త. ఊఁపెరిపట్టు
కుప్పిగంతుకొను. దే. దుముకు
కుప్పిగంతులు. దే. బాలక్రీడావిశేషము
కుప్పిలు. దే. బాలికాక్రీడావిశేషము
కుప్పె. దే. జాడి, శిరోభూషణము, గొడుగుమీఁది గుబ్బ
కుప్పెంట. దే. హరితమంజరివృక్షము
కుప్పెకోల. దే. బాణవిశేషము, క్షుద్రకము
కుప్యము. స. వెండి, బంగారు, తప్పతక్కిన లోహములు
కుబుసము. దే. తలుపునకుఁ గ్రిందుమీఁదుల నుంచెడు కూచేము, పాముయొక్క పైతోలు, చొక్కా
కుబేరకము. స. నందివృక్షము
కుబేరాక్షము. స. బాలక్రీడావిశేషము
కుబేరాక్షి. స. కలిగొట్టుచెట్టు
కుబేరుఁడు. స. ఉత్తరదిక్కునకధిపతి, ధనదుఁడు
కుబ్జ. స. పొట్టిమొక్క
కుబ్జము. స. మఱుగుజ్జు
కుబ్జిక. స. గొజ్జెఁగమొక్క
కుబ్జుఁడు. స. కుంటివాఁడు, గూనుగలవాఁడు
కుమతి. స చెడ్డమనసు
కుమారము. స. బంగారు, గుఱ్ఱపుపిల్ల, ఉలిమిరిచెట్టు, చిలుక

కుమారి. స. కూఁతురు, పెండ్లికానిపిల్ల, పార్వతి
కుమారిలు. దే. కుములు
కుమారుఁడు. స. కొడుకు, బాలుఁడు, కుమారస్వామి
కుమి } దే. పొడక (పొణక), బొట్ట, బాలికలాడుకొను నొకయాట
కుమ్మి }
కుముఖము. స. పంది
కుముటు. దే. కక్కునపుడు కంఠమందుఁ గలుగు వికారము
కుముద. స. గుమ్ముడుచెట్టు, టేఁకుచెట్టు
కుముదబాంధవుఁడు. స. చంద్రుఁడు
కుముదము. స. ఎఱ్ఱదామర, తెల్లగలువ, నిర్ఋతిదిక్కునందలి యేనుఁగు
కుముదిక. స. పినగుమ్ముడుచెట్టు
కుముదిని. స. తెల్లకలువతీఁగ
కుముద్వంతము. స. తెల్లకలువలు విశేషముగాఁ గలప్రదేశము
కుముద్వతి. స. తెల్లకలువతీఁగ
కుములు. దే. లోలోపలఁ దపించు
కుమ్మర. త. కుమ్మరజాతి
కుమ్మరగువ్వ. దే. పక్షివిశేషము
కుమ్మరత. దే. కుమ్మరది
కుమ్మరపురుగు. త. ఒకానొకపురుగు, మృత్కీటము
కుమ్మరసారె. దే. కుమ్మరవాని చక్రము
కుమ్మరసారెచుక్క. దే. విశాఖానక్షత్రము
కుమ్మరస్వరూపములు. దే. కుండలు మొదలగునవి
కుమ్మరి. త. కుమ్మరవాఁడు
కుమ్మరించు. దే. కుమ్మరిలఁజేయు
కుమ్మరిలు. దే. పాత్రములోనుండి నీళ్లు మొదలగునవి పడు, రాలు [నిప్పు
కుమ్ము. దే. పొడుచు, నలియఁగొట్టు, పొట్టు

కుమ్ముసుద్ది. దే. సంకేతవృత్తాంతము
కుమ్మె. దే. పోటు
కుమ్మెలువోవు. దే. గాయమగు
కుయి } దే. మొఱ, రక్షణము
కుయ్యి }
కుయుక్తి. దే. కపటోపాయము, మోసము
కురంగనాభము. స. కస్తూరి
కురంగమము. స. జింక
కురంగము. స. జింక, కోఁతి
కురంటక. స. తుమ్మిచెట్టు
కురంటకము. స. పచ్చగోరంటమొక్క
కురంటము. స. వృషణములవాఁపు, నీటిబుడ్డ
కురండము. స. బుడ్డ
కురటుఁడు. స. ముచ్చెలుకుట్టువాఁడు
కురపము. స. గుఱ్ఱమును దోమెడు గొఱపము
కురము. దే. పశువులకుఁ గలిగెడు వాతరోగము
కురరము. స. గోరువంక, లకుముకిపిట్ట
కురరి. స. ఆఁడులకుముకి, గొఱ్ఱె
కురవకము. స. ఎఱ్ఱగోరంట
కురాళము. దే. చప్పరము, ఆశ్వాద్యాచ్ఛాదనవస్త్రము
కురాసాని. దే. ఒకానొకదేశము
కురిచీ. దే. కూర్చుండునట్టి ఎత్తైనపీఠము
కురిడి. దే. లోపలి నీరుహరించిన కొబ్బెర
కురిమిడి. దే. గనిమ, నీళ్లకువేసెడు గట్టు
కురియు. దే. వర్షించే
కురుంబము. స. సమూహము
కురుఁజు. దే. దూలము మీఁదిగుజ్జు, మంచె
కురుక్షేత్రము. స. భారతయుద్ధము జరిగిన చోటు
కురుజీ. దే. చిన్నకంట్లము
కురుజు. దే. జెన్ను, డేగ, ఈఁకలురాల్చిన పక్షి
కురుజుతేనె. దే. మిక్కిలి మధురమగు తేనె, జుంటితేనె
కురుప. దే. కంబళ్లునేయు ఒకగొల్లజాతి
కురుపగొఱ్ఱె. దే. దేహమందంతట బొచ్చుగలగొఱ్ఱె
కురులు. త. ముంగురులు, వెండ్రుకలు
కురువ. దే. కొండమీఁదిత్రోవ
కురువిందము. స. అద్దము, మాణిక్య విశేషము
కురువు. స. ఒకానొకదేశము, అన్నము
కురువేరు. దే. ఒకానొకవేరు
కురుళము. స. ముంగురులు
కురూపి. స. వికారముగనుండువాఁడు
కుర్కురము. స. కుక్క
కుర్దనము. స. క్రీడ
కుర్పరము. స. మోఁచెయి
కుర్వాణుఁడు. స. చేయువాఁడు, పనివాఁడు
కుఱంగలి. దే. సమీపము
కుఱకుఱ. దే. అల్పము
కుఱినువ్వులు. దే. సన్ననూవులు
కుఱు. దే. చిన్న, కుఱుచే
కుఱుకు. దే. ప్రోగు, రాశి
కుఱుగడ. దే. కుఱుచేగడ
కుఱుచే. దే హ్రస్వము, హ్రస్వస్వరము
కుఱుచే. త. తొడిగికొను వస్త్రవిశేషము
కుఱుచేపడు. దే. తగ్గు
కుఱుచేలు. దే. నాట్యవిశేషము
కుఱుపు దే. వ్రణము
కుఱుమట్టము. దే. లెస్సగావంగినది, పొట్టిది, వినయముగలది

కులుమాడు. దే. ఇంటిమూలకప్పు
కులువు. దే. తొడ
కుజ్జ దే. కొడుకు, బాలుఁడు, కోడె, యెను పోతు, చిన్న, పొట్టి
కుఱ్ఱఁడు. దే. కొడుకు, బాలుఁడు
కుఱ్ఱి. దే. పాఁడియావు
కుఱ్ఱు. దే. కూయు
కులకము. స. ఒక క్రియతో ముగిసెడు పద్యములసమూహము, పుట్ట
కులకాంత. స. భార్య
కులకాయకము. దే. కులవృత్తి
కులకుఁడు. స. కులశ్రేష్ఠుఁడు
కులట. స. ఱంకుటాలు
కులటుఁడు. స. ఔరసపుత్రుఁడు కాని వాఁడు, దత్తపుత్రుఁడు
కులధ్వజుఁడు. స. కులములో ప్రసిద్ధపురుషుఁడు
కులపర్వతము. స. ప్రధానపర్వతము
కులపాలిక. స. తల్లిదండ్రులచే నియ్యఁబడి పెండ్లిచేయఁబడినస్త్రీ
కులము. స. వంశము, తెగ, ఇల్లు, శరీరము
కులవిద్య. స. వంశపారంపర్యముగా కులమునందుఁ గలవిద్య
కులసతి. స. కులస్త్రీ
కులసంభవుఁడు. స. మంచికులమునందుఁ బుట్టినవాఁడు
కులసేవకుఁడు. స. ఉత్తమభృత్యుఁడు
కులస్థులు. స. ఏకకులమువారు
కులస్త్రీ. స. కులపాలిక
కులాంగారము. స. కొఱవి, కులనాశకుఁడు
కులాన్వయము. స. గొప్పవంశము
కులాయము. స. పక్షిగూఁడు, శరీరము, స్థానము, సాలెగూఁడు
కులాలము. స. పక్షివిశేషము
కులాలి. స. కనుపాలవిత్తులు
కులాలుఁడు. స. కుమ్మరవాఁడు
కులి. స. చేయి, వాకుఁడుయొక్క, భార్యయొక్క అక్క
కులికుఁడు. స. కులశ్రేష్ఠుఁడు
కులిపి. దే. మేఁకలను కాచేకొనువాఁడు
కులిశము. స. వజ్రాయుధము
కులీనుఁడు. స. మంచికులమునఁ బుట్టినవాఁడు
కులుకము. స. నాలుకమురికి
కులుకరించు. దే. విజృంభించు, అతిశయించు
కులుకు. దే శృంగారచేష్ట, శృంగారముగ చలించు, పూయు, వేయు, పోయు, వణఁకుట, ఒయ్యారము, సొగసైన
కులుకులాఁడి. దే. కులుకుగలస్త్రీ
కులుప. దే. శోఫ
కులుపుతాయి. దే. ఒకవిధమగు రత్నము, రాజావర్తము
కుల్మాషము. స. పులియఁబెట్టిన కడుగునీరు, గుగ్గిళ్లు, గంజి, జావ
కుల్య. స. కాలువ, తిప్పతీఁగ
కుల్యము. స. ఎముక, మంచికులమునఁ బుట్టినది, మాంసము
కుల్యుఁడు. స. గౌరవింపఁదగిన మనుష్యుఁడు
కువ. దే. కుప్ప
కువము. స. పుష్పము
కువలము. స. కలువ, ముత్యము
కువలయము. స. కలువ, భూమండలము
కువలాయికము. స. హంసవిశేషము
కువాటము. స. మడతతలుపు

కువాడము. త. కపటము
కువాదుఁడు. స. పరులదోషమును పలుకు వాఁడు
కువాసన. స. తప్పు అభిప్రాయము
కువాళము. దే. వాహనముయొక్క గవుసెన
కువాళము. త. కపటము
కువిందుఁడు. స. సాలెవాఁడు
కువేణి. స. చేఁపలఁబట్టి వేయుఁబుట్ట
కువేలము. స. కలువ
కువ్వ. దే. కుప్ప, రాశి
కువ్వాడము. త. కపటము
కుశంక. స. కుత్సితపుశంక
కుశ. స. త్రాఁడు, మూఁతవేయు చెక్క, కళ్ళెము
కుశము. స. దుర్మార్గమైనది, పిచ్చియైనది, దర్భ, పలుపు, ఒకద్వీపము, నీళ్లు
కుశలత. స. నేర్పు, శక్తి, క్షేమము
కుశలము. స. క్షేమము, తృప్తి, నేర్పు, పుణ్యము
కుశలుఁడు. స. నేర్పరి, శివుఁడు
కుశాగ్రబుద్ధి. స. సూక్ష్మబుద్ధి
కుశి. స. కఱ్ఱు, ఇనుపవస్తువు
కుశికము. స. అయోవికారము
కుశికుఁడు. స. విశ్వామిత్రుని తండ్రి
కుశీలవుఁడు. స. అనేకదేశములుతిరుగునట్టి బట్టువాఁడు, వాల్మీకి
కుశుఁడు. స. రాముని పెద్దకొడుకు, పాపము చేసినవాఁడు
కుశేశయము. స. పద్మము
కుశ్రుతము. స. సరిగావినఁబడనిది, దుర్వార్త
కుషితము. స. నీళ్లతోఁ గలుపఁబడినది
కుష్ఠము. స. వ్యాధివిశేషము
కుసంధి. స. ఇఱుకుచోటు
కుసి. దే. మంచెపుపట్టెచివర
కుసిగుంపులు. దే. బాధ, శ్రమము
కుసిలించు. దే. అతృప్తిచే దుఃఖించు
కుసిలింత. దే. అతృప్తిచే దుఃఖించుట
కుసీదము. స. వడ్డికిచ్చి జీవనముచేయుట
కుసీదికుఁడు, కుసీదుఁడు. స. వడ్డికిచ్చి జీవనముచేయువాఁడు
కుసుంభము. స కుసుమపువ్వు, బంగారు
కుసుంభరాగము. స. బయటికిమాత్రము విశేషముగాఁ గనఁబడి లోపల బొత్తిగా లేని అనురాగము
కుసుమ. దే. ఒకానొకచెట్టు, సస్యవిశేషము, పుండుచుండలిమొలక
కుసుమ. త. కుసుంభపుష్పము, కుసుంభ వర్ణము
కుసుమము. త. కుసుంభవర్ణము
కుసుమము. స. పువ్వు, కంటితెవులు, స్త్రీ రజస్సు
కుసుమములు, కుసుమలు. దే. ధాన్యవిశేషము
కుసుమాలుఁడు. స. దొంగ
కుసుమించు. స. పుష్పించు
కుసుమితము. స. పుష్పించినది
కుసుమేషువు. స. మన్మథుఁడు
కుసులి. దే. పొట్టివాఁడు
కుసులు. దే. కుసిలించు
కుసుళ్లు. దే. సందిటధరింపఁబడునాభరణము
కుసూలము. స. ధాన్యముంచెడు గరిసె
కుసృతి. స. కుత్సితభావము
కుస్తరించు. దే. ఊఱడించు, సమాధాన పఱచు, చేఱచు, సవరించు

కుస్తుంబరి, కుస్తుంబురువు } స. కొత్తిమిరి

కుస్తుభుఁడు. స. విష్ణువు, సముద్రుఁడు

కుహకము. స. మోసము

కుహన. స. కపటచర్య

కుహనము. స. ఎలుక, పాము

కుహనుఁడు. స. అంకుమగఁడు, జారుఁడు

కుహరము. స. గుహ, బెజ్జము

కుహళ. స. వాద్యవిశేషము

కుహళి. స. పోఁకపాత్తి

కుహోళ. స. వాద్యవిశేషము

కుహునిక. స. దంభము

కుహువు. స. చంద్రకళ కనఁబడనియమావాస్య, కోకిలధ్వని

కుహేళిక. స. పొగమంచు

కుళాయ, కుళ్లాయ } త. టోపి

కుళింగము. స. అడవిపిచ్చుక

కుళీరము. స. ఎండ్రకాయ

కుళుత్థము. స. ఉలవలు

కుళుత్థిక. స. కనుపాలవిత్తు

కుళువు. దే. ఉంగరమునకుఁ బొదిగెడు పెద్దమణివిశేషము

కుళ్లగించు. దే. కొంచెముత్రవ్వు, కెల్లగించు

కుళ్లా. త. కుళ్లాయ

కుళ్లు. దే. చెడుట, క్రుళ్లుట, క్రుళ్ళు, దుఃఖించు

కుళ్లుపోతు. దే. ఏడుపుగొట్టు, క్రుళ్లుపోతు

కూ

కూ. దే. పిలువఁగా పామరజను లెచ్చరించుకొనుటయందు వచ్చును

కూఁక. దే. అఱపు

కూఁకటి. త. జుట్టు, పిల్లజుట్టు, ప్రధానము

కూఁకటిపువ్వె. దే. పక్షివిశేషము

కూఁకటిమూఁగ. దే. ఒకదినుసుపక్షి

కూఁకటివేరు. దే. పెద్దవేరు

కూఁకరించు. దే. కూఁకలువేయు

కూఁకు. దే. అస్తమించు, క్రుంకు

కూఁత. దే. కూయుట

కూఁతకైదువు. దే. శంఖము

కూఁతనేల, కూఁతపట్టు, కూఁతవేటు } దే. కోసునేల, కోసు

కూఁతు, కూఁతురు } దే. కొమార్త

కూఁతురుబుడమ. దే. ఒకానొకతీఁగ

కూకి. దే. పావురము

కూకు. దే. పాలవిఱుగుడు

కూకుడువత్తి. దే. జిల్లేడుకాయగాని బూరుగుకాయగాని పిగిలి గాలికి కొట్టుకొనిపోవు దూది లేశము

కూకుడువత్తులు. దే. తుత్తుమురు,నలినూకలు

కూకుదుఁడు. స. వరుని సత్కరించి సాలంకృతముగఁ గన్యనిచ్చువాఁడు

కూకురుగుండఁగి. దే. పక్షివిశేషము

కూచి. దే. యుద్ధసమయమునందు వాద్యములను వాయించుట, వాఁడి

కూచిచేయు. దే. దండుప్రయాణమగు

కూచిమతము. దే. సాతానులలో నొకమతము

కూచిమారము. స. పోకిరితనము

కూచిమారుఁడు. స. పురుషజాతుల నాలుగింటిలో నొకజాతివాఁడు

కూచేము. దే. చిన్న స్తంభము,గూటము,కుసి

కూజనము } స. పక్షికూఁత, బండిచక్రములధ్వని
కూజితము }

కూటకము. దే. కొప్పు, ఏడికోలలేని నాఁగలి, మోసము

కూటపాకలము. స. ఏనుఁగులకువచ్చునొక జ్వరము, పిత్తజ్వరము

కూటబెట్టు. దే. ఒకవిధమగు పాము

కూటమి. దే. కూడిక, సురతము

కూటము. దే. కొలువుకూటము, చావడి

కూటము. స. అమ్ము, కపటము, ప్రోగు, బొంకు, దుఃఖము, ఇల్లు, కుట్ర, శిఖరము

కూటశాల్మలి. స. కొండబూరుగుచెట్టు

కూటసాక్ష్యము. స. అబద్ధపుసాక్ష్యము

కూటస్థము. స. సర్వకాలమును నొక్క విధముననుండెడు ఆకాశము మొదలైనది

కూటస్థానము. స. నలుగురుకూడుచోటు

కూటహర్మ్యము. స. రాజనగరులోనికచ్చేరి సావడి

కూటాగారము. స. మేడమీఁదియిల్లు

కూటాము. దే. కూటము

కూటినీళ్లు. దే. పుల్లనీళ్లు

కూటిముత్యము. దే. మనుష్యులచేత చేయఁబడు ఒకదినుసు ముత్యము

కూటు. దే. వెంటితో చేయఁబడినగరిసె

కూటుఁడు. స. ఱాయితొలుచువాఁడు

కూటువ. దే. గుంపు, ప్రోగు

కూటువమూఁక. దే. ప్రోత్సాహపఱచి యక్కడక్కడ వెదకితెచ్చిన పిఱికిబలము

కూటువసరులు. దే. మెడలోవేసికొను చంద్రహారములు మొదలగునగలు

కూటువు. దే. గుంపు, ప్రోగు

కూడ. దే. సహితము

కూడఁబడు. దే. చేరు

కూడఁబెట్టు. దే. చేర్చు, తార్చు

కూడముట్టు. దే. తఱుముకొనిపోవు

కూడలి. దే. రెంటిమూఁటికూడిక

కూడలిఱాయి. దే. ఎల్లఱాయి

కూడలివాయి. దే. రెండుపంచేలు చేరెడు మూల నేర్పఱచిన నీటిదారి

కూడిక. దే. చేరిక, సంయోగము, రతి

కూడు. దే. అన్నము, పొందు, తగు, అంకములను మొత్తముచేయు

కూడుదల. దే. లాభము

కూణి. స. ఈచేఁబోయిన చేయిగలవాఁడు

కూణితము. స. మూయఁబడినది, ముడుచుకొన్నది

కూన. త. పిల్ల, బిడ్డ

కూనగుంత. త. మీటుమొదలుఆనెడుపల్లము

కూనరాగము. దే. కీచుమని అఱచుట

కూనరోగము. దే. కంటితెవులు

కూపకము. స. ఓడకంబము, పిఱిఁదిమీఁది గుంత, చెలమ, చేతిసిద్దె

కూపము. స. నుయ్యి, ఓడకంబము, పిఱిఁది మీఁదిగుంత, చెలమ

కూపారము } స. సముద్రము
కూవారము }

కూపి. స. కుప్పె, గాజుకుప్పె

కూపెట్టు. దే. అఱచు, మొఱయిడు

కూబరము. దే. బండినొగ, మనోహరము

కూయి. దే. మొఱ, రక్షణము

కూయు. దే. అఱచు, మొఱపెట్టు

కూర. త. వ్యంజనము, తోఁటకూర మొదలైనవి, వండినవంకాయ మొదలగునవి
కూరట. దే. పొరలుట
కూరపసుపు. దే. కూరలో వేసెడు పసుపు
కూరము. స. అన్నము, వంటకము
కూరాడు. దే. కాఁచినకలి
కూరిచి
కూర్చి } దే. గుణించి
కూరిమి
కూర్మి } దే. స్నేహము
కూరు. దే. కలుగు, పొందు, దుస్సిపోవు
కూరుకు
కూర్కు } దే. నిద్రించు, నిద్ర
కూరుకుపాటు. దే. నిద్ర
కూరుకొను
కూర్కొను } దే. చొచ్చు, చొప్పించు
కూరుచు
కూర్చు } దే. కూడఁబెట్టు, ప్రియపడు
కూరుచుండు
కూర్చుండు } దే. ఆసీనుఁడగు
కూరుపరి
కూర్పరి } దే. కూర్చునట్టివాఁడు, ఘటకుఁడు
కూరుపు
కూర్పు } దే. ఘటన, గుడ్డలను కలిసి కుట్టు
కూర్చము. స. దర్భపిడికిలి, కనుబొమల నడుము, మోసము
కూర్చిక. స. కుంచెకోల, జున్ను, చిత్రము వ్రాసెడు తూలిక, సూది
కూర్చుండఁబడు. దే. కూర్చుండు
కూర్పరము. స. మోఁచెయి, మోఁకాలు
కూర్పాసము. స. చొక్కా, అవిక
కూర్మము. స. తాఁబేలు, ఒకయుపవాయువు
కూలంకష. స. ఏఱు
కూలంకషము. స. సముద్రము, పూర్తియయిన
కూలఁబడు. దే. కూలు, పడు
కూలము. స. దరి, గుంట, దిబ్బ
కూలవతి. స. నది
కూలవేయు. దే. పడవేయు, తటాలున కూర్చుండఁబెట్టు
కూలి. దే. పనిచేసినందుకిచ్చెడు ధనము, పన్ను
కూలు. దే. పడు, చెచ్చు
కూలుచు
కూల్చు } దే. పడఁజేయు, చంపు
కూశ్మాండము
కూష్మాండము } స. గుమ్మడి, పిశాచభేదము
కూస. దే. కుప్ప, కువ్వ
కూసము. త. అరచొక్కా, నిండుచొక్కా, అవికె, పాముయొక్కపైతోలు
కూసు. దే. నీచము, తక్కువ
కూళ. త. క్రూరుఁడు, కుత్సితుఁడు
కూళుఁడు. త. కుత్సితుఁడు, మూఢుఁడు

కృ

కృంతనము. స. కోయుట
కృకణము. స. పక్షివిశేషము, కక్కెర
కృకము. స. కంఠనాళము, బొండుగు
కృకరము. స. కక్కెరయనుపక్షి, ఒకయుపవాయువు
కృకలాసము. స. తొండ, ఊసరవెల్లి
కృకవాకువు. స. కోడి, నెమలి
కృకాటిక. స. పెడతల
కృఛ్రము. స. ఒకవ్రతము, పాపము, బాధ
కృతకము. స. మనుష్యులచేతఁజేయఁబడినది

కృతకర్ముఁడు. స. నేర్పరి
కృతకాద్రి. స. క్రీడించుటకొఱకు నేర్పఱపఁబడిన పర్వతము, చేతగట్టు
కృతకృత్యుఁడు. స. కృతార్థుఁడు
కృతఘ్నుఁడు. స. చేసినమేలుమఱచినవాఁడు
కృతజ్ఞము. స. కుక్క
కృతజ్ఞుఁడు. స. చేసినమేలు నెఱుఁగువాఁడు
కృతపడు. దే. కడచు, విడఁబడు
కృతపుంఖుఁడు. స. గుఱితప్పక బాణమును వేయువాఁడు
కృతమాలకము. స. నల్లగూబ
కృతమాలము. స. ఱేలచెట్టు
కృతము. స. చేయఁబడినది, ఒకయుగము
కృతముఖుఁడు. స. నేర్పరి
కృతలక్షణుఁడు. స. సద్గుణములచేతఁబ్రసిద్ధి నొందినవాఁడు
కృతసాపత్నిక. స. మొదటిపెండ్లాము
కృతహస్తుఁడు. స. గుఱితప్పక బాణమును వేయువాఁడు, నేర్పరి
కృతాంతము. స. భాగ్యము, అశుభకర్మము
కృతాంతుఁడు. స. యముఁడు
కృతార్థుఁడు. స. ధన్యుఁడు
కృతి. స. చేయుట, ప్రబంధము, చదువరి, ధన్యుఁడు, నేర్పరి
కృతుఁడు. స. కడుపుకూటివాఁడు
కృత్తము. స. ఛేదింపఁబడినది
కృత్తి. స. తోలు, చెట్టుపైపట్ట, ఒకానొక దేవత
కృత్తిక. స. ఒకనక్షత్రము
కృత్తివాసుఁడు. స. శివుఁడు
కృత్య. స. చేయుట, సంహారకదేవత
కృత్యము. స. పని, చేయఁదగినది
కృత్రిమధూపకము. స. అనేకపరిమళవస్తువులను కలిపి చేసిన ధూపము

కృత్రిమము. స. మనుష్యులచేఁ జేయఁబడినది, ఉప్పుదినుసు
కృత్స్నము. స. కడుపు, నీళ్లు, అంతయు
కృప. స. దయ, కనికరము
కృపణము. స. పురుగు, నీచము, బీద, నిరాధారమైనది, లోభియైనది
కృపణుఁడు. స. లోభి, కుత్సితుఁడు
కృపాణము. స. కత్తి
కృపాణి. స. కత్తి, కత్తెర
కృపాళువు. స. కనికరము గలవాఁడు
కృపీటము. స. కడుపు, నీళ్లు
కృపీటయోని. స. అగ్ని
కృపుఁడు. స. ద్రోణాచార్యుని మఱఁది
కృమి. స. పురుగు, లక్క
కృశత. స. కృశత్వము, చిక్కిపోవుట
కృశము. స బక్క, సన్నము
కృశరము. స. పులగము
కృశానువు. స. అగ్ని
కృశానురేతసుఁడు. స. శివుఁడు
కృశాశ్వి. స. నటుఁడు
కృశించు. స. సన్నగిల్లు
కృషకము
కృషికము } స. కఱ్ఱు
కృషాణుఁడు. స. సేద్యకాఁడు
కృషి. స. సేద్యము, ప్రయత్నము
కృషికుఁడు
కృషకుఁడు
కృషీవలుఁడు } స. సేద్యకాఁడు
కృష్టము. స. లాగఁబడినది, ఒకసారిదున్నఁబడిన భూమి
కృష్టి. స. దుక్కి, చదువరి
కృష్ణ. స. ఒకానొకనది, ద్రౌపది, ద్రాక్ష

కృష్ణకర్ముఁడు. స. దురాచారుఁడు
కృష్ణదోషము. స. ఒకవిధమగుజ్వరము
కృష్ణపాకఫలము. స. కలివెచెట్టు
కృష్ణపాకి. స. నల్లగురిగింజ
కృష్ణఫల. స. కారుగచ్చె మొక్క
కృష్ణభేది. స. కటుకరోహిణి
కృష్ణము. స. నల్లనిది, ఇనుము, మిరియము, నలుపు, కృష్ణపక్షము, కాకి, కోవెల
కృష్ణల. స. గురిజెచెట్టు
కృష్ణలోహితము. స. హెచ్చు నలుపుగల సిన ఎఱుపు
గంధరసము. స. బోళము
గంధరాజము. స. ఒకానొక గంధద్రవ్యము, చందనము
గంధర్వము. స. మృగవిశేషము, గుఱ్ఱము, మగకోయిల
గంధర్వహస్తకము. స. ఆముదపుచెట్టు
గంధర్వుఁడు. స. దేవయోనివిశేషము, పాటపాడువాఁడు
గంధవతి. స. కల్లు, వ్యాసునితల్లి, నేల
గంధవహ. స. ముక్కు
గంధవహము. స. వాయువు, ముక్కు
గంధవహుఁడు, గంధవాహుఁడు } స. వాయువు
గంధసారము. స. చందనము
గంధాఖువు. స. చేంచే
గంధాత్మము, గంధికము } స. గంధకము
గంధికుఁడు. స. పరిమళద్రవ్యముల నమ్మువాఁడు
గంధిని. స. మఱయఁజెడి గంధద్రవ్యము
గంధిలము. స. పెద్దజాతినక్క, పఱడు, వాసనగలది
గంధేభము. స. మదపుటేనుఁగు
గంధోత్తమ. స. కల్లు
గంధోళి. స. కందురీఁగ, సొంటి
గంప. దే. వెదురుబద్దలు మొదలగువానితో నల్లినతట్ట
గంపపులుఁగు దే. కుక్కుభము
గంబుర, గంబురము, గంబురా, గంబూర, గంబూరము } త. కర్పూరము
గంభారి. స. గుమ్ముడు
గంభీరము. స. లోఁతుగలది
గంభీరవేది. స. అంకుశముతోఁ బొడిచి యెంతబాధపెట్టినను ఒళ్లెఱుఁగని మదపుటేనుఁగు
గంభీరిమ స. గంభీరభావము
గగనకుసుమము. స. శూన్యము
గగనప్రయత్నము. స. మిక్కిలి గొప్పప్రయత్నము
గగనము. త. దుర్లభము
గగనము. స. ఆకాశము, మహావాయువు, శూన్యము, సున్న, స్వర్గము
గగనరత్నము. స. సూర్యుఁడు
గగురు. దే. భయహర్షాదులచేత మేని వెండ్రుకలునిక్కపొడుచుట, రోమాంచము
గగురుపాటు. దే. రోమాంచముకలుగుట
గగురుపు, గగుర్పు } దే. రోమాంచము
గగురుపొడుచు. దే. రోమాంచితమగు
గగురుపొడుపు, గగుర్పొడుపు } దే. గగురుపాటు
గగ్గ. దే. సంకోచించు
గగ్గ. త. గద్దదిక
గగ్గరు. దే. గగురు
గగ్గలకాడు. దే. ధాన్యమురాల్చిన కంకుల సమూహము, నిస్సారము

గగ్గులు. దే. గింజలురాల్చినకంకులు

గగ్గెర. దే. ఒకానొకచెట్టు

గగ్గోలు. దే. కలఁత, క్షోభము

గగ్గోలువడు. దే. కలఁగు, క్షోభించు

గచ్చ. దే. గ్రచ్చచెట్టు

గచ్చు. దే కాంతి, పూఁత, గారపూఁత

గచ్చు. త. వర్ణలోపముగాని, పదలోపము గాని, కలిగినమాట

గచ్చుకొను. దే. పట్టుకొను,వాయురోగము చేత బిగిసికొను

గచ్చులాఁడి. దే. బయటికి యోగ్యురాలి వలె నటించునట్టి స్త్రీ

గచ్చువిచ్చగు. దే. కార్యవైకల్యమగు,ఆఱు మూఁడగు

గజకర్ణము. స. ఏనుఁగు చెవివంటి యొక విసనకఱ్ఱ

గజత. స. గజసమూహము

గజదంతము. స. అభినయ హస్తవిశేషము

గజనిమీలనము. స. కపటము

గజభక్ష్య. స. అందుగుచెట్టు

గజము. స. ఏనుఁగు, మూఁడడుగులకొలఁత

గజయాన. స. ఏనుఁగునడవంటి నడగల ఆఁడుది, ఆఁడుది

గజరిపువు. స. సింహము

గజాననుఁడు. స. విఘ్నేశ్వరుఁడు,వినాయ కుఁడు

గజిబిజి. దే. కలఁత, నలఁగుడు, సందడి, నలఁగినది

గజిబిజించు. దే. కలఁగు

గజేంద్రగజము. స. పదిగజములకు సమాన మగు గొప్ప గజము కొలత

గజ్జి. త. తీఁటకుఱుపు

గజ్జియ } దే. గజ్జె, కింకిణి, చిఱుగంట' మువ్వ
గజ్జె }

గజ్జెగొలుసు. దే. స్త్రీపాదాభరణవిశేషము

గజెగజె. దే. వడఁకుటయందగునను కరణము

గజెనిమ్మ. దే. పెద్దనిమ్మ, లకుచము

గజెను. దే. కపటము

గజెము. దే. తుపాకికి మందుఁగట్టించెడి ఇనుపసలాక

గజ్జె. త. పెద్ద

గజ్జె. దే. తొడసందు

గజ్జె. దే. మదము

గజ్జెరము. త. ఖర్జూరము

గటక. దే. పిండితోఁజేసినజావ

గట్ట. త. సిద్దెనోటికివేసిగట్టించెడు బిరడ

గట్టన. త. గట్టించుట

గట్టి దే. కఠినము, దృఢము, ఉచ్చైశ్శ్రావ్య దముకలది

గట్టించు. త. గట్టనచేయు

గట్టినబోది. దే. బాలక్రీడావిశేషము

గట్టివ. దే. ధూర్తుఁడు

గట్టివా. దే. గట్టిగమాటలాడువాఁడు, గట్టిగ మాటలాడునది, ధూర్తుఁడు, ధూర్త రాలు

గట్టివాఁడు. దే. సమర్థుఁడు

గట్టివాయి. దే. గయ్యాళి, ధూర్తురాలు

గట్టు. త. తీరము, కొండ, గనిమ

గట్టుఁదిమ్మరి. దే. కోఁతి

గట్టుతాలుపు. దే. విష్ణువు

గట్టుదాయ. త. ఇంద్రుఁడు

గట్టురాచూలి. దే. పార్వతి

గట్టులఱేఁడు. దే. హిమవంతుఁడు

గట్టువకాఁడు. దే. శూరుఁడు

గట్టువాలు. దే. సైరంధ్రి, పర్వతమువలెఁ బ్రవర్తించునది, అనఁగా పురుషసాంగత్యముఁ గోరక ధైర్యముతో నుండునది యని వ్యుత్పత్త్యర్థము

గట్టువిలుకాఁడు, గట్టువిలుతుఁడు } దే. శివుఁడు

గట్రాచూలి. దే. పార్వతి

గడ. త. నిడుపాటికోల, సమూహము, కంబము, ఓడకంబము

గడగడ. దే. వడఁకుటయందగు ననుకరణము

గడగడలాడు. దే. వడఁకు

గడచీల. దే. ఏతపుబానయందుండుచీల

గడన. త. ఎన్నిక, స్తోత్రము, సంపాదనము

గడనకత్తె, గడనపడఁతి } త. బోగముది, వేశ్య

గడప. దే. వాకిటిక్రిందిభాగము

గడము. దే. కుండ మొదలగువానిమూఁత

గడము. స. గండెచేఁప, విఘ్నము

గడసాదన. త. సాము, వ్యాయామము

గడసె. దే. అటుక

గడి. దే. ఎల్ల, మరియాద, బలము, పెద్ద

గడించు, గడియించు } త. సంపాదించు, కల్పించు

గడికాళ్లువేయు. దే. రెండురెండు పశువులను ఒక్కొక్కకాలుచేర్చిలంకెవేయు

గడితపడు. త. గట్టిపడు

గడితము. త. తఱచు, ముదుగు, తఱచైనది, ముదుగైనది

గడిత్రాడు. దే. రెండుపశువులను లంకె వేసెడిపలుపు

గడిదేఱు. దే. సమర్థుఁడగు

గడిదొంగ. దే. మర్మమెఱిఁగినదొంగ, కన్నగాఁడు

గడిపోతు. దే. ఆఁబోఁతు, చెడుగొడ్డు

గడియ. త. ఇరువదినాలుగు నిమిషముల కాలము, గడెమ్రాను

గడియారము. త. కాలపరిమాణమును దెలుపునట్టియొక యంత్రము

గడు. దే. దారువిశేషము, చెక్క

గడులుఁడు. స. కుబ్జుఁడు

గడువు. దే. నిర్ణయకాలము

గడువు. స. కణఁతి [వాఁడు, కఠినుఁడు

గడుసరి. దే. అసాధ్యుఁడు, ధైర్యముగల

గడుసు. దే. కాఠిన్యము, ధైర్యము, కఠినము, అసాధ్యము, కుజనుఁడు, కుత్సితస్త్రీ

గడుసువడు. దే. ధీరుఁడగు

గడె. త. గడియ

గడ్డ. త. దుంప, వ్రణము, మట్టిపెల్ల, ద్వీపము

గడ్డపలుగు, గడ్డపాఱ } దే. నేల పెల్లగించెడుసాధనవిశేషము, గునపము

గడ్డప్రొయ్యి. దే. గడ్డలుగా నేర్పఱచిన పొయ్యి

గడ్డము. త. చిబుకము, శ్మశ్రువు

గడ్డి. దే. కసవు, తృణము

గడ్డిపిట్ట. దే. పక్షివిశేషము

గడ్డిబొద్దు. దే. చుట్టకుదురు, పెద్దగడ్డిమోపు

గడ్డు. దే. అసాధ్యము, మిక్కిలి

గడ్డుకొను. దే. అతిశయించు

గడ్డెనబొద్దు. దే. బాలక్రీడావిశేషము

గణకుఁడు. స. జోస్యుఁడు, కరణమువాఁడు

గణగణ. దే. ఘంటాధ్వనియందగు ననుకరణము

గణన. స. ఎన్నిక

గణనీయము. స. ఎంచఁదగినది

గణపతి. స. విఘ్నేశ్వరుఁడు

గణము. స. సమూహము, ప్రముఖులసమూహము, సేనావిశేషము, సేవకజనము, జాతి, తరగతి, సమాజము

గణరాత్రము. స. పెక్కురాత్రుల సమూహము

గణరూపము. స. జిల్లేడు

గణహాసకము. స. నల్లకచోరము

గణాధిపుఁడు. స. విఘ్నేశ్వరుఁడు, శివుఁడు

గణి. స. సాంగముగా వేదాధ్యయనముచేసినవాఁడు

గణించు. స. ఎంచు, లక్ష్యపెట్టు

గణిక. స. వేశ్య, ఆఁడేనుఁగు

గణికారిక. స. నెల్లిచెట్టు

గణికుఁడు. స. లెక్క పెట్టువాఁడు, కరణము, మహాగణితశాస్త్రజ్ఞుఁడు

గణితము. స. గణితశాస్త్రము, అంకవిద్య, ఎంచఁబడినది

గణితవ్యము. స. ఎంచఁదగినది

గణితి. స. గణితశాస్త్రజ్ఞుఁడు

గణిల్లు. దే. ఎద్దుఱంకెవేయుట, గంట మ్రోఁగుట మొదలగు వానియందగు ధ్వన్యనుకరణము

గణుతి. త. ఎన్నిక, స్తోత్రము, లక్ష్యము

గణుతించు. త. ఎంచు, స్తోత్రముచేయు, లక్ష్యముచేయు

గణెము. దే. వేషధారులుధరించెడు లక్క సొమ్ము

గణేయము. స. ఎంచఁదగినది

గణ్యుఁడు. స. ఎంచఁదగినవాఁడు, గౌరవనీయుఁడు

గతపడు. దే. కడచు, చచ్చు

గతము. స. పోక, పోయినది, తెలియఁబడినది, చచ్చినది, పొందినది, చలనము, నడక, సంగతి, పద్ధతి

గతాగతము. స. పోవుచువచ్చుచుండినది

గతానుగతికుఁడు. స. జరిగినవానిని అనుసరించి పోవువాఁడు

గతి. స. పోక, త్రోవ, ఉపాయము, శరణము, విధము, దశ, ఆధారము, చలనము, నడక, ప్రవేశము, స్వర్గప్రాప్తి, బ్రతుకుతెరువు, ఫలితము

గతికుఁడు. స. గతిగలవాఁడు

గతుఁడు. స. పోయినవాఁడు, పొందినవాఁడు

గతుకు. దే. ఎంగిలి తిను, కుక్కవలెనాకు, గొయ్యి

గత్త / గత్తము / గత్తర } దే. ఎరువు

గత్తు. దే. మూత్రగంధము

గత్యంతరము. స. మఱియొకగతి

గద. స. గుదియ

గదము. స. తెవులు, పలుకుట, మాట

గదాగ్రజుఁడు. స. గదునియన్న, విష్ణువు

గదాధరుఁడు. స విష్ణువు

గది. దే. ఇంటిలోపలియఱ

గది. స. గదను ధరించినవాఁడు, విష్ణువు, తెవులు గలవాఁడు

గదితము. స. చెప్పఁబడినది

గదుకు. దే. గతుకు, ఎంగిలితిను

గదుము / గదుముకొను } దే. గద్దించు, త్రోయు

గదురు. దే. చెడుకంపు, వ్యాపించు

గద్గదము. స. డగ్గుత్తికపడిన మాట, నత్తి, అస్ఫుటవాక్కు

గద్గదస్వరము. స. డగ్గుత్తికపడినస్వరము, ఎనుపోతు

గద్దదిక. స. డగ్గుత్తిక
గద్ద. త. పక్షివిశేషము, గృధ్రము
గద్దగోరు. త. చోరసాధనవిశేషము, కిటికీ తలుపుకు వేయు నిత్తడికొక్కెము
గద్దన. దే. గద్దింపు
గద్దఱి. దే. దిట్టతనముగలది
గద్దఱించు. దే. వణఁకు
గద్దఱికాఁడు. దే. దిట్టతనము గలవాఁడు, గడుసువాఁడు
గద్దించు దే. కోపముచేత అదలించు
గద్దియ. త. ఉన్నతపీఠము, సింహాసనము
గద్దువ. దే. గడ్డము
గద్దె. త. ఉన్నతపీఠము, సింహాసనము, వరహా, సోదె
గద్దెపొంకము. దే. పరువునకుఁ దగిన మర్యాదమాట
గద్యము. స. వచనము, చెప్పఁదగినది
గద్యాణము. స. వరహా
గనప. దే. పెద్ద
గనము. త. అధికము
గనయము. దే. పోఁకముడి, వింటికొప్పు
గని. త. లోహములుపుట్టుచోటు, బిలము
గనిమ. దే. కట్ట, గట్టు
గనియ. త. ఖండము
గనివాఁడు. దే. గనులు త్రవ్వువాఁడు
గనీబు. దే. ఒఱ
గనుపు. దే. పర్వము, కనుపు
గనె. త. గనియ, ముక్క
గన్నెరు } దే. కరవీరపుష్పము
గన్నేరు }
గపటిక. స. వరిగపైరు
గబీలు. దే. మంటయందగు ధ్వన్యనుకరణము
గబ్బాటు. దే. వెలతక్కువైనది, కలఁత
గబ్బ. త. కపటము
గబ్బి. త. కుక్కకీయఁబడిన పేరు, గర్వము కలవాఁడు, ధీరుఁడు, గొప్పది
గబ్బిడాయి } దే. గబ్బిలము
గబ్బిలాయి }
గబ్బిలి. దే. పిడికిలి
గబ్బు. దే. దుర్గంధము
గబ్బు. త. గర్వము, మదము
గబ్బుచీఁకటి. దే. గాఢాంధకారము
గబ్బుచెంకమెకము. దే. ఏనుఁగు
గబ్బులుఁగు. దే. ఒకానొక శకునపుపక్షి, భాసంతము
గభస్తి. స. అగ్ని పెండ్లాము, సూర్యకిరణము, సూర్యుఁడు
గభీరము. స. గంభీరము, లోఁతు
గభీరిమ. స. గంభీరిమ
గభోళి. స. ఒఱగుదిండు
గమకము. దే. యత్నము, అధికము, మనోజ్ఞము
గమకము. స. సంగీతశాస్త్రమునందు స్వరవిన్యాసభేదముల తోఁపఁజేయునది
గమకించు. దే. యత్నించు
గమగమించు. దే. గమగమ యని వాసన కొట్టు
గమనము. స. పోక, ప్రయాణము, తలఁపు
గమనించు. స. పోవు, తలఁచు
గమనిక. దే. విధము
గమనిక. స. నడపు
గమనీయము. స. పొందఁదగినది, గ్రహింపఁదగినది
గమము. స. పోక, ప్రయాణము, త్రోవ
గమాయించు. దే. గమగమించు
గమి. దే. సమూహము, తఱచు
గమించు. స. పోవు, గమియించు

గమికత్తె. దే. అంతఃపురమునందు కావలి యుండెడు నాఁడుది
గమికాఁడు. దే. అధిపతి, సేనాధిపతి, ముఖ్యజనుఁడు
గమికొను. దే. ప్రోగుపడు
గమ్యము. స. పొందఁదగినది, కోరఁదగినది, తలఁపఁబడినది
గమ్యుఁడు. స. స్త్రీపొందఁదగినవాఁడు
గయ. స. తీర్థవిశేషము
గయము. స. పశువు, గయ, భాగ్యము, ఇల్లు, కుటుంబము, సంతానము
గయాళము, గయ్యాళము } దే. ధిక్కారపుమాట
గయాళి, గయ్యాళి } దే. ధిక్కరించి మాటాడునది
గయాళించు, గయ్యాళించు } దే. ధిక్కరించిమాటాడు
గయాళు. దే. సేద్యముచేయుటకుఁ దగని పొలము
గర. దే. గడ్డ, ముద్ద
గరకట్టు. దే. గడకట్టు
గరకొను. దే. గడ్డకట్టు
గరగ. త. చిన్నకుండ, చిన్నపాత్రము
గరగడ. దే. సీసాలో చేమురు పోయుట కుపయోగించు గరాటీ
గరగర. దే. నిర్దోషము, నిర్మలము
గరగరిక. దే. నైర్మల్యము, అందము
గరజి. స. ఒకానొక కరణము
గరణము. స. మ్రింగుట, విషము
గరదుఁడు. స. విషముపెట్టువాఁడు
గరము. స. ఒకకరణము, కృత్రిమవిషము
గరపడు. దే. గడ్డకట్టు
గరసించు. దే. ఘర్షించు, ముట్టడించు
గరళము. స. విషము

గరాగరి. స. డావరడంగిచెట్టు
గరాసు. త. దుష్టుఁడు, దుష్టురాలు
గరాసులు. దే. రాక్షసులు
గరిఁటె. దే. లోహపుతెడ్డు, గంటె
గరికొను. దే. గట్టిపడు
గరిగట్టు. దే. మూర్తీకరించు, కనఁబడు
గరిడి. త. సాము, సాముకూటము, చోటు, సమీపము
గరిడిముచ్చు. దే. మంచివానివలె దగ్గఱఁ జేరియుండి సమయముకని పెట్టి దొంగిలించెడివాఁడు
గరిడియ. త. బుట్ట
గరిత. త. ఇల్లాలు, పతివ్రత
గరితము. స. విషము కలుపఁబడినది
గరిమ, గరిమము } స. గొప్పతనము, శ్రేష్ఠము, అష్టైశ్వర్యములలో నొకటి
గరిమిడి. దే. గటిక
గరిమిడికొక్కు. దే పందికొక్కు
గరివించు త. గర్వపడు
గరిష్ఠము. స. మిక్కిలి గురువు
గరిసె. త. ధాన్యముంచెడు కొట్టు, మాన విశేషము
గరు. దే. రోమాంచము
గరుగు. దే. ఒకానొకచెట్టు
గరుటామంతుఁడు, గరుటాలమంతుఁడు } త. గరుత్మంతుఁడు
గరుడకంబము. త. దేవళమందలిగరుడస్తంభము
గరుడధ్వజుఁడు. స. విష్ణువు
గరుడపచ్చ. త. మరకతము
గరుడసరులు. త. శాలిధాన్యవిశేషము
గరుడస్తంభము. స. దేవళము వాకిటచివర గంటలు గల్గి నాటఁబడియున్న ధ్వజస్తంభము

గరుడాగ్రజుఁడు. స. గరుత్మంతునియన్న, అనూరుఁడు
గరుడి. త. గరుత్మంతుఁడు
గరుడిరవుతు. త. విష్ణువు
గరుడుఁడు. స. గరుత్మంతుఁడు
గరుత్తు. స. ఱెక్క
గరుత్మంతము. స. పక్షి
గరుత్మంతుఁడు. స. గరుడుఁడు
గరుపాటు. దే. గగురుపాటుపు
గరుపాటుమొన. దే. పందిమూఁతిముట్టె
గరుపాఱు. దే. రోమాంచితమగు
గరుము. త. గులకరాళ్ల చేత గట్టియైనది, గరుపనేల
గరువతనము. దే. మగఁటిమి
గరువపుటెండ. దే. తీక్ష్ణమైన యెండ
గరువము. త. గర్వము, గౌరవము, విరివి
గరువు. దే. చెంప
గరువు. త. గరుపనేల
గరుసు. దే. మర్యాద, మేర, తోలు
గరుసు. త. గరుపనేల
గర్గరము. స. సుడిగుండము, కవ్వము
గర్గరి. స. పెరుఁగుచిలికెడు కుండ
గర్జ. స. మేఘము మొదలగువానిధ్వని, సింహనాదము
గర్జనము. స. మేఘము మొదలగువానిధ్వని, కోపము, యుద్ధము, చీవాట్లు
గర్జించు. స. గర్జనముచేయు, కోపించు
గర్జితము. స. మేఘము మొదలగువానిధ్వని
గర్తము. స. పల్లము, శ్మశానము
గర్తిక. స. సాలెవాఁడు నేయుచోటు
గర్తాటము. స. ఎలుక, పందికొక్కు
గర్దభము. స. గాడిద
గర్దభాండము. స. కలజువ్విచెట్టు
గర్దనము. స. ఇచ్ఛగలది
గర్దము. స. కోరిక
గర్భకము. స. వెండ్రుకలలోపల ముడుచు కొన్న పూలదండ
గర్భదరిద్రుఁడు. స. తిండికిలేని దిక్కుమాలినవాఁడు
గర్భదీక్ష. స. భార్య గర్భిణిగానున్నప్పుడు భర్తక్షౌరముచేయించుకొనక యుండుట
గర్భము. స. కడుపు, కడుపులోనిపిండము, బిడ్డ, ప్రసవకాలము, లోపలిభాగము, లోపలిగది, బిలము, నదియొక్కమధ్య భాగము
గర్భవతి. స. గర్భిణీస్త్రీ
గర్భశత్రువు. స. వైకివిరోధముగాఁ గనఁబడని గొప్పశత్రువు
గర్భాగారము. స. లోపలిగది
గర్భాధానము. స. నిషేకము
గర్భాశయము. స. గర్భముకు జొట్టుకొని యుండెడు సంచి, మావి
గర్భిణి. స. చూలాలు
గర్భితము. స. కడుపుతోనున్నది, నిండినది
గర్ముత్తు. స. తృణసస్యము, గంటె
గర్వభంగము. స. అవమానము
గర్వము. స. అహంకారము, మదము
గర్వి. స. గర్వముకలవాఁడు
గర్వించు. స. గర్వపడు
గర్వితుఁడు. స. గర్వించినవాఁడు
గర్హణము. స. నింద
గర్హించు. స. నిందించు

గర్హితము. స. నిందింపఁబడినది
గర్హ్యము. స. నింద్యము
గర్హ్యవాది. స. కొఱ్ఱమాలినమాటలాడు వాఁడు
గర్హ్యుఁడు. స. అధముఁడు
గఱగఱ. దే. భక్ష్యములునమలుటయం దగు ధ్వన్యనుకరణము
గఱగఱలాడు. దే. గఱగఱయనిమ్రోఁగు
గఱగొఱ. దే. తక్కువ
గఱి. త. ఱెక్క, బాణముఱెక్క
గఱిక దే. ఒకదినుసుకసవు
గఱికచెక్క. దే. పచ్చికతోడిమట్టిపెల్ల
గఱికమ్మి. దే. గఱుకుతోడికమ్మి
గఱిచిప్ప. దే. ముత్యపుఁజిప్ప
గఱిబద్ద. దే. గఱుకుతోడి తాటాకుబద్ద
గఱుకు. దే. కొడవలి మొదలగువానికక్కు
గఱుగు. దే. ఒకానొకచెట్టు
గఱువ. త. పెద్ద, గొప్పవాఁడు
గఱ్ఱె. దే. చేఁపలను బట్టెడు సాధనము
గలఁతియ. త. గిండిచెంబు
గలతరించు. దే. ఒడలు జల్లుమను
గలబ. దే. కలఁత
గలబరించు. దే. కలఁగు
గలజెరు, గలిజేరు } దే. ఒకవిధమగు మొక్క
గలిబిలి. దే. సందడి
గలీబు. దే. గవుసెన, ఒఱ
గల్ల. దే. పొల్ల, మాదిగవాఁడు తోలునాన వేసెడుచేట్టి
గల్లకము. స. సారాయిఁపోసికొను కాచ పాత్రము
గల్లము. స చెక్కిలి

గవతము. దే. కసవు
గవను, గవఁకు } దే. గోపురము, సింహద్వారము
గవయము. స. గురుపోతు, ఒకదినుసుఎద్దు
గవరన. త. ఎఱుపు
గవలము. స. ఎనుపకొమ్ము
గవాంపతి. స. ఎద్దు, గొల్లవాఁడు
గవాక్షము. స. కిటికీ
గవాక్షి. స. పిన్నపాఁపరచెట్టు
గవాదని. దే. పసులుమేయుఁకంచె
గవి. దే. గుహ, పల్లము
గవి. స. ఆవు
గవిలెము. దే. గంధములోరాచికలిపెడు విత్తు
గవీనము. స. ఆవులుమేసినచోటు
గవుండ్లవాఁడు. త. సారాయినమ్మువాఁడు, కల్లుగీఁచువాఁడు
గవేధుక, గవేధువు } స. అడవిగోదుమలు
గవేరుకము. స. ఎఱ్ఱసీమసున్నము
గవేషణ, గవేషము } స. వెదుకుట
గవేషించు. స. వెదకు
గవేషితము. స. వెదకఁబడినది
గవ్య. స. ఆవులమంద
గవ్యము. స. అల్లెత్రాడు, ఆవుపాలు మొద లగునది, ఆవునకు హితమైనది, పశువు లు, పశువుల మేఁతగలబీడు
గవ్యూతి. స. రెండుకోసులకొలఁది
గవ్వ. దే. శంఖముదినుసు
గవ్వచౌకము. దే. వెలిగారము
గళికము. స. గసి

గస. దే. ఉబ్బసము

గసగసలు } త. ఒకదినుసువిత్తులు
గసగసాలు

గసి. దే. మేకు

గసి. త. నేతిమడ్డి

గసిక. దే. కొనచెక్కినకొయ్య, బాణము

గసిబిసి. దే. కలఁగినది, గజిబిజి

గస్తీలు. దే. కావలివారు

గస్తు. దే. ఊరుతిరిగికాచేకావలి, దుర్వాసన

గహనము. స. అడవి, గుహ, దుఃఖము, చొరరానిది, ఎఱుఁగ శక్యముకానిది

గహరము. స. పొయికిఁబెట్టెడు కట్టె

గహీయము. స. గుహాసంబంధమైనది

గహ్వరము. స. అడవి, గుహ, పొదరిల్లు, కపటము, లోఁతైనది, చొరశక్యము కానిది, దాఁగునట్టిచోటు

గహ్వరి. స. భూమి

గహ్వరితము. స. దాఁచేఁబడినది

గళంతిక. స. గిండిచెంబు

గళకంబళము. స. గంగడోలు

గళగండము. స. గండమాల

గళనము. స. జాఱుట, కాఱుట

గళము స. కుత్తుక

గళశుండిక. స. కొండనాలుక

గళాంకురము. స. కొండనాలుక, అంగిటి ముల్లు

గళితము. స. జాఱినది, తినఁబడినది

గళ్య. స. కంఠములసమూహము

గళ్ల. దే. కళ్ల, గట్టిపడినయుమ్మి

గళ్లేము. దే. పాలమీఁగడవంటి లేఁత కొబ్బెర

గా

గాంగము. స. గంగది

గాంగుఁడు. స. భీష్ముఁడు, కుమారస్వామి

గాంగేయము. స. బంగారు

గాంగేయుఁడు. స. భీష్ముఁడు, కుమారస్వామి

గాంగేరుకము. స. బలుసుమొక్క

గాంగేరుకి. స. బీఱమొక్క

గాండివము } స. అర్జునునివిల్లు, విల్లు
గాండీవము

గాండ్రించు. దే. ముఖముఉబ్బు

గాండ్ల. దే. నూనెఅమ్మి జీవించెడుజాతి

గాంత్రి. స. ఎడ్లబండి

గాంధర్వము. స. పాట, కన్యావరులు పరస్పరేచ్ఛచేతఁ జేసికొనువివాహము, దినసప్తమాంశము

గాంధర్వుఁడు. స. గంధర్వుఁడు

గాంధారము. స. ఒకస్వరము, ఒకానొక దేశము, దినసప్తమాంశము

గాంధారి. స. గంజాయి, ధృతరాష్ట్రుని భార్య

గాంధారేయుఁడు. స. దుర్యోధనుఁడు

గాంధికుఁడు. స. పరిమళద్రవ్యముల నమ్ము వాఁడు

గాంభీర్యము. స. గంభీరభావము

గాఁజెర. దే. ఒకానొకదుంప

గాఁడి. దే. నిడుపుగా నేర్పఱచినపల్లము

గాఁడికడుగు. దే. సంచయనముచేయు

గాఁడు. దే. కామమదము

గాగర. దే. స్త్రీలుకట్టుకొనుపావడ

గాజె. త. ధాన్యముపోవుటకు ఒఱలచే నేర్పఱచఁబడినతావు

గాజు. త. ఒకదినుసుమన్ను, గాజుమట్టితో చేసిన వలయములు

గాజుప్పు. దే. ఒకానొకఉప్పు

గాజులవాండ్రు. దే. గాజులమ్మెడివారు

గాజువాఱు. దే. కాంతిహీనమగు

గాటము. త. అధికము

గాటు. త. కారము

గాడి, గాడీ } దే. రథవిశేషము, బండి

గాడిద, గాడ్దె } త. గార్దభము

గాడిదకాళ్లవాఁడు. దే. మోఁకాళ్లు తగులువాఁడు

గాడిదపులి. దే. దుమ్ములగొండి

గాడు. దే. గ్రుచ్చుకొను, నాటు

గాడుపు, గాడ్పు } దే. గాలి

గాడుపుచూలి, గాడుపుపట్టి } దే భీముఁడు, హనుమంతుఁడు

గాడుపుమేపరి. దే. సర్పము

గాడుపుసంగడీఁడు. దే. అగ్ని

గాఢము. స. అధికము, లోఁతులేనిది, లాభమందలి కోరిక, అడుగుభాగము

గాణ. త. పాటకాఁడు, పాటకత్తె

గాణపత్యమ. స. గణేశునిపూజించుట

గాణాపత్యము. స. ఒకమతము

గాణిక్యము. స. గణికలసమూహము

గాణీ. త. పాటకత్తె

గాణుఁడు. త. పాటకాఁడు

గాణేయము. స. గణనీయము

గాణేశుఁడు. స. గణేశునిపూజించువాఁడు

గాత. త. దెబ్బ

గాత. స. పాటపాడువాఁడు

గాతము. త. పల్లము

గాతవ్యము. స. పాడఁదగినది

గాతి. త. తిండి

గాతుకలఁగు. దే. భేదిల్లు

గాతు. దే. ధైర్యము

గాత్రము. దే. స్థూలము

గాత్రము. స. శరీరము, అవయవము

గాథ. స. చరిత్రము, పద్యము, పాట, చక్కఁబఱపఁబడనిభాష

గాథకుఁడు. స. పాటకాఁడు

గాథము. స. పాట

గాద. దే. చెమటకాయలతఱుచు

గాదము. దే. పైరులోని కసవు, ఆకు

గాదిలి. దే. ప్రేమము, చుట్టము

గాదె. త. గాజె

గాధము. స. మిట్టు, కోరిక, లోఁతులేనిది, లాభమందలి కోరిక, అడుగుభాగము

గాధి. స. విశ్వామిత్రునితండ్రి

గాధేయుఁడు. స. విశ్వామిత్రుఁడు

గానము. స. పాట, గీతము, పాడుట, ధ్వని, స్తోత్రము

గానుఁగ. దే. నూనెదీసెడియంత్రము

గానుఁగపిండి. దే. తెలికపిండి

గాబ. దే. తృణవిశేషము, గాబము

గాబు. దే. కొప్పెర, పెద్దపాత్రము, కలుపు, చెత్త

గామ. దే. పిపీలికావిశేషము

గామిడి. త. శ్రేష్ఠుఁడు, శ్రేష్ఠము

గాము. త. సూర్యాదిగ్రహము, పిశాచము

గాములఱేఁడు. దే. సూర్యుఁడు

గాయకము. దే. మర్మము, గూఢము
గాయకుఁడు. త. గ్రహణశక్తికలవాఁడు
గాయకుఁడు. స. పాటపాడువాఁడు
గాయత్రి. స. మంత్రవిశేషము, ఒకఛందస్సు, చంద్రచెట్టు
గాయని. స. పాటపాడునది
గాయనుఁడు. స. పాటపాడువాఁడు
గాయమానము. దే. శస్త్రవిద్యావిశేషము
గాయము. దే. కత్తిదెబ్బ, పుండు
గాయము. స. పాడుట, పాట
గార. దే. గచ్చు
గారడము. త. విషమంత్రము, మాయ
గారడి
గారడీఁడు } త. పాములవాఁడు
గారము
గారవము } త. గొప్పతనము, ప్రేమము
గారవించు. త. గౌరవపఱచు, ఆదరించు
గారవిలు
గారవిల్లు } త. గౌరవపడు
గారాబము
గారాబు
గారాము } త. గొప్పతనము, ప్రేమము
గారు. దే. పూజ్యత్వమును దెలుపునది
గారుడము. స. గరుడపచ్చ, విషమంత్రము, గరుడునిది
గారుడికుఁడు స. పాములవాఁడు
గారుత్మతము. స. పచ్చ, మరకతము
గారె. త. పడ, మినుములతో చేయఁబడు నొకపిండివంట
గార్దభము. స. గాడిద
గార్భము. స. గర్భసంబంధమగునది
గార్భిణము. స. చూలాండ్రసమూహము
గార్హపత్యము. స. ఒకశ్రౌతాగ్ని
గార్హస్థ్యము. స. గృహస్థధర్మము
గార్హ్యము. స. గృహసంబంధమగునది
గాలకాఁడు దే. చేపలను బట్టువాఁడు
గాలనము. స. వడియఁగట్టుట, కఱఁగుట
గాలము
గాలాము } దే. చేపలను బట్టుసాధనము
గాలవము. స. లొద్దుగచెట్టు
గాలి. దే. వాయువు, మృగముల దేహవాసన, పిశాచము
గాలి. స. నింద, దుర్భాష
గాలించు. దే. శోధించు, వెదకు
గాలికుంటు. దే. పశువులకు గొరిజలయందు పుండుపడెడు వ్యాధి
గాలికుక్క. దే. వేఁటకుక్క
గాలిగాఁడు. దే. గాడిద
గాలిగుడి. దే. సూర్యచంద్రులకుఁ జుట్టు నేర్పడెడు మండలము, పరివేషము
గాలిగొను. దే. గాలిపాఱు
గాలిగోపురము. దే. దేవళముయొక్క ఎత్తైన గోపురము
గాలిగ్రుడ్డు. దే. పేద, మూఢుఁడు
గాలిచూలి. దే. అగ్ని, భీముఁడు, హనుమంతుఁడు
గాలితము. స. వడపోయఁబడినది, కరఁగఁబడినది
గాలిదిండి. దే. సర్పము
గాలినెచ్చెలి. దే. అగ్ని
గాలిపంట. దే. నిర్ణయములేనిపంట
గాలిపటము. దే. బాలక్రీడాసాధనవిశేషము
గాలిపడగ. దే. గాలిపటము
గాలిమాట. దే. లోకప్రవాదము
గాలిమేపరి. దే. సర్పము

గాలివాన దే. గాలితోడివాన
గాలివేఁత. దే. గాలికొట్టుట, జ్వరభేదము
గావు. దే. బలి
గావుకోడి. దే. మూలికావిశేషము
గావుపట్టు దే. చంపు, నాశముచేయు, గట్టిపట్టు
గాసటబీసట. దే. సలక్షణముగాని చదువు, గందరగోళము, పనికిమాలిన సంగతులు
గాసము. త. ఆహారము, గడ్డి, జీవనము
గాసి. దే. శ్రమము
గాసిఁబడు. దే. బాధపడు
గాసిఁబెట్టు. దే. బాధించే
గాసించే. దే. బాధపెట్టు, శ్రమపఱచే, ధరించే
గాసిచేయు. దే. నాశముచేయు
గాసియగు. దే. నాశమగు
గాసిల్లు, గాసిలు } దే. బాధపడు, శ్రమపడు, కోపపడు
గాహనము. స. స్నానము, మునుక
గాహము. స. మునుఁగుట, లోఁతు, అంతర్భాగము
గాహితము. స. మునిఁగినది, స్నానము చేయఁబడినది, ప్రవేశించినది
గాళకుఁడు. దే. ధీరుఁడు, ప్రౌఢుఁడు

గి

గింజ. దే. విత్తు
గింజలు. దే. ధాన్యము
గింజకొను. దే. బిడ్డలు వెలికలఁ బండుకొని యేడ్చునప్పుడు కాళ్లు విదిలించే
గింటెన. దే. దింటెనచెట్టు
గింటెము. దే. జంట నేఁతవస్త్రము
గిండి. దే. సన్నపుమెడగల చెంబు
గిచ్చు. దే. గీచే
గిజిగాఁడు, గిజ్జిగాఁడు } దే. పచ్చపిట్ట
గిజిగిజి. దే. తన్నుకొనుటయందగుధ్వన్యనుకరణము
గిజిగిజిగొను, గిజిగిజిలాడు } దే. తత్తఱపడు
గిజేరు. దే. మామిడిపండు మొదలగువాని యందుండు గుజ్జు
గిటక. దే. పొట్టి, వామనుఁడు
గిటగిట. దే. పండ్లు కొఱుకుటయం దగు ధ్వన్యనుకరణము
గిటగిటన. దే. అల్పము, సూక్ష్మము, కృశము
గిటగిటమను. దే. వడఁకు
గిట్ట దే. పశువుల కాలిగోరు, బాణము
గిట్టించే. దే. గిట్టుబడియగు, చౌకఁజేయు
గిట్టింపు. దే. గిట్టుబడి
గిట్టు. దే. అనుకూలించే, చచ్చు, నశించు
గిట్టుబడి. దే. అమ్మకమునందలి లాభము
గిడస. దే. ఎదుగక పొట్టియగుట, గిటక
గిడిగిల్లు. దే. నమస్కారము
గిడిగొను. దే. బిగియు
గిడియ. దే. తప్పెట
గిడుగు. దే. కామలేని గొడుగు
గిడ్డ. దే. పొట్టి, వామనుఁడు
గిడ్డంగి. దే. సరకులుంచి యమ్మెడుఇల్లు
గిడ్డి. త. ఆవు
గిడ్డు. దే. శ్యేనవిశేషము
గిత్త. దే. కోడె, ఎద్దు
గిద్ద. దే. సోలయందు నాలవభాగము
గిద్దు. దే. డేగ
గినియ. త. కటభిపృతము

గినుమాడు. దే. వంచించు
గినుము. దే. వంచన
గిన్నియ } దే. త్రాగెడుగిన్నె, గిన్నె
గిన్నె }
గిబ్బ. దే. అచ్చుటెద్దు, వృషభము
గిబ్బరాతు. దే. శివుఁడు
గిర. స. వాక్కు
గిరక. దే. నూతిరాట్నము, ఘటయంత్రము
గిరగిర. దే. తిరుగుటయందగు ధ్వన్యనుకరణము
గిరణము. స. మ్రింగుట
గిరవు. దే. కుదువ
గిరస. దే. పాఁకుఁబోతు, పిఱికి
గిరాటువేయు. దే. ఉవ్వ
గిర. స. మ్రింగుట, కొండ, అచ్చనగాయలు
గిరిక. స. చిట్టెలుక, జెంగ, వసురాజుభార్య, పార్వతి
గిరికన్య. స. పార్వతి
గిరికము. స. బొంగరము
గిరికర్ణి. స. దింటెనచెట్టు
గిరిగిటలు } దే. ఆడునప్పుడు వాయించెడు
గిర్గిటలు } కంచుతాళము
గిరిజ. స. పార్వతి, మాదీఫలము
గిరిజము. స. అభ్రకము, లోహము, కొండయందుఁ బుట్టినది, సిలాజిత్తు
గిరిధరుఁడు. స. విష్ణువు
గిరిభిత్తు. స. వజ్రాయుధము
గిరిమల్లిక. స. కొండమల్లె
గిరియకము. స. అచ్చనగాయలు, బాలురాడుకొను వస్తువు
గిరిశుఁడు. స. శివుఁడు
గిరిసెము. త. శిరీషవృక్షము
గిరిస్తని. స. భూమి
గిరీశుఁడు. స. శివుఁడు, హిమవంతుఁడు, బృహస్పతి
గిఱక. దే. గిటక, పొట్టి
గిఱకతాఁడు. దే. హింతాలవృక్షము
గిఱకపడు. దే. తగ్గు, చెడిపోవు
గిఱి. దే. వలయాకారపురేఖ
గిఱికొను. దే. చుట్టుకొను
గిఱుకు. దే. అక్షరములను వంకరకొంకరగా గీఁచు, తప్పువ్రాఁతను తుడుచు
గిఱుక్కు. దే. మరలుటయందగు ననుకరణము
గిఱుపు. దే. కన్నుత్రిప్పు, కదలించు
గిఱ్ఱు. దే. తిరుగుటయందగు ననుకరణము
గిలక. దే. గిలగిలమ్రోఁగు బాలక్రీడోపకరణము
గిలకచెట్టు. దే. ఘంటారవవృక్షము
గిలకబండి. దే. చిన్నచక్రములబండి
గిలకరించు. దే. గిలకొట్టు, చిలుకు, మ్రోఁగు
గిలకొట్టు. దే. వ్రేళ్లతో కదలించు, కుదిలించు
గిలగిలచెట్టు. దే. గిలగిచ్చెచెట్టు
గిలి. దే. భయము
గిలిగించు. దే. గిలిగింతపెట్టు
గిలిగింత. దే. చక్కిలిగింత
గిలిగిలి. దే. గిలిగింత
గిలిగిలించు. దే. గిలిగించు
గిలిగిలింత. దే. గిలిగింత
గిలుకు. దే. మెట్టెలు మొదలగువానియందగు, ధ్వన్యనుకరణము
గిలుపు. దే. కన్నుగిఱుపు
గిలుబాడు. దే. అపహరించు

గిలుబు. దే. అపహరణము, చౌర్యము

గిలుబుకొను } దే. అపహరించు
గిలుబుసేయు

గిలువు. దే. చౌర్యము

గిల్లకన్ను. దే. మెల్లకన్ను

గిల్లచూపు. దే. మెల్లచూపు

గిల్లు. దే. నఖక్షతముచేయు, పూవులు మొదలగువానిఁగోయు, నఖక్షతము

గిల్లుడు. దే. నఖక్షతము

గివుఱు. దే. గీఱు

గిళనము. స. తినుట

గిళితము. స. తినఁబడినది

గీ

గీఁక. త. ఏనుఁగుకూఁత

గీఁకు. దే. కత్తిమొదలగువానితో గీఁచు

గీఁటు. దే. పండ్లుకొఱుకు, కన్నుగిఱుపు, చిమ్ము, అనాదరము

గీఁత. దే. గీటు, రేఖ

గీఁతకట్టియ } దే.వడ్లవాఁడుగీఁతలుగీయుట
గీఁతకట్టె } కుపయోగించెడుపలక

గీచు. దే. గీటుగీచు, కల్లుకై తాటిచెట్టును గీయు

గీటడఁగు. దే. చచ్చు

గీటు. దే. గీఁత, రేఖ

గీటునఁబుచ్చు. దే. అనాదరించు

గీట్లబద్ద. దే. కాగితములు మొదలగువాని యందు గీట్లువేయుట కుపయోగించెడు బద్ద

గీత. స. భగవద్గీత శివగీత మొదలయినవి

గీతము. స. పాట, పలుకఁబడినది

గీతాచార్యుఁడు. స. సంగీతము నేర్పువాఁడు

గీతి. స. పద్యభేదము, పాట

గీథ. స. సంగీతము, పాట

గీపెట్టు. దే. ఏనుఁగుకూయు, మొఱపెట్టు, శబ్దించు

గీము. త. ఇల్లు

గీయు. దే. గీఁతగీయు, గీఁచు

గీరనగింజెలు. దే. బాలికాక్రీడావిశేషము

గీర్ణి. స. మ్రింగుట

గీర్వాణము. స. దేవభాష, సంస్కృతము

గీర్వాణుఁడు. స. దేవుఁడు

గీఱ. దే. గీఁత, రేఖ

గీఱు. దే. గోఁకు, భేదించు

గీఱుడు. దే. గోఁకుడు, భేదనము

గీఱునామము. దే. గీఱగలిగిననామము

గీలు. దే. స్రవించు

గీలుకొను. దే. అభిముఖమగు

గీవు. దే. కుదువ, గిరవు

గీష్పతి } స. బృహస్పతి
గీర్పతి

గు

గుంజ. స. గురిజెవృక్షము, తప్పెట

గుంజనము. స. ఝుంకారము

గుంజము. స. ఝుంకారము, పూగుత్తి

గుంజిలిపెట్టు. దే. గోపనముచేయు

గుంజిళ్లు. దే. చేతులుకట్టుకొని రెండుకాళ్లు చేర్చిపెట్టి కూర్చుండిలేచుట, మ్రొక్కు

గుంజె. త. స్తంభము, పశువుల కట్టుకఱ్ఱ

గుంజెనుసుఁగు. దే. పరిహాసముచేయు. ఎలుఁగుగొడ్డాట

గుంజాటన. దే. వ్యసనము

గుంజో. దే. ఈడ్చు, ఊడుకు, గిజేరు

గుంజోలాడు. దే. లాగులాడు, పెనఁగొను

గుంట. త. కొలను, పల్లము, చెఱువు, భూపరిమాణవిశేషము

గుంటక. దే. దున్ని విత్తులు చల్లినవెనుక నేలను సవరణచేయను సాధనము

గుంటకలగర
గుంటగలిజేరు
గుంటగలగర } దే. భృంగరాజము, నీటియొడ్డున మొలిచెడి ఒకదినుసు మొక్క

గుంటక్రోవ. దే. ఒకదినుసుపిరంగి

గుంటచొళ్లు. దే. బాలక్రీడావిశేషము

గుంటదూలము. త. చిన్నదూలము

గుంటనక్క. త. చిన్నజాతినక్క

గుంటి. దే. దున్నుట మొదలగువాని కేర్పఱచుకొన్నభాగము

గుంఠనము. స. కప్పుట, దాఁచుట

గుంఠితము. స. ధూళిచేఁ గప్పఁబడినది

గుండ. దే. గుడ్డ

గుండ. త. పొడి

గుండఁగి. దే. నీరుకోడి

గుండఁడు. దే. దాసుఁడు

గుండకము. స. దుమ్ము, నూనెపాత్రము

గుండగొయ్య. దే. దుష్టుఁడు

గుండతనము. దే. కఠినస్వభావము

గుండనము. స. దాఁచుట, కప్పుట

గుండము. స. సువాసనగల యొకగడ్డి, నూఱుట, పొడిచేయుట

గుండము. త. నిప్పులగుంట, గొయ్యి

గుండవర్ధనము. స. వృక్షవిశేషము

గుండా. దే. ధీరుఁడు

గుండాతనము. దే. మోటుతనము

గుండికము. స. పిండి, చూర్ణము

గుండిగ. త. వెడల్పునోరుగల లోహపాత్రము

గుండితము. స. దంచేఁబడినది, పొడిచేయఁబడినది, దుమ్ముతోఁ గప్పఁబడినది

గుండియ. దే. హృదయము

గుండిలము. స. మద్దెలమ్రోఁత

గుండీ. త. బరణి

గుండు. త. గుండ్రపుఱాయి, తూనికగుండు, పిరంగిగుండు, పెద్దఱాయి, కొండ, గుండ్రని

గుండుకొను. దే. చుట్టుకొను

గుండుగిలు. త. చుట్టువడు

గుండుగుత్త. త. సమస్తస్వాతంత్ర్యముతోడ నిచ్చెడుగుత్త

గుండుజెల్ల. దే. పెద్దగంప

గుండుపులుఁగు. దే. చక్రవాకము

గుండె. దే. హృదయము, మనసు

గుండెకాయ. త. హృదయము

గుండెకుళ్లు. దే. అప్రయోజకుఁడు

గుండెతల్లడము. దే. భయంకరము

గుండ్రన. త. వర్తులత

గుండ్రము. త. వర్తులము

గుండ్రలు. దే. పిండికొట్టిచెరుగఁగా వెనుక నిలిచిన ఉండలు, చెఱకురాట్నపుకంబములు

గుండ్రలుకొలుపు. దే. గడ్డగూబకూయు

గుండ్రాయి. దే. పొత్తరము

గుండ్రించు. దే. కడుపుత్రిప్పు [గుంట

గుంత. త. పల్లము, గుంట, పిఱుఁదిమీఁది

గుంద్ర. స. నాగముస్తె, ప్రేంకణపుమొక్క
గుంద్రము. స. కాకిచెఱకు
గుంథము. స. గుంజె
గుంపించు. దే. కుప్పవేయు, అతిక్రమించు
గుంపు. దే. ప్రాణిసమూహము
గుంపెన. దే. ఒకానొకచెట్టు, విజృంభణము
గుంఫన. స. దారమునకు గ్రుచ్చుట, వాక్యరచనలోని మంచియేర్పాటు
గుంఫనము. స. మాటలు లోనగువాని కూర్చుట
గుంఫము. స. మాటలు లోనగువానికూర్పు, బాహుభూషణము, కట్టుట, కూర్చుట, మీసము
గుంఫించు. స. గుంఫితమగు
గుంఫితము. స. కూర్పఁబడినది
గుంబము. దే. గుమ్మము
గుంభనము. స. మాటలులోనగువానిని కూర్చుట, రహస్యము, గుంఫనము
గుంభము. స. గుంఫము
గుంభించు. స. దండగాకట్టు, చేర్చు
గుంభితము. స. గుంఫితము, దండగా కూర్పఁబడినది, కట్టఁబడినది, రహస్యమైనది, చిక్కుమాట
గుగ్గిలపుఁజెట్టు. దే. గుగ్గులువృక్షము
గుగ్గిలము. త. గుగ్గులువృక్షపుబంక
గుగ్గిళ్లు. దే. ఉడుకవేసినసెనగలు మొదలగునవి, అభ్యూషము
గుగ్గులము. స. గుగ్గిలము
గుగ్గులువు. స. గుగ్గిలపుఁజెట్టు
గుచ్ఛకము, గుచ్ఛము } స. పూగుత్తి, నెమలిపురి, పొద

గుజగుంపులు. దే. చెవిలో చెప్పుమాటలు, గుసగుసలు, సంకోచము, బాధ
గుజగుజ. దే. పీడితము
గుజగుజరేకులు. దే. బాలికాక్రీడావిశేషము
గుజగుజలాడు, గుజగుజపోవు } దే త్రొక్కటపడు
గుజరాతి. ఘూర్జరదేశము, ఘూర్జరభాష, నాట్యవిశేషము
గుజరి. త. ఘూర్జరదేశము
గుజాఱి. దే. ధనవంతుఁడు
గుజురు. దే. గిజురు
గుజరాతి. త. గుజరాతి
గుజ్జరి, గుజ్జరీ } త. ఘూర్జరదేశము
గుజ్జు. దే. అనుకగు రసద్రవ్యము
గుజ్జు. త. కుబ్జత్వము, పొట్టియెద్దు, పొట్టివాఁడు, గుంజె
గుజ్జుపొట్ల. త. పొట్టికాయలుగల పొట్ల
గుజ్జుమామిడి. దే పొట్టిమామిడి
గుజ్జువేలుపు. దే. వినాయకుఁడు
గుజ్జెన. దే. శిశుసంబంధమైనది
గుజ్జెనగూళ్లు. దే. బాలికలాడుకొనునప్పుడు గుఱుగులతో వండినవంటకము
గుటక. దే. ఒకతూరి నోటఁబోసికొని మ్రింగెడునీళ్లు మొదలగువానికొలఁది
గుటగుట. దే. అన్నమూడుకుట మొదలగు వానియందగు ధ్వన్యనుకరణము, పందికూఁత
గుటగుటలు. దే. పెద్దఱికపుమాటలు
గుటికాస్త్రము. స. ఉంటవిల్లు

గుటుకు, గుటుక్కు. దే. మ్రింగుటయందగుధ్వన్యనుకరణము
గుటుక్కను. దే. చేచ్చు
గుట్ట. త. చిన్నకొండ, రాశి, కొండ
గుట్టకాల్చు. దే. పాడుచేయు
గుట్టు. త. మర్మము, కీర్తి, గౌరవము
గుట్టుఁబేడు. దే. రాజమంత్రము, బయలు పడుట
గుట్టుకీడు. దే. రహస్యశత్రువు
గుట్టుసాకిరి. త. వాది తనవ్యవహారము గెలుచేటకొఱకు రప్పింపఁగా వచ్చి దాఁగియుండి ప్రతివాదియొక్క మాట లన్నియుఁ జక్కఁగా విన్నసాక్షి
గుడ. స. జెముడు, ద్రాక్ష
గుడక. త. టెంకాయబుఱ్ఱ, పాలడ
గుడత్వక్కు, గుడత్వచము. స. లవంగపుఁబట్ట
గుడపుష్పము. స. ఇప్పచెట్టు
గుడఫలము. స. గొనుగుచెట్టు
గుడము. స. బెల్లము, బంతి
గుడాక. స. నిద్ర, ఆలస్యము
గుడాకు. దే. బెల్లముతోఁజేర్చి మర్దించిన పొగాకు
గుడాకేశుఁడు. స. అర్జునుఁడు, శివుఁడు
గుడారము, గుడారు. త. వస్త్రముచేత నేర్పఱచిన ఇల్లు, డేరా
గుడి. దే. ఇకారరూపాంతరము, పరివేషము, వలయాకారపు రేఖ
గుడి. త. దేవాలయము
గుడిక. స. గుళిక, మాత్ర, ఉండ, ముత్యము
గుడికట్టు. దే. గ్రామము నాలుగుదిక్కుల ఎల్లలవిర్పాటు
గుడికొను. దే. క్రమ్ము
గుడిగి. దే. మోఁకాలివఱకుఁ దొడిగికొను వస్త్రకవచము
గుడిగుడి. దే. అల్పము
గుడిచుట్టు. దే. చంద్రసూర్యులకుఁ జుట్టు నేర్పడు మండలాకారము, పరివేషము
గుడిజెల్ల. దే. మత్స్యవిశేషము
గుడిదిరుగు. దే. గుండ్రముగాఁ దిరుగు
గుడిసె. దే. ఒకవిత్తుచింతపండు
గుడిసె. త. కుటీరము
గుడిసెవాటు. దే. కులట
గుడుక్కు. దే. గుటుక్కు
గుడుగుడాయనము. స. దగ్గువలన కంఠమందుఁ గల్గు గుడగుడధ్వని
గుడుగుడుగుంచేములు. దే. బాలక్రీడా విశేషము
గుడుసరి. దే. కపటముగలవాఁడు
గుడుసు. దే. పరివేషము, గుండ్రము
గుడుసుకైదువు. దే. విష్ణుచక్రము
గుడుసువడు. దే. గుండ్రమగు
గుడూచి. స. తిప్పతీఁగ
గుడోదనము. స. పరమాన్నము
గుడ్డ. దే. వస్త్రము
గుడ్డము, గుడ్డాము. దే. చేను
గుడ్డి. దే. అట్టచెమ్మఆటలో వెలికిలఁబడ్డ ఒంటికాయ
గుణకము. స. పెంచెడులెక్క
గుణనము. స. గణించుట, గుణములనెంచుట
గుణపడు. దే. చక్కఁబడు
గుణమయము. స. గుణములుగలది

గుణము. స. స్వభావము, త్రాడు, అల్లె త్రాడు, అలవాటు, మడుఁగు, అప్రధానము, సుగుణము, శ్రైష్ఠ్యము,ఉపయోగము, ఫలితము, దారము, వస్తుధర్మము, సత్త్వాది, శబ్దాది, అధికము, వత్తి, గుణసంధి

గుణరాగము. స. పుణ్యకార్యములయందలి సంతోషము

గుణవృక్షకము. స. ఓడకంబము

గుణాలయము. స. గుడారము

గుణి. స. విల్లు, గుణముగలవాఁడు

గుణించు. స. గుణకముచేయు

గుణిక. స. కంతి

గుణితము. స. హల్లులతో అచ్చులను, హల్లులను జేర్చిచెప్పుట, గుణింపబడినది

గుణుఁడు. స. భీముఁడు, వంటవాఁడు

గుణ్యత. స. శ్రేష్ఠము, యోగ్యత

గుణ్యము. స. గుణింపఁదగినది

గుత్త. త. ఒకవస్తువును కొంత ధనమిచ్చి యనుభవమునకుఁ దీసికొనుట

గుత్తకాఁడు. దే. గుత్తకుఁ దీసికొన్నవాఁడు

గుత్తగొను. దే. గుత్తకుఁ దీసికొను

గుత్తము. త. కచ్చితము, బిగువు

గుత్తి. త. పూవులుమొదలగువాని గుచ్ఛము, చీలమండ

గుత్తికగువ్వ. దే. గువ్వగుత్తికచెట్టు

గుత్తికవ్వము. దే. వెదురుకొయ్య చివరను చీల్చి దారముతోఁ గట్టి యేర్పఱచిన కవ్వము

గుత్తిమల్లెలు. త. ధాన్యవిశేషము

గుత్తివడు. త. ముడుఁగు

గుత్సకము. స. పూగుత్తి

గుత్సము. స. పూగుత్తి, వరిమొదలగు వానిగంట

గుథితము. స. చుట్టఁబడినది, కప్పఁబడినది

గుదగుదలాడు. దే. డగ్గుత్తికతో నేడ్చు

గుదము. స. పాయువు, ముాడి

గుది. దే. ఆకులు మొదలగువానిని గ్రుచ్చిన సరము, గుత్తి

గుదికాలు. దే. చీలమండకు దిగువనుండు పాదము వెనుకటిభాగము

గుదికూర్పు. దే. గుంఫనము, మాటలు మొదలగువాని కూర్పు

గుదిగఱ్ఱ. దే. ఆవుమొదలగువానికి మెడను గట్టెడుకొయ్య

గుదిగుంజెలు. దే. పసులదొడ్డి లోనగు వాని ద్వారమందు నిలువుగాఁ బాఁతిన కంబములు

గుదిగొను. దే. అతిశయించు, దట్టమగు, మాటకట్టుగాఁ గూలఁబడు

గుదిగ్రుచ్చు. దే. గుదికూర్చు, సవరించు, ఏర్పాటు చేయు

గుదిత్రాడు. దే. దూడకాలికిఁ గట్టుత్రాడు

గుదిత్రోయు. దే. కాళ్లుకట్టిత్రోయు

గుదియ. త. నాలుగుమూరల నిడివిగల దండము, గుదిగఱ్ఱ

గుదియకఱ్ఱలు. దే. గుదిగుంజెల కడ్డముగాఁ జొప్పించెడు కఱ్ఱలు

గుదియతాలుపు. దే. యముఁడు

గుదిలకొను. దే. బాధపడు

గుదెవడు. దే. కట్టువడు, వణఁకు

గుదె. త. గుదియ

గుద్దలి. త. వేళ్లుమొదలగునవి పెల్లగించెడు సాధనము

గుద్దలించు. త. గుద్దలితోఁ బెల్లగించు, వెదకు

గునగున. దే. వేగముగా నడచుటయందగు ననుకరణము

గునపనకోడి. దే. వనకుక్కుటము

గునపము. దే. గడ్డపాఱ

గునామొలనూలు. దే. బిడ్డలుకట్టుకొనెడి కటిసూత్రవిశేషము

గునియు / గునిసాడు } దే. నర్తించు, కులుకు

గునుకు. దే. మెల్లగా పరువెత్తు, తృణవిశేషము

గునుకులు. దే. తృణధాన్యవిశేషము

గునుపు. దే. విలాసవిశేషము

గున్న. త. పిల్ల, పొట్టి, కూన

గున్నంగి. దే. పక్షివిశేషము

గుప్తుఁడు. స. దాఁచువాఁడు, కాపాడువాఁడు

గుప్తకేళి. స. దాఁగిలిమూఁతలు, రతి

గుప్తము. స. కావఁబడినది, దాఁచఁబడినది

గుప్తరాగము. స. మొగలిచెట్టు

గుప్తి. స. కాపాడు, దాఁచుట, చెఱసాల, పాఁతఱ

గుప్పన. దే. మాధుర్యముగ

గుప్పళించు. దే. ఉసుము, పుక్కిలించు, ఉంచు

గుప్పించు. దే. బాణాదులను బ్రయోగించు, కురియు

గుప్పిలి. దే. పిడికిలి

గుప్పు. దే. ఉంచు, చల్లు, పొదుచు, ప్రయోగించు, విసరివైచు

గుప్పున. దే. శీఘ్రముగా

గుబక. త. తలుపు గందపట్టెమీఁది గుబ్బ

గుబాళించు. దే. వాసనకొట్టు, పావురము కూయు

గుబిలి. దే. ఒకానొకపక్షి, గులిమి

గుబురు. దే. దట్టము, సమూహము

గుబులు. దే. గుప్పునికొట్టువాసన

గుబులుకొను. దే. గుప్పునివాసనకొట్టు

గుబుసు. దే. కిటుకు, కపటము

గుబేలు. దే. పడుటయందగు ధ్వన్యనుకరణము

గుబ్బ. త. కుచము, గొడుగుమీఁది గుబ్బ, తలుపు గందపట్టెమీఁదిగుబ్బ, గుండ్రమైనది

గుబ్బకాయ. దే. వీణాగ్రమందమర్చువర్తులమగుకాయ

గుబ్బటిల్లు / గుబ్బటిలు } త. తిరుగుడుపడు

గుబ్బతిల్లు / గుబ్బతిలు } త. అతిశయించు, ఉప్పొంగు

గుబ్బన. దే. శీఘ్రముగా

గుబ్బలాఁడి. దే. యౌవనముగల ఆఁడుది

గుబ్బలి. దే. కొండ, పర్వతము

గుబ్బలివిలుకాఁడు. దే. శివుఁడు

గుబ్బసరము. త. పెక్కుదినుసు మణులు గ్రుచ్చినసరము

గుబ్బిక. దే. పక్షులు మొదలగువానికి పెట్టెడునురి

గుబ్బిలికాఁడు. దే. పక్షివిశేషము

గుబ్బు. దే. గుండె యదురుటయందగునను కరణము

గుబ్బుమను / గుబ్బురను } దే. గుండె గుబ్బనియదరు

గుబ్బెత. త. గుబ్బలాఁడి

గుమగుమ. దే. గుమగుమయను వాసన

గుమి. దే. గుంపు

గుమికాఁడు. దే. కాకి

గుమిలి / గుమ్మిలి } దే. ఆయుధవిశేషము

గుమిరిక. దే. ఒకవిధమగునవల
గుమిలి. దే. పక్షివిశేషము
గుముకు. దే. పిడికిటితోఁ బొడుచు
గుముడు } త. శ్రీపర్ణివృక్షము
గుమ్ముడు }
గుమురు. దే. గుబురు [ధార, పడుచు, గాడె
గుమ్మ. దే. పాలుపిండునపుడు వచ్చెడు
గుమ్మఁడు. దే. అలంకరించు కొనువాఁడు. సొగసుకాఁడు
గుమ్మటము. దే. దీపముంచెడు కాగితపు గూఁడు
గుమ్మడి. త. కూశ్మాండము
గుమ్మతీలు. దే. చెవితమ్మెలనుంచెడు సొమ్ము
గుమ్మము. దే. వాకిలి, ద్వారము
గుమ్మి. దే. బొట్టు, బురద, పట్టె [పోటు
గుమ్ము. దే. పిడికిటితోఁ పొడుచు, పిడికిటి
గుమ్మె. దే. నొక్కు, చిన్నగుడారము
గుమ్మెట } దే. వాద్యవిశేషము
గుమ్మెత }
గుమ్మెతకాఁడు. దే. గుమ్మెతవాయించు వాఁడు
గురగుర. త. పందికూఁత
గురణము } స. యత్నము
గూరణము }
గురిగి. దే. ఆఁడుపడుచులు ఆడుకొను చిన్నపిడత
గురిగింజె దే. గురిజపూస
గురిజె. త. గుంజవృక్షము
గురివెంద. దే. గుంజవృక్షము
గురుకు. దే. కుప్ప
గురుకులము. స. ఉపాధ్యాయుని యిల్లు
గురుగు. దే. ఒకదినుసు కూరాకుచెట్టు
గురుజె. దే. ఒకదినుసు కూరాకుచెట్టు
గురుతముఁడు స. మంచిఉపాధ్యాయుఁడు
గురుతల్పగుఁడు. స. గురుభార్యను పొందిన వాఁడు
గురుత్వము. స. గొప్పతనము, భారము, ముఖ్యత
గురువు. దే. వేగపుపరుగు
గురువు. స. ఉపాధ్యాయుఁడు, బృహస్పతి, కులముపెద్ద, తండ్రి, తాత, అన్న, రాజు, కాపాడువాఁడు, గొప్పది, భరింపఁగూడనిది, అలఘువు
గురువుదేఱు. దే. జిట్టునచిప్పలు
గురువులువాఱు. దే. వేగపుపరువుగాపాఱు, అతిశయించు
గురుసు. దే. జీవస్థానము, మేర
గుర్తించు. దే. గురుతుపట్టు
గుర్విణి. స. గర్భిణి
గుర్వు. త. అధికము
గుర్వెట్టు. దే. గురువెట్టు
గుఱక. దే. నిద్రయందలి ధ్వని
గుఱగుఱ. దే. ఒకవిధమైన దురద, గులగుల
గుఱి. దే. లక్ష్యము, గుఱుతు, దృష్టాంతము, మితి, నిర్ణయము
గుఱించు దే. ఉద్దేశించు, నిర్ణయించు
గుఱికట్టు. దే. అంచు, మితి
గుఱికాఁడు. దే. లక్ష్యము తప్పకవేయు వాఁడు
గుఱికొండి. దే. ఆయువు, జీవస్థానము
గుఱికొను. దే. లక్షించు
గుఱిచి. దే. కూర్చిప్రత్యయము
గుఱు. దే. చిట్టున చిప్పలు
గుఱుకొను. దే. యత్నించు
గుఱుతు దే. చిహ్నము, మేర
గుఱుపొడుచు. దే. గుఱకపెట్టు
గుఱుములు. దే. గింజలు

గుఱువెట్టు. దే. గుఱకయిడు

గుఱ్ఱపుఁజుక్క. దే. అశ్వినీనక్షత్రము

గుఱ్ఱపుఁబీఁట. త. ద్వారబంధము మీఁద నుంచెడు గుఱ్ఱపుమూఁతి కొయ్య

గుఱ్ఱపుమోమువేల్పు. దే. కింపురుషుఁడు

గుఱ్ఱపుసారము. త. సప్తస్వరములలో నొకటి

గుఱ్ఱము. త. అశ్వము [నిద్రయందగుధ్వని

గుఱ్ఱు. దే. కోపమునందగు ననుకరణము,

గులక. త. ఒకదినుసుజాయి

గులకరించు. దే. రమ్యమగు

గులగుల. దే. నలఁగుడు, దురద

గులగులలు. దే. చూర్ణము

గులప. దే. గఱ్ఱపువాఁడు

గులాము. త. దాసుఁడు, దాసురాలు

గులి. స. గోలీ, తీఁటగుల్ల

గులిబి. దే. గులిమి

గులిమి. దే. కర్ణమలము, పింజూషము

గులిమికదురు. దే. గులిమి తీసికొనెడు వెండిలోనగువానిపుల్ల

గుల్ఫము. స. చీలమండ

గుల్మము. స. బోదెలోనిచెట్టు, వ్యాధివిశేషము, సేనావిశేషము, సైన్యరక్షణము, పురాభిముఖమైన రాజమార్గము, పొద

గుల్మిని. స. చట్టముగా నల్లుకొనెడు తీఁగ

గుల్ల. త. కప్పచిప్ప, బొబ్బ, అల్పము, బోలు

గుల్లకాఁడు. దే. ఏమియులేనివాఁడు

గుల్లపడు. త. అవమానపడు

గుల్లపఱచు. దే. ఏమియులేకుండఁజేయు, అవమానపఱచు

గుల్లపుటికె. దే చిన్నగంప

గుల్లాము. త. గులాము

గుల్లించు. దే. కుదిలించు

గువాకము }
గూవాకము } స. పోఁకచెట్టు

గువ్వ. దే. అడవిపావురము

గువ్వకరిగొను. దే. చుట్టుకొను

గువ్వకుత్తుక. దే. హీనస్వరము

గువ్వకుత్తుకపడు. దే. హీనస్వరమగు

గువ్వకోలుకొను }
గువ్వకోల్కొను } దే. చుట్టుకొను, గుంపుగూడు

గువ్వగుత్తి }
గువ్వగుత్తుక } దే. కపోతాంఘ్రివృక్షము

గుసగుస. దే. రహస్యపుమాటలచప్పుడు

గుసగుసలువోవు. దే. గుసగుసయని మాటలాడు

గుహ. స. కొండయందు తొలువఁబడిన గొప్పబిలము, పల్లము, దాఁగదగినచోటు, దాఁగుట, గొయ్యి, హృదయము

గుహాశయము. స. పులి

గుహుఁడు. స. కుమారస్వామి

గుహ్యకుఁడు. స. దేవయోనివిశేషము

గుహ్యకేశ్వరుఁడు. స. కుబేరుఁడు

గుహ్యము. స. ఏకాంతము, స్త్రీపురుషుల గుఱి, తాఁబేలు, నెపము, దాఁచఁదగినది

గుళిక }
గుళిగ } స. రసమణిలోనగునది, మాత్ర

గుళుచ్ఛము. స. పూవు మొదలగు వాని గుత్తి

గుళ్లు. దే. కుంచెనగుడియనుబాలక్రీడావిశేషము

గూ

గూంద్ర. దే. గుడ్లగూబకూఁత

గూంద్రించు. దే. గుడ్లగూబకూయు

గూఁటి. త. పంది

గూఁటిగువ్వ. దే. ఈఁకలురాల్చినపక్షి

గూఁడు. దే. పక్షిగృహాము, గోడయందు దీపముంచుట కేర్పఱచినచోటు, పంజే రము, ఆకుగుడిసె

గూఁడుకానుపు. దే. పక్షి

గూఁడుబండి. దే. చాఁపఁగట్టినబండి

గూటము, గూటాము } త. గుంజె మేకు, మాదిగ వాని ఒకకొఱముట్టు, వడ్లవానియొకకొఱముట్టు

గూడ. దే. వానకుతలమీఁదవేసికొనుటకై యల్లిన జెమ్ముగూడ, తిరుపగూడ, నీళ్లు చల్లెడువెదురుబుట్ట, పూవులు మొదలగు నవి యుంచెడుబుట్ట, దొప్ప

గూడకట్టు. దే. కచ్ఛములేక కట్టిన దోవతి యడ్డకట్టు

గూడపాల. దే. శారిబవృక్షము

గూడబాతు. దే. బకవిశేషము

గూడారము, గూడారు } త. గుడారము

గూడెము. దే. కొండదొననాశ్రయించి యుండెడుబోయపల్లె

గూఢచారి. స. వేగులవాఁడు

గూఢజుఁడు. స. తల్లిదండ్రులు దెలియని రహస్యపుజన్మగలవాఁడు

గూఢపాత్తు. స. పాము

గూఢపురుషుఁడు. స. వేగువాఁడు

గూఢమణి, గూఢరత్నము } స. బాలికా క్రీడావిశేషము

గూఢము. స. రహస్యము. స్త్రీపురుషులగుఱి, దాచఁబడినది

గూఢసాక్షి. స. గుట్టుసాకిరి, నిజమును చక్కఁగా నెఱిఁగినసాక్షి, లంచేముతీసి కొనినసాక్షి

గూఢాగారము. స. చెఱసాల

గూథము. స. పురీషము, విష్ఠ

గూన. దే. పెద్దకుండ

గూనము. స. విష్ఠింపఁబడినది

గూనివాఁడు. దే. కుబ్జుఁడు

గూను. దే. నడుముమీఁది వంపు

గూనుఁడు. స. విష్ఠించినవాఁడు

గూనుగిల్లు. దే. గూనుకలుగు

గూబ. త. కర్ణమూలము

గూబ. దే. గుడ్లగూబ

గూబతడ. దే. మహాబలవృక్షము

గూబరి. దే. మాదిగవాఁడు

గూవనాలు. దే. బాలక్రీడావిశేషము

గూహనము. స. గోపనము, దాఁచుట

గృ

గృంజనము. స. వెల్లుల్లి, విషముతిన్నపశువు యొక్క మాంసము

గృత్సము. స. తెలివిగలది

గృధ్నువు. స. ఇచ్ఛగలవాఁడు, గర్ధనుఁడు

గృధ్రము. స. గద్ద, పిసినివాఁడు

గృధ్రసి. స. కిరుదెసచెట్టు

గృష్టి. స. ఒకతూరి ఈనినయావు, నాఁచు

గృహకచ్ఛపము. స. నూఱెడుసన్నెకల్లు

గృహగోధిక. స. బల్లి

గృహచ్ఛిద్రము. స. కుటుంబరహస్యము, కుటుంబావమానము, కుటుంబకలహము

గృహపతి. స. గృహస్థుఁడు,విడుదలకయిచ్చువాఁడు

గృహము. స. ఇల్లు, పెండ్లాము, రాశి

గృహమృగము. స. కుక్క

గృహమేధి. స. గృహస్థుఁడు

గృహస్థుఁడు } స. భార్యను పరిగ్రహించి ధర్మార్థకామముల నడపుచు వేదపారము,వైశ్వదేవాదిహోమము,అతిథిపూజ, పితృతర్పణము, భూతబలియును నెడుపంచయజ్ఞములఁ జేయుచు ప్రవర్తించువాఁడు

గృహస్థూణము. స. ఇంటినడిమికంబము, నిట్రాడు

గృహాగతుఁడు. స. అతిథి

గృహాయమానము. స. గృహమువలె కాఁపురముండఁదగినది

గృహావగ్రహణి. స. గడప

గృహి. స. గృహస్థుఁడు

గృహిణి. స. ఇల్లాలు, ఎఱ్ఱతుమ్మెద

గృహీతము. స గ్రహింపఁబడినది, సంపాదింపఁబడినది, పోగుచేయఁబడినది, హరింపఁబడినది, అంగీకరింపఁబడినది, నేర్చుకొనఁబడినది, ధరింపఁబడినది

గృహీతి. స. గ్రహింపఁజాలినబుద్ధి

గృహీభూతము. స. ఇల్లుగా పనికివచ్చునది

గృహ్యకము. స. పెంపుడుమృగము మొదలగునది, దీనము, పరాధీనము

గృహ్యా. స. శాఖానగరము

గృహ్యము. స. కర్మబోధకగ్రంథము, పెంపుడుమృగములోనగునది, స్వాధీనము, పరాధీనము

గె

గెంటని. దే. స్థిరమైన, ఎడతెగని

గెంటసము. దే. పరుషవచనము

గెంటించు. దే. చలించు, త్రోచివైచు

గెంటు. దే. చలించు, తొలఁగు, త్రోయు, ప్రయోగించు, చలనము, త్రోపు

గెంటువడు. దే. తప్పుట

గెంటెము. దే. జంటనేతవస్త్రము, దట్టము

గెగ్గలు. దే. పరిహాసము

గెడ. దే. జేత, సమీపము. వేటసాధనము

గెడ్డ. దే. నీటిప్రవాహము, చిన్నయేఱు

గెనయు. దే. పుష్టియగు

గెనసు. దే. ఒకానొకగడ్డ, ఆలువు

గెపితి. త. జ్ఞప్తి

గెబ్బు. దే. అపహరించు, గ్రహించు,

గెబ్బు. త. గర్వము

గెఱ. దే. రేఖ, గిఱి

గెల. దే. గొల

గెలివి
గెలివిడి } దే. సంతోషము

గెలుచు. దే. పోవు, పుచ్చు, జయించు

గెలుపు. దే. జయించుట, జయము

గెలుపుకాఁడు. దే. జయశీలుఁడు

గెలుపుకొను
గెల్చుకొను } దే. జయించు

గెలువము. దే. గెలుపు

గెల్లి. దే. ఉప్పుకుప్ప

గెల్లు. త. కలకలధ్వని

గే

గేందుకము. స. బాలు రాడుకొనుచెండు, కందుకము

గేడెకాళ్లవాఁడు. దే. కొంగకాళ్లవాఁడు

గేదఁగి. త. పచ్చపూమొగలి

గేదె. దే. బఱ్ఱె

గేదెచెలప. దే. మూఁడేండ్ల ఎనుపదూఁడ

గేయము. స. పాట, పాడఁదగినది, పాడునది

గేయుఁడు. స. పాడువాఁడు

గేరంజము. స. ఒకానొకపక్షి

గేరి. దే. వీథి

గేలి. త. పరిహాసము

గేలికొట్టు, గేలికొను } దే. పరిహసించు

గేస్తు, గేస్తుఁడు } త. గృహస్థుఁడు

గేస్తురాలు. దే. ఇల్లాలు

గేహము. స. ఇల్లు

గేహళి. స. ఇంటికడప

గేహి. స. గృహస్థుఁడు

గేహిని. స. ఇల్లాలు

గేహుఁడు స. ఇల్లుగలవాఁడు

గై.

గైరము. స. పర్వతమువలనఁగలిగినది

గైరికము. స. పర్వతధాతువిశేషము, బంగారు, జేగురు

గైరేయకము. స. కాఱుపోఁక

గైరేయము. స. సిలాజిత్తు

గొ

గొంగ. దే. శత్రువు

గొంగడి. దే. కంబళి

గొంగడికాఁడు. దే. పక్షివిశేషము

గొంగళి. దే. కంబళి

గొంజి. దే. గొడ్రాలు

గొంటరి. దే. కుత్సితుఁడు, కఠినుఁడు

గొంటి. దే. దుష్టురాలు

గొంటు. దే. దుష్టుఁడు

గొంటు. త. బందనలేనివక్క

గొంటుకాఁడు. దే. కఠినుఁడు

గొండిలి, గొండ్లి } త. కుండలాకారనృత్యము, నృత్యము, నర్తకి

గొండ్లెము, గొండెము } దే. తలుపుచిలుకు

గొంతి. త. పాండురాజుభార్య, ఆఁడుది

గొంతు. దే. కంఠము, కంఠధ్వని, కుక్కుటాసనము

గొంతుక. దే. కంఠము, గొంతు

గొంతుకపోఁక. దే. గొంతుముందఱిప్రక్క పోఁకవలెనుండెడి యెముక, గొంతుముడి

గొంతుముడి. దే. గొంతుకపోఁక

గొంతెమకోరిక. దే. కోరఁదగని కోరికలను గోరుట

గొంది. దే. మూల

గొగ్గి. దే. ఎచ్చుతక్కువైనది

గొజ్జఁగ, గొజ్జెఁగ } త. ఒకానొకపూఁజెట్టు

గొట్టము. దే. క్రోవి

గొట్టు. దే. దౌష్ట్యము, విరోధి, కఠినము, దుర్లభము, దుష్టము

గొట్టె } త. రేఁగుచెట్టు
గొట్లె }
గొడఁగు. దే. గొణఁగు
గొడగ } త. ఏఁడికోలలేని నాఁగలి
గొణగ }
గొడగర. దే. చెప్పులుకుట్టి జీవించెడుజాతి
గొడగరి. దే. మాదిగవాఁడు
గొడవ. దే. ఆపద. తప్పు, దుఃఖము, అడ్డి, కలఁత
గొడారి. దే. గొడగరి
గొడిగ. త. గులకఱాయి [అవయవము
గొడియ. దే. అందలముయొక్క ఒకానొక
గొడుగు. దే. ఛత్త్రము
గొడుగుబల్ల. దే. తలుపుమీఁది కుబుసము తిరిగెడుపట్టె [సైనవాఁడు
గొడ్డ. దే బిఱుసు, బిఱుసుమాట, బిఱు
గొడ్డగము. త. బాధకము
గొడ్డతనము. దే. మొండితనము
గొడ్డము. దే. ఉపద్రవము
గొడ్డలి. త. చెట్టునఱకెడు సాధనము, కుఠారము
గొడ్డు. దే. గొడ్రాలు, గొడ్రాలితనము, ఈనని పశువు, పశువు, శూన్యము
గొడ్డుకారము. దే. ఎక్కువకారము
గొడ్డుపోతు. దే. నిష్ప్రయోజకుఁడు
గొడ్డురాలు. దే. బిడ్డలుకనని యాఁడుది
గొడ్డువోవు. దే. వ్యర్థమగు, గొడ్రాలగు
గొడ్డేఱు. దే. గుత్తకుఁదీసికొను, నీళ్లులేని యేఱు
గొడ్రాలు. దే. గొడ్డురాలు
గొణఁగు. దే. మాటవెడలనీక నోటనెగొణ గొణయను [నుకరణము
గొణగొణ. దే. గొణగుటయందగు ధ్వన్య
గొతుపు. దే. నీలమణివిశేషము

గొత్తు. దే. వెన్న మొదలగునవి పాసిపోయిన కంపు
గొత్తు. త. గుత్తి
గొద. దే. ఆఁకలి, కోపము
గొదకొను. దే. అతిశయించు, త్వరపడు, విజృంభించు, ఆఁకలిగొను
గొదగొద. దే. పగ, విరోధము
గొనకొను. దే. యత్నించు, కొనకొను
గొనప } దే. అఱిగిననాఁగేలు, పొట్టి
గొనమ }
గొనబు. దే. మనోజ్ఞము, మనోజ్ఞత
గొనబుకాఁడు. దే. అందగాఁడు, సుందరుఁడు
గొనము. త. శౌర్యాదిగుణము
గొనయము. త. వింటినారి, ధనురగ్రము
గొనిసె. దే. పొట్టివాఁడు
గొప్ప. దే. పెద్ద, అధికము
గొప్పలు. దే. వరిమడియందు కొంచెము మెట్టగానుండెడు చోట్లు
గొప్పలు. త. చూరుపట్టె
గొబ. త. గుహ, గొంది
గొబ్బండు. దే. పెద్దపండు
గొబ్బరము దే. ఎరువు
గొబ్బి. దే. పాడుచు బాలికలు జరిపించెడు నొకవేడుక
గొబ్బిళ్లు. దే. బాలికా క్రీడావిశేషము, నమస్కారము, ధనుర్మాసములో బాలికలు వాకిటనుంచు గోమయఘుటికలు
గొబ్బున. దే. శీఘ్రముగా
గొయ్యి. దే. పల్లము
గొరక. త. ఇషుపబాణము, మృగవిశేషము
గొరకకట్టె. త. అలుఁగుగల చేతికఱ్ఱ
గొరగొర. దే. వేగము

గౌరిజ } త. పశువుల కాలిగిట్ట
గౌరిసె }

గౌరిసెగాలి. దే. పశువులగౌరిసెల నడుమ పుండయి పురుగులుపడెడు వ్యాధి

గౌరువంక. త. గోరువంక

గౌఱు. త. నీచేఁడు

గౌఱపము. త. గుఱ్ఱమును దోమెడు సాధనము

గౌఱియ } త. గౌఱ్ఱె
గౌఱ్ఱియ }

గౌఱుగు. దే. క్షౌరముచేయు

గౌఱె. త. గౌఱ్ఱె

గౌఱ్ఱు. దే. ముప్పదిరెండు కుంటలకొలఁది, దున్నిన పొలము మీఁద దున్నెడు యంత్రము

గౌఱ్ఱె. త. మేషి

గౌల. త. గెల

గౌలకి. త. కలకలధ్వని

గౌలకలు. దే. తాటిచేన్నులు

గౌలగౌల. త. కలకలధ్వని, ధ్వన్యనుకరణము

గౌలుసు. దే. చేతధరించెడి యొక సొమ్ము, సంకెల [ములు

గౌలుసుమోడి. దే. గౌలుసుకట్టు అక్షర

గౌల్ల. దే. ద్వారపాలుఁడు

గౌల్ల. త. పశువులను మేపియు పాలు పెరుఁగు అమ్మియు జీవించెడుజాతి

గౌల్లఁడు. త. గోపాలకుఁడు

గౌల్లత. త. గోపిక

గౌల్లతనము. దే. మోటుతనము

గౌల్లదొండు. దే. మత్స్యవిశేషము

గౌల్లము. త. లోఁతుగలపల్లము

గౌల్లభామ. దే. గౌల్లది, పొడుగుకాళ్లుగల యొకవిధమగు పచ్చని అకుపురుగు.

గౌల్లియన. దే. గుడారము

గౌల్లు. త. కలకలధ్వని

గౌల్లెన. దే. గుడారము

గౌల్లెనబండి. దే. గాడీ

గౌవరు. దే. తాపము

గౌవరువోవు. దే. తపించు, ఎండిపోవు

గౌహరు. దే. ఉపద్రవము

గో.

గో. దే. చూపుటయందు వచ్చును. అదిగో

గోంగూర. దే. గోఁగాకు

గోండుఁడు. స. పామరజాతివాఁడు, ఊఱుకు బొడ్డువాఁడు

గోండ్రించు. దే. పులి, ఎలుఁగు కూయు

గోండ్రిల్లు } దే. పులి కూయు
గోండ్రిలు }

గోండ్రు. దే. అంగలార్చుటయందగు ధ్వన్యనుకరణము

గోండ్రుపెట్టు. దే. పశ్వాదులు కూయు

గోఁకు. దే. గీఁకు, గీఱు

గోఁకుడుపాఱ. దే. దోఁకుడు పాఱ

గోఁగు. దే. గోను

గోఁగుట. దే. గౌఱుగుట

గోఁచి. దే. కౌపీనము

గోఁచికట్టు }
గోఁచికాఁడు } దే. బ్రహ్మచారి
గోఁచిబాఁపఁడు }

గోఁజోట. దే. గోఁజోడుట

గోఁజోడు. దే. పీడించియడుగు

గోఁజె. దే. గోఁజోడు

గోఁటు. దే. కోకయంచుచేర్చి కుట్టెడు సన్ననిసరిగపట్టె, ఒయ్యారము, రేఖ
గోఁటుకత్తె. దే. ఒయ్యారముకలది
గోఁటుకాఁడు. దే. ఒయ్యారముకలవాఁడు
గోఁటుపోఁక. దే గొంటుపోఁక
గోఁటులు.దే.చేతనుంచుకొనెడు స్వర్ణకటక విశేషము
గోఁదు. దే. బందన, బంక
గోఁదురు. దే. పెద్దకుప్ప, పెద్ద
గోకంటకము. స. పల్లేరు, గోవులగొరిసె
గోకర్ణము. స. కడితిమృగము, పాము
గోకర్ణి. స. చోఁగచెట్టు
గోకిలము. స. రోఁకలి, నాఁగలి
గోకులము. స. ఆవులమంద, గొల్లకులము
గోకులికము. స. అడుసునఁబడిన ఎద్దు
గోక్షురకము. స. పల్లేరు
గోగంధనము. స. ఎదురుగాలి
గోగ్రంథి. స. పసులకొట్టము, ఏఱుపిడక, బెండ
గోచరము. స. ఇంద్రియార్థము, విషయము
గోచరించు. స. అగపడు
గోచారము. స. సూర్యాది గ్రహముల యొక్క మేషాదిరాసుల సంచారము
గోజిహ్వ. స. ఎద్దునాలుకచెట్టు, బెండ
గోటాపన. త. పక్షిఈఁక, విజృంభణము
గోడ. త. కుడ్యము
గోడకాలు. దే కరగోడ
గోడగించు. దే. మాటాడు, శబ్దించు, తిరస్కరించు
గోడచేర్పు. దే. జేడుఁడు
గోడా. త. గుఱ్ఱము
గోడాడు. దే. దుఃఖించు

గోడి. దే. అణఁగుడు, వంపు
గోడిగ. త. ఆఁడుగుఱ్ఱము
గోడిపట్టెలు. దే. బాలక్రీడావిశేషము
గోడివడు. దే. అణఁగు, వంపగు
గోడివెట్టు. దే. వంచు
గోడు. దే. దుఃఖము
గోడుబిళ్లలు. దే. బాలక్రీడావిశేషము
గోడెము. దే. కొండదొన నాశ్రయించి యుండెడు బోయపల్లె
గోణము, గోణాము } త. కౌపీనము
గోణి. దే. ఎద్దు
గోణి. స. గోనె
గోతము, గోతాము } దే. జెనుపనార సంచి
గోతి. దే. ఆఁడుది
గోతుంబ. స. బుడమచెట్టు, పుచ్చచెట్టు
గోత్ర. స. నేల, గోవులగుంపు
గోత్రభిదుఁడు. స. ఇంద్రుఁడు
గోత్రము. స. వంశము, పేరు, గొడుగు, వరిమడి, కొండ
గోత్రుఁడు. స. గోవులగాచువాఁడు
గోద. దే. ఎద్దు
గోదము. త. మెదడు
గోదరి. దే. ముచ్చివాఁడు
గోదారణము. స. నాఁగలి
గోదారి. దే. వెన్నకాఁచినమడ్డి
గోదావరి. స. నదీవిశేషము
గోదుమ. త. సస్యవిశేషము
గోదుమపూసలు. దే. స్త్రీకంఠభూషా విశేషము

గోదుహుఁడు. స. పాలు పితుకువాఁడు, గొల్లవాఁడు

గోధ. స. ఉడుము, వింటినారి దెబ్బ తగుల కుండ చేతికిఁ గట్టినచర్మము

గోధనము. స. గోకులము

గోధి. స. నొసలు, ఫాలము

గోధిక. స. ఉడుము, నీరుడుము

గోధూమము. స. గోదుమలు

గోనర్దము. స. బెగ్గురుపక్షి

గోనసము
గోనాసము } స. కొండచిలువ

గోనియ. త. గోనె

గోను. దే. గోఁగు. గోఁగుమొక్క

గోనె. త. జనుపనారపట్టలసంచి

గోనెసంచి. దే. గోతము

గోపతి. స. ఆఁబోతు, ఇంద్రుఁడు, రాజు, శివుఁడు, సూర్యుఁడు

గోపనము. స. దాఁచుట, కాపాడుట

గోపనీయము. స. దాఁచఁదగినది

గోపము. స. బోళము

గోపయితవ్యము. స. దాఁచేఁదగినది

గోపానసి. స. చూరుపట్టె

గోపాయితము. స. కావఁబడినది

గోపాలుఁడు. స. గొల్లవాఁడు, రాజు, కృష్ణుఁడు

గోప
గోపిక } స. గొల్లది

గోపి. స. కావిజాయి

గోపిచందనము
గోపీచందనము } స. ఒక దినుసు సుద్ద మన్ను

గోపీతము. స. ప్రభాతము. వేకువ

గోపీథము. స. నీటిదొన

గోపుఁడు. స. గొల్లవాఁడు, రాజు. గోవుల కధిపతి, అనేకగ్రామముల కధికారి

గోపుచ్ఛము. స. కోఁతి

గోపురము. స. గవను, వాకిలి, దేవళము వాకిట మిగుల నెత్తుగా కొన్ని అంతస్తులు గల పొడుగాటి కట్టడము

గోప్త. స. కాపాడువాఁడు, దాఁచువాఁడు

గోప్యకుఁడు. స. భృత్యుఁడు

గోప్యము. స. దాఁచఁబడినది, కాపాడఁబడినది

గోప్యుఁడు. స. ఊడిగపువాఁడు, కావఁదగినవాఁడు

గోమంతుఁడు. స. గోవులకధిపతి

గోమయచ్ఛత్రము. స. కుక్కగొడుగు

గోమయము. స. పేడ

గోమాయువు. స. నక్క

గోమారి. దే. పశువులకుఁబట్టెడి చెక్క, పిడుఁజు

గోమి. స. గోవులకధిపతి, నక్క, గోవులు గలవాఁడు

గోమించు. దే. గోముచేయు

గోము. దే. శ్రమమెఱుఁగని తనము, సౌకుమార్యము, మెత్తనిది

గోముఖము. స. అలుకుట, వాద్యవిశేషము, సురంగ విశేషము, మొసలి, వంకర కొంకరయిల్లు

గోమేధికము. స. పసుపువన్నెగల రత్న విశేషము

గోయి. దే. పల్లము, గొయ్యి

గోర
గోరంక } త. గోరువంకపక్షి

గోరంకువు. స. గోరువంకపక్షి, దిసమొల వాఁడు, బట్టువాఁడు

గోరంట. త. కురంటకము
గోరగింత. త. భయంకరత్వము
గోరణము. స. ప్రయత్నము, పట్టుదల
గోరతనము. దే. దౌష్ట్యము
గోరప. దే. గట్టిమ్రోంత
గోరపడు. దే. రోంతపడు
గోరము. దే. ఆపద, రోంత, రోంతగలది, భయంకరము, దేహముయొక్క అస్వాస్థ్యము
గోరసము. స. పెరుంగు, మజ్జిగ, పాలు
గోరించు. దే. ఎగయు, ఎదురొత్తు
గోరింపు. దే. ఎగపు
గోరి. దే. సమాధి, శవమునుపూడ్చి పైన కట్టిన కట్టడము
గోరు. త. నఖము, అల్పము, తంతిమీటు ప్రతినఖము, అరంటిపువ్వులోని వస్తువు
గోరుగల్లు. దే. మంగలి గోళ్లు తీసెడియినుపసలాక, నఖోత్పాటిని
గోరుగాలము. దే. ఒకవిధమగు గాలము
గోరుగొండి, గోర్గొండి } దే. గోరుగల్లు
గోరుచిక్కుడు. దే. చిన్నదినుసుచిక్కుడు
గోరుచీరణము. దే. గోటివలె కొనయందు వంపుగల యులి
గోరుచుట్టు. దే. గోటిచుట్టులేచెడుపుండు, ఒకదినుసుగడ్డ
గోరుపడమ. త. కంబళి
గోరుపులాడు. దే. పుట్టచెండ్లాడు, ఎగురవేయు
గోరువంక. త. శారికపక్షి
గోరొత్తు. దే. నఖక్షతము
గోరోచన. స. గోరోజనము
గోరోజనము. త. ఆవులకడుపులోనుండి యెత్తెడి యొకవస్తువు

గోర్ధము. స. తలమెదడు
గోర్పడము. త. కంబళి
గోర్పిల్లాడు. దే. పుట్టచెండ్లాడు, ఎగురవేయు
గోర్వంక. త. గోరువంక
గోఅజెము. త. గోరోజనము
గోల. దే. ముగ్ధుండు, ముగ్ధ, గొప్పయైన యార్తధ్వని, స్త్రీ, అనుభవములేమి
గోల. స. కాంగు, మణిసిల, గోదావరి
గోలకము. స. కాంగు, గోలీ
గోలత్తిక. స. ఆండుమందపిచ్చుక
గోలపెట్టు. దే. మొఱపెట్టు
గోలాంగూలము. స. కొండముచ్చు, కోంతి
గోలాను. దే. ఆపద, కలవరము
గోలించు. దే. చేమురుపోంసి వేంచు
గోలిహము. స. మొక్కపుంజెట్టు
గోలీ. త. బాలురాడుకొను చిన్నజాతి యుండ
గోలీఢము. స. మొక్కపుంజెట్టు
గోలుగోలు. దే. ఏడ్చుటయందగు ధ్వన్యనుకరణము
గోలురించు. దే. పులికూయు
గోలెము. త. కాంగు
గోలోమి. స. తెల్లగఱిక, వస
గోల్గోలు. దే. గోలుగోలు
గోవ. దే. యౌవనము, మనోజ్ఞము
గోవందిని. స. ప్రేంకణపుంజెట్టు
గోవణము. త. కౌపీనము
గోవమొలత్రాడు. దే. మగవాని మొలనూలు
గోవాండు. దే. యౌవనముగలవాండు, విటుండు
గోవావు. దే. సాధువుకానియావు

గోవిందుఁడు. స. కృష్ణుఁడు, గోవులకధిపతి, బృహస్పతి

గోవిట్టు. స. గోమయము, పేఁడ

గోవు. స. ఆవు, కన్ను, దిక్కు, బాణము భూమి, వాక్కు, ఎద్దు, కిరణము, స్వర్గము, చంద్రుఁడు, వజ్రాయుధము

గోవులు. స. నీళ్లు

గోవృషము. స. ఆఁబోతు

గోశీర్షము. స. పసుపు వన్నెగల చందనము

గోశ్రేణి. స. తంగేడు

గోష్ఠము. స. గోవులమందయుండుచోటు

గోష్ఠశ్వుఁడు. స. తానుండెడుచోటనుండు కొని పరులను ద్వేషించువాఁడు

గోష్ఠి. స. సభ, సల్లాపము

గోష్పదము. స. గోవుయొక్క అడుగు కొలఁది, గోవుగొరిసెచే నేర్పడినగుంట, గోవులుతిరిగెడు చోటు

గోసంఖ్యుఁడు. స. గొల్లవాఁడు

గోసఁగి. త. మాలవాఁడు

గోసడుచు. దే. నిందించు

గోసన. త. చేటెంచుట

గోసము. స. బోళము, వేకువ

గోసర్గము. స. ప్రభాతము, వేకువ

గోసు. త. అపదూఱు, దూఱు, దోషము, గర్వము

గోస్తనము. స. నలువదిపూసలసరము, ఆవుయొక్కచన్ను

గోస్తని. స. ద్రాక్షచెట్టు

గోస్థానకము. స. గోవులుండెడుచోటు

గోస్వామి. స. గోవుల కొడయఁడు

గోహత్య. స. ఆవునుచంపుట

గోహరి. దే. పరాక్రమము

గోళకుఁడు. స. విధవకుఱంకుమగనియందుఁ బుట్టినకొడుకు

గోళము. స. గుండ్రనిది, మండలము

గోళి. త. కూరాకుదినుసు

గోళ్ళుకుతికంటు. దే. స్త్రీకంఠభూషావిశేషము

గోళ్ళగొండ్లు. దే. తృణధాన్యవిశేషము

గౌ

గౌంజికుఁడు. స. కంసాలి

గౌండ్లవాఁడు. త. గవుండ్లవాఁడు

గౌఁడు / గవుడు } త. సారాయమ్మువాఁడు, కాఁపువారిపట్టపుపేరు

గౌడము. స. ఒకానొకదేశము, మిఠాయి

గౌడసరము / గవుడసరము } దే. భూషావిశేషము, చెంపసరము

గౌడి. స. పద్యములయొక్క యొకరీతి

గౌడికము. స. బెల్లపుసారాయి

గౌణము. స. అముఖ్యము

గౌణికము. స. గుణములుగలది, త్రిగుణములకు సంబంధించినది, అముఖ్యము

గౌతమి. స. నదీవిశేషము

గౌతముఁడు. స. ఒకానొకముని, జినుఁడు

గౌద. దే. చెంప, గవుద

గౌధారము / గౌధేయము / గౌధేరము } స. ఉడుముయొక్కపిల్ల

గౌధూమీనము. స. గోధుమములుపండు పొలము

గౌపికుఁడు. స. గొల్లదానికొడుకు

గౌపుచ్ఛము. స. ఆవుతోఁకవంటిది

గౌర / గవుర } దే. బేహారి, వర్తకుఁడు

గౌరము. స. తెల్లావలు, ఎఱ్ఱనిది, తెల్లనిది, స్వచ్ఛమైనది, కింజల్కము

గౌరవము. స. గొప్పతనము, భారము, మర్యాద, అర్థ గాంభీర్యము, ముఖ్యత

గౌరవించు. స. గొప్పపఱచు

గౌరవితము. స. గౌరవింపఁబడినది

గౌరి. స. పార్వతి, సమర్తాడని కన్య

గౌరు / గవురు } దే. ఏనుఁగు, పెద్దబాఁకా

గౌరుఁడు. స. చంద్రుఁడు

గౌరుతల్పికుఁడు. స. గురుభార్యనుపొందినవాఁడు

గౌలక్షణికుఁడు. స. గోలక్షణములనుఎఱిఁగినవాఁడు

గౌలు / గవులు } దే. దుర్గంధము, గంధము

గౌలేయకము. స. కారుపోఁక

గౌష్ఠీనము. స. అంతకుముందు గోవుల మందయున్నచోటు

గౌసెన / గవుసెన } త. వీణె మొదలగు వానిమీఁది యొఱ, గలీబు

గౌళి / గవుళి } దే. శకునములు చెప్పెడుబల్లి

గ్ర

గ్రంథకర్త. స. గ్రంథమును చేసినవాఁడు

గ్రంథకుటి. స. వ్రాసెడిగది

గ్రంథనము. స. రచన, కూర్పు

గ్రంథము. స. కావ్యము, ధనము, ముప్పది రెండక్షరముల శ్లోకము, పుస్తకము

గ్రంథసాంగుఁడు. స. మేధావంతుఁడు, అధికప్రసంగి

గ్రంథి. స. కంతి, గనుపు, ముడి

గ్రంథిక. స. కట్లతీగ

గ్రంథికము. స. పిప్పలివేరు, గుగ్గిలపుఁజెట్టు

గ్రథికుఁడు. స. జోస్యుఁడు

గ్రంథితము. స. కూర్పఁబడినది

గ్రంథిపర్ణము. స. పచ్చాకు, మాచిపత్రి

గ్రంథిలము. స. ములువెలఁగచెట్టు, గనుపులు గలది

గ్రంధె. త. దారబంధములోనగువానినిలువులయందు బిగఁగొట్టిన మొలలకు తగిలించెడు తలుపులయందలి యినుపపట్టె

గ్రక్కదలు. దే. మిక్కిలిభయపడు

గ్రక్కతిల్లు. దే. బెదరు

గ్రక్కదలు. దే. మిక్కిలి కదలు

గ్రక్కన / గ్రక్కున } దే. శీఘ్రముగ

గ్రగ్గలకాఁడు. దే. పలాయితుఁడు

గ్రచ్చ. దే. గచ్చచెట్టు

గ్రచ్చకాయలు. దే. బాలక్రీడావిశేషము, గచ్చకాయలు

గ్రచ్చు. త. తవర్ణలోపముగాని, పదలోపముగాని కలిగినమాట

గ్రథనము. స. కూర్పు, గ్రుచ్చుట

గ్రథితము. స. కూర్పఁబడినది, గ్రువ్వఁబడినది

గ్రద్ద. త. గద్ద, గృధ్రము

గ్రద్దగోరు. త. చోరసాధనవిశేషము, చిన్న ఇత్తడి గొళ్లెము

గ్రద్దన / గ్రమ్మన } దే. శీఘ్రముగ

గ్రసనము. స. మ్రింగుట, పట్టుకొనుట

గ్రసించు. స. కవ్వు, తిను, మ్రింగు

గ్రసిష్ణువు. స. తినువాఁడు, మ్రింగువాఁడు

గ్రస్తము. స. తినఁబడినది, మ్రింగఁబడినది, పట్టుకొనఁబడినది, గ్రహణముకలిగినది
గ్రహకుఁడు. స. చెఱసాలలోనున్నవాఁడు
గ్రహగ్రస్తము. స. దయ్యముపట్టినది
గ్రహచారము. స. దురదృష్టము, గ్రహములసంచారము
గ్రహణము. స. రాహువు సూర్యచంద్రులనుబట్టుట, గ్రహించుట, ఆదరించుట, చేయి, బుద్ధి, చెఱనిడినప్రాణి
గ్రహణి. స. అతిసారరోగము
గ్రహపతి. స. సూర్యుఁడు
గ్రహము. స. సూర్యాదిగ్రహము, గ్రహించుట, అనుగ్రహము, చెఱ, గ్రహణము, యుద్ధప్రయత్నము, పట్టుకొనుట, అంగీకరించుట, దొంగిలించుట, చెప్పుట, ఒకపిశాచము, పట్టుదల, ఇల్లు, తెడ్డు
గ్రహయాళువు. స. గ్రహించేవాఁడు
గ్రహరాజు. స. సూర్యుఁడు, చంద్రుఁడు
గ్రహించే / గ్రహియించే } స. కైకొను, తీసికొను, తెలిసికొను
గ్రహీళుఁడు / గ్రహీత } స. గ్రహించేవాఁడు
గ్రహీనుఁడు. స. గాలిసోఁకినవాఁడు

గ్రా

గ్రాంథికము. స. గ్రంథముది
గ్రాంథికుఁడు. స. జ్యోతిష్కుఁడు
గ్రాంజె. దే. ఒకానొకచెట్టు
గ్రాద. దే. కదుము
గ్రామంగమి. స. మార్గస్థుఁడు
టొంకు. దే. వంకర, నుదురు
టొంపు } దే. నింద
టొకరము }

టో

టోకు. దే. మొత్తము, జెట్లు భుజముతో భుజము తాఁకించుట
టోపి. దే. పట్టు మొదలగువానితో నేర్పఱచినకిరీటము

ఠ

ఠ. ఒకయక్షరము
ఠక్కుఁడు. స. మోసకాఁడు
ఠక్కురుఁడు. స. దేవత
ఠవఠవ. దే. శ్రమము, ఆయాసము, అడ్డంకి
ఠవణించు. దే. ఠవణిల్లఁజేయు, కావించు
ఠవణిల్లు. దే. ప్రవర్తిల్లు, ఒప్పు
ఠవర. దే. నేర్పరి
ఠవళి. దే. మోసము, కపటము
ఠవళికాఁడు. దే. మోసకాఁడు
ఠవిణ. దే. డంకా

ఠా

ఠాక్కు. గ్రా. దేవత, అధిపతి, తండ్రి, గురువు

ఠాణము. దే. స్థానము

ఠాయము } దే. స్వరస్థాయి
ఠాయి

ఠాలిని. స. దట్టి

ఠావు. త. స్థానము

ఠి

ఠింగణా. దే. బాలుడు, పొట్టివాడు

ఠీ

ఠీవి. దే. ఒయారము, వైభవము

ఠే

ఠేవ. దే. ఒప్పిదము, ప్రాభవము, విధము

ఠో

ఠోలా. దే. తెగ, సమూహము

డ

డ. ఒకయక్షరము

డంక. దే. దిట్ట

డంకా. త. వాద్యవిశేషము, ఢక్క

డంగు. దే. దంగు, బియ్యముయొక్కపై తవుడుపోవునట్లు మెదుగు

డంగురము. దే. వీరణమనుచర్మవాద్యము

డంచు. దే. దంచు

డంబము. త. స్థితికిమించిన వేషము, పటాటోపము, ప్రతిష్ఠ, ప్రకాశము, గర్వము, కపటము, విధము, అధికము, డంబు

డంబరము. స. విజృంభణము. పొంగి, గర్వము, గుంపు

డంబు. త. కపటము, స్థితికిమించినవేషము, కాంతి, గర్వము, విధము, పటాటోపము, ప్రతిష్ఠ, అధికము

డక్క. త. వాద్యవిశేషము, ఢక్క, భయము

డక్కగొను. దే. వశముచేసికొను

డక్కి. త. ఢక్క

డక్కించుకొను. దే. దక్కించుకొను

డక్కు. దే. దక్కు. లభించు, అనుభవయోగ్యమగు, ఫలము

డక్కొను. దే. దక్కొను, స్వతంత్రుడగు

డగర. దే. పిశాచము, గండు

డగరము. దే. దగరము, కీడు

డగ్గఱ. దే. దగ్గఱ

డగ్గఱించు. దే. దగ్గఱించు, సమీపించు

డగ్గఱు. దే. దగ్గఱు, సమీపించు

డగ్గు. దే. దగ్గు, కాసము

డగ్గుత్తిక. దే. గద్గదస్వరము

డప్పి. దే. దప్పి, శ్రమము, నీరుపట్టు

డప్పు. దే. తప్పెట

డబడబ. దే. ఉద్ధతి

డబర. దే. గిన్నె

డబ్బఱ. దే. దబ్బఱ, బొంకు

డబ్బా. దే. తుపాకీమందు లోనగునవి యుంచుకొనెడి తోలుపెట్టె నెయ్యి మొదలైనవి పోసికొనెడి మూతగల చీనారేకుపాత్రము

డబ్బాటు. దే అకస్మాత్తుగ

డబ్బాటుసాకిరి. దే. ప్రసంగవశమునవచ్చి యెల్లకార్యములు తెలిసికొనినసాక్షి

డబ్బి. దే. బరిణె

డబ్బు. దే. బొంకాడు, బొంకు, రెండు దుగ్గానులరాగినాణెము, ధనము

డబ్బు. త. డంబము, దంభము

డబ్బుర. దే. గిన్నె, దబ్బుర
డమరము. స. కొల్ల మొదలగు దేశోపద్ర
వము
డమరుకము } స. చర్మవాద్యవిశేషము, చ
డమరువు } మత్కారము
డమరుగము. త. చర్మవాద్యవిశేషము
డమాయి } త. చర్మవాద్యవిశేషము
డమారము }
డమ్మను. దే. చేచ్చు
డమ్మారము. త. డమారము
డయనము. స. బాలకాదుల క్రీడాశకట
ము, పక్షిగతి
డస్యు. దే. అలయు, బడలు, బలహీన
మగు, కృశించు
డవిణ. దే. డంకా
డహువు. స. గజేనిమ్మచెట్టు

డా

డా. దే. ఎడమ, సవ్యము
డాంబరము. స. యుద్ధము
డాంబికము. స. గర్వము
డాంబికుఁడు. స. ఇంద్రజాలాదిమాయలు
చేయువాఁడు, గర్వముగలవాఁడు
డాఁకొను. దే. దాఁకొను, మఱుఁగుపడు
డాఁగనమ్రుచ్చులు } దే. డాఁగురుమూఁ
డాఁగనమ్రుచ్చిళ్లు } తలు
డాఁగిలిమూఁతలు }
దాఁగిలిమూఁతలు }
డాఁగిలిమ్రుచ్చులు } దే. డాఁగురుమూఁతలు
దాఁగిలిమ్రుచ్చులు }
డాఁగు. దే. దాఁగు
డాఁగుడుమూఁతలు. దే. డాఁగురుమూఁ [తలు
డాఁగురించు. దే. దాఁచు, వంచించు
డాఁగురింత. దే. డాఁగురించుట, డాఁగురు
మూఁతలు, మాటు

డాఁగురుమూఁతలు. దే. బాలక్రీడావిశేష
ము, అక్షినిమీలనకేళి
డాఁచు. దే. దాఁచు
డాఁపు. దే. దాఁపు
డాక. దే. విజృంభణము, శౌర్యము
డాకడ. దే. ఎడమపార్శ్వము, ఉత్తరపు
దిక్కు
డాకలి. దే. దాకలి, ఇనుము మొదలగునవి
సాఁగఁగొట్టుటకు యోగ్యమగునిను
పదిమ్మె
డాకల్లు. దే. దాకల్లు, బండికంటికడకమ్మి,
నేమి
డాకిని. స. పిశాచస్త్రీ
డాకురు. దే. కాళ్లతేలగిలవేయు
డాకూళ్లమారి. దే. పనికిమాలినవాఁడు
డాకొను. దే. దాకొను, సమీపించు
డాగు. దే గుఱుతు, వాఁత, మఱక
డాత్కారము. స. చేఁదుగలచేఁప
డాపల. దే. ఎడమభాగము
డాపలించు. దే. ప్రదక్షిణమగు
డాపు. దే. దాపు, సమీపము, భయము
డాపురము. దే. దాపురము, ప్రాప్తి
డాబ. దే. పక్షివిశేషము, జందెమువలె
వేసికొనెడు తోలుపట్టె
డాబా. దే. బోడిమిద్దె
డాబు. దే. దినుసులపట్టిక
డాబు. త. డంబము
డామరము. స. కొల్ల మొదలగు దేశోప
ద్రవము
డాయి. దే. దాకలి, దాయి
డాయు. దే. దాయు, సమీపించు
డాలించు. దే. డాలువాఱుపూను
డాలు. దే. కాంతి, టెక్కెము

డాలు. త. డాలువాలు, కేడెము
డాలుకాఁడు. దే. డాలువాలుచేతఁబట్టిన వాఁడు
డాలువాలు. దే. డాలు, కేడెము
డావరడంగి. దే. దేవతాళవృక్షము

డి

డింకవేయు. దే. చేచ్చు
డింకిలు. దే మల్లవిద్యావిశేషము
డింకు. దే. చేచ్చు
డింగ. దే. పాత్రము
డింగరీఁడు. త. సేవకుఁడు, భక్తుఁడు
డింగరుఁడు. స. సేవకుఁడు
డింగిల్లు. దే. నమస్కారవిశేషము
డించు. దే. దించు
డిండిమము. స. వాద్యవిశేషము
డిండీరము. స. నురుఁగు
డిందు. దే. అడఁగు, ఇంకు, క్రుంగు, మ్రొగ్గు, అడఁకువ, న్యూనము
డిందుపడు. దే. అడఁగు, శమించు, సమాధానపడు
డిందుపఱచు. దే. డిందుపడఁజేయు
డిందుపాటు. దే. ఉపశాంతి
డింపు. దే. దింపు, దీనత్వము
డింబము. స. దేశోపద్రవము, భయము పక్షిగ్రుడ్డు, తోలుసంచి
డింభకుఁడు. స. పిల్లవాఁడు
డింభము. స. పిల్ల, గ్రుడ్డు
డింభుఁడు. స. పిల్లవాఁడు, మూర్ఖుఁడు
డిక్కి. దే. తలతోకొట్టుట, డీకొట్టుట
డిగఁద్రావు. దే. దిగు, విడుచు
డిగఁబడు. దే. దిగఁబడు
డిగనాడు. దే. దిగనాడు
డిగనుఱుకు. దే. దిగువకు దుముకు
డిగియ. త. డిగ్గియ, నడబావి
డిగు. దే. దిగు, తగ్గు
డిగుడు. దే. దిగుడు
డిగువ. దే. దిగువ
డిగ్గఁద్రావు. దే. దిగు, విడుచు
డిగ్గదాఁటు. దే. దాఁటి దుముకు
డిగ్గన. దే. దిగ్గన
డిగ్గనాడు. దే. దిగనాడు
డిగ్గనుఱుకు. దే. డిగనుఱుకు
డిగ్గి. దే. అగ్ని
డిగ్గియ. త. నడబావి
డిగ్గు. దే. దిగు
డిగ్గుడు. దే. దిగుడు
డిగ్గువ. దే. దిగ్గున
డిగ్గుపడు. దే. తక్కువపడు
డిప్పకాయ. దే. సొరకాయబుఱ్ఱ
డిబ్బెము. దే. దేవునికిఁగాని బీదవాండ్రకుఁగాని యియ్య నిశ్చయించుకొన్న ధనాదికము, ముడుపు
డిమము. స. నాటకభేదము
డిమ్మరి. దే. దిమ్మరి, భ్రమకలవాఁడు
డిల్లపడు. దే. భయముచే సత్త్వహీనమగు
డిల్లపాటు. దే. డిల్లపడుట
డిల్లపోవు. దే. డిల్లపడుట
డిల్లము. దే. భయాదులచే పాటవహీనమైనది

డీ

డీ. దే. తలతోపొడుచుట
డీకు. దే. ప్రేరేపణ

డీకొను. దే. ఎదుర్కొను, పురికొను, కవియు
డీకొలుపు. దే. పురికొలుపు
డీకోలు. దే. డీకొనుట
డీనము. స. మీఁదికెగురుట
డీలించు. దే. డీలుఁజేయు, సడలించు
డీలు. దే. డిల్లపడు, డిల్లము, వదులైన
డీలుపడు. దే. డిల్లపడు
డీలుపాటు. దే. డీలుపడుట

డు

డుంకు. దే. తగ్గు
డుండుకము. స. దుండిగపుచెట్టు, అల్పము, క్రూరము
డుండుకుఁడు. స. అల్పుఁడు, క్రూరుఁడు
డుండుభము. స. ఇరుదలపాము
డుక్కు. దే. మఱుఁగుపడు
డుబుడక్క. దే. వాద్యవిశేషము
డుబుడక్కవాఁడు దే. డుబుడక్కను వాయించుచు బిచ్చమెత్తువాఁడు
డుయ్యు. దే. దుయ్యు, బాణాదికమునాటి వెడలు
డుర్రుచ్చి. దే. కలహమునకుపిలుచుటయందుపయోగింపఁబడునది
డులుచు
డుల్చు } దే. డుల్లఁజేయు
డుల్లు. దే. పడు, ఊడు

డూ

డూయు. దే. దూయు

డె

డెందము. దే. హృదయము
డెక్క. దే. పశువులకాలిగిట్ట
డెక్కు. దే. అడ్డగించు, నివారించు
డెక్కొను. దే. నెలకొను
డెప్ప. దే. కొండమీఁది సమమైనచోటు
డెప్పరము. దే. ఆపద, అశక్యము, దుస్సహము
డెప్పరించు. దే. అశక్యమగు
డెప్పి. దే. దెప్పి
డెబ్బంద్రు. దే. డెబ్బదిమంది
డెబ్బది. దే. ఏడుపదులు

డే

డేంగుర. స. జేగంట, జయఘంటిక
డేగ. దే. సాధారణపక్షులను వేటాడెడు ఒకదినుసుపక్షి
డేగాట. దే. పెండ్లిలోనైదవనాఁడుచేయు నుత్సవవిశేషము
డేరా. దే. గుడారము

డొ

డొంక. దే. పశువులదారి, కాలిదారి, పొద, కోన
డొంకు. దే. ఇంకు, ఎండు, వంకర, అడఁగు
డొంకెన. దే. ఒకవిధమగు ఈఁటె
డొంగ. దే. దొంగ
డొంగు. దే. దొంగు, దాఁగు
డొకారము. దే. అంతరాళము, లోను
డొకారముసొచ్చు. దే. లోపడు లోనగు
డొక్క. దే. ఒడలియెముకలగూఁడు, టెంకాయబొండ్లపుపెచ్చు, కడుపు
డొక్కబుఱ్ఱ. దే. తేగపాఱిన పిమ్మట విడిన తాటివిత్తు
డొక్కరము. త. మల్లబంధవిశేషము
డొక్కు. దే. ముడియు, ముదిసినది, చేచ్చు

డొగరు. దే. నింద, అపరాధము

డొప్ప. దే. దొప్ప, దొన్నె

డొలుచు / డొల్చు } దే. డొల్లఁజేయు

డొల్ల. దే. బుఱ్ఱ

డొల్లు. దే. దొర్లు, పొర్లు, పడు

డో

డోఁకు. దే. వాంతిచేసికొను, గడ్డిపెచెక్కు, ఓకిలింత

డోఁగియాడు / డోఁగాడు } దే. దోఁగాఁడు

డోఁగు. దే. దోఁగు

డోకడా. దే. నూఱవపాలు

డోరము. స. తోరము

డోరములు. దే. కత్తిమీఁదిచాఱలు

డోల. స. డోలి, తొట్ల

డోలనము. స. ఊఁచుట, ఊపు

డోలము. స. అభినయ హస్తవిశేషము

డోలాబ్జము. స. కలువపువ్వు

డోలాయమానము. స. ఊఁగులాడెడునది

డోలి / డోలిక } త. ఉయ్యాలవంటి అందలము, డోల

డోలు. త. చర్మవాద్యవిశేషము

డౌ

డౌకనము. స. కానుక, లంచము

డౌలు / డవులు } దే. మదింపు, దంభము

ఢ

ఢ. ఒకయక్షరము

ఢక్క. స. ఢంకా

ఢమామిక. స. ఢమాయి

ఢా

ఢాక. దే. ఔద్ధత్యము, ముట్టడి, కష్టము

ఢామర. స. జాతు

ఢాలము. స. డాలువాఱు, ఫలకము

ఢు

ఢుంఢి. స. గణేశుఁడు

ఢులి / డులి } స. ఆఁడుతాఁబేలు

ఢో

ఢోలము. స. డోలు

ణ

ణ. ఒకయక్షరము

త

త. ఒకయక్షరము

తంకము. స. దుఃఖము, భయము

తంకర. దే. తుచ్ఛధాన్యము, పొల్లు

తంకవము. స. మిగుల రిక్తదశలోనుండుట

తంగు. దే. టంగు

తంగువాఱు. దే. టంగువాఱు

తంగెడు / తంగేడు } దే. గోశ్రేణివృక్షము

తంట / తంటా } దే. కలహము, చేడి, శ్రమము, అప్పు, మోసము

తంటలమారి / తంటాలమారి } దే. కొండెకాఁడు, కలహకారి

తంటసము. దే. తండసము, చిమటాయను మంగలవాని పనిముట్టు

తంటెయము / తంటెము } దే. తంటెపుచెట్టు

తండకము. స. అలంకారము, దండకము
తండకము. దే. మిద్దెటింటికి అడ్డముగా వేసెడుదంతె, వృత్తవిశేషము
తండకుఁడు. స. మోసగాఁడు
తండము. స. గుంపు
తండసము. దే. ముంగలవాఁడు వెండ్రుకలను ఊడఁబెఱికెడు సాధనము
తండసము. స. కమ్మరకొలిమి
తండా. త. లంబాడీల సమూహము, సరకుల గోనెలసమూహము
తండు. దే. రావలసిన పైకమును పోయి అడుగు, పోగుచేయు
తండుగోల. దే. చేఁపలఁ బొడిచెడు చిల్లకోల, మండపము
తండురీణము. స. కడుగునీరు, పురుగు, బొబ్బరలు
తండురీణుఁడు. స. మూఢుఁడు
తండులము. స. బియ్యము, వాయువిడంగములు
తండులీయము. స. ధాన్యము, చిఱ్ఱికూర
తండువు. స. తెడ్డుకొయ్య
తండెలు, తండేలు } దే. పడవయందు పెత్తనగాఁడు
తండ్రి, తండిరి } దే. అబ్బ, జనకుఁడు
తండ్రితండ్రి. దే. తాత, పితామహుఁడు
తంతన్యమానము. స. పరిపక్వమైనది
తంతరము. త. తంత్రము
తంతి. త. లోహపుకమ్మి, తంతిమీఁదనడపు సమాచారము
తంతికుఱుపు. దే. నారికుఱుపు
తంతియలు. దే. మెట్లు
తంతు. దే. ఉత్సవవిశేషము, కపటోపాయము
తంతు. త. వివాహాదులలోఁ జేయుకార్యవిశేషము
తంతుకము. స. దారము
తంతుకాష్ఠము. స. సాలెవానినాడె, నూలు వడికెడుకదురు
తంతుకీటము. స. పట్టుపురుగు
తంతునాగము. స. సర్పాకారమైన జలజంతువిశేషము
తంతునాభము. స. సాలెపురుగు
తంతుభము. స. ఆవాలు
తంతువాయము. స. సాలెపురుగు
తంతువాయుఁడు. స. సాలెవాఁడు
తంతువు. స. నూలిపోఁగు, తంతునాగము
తంతెలు. దే. మెట్లు
తంత్రకము. స. క్రొత్తవస్త్రము
తంత్రకారుఁడు. స. ఏదేని యొకవిషయమునుగూర్చి చిన్నగ్రంథమును వ్రాసిన వాఁడు
తంత్రజ్ఞుఁడు. స. కుట్ర చేయువాఁడు
తంత్రణము. స. పాలనము, క్రమశిక్షను గల్గియుండునట్లు చేయుట
తంత్రత. స. క్రమపఱచుట
తంత్రము. స. తంతు, స్వరాష్ట్రచింత, ఉపాయము, పరివారము, హేతువు, చేయఁదగినవిధము, ప్రధానము, ఉత్తమమైన ఔషధము, మగ్గము, నూలిపడుగు, కుటుంబవ్యాపారము, వ్యాకరణశాస్త్రము
తంత్రవాది. స. మంచినేర్పుగలవాఁడు
తంత్రి. స. తంతి, లిప్పతీఁగ, నరము

తందనము. త. మాటిమాటికి తానశబ్దపూర్వకముగాచేసెడు రాగాలాపము

తందర. త. తూఁగు, కునికిపాటు

తంద్ర, తంద్రి } స. తూఁగు, కునికిపాటు

తంద్రాళువు స. అలసినవాఁడు

తంద్రితము. స. అలసినది

తంపటి. దే. గొప్పమంట

తంపర. దే. తామరగుంపు, షండము, సాంద్రము

తంపి. దే. దాలిగుంట, కలహము

తంపిపెట్టు. దే. మంటపెట్టు,కలహముపెట్టు

తంబ. దే. ఒకానొకతీఁగ

తంబళ. దే. శివార్చనచేసి బ్రతికెడుజాతి

తంబళవాఁడు. దే. శివార్చకుఁడు

తంబళి. దే. తంబళవాఁడు

తంబు. దే. తమ్ముఁడు

తంబుగ. దే. మెడనిడుపుగా నుండెడుచెంబు

తంబుర, తంబురా } దే. తంత్రీవాద్యవిశేషము

తకతక. దే. తాళమునందగు ధ్వన్యనుకరణము

తకపికలాడు. దే. ఇట్టట్టుచలించు

తక్కటి. దే. మూఁడుముఖములుగలదీపారాత్రికపుతట్ట, త్రిముఖదీపిక, ఇతరము

తక్కరి. త. టక్కరి

తక్కిడి. త. మోసము

తక్కిడికాఁడు. త. మోసకాఁడు

తక్కిలి. త. ఒకానొకచెట్టు

తక్కు. దే. తప్పు, విడుచు, మిగులు, ఇతరము, న్యూనము

తక్కు. త. టక్కుచేయు, టక్కు

తక్కడము. దే. తక్కట

తక్కుపిక్కు. దే. కొద్దిదొంగతనము

తక్కులాడి. దే. టక్కులాడి

తక్కులాఁడు. దే. టక్కులాఁడు

తక్కువ. దే. న్యూనము

తక్కువతనము. దే. కొంచతనము

తక్కువపాటు. దే. కొంచపాటు

తక్కె. దే. రెండువీసెలమెత్తు

తక్కె. త. తక్కిలిచెట్టు

తక్కెడ. త. పేములతోఁగాని వెదురుబద్దలతోఁగానియల్లినపళ్లెములు గ్రుచ్చివ్రేలవేసినత్రాసు, తక్కిలిచెట్టు

తక్కెఱ. దే. అల్పము

తక్కెల. త. తక్కిలిచెట్టు

తక్కేడ. త. తక్కెడ

తక్కేల. త. తక్కెల

తక్కోను. దే. పూనుకొను

తక్కోలకము. స. తక్కోలపుచెట్టు

తక్రము. స. మజ్జిగ

తక్రాటము. స. పెరుఁగుచిలికెడుకవ్వము

తక్షకుఁడు స. వడ్లవాఁడు, ఒకసర్పరాజు

తక్షణము. స. కొయ్యచెక్కుట, కోయుట

తక్షణి. స. మానుచెక్కెడు సాధనము, బాడిస

తక్షుఁడు. స. వడ్లవాఁడు

తగటి, తగటీ } దే. సరిగది, జరీది

తగటు. దే. సరిగ

తగడు. దే. బంగారులోనగువాని రేకు

తగర. దే. మోసగాఁడు, నందివర్ధనపుచెట్టు

తగరము. త. లోహవిశేషము

తగరము. స. పొట్టేలు

తగరు. త. పొట్టేలు

తగరురవుతు. త. అగ్ని

తగవరి. దే. న్యాయాధిపతి

తగవు. దే. తగుట, న్యాయము, జగడము, వ్యాజ్యెము, పెండ్లికాలమందు పెండ్లి కూఁతునకు తల్లిదండ్రు లిచ్చెడు బహుమానము, తగినది

తగవుగోరి. దే. సంధిచేయువాఁడు

తగిరిస. దే. తంటెపుచెట్టు

తగు. దే. యుక్తమగు

తగుకత్తి. దే. సాధనకు ఉపయుక్తమైన ఆయుధవిశేషము

తగులఁగట్టు. దే. తగిలించు

తగులఁబడు. దే. తగులు, చిక్కు, కాల్చు

తగులఁబెట్టు. దే. తగిలించు, కాల్చు

తగులము. దే. ఆసక్తి, అడ్డపాటు, వలపు, సంబంధము

తగులాటకత్తె. దే. తగులాటముగలఆఁడుది

తగులాటము. దే. తగులు, బంధము

తగులు. దే. చిక్కు, పట్టు, తాఁకు, సక్తమగు, అంటు, పొసఁగు, వెంబడించు, ఆసక్తి, అభిలాష, తగులాటము

తగులుకొను. దే. రగులుకొను, వలచు

తగులుకోలు. దే. తగులుకొనుట

తగులుగొండి. దే. తగులుకొనునట్టిది

తగులుచు } దే. తగులఁజేయు
తగుల్చు }

తగులుడు } దే. తగులుట
తగులుదల }

తగులుబడి. దే. పటుబడి, వెల

తగులుబాటు. దే. తగులుబడి

తగులువడు. దే. పట్టువడు, చిక్కు

తగులువాటు. దే. తగులువడుట

తగ్గు. దే. తక్కువగు, వెనుకకుఁ దీయు, తెగిపడు, తక్కువ

తగ్గుదల. దే. తక్కువ

తచ్చన. దే. కపటము, పరిహాసము, తంత్రము

తచ్చనలాడు. దే. పరిహాసముచేయు

తచ్చనసేయు. దే. పరిహసించు

తచ్చాడు. దే. సంచరించు

తటకా. దే. నిశ్చేష్టత

తటకాపడు. దే. చేష్టలుతక్కు

తటకాపాటు. దే. తటకాపడుట

తటతట. దే. గుండె లదరుటలోనగువాని యందగు ననుకరణము

తటమట. దే. మోసము, మోసముగలది, కలఁతనొందినది

తటమటించు. దే. మోసపుచ్చు, కలఁచు

తటము. స. వరిమడి, ఏటియొడ్డు, ప్రదేశము, కొండచేఱియ, ఒడ్డు, పల్లము, దిగంతము, పొలము

తటపట. దే. మోసము, మోసముగలది

తటపటచేయు. దే. మోసపుచ్చు

తటస్థము. స. సమీపమునందున్నది, ఒనఁగూడినది

తటస్థించు. స. సమీపించు, ఒనఁగూడు

తటస్థుఁడు. స. న్యాయస్థుఁడు, తగులని వాఁడు

తటాకము } స. చెఱువు
తటాగము }

తటాన. దే. తటాలున

తటాయించు. దే. అడ్డగించు, నివారించు
తటాకించు. దే. చేతితోరాయు
తటాలు. దే. గుండెయదరుటయందగు ననుకరణము
తటాలున. దే. అతిశీఘ్రముగ
తటి. స. ఏటియొడ్డు, ప్రదేశము
తటిత్తు. స. మెఱపు, విద్యుత్తు
తటిత్వంతము. స. మేఘము, మబ్బు
తటిని. స. నది, ఏఱు
తటుకున } దే. తటాలున
తటుక్కున }
తట్ట. దే. వెదురుబద్దలులోనగు వానితో నల్లినపల్లిక, తబుకు, చిన్నగంప
తట్టగిల్లు. దే. తట్టయగు, అనఁగా బల్లపఱుపుగా నుండు
తట్టము. దే. టంగువాఱు
తట్టన. త. ధైర్యము
తట్టాట. దే. కలహము
తట్టాడు. దే. అడుగులు ఇట్టట్టు ఇడు
తట్టి. దే. కంచెము, వేఁట, తెర
తట్టు. దే. కలుగు, తోఁచు, చేఱుచు, దద్దురు, స్ఫోటకమువంటి యొకజాడ్యము
తట్టు. త. దరి, పార్శ్వము
తట్టుకొను. దే. దొరకినమట్టుకు తీసికొను, ఆలస్యముచేయు, సంకోచించు
తట్టుచేయి. దే. కోటకొమ్మమీఁది అవయవవిశేషము [పురుఁగు
తట్టుపురుఁగు. దే. తట్టియెత్తిన మేతైన
తట్టుముట్టాడు. దే. దారిద్ర్యముచేట్టుకొను
తట్టుముట్లు. దే. గృహోపకరణములు
తట్టువ } త. గుఱ్ఱము, కుత్సితాశ్వము
తట్టువము }
తట్టువడు. దే. బాధపడు

తట్ర. త. బంగారుపనిచేసిబ్రతికెడుజాతి
తట్రవాఁడు. దే. కంసాలి
తడ. దే. అడ్డి, కడ, ఒకానొకవృక్షము, తంత్రము
తడఁబడు. దే. తొట్రుపడు, వ్యత్యాసపడు, చలించు
తడఁబఱచు. దే. తొట్రుపడఁజేయు
తడఁబాటు. దే. వ్యత్యాసము, చలనము, తొట్రుపాటు
తడక. దే. వెదురుబద్దలు లోనగువానితో నల్లఁబడినది, పక్షులవేఁటాఁడువాఁడు, మఱుఁగుగా నుంచుకొనుసాధనము
తడకట్టు. దే. అడ్డగించు, అడ్డగింత
తడకాలు. దే. మల్లబంధవిశేషము
తడగము. దే. ఎద్దుమీఁద నీళ్లుతెచ్చెడు తోలుసంచి
తడగాల్లుపడు. దే. తొట్రుపడు
తడప. దే. పట్టగానుండు నార
తడపెట్టు. దే. తడఁబఱచు
తడయు. దే. ఆలస్యముచేయు
తడవ. దే. తేప, మాఱు, ఆవృత్తి
తడవాటు. దే. బాధ, కలవరము
తడవాడు. దే. దోఁగాడు, తడఁబడు, నృత్యముచేయు
తడవిల్లు. దే తడబ్రద్దలతోఁజేసినవిల్లు
తడవు. దే. చేతులతో అట్టిట్టుప్రాకు, దోఁగాడు, వెదకు, ప్రస్తావించు, నిమురు, విచారించు, రక్షించు, ఆలస్యము, చిరకాలము, స్పృశించు
తడవుడు. దే. వెదకుట, అన్వేషణము
తడవులనిడుపఁడు. దే. శేషుఁడు

తడాకము }
తడాగము } స. తటాకము

తడి. దే. లేమ, నీరు, లేమకలది, తడిసినది

తడిక. దే. తడక

తడికద్రోపరి. దే. తడికత్రోసివేసిలోపలఁ దూఱెడు దొంగ

తడిపొడి. దే. కొంచెము తడిగలిగిపొడిగా నుండునది

తడియు. దే. ఆర్ద్రమగు

తడియొత్తు. దే. తడితుడుచుకొనుగుడ్డ

తడుకు. దే. తోఁటలోనగువానిచుట్టు నేర్పఱచెడు వెలుగు

తడుకున. దే. తటుకున

తడుపంచ. దే. బాలాచ్ఛాదనము, పొత్తియ, పొత్తె, పొత్తిలి, భుజశిరమందు వైచికొనుబట్ట

తడుపు. దే. తడియఁజేయు, గోఁచి, చిన్నవస్త్రము, తడిసినవస్త్రము

తడుపుదాలుపు. దే. బ్రహ్మచారి

తడుము. దే. ఆలోచించు, నిమురు, తడవులాడు

తణగము }
తణగాము } దే. ఎద్దుమీఁద నీళ్లుతెచ్చెడు తోలుసంచి

తతగము. స. వాయువు

తతము. స. వీణలోనగువాద్యము, గాలి, విరివియైనది, వ్యాపించినది

తతి. దే. సమయము, కాలము

తతి. స. సమూహము

తత్తడి. దే. గుఱ్ఱము, వాహనము

తత్తబడ. దే. పరివారము

తత్తఱ }
తత్తఱము } దే. సంభ్రమము

తత్తఱపడు. దే. సంభ్రమించు

తత్తఱపాటు. దే. తత్తఱపడుట

తత్తఱపెట్టు. దే. తత్తఱపఱచు

తత్తఱించు. దే. సంభ్రమించు, చలించు

తత్తఱిల్లు }
తత్తఱిలు } దే. సంభ్రమించు, చలించు

తత్తెర. దే. సారాయిపోసెడుతిత్తి

తత్పరుఁడు. స. దేనియందేనిఆశగలవాఁడు

తత్రత్యము. స. అక్కడకలిగినది

తత్త్వజ్ఞుఁడు. స. తత్త్వముతెలిసినవాఁడు

తత్త్వము. స. పరమాత్మస్వరూపము, స్వభావము

తత్త్వము. స. నిజస్థితి, యథార్థము, మనస్సు

తత్సమము. స. సంస్కృతముతో సమమై తెనుఁగు విభక్తిగల శబ్దము

తథాగతుఁడు. స. బుద్ధదేవుఁడు

తథ్యము. స. సత్యము, సత్యమైనది

తదనంతరము. స. పిమ్మట

తదాత్వము. స. ఆకాలము

తదియ. త. పక్షమునందు మూఁడవతిథి

తదీయము. స. తత్సంబంధమైనది

తదేకము. స. స్థిరము, ఒక్కటే విధము

తద్గుణము. స. అగుణము, ఒకయలంకారము

తద్ద. దే. అత్యంతము

తద్దినము. స. ఆదినము, పైతృకవర్షతిథి

తద్దె. దే. ఆఁడుపిల్లలపండుగ

తద్భవము. స. సంస్కృతమునుండి పుట్టి మాఱురూపము పొందిన పదము

తనకలి. దే. చిక్కు, చిక్కుగలది, చిక్కులఁబెట్టువాఁడు

తనకు. దే. ప్రకాశించు, పొందు, కంపించు, సహించు

తనము. త. ఒక ప్రత్యయము

తనము. స. చందనము, చిత్తము

తనయ. స. పుత్త్రిక, కూఁతురు

తనయుఁడు. స. పుత్త్రుఁడు, కొడుకు

తనరారు. దే. ఉన్నతమగు, అతిశయించు

తనరు. త. అతిశయించు, విజృంభించు, ఒప్పు

తనరుచు, తనర్చు } దే. తనరఁజేయు

తనరుపు, తనర్పు } త. పొడవు, వెడల్పు, అతిశయము

తనాబి. దే. స్తంభములమీఁదిగోడకు క్రింద వేసెడు పెద్దపలక

తని. త. అల్పము, సూక్ష్మము

తనిమము. స. కార్శ్యము, విస్తారము, శరీరత

తనియు. దే. ఆపోవు, తృప్తిపడు

తనివి. దే. ఆపోక, తృప్తి

తనిపు. దే. తనివి

తనివోవు, తనిసను } దే. తనియు

తనిష్ఠము. స. మిగులసూక్ష్మమగునది

తనుకు, తన్కు } దే. కలుగు, జ్వలించు, ప్రకాశించు, తపించు, తాపము

తనుత. స. స్వల్పము

తనుత్రము, తనుత్రాణము } స. కవచము, బొందలము

తనుపారు. దే. తనియు, చల్లనగు

తనుపు, తన్పు } దే. తనియఁజేయు, తనివి, శైత్యము, శైత్యోపచారము, పితృయజ్ఞము, తడి

తనుమధ్య. స. సన్ననినడుముగలయాఁడుది, ఆఁడుది

తనురుహము, తనూరుహము } స. వెండ్రుక, ఱెక్క

తనువడు. దే. చల్లఁబడు

తనువు. స. దేహము, తోలు, చిన్న, బక్క, సన్నము

తనువెప్పి. దే. ఇసుమంతకాఁక

తనూకరణము. స. చిన్నదిగాచేయుట, తగ్గించుట

తనూజ. స. కూతుఁరు

తనూజుఁడు. స. కొడుకు

తనూనపాత్తు. స. అగ్ని

తనూభవుఁడు. స. కొడుకు

తన్ను. దే. పాదముతో తాడనముచేయు, ఒరయు, పాదతాడనము

తన్నుఁగోల. దే. ఏటవాలుగా పోటిపెట్టిన కోల

తన్నుబల్ల. దే. ద్వారముయొక్క అరిగాళ్ల మీఁదవేసెడుపలక

తన్నుబిల్ల. దే. బాలక్రీడావిశేషము

తన్నులాడు. దే. తన్నుకొను, ఒకరినొకరు తన్నుకొను

తన్నువడు. దే. కొట్టఁబడు

తన్మయము. స. తత్స్వరూపమైనది

తన్మాత్రము. స. శబ్దస్పర్శరూపరసగంధము

తన్వి. దే. తనివి

తన్వి. స. ఆఁడుది, కృశించినదేహముగల ఆఁడుది

తపతప. దే. ఱెక్కలు కొట్టుకొనుటయందగుధ్వన్యనుకరణము

తపతి.స.ఒకానొకయేఱు, సూర్యునికూఁతురు

తపనము. స తాపము, వేసంగికాలము, నరకవిశేషము, జీడిచెట్టు [దగినది

తపనీయము. స. బంగారు, తపింపఁజేయఁ

తపనుఁడు. స. సూర్యుఁడు

తపము. స. వేసంగికాలము, తపస్సు, ఒక లోకము, చాంద్రాయణాదిపుణ్యకర్మము, శిశిర ఋతువు, మాఘమాసము
తపర్తువు. స. వేసవికాలము
తపసి. త. తపస్వి, గారచెట్టు
తపసికన్నాప. దే. చంద్రుఁడు
తపస్య. స. వ్రతచర్య
తపస్యము. స. ఫాల్గునమాసము
తపస్వి. స. తపముచేయువాఁడు, కనికరింపఁదగినవాఁడు
తపస్విని. స. తాపసురాలు, కటుకరోహిణి, జటామాంసి
తపస్సు. స. తపము
తపారము, తపాసు } దే. తలను జుట్టుకొనువస్త్రము, ఒకదినుసు కుళ్లాయ
తపించు. స. తపస్సుచేయు, తాపమునొందు
తపితము, తప్తము } స. కాల్పఁబడినది
తపోధనుఁడు. స. తపస్సే ధనముగాఁగలవాఁడు, తపస్వి
తప్త. స. తపింపఁజేయఁబడినది, కాచఁబడినది
తప్ప. దే. గింజపట్టనిధాన్యము, వినా
తప్పకాయ. దే విత్తుపట్టనికాయ
తప్పచూచు. దే దయలేకపోవు
తప్పరించు. దే. తప్పించుకొను, భంగపెట్టు
తప్పించు. దే. విడిపించు
తప్పిదము. దే. దోషము
తప్పు. దే. తప్పు, తప్పిపోవు
తప్పు. త. తప్పుచేయు, అతిక్రమించు, తప్పిదము
తప్పుడు. త. తప్పుట
తప్పుడువడు. దే. తప్పుపడు, సరితప్పు
తప్పుదల. దే. తప్పుట
తప్పుదారి. త. తప్పుత్రోవ
తప్పుదెబ్బలు. దే. బిళ్లయందు ప్రొద్దుపోయి వచ్చినందులకై వచ్చిన క్రమముఁబట్టి పిల్లకాయలను పంతులుకొట్టెడు ఒకటి రెండు మొదలగుదెబ్బలు, సిరిచుక్కలు
తప్పెట. త. చర్మవాద్యవిశేషము
తబక. దే. తుచ్ఛధాన్యము
తబము. త. తపము, తపస్సు
తబిసి. త. తపస్వి
తబుకు. దే. తములపాకుతట్ట, లేక పళ్లెము
తబ్బిబ్బు. దే. తడఁబాటు, విపర్యయము
తమంగము. స. మంచె
తమకపడు. దే. త్వరపడు, మోహపడు
తమకము. దే. త్వర, మోహము, సంభ్రమము
తమకి. దే. త్వరగలవాఁడు, మోహముగలవాఁడు
తమకించు. దే. త్వరపడు, చలించు
తమకు. దే. చలించు, విధము
తమగము. త. మంచె, మంటపము
తమటము. స. తప్పెట
తమము. స. చీఁకటి, ఒకగుణము, శోకము, రాహుగ్రహము
తమరము. స. తగరము
తమస్విని. స. రాత్రి
తమస్సు. స. చీఁకటి, ఒకగుణము
తమాయించు. దే. స్తిమితమగు, ఆఁగు, సహించు
తమాలపత్త్రము. స. బొట్టు, మకరికాపత్త్రము, చీఁకటిమ్రాను
తమాలము. స. బొట్టు, కత్తి, ఉలిమిరిచెట్టు, చీఁకటిమ్రాను

తమి. దే. త్వర, కుతూహలము, అపేక్ష, వలపు, మోహము

తమి. స. రాత్రి, చీకటి

తమిఁద. దే. రాగిపైరు

తమిఁదలు. దే. రాగులు, చోళ్లు

తమికొను. దే. త్వరపడు, కుతూహలపడు, అపేక్షపడు, మోహపడు

తమిరె. దే. కాఁడినడిమిచిల

తమిస్ర. స. చీకటిరేయి, చిమ్మచీఁకటి

తమిస్రము. స. చీకటి, కోపము

తముకు. దే. చాటించెడుభేరి, తుడుము

తములపాకు, తములపుటాకు } దే. నాగవల్లీదళము

తములము. త. తాంబూలము

తమోపహుఁడు. స. సూర్యుఁడు, చంద్రుఁడు, అగ్ని

తమోమణి. స. మెఱుఁగుడుఁ బురుగు

తమ్మ. దే. చర్వితతాంబూలము, తంబలిఁగ

తమ్మంటు. దే. కుండలము

తమ్మకళ. దే. తాంబూలపుమడక

తమ్మటము. స. తమటము, తప్పెట

తమ్మతసుకు, తమ్మపడిగ, తమ్మపడిగము } దే. పతద్గ్రహము, తాంబూలము ఉమియు పాత్ర

తమ్మళ. దే. తంబళ

తమ్మళి. దే. తంబళి

తమ్మి. దే. వృక్షవిశేషము

తమ్మి. త. పద్మము, పద్మవ్యూహము

తమ్మికంటి. దే. కమలములవంటి కన్నులు గలయాఁడుదె, ఆఁడుది. విష్ణువు

తమ్మికెంపు. దే. పద్మరాగమణి

తమ్మిచూలి. దే. బ్రహ్మ

తమ్మిచెలి. దే. సూర్యుఁడు

తమ్మిదీవి. త. పుష్కరద్వీపము

తమ్మిదొర. దే. సూర్యుఁడు

తమ్మిపగతుఁడు. దే. చంద్రుఁడు

తమ్మిపుట్టు. దే. బ్రహ్మ

తమ్మియ. దే. చెవికమ్మె, పలుపుకమ్మె

తమ్మియింటికలికి. దే. లక్ష్మి

తమ్ముఁడు. దే. వెనుకఁ బుట్టినవాఁడు

తమ్ముపెండు. దే. తమ్ములగుంపు

తమ్ములపగవాఁడు. దే. చంద్రుఁడు

తమ్ములము. త. తాంబూలము

తమ్ములవిందు. దే. సూర్యుఁడు

తమ్మువాఁడు. దే. తమ్ముఁడు

తమ్మె. దే. చెవియొక్క అడుగుభాగము, పశువులమెడనుతగిలించెడు పలుపుయొక్క ముందుభాగము

తమ్మెట. దే. ఒకవిధమగుతప్పెట

తమ్మెట్లు. దే. పోఁగులు

తరంగము. స. అల, దుముకు, గంతు, ఒక గ్రంథభాగము, కదలుట

తరంగిణి. స. నది

తరండము. స. ఓడ, ఏరుదాఁటెడిపుట్టి, గాలపుదారముకట్టిన కొయ్య లోనగునది

తరఁగ. త. అల

తరకటించు. త. తర్కించు

తరకటింపు. త. తర్కము

తరకసము, తరకసా } దే. అమ్ముఁబొది, తూణీరము

తరక్షువు. స. సివంగి

తరగంపియ, తరగంపె } దే. ఒకదినుసు అంపము

తరగతి. దే. తరమును తెలిపెడుభాగము

తరగతిగుండ్లు. దే. మెడనుంచుకొనునగ
తరణము. స. దాఁటుట, ఓడ
తరణి. స. ఓడ, దాఁటుట, పిన్నగోరంట మొక్క, సూర్యుఁడు, సముద్రము
తరణోపాయము. స. ఆధారము, సాధనము
తరపరము. దే. క్రమముగా, పరంపరగా
తరపణ్యము. స. ఓడనడపువానికిచ్చెడు కూలి, కేవు
తరపు. దే. పోఁగొట్టు, హరించు
తరబడి. దే. తరము
తరమిడి. దే. శీఘ్రము, అత్యంతము
తరము. దే. పురుషాంతరము, మానము, సామ్యము, వరుస, దినుసు, శక్యము, సమానము, ఇద్దఱుమోయు బరువు
తరము. స. దాఁటుట
తరలించుకొను. దే. తీసికొను
తరలిక. దే. ప్రయాణము
తరలు / తర్లు — దే. ప్రయాణమగు
తరవరి / తరవలి — త. పట్టాకత్తి
తరవాణి. దే. పుల్లనీళ్లు
తరవాయి. దే. సమయము, ఉపక్రమము, అనుక్రమము, తడవ
తరవారి. స. కత్తి, పట్టాకత్తి
తరసము. స. మాంసము
తరస్వి. స. బలిమిగలవాఁడు, వడిగలవాఁడు, పెద్దపులి
తరస్సు. స. బలిమి, వడి
తరళము. స. హారమధ్యరత్నము. చలించే నది, ప్రకాశించునది
తరళితము. స. చలించినది
తరళేక్షణ. స. చలించే కన్నులుగలఆఁడుది, ఆఁడుది

తరాజు / తరాసు — దే. త్రాసు
తరి. త. త్రచ్చుట, మథనము, వెన్నచిలుకుట
తరి. స. ఓడ, మబ్బు, పొగ
తరించు. స. నది మొదలగువానిని ఓడలోనగు సాధనములచే దాఁటు, ముక్తుఁడగు
తరికాఁడు. త. త్రచ్చువాఁడు
తరిగంబము. త. పెరుఁగుత్రచ్చెడు స్తంభము, చల్లరాడు, కుటరము
తరిగడవ. త. పెరుగుత్రచ్చెడు కుండ
తరిగల. దే. విశేషము వెన్నగల
తరిగలా. దే. వెన్న చాల వచ్చునట్టిపాలు గల యావు
తరిగొండ. త. మంథాద్రి
తరిగొట్టు. దే. ఒకదినుసు కూరాకు
తరిగోల. దే. కవ్వము
తరిచేల్ల. దే. తియ్యనిమజ్జిగ
తరిచుట్టు / తరిపట్టు — దే. పెరుఁగు దేవతలకునివేదనముచేయు
తరిటి / తరిటీ — దే. రెండుపెండెలు బిగించుగోనెపట్ట
తరితవ్యము. స. దాఁటఁదగినది
తరితీపు. దే. ఉపేక్ష, ఉద్ధృతి, ప్రేమ, ఆలస్యము, అడియాస
తరితీపుసేయు. దే. గర్వించు, ఉపేక్షించు, ప్రీతిచేయు
తరిత్రాడు. దే. కవ్వమునకుఁ జుట్టి త్రిప్పెడు త్రాడు
తరిదాలుపు / తరిదాల్పు — దే. విష్ణువు
తరివట్టు. దే. దేవతలనుద్దేశించి పెరుఁగును త్రచ్చక నిలుపు

తరీషము. స. పడవ, తెప్ప, సముద్రము, స్వర్గము, పని, వృత్తి, అలంకారము, ఏఱుపిడక

తరీషుఁడు. స. తగినవాఁడు

తరుచే. త. చిలుకు, మథించు

తరుణము. దే. సమయము

తరుణము. స. కుబ్జపుష్పము, ఆముదపుఁజెట్టు, యౌవనముగలది, క్రొత్తది, లేఁతది

తరుణి. స యౌవనముగల ఆఁడుది, ఆఁడుది

తరుణిమ. స. యౌవనము

తరుణుఁడు. స. యౌవనముగలవాఁడు

తరువడి. దే. తఱిమెన, మ్రానుచిలుకుట

తరువాయి } దే. అనంతరము, మిగత
తర్వాత }

తరువు } దే. ఇయ్యవలసిన ధనాదికము
తరుము } నిమ్మని చేయునిర్బంధము

తరువు. స. చెట్టు

తరువుకత్తె. దే. తరువువచ్చినది

తరువుకాఁడు. దే. తరువువచ్చినవాఁడు

తర్కణము. స. ఊహించుట

తర్కము. స. ఊహ, అధ్యాహారము, కారణము, కోరిక, ఒకశాస్త్రము

తర్కారి. స. తక్కిలిచెట్టు

తర్కించు. స. తర్కముచేయు, సందేహించు

తర్కితము. స. ఊహింపఁబడినది, సందేహింపఁబడినది

తర్కుటము. స. నూలువడుకుట

తర్కులాసకము. స. నూలు వడుకునప్పుడు కదురుక్రిందనుంచేకొనెడు చిప్ప

తర్కువు. స. నూలువడికెడు కదురు

తర్చు. త. తరుచే

తర్జనము. స. అదలుపు

తర్జని. స. జుట్టనవ్రేలు

తర్జించు. స అదలించు

తర్దువు. స. త్రెడ్డు

తర్ణకము. స. అప్పుడు పుట్టినదూడ

తర్తనికము. స. కాకిగూఁడు

తర్పణము. స. తృప్తి, తనివి, పితృదేవతలకై నీళ్లువిడుచుట

తర్పితము. స. తృప్తిపఱుపఁబడినది

తర్మము. స. యూపస్తంభపుకొన

తర్షణము. స. దప్పిగొనుట

తర్షము. స. దప్పి, ఇచ్ఛ

తర్షితుఁడు. స. దప్పికొన్నవాఁడు

తఱక. దే. గింజెపట్టనిధాన్యము

తఱచే. దే. బాహుళ్యము, అధికము

తఱటు. దే. కళతోకొట్టు, కళ, పౌర్ఖ్యము, మూర్ఖము, తాడించే

తఱటుగొను } దే. కళతోకొట్టు
తఱటుసేయు }

తఱటువెట్టి. దే. గొప్పమూఢుఁడు, మూర్ఖము

తఱతఱ. దే. తత్తఱ

తఱతఱలాడు. దే. తత్తఱపడు

తఱపి. దే. ఆఱునెలలదూడ, తారుణ్యము, తరుణము

తఱపియావు. దే. బహుకాలమునకు ముందీనినయావు

తఱలు దే. చలించే, సంభ్రమించే,విడుచే

తఱలుచే } దే. తఱలఁజేయు
తఱల్చు }

తఱి. దే. సమయము, సమీపము, త్రాడులోనగువానియొత్తుడురేఖ

తఱిగొను. దే. యత్నించు

తఱిగొల్పు. దే. ప్రేరేపించు

తఱిమెన. దే. మ్రానుచిలుకుట

తఱిమెనఁబెట్టు. దే. మ్రానుచిలుకు

తఱియఁబడు. త. తఱియు

తఱిసాగు. దే. సమీపించు

తఱిసాయు. త. అతిక్రమించు, దాఁటు

తఱివడు. దే. ఒత్తుడుపడు

తఱుఁగు. దే. తగ్గు, క్షయించు

తఱుగరి. దే. తఱుగుబేరకాఁడు

తఱుగాకు. దే. కొయ్యకూర

తఱుగు. దే. ఖండించు, చించు, బేరమును పొందించువానికి నూటికింతయనిఇచ్చు ద్రవ్యము

తఱుచు. దే. తఱచు

తఱుపు. దే. ఏడాది వయసుచెల్లిన ఆఁడు దూడ, మణివిశేషము

తఱుము. దే. కవియు, త్వరితపడు, వెంబడించి పరుగెత్తించు, బలాత్కరించు, తఱిమెనఁబెట్టు

తఱులమెకము } దే. కోఁతి
తఱులమోరమెకము

తఱులు. దే. పశులు

తఱువు. దే. తగ్గు, ఖండించు

తఱుసలి. దే. ఉద్ధతుఁడు

తజ్జ } దే. పిచుఁడు
తఝ్ఝు

తల. దే. శిరసు, శిరసువెండ్రుకలు, కొన, పూనిక, ఎత్తు, మొదటిభాగము, ముఖ్యము, ఎడ, సమయము, మొదలు

తల. త. చోటు, రంగము, పక్షము

తలంటు. దే. తలయంటు

తలఁకించు. దే. చలించు, తలఁకఁజేయు

తలఁకు. దే. చలించు, భయపడు, చలనము, భయము

తలఁగు. దే. తొలఁగు, తొలఁగించు

తలఁగుడు. దే. తొలఁగుట

తలఁచు. దే. ఎంచు, ధ్యానించు, స్మరించు, యోచించు, ఊహించు, ఉద్దేశించు

తలఁడు. దే భయము, చలనము

తలఁపు. దే. తలఁచుట,అభిప్రాయము,కోరిక, చింత, జ్ఞప్తి, హృదయము, ఊహ

తలఁపుచేయు. దే. ఎంచు, భావించు

తలఁపుచూలి. దే. మన్మథుఁడు,భావజుఁడు

తలఁపుమిన్న } దే. చింతామణి
తలఁపుతాయి

తలఁపుసాకిరి. దే. ఈకార్యము నీవెఱిఁగి యుండుమని పలుమాఱు వాదిచే తెలిపింపఁబడినసాక్షి. స్మారితుఁడు

తలఁబ్రాలు. దే. వివాహకాలమందు వధూవరులు దోసిళ్లతో తలమీఁదఁబోసి కొనెడు నక్షతలు

తలకట్టు. దే. అకారముయొక్క రూపాంతరము, పాగ, పాగకట్టుట, కిరీటము, శ్రేష్ఠుఁడు, శ్రేష్ఠమైనది, ముఖ్యము, తలమీఁది వెండ్రుకలు

తలకడచు. దే. తలమీఱు, అతిక్రమించు

తలకప్పు. దే. కప్పుసిల్ల

తలకము. స. పెద్దచెఱువు

తలకాఁడి. దే. బరువుఅధికమై రెండెద్దులకంటె హెచ్చుగా కట్టవలసినపుడు సంతనచేసి మొదటికాఁడికి ముందుకట్టెడు మఱియొక కాఁడి, ప్రాంసగము

తలకాయ. దే. తల, శిరము
తలకూడు. దే. సిద్ధించు
తలకూర్చు. దే. సిద్ధింపఁజేయు
తలకెదవు. దే. తలక్రిందు
తలకొట్టుమారి. దే. శిరశ్ఛేదనము పొందిన వాఁడు, అవినీతుఁడు
తలకొను. దే. కలుగు, యత్నించు, తొడఁగు, వహించు, పూనుకొను, వ్యాపించు
తలకొనుకొను. దే. తలకొను, కలుగు
తలకొరివి. దే. అపరకర్మము చేయువాఁడు, శవము తలక్రిందవయుంచెడి నిప్పు
తలకొలుపు } దే. తలకొనఁజేయు, సంధాన
తలకొల్పు } పఱచు
తలకొవ్వు. దే. మదించు, మూర్ఖముగా నుండు, మదము
తలకోల. దే. సాధువు కానియావును పిదుకు నపుడు కొనను త్రాడుకట్టి దానికొమ్ము లకు తగిలించి పట్టుకొనెడుకోల
తలకోలు. దే. తలకొనుట
తలక్రిందు. దే. అధోముఖము, విలోమము
తలగడ. దే. పండుకొనునపుడు తలయుంచు కొనెడిదిక్కు, తలక్రింద ఎత్తుగానుంచు కొనెడి నిడుపాటిదిండు
తలగడుగు. దే. తలంటు, అభ్యంగము
తలగాము. దే. రాహుగ్రహము
తలగుంజ. దే. ఇంటికివేసెడు నిట్రాడు
తలచించు. దే. కాగితముయొక్క పైభాగ మును చించు
తలచీపఱు. దే. తలనొప్పి
తలచీల. దే. ఏతపు మీటనుమునసను జేర్చి బిగించెడుచీల
తలచేమురు. దే. నూనె
తలచొవడి. దే. ఇంటిముందఱిచొవడి
తలచొంచు. దే. ముందఱికినెత్తిపెట్టు
తలచుట్టు. దే. పాగచుట్టుట, పాగ, తలగుడ్డ
తలచూపు. దే. పొడచూపు, తోఁచు
తలడించు. దే. తల్లడించు
తలడిల్లు. దే. తల్లడిల్లు
తలకల. దే. మనుష్యునికి మనుష్యునికి, ప్రతి మనుష్యునికి
తలతిక్క. దే. తలనొప్పి, పిచ్చి. గర్వము
తలత్రాడు. దే. ఎద్దుకొమ్ములకుఁ గట్టెడు త్రాడు
తలదన్ను. దే. మీఱు, అతిశయించు
తలదువారము. దే. తలవాకిలి
తలనట్టు. దే. వేరుపురుగుకొఱికి మోవు లెండుట
తలనొప్పి. దే. తలలోనినొప్పి, అసూయ, కలహకారణము
తలపడు. దే. ప్రారంభించు, ఏర్పడు, ఎదిరించు, తాఁకు
తలపాటు. దే. తలపడుట, ప్రారంభము, ఎదిరించుట
తలపించు. దే. జ్ఞప్తికిఁ దెచ్చు, పోలు, ప్రోత్సాహముచేయు
తలపెట్టు. దే. ప్రారంభించు, ప్రస్తావించు
తలపొలము. దే. పొలిమేర వెంబడినున్న పొలము
తలపోఁత. దే. చింత, ఆలోచన, విచారము
తలపోయు. దే. తలఁచుకొను, చింతించు, ఆలోచించు, విచారించు
తలబిరుసు. దే. మూర్ఖము
తలబీకనకాయ } దే. కలఁతనొందినది
తలబీకరకాయ }
తలమాటు. దే. చేటు, నాశము

తలమానికము. దే. అలంకారార్థము శిరమునం దుంచుకొనెడురత్నము, శ్రేష్ఠము

తలమించు. దే. ముందుమించు

తలమిగులు. దే. ముందుమిగులు

తలమీఱు. దే. ముందుమీఱు

తలము. దే. ఏకము, శక్యము, తరము

తలము. స. వింటికొప్పు తగులకుండ చేతి తొడుగుగ వేసెడి అత్తెము, అడవి, కారణము, పాతాళలోకము, స్వరూపము, క్రిందిభాగము, కాళ్లచేతుల క్రింది భాగము, తాటిచెట్టు, చాఁచినవ్రేళ్లుగల అఱచేయి, కత్తియొక్కపిడి, ఎడమచేతితంతిమీటు, సమప్రదేశము

తలముదప్పు. దే. అశక్యమగు, మేరమీఱు

తలమునుక / తలమునక } దే. శిరస్స్నానము, శిరః ప్రమాణము, తలబంటి

తలమునుకలు. దే. హాని, బాధ

తలముళ్లు. దే. వేఁటకాని సాధనములు, దొంగయొక్క సాధనములు

తలయంటు. దే. తలకునూనెరాచు, తలకునూనెరాచుట, అభ్యంగనము

తలయంపి. దే. పండుకొనునపుడు తల యుంచుకొనెడుదిక్కు, తలగడ

తలయెత్తు. దే. వర్థిల్లు, మొలచు

తలయేఱు. దే. ఆకాశగంగ, తలనొప్పి

తలరు. దే. చలించు, చింతించు, కలఁగు, సంభ్రమించు, ఒప్పు

తలవంపు. దే. తలవంచుట, మానభంగము

తలవరి. త. తలారివాఁడు

తలవాకిలి. దే. ఇల్లులోనగువాని మొదటి ద్వారము

తలవిడి. దే. తలనఱికిన తాటిచెట్టులోనగు తృణద్రుమముయొక్క తలగుండు

తలవీఁడు. దే. పురఃప్రదేశము, సమీపప్రదేశము

తలవు. దే. తొలఁగు

తలసాల. దే. ఇంటితలవాకిలి

తలా. దే. చెఱి, ప్రతిమనుష్యునకు

తలాఁపి. దే. తలయంపి

తలాటము. దే. గుఱ్ఱము నెత్తిని నిలువుగా నమర్చెడు తురాయి

తలాడ. దే. తలగడ

తలారి. త. రాత్రులయందు దొంగతనము జెరుగకుండ కావలికాచు దొరతనపు బంటు

తలారించు. దే. మరలు

తలారిదొర. దే. కొత్వాలు

తలి. దే. తల్లి

తలికె. దే. ముందు

తలిమము. స. దూదిపఱుపు, మేలుకట్టు, ఱాతికట్టనపు నేల, కత్తి, మృదువు

తళియ. త. భోజనపాత్రము

తలిరు. దే. చిగురు, పల్లవము

తలిరుఁబోఁడి. దే. చిగురువలె మనోజ్ఞురాలగు నాఁడుది, ఆఁడుది

తలిరుచు / తలిర్చు } దే. చిగిరించు, సంతోషించు, అతిశయించు

తలిరుదిండి. దే. కోయిల

తలిరుపు / తలిర్పు } దే. తలిర్చుట, చిగుర్చుట

తలిరువిలుతుఁడు / తలిరువిల్తుఁడు } దే. మన్మథుఁడు

తలిపము. త. శయ్య

తలుకు. దే. తళుకు
తలుగు. దే. పశువులను కట్టెడుపలుపు, సందానము
తలుపు. దే. పనిచేసినవాకిటిమూఁతపలక
తలోదరి. స. ఆఁడుది
తల్గడ. దే. తలగడ
తల్గు. దే. తలుగు, తొలఁగించు
తల్పకుఁడు స. పరుపులు మొదలైనవి వేయు సేవకుఁడు, వ్యభిచారి
తల్పనము } స. ఏనుఁగుయొక్క వీఁపు
తల్పలము }
తల్పము. స. దూదిపఱుపు, భార్య, అట్టడి
తల్లఁపి. దే. తలాఁపి
తల్లకడవు. దే. తలకెడవు
తల్లక్రింద. దే. తలక్రింద
తల్లజము. స. శ్రేష్ఠము
తల్లడకుడుచు. దే. తల్లడించు
తల్లడపడు. దే. చలించు
తల్లడపాటు. దే. తల్లడపడుట, చలనము
తల్లడపెట్టు. దే. చలింపఁజేయు, బాధపెట్టు
తల్లడము. త. చలనము, బాధ
తల్లడించు } త. చలించు, బాధనొందు
తల్లడిల్లు }
తల్లము. స. చెఱువు, గోయి
తల్లి. దే. జనని, మొదటిది, ముఖ్యము
తల్లి. స. జవరాలు
తల్లికొండ్ర. దే. మొదటికొండ్ర
తల్లిగోడ. దే. ఇంటికి ముఖ్యమైన ప్రక్క గోడ
తల్లితల్లి. దే. తల్లినిగన్నతల్లి, లక్ష్మి
తల్లియొఱ. దే. నూతిపైయొఱ
తల్లివేరు. దే. ముఖ్యమైనవేరు
తవక్షీరము. స. వెదురునుండిగాని గోదుమ బియ్యమునుండిగాని తీయఁబడు గింజల వంటిసారము
తవన. దే. క్షుత్తకాలము, నిర్ణయకాలము
తవరము. దే. తగరము
తవశి. దే. అసత్యము
తవాయి. దే. చెఱువులోని చిన్న చిన్న అలలు, యుద్ధము, ఉపద్రవము
తవి వ. దే. రాగిపైస
తవిఁదలు } దే. రాగులు, చోళ్లు
తవ్వఁదలు }
తవ్వు. దే. తగు
తవ్వటిపాము. దే. మలుఁగుఁజేప
తవుడు. దే. బియ్యముమీఁది సన్నపొట్టు
తవులఁబడు. దే. తగులఁబడు
తవులు. దే. తగులు, చిక్కు, సక్తమగు, తగులము, ఆక్రమణము
తవులుకొను. దే. తగులుకొను
తవులుకొలుపు. దే. తగులుకొనఁజేయు
తవులుచు } దే. తగులుచు
తవుల్చు }
తవులువడు. దే. తగులువడు
తవెల. దే. నోరువెడల్పుగానుండు కుండ వంటి లోహపాత్రము
తవ్వ. దే. మానికలోని సగము ప్రమాణము
తష్ట. స. వడ్లవాఁడు
తష్టము. స. బాడిసలోనగువానిచే చెక్కఁబడినది
తసి. దే. దట్టమగునాఱుపరుస, సడ
తసుకు. దే. ప్రేమకలిగినట్లు చేష్టించు, ప్రేమకలిగినట్లు చేయుచేష్ట, టక్కు
తసుకులాఁడి. దే. తసుకులుగలది

తస్కరత. స. దొంగతనము
తస్కరి. స. కామముగల స్త్రీ
తస్కరించు. స. దొంగిలించు
తస్కరుఁడు. స. దొంగ, చోరుఁడు
తస్స. దే. దుర్మాంసము, కొవ్వు
తహతహ. దే. తమకము, వ్యాకులము
తహతహపడు. దే. కుతూహలపడు
తహతహపెట్టు. దే. కుతూహలపఱచు
తళతళ. దే. మిఱుమిట్లుగొలుపు కాంతి, మెఱయుటయందగు ననుకరణము
తళిగ. త. భోజనపాత్రము, భగవన్నివేదనార్థమైనయన్నము, వంట
తళియ. త. తళిగ
తళుకు. దే. మిక్కిలి ప్రకాశము
తళుకొత్తు / తళ్కొత్తు } దే. మిక్కిలి ప్రకాశించు
తళుక్కు. దే. మెఱయుటయందగు ననుకరణము
తళ్లు. దే. చెఱువులోనగు వానియందు గాలిచేత ఉబికి దరినికొట్టెడు చిన్న చిన్న అలలు

తా

తా. దే. తానుఅనుదానికి ప్రాతిపదికము
తాండవము. స. ఉద్ధతమైననృత్యము
తాండవించు. స. ఉద్ధతముగా నృత్యము చేయు [తాండ్ర
తాండ్ర. దే. విభీతకవృక్షము, మామిడి
తాండ్రపుపసిఁడి. దే. నాణెపుపసిఁడి
తాంతము. స. బడలినది
తాంతి. స. బడలిక
తాంత్రికము. స. తంత్రసంబంధమైనది
తాంత్రికుఁడు. స. తంత్రము నెఱిఁగినవాఁడు, విషవైద్యుఁడు, శాస్త్రజ్ఞుఁడు, మోసగాఁడు
తాంబాళము. దే. ఇత్తడిలోనగువానితోఁ జేసిన పెద్దపళ్లెము, లేక తట్ట
తాంబూలము. స. వక్కాకు, పోఁక
తాంబూలవల్లి / తాంబూలి } స. తమలపాకుతీఁగ
తాంబూలికుఁడు. స. తమలపాకు లమ్మువాఁడు
తాఁకించు. దే. శ్రమపఱచు, తాఁకఁజేయు
తాఁకు. దే. మార్కొను, అంటు, యుద్ధమందుముట్టు, తాఁకుట
తాఁకుడు. దే. తాఁకుట, స్పర్శము
తాఁకుడువేఁకి. దే. వరుసమేరకు వచ్చెడు జ్వరము
తాఁకుదల. దే. యుద్ధప్రారంభము
తాఁగలి. దే. పల్లపుమడి
తాఁచు. దే. తన్ను
తాఁట. దే. చెట్టుపైపట్ట, మోసము
తాఁటకత్తె. దే. మోసకత్తె
తాఁటదమ్మఁడు. దే. జీవనార్థము సన్న్యాసివేషము ధరించినవాఁడు, లింగి
తాఁడి. దే. విభీతకవృక్షము
తాఁపు. దే. తన్ను, పాదతాడనము
తాఁబేలు. దే. తాఁమేలు, కూర్మము
తాకట్టు. దే. అప్పుతీసికొన్నవానియొద్దనుంచెడు బదులువస్తువు
తాకు. దే. కాలిటాకు
తాగడించు. దే. నిర్బంధించు

తాఁగాఁడి, తాఁగాసి. దే. కాలుంచి నీళ్లతోడుటకు బావిపైవేయఁబడిన రాతిపలక, లేక కొయ్య
తాగు. దే. నీళ్లు మొదలగునవిత్రాగు
తాఁగుఁబోతు. దే. నిర్ణయము లేక మద్యపానముచేయుస్వభావము గలవాఁడు
తాచు. త. చెక్కు, ఖచించు, తొలచు, అవలంబించు
తాజే. దే. కుళ్లాయి
తాటంకము. స. చెవికమ్మ
తాటదూటము. దే. చక్కనతప్పినది
తాటించు. త. కొట్టు, వాదలుకదలించు
తాటికట్టెడ. దే. తాటిగిఱిపాము
తాటిగిఱిపాము. దే. తాఁటిచెట్టుమీఁద నుండెడిపాము
తాటిపడగవాఁడు. దే. బలరాముఁడు, భీష్ముఁడు
తాటిరిక్క. త. జ్యేష్ఠానక్షత్రము
తాటిరిక్కనెల. దే. జ్యేష్ఠమాసము
తాటోటు. దే. టక్కు, మోసము, మోసగాఁడు
తాడఘు. స. సుత్తె
తాడనము, తాడము. స. కొట్టుట, దండించుట
తాడయమానము. స. కొట్టఁబడుచున్నది
తాడి. స. తాఁడిచెట్టు
తాడించు. స. తాడించు, కొట్టు
తాడితము. స. కొట్టఁబడినది
తాడు. దే. త్రాడు
తాడు. త. తాటిచెట్టు
తాత. దే. తండ్రికి తండ్రి, తల్లికితండ్రి
తాత. త. బ్రహ్మ
తాత. స. తండ్రి, కనికరించి కాపాడువాఁడు
తాత్పర్యము. స. అభిప్రాయము, ఉద్దేశము
తాత్కాలికదాత. స. అడుగఁగానేయిచ్చు వాఁడు
తాత్కాలికము. స. ఆకాలమునకు సంబంధించినది, తత్క్షణము
తాత్త్వికత్వము. స. ఒకవిధమగుతర్కము
తాత్త్వికము. స. నిజమైనది, తత్త్వసంబంధమైనది, ముఖ్యమగునది
తాత్పర్యము, తాత్సారము, తాత్సార్యము. స. అలక్ష్యము, ఆలస్యము, కాలయాపనము, తిరస్కారము
తాదృశము. స. అటువంటిది
తానకము. త. జెట్టుకూర్చుండుటయందలి భేదము, స్థానము
తానము. త. స్నానము, స్థానము
తానము. స. తన్నకారముతో పాడెడుపాట
తానవము. స. తనుత్వము
తాను. దే. తాశబ్దమునకు ప్రథమైకవచనము
తాప. దే. నిచ్చెన, మెట్టు
తాపనీయము. స. బంగారుతోఁజేయఁబడినది
తాపనుఁడు. స. సూర్యుఁడు [నది
తాపము. స. సంతాపము, బాధ
తాపసతరువు. స. గారచెట్టు
తాపసుఁడు. స. తపస్సుచేయువాఁడు, తపసి
తాపి. దే. మర్మము, జోడ
తాపి, తాపీ. త. సున్నపుగచ్చుచేయుసాధనము, కాసెవాఁడు, బేలుదారి, చెక్కతాపి
తాపించు. త. నెలకొలుపు, నిలుపు, చెక్కు, మోదు
తాపింఛము. స. చీఁకటిమ్రాను

తాపికత్తియ } దే. సంధానము చేయునది
తాపికత్తె }

తాపికాఁడు. దే. సంధానము చేయువాఁడు

తాపిత } దే. మేలైనపట్టువస్త్రము
తాపితా }

తాపితము. స. తపింపఁజేయఁబడినది, కాల్పఁబడినది, బాధింపఁబడినది

తాపు. త. చెక్కు, అవలంబము

తాబందు. దే. పావడ, గాగర

తామర. త. తామరపువ్వు, కమలము, ఒకానొకచర్మజాడ్యము

తామరచెలి. దే. సూర్యుఁడు, పద్మమిత్రుఁడు

తామరతంపము } దే. తామరల సమూహము, అభివృద్ధి
తామరతంపర }

తామరతూపరి. స. మన్మథుఁడు

తామరపాకు. దే. పద్మపత్త్రము

తామరము. స. నీళ్లు, నేయి

తామరసము. దే. తామర, బంగారు, రాగి

తామలకి. స. నేలయుసిరికచెట్టు

తామసము. దే. ఆలస్యము

తామసము. స. పాము, తమోగుణముగలది అజ్ఞానము, దుష్టము, చీఁకటి

తామసి. స. చీఁకటి, పార్వతి, తమోగుణయుక్తుఁడు

తామసించు. దే. ఆలస్యము చేయు

తామసుఁడు. స. తమోగుణముగలవాఁడు, దుష్టుఁడు, ఓర్వలేనివాఁడు

తామిస్రము. స. చీఁకటి, చీఁకటిమయమైన నరకము

తామేలు. దే. తాఁబేలు

తామ్రకుట్టకుఁడు. స. రాగిపనివాఁడు

తామ్రచూడము. స. కోడి, అభినయహస్తవిశేషము

తామ్రపర్ణి. స. ఒకానొకయేఱు

తామ్రము. స. రాగి, ఎఱుపు, ఎఱ్ఱనిది

తామ్రాక్షము. స. కోయిల. ఎఱ్ఱనికన్నులు గలది

తాయము. దే. అరుదగువస్తువు

తాయి. త. తల్లి

తాయెతు } దే. తల్లి బిడ్డలకుకట్టెడు రక్షాభూషణము
తాయెత్తు }

తార. దే. సుషిరవాద్యవిశేషము

తార. స. బృహస్పతిభార్య, వాలిభార్య, నక్షత్రము, కనుగ్రుడ్డు

తారక. స. కంటినల్లగ్రుడ్డు, నక్షత్రము

తారకజిత్తు. స. కుమారస్వామి

తారకము. స. కన్ను, ఆధారము, నక్షత్రము, కంటిపాప, ముత్యము, కష్టకాలమందు సాహాయ్యము చేయుట, తెప్ప

తారకాణ } దే. దృష్టాంతము
తారకాణము }

తారకాణించు. దే. దృష్టాంతపఱచు, మూదలించు

తారకిణి. స. నక్షత్రములు గలరాత్రి

తారకితము. స. నక్షత్రములు గలది

తారకుఁడు. స. మాలిమికాఁడు, దాఁటించువాఁడు, ఒకానొక రాక్షసుఁడు

తారకేశ్వరుఁడు. స. చంద్రుఁడు

తారణ. స. ఒకసంవత్సరము, తరింపఁజేయునది

తారణము. స. తరింపఁజేయునది, కాపాడుట, తెప్ప, జయించుట, దాఁటించుట

తారణి. స. తెప్ప
తారతమ్యము. స. ఏకతమభావము, న్యూనాధిక్యము
తారము. దే. నాలుగుకాసులనాణెము
తారము. స. వెండి, ఫలుగడిగినముత్యము, ప్రకాశమానమైనది, నదియొడ్డు, శ్రేష్ఠమైనది, గట్టిమ్రోత, నక్షత్రము, కంటిపాప
తారలుడు. స. కాముకుడు, విటుడు
తారసము. దే. సమీపము, సమీపించినది, తలపాటు
తారసించు. దే. తారసిల్లు, తారసమగు
తారసిల్లు / తారసిలు } దే. సమీపించు, వ్యాపించు
తారాచువ్వ. దే. ఆకాశమునకెగరెడుబాణసంచు
తారాడు. దే. తిరుగులాడు, జీరాడు
తారాపథము. స. ఆకాశము
తారాపీట. దే. ఎద్దువెన్నుమీద వేసెడు పీట
తారి. త. ఆటాడించెడు సూత్రధారి
తారితము. స. తరింపజేయబడినది
తారు. దే. సంచరించు, పోవు, కదియు
తారుకొను / తార్కొను } దే. కదియు
తారుకొలుపు / తారుకొల్పు } దే. కదియజేయు
తారుచు / తార్చు } దే. తారజేయు, కదియించు
తారుపు / తార్పు } దే. తార్చుట, బరణి
తారుణ్యము. స. యౌవనము, జవ్వనము
తారేయుడు. స. అంగదుడు, బుధుడు
తార్కవము. స. నేయబడినది, వడకబడినది
తార్కాణ / తార్కాణము } దే. దృష్టాంతము
తార్కాణించు. దే. దృష్టాంతపఱచు
తార్కికుడు. స. తర్కశాస్త్రము తెలిసినవాడు
తార్క్ష్యుడు. స. గరుత్మంతుడు, అనూరుడు
తార్ణము. స. గడ్డితోజేయబడినది. అగ్ని
తార్తీయము. స. మూడవది
తార్పులాడు. దే. పెంపుడుపొట్టేలు కోడి మొదలగువాని జగడమాడు
తార్పుకత్తియ / తార్పుకత్తె } దే. కుంటెనకత్తె
తార్యము. స. తరింపదగినది
తాఱు. దే. అడగు, మఱుగుపడు, దాగు
తాఱుమాఱు. దే. క్రమముతప్పుట, క్రమముతప్పినది, వ్యత్యస్తము
తాఱుమాఱువడు. దే. వ్యత్యస్తమగు
తాలకి. స. తాటికల్లు
తాలధ్వజుడు. స. బలరాముడు, భీష్ముడు
తాలపర్ణి. స. మురయనియెడుగంధద్రవ్యము
తాలము. స. హరిదళము, చాపబడిన బొటనవ్రేలి నడిమివ్రేలి నడిమికొలత, తాటిచెట్టు
తాలాంకుడు. స. బలరాముడు
తాలి. దే. మంగళసూత్రము
తాలి. స. నేలయుసిరికమొక్క
తాలించు. దే. కూర మొదలగుదానిని తిరుగబోయు, తిరుగబోతపెట్టు
తాలింపు. దే. తిరుగబోత, తాలించిన కూర
తాలిక. దే. మెలిక
తాలిబొట్టు. దే. మంగళసూత్రపుబొట్టు

తాలిమి. దే. క్షమ, ధైర్యము

తాలిమికత్తె. దే. క్షమావంతురాలు

తాలిమికాఁడు. దే. క్షమావంతుఁడు

తాలిశము. స. పర్వతము

తాలీశిప. స. నేలయుసిరికమొక్క

తాలీసపత్త్రము. స. తాళిసపత్త్రి, నేలయుసిరిక

తాలు. దే. ఎన్నుతీసి ఎండిపోయినపైరు

తాలుచు } తాల్చు } దే. ధరించు, నూలు పురిఁబెట్టు, తిరికలుచేయు, దారములో నగువానిని పేను, పిండిలోనగు వానియందలి మెఱికలను చేతితో తట్టి యెత్తు

తాలువు. స. దవుడ

తాలూరము. స. సుడిగుండము

తాలూషకము. స. అంగిలి

తాల్మి. దే. తాలిమి

తావకాళు } తావకోళ్లు } దే. ఏతము తోడువాఁడు కాళ్లుంచుకొనుటకు నమర్చినపట్టెలు

తావకీనము. స. నీది, త్వదీయము

తావడము. దే. రుద్రాక్షలు లోనగునవి గ్రుచ్చినహారము, దండ

తావరము. స. వింటినారి

తావరము. త. స్థిరమైనది

తావలము. దే. స్థానము, ఆధారము, గృహము, రక్షకము

తావళము. దే. తావడము

తావారము. దే. స్తంభములమీఁదికి దించిన చోపా, పంచోది

తావి. దే. పరిమళము

తావిగట్టు. త. మలయపర్వతము

తావినూనె. దే. తావిగలనూనె, అత్తరు

తావిమోపరి. దే. గాలి, గంధవహుఁడు

తావివిలుకాఁడు. దే. మన్మథుఁడు

తావు. దే. గృహము, స్థానము, ఒకటావు కాగితము

తావుకొను. దే. నెలకొను, నిలుచు

తాస్కర్యము. స. దొంగతనము

తాళకము. స. హరిదళము, పర్వతధాతువిశేషము, తొగరిమన్ను, చిన్నబీగము

తాళగించు. త. లయకై తాళమువేయు

తాళగిరి. త. తాళమువేయువాఁడు

తాళపత్త్రము. స. తాటాకు, చెవ్వాకు

తాళము. దే. మల్లబంధవిశేషము

తాళము. స. బీగము, పాడునపుడు చేతులతో చఱచెడిచఱపు, తాడిచెట్టు, తాళమువేసెడు కంచువాద్యము, కత్తిపిడి, పాడునపుడు జరిగెడు కాలపరిమాణము

తాళమూలిక. స. నేలతాటిచెట్టు

తాళవృంతము. స. విసనకఱ్ఱ

తాళి } తాళీ } దే. పతకము, హారవిశేషము

తాళి. స. శ్రీతాళవృక్షము

తాళించు. దే. జోవమాడునపుడు క్రిందవేయుటకై చేత నుంచుకొని పాచికలను ఇటునటు త్రిప్పు

తాళిక. దే. క్షమ, ఓర్పు, చాలినది, క్షమము

తాళికగలవాఁడు. దే. ఆస్తికలవాఁడు

తాళిసపత్తిరి } తాళిసపత్త్రి } దే. ఒకానొక మందు దినుసు

తాళీకుఁడు. దే. కార్యమును ముగించువాఁడు, కార్యకర్త

తాళు. దే. తాళికయగు, సహించు, నిదానించు

తాళుకొను. దే. తాళు

తాళ్వారము. దే. స్తంభములమీఁదికి దించిన చోపా, పంచోవి

తి

తింట. దే. తినుట, భుజించుట

తిండి. దే. భోజనము, ఆహారము, తినువాఁడు

తిండికత్తియ / తిండికత్తె } దే. మిక్కిలి తినునట్టిస్వభావముగలది, భక్షకురాలు

తిండికాఁడు. దే. మిక్కిలి తినునట్టిస్వభావముగలవాఁడు, భక్షకుఁడు

తిండిపోతు. దే. తిండికాఁడు, తిండికత్తె

తిండీఁడు. దే. తిండికాఁడు

తింత్రిణి / తింతిడి } స. చింతచెట్టు

తింత్రిణీకము / తింతిడీకము } స. చింతపండు

తిందుకము. స. తుమ్మికిచెట్టు

తికమక. దే. కలఁత, తొట్రుపాటు, అంగములయొక్క అస్వాధీనత

తికమకగొను / తికమకలాడు } దే. తొట్రుపడు, అంగములుఅస్వాధీనతనుపొందు

తిక్క. దే. పిచ్చి, త్రిక్క

తిక్కగొను. దే. వెఱ్ఱెత్తు

తిక్కటమక్కట. దే. కలఁత, క్షోభము

తిక్కడి. దే. నూలువడికెడు చిప్ప కదురు

తిక్కణిక. స. ఇటికపగడము

తిక్త. స. కటుకరోహిణి

తిక్తము. స. చేఁదిపొట్ల, చేఁదు, చేఁదైనది

తిక్తశాకము. స. ఉలిమిరిచెట్టు

తిగ. త. మూఁడు, త్రికము

తిగకంటి. దే. శివుఁడు

తిగటు. దే. తెర

తిగవంటె. దే. వాలుగు

తిగియు / తిగుచు } దే. తివియు, ఆకర్షించు

తిగ్మకరుఁడు. స. సూర్యుఁడు

తిగ్మము. స. వేఁడిమి, వేఁడిమికలది

తిట్ట. దే. రాశి, దిబ్బ

తిట్టాట. దే. తిట్టాడుట

తిట్టాడు. దే. తిట్టు

తిట్టు. దే. శపించు, నిందించు, శాపము, నింద

తిట్టుపోతు. దే. పనికిమాలిన మాటలతో తిట్టువాఁడుది

తిట్టువడు. దే. నిందింపఁబడు

తిట్టుపాటు. దే. తిట్టువడుట, నింద

తిడిమి / తిడిమ్మి } దే. రక్తముపాఱునప్పటి మ్రోఁతయందగు ధ్వన్యనుకరణము

తితఉవు. స. జల్లెడ

తితిక్ష. స. క్షాంతి. ఓర్పు

తితిక్షువు. స. క్షమించునట్టి స్వభావముగలవాఁడు, ఓర్పరి

తితీర్ష. స. దాఁటవలెననుయిచ్ఛ

తిత్తి. త. ఒలిచికొలిమియూఁదుటకు అనువుగా నేర్పఱచినమేఁకతోలు, మృగములతోలు, తోలుసంచి, సంచి

తిత్తికాఁడు. దే తిత్తిపోయువాఁడు

తిత్తిరి. స. తీతువుపిట్ట

తిథి. స. పాడ్యమిమొదలగునది, శ్రాద్ధదినము

తిథిపత్త్రము. స. పంచాంగము

తినాసము. త. నెమ్మిచెట్టు, తినిశవృక్షము

తినిశము. స. తినాసము

తిను. దే. భుజించు, అనుభవించు

తినుకు. దే. ముక్కి ముక్కి విష్ఠించు, ముక్కి ముక్కి విష్ఠించుట

తినుబండములు. దే. భక్ష్యములు
తిన్న. దే. మనోజ్ఞము, యుక్తము, స్వస్థము, ఋజువు, సౌమ్యము
తిన్నన. దే. మనోజ్ఞత, చక్కన, సౌమ్యత
తిన్నియ } దే. అరఁగు, వేదిక
తిన్నె }
తిపిరి. దే. సొరకాయ
తిపురుకట్టు. దే. వ్యాపించు
తిప్ప. త. చిన్నకొండ, కొండ, దిబ్బ
తిప్పకాయ. దే. ఆకతాయ
తిప్పతీఁగ. దే. గుడూచిలత
తిప్పతిమ్మరి. దే. కోఁతి
తిప్పబెల్లు. దే. ఇక్షుకము, ఒకదినుసు బెల్లు
తిప్పలఁబడు దే. కష్టముల ననుభవించు
తిప్పలమారి. దే. పాట్లమారి
తిబిరి. దే. మాఱుపాటు, అల్పము
తిబ్బి. దే. కుట్టినది మరలించికుట్టెడు గట్టి కుట్టు
తిమి. స. నూఱుయోజనముల పొడవుగల చేఁప
తిమింగిలము స. తిమిని మ్రింగెడు చేఁప
తిమితము. స. తడిసినది, ఆర్ద్రము
తిమిరము. స. చీకటి, నేత్రరోగవిశేషము
తిమురు. దే. తిమ్మిరి
తిమిరిమీను. దే. ఒకదినుసుచేప
తిమురు. దే. గర్వపడు, ఉద్రేకించు, ఒళ్లు విఱుచు, గర్వించు, గర్వము, తిమ్మిరి
తిమురుకొను. దే. ఆగ్రహముతో పెనఁగు లాడి బడలించుకొను
తిమ్మ. దే. స్వస్థము, బాగు
తిమ్మఁడు. దే. కోఁతి
తిమ్మదియ్యము. దే. రతితృప్తి
తిమ్మన. దే. స్వస్థత
తిమ్మనబంతి. దే. కోఁతియొక్క భోజనము, బంతి, గొప్పకలహము జరుగుచున్న చోటు
తిమ్మనము. త. పాలు పిండి బెల్లము కలిపి వండిన పాకము, తేమనము, మజ్జిగ పులుసు
తిమ్మప్పఁడు } దే. వేంకటేశ్వరస్వామి
తిమ్మప్ప }
తిమ్మపడు. దే. స్వస్థపడు, సేదదేఱు
తిమ్మిరి. దే. స్పర్శము తెలియని వ్యాధివిశేషము, పండ్లుపులియుట, మదవికారము
తిమ్ము. దే. దీవించు
తియ్య. దే. మధురము
తియ్యఁదనము. దే. మాధుర్యము
తియ్యఁబోఁడి. దే. మనోజ్ఞురాలగు ఆఁడుది, ఆఁడుది
తియ్యకంద. దే. దురదలేనికంద
తియ్యగూర. దే. పులుసుచేరని కమ్మగూర
తియ్యదానిమ్మ. దే. తియ్యని విత్తులుగల దానిమ్మ
తియ్యన. దే. తియ్యఁదనము, మాధుర్యము
తియ్యనిమ్మ. దే. కమ్మనిమ్మ
తియ్యమామిడి. దే. సహకారవృక్షము
తియ్యము. దే. ఇష్టము, ప్రియవచనము, ప్రియము
తియ్యమునగ. దే. ఎఱ్ఱమునగ
తియ్యమ్రాను. దే. చెఱకు, ఇక్షువు
తియ్యవిలుకాఁడు } దే. మన్మథుఁడు
తియ్యవిల్కాఁడు }
తిరపడు. త. స్థిరపడు, కుదురుకొను
తిరము. త. స్థిరము

తిరశ్ఛిన్నము. స. అడ్డముగాఁ బోవునది
తిరస్కరము. స. మించునది
తిరస్కరించు. స. అనాదరము చేయు, తెగడు
తిరస్కరిణి. స. తెరచీర
తిరస్కారము. స. అనాదరము, తెగడిక
తిరస్కృతము. స. తిరస్కరింపఁబడినది, తెగడఁబడినది
తిరస్క్రియ. స. తిరస్కారము
తిరస్సు. దే. రాత్రము
తిరి. దే. జట, సుడి
తిరిక. దే. మెలిక
తిరిగివచ్చు. దే. ప్రదక్షిణమగు,పరివేష్టించు
తిరితీపులాడు. దే. పెనఁగులాడు
తిరిపగాఁడు. దే. భిక్షుకుఁడు
తిరిపగొట్టు. దే. విరక్తుఁడుగాక భిక్షమెత్తువాఁడు
తిరిపము. దే. భిక్షము, భిక్షుకుఁడు
తిరిపరి. దే. తిరిపగాఁడు
తిరియు. దే. భిక్షమెత్తు, భిక్షించు
తిరివడు. దే. కలఁతపడు
తిరివెట్టు. దే. కలఁతపఱచు
తిరీటము. స. కిరీటము, లొద్దుగుచెట్టు
తిరు. దే. శ్రీప్రదము
తిరుఁడు. త. స్థిరుఁడు
తిరుకాపు. దే. భగవంతునియొక్క అలంకారము
తిరుకొలను. దే. పుష్కరిణి
తిరుగఁబడు. దే. ఎదిరించు, తిరుగు, మరలు, విపరీతమగు
తిరుగఁబోఁత. దే. తిరుగఁబోయుట, తాలింపు
తిరుగఁబోయు. దే. తాలించు

తిరుగఁడ. దే. మఱపెట్టిన గొట్టము
తిరుగలి. దే. పిండిమొదలైనవి విసరెడి శిలాయంత్రము, ఘరట్టము. భ్రమము
తిరుగాడు } దే. తిరుగు, సంచరించు
తిరుగులాడు }
తిరుగు. దే. సంచరించు, పరిభ్రమించు, వెనుకకు మరలు, మరలవచ్చు, పరివేష్టించు. తిరుగుట
తిరుగుఁబోతు. దే. తిరుగుపట్టి స్వభావము గలవాఁడు, తిరుగుపట్టిస్వభావముగలది, జారుఁడు, జారిణి
తిరుగుడు. దే. తిరుగుట, భ్రమణము, మాఱుపాటు, మఱ, చక్రము
తిరుగుడుచీల. దే. తిరుగుడు నొక్కులుగల చీల, మఱ
తిరుగుడుత్రాడు. దే. పశువులనుబట్టెడుసాధన విశేషము
తిరుగుడునొక్కు. దే. తిరుగుడు, మఱ
తిరుగుడుపడు. దే. పరిభ్రమించు
తిరుగుడుపాటు. దే. తిరుగుడుపడుట
తిరుగుడుపువ్వు } దే. స్త్రీల శిరోభూషణ
తిరుగుడుబిల్ల } విశేషము
తిరుగుదల దే. మరలుట, నివర్తనము [ము
తిరుగుమొగము. దే. అభిముఖము, విముఖ
తిరుగువాఱు. దే. పరివేష్టించు, తిరుగు
తిరుచూర్ణము. దే. వైష్ణవులు నుదుటనుంచు కొనుపొడి [చించు
తిరుచు. దే. తిరియు, దీనవృత్తిచే యా
తిరునాళ్లు. దే. దేవోత్సవము
తిరునీఱు. దే. శైవులు నొసట నుంచు కొనెడు భస్మము
తిరుపగూడ. దే. వైష్ణవులు తిరుమణిపెట్టె మొదలైనవియుంచి చేఁకను దగిలించు కొనెడు తాటాకులబుట్ట

తిరుపతి. దే. విష్ణుక్షేత్రము

తిరుపు. దే. తిరుగుట

తిరుపులుగట్టు. దే. వ్యాపించు

తిరుమజ్జనము. దే. భగవంతుని యభిషేకము

తిరుమణి. దే. వైష్ణవులు నొసట నుంచుకొనెడు ధవళమృత్తిక

తిరుమణివడము. దే. తామరపూసలదండ

తిరుమన్ను. దే. తిరుమణి

తిరుమల. దే. వెంకటాచలము

తిరుమాళిగ. దే. వైష్ణవపరిభాషయందు గృహము

తిరుముడి. దే. వైష్ణవుఁడు

తిరువడికోల. దే. దాసరివాని దీపస్తంభము

తిరువరంగములు. దే. శాలిధాన్యవిశేషము

తిరువారాధనము. దే. వైష్ణవపరిభాషయందు దేవతార్చన

తిరువు. దే. తిరుగు

తిరోధానము. స. మఱుఁగుపాటు, కప్పు

తిరోభావము. స. మఱుగుపడుట

తిరోహితుఁడు. స. మఱుఁగుపడినవాఁడు

తిర్గు. దే. తిరుగు

తిర్యక్కు. స. అడ్డముగాఁ బోవునది

తిర్యగ్గర్భుఁడు. స. దోఁగాడుబిడ్డ

తిల్లిక, తిర్వళిక } త. విసము

తిజిరి. దే. మత్స్యవిశేషము

తిజ్జి. దే. చేప బట్టుసాధనము

తిజ్జిగొట్టు. దే. ఒరపగొట్టు

తిలంతుదుఁడు. స. తెలుకులవాఁడు

తిలకము. స. సౌవర్చలమనెడియుప్పు, కడుపులో కుడిప్రక్కనుండెడు ఎఱ్ఱని మాంసము, నీరుతిత్తి, బొట్టు, నల్లగుఱ్ఱము, పుట్టుమచ్చ, బొట్టుగుచెట్టు, పొట్లచెట్టు, శ్లేష్మము

తిలకారకుఁడు. స. గాండ్లవాఁడు

తిలకాలకము. స. పుట్టుమచ్చ

తిలకించు. దే. ప్రకాశించు, ప్రసన్నత నొందు, చూచు

తిలఘాతుకుఁడు. స. గాండ్లవాఁడు, తెలకులవాఁడు

తిలతండులన్యాయము. స. నువ్వులును బియ్యమును గలసినవిధము

తిలతండులము. స. ఆలింగనవిశేషము

తిలపర్ణి. స. రక్తచందనము

తిలపీడుఁడు. స. తెలుకులవాఁడు

తిలపేజము, తిలపింజము } స. పొల్లునువ్వులు

తిలభవము. స. నూనె

తిలము. స నువ్వుమొక్క, నువ్వుగింజ, పుట్టుమచ్చ, అణువు

తిలయంత్రము. స. గానుఁగ

తిలలు. స. నువ్వులు

తిలిత్సము, తిలిప్సము } స. కొండచిలువ

తిల్యము. స. తిలలు పండుపొలము

తిల్వము. స. లొద్దుగుచెట్టు

తివ. త. తిగ, మూఁడు

తివాసి, తివాసీ } త. మేలైనచిత్రాసనము

తివియు. దే. తిగియు

తివుచు. దే. తిగుచు

తివుట. దే. కోరిక

తివురు. దే. కోరు

తివురు. త. త్వరపడు, కుతూహలపడు, యత్నించు, మ్రొఁగు, కోపపడు
తివ్వ. దే. తీఁగ
తిష్యఫల. స. ఉసిరికచెట్టు
తిష్యము. స. పుష్యనక్షత్రము, పుష్యమాసము, కలియుగము

తీ

తీ త. త్రిసంఖ్య, వృత్తియందు తిఁగశబ్దమునకగు ఆదేశము (తీవంచ)
తీంట్రము. దే. తీఁట, దురద
తీంద్ర. దే. ప్రకాశము, వేఁడిమి, తేజము, చేఱుకు
తీంద్రము. దే. తీక్ష్ణము, భీకరము, ప్రచండము, చౌరవ
తీంద్రించు. దే. ప్రకాశించు, జ్వలించు
తీఁగ. త. లత, స్త్రీలు మెడనుధరించెడు బంగారుపట్టెడ, మొలనూలు, వీణ మొదలగువాని తంతి
తీఁగఁబోఁడి, తీవఁబోఁడి } దే. తీఁగవలెమనోజ్ఞురాలగు ఆఁడుది, ఆఁడుది
తీఁగకానుగు. దే. మర్కటివృక్షము
తీఁగగలిక. దే. నిడుపుగలిక
తీఁగజాజి. త. ఒకవిధుసుజాజి
తీఁగపాల. దే. క్షీరావిలత
తీఁగబచ్చలి. దే. కలంబిలత
తీఁగమల్లియ, తీఁగమల్లె } దే. మల్లికావిశేషము
తీఁగమల్లియలు, తీఁగమల్లెలు } త. ధాన్యవిశేషము
తీఁగమెఱుఁగు. దే. ఉఱుములేని మెఱుపు, ప్రొద్దుతిరుగుడుచెట్టు
తీఁగమోడి. దే. వ్రాఁతపని
తీఁగయిల్లు. దే. పొదరిల్లు
తీఁగయెలుఁగు. దే. హీనస్వరము
తీఁగలువాఱు. దే. వ్యాపించు
తీఁగవిలుకాఁడు. దే. మన్మథుఁడు
తీఁగసరులు, తీఁసరులు } త. ధాన్యవిశేషము
తీఁగపాఁగు. దే. పద్ధిల్లు
తీఁగియ, తీఁగె } త. తీఁగ, లత
తీఁట. దే. ఒకవిధమైనగజ్జి, దురద
తీఁటకసింద, తీఁటకసివెంద, తీఁటకోవెల } దే. రేఁడిమాల, కచ్చూరవృక్షము
తీఁడించు. దే. ప్రకాశించు, తీంద్రించు
తీఁపురము. దే. ఆగడము
తీక్ష్ణకంద. స. నీరుల్లి
తీక్ష్ణగంధ. స. ఓమము, నల్లావాలు
తీక్ష్ణగంధము. స. మునఁగచెట్టు, పెద్దతుమ్మిచెట్టు
తీక్ష్ణతుండము. స. దోమ
తీక్ష్ణము. స. వేఁడిమి, విషము, పోరు, ఇందుప్పు, ఇనుము, గాజుప్పు, చేఱుకైనది, వాఁడియైనది
తీడు. దే. వాఁడిచేయు, పక్షి తనఱెక్కలను ముక్కుతోఁ జక్కఁజేసికొను, పండ్లుకోఱుకు
తీతువు. త. తిత్తిరిపక్షి
తీనియ, తీనె } దే. తిన్నె
తీపారు. దే. మనోజ్ఞమగు
తీపి. దే. ఒకరసము, మాధుర్యము, మధురము, ఇచ్ఛ
తీపు. దే. మాధుర్యము, మధురము, యాతన

తీపుఁద్రాడు. దే. వేఁటాడుటకుఁ దగిన సాధన విశేషము
తీయ. దే. తియ్య
తీయన. దే. తియ్యన
తీయము. దే. తియ్యము
తీయు. దే. తొలఁగు, కృశించు, తగ్గు, ఈడ్చుకొను, వెలయిచ్చికొను, వేయు, గుణాదుల నటుగఁదీయు
తీరము. స. దరి, తగరము
తీరితము. స. తీర్పుఁజెప్పఁబడినది
తీరు. దే. చెక్కఁబడు, చెక్కన, విధము, శక్యమగు, న్యాయము, శరము
తీరుకు. దే. నాట్యగతివిశేషము
తీరుచు / తీర్చు } దే. తీర్పుచేయు, చెక్కఁబఱచు, దిద్దు
తీరుపరి / తీర్పరి } దే. న్యాయాధిపతి, చారుఁడు, అధికారి, కార్యనిర్వాహకుఁడు
తీరుపు / తీర్పు } దే. న్యాయము, చెక్కఁబాటు
తీరుమానము / తీర్మానము } దే. ముగింపు, ఏర్పాటు, చెక్కఁబెట్టుట, నిలుపుదల, తీర్పు
తీరువ. దే. పంటపెట్టువాఁడు రాజున కిచ్చెడు నేలపన్ను
తీర్ణము. స. దాఁటఁబడినది
తీర్థమాట. దే. తీర్థమాడుట, స్నానము
తీర్థమాడు. దే. స్నానముచేయు
తీర్థము. స. మహర్షులు స్నానముచేసిన పుణ్యోదకము, పుణ్యనది, రేవు, హోత మొప్పెతొట్టి, పుణ్యక్షేత్రము, జలము, యజ్ఞము, శాస్త్రము, ఉపాయము, పాత్రము, స్త్రీరజస్సు, ఉపాధ్యాయుఁడు, మంత్రి, మార్గము, ఆధారము, ఆజ్ఞ
తీర్థవాసి. స. తీర్థసేవచేయువాఁడు
తీర్థవిధి. స. పుణ్యతీర్థములందుఁ జేయు పితృకర్మము
తీర్థీకరించు. స. పవిత్రముగాఁ జేయు
తీర్థ్యుడు. స. ఋషి
తీఱమి. దే. అక్కఱ, పోరామి
తీఱిక. దే. తీఱుబడి, అవకాశము
తీఱు. దే. నశించు, పాయు, సంధి, అవకాశపడు, మరణించు
తీఱుగడ. దే. ముగియిక, తీఱిక
తీఱుచు. దే. నశింపఁజేయు, పాపు, ముగించు
తీఱుదల. దే. ముగియిక
తీఱుపడు. దే. నశించు
తీఱుపాటు. దే. తీఱిక, అవకాశము, అప్పుచెల్లించుట
తీఱుపు / తీర్పు } దే. తీఱుచు
తీఱుబడి. దే. తీఱుపాటు
తీలగు. దే. అడఁగు
తీలు. దే. అడకము, లోపలనణఁగినది
తీలుపడు. దే. తీలగు, చచ్చు
తీవ. త. తీఁగ
తీవంచె. దే. నాలుగు
తీవరపడు. త. త్వరితపడు
తీవరపాటు. త. తీవరపడుట
తీవరము. త. త్వరితము
తీవరించు. త. త్వరితపఱచు
తీవరుఁడు. స. జేఁపలఁ బట్టువాఁడు, కైవర్తుఁడు, సముద్రుఁడు, వేఁటకాఁడు
తీవియ / తీవె } త. తీఁగ

తీవిరము. దే. తీఁట, దురద

తీవ్ర. స. నల్లావాలు, కటుకరోహిణి

తీవ్రగంధ. స. ఓమము

తీవ్రగంధము. స. కారుబుడమ

తీవ్రము. స. పెల్లు, అధికము, మిక్కిలి వేఁడిమిగలది, కారముగలది

తీసిపోవు. దే. తగ్గు

తీసివేయు. దే. ఖండించు, ఎత్తివేయు, తొలఁగించు

తు

తుంగ. దే. తృణవిశేషము, ముస్త

తుంగ. స. జమ్మిచెట్టు

తుంగభద్ర. స. ఒకానొకయేఱు

తుంగభద్రము. స. మదపుటేనుఁగు

తుంగము. స. కొండ, పొన్నచెట్టు, పొడవైనది

తుంగి. స. వాయింటమొక్క, రాత్రి, పసుపు

తుంట. దే. తునుక, చెఱకు

తుంట. త. దుష్టుఁడు

తుంటరి. దే. దుష్టుఁడు

తుంటవిలుతుఁడు } దే. మన్మథుఁడు
తుంటవిల్తుఁడు

తుంటి. దే. కటిపార్శ్వభాగము, రొండి

తుంటికూర. దే. తూఁటికూర

తుండము. త. ఖండము

తుండము. స. పక్షిముక్కు, నోరు, మొగము, గజహస్తము, పందిమూతి

తుండి. స. ఊఱుకుబొడ్డు, పక్షిముక్కు, పక్షి, మొగము

తుండించు. త. ఖండించు, ఛేదించు

తుండికేరి. స. దొండచెట్టు, ప్రత్తిచెట్టు

తుండిభుఁడు } స. ఊఱుకుబొడ్డువాఁడు
తుండిలుఁడు

తుండు. త. తుండెము, ఖండము

తుండెము } త. తునుక
తుండె

తుంతుష్పము. స. తుంపుస

తుందపరిమృజుఁడు. స. సోమరి, అలసుఁడు

తుందము. స. కడుపు

తుంది. స. కడుపు, ఊఱుకుబొడ్డు, బొజ్జకడుపువాఁడు

తుందిభుఁడు } స. బొజ్జకడుపువాఁడు, ఊఱుకుబొడ్డువాఁడు
తుందిలుఁడు

తుందుడుకు. దే. మనోవ్యథ, సంతాపము, విచారము, కలఁత, యోచింపక త్వరపడి చేయువాఁడు

తుందుడుకలు. దే. చిన్నచిన్న ఖండములు

తుందుభము. స. ఆవాలు, సర్షపము

తుంపర. త. గాలిచేత చెదరిపడు నీరులోనగువానిబొట్టు

తుంపిల్లు. దే. తూరవాన

తుంపురు. త. తుంపర

తుంపెసలాడు. దే. చలించే, ఊఁగాడు, వర్తించే

తుంపెసలు. దే. చలనము

తుంపెసలుగునియు } దే. తుంపెసలాడు, చలించే
తుంపెసలుగూయు

తుంబకము. స. సంగి, ముక్కుతో మాటాడుట

తుంబి. స. తమ్మిచెట్టు, సొరకాయ

తుంబిక. స. బండిచక్రము నడిమిరంధ్రము, సొరకాయ, తూము

తుకతుక. దే. సంతాపము, కోపము, ఉడుకుటయందగు ధ్వన్యనుకరణము

తుకము. దే. విత్తనాలచల్లకపు అంచేన
తుకాటము. దే. మిక్కిలిప్రాఁతది
తుక్కు. దే. అల్పము, వ్యర్థము, పెంట
తుక్కుడు. దే. పనికిమాలినది
తుక్ఖారము. స. గుఱ్ఱము
తుచ్ఛము. స. దుఃఖము, శూన్యము, నీచము
తుచ్ఛాంకము. స. ఆపదొండమొక్క
తుజేగు. దే. త్వరకాడువాఁడు
తుటాయించు. దే. అలక్ష్యపఱచు
తుటారము. దే. దిట్టతనము, తుచ్ఛవాక్యము, పరుషవచనము
తుటారి. దే. దిట్టతనముగలది, పారుష్యము గలది
తుటారించు. దే. తిరస్కరించు
తుటారికత్తియ } దే. దిట్టతనముగలది,
తుటారికత్తె } పారుష్యముగలది
తుటారికాఁడు. దే. దిట్టతనముగలవాఁడు, పారుష్యము గలవాఁడు
తుటుము. దే. చతురంగబలముగల సేన, సమూహము, గుంపు
తుట్ట. దే. నిష్ఠురణము, అపవాదము
తుట్టతుద. దే. మిక్కిలి చివర
తుట్టమర. దే. బొత్తిగా
తుట్టవయు. దే. కలహముపెట్టు
తుట్టియ } దే. సమూహము, తేనెగూడు,
తుట్టె } కీటరాశివర్గము, గుంపు
తుట్రు. దే. [illegible]
తుట్టెపట్టు. దే. [illegible]మైనవి పురుగులు [illegible] పట్టు
తుట్టెపురుగు. దే. సామాన్యసర్పము
తుట్రు. దే. మంచువంటితూరవాన, ఊఁదిన తుప్పు

తుడుచు. దే. తడిపోవనొత్తు, ఊడ్చు
తుడుపు. దే. తుడుచుట, మార్జనము, తప్పు వ్రాతలను గీఁటిన గీఱుకు
తుడుము. దే. వాద్యవిశేషము, మద్దువు, తుటుము
తుడ్చు. దే. తుడుచు
తుతార. దే. ఒక ఊఁదువాద్యము
తుత్తి } దే. కంగుసీపత్త్రమను చెట్టు
తుత్తిరి }
తుత్తుంభిక. స. వాద్యవిశేషము
తుత్తునియలు. దే. చిన్నచిన్న తునుకలు
తుత్తుమురు. దే. మిక్కిలిపొడి
తుత్థ. స. చిట్టేలకితీఁగ, నీలిచెట్టు
తుత్థము. స. రసాంజనము, అగ్ని
తుత్థాంజనము. స. మయిలుతుత్తము
తుద. దే. చివర, అగ్రము, కడ, అంతము,
తుదముట్టు. దే. ముగియు, చేచ్చు [చావు
తుది. దే. కడ, అంతము, చావు
తుదిముట్టు. దే. చేచ్చు, ముగియు
తుదిరేయి. దే. కల్పాంతము
తుదివాఁడు. దే. కడపటివాఁడు, కనిష్ఠుఁడు
తునికోల. దే. తూఁచునట్టికోల
తునికోలదుద్దు. దే. కల్లుబుడ్డు మోయుకఱ్ఱ
తునియ. దే. ఖండము, తునుక
తునియు } దే. ఖండితమగు
తునుఁగు }
తునుక. దే. తునియ. ఖండము
తునుమాడు. దే. ఖండించు, చంపు
తునుము } దే. ఖండించు, చంపు
తున్ము }
తున్నకము. స. నందివృక్షము

తున్నము. స. కొట్టఁబడినది
తున్నవాయుఁడు. స. కుట్రపువాఁడు, సౌచికుఁడు
తున్మాడు దే. తునుమాడు
తునె. దే. ఖండము
తుపర. త. తుంపురు
తుపాకి. దే. అగ్నిప్రసరణాయుధము
తుపాను. దే. గాలివాన
తుపాసి. త. ఒకభాషను మఱియొకభాషతో చెప్పెడువాఁడు
తుపుక్కు. దే. ఉమియుటయందగు ధ్వన్యనుకరణము
తుప్ప. దే. చిన్నపొద
తుప్పటిల్లు. త. తనియు
తుప్పర. త. తుంపర, శీకరము
తుప్పలుదూలు. దే. మిక్కిలి చలించు
తుప్పు దే. ఉమియుటయందగు ధ్వన్యనుకరణము
తుభము. స. మేఁకపోతు
తుమికి. దే. తిందుకవృక్షము
తుమురు. దే. సూక్ష్మఖండము, ధూళి
తుములము. స. దొమ్మియుద్ధము, తాండ్రచెట్టు, సంకులధ్వని, భయంకరమైనది, ఉద్రేకము గలది, కలవరపడినది
తుమ్మ. దే. తుమ్మచెట్టు
తుమ్మి. త. ఒకదినుసుకూరాకు
తుమ్మికి. దే. తుమికిచెట్టు
తుమ్ము. దే. క్షుతముచేయు, క్షుతము
తుమ్మెద. దే. భ్రమరము, పూఁదేనెఁద్రావెడి యొకదినుసు నల్లఱెక్కలపురుగు
తుమ్మెదకంటు. దే. సంపెఁగ
తుమ్మెదమామిడి. దే. కోశామ్రవృక్షము
తురంగమము }
తురంగము } స. గుఱ్ఱము

తురక. త. తురకవాఁడు, మ్లేచ్ఛుఁడు
తురకదొగ్గలి. దే. ఒకదినుసుదొగ్గలి
తురకపికిలి. దే. ఒకదినుసుపికిలిపిట్ట
తురకఱాయి. దే. బొంతఱాయి
తురకవేము. దే. తృణనింబము
తురగము. స. గుఱ్ఱము, హృదయము
తురా. దే. తురాయి
తురాయి. దే. సిపాయిలు తలపై పెట్టికట్టిన పూబంతి, తలయందిడుభూషావిశేషము
తురాషాహుఁడు. స. ఇంద్రుఁడు
తురి. స. కండెలుంచి నేయుయంత్రము, నాడె
తురికి. త. గుఱ్ఱము
తురితము. స. శీఘ్రము
తురిన. త. పటాలుక
తురీయము. స. బ్రహ్మము, నాలుగవది
తురుంభము. స. పువ్వులుముడిచినకొప్పు
తురుజె. దే. ఒకదినుసుకూరాకు
తురుష్కము. స. చిల్లమడ్డి, ఒకానొకదేశము
తురుష్కుఁడు. స. తురకవాఁడు
తుర్యప్రకృతి. స. కోపస్వభావము, ఉల్లాసస్వభావము, త్వర
తుర్యము. స. తురీయము
తుఱఁగలి. దే. ప్రకాశము
తుఱఁగలించు }
తుఱఁగలిగొను } దే. ప్రకాశించు, అతిశయించు
తుఱుగు. దే. బలవంతముగ లోపలవేసి క్రుక్కు
తుఱుతు. త. వేగిరపాటు
తుఱుము. దే. తుఱుముపేటతో పొడిపొడిచేయు, పొడి
తుఱుము. త. కొప్పుగాముడుచు, కొప్పున పుష్పాదులను ధరించు, కొప్పు

తుఱుముపీఁట. దే. తుఱుముటకుఁగాను వం
డ్లేర్పఱచిన వంకర యినుపకమ్మి పీఁట
తుట్టు. త. వేగిరపాటు, శీఘ్రము
తుల. స. త్రాసు, దూలము, పోలిక, ఒక
రాశి, నూఱుపలములకొలఁది, సమానము
తులఁదూఁగు. దే. నిండియుండు
తులకించు. దే. ప్రకాశించు,కుతూహలపడు
తులకింపు. దే. ప్రకాశము
తులనము. స. తూఁచుట, తూనిక
తులము. దే. ఒకరూపాయయెత్తు
తులసి. స. తొళసిచెట్టు
తులాంబరము. స. సన్ననితెల్లవస్త్రము
తులాకోటి. స. అందె
తులాభారము. స. తానుబంగారుతో సమ
ముగాతూఁచుకొని దానినిపంచిపెట్టుట
తులామానము. స. త్రాసున తూఁచెడు
తూనిక
తులితము. స. సరిపోల్పఁబడినది, తూఁచఁ
బడినది
తులువ. దే. వేగముగలది
తులువన. దే. వేగము
తులువ. దే. కుత్సితుఁడు
తులువకత్తి. దే. వంపుచురకత్తి
తుల్యము. స. సమము, సరి
తుంపర } దే. తూర, సన్నవాన
తువ్వర }
తువరము } స. ఒగరు, ఒగరైనది
తూవరము }
తువరి. స. తొగరిచెట్టు, తొగరిమన్ను
తువాల. దే. చలిగడ్డ
తువ్వ. దే. దూడ

తుషము. స. ఊముక, తాండ్రచెట్టు
తుషారము. స. మంచు, తుంపర, చల్లనిది
తుషితుఁడు. స. గణదేవతావిశేషము
తుష్టి. స. సంతోషము, తృప్తి
తుష్టుఁడు. స. సంతోషము పొందినవాఁడు
తుస్స దే. నీచము
కస్సి. దే. ఒగరైనది, నేల
తుహినకరుఁడు. స. చంద్రుఁడు
తుహినము. స. మంచు

తూ

తూ. దే. ఉమియుటయందగు ధ్వన్యనుకర
ణము
తూఁగాడు. దే. ఊఁగు, చలించు
తూఁగు. దే. ఊఁగు, కూరుకు, చలించు,
తూనికపడు, నడచు, ఊఁగుట, కూరు
కుపాటు
తూఁగుటుయ్యెల } దే. ఉయ్యాల మం
తూఁగుటుయ్యాల } చము
తూఁగుపలక. దే. తాపివాని పనిముట్టు
తూఁగుమంచము. దే. తూఁగుటుయ్యాల
తూఁచు. దే. తూఁగఁజేయు, తూనికవేయు
తూఁట. దే. తుంట, ఖండము
తూఁట. త. దుష్టుఁడు
తూఁటకట్టు. దే. ఖండితమగు
తూఁటరి. త. దుష్టుఁడు
తూఁటాడు. దే. వేధించు, రంధ్రముచేయు
తూఁటికూర. దే. ఒకదినుసుకూరాకు
తూఁటు. దే. చిల్లి, రంధ్రము
తూటుకట్టు. దే. తూఁటుపడు, తూఁటు
పోవు
తూఁడరి. త. దుష్టుఁడు
తూఁడు. దే. తామరపువ్వు మొదలగువాని
వేరు, బిసము

తూఁడుబెండె. దే. హంస

తూఁతకొమ్ము. దే. పిల్లనగ్రోవి

తూకము / తూగు } దే. తూనిక

తూకమువేయు. దే. తూనికవేయు

తూకొను. దే. పూను, చొచ్చు

తూణము / తూణీరము } స. అమ్ములపొది

తూదము. స. గంగరావిచెట్టు, ప్రత్తిచెట్టు

తూవరతుక్కము. దే. బాలక్రీడావిశేషము

తూనిఁగ / తూనీఁగ } దే. ఒకదినుసు ఈఁగ

తూనిక. దే. తూఁచుట, ఎత్తు, గౌరవము

తూనికకోల. దే. త్రాసుదండె

తూనికవేయు. దే. తూఁచు

తూపరము. దే. చిల్లి, రంధ్రము

తూపరాణ / తూపరాణము / తూపరాణి } దే. నీళ్లు బయటికి వచ్చు తూము

తూపి. త. గుడిలో మూలవిగ్రహము ఉండెడిచోటికి మీఁద విమానమువలె ఎత్తుగా కట్టినకట్టడము

తూపు. దే బాణము

తూపురిక్క. దే. శ్రవణనక్షత్రము

తూపురిక్కనెల. దే. శ్రావణమాసము

తూపొడుచు. దే. ఉమియు

తూబరము. స. యుక్తకాలమునందు కొమ్ములు మొలవనియెద్దు

తూబరుఁడు. స. ప్రాయమున గడ్డము మీసము రానిమగవాఁడు, అంతఃపురపు కావలివాఁడు

తూము. త. బండిచక్రముయొక్క నడిమిరంధ్రము, నీళ్లు బయటికి వచ్చునట్లు ద్వారము ఏర్పఱచి కట్టిన కట్టడము, నాలుగుకుంచెములకొలఁది, సూదిచెవి, సకలమోపునందలి రంధ్రము

తూర. దే. వాఁబొట్టు, వస్త్రవిశేషము

తూరనగోలలు / తూరఁదుంకనములు } దే. బాలక్రీడావిశేషము

తూరి. దే. తడవ, ఆవృత్తి

తూరు. దే. సన్నగాతూరపడు, ధాన్యముతో కలసియున్న పొట్టు మొదలైనవి

తూరుపాఱఁబట్టు / తూర్పాఱఁబట్టు } దే. ధాన్యము లోని పొల్లు ఎగిరి పోవునట్లుగా చేఁటమొదలగువానితో పైకెత్తి క్రిందుగాఁబోయు

తూరుపు / తూర్పు } దే. సూర్యుఁడుదయించెడు దిక్కు, ప్రాగ్దిశ

తూరుపుఁగొండ. దే. ఉదయాద్రి, పూర్వపర్వతము

తూరుపుఱేఁడు. దే. ఇంద్రుఁడు, పూర్వదిక్పతి

తూరుపెత్తు. దే. ధాన్యాదికమును ఎత్తి తూరుపుగాలికి విడుచు, ఏదేని గాలివాటముగా ఎత్తివిడుచు, వెండ్రుకలు పాయఁదీసి అడ్డముగా మీఁదికెత్తిపట్టు

తూర్చు. దే. చొప్పింపఁజేయు, తూఱుచు

తూర్ణము. స. త్వరితము, వడిగల

తూర్పిడి. దే. తూరుపాఱఁబట్టుట

తూర్పెత్తు. దే. తూరుపెత్తు

తూర్యము. స వాద్యము, వాద్యపుమ్రోత

తూఱంబడు } దే. చొచ్చు
తూఱు
తూఱుచు. దే. తూఱఁజేయు
తూల. దే. పందుచేఁప
తూలఁబాఱు. దే. తూలు, చలించు
తూలనాడు దే. తిరస్కరించు, తూలఁబల్కు
తూలనాళిక. దే. దూదిచుట్ట, ఏకు
తూలపుచ్చు. దే. చిన్నపుచ్చు
తూలపోవు. దే. చిన్నపోవు
తూలము. స. గంగరావిచెట్టు, ఆకాశము, దూది
తూలాడు. దే. తూలు, చలించు
తూలి. దే. చేఁపలను బట్టి జీవించెడిజాతివాఁడు
తూలి. స. చిత్రమువ్రాసెడు వాగర
తూలించు. దే. చెదరఁగొట్టు, చంపు
తూలిక. స. చిన్నయీఁక, వ్రాసెడుకలము, చిత్రమువ్రాసెడు వాగర, దూదిపఱుపు
తూలికాఁడు. దే. తూలి
తూలిని. స బూరుగదూది, మెత్తనియీఁక
తూలు. దే. చలించు, తొలఁగు
తూలుచు } దే. తూలఁజేయు, తొలఁగించు
తూల్చు
తూవరకుఁడు. స. నపుంసకుఁడు
తూష్ణీకుఁడు } స. మాటలాడక ఊరకుండెడి స్వభావముగలవాఁడు
తూష్ణీంశీలుఁడు
తూష్ణీంభావము. స. మిన్నకుండుట

తృ

తృట్టు. స. దప్పి, ఇచ్ఛ
తృణగ్రాహి. స. పచ్చ, మరకతము
తృణజలూక. స. తృణములయందు సంచరించెడు జలగవంటి యొకదినుసుపురుగు
తృణత. స. తృణభావము, విల్లు
తృణద్రుమము. స. కొమ్మలులేని తాటిచెట్టు, కొబ్బరిచెట్టు మొదలగునవి
తృణధాన్యము స. విత్తకపండెడు నివ్వరి దూసరి మొదలగుధాన్యము
తృణధ్వజము. స. వెదురు
తృణపుష్పిక. స. కొండయల్లము
తృణప్రాయము. స. అల్పము
తృణము. స. గడ్డి, గంటెచేమ మొదలగు పైరు
తృణరాజము. స. తాటిచెట్టు, టెంకాయ[చెట్టు
తృణశూన్యము } స. మల్లెమొక్క, మొగలిపండు, తృణములేనిది
తృణశూల్యము
తృణావర్తము. స సుడిగాలి
తృణీకరించు. స. తృణముగాఁజేయు, అలక్ష్యము చేయు
తృణీకారము. స. అలక్ష్యము
తృణేంద్రము. స. తాటిచెట్టు
తృణ్య. స. గడ్డిమోపు
తృతీయము. స. మూఁడవది
తృతీయాకృతము. స. మూఁడుచొల్లుదున్నిన నేల
తృతీయాప్రకృతి } స. నపుంసకుఁడు, పేడి
తృతీయప్రకృతి
తృప్తము. స. పురోడాశము, తృప్తిపొందినది
తృప్తి. స. తనివి, తర్పణము
తృప్తుఁడు. స. తనివినొందినవాఁడు
తృష. స. దప్పి, ఇచ్ఛ
తృషితుఁడు. స. దప్పిగొన్నవాఁడు, ఇచ్ఛగొన్నవాఁడు
తృష్ణ. స. ఇచ్ఛ, దప్పి

తృష్ణకుఁడు. స. ఇచ్ఛగొన్నవాఁడు, దప్పిగొన్నవాఁడు

తృష్ణాళువు. స. మిగుల దప్పిగొన్నవాఁడు

తె

తెంకాయ. దే. టెంకాయ, కొబ్బరికాయ

తెంకి. దే. టెంకి, స్థానము

తెంచు. దే. తెగఁజేయు, త్రెంచు

తెండు. దే. పరుండు, శయనించు

తెంపెప్పలు / తెందేపలు } దే. అపారము. తండోపతండములు

తెంపరి. దే. సాహసికుఁడు, శూరుఁడు

తెంపి. దే. విధవ

తెంపు. దే. తెంచు, తెగువ, తెగుట

తెకతెక. దే. ఉడుకుటయందగు ధ్వన్యనుకరణము

తెకతేర. దే. బొత్తిగా సంబంధములేనిది, మిక్కిలి వ్యర్థము

తెక్కరము. దే. విలాసము

తెక్కరీఁడు. దే. దొంగ, మోసగాఁడు

తెక్కలి. త. దొంగతనము, వంచన, ప్రమాదము

తెక్కలికాఁడు. దే. దొంగ, వంచకుఁడు

తెక్కలికొను. దే. దొంగిలించు

తెక్కలిపాటు. త. విపత్తు

తెక్కు. దే. విలాసము, టెక్కు

తెక్కొను. దే రేగు, అతిశయించు, తెగటార్చు

తెగ. దే సజాతీయసమూహము, సమూహము, పక్షము, ఎక్కుపట్టిన అల్లెత్రాడు, అల్లెత్రాటిని ఎక్కుపెట్టుట, నిడుపు, నిశ్శేషముగా, ఖండితముగా, విధము

తెగఁగొట్టు. దే. నఱకు

తెగఁజూచు. దే. తెంపు

తెగఁబడు / తెగఁబాఱు } దే. తెగించు

తెగఁబాటు. దే. తెగఁబడుట

తెగచు. దే. కలఁగు

తెగటారు. దే చచ్చు, నశించు

తెగటారుచు / తెగటార్చు } దే. తెగటారఁజేయు

తెగటు. దే. త్రుళ్లు. గర్వించు, గర్వము

తెగడ. త. త్రివృత్ లత

తెగడిక. దే. అపవాదము, నింద

తెగడు. దే ఉపేక్షింపఁబడు, ఉపేక్షించు, తిరస్కరించు, నిందించు, నింద

తెగనాడు. దే. ఖండితముగఁ బలుకు

తెగవేయు. దే. నఱకు

తెగి దే. సాహసము

తెగించు దే. సాహసించు

తెగు దే. ఖండితమగు, ఛిన్నమగు, చచ్చు, తీర్పగు, సాహసించు

తెగుడు. దే. తెగుట, విచ్ఛేదము

తెగుపల. దే. అంతము, క్షయము

తెగువరి. దే. సాహసికుఁడు, సాహసికురాలు, దాత

తెగుదెంపు. దే. తీర్పు

తెగుబడి. దే. తెగుట, మక్కు, అమ్మకము

తెగులు. దే. వ్యాధి, పీడ

తెగులుగొంటు. దే. వ్యాధిగ్రస్తుఁడు, వ్యాధిగ్రస్తురాలు, వ్యాధిగ్రస్తము

తెగులుగొను. దే. వ్యాధిగ్రస్తమగు

తెగువ. దే సాహసము, దాతృత్వము

తెగువడు. దే. వేఱువడు

తెచ్చు. దే. తీసికొని వచ్చు
తెట్టగిలఁబడు దే. తెట్టగిల్లు
తెట్టగిల్లు. దే. నిస్సారమగు
తెట్టతెరువు. దే. నడిపేథి
తెట్టియ } త. తేనెపెర, తృణకాష్ఠాది
తెట్టె } భారము, నీటియందు తేలిన తృణాదికము, రాశి, వర్గము
తెట్టు. దే. కంపకోట
తెట్టువ. త. సమూహము, నీటియందుగాలి కొకప్రక్కచేరిన తృణాదిసమూహము
తెట్టువగట్టు } దే. నీటియందు తృణాది
తెట్టువలుగట్టు } కము గాలికొకప్రక్క చేరు
తెట్టువలుగొను. దే. తెట్టువలుగట్టు
తెట్టువు. దే. కంపకోట
తెట్టెము. త. మొత్తము
తెట్టెలుగట్టు. దే. రాశిపడు
తెట్టెలుగొను. దే. తెట్టెలుగట్టు
తెడ్డు. త. కొయ్యగరిటె, పడవత్రోసెడు పలక, త్రెడ్డు
తెడ్డుమూఁతికొంగ. దే. జలపక్షివిశేషము
తెనమణు. దే. శయనించు
తెనుఁగు. త. తెలుఁగు, ఆంధ్రభాష
తెన్నిడి. దే. రీతి
తెన్ను. దే. దారి, మార్గము
తెన్నుండు. దే. పరుండు, శయనించు
తెప్ప. దే. తెప్పకొయ్య, కట్టుమ్రాను, ప్రోవు
తెప్పఱెరలఁగ. దే. అతివేగముగా
తెప్పలఁదేలు. దే. ఓలలాడు
తెప్పలఁదేల్చు. దే. ఓలలాడించు
తెప్పించు. దే. తెచ్చునట్లుచేయు
తెప్పర్లు. దే తెప్పిఱిల్లు
తెప్పిఱిల్లు } దే. అపాయమునుండి లేఁచు
తెప్పిఱిలు }
తెప్పెఱు. దే. తెప్పిఱిలు
తెప్పున. దే. శీఘ్రముగా
తెబక. దే మొత్తము, సమూహము
తెమడ దే. శైత్యముచేఁగలిగెడు శ్లేష్మము
తెమలించు. దే కదలించు
తెమలు. దే. చలించు
తెమలుచు } దే. తెములఁజేయు, ఉసు
తెమల్చు } ము
తెమ్మ. త. తేమ
తెమ్మెర. దే. చల్లగాలి, మలయమారుతము, గాలి
తెర. దే. మఱుఁగుచీర, అడ్డువల, అల
తెరకట్టు. దే. మీఁగడకట్టు, గట్టిపడు
తెరకాఁడు. దే. దొంగ
తెరచోఁప. దే. ఓడకు గాలివచ్చునపుడు కట్టెడిచోఁప
తెరతెర. త. పరంపర
తెరల. దే. కవణము, కబళము
తెరలఁబాఱు. దే. తొలఁగు
తెరలిక. దే. గుంపు, సమూహము
తెరలు. దే. తెర్లు, బయలుదేఱు, కలఁగు, తొలఁగు, మరణించు, నీళ్లలోనగునవి కాఁగిపొంగు, పరంపర
తెరలుచు } దే. తెరలఁజేయు
తెరల్చు }
తెరలుడు. దే. బయలుదేఱుట, ప్రయాణము
తెరవాఱు. దే. జిడ్డుదేఱి తెరగట్టు
తెరవేఁట. దే. తెరయెత్తి ఆడెడువేఁట
తెరవేఁటకాఁడు. దే. తెరయెత్తి వేఁటాడెడు వేఁటకాఁడు

తెరువరి. దే. దారినడచువాఁడు, పథికుఁడు
తెరువాటీఁడు. దే. తెరువాటుకాఁడు
తెరువాటు. దే. దొంగలుదారికట్టికొట్టుట, అభిగ్రహము
తెరువాటుకాఁడు. దే. దారికట్టికొట్టి దోఁచుకొనుదొంగ, పరిపంథి
తెరువు. దే. దారి, మార్గము
తెర్లు. దే. నీళ్లుపొంగునవి కాఁగి సలసల పొంగుట, తెరలు
తెర్వు. దే. తెరువు
తెఱ. దే. తెఱపయైనది
తెఱఁగు. దే. విధము, క్రమము, చక్కన
తెఱఁగుపడు. దే. సంధియగు
తెఱఁగుపఱచు. దే. సంధిచేయు
తెఱువ. దే. వివేకము, ఉపాయము
తెఱకొను. దే. వాసన బయలువెడలు
తెఱకొలుపు. దే. వాసన బయలువెడలఁజేయు
తెఱగంటి. దే. అనిమిషుఁడు, అనిమిషస్త్రీ, చేఁప
తెఱగంటిఱేఁడు. దే. ఇంద్రుఁడు
తెఱచు. దే. తెఱపచేయు
తెఱనోటిమెకము. దే సింహము, పంచాస్యము
తెఱప. దే. తెఱచుట, ఉపశమనము, మఱుఁగులేనిది, వ్యవధానము
తెఱపి. దే. అవకాశము
తెఱపుమఱపు. దే. చిత్తస్వాస్థ్యము తప్పిన పుడు కలుగు తబ్బిబ్బు
తెఱలు. దే. వాసనాదులు బయలువెడలు
తెఱవ. దే ఆఁడుది
తెఱవు. దే. తెఱఁగు

తెఱ్ఱ. దే. తెఱ, బయలు
తెల. దే. తెల్ల
తెలగా. త. శూద్రజాతి
తెలగాలు. దే. శూద్రజాతివారు
తెలచు. దే. తెఱచు
తెలతెలఁబోవు. దే. వెలవెలఁబోవు
తెలతెలవాఱు. దే. తెలతెలఁబోవు, తెల్లగా తెల్లవాఱు
తెలనాకు. దే. తెల్లనాకు
తెలవాఱు. దే. తెల్లవాఱు
తెలి. త. తెల్లనిది, నిర్మలము
తెలికపిండి. త. గానుఁగపిండి, పిణ్యాకము
తెలికలు త. నువ్వులు
తెలికవాఁడు. త. గాండ్లవాఁడు
తెలిగంటి. దే. ఆఁడుది
తెలిగాము. త. శుక్రుఁడు
తెలిగొను. దే. ప్రమాణము చేయించు, తెలిసికొను
తెలిదమ్మి. త. తెల్లదామర
తెలిదమ్మికంటి. దే. విష్ణువు
తెలిపక్కము. త. శుక్లపక్షము
తెలిపిట్ట. త. హంస
తెలిమెకము త. సింహము
తెలిమొదవు. దే. కామధేనువు
తెలియ. త. తెలి
తెలియు. దే. వివేకమగు, మేలుకొను, ఎఱుఁగు
తెలియేఱు. దే ఆకాశగంగ
తెలివి. దే. దేహాత్మాదిభేదజ్ఞానము, వివేకము, ప్రకాశము, కాంతి, వికాసము, ప్రసన్నత, నీళ్లుతేఱుట, తెలుపు
తెలివికత్తె. దే. వివేకముగలది, ప్రాజ్ఞ

తెలివికాఁడు, దే. వివేకముగలవాఁడు, ప్రాజ్ఞుఁడు

తెలివిడి. దే. దృష్టాంతము, తెలియఁజేయుట

తెలుఁగు. దే. తెనుఁగు, ఆంధ్రము

తెలుచు / తెల్చు } దే. మ్రొక్కు, తేర్చు, ప్రార్థించు

తెలుపారు / తెల్పారు } దే. తెల్లనగు

తెలుపు / తెల్పు } దే. తెలియఁజేయు, ఎఱిఁగించు, మేలుకొలుపు, తేర్చు, ఊఱట

తెలుపు / తెల్పు } త. ధావళ్యము, పరిశుద్ధి, మేహరోగము, ధవళము

తెలుపుడు / తెల్పుడు } దే. ఎఱుక

తెలుపుడుసేయు / తెల్పుడుసేయు } దే. ఎఱిఁగించు

తెలుపువాఱు. దే. తెలుపుపాఱు, తెలుపారు

తెలె. త. భోజనపాత్రము, కంచము, తెలియ

తెల్ల. త. ధవళము, స్పష్టము

తెల్లగడ్డ. దే. వెల్లుల్లి

తెల్లడాలుమెకము. దే. సింహము

తెల్లదామర. దే. పుండరీకము

తెల్లగీవి. దే. శ్వేతస్వపము

తెల్లన. త. తెలుపు, తెల్లనిది

తెల్లనాకు. దే. తెల్లనిసన్నని తములపాకు

తెల్లనిదొర. దే. శివుఁడు, బలరాముఁడు

తెల్లమి / తెల్లము } త. స్పష్టము

తెల్లమ్రాను. దే. కల్పవృక్షము

తెల్లయేనుఁగు. దే. ఐరావతము

తెల్లవాఱు. దే. ఉదయమగు, తెల్లనగు, సారహీనమగు

తెవ. దే. సమూహము, తెగ

తెవడు. దే. తిరస్కరించు, తెగడు

తెవులు. దే. తెగులు

తెవులుగొంటు. దే. తెగులుగొంటు

తెవులుగొను. దే. తెగులుగొను

తెవులుపడు. దే. వ్యాధిగ్రస్తుఁడగు

తెవ్లుగొంటు. దే. తెగులుగొంటు

తెవ్వన. దే. సౌందర్యము, చెక్కన

తే

తేఁకు. దే. టేఁకు

తేఁకువ. దే. ధైర్యము, భయము, తెలివి, నిలువరము

తేఁజెట్టు. దే. టెంకాయచెట్టు

తేఁటి. దే. తుమ్మెద

తేఁడు. దే. తెండు, శయనించు

తేగ. దే. తాటిమొలక, తాటిబుఱ్ఱవేరు

తేగడ. దే. అఱిగిననాణెము, వృద్ధి

తేగము. త. ఈవి, త్యాగము

తేగాకత్తి. దే. చేరకత్తి

తేజనకము. స. కాకివెదురు

తేజనము. స. వెదురు, పదనుపెట్టుట

తేజని. స. చేఁగచెట్టు

తేజస్సు / తేజము } స. ప్రకాశము, ప్రభావము, పరాక్రమము, రేతస్సు, చేఱుకు, పదను, జ్వాలయొక్కకొన, వేఁడి, పంచభూతములలో నొకటి, అందము, బలము, ధైర్యము, సారము, అగ్ని, అశ్వగమన వేగము, బంగారు, పిత్తము, మెదడు, ఆతురత

తేజస్వి. స. తేజస్సుకలవాఁడు

తేజి. దే. మేలుజాతిగుఱ్ఱము, గుఱ్ఱము

తేజికాశ్వము. దే. వడిగాపరుగెత్తుగుఱ్ఱము
తేజితము. స. వాఁడిచేయఁబడినది
తేజీ. దే. తేజి
తేజరిల్లు, తేజరిలు. త. ప్రకాశించు
తేజు. త. ప్రకాశము, కాంతి, ప్రతాపము
తేట. దే. నైర్మల్యము, నిర్మలము, ప్రసన్నము, విశదము, సౌందర్యము, నీరుమజ్జిగ
తేటతెల్ల. దే. మిక్కిలి స్పష్టము
తేటపడు. దే. విశదమగు
తేటిక. దే. తెప్ప
తేది. త. సౌరమాసమునందు దినము
తేనియ, తేనె. దే. మధువు
తేనియతిండి. దే. తుమ్మెద
తేనీఁగ. దే. జుంటీఁగ, తేనెటీఁగ
తేనెగద్ద. దే. పక్షివిశేషము
తేనెగాజు. దే. కాచవలయవిశేషము
తేనెటీఁగ. దే. తేనెకూర్చెడి యీఁగ, సరఘ
తేనెతిండి. దే. తుమ్మెద
తేనెతొల. దే. భక్ష్యవిశేషము
తేనెదానిమ్మ. దే. తియ్యదానిమ్మ
తేనెమామిడి. దే. తియ్యమామిడి
తేనెమ్రాను. దే. కేశముష్టివృక్షము
తేనెయరఁటి. దే. బూడిదవర్ణపుపండ్లుగల నల్లఅరఁటి
తేప. దే. తడవ, తెప్ప
తేమ. త. తడి, తడిగలది
తేమగిల్లు. త. చెమ్మగిల్లు, ఆర్ద్రమగు
తేమనము. స. తడియుట, మజ్జిగపులుసు
తేమము. స. స్తేమము, తడియుట

తేమానగాఁడు. దే. సోమరి
తేమానము. దే. వడ్డె, ఆలస్యము, సోమరితనము
తేమానముగా. దే. తేరగా
తేమ్రాను. దే. టెంకాయమ్రాను
తేయాకు. దే. తే అను ఒకదినుసు ఆకు
తేఱు. దే. అఱుగు
తేర. దే. ఏటు, సంబంధములేమి, సంబంధములేనిది, వ్యర్థముగా, అనాయాసముగా
తేరకత్తియ, తేరకత్తె. దే. సంబంధములేనిది, అన్యురాలు
తేరకాఁడు. దే. అన్యుఁడు, సంబంధములేనివాఁడు, పైపైవచ్చినవాఁడు
తేరకు. దే. వ్యర్థముగా, అనాయాసముగా
తేరకుఁదేర. దే. మిక్కిలిఅనాయాసముగా
తేరకొను. దే. తేటపడు
తేరు. దే. కలుగు, రథము, బండి
తేరుకాఁడు. దే. రథికుఁడు
తేరుపూన్పరి. దే. సారథి
తేఱి. దే. కాఁచి తేఱిననెయ్యి
తేఱిచూపు. దే. తేరకొనఁజూచుట
తేఱు. దే. తేటపడు, ప్రసన్నతనొందు, ఊఱడిల్లు, తేఱుకొను, తెప్పిఱు, కలుగు, ముగియు
తేఱుకొను. దే. స్వస్థత నొందు
తేఱుగడ. దే. ముగియుక, తెలివిడి
తేఱుచు, తేర్చు. దే. తేఱఁజేయు
తేలగిలఁబడు. దే. తేలగిల్లు
తేలగిల్లు, తేలగిలు. దే. పైకితేలు, పరవశమగు

తేలవేయు. దే. తేలగిలఁజేయు
తేలాడు. దే. తేలు
తేలిక. దే. లఘుత్వము, లఘువు
తేలిపోవు. దే. హానిచేయక తొలఁగిపోవు, తొలఁగిపోవు
తేలు. దే. నీళ్లలోమునుఁగకమీఁదసంచరించు నీళ్లలో క్రీడించు,స్నానము చేయు, తేలగిల్లు, పాదమూపు, వృశ్చికము
తేలుకొండి } దే. వృశ్చికాలియనుచెట్టు
తేలుమణి
తేలుచు } దే. తేలఁజేయు
తేల్చు
తేలుమీను. దే. మీనభేదము
తేలుమొన. దే. తేలుకొండిచెట్టు
తేలురాసి. దే. వృశ్చికరాశి
తేలువాఱు. దే. పుట్టు
తేవ. దే. ఉత్సవవిశేషము
తేవనము. స. ఆటతోఁట, ఆట

తై

తైక్ష్ణ్యము. స. పదను, మిక్కిలి వేఁడిమి, చుఱుకు, కారిన్యము
తైజసము. స. బంగారువెండిలోనగు ధాతు ద్రవ్యము, రాజసగుణము
తైజసావర్తని. స. బంగారులోనగునవికరఁగు మూస
తైతిక్షము. స. ఓర్పుగలది
తైతిలము. స. ఒకకరణము, మండెఁగ
తైత్తిరము. స. తిత్తిరిపక్షులసమూహము
తైత్తిరికుఁడు. స.తిత్తిరిపక్షులనుపట్టువాఁడు
తైరు } దే. పెరుఁగు, దధి
తయిరు
తైర్థము. స. తీర్థసంబంధమగునది
తైర్థికుఁడు. స. తీర్థసేవచేయువాఁడు
తైలపర్ణి. స. చిల్లమడ్డి, పీతచందనము
తైలపాయిక. స. గబ్బిలము, ఎఱ్ఱతోఁట కూర
తైలము. స. నూనె
తైలయంత్రము. స. గానుగ
తైలికుఁడు. స. గాండ్లవాఁడు
తైలీనము. స. తిలలుపండుపొలము
తైషము. స. పుష్యమాసము

తొ

తొంక. దే. తోక
తొంగలి. దే. ప్రకాశము, వాలునది, స్రవించునది
తొంగలించు. దే. అతిశయించు, ప్రకాశించు, వర్ధిల్లు, స్రవించు, నిక్కు, సాంద్రమగు, వికసించు
తొంగలికొను. దే. తొంగలించు
తొంగలిపాట్లు. దే. నమస్కృతి
తొంగిల్లు. దే. నీళ్లలోనగువానిబొట్లు
తొంగు. దే. వాలు, శయనించు
తొంట. దే. చెట్టుపట్ట, త్వక్కు, కసవు, వెంటి
తొంటచేతివాఁడు. దే. ఈచఁబోయినచేయి కలవాఁడు
తొంటచేయి. దే. ఈచఁబోయినచేయి
తొంటి. దే. తొల్లిటి
తొండ. దే. సరటము, బల్లివంటియొకప్రాఁకెడిజంతువు
తొండపుదోస. దే. నిడుపుముక్కుగల ఒకదినుసు పెద్దదోస
తొండపుదేవర. దే. వినాయకుఁడు

తొండము. త. గజహస్తము, కపిలెబొక్కెన తొండ

తొండరూపురిక్క. దే. పుష్యమీనక్షత్రము

తొండాడు. దే. త్వరపఱచు, బాధపెట్టు

తొండి. దే. రంధ్రము

తొండు } దే. ప్రాలుమాలినవాఁడు. సోమరి
తొండొర }

తొండ్లి. దే. ఒకానొకచెట్టు

తొంద. త. పెద్దకడుపువాఁడు, తుంది లుఁడు

తొందర. త. మిక్కిలిసంభ్రమము, బాధ, త్వర

తొందరచేయు. త. బాధించు

తొందరపడు. త. సంభ్రమించు

తొందరపాటు. త. తొందరపడుట

తొందళము. దే. రెండుమూఁడు దినుసుల కూరలుచేరిన దప్పళము

తొందు. త. బొజ్జపెట్టినవాఁడు, తొంద

తొంబంద్రు. దే. తొంబదిమంది

తొంబది. దే. తొమ్మిదిపదులు

తొంబనూఱు. దే. తొంబదినూఱులు

తొకతొక. దే. అవ్యక్తమగుబిడ్డలమాట, తొక్కుమాట

తొక్క. త. చెట్టులోనగువానితోలు, పట్ట

తొక్కట } దే. సంకటము
తొక్కటము }

తొక్కటపడు. దే. సంకటపడు

తొక్కటపాటు. దే. సంకటపాటు

తొక్కటించు. దే. బాధించు

తొక్కిస. దే. మల్లబంధవిశేషము

తొక్కు. దే. ఉప్పును కారమును జేర్చిమామిడికాయలు లోనగువానిని జోటిలో వేసి చిదియఁగొట్టు, ఉప్పునుకారమును జేర్చి జోటిలోవేసి చిదియఁగొట్టిన మామిడికాయ మొదలగు వానిముద్ద, అవ్యక్తమగు బిడ్డలమాట

తొక్కుడు. దే ఉప్పును కారమును జేర్చి జోటిలోవేసితొక్కినది

తొక్కుడుగమ్మి. దే. గడపక్రిందికమ్మి

తొగ. దే. కలువ, సమూహము, పక్షము

తొగ. త. కష్టము. కష్టుఁడు

తొగకంటి. దే. తొగలవంటి కన్నులుగల స్త్రీ, ఆఁడుది

తొగచుట్టము. దే. చంద్రుఁడు

తొగచెలికాఁడు. దే. చంద్రుఁడు

తొగట. దే. గుడ్డలునేసిబ్రదికెడుఒకానొక జాతి

తొగడు. దే లోపలికణఁగుట

తొగర. త. ఒగరు

తొగరి. త. కందిచెట్టు, మృద్విశేషము

తొగరు. దే. ఎఱ్ఱనూలు, ఎఱ్ఱనిది, ఎఱుపు

తొగరుగాను. దే. ఎఱ్ఱనగు

తొగరుగోలుపు. దే. ఎఱ్ఱనగునట్లుచేయు

తొగఱేఁడు } దే. చంద్రుఁడు
తొగలఱేఁడు }

తొగవిందు. దే. చంద్రుఁడు

తొగసూడు. దే. సూర్యుఁడు

తొచ్చియము } త. తుచ్ఛవచనము
తొచ్చెము }

తొటతొట. దే. పడుటయందగు ధ్వన్యను కరణము

తొట్ట. దే లావుపెదవి

తొట్టగిలఁబడు. దే. తొట్రుపడు

తొట్టగిలు. దే. అతిశయించు, కలఁగు

తొట్టి. దే. నోరు వెడల్పును అడుగు సన్నముసైన గంపవంటి మట్టిపాత్రము, పశువులు నీళ్లుత్రాగుటలోనగువాని కుపయుక్తముగా దూలితో కట్టిన కట్టడము, కొప్పెర

తొట్టికట్టు. దే. లోఁగిలి, ముంగిలి

తొట్టియ / **తొట్టె** } దే. నేయువాఁడు నూలుకండె నుంచుకొనెడు నాడె

తొట్టిల. దే. కొట్ల

తొట్టు. దే. వ్యాపించు, ప్రవహించు, స్రవించు, ఎగపట్టు, నిండుకొను, నాటు, జేరగు, స్పృశించు, అవలంబించు, మొదలుకొను, చెఱువులోపలిపొలము, స్పర్శము

తొట్టుకొను. దే. తొట్టు

తొట్టువ. దే. తెట్టువ

తొట్టెల. దే. తొట్ల

తొట్ర. దే. [illegible]ట్టి

తొట్రిలఁబడు. దే. తొట్రుపడు

తొట్రిల్లు / **తొట్రిలు** } దే. తడఁబడు, భేదిల్లు

తొట్రు. దే. సంభ్రమము

తొట్రుకొను. దే. తొట్రుపడు

తొట్రుకొల్పు. దే. తొట్రుపడఁజేయు

తొట్రుపడు. దే. సంభ్రమించు. తడఁబడు

తొట్రుపాటు. దే. తొట్రుపడుట, తడఁబాటు [తొట్టి

తొట్లి. దే. బిడ్డలు పండుకొను ఉయ్యాల

తొట్లిను / **తొట్లె** } దే. తొట్ల

తొడ. దే. గజ్జకు మోఁకాలికి నడిమిభాగము, ఊరువు

తొడఁకు. దే. తొనఁకు

తొడఁగు. దే. ప్రారంభించు, మొదలుకొను

తొడపుట్టువు. దే. వైశ్యుఁడు, ఊరుజుఁడు

తొడబెల్లము / **తొడపాశము** } దే. తొడగిల్లుట

తొడయు. దే. తుడుచు, కడుగు

తొడరిక. దే. అనుసరణము

తొడరు. దే. కలుగు, యత్నించు, సక్తముగు, తొట్రుపడు, అనుసరించు, ఎదిరించు, ప్రార్థించు, అనుకరించు

తొడరువు. దే. యత్నము, మొదటి

తొడవు. దే. భూషణము

తొడి. దే. త్వర, సంభ్రమము, పొన్ను

తొడిఁబడు. దే. చలించు, చెదరు, తొట్రుపడు

తొడికిలు. దే. ఒడియు

తొడికొను. దే. తోడికొను, పిలుచుకొను

తొడితెచ్చు. దే. తోడితెచ్చు

తొడిమ. దే. ఆకు పూవు మొదలగువాని తలనుండెటుకాఁడ, వృంతము

తొడు. దే. సొమ్ములులోనగువాని తొడుగు, బాణము తొడుగు

తొడుకు. దే. పట్టు, ఒడిసిపట్టు, ఒడియు, గ్రహించు, ఆవు, దొంగమేఁత

తొడుకొను. దే. తొడికొను, తొడుగుకొను

తొడుగఱ / **తొడుగట్టి** } దే. ముండ్లకంపమోపు

తొడుగు. దే. ధరించు, వింటబాణము సంధించు, ఆభరణము, కవచము, బాణము, ముండ్లకంపమోపు, లొడువు

తొడుపు. దే. కవచము, కట్టుకువేసెడు పొన్ను, లేక కడియము, చెప్పినది మరల చెప్పుట

తొడుసు. దే. సంబంధము, పీఁకులాట, శంక, ఆక్షేపణ

తొడ్డు. దే. తొడుగు

తొత్తడము. దే. సాంకర్యము
తొత్తఱికము. దే. తొత్తుఁదనము
తొత్తు. దే. బానిస, దాసి, లంజె
తొత్తులమారి. దే. తొత్తులయిండ్లకుఁ బోవు స్వభావము కలవాఁడు
తొన. దే. తొల, రక్షకము
తొనఁకు. దే. తొలఁకు, తొట్రుపాటు
తొన్నుండు. దే. తెన్నుండు, శయనించే
తొపారము. దే. డేగముఖమునకుఁగట్టెడు తోలుగంత
తొప్పదోఁగు / తొప్పఁగఁదోఁగు } దే. మిక్కిలి తోఁగు
తొప్పదోఁచే / తొప్పఁగఁదోఁచే } దే. తొప్పదోఁగఁజేయు
తొప్పఱిల్లు / తొప్పఱిలు / తొప్పఱు } దే. ఒఱగు
తొప్పలుదోరలు. దే. కోటానఁగోటులు
తొప్పి. దే. తోపి
తొబక. దే. విత్తులు రాలినది
తొమ్మంద్రు. దే. తొమ్మిదిమంది
తొమ్మందుము. దే. తొమ్మిదితూములు
తొమ్మనూఱు / తొమ్మన్నూఱు } దే. తొమ్మిదినూఱులు
తొమ్మాడు. దే. నాశము
తొమ్మిది. దే. ఎనిమిదియునొకటి
తొయ్యలి. దే. స్త్రీ
తొర. త. వేగిరపాటు, ఆపద, త్వరితము
తొరఁగు. దే. స్రవించే, ప్రసహించు, పడు, వ్రాలు
తొరపడు. త. వేగిరపడు
తొరపణము. దే. కొయ్యకురంధ్రముచేయు సాధనము
తొరలు. దే. కలఁగు, మాఱు
తొరలుచే / తొరల్చు } దే. మార్చు, బదలించు
తొరితొరి. దే. తెస్సగా
తొరుఁగు. దే. తొరఁగు
తొరుపు. దే. తొర్లించే
తొర్లించే / తొరలించు } దే. వేసిల్ల పల్టాప్చు
తొఱ. దే. తొఱ్ఱ
తొఱఁగు. దే. విడుచే, విడివడుట
తొఱఁగుచొచ్చు / తొఱఁగువోవు } దే. పశువులుతప్పించే కొనిపోవు
తొఱట. దే తొఱ్ఱ, కోటరము
తొఱటలువాఱు. దే. రంధ్రములుపడు
తొఱతేనె. దే. పుట్టతేనె
తొఱపు. దే. తొఱఁగు
తొఱుద్రొక్కు. దే. గట్టిత్రొక్కుడు
తొఱ్ఱ. దే. చెట్లయం దేర్పడెడు పెద్దరంధ్రము, కోటరము
తొఱ్ఱి. దే. ముందటిపండ్లులేనినోరు, వెలితి, పసరము
తొఱ్ఱివాఁడు. దే. తొఱ్ఱిరోటివాఁడు
తొఱ్ఱు. దే. ఆవులు
తొఱ్ఱుపట్టు. దే. ఆవులమంద
తొల. దే. పనసపండు లోనగువానితొల, తొన
తొలఁకాడు. దే. తొనఁకు, చలించే. అతిశయించే, ప్రకాశించే
తొలఁకు. దే. తొనకు, చలించే, ప్రకాశించే, అతిశయించే, చలనము, అల
తొలఁగఁబాఱు. దే. తొలఁగు
తొలఁగు. దే. ఒదుఁగు, అపసరిల్లు
తొలఁగుఁడు. దే. తొలఁగుట, అపసరణము
తొలఁగుబావ. దే. శత్రువు, దాయ

తొలఁచు. దే. తొలఁగఁజేయు, కడుగు, తొడయు
తొలకరి. దే. చైత్రవైశాఖ మాసముల యందు కురియువాన. వర్షర్తువు
తొలకరించు. దే. చైత్రవైశాఖమాసముల యందు వానకురియు, పుట్టు
తొలకరిసూడు. దే. హంస
తొలకు. దే. మృగములవెనుక కాలిమూల మునకును ప్రక్కకును నడిమిచోటు, ఉపరంధ్రము
తొలి. దే. ముందు, మొదలు, రంధ్రము, చక్రమధ్యరంధ్రము,ముందటిది, మొదటిది
తొలిక. దే. తొలిరంధ్రము
తొలు. దే. మొదటిది
తొలుకారు. దే. వర్షర్తువు, ముక్కారు పంటలలో మొదటికారుపంట
తొలుకు. దే. కురియు, వర్షించు
తొలుకుడుపు. దే. అన్నప్రాశనము
తొలుగట్టు. దే. ఉదయాద్రి
తొలుచదువులు, తొల్చదువులు. దే. వేదములు
తొలుచు, తొల్చు. దే. రంధ్రముచేయు,క్రిములు దొలుచు, తోడు, కడుగు
తొలుజాతివాఁడు. దే. బ్రాహ్మణుఁడు
తొలుత, తొన. దే. ముందు, మొదలు, మొదటిది, మొఁట
తొలుదీవి. దే. జంబూద్వీపము
తొలుమిసిక్క. దే. పూర్వాషాఢానక్షత్రము
తొలుపంది, తొల్పంది. దే. ఆదివరాహము
తొలుపక్కము. దే. శుక్లపక్షము
తొలుఁబలుకులు. దే. వేదము
తొలుఁబాము. దే. పూర్వజన్మము
తొలుమినుకులు. దే. వేదము
తొలుమొగులు. దే. వర్షించుచున్న మేఘము
తొలురిక్క. దే. అశ్వినీనక్షత్రము
తొలురిక్కనెల. దే. ఆశ్వయుజమాసము
తొలువేలుపు. దే. బ్రహ్మ, అసురుఁడు
తొలుసంజ. దే. ప్రాతస్సంధ్య
తొల్కరి. దే. తొలకరి
తొల్కరించు. దే. తొలకరించు
తొల్లి. దే. ముందు, ముందటిది, బిలము
తొల్లించు. దే. తొర్లించు
తొల్లిక. దే. త్రవ్వుట కుపయుక్తమైనపాఱ వంటి చిన్నసాధనము
తొవ. దే. కలువ
తొవర. త. తొగర
తొవరి. త. తొగరి
తొవరు. దే. తొగరు
తొస్స. దే. ఉచ్చారణలోపము
తొస్సె. దే. బోసి, బొక్క
తొళక. దే. పలుచనిది
తొళసి. త. తులసిచెట్టు

తో

తో. దే.తృతీయావిభక్తియందు వచ్చు ఒక ప్రత్యయము, కూడ, వెంబడి
తోఁక. దే. పశ్వాదులపుచ్ఛము
తోఁకకప్పు. దే. కప్పుయొక్క మొదటి రూపు
తోఁకగుంజె. దే. అడ్డోఁకగా నేర్పఱచిన స్తంభము
తోఁకచిచ్చు. దే. నిప్పు రగిలించినపిడకల వరుస

తోఁకచుక్క. దే. ధూమకేతువు

తోఁకపీఁకుడుగాఁడు. దే. నలతగొట్టు, కలహకారి

తోఁకపీఁకుళ్లు. దే. బాధ, కష్టములు, కలహము

తోఁకపురువు
తోఁకపుర్వు } దే. పుచ్ఛముగల క్రిమివిశేషము

తోఁకమిరియము. దే. చలువమిరియము

తోఁగు. దే. మునుఁగు, తడియు

తోఁచిగాఁడు. దే. శ్యేనవిశేషము

తోఁచే. దే. మాదిగవాఁడు

తోఁచు. దే. ఉదయించు, భావముదయించు, ప్రత్యక్షమగు, తోఁగఁజేయు

తోఁట. దే. ఉపవనము, గృహోపవనము, ఆశ్రమము

తోఁటకాపు. దే. తోఁటవాఁడు

తోఁటకూర. దే. ఒకదినుసుకూరాకు, మారిషము

తోఁటపోఁక. దే. ఒకదినుసుపోఁక, భూపూగము

తోఁటమాలియ
తోఁటమాలి } దే. తోఁటవాఁడు

తోఁటమొల్ల. దే. కుందము, మల్లె

తోఁటవాఁడు
తోఁటీఁడు } దే. వనపాలకుఁడు

తోఁడు. దే. కెల్లగించు, నూలుపోఁగుతీసి చుట్టు

తోఁడుఁబోతు. దే. పంపుచేయుట, కార్మణము, పంపుచేయువాఁడు, కార్మణశీలుఁడు

తోఁడెలు. దే. తోఁడేలు

తోఁడేటికడుపుమేటి. దే. భీముఁడు, వృకోదరుఁడు

తోఁడేలు. దే. అడవికుక్క, వృకము

తోఁప. దే. సంకటి

తోఁపిక. దే. తలఁపు

తోఁపు. దే. పెంపుడువనము, ఎఱుపు, తోఁపిక, ఖూరెలు మొదలగు వాని మూఁతపిండి, తోఁపఁజేయు

తోఁబుట్టు
తోఁబుట్టుగు
తోఁబుట్టువు } దే. తోడఁబుట్టువు

తోకము. స. అపత్యము, బిడ్డ, సంతానము

తోకొను. దే. తోడుకొను

తోక్మము. స. గులిమి, పచ్చని పచ్చియవలు, పచ్చనిది

తోటి. దే. మాల, చండాలుఁడు

తోడ. దే. తృతీయావిభక్తియందు వచ్చు నొక ప్రత్యయము, కూడ, వెంబడి

తోడంటు. దే. చేమిరి

తోడఁబుట్టు
తోడఁబుట్టుగు
తోడఁబుట్టువు } దే. తోడఁబుట్టువు

తోడనము. స. ఖండనము

తోడా. దే. హస్తభూషావిశేషము, బిరుదుగా కాలికివేసికొను కడెయములో నగునది

తోడికోడలు. దే. మగనితోడఁ బుట్టినవానిభార్య, యాత

తోడిచూలు. దే. తోడఁ బుట్టువు

తోడితెచ్చు. దే. పిలుచుకొని వచ్చు

తోడియల్లుఁడు. దే. షడ్డకుఁడు

తోడివాఁడు. దే. తోడనున్నవాఁడు

తోడు. దే. ఆన, తోడఁబుట్టువు, చేమిరి, సహాయము

తోడుఁబాలు. దే. పాలు పిండఁబోవునపుడు పాలదుత్తలోనుంచుకొనెడు నీళ్లు

తోడుకొను, తోడికొను. దే. పాలు పేరుకొను, పిలుచుకొను
తోడుచేల్ల. దే. చేమిరిపెట్టుమజ్జిగ
తోడుత. దే. తోడు
తోడుతో, తోడుతోడ. దే. వెంబడిని
తోడుదొంగ. దే. దొంగసహాయకారి
తోడునీడ. దే. సహాయుఁడు
తోడుపడు. దే. సహాయపడు
తోడుపాటు. దే. తోడుపడుట, సాహాయ్యము
తోడుపెట్టు. దే. చేమిరిపెట్టు
తోడువోవు. దే. సరియగు
తోడెము. దే. కొంచెము, లేశము
తోడ్కొను. దే. తోడుకొను
తోడ్తెచ్చు. దే. తోడితెచ్చు
తోడ్తో. దే. తోడుతో
తోడ్తోడ. దే. తోడుతోడ
తోడ్పడు. దే. తోడుపడు
తోడ్పాటు. దే. తోడుపాటు
తోతెంచు. దే. ఉదయించు, కనఁబడు, ప్రత్యక్షమగు, వచ్చు
తోతెచ్చు. దే. తోడితెచ్చు
తోత్రము. స. ఏనుఁగును పొడిచెడు బరిగె, పశువులను పొడిచెడుముల్లుకోల
తోదనము. స. నొప్పించుట, ములుకోల
తోదము. స. దుఃఖము
తోదు. దే. [illegible]
తో[illegible]. దే. పైపైనిత్రోసి [illegible]
[illegible]. దే. మిగులత్రోయువారలు
తోనిగాఁడు. దే. శ్యేనవిశేషము
తోపాటు. దే. వలె
తోపారము. దే. డేగల ముఖమునకుఁ గట్టెడు తోలుగంత
తోపి. దే. టోపి
తోమకము. దే. తోముట
తోమరము. స. చిల్లకోల, సర్వల
తోమాలియ, తోమాలె. దే. ఆకులు పువ్వులుకూర్చి కట్టినదండ, వనమాల
తోము. దే. మురికిపోవరుద్దు
తోముడు. దే. మురికిపోవ రుద్దుట
తోయగాఁడు. దే. విధముగలవాఁడు
తోయజము. స. తామర, నీటిపుట్టుగు
తోయజాక్షి. స. తామరవంటికన్నులుగల స్త్రీ, ఆఁడుది
తోయదము. స. నెయ్యి, మబ్బు, తుంగ
తోయధి. స. సముద్రము, మున్నీరు
తోయపిప్పలి. స. నీరుపిప్పలి
తోయము. దే. విధము, తెగ, తడవ, పరివారము, సమయము, వింతవస్తువు
తోయము. స. ఉదకము
తోయమువారు. దే. తనతెగవారు, స్నేహితులు
తోయరుహము. స. తామర, నీటిపుట్టుగు
తోయలి. దే. తొయ్యలి, స్త్రీ
తోయసూచికము. స. కప్ప
తోరణము, తోరణ. స. పుష్పమాలికాదులు గట్టుటకై గృహమునకు వెలుపల స్తంభద్వయముచేత నేర్పఱుపఁబడిన ద్వారము, తోరణమునకుఁ గట్టెడు మామిడి ఆకులసరము, బహిర్ద్వారము, కంఠము
తోరమల్లి. దే. వజ్రముపలె తెల్లగానుండు అల్పమణివిశేషము
తోరము. త. వ్రతసూత్రము, స్థూలము, అధికము, బలిష్ఠము

తోరహ త్తము. త. మల్లబంధవిశేషము
తోరహత్తు. త. సముద్ధము
తోలనము. స. తూచఁబడినవస్తువు, తులము, పన్నెండుమాషములయెత్తు
తోలు. దే. పశువులు మొదలగువానినినడి పించే, చర్మము
తోలుక. దే. తోలు, చర్మము
తోలుచు. దే. తోలఁజేయు, తోలించు
తోలుదాలుపు } దే. శివుఁడు
తోలుదాల్పు
తోలువాయిదము. దే. తోలుకప్పినవాద్యము
తోలెము. దే. అల్పము
తోవ. దే. కొణిగ, వలభి, కలువ
తోషణము. స. సంతోషము
తోసము. త. సంతోషము
తోసిరాజు. దే. తొలఁగఁదగినరాజు, ఇది చదరంగమునందలి పరిభాష

తౌ

తౌ } దే. తగు
తవు
తౌటిపాము } దే. మలుఁగుచేఁప
తవుటిపాము
తౌడు } దే. బియ్యముమీఁది ముఱికి, కంబూకము
తవుడు
తౌక్తికము. స. ముత్యము
తౌర్యత్రికము. స. నృత్తగీతవాద్యములు
తౌర్యము. స. వాద్యధ్వని
తౌలఁబడు } దే. తగులఁబడు
తవులఁబడు
తౌలికుఁడు. స. చిత్తురవులకు రంగువేయువాఁడు
తౌలు } దే. తగులు, వెంబడించు, సక్తమగు
తవులు
తౌలుకొను } దే. తగులుకొను
తవులుకొను
తౌలుకొలుపు } దే. తగులుకొనఁజేయు
తవులుకొల్పు
తౌలుచు } దే. తౌలఁజేయు, తగులుచు, తవుల్చు
తవులుచు
తౌలుపడు } దే. తగులుపడు
తవులుపడు
తౌల్యము. స. సామ్యము
తౌషారము. స. మంచుగలది, చల్లనిది

త్య

త్యక్తము. స. విడువఁబడినది
త్యజనము. స. వర్జనము, విడుపు
త్యజించు. స. వర్జించు, విడుచు

త్యా

త్యాగము. స. ఈవి, విడుపు
త్యాగి. స. ఈవికాఁడు, శూరుఁడు
త్యాజితము స. విడుచునట్లుచేయఁబడినది
త్యాజ్యము. స. విడువఁదగినది, జ్యోతిశ్శాస్త్రమునందు విడువఁదగిన దోషయుక్తమైన నాలుగుగడియల కాలము

త్ర

త్రంపి. దే. దాలి
త్రచ్చన. దే. చిలుకుట, చెక్కుట
త్రచ్చు. త. తరుచు, మథించు, చిలుకు, శోధించు

త్రప. స. సిగ్గు, అంకుటాలు
త్రపితము. స. సిగ్గుగలది
త్రపిష్ఠుఁడు. స. మిక్కిలి సిగ్గుగలవాఁడు
త్రపులము. స. సీసము
త్రపువు. స. తగరము, సీసము
త్రపుస. స. చేఁదుదోస
త్రమ్ము. దే. దుమ్ము, దుమ్ముచేయు
త్రయము. స. మూఁటిసమూహము
త్రయి. స. ఋక్సామయజుర్వేదముల సమూహము, మూఁటిసమూహము, మంచిమనస్సు గలఆఁడుది, ఒకవిద్య
త్రయీతనువు. స. సూర్యుఁడు
త్రయీధర్మము. స. వేదవిహితధర్మము
త్రయోదశము. స. పదుమూఁడవది
త్రయోదశి. స. పక్షమునందు పదుమూఁడవది, పదుమూఁడవది
త్రయ్యంతము. స. వేదాంతము
త్రవుకోల. దే. తవ్వుకోల
త్రవ్వటము. దే. త్రవ్వుట
త్రవ్విత౦డము. దే. అసంఖ్యము
త్రవ్వ, త్రవు } దే. ఖననముచేయు, ఖండించు, పుట్టుపూర్వోత్తరములనెత్తు ప్రస్తావమునకుఁ దెచ్చు
త్రవ్వకోల. దే. గుద్దలి
త్రసకము. స. గడ్డిపరక
త్రసనము. స. భయము, చింత, భయపెట్టుట
త్రసము. స. పిరుగునది, జంగమము
త్రసరము. స. పటికము
త్రసరేణువు. స. సంజ్ఞాదేవి, ముప్పదిపరమాణువులకొలఁది
త్రస్తము. స. భయపడినది
త్రస్తరి. దే. పరిహాసము
త్రస్తరించు. దే. పరిహాసమాడు
త్రస్తుఁడు. స. పిఱికివాఁడు, భయపడినవాఁడు
త్రస్నువు. స. భయపడువాఁడు
త్రస్స. దే. వేదాధ్యయనము చేయునపుడు నోటనుండి రాలెడుతుంపర, బ్రహ్మబిందువు

త్రా

త్రాఁచు. దే. సర్పము
త్రాగు. దే. పానముచేయు
త్రాగుడు. దే. పానము
త్రాడు. దే. పేనినదారము, పాశము, కిరణము
త్రాడుదాలుపు. దే. వరుణుఁడు, పాశి
త్రాడుపడు. దే. కృశించు, దారమగు
త్రాణ. త. బలము, శక్తి
త్రాణనము. స. రక్షించుట
త్రాణము. స. కలుకానుగుచెట్టు, కాపు, కావఁబడినది, సహాయము, కవచము
త్రాత. స. కాచువాఁడు
త్రాతము. స. కావఁబడినది
త్రాపుషము. స. త్రపువుచేత చేయఁబడినది
త్రాయంతి. స. కలుకానుగుచెట్టు
త్రాయమాణ. స. కలుకానుగుచెట్టు. కావఁబడుచుండునది
త్రావు. దే. త్రాగు
త్రావుడు. దే. త్రాగుడు
త్రాసము. స. భయము, రత్నదోషము
త్రాసామయము. స. పఁటఁకురోగము
త్రాసితము. స. భయపఱుపఁబడినది

త్రాసు. దే. తూఁచెడుతుల
త్రాసురాసి. దే. తులరాశి

త్రి

త్రింశత్తు. స. ముప్పది
త్రింశము. స. ముప్పదవది
త్రిక. స. నూతిగిరక
త్రికంటకము. స. ములుజెముడు, పెద్దపల్లేరు
త్రికకుత్తు. స. త్రికూటపర్వతము, విష్ణువు
త్రికటుకము } స. సొంటి, పిప్పలి, మిరి
త్రికటువు } యాలు
త్రికము. స. మూఁటిసమూహము, సొంటి, పిప్పలి, మిరియాలు, కరకతాడియుసిరికలు, ముడ్డిపూస, మూఁడుదారులు కలయుచోటు
త్రికరణము. స. మనోవాక్కారణములు
త్రికాష్ఠి. స. ఆయుధవిశేషము [తము
త్రికూటము. స. ఇందుప్పు, ఒకానొక పర్వ
త్రికోణము. స. మూఁడు మొనలుకలసిన రూపము
త్రిక్క. దే. పిచ్చి, తిక్క
త్రిక్కటి. త. ఆయుధవిశేషము
త్రిక్కు. దే. తక్కు, చిక్కు, బాధ
త్రిగర్త. స. ఆఁకుటాలు
త్రిగర్తము. స. ఒకదేశము [పొలము
త్రిగుణాకృతము. స. మూఁడుచాళ్లుదున్నిన
త్రినయనుఁడు. స శివుఁడు
త్రితయము. స. మూఁడు
త్రిత్వము. స. మూఁడుచేరినభావము
త్రిదండము. స. మనోదండము వాగ్దండము కర్మదండము అను మూఁడుదండములు, మనోదండమువాగ్దండము కర్మదండము అను మూఁడుదండములుగల సన్న్యాసాశ్రమము
త్రిదండి. స. మనోదండ వాగ్దండ కర్మదండము లనుమూఁడు దండములుగల సన్న్యాసి
త్రిదశాలయము. స. స్వర్గము, వేల్పుఁబ్రోలు
త్రిదశుఁడు. స. దేవత, వేల్పు
త్రిదివ. స. ఒకానొకయేఱు
త్రిదివము. స. స్వర్గము
త్రిదివుఁడు. స. దేవత
త్రిదివేశుఁడు. స. త్రిదశుఁడు, వేల్పు
త్రిదోషము. స. వాతపిత్తశ్లేష్మములవ్యత్యాసము
త్రిద్యుస్పృక్కు. స. మూఁడు దినములు కూడినతిథి
త్రిధాముఁడు. స. అగ్ని, విష్ణువు, శివుఁడు, యముఁడు
త్రిపతాకము. స. మూఁడు రేఖలుగల నొసలు, అభినయహస్తవిశేషము
త్రిపథగ. స. గంగానది, ముత్త్రోవద్రిమ్మరి
త్రిపది. స. ఏనుఁగుకాలిసంకెల
త్రిపుండ్రము. స. నొసటనుంచిన విభూది లోనగువాని మూఁడు రేఖలు
త్రిపుట. స. చిట్టేలకి, తెల్లతెగడ, మల్లె, ఒకతాళము
త్రిపుటము. స. దరి, నరము
త్రిపురము. స. మయునిచే నిర్మింపఁబడిన మూఁడుపురములు, బంగినెట్టు
త్రిపురాంతకుఁడు స. శివుఁడు
త్రిప్పట. దే. తిరుగుట, పర్యటనము
త్రిప్పరి. దే. త్రిమ్మరి
త్రిప్పికొను. దే. తిరిగికొను

త్రిప్పియాఁడు. దే. త్రిప్పు
త్రిప్పు. దే. తిరుగఁజేయు, తిరుగుడు
త్రిప్పుడుత్రాడు. దే. తిరుగుడుత్రాడు
త్రిప్పుత్రాడు. దే. పెరుఁగుత్రచ్చెడుత్రాడు
త్రిఫల. స. కరకతాడియుసిరికలు, ద్రాక్షా కాశ్మర్యఖర్జూరఫలములు, జాజీలవంగ పూగఫలములు
త్రిభంగి. స. మూఁడు మార్గములుగలది. మెలివేయఁబడినది, దేవళముఁవాకిట వేయఁబడు బొమ్మలయొక్కగాని నిలిచి యుండు స్త్రీలయొక్కగాని దేహవిలాస వైఖరి
త్రిభండి. స. తెల్లతెగడ
త్రిమూర్తి. స. బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుఁడుఅను పేర్లుగల మూఁడుశరీరములు గలవాఁడు
త్రిమ్మట. దే. త్రిప్పట, ఆపద
త్రిమ్మటకాఁడు } దే. ఇచ్చవచ్చినట్టు తిరుగువాఁడు
త్రిమ్మరి
త్రిమ్మరీఁడు
త్రిమ్మరు. దే. సంచరించు, చుట్టివచ్చు
త్రియామ. స. రాత్రి, పసుపు, యమునా నది
త్రిరాత్ర. స. మట్టంది
త్రిరాత్రము. స. మూఁడురాత్రులు,యాగ విశేషము, పట్టణమునందలి వెనుకపాచ
త్రిలింగము. స. శ్రీశైల, దక్షారామ, కాళేశ్వరములనెడు మూఁడు లింగస్థానములచే సరిహద్దులుగల దేశవిశేషము, మూఁడు లింగములు గలది, తెలుఁగు భాష
త్రిలోచనుఁడు. స. శివుఁడు ముక్కంటి
త్రివత్సము. స. మూఁడేండ్ల కోడెదూడ
త్రివర్గము. స. ధర్మార్థకామములు, సత్వరజస్తమములు, క్షయస్థానవృద్ధులు, త్రికటుకము, త్రిఫల
త్రివళి.స.స్త్రీలకడుపుమీఁదనుండుమూఁడు మడతలు
త్రివిక్రముఁడు. స. మూఁడులోకములను మూఁడడుగులుగా కొలిచిన విష్ణువు
త్రివిష్టపము. స. స్వర్గము
త్రివృత్తి } స. తెల్లతెగడ
త్రివృత్తు
త్రివేణి. స. గంగానది
త్రివేణుక } స. బండినొగకట్లు
త్రివేణువు
త్రిశంకువు. స. ఒకానొకరాజు,పిల్లి,మిడుత
త్రిశిఖము. స. త్రిశూలము, సిగదండ
త్రిశూలము. స. ఆయుధవిశేషము,ముమ్మొన వాలు
త్రిశృంగము. స. పరికెగడ్డి
త్రిషవణము. స. మూఁడుసవనములు, మూఁడుకాలములు
త్రిషవణస్నాయి. స. దినమునకు మూఁడు సారులు స్నానముచేయువాఁడు
త్రిష్టుప్పు. స. ఒకఛందస్సు
త్రిసంధ్యము. స. పూర్వాహ్ణ, మధ్యాహ్న, అపరాహ్ణసంధ్యలు
త్రిసీత్యము. స. మూఁడుచోళ్లు దున్నిన పొలము
త్రిసూత్రము. స. బ్రహ్మసూత్రము
త్రిస్రోత. స. గంగానది
త్రిహల్యము. స. మూఁడుచోళ్లు దున్నిన పొలము
త్రిహాయణి. స. మూడేండ్లపెయ్య

త్రు

త్రుంగించు. దే. చంపు
త్రుంగు. దే. తునుకలగు, నశించు, చచ్చు
త్రుంగుడు. దే. నాశము, ప్రళయము
త్రుంగుడువడు. దే. నశించు
త్రుంచు. దే. తునుకలుచేయు, చంపు, ఉత్తరించు
త్రుంపు, త్రుంపుడు. దే. ఖండము
త్రుక్క. దే. త్రుళ్లు, గర్వము
త్రుటనము. స. తెగుట
త్రుటి. స. లఘ్వక్షరముయొక్క చతుర్థ భాగోచ్చారణము చేయునంతటి కాలము, కొంచెము, సంశయము, చిట్టెలకిలత, చీల్చుట, అణువు, లవములో సగముకాలము, నష్టము
త్రుటితము. స. తెగినది
త్రుట్టియ, త్రుట్టె. దే. సమూహము
త్రుట్టెలుకట్టు. దే. గుమికూడు
త్రుప్పు. దే. ఇనుముమీఁదిముఱికి, అరుచి
త్రుప్పుడు. దే. పశుపక్ష్యాదులమేనిరోమము
త్రుమ్ము. దే. తుమురు, ధూళి
త్రుస్సు. దే. నీళ్లుచిమ్ముటయందగు ధ్వన్యనుకరణము
త్రుళ్లగించు. దే. ఎగురు
త్రుళ్లగింత. దే. ఎగురుట
త్రుళ్లగింపలుపెట్టు. దే. ఎగురు
త్రుళ్లింత. దే. ఎగిరిపాటు, గర్వము
త్రుళ్లియాడు. దే. ఎగిరిపడు, గర్వించు
త్రుళ్లు. దే. ఎగిరిపడు, గర్వించు, ఎగిరిపాటు, గర్వము
త్రుళ్లుబోతు. దే. త్రుళ్లుపట్టిస్వభావముకల వాఁడు
త్రుళ్లుపిండి. దే. స్ఫోటకము కనుపించినప్పుడు పోలేరమ్మకు కొట్టిపెట్టెడుపిండి
త్రుళ్లుమింత. దే. త్రుళ్లగింత

త్రె

త్రెంచు. దే. త్రెవ్ చేయు, తెగఁజేయు
త్రెంపు. దే. త్రెంచు
త్రెక్కొట్టు. దే. ఎగఁదట్టు
త్రెక్కొను. దే. చెఱచు, చంపు, కలఁచు, మింగు, త్రాగు, పొందు
త్రెక్కోలు. దే. త్రెక్కొనుట
త్రెక్కోలుకొను. దే. చంపు
త్రెగు. దే. తెగు
త్రెడ్డు. త. తెడ్డు
త్రెయ్యు. దే. తెగు
త్రెన్నన. దే. చెక్కన, సౌందర్యము
త్రెవ్వ. దే. తెగు, ఖండితమగు
త్రెళ్లు. దే. పడు, చచ్చు

త్రే

త్రేఁచు. దే. త్రేఁపువిడుచు, ఉద్గారించు
త్రేఁపు. దే. త్రేఁచుట, ఉద్గారము
త్రేగుడు. దే. జిగటపాఱిన యొంగిలిలో నగునది, పాసినది
త్రేఁఱు. దే. బయలుదేఱు, వెడలివచ్చు
త్రేత. స. ఒకయుగము, మూఁడగ్నులు
త్రేనపు. దే. త్రేఁపు
త్రేనుచు. దే. త్రేఁచు
త్రేన్పు. దే. త్రేఁపు
త్రేవుడు. దే. త్రేగుడు

త్రై

త్రైకాలికము. స. మూఁడు కాలములకు సంబంధించినది

త్రైగుణ్యము. స. సత్వరజస్తమోగుణములు, శైత్యసౌగంధ్యమాంద్యములు

త్రైభంగికము. స. త్రిభంగిసంబంధమగునది, స్త్రీలయొక్క విలాసస్థితివైఖరికి సంబంధించునది

త్రైమాసికము. స. మూఁడుమాసముల కొకసారి కలుగునది

త్రైలింగ్యము. స. త్రిలింగదేశసంబంధమైనది, తెలుఁగు

త్రైలోక్యము. స. త్రిలోకముల సమాహారము

త్రైవర్గికుఁడు. స. ధర్మార్థకామములయందిచ్ఛగలవాఁడు

త్రైవర్ణికుఁడు. స. బ్రహ్మ క్షత్రియవైశ్యులలో నొకఁడు

త్రైవిద్యుఁడు. స. వేదము తెలిసినవాఁడు

త్రొ

త్రొక్కట, త్రొక్కటము } దే. తొక్కట, సంకటము

త్రొక్కటపడు. దే. తొక్కటపడు

త్రొక్కటపాటు. దే. త్రొక్కటపాటు

త్రొక్కు. దే. పాదముతో నదుము, త్రొక్కుడు

త్రొక్కుడు. దే. త్రొక్కట, ఆపద, పక్షిరతము

త్రొక్కుడుఁగమ్మి. దే. గడపక్రిందిపలక

త్రొక్కుడుపట్టె. దే. త్రొక్కుడుఁగమ్మి

త్రొక్కుడుపట్టెలు. దే. సాలెవాఁడు నేయునప్పుడు త్రొక్కెడు చెక్కలు

త్రొక్కుడుపలక. దే. జాళ్లపనివాని కాళ్ళక్రింది పలక

త్రొక్కుడుబిల్ల. దే. బాలక్రీడావిశేషము

త్రొక్కుడువడు. దే. త్రొక్కువడు, త్రొక్కఁబడు

త్రొక్కువడు. దే. త్రొక్కువడు, త్రొక్కపడు

త్రో

త్రోచు. దే. వడిగొను, పూను, నడచు, కవియు, త్రోయు, ఉపేక్షించు, చెంపు

త్రోటకము. స. ఒకనాటకము, కోపముతోఁగూడిన సంభాషణము

త్రోటి. స. పక్షిముక్కు, చేఁపముక్కు

త్రోద్రోపు. దే. మిక్కిలిత్రోపు

త్రోద్రోపులాడు. దే. మిక్కిలిత్రోయు

త్రోపడు. దే. త్రోయఁబడు

త్రోపనంగొఱవి. దే. ఉభయభ్రష్టుఁడు, ఉభయభ్రష్టురాలు

త్రోపరి. దే. త్రోయువాఁడు

త్రోపాటు. దే. త్రోపడుట

త్రోపాడు. దే. త్రోయు

త్రోపు. దే. త్రోయుట, నిరాకరణము, నిషేధము

త్రోపుడు. దే. త్రోపు, చిత్రిక

త్రోపుడుపెట్టు. దే. త్రోపుడుతో పలకను నునుపుపఱచు

త్రోపువడు. దే. త్రోపడు

త్రోపుసేయు. దే. నిరాకరించు

త్రోయు. దే. తోలఁగనూకు, గెంటు

త్రోలు. దే. త్రోలు
త్రోవ. దే. మార్గము
త్రోవరి. దే మార్గము నెఱిఁగినవాఁడు

త్ర్య

త్ర్యంగటము. స. ఒకదినుసు చిక్కము
త్ర్యంగటుఁడు. స. శివుఁడు
త్ర్యంబకసఖుఁడు. స. కుబేరుఁడు. ముక్కంటిచెలి
త్ర్యంబకుఁడు. స. శివుఁడు, ముక్కంటి
త్ర్యబ్ద. స. మూఁడేండ్లపెయ్య

త్ర్యు

త్ర్యుషణము } స. సొంటి, పిప్పలి, మిరియాలు
త్ర్యూషణము }

త్వ

త్వంకారము. స. నీవు, నీవు అని అమర్యాదగా మాటాడుట
త్వక్కు. స. తోలు, చెట్టుపట్ట, నార, లవంగపుపట్ట
త్వక్పత్త్రము. స. లవంగపుపట్ట
త్వక్పుష్పము. స. చర్మముమీఁద లేచిన మొటిమ
త్వక్క్షీరము } స. తవక్షీరి, త్వక్క్షీర
త్వక్క్షీరి }
త్వక్సారము. స. వెదురు
త్వచము. స. లవంగపుపట్ట, తోలు, చెట్టుపట్ట
త్వచిసారము. స. త్వక్సారము, వెదురు
త్వర. స. సంభ్రమము, వేగిరపాటు
త్వరణము. స. త్వరచేయుట, వేగము
త్వరితము. స. శీఘ్రము, వడిగలది
త్వష్ట. స. విశ్వకర్మ, ద్వాదశాదిత్యులలో నొకఁడు, వడ్లవాఁడు, చెక్కఁబడినది

త్వా

త్వాదృశము. స. నీవంటిది
త్వాష్ట్రము. గ్రా. మోటుపనము, మోటువాఁడు

త్వి

త్విట్టు. స. జిగి, మెఱుఁగు. వెలుఁగు
త్విష. స. తేజస్సు, వెలుఁగు
త్విషాంపతి. స. సూర్యుఁడు. వెలుఁగుఱేఁడు

త్స

త్సరువు. స. కత్తిలోనగువాని పిడి

థ

థ. ఒకయక్షరము

థు

థుత్కారము } స. ఉమ్మివేయుటలోఁ గలుగుధ్వని
థూత్కారము }

థో

థోడము. స. కప్పుట, చుట్టఁబెట్టుట

ద

ద. ఒకయక్షరము
దంగు. దే. బియ్యము మొదలగువానిపై తవుడు పోవునట్లు మెదుగు
దంగుడు. దే. దంచినది
దంచ } దే. పెద్దఫిరంగి
దంచేనము }
దంచు. దే. దంగఁజేయు, దంపు
దంట. దే. జంట
దంట. త. దిట్టతనముగలవాఁడు, దిట్టతనము గలది, నేర్పరి
దంటపడు. దే. చేరు

దంటపిల్లలు. దే. కవలు
దంటమోములదేవర. దే. అగ్ని
దంటు. త. జొన్నలోనగువానికాఁడ
దండ. దే. సమీపము, ప్రాపు, ఎద్దుముడ్డిమీఁద ముల్లుకోలతోఁ పొడువఁగా నేర్పడిన బొరుసు, ప్రక్క
దండ. త. హారము
దండకడియము. త. సందిదండ, కేయూరము
దండకము. స వృత్తవిశేషము, అరణ్యవిశేషము, చెట్టుబోదె, మోసముగలది
దండకవిలియ. దే. ప్రాఁతలెక్కపుస్తకపుకట్ట
దండగోల. దే. ఊఁత, అవలంబము
దండచేయి, దండచే } త. సందిలి, ప్రగండము
దండచేప. దే. సందిటఁ గట్టుకొనెడు తోరము
దండదాసుఁడు. స. అప్పుదీర్పలేక సేవచేయువాఁడు
దండధరుఁడు. స. యముఁడు, రాజు
దండధారకుఁడు. స. దండనాధికారి
దండనము. స. దండించుట
దండనాయకుఁడు. స. సేనాధిపతి
దండనీతి. స. కామందకాద్యర్థశాస్త్రము, రాజ్యాంగవిషయికమగు నీతిశాస్త్రము
దండనీయము. స. దండింపఁదగినది
దండపడు. దే. సమీపించు, ఎద్దుముడ్డిమీఁద ముల్లుకోలతో పొడువఁగా బొరుసుగా నేర్పడు
దండపాటు. దే. దండపడుట, సమీపించుట
దండపాణి. స. యముఁడు,పోలీసుబంట్రౌతు
దండపారుష్యము. స. కఠినశిక్ష
దండపాశికుఁడు. స. చోరోపద్రవములేక పట్టణమును గాపాడెడి యధికారి
దండప్రణామము. స. కఱ్ఱవలె సాగిలఁబడి చేయు నమస్కారము
దండము. దే. నమస్కారము
దండము. స. దుడ్డుకఱ్ఱ, చతురుపాయములలోనొకటి, రాజశిక్ష, కాఁడ,కవ్వము, వాద్యమువాయించెడు కొడుపు, దండు, గర్వము, వధము, బార, గుఱ్ఱము, కప్పము, జేత, సమూహము
దండయాత్ర. స. దిగ్విజయము, యుద్ధయాత్ర
దండలాసకము. స. నృత్యవిశేషము, కోలాటము
దండవిష్కంభము. స. తరిగంబము
దండసరిమాటలు. దే. నిజమైనమాటలు
దండసిల్లు, దండసిలు } దే. ఇఱుకుకొను, అదుముడువడు, అణఁగు
దండాట, దండాడింపు } దే. డేగాట, ఉల్లాసము
దండాధిపతి, దండాధిపుఁడు } స. న్యాయపుఁ దీర్పరులలో ముఖ్యుఁడు, సేనాధిపతి, ముఖ్యదండనాధికారి
దండాహతము. స. మజ్జిగ, కాలశేయము
దండి. దే. ప్రతాపము, శౌర్యము, ప్రతాపవంతుఁడు, శౌర్యవంతుఁడు, సమృద్ధము, గొప్ప
దండి. స. ఒకానొకకవి, యముఁడు, ద్వారపాలకుఁడు, దండముగలవాఁడు
దండించు. స. దండనముచేయు
దండిక. స. కిన్నెర, హారమునందలి పేట

దండితుఁడు. స. దండింపఁబడినవాఁడు

దండియ. త. కిన్నెర. పీకె, తంబుఱ, పల్లకి బొంగు, త్రాసుకోల

దండియము. త. వస్త్రములు ఎండవేయుట లోనగువానికిఁ గాను అడ్డముగా కట్టెడు వెదురుకఱ్ఱ, లేక దారము, గరిడిసాధనములలో నొకవిధము

దండు. త. సేన, సమూహము

దండుఁడు. స. సూర్యుని ప్రక్కనుండు వారలలో నొకఁడు, యముఁడు

దండుగ }
దండుగు } త. రాజు బలాత్కారముగా పుచ్చుకొనెడు ధనము, అధికారి యపరాధమునకుఁగాను పుచ్చుకొనెడు ధనము, నష్టము

దండుదివియ. త. దీపపుసెమ్మె

దండుబాట. దే. రాజమార్గము

దండులంజె. త. బజారి

దండువ. త. దండుగ

దండువు. త. దండుగు

దండె. త. దండియ

దండెత్తు. దే. యుద్ధప్రయత్నముచేయు, ముట్టడించు

దండెపుఁబీఁటలు. త. గడచీల తగుల్చుటకు దండెకు నడుమ గ్రుచ్చినరంధ్రములుగల రెండుపీఁటలు

దండెము. త. దండియము

దండోరా. దే. తప్పెట వాయించుచు చేయు చాటింపు

దండ్యుఁడు. స. దండింపఁదగినవాఁడు

దంతకారుఁడు. స. ఏనుఁగు దంతములతో పనిచేయువాఁడు

దంతకాష్ఠము. స. పండ్లుతోము పుడక

దంతచ్ఛదము. స. పెదవి

దంతధావనము. స. పలుదోముట, చండ్ర చెట్టు

దంతభాగము. స. ఏనుఁగుముందటిభాగము

దంతము. స. పల్లు, కొండ నడుము, పొద రిల్లు, ఏనుఁగుదంతము

దంతశఠ. స. పులిచింత మొక్క

దంతశఠము. స. నిమ్మచెట్టు, వెలఁగచెట్టు, చింతచెట్టు, పుల్లనిది

దంతావళము. స. ఏనుఁగు

దంతి. స. ఒకచెట్టు, ఏనుఁగు, కొండ, కోఱపంటివాఁడు

దంతియ }
దంతె } దే. మిద్దెటింటికి నడ్డముగా వేసెడుపట్టె, కృషిసాధనము

దంతురము. స. ప్రక్కలణఁగినడుముపొడవైనది

దంతురితము. స. మిట్ట పండ్లుగలది, మెరక పల్లములు గలది, రోమాంచముగలది, కప్పఁబడినది, అలుకఁబడినది

దంతురుఁడు. స. మిట్టపండ్లవాఁడు

దంత్యము. స. దంతమునందు పుట్టినది

దందడి. దే. తఱచు, తఱచైనది

దందడించు. దే. తఱచగు

దందడిపెట్టు. దే. రాయిడిచేయు

దందన. త. మాయ, ఆలస్యము, జాలము

దందనకత్తియ }
దందనకత్తె } త. ఆలస్యము చేయునది

దందనకాఁడు. దే. ఆలస్యము చేయువాఁడు

దందశూకము. స. సర్పము

దందహ్యమానము. స. మండుచున్నది

దంధనము. స. శాశ్వతముకానిది

దంపకట్టు. దే. దంపనాఁగలి

దంపతులు. స. ఆలుమగలు

దంపనాఁగలి. త. అడుసున దున్నెడునాఁగలి

దంపు. దే. దంచు, దంపుడు

దంపుటెల్లు. దే. దంచునట్టియిల్లు

దంపుడు. దే. దంచేట, దంపు

దంభనము. స. మోసము చేయుట

దంభము. స. కపటము, తప్పు, డంబము, మోసము, గర్వము, దుర్మార్గము, పాపము, వజ్రాయుధము, వ్యాజము

దంభోళి. స. వజ్రాయుధము, తాతివాలు, పిడుగు

దంశకము. స. కొఱుకునది, కుక్క, అడవియీఁగ

దంశనము
దంసనము } స. కాటు, కవచము, పల్లు

దంశము. స. అడవియీఁగ, కాటు, కవచము

దంశి. స. అడవిదోమ

దంశిక. స. పటుకాఱు

దంశితము. స. కొఱుకఁబడినది, కవచము గలది, కాపాడఁబడినది, కాటు

దంశితుఁడు. స. కాటుపడ్డవాఁడు, కవచము తొడిగినవాఁడు

దంష్ట్ర. స. కోఱపల్లు

దంష్ట్రాయుధము
దంష్ట్రి } స. పంది

దక్కించే. దే. చెప్పినప్రకారము జేరపు, కాపాడు

దక్కించుకొను. దే. ప్రాప్తమైనదానిఁగఁజేసికొను

దక్కినసంప్రదాయ. దే. దక్షిణాయనము

దక్కినసంప్రరాయఁడు. త. దక్షిణదిక్కునకధిపతి, యముఁడు

దక్కినము. త. దక్షిణపుదిక్కు

దక్కు. దే. ప్రాప్తమగు, అనుభవయోగ్యమగు, అనుభవయోగ్యము

దక్కొను. దే. స్వతంత్రుఁడగు, కలుగు

దక్కోలు. దే. దక్కొనుట, స్వాధీనము కలుగుట

దక్కోలుపడు. దే. దక్కొను

దక్షత. స. నేర్పు, రక్షణము

దక్షాయ్యము. స. గద్ద

దక్షిణ. స. యజ్ఞము మొదలైనవానియందు ఋత్విజులు లోనగు వారికి నిచ్చెడు ధనము, కుడిదిక్కు

దక్షిణము. స. కుడి, కుడిదిక్కుది, నేర్పుగలది, మర్యాదగలది, నిష్కపటపాతమైనది, మనోహరమైనది

దక్షిణస్థుఁడు. స. తేరునడపువాఁడు

దక్షిణాగ్ని. స. ఒకశ్రౌతాగ్ని

దక్షిణాపథము. స. వింధ్యపర్వతము మొదలుకొని సేతువుపఱకుఁ గలదేశము

దక్షిణాయనము. స. ఉత్తరమునుండి దక్షిణమునకుఁ బోవునట్టి సూర్యగతి

దక్షిణీయుఁడు. స. దక్షిణ యీయఁదగినవాఁడు

దక్షిణుఁడు. స. అనేకనాయికలయందు సమముగా ప్రవర్తించే నాయకుఁడు, దాక్షిణ్యము కలవాఁడు, నేర్పుకలవాఁడు

దక్షిణేర్మము. స. బోయవానిచేత కుడిప్రక్క గాయముచేయఁబడిన మృగము

దక్షిణ్యుఁడు. స. దక్షిణకుఁదగినవాఁడు

దక్షుఁడు. స. ఒకబ్రహ్మ, ఒకానొకముని, నేర్పరి

దగ. త. తాపము, దప్పి

దగదగ. దే. మెఱయుట మొదలగువానియందగు ననుకరణము

దగదగమను. దే. దగదగయని ప్రకాశించు
దగర. దే. ప్రతాపము, దగు
దగరము. దే. పొటేలు. దగఱము
దగడు. దే. యుద్ధసాధనవిశేషము, ఇసుక
దగ్గఱ / డగ్గఱ } దే. సమీపము
దగ్గఱించు / డగ్గఱించు } దే. సమీపించు
దగ్గఱు / డగ్గఱు } దే. సమీపించు
దగ్గు. దే. కాసముచేయు, కాసము
దగ్ధ. స. సూర్యుఁడున్నదిక్కు
దగ్ధము. స. కాల్పఁబడినది
దగ్ధవ్యము. స. కాల్పఁదగినది
దగ్ధిక. స. మాఁడినపంటకము, మాఁడు
దఘ్నము. స. మేరను తెలియఁజేయు ఒక పదము, బంటి, కొలఁది
దచ్చెవుక. త. ఇరునాలుగు, దచ్చి
దచ్చి. దే. దచ్చెవుక, అష్టకము
దచ్చికడలు. దే. అష్టదిక్కులు
దచ్చికాళ్ళమెకము. దే. శరభము, అష్టాపదము
దటాయించు. దే. చీవాట్లుపెట్టు
దట్టడుగులు. దే. శిశువులువేయు తప్పటడుగులు
దట్టన. దే. అదలుపు, తర్జనము
దట్టపడు. దే. గట్టిపడు, తఱచగు
దట్టము. దే. పావడ, తఱచు, సమూహము. గట్టి
దట్టా. దే. సిద్దెమూతికివేసెడుమంటిమూఁత, బిరడా
దట్టి. త. దిండు, కాసె.
దట్టించు. దే అదలించు
దట్టించు. త. దట్టికట్టు
దట్టీ. త. దట్టి
దట్టుఁడు. త. దిట్టతనముగలవాఁడు
దడ. దే. వణఁకు
దడ. త. గొయ్యత్రాసు. డాళా
దడకట్టు. దే. తాఁచేనపుడు పడికట్టు
దడదడ. దే. వడిగా
దడదడమను దే. దడదడగొట్టుకొను
దడబడ. దే. ఆటోపము. ఆవేగము
దడము. దే. దట్టము
దడము. త. సేన, సమూహము
దడాలున. దే హఠాత్తుగా
దడి. దే. వెదురుచాఁప లోనగువానితో నేర్పఱచిన మఱుఁగు
దడిగ. దే. కేడెము
దడిబము. త. కలుపు, దయ్యా
దడిబియ్యము. దే. రజస్వలయైన పడుచు విషయములో జరగించు నొకతంతు
దడిమము. దే. దన్నము
దడిమము. త. పఱపు
దడియ. దే. కొండచేరువనేల
దడియఁబడు / దడియఁగఁబడు } దే. వణఁకు
దడియము / దడెము / వడ్డియము } దే. పదిసేరులయెత్తు, ఎత్తెడు
దడియు. దే. వణఁకు
దడ్డు. దే. దిగంబరియయిన
దణా. త. సేన
దణాయఁడు. త. సేనానాయకుఁడు
దణి. త. ప్రభువు
దత్తకుఁడు. స. దత్తపుత్త్రుఁడు, పెంపుడు కొడుకు

దత్తత. స. పెంపుడు, స్వీకారము

దత్తము. స. ఈయఁబడినది, పెంపుడు ఈయఁబడినది

దత్తి. స. ఈవి, దానము

దత్తు. త. స్వీకారము

దత్తుఁడు. స. స్వీకరింపఁబడినవాఁడు, కుదువ యుంచఁబడినవాఁడు, దత్తాత్రేయుఁడు

దద్దడము, దద్దళము } దే. చిన్నగుడి, పైకప్పులేని ఇంటిమిద్దె, బోడిమిద్దె

దద్దఱిల్లు, దద్దఱు, దద్దర్లు } దే. తబ్బిబ్బుపడు, భయపడు

దద్దు, దద్దురు } త. రోగవిశేషము, గోఁకుట, చీమకుట్టుట మొదలగువాని చేత నైనబొబ్బ, పొక్కు

దద్రుఘ్నము. స. తగిరిసచెట్టు

దద్రుణుఁడు. స. దద్దురోగముగలవాఁడు

దద్రువు. స. రోగవిశేషము, దద్దు

దధి. స. పెరుఁగు, మద్దిచెట్టు

దధిత్థము, దధిఫలము } స. వెలఁగచెట్టు

దధిబసము. స. మీఁగడతీసిన పెరుఁగు

దధ్యువము. స. పెరుఁగుసముద్రము

దనము. త. ఘనము

దనిమూలు. త. కొత్తిమిరివిత్తులు, ధాన్యాకము

దనియు. దే. కూడు, సంగమించు

దనివు. దే. కూడిక, సంగమము

దనుక. దే. వఱకు, పర్యంతము

దనుప, దనుకు } దే. తాఁకు, పొందు, సక్తమగు, నిప్పుఅంటుకొను

దనుజుఁడు. స. అసురుఁడు, తొలివేల్పు

దప్పము. దే. దట్టము

దప్పళము. దే. కాయగూరలువేసి పలుచగాఁ గాఁచినపులుసు

దప్పి, దప్పి } దే. నీరువట్టు, శ్రమము

దప్పిక. దే. దప్పి

దబదబ. దే. పడచుట మొదలగువాని యనుకరణధ్వని

దబము. త. తపస్సు

దబలకము. దే. మోఁకాలు దాఁచునట్టి యొకరోగము

దబ్బ. దే. నారంగవిశేషము

దబ్బ. త. దర్భ, బద్ద, వెదురుబద్ద

దబ్బకట్టు. దే. రక్తమువలెగడ్డకట్టు

దబ్బడము. దే. మూఁకుడు

దబ్బడించే. దే. మూఁకుటితోఁగాని చేతితోఁగానిమూయు, చేతులతో చేఱచు

దబ్బనము. దే. గోనెలుకుట్టు పెద్దసూది

దబ్బయుంగరము. దే. పవిత్రపు ముడివలె బంగారుతో చేసినయుంగరము

దబ్బర. దే. గిన్నె, అరివాణము

దబ్బఱ. దే. బొంకు, మోసము, విపత్తు, బొంకుకాఁడు, మోసకాఁడు, తప్పు

దబ్బఱకత్తియ. దే. దబ్బఱలాడునది

దబ్బఱకాఁడు. దే. దబ్బఱలాడువాఁడు

దబ్బఱి. దే. దబ్బఱకాఁడు, దబ్బఱకత్తియ

దబ్బవాఁడు. దే. మేదరవాఁడు

దబ్బవ్రేలు. దే. పవిత్రపువ్రేలు, అనామిక

దబ్బాటు. దే. డబ్బాటు, అకస్మాత్తుగా

దబ్బిచిప్ప. దే. తాటిచెట్టు బద్దలు చేసెడు సాధనము, కొయ్యమేకు

దబ్బిలి. దే. ధూర్తుఁడు, బాధ, కలహము

దబ్బు. దే. చెప్పు, మాట, అనృతము, మూఁకుడు

దబ్బడు. దే. మూఁక, గుబ్బడము
దబ్బున. దే. శీఘ్రముగా
దబ్బర. దే. దబ్బర, గిన్నె
దబ్బుపెట్టు. దే. మాయు
దభ్రము. స. సన్నము, సూక్ష్మము [సము
దమథము. స. క్లేశమునోర్చుసము, దండ
దమనము. స. అణఁచుట, దవనము
దమనుఁడు. స. ఒకానొకముని, శూరుఁడు,
 అణఁచువాఁడు, సారథి
దమము.స. క్లేశమునోర్చుటసము, ఇంద్రియ
 నిగ్రహము, దండోపాయము, అణఁ
 చుట, అడుసు
దమి స. అణఁచువాఁడు
దమించు } స. అణఁగఁద్రొక్కు, అణఁ
దమియించు } చు
దమితము. స. అణఁపఁబడినది, శాంతింపఁ
 బడినది
దమితుఁడు. స. అణఁపఁబడినవాఁడు, తపః
 క్లేశసహనముకలవాఁడు
దమునసుఁడు. స. అగ్నిహోత్రుఁడు
దమ్మఁడు. త. ఏమియు నెఱుఁగనివాఁడు,
 కపటములేనివాఁడు, ఎడ్డె
దమ్మము. దే. నాలుగుకాసులనాణెము
దమ్మము. త. ధర్మము
దమ్మిడి. దే. అయిదుకాసులనాణెము, ఒక
 పైస
దమ్ము. త. అడుసు, బురద
దమ్ముకొను. దే. అడుసగు
దమ్ముచేయు. దే. సస్యమూడ్చుటకు సిద్ధము
 చేయు
దమ్యము. స. మోయుటకును దున్నుటకును
 దగినవయసుగల దూడ
దయ. •స కృప, కనికరము, ప్రేమ
దయచేయు } దే. దర్శించు, ఇచ్చు,
దయసేయు } గొప్పవారిని కూర్చుం
 డుఁడు పొండు అని చెప్పు
దయాదేయము. స. దయచేఁబడసినది
దయాళుఁడు } స. కనికరముగలవాఁడు
దయాళువు }
దయిత. స. ప్రియురాలు, ఆఁడుది
దయితుఁడు. స. ప్రియుఁడు, ఇష్టుఁడు
దయివాఱు. దే. ఒప్పు, అతిశయించు,కోరిక
 సఫలమగు, పొంకపాఱు
దయ్యము. ౛. దేవుఁడు, వేలుపు, పిశాచము,
 విధి
దయ్యాలపోతు. దే. దయ్యములను పెట్టు
 వాఁడు
దయ్యు } దే. బలహీనమగు, బడలు
దయ్యు }
దర. త. వెల
దరకము. స. పిఱికితనము గలది
దరణము. స. చీల్చుట, పగులఁగొట్టుట
దరణము. దే. ఎనిమిదిడబ్బులనాణెము
దరదము. స. ఇంగిలీకము, భయంకరము
దరము. స. భయము, శంఖము, గొయ్యి
దరహాసము. స. చిఱునగవు
దరి. త. గట్టు, మేర, సమీపము, కొంచెము
దరి. స. గుహ
దరికొను. దే. మండు, కాలు, రగులు
దరికొలుపు. దే. మండఁజేయు
దరిచేరు. దే. నెఱవేర్చు, గట్టుచేరు, స్వర్గ
 మునకుఁ బోవు, మునిగియు
దరితుఁడు స. భయపడినవాఁడు
దరిద్ర. స. దరిద్రురాలు
దరిద్రత } స. దారిద్ర్యము, బీదతనము
దరిద్రాణము }

దరిద్రము. స. బీదయైనది
దరిద్రుఁడు. స. బీదవాఁడు
దరిజేసి. దే. దైన్యముగలవాఁడు, దీనుఁడు
దరిసించు. త. చూచే, కానుకగా నిచ్చే
దరిసెనము. త. గొప్పవారిని చూచుట, గొప్పవారిని చూడఁబోవునపుడు తీసికొనిపోయి యిచ్చెడు కానుక
దరువు. త. గీతవిశేషము, తాళము
దరువుచేయు. త. తాళమువేయు
దర్దుర. స. దుర్గ
దర్దురము. స. కప్ప, మబ్బు
దర్దురీకము. స. కప్ప,మబ్బు,వాద్యవిశేషము
దర్పకుఁడు. స. మన్మథుఁడు
దర్పణము. స. అద్దము
దర్పము. స. గర్వము, కస్తూరి
దర్పించే. స. గర్వించే, త్రుళ్లు
దర్పితుఁడు. స. గర్వముగలవాఁడు
దర్భ. స. కుశము
దర్భముద్రిక. స. దబ్బయుంగరము
దర్వాటుఁడు. స. గ్రామముతలారి, పోలీసు ఉద్యోగి, ద్వారపాలకుఁడు
దర్వి. స. మిళ్ళి, గరిటె, పాముయొక్క పడగ
దర్వీకరము. స. పాము
దర్శకుఁడు. స. ద్వారపాలకుఁడు,చూపెడు వాఁడు, నేర్పరి
దర్శనము. స. చూపు, కన్ను, అద్దము,బుద్ధి, తెలివి, శాస్త్రము, ధర్మము
దర్శని. స. పశువులు మొదలగునవి రాకపోకలచేత నేర్పడిన ఊరిముందటి దారి, పుంత, ఉపరథ్య

దర్శనీయము. స. చూడఁదగినది
దర్శము. స. సూర్యచంద్రుల సంగమము, అమావాస్య, చూపు, ఇష్టి
దర్శయిత. స. చూపువాఁడు
దర్శించే. స. చూచే, వీక్షించే, ఇచ్చే
దర్శితము. స. చూపఁబడినది
దర్సెనము. త. దరిసెనము
దలపము. స. ముఖత్రాణము
దలిమము. దే. సన్నము, దడిమము
దల్లు. త. జల్లు, వర్షము
దవ. దే. దుమ్ము, చెఱకుకొన
దవంత్రి. దే. అగడ్త, కందకము
దవగడు. దే. ఎండాకు
దవనము. త. వాసనగల మూలికావిశేషము
దవము. స. కార్చిచ్చు, అడవి, ఆఁకలి యొక్కగాని జ్వరముయొక్కగాని తీవ్రత
దవసము. దే. ధాన్యము
దవానలము. స. వనవహ్ని, గొప్పమంట
దవిష్ఠము } స.మిక్కిలి దవ్వైనది
దవీయము }
దవ్వ. దే. మ్రానినడిమి మెత్తనిభాగము, చెఱకుకొన
దవ్వు. త. దూరము
దవ్వులవారు. దే. దూరమందున్నవారు
దశ. స. అవస్థ,వర్తి,ప్రభుత్వము, అదృష్టము, వస్త్రపుబద్దె, జీవితకాలము, బాల్యాదికాలము, స్థితి, మనస్సు, గ్రహస్థితి
దశకంఠుఁడు. స. రావణుఁడు
దశకము } స. పది
దశము }
దశనము. స. కవచము, పల్లు

దాఁగర. దే. ఎండుపుఁడట్ట, ప్రసేవకము

దాఁగిలిమూఁతలు. దే. బాలక్రీడావిశేషము, గుప్తక్రీడ

దాఁగు. దే. మఱుఁగుపడు, తిరోహితమగు

దాఁగురించు. దే. దాఁచు, వంచించు, డాఁగురించు

దాఁగురింత. దే. దాఁగురించుట

దాఁగురింతలు. దే. దాఁగురుమూఁతలు

దాఁచు. దే. దాఁగఁజేయు

దాఁటడుగుపరువడి / దాఁటడుగుమొన } దే. మల్లబంధవిశేషము

దాఁటు. దే. లంఘించు, తరించు, ఉల్లంఘించు, లంఘనము

దాఁటు. త. సమూహము

దాఁటుకట్టు. త. గుంపుకూడు

దాఁటుకొను. దే. లంఘించు

దాఁపన. దే. దాఁచుట

దాఁపరము. దే. దొంగిలించుట, మోసము

దాఁపరించు. దే. దొంగిలించు

దాఁపరీఁడు. దే. దొంగ

దాఁపఱికము. దే దాఁపురము, గోపనము

దాఁపు. దే. దాఁచు

దాఁపుడు. దే. దాఁచుట, గోపనము

దాఁపురము. దే. మఱుఁగుపుచ్చుట

దాక. దే. వెడలుపునోరుగలఅటిక, బోగిణి

దాక. త. ద్రాక్ష

దాకలి. దే. లోహములను కాఁచి సాఁగఁగొట్టునపుడు ఊఁతగా క్రిందనుంచెడు ఇనుపదిమ్మ లోనగునవి, నిఘాతిక, దాగలి

దాకల్లు. దే. బండికంటికడకమ్మి, నేమి

దాకొను. దే. సమీపించు

దాక్షాయణి. స. పార్వతి, అశ్విన్యాది నక్షత్రము, భూమి

దాక్షాయ్యము. స. గద్ద

దాక్షిణాత్యులు. స. దక్షిణదేశస్థులు

దాక్షిణ్యము. స. మొగమోటము, మర్యాద, నీతి, దయ, దక్షిణభావము, ఏకమత్యము, నేర్పు

దాక్షిణ్యుఁడు / దక్షిణ్యుఁడు } స. దక్షిణకుతగినవాఁడు

దాక్ష్యము. స. నేర్పు, శక్తి, అర్హత, మర్యాద

దాగలి. దే. దాకలి

దాడి. త. దండెత్తిపోవుట, దండయాత్ర, సేన

దాడికాఁడు. త. వేగులవాఁడు

దాడిచేయు. త. దండెత్తు

దాడినిమ్మ. త. దానిమ్మ

దాడిమపుష్పకము. స. ములుమోదుగచెట్టు

దాడిమము / దాడింబము } స. దానిమ్మ, ఏలకిచెట్టు

దాడిమ్మ. త. దానిమ్మ

దాడియాడు. దే. మార్కొను

దాఢ. స. కోరపల్లు సమూహము

దాణ. త. ఉలవలులోనగు గుఱ్ఱము నాహారము

దాణము. దే. సుంకము, శుల్కము

దాత. స. ఇచ్చువాఁడు

దాతవ్యము. స. ఇయ్యఁదగినది

దాతికఱ్ఱ. దే. చెక్కడుకొయ్యకు ఊఁతగా క్రిందనుంచుకొనెడిబల్ల చెక్కలోనగునది, దాయి, ఉద్ఘనము

దాతృత్వము. స. ఈవి, ఔదార్యము

దాత్యూహము. స. కూకురుగుండఁగిపిట్ట, వానకోయిల, భరతపక్షి

దాత్రము. స. కొడవలి

దాదాపు. దే. కొంచెమెచ్చుతక్కువ

దాది } త. పాలిచ్చిపెంచే స్త్రీ, కని
దాదిలి } కత్తె

దాదుంగ. దే. వడ్లవాఁడుచెక్కుకత్తికుసా
సానుగా నుంచే దుంగ

దాధికుఁడు. స. పెరుఁగమ్మువాఁడు

దానకము. స. కొద్దిబహుమానము

దానము. స. ఈవి, ఏనుఁగుయొక్క కపోల
మదము, ఛేదనము, చేతురుపాయము
లలో నొకటి, బహుమానము

దానవారి. స. దేవత

దానవుఁడు. స. రాక్షసుఁడు

దానశౌండుఁడు. స. మిక్కిలియీవికాఁడు

దాని. స. ఏనుఁగు

దానిమ్మ. త. దాడిమము [మానము

దానీయము. స. ఇయ్యఁదగినది, బహు

దానులు. స. దానము చేయువారు

దాపనము. స. దండుగ గొనుట,ఇప్పించేట

దాపరము. దే. ప్రాప్తి

దాపరించు. దే. ప్రాప్తించు

దాపల } దే. ఎడమభాగము
డాపల }

దాపలించు } దే. ప్రదక్షిణమగు
డాపలించు }

దాపించు. దే. సమీపించు

దాపితము. స. ఇప్పింపఁబడినది, దండుగ
విధింపఁబడినది [సాధితుఁడు

దాపితుఁడు. స. దండుగ గొనఁబడినవాఁడు,

దాపు. దే. సమీపము, భయము

దాపురమగు. దే. ప్రాప్తించు

దాపురము. దే. ప్రాప్తి

దాప్యము. స. దండుగ గొనఁదగినది

దామని. స. దామెనత్రాడు [రము

దామము. స. పశువులఁగట్టెడుమలుపు, హా

దామెన. దే. ఉరిత్రాడు, మండలాకార
కష్టము [త్రాడు

దామెన. త. పెక్కు పలుపులుగల నిడివి

దామోదరుఁడు. స. విష్ణువు

దాయ. దే. శత్రువు, జ్ఞాతి

దాయఁగట్టు. దే. పాలుపిండునపుడు ఆవు
కాళ్లను కట్టు

దాయకుఁడు. స. ఇచ్చువాఁడు

దాయము. దే. పాచికలు మొదలైనవాని
యందలి పందెము, గవ్వలాట, విపత్తు

దాయము. స. పంచుకొనఁదగిన తండ్రిసొ
త్తు, ఈవి, అరణము, కట్నము, ఉల్ల
కుట్టుమాట, భిక్షము, బహుమానము,
భాగము, నష్టము, తావు

దాయాదుఁడు. స. జ్ఞాతి, పుత్త్రుఁడు

దాలి. దే. దాకలి

దాయి. స. ఇచ్చువాఁడు

దాయు } దే. సమీపించు
డాయు }

దార. త. సీటిచాలు, దానము, క్రమము,
కత్తియంచు [డ్లాము

దార. స. అగ్నిసాక్షిగా పెండ్లాడిన పెం

దారకము. స. బద్దలు చేయునట్టిది

దారకాచార్యుఁడు. స. బడిపంతులు

దారకుఁడు. స. బాలకుఁడు, కృష్ణునిసారథి,

దారణ. త. వెల [చీల్చువాఁడు

దారణము. స. చీల్చుట [ఇంగువ

దారదము. స. విషభేదము, పాదరసము,

దారపోయు. దే. మంత్రపూర్వకముగా యిచ్చు, పోఁగొట్టుకొను
దారబంధము. త. ద్వారబంధము
దారము. స. రంధ్రము, పగులు, మన్నుఁ బడినపొలము
దారము. దే. నూలిత్రాఁడు
దారవము. స. కొయ్యతోఁ జేయఁబడినది
దారి. త. మార్గము, ధరించువాఁడు
దారించు. స. చీల్చు
దారిక. స. బిడ్డ, పగులుట
దారికొట్టు. దే. మార్గములోఁ దోఁచుకొను
దారితము. స. చీల్పఁబడినది
దారిద్ర్యము. స. బీదతనము
దారిబడి. దే. మార్గమందు సహాయముగా వచ్చువాఁడు
దారుకీటము. స. మ్రానుతొలుచు పురుగు
దారుణము. స. భయానకరసము, భయంకరము, కఠినము
దారుణ్యము. స. కఠినము
దారున. దే. తటాలున [ఇత్తడి
దారువు. స. కొయ్య, దేవదారువుచెట్టు,
దారుహరిద్ర. స. మ్రానిపసుపు
దారుహస్తకము. స. కొయ్యతెడ్డు
దార్ఢ్యము. స. దిటవు
దార్వాఘాటము. స. వడ్రంగిపిట్ట
దార్వి. స. మ్రానిపసుపు, చెండచెట్టు
దార్వికా. స. చెండచెట్టు, రసాంజనము ఎద్దు నాలుకచెట్టు [బడినది
దార్ష్టాంతికము. స. దృష్టాంతముతోఁ జెప్పఁ
దాలనము. స. పంటినొప్పి

దాలి. దే. పాలుకాఁచుచోట లోనగువానికిఁ జేర్చిన పిడకలప్రోగు
దావ. దే. తగవు, వ్యాజ్యము
దావంతము. దే. దుఃఖము
దావము. స. అడవి, కారుచిచ్చు
దావరడంగి. దే. దేవతాళవృక్షము
దావరము. దే. దొంగతనము
దావరి. దే. వీరుఁడు
దావరీఁడు. దే. వీరుఁడు
దావళి. దే. మడికిఁధరించుకొనుకంబళివస్త్రము
దావానలము. స. వనవహ్ని, గొప్పమంట
దావికము. స. దేవికానదియందుఁబుట్టినది
దాశపురము. స. కయివడిముస్తె
దాశరథి. స. రాముఁడు
దాశార్హుఁడు. స. హరి
దాశుఁడు. స. పల్లెవాఁడు, సేవకుఁడు
దాశేరుఁడు. స. పల్లెవాఁడు, పల్లెవాని కొడుకు [గర్వము
దాష్టికము. స. దౌష్ట్యము, అహంభావము,
దాసనము. దే. దాసనచెట్టు
దాసరయ్య. త. తాఁబేలు
దాసరి. త. విష్ణుసేవకుఁడైన శూద్రుఁడు, భిక్ష మెత్తుకొని జీవించెడు విష్ణుభక్తుఁడు
దాసరికొయ్య. దే. మీనభేదము
దాసరిగాఁడు. దే. తాఁబేలు
దాసరిపాము. దే. సర్పవిశేషము
దాసి. స. వెలకుఁగొన్న పనికత్తె, నల్లగోరంటమొక్క, పరిచారిక, పల్లెది, శూద్రునిభార్య, వెశ్య

దాసుఁడు. స. వెలకుఁగొన్న పనివాఁడు, భృత్యుఁడు, శూద్రుఁడు, జ్ఞాని. చేపలు పట్టువాఁడు, కిరాతుఁడు, దాన పాత్రుఁడు

దాసేయుఁడు. స. దాసికి పుట్టినవాఁడు

దాసేరుఁడు. స దాసీపుత్రుఁడు, శూద్రుఁడు, పల్లెవాఁడు

దాస్యము. స. సేవ, పని

దాహకుఁడు స. కాల్చువాఁడు, అగ్ని

దాహము. స. కాలుట, దప్పి, ఆశ

దాహరి. త. దాసరి

దాహ్యము. స. కాల్పఁదగినది

దాళా. త. పక్షియొక్క హెచ్చు లెక్క

దాళా. దే. త్రాసుచిప్పలలోనుండుభేదము, పడికట్టుంట

దాళి. స. సెనగలు మొదలగువానిపప్పు

దాళిమ్మ. త. దాడిమ్మ

దాళీశుఁడు. దే. కార్యకర్త [రంగు

దాళు. దే. వర్ణలేశము, కొంచెముగనుండు

దాళువ. ద. దౌడ

దాళువా. దే. శరత్కాలము మొదలుకొని నీటియూసరానుపండెడిపంట

ది

ది. దే. సంబంధమును తెలుపును

దింకలు దే. మల్లవిద్యావిశేషము

దించే. దే. దిగఁజేయు

దింటెన. దే. గిరికర్ణివృక్షము

దిండీఁడు. దే. కాసెకట్టినవాఁడు

ండు. దే. నిడుపాటిగుండ్రపుతలగడ, నిడుపాటి గుండ్రపు తలగడవలెచెక్కఁ

బడిన గొయ్యి. [illegible] గుమ్మొయ్యి. [illegible] క్రిందు

[illegible]. దే. [illegible]

[illegible]

[illegible]. దే. [illegible]

దింప్రలుగోష్ఠ. దే [illegible]

దిక్కుమోసములు / దిక్కుమోసములు } [illegible] దిక్కులేకుండ గాపాడువాడు

దిక్కు. స. దిశ. శరణము

దిక్ప్రదర్శనము. స. దారిమార్పు, సూచనగా చెప్పుట

దిగ. దే. [illegible] దిగుశబ్దమునకు ఆదేశముగావచ్చు రూపము

దిగంతము. స. ఆకాశమువ్రాలినట్లు కనుపడు చున్నదిక్కుయొక్క చివర [వాఁడు

దిగంబరుఁడు స. శివుఁడు, దసమొల

దిగఁజేయు. దే. దిగఁదుడుచు

దిగఁదుడుచు. దే. దృష్టిదోషముపోవుటకై ఉప్పు మిరపకాయలు మొదలగువానిని చుట్టివేయు

దిగఁదుడుపు. దే. దిగఁదుడుచుట

దిగఁద్రావు. దే. దిగు, విడుచు

దిగఁబడు. దే. దిగు, అడఁగు, జారు. క్రుంగు

దిగఁబెట్టు. దే. విడిచిపెట్టు

దిగదిగ. దే. ప్రకాశార్థము, అనుకరణము

దిగనాడు / దిగవిడుచు } దే. విడుచు

దిగనన. దే. దిగువగా, తక్కువ

దిగు. దే. మీఁదనుండి క్రిందికివచ్చు, దిగు
మఱియగు. దిగఁబడు, ప్రయాణమై
పోవునపుడు దారిలో విడియు
దిగుచు. దే. దించు
దిగుడు. దే. ఆనతము, తక్కువ
దిగువల. దే. క్రిందిభాగము [చేట
దిగుమతి. దే. ఓడలోనుండి సరకులను దిం
దిగులు. దే. గుండెయదురు, భయము
దిగులుపడు. దే. దిగులొందు
దిగులుపాటు. దే. దిగులుపడుట
దిగువ. దే. క్రింద, క్రిందైనది
దిగువాటు. దే. దిగువ
దిగువాయి. దే. తక్కువ [కాఱు
దిగువాఱు. దే. మీఁదనుండి క్రిందికిపడు,
దిగ్గజము. స. దిక్కునందుండెడి యేనుఁగు
దిగ్గన. దే. తటాలున
దిగ్గనాడు. దే. దిగనాడు
దిగ్గియ. త. నడబావి
దిగ్గు. దే. భయమునందగుననుకరణము, దిగు
దిగ్గుడు. దే. దిగుడు
దిగ్గున. దే దిగ్గన [దిగ్గురను
దిగ్గురను. దే. భయముచేత హృదయము
దిగ్గోలు. దే. కోయుపైరునకుముందుపైరు
దిగ్దేశము. స. దూరదేశము
దిగ్ధము. స. విషము పూసిన బాణము,
పూయఁబడినది
దిగ్బంధము. స. మంత్రముచేత కట్టెడు
దిక్కులకట్టు, సాలెపురుగు
దిగ్భ్రమము. స. దిక్కులతబ్బిబ్బు, భ్రమము
దిగ్విజయము. స. భూలోకము నంతయు
జయించుట

దిగ్విభాగము } స. దిక్సూచకయంత్రము
దిఙ్ముఖము } లోని ముల్లు మొన
దిఙ్మోహము. స. దిక్కులు తెలియకపోవుట
దిచ్చేరి. త. వ్యభిచారిణి
దిచ్చుమొగము. దే. అదృశ్యము
దిట. త. దార్ఢ్యము, శక్తి
దిటమరి. దే. ప్రౌఢ, ప్రౌఢుఁడు
దిటము. త. ధైర్యము, దృఢము
దిటవరి. దే. ధీరుఁడు, దిట్టరి
దిటవు. త. దార్ఢ్యము, దృఢము
దిట్ట. త. దార్ఢ్యము, శక్తి, దార్ఢ్యముగల
వాఁడు, ధైర్యముగలవాఁడు, సామర్థ్య
ము గలవాఁడు
దిట్టఁడు. త. ధైర్యముగలవాఁడు
దిట్టకూళ. దే. దుర్మార్గుఁడు
దిట్టపడు. దే. తగు, క్రమపడు, దృఢపడు
దిట్టము. త. నిర్ణయము, చిక్కఁబట్టు, గట్టి
దిట్టముచేయు. దే. ఏర్పాటుచేయు
దిడ్డి దే. గవనిమొదలగువాని ప్రక్కనుండు
చిన్నవాకిలి, చిన్నవాకిలి
దితము. స. నఱకఁబడినది
దితి. స. అసురులతల్లి, నఱకుడు
దితిసుతుఁడు. స. దితికొడుకు, దైత్యుఁడు
దిత్స. స. ఇయ్యవలెనను నిచ్చ
దిద్దు. దే. శిక్షించు, సవరించు, సింగారించు,
చేకఁబెట్టు, నేర్పు
దిద్దుగడ
దిద్దుడు
దిద్దుపాటు } దే. సవరించుట, శిక్షించుట
దిద్దుబడి

దిదృక్ష. స. చూడనిచ్ఛ
దిదృక్షువు. స. చూడనిచ్ఛకలవాఁడు
దిధక్ష. స. కాలుపనిచ్ఛ
దిధక్షువు. స. కాలుప నిచ్ఛకలవాఁడు
దిధిషువు. స. మాఱుమనువైనది, మాఱుమనువు దానిమగఁడు
దిధీర్ష. స. కాపాడవలెనను నిచ్ఛ
దినకరుఁడు. స. సూర్యుఁడు
దినచర్య. స. ప్రతిదినము జరుగు సంగతులను వ్రాసియుంచుకొనెడి పుస్తకము
దినబత్తెము. గ్రా. దినదినము నిచ్చెడు బత్తెము
దినమణి. స. సూర్యుఁడు
దినము. స. దివసము, పగలు
దినవారము. దే. ఉత్తరక్రియలు
దినవెచ్చము. గ్రా. దినదినము జరిగెడు వెచ్చము
దినసరి. దే. సస్యవిశేషము
దినసరులు. దే. ధాన్యవిశేషము
దినాంతము. స. సాయంకాలము, మాపు
దినారి. త. పైఁడిటంకము. దీనారము
దినుసు / దినుస్సు } దే. వస్తువు, ప్రకారము
దిన్న. దే. వృక్షవిశేషము
దిబదిబ. దే. అనుకరణము
దిబ్బ. త. ఉన్నతభూమి, కుప్ప
దిబ్బడము. దే. మూఁకుడు, దబ్బడము
దిబ్బెడ. త. కొంచెముచెవుడు
దిబ్బెము. త. దీపము
దిమిదిమి. దే. మద్దెలమ్రోఁతయందగు ననుకరణము
దిమ్మ. త. దిబ్బ, భ్రమము
దిమ్మరి. త. భ్రమకలవాఁడు, భ్రమకలది, మత్తు కలవాఁడు, మత్తుకలది

దిమ్మరించు. దే. క్రమ్మరించు
దిమ్మరీఁడు. త. మత్తుకలవాఁడు
దిమ్మస. దే. నేలచేయుదు
దిమ్ము. దే. సమూహము, వర్గము
దిమ్ము. త. భ్రమము, మత్తు
దిమ్ముకట్టు. దే. భ్రమగొను, మత్తుగొను
దిమ్మె. దే. తామరపువ్వులోని దుద్దు, గొయ్యి బిరడ, రాళ్లఁగొట్టఁగువానితో నేర్పఱచిన చిన్నమిట్ట
దిమ్మెస. దే తాపీపనివాని ఒకపనిముట్టు
దిరదిర / దిర్దిర } దే. తిరుగుటయందగు ననుకరణము
దిరిసెనము / దిరిసెను } త. శిరీషవృక్షము
దివటీ / దివ్వటీ } త. ఇనుపకమ్మికి గుడ్డలు చుట్టి ముట్టించెడు దివియ
దివము. స. ఆకాశము, స్వర్గము, పగలు
దివసము. స. దినము, పగలు
దివసముఖము. స. వేకువ
దివసములుచేయు / దివసముపెట్టు } దే. దినవారములు చేయు
దివస్పతి. స. ఇంద్రుఁడు
దివాంధము. స. గుడ్లగూబ
దివాకరుఁడు. స. సూర్యుఁడు. పగటివేల్పు
దివాకీర్తి. స. మంగలవాఁడు, మాలవాఁడు
దివాణము. త. రాజుకొలువుకూటము, కొలువుకూటము
దివాతనము. స. దినసంబంధమైనది
దివాభీతము. స. గుడ్లగూబ, కలువకొలను
దివాభీతి. స. నిర్నిమిత్తముగా భయపడువాఁడు

దివాభీతుఁడు. స. చోరుఁడు, దొంగ

దివి. స. ఆకాశము, స్వర్గము, పాలపిట్ట

దివిజాధిపుఁడు. స. ఇంద్రుఁడు

దివిజుఁడు. స. దేవత

దివిదారికొమ్ము. దే. రెండుఇత్తడికొమ్ములకు ఇరుప్రక్క మొనలుంగా జతపఱచి యేర్పఱచిన మల్లసాధనవిశేషము

దివియ
దివె } త. దీపము, దివిటీ

దివియకంబము. త. దీపస్తంభము

దివియకోల. దే. దివటీ

దివిషదుఁడు. స. దేవత

దివు. దే. దిగు

దివెకంబము. త. దీపస్తంభము

దివెదారికొమ్ము. దే. దాసరులదీపస్తంభము

దివౌకసము
దివోకసము } స. పక్షి, చాతకపక్షి

దివౌకసుఁడు
దివోకసుఁడు } స. వేల్పు

దివ్య. త. దివియ

దివ్య. స. ఉసిరికచెట్టు

దివ్యచక్షువు. స. సుగంధవిశేషము, జ్ఞానదృష్టికలవాఁడు, మంచి కన్నులుగలవాఁడు, గ్రుడ్డివాఁడు

దివ్యము. స. మహావ్యవహారములయందు జయింపఁజేసినసత్యము, బాస, లవంగము, ఉత్పాతవిశేషము, దివియందుఁ బుట్టినది, ఒప్పునది, శ్రేష్ఠమైనది, ఆశ్చర్యకరమైనది, సాంబ్రాణి, ఆకాశము, చందనము

దివ్వాఱుపుఁబుర్వు. దే. దీపమునార్పునట్టియొకానొకపురుగు

దివ్యులు. స. దేవతలు, తత్త్వవేత్తలు

దివ్యోదకము. స. వాననీళ్లు

దివ్యోపపాదుకుఁడు. స. అయోని సంభవులగు దేవాదులు

దివ్వటీ
దివ్వటి } త. కరదీపిక, దివటీ

దివ్వియ
దివ్వె } త. దీపము, దివటీ

దివ్వియకంబము
దివ్వెకంబము } త. దీపస్తంభము

దివ్వు. దే. ఈడ్చు, లాగు, తీసివేయు

దివ్వెకోల
దివ్వెనకోల } దే. దివటీ

దివ్వెయార్పు. దే. శలభము [గూఁడు

దివ్వెసుడి. దే. గోడయందు దీపము పెట్టు

దిశ. స. దిక్కు, ఆశ

దిశ్యము. స. దిక్కునందుఁ బుట్టినది

దిష్టము. స. భాగ్యము, సమయము, ఉపదేశింపఁబడినది

దిష్టాంతము. స. మరణము

దిష్ణువు. స. ఇచ్చువాఁడు, దాత

దిసంతడుచు. దే. దూఱు, నిందించు

దిసంతు. దే. దూఱు, నింద

దిసంతుకొట్టు
దిసంతులుకొట్టు } దే. నిందించు

దిసమొల
దిస్సమొల } దే. వస్త్రహీనమైనమొల

దిసమొలవాఁడు
దిస్సమొలవాఁడు } దే. వస్త్రహీనమైన మొలగల వాఁడు, దిగంబరుఁడు

దిసమొలవేల్పు
దిస్సమొలవేల్పు } దే. శివుఁడు, కాలభైరవుఁడు

దిస్స. దే. పాము బుసకొట్టుటయందగు ధ్వన్యనుకరణము

దీ

దీ. దే. ఛీ, కలతో పాడుచేట
దీసు. దే. డీసు, ప్రేరేపణ
దీకొను. దే. ఢీకొను, ఎదుర్కొను
దీకోలు. దే. డీకోలు, ఢీకొనుట
దీక్ష. స. యజ్ఞాదిక్రియారంభమునందు అనుష్ఠింపఁ బూనుకొనెడు ఆచారనియమము, వ్రతాదులయందు నియమమును బూనుకొనుట [వాఁడు
దీక్షాగురుఁడు. స. తత్త్వోపదేశము చేయు
దీక్షించు. స. దీక్ష వహించు
దీక్షితుఁడు. స. సోమయాగలయజ్ఞమునందు దీక్ష వహించినవాఁడు
దీటు. దే. సరిచేయు,సరి,సవరించు,సమానము
దీటుకట్టు, దీటుకొను } దే. నిందుకొను, సవరించు, సరిపోలు
దీదివి. స. అన్నము. బృహస్పతి
దీధితి, దితి } స. కిరణము, వెలుఁగు
దీన. స ఎలుక, దీనురాలు
దీనలోచనము. స. పిల్లి [మోహరీ
దీనారము. స. వైఁడిటంకము, బంగారు
దీనుఁడు. స. దరిద్రుఁడు,దర్పముడిగినవాఁడు, భయపడినవాఁడు
దీపకము. స. ఒక అలంకారము, ఓమము, దీపము, వెలిఁగించునది
దీపధ్వజము. స. దీపస్తంభము
దీపనము. స. వెలిఁగించుట, ప్రకాశింపఁజేయుట, దీపనమును పుష్టిని కలుఁగఁజేయు మందు, రగులుట

దీపనీయము. స. ఆఁకలి పుట్టించునది, జీర్ణకారియగు మందు
దీపము. స. దివిటీ, దీగె, దివ్వె
దీపవర్తి. స. దీపపువత్తి
దీపవృక్షము. స. దీపస్తంభము
దీపారాధనము. స. దీపమును వెలిఁగించి విగ్రహములకు చూపించుట [పండుగ
దీపావళి. స. నరకచతుర్దశి మరునాఁటి పండుగ
దీపించు. స. ప్రకాశించు
దీపిక. స. దీపము
దీప్తము. స. ప్రకాశమానమైనది, మండినది, వెలిఁగెడది
దీప్తి. స. కాంతి
దీప్యకము. స. ఓమము, వెనుదిచెట్టు
దీప్యము. స. ఓమము
దీమము. త. పశుపక్షులంబట్టుటకుఁ బెంచిన సజాతీయపశుపక్షులు, ఇల్లు
దీమసము. దే. ధైర్యము, ఉపాయము
దీము. త. దీమము
దీర్ఘకోశిక. స. ఏనుఁగుజెలగ
దీర్ఘగ్రీవము. స. ఒంటె
దీర్ఘజంఘము. స. బెగ్గురుపక్షి, నిడుపాటి పిక్కలుగలది
దీర్ఘజిహ్వము. స. పాము
దీర్ఘతరువు. స. తాటిచెట్టు
దీర్ఘదర్శి. స పెద్దాలోచనుఁడు, గద్ద, దూరపు యోచనగలవాఁడు
దీర్ఘదేహి. స. పందికొక్కు
దీర్ఘనిద్ర. స. మరణము
దీర్ఘపత్త్రము. స. తెల్లగలిజేరు

దీర్ఘపాదము. స. కొంగ
దీర్ఘపృష్ఠము. స. పాము
దీర్ఘము. స. నిడుద, ఆయతము, ఆకారము యొక్క గుఱుతు
దీర్ఘరతము. స. కుక్క
దీర్ఘరదము. స. పంది
దీర్ఘవృంతము. స. దుండిగపుచెట్టు
దీర్ఘసూత్రుఁడు. స. చిరక్రియుఁడు, విచారించి మెల్లగా కార్యము చేయువాఁడు
దీర్ఘాయువు. స. కాకి, మార్కండేయుఁడు, బూరుగుచెట్టు, పెక్కేండ్లుబ్రతుకువాఁ[డు
దీర్ఘిక. స. డిగ్గియ
దీర్ణము. స. చీల్పఁబడినది, భయపడినది
దీలు } దే. డిల్లపడు, డిల్లము, కృశించినది
డీలు }
దీలుపడు. దే. డీలుపడు, సొమ్మసిల్లు
దీవన. దే. ఆశీర్వాదము
దీవనఁబ్రాలు. దే. అక్షతలు, మంత్రాక్షతలు
దీవనము. స. పాచికలతో నాడుట
దీవసము. దే. ధైర్యము
దీవి. త. నీటినడిమిదిబ్బ, ద్వీపము
దీవించు. దే. ఆశీర్వదించు
దీవియ } దే. దివ్వె, దీపము
దీవె }
దీవియకంబము. దే. దీపస్తంభము
దీవెన. దే. దీవన
దీవెనకోల. దే. నమస్కారము

దు

దుంకము. దే. రంధ్రము
దుంగము. దే. మ్రానిమొద్దు
దుండగము. త. దౌష్ట్యము, కీడు
దుండఱికము. త. దుండగము
దుండి. దే. దొరసాని
దుండిగము. త. పెనుమ్రాను, మండూకపర్ణి యనుచెట్టు
దుండుబలి. దే. సోమరి
దుంత. దే. దున్న, మహిషము
దుంతరవుతు. దే. యముఁడు
దుందిలము } త. దుండిగపుచెట్టు
దుందుకము }
దుందుభి. స. పాచికయందలి యిత్తిగ, భేరి, వరుణుఁడు, ఒకసంవత్సరము, ఒకానొక రాక్షసుఁడు
దుంపము. దే. చక్రాకారపు దివటీ
దుందుఱు. దే. జోంజోఱు, చింపిఱి
దుంప. దే. గడ్డ, నాఁగేటిగొడగ
దుంపబచ్చలి. దే. ఉపోదకి
దుంపనాశనము. దే. మొదలంట నశించుట
దుంపరాష్ట్రము. దే. రాస్నావిశేషము
దుంబొడి. దే. మెంతి జిలకఱచేర్చి చేసిన నున్ననికూరపిండి
దుఃఖపడు. దే. నొగులు
దుఃఖపాటు. దే. దుఃఖపడుట
దుఃఖపెట్టు. దే. దుఃఖపఱచు
దుఃఖము. స. బాధ, నొగులు, వ్యసనము
దుఃఖాయమానము. స. దుఃఖము నొందుచున్నది
దుఃఖించు. స. దుఃఖపడు
దుకాణము. దే. అంగడి
దుకూలము. స. తెల్లవస్త్రము, సన్నవస్త్రము

దుక్కి. దే. దున్నుట, కృషి
దుక్కిటెద్దు. దే. దున్నుట కుపయోగించెడి
దుక్కిముచ్చు. దే. దమర [illegible]
దుక్కివాలు. దే. [illegible]
దుక్కివాలువాలుపు. దే. బలరాముడు
దుగ. త. రెండు, ద్వయము [illegible]
దుగమొగములపులుగు. దే. [illegible]
దుగమొగముల వేల్పు. దే. అగ్ని
దుగియుడు. త. బ్రహ్మ
దుగుణము. త. దుగ, రెండింతలు, ద్విగుణము
దుగులము. దే. వరహాలో సవిమూలవ భాగము

దుగ్గ
దుగ్గి } త. కాళి, పార్వతి

దుగ్గు. దే. చెడిపోయినగడ్డి
దుగ్ధ. దే. అసూయ, కోపము, బాధ
దుగ్ధము. స. పాలు, పిదుకబడినది
దుగ్ధిక. స. చిలుపాలమొక్క
దుట్టుపు. దే. జోట్టుపుమొక్క, అజశృంగి యను చెట్టు
దుడిదుడి దే. గునగున
దుడుకడు. త. దుష్టుడు
దుడుకు. త దౌష్ట్యము, ఉద్ధతి, దుష్టము, ఉద్ధతము, ఉద్ధతుడు, ఉద్ధతురాలు
దుడ్డు. దే. డబ్బు
దుడ్డు. త. లావుకఱ్ఱ, గద, దండము

దుడ్డుగఱ్ఱ
దుడ్డుగోల } దే. లావుకఱ్ఱ

దుడ్డె. దే. బాలకుడు, ధూర్తుడు, ధూర్తురాలు
దుత్త. దే చిన్నమూతికుండ, చిన్నబుంగ
దుత్తాయి. దే. కుఱుచేఅరచేట్ట
దుత్తూరము దే. కపటము
దుత్తూరకము. స. [illegible]
దుద్దు. దే. [illegible], బాలా[illegible] [illegible], అ[illegible]ము
దుద్దులు దే. [illegible]
దు[illegible]. దే [illegible]
దు[illegible]. స. [illegible]
దుధ. దే. [illegible]
దుధుర. దే [illegible]

దు[illegible]దారి
దునేదారి } స. [illegible] [illegible]ము, [illegible]

దున్న
దున్నపోతు } దే. మహిషము, పురుష [illegible]

దున్ను. దే. [illegible], కృషిచేయు

దుప్పటము
దుప్పటా } దే. [illegible] పాటి వెడల్పు వ[illegible]

దుప్పటి
దుప్పటీ } దే. [illegible]ము, [illegible] [illegible]ము, [illegible]

దుప్పి. దే. జింక. మృగము
దుబ్బు. దే. [illegible], [illegible]
దుబ్బు. దే. [illegible] గుంపు, తృణ స్తంబము
దుమ[illegible]. త. అరిష్టసూచకమైననక్షత్ర విశేషము, ధూమకేతువు
దుమదుమ. దే మిక్కిలి[illegible], కోపము
దుమదుమలాడు. దే [illegible]
దుమారము. దే. దుమ్ము
దుమాలు. దే. సమూలము
దుము దే. దుమ్ము
దుముకు. దే. ఉఱుకు, గంతులువేయు,గంతు
దుముకులాడు. దే. గంతులు వేయు
దుముక్కు. దే. ఉఱుకుట యందగు నను కరణధ్వని
దుముదారు. దే. దండు

దుముదారుగ. దే. గుంపుగ
దుముదుములాడు. దే. దుమ్మురేఁగు, నిప్పులు రేఁగు, దుమదుమలాడు
దుమ్మాడు. దే. దుమ్ములోనాడు. బుక్కా మొదలగు చూర్ణమును పైచల్లుకొను
దుమ్ము. దే. దుమారము, ధూళి, ఎముక
దుమ్ములగొండి. దే. మృగవిశేషము, కొర్నవగండు
దుయుముడి. దే. దూముడి
దుయ్యు. దే. దూయు, పాఱు, బాణము నాటివెడలు, తీయు, ఆకులనూడఁదీయు
దురంతము. స. అంతములేనిది
దురటిల్లు. దే. దురపిల్లు
దురతిక్రమము. స. అతిక్రమింపఁగూడనిది
దురత్యయము. స. చేటులేనిది
దురద. దే. జిల, కసరు
దురదకంద. దే. కసరుగలకంద
దురదగొండి } దే. మాలగొండి
దురదగోవెల }
దురదుర. త. శీఘ్రముగా
దురదృష్టము. స. దౌర్భాగ్యము, అదృష్టము లేమి, ఆపద
దురదృష్టుఁడు. స. దౌర్భాగ్యుఁడు
దురధిగమము. స. కష్టముచేత పొందఁదగినది, కష్టముచేత చదువఁదగినది
దురధ్వము. స. చెడ్డత్రోవ
దురపిల్లు. దే. శోకించు, తపించు, కలఁగు
దురభిగ్రహము. స. ఉత్తరేనుమొక్క, గ్రహింపఁగూడనిది
దురభిమానము. స. గర్వము
దురభ్యాసము. స. చెడ్డవాడుక
దురము. త. యుద్ధము, వేగము
దురవస్థ. స. సంకటస్థితి
దురవాపము. స. పొందఁగూడనిది
దురా } దే. ఆజ్ఞ, ఉత్తరువు
దురాయి }
దురాకృతము. స. అకృత్యము, అకృత్యముగా
దురాగతము. స. అన్యాయము
దురాచారము. స. చెడ్డనడవడి, చెడ్డనడవడి గలది
దురాచారుఁడు. స. చెడ్డనడవడికలవాఁడు
దురాడము. దే. ఒఱుగుదిండు
దురాత్ముఁడు. స. చెడ్డమనస్సుకలవాఁడు
దురాధర్షము. స. తిరస్కరింపఁదగనిది, తెల్లావలు
దురాధర్షుఁడు. స. తిరస్కరింపఁదగనివాఁడు
దురాపము. స. పొందఁగూడనిది
దురారోహ. స. బూరుగుచెట్టు [నిది
దురారోహము. స. తొండ, ఎక్కఁగూడ
దురాలభ. స. తీఁటకసింద చెట్టు, లభింపనిది
దురాలాపము. స. చెడుమాట
దురాలోకము. స. చూడఁగూడనిది
దురాశ. స. వ్యర్థమైనయాశ
దురాశయుఁడు. స. చెడ్డతలంపులుగలవాఁడు
దురాసదము. స. పొందఁగూడనిది
దురితము. స. పాపము
దురుసు. దే. కాఠిన్యము, కఠినము, శీఘ్రము
దురూహ్యము. స. ఊహింపశక్యముకానిది
దురోదరము. స. జూదము, పందెము
దురోదరుఁడు. స. జూదరి

దుర్గ. స. పార్వతి, నల్లనిపిచ్చుక, నీలిచెట్టు
దుర్గంధము. స. చెడువాసన, చెడువాస
దుర్గతి. స దీనదశయు, నరకము [నగలది
దుర్గతుఁడు స. దరిద్రుఁడు, పేదవాఁడు
దుర్గమము. స. పోఁగూడనిది, పొందఁగూ
దుర్గము. స. కోట, పోఁగూడనిది [డనిది
దుర్గి. స. దుర్గ. పార్వతి
దుర్గుణము. స. చెడుబుద్ధి
దుర్ఘటము. స. ఘటింపనిది
దుర్జనుఁడు స. దుష్టుఁడు
దుర్జయుఁడు. స గెలువఁగూడనివాఁడు
దుర్జాతి. స. దుర్జనుఁడు, దురదృష్టము
దుర్జ్ఞేయము. స. ఎఱుఁగఁగూడనిది
దుర్దశ. స. దురదృష్టము
దుర్దాంతము. స. అణఁపఁబడనిది [ప్రొద్దు
దుర్దినము. స. మబ్బుకమ్మినదినము, మునుపు
దుర్దురూటుఁడు. స నాస్తికుఁడు
దుర్దృష్టము. స. పొరపాటుగాఁజూడఁ
 బడినది, తప్పుగాఁ దీర్పుచెప్పఁబడినది
దుర్ధరము. స. ధరింపఁగూడనిది
దుర్ధర్ష. స. నల్లయుమ్మెచెట్టు
దుర్ధర్షము. స. తిరస్కరింపఁదగనిది, పొంద
 శక్యము కానిది, భయంకరమగునది
దుర్ధర్షుఁడు. స. తిరస్కరింపఁదగనివాఁడు
దుర్నయము స. అన్యాయము, దుర్నీతి
దుర్నామ. స. పిడుఁగుజెలగ

దుర్నామకము } స. మూలరోగము
దుర్నామము }

దుర్నిరీక్ష్యము. స. చూడఁగూడనిది
దుర్నివారము. స. నివారింపఁగూడనిది
దుర్బలుఁడు. స బక్కవాఁడు
దుర్బుద్ధి. స. చెడుబుద్ధి, చెడుబుద్ధిగలవాఁడు
దుర్భగుఁడు. స. ద్వేషింపఁదగినవాఁడు
దుర్భరము. స. భరింపఁగూడనిది
దుర్భాగ్యుఁడు. స. దురదృష్టుఁడు
దుర్భాష స. బూతు, తిట్టు
దుర్భిక్షము. స. క్షామము. కఱవు
దుర్మతి. స. ఒకసంవత్సరము, దుష్టబుద్ధిగల
 వాఁడు
దుర్మదము. స. అధికగర్వము [దు
దుర్మనస్కుఁడు. స. దుఃఖాక్రాంతమానసుఁ
దుర్మరణము. స. విషభక్షణాదులచేత కలి
 గెడు చెడ్డచావు [సము
దుర్మాంసము. స. వ్రణముమీఁద పెరుఁగుమాం
దుర్మానము. స. గర్వము
దుర్మార్గము. స. చెడుప్రవర్తన, దౌర్జన్యము
దుర్ముఖి. స. ఒకసంవత్సరము
దుర్ముఖుఁడు. స. ఒకరాక్షసుఁడు, అసం
 బద్ధవచనములాడువాఁడు
దుర్ముహూర్తము. స. చెడ్డముహూర్తము
దుర్యోగము. స. కష్టదశ
దుర్లభము. స. పొందనశక్యమైనది
దుర్వర్ణము. స వెండి, చెడ్డవర్ణముగలది
దుర్వహము స. వహింపఁగూడనిది
దుర్వాంఛ. స. కోరఁగూడని కోరిక
దుర్వారము. స. నివారింపశక్యముకానిది
దుర్వార్త. స చెడ్డసమాచారము
దుర్విధుఁడు స. దరిద్రుఁడు, దుర్జనుఁడు
దుర్వినీతుఁడు. స. వినయములేనివాఁడు,
 అవినీతుఁడు

దుర్వృత్తుఁడు. స. దుర్మార్గుఁడు, దుశ్చరితుఁడు
దుర్వ్యాపారము. స. చెడునడత
దుర్హృదుఁడు. స. పగవాఁడు, చెడ్డమనసు కలవాఁడు
దులదుల. దే. సంభ్రమము
దులి. స. ఆఁడుతాఁబేలు, ముని
దులుపు. దే. రాల్చు, విదిలించు
దువ. త. దుగ
దువారము. త. వాకిలి
దువాళము, దువాళి. దే. అంతమేరయు వేగమున సమముగా పారెడియశ్వధార
దువాళించు. దే. దువాళముచేయు
దువ్వ. దే. దుమ్ము, ధూళి
దువ్వటము. త. దుప్పటము
దువ్వలువ. దే. దుప్పటము, కట్టుకోక
దువ్వి. త. పులి, చిఱుతపులి
దువ్వు. దే. దువ్వెనతో తలచిక్కుదీయు, నిమురు
దువ్వు. త. పులి, చిఱుతపులి
దువ్వెన. దే. దువ్వుట కుపయుక్తమైన సాధనము, కంకతిక
దుశ్చేష్ట. స. దుర్మార్గపుపని
దుశ్చ్యవనుఁడు. స. ఇంద్రుఁడు
దుశ్శిరము. స. దూసరితీఁగ
దుష్కరము. స. చేయఁగూడనిది
దుష్కృతము. స. పాపము, దుష్టముగా చేయఁబడినది
దుష్టము. స. చెడ్డది, చెడిపోయినది, నాశమైనది, నేరముగలది, పాపముగలది, నీచమైనది, పనికిమాలినది, పాపము
దుష్టుఁడు. స. చెడ్డవాఁడు

దుష్పత్త్రము. స. నల్లకచోరము, బలురక్కెస
దుష్పథము. స. చెడ్డత్రోవ
దుష్ప్రధర్షిణి. స. ములకచెట్టు
దుష్ప్రధ. స. మైలచాయతొండ
దుష్ప్రాపము. స. పొందఁగూడనిది
దుసికిల్లు, దుసికిలు. దే. జాఱు, తప్పించుకొను
దుస్తంత్రము. స. కపటోపాయము
దుస్తరము. స. తరింపఁగూడనిది, కష్టము
దుస్తు. దే. వస్త్రము, అందము
దుస్త్యజము. స. విడువఁగూడనిది
దుస్పర్శ. స. వాఁకుడుచెట్టు
దుస్పర్శము. స. తీఁటకసిందచెట్టు, తీక్ష్ణమైన స్పర్శముకలది
దుస్సంగము. స. కూడనికూడిక
దుస్సంధి. స. వ్యాకరణములోకూడనిసంధి
దుస్సర. దే. దూసరమొక్క
దుస్సేనుఁడు. త. దుర్యోధనునితమ్ముఁడు
దుస్సహము. స. సహింపఁగూడనిది
దుస్స్వప్నము. స. చెడ్డకల
దుహిత. స. కూఁతురు
దుహ్యము. స. పాలు పిదుకఁదగినది

దూ

దూఁకలి. త. బాధ
దూఁకు. దే. దుముకు
దూఁకుడు. దే. ఎగుడుదిగుడు, ఉద్ధతి
దూఁకొను. దే. ఆస్వాదించు, పొందు, ప్రవేశించు
దూఁగర. దే. వడ్లుమొదలైనవానిలోనిదుమ్ము
దూఁట. దే. అరఁటియూఁచె

దూఁటిపోవు. దే. పరుగెత్తు
దూఁటు. దే. పొడుచు
దూఁటుకొను. దే. పొడుచుకొను, ఎగురు
దూఁబఱబిండి. దే. ఎంతయున్న నుమికులఁ బెట్టక అంతయుఁ వెచ్చించివేయువాఁడు, అతివ్యయము
దూఁబిడి. దే. నూలు తోఁడునప్పుడు పడు తగిలించుటకు నిలిపెడు ఓరమమర్చిన కొయ్య
దూగఱ. దే. కఱదూపము
దూడ. దే. పశుశిశువు
దూడపాల. దే. శాకిబవృక్షము
దూత, దూతుఁడు } స. రాయబారి, కుంటెన కాఁడు
దూతము. స. బాధింపఁబడినది, కాల్పఁబడినది
దూతి, దూతిక } స. కుంటెనకత్తె
దూత్యము. స. దూతభావము, దూతకర్మము, దూతస్వభావము
దూది. దే. విత్తుతీసిన ప్రత్తి, తూలము
దూదిదబ్బ దే. తోలుదళముగానుండెడుదబ్బ
దూదినిమ్మ. దే. మాతులుంగవృక్షము
దూనము. స. తపింపఁజేయఁబడినది, సంతాపితము
దూప. దే. దప్పి
దూపటిల్లు, దూపటిలు } దే. దప్పిగొను, పరితపించు, బడలు
దూపము. త. వాసనగలపొగ
దూపార్తి. త. దూపము వేసెడు పాత్ర
దూపించు, దూపెల్లు, దూపిలు } దే. దప్పిగొను, పరితపించు

దూబ దే. అధముఁడు, షండుఁడు
దూబూచి. దే. బాలక్రీడావిశేషముపండుగ నయకేరిణము
దూబూచులు. దే బాలక్రీడావిశేషము
దూము. దే. పాడుచేయుట, గొల్ల, దోఁపిడి, మారి తెవులు
దూముడి దే. దురాగంముడి
దూయు. దే. పాయు, ఆకులను పిడికిటితో నూడఁదీయు, తీయు
దూయుటీఁగ. దే. దూసరతీఁగ
దూయుముడి. దే. సులభముగా నూడఁదీయునట్లు పెనవుడిచివేసిన ముడి
దూరగుఁడు. స. దూరముగనున్నవాఁడు
దూరదర్శి. స. విద్వాంసుఁడు, గద్ద, దూరపు యోచన కలవాఁడు
దూరదృష్టి. స. దూరదృష్టిగలవాఁడు
దూరభారము. స. మిక్కిలి దూరము
దూరము. స. దవ్వు
దూర్వ. స. గఱిక
దూఱు. దే. నిందించు, నింద, తూఱు, చొచ్చు
దూఱుదుంకెన. దే. బాలక్రీడా విశేషము
దూఱుపడు. దే. నిందింపఁబడు
దూల. దే. దురద, జిల
దూలగొండి. దే. దురదగొండి
దూలపోతు. దే. ఎప్పుడునుదూలగలవాఁడు
దూలము. దే. గోడలపైగాని స్తంభములపైగాని గుజ్జులకు నాధారముగ వేయు పెద్దదారువు
దూషణము. స. దూషించుట, నిందించుట
దూషణీయము. స. దూషింపఁదగినది

దూషించు. స. నిందించు, తిట్టు
దూషిక. స కంటిపుసి, సాలెపురుగు
దూష్య. స. ఏనుఁగునడుమునఁ గట్టెడు తోలు మోకు
దూష్యము. స. గుడారము,దూషింపఁదగినది
దూసర. దే. పత్రాదనీవృక్షము
దూసరి. దే. తృణవిశేషము
దూసరులు. దే. తృణధాన్యవిశేషము

దృ

దృంభువు. స. పాము [వాఁడు
దృక్కు. స. కన్ను, చూపు, బుద్ధి, చూచు
దృగాయుధుఁడు. స. శివుఁడు
దృబ్ధము. స. కూర్పఁబడినది [బలిసినది
దృఢము. స. అత్యంతము. అధికము, గట్టిది,
దృఢసంధి. స. లెస్సగానతికినకీలు
దృఢీకరణము. స. స్థిరపఱచుట
దృఢుఁడు. స. బలిసినవాఁడు
దృతము స. ఆదరింపఁబడినది
దృతి. స. తిత్తి
దృతిహారుఁడు. స. నీళ్లు మోయువాఁడు
దృత్యము. స. మర్యాద
దృప్తుఁడు. స. దర్పించినవాఁడు [మలు
దృబ్ధము. స. కూర్పఁబడిన పుష్పమాలికా
దృశ. స. దృక్కు, చూపు
దృశ్యము. స చూడఁదగినది
దృశ్యుఁడు. స. చూడఁదగినవాఁడు
దృషత్తు. స. రాయి, సన్నెకల్లు
దృషత్పుత్రి. స. కల్వపుగుండు, పొత్తరము
దృష్టకష్టుఁడు. స కష్టముల ననుభవించిన వాఁడు

దృష్టము. స. చూడఁబడినది, రాజునకు తనబలమువలననైనను శత్రుబలమువలననైనను పుట్టినభయము, కనఁబడినది, తెలియఁబడినది, నిశ్చయింపఁ బడినది, అనుభవింపఁబడినది
దృష్టరజ. స. సమర్తాడినపడుచు
దృష్టాంతము. స ఉదాహరణము. ఒకయలంకారము, శాస్త్రము, చేవు
దృష్టాంతీకరించు. స. ఉదాహరించు
దృష్టి. స. చూపు, కన్ను, బుద్ధి
దృష్టించు. స. చూచు
దృష్టితగులు. దే. చెడ్డకండ్లవారి దృష్టిచే దోషము సంభవించు
దృష్టిదోషము. స. దృష్టితగులుట

దె

దెంచేనము. దే. పెద్దపిరంగి, దంచేనము[ము
దెందము. దే. మనస్సు, హృదయము, డెంద
దెత్తి. దే. దయ్యము
దెప్పము. దే. బాణాదుల కెదుట నిలిపిన కృత్రిమ లక్ష్యము, కూటలక్ష్యము
దెప్పరము. దే. ఆపద, అశక్యము, దుస్సహము, దుస్సహవచనము, డెప్పరము
దెప్పరిల్లు } దే. ఆపదనొందు,బాధఁజెందు
దెప్పరిలు }
దెప్పళికము. దే. దుస్సహత్వము
దెప్పు. దే. ఒకఁడుచేసినకీడును మేలును ఎదుట చెప్పు, కృతప్రశంసము
దెప్పుడు. దే. దెప్పుట
దెబ్బ. దే. కొట్టు, తాడనము
దెబ్బాటు. దే. బలిష్ఠమైనవాన

డెబ్బున. దే. గొబ్బున

డెస. త. దిక్కు, ఆసక్త, ప్రాపు, పార్శ్వము, కాపు

దే

దేంద్ర. దే. దేంద్రపలము, తంతువాయ భేదము

దేకు. దే. కూర్చుండిముడ్డితో జరుగు

దేదీప్యమానము. స. మిగుల ప్రకాశించునది

దేనము. స. ధ్యానము

దేబె దే. దేవురుగొట్టు, దీనుడు

దేయము స. ఈయదగినది

దేరెజే. దే. గుడారము

దేవకము. స. పాచిక

దేవకాంచనము. స. కోవిదారవృక్షము

దేవకీనందనుడు. స. కృష్ణుడు

దేవకుసుమము. స. లవంగము

దేవఖాతకము. స. దేవతలు త్రవ్వినది, మనుష్యులచేత త్రవ్వబడనికోనేఱు మొదలగునది, అఖాతము

దేవచ్ఛందము. స. నూఱుపేటలహారము

దేవజగ్ధకము స. కామంచిగడ్డి

దేవత. స. వేలుపు, దేవుడు

దేవతరువు. స. కల్పవృక్షము, వేల్పుచెట్టు

దేవతాజీవము. స. దేవునివంటిది, దోష మెఱుగనిది

దేవతాడి. త. దేవతాళవృక్షము

దేవతాళము. స. డావరడంగిచెట్టు

దేవదత్తము. స. ఒకఉపవాయువు. అర్జునుని శంఖము

దేవదారి. త. దేవదారువృక్షము

దేవదారువు. స. ఒకానొకవృక్షము

దేవదాసి. స. దేవళములో సేవచేయు భోగముది

దేవదేవుడు స. విష్ణువు, పరమాత్మ

దేవద్ర్యఙ్. స. దేవతలంగూర్చి పోవువాడు, దేవపూజకుడు

దేవనము. స. క్రీడ, జూదము, గెలువనిచ్ఛ, వ్యవహారము, పాచిక

దేవనాళము. స. అడవికిక్కురుసనవు

దేవభూయము. స. దేవత్వము

దేవమణి. స. కౌస్తుభము, గుఱ్ఱము మెడ నుడె, శివుడు [పైరుగలదేశము

దేవమాతృకము. స. వానచేత పండెడు

దేవమాసము. స. గర్భాష్టమమాసము

దేవయజ్ఞము. స. హోమము, వేల్మి

దేవయానము. స. విమానము

దేవర. త. దేవుడు, ప్రభువు

దేవరుడు. స. మగనితోబుట్టువు

దేవలుడు. స అర్చకుడు, పూజారి

దేవళము. త. దేవాలయము, గుడి

దేవళ్లు. త. దేవతలు, దేవరలు

దేవవర్ధకి. స. విశ్వకర్మ

దేవవల్లభము. స. పొన్నచెట్టు

దేవసాయుజ్యము. స. దేవత్వము

దేవాంగులు. స. జేంద్రవారు

దేవాజీవి, దేవాజీవుడు } స. అర్చకుడు, పూజారి, ఎవరికిని హానిచేయని, దేవునివంటిజంతువు

దేవాదాయము. స. గుడి మాన్యము

దేవానాంప్రియము. స. మేక

దేవానాంప్రియుడు. స. మూర్ఖుడు

దేవాయుధములు. స. రాళ్లు, దుడ్డుకఱ్ఱలు

ఆస్తికమునకు కలిగిన యుపద్రవము

దేవాలయము. స. దేవళము, గుడి

దేవి. స. పార్వతి, రాణి, చేఁగచెట్టు

దేవు. దే. నీటిలోఁతడవుమొత్తు, వెదకు

దేవుఁడు. స. దేవత, వేల్పు

దేవుకొను. దే. కష్టపడి పోఁగుచేసికొను, బలాత్కారముగా తీసికొను

దేవురించు. దే. దైన్యము నొందు, దైన్యముతోఁ యాచించు

దేవురింపు. దే. దేవురించుట

దేవురు. దే. దైన్యము

దేవురుగొట్టు. దే. గరుసు, నీచయాచకుఁడు

దేవులాడు. దే. వెదకులాడు

దేవృఁడు. స. దేవరుఁడు

దేవేరి, దేవెరి } స. దొరసాని, రాజపత్ని

దేశకాకి. దే. ఇల్లులేకతిరుగువాఁడు

దేశపాండ్య, దేశముఖి } స. గొప్పకరగ్రాహి

దేశము. స. అనేకపట్టణములుగల గొప్ప భూభాగము, రాజ్యము, ప్రదేశము

దేశరూపము. స. న్యాయము, పాడి

దేశవాళి. దే. స్వదేశమునఁ గలిగినది

దేశాంతరము. స. ఇతరదేశము

దేశాచారము. స. దేశమందలిమర్యాద

దేశాటనము. స. దేశసంచారము

దేశాధిపతి. స. రాజు

దేశికుఁడు. స. గురువు, దేశముతిరుగువాఁడు, పాలించువాఁడు

దేశీయము, దేశ్యము } స. దేశమునకుఁ దగినది

దేహంభరుఁడు. స. తిండిపోతు

దేహము. స. శరీరము, మేను

దేహయాత్ర. స. తిండి, చావు

దేహళి. స. గడప, కడప

దేహాంతము. స. చావు

దేహి. స. దేహముగలవాఁడు, ఆత్మ

దై

దైతేయుఁడు. స. తొలువేల్పు, రాక్షసుఁడు

దైత్యగురుఁడు. స. శుక్రుఁడు

దైత్యారి. స. విష్ణువు, వేలుపు

దైత్యుఁడు. స. రాక్షసుఁడు

దైనము. స. దినసంబంధమైనది

దైనికి. స దినముకూలి

దైన్యపడు దే. దీనత్వమునొందు

దైన్యపాటు. దే. దైన్యపడుట

దైన్యము. స. దారిద్ర్యాదులచేత కలుగు దురవస్థ, దీనత్వము

దైర్ఘ్యము. స. నిడుపు

దైవజ్ఞ. స. సోదెకత్తె, బల్లి

దైవజ్ఞుఁడు. స. జోస్యుఁడు, గణకుఁడు

దైవతము. స. వేలుపు, దేవతది

దైవప్రశ్నము. స. ఉపశ్రుతి

దైవము. స. అదృష్టము, దేవత

దైవయోగము. స. అదృష్టము

దైవాఱు. దే. అతిశయించు, పొరలిపాఱు

దైవి. స. దేవసంబంధమైనది, జ్యోతిష్కుఁ[డు]

దైవికము. స. దైవమువలనఁ గలిగినది

దైశికము. స. దేశసంబంధమైనది

దైష్టికుఁడు. స. ప్రతిదిదైవకృతమనినమ్ము [వాఁడు

దైహికము. స. దేహసంబంధమైనది

దైహ్యము. స. దేహసంబంధమగునది,ఆత్మ

దొ

దొంకెన. దే. వంకర అలుఁగుగలయీఁటె, డొంకెన [వస్తువిశేషము, వంచకము

దొంగ. దే. చోరుఁడు, అకటికపుడ్డుగోలి

దొంగకూఁడు. దే. ఇతరులు తెలియకుండ బోయితినుకూడు

దొంగగొడ్డు. దే. దొంగమేఁత మేయు పసరము [చిరనేల

దొంగనేల. దే. మోసముచేసి యుపహరించు

దొంగపని. దే. దొంగతనము

దొంగబిగము. దే. మాఱుబిగము

దొంగ మేఁత. దే.పశువుతప్పించుకొనిపోయి పొలములందు మేసెడు మేఁత

దొంగయిసుక. దే. క్రిందనీళ్లు తెలియకుండ మీఁదవ్యాపించియుండెడి యిసుక

దొంగరేయి. దే. దొంగలు దొంగలించుట కనుకూలమైన యర్ధరాత్రము

దొంగఱికము. దే. దొంగతనము

దొంగసొమ్ము. దే. దొంగలించినసొమ్ము

దొంగలించు. దే. ఒకరిసొమ్మునపహరించు

దొంగిలు. దే. దొంగిలించు

దొంగు. దే. డాఁగు, డొంగు, తిరోహితమగు

దొండ. త. తుండికేరివృక్షము [మగు

దొండి. దే. తూఁటు, రంధ్రము

దొంతర. దే. పరంపర, దొంతి

దొంతి. దే. వరుస, ఒకటిమీఁదనొకటిగా నుంచిన కుండలులోనగువాని వరుస,

దొంపటి. దే. సందడి, సమ్మర్దము [కుప్ప

దొంపసించు. దే. సందడించు, వ్యక్తమగు

దొంబము. త. ద్వరవిక్రోభము

దొంము. దే. దేవ

దొంప్ప దే. మళ్లవనా. శలసట్టు

దొంబుగొట్టు. దే. ఓఱ

దొగ్గలి. దే. రక్తపాప్పుశాకము, ఎఱ్ఱతోటకూర

దొడదొడ. దే. రాలుటలోనగువానియందు పడుధ్వన్యనుకరణము

దొడరు. దే. పూను

దొడ్డ. దే. గొప్ప, మంచి

దొడ్డి. త. పెరడు, పసులమేపాలు కంచె, పసులకొట్టము, పంకకమైనది

దొడ్డికట్టు. దే. చుట్టుప్రాకారు

దొడ్డిగాళ్లవాఁడు. దే. పంటకాళ్లవాఁడు

దొడ్డికాళ్లు. దే. పంటకాళ్లు

దొడ్డివల. దే. ఒకచేపవల

దొడ్డు. దే. దొడ్డ

దొడ్డుపాఱు. దే. అధికమగు

దొత్త. దే. ప్రేలాడునది

దొద్ద. దే. కొల్ల

దొద్దకత్తె. దే. కొల్లపెట్టునది

దొద్దకాఁడు. దే. కొల్లపెట్టువాఁడు

దొద్దగొను. దే. కొల్లగొను

దొద్దవోవు. దే. కొల్లపోవు

దొద్దు. ల. బొజ్జపెట్టినవాఁడు

దొన. త. కొండమీఁదినీటిపల్లము, అమ్ముల పొది, తూము, ఈంద్రవాసిక త్రిపెడిక

దొనకు. దే. కీడు

దొనదొనము. దే. దొనదొనయనుశబ్దము

దొనయుప్పు. దే. చేపుటియుప్పు

దొనరు. దే. యోగ్యము

దొని త. ధ్వని
దొనుకు. దే. విచారము, వ్యథ
దొన్నియ } త. త్రాగుట కుపయోగమైన
దొన్నె } దొప్ప
దొపారము. దే. డేగలముక్కులకు కన్ను లగపడకుండ కట్టివేసినగంతలు
దొప్ప } దే. దొన్నె
దొప్ప }
దొప్పదోగు. దే. విశేషముగా తడియు
దొబ్బ దే. మాంసఖండము, మద్ద, కెత్తురు కండ [స్త్రీనిచెఱచు
దొబ్బు. దే. త్రోయు, సంగమముచేయు,
దొబ్బుడాయి. దే. రోగవిశేషము, మదము, గర్వము
దొబ్బులాట. దే. గుద్దులాట
దొబ్బులు. దే. త్రోపులు, చివాట్లు
దొమ్మ. దే. పశువులకు కలిగెడివ్యాధి
దొమ్మడోలు. దే. అశ్వగంధివృక్షము
దొమ్మర. దే. ఒకానొకజాతి
దొమ్మరి. దే. దొమ్మరివాఁడు
దొమ్మి. త. అందఱు కలియఁబడి చేయు యుద్ధము, అందఱు కలియఁబడుట, సందడి [పెనఁగులాడు
దొమ్ములాడు. దే. దొమ్మియుద్ధముచేయు,
దొర. దే. రాజు, సేనానాయకుఁడు, యోధవరుఁడు, ప్రభువు, గొప్పవాఁడు, సమానుఁడు, సామ్యము, యజమానుఁడు
దొరఁకుసన్నాసి. దే నమ్మించి మోసపుచ్చి దొంగిలించుకొనిపోయెడుదొంగ
దొరఁకొను. దే. యత్నించు, మొదలుకొను
దొరకడలు. దే. గొప్పఅల
దొరకు. దే. చిక్కు లభించు
దొరకువడు. దే. చిక్కుకొను
దొరకొను. దే. లభించు, సంభవించు, సిద్ధించు [ఆరంభించుట
దొరకోలు. దే. యత్నించుట, లభించుట,
దొరకోలుసన్నాసి. దే. దొంగ
దొరగడలు. దే. గొప్పఅల, కల్లోలము
దొరతనము. దే. ప్రభుత్వము, పాలనము
దొరయు దే. అంటు, సమానమగు, కలుగు, జేరగు, పోలు. పొందు, ప్రకాశించు [కొను, అనుభవించు
దొరలు. దే. దొర్లు, పడు, కలయు, మాఱు
దొరవి. దే. కొలను [మానురాలు
దొరసాని. దే. రాజుభార్య, రాణి, యజ
దొరుగండి. దే. నీళ్ల వెలుపటికిఁబోవుటకై యేర్పఱచిన దొరువుతూము
దొరువు. దే. నడబావి, చెలమ, కొలను
దొరువుపట్టెడ. దే గంతయెద్దులతోఁక క్రిందఁ దగిలించెడు పట్టెడ
దొర్లు. దే. పొర్లు
దొఱయు. దే. పొందు
దొలువు. దే. దొర్లఁజేయు
దొసఁగు } దే. ఆపద, విఘ్నము
దొసవు }

దో

దో. స. బాహువు
దోఁకిస. దే. దోఁకుట
దోఁకు. దే. గడ్డిమొదలగునవానిని చెక్కు
దోఁకుడు. దే. దోఁకుట

దోఁకుడుముఁబాలు. దే. దోఁకుడుపట్టిపాలు
దోఁకుడుబార. దే. పాలక్రిందావిశేషము

దోఁగాడు / దోఁగియాడు } దే. బిడ్డలు నేలఁ జేతు లూఁది మోకాళ్లతో నడచు

దోఁగు. దే. మేనితోలుఁబిరిసియు, దోఁగాడు
దోఁగుడు. దే. దొంగతనము
దోఁచు. దే. దొంగిలించు, అపహరించు
దోఁటమ్ము. దే. దోఁటివంపైనఅలుఁగు గల బాణము
దోఁటి. దే. నిడుపాటివెట్ట ఫలములను కోయుట కుపయుక్తముగా వంకకొఁకిల్ల దోఁటినకఱ్ఱ
దోఁటిముక్కర. దే. దోఁటివంటి ముక్కు
దోఁటు. దే. ఇచ్చు
దోఁపరి. దే. దొంగ, కొల్లకాఁడు
దోఁపిడి. దే. దోచుకొనుట, కొల్ల
దోఁపిడికాఁడు. దే. దొంగ, కొల్లకాఁడు
దోఁపు. దే. చొప్పించు. దోఁచుకొనుట, కొల్ల. అలకలదోఁపు, పూర్ణార్థకము
దోఁపుకాఁడు. దే. దొంగ, కొల్లకాఁడు
దోఁపుడు. దే. దోఁచుకొనుట, కొల్ల
దోఁపుడుకాఁడు. దే. దొంగ, కొల్లకాఁడు
దోగ్ధ. స. గొల్లవాఁడు, పిదుకువాఁడు, [దూడ
దోగ్ధ్రి. స. ఈనిన ఆవు

దోణము / దోణాము / దోనము } దే. భుజమునకు బలమువచ్చుటకై త్రిప్పెడు జెట్టివాని యుపకరణవిశేషము, తాటి ప్రాకు బద్దలు చేయునపుడు దబ్బిఒప్ప లను చెరఁగొట్టెడి యుపకరణవిశేషము

దోత్రము. సం. పోటి [ద్యూతశీ
దోషసి. సం. కష్టమునందు పుత్రుండవటిది,

దోసమి / దోసముదారి / దోసమ్ము } దే. ఆయుధవిశేషము

దోస్తు. దే. అంగరకము
దోని. దే. దోనె, ఆరెకు, కాలువపడవము
దోని. దే. అల్పము
దోనె. త. చిన్నపడవ, జలగమునుగువాని సాధనము, ఆరెకు. సాలెవాండ్రుచేఁ పుట్టెడు ప్రాఁచు
దోమ. దే. మశకము
దోమటి. దే. అన్నము
దోమతెర. దే. దోమలు చొరకుండునుంచేయు పెట్టుకేయు సన్నపుతెర, చతుష్కి
దోము. దే. ఆహారము దేహమునపట్టక పోవు కొనుట, ఒట్టపోవుట్టిమలము, కడుపు [వాఁపు
దోయి. త. జత
దోయికట్టు. దే. జతకూడు
దోయిడి. దే. హాస్యము, [illegible]
దోయిలి. త. అంజలి [లను చేర్చు
దోయిలించు. త. వంచఁబడిన రెండు చేత
దోర. దే. రాశి, ఎఱ్ఱపాటివిరి, ఒఱగినది

దోరగల్లు / దోరగలు } దే. ఒకప్రక్క క్రిందికొఱగి మఱియొకప్రక్క పైకి లేచుట

దోరగల్లువడు / దోరగలువడు } దే. దోరగల్లు, ఒఱగు

దోరగాయ. దే. కొంచెముపండినకాయ
దోరగించు. దే. దోరగిల్లఁజేయు

దోరగిల్లు, దోరగిలు. దే. ఎఱ్ఱిపాఱు, వ్రాలు

దోరణ, దోరణము. త. తోరణము, వాకిలి మొదలగు ప్రదేశములందు కట్టెడు మామిడాకులు మొదలగునవి గ్రుచ్చిన దండ

దోరణపుఁగమ్మి. త. ద్వారముమీఁదియడ్డకమ్మి, లక్ష్మికమ్మి

దోరణపుఁబట్టె. త. కపిలెబిల్లక్రింది యడ్డపట్టె

దోరణపుసాటిరిక్క. దే. అనూరాధానక్షత్రము

దోరపాక. దే. ఓరపాక

దోరము. స. త్రాడు

దోరము. త. ద్వారము, దువారము

దోరు. దే. చేచ్చు, వ్రాలు, తొలఁగిపోవు

దోరుచు, దోర్చు. దే. చేంపు, వ్రాల్చు

దోరువా. దే. పక్షివిశేషము

దోరెము. దే. డేగలకు కట్టెడుత్రాడు

దోర్బలుఁడు. స భుజబలముగలవాఁడు

దోర్మధ్యము. స. పిడికిటిపోటు

దోర్మూలము. స. చంక

దోల, డోల. స. తొట్టి, డోలి, సిలిచెట్టు

దోవతి. దే. మగవానికట్టువస్త్రము, పరిధానము

దోష. స. భుజము, రాత్రి

దోషకము. స. దోసె, అట్టు

దోషకారి. స. దోషముచేయువాఁడు

దోషగుణము. స. లోపాలోపములు, రోగముసంపలి అపాయచిహ్నము

దోషగ్రాహము. స. ఇందుపుఁజెట్టు

దోషజ్ఞుఁడు. స. విద్వాంసుఁడు, వైద్యుఁడు, దోషము నెఱిఁగినవాఁడు

దోషము. స. తప్పు, పాపము, దూషణము, రోగమందలి అపాయచిహ్నము, కావ్యదోషము, నేరము, రోగము

దోషాకరుఁడు స. చంద్రుఁడు

దోషాక్షరము. స శాపము, తిట్టు

దోషాచరుఁడు. స. చంద్రుఁడు, రాక్షసుఁడు

దోషి. స. దోషముగలవాఁడు

దోషించు. స. దోషముపుట్టు

దోస. దే. కర్కటి

దోసకారి. త. దుష్టుఁడు, దుష్టురాలు

దోసము. త. పాపము, తప్పు

దోసి. త. తప్పుగలవాఁడు, తప్పుగలది, పాపిష్ఠుఁడు, పాపిష్ఠురాలు

దోసిలి. త. దోయిలి

దోసిలించు. త. దోయిలించు

దోసె, దోసియ. త. ఒకదినుసుపిండివంట, అట్టు

దోహదము. స. ఇచ్ఛ, గర్భిణికిఁగలవేవిళ్లు, ఎరువు, తరుగుల్మలతాదులకు అకాలమునందు పుష్పాదులను బుట్టించెడు స్త్రీలపాదతాడనాదిక్రియ, వృక్షములను పెంచునట్టి క్రియలను తెలుపుశాస్త్రము

దోహదలక్షణము. స. స్త్రీలవయస్సంధి, గర్భము

దోహదవతి. స. వేవిళ్లుగలఆఁడుది

దోహనము. స. పాలుపిదుకుట

దోహలము. స. ఉత్సాహము, ఇచ్ఛ, పాలుపితుకుపాత్ర

దోహలి. స. సమర్థుఁడు

దోహలుఁడు. స. విశేషముకోరికగలవాఁడు

దౌ

దౌ / దవు } దే. దూరము

దౌడ / దవుడ } దే. బుగ్గలోపలి భాగము, తాలువు

దౌడు / దవుడు } త జోడన, అశ్వగతివిశేషము

దౌత్యము. స.దూతభావము, దూతకర్మము. దూతస్వభావము

దౌదవ్వుల. దే. దూరదూరములగ [తనము

దౌరాత్మ్యము. స. దురాత్మభావము, చెడ్డ

దౌరితము. స. హాని

దౌరు / దవురు } దే. కాంతి

దౌరుగోడ. దే. బావిచుట్టునుండుగోడ

దౌర్జన్యము. స. దుర్జనభావము, చెడ్డతనము

దౌర్బల్యము. స. బలహీనత

దౌర్మనస్యము. స. దుఃఖము

దౌర్హృదుఁడు. స. దొంగ, మోసగాఁడు

దౌర్భాగ్యము. స. దురదృష్టము

దౌవారికుఁడు. స. ద్వారపాలకుఁడు

దౌవు. దే. దవ్వు

దౌశ్చర్మ్యము. స. చర్మవ్యాధి [వర్తనము

దౌశ్శీల్యము. స. చెడ్డస్వభావము, దుష్ప్ర]

దౌష్ట్యము. స. దుష్టస్వభావము, చెడ్డతనము

దౌహిత్రాయణుఁడు. స. దౌహిత్రునికొడుకు

దౌహిత్రి. స. కూఁతునికూఁతురు

దౌహిత్రుఁడు. స. దుహితకొడుకు, మనుమఁడు

దౌహృదము. స. దోహదము, వేవిళ్లు

ద్యా

ద్యావాపృథివులు. స. మిన్ను మన్నులు

ద్యు

ద్యుగము. స. పక్షి

ద్యుతి. స. కాంతి, వెలుగు

ద్యుమణి. స. సూర్యుఁడు, చేపలుమానికము

ద్యుమ్నము. స. ధనము, బలము

ద్యూ

ద్యూతకరుఁడు / ద్యూతకృత్తు } స. జూదమాడువాఁడు

ద్యూతకారుఁడు / ద్యూతకారకుఁడు } స. జూదమాడువాఁడు, జూదమునకై యొకయింటిని ఏర్పాటుచేసికొని ఆడించువాఁడు

ద్యూతము. స. జూదము

ద్యో

ద్యోతకము. స. ప్రకాశింపఁజేయునది

ద్యోతటిని. స. ఆకాశగంగ

ద్యోతనము. స. ప్రకాశించుట

ద్యోతనిక. స. తేటపఱచుట

ద్యోతమానము. స. ప్రకాశించుచున్నది

ద్యోతము. స. ప్రకాశము, ఎండ

ద్యోతించు. స. ప్రకాశించు

ద్యోతితము. స. ప్రకాశితము

ద్యోవీథి. స. ఆకాశము

ద్ర

ద్రఢిమ. స. స్థిరత్వము
ద్రఢిష్ఠము. స. మిగులదృఢమైనది
ద్రఢిష్ఠుఁడు. స. మిగులదృఢమైనవాఁడు
ద్రప్సము. స జలబిందువు, తుంపురు, అడుగు పెరుఁగు, నీళ్లుకలసిన పెరుఁగు
ద్రబ్బెడ. దే. భక్ష్యవిశేషము
ద్రవంతి. స. ఎలుకజీడిమొక్క, నది
ద్రవద్రవ్యము. స. జలమువంటి ద్రవరూప
ద్రవము. స. రసము, తడి, పరుగు, పరిహాసము
ద్రవించే. స. కాఱు [పదార్థము
ద్రవిడము. స. దక్షిణదేశము
ద్రవిణము. స. ధనము, బంగారు, బలము
ద్రవ్యము. స. ధనము, ఇత్తడి, మందు, భవ్యము, మంచిపదార్థము, లక్క
ద్రష్ట. స. చూచువాఁడు, న్యాయపుఁదీర్పరి
ద్రష్టవ్యము. స. చూడఁదగినది

ద్రా

ద్రాక్ష. స. ఒకానొకతీఁగె, దాక
ద్రాఘిష్ఠము. స. మిక్కిలిదీర్ఘము
ద్రాపము. స. బురద, స్వర్గము, ఆకాశము
ద్రాపుఁడు స. బుద్ధిహీనుఁడు
ద్రాబ. దే. వ్యర్థుఁడు, అసారము, అసారుఁడు, అధమము, అధముఁడు
ద్రావకము. స. వస్తువులయందుఁ దీసెడి రస విశేషము, బరువైనతాయి, తైలము
ద్రావకుఁడు. స. నేర్పరి, మోసకాఁడు, దొంగ [చేట
ద్రావణము. స. పరుగెత్తించుచేట, కరఁగిం
ద్రావము. స. పరుగు, కరఁగుట
ద్రావిడప్రాణాయామము. స. చిక్కుగల్గి సరళము గానిపని
ద్రావిడము. స ద్రవిడభాష, గంధకచోరము [బుట్టినవాఁడు
ద్రావిడుఁడు. స. ద్రవిడదేశమునందుఁ

ద్రు

ద్రుఘణము. స. ఇనుపసుద్దు, గండగొడ్డలి
ద్రుడ్డు. త. దుడ్డు
ద్రుణము. స. కత్తి, విల్లు, తేలు
ద్రుతము. స. త్వరితము, వడిగలది, కరఁగినది, చీలినది, నకారము
ద్రుతి. స. కరఁగుట
ద్రుపదము. స. బొండకొయ్య
ద్రుమనఖము. స. ముల్లు
ద్రుమము. స. వృక్షము, పారిజాతవృక్షము
ద్రుమామయము. స. లక్క
ద్రుమోత్పలము. స కొండగోఁగు
ద్రువయము. స. త్రాసు, మూర, తూము లోనగు మానము
ద్రువు. స. చెట్టు
ద్రుహిణుఁడు } స. బ్రహ్మ
ద్రుఘణుఁడు }

ద్రూ

ద్రూణము. స. ఎఱ్ఱతేలు, తేలు

ద్రొ

ద్రొబ్బు. దే. గెంటు, పడఁద్రోయు

ద్రో

ద్రోగ్ధ్రుడు. స. హానిచేయువాడు, శత్రువు
ద్రోణకాకము. స. బొంతకాకి
ద్రోణదుఘ స. తూమెడుపాలిచ్చెడి ఆవు
ద్రోణము / ద్రోణాము } దే. దోణము, దోణాము
ద్రోణము. స తూము, నల్తుము, తుమ్మికూర, తేలు, మాలకాకి
ద్రోణి. స. చిన్నదోనె, పసులు మేయు కంచె, కొండపల్లము, పొన్నె, అరిటి, జలగడుగువాని సాధనము, నీలిచెట్టు
ద్రోణుడు. స. ద్రోణాచార్యుడు
ద్రోపది. త. ద్రౌపది
ద్రోహము. స. చెరుపనిచ్ఛ, కీడుతలంపు
ద్రోహి. స. ద్రోహముగలవాడు

ద్రౌ

ద్రౌణికము. స. నల్తుమువిత్తులుచల్లు పొలము
ద్రౌపది. స. ధర్మరాజాదులభార్య

ద్వ

ద్వందము. స. గంటలుకొట్టుచినుపజేయు, జేత
ద్వంద్వము. స. స్త్రీపురుషులజేత, ఇద్దఱు ఒకరితోనొకరుచేయు యుద్ధము, రహస్యము, శీతోష్ణాదులు, రెండు, వివాదము, పోట్లాట, సందేహము, కోట, రహస్యము, ఒకమాసము, జేత, విరుద్ధములగు వేఱు గుణములజేత
ద్వయము. స. జత, రెండు
ద్వయాతిగుడు. .. రజస్తమోగుణరహితుడు, సాత్త్వికుడు
ద్వయి. స. జత, దోయి

ద్వా

ద్వాదశకము. స. పండ్రెండు
ద్వాదశము. స. పండ్రెండవది
ద్వాదశాంగుళము. స. జేన, బిత్తి
ద్వాదశాత్ముడు. స. సూర్యుడు
ద్వాదశి. స. పక్షమునందు పండ్రెండవతిథి, పండ్రెండవది
ద్వాపరము. స. ఒకయుగము, సందేహము
ద్వారక. స. ద్వారవతి, కృష్ణుడునివసించిన యొకపట్టణము
ద్వారపతి / ద్వారికుడు } స. ద్వారపాలకుడు
ద్వారపాలకుడు. స. వాకిటికావలివాడు
ద్వారబంధము. స. వాకిట యిరుప్రక్కలను క్రిందుమీదులనమర్చిన కొయ్యచట్టము
ద్వారము. స. వాకిలి, ఉపాయము, బొక్క
ద్వారమున. దే. మూలమున, గుండా
ద్వారయంత్రము. స. తాళము
ద్వారస్థితుడు / ద్వాస్థుడు } స. ద్వారపాలకుడు

ద్వి

ద్వికకారము. స కాకి
ద్వికము. స. రెండు, కాకి, జక్కవ
ద్విగుణము. స. రెట్టింపు

ద్విగుణాకృతము. స రెండుచాళ్లు దున్నిన పొలము

ద్విజ. స. భారంగి మొక్క, రేణుకయను [గంధద్రవ్యము

ద్విజన్మము. స. పక్షి, పల్లు

ద్విజన్ముఁడు. స. బ్రాహ్మణుఁడు, క్షత్రియుఁడు, వైశ్యుఁడు

ద్విజము. స. పక్షి, పల్లు, పాము

ద్విజరాజు. స. చంద్రుఁడు, గరుత్మంతుఁడు, శేషుఁడు [బ్రాహ్మణుఁడు

ద్విజాతి. స. పక్షి, పాము మొదలగునది,

ద్విజిహ్వము. స. పాము

ద్విజిహ్వుఁడు. స. కొండెగాఁడు

ద్విజుఁడు. స. బ్రాహ్మణుఁడు, క్షత్రియుఁడు, వైశ్యుఁడు

ద్వితయము. స. జత, రెండు

ద్వితీయ. స. భార్య, విదియ

ద్వితీయము. స. రెండవది [పొలము

ద్వితీయాకృతము. స. రెండుచాళ్లుదున్నిన

ద్వితీయుఁడు. స కొడుకు, రెండవవాఁడు

ద్విపటి. స. దుప్పటము, కప్పుడుదుప్పటి

ద్విపద. స. పద్యభేదము

ద్విపదుఁడు. స. మనుష్యుఁడు

ద్విపము. స. ఏనుఁగు, రెంటఁద్రావుడు

ద్విపాద్యము. స. రెట్టింపగుదండుగ

ద్విప్రవ్రజని. స. ఇద్దఱివెంటఁబోవునది, జారిణి [తుపాకి

ద్విభాషి. స. రెండుభాషలు తెలిసినవాఁడు,

ద్విరదము. స. ఏనుఁగు

ద్విరసనము. స. పాము

ద్విరుక్తి. స. రెండుసార్లు చెప్పఁబడినది

ద్విరేఫము. స. తుమ్మెద

ద్విషత్తు } స. శత్రువు
ద్విషుఁడు

ద్విష్టము. స. విరోధమైనది, రాగి

ద్విసీత్యము } స. రెండుమాఱులు దున్నిన పొలము
ద్విహల్యము

ద్విహాయని స రెండేండ్లపెయ్య

ద్వీ

ద్వీపము. స. పులితోలు, దీవి

ద్వీపవతి. స. నది

ద్వీపి. స. పులి, సముద్రము

ద్వే

ద్వేషణుఁడు. స. పగవాఁడు

ద్వేషము స. శత్రుత్వము, పగ

ద్వేషి. స. ద్వేషముగలవాఁడు

ద్వేషించు. స. విరోధించు

ద్వేష్ట. స. ద్వేషించువాఁడు

ద్వేష్యము. స. అసహ్యమైనది, విరోధింపఁదగినది [పగవాఁడు

ద్వేష్యుఁడు. స. ద్వేషింపఁదగినవాఁడు,

ద్వై

ద్వైగుణికుఁడు. స. నూటికి నూఱువంతున పడ్డీపుచ్చుకొనువాఁడు

ద్వైతము. స. జీవాత్మపరమాత్మలకు భేదము చెప్పెడియొకమతము, ఒకానొకవనము

ద్వైధము. స. షడ్గుణములలోనొకటి, భేదమును పుట్టించుట

ద్వైధీభావము స. రెండుగా నగుట, అని శ్చయము, సందేహము
ద్వైపము. స. ద్వీపిచర్మముచేత కప్పఁబడె నది, ద్వీపిసంబంధమైనది, ద్వీపసంబంధ మైనది
ద్వైపాయనుఁడు. స. వ్యాసుఁడు
ద్వైమాతురుఁడు స. వినాయకుఁడు,జరా సంధుఁడు
ద్వైవార్షికము. స. రెండు సంవత్సరముల కొకసారి కలుగునది [దము
ద్వైవిధ్యము. స. రెండువిధములుగలది, భే

ద్వ్య

ద్వ్యర్థి. స. రెండర్థములుగలది
ద్వ్యష్టము. స తామ్రము, రాగి

ధ

ధ. ఒకయక్షరము
ధగధగ. స. ప్రకాశము
ధగద్ధగీయము. స. ధగధగయని వెలుఁగునది
ధట. స. గొయ్యత్రాసు, ధటము
ధటి. స. దట్టి, గోఁచి
ధటిని. స. నూలిమొలత్రాడు
ధట్టి. స. సేన
ధట్టము. స. సమూహము
ధనంజయపురము. స. అగ్నిపర్వతము
ధనంజయము. స. ఒకఉపవాయువు, సర్ప విశేషము, మద్దిచెట్టు
ధనంజయుఁడు. స. అర్జునుఁడు, అగ్ని
ధనకము. స. అత్యాశ

ధనదుఁడు. స. కుబేరుఁడు, దాత
ధనము. స. విత్తము, అప్పులనుంచు, ఆస్తి, భాగ్యము, మిక్కిలి ప్రేమాస్పదమగు వస్తువు, వర్తకాల అసలు, బోఁచుకొన్న సొమ్ము, ఆటలో గెలిచిన బహుమానము, సంకలనప్రకరణము, ధ్వని
ధనహారి. స. నల్లకర్పూరము, బలురక్కెస
ధనాధికారి } స. కోశాధికారి
ధనాధ్యక్షుఁడు }
ధనాధిపుఁడు. స. కుబేరుఁడు
ధని. స. ధనముగలవాఁడు
ధనిక. స. మంచిఆఁడుది, యౌవనముగల [ఆఁడుది
ధనికము. స ధనియాలు
ధనికుఁడు. స. ధనముగలవాఁడు, మంచి వాఁడు, అప్పిచ్చువాఁడు, భర్త
ధనిష్ఠ. స. నక్షత్రవిశేషము
ధనిష్ఠము. స. మిక్కిలి భాగ్యముగలది
ధనుఃపటము. స. మోరటిచెట్టు
ధనుర్ధరుఁడు. స. విలుకాఁడు
ధనుర్వేదము. స. విలువిద్య
ధనువు } స. విల్లు, ఒకరాశి, నాలుగుమూ
ధనుస్సు } రలకొలఁది, మోరటిచెట్టు, విలు
ధనుశ్శ్రేణి స. చాఁగచెట్టు [కాఁడు
ధనుష్మంతుఁడు. స. విలుకాఁడు [వాఁడు
ధన్య. స. ఉపమాత, దాది, ధన్యురాలు
ధన్యంమన్యుఁడు.స. ధన్యుఁడననితలఁచుకొను
ధన్యము. స. భాగ్యము, భాగ్యవంతమగు
ధన్యవాదము. స. వందనము లర్పించుట
ధన్యుఁడు. స. పుణ్యవంతుఁడు
ధన్వంతరము. స. వింటిపట్టు

ధన్వంతరి. స. దేవవైద్యుఁడు, సూర్యుఁడు, మహేశ్వరుఁడు
ధన్వము. స. మెట్టనేల, విల్లు, నిర్జలభూమి
ధన్వయాసము. స. తీఁటకసింద చెట్టు
ధన్వి. స. ఏఱుమద్దిచెట్టు, అర్జునుఁడు, విలుకాఁడు, నేర్పరి
ధమకుఁడు. స. కమ్మరవాఁడు
ధమనము. స. కిక్కసకసవు
ధమని. స. నరము, నఖమనెడు గంధద్రవ్యము, మెడ, అగసాలెవానిగొట్టము
ధమనుఁడు. స. అగ్ని, కొలిమితిత్తినూఁదువాఁడు, క్రూరుఁడు
ధమ్మిల్లము. స. కొప్పు
ధర. స. నేల, మావి, మెదడు [ము
ధరణము. స. ధరించుట, టంకముతో సగ
ధరణి. స. భూమి
ధరణీధరము. స. కొండ, నేలతాలుపు
ధరణీధరుఁడు. స. విష్ణువు, శేషుఁడు, రాజు
ధరణీయము. స. ధరింపఁదగినది
ధరణీశ్వరుఁడు. స. రాజు, శివుఁడు
ధరణీసుతుఁడు. స. అంగారకుఁడు
ధరము. స. కొండ, పత్తి
ధరాధరము. స. కొండ, తాఁబేలు
ధరామరుఁడు. స. బ్రాహ్మణుఁడు, నేలవేల్పు
ధరించు. స. తాల్చు
ధరిత్రి. స. భూమి
ధర్త. స. ధరించువాఁడు
ధర్తవ్యము. స. ధరింపఁదగినది
ధర్మకర్త. స. దేవళమందలి కార్యనిర్వాహకుఁడు, న్యాయము తీర్చువాఁడు
ధర్మచారిణి. స. భార్య
ధర్మజుఁడు. స. ధర్మపత్నికిపుట్టిన కొడుకు
ధర్మజ్ఞుఁడు. స. ధర్మము నెఱిఁగినవాఁడు
ధర్మధ్వజి. స. జీవనార్థము లింగజటాభస్మాదులను ధరించినవాఁడు, తాఁటదమ్ముఁడు, ధర్మధ్వజుఁడు
ధర్మధ్వజుఁడు. స. పైకి భక్తిగలవానివలె నటించుచు నిజమైన భక్తిలేనివాఁడు
ధర్మపత్ని. స. అగ్నిసాక్షిగఁ బెండ్లాడిన పెండ్లాము
ధర్మపుత్రుఁడు. స. యుధిష్ఠిరుఁడు
ధర్మము. స. పుణ్యము, న్యాయము, స్వభావము, ఆచారము, వేదోక్తవిధి, ఉపనిషత్తు, యజ్ఞము, విల్లు, సత్కార్యము, నీతి
ధర్మరాజు. స. యుధిష్ఠిరుఁడు, యముఁడు, బుద్ధదేవుఁడు
ధర్మవాణిజకుఁడు. స. తానుపుణ్యకార్యములను చేయుచునని వర్తకునివలె జనుల వలన లాభమును పొందువాఁడు
ధర్మవైతంసికుఁడు స. తాను దాతయని కనఁబడుటకై యన్యాయార్జితమగు తన ధనమును దానముచేయువాఁడు
ధర్మశాస్త్రము. స. న్యాయశాస్త్రము
ధర్మసంహిత. స. మన్వాది ధర్మశాస్త్రము, స్మృతి [సత్త్రము
ధర్మసత్త్రము. స. అన్నదానముచేయు
ధర్మాత్ముఁడు. స. పుణ్యాత్ముఁడు
ధర్మాధికరణము. స. న్యాయవిచారణస్థలము [రించువాఁడు
ధర్మాధికృతుఁడు. స. న్యాయము విచా

ధర్మాసనము స ధర్మాధికారికూర్చుండుపీఠ [ము
ధర్మి. స. ధర్మముగలది
ధర్మిష్ఠుఁడు. స. ధర్మాత్ముఁడు, విష్ణువు
ధర్ముఁడు. స. యముఁడు, సోమయాజి
ధర్మువు. త. ధర్మము
ధర్మోపదేశము. స. నీతిని బోధించుట
ధర్మ్యము. స. ధర్మమువలన తొలఁగనిది

ధర్షణము
ధర్షము } స. ధైర్యము, గర్వము, స్త్రీని చెఱుపుట, తిరస్కారము, బెదరించుట

ధర్షణి. స. ఱంకుటాలు
ధర్షించు. స. తిరస్కరించు
ధవము. స ఉమ్మెత్తచెట్టు, చండ్రచెట్టు,
ధవళ. స. ఆవు [కదపుట, వణఁకుట
ధవళము. స. తెలుపు, తెల్లనిది, అబోతు
ధవళములు. గ్రా. పాటలభేదము
ధవళాంగి. స. సరస్వతి

ధవళిమ
ధవళిమము } స. తెలుపు

ధవిత్రము. స. యజ్ఞమునందు అగ్నిని విసరుటకై కృష్ణాజినముతో చేయఁబడిన విసనకఱ్ఱ
ధవుఁడు. స. పెనిమిటి, రాజు, మనుష్యుఁడు

ధా

ధాటి. స. దండయాత్ర, దాడి
ధాత. స. బ్రహ్మ, ఒకసంవత్సరము, ధరించువాఁడు, రక్షించువాఁడు

ధాతకి
ధాతుపుష్పిక } స. ఆరెచెట్టు

ధాతువాదము. స. రసవాదము, వ్యాకరణము
ధాతువు. స. వాతములోనగునది, వసలోనగునది, గైరికధాతువు, వృద్ధిలోనగునది, త్వక్కులోనగునది, భూధాతువు లోనగునది, నాడి
ధాత్రి. స. నేల, దాది, తల్లి, ఉసిరిక, ధరించునది, ధరింపఁజేయునది

ధాత్రేయి
ధాత్రేయిక } స. సవతితోడఁబుట్టినది, పాలిచ్చుదాది, భూమి

ధాన. స. దనియాలు, మొగ్గ
ధానము. స. స్థానము, పోషణము
ధానలు. స. బొరుగులు, వేఁపుడుబియ్యము
ధానుష్కుఁడు. స. విలుకాఁడు
ధాన్యము. స. కొలుచు, గోధుమలు మొదలగునవి, దనియాలు
ధాన్యాకము. స. దనియాలు
ధాన్యామ్లము. స. పులియఁబెట్టిన కడుగు
ధామనిధి. స. సూర్యుఁడు [నిరు, కలి
ధామము. స. ఇల్లు, చోటు, కాంతి, ప్రభావము, శరీరము, జన్మము [మొక్క
ధామార్గవము. స. ఆవడచెట్టు, ఉత్తరేను
ధాయ్య. స. యజ్ఞమునందు అగ్నిని ప్రజ్వలింపఁజేయునపుడు పఠించెడు ఋక్కు
ధార. స. పైనుండిపడు నీరు లోనగువాని చాలు, వానకాలు, కత్తిలోనగువాని పదను, కుండలోనగువాని చిల్లి, అశ్వగతి, ప్రవాహము, పరంపర
ధారకము. స. ఆహారము, పథ్యమునకు ముందిచ్చుజావ మొదలగునది
ధారణ. స. భగవంతునిఁదప్ప మఱియొకటి నెఱుఁగమి, మేర, వస్తువినిమయము

ధారణము. స. ధరించుట
ధారణి. స. భూమి [చేయు
ధారపోయు. దే. చేతనీళ్లుపోసికొని దత్తము
ధారము. స. అప్పు
ధారయితవ్యము. స. ధరింపఁదగినది
ధారయిత్రి. స. భూమి
ధారాకదంబము. స. నీరుకడిమిచెట్టు
ధారాగృహీతము. స. దానముగా పొందఁబడినది
ధారాటము. స. గుఱ్ఱము, వానకోయిల
ధారాదత్తము. స. మంత్రపూర్వకముగ నీయఁబడినది
ధారాధరము. స. మేఘము, ఖడ్గము
ధారాళము. స. అడ్డపాటులేనిది [రముగా
ధారాళముగ. దే. సులభముగా, నిరభ్యంత
ధారిక. స. చెవిచోరుపాము, జెఱ్ఱి
ధార్తరాష్ట్రము. స. నల్లనిముక్కు కాళ్లు గలహంస
ధార్తరాష్ట్రుఁడు. స. ధృతరాష్ట్రుని కొడుకు
ధార్మపత్తనము. స. మిరియము [ష్కుఁడు
ధార్మికుఁడు. స. పుణ్యాత్ముఁడు, ధాను
ధార్మిణము. స. ధర్మాత్ములగుంపు
ధార్య. స. ఒకబుక్కు, యజ్ఞమునందు అగ్నిభేదము, కొరిందచెట్టు, ధరింపఁ దగినది [దగినది
ధార్యము. స. ధరింపఁదగినది, సహింపఁ
ధార్ష్ట్యము. స. దిట్టతనము
ధావకుఁడు. స. చాకలవాఁడు
ధావనము. స. పరుగెత్తుట, ప్రవహించుట, ఉతుకుట, శుద్ధిచేయుట, తోముట
ధావని. స. నక్కతోఁక పొన్నచెట్టు
ధావళ్యము. స. తెలుపు

ధి

ధిక్కరించు. స. తిరస్కరించు
ధిక్కారము. స. తిరస్కారము
ధిక్కారి. స. ధిక్కరించువాఁడు
ధిక్కృతుఁడు. స. తిరస్కరింపఁబడినవాఁడు, వెలివేయఁబడినవాఁడు
ధిక్క్రియ. స. ధిక్కారము
ధిగ్దండము. స. చీవాట్లుపెట్టుట
ధిత్సువు. స. మోసముచేయనిచ్ఛగలవాఁడు
ధిషణ. స. బుద్ధి
ధిషణము. స. నివాసస్థానము
ధిషణుఁడు. స. బృహస్పతి
ధిష్ణ్యము. స. గృహము, స్థానము, బలము, నక్షత్రము

ధీ

ధీ. స. బుద్ధి, మతి
ధీంద్రియము. స. జ్ఞానేంద్రియము
ధీతము. స. పానముచేయఁబడినది, తలఁపఁ
ధీతి. స. తలంపు, ధ్యానము [బడినది
ధీపతి. స. బృహస్పతి
ధీమంతుఁడు. స. విద్వాంసుఁడు, బృహస్పతి, బుద్ధిగలవాఁడు
ధీమతి. స. బుద్ధిమంతురాలు
ధీర. స. వ్యంగ్యముగా కోప ప్రకాశము చేయునాయిక, ధీరురాలు
ధీరత్వము. స. ధైర్యము
ధీరము. స. కుంకుమపువ్వు, ధైర్యముగలది

ధీరలలితుఁడు } స. చతుర్విధనాయకులలో నొకఁడు
ధీరశాంతుఁడు }
ధీరాధీర. స. వ్యంగ్యావ్యంగ్యముగా కోప ప్రకాశము చేయునాయిక
ధీరుఁడు. స. విద్వాంసుఁడు, ధైర్యముగల వాఁడు, స్వాతంత్ర్యము గలవాఁడు
ధీరోదాత్తుఁడు } స. చతుర్విధ నాయకుల లో నొకఁడు
ధీరోద్ధతుఁడు }
ధీవరుఁడు. స. జాలరి, కైవర్తుఁడు
ధీసచివుఁడు. స. కార్యాలోచనయోగ్యుం డగు మంత్రి

ధు

ధుంధుమారము. స. కఱదూపము, పట్టుపురుగు
ధుతము. స. కదలింపఁబడినది,విడువఁబడినది
ధుత్తూరము } స. ఉమ్మెత్తచెట్టు
దస్తూరము }
ధుని. స. నది
ధుర } స. బరువు
ధురి }
ధురంధరము. స. బరువుమోసెడి యెద్దు, బరువుమోయునది
ధురంధరుఁడు. స. భారమువహించువాఁడు
ధురీణము. స. బరువుమోసెడియెద్దు, బరువుమోయునది [నేర్పరి
ధురీణుఁడు. స. భారమువహించువాఁడు,
ధుర్యత. స. భారవహనసామర్థ్యము
ధుర్యము. స. బరువుమోసెడియెద్దు, బరువుమోయునది
ధుర్యుఁడు. స. భారము వహించువాఁడు

ధూ

ధూంక్షము. స. తెల్లకాకి
ధూతము. స. కదలింపఁబడినది, విడువఁబడి[నది
ధూననము. స. కదలించుట
ధూపము. స. వాసనగలపొగ, ధూపము
ధూపాయితము. స. తపింపఁజేయఁబడినది
ధూపితము. స. ధూపము వేయఁబడినది, తపింపఁజేయఁబడినది
ధూమకేతువు. స. ఉత్పాతము, అగ్ని,
ధూమధ్వజుఁడు. స. అగ్ని [తోఁకచుక్క
ధూమము. స. పొగ
ధూమయోని. స. మేఘము, అగ్ని
ధూమలము. స. ఎక్కువనలుపు తక్కువ యెఱుపుగలసినరంగు
ధూమిక. స. పట్టమగుమంచు
ధూమ్య. స. ధూమములసమూహము
ధూమ్యాటము. స. పక్షివిశేషము, కూఁకటి మూఁగ
ధూమ్రకము. స. ఒంటె
ధూమ్రపత్త్రిక. స. పొగచెట్టు
ధూమ్రము. స. ఎక్కువనలుపు తక్కువ యెఱుపుగలసినరంగు
ధూర్జటి. స. శివుఁడు
ధూర్తజంతువు. స. మనుష్యుఁడు
ధూర్తము. స.ఒకవిధమగుఉప్పు,ఉమ్మెత్తచెట్టు, హానికరము, త్రుప్పు
ధూర్తుఁడు } స. జూదరి, మోసకాఁడు
ధూర్త }
ధూర్వహత. స. వహించుట

ధూర్వహము. స. బరువు మోసెడియెద్దు, బరువు మోయునది

ధూర్వహుఁడు. స. భారమువహించువాఁడు

ధూళి. స. దుమ్ము, పరాగము

ధూళికదంబము. స. బట్టకడిమిచెట్టు

ధూళిధ్వజుఁడు. స. వాయువు

ధూసరము. స. బూడిదవర్ణము, బూడిద వర్ణముగలది, గాడిద

ధృ

ధృతము. స. ధరింపఁబడినది

ధృతరాష్ట్రుఁడు. స. దుర్యోధనునితండ్రి, సర్పవిశేషము, రాజు

ధృతాత్ముఁడు. స. చాంచల్యములేనివాఁడు

ధృతి. స. ధరించుట, ధైర్యము, సంతోషము, సౌఖ్యము, ఒకగ్రహయోగము, యజ్ఞము, ద్రావకము

ధృవ. స. ముయ్యాకుఁబొన్న

ధృష్టి. స. దిట్టతనము

ధృష్టుఁడు. స. చతుర్విధశృంగారనాయకులలోనొకఁడు, దిట్టతనము గలవాఁడు

ధే

ధేనుక. స. లేఁగటియావు, ఆఁడేనుఁగు, ఆఁడుగుఱ్ఱము, చిన్నకత్తి, పార్వతి

ధేనుకము. స. చీరపేను, ఆవులమంద

ధేనువు. స. లేఁగటియావు

ధేనుష్య. స. బందెపడ్డ, లేక కుదువపెట్టఁబడిన యావు, లేక యెనుము

ధై

ధైనుకము. స. ధేనుకల సమూహము

ధైర్యము. స. ధీరత్వము

ధైవతము. స. సప్తస్వరములలో నొకటి

ధైవత్యము. స. దిట్టతనము, నేర్పు

ధో

ధోరణము. స. వాహనము, ఎక్కఁదగిన యేనుఁగు మొదలగునది

ధోరణి. స. పద్ధతి, పఙ్క్తి

ధౌ

ధౌతము. స. కడుగఁబడినది, తెల్లనిది

ధౌరంధర్యము. స. ధురంధరత్వము

ధౌరితకము. స. జోడన, అశ్వగతిభేదము

ధౌరేయము. స. బరువు మోసెడియెద్దు, బరువు మోయునది

ధౌరేయుఁడు. స. భారమువహించువాఁడు

ధౌర్త్యము. స. ధూర్తత్వము

ధ్యా

ధ్యాత. స. ధ్యానించువాఁడు

ధ్యాతము. స. ధ్యానింపఁబడినది

ధ్యాతవ్యము. స. ధ్యానింపఁదగినది

ధ్యానము. స. చాంచల్యము లేక దేవుని మనస్సులో తలఁచుట

ధ్యానించు. స ధ్యానముచేయు

ధ్యామము. స. కామంచిగడ్డి, దవనము, నల్లనిది

ధ్యాయము. స. కామంచిగడ్డి

ధ్యే

ధ్యేయము. స ధ్యానింపఁదగినది

ధ్రు

ధ్రువ. స. స్రుగ్భేదము, గుఱ్ఱపుసుడి, ముయ్యాకుఁబొన్న

ధ్రువపఱచు. దే. నిశ్చయపఱచు

ధ్రువము. స. ఊహ, నిశ్చయము, మఱ్ఱిచెట్టు, మ్రాను, గసిక, గ్రహయోగవిశేషము, తాళవిశేషము, ఎడతెగనిది. కదలనిది

ధ్రువశీలుఁడు. స. ఒక్కచోటనే నిలుకడగా నుండఁగోరువాఁడు

ధ్రువుఁడు. స. నక్షత్రవిశేషము, ఒకవస్తువు, విష్ణువు, శివుఁడు

ధ్వ

ధ్వంసకుఁడు. స. నాశముచేయువాఁడు

ధ్వంసము. స. నాశము

ధ్వంసితము. స. ధ్వంసము చేయఁబడినది

ధ్వజద్రుమము. స. తాటిచెట్టు

ధ్వజపటము. స. జెండాగుడ్డ

ధ్వజపాతము
ధ్వజభంగము } స. బిడ్డలను పుట్టించే లేకపోవుట

ధ్వజము. స. టెక్కెము, టెక్కెపుకంబము, గుఱుతు, మగగుఱి, గర్వము

ధ్వజారోహణము. స. దేవళములో నుత్సవారంభమందు ధ్వజమెత్తి చేయునొక కర్మము [నటించువాఁడు

ధ్వజికుఁడు స. మతమందు అభిమానమున్నట్లు

ధ్వజిని. స. సేన

ధ్వజుఁడు. స. కల్లమ్మెడువాఁడు

ధ్వననము. స. ధ్వనించుట [న శబ్దము

ధ్వని స. శబ్దము, చేప్పుడు, వ్యంగ్యప్రధా

ధ్వనించు. స. శబ్దించు, మ్రోయు

ధ్వనితము. స. మ్రోయునది

ధ్వస్తము. స. నశించినది, జాఱినది

ధ్మా

ధ్మాకారుఁడు. స. కమ్మరవాఁడు

ధ్మాతము. స. తిత్తితో ఊఁదఁబడినది, రగుల్పఁబడినది

ధ్మానము. స. ఊఁదుట

ధ్మాపితము. స భస్మము చేయఁబడినది

ధ్వా

ధ్వాంక్షము. స. కాకి, కొక్కెర

ధ్వాంక్షి. స. అడవికాకి

ధ్వాంక్షుఁడు. స. బిచ్చమెత్తువాఁడు, మొండివాఁడు, పడ్డవాఁడు

ధ్వాంతము. స. చీఁకటి

ధ్వానము. స. ధ్వని, మ్రోఁత

న

స. ఒక యక్షరము

నంకు. దే. నేలనుకోరాడు

నంగ. దే. నంగనాచి

నంగనాచి. దే. చిట్టతనము కలిగియు బయటికి ఏమియు తెలియని దానివలె నుండునది, పడ్డచిలుక

నంగి. దే. ముక్కుతో పలుకఁబడినమాట

నంగు. దే. ముక్కుతో మాటాడు

నంగుఁడు. స. జారుఁడు [మడి

నంజె. దే. నంజెకొనువస్తువు, ఉపదంశము,

నంజు. దే. కూర లోనగువ్యంజనములను తిను, విషము, నెత్తుపుచచ్చి తెల్లపాఱుట

నంజుడు. దే. మాంసము [తినువాఁడు

నంజుడుదిండి. దే. రాక్షసుఁడు, మాంసము

నంజేలు. దే. ఊరఁగాయలు లోనగునవి
నంజేవాలు. దే. నెత్తురుచేచ్చి తెల్లపాలు
నంటు. దే. స్నేహము, స్నేహితుఁడు
నంటుకత్తె. దే. స్నేహితురాలు
నంటుకాఁడు. దే. స్నేహితుఁడు
నంద్రకాయ. దే. పీత
నంద. స. తిథివిశేషము, మంత, కలిమి, జిత్తులమారితనము
నందకము. స.విష్ణునిఖడ్గము,సంతోషించేనది
నందన. స. కూఁతురు, ఒకసంవత్సరము
నందనము. స. ఇంద్రునియుద్యానవనము, ఉద్యానవనము
నందనుఁడు.స. కొడుకు,సంతోషించువాఁడు
నందము. స. సుఖము, సంతోషము, కప్ప
నంది. స. శివునివృషభము, ఎద్దుమ, జిత్తిచెట్టు సంతోషము, మోదము
నందించే. స. సంతోషించు
నందిని. స. కూఁతురు
నందిముఖి. స. నక్కతోఁకబియ్యము
నందివర్ధనము. గ్రా. ఒకానొకపూఁజెట్టు
నందివర్ధనము. స. అమావాస్య, పున్నమ
నందివృక్షము. స. వృక్షవిశేషము
నందుఁడు. స. ఒకగోపకుఁడు
నంద్యావర్తము. స. పడమటఁ దక్కఁ దక్కినమూఁడుదిక్కుల వాకిళ్లుగలరాజగృహము, నందివర్ధనవృక్షము
నంబి. దే. విష్ణుపూజకుఁడు
నంశుకము. స. హానికరమైనది, సూక్ష్మమైనది
నకనకఁబడు. దే. కృశించు, వాడు
నకనకలాడు. దే. నకనకఁబడు
నకనకలు. దే. కార్శ్యము
నకనకలుగుడుచు } దే. నకనకఁబడు
నకనకగుడుచు }
నకీబు.దే. వెండిబెత్తమువాఁడు, వేత్రధరుఁడు
నకులము. స. ముంగిస
నకులుఁడు. స. ధర్మరాజుతమ్ముఁడు
నకులేష్ట. స. సర్పాక్షిచెట్టు
నక్క. త. జంబుకము, క్షుద్రము
నక్కజిత్తు. దే. నక్కచేయు మోసము, జిత్తులమారితనము
నక్కతోఁకకసవు. దే. సింహపుచ్ఛి
నక్కతోఁకపొన్న. దే. క్రోష్టువిన్నవృక్షము
నక్కతోఁకబియ్యము. దే. ధాన్యవిశేషము
నక్కదోస. దే. క్షుద్రోర్వారుకము
నక్కనరము. దే. ఒకదినుసువేరు
నక్కనేరెడు. దే. భూజంబూవృక్షము
నక్కవైచ్యము. దే. అతివినయము, సంతోషము, సుఖము
నక్కవిరిగి. దే. క్షుద్రశ్లేష్మాతకవృక్షము
నక్కిళ్లు. దే. ప్రక్కపండ్లకీళ్లు
నక్కు. దే. ఒదుఁగు, మ్రానియతుకు, బంగారపుబిళ్ల, బంగారు నఱకఁగా నడుమఁ గనుపట్టెడునిగ్గు, నాఁగటికఱ్ఱు, దాఁగు
నక్కెర. దే. కంది, తొగరిచెట్టు
నక్కెఱు. దే. ఒకానొకచెట్టు
నక్తంకరుఁడు. స. చంద్రుఁడు
నక్తంచరము. స. గుడ్లగూబ
నక్తంచరుఁడు. స. రాక్షసుఁడు, రేద్రిమ్మరి
నక్తకము. స. వస్త్రము, చినిఁగినవస్త్రము, మాసినవస్త్రము

నక్తమారము } స. కానుగుచెట్టు
నక్తమాలము }
నక్తము. స. రాత్రి, వ్రతనియమముతో రాత్రియందు మాత్రము భోజనము చేయుట [మొసలి
నక్రము. స. అడ్డకమ్మి, త్రొక్కుడుకమ్మి,
నక్షత్రమాల. స. ఇరువదియేడుముత్యములు గ్రుచ్చిన యొంటిపేటహారము
నక్షత్రము. స. అశ్విని మొదలగు చుక్క
నక్షత్రసూచకుడు. స. చెడ్డజ్యోతిష్కుడు జ్యోతిషము చక్కగా తెలియనివాడు
నక్షత్రేశుడు. స. చంద్రుడు, చిక్కురా
నఖంపచము. స. గోరుకాల్చునది [యుడు
నఖక్షతము. స. గిల్లుటవలనచర్మముమీద నేర్పడినగోటిగుఱుతు
నఖఖాది. స. గోళ్లుకొఱుకుకొనువాడు
నఖము. స. గోరు
నఖముఖాలనుండి. దే. ప్రతిచోటినుండి
నఖముఖాలు. స. అంతటను, పైనక్రింద
నఖరము. స. నఖము, గోరు, ఆయుధము
నఖరాయుధము. స. పులి
నఖవిష్కిరము. స. మనుష్యుడు
నఖోత్పాటని. స. గోరుగల్లు
నగ. దే. భూషణము, లోహపాత్రము సిద్దెలజోడు, దూది, పొగాకు మొద లగువానికంట్లపు మూట
నగధరుడు. స. విష్ణువు
నగము. స. కొండ, చెట్టు
నగరమార్గము. స. రాజమార్గము
నగరము. స. పట్టణము
నగరి. స. పట్టణము
నగరీయము. స. నగరసంబంధమగునది
నగరు. దే. రాజగృహము, దేవగృహము
నగవరి. దే. నవ్వగలవాడు
నగవు. దే. నవ్వు
నగారి. స. ఇంద్రుడు
నగాధిపుడు. స. హిమవంతుడు
నగారా. దే. చిత్రము
నగించు. దే. నవ్వించు [ము, నవ్వు
నగు. దే. హసించు. ఉపహసించు, హాస
నగుబాటు. దే. ఉపహాసము
నగౌకసము. స. పక్షి, సింహము
నగ్గు దే నుగ్గు
నగ్న. స. దిసమొలయాడుది [చేయుట
నగ్నంకరణము స. దిసమొలగనుండునట్లు
నగ్నము. స దిగంబరమైనది
నగ్నిక. స. నగ్న, దిసమొలయాడుది, సిగ్గులేని స్త్రీ
నగ్నుడు. స. బుద్ధదేవుడు, బట్టువాడు, దిసమొలవాడు
నచ్చిక } దే. నమ్మిక, నమ్మిగ
నచ్చిగ }
నచ్చు. దే. నమ్ము, ఆలస్యము, బాధ
నచ్చుకాడు. దే. అలసుడు, బాధకుడు
నచ్చుపప్పు. దే. నచ్చుగొట్టు
నచ్చుగొట్టు. దే. నచ్చుపెట్టువాడు
నచ్చుపెట్టు. దే. తొందరపెట్టు, బాధించు
నజ్జు. దే. అణఁపు, మిక్కిలి నలగినది
నటనము. స. నాట్యము, నటన, కపట ప్రవర్తనము
నటము. స దుండిగపుమ్రాను

నటవాలు. దే. అశ్వగతివిశేషము

నటి. స. వేశ్య, నట్టువుని పెండ్లాము, కాకిదొండచెట్టు, నాట్యముచేసెడి స్త్రీ

నటించు. స. నర్తించు, వర్తించు, కపటముగా ప్రవర్తించు

నటుఁడు. స. నట్టువుఁడు

నటేశ్వరుఁడు. స. శివుఁడు

నట్ట. దే. పాచిక

నట్టడవి దే. అరణ్యమధ్యము

నట్టనడుము / నట్టకనడుము } దే. సరిమధ్యము

నట్టాడు. దే. నర్తించు, చలించు

నట్టిల్లు. దే. గృహమధ్యము, గర్భగృహము

నట్టు. దే. వాసస్థానము, స్థానము, ఆలస్యము, ఆటంకము, సస్యరోగవిశేషము

నట్టు. త. నట్టువుఁడు

నట్టుక. దే. అటక

నట్టుకొట్టు. దే. ఆలస్యముచేయు

నట్టుకొను. దే. కుదురుకొను, నెలకొను

నట్టుగుఁడు. త. నట్టువుఁడు

నట్టుపులుఁగు దే. నట్టువపులుఁగు, నెమిలి

నట్టువ. త. ఆట, నర్తనము, నట్టువుఁడు

నట్టువకాఁడు. దే నట్టువుఁడు

నట్టువడు. దే. అడ్డిపడు

నట్టువపులుఁగు / నట్టువపిట్ట } దే. నెమిలి, నర్తనప్రియము

నట్టువచావడి. దే. నాట్యశాల

నట్టువాఁడు దే. నట్టువుఁడు

నట్టువుఁడు. త. వేశ్యల కాటఁగఱపునటుఁడు

నట్టువొజ్జ. త. నాట్యోపాధ్యాయుఁడు

నట్టేఱు. దే. నదీమధ్యము

నట్టొట్టు. దే. వానకురిసి వెలిసిన పిమ్మట చూరులోనుండిగాని చెట్ల ఆకులనుండిగాని జలధారలు లోనగునవి నిరంతరముగా పడి యుడిగినవెనుక అచ్చోటఁగాని నిలిచినిలిచిపడెడుబొట్లు, అట్టొట్లు

నట్వాలు. దే. నటవాలు, అశ్వరేచితగతి

నడ. దే. నడక, గమనము

నడక. దే. గమనము, నడవడి, ప్రవర్తనము

నడగఁడు. దే. గుఱ్ఱము

నడగొట్టు. దే. ఉండు, నిలుచు

నడచు. దే. గమనించు, ప్రవర్తించు

నడచుకొను. దే. ప్రవర్తించు

నడజోదు దే. కాలిబంటు, పదాతి

నడత. దే. నడవడి, ప్రవర్తనము

నడతెంచు. దే. నడచు, పోవు

నడదివియ. దే. దివటీ

నడపు. దే. నడవఁజేయు, గమనము, ప్రవర్తనము

నడబావి. దే. నడచిపోవుటకు మెట్లేర్పఱచినబావి

నడము / నళము } స. కిక్కసగడ్డి

నడయాడు. దే. సంచరించు, చలించు

నడవ. దే. తలవాకిటికిని నడిమివాకిటికిని నడిమిచోటు, అళిందము, సేతువు, మార్గము

నడవడి / నడవడిక } దే. నడత, చరిత్రము

నడి. దే. మధ్యము

నడికట్టు దే. మగవారు బిగువునకై నడుమునఁ గట్టుకొనెడు కట్టు, పటకా, సారసనము

నడికట్టుత్రాడు. దే. పిఱుగు నడుమునఁ గట్టెడుత్రాడు

నడికిరేయి } దే. అర్ధరాత్రము
నడికిరే

నడికొప్పు. దే. ఇంటివెనుకనుకొప్పు

నడితి. దే. నడవడి

నడినూకలు. దే. నలినూకలు, అర్ధశంఖుల ములు

నడినెత్తి } దే బ్రహ్మరంధ్రస్థానము
నడునెత్తి

నడిమి. దే మధ్యము

నడిమిదిన్నె. దే. ద్వీపము

నడిమివాఁడు దే. మధ్యవాఁడు

నడివ్రేలు. దే మధ్యమ

నడు. దే. నడి, మధ్యము

నడుఁకు. దే. వడఁకు, కంపించు, కంపము

నడుకొను. దే కంపించు

నడుగలను. దే. యుద్ధభూమి మధ్యము

నడుగుంట. దే. తలనడిమిపల్లము, బ్రహ్మరంధ్రము

నడుచు. దే. నడచు

నడుచొచ్చు. దే. నడుమప్రవేశించు

నడుదింపు. దే. మాంసవిశేషము [ణము

నడనడు. దే. వడఁకుటయందుపగు నడుకర

నడుపు దే. నడపు, ఆచరించు

నడుమంతరము } దే. కొను, మధ్యకాలము, మధ్యకాలమునఁ గలిగినది
నడుమంత్రము

నడుము } దే. కౌను, మధ్యభాగము
నడ్డు

నడుముకట్టుకొను. దే. సిద్ధపడు

నడురేయి } దే. అర్ధరాత్రము
నడురే

నడుకడి. దే. నడకడి

నడుసిరి. దే. [illegible]

నడ్డి. దే. నడుము వెనుకకు వంగిపోవుటలు, కూను. [illegible]

నడ్డికుంట. దే. [illegible]

నడ్డిముక్కువాడు. దే. [illegible]

నడ్డి. దే. నడితి, నడిత

నద్య. స. [illegible]

నద్వంతము } స. [illegible] దేశము
నద్వలము

నతము. స. వంగి[illegible]

నతి. స. నమస్కారము, మ్రొక్కు

నతుడు. స. వంగినవాడు

నత్త. దే. గుల్లయందుండుపురుగు

నత్తగుల్ల. దే. క్షుద్రశంఖము

నత్తి. దే. తడబడుచుమాటాడెడు వ్యాధి విశేషము |నడు

నత్తివాడు దే. నత్తిగలవాడు, ఆక్షేప

నత్తు. దే. తడబడుచుమాటాడు, ముక్కుపోగు

నదము. స. పడమరగాఁ పాఱెడినది, మ్రోఁత, సముద్రము

నది. స. ఆమడకుమీఱిపాఱెడియేఱు, ఏఱు

నదిక. స. చిన్నినది

నదీమాతృకము. స. ఏటినీళ్లచేత పండెడు పైరుగల దేశము

నదీసర్జము. స. ఏఱుమద్దిచెట్టు

నద్ధము. స. కట్టఁబడినది, పైకెత్తఁబడినది

నద్యము. స. నదీసంబంధమైనది

నధ్రి. స. టంగువాఱు

నన. దే. చిగురు, మొగ్గ, పుష్పము

ననంద
ననాంద } స. మగనితోఁబుట్టినది

ననఁబోఁడి. దే. ఆఁడుది, పుష్పమువలె మనోజ్ఞురాలయిన స్త్రీ

ననకారు. దే. వసంతఋతువు

ననీరు. దే. పుష్పరసము, మకరందము

ననయు. దే. పూచే, చిగురించే

ననవిలుకాఁడు
ననవిలుతుఁడు
ననవిల్తుఁడు } దే. మన్మథుఁడు

ననుఁబ్రాయి. దే. చక్కఁగా ఉడుకని బియ్యము

ననుఁబ్రాయివడు. దే. ననుఁబ్రాయియగు

ననుచే. దే. పూచే, చిగిరించే, మొగ్గ యెత్తు, అనురాగమొందు, అతిశయించే, ఇంపగు

ననుపు. దే. అనురాగము, ఇంపు, శరీరమున కనుకూలము, అతిశయము

ననుపుకత్తె. దే. ప్రియురాలు, విటురాలు

ననుపుకాఁడు
నన్పుకాఁడు } దే. ప్రియుఁడు, విటుఁడు

ననుపువడు. దే. స్నేహపడు

నన్న. దే. కుఱుచే

నన్నూఱు. దే. చతుశ్శతము

నన్బ్రాయి. దే. ననుఁబ్రాయి

నపుంసకుఁడు. స. షండుఁడు, పేడి

నప్త. స. మనుమరాలు, మనుమఁడు, ముమ్మనుమఁడు

నప్త్రి. స. మనుమరాలు

నప్పు. దే. బాలకుఁడు

నభము. స. ఆకాశము, శ్రావణమాసము, మేఘము, వర్షాకాలము, ముక్కు

నభశ్చరము
నభసంగమము } స. పక్షి

నభస్యము. స. భాద్రపదమాసము

నభస్వంతుఁడు. స. వాయువు

నభోగజము. స. మేఘము

నభోమణి. స. సూర్యుఁడు

నభోవచనము. స. ఆకాశవాణి

నమనము. స. వంగుట

నమలు. దే. తిను, భక్షించే

నమసితుఁడు. స. అర్చితుఁడు

నమస్కరించే. స. చేమోడ్చు

నమస్కారము. స. చేమోడ్పు

నమస్కారి. స. ముడుఁగుఁదామర

నమస్కృతి. స. నమస్కారము

నమస్య. స. పూజ, సపర్య

నమస్యితుఁడు. స. అర్చితుఁడు

నమస్సు. స. నమస్కారము

నమించే. స. నమస్కరించే

నమితము
నమతము } స. వంగినది

నమిలి. దే. నెమిలి

నముగాములు. దే. మంచిచెడ్డలు

నముచిసూదనుఁడు. స. ఇంద్రుఁడు

నమేరువు. స. సురపొన్నచెట్టు

నమ్మకము. దే. నమ్మిక, విశ్వాసము

నమ్మదుంప. దే. గొట్టిగడ్డ, కశేరుకము

నమ్మించే. దే. నమ్మఁజేయు

నమ్మి. దే. నెమిలి, నెమ్మి

నమ్మిక
నమ్మిగ } దే. నమ్మకము

నమ్ము. దే. నమ్మకముచేయు, విశ్వసించే

నమ్రము. స. వంగినది
నయ. దే. అందము
నయకుఁడు. స. తెలివితో నిర్వహించువాఁడు, రాజ్యతంత్రము నెఱిఁగినవాఁడు
నయగారము. దే. మృదుత్వము, మృదువచనము
నయగారి. దే. మృదుత్వముగలవాఁడు
నయనము. స. కన్ను, పొందించుట
నయము. దే. లాభము, నునుపు, మృదుత్వము, చౌక, మేలైనది. నునుపైనది, అందమైనది, మృదువైనది, ఆరోగ్యము
నయము. స. నీతి, పొందించుట
నయశాలి. స. నీతివంతుఁడు
నయార్థితము. స. వినయముతో వేఁడుకొనఁబడినది
నయించు. స. పొందించు, సంపాదించు
నర. దే. ముదిమిచే వెండ్రుకలయందుఁగలుగు తెలుపు,పలితము, తెల్లఁబాఱినవెండ్రుక
నరకుఁడు. త. దుష్టుఁడు
నరకము. స. దుర్గతి, పాపాత్ములను బాధపఱుచు నొకానొకలోకము
నరకాంతకుఁడు. స. కృష్ణుఁడు
నరగ
నరగజము } దే. భేరి
నరపశువు. స. పశువువంటి నరుఁడు
నరపాలుఁడు. స. రాజు
నరపు. దే. నర, పలితము
నరము. దే. నాడి
నరము. స. రామకర్పూరవృక్షము
నరయానము. స. పల్లకీ
నరయు. దే. ముదిమిచే వెండ్రుకలు తెలుపగు
నరవ. దే. గొంతత్రోవ
నరవాహనుఁడు. స. కుబేరుఁడు
నరసింగఁడు. స. నృసింహుఁడు
నరసింగము. దే. మల్లబంధవిశేషము [ము
నరాంతకుఁడు. స. మనుష్యులను చంపువాఁ
నరాజి
నరాజీ } దే. కత్తి, ఖడ్గము
నరి. స. ఆఁడుది
నరిగె. దే. గొఱ్ఱెంత కరకపక్షివిశేషము
నరిడి. దే. కుందేలును బోలు పశువొక
నరియఁడు. దే. నక్క [విశేషము
నరియు. దే. నరము
నరుఁడు. స. మనుష్యుఁడు, అర్జునుఁడు
నరుపె. దే. గ్రుడ్డులెత్తుకొని బయటికివచ్చుచున్న చీమలబారు
నరుపు. దే. నరపు, పలితము
నరేంద్రుఁడు. స. రాజు, పాములవాఁడు
నర్తకి. స. ఆటకత్తె, ఆఁడేనుఁగు
నర్తకుఁడు. స. నట్టువుఁడు, పాములవాఁడు, ఆడెడువాఁడు
నర్తనప్రియము. స. నెమిలి
నర్తనము. స. నటనము. ఆట
నర్తము. స. నాట్యము
నర్తయిత. స. నాట్యము నేర్పువాఁడు
నర్తించు
నర్తిల్లు
నర్తిలు } స. నర్తనముచేయు, ఆడు
నర్దనము. స. అఱచుట, స్తోత్రముచేయుట
నర్మగర్భము. స. పరిహాసముగలమాట
నర్మద. స. ఒకయేఱు
నర్మదుఁడు. స. నర్మసచివుఁడు [షము
నర్మము. స. పరిహాసము, మేలము, సంతో

నర్క్మిలి. దే. అపేక్ష, అర్క్మిలి
నఱకు. దే. ఖండించు, నఱకుడు
నఱకుడు. దే. ఖండనము
నఱకుడుపడు. దే ఖండితమగు
నఱవ దే. అఱవ, సాధువుకానియావు
నఱుకు. దే. నఱకు, నఱకుడు
నఱుకుడు. దే. నఱకుడు
నఱుకుపరువడి. దే శస్త్రవిద్యావిశేషము
నఱుకుబియ్యము. దే. నుంబ్రాయి
నఱుకులాడు. దే. ఒకరినొకరు నఱుకుకొను
నఱుజే. దే. అణువు
నఱుమాడు. దే పొడిచేయు
నఱుము. దే. పొడిచేయు, పొడి
నఱ్ఱి. దే. ప్రయాసముచేత పిదుకఁ దగిన యావు, ప్రయాసముచేత బండికి పూన్పఁదగినయెద్దు
నల. త. నల్ల
నలఁక. దే. నలఁకువ
నలఁకువ. దే. వ్యాధి, శ్రమము, బాధ
నలఁగు. దే నలియగు, పీడితమగు, చెడు, శ్రమపడు
నలఁగుడు. దే. పీడనము
నలఁగుడువడు. దే. పీడితమగు
నలఁగుడువెట్టు. దే. పీడించు
నలఁచు. దే. నలఁగఁజేయు
నలకు. దే. భాండవిశేషము
నలకూబరుఁడు. స కుబేరునికొడుకు
నలత } దే. పురాణించినరోగము, బలహీనము, రోగము
నల }
నలదము. స. వట్టివేరు, పూఁదేనె
నలమేనిదొర. దే. విష్ణువు, కృష్ణుఁడు
నలి. దే. రోగము, పొడి, నలఁగినది, సన్నము, అత్యంతము, యోగ్యముగా, ప్రేమ, స్వల్పము
నలి. స. గువ్వగుత్తిక చెట్టు
నలిక. స. గొట్టము
నలికండ్లపాము. దే. నలికీఁచు, రక్తపుచ్ఛిక
నలికము. దే. సన్నఁదనము, సూక్ష్మము
నలికిరి } దే. నలికండ్లపాము
నలికీఁచు }
నలిగులి. దే. మిక్కిలి నలఁగినది
నలిగొట్టు దే. సన్నమగునది
నలితిండి. దే. చిఱుదిండి
నలితిండికాఁడు. దే. సోమరి
నలినము. స. తామర, నీరు
నలిని. స. తామర, తామరకొలను, తామరతీఁగ
నలినూకలు. దే అర్ధతండులములు, పొడి
నలిబిలి. దే. అల్లకల్లోలము
నలియు. దే. నలఁగు, భయము నొందు
నలిరేఁగు. దే. విజృంభించు
నలు. దే. నాలుగు
నలుఁగు. దే. నలియగు, స్నానమప్పుడు దేహమందు రాచుకొనుటకు కొన్ని గంధద్రవ్యములు చేర్చియుంచిన సున్నిపిండి, వధూవరులకు నలుఁగుపిండితో నలుఁగు పెట్టుట
నలుఁగుడు. దే. నలఁగుడు
నలుఁడు. స. ఒకరాజు, ఒకవానరుఁడు
నలుకువ. దే. రోగము, బాధ
నలుగడ. దే. నాలుగుదిక్కుల సమాహారము
నలుగాళ్లు. దే. నాలుగుకాళ్ల జంతువులు
నలుగురు. దే. నలుగురు జనులు
నలుచు. దే. నలియఁజేయు, త్రోము
నలుతుము. దే. నాలుగుతూములు
నలుపు. దే. నీలవర్ణము, నీలవర్ణముగలది

నలువ. దే. బ్రహ్మ
నలువమోము. దే. నలువదిమంది
నలువది. దే. నాలుగుపదులు
నలువపడఁతి. దే. సరస్వతి
నలువు. దే. సౌందర్యము, సామర్థ్యము, నేర్పు, ఒప్పినదైనది
నలువురు. దే. నలుగురు
నలుసాల. దే. చుట్టుకొల్లారు, చతుశ్శాల
నలుసు. దే. తృణాదిలేశము, రేణువు
నల్చదరము. దే. నలుచేదరము
నల్గురు. దే. నలుగురు
నల్తుము. దే. నలుతుము
నల్ల. దే. నెత్తురు
నల్ల. త. నలుపు, బొగ్గు, నలుపైనది
నల్లగఱిక. దే. బాలతృణము
నల్లగలువ. దే. ఇందీవరము
నల్లగిల్లు. దే. నల్లపడు
నల్లగ్రుడ్డు. దే. కంటిలోనినల్లని గ్రుడ్డు
నల్లచీమ. దే. మర్కటపిపీలిక
నల్లచ్చిగాఁడు. దే. భరద్వాజపక్షి
నల్లజీడి. దే. భల్లాతకి
నల్లజీలకఱ్ఱ. దే. ఒకమందువిత్తు
నల్లతీఁగ. త. కమ్మెరాకుతీఁగ
నల్లత్రాఁచు. దే. కృష్ణసర్పము
నల్లదాసరిగాఁడు. దే. తాఁబేలు
నల్లదిరిసెనము. దే. ఇరుగుడుచెట్టు
నల్లద్రావుడు. దే. రాక్షసుఁడు
నల్లన. త. నలుపు, కృష్ణవర్ణము
నల్లనయ్య. త. కృష్ణుఁడు, కటిపేల్పు
నల్లనేల. దే. కృష్ణభూమి

నల్లపెసలు. దే. శింబికములు
నల్లపూస. దే. చిన్నినల్లగాజుపూస
నల్లమందు. దే. అఫీని [మనుమడు
నల్లమనుమడు. దే. మిక్కిలి తరాల
నల్లమొలమైత్త. దే. హేమిక
నల్లవడు. దే. నల్లనగు
నల్లవలువతాలుపు. దే. బలరాముడు
నల్లకో } దే. దొర
నల్లపో }
నల్లి. దే. పరుపులయందుండి నెత్తురుత్రాగు పురుగు, మత్కుణము
నల్లిండ్లు. దే. అగ్రహారము
నల్లిక. దే. వనికండ్లపాము
నల్లె. దే. జేన
నల్లెడ } దే. ఒకసెముడుతీఁగ, పుత్రవల్లి
నల్లేడ }
నల్వది. దే. నలువది
నల్వము. స. నన్నూఱుమూరల దూరము
నల్వురు. దే. నలువురు
నవ. దే. జిల, దురద
నవఁత. దే. నవయుట, దుఃఖము, దీర్ఘజాడ్యము, క్షయరోగము
నవకము. దే. మృదుత్వము, యౌవనము
నవకము. స. తొమ్మిది
నవక్షారము. స. నవాసారము
నవగోజె. దే. పెద్దగుడారము
నవత్. స. ఒకసించెడి
నవత. స. నూతనత్వము
నవతి. స. తొంబది
నవనము. స. స్తోత్రము

నవనవలాడు. దే. మొక్కలు మొదలైనవి చక్కగా వృద్ధిపొందు
నవనీతము స. అప్పుడు చిలికియెత్తినవెన్న
నవపారకుఁడు. స. క్రొత్త యుపాధ్యా
నవప్రసూత. స. బాలెంతరాలు [యుఁడు
నవమము. స. తొమ్మిదవది
నవమాలిక. స. విరజాజిచెట్టు [తొమ్మిదవది
నవమి. స. పక్షమునందు తొమ్మిదవతిథి,
నవము. స. స్తోత్రము, నూతనము
నవయు. దే. రోగాదులచేతఁ గృశించు, శుష్కించు
నవరంగము. స. గృహవిశేషము
నవరంధ్రములు. స. దేహమందలి తొమ్మిది రంధ్రములు
నవరాత్రము. స. ఆశ్వయుజ శుద్ధమందు తొమ్మిదిదినములు జరుగు దుర్గాపూజ
నవరు. దే. నగరు, రాజభవనము, సొగసు
నవల, నవలా } దే. స్త్రీ
నవాతు. దే. మిక్కిలి తెల్లనిగడ్డచక్కెర
నవారు. దే. మంచెమునకల్లునాడా
నవాసాగరము. దే. ఒకదినుసుఉప్పు
నవి. దే. గోడపెట్టుటకై మట్టిత్రవ్వియెత్తిన పల్లము
నవీకరణము. స. క్రొత్తదిగాచేయుట
నవీనము. స. నూతనము, క్రొత్త
నవేతరము. స. ప్రాఁతది
నవోఢ, నవ్యస్త్రీ } స. క్రొత్తగా పెండ్లియయిన ఆఁడుది
నవ్యము. స. క్రొత్తది, నుతింపఁదగినది

నవు, నవ్వు } దే. హసించు, వికసించు, పరిహసించు, అపహసించు, హాసము, వికాసము, పరిహాసము, అపహాసము
నవ్వుఁబాటు. దే. నగుఁబాటు
నవ్వుటాల, నవ్వుటాలు } దే. నవ్వులాట
నవ్వులబండి. దే. నవ్వెడుస్వభావము గలస్త్రీ
నవ్వులాట. దే. పరిహాసము, నగుట
నశించు. స. నాశమగు
నశింపు. స. నాశము
నశ్వరము. స. నశించునది
నష్టజాతకము. స. పోయినజాతకమును మరల నేర్పఱచుట
నష్టము. స. నాశమునొందినది, మఱుఁగుపడినది, మరణము
నష్టి. స. నాశము, ద్రవ్యనాశము [వాఁడు
నష్టేంద్రియుఁడు. స. పుంస్త్వముపోయిన
నస దే. దురద, ఉపద్రవము
నస. స. నాసిక [రిణి
నసగూఁటి. దే. కామోద్రేకముగలది, జా
నసగూఁడు. దే. కామోద్రేకము
నసలించు. దే. వికలముచేయు
నసిమిరి. దే. దురద [సూచన
నసుకు. దే. అసత్యము, అసత్యపుమాట,
నస్తితము, నస్యోతము } స. ముక్కుత్రాడు కట్టిన యెద్దు
నస్య. స. ముక్కుత్రాడు, ముక్కు
నస్యము. స. పొగాకుతోఁ జేయఁబడిన ముక్కుపొడి, అఘ్రాణౌషధము
నళ. స. ఒకసంవత్సరము

నా

నా. దే. నేను అనుదానికి ప్రాతిపదికము

నాంతము. స. అంతములేనిది

నాంతరీయకము. స. వేఱుచేయఁగూడనిది

నాంత్రము. స. స్తోత్రము

నాంది. స. బ్రాహ్మణులుచేయునట్టి ఆశీర్వాదము, నాటకారంభమునందు జరిపెడు మంగళము, భేరి

నాందీకరుఁడు / నాందీపాది } స. ఆశీర్వాదము చేయువాఁడు, భేరివాయించువాఁడు

నాఁగటిచాలుకూర. దే. లాంగలీశాకము

నాఁగటిచాలుపేరియలివ. దే. సీత

నాఁగటివిప్పు. దే. నాఁగటిమంప, పణత

నాఁగటిజోదు. త. బలరాముఁడు

నాఁగలి. త. దున్నెడు సాధనము

నాఁగు. దే. ధాన్యమునకు వడ్డిగా నిచ్చు [ధాన్యము

నాఁగురు. త. నాగిరిచెట్టు

నాఁగెలు / నాఁగేలు } త. నాఁగలి

నాఁచికోలు. దే. నాఁచికొనుట, అపహరించుకొనుట [దొంగ

నాఁచు. దే. అపహరించు, తీఁగపాఁచి,

నాఁడు దే. ఆకాలము, ఆదినము, కాలము

నాఁడెకాఁడు. దే. నాణెకాఁడు

నాఁడెము. త. నాణెము

నాఁపరాయి. దే. విషశిలనున్నని పెద్దరాయి

నాకబలి. స. నాగవల్లి

నాకము. స. స్వర్గము, ఆకాశము

నాకిని. స. దేవతాస్త్రీ

నాకు. దే. లేహనము చేయుట

నాకి. స. సర్వ్యాకృత్యసము

నాకులు. స. దేవతలు

నాకుప్ర. స. పుట్ట, కొండ

నాకేశుడు. స. ఇంద్రుడు

నాక్రము. స. క్రమము లేనిది

నాగ. త. పూర్వము, పెద్ద

నాగడు. త. [illegible]

నాగకేసరము. స. ఒకానొకచెట్టు

నాగకేసులు. దే. ధాన్యవిశేషము

నాగగన్నేరు. దే. ఒకవిధమగు గన్నేరు

నాగజిహ్వక. స. మణిసిల [నాగవాసము

నాగదంతకము. స. గొండ్లెము తగిలించెడు

నాగదాళి. దే. ఒకవిధమగు ముండ్లచెట్టు

నాగపడగలపంట. గ్రా. స్త్రీకంఠభూషావిశేషము

నాగపడగలు. గ్రా. పాపటపడగలవంటివేర్పడియుండు కర్ణభూషావిశేషము

నాగపసాని / నాగప్పసాని } త. నాగవల్లి నడపెడు ముత్తైదువ

నాగపాశము. స. వరుణునియాయుధము

నాగపెంజెర. దే. ఒకవిధమగుపెంజెర

నాగబంధము. త. సర్పాకారరచన

నాగబల. స. బిఱ్ఱచెట్టు

నాగబెత్తము. త. పొన్ను వేసిన మంత్రపూతమైన చిన్న పేము

నాగమల్లె. త. ఒకవిధమగుమల్లె

నాగము. స. తగరము, పాము, ఏనుగు, కొండ, గ్రహము, మబ్బు, ఒకఉపవాయువు, గొండ్లెముతగిలించెడు నాగవాసము, ముస్తె, నాగకేసరము, పొన్నచెట్టు, శ్లేష్మము, సీసము

నాగముస్తె. త. భద్రముస్తకము
నాగరంగము. స. నారంగము, నారంజచెట్టు
నాగరము. స. సొంటి, ముస్తె, నాగరదేశీయాక్షరము, గోరంటమొక్క, నగరమునఁబుట్టినది
నాగరము (గ్రా.) స్త్రీలు తలయందుధరించెడు సర్పాకృతియగుభూషణవిశేషము
నాగరికత. స. నాణెము
నాగరికము. స. నాణెమైనది
నాగరుఁడు. స. పట్టణమందుకాఁపురముండు మనుష్యుఁడు, తెలివిగలవాఁడు
నాగరుకము. స. నారింజకాయ
నాగరేయకము. స. నగరసంబంధమైనది
నాగర్యము. స. తెలివి, నేర్పు
నాగలోకము. స. పాతాళము
నాగవము. స. ఒకకరణము
నాగవలి. త. నాగవల్లి
నాగవల్లి. త. పెండ్లిలో నాలవనాఁడు జేరుగు శుభకార్యము
నాగవల్లి స. తమలపాకుతీఁగ
నాగవాసము. దే. గొండ్లెము తగిలించెడు రెండుకొనలు రచించిన యినుపకమ్మి
నాగవాసము. త. వేశ్యాసమూహము, ఆటమేళము
నాగవాసము. స. నాగలోకము
నాగసంభవము. స. సిందూరము
నాగసరము. త. పాములవాఁడు ఊఁదెడు బుఱ్ఱ, సన్నాయి
నాగసుగంధ. స సర్పాక్షిమొక్క [బుఱ్ఱ
నాగస్వరము. స. పాములవాఁడు ఊఁదెడు
నాగాంతకుఁడు. స. గరుత్మంతుఁడు
నాగిని. త. లోకాంతరముపొంది దేవతాత్వము వహించిన ముత్తయిదువ
నాగిని. స. గొల్లజిడ్డుమొక్క
నాగుఁబాము. దే. నాగము
నాగులు. త. నాగుఁబాము
నాగువు. త. నాగుఁబాము
నాగోదము. స. ఉదరత్రాణము
నాచికేతుఁడు. స. అగ్ని
నాట. స. రాగవిశేషము
నాటకము. త. నర్తనము, ప్రవర్తనము
నాటకము. స. గ్రంథవిశేషము, పూర్వచరిత్రముల వేషములతోఁ గనుపఱచి యాడుట
నాటకసాల. త. నాట్యశాల [ది
నాటకీయము.స. నాటకమునకుసంబంధించిన
నాటకుఁడు. స. వేషగాఁడు, నాట్యమాడువాఁడు [ది
నాటయితవ్యము.స.నాటకముగానాడఁదగిన
నాటిక. స. ఆట, ఒకనాటకము
నాటు. దే. గ్రుచ్చుకొను, భూమిలో నాఱులోనగువాని గ్రుచ్చు, నాట్నము
నాటుకొను. దే. సెలకొను
నాటుకొలుపు. దే. నాటుకొనఁజేయు
నాట్నము } దే. నాఱులోనగువాని నాటుట
నాటనము }
నాట్యప్రియుఁడు. స. శివుఁడు
నాట్యము. స. నృత్యము, నృత్తగీతవాద్యములకూడిక
నాడి. స. నరము, గడియకాలము, నారికుఱుపు, ఈనె, కాఁడ, గొట్టము

నాడింధమము. స. కొలిమితిత్తి

నాడింధముఁడు స. అగసాలెవాఁడు

నాడిక. దే. దేశము

నాడిక. స. గడియకాలము

నాడీవ్రణము. స. నారికురుపు

నాడు. దే నాటు, దేశము, జనపదము

నాడె దే. నడుమనూలికండెయుంచినేసెడు సాలెవాని సాధనవిశేషము [ణెము

నాణకము. స. రూపాయ మొదలగు నా

నాణెకత్తె. త. నాణెముగలది

నాణెకాఁడు. త. నాణెముగలవాఁడు, నాణెమును కనిపెట్టఁగలిగినవాఁడు

నాణెము. త. ముద్రింపఁబడినరాగి, వెండి, బంగారములబిళ్ల, ఇచ్చి పుచ్చుకొనుట యందలి యోగ్యత, నాగరికత

నాతము. దే. బత్తెము

నాతి
నాతుక } దే. స్త్రీ

నాత్రము. స. స్తోత్రము, ఆశ్చర్యము

నాదము. స. ధ్వని, మ్రోఁత

నాదారక. దే. ఎడతెగకుండ

నాదారు. దే. మాను, తగ్గు, తక్కువవాఁడు

నాదించు. స. మ్రోఁగు

నాదు. త ధ్వని, మ్రోఁత [ధమైనది

నాదేయము. స. కైవడిముస్తె, నదీసంబం

నాదేయి. స. కిత్తలిచెట్టు, తక్కిలిచెట్టు, దాసనవృక్షము, నేలనేరేడుచెట్టు

నాద్యము. స. నదీసంబంధమైనది, నదిలో

నాధము. స. ముకుత్రాడు [పుట్టినది

నాధవంతుఁడు. స. పరాధీనుఁడు

నాథవతి. స. నాథుఁడుగలది, పెనిమిటిగలది

నాథుఁడు. స. పెనిమిటి. దేఁడు, యజ

నాన. త. సిగ్గు [మానుఁడు

నానఁబెట్టు. దే. నానఁబోయు, నానవేయు

నానఁబ్రాలు దే. నానబియ్యము

నానగండ. త. సిగ్గుమాలినవాఁడు

నానబియ్యము. దే. నానఁబెట్టిన క్రొత్తచేరుడు బియ్యము, లాజము

నానాఁడు. దే. అప్పుడప్పుడు

నానాత్వము. స. అనేకత్వము

నానారూపము. స. పలువెఱఁగులు గలది

నాను. దే. ఒలాములలో బహుకాలముండు నానుత్రోవి, స్త్రీకంఠాభరణము

నానుత్రోవి. దే. కంఠాభరణవిశేషము

నానుచు
నాన్చు } దే. నానఁజేయు

నానుడి. దే. కింవదంతి, సామెత

నానుడు. దే. తడిసినది

నానుడువాన. దే. విడువక కురిసెడు పొడి పొడి చినుకుల వర్షము

నానుపు దే. చేలఁచేయు

నానుబోర. దే. మాంసముగల బొమ్మ

నాత్తైల. దే. జొంతికయను భక్ష్యవిశేషము

నాపకుఁడు. స. నాశకుఁడు

నాపసాని. త. నాగవసాని

నాపితుఁడు. స. మంగలవాఁడు

నాభి. స. కస్తూరి, బొడ్డు, వసనాభి, బండి కంటి నడిమి తూము

నాభిక. స. బొడ్డు

నాభిజన్ముఁడు. స. బ్రహ్మ, పొక్కిలిచూలి

నామకరణము. స. బిడ్డలకు పేరుపెట్టుట

నామకార్థము. స. పేరునకుమాత్రము
నామగుంట. దే. గళగర్తము
నామధారకుఁడు. స. గొప్పవానిపేరును మాత్రము పెట్టుకొన్నవాఁడు
నామధేయము. స. పేరు
నామమడఁచు దే. చంపు
నామము. దే. నొసటపెట్టుకొనెడు బొట్టు
నామము. స. నామధేయము [శము చేయు
నామముపెట్టు. దే. మోసము చేయు, నా
నామరులు. దే. పాచికలు [హీనుఁడు
నామవర్జితుఁడు స. పేరులేనివాఁడు, బుద్ధి
నామికము. స. పేరుసంబంధమైనది
నామితము. స. వంచఁబడినది
నాము. దే. జొన్న మొదలగువానికొయ్య గాలునచిగిరించిన మొలక
నాముపాసన. దే. అసహ్యమగు వాసన
నాయఁకరము. దే. ఆధిపత్యము
నాయఁకవాడి, నాయఁకవాళి దే. సేవ్యపురుషులను పరామరిక చేసెడు దివాణపు బంటు, ఊరిబంట్రౌతు
నాయఁకుఁడు. త. అధిపతి, పన్నిద్దఱు భటులకధిపతి
నాయఁడు. త. ప్రభువు, బలిజెలు మొదలగు వారిపట్టపుఁబేరు
నాయకము, నాయకరత్నము స. పతకమునడిమిరత్నము
నాయకుఁడు. స. అధిపతి, శృంగారరసాలంబనపురుషుఁడు, శ్రేష్ఠుఁడు
నాయన. దే. తండ్రి, ప్రీతితో పిలుచుట యందుపయోగపడుపదము
నాయము. త. న్యాయయుక్తము
నాయము. స. ప్రాపణము, నీతి [భార్య
నాయిక. స. శృంగారరసాలంబన స్త్రీ,
నార. దే. చీల్చినతాటిమట్ట మొదలగునది, జనుము లోనగువాని పీచు, కూరమీఁది పీచు, తాడులోనగువానిపీచు
నారంగము. స. నారింజచెట్టు, అమడబిడ్డ
నారకము. స. నరకము, నరకసంబంధమగు
నారట్టము. స. బీటిక నేల [నది
నారణపక్కి. త. నారాయణపక్షి
నారదంతకము. దే. ద్వారపునిడుపుకమ్మి
నారదత్వము. స కలహకారితనము, కొండె గానితనము
నారదబ్బ. దే. ఒకవిధమగుదబ్బ
నారదము. స. నారింజచెట్టు, మేఘము
నారదుఁడు. స. ఒకానొకదేవముని
నారమడి. దే. ఒకవిధమగునారతో నేసిన మడివస్త్రము
నారము. స నరులసమూహము, అప్పుడు పుట్టినదూడ, ఆత్మసంబంధమైనది, ఉదకము, నరసంబంధమైనది, సొంటి
నారములు. స. నీళ్లు
నారలు. దే. చెట్టుమీఁదిపట్ట, వల్కలము
నారసము. త. నారాచము
నారాచము. స. అచ్చేము ఇనుపబాణము, గంటము, నిటియేనుఁగు [సానము
నారాచి స. బంగారునఱకెడుపనిముట్టు,
నారాజి, నారాజీ దే ఖడ్గము
నారాయఁడు. స. నారాయణుఁడు, పర
నారాయణపక్షి. స. పక్షివిశేషము [మాత్మ

నారాయణము. స. తైత్తిరీయ మను వేద భాగమునందొకపన్నము, రావిచెట్టు
నారాయణి. స. పార్వతి, లక్ష్మి, పిల్లపీచర మొక్క
నారాయణుఁడు. స. విష్ణువు, సూర్యుఁడు, చంద్రుఁడు, బ్రహ్మ, శివుఁడు, అగ్ని, పరమాత్మ
నారి. దే. వింటిమయల్లెత్రాడు
నారి. త. నారికుఱుపు
నారి. స. ఆఁడుది
నారింజి. త నారంగము
నారికడము. త. నారికేళవృక్షము
నారికము. స నీటిసంబంధమైనది
నారికాయ. దే. అల్లెత్రాటితాఁకుడువలన చేతియందుఁ గలిగినకిణము
నారికుఱుపు. దే. నెలపుండు, నాడీవ్రణము
నారికేళము. స. టెంకాయచెట్టు
నారీజీవుఁడు. స. తనభార్యను ఇతరులకడ్డకుఁ బంపి యందువలన జీవించువాఁడు
నారుచేసు } దే. నాటఁజేయు,నాడఁజేయు
నార్చు
నారు. దే. నాట్నమునకుఁగాను మడిచేగా విత్తులుపోసి మొలపించిన మొలకలు
నాలి. దే. కుత్సితపుపని, కుత్సితము, మందము, పంచకము
నాలిక. దే. నాలుక
నాలికచేఱు. దే. తృణవిశేషము, పశు వ్యాధివిశేషము
నాలికుఱుపు దే. నారికుఱుపు
నాలిబూతము } దే. కుత్సితుఁడు, కుత్సితురాలు
నాలిముచ్చు
నాలియడుపు. దే. పంచకపువిద్దు
నాలుక దే. జిహ్వ
నాలుకలు. దే. సప్తజిహ్వకలు, జ్వాలలు
నాలుగు }
నాల్గు } దే. మూఁడునొకటి
నాలువు }
నాల్క. దే. నాలుక
నాల్గుకన్నులవెల్పు దే. అగ్ని
నావ. స. ఓడ
నావసేకము. స. మైత్రసీ, శాంతమైనది
నావమికము. స. తొమ్మిదవది
నావి. దే. నస్యరోగము
నావికుఁడు. స. ఓడనడపువాఁడు
నాశ్యము. స. నాశనముచేయదగినది,స్తోత్రా ర్హమైనది, క్రొత్త [ములేమి
నాశము. స. చేటు, కనఁబడమి, అనుభవ
నాశితము. స. నశింపఁజేయఁబడినది
నాశిల్లు } స నశించు, కృశించు
నాశిలు
నాష్టికుఁడు. స. నష్టమును పొందినవాఁడు, పోయినవస్తువున కధికారి [కమ్మి
నాస. స ముక్కు, ద్వారముమీఁది అడ్డ
నాసత్యులు. స. అశ్వినీదేవతలు
నాసాపరిస్రావము. స ముక్కులోని చీమిడి కారుట
నాసామణి. స. ముక్కెర
నాసి. దే. కల్ల
నాసిక. స. ముక్కు
నాసికామలము. స. చీమిడి
నాసిల్లు. ద. నశించు
నాసీరము. స. సేనాముఖము, దర్పము
నాసీరుఁడు. స. సేనాధిపతి
నాస్తికత స పరలోకము లేదనెడుబుద్ధి
నాస్తికుఁడు . స. పరలోకము లేదనెడువాఁడు
నాస్తిక్యము. స. నాస్తికత

నాళము. దే. లాడము

నాళము. స. తామర మొదలగువానికాఁడ, గ్రోవి, చిమ్మనఁగ్రోవి, అగసాలెవాని ఊఁదుఁగ్రోవి

నాళి. స. కూరయొక్కనార, నరముకాఁడ

నాళికేరము. స. నారికేళము

నాళీకము. స. తామర, బాణము, బాణపు ములికి

నాళీకాసనుఁడు. స. బ్రహ్మ

ని

నింకెఱ. దే. శీఘ్రము, తత్ క్షణము

నింగి. దే. ఆకాశము

నింగిచూలి. దే. వాయువు

నింగిమిరి. దే. సువర్చలవృక్షము

నింగివడు. దే. అస్తమించు

నింగిసిగ. దే. శివుఁడు, వ్యోమకేశుఁడు

నించు. దే. నినుచు, నిండఁజేయు,నిండించు

నింట. దే. జలపూరము

నిండఁబడు } దే. నిండు
నిండారు }

నిండు. దే. పూర్ణమగు, పూర్ణత, పూర్ణము

నిండుకొను. దే. నిండు, అయిపోవు

నిండుకొలుపు. దే. నిండఁజేయు

నింద. స. దూఱు, అపదూఱు

నిందించు. స. దూఱు

నిందితుఁడు. స. దూఱఁబడినవాఁడు

నింద్యుఁడు. స. దూఱఁదగినవాఁడు

నింపారు. దే. సమృద్ధము, సొమ్మసి

నింపాఱు. దే. నిరుసారు

నింపిరి. దే. మలిన్, మలము

నింపు. దే. నించు

నింబకరువు. స. వారిజేపుచెట్టు

నింబము. స. వేఁపచెట్టు

నికటము. దే. నిర్బంధము

నికటము. స. సమీపము, సమీపమైనది

నికము. దే నిక్కము

నికరము. దే. త్రోపుడుపోఁగా మిగిలినది

నికరము. స సమూహము, నిధి, శ్రేష్ఠము

నికర్తనము. స. కోయుట

నికర్షణము. స. ఇంటివెనుకటిపెరడు, ఆట భూమి

నికష. స. రాక్షసులతల్లి

నికషణము. స. ఒరయుట

నికషము. స. ఒరగల్లు, సాన

నికషాత్మజుఁడు. స. నిర్బుతి

నికామనము. స. కోరుట

నికామము. స. యథేచ్ఛము

నికాయము. స. ఇల్లు, తెగ, ప్రోగు

నికాయ్యము } స. గృహము
నీకాయ్యము }

నికారణము. స. వధము, కొల

నికారము. స. వంచన, ధాన్యముప్రోగు చేయుట

నికాశము. స. నిశ్చయము, తుల్యము

నికుంచకము. స. సోల

నికుంజము. స. పొదరిల్లు

నికుంభము. స. దంతిచెట్టు

నికురుంబము. స సమూహము

నికృంతనము. స. ఖండనము

నికృతప్రజ్ఞుఁడు. స. దుష్టమనస్సుగలవాఁడు, వంచనయందు నేర్పుగలవాఁడు

నికృతము. స దూఱఁబడినది, వంచింపఁ బడినది, త్రోపుఁడుచేయఁబడినది

నిక్ృతి. స. బెదరుమాట, వంచన, త్రోపుడు
నిక్ృత్తము. స. నఱకఁబడినది
నిక్ృష్టము. స. అధమము, నీచము
నికేతనము } స. ఇల్లు
నీకేతనము }
నికేతము. స. ఇల్లు, గుఱుతు
నికోచకము. స. ఊడుగుచెట్టు
నికోచనము. స. ముకుళించుకొనుట
నిక్కచ్చి. దే. నిర్బంధము, సంకటము
నిక్కము. దే. నిశ్చయము, యథార్థము, నిత్యము, సత్యమైనది, అన్వర్థము
నిక్కల. దే. కన్నది యనుభవమునకు తెచ్చెడుకల
నిక్కవుఁడు. త. నిష్కపటము
నిక్కవాడుచు. దే. నిక్కన నిలుచు
నిక్కాఁక. దే. మిక్కిలికాఁక
నిక్కు. దే. ఉన్నతమగు, గర్వించు, అతిశయించు, వర్ధిల్లు, గర్వము, ఉన్నతి. విలాసము
నిక్కుఁబోతు. దే. గర్వస్వభావముగల వాఁడు
నిక్కుడు. దే. ఉన్నతి
నిక్కువము. దే. నిక్కము
నిక్కువీనులజక్కి. దే. ఉచ్చైశ్శ్రవము
నిక్వణము } స. వీణ మొదలగు వాని మ్రోఁత
నిక్వాణము }
నిక్షిప్తము. స. పంపఁబడినది, గడపఁబడినది, ఉంచఁబడినది
నిక్షేపము. స. భూమిలోభద్రముగా పూడ్చిపెట్టినధనాదికము, నిధి, త్రోసివేయుట. తాకట్టు

నిక్షేపించు. స. పాఁతు, పూడ్చు
నిఖననము. స. త్రవ్వుట
నిఖాతము. స. త్రవ్వఁబడినది
నిఖిలము. స. సర్వము, ఎల్ల
నిగణము. స. హోమధూమము
నిగదము. స. స్పష్టముగా చెప్పుట
నిగదించు. స. స్పష్టముగా చెప్పు
నిగనిగ. దే. కాంతిసమృద్ధి, మెఱయుట యందగునను కరణము
నిగమము. స. వేదము, అంగడివాడ, పట్టణము, మార్గము
నిగముఁడు. స. వణిజుఁడు, బేహారి
నిగరణము. స. మ్రింగుట, కంఠము
నిగరము. త. శ్రేష్ఠము
నిగరము. స. మ్రింగుట
నిగళము } స. ఏనుఁగుకాలిసంకెల, సంకెల
నిగడము }
నిగా. త. లక్ష్యము
నిగాదము. స. నిగదము
నిగారము. త. శ్రేష్ఠము
నిగారము స. మ్రింగుట
నిగాళము. స. గుఱ్ఱపు మెడసమీపపుచోటు
నిగిడారు. దే. వ్యాపించు
నిగుడించు దే. దీర్ఘముగాఁజేయు, వ్యాపింపఁజేయు, బాణము వేయు
నిగుడు. దే. వ్యాపించు, నిక్కు, పోఁగు, వఱుఁగు, విజృంభించు, వేగిరపడు, కవియు, చక్కఁబడు
నిగుడించు } దే. నిగుడఁజేయు
నిగుడ్చు }
నిగుడుపెంచు దే. నిక్కు

నిగుఱు. దే. నిప్పులమీఁది భస్మము
నిగూఢము. స. మఱుఁగుపుచ్చినది
నిగూహనము. స. మఱుఁగుపుచ్చుట
నిగృహీతము. స. లోఁబఱచుకొనఁబడినది
నిగ్గడి. దే. కరెనము
నిగ్గు. దే. నిర్మలకాంతి, ఉత్కృష్టకాంతి, వర్ణలేశము, సారము, త్రోపుడుపోఁగా మిగిలినది
నిగ్రంథనము. స. చంపుట
నిగ్రహము. స. పట్టుకొనుట, దండన, త్రోపాటు, జెనకుమాట, మేర, లోఁబఱచుకొనుట, చెఱ [చేయు
నిగ్రహించు. స. త్రోపాడు, నిర్లక్ష్యము
నిగ్రాహము. స శిక్ష
నిఘంటువు. స. పదార్థములను తెలియఁజేసెడు గ్రంథము
నిఘము. స. చేదురపువస్తువు
నిఘర్షము, స. రాపిడి
నిఘసము. స. భోజనము
నిఘాతిక. స. ఇనుము పెట్టి కొట్టెడియినుప ముద్ద, దాఁగలి
నిఘృష్టము. స. రాయఁబడినది, నూఱఁబడినది, లోఁబఱచుకొనఁబడినది
నిఘోషణము. స. ధ్వని
నిఘ్నము. స. అధీనమయినది
నిఘ్నుఁడు. స. అధీనుఁడు, లోఁకువైన వాఁడు
నిచయము స. సమూహము
నిచితము. స. పఱపఁబడినది, కప్పబడినది, నిండింపఁబడినది, కుప్ప వేయఁబడినది
నిచులము స. ఎఱ్ఱ న్నేరు, కంపాడు మెప్పడి, తినఁబడఁదగిన పక్షి
నిచోలిక. స. రవిక
నిచోళము. స. గవుసెన, కప్పడుదుప్పటి
నిచ్చెన. త. పైకెక్కఁదగినసాధనము
నిచ్చెనపంజు. దే. కరదీపికాభేదము
నిచ్చే. దే. సదా, ప్రత్యహము
నిచ్చెయము. త. నిశ్చయము
నిచ్చలము. త. నిశ్చయము. నిశ్చలము, నిర్దోషము, నిరంతరము
నిచ్చలు. త. నిశ్చయము. ఎల్లప్పుడు
నిచ్ఛేదము. స. కోసివేయుట
నిజము. స స్వభావము, తనది, శాశ్వతమైనది
నిజేమరి. దే సత్యశీలుఁడు [త్యము
నిజేము. త. సత్యవచనము, నిశ్చయము, స
నిజోగి. త. మంత్రి, నియోగి
నిటలము. స. నుదురు
నిటలాక్షుఁడు. స. శివుఁడు
నిటాలము. స. నిటలము
నిట్ట. దే. స్థానము, ప్రవాహము, స్తంభము, నిక్క, నిక్కినది, సరియైనది, పార్శ్వము, పొడవైనది
నిట్టకనిలుచు. దే. నిట్టనిలుచు
నిట్టకనిలువు. దే. సరినిలువు
నిట్టగ్రుచ్చు. దే. నిట్టవాడుచు
నిట్టనిలుచు. దే. సరిగానిలుచు
నిట్టనిలుచుండు. దే సరిగా నిలుచుండు
నిట్టపంట. దే. నిష్కారణముగ
నిట్టరాడు. దే. దూలములేనియింటి నడిమి పొడుపు కంబము
నిట్టలము. దే. అధికము, నిశ్చయము
నిట్టవాడుచు దే. ఉప్పొంగు, రోమాంచితమగు
నిట్టు. దే. ఉపవాసము, దప్పి, క్షామము శుష్కము

నిట్టుపాసము. దే. శుష్కోపవాసము

నిట్టూరుచు / నిట్టూర్చు } దే. నిట్టూర్పువిడుచు

నిట్టూరుపు / నిట్టూర్పు } దే. దీర్ఘనిశ్వాసము

నిట్టెమ్ము. దే. వెన్నెముక

నిట్ర. దే. నిలువు

నిట్రాడు. దే. నిట్టకాడు

నిట్రాయి. దే. పొడుపురాయి

నిట్రించు. దే. నిలువుగానుంచు

నిట్రిల్లు. దే. ఉపవాసముండు

నిట్రు. దే. ఉపవాసము, శుష్కము

నిట్రుపాసము. దే. శుష్కోపవాసము

నిడివి. దే. దీర్ఘము, దైర్ఘ్యము

నిడు. దే. నిడుపైన

నిడుచేను. దే. చాగు, దీర్ఘమగు

నిడుద. దే. నిడుపు, దీర్ఘము

నిడుదవెన్ను. దే. సర్పము, దీర్ఘపృష్ఠము

నిడుపాఁడు. దే. సర్పము

నిడుపక్కములు. దే. గదకు ఇరుప్రక్కల నుండు నిలువులు

నిడుపు దే నిడివి, నిడుపైనది

నిడుసుస్తై. దే. తుంగ

నిడువెంద్రుక. దే. రోమాంచము

నిడువెంద్రుకవెట్టు దే. నిక్కపొడుచు 'వు

నిడ్డ. దే. దెబ్బ, ఆడువు

నితంబము. స. పిఱుఁదు, మొల, కొండనడుము, మూఁపు, దరి

నితంబవతి / నితంబిని } స. గొప్పపిఱుఁదులుగల ఆఁడుది, స్త్రీ [గొప్ప

నితాంతము. స. అధికము, గొప్పది, ఎడతె

నిత్రైనస్త్రై. స. సద్గ్రామశేషము

నిద్రాయమాణము. స. నిద్ర

నిత్యము. స. ఎల్లకాలము, ఎడతెగని, ప్రతిదినము, శాశ్వతము

నిత్యా[illegible]ము. స. [illegible] [illegible]రాము

నిదా[illegible]ము. స. [illegible]ప్రాంతము, ఎండకాలము

నిదాఘము. స. వేసవి, వేడిమి, చెమట

నిదానము. దే. ఆత్రపడక విచారించుట

నిదానము. స. ఆదికారణము, మెల్లమెల్లపు, రోగనిర్ణయము

నిదానించు. దే. ఆత్రపడక విచారించు

నిధ[illegible]ము. స. [illegible]

నిది[illegible]. స. [illegible] [illegible]

నిదిధ్యాసనము. స. మఱిమఱితలంచుట

నిదిధ్యాసము. స. ఏకాగ్రధ్యానము, మఱిమఱి [తలంచుట

నిదుర / నిద్దుర } స. నిద్ర

నిదురపోతు. దే. నిదురించు స్వభావముకల వాఁడు, నిద్రాళువు

నిదురపోవు దే. నిదురించు

నిదురించు. స. నిద్రించు

నిదేశము. స. ఆజ్ఞ, సమీపము, చెప్పుట, ఉద్దిష్టపట్టు, కథనముచేయుట, నిర్ధారణము, సమీపము

నిదేష్ట. స. ఆజ్ఞాపించువాఁడు

నిద్ధము. స. నునుపుగలది, స్నేహముగలది, దిట్టము, ప్రకాశముగలది

నిద్దా. దే. నునుపుగలది

నిద్దా[illegible]. దే. [illegible]

నిద్ద[illegible]. దే. [illegible]

నిద్దురపోతు. దే. నిదురపోతు

నిద్ర. స. నిదుర, నిద్రమత్తు

నిద్రపుచ్చు. దే. నిద్రపోవునట్లు చేయు
నిద్రపోవు. దే. నిద్రచేయు
నిద్రమంపు. దే. నిద్రమత్తు
నిద్రాణుఁడు, నిద్రాళువు } స. నిదురపోతు
నిద్రించు. స. నిద్రపోవు
నిద్రితుఁడు. స. నిద్రపోయినవాఁడు
నిద్రిల్లు, నిద్రిలు } స. నిద్రించు
నిధనత. స. దారిద్ర్యము
నిధనము. స. కులము, చావు, చేటు
నిధానము. స. ఉంచుట, పాఁతఱ, నిధి
నిధి. స. పాఁతఱ, నిక్షేపము, స్థానము, సముద్రము
నిధీశుఁడు. స. కుబేరుఁడు
నిధువనము. స. కలయిక, వడఁకు, సంభోగము
నిధ్యాతము. స. ధ్యానింపఁబడినది, తలఁపఁ [బడినది
నిధ్యానము. స. దర్శనము, చూపు
నినదము, నినాదము } స. ధ్వని, మ్రోఁత
నినయనము. స. ఆచరణము, పోయుట
నినర్దిష. స. నాట్యము చేయవలెనను నిచ్ఛ
నినీష. స తీసికొనిపోవలెనను నిచ్ఛ
నినుచు. దే. నించు, నిండించుకొను
నినుపారు. దే. పూర్ణమగు
నినుపు. దే. నింపు, నిండించు
నిన్పృత్తము స. అప్పగింపఁబడినది (పద్యము)
నిన్న దే గడచినదినము
నిపరము. స పారము, చేనవు
నిపటించు. స. నిపాతము చేయు
నిపము. స. కుండ, కలశము
నిపారము. స. నిపరము
నిపాతకము. స. పాపము
నిపాతనము. స. దిగద్రొబ్బుట
నిపాతము. స. పడుట, అవ్యయము
నిపాతించు. స. పడఁద్రోయు [యఁబడినది
నిపాతితము. స. ద్రోఁచఁబడినది, పోఁగుచే
నిపానము. స పశువులు నీళ్లు త్రాగుటకై ఏర్పఱచిన తొట్టి
నిపుణుఁడు. స. నేర్పరి
నిప్పచ్చు. దే. నాశము
నిప్పచ్చరము. త దారిద్ర్యము, శూన్యము
నిప్పటి, నిప్పట్టు } దే. ఆకులపొదిగి నిప్పుమీఁదఁ గాల్చిన రొట్టె
నిప్పస్తు. దే. శుష్కోపవాసము
నిప్పు, నిప్పుక } దే. అగ్ని, నిప్పుకణము
నిప్పుఁదిండి. దే. ఉష్ట్రపక్షి, అగ్నిపక్షి
నిబంధన, నిబంధనము } స. ఏర్పాటు, బంధము, హేతువు, కూర్పఁబడ్డది
నిబంధము. స. మలమూత్రబంధము, బంధము, వర్షాశనము మొదలైనది
నిబంధించు. స. బంధించు, అడ్డగించు
నిబద్ది. త. నిజము, సత్యము
నిబద్దించు, నిబద్దిలించు } త. నిజపఱచు
నిబద్ధము. స. బంధింపఁబడినది, అడ్డగింపఁ [బడినది
నిబర్హణము. స వధము, చంపుట
నిబర్హితము. స. చంపఁబడినది
నిబిడము. స. సాంద్రము, దట్టము
నిబిడీకరించు. స. దట్టము చేయు
నిబిడీకృతము. స. దట్టముగాఁ జేయఁబడినది

నిబిరీసము స. నిబిడము
నిబోధనము. స. చూపు, ఆలోకనము
నిబ్బద్ది తె. నిబద్ది [స్థైర్యము
నిబ్బరము. తె. అశ్వగతివిశేషము, అతిశయము,
నిబ్బరించు. తె. అతిశయించు, నిదానించు
నిబ్బరికము. దే. కరుణ
నిబ్బరికించు. దే. కరుణించు
నిబ్బరికించు. తె. ఉప్పొంగు
నిభము. స. నెపము, సమానము
నిభృతము. స. తీర్పఁబడినది, తగ్గినది, నిండినది, రహస్యమైనది, నెమ్మది, స్థిరము, వినయము
నిభృతుఁడు. స. తీర్పఁబడినవాఁడు, దిట్ట
నిమంత్రణము. స. శ్రాద్ధభోజనాదులయందు తగినవారిని నియమించుట
నిమంత్రించు. స. శ్రాద్ధభోజనాదులయందు తగినవారిని నియమించు [వాఁడు
నిమంత్రితుఁడు. స. నిమంత్రింపఁబడిన
నిమజ్జనము. స. స్నానము
నిమటాయి. దే. ఒకవిధమగు తీఁగ
నిమయము. స. వస్తువులమార్పు
నిమానము. స. వెల
నిమితకాఁడు. దే. బరువుమోసెడుపనివాఁడు
నిమిత్తము. త. నియమించుట, ఏర్పాటు
నిమిత్తము. స. కారణము, శకునము, గురుతు [నంతకాలము
నిమిషము. స. రెప్పవేయుట, రెప్పవేయు
నిమీలనము. స. కనుమూయుట, చావు
నిముకళా. దే. మైలుచేసిన కళ్లమునందలి యడుగుధాన్యము, కొలఁత
నిముసు. దే. స్త్రీలు వాము వేయను, కుదుము, కట్టు
నిమురు. దే. శరీరము మెల్లన తడవు, చేతితో శరీరము దువ్వు
నిముసము. స. నిమిషము
నిమేషము. స. నిమిషము, కనుమూయుట
నిమ్నగ. స. నది
నిమ్నము. స. లోతు, గంభీరము
నిమ్నోన్నతము. స. మిట్టపల్లములుగలది
నిమ్మ. దే. జంబీరవృక్షము
నిమ్మళము. తె. నిశ్చింతము, స్వస్థము
నిమ్మళించు. తె. నిశ్చింతమగు, స్వస్థమగు
నియంత. స. తెప్పనడపువాఁడు, నడపు వాఁడు
నియంతవ్యుఁడు. స. అడ్డగింపఁదగిన వాఁడు, ఆజ్ఞాపింపఁదగినవాఁడు
నియంత్రణ. స. అడ్డగింత
నియంత్రితము. స. అడ్డగింపఁబడినది
నియతము. స. నియమముగలది, నిత్యమైనది
నియతి. స. నియమము, భాగ్యము
నియమనము. స. నియమించుట, ఏర్పాటు
నియమపత్రము. స. వ్రాతమూలకమగు ఒడంబడిక [పనుపు
నియమము. స. ఏర్పాటు, కట్టు, ప్రతిజ్ఞ,
నియమవతి. స. ప్రతినెలముట్టగుచున్నస్త్రీ
నియమించుకొను. స. ఏర్పాటు చేసికొను
నియమించు. స. ఆజ్ఞాపించు [బడినది
నియమితము. స. నియమింపఁబడినది, కట్టఁ
నియమ్యము. స. నియమింపఁదగినది
నియాతనము. స. [illegible] ద్రొబ్బుట

నియామకము. స. నిశ్చయము, ఏర్పాటు
నియామకుఁడు. స. నియమించువాఁడు, ఓడచుక్కాను త్రిప్పెడివాఁడు, తండేలు యజమానుఁడు
నియామము. స. నియమము, నిర్బంధము
నియుక్తి. స. ఆజ్ఞ, నియామకము
నియుక్తుఁడు. స. నియోగింపఁబడినవాఁడు
నియుతము. స. లక్ష
నియుద్ధము. స. బాహుయుద్ధము
నియోక్త. స. నియోగించువాఁడు
నియోక్తవ్యము. స. నియోగింపఁదగినది
నియోగము. స. ఆజ్ఞ, పనుపు
నియోగి. స. నియోగముకలవాఁడు, నియ్యోగి
నియోగించు. స. ఆజ్ఞాపించు, ఒకపనిలో పెట్టు
నియోగ్యుఁడు. స. నియోగింపఁదగినవాఁడు
నియోజకుఁడు. స. ఆజ్ఞాపించువాఁడు
నియోజనము. స. ఆజ్ఞాపనము, పనుపు
నియోజితము. స. ఆజ్ఞాపింపఁబడినది
నియోజ్యుఁడు. స. భృత్యుఁడు
నియోద్ధ. స. బాహుయుద్ధముచేయువాఁడు
నియ్యోగి. త. మంత్రి, ఒకతెగబ్రాహ్మణుఁడు
నిరంకుశ. స. జిబిలికవృక్షము
నిరంకుశము. స. అడ్డములేనిది
నిరంజన. స. పున్నమ
నిరంజనము. స. కాటుకలేనిది, దోషములేనిది
నిరంతరము. స. దట్టము, ఎడతెగనిది
నిరక్షరుఁడు స చదువులేనివాఁడు
నిరతము. స. మిక్కిలి ఆసక్తికొన్నది, ఎల్లప్పుడు
నిరతి. స. మిక్కిలి ఆసక్తి
నిరతిశయము. స. సాటిలేనిది, నిరుపమానమైనది
నిరత్యయము. స. నాశములేనిది
నిరపరాధుఁడు. స. అపరాధములేనివాఁడు
నిరపాయము. స. అపాయములేనిది
నిరపేక్షము. స. అపేక్షలేనిది
నిరయము. స. దుర్గతి, నరకము
నిరర్గళము. స. అడ్డములేనిది
నిరర్థకము. స. ప్రయోజనములేనిది
నిరవగ్రహుఁడు. స. అడ్డపాటులేనివాఁడు, స్వతంత్రుఁడు
నిరవద్యము. స. ఆక్షేపణలేనిది
నిరవధికము. స. మేరలేనిది
నిరశనము. స. ఆహారము తినక యుండుట
నిరసనము. స. తిరస్కారము, ఆక్షేపము, ఉమియుట
నిరసించు. స. తిరస్కరించు, విడుచు
నిరస్తము. స. తిరస్కరింపఁబడినది, త్రోయఁబడినది, పోఁగొట్టఁబడినది
నిరహంకారము. స. అహంకారము లేమి
నిరాకరణము. స. తిరస్కారము
నిరాకరించు. స. తిరస్కరించు
నిరాకరిష్ణువు. స. తిరస్కరించువాఁడు
నిరాకారము. స తిరస్కారము, ఆకాశము, ఆకారములేనిది, నింద
నిరాకారుఁడు. స. ఆకారములేనివాఁడు, పరమాత్ముఁడు, విష్ణువు, శివుఁడు
నిరాకృతము. స. న్యాయముచేఁ ద్రోయఁబడినది
నిరాకృతి. స. తిరస్కారము, రూపములేనివాఁడు, వేదముచదువనివాఁడు
నిరాఘాటము. స. కొలఁదిలేనిది, మేరలేనిది
నిరాతంకము. స. భయములేనిది, వ్యాధిలేనిది

నిరాదరణ స. నిర్లక్ష్యము
నిరాదేశము. స. ఋణవిముక్తి [వాఁడు
నిరాధారుఁడు. స. జీవనాధారము లేని
నిరాపనింద. గ్రా. అపదూఱు
నిరాబారి. త. ముని [లేనిది
నిరామయము. స. రోగము లేమి, రోగము
నిరామిషము. స. మాంసరహితమైనది
నిరాయాసము. స. ఆయాసము లేనిది
నిరాయుధము. స. ఆయుధము లేనిది
నిరాలంబము. స. ఆవలంబము లేనిది
నిరాశ. స. నిస్పృహ
నిరాశము. స. ఆశ లేనిది [డు
నిరాశ్రయుఁడు. స. ఆశ్రయము లేనివాఁ
నిరాసకము. స. నిరసించునది
నిరాసనము. స. నిరసనము
నిరాస్పదము. స. ఆధారము లేనిది
నిరాహారము. స. ఆహారము లేనిది
నిరాటుఁడు. స. ప్రతిబంధకము లేనివాఁడు
నిరీక్షణము. స దర్శనము, చూపు, వెదకుట, మర్యాద, కోరిక [చూచు
నిరీక్షించు. స. దర్శించు, చూచు, ఎదురు
నిరీక్షితము. స. చూడఁబడినది, ఎదురు చూడఁబడినది
నిరీషము. స. ఏఁడికోల లేని నాఁగలి, గొడగ
నిరు. త. గతార్థకము
నిరుకడము. దే. ఒకానొకచెట్టు
నిరుకళము. త. నిరర్గళము [వెల
నిరుకు. దే. నిర్ణయము, నిర్ణయము చేసిన
నిరుక్తము. స. చెప్పఁబడినది, ఒక వేదాంగ
నిరుక్తి. స. అర్థనిర్వచనము [ము
నిరుక్తికము. స. వాఖ్యానయోగ్యమైనది
నిరుడిమానియావు. దే. ఒకతూరి యీనిన ఆవు, గృష్టి
నిరుడు దే. కడచినసంవత్సరము
నిరుత్తరుఁడు. స. ఉత్తరము చెప్ప లేనివాఁడు
నిరుద్యోగము. స. ఉద్యోగము లేమి
నిరుద్ధము. స నిరోధింపఁబడినది
నిరుపద్రవము. స. ఉపద్రవము లేనిది
నిరుపమము. స ఉపమ లేనిది
నిరుపమానము. స. పోల్పఁదగనిది
నిరుపహతి. స. నిర్బాధకమైనది
నిరుపాధి. స. బాధ లేమి, హాయి
నిరుపాధికము. స. నిర్హేతుకము
నిరూఢము. స. ప్రసిద్ధికెక్కినది
నిరూఢి. స. ప్రసిద్ధి, నేర్పు [రాణ
నిరూపణము స. అరయిక, చూపు, తా
నిరూపించు. స. నిరూపణము చేయు
నిరూపితము. స. నిరూపింపఁబడినది
నిరూప్యము స. నిరూపింపఁదగినది
నిరూహము. స. ముగిసినవాక్యము, ఊహ లేనిది, నిశ్చయింపఁబడినది
నిర్ఋతి. స. పెద్దమ్మ, అభాగ్యము, దిక్పాల విశేషము, ఉపద్రవము లేనిది
నిరోధము. స. అడ్డు, చేటు
నిరోధించు. స. అడ్డగించు
నిరోష్ఠ్యము. స. ప, ఫ, బ, భ, మ అను నక్షరములు లేనిపద్యము
నిర్గంథనము. స. చంపుట
నిర్గంధము. స. గంధము లేనిది
నిర్గతము. స. వెడలఁబడినది

నిర్గతి
నిర్గమనము } స. వెడలఁబాటు, బయలు దేఱుట
నిర్గమము

నిర్గమించు. స. వెడలఁబడు, బయలుదేఱు

నిర్గళనము. స. వెలికి జాఱుట

నిర్గళితము. స. వెలికి జాఱినది

నిర్గుండి. స. వావిలిచెట్టు [హితుఁడు

నిర్గుణుఁడు. స. భగవంతుఁడు, గుణర

నిర్గ్రంథనము. స. చంపుట

నిర్గ్రంథుఁడు స. దిసమొలవాఁడు, బీద వాఁడు, మూర్ఖుఁడు [ఘటము లేనిది

నిర్ఘటము. స. జనసమ్మర్దముగల అంగడి,

నిర్ఘర్షణకము. స. తోముట, పండ్లుతోము కొనుపొడి

నిర్ఘాతము. స. పిడుగు, గాలివాన

నిర్ఘృణుఁడు. స. కనికరము లేనివాఁడు

నిర్ఘోషము. స. ధ్వని, మ్రోఁత

నిర్జనము. స. జనము లేనిది

నిర్జర. స. తిప్పతీఁగె

నిర్జరుఁడు. స. దేవత, ముదిమిలేని వాఁడు

నిర్జలము. స. జలము లేనిది

నిర్జాతము. స. కనఁబడుచున్నది

నిర్జించు. స. జయించు

నిర్జితుఁడు. స. గెలువఁబడినవాఁడు

నిర్జీవుఁడు. స. జీవము లేనివాఁడు

నిర్ఝరము. స. సెలయేఱు

నిర్ఝరిణి. స. నది

నిర్ణయము. స. ఏర్పాటు, నిశ్చయము

నిర్ణయించు. స. ఏర్పాటుచేయు [డు

నిర్ణాయకుఁడు. స. నిర్ణయము చేయువాఁ

నిర్ణిక్తము. స. కడుగుట మొదలగు వానిచేత కల్మషరహితమైనది

నిర్ణీతము. స. నిర్ణయింపఁబడినది

నిర్ణీతి. స. నిశ్చయము

నిర్ణేజకుఁడు. స. చాకలవాఁడు

నిర్ణేజనము. స. నీటితో కడుగుట

నిర్ణేత. స. నిర్ణయము చేయువాఁడు

నిర్ణేయము. స. నిర్ణయము చేయఁదగినది

నిర్దగ్ధము. స. చక్కఁగా కాలినది

నిర్దయత. స. దయ లేమి [త్మకుఁడు

నిర్దయుఁడు. స. దయ లేనివాఁడు, నిర్దయా

నిర్దళనము. స. చక్కఁగా భేదించుట

నిర్దళితము. స. చక్కఁగా భేదింపఁబడినది

నిర్దహించు స. చక్కఁగా కాలుచు

నిర్దారణము. స. చక్కఁగా చీల్చుట

నిర్దారితము. స. చక్కఁగా చీల్పఁబడినది

నిర్దిష్టము. స. నిర్దేశింపఁబడినది

నిర్దేశకుఁడు. స. ఆజ్ఞాపించువాఁడు, కనఁ బఱచువాఁడు

నిర్దేశము. స. ఆజ్ఞ, చెప్పుట, సమీపము

నిర్దేశించు. స. ఆజ్ఞాపించు, పనుచు

నిర్దేశ్యము. స. నిర్దేశింపఁదగినది

నిర్దేష్ట. స. నిర్దేశించువాఁడు

నిర్దోషము. స. దోషము లేనిది

నిర్ధనుఁడు. స. ధనము లేనివాఁడు

నిర్ధరించు. స. నిర్ధారణచేయు

నిర్ధారణ
నిర్ధారణము } స. నిశ్చయము

నిర్ధారణీయము. స. నిర్ధరింపఁదగినది

నిర్ధారితము. స నిర్ధరింపఁబడినది

నిర్ధార్యము. స. నిర్ధారణీయము
నిర్ధార్యుఁడు. స. దుఃఖాదులు కలిగినను మనోవికారమును చెందక పూనినపని విడువక చేయువాఁడు
నిర్ధూతము. స. విడువఁబడినది
నిర్నిద్రము. స. నిద్రలేనిది, జాగరూకత కలది
నిర్నిమిత్తము. స. అకారణము
నిర్నీతి. స. నీతిలేమి
నిర్బంధము. స. బలాత్కారము, కదల మెదలఁగూడనికట్టు
నిర్బంధించు. స. నిర్బంధముచేయు
నిర్బద్ధము. స. కట్టఁబడినది, బలవంతము చేయఁబడినది
నిర్భయము. స. భయములేనిది
నిర్భరము. స. భరింప శక్యముకానిది, అధికము
నిర్భర్త్సనము. స. అదలుపు
నిర్భర్త్సించు. స అదలించు
నిర్భర్త్సితము. స. నిర్భర్త్సింపఁబడినది
నిర్భాగ్యుఁడు. స. భాగ్యము లేనివాఁడు, పనికిమాలినవాఁడు
నిర్భిన్నము. స. చెక్కుఁగా భేదింపఁబడినది
నిర్భీతి. స. భయములేమి
నిర్భేదము. స. చీల్చుట, చీలిక, తీర్మానము
నిర్భేద్యము. స. పగులనిది, తొలిపోడువ శక్యముకానిది
నిర్మత్సరము. స. అసూయలేమి
నిర్మదము. స. మదము ఉడిగిన యేనుఁగు, మదములేనిది
నిర్మర్యాద. స. మర్యాదలేమి, అవమానము
[నిర్మ]లము. స. నిర్మాల్యము, అభ్రకము, మ[లి]ములలేనిది
నిర్మలుఁడు. స స్వచ్ఛమైనవాఁడు, యోగ్యుఁడు
నిర్మాణము. స. నిర్మితి, యోగ్యత, కలుగఁజేయుట
నిర్మాత, నిర్మాయి } స. నిర్మించువాఁడు
నిర్మార్జనము. స. తుడుచుట, కడుగుట
నిర్మాల్యము. స. స్వచ్ఛము, మరకలేనిది, మిగత, దేవపూజకువాడగా మిగిలిన లేక వాడిపోయిన పుష్పాదులు, ధరించి తీసివేసినది
నిర్మించు. స. నిర్మాణముచేయు, కలుగఁజేయు
నిర్మితము. స. నిర్మింపఁబడినది
నిర్మితి. స. నిర్మించుట, నిర్మాణము
నిర్మిమీష. స. నిర్మింపనిచ్ఛ
నిర్ముక్తము. స. కుబుసము విడిచినపాము, విడిచిపెట్టఁబడినది
నిర్ముక్తుఁడు స సంగమువిడిచినసన్న్యాసి, సంగమువిడిచినవాఁడు
నిర్మూలము. స. వేరులేనిది, నాశము
నిర్మూలించు. స. వేరులేనిదిగాఁజేయు, నాశముచేయు
నిర్మృష్టము. స. తుడువఁబడినది
నిర్మొగమోటము. గ్రా. నిర్దాక్షిణ్యము
నిర్మోకము. స. పాముకుబుసము, కుబుసము, విడుపు, ఆకాశము
నిర్యంత్రణము. స. అడ్డములేనిది
నిర్యంత్రితము స. అడ్డములేనిదిగాఁ జేయఁబడినది
నిర్యాణము. స. వెడలఁబాటు, చావు, ముక్తి, ఏనుఁగుకడకన్ను

నిర్యాతనము. స చంపుట, ఈవి, పగ తీర్చుట, అప్పు మొదలగువానిఁ దీర్చుట, దాఁచఁబెట్టిన సొమ్ము మరల నప్పగించుట

నిర్యాతము. స వెడలఁబడినది

నిర్యాసము స. మ్రానిబంక

నిర్యూహము. స. సిగబంతి, నాగవాసము, వాకిలి, మ్రానిబంక

నిర్లజ్జము. స. లజ్జలేనిది

నిర్లీనము. స. దాఁగినది, పోయినది

నిర్లేఖనము. స. వ్రాసినదానిని గీచివేయుట

నిర్లేపుఁడు. స. నిరహంకారి, గర్వములేనివాఁడు

నిర్వంశుఁడు. స. సంతానములేనివాఁడు

నిర్వచనము. స. అర్థవివరణముచేసిచెప్పుట, మాటలేనిది

నిర్వచనీయము. స. నిర్వచింపఁదగినది, చెప్పఁగూడనిది

నిర్వచించు. స. నిర్వచనముచేసిచెప్పు

నిర్వపణము. స. దానము, ఈవి

నిర్వర్ణనము. స. చూపు, ఆలోకనము

నిర్వర్తించు. స. నిర్వర్తిల్లఁ జేయు

నిర్వర్తిల్లు. స. నెఱవేఱు

నిర్వహణము. స. నాట్యకథాంతము, నిష్ఠ, నెఱవేర్చుట, శ్మశానమునకు శవమును తీసికొనిపోవుట [డు

నిర్వహించు. స. నిర్వహిల్లఁజేయు, కాపా

నిర్వహిల్లు. స. జేరగు, నెఱవేఱు

నిర్వాణము. స. ముక్తి, నాశము, సుఖము, చల్లాఱినది, ఏనుఁగునీళ్లలోమునుఁగుట

నిర్వాణము. దే. దిగంబరియైనది

నిర్వాణుఁడు స. పనివాఁడు, బరువుమోసెడివాఁడు, ముక్తినొందినవాఁడు

నిర్వాతము. స. చలింపనిగాలి, గాలి లేని చోటు

నిర్వాదము. స. అపవాదము, వాదములేమి, నిశ్చితవాదము

నిర్వాపణము. స. కొల, ఈవి

నిర్వాసనము. స. చంపుట, వెళ్లఁగొట్టుట

నిర్వాసితము స. వెళ్లఁగొట్టఁబడినది

నిర్వాస్యము. స. వెళ్లఁగొట్టఁదగినది

నిర్వాహకుఁడు స. నిర్వహించువాఁడు

నిర్వాహము. స. శక్తి, జరగుఁబాటు, నెఱవేర్చుట, పూర్తి

నిర్వికారుఁడు. స. వికారములేనివాఁడు

నిర్విఘ్నము. స. విఘ్నములేనిది

నిర్విచారము. స. నిశ్చింత

నిర్విణ్ణుఁడు. స. నిర్వేదము నొందినవాఁడు

నిర్వివాదము. స. వివాదములేనిది

నిర్విశేషము. స. విశేషములేనిది

నిర్విష. స. అతివస

నిర్విషము. స. విషము లేనిది

నిర్విష్టము. స. చూరఁబడినది, పొందఁబడినది, నిలిచినది

నిర్వీర్యము. స వీర్యములేనిది

నిర్వృతము. స. ఇల్లు, సుఖించినది, నశించినది

నిర్వృతి. స. సుఖము, ఊఱట, నాశము, చావు

నిర్వృత్తము. స. నెఱవేఱినది

నిర్వృత్తి. స. సంతోషము, మోక్షము, నెఱవేఱుట, వృత్తిలేనిది

నిర్వేదము. స. జ్ఞానముచేఁగలిగిన హేయత బుద్ధి, నిరాశ చేసికొనుట

నిర్వేదించు. స. నిర్వేదపడు, నిరాశచేసికొను
నిర్వేశము. స. కూలి, జీతము, భోగము
నిర్హేతుకము. స. కారణములేనిది
నిర్వైరము. స. వైరములేనిది
నిర్వ్యథనము. స. రంధ్రము, బాధ, నొప్పి, [బాధలేమి
నిర్వ్యాజము. స. నెపములేనిది
నిర్వ్యూఢము. స. పూర్తిచేయఁబడినది, విడిచిపెట్టఁబడినది
నిర్వ్యూఢి. స. ముగింపు, ద్వారము, కషాయము, గుడ్డలు తగిలించుకొను చిలుకకొయ్య [పీనుగుఁను కాల్చుట
నిర్హరణము. స. నిశ్శేషముగా హరించుట,
నిర్హ్రాదము. స. ధ్వని
నిర్హారము. స. నాటినబాణము మొదలగువానినూడఁబెఱుకుట, పైరులోని గాదము మొదలైనవానిని బెఱుకుట, తీసివేయుట, నాశము, విరేచనము, శవమును మోసికొనిపోవుట
నిర్హారి. స. దూరము వ్యాపించునట్టి పరిమ [ళము
నిర్హృతము. స. ఊడఁబెఱికినది
నిర్హృతి. స. నిర్హారము
నిఱు. త. మిక్కిలి
నిఱునీలుగు. దే. మిక్కిలినీలుగు, గర్వించు
నిలఁబడు. త. నిలువఁబడు
నిలక. దే. నిలుపు
నిలయనము. స. కనుమూసిగంతలు, నివాసముండుట, ఇల్లు, బయటపోవుట
నిలయము. స. ఇల్లు
నిలింపభాష. స. సంస్కృతము
నిలింపుఁడు. స. దేవత, భోయ

నిలీనము. స. మిక్కిలి అడఁగినది
నిలుకడ, నిల్కడ } దే. ఉనికి, స్థైర్యము, విరామము
నిలుగు. దే. నీలుగు, ఒళ్లువిఱుచుకొను
నిలుచు, నిల్చు } దే. నిలఁబడు, ఉండు, శేషించు
నిలుచుండు, నిల్చుండు, నికొలుచును } దే. నిలఁబడియుండు
నిలుపు, నిల్పు } దే. నిలువఁజేయు, నిలువఁబెట్టు, ప్రతిష్ఠించు, అడ్డగించు, స్థిరపఱచు, నిలుచుట, ఉండుట, నిష్ఠ, ప్రతిష్ఠ, స్థైర్యము, నిలుపునవి, స్థిరమైనది
నిలుపుదల. దే. నిలిపివేయుట
నిలుపోపు. దే. సహించు
నిలువ, నిల్వ } దే. నిలిచినవస్తువు, శేషము
నిలువఁబడు, నిల్వఁబడు } దే. నిలుచు, అడ్డపడు ప్రతిష్ఠితమగు
నిలువరము, నిల్వరము } దే. స్థిరమైనది, ప్రస్తుతోపయోగమున నిలుచుటకు నిర్మించినకుటీరము, ఇలువరము
నిలువరి. దే. స్థిరుఁడు
నిలువరించు, నిల్వరించు } దే. చలింపకనిలుచు, ఆఁగు, ఆఁపు
నిలువు. దే. నిలుచుట, నిలుపు, చేయిమీఁది కెత్తుకొని నిలుచున్న పురుషుని చేయి పొడువుకొలఁదిని, మీఁదిఅంతస్తు, ఆకృతి, చేనిలో కొంతకోసినతరువాత కోయఁగల భాగము
నిలువుఁగొలువు. దే. నిలుచుండి చేయుసేవ

నిలువుగాళ్లు. దే. తావకాళ్లకువెనుక మాను మొదలైనవాని కాధారముగా నాటిన స్తంభములు
నిలువుజీతము. దే. నిలుచుండి సేవచేయు నట్లు ఏర్పాటుచేసికొనియిచ్చెడుజీతము
నిలువులు. దే. ద్వారబంధపునిలువుపట్టెలు
నిలువోపు. దే. నిలుపోపు
నివపనము. స. పారవేయుట,చల్లుట, పితృదేవతలకిచ్చుట, బలి
నివరి. త. నివ్వరి
నివర్తకము. స. ముగింపు, ముక్తి
నివర్తనము. స. మరలఁబాటు
నివర్తించు. స. నివర్తిల్లఁజేయు, విడిచిపెట్టు
నివర్తిల్లు } స. మరలఁబడు
నివర్తిలు }
నివసతి. స. గృహము,కాఁపురముండుచోటు
నివసథము. స. గ్రామము
నివసనము. స. ఇల్లు
నివసించు. స. వాసముచేయు, ఉండు
నివహము. స. సమూహము
నివాకము. స. ధాన్యాదులవెలలనుచాటించి ప్రసిద్ధపఱచుట [చము
నివాతము. స. ప్రాపు, గాలిలేనిచోటు, కవ
నివాపకుఁడు. స. చల్లువాఁడు
నివాపము. స. పితృదేవతలకొఱకై తిలోదకములు విడుచుట మొదలుగాఁ గల కర్మము
నివారణము. స. అడ్డగింత, నిరోధము
నివారణీయము. స. అడ్డగింపఁదగినది
నివారించు. స. అడ్డగించు, నివారణచేయు
నివారితము. స. అడ్డగింపఁబడినది
నివాసము. స. ఇల్లు, నివసించుట
నివాసి. స. వాసముచేయువాఁడు
నివాళి. త. నివ్వాళి
నివాళించు. త. ఆరతెత్తు
నివాళిక. త. నివాళి
నివాళితము. స. చుట్టఁబడినది [చినవాఁడు
నివిష్టుఁడు. స. కూర్చున్నవాఁడు, ప్రవేశిం
నివీతము. స. మెడను దండవలె వ్రేలెడు జన్నిదము, కప్పుకొనఁబడిన వస్త్రము
నివీతి. స. నివీతముగలవాఁడు
నివుడు. దే. నిగుడు
నివుడుచు } దే. నిగుడుచు
నివుడ్చు }
నివురు. దే. నిమురు
నివుఱు. దే. నిగుఱు
నివృతము. స. నలుప్రక్కలచుట్టఁబడినది
నివృతి. స. నలుప్రక్కలచుట్టుట
నివృత్తము. స. మరలఁ బడినది
నివృత్తి. స. మరలఁబాటు, చాలించుట
నివేదనము. స. ఎఱుక, సమర్పణము.
నివేదించు. స. ఎఱిఁగించు, సమర్పించు
నివేదితము.స. ఎఱిఁగింపఁబడినది,సమర్పింపఁబడినది [పఁదగినది, నైవేద్యము
నివేద్యము. స. ఎఱిఁగింపఁదగినది, సమర్పిం
నివేశము. స. ఇల్లు, చోరవ, ఎత్తినదండు విడిసినపాళెము, పెండ్లి [చేయు
నివ్వటించు. త. నివ్వటిల్లఁజేయు, సిద్ధము
నివ్వటిల్లు } త. నెఱవేఱు, కలుగు, వ్యాపించు, నిండారు
నివ్వటిలు }
నివ్వరి. త. తనంతనేపండెడివరి

నివ్వాళి. త. ఆరతి, నీరాజనము
నివ్వాళిక. త. నివ్వాళి
నివ్వెర. దే. నివ్వెఱ
నివ్వెఱ. దే. పారవశ్యము, నిశ్చేష్టత, భ్రాంతి, మిక్కిలిభయము
నివ్వెఱఁగు. దే. పారవశ్యము, నిశ్చేష్టత, భ్రాంతి, ఆశ్చర్యము
నివ్వెఱపడు. దే. పరవశమగు, చేష్టలుఁదక్కు, భ్రాంతిపడు, మిక్కిలి భయపడు
నివ్వెఱపాటు. దే. పారవశ్యము, మిక్కిలి భయము, నిశ్చేష్టత, భ్రాంతి
నిశ. స. రేయి, పసుపు
నిశమనము
నిశామనము } స. చూచుట
నిశామము
నిశాంకుశ. స. జిబిలికవృక్షము
నిశాంతము. స. ఇల్లు. వేకువ, మిక్కిలి అడఁగినది
నిశాకరుఁడు. స. చంద్రుఁడు
నిశాఖ్య. స పసుపు, హారిద్ర
నిశాచరి. స. రాక్షసి, జంకుటాలు
నిశాచరుఁడు
నిశాటుఁడు } స. రాక్షసుఁడు, రేద్రిమ్మరి
నిశాతము. స. మిక్కిలి వాఁడిచేయఁబడినది
నిశాదర్శి. స. గుడ్లగూబ
నిశానము. స. పదనుపెట్టుట, సానపెట్టుట
నిశాపతి. స. చంద్రుఁడు
నిశాపుష్పము. స. కలువపువ్వు [పురుగు
నిశామణి. స. చంద్రుఁడు, మెరుగుడు
నిశామృగము. స. నక్క
నిస్సారణము. స. చేంపుట

నిశారము
నీశారము } స. కప్పుకొను పచ్చడము
నిశావేది. స. కోడి
నిశితత్వము. స. చేఱుకు
నిశితము. స. మిక్కిలి వాఁడిచేయఁబడినది
నిశీథము. స. నడురేయి, రేయి
నిశీథిని. స. రాత్రి, రేయి
నిశుంభము. స. వంచుట, చంపుట
నిశ్చయము. స. నిర్ణయము, గట్టినమ్మకము
నిశ్చయించు. స. నిర్ణయించు
నిశ్చల. స. నేల, కదలనిది
నిశ్చలము. స. కదలనిది
నిశ్చాయకుఁడు. స. నిశ్చయించువాఁడు
నిశ్చింతుఁడు. స. చింతలేనివాఁడు
నిశ్చితము. స. నిశ్చయింపఁబడినది
నిశ్చితార్థము. స. వివాహనిష్కర్ష
నిశ్చేతనము. స. కదలనిది, ప్రాణములేనిది
నిశ్చేష్టాకరణము. స. మన్మథబాణములలో నొకటి
నిశ్చేష్టితుఁడు. స. చేష్టలు తక్కినవాఁడు
నిశ్చేష్టుఁడు స. చేష్టలుడిగినవాఁడు
నిశ్శ్రేణి. స. నిచ్చెన, ఈఁతచెట్టు
నిశ్శ్రేయసము. స. ముక్తి, మేలు
నిశ్శ్రేయసుఁడు. స. శివుఁడు
నిశ్శ్వసనము. స. నిట్టూర్చుట
నిశ్వసించు. స. నిట్టూర్పువిడుచు
నిశ్శ్వాసము. స. నిట్టూర్పు
నిశ్శ్వాసించు. స. నిశ్వసించు
నిశ్శబ్దము. స. శబ్దములేనిది, రాత్రి
నిశ్శలాకము స. ఏకాంతమగుచోటు

నిశ్శేషము. స. సర్వము, అంతయు
నిశ్శోధ్యము. స. కడుగుట మొదలగువానిచే నిష్కల్మషమైనది, శోధితము [లేనిది
నిశ్శ్రీకము. స. అందములేనిది, భాగ్యము
నిశ్శ్రీకుఁడు. స. దరిద్రుఁడు [సంగము
నిషంగము. స. అమ్ములపొది, మిక్కిలి
నిషంగి. స. విలుకాఁడు
నిషణ్ణము. స. ఉండినది, కూర్చుండినది
నిషద్య. స. అంగడి, కూర్చుండుట
నిషద్వర. స. రేయి
నిషద్వరము. స అడుసు [దేశము, కఠినము
నిషధము. స. ఒకానొకకొండ, ఒకానొక
నిషాదము } స. ఒకస్వరము
నిషదము
నిషాది. స. మావటివాఁడు
నిషాదుఁడు. స. ఒకతెగ బోయవాఁడు, మాలవాఁడు
నిషిద్ధము. స నిషేధింపఁబడినది
నిషూదకుఁడు. స. నాశము చేయువాఁడు
నిషూదనము. స. చంపుట
నిషేకము. స. గర్భాధానము, చల్లుట, తడుపుట, ఇంద్రియస్ఖలనము
నిషేధము. స. త్రోపుడు
నిషేధించు. స. త్రోపుడు చేయు
నిషేవణము. స. చక్కఁగా సేవించుట, సోమపానము
నిషేవితము. స. చక్కఁగా సేవింపఁబడినది
నిషేవ్యము. స. చక్కఁగా సేవింపఁదగినది
నిష్కంటకము. స. ముండ్లుగాని శత్రువులు గాని లేనిది
నిష్కము. స. మాడ, టంకము, పతకము, పలము, బంగారు, వెండి
నిష్కర్ష. స. నిశ్చయము
నిష్కర్షించు. స. నిశ్చయించు
నిష్కళ. స. ముట్టుడిగిన ఆఁడుది, కళలేనిది, వీర్యములేనిది
నిష్కళంకము. స. కళంకములేనిది
నిష్కళుఁడు. స. గుణరహితుఁడు, దేవుఁడు
నిష్కాంచనము. స. దారిద్ర్యము
నిష్కాముఁడు. స. కోరికలు లేనివాఁడు
నిష్కారణము. స. కారణములేనిది, తీసివేయుట, చంపుట
నిష్కాసితము. స. ఊసపఁబడినది, వెడలింపఁబడినది
నిష్కించనుఁడు. స. దరిద్రుఁడు
నిష్కుటము } స. తోఁట, ఇంటితోఁట, అంతిపురము, వరిమడి, తలుపు
నిష్కూటము
నిష్కుటి. స. పెద్దయేలకులు
నిష్కుహము } స. తొఱ్ఱ
నిష్కూహము
నిష్కృతము. స. ప్రాయశ్చిత్తము చేయఁబడినది, చేయఁబడినది
నిష్కృతి. స. ప్రాయశ్చిత్తము, చేయుమి
నిష్క్రమము. స. వెడలఁబాటు, శుశ్రూషాది, బుద్ధి, సంపత్తి, చెడుకులము
నిష్క్రయణము } స. డబ్బిచ్చివిడిపించుట, బహుమానము
నిష్క్రయము
నిష్క్రాంతము. స. బయలువెడలినది
నిష్క్రాంతి. స. బయలు వెడలుట
నిష్క్రియత. స. పనిచేయకయుండుట
నిష్ఠలుఁడు. స. ~~పాపములేనివాఁడు.~~ నాని చేయనివాఁడు

నిష్ఠ. స. ఉనికి, తుది, ముగియిక, నాట్యకథాంతము, వేఁడికోలు, ఎడతెగని శ్రద్ధ, నిలుకడ, నేర్పు
నిష్ఠానము. స. మజ్జిగపులుసు
నిష్ఠించు. స. స్థిరమగు, నిశ్చయించు
నిష్ఠితము. స. చక్కఁగా నుంచఁబడినది
నిష్ఠీవనము. స. ఉమియుట
నిష్ఠురము. స. కఠినము, పరుషవచనము
నిష్ఠూతము. స. త్రోయఁబడినది
నిష్ఠేవము. స. ఉమియుట
నిష్ఠ్యూతము. స. ఉమియఁబడినది, త్రోయఁబడినది
నిష్ఠ్యూతి. స. ఉమియుట
నిష్ణాతుఁడు. స. నేర్పరి
నిష్పందము. స. చలనములేనిది
నిష్పక్వము. స. చక్కఁగా కాఁగినది
నిష్పత్తి. స. సిద్ధి పరిసమాప్తి
నిష్పన్నము. స. సిద్ధించినది
నిష్పవనము, నిష్పావము } స. తూర్పారఁబెట్టుట, చెఱుగుట
నిష్పాదనము. స. సిద్ధి
నిష్పాదించు. స. సిద్ధింపఁజేయు
నిష్పాదితము. స. సిద్ధించినది
నిష్పాద్యము, స. సిద్ధింపఁ దగినది
నిష్పావము. స. అనుములు, తూర్పెత్తుట, పొల్లు
నిష్పిష్టము. స. చక్కఁగా నూఱఁబడినది
నిష్పేషణము. స. చక్కఁగానూఱుట
నిష్పేషితము. స. చక్కఁగానూఱఁబడినది, పొడిచేయఁబడినది
నిష్ప్రయోజనము. స. ప్రయోజనములేనిది
నిష్ప్రవాణి. స. క్రొత్తవస్త్రము
నిష్ఫలము. స. ఫలములేనిది
నిసర్గము. స. స్వభావము, కలిగించుట
నిసి. త. రాత్రి, అర్ధరాత్రము
నిసివెలుఁగు. దే. చంద్రుఁడు
నిసుఁగు, నిసువు } త. శిశువు
నిసృష్టము. స. దాఁచఁబెట్టినది, మధ్యస్థము
నిస్తంత్రము. స తంత్రములేనిది,సులభమైనది
నిస్తంద్రము. స. చొరవగలది,అలసటలేనిది
నిస్తరణము. స. దాఁటుట, వెడలఁబాటు, వెరవు, రక్షణము, ఆధారము
నిస్తరించు. స. చక్కఁగా దాఁటు, కడతేఱు
నిస్తర్హణము. స. చంపుట
నిస్తలము. స. కదలునది, వట్రువైనది
నిస్తారకము. స నిస్తరింపఁజేయునది
నిస్తారకుఁడు. స. కడతేర్చువాఁడు
నిస్తారము. స. దాఁటుట
పరము. దే. బండిమీఁదిపఱుపుకొయ్య, చేదును
పరము. త. అనశనవ్రతము, ప్రాణాచారము
పరము. స. కేవలము, మోక్షము, అన్యము, మీఁదిది, శ్రేష్ఠము, వశము
పరముపడు. త. ప్రాణాచారముపడు
పరమేశ్వరుఁడు. స. శివుఁడు, విష్ణువు
పరమేష్ఠి. స. బ్రహ్మ

పరవంజు. దే. కమ్ముకొను, ఆవరించు
పరవంతుఁడు. స. పరాధీనుఁడు
పరవశము. స. పరాధీనము
పరవాడి. దే. ఆత్రగొట్టు
పరవు. దే. వ్యాపించు, వ్యాపనము
పరశువు } స. గండగొడ్డలి
పరశ్వధము
పరశ్శతము. స. నూటికంటె నధికసంఖ్యగలది
పరస్పరము. స. అన్యోన్యము
పరస్మైపదము. స. క్రియాపదముయొక్క భేదము
పరస్వరము. స. ఇతరులసొమ్ము
పరహితుఁడు. స. పరోపకారి
పరాకు. దే. తత్పరత, ప్రమాదము
పరాకుఁడు. స. కుత్సితుఁడు
పరాకుపడు. దే. ప్రమాదపడు, మఱచిపోవు
పరాక్రమము. స. వీర్యము, శౌర్యము, సామర్థ్యము
పరాక్రాంతి. స. పరాక్రమము
పరాగము. స. పుప్పొడి, దుమ్ము, నలుఁగుఁబిండి, రాహువు సూర్యచంద్రులను బట్టుట
పరాఙ్గము. స. శరీరమునకు వెనుకటిభాగము
పరాఙ్ముఖుఁడు. స. పెడమొగముపెట్టినవాఁడు
పరాచితుఁడు. స. బానిసవాఁడు
పరాచీనుఁడు. స. పెడమొగముపెట్టిన వాఁడు, పరాఙ్ముఖుఁడు
పరాజయము. స. అపజయము, ఓటు
పరాజితుఁడు. స. ఓడినవాఁడు
పరాత్పరుఁడు. స. శ్రేష్ఠులకందఱికి శ్రేష్ఠుఁడు
పరాధీనుఁడు. స. ఒకరికి లోఁబడినవాఁడు
పరాన్నుఁడు. స. ఒకరింటికూడు తినువాఁడు
పరాభవ. స. ఒకసంవత్సరము
పరాభవము. స. అవమానము, నాశము
పరాభవించు. స. అవమానించు
పరాభూతి. స. పరాభవము
పరాభూతుఁడు. స. పరాభవింపఁబడినవాఁడు
పరామరిక } త. పరామర్శనము
పరామరిస
పరామరిసించు. త. పరామర్శచేయు
పరామర్శము. స. చక్కఁగా విచారించుట
పరామర్శించు. స. చక్కఁగా విచారించు
పరామృతుఁడు. స. చావును జయించినవాఁడు
పరాయణము. స. ఆశ్రయము, ప్రాపు, అభీష్టము, తత్పరత్వము
పరాయణుఁడు. స. ఆసక్తిగలవాఁడు
పరాయి. త. ఇతరము
పరాయిది. త. అన్యురాలు
పరారి. దే. ఊరువిడిచి పాఱిపోయినవాఁడు
పరార్థవాది. స. వకీలు
పరార్థ్యము. స. ముఖ్యము, శ్రేష్ఠము
పరావృతము. స. పొర్లాడినది
పరావృత్తి. స. మరలుట, మార్పు
పరాశరి. స. సన్యాసి, భిక్షుకుఁడు
పరాసనము. స. చంపుట
పరాసులు. గ్రా. ఫ్రెంచివారు
పరాసువు. స. చచ్చినవాఁడు
పరాస్కంది. స. దొంగ
పరాస్తము. స. అపజయమొందినది, నిరాకరింపఁబడినది, నిరాకరణము, అవ్యాప్తి
పరి. దే. సేన, సమూహము, పంక్తి, వేష్ట

పరిఁజించు. త. పరుఁజుతోఁబడు
పరిక. దే. ముగ్గు
పరికట్టె. దే. దరిద్రుఁడు
పరికథ. స. కల్పనాకథ
పరికరము. స. ఉపకరణము, సమూహము, పరివారము, నడికట్టు, మంచెము
పరికరించు. త. పరీక్షించు [గొట్టుట
పరికర్మము. స. దేహమునందు ముఱికిపోఁ
పరికల్కనము. స. మోసము
పరికాఁడు. దే. తెగకుముఖ్యమైనయేనుఁగు, యూథపము
పరికి. త. కిరాతభేదము, చింపిఱి
పరికించు. త. పరీక్షించు, విచారించు, వెదకు
పరికిణీ
పరికిణి } దే. పావడ, గాగర
పరికూటము. స. గవనివాకిటనుండెడుమట్టి
పరికె. దే. ఒకదినుసుగడ్డ [దిబ్బ
పరికోపము. స. గొప్పకోపము
పరిక్రమము. స. విహారము
పరిక్రియ. స. చుట్టుకొనివచ్చుట
పరిక్లేశము. స. కడగండ్లు
పరిఘ. స. బంకమన్ను, బురద [నది
పరిక్షిప్తము. స. నలుప్రక్కలఁ జుట్టఁబడి
పరిక్షేపము. స. చుట్టుకొనియుండుట, విత్తుట
పరిఖ. స. అగడ్త, ఖేయము
పరిగణనము. స. ఎన్నిక
పరిగణించు. స. ఎంచు, ఎన్ను
పరిగణితము. స ఎన్నఁబడినది
పరిగతము. స. కదలిపోయినది, చుట్టఁబడినది, తెలియఁబడినది, పొందఁబడినది, మఱవఁబడినది

పరిగమి. దే. చతురంగబలము గలసేన
పరిగృహీతము. స. ప్రియముతోఁబుచ్చుకొనఁబడినది
పరిగె
పరిగియ } దే. వృక్షవిశేషము, మత్స్యవిశేషము, శీఘ్రము, మడిలోరాలినవెన్ను, తునియ
పరిగృహ్య. స. పెండ్లియాడిన స్త్రీ
పరిగొను. దే. బారుతీరు, చుట్టుకొను
పరిగ్రహణము. స. ప్రియముతోఁ పుచ్చుకొనుట
పరిగ్రహము. స. ప్రియముతోఁ పుచ్చుకొనుట, అంగీకారము, భార్య, శాపము
పరిగ్రహించు. స. ప్రియముతోఁ పుచ్చుకొను
పరిఘము. స. ఒకగ్రహయోగము, ఇనుపకట్లగుదియ, కుండ, లాటీకఱ్ఱ
పరిఘాణించు. దే. ఎదురాడు
పరిఘాతనము. స. ఇనుపకట్లగుదియ
పరిఘోషము. స. ఉఱుము, సైఁగచేఁ దెలిపెడుమాట, మ్రోఁత
పరిచయము. స. ఎఱుక, స్నేహము
పరిచయించు. స. స్నేహించు, మరగు
పరిచరించు. స. పరిచర్యచేయు [డు
పరిచరుఁడు. స. భటుఁడు, కూడనుండువాఁ
పరిచర్య. స. సేవ, కొలువు
పరిచాయ్యము. స. యాగాగ్నియందు ఉపయోగింపఁదగినపేరు, సమూహ్యము
పరిచారకుఁడు. స. ఊడిగపువాఁడు
పరిచారము. స. పరిచర్య
పరిచారిక. స. ఊడిగపుది [డు
పరిచార్యుఁడు. స. పరిచర్య చేయఁదగినవాఁ

పరిచితము. స. పరిచయముగలది
పరిచితి. స. పరిచయము
పరిచ్యుతము. స. చక్కఁగా విడువఁబడినది
పరిచోళిక. దే. మల్లబంధవిశేషము [ము
పరిచ్ఛదము. స. కప్పుడువస్త్రము, పరిజన
పరిచ్ఛిత్తి. స. నిశ్చయము
పరిచ్ఛిన్నము. స. పరిచ్ఛేదము నొందినది
పరిచ్ఛేదము. స. గ్రంథభాగము, మేర
పరిజనము. స. పరివారము, బలఁగము
పరిఢవము. దే. అతిశయము, విశేషము
పరిఢవించు. దే. పరిఢవిల్లఁజేయు, నడపు, అతిక్రమించు, ధరించు [యిల్లు
పరిఢవిల్లు. దే. ప్రవర్తిల్లు, నడచు, అతిశ
పరిణతము. స. పరిపాకముఁ బొందినది, కొమ్ముతో నడ్డముగాఁ బొడిచినది, పక్వమైనది
పరిణతి. స. పరిపాకము, నమ్రత
పరిణద్ధము. స. కట్టఁబడినది [ను పొందు
పరిణమించు స. సంతోషించు, వికారము
పరిణయము. స. వివాహము [నది
పరిణామకము. స. మార్పును గలుగఁజేయు
పరిణామము. స. క్షేమము, అడ్డముగా విసరఁబడినయేనుఁగుకొమ్ముదెబ్బ, మాఱురూపు, ప్రకృత్యన్యథాభావము
పరిణామశూల. స. కడుపునొప్పి
పరిణాయము. స. సారెలయొక్క సవ్యాపసవ్యప్రసారణము
పరిణాహము. స. వైశాల్యము
పరిణేత. స. మగఁడు, భర్త
పరితపించు. స. సంతాపమునొందు

పరితము. త. కోయిల, పికము
పరితాపము. స. సంతాపము
పరితుష్టి, పరితోషము } స. మిక్కిలిసంతోషము
పరితోషించు. స. మిక్కిలి సంతోషించు
పరిత్యక్తము. స. బొత్తిగా విడువఁబడినది
పరిత్యజించు. స. బొత్తిగా విడుచు
పరిత్యాగము. స. బొత్తిగావిడుచుట
పరిత్యాజ్యము. స. బొత్తిగావిడువఁదగినది
పరిత్రాణము. స. రక్షణము, చోలునకెడి తలఁపు
పరిదానము. స. వస్తువులమాఱుపు
పరిది. త. సూర్యాదిపరివేషము
పరిదేవనము. స. దుఃఖముతోడిమాట
పరిద్రోణి. స. నారికడపుపొత్తి
పరిధానము. స. దోవతి, కట్టువస్త్రము
పరిధి. స. సూర్యాదిపరివేషము
పరిధిస్థుఁడు. స. చుట్టుకొని కాచియుండు భటుఁడు
పరిపంథి. స. శత్రువు, తెరవాటుదొంగ
పరిపక్వము. స. పరిపాకమునొందినది
పరిపణము. స. మూలధనము
పరిపరి. దే. బహుప్రకారము
పరిపాకము. స. పరువము
పరిపాటి. స. అనుక్రమము. సామాన్యము
పరిపాలకుఁడు. స. చక్కఁగా కాపాడువాఁడు
పరిపాలనము. స. చక్కఁగాకాపాడుట
పరిపాలించు. స. చక్కఁగాకాపాడు
పరిపాలితము. స. చక్కఁగాకాపాడఁబడినది
పరిపూతము, స. చక్కఁగా పవిత్రమైనది

పరిపూర్ణము. స. చక్కఁగానిండినది

పరిపూర్తి. స. చక్కఁగానిండుట

పరిపేలవము. స. కైవడిముస్తె [వాఁడు

పరిపోషకుఁడు. స. చక్కఁగా పోషించు

పరిపోషణము. స. చక్కఁగా పోషించుట

పరిపోషించు. స. చక్కఁగాపోషించు

పరిపోషితుఁడు. స. చక్కఁగాపోషింపఁబడినవాఁడు

పరిప్లవము. స. నీరుకోడి, కదలునది

పరిబర్హము. స. శ్వేతచ్ఛత్రాదిరాజార్హవస్తువు, పరివారము

పరిభవము. స. అవమానము

పరిభవించు. స. అవమానించు

పరిభాష. స. గ్రంథసంక్షేపనిర్వాహము కొఱకు చేయునట్టిసంకేతవిశేషము

పరిభాషణము. స. నిందాసహితమైనయుపాలంభము, ఆలాపము

పరిభూతము. స. అవమానింపఁబడినది

పరిభూతుఁడు. స. అవమానింపఁబడినవాఁడు

పరిభ్రమము. స. అంతటతిరుగుట

పరిభ్రమించు. స. అంతటతిరుగు

పరిమండలము. స. అంతటగుండ్రమైనది

పరిమళము. స. సువాసన, తావి

పరిమళించు. స. సువాసనకొట్టు

పరిమర్దితము. స. చక్కఁగామర్దింపఁబడినది

పరిమాణము. స. కొలఁత

పరిమార్జనము. స. అంతటతుడుచుట

పరిమాఱుచు, పరిమార్చు } దే. ఖండించు, చంపు

పరిమితము. స. మితముగలది

పరిమితి. స. పరిమాణము

పరిమెయి. దే. అతివేగముగా

పరిమోచితము. స. విడువఁబడినది

పరియ. దే. పఱియ

పరియంకము. త. శయ్య [యుక్తము

పరియాచకము. త. పరిహాసము, పరిహాస

పరియాచకముసేయు. త. పరిహాసించు

పరియు. దే. తప్పు, చెడు, మీఁదిభాగము, సారహీనమై చెక్కలువాసిరాలు

పరిరంభము, పరిరంభణము } స. ఆలింగనము

పరివట్టము. త. విష్ణుప్రసాదముగా గ్రహించి తలఁజుట్టుకొనుపట్టు [పుట

పరివర్జనము. స. బొత్తిగావిడుచుట, చం

పరివర్జితము. స. బొత్తిగావిడువఁబడినది

పరివర్తనము, పరివర్తము } స. వస్తువులమాఱుపు, చుట్టివచ్చుట, వెనుకకు తిరుగుట, మార్పు

పరివర్తించు. స. చుట్టివచ్చు, తిరుగు

పరివసథము. స. గ్రామము

పరివస్య. స. సేవ [కొడుపు

పరివాదము. స. నింద, వీణవాయించెడి

పరివాదిని. స. ఏడుతంతులు గలవీణ

పరివాపనము. స. గొఱుగుట, ముండనము

పరివాపము. స. వెదపెట్టుట, కొలఁది, పాదు, తనివి

పరివాపితము. స. గొఱుగఁబడినది

పరివారము. స. పరిజనము, సేన, కత్తియొఱ

పరివాహము. స. పరీవాహము

పరివిగ్నము. స. ఉద్విగ్నము

పరివిత్తి } స. తమ్మునికి పెండ్లియై తనకు
పరివిత్తుఁడు } లేకుండెడియన్న
పరివృఢుఁడు } స. ప్రభువు
పరీవృఢుఁడు }
పరివృతము. స చుట్టఁబడినది
పరివృత్తి. స. ఒకయర్థాలంకారముమార్పు, చుట్టివచ్చుట [తమ్ముఁడు
పరివేత్త. స. అన్నకన్నముందు పెండ్లాడిన
పరివేల్లము. స. తుంగగడ్డి
పరివేషము } స. గాలిగుడి, పరివేష్టనము
పరీవేసము }
పరివేషణము. స. అన్నమును వడ్డించుట, భోజనకాలమందు కాచియుండుట, చుట్టుకొనుట, చుట్టుకోలఁత, సూర్యాది పరివేషము
పరివేష్టనము. స. చుట్టివచ్చుట, పరివట్టము
పరివేష్టించు. స. చుట్టివచ్చు, చుట్టుకొను
పరివ్యాధము. స. కొండగోఁగు, నీరుప్రబ్బ
పరివ్రాజకుఁడు } స. సన్యాసి [మొక్క
పరివ్రాట్టు }
పరిశిష్టము. స. కడపట శేషించినది
పరిశీలనము. స. శోధనము
పరిశీలించు. స. శోధించు
పరిశుద్ధము. స. మిక్కిలి శుద్ధిపొందినది
పరిశుద్ధి. స. మిక్కిలినిర్మలము
పరిశేషకుఁడు } స. ఎవరైనను భోజనము
పరివేష్ట } చేయుఁనపుడు వడ్డించుచు కాచుకొనియుండువాఁడు
పరిశోధనము. స. మిక్కిలి శోధించుట
పరిశోధించు. స. మిక్కిలి శోధనము చేయు

పరిశ్రమము. స. మిక్కిలి యలపు, బాధ, ప్రయత్నము, పాటుపడుట, నిరంతరము పని కలిగియుండుట [కొను
పరిశ్రమించు. స. పండుకొను,అలసటతీర్చు
పరిశ్రయము. స. సభ, గుంపు
పరిశ్రాంతము. స. మిక్కిలి యూఱటఁజెందినది, అలసటఁజెందినది
పరిశ్రాంతి. స. మిక్కిలి యూఱట, అలసట
పరిషత్తు. స. సభ, సమూహము, గోష్ఠి
పరిషేచనము. స. పుడిసిట నీళ్లుపోసికొని భోజనపాత్రాదుల చుట్టుపోయుట
పరిష్కందుఁడు. స. బడిప్రక్కను పరుగెత్తునట్టి సేవకుఁడు
పరిష్కరించు. స. చక్కఁబెట్టు
పరిష్కారము.స.చక్కఁబెట్టుట, అలంకారము
పరిష్కారుఁడు. స. పూర్ణుఁడు
పరిష్కృతము. స. చక్కఁబెట్టఁబడినది, అలంకరింపఁబడినది
పరిష్కృతి. స. పరిష్కారము
పరిష్వంగము. స. కౌఁగిలింత
పరిసంఖ్య. స. ఒకయర్థాలంకారము, ఒకవిధి
పరిసరము. స. సమీపము, చావు
పరిసర్పము. స. చుట్టివచ్చుట
పరిసర్య } స. కొండలోనగువాని సమీపమార్గము ననుసరించి పోవుట, కార్యార్థములిరుగుట
పరిసారము }
పరిసేనము. దే. గంతు
పరిస్కందుఁడు. స. బానిసవాఁడు
పరిస్తరణము. స. అగ్నిచుట్టుపఱచినదర్భ
పరిస్తోమము. స. ఏనుఁగుమీఁద పఱచెడి యెఱ్ఱకంబళి

పరిస్పందము. స. మాల్యాదినిర్మాణము, దర్పణాద్యుపకరణము
పరిస్పర్ధ. స. పోరాడుస్వభావము
పరిస్ఫురితము. స. చక్కఁగా తోఁచినది, స్పష్టమైనది [జేయుట
పరిస్ఫోటనము. స. చీల్చుట, ప్రకాశింపఁ
పరిస్ఫోటించు.స. చీల్చు, ప్రకాశింపఁజేయు
పరిస్రుత. స. కల్లు, కాఱినది
పరిహరించు. స. విడుచు
పరిహసనము. స. పరిహాసము, నగవు
పరిహసించు. స. పరిహాసముచేయు, నవ్వు
పరిహారము. స. విడుపు, చేయి
పరిహారి. స. పరిహరించువాఁడు [దగినది
పరిహార్యము. స. హస్తవలయము, విడువఁ
పరిహాసము. స. పరియాచకము
పరిహృతము. స. పరిహరింపఁబడినది
పరిహృతి. స. విడుపు
పరీక్ష. స పరిశీలనము
పరీక్షకుఁడు. స. పరీక్షించువాఁడు
పరీక్షించు. స. పరిశీలించు, పరికించు
పరీతము. స. చుట్టుకొనఁబడినది
పరీతాపము. స. పరితాపము, సంతాపము
పరీధావి. స. ఒకసంవత్సరము
పరీప్స. స. పొందవలెననుకోరిక, త్వర
పరీభావము. స. పరిభావము, తిరస్కారము
పరీరంభము. స. పరిరంభము, ఆలింగనము
పరీవర్తము. స. పరివర్తము, వస్తువులమాఱుపు
పరీవాదము. స. పరివాదము, నింద
పరీవాపము. స. పరివాపము, వెదపెట్టుట
పరీవారము. స. పరివారము, పరిజనము
పరీవాహము. స. కలుజు, తూము
పరీవృతము. స. పరివృతము
పరీష్టి. స. పరిచర్య
పరీసారము. స. పరిసారము, అంతట తిరుగుట
పరీహాసము. స. పరిహాసము
పరుండు. దే. శయనించు
పరుఁజు. త. కత్తిపిడి
పరుఁడు. స. శత్రువు, పరమాత్ముఁడు, అన్యుఁడు
పరుగు. దే. శీఘ్రగమనము, ప్రధావనము, కోసుదూరము
పరుగెత్తు } దే. ప్రధావించు
పరువెత్తు }
పరువడి. దే. పర్యాయము, క్రమము
పరువము. త. ప్రాయము, పరిపాకము
పరువిడు. దే. పరుగెత్తు
పరువు. దే. పరుగు
పరువు. త. పరిపాకము, గౌరవము
పరువు. స. వెదురుగనుపు
పరువుగొను. దే. పరుగెత్తు
పరువువాఱు } దే. పరుగెత్తు
పరువువెట్టు }
పరుషము. స. నిష్ఠురము, నిష్ఠురవాక్యము
పరుస. త. బాటసారులసమూహము, కఠినుఁడు
పరుసఁదనము. త. పరుషత్వము, కఠినము
పరుసన. త. పారుష్యము
పరుసము. త. స్పర్శవేధి, పరుషము
పరుసవేది. త. స్పర్శవేధి
పరుసు. త. నిష్ఠురోక్తి
పరుసు. దే. విధము

పరూషము. స. పేరీఁదుచెట్టు
పరూషి. స. చిట్టీఁదుచెట్టు
పరేచకము. త. పరిహాసము
పరేతరాట్టు. స. యముఁడు [వాఁడు
పరేతుఁడు. స. భూతవిశేషము, చచ్చిన
పరేష్టుక. స. పెక్కీఁత లీనినయావు
పరైధితుఁడు. స. బానిసవాఁడు
పరోక్షము. స. ఇంద్రియగోచరముకానిది
పరోఢ. స. పరకీయాభేదము, ఒకనిఁబెం
పరోష్ణి. స. గబ్బిలము [డ్లాడినది
పర్కటి. స. జువ్విచెట్టు
పర్జని. స. మ్రానిపసుపు, చాయపసుపు
పర్జన్యము. స. ఉఱుము, ఉఱిమెడి మేఘము
పర్జన్యుఁడు. స. వర్షాధిదేవత, ఇంద్రుఁడు
పర్ణకారుఁడు. స. తమలపాకులమ్మువాఁడు
పర్ణము. స. ఆకు, మోదుగుచెట్టు
పర్ణలత. స. తమలపాకుల తీఁగ
పర్ణశాల. స. ఆకుటిల్లు, మునియిల్లు
పర్ణాసము. స. నల్లగగ్గెరచెట్టు [చెట్టు
పర్పటము. స. పర్పాటకపు మొక్క, పాపట
పర్పాటకము. త. తృణవిశేషము
పర్యంకము. స. మంచము
పర్యంతము. స. దనుక, వఱకు
పర్యటకుఁడు. స. పనిలేక ఊరక తిరుగువాఁడు
పర్యటనము. స. భిక్షలో నగువానికొఱకు తిరుగుట
పర్యటించు. స. భిక్షలోనగువానికొఱకు తిరుగు
పర్యయము. స. క్రమము తప్పుట
పర్యవసానము. స. ముగియిక
పర్యవసించు. స. ముగించు

పర్యవసితము. స. ముగిసినది
పర్యవస్థము. స. విరోధించుట
పర్యస్తము. స. పడినది, కొట్టఁబడినది
పర్యస్తిక. స. యోగపట్టె
పర్యాప్తము. స. యథేష్టము, తృప్తి, శక్తి
పర్యాప్తి. స. చంపవచ్చినవానినడ్డగించుట, చాలుననెడుబుద్ధి
పర్యాయము. స. అవసరము, క్రమము, ప్రకారము, చుట్టివచ్చుట, తడవ, పంతు, సమానార్థము, తరుణము, వీర్పఱచుట, గుణము [చుట
పర్యాలోచనము. స. చక్కఁగా ఆలోచిం
పర్యాలోచించు. స. చక్కఁగా ఆలోచించు
పర్యుదంచనము. స. ఋణము
పర్యుదస్తము. స. త్రోయఁబడినది
పర్యుదాసము. స. త్రోయుట
పర్యుదాసించు. స. త్రోయు [బడినది
పర్యుషితము. స. చలిది, బహుకాలముంచఁ
పర్యేషణ. స. ఆమంత్రణార్థము వెదకుట
పర్వతము. స. కొండ
పర్వతుఁడు. స. ఒకానొక దేవఋషి
పర్వము. స. గనుపు, దర్శ, ప్రతిపత్సంధి, పండుగ, విషువదాది, సమూహము, ప్రస్తావము, మహాభారతములోనియొక భాగము
పర్వరీణము. స. ఆకులయీనె, జూదమాడు కంబళి, గనుపు, ఆకునలిపినపసరు
పర్వసంధి. స. పున్నమకును పాడ్యమికిని అమావాస్యకును పాడ్యమికిని మధ్యకాలము
పర్వు. దే. వ్యాపించు, ప్రధావనము

పర్శుక. స. ప్రక్కయెముక

పఱ. దే. ఉప్పుపండెడు బయలు, బయలు, సున్నమును గాలిచెడి మానవిశేషము, సమూహము

పఱ. త. ఇతరము, మిక్కిలి, గొప్ప

పఱఁగు. త. ప్రసరించు

పఱగడ, పఱగడము. త. ఇతరస్థలము, పార్శ్వము, బయలు

పఱచు. దే. పాఱు

పఱచు. త. పడఁజేయు, దుప్పటిమొదలగు వానినిపఱచు, పాటుపడఁజేయు

పఱత, పఱతి. దే. ప్రవాహము, పఱద

పఱతెంచు. దే. పాఱివచ్చు

పఱద. దే. పఱత

పఱపఱ. దే. చించుటయందగు ననుకరణ ధ్వని

పఱపు. దే. పోఁగొట్టు, త్రోలు, ప్రయోగించు, పూయు, పడక, వేగము, విరివి, విరివిగలది

పఱప. దే. ప్రవాహము

పఱి. దే. విధము, కాఁడిబరువు

పఱిక. దే. ఒకదినుసుతాయి

పఱిగ. దే. కోయునప్పుడు చేనియందు రాలినయెన్ను

పఱిగపిట్ట. దే. పఱిగ యేఱితినుపక్షివిశేషము

పరిగబ్రతుకు. దే. గింజలేఱుకొని తిని బ్రతికెడు బ్రతుకు, ఉంఛవృత్తి

పఱిగరి. దే. పఱిగయేఱువాఁడు

పఱిగవాఁడు. దే. పఱిగరి

పఱిగొను. దే. అపహరించు

పఱిపఱి. దే. పీడితము

పఱియ. దే. బ్రద్ద

పఱియవాపు. దే. చీల్చు

పఱియవాయు. దే. చీలు

పఱివోవు. దే. కొల్లపోవు, నశించు

పఱుచు. దే. పడఁజేయు, దుప్పటి మొదలగువానినిపఱచు, పాటుపడఁజేయు

పఱుపు. దే. పడఁజేయు, పాటుపడఁ జేయు, పడక

పఱ్ఱ. దే. బయలు, ఉప్పుపండెడుబయలు, సున్నము మొదలగువానిని గాలిచెడు మానవిశేషము

పఱ్ఱియ, పఱ్ఱె. దే. పఱియ

పఱ్ఱు. దే. చినుఁగుటయందగుననుకరణధ్వని

పలంకష. స. పల్లేరు, మోదుగుచెట్టు

పలంకషుఁడు. దే. రాక్షసుఁడు

పలఁడు. దే. పండు, ఫలించు

పలక. త. వ్రాయఁదగినసాధనము, కేడెము బల్లలు మొదలగువాని కుపయోగించుటకై కోయఁబడినమ్రానిచెక్క, బల్ల, జూదమాడుబల్ల, సాలెవాఁడు నేఁతసరి తట్టెడుసాధనవిశేషము, చదునైనతాయి

పలకము. త. చిన్నమంచెము

పలకసరులు. త. పురుషకంఠాభరణవిశేషము

పలగండుఁడు. స. సున్నపుపూఁతపూయువాఁడు, లేపకుఁడు

పలచెము. దే. కప్పము

పలనాడు. దే. దేశవిశేషము, కృష్ణాజిల్లాలోనొక తాలూకా

పలపల. దే. తొరఁగుటయందగు ననుకరణము, వేగుటయందగు ననుకరణము, విరళము, కృశము

పలపలన. దే. వైరళ్యము, కార్శ్యము, విరళము, కృశము
పలపైతృకము. స. శ్రాద్ధమందు మాంసము నుపయోగించు పూర్వకాలపుకర్మ
పలము. స. నాలుగుకర్షములయెత్తు,మూఁడు రూపాయలయెత్తు, మాంసము
పలలము. స. మాంసము, బురద, నూవుపిండి
పలలాశి. స. రాక్షసుఁడు
పలలుఁడు. స. రాక్షసుఁడు
పలవ. దే. శాఖాద్వయమూలము
పలవరము. త. పలవరింత, ప్రలాపము
పలవరించు. త. ప్రలాపించు
పలవరింత. త. పలవరించుట, ప్రలాపము
పలవించు. త. పలవరించు
పలవు. త. పలవించు
పలాండువు } స. నీరుల్లి
పలండువు
పలాయనము. స. పాఱిపోవుట
పలాయితుఁడు. స. పాఱిపోయినవాఁడు
పలాలము. స. గింజ లేనివరిపోఁచె మొదలగునది, మోడు, గడ్డి
పలాశము. స. ఆకు, ఆకుపచ్చ, ఆకుపచ్చనిది, మోదుగుచెట్టు, దళము
పలాశి. స. చెట్టు, జీవ్విచెట్టు, రాక్షసుఁడు
పలాశుఁడు. స. రాక్షసుఁడు
పలిక్ని. స. ముదిసినయాఁడుది, తొలుచూలి యావు
పలితము. స. నర, నరవెండ్రుక, బురద జాతిపూవు
పలు. దే. పల్లు, అనేకము
పలుఁగు. త. స్ఫటికము
పలుక. త. వైవర్ణ్యము, తెల్లన
పలుకఁబాఱు. దే. వివర్ణమగు, తెల్లనగు
పలుకన. త. పలుక
పలుకప్పు. దే. పెదవి
పలుకరించు } దే. మాటాడు, మాటాడించు, హెచ్చరించు
పల్కరించు
పలుకరింత.దే.మాటాడుట, హెచ్చరించుట
పలుకరింపు. దే. పలుకరింత
పలుకు } దే. మాటాడు, అను, నిందించు, మాట, నింద, పక్షిధ్వని,వీణాస్వరము, విద్య, ఖండము, విత్తులోపలి భాగము
పల్కు
పలుకుఁజెలి } దే. సరస్వతి
పల్కుఁజెలి
పలుకుఁదిత్తడి. దే. చిలుక
పలుకుఁదోడు. దే. మాటతోడు
పలుకుబడి } దే. ఉచ్చారణము, వచోనిబంధనము, ఒడంబడిక, మాటచెల్లుబడి
పల్కుబడి
పలుకుఱాయి. దే. ప్రతిధ్వనియిచ్చెడు శిలావిశేషము
పలుకెంపు } దే. దంతక్షతము
పలుగంటి
పలుగఱ. దే. పండ్లపొడి
పలుగాఁడి. దే. పసులదొడ్డిలోనగు వానికి పెట్టెడుతలుపు, బండిపరము, పెక్కుగాఁడులు గలది
పలుగాకి. దే. దుష్టుఁడు
పలుగు. దే. దుర్జనుఁడు, గడ్డపలుగు
పలుగుండ్రు. దే. పలుగురు
పలుగుడుబాము. దే. సర్పభేదము
పలుగుపిట్ట. దే. గుడ్లగూబ
పలుగుజాప్రతిమ. దే. తెల్లనిరాతిబొమ్మ

పలుగురు. దే. అనేకులు

పలుగొమ్ములమెకము. దే. ఏనుఁగు

పలుగొఱ్ఱు. దే. పైరులోనిగడ్డిని పెల్లగించు టకై పండ్లవలె మేకులమర్చినపలక

పలుచే. దే. దళసరికానిది, వెలితియైనది, చేలుక, చిక్కనకానిది

పలుచేన. దే. సన్నఁదనము, వెలితితనము, చేలుకఁదనము

పలుచేపడు. దే. పలుచేనగు

పలుదెర. దే. పలుకప్పు

పలుపట్టడ. దే. సంకరజాతిజనము

పలుపు. దే. పశువులమెడకుఁగట్టెడుత్రాడు

పలుమరు, పలుమఱు, పలుమాఱు } దే. మాటిమాటికి

పలుము. త. ప్రలాపించే, ప్రలాపము

పలుమేరు. దే. వృక్షవిశేషము

పలువ. దే. దుర్జనుఁడు

పలుపలువ, పల్వల్వ } దే. పెదవి

పలువిత్తు. దే. పలువురకుఁ బుట్టినవాఁడు

పలువుంద్రు. దే. పలుగుంద్రు

పలువురు, పల్వురు } దే. పలుగురు

పలుసము. త. పరుసము

పల్కన. త. పలుకన

పల్కరింత. దే. పలుకరింత

పల్గాకి. దే. పలుగాకి

పల్గాడ. దే. దంతక్షతము

పల్నాడు. దే. పలనాడు

పల్పల. దే. పలపల

పల్పలన. దే. పలపలన

పల్పోక. దే. పోకిరితనము

పల్మరు. దే. పలుమరు

పల్మఱు. దే. పలుమఱు

పల్మాఱు. దే. పలుమాఱు

పల్యంకము. స. మంచేము, మంచె, యోగపట్టె

పల్యంకిక. స. పల్లకి

పల్యయనము, పల్యాణము } స. గుఱ్ఱపుపల్లము

పల్ల. త. పాటలవర్ణముకలది, అరుణవర్ణము కలది

పల్లకట్టు. పల్లవన్నె చూపట్టునది

పల్లకి, పల్లకీ } దే. మనుష్యులు మోసికొని పోయెడివాహనము

పల్లగించే. త. అశ్వమునకుఁ జీను కట్టు

పల్లట, పల్లటము } దే. చలనము, వ్యత్యాసము

పల్లటిల్లు. దే. చలించే, వ్యత్యస్తమగు

పల్లటిల్లు. త. తెల్లఁబోవు, ఎఱ్ఱవాఱు

పల్లటీ. దే. ఎగవు. పారావతవిశేషము

పల్లటీల్గొను, పల్లటీల్దాఁటు, పల్లటీల్వైచు } దే. ఎగురు

పల్లన, పల్లనము } త. గుఱ్ఱపుపల్లము, అంబారి

పల్లపుఁబంట. దే. నీరాసరాను పండెడి పంట

పల్లము. త. పల్లపునేల, గుఱ్ఱములోనగువాని నెక్కునపుడు క్రింద మెత్తగానుండు టకై కుట్టి మీఁదవేసికట్టెడుగంత, గుఱ్ఱపుజీనము, పల్లు

పల్లము. స. ధాన్యముపోసెడు పెద్దగరిసె

పల్లఋపులు. దే. వ్యర్థములైన పెక్కుమాటలు, ఆడరాని పెక్కుమాటలు

పల్లవము. స. చిగురు, చిగిరించినకొమ్మ, కోకచెఱఁగు, శృంగారము, లత్తుకరంగు, విరివి, వెనుకటి చరణముల యందలి యర్థము ననుసరించి సంగీతము మొదట చెప్పెడు వాక్యము

పల్లవాస్త్రుఁడు. స. మన్మథుఁడు

పల్లవి. స. వ్యభిచారిణి, సంగీతమందు ప్రతి పాదాంతమందు అందుకొనఁబడు ఆగీతముయొక్క మొదటిచరణము

పల్లవించు. స. చిగిరించు

పల్లవికుఁడు } స. జారుఁడు
పల్లవుఁడు

పల్లవితము. స. చిగిరించినది, లత్తుకచేనెఱ్ఱనైనది, విరివియైనది

పల్లాయనంబువాఁడు } దే. ఆప్తుఁడు
పల్లాయనమువాఁడు

పల్లాయనమువాఁడు. త. ఆప్తత

పల్లార్చి. దే. పట్టిపల్లార్చి, చేలపట్టి

పల్లి. స. పల్లె. గుడిసె, బల్లి

పల్లించు. త. పల్లముకట్టు, జీనుకట్టు

పల్లిక. త. వెదురుబద్ద లోనగువానితో నల్లినతట్ట

పల్లియ. త. పల్లె

పల్లు. దే. దంతము

పల్లు. త. పల్లము

పల్లుడు. త. పల్లము

పల్లె. దే. జాతివిశేషము, బడి

పల్లె. త. చిన్నఊరు

పల్లెకూటము. దే. బాలురు చదువుబడి, పాఠశాల

పల్లెత. దే. పల్లెజాతిది

పల్లెమాట. దే. గ్రామ్యవచనము

పల్లెరు } దే. పలంకషవృక్షము
పల్లేరు

పల్లేరుఁగాయ. దే. ఆభరణవిశేషము

పల్లేరుఁబూవు. దే. స్త్రీభూషావిశేషము

పల్లొత్తు. దే. దంతక్షతము

పల్వరించు. త. పలవరించు

పల్వలము. స. నీళ్లుగలచిన్నపల్లము, పడియ, గుంట

పవడము. త. పగడము

పవడించు } దే. పవళించు
పవ్వడించు

పవతుఁడు. దే. పగతుఁడు

పవనతనయుఁడు. స. భీముఁడు, హనుమంతుఁడు, అగ్ని

పవనము. స. గాలి, తూర్పెత్తుట

పవనవ్యాధి. స. వాయురోగము, నత్తి

పవనాశనము. స. పాము

పవనుఁడు. స. వాయువు

పవమానము. స. గాలి

పవమానుఁడు. స. వాయువు

పవము. స. పవనము, తూర్పెత్తుట

పవలు. దే. పగలు

పవళించు } దే. శయనించు
పవ్వళించు

పవళింత. దే. పవళించుట

పవాడము } త. ఒకకార్యము నెఱవేఱిన పిమ్మట అందుకు గాను దేవుని యెదుట చేయు జిహ్వాచ్ఛేదనాది సాహసకృత్యము
పావాడము

పవి. స. వజ్రాయుధము, పిడుగు

పవిత్రకము. స. జెలపనారతో నల్లిన వల త్రాడు, మేడిచెట్టు, రావిచెట్టు
పవిత్రము. స. జెందెము, దర్భ, జలము, గోమయము, తామ్రము, పరిశుద్ధము
పవిది. త. పగిది
పశుక్రియ } స. సంభోగము
పశుచర్య }
పశుపతి. స. శివుఁడు
పశుమత్శిక. స. జోరీఁగ
పశువు. స. నాలుగుకాళ్ల జంతువు, గొఱ్ఱె, పశుప్రాయుఁడు, ఆత్మ, బలికిచ్చు మృగము
పశ్చాత్తాపము. స. అనుతాపము, పగపు
పశ్చాద్గామి. స. వెంబడించువాఁడు
పశ్చిమము. స. పడమటిది, వెనుకటిది
పశ్యతోహరుఁడు. స. పచ్చెకాఁడు, కమసాలెవాఁడు
పశ్యత్ఫాలుఁడు. స. శివుఁడు
పస. దే. సారము, మెఱుఁగైనకాంతి, చాతుర్యము, సమృద్ధి
పసఁగు. దే. విశదమగు
పసగరగొను. దే. పీడించు
పసదనము. త. తాను కోరినదానిని నెఱవేర్చినవానికి సంతోషించి యిచ్చెడు వస్త్రాభరణాది ద్రవ్యము, పారితోషికము
పసను. దే. ఎఱుపుగల పసుపువన్నె, బాగు
పసపడు. దే. రుచిమరుగు
పసపస. దే. వానయొక్క ముసరు
పసరము. త. గోమహిషజాతి
పసరించు. త. వ్యాపించు
పసరు. దే. ఆకురసము, ఆకుపచ్చని
పసరు. త. వ్యాపనము
పసరుగాయ. దే. ముదిరినపిందె
పసరుమొగ్గ. దే. లేఁతమొగ్గ
పసలము. త. పసరము
పసాదము. త. అన్నము
పసాపడు. త. భుజించు
పసారము. త. అంగడి
పసారు. త. పసారము
పసి. దే. పశ్వాదుల మీఁదిగాలి, లేఁత వాసన, ఆఁకలి
పసి. త. గోగణము
పసిఁడి. దే. బంగారు, ధనము
పసిఁడికంటి. దే. పయిఁడికంటి అనుపక్షి
పసిఁడికాయ. దే. పొత్తినూలికాయ
పసిఁడిపురుగు. దే. పొత్తినూలికాయపురుగు
పసిఁడిఱేఁడు. దే. కుబేరుఁడు
పసిక. దే. పస
పసిగాపు. దే. గోపకుఁడు
పసిగొను. దే. గాలిపట్టు
పసితిండి. దే. పులి
పసిపాప. దే. లేఁతబిడ్డ
పసిమి. దే. ఆకుపచ్చ, ఎఱుపుగలపసుపువన్నె
పసిమిడి. దే. పసిమిగలది
పసిరిక. దే. పసరువన్నె, పసరువన్నెకలది, లేఁతగడ్డి, కామాలరోగము
పసిరికపాము. దే. పచ్చపాము
పసిరికపిట్ట. దే. పచ్చపిట్ట
పసిరికమొగ్గ. దే. పసరుమొగ్గ

పసిరికలు. దే. రక్తహీనతచే కండ్లు మొదలయినవి పచ్చఁబడు నొకరోగము
పసిరికాయ. దే. పట్టుపురుగు
పసివట్టు. దే. పశ్వాదులమీఁది గాలివాసన పట్టు
పసుపాడు. దే. పసుపుపూసికొని జలకమాడు
పసుపు. త. హరిద్ర, హారిద్రావర్ణము, హారిద్రావర్ణముకలది
పసుపుఁబిట్ట, పసుపుముద్ద } త. పసిరికపిట్ట
పసుపుమొల్ల. త. పచ్చపూమొల్ల
పసులపోలిగాఁడు. దే. ఏట్రింతపక్షి
పసులవాఁడు. దే. గొల్లవాఁడు
పసులు. త. గోవులు, పశువులు
పస్తు. త. ఉపవాసము, ఉపాసము [కలది
పస్సె. దే. పాటలవర్ణము, పాటలవర్ణము
పళపళ. దే. ప్రకాశించుటయందగు ననుకరణము
పళ్యము, పళ్లెము, పళ్లెరము } త. భోజనపాత్రము, తాంబాళము

పా

పాంక్తేయుఁడు. స. భోజనమునకు పంక్తియందుఁ గూర్చుండఁదగినవాఁడు
పాంగుల్యము. స. కుంటుట
పాంచజన్యము. స. విష్ణువుయొక్కశంఖము
పాంచజన్యుఁడు. స. అగ్ని [నఁగలిగినది
పాంచభౌతికము. స. పంచభూతముల వల
పాంచాలము. స. ఉత్తర హిందూస్థాన మండలి యొకదేశము
పాంచాలి. స. ద్రౌపది, బొమ్మ

పాంచాలిక. స. బొమ్మ
పాంచాలుఁడు. స. ఒకజాతిపురుషుఁడు, పాంచాలదేశమునందుఁ బుట్టినవాఁడు
పాండరము. స. తెలుపు, తెల్లనిది
పాండవబీడు. దే. చిరకాలమునుండిదున్నని బీడు
పాండవుఁడు. స. పాండురాజుకొడుకు
పాండితి, పాండిత్యము } స. పండితభావము
పాండిమము, పాండిమ } స. తెలుపు
పాండీఁడు. త. పాండ్యదేశపురాజు
పాండుకంబళి. స. తెల్లకంబళిచేత కప్పఁబడినరథము
పాండురము. స. తెల్లపులుము, తెలఁపు, తెలఁపుమించినపచ్చన, తెల్లనిది, తెలుపుమించినపచ్చనిది
పాండువు. స. తెలుపు. తెలుపుమించిన పచ్చన, తెల్లనిది, కామాలరోగము
పాండుఁడు. స. ఒకరాజు
పాండ్యము. స. దక్షిణ హిందూస్థానమందలి యొకదేశము
పాంథుఁడు. స. తెరువరి
పాంశువు. స. దుమ్ము, ఎరువు, పరాగము
పాంసనుఁడు. స. దూషకుఁడు
పాంసుక్రీడనము. స. బాలురు ఇసుకలో నాడుకొనుట
పాంసుల. స. ఱంకుటాలు, భూమి
పాంసువు. స. ధూళి, దుమ్ము
పాఁకుడు. దే. పండ్లపాఁచి, పాఁచి
పాఁకోడు. దే. పాదుక

పాఁగెము. త. సంబంధము

పాఁచి. త. పండ్లముఱికి, నీటియందుకలిగెడు పచ్చనిముఱికి, నీటియందు కలిగెడు పచ్చనితీఁగ, ప్రాఁతది

పాఁచితీఁగ. త. మజ్జిగ చిక్కఁనఁజేయు నొకానొకతీఁగ

పాఁజేబులి. దే. గజ్జెగొలుసు

పాఁడి. దే. క్షీరము, క్షీరదధ్యాదిసమృద్ధి

పాఁత. త. వస్త్రము, జీర్ణవస్త్రము, బహుదినములనాఁటిది

పాఁతగిల్లు } త. పాఁతదియగు
పాఁతగిలు }

పాఁతఱ. దే. ధాన్యముంచుకొనుటకై నేల త్రవ్వినపల్లము, నిధి

పాఁతు. దే. పూడుచు, పాతఁబడినది

పాఁపజేగము. దే. నాగలోకము

పాఁపజన్నిగట్టు. దే. విఘ్నేశ్వరుఁడు

పాఁపతూపు. దే. నాగాస్త్రము

పాఁపమీను. దే. ఒకజాతిఆఁడుచేఁప

పాఁపమేపరి } దే. గరుత్మంతుఁడు, నెమలి
పాఁపమేపుడు }

పాఁపర. దే. గోతుంబిచెట్టు

పాఁపరము. దే. నాగాస్త్రము

పాఁపఱేఁడు. దే. ఆదిశేషువు

పాక. దే. దూలములు లేక కట్టినయిల్లు, శాల, గుడిసె

పాకగేహము. స. వంటయిల్లు

పాకనాడు. దే. దేశవిశేషము

పాకము. స. పంట, వంట, పరిపాకము, కావ్యమునందలి పాకములు, పూర్తి ఫలితము, వికాసము, చిన్నది, మంచి తెలివిగలది, కాల్చుట, జీర్ణము, పండినది, అగ్ని, కుఱుపు, పాత్ర, దేశోపద్రవము

పాకలము. స. చెంగల్వకోష్టు, గుజ్జము, ఏనుఁగునకు వచ్చు జ్వరము

పాకశాసని. స. ఇంద్రునికొడుకు

పాకశాసనుఁడు. స. ఇంద్రుఁడు

పాకాన్నము. స. పాకెన

పాకారి. స. ఇంద్రుఁడు

పాకి }
పాకీ } దే. మఱుఁగుపెరటి కుప్ప యెత్తెడివాఁడు
పాకివాఁడు }

పాకెన } త. పెండ్లియందు మూఁడవ నాఁడు చేసెడువిశేషము
పాకెన్న }

పాక్యము. స. అట్టుప్పు, యవక్షారము

పాక్షికము. స. పక్షమునఁగలిగినది, పక్షపాతము

పాక్షికుఁడు. స. పక్షులనుపట్టువాఁడు

పాగ. దే. తలకట్టు, గుఱ్ఱపుశాల

పాగడము. త. స్త్రీపాదభూషావిశేషము

పాగలు. త. పావకోళ్లు [సమూహము

పాగా. దే. తలపాగ, అశ్వశాల, అశ్వ

పాగాలు. త. పావకోళ్లు

పాగు. త. చక్కెర మొదలగునవి కాఁచేఁగానగు ద్రవత్వము

పాచకస్త్రీ. స. వంటలక్క

పాచకుఁడు. స. వంటవాఁడు, అగ్ని

పాచనకము. స. వెలిగారము

పాచనము. స. ప్రాయశ్చిత్తము, పులుసు

పాచని. స. కరకచెట్టు

పాచిక. త. జూదమాడెడి అడ్డసాళ్లు

పాచితము. త. ప్రాచితము, ప్రాయశ్చిత్తము
పాచేనము. త. విరేచనము, పాసనము
పాచు. దే. పాయఁజేయు, తొలఁగించు, చిక్కుడలించు
పాట. దే. సంగీతము, విధము
పాట. త. ఓషధీవిశేషము, అగలుసొంటి
పాటకము. త. పోటకము [ద్యము
పాటకము. స. పాడగము, పట్టాకత్తి, వా
పాటచ్చరుఁడు. స. దొంగ [ఆదరణము
పాటన. దే. అలంకారము, సంస్కారము,
పాటన. స. చీల్చుట
పాటపాట. దే. కొంచెముకొంచెము [నేల
పాటపొలము. దే. చిఱువేరుపైరయ్యెడు
పాటబండి. దే. గాడీ [తగినయెండ
పాటము. త. కెంపులునాణెము చూచుటకు
పాటరి. దే. కూలిపనిచేయువాఁడు
పాటల. స. కలిగొట్టుచెట్టు
పాటలము. స. కలిగొట్టుపువ్వు, ఎఱ్ఱవడ్లు, తెలుపుమించిన యెఱుపు
పాటలి. స. కలిగొట్టుచెట్టు [ణ్యము
పాటవము. స. ఆరోగ్యము, శక్తత, నైపు
పాటి. దే. సామ్యము, న్యాయము, ప్రమాణము, సమము, సామాన్యము, కొలఁదిది
పాటించు. దే. ఆదరించు, విచారించు, ధరించు, పొందు, ప్రతీక్షించు
పాటిగొను. దే. సరిచేయు
పాటితము. స. చీల్చఁబడినది
పాటినేల. దే. ఊరెత్తుపడిపోయి పాడు పడిననేల [పోఁదగినరేవు
పాటిరేవు. దే. పడవలేక దిగినడచిదాఁటి
పాటిల్లు, పాటీలు. త. కలుగు
పాటీరము. స. చందనము, వరిమడి, మబ్బు
పాటీలు. దే. స్త్రీహస్తభూషావిశేషము
పాటు. త. పడుట, శ్రమము, ఆపద, సముద్రజలోల్బణశమనము, విధము
పాటునఁబడు. త. యథాస్థితికివచ్చు
పాటుపడు. త. శ్రమపడు
పాటుమానిసి. త. పాటుపడుమనుష్యుఁడు
పాట్లని. దే. ఖలుఁడు, దుర్జనుఁడు
పాట్లమారి. దే. మిక్కిలి శ్రమపడుస్వభా
పాఠ. స. చిఱుబొద్ది [వముగలవాఁడు
పాఠకుఁడు. స. వేదపాఠముచేయువాఁడు, చదువువాఁడు, ఉపాధ్యాయుఁడు, ఉపన్యాసకుఁడు, పురాణములుచెప్పు
పాఠనము. స. బోధించుట [వాఁడు
పాఠము. స. పఠనము, వేదపఠనములు, బ్రహ్మయజ్ఞము
పాఠశాల. స. బాలురుచదువుచోటు, బడి
పాఠి. స. చిత్రమూలము, పాఠకుఁడు
పాఠీనము. స. వేయికోఱలచేఁప [వువాఁడు
పాఠీనుఁడు. స. వీథిలోపురాణములను చదు
పాఠ్యము. స. పఠింపఁదగినది [పాగడము
పాడగము. త. స్త్రీపాదభూషావిశేషము,
పాడఱు. దే. పాడుపడు
పాడి. దే. ధర్మము, న్యాయము, వ్యవహారము, స్వభావము [శూన్యము
పాడు. దే. పాటపాడు, పాటినేల, పల్లె,
పాడునుయ్యి. దే. కసవులోనగు వానిచేఁ గప్పఁబడిన ముఖభాగముగల కూపము

పాడువడు. దే. శూన్యమగు, పాడఱు
పాడువాఱు. దే. పాడుచు
పాడె. దే. శవవాహనము, ఖట్టిక
పాడ్యమి. త. పక్షమందు మొదటితిథి
పాణసి. దే. మాల్యజాతి
పాణి. త. ముత్తెపుసీరు
పాణి. స. మణికట్టుమొదలుకొని వ్రేళ్లతోఁ గూడినచేయి
పాణింధమము. స. కొలిమితిత్తి, వాద్యవిశేషము
పాణిక. స. సంగడితెడ్డు, గరిటె
పాణిగృహీతి. స. అగ్నిసాక్షిగా పెండ్లాడిన పెండ్లాము
పాణిగ్రహణము. స. వివాహము
పాణిఘుఁడు. స. చేతులతో తాళము వేయువాఁడు
పాణిపీడనము. స. వివాహము
పాణివడము. దే. అమ్ములపొది
పాణివాదుఁడు. స. చేతులతో తాళము వేయువాఁడు
పాణీకృతి. స. పాణీకరణము, పెండ్లి
పాణ్యము. స. కొనియాడఁదగినది
పాత. స. కాచువాఁడు
పాతకము. స. మహాపాపము
పాతకుఁడు. స. పాపము చేసినవాఁడు
పాతము. స. పతనము, పాటు, రాహువు, కావఁబడినది
పాతరలాడు. దే. నర్తించే
పాతరి. దే. నర్తకి
పాతాలము. స. క్రిందిలోకము
పాతిక. త. ఒకటిలో నాలుగవభాగము
పాతివ్రత్యము. స. పతివ్రతాత్వము
పాతుకుఁడు. స. పడునట్టి స్వభావముగలవాఁడు
పాత్ర. స. కంచెము, పాత్రసామాన్యము, నాట్యమాడెడుస్త్రీ
పాత్రము. స. పాత్ర, మంత్రి, యోగ్యము, భాజనము
పాత్రలాడు. దే. పాతరలాడు
పాత్రుఁడు. స. అర్హుఁడు, యోగ్యుఁడు
పాథస్సు. స. జలము, అన్నము
పాథేయము. స. అన్నము బియ్యములోనగు దారిబత్తెము
పాథోధి } స. సముద్రము
పాథోనిధి }
పాదకటకము. స. అందె
పాదగ్రహణము. స. అభివాదనము
పాదచారి. స. నడచిపోవువాఁడు, కాలిబంటు
పాదజుఁడు. స. శూద్రుఁడు
పాదట్టు. దే. ఇండ్లలోపలి వాసములకుఁ బట్టెడిబూసి
పాదప. స. పావకోళ్లు
పాదపట్టము. స. పాయపట్టము
పాదపము. స. చెట్టు, కాళ్లంచేకొనెడి పీఁట
పాదబంధనము. స. పశువు
పాదము. స. అడుగు, వేరు, పద్యమునందలి యొకచరణము, పాతిక, కాలు, కిరణము, కోడు, పర్వతముయొక్క అడుగుభాగము, భాగము, స్తంభము
పాదరసము. త. రసము
పాదలి. త. ఓరపాక, అధముఁడు
పాదలేపనము. స. ఆకాశగమనము చేయు శక్తినిచ్చు కాళ్లకుఁ బూసికొనుమందు
పాదసరము. స. గజ్జెగొలుసు
పాదస్ఫోటము. స. కాళ్లుపగుల్లు పాఱెడు కుష్ఠవిశేషము
పీఁట

పాదాంగదము. స. అందె
పాదాగ్రము. స. మీఁగాలు
పాదాతము. స. పదాతులసమూహము
పాదాతికుఁడు. స. కాలిబంటు
పాది. దే. ఏఱుదాఁటెడి యొకానొక సాధనము, పాదివేఁట
పాది. త. పాదు
పాదిక. స. చిన్నకంబము, నాలుగవది
పాదిగువ్వ. దే. పాదివేఁట కుపయుక్తమైన పెంపుడుపిట్ట
పాదిరి / పాదిలి } త. కలిగొట్టుచెట్టు, పాటలీవృక్షము
పాదివేఁట. దే. పెంపుడుపిట్టలను పైవిడిచి పిట్టలనుపట్టెడు ఒకానొకవేఁట
పాదు. త. మొక్కలకు నీళ్లుపోయుటకై క్రిందకుదురుగాఁ జేసినపల్లము, క్రిందు, నిలుకడ
పాదుక. స. పావకోళ్లు
పాదుకము. స. ముచ్చె
పాదుకొను. దే. నెలకొను, నిలుచు
పాదుకొలుపు. దే. నెలకొనఁజేయు
పాదునిలుచు. దే. పాదుకొను, నిలుకడయగు
పాదువు. స. పావకోళ్లు, చెప్పులు
పాదుసా / పాదుసాహి } త. ప్రభువు, రాజు
పాదూకృత్తు / పాదుకృత్తు } స. మాదిగవాఁడు
పాదూవాహుఁడు. స. పావకోళ్లను చెప్పులను తెచ్చువాఁడు [పట్టెడిబూసి
పాదొట్టు. దే. ఇండ్లలోపలి వాసములకు
పాదొట్టుపురుగు. దే. సాలెపురుగు [నగునది
పాద్యము. స. పాదములకొఱకైన జలములో

పానకము. దే. ఫలరసము
పానకము. స. బెల్లము లోనగువానిఁ గలిపి చేసెడుపానీయము
పానగిల్లు. దే. సందేహించు
పానగోష్ఠిక. స. అనేకులు చేరి మద్యపానము చేసెడుచోటు
పానము. స. త్రాగుడు
పానము. త. ప్రాణము, లింగపీఠము
పానలు. దే. సందేహము
పానపట్టము. దే. లింగపీఠము, జేలేరి
పానవణిజుఁడు. స. సారాయిఅమ్మువాఁడు
పానవిభ్రమము. స. మత్తు
పానశౌండుఁడు. స. విశేషముగా త్రాగువాఁడు
పానసము. దే. వంటయిల్లు, వంట
పానసీఁడు. దే. వంటలవాఁడు
పానారము. దే. పందుపోఁక
పానీయము. స. జలము, త్రాఁగదగినది
పానీయశాలిక. స. చలిపందిలి, ప్రప
పానుపు / పాన్పు } దే. మంచము, పఱపు
పాప. దే. శిశువు, కంటి నల్లగ్రుడ్డులోఁ బ్రతిఫలనము
పాపఁడు. దే. బాలుఁడు, పురుషశిశువు
పాపచేలి. స. అగలుసొంటి
పాపట. దే. కేశవీథి
పాపట. త. వృకధూమకవృక్షము
పాపటచేఱు. దే. పాపటబొట్టు
పాపటబొట్టు. దే. పాపటకు సరిగా నుదుట వ్రేలెడుచేఱుచుక్క, లలాటిక
పాపటము / పాపనము } దే. గొఱ్ఱెపైరుమీఁద గాదము పోవ దున్నెడుసాధనము

పాపటపుచ్చు. దే. దారివిడిచి తొలఁగించు
పాపటవోవు. దే. దారివిడిచితొలఁగు
పాపత్యమానము. స. పరింపఁబడుచున్నది
పాపము. స. దుష్కృతము, అయ్యో!
పాపఱేఁడు. దే. శేషుఁడు
పాపాత్ముఁడు. స. పాపచిత్తుఁడు
పాపాలముద్ద. దే. దుష్టుఁడు
పాపి. స. పాపముగలవాఁడు
పాపిష్ఠుఁడు. స. మిక్కిలి పాపి
పాపు. దే. పాయఁజేయు, దున్ను
పాపుఁడు. స. పాపి, హింసకుఁడు, అధముఁడు
పాపోసు. త. ముచ్చె
పాప్మము. స. పాపము
పామ } స. గజ్జి
పామము }
పామఘ్నము. స. గంధకము
పామనుఁడు. స. గజ్జికలవాఁడు
పామరము. స. నీచము, బుద్ధిహీనత
పామరుఁడు. స. అజ్ఞుఁడు, నీచుఁడు
పాము. దే. దుద్దు, రాచు, సర్పము
పాముదొండ. దే. ఒకదినుసుదొండ
పాములనారిగాఁడు. దే. పక్షివిశేషము
పాముమేఁత. దే. వాయువు
పాములమేఁతరి. దే. గరుడుఁడు
పాములవాఁడు. దే. పామునుపట్టి ఆడించి జీవించువాఁడు
పాయ. దే. చీలిక, ఖండము, ఒకనదిలో నుండి చీలి పాఱినది, చర్మములోనగు వానిఖండము, మునుము
గాయఁబాఱు. దే. అన్నము మొదలైనది పాయు

పాయకట్టు. దే. ఒకముఖ్యగ్రామముతోఁ జేరిన యుపగ్రామముల సమూహము, జనపదము
పాయకారి. దే. భాగప్రకారము భూస్వాతంత్ర్యములేనిరయితు
పాయకుఁడు. స. త్రాగువాఁడు
పాయగిల్లు } దే. తొలఁగు, అపసరిల్లు
పాయగిలు }
పాయగొమ్మ. దే. పంగలకొమ్మ
పాయపోసు. త. పాపోసు
పాయము } స. నీళ్లు
పాయ్యము }
పాయము. త. వయసు, యౌవనము, జీవిత[కాలము
పాయపట్టము. త. కాలియందె
పాయపడు. దే. చీలు, తొలఁగు, దారివిడిచి తొలఁగు, వెలిపడు
పాయవాఱు. దే. తొలఁగు
పాయసము. స. పరమాన్నము, దేవదారు బంకతోఁ జేసినధూపము
పాయి. త. పాలు, స్తన్యము
పాయి. స. తాగుఁబోతు
పాయికుఁడు. స. పదాతి
పాయు. దే. తొలఁగు, చిక్కుడలు, పక్వపదార్థముకాలాతిక్రమణముచే మెత్తఁబడి చెడు, విడుచు
పాయుపీయము. స. ముడ్డిసంబంధమగునది
పాయువు. స. గుదము, మూఁడి, ముడ్డి
పాయ్యము. స. మూర, తూము మొదలగు మానము, జలము, నిందింపఁదగినది
పారంగతుఁడు. స. దరిఁజేరినవాఁడు
పారపరీణము. స. వంశపారంపర్యముగా వచ్చినది

పారంపర్యము } స. కులక్రమము,పరంపరా
పారంపరి } భావము
పారగుఁడు. స. పారంగతుఁడు
పారజాయికుఁడు. స. వ్యభిచారి
పారడ. దే. పాలడ, బిడ్డలకు పాలుపోసెడి చిన్నశంఖము
పారణ. స. ఉపవాసముండి మఱునాఁడు చేయుభోజనము, భోజనము, తినుట
పారణము. స. మేఘము, తృప్తి, పూర్తి చేయుట, చేదువుట, ఉపవాసము మఱునాఁటిభోజనము
పారతంత్ర్యము. స. పరాధీనత
పారత్రికము. స. పరలోకసంబంధమైనది
పారదము } స. పాదరసము
పారతము }
పారదారికుఁడు. స. పరదారరతుఁడు, వ్యభిచారి
పారదార్యము. స. వ్యభిచారము
పారదేశికుఁడు. స. అన్యదేశస్థుఁడు, దారి నడచువాఁడు
పారదేశ్యము. స. పరదేశసంబంధమగునది
పారమార్థికము. స. ధర్మచింత
పారమార్థికుఁడు. స. పరమార్థబుద్ధి కలవాఁడు, ముఖ్యుఁడు
పారము. స. ఆవలిదరి, సమీపము
పారలౌకికము. స. పరమాన్నము, పరలోకసంబంధమైనది
పారవశ్యము. స. పరవశత్వము
పారశీకము } స. ఒకానొకదేశము, ఆదేశ
పారసీకము } మందుఁబుట్టినగుఱ్ఱము
పారశ్వధికుఁడు } స. గండగొడ్డలియాయు
పారశ్వధుఁడు } ధముగాఁ గలవాఁడు

పారసి. త. పారశీకదేశపుభాష, పారసీకదేశమునందుఁ గలిగినది
పారస్త్రైణేయుఁడు. స. పరస్త్రీవలనఁ బుట్టినకొడుకు
పారాణి. దే. పసుపు సున్నము కలిపి పాదములకు చేయునలంకారము. పసుపు సున్నముకలిపిన ఎఱ్ఱముద్ద
పారాణించు. దే. పారాణితో పాదములనలంకరించు
పారాయణము. స. అంతయు, అంతయు చేదువుట, పారమును బొందుట
పారాయణికుఁడు. స. పురాణములను చేదువువాఁడు
పారావతము. స. పావురము
పారావతాంఘ్రి. స. మానేరుతీఁగ
పారావారము. స. సముద్రము, ఈవలావలిదరులు
పారాశరి. స. వ్యాసముని, సన్యాసి
పారి. దే. తడవ, మన్ను
పారి. స. గిండి, ఏనుఁగుకాలిగొలుసు, మల్లచిప్ప, పాలుపితికెడి ముంత
పారిక. దే. దాసురాలు
పారికాంక్షి. స. ముని
పారికాఁపు } దే. పరిచరుఁడు
పారివాఁడు }
పారిజాతము. స. కల్పవృక్షము
పారిణి. స. పచ్చయిఱుగుడుచెట్టు
పారితథ్య. స. జడబిళ్ల, సిగపువ్వు
పారితోషికము. స. పసదనము, బహుమానము
పాలపంథికుఁడు. స. దారిదోఁచువాఁడు
పారిప్లవము. స. చలించునది
పారిభద్రము. స. దేవదారువృక్షము

పారిభాష్యము. స. చెంగల్వకోష్టు
పారిమాండల్యము. స. అణువు
పారిముఖికము. స. ఎదుటనున్నది
పారియాత్రకము } స. ఒకానొక కొండ
పారియాత్రము }
పారివర్షము. స. పెండ్లిలోనిచ్చు బహుమానము
పారిషదుఁడు } స. ప్రమథుఁడు, రాజసభలోఁదగువరి
పారిషద్యుఁడు }
పారిహారికుఁడు. స.పరిహారము చేయువాఁడు, పుష్పలావికుఁడు
పారిహార్యము. స. కంకణములవంటిభూషణము, సూడిగము, పరిహారముచేయఁ
పారీంద్రము. స. సింహము [దగినది
పారీణత. స. సంపూర్ణజ్ఞానము
పారీణుఁడు. స. పారముముట్టినవాఁడు
పారు. దే. పరుగెత్తు, పాసనము సేయు
పారుకాడు. దే. పరుగెత్తు
పారుడు. దే. పాసనము, గ్రహణిరోగము
పారుపత్తెకాఁడు. దే. దొరతనమువారికీయవలసినధనమును జనులవలనరాఁబట్టెడి అధికారి, అధికారి
పారుపత్తెము. దే. దొరతనమువారి కీయవలసినధనమును ప్రజలవలనరాఁబట్టెడి యధికారము, అధికారము
పారువ. దే. జోడ
పారువము. త. పారావతము [మాట
పారుష్యము. స. పరుసఁదనము, పరుసపు
పార్జన్యము. స. వర్షసంబంధమైనది
పార్తెంచు. దే. పరుగెత్తివచ్చు. ప్రవహించు
పార్థక్యము. స. పృథగ్భావము, వేర్పాటు

పార్థివ. స. ఒకసంవత్సరము [మైనది
పార్థివము. స. గుజ్జము, పృథివీసంబంధ
పార్థివుఁడు. స. రాజు
పార్థుఁడు. స. అర్జునుఁడు, రాజు
పార్పత్తెము. దే. పారుపత్తెము
పార్వణము. స. పిండప్రదానము, పర్వసంబంధమైనది, పిండము
పార్వతి. స. గౌరి, ద్రౌపది, అందుగుచెట్టు
పార్వతికము. స. పర్వతములగుంపు, పర్వతములుగలది
పార్వతీనందనుఁడు. స. కుమారస్వామి
పార్వతీయుఁడు. స. పర్వతమందుండువాఁడు
పార్వతేయము. స. ప్రొద్దుతిరుగుడుచెట్టు, పర్వతమునందుఁ బుట్టినది
పార్వము. త. పారువము
పార్శ్వము. స. ప్రక్క, సమీపము, పర్శువుల సమూహము
పార్షదుఁడు. స. కూడనుండువాఁడు
పార్ష్ణి. స. కాలిమడమ, వెనుక, వేఁదుఱెత్తినయాఁడువి, దండువెనుక
పార్ష్ణిగ్రాహుఁడు. స. దండెత్తిపోవురాజు నకు వెనుకదిక్కుననుండు శత్రువు
పార్ష్ణిత్ర. స. మడమలవఱకు కాలినిమూసికొనియుండు ముచ్చె [సేన
పార్ష్ణిత్రము. స. ముందటనుండిరక్షించెడు
పాఱ. త. త్రవ్వునట్టియొకానొకసాధనము
పాఱఁజూచు. దే. నిదానించిచూచు, దృష్టించిచూచు
పాఱఁదోలు. దే. తఱుము

పాఱఁబోఁత. దే. పాఱఁబోయుట
పాఱఁబోయు. దే. కుమ్మరించు
పాఱమ్ము. దే. పాఱవాతియమ్ము
పాఱవాతియమ్ము. దే. పాఱయొక్క వాదర వంటి వాదరగల బాణము
పాఱవేయు. దే. విసరివేయు, వదలవిడుచు
పాఱవైచు. దే. విసరివేయు
పాఱాడు. దే. పాఱు
పాఱు. దే. పరుగెత్తు, ప్రవహించు, ప్రసరించు
పాఱుఁడు. దే. బ్రాహ్మణుఁడు
పాఱుఁబోతు. దే. పిఱికి
పాఱుటక్క. దే. బ్రాహ్మణస్త్రీ
పాఱుటసుర. గ్రా. బ్రహ్మరాక్షసుఁడు
పాఱుటాకులు. దే. మునులు లోనగువారు వస్త్రమునకు మాఱుగా కట్టుకొనెడి యొకదినుసు ఆకులు
పాఱుడు. దే. పాఱుట, ప్రవాహము
పాఱుత. దే. బ్రాహ్మణభార్య
పాఱుతెంచు. దే. పరుగెత్తివచ్చు, ప్రవహించు
పాఱుపోఁగు. దే. దూరదూరముగా పోయు నూలిపోఁగు
పాఱుపోఁగుపోయు. దే. దూరదూరముగా నూలుపోఁగుపోయు
పాఱువాఁడు. దే. బ్రాహ్మణుఁడు
పాఱువేఁట. దే. దేవోత్సవవిశేషము
పాల. దే. ఒకానొకపిట్ట, క్షీరికవృక్షము, శ్వేతము
పాల. త. పాటలము
పాలకడలి. దే. క్షీరాబ్ధి
పాలకడలివెన్న. దే. చంద్రుఁడు
పాలకన్నె. దే. ధాన్యవిశేషము
పాలకాయ. దే. భక్ష్యవిశేషము
పాలకి, పాలకీ } త. పల్లకి
పాలకీబొంగుచెక్క. దే. మఘానక్షత్రము
పాలకుఁడు. స. రక్షకుఁడు
పాలకుప్ప. దే. పయోరాశి
పాలకూర. త. మధుస్రవవృక్షము
పాలకొడిస. దే. శ్వేతకుటజవృక్షము
పాలకొయ్య. దే. యూపము
పాలగచ్చు. దే. సన్నసున్నపుపూఁత
పాలగరువు. దే. మీఁద ఇసుకగల ఱాతి పాఱునేల
పాలగార. దే. పాలగచ్చు
పాలగుంజె. దే. యూపము
పాలగుమ్మ. దే. పాలపిట్ట
పాలగుమ్ముడు. త. నల్లనేలగుమ్ముడు
పాలగోఁకుడు. దే. గోఁకియెత్తినపాలకుండ లోని యడుగంటు
పాలఘ్నము. స. గుడ్డికామంచిమొక్క
పాలచేఁప. దే. ఒకదినుసుతెల్లచేఁప
పాలచేరులు, పాలచేర్లు } దే. గజ్జెనరము
పాలచొఱ. దే. సముద్రమునుండి మనుష్యులను భక్షించెడు తెల్లనిచొఱమీను
పాలడ. దే. బిడ్డలకు పాలుపోయుశంఖము
పాలతుత్తము. దే. ఒకమందుదినుసు
పాలతేఁకు. దే. తేఁకుదినుసు
పాలన, పాలనము } స. రక్షణము, ప్రభుత్వము
పాలపండ్లు. దే. పుట్టుదంతములు, ఒక దినుసుపండ్లు

పాలపాపఁడు. దే. పాలుత్రాగెడు బిడ్డఁడు
పాలపూస. దే. తెల్లనిగాజుపూస
పాలబుగ్గలు. దే. పాలంటినబుగ్గలు
పాలమన్ను. దే. ధవళమృత్తిక, సుద్ద
పాలము. స. కొయ్యపడిగము
పాలమున్నీటికూఁతురు. దే. లక్ష్మీదేవి
పాలమున్నీటియల్లుఁడు. దే. విష్ణువు
పాలమున్నీరు. దే. క్షీరసాగరము
పాలవాఁగు. త. క్షీరాబ్ధి
పాలవిఱుగుడు. దే. కాఁగినపాలు విఱిగిపోయియేర్పడినచిన్నచిన్న తెల్లముద్దలు
పాలవెల్లి. దే. క్షీరాబ్ధి
పాలసుఁడు. త. మూర్ఖుఁడు, దుర్జనుఁడు
పాలసున్నము. దే. పాలగచ్చు
పాలసులు. త. రాక్షసులు, అసురులు, అసరలు, పలాశులు
పాలాడు. దే. ఖండించు
పాలానుగు. దే. దుగ్ధతుంబీలత
పాలారుచు } దే. ఉపేక్షించు
పాలార్చు }
పాలావు. దే. మిగులపాలిచ్చెడి యావు
పాలాశము. స. ఆకుపచ్చని, ఆకుపచ్చనిది మోదుగచెట్టు సంబంధమైనది
పాలాసత్రాళ్లు. దే. గుఱ్ఱముకాళ్లు గట్టుత్రాళ్లు
పాలించు. స. రక్షించు, ప్రభుత్వముచేయు
పాలిండ్లు. దే. స్త్రీస్తనములు
పాలిక. స. వివాహకాలమందు నవధాన్యములు మొలిపించెడు శరావము
పాలికాఁపు. దే. భాగస్థుఁడు
పాలిచుట్టము. దే. పాలివాఁడు
పాలితము. స. రక్షింపఁబడినది, పెంచుకొనఁబడినది
పాలిత్యము. స. పలితభావము
పాలిని. స. నల్లతెగడ, పాలించునది
పాలివాఁడు. దే. జ్ఞాతి, పాలేరువాఁడు, భాగస్థుఁడు
పాలు. దే. తెల్లనగు, భాగము, వంతు, వశము, సమీపము, పాలు [తెల్లనిరసము
పాలు. త. క్షీరము, చెట్లయందు కలిగెడు
పాలుగొను } దే. పంచుకొను
పాల్గొను }
పాలుచేయు. దే. స్వాధీనముచేయు
పాలుడు. త. పాండురోగము
పాలుపడు } దే. పూనుకొను,స్వాధీనమగు
పాల్పడు }
పాలుపుచ్చు. దే. విభాగించు, నిర్ణయించు
పాలుపోవు. దే. విభక్తమగు, నిర్ణీతమగు, తోఁచు
పాలుబాన. దే. ఉభయరాశియైన అంబారములో కాఁపువానికి చేరవలసిన వర్తనధాన్యము
పాలుమాలిక. దే. ప్రాలుమాలిక, బద్ధకము
పాలుమాలు దే. ప్రాలుమాలు, బద్ధకించు
పాలువెట్టు. దే. భాగించు, నిర్ణయించు
పాలెము. దే. గ్రామసమీపమందలి చిన్నపల్లె
పాలెలు. దే. బిళ్లల మొలత్రాటియందలి వెండిబంగారముల బిల్లలు
పాలేరు } దే. మేఁడిపాలికి దున్నెడు మడఁకవాఁడు
పాలేరువాఁడు }
పాలేఱు. దే. క్షీరనది, క్షీరాబ్ధి

పాల్కడలి. దే. పాలకడలి
పాల్మాలిక. దే. పాలుమాలిక
పాల్మాలు. దే. పాలుమాలు
పావ. దే. పావకోడు
పావంచే. దే. మెట్టు, సోపానము
పావకము. స. చిత్రమూలము, జీడిచెట్టు
పావకుఁడు. స. అగ్ని, సూర్యుఁడు, మంచి నడవడికలవాఁడు [కులు, పాదుకలు
పావకోళ్లు. దే. కొయ్యతో చేసిన పాదర
పావటీలు. దే. మెట్లు, సోపానములు
పావడ. దే. స్త్రీలు మొలకుఁ గట్టుకొనెడు వస్త్రవిశేషము, ధౌతవస్త్రము, వస్త్రము
పావడము. దే. కానుక
పావనము. స. పవిత్రమైనది, పవిత్రము చేయునది, ఒకవ్రతము, జలము, గోమయము, రుద్రాక్షము, స్వచ్ఛమైనది
పావని. స. ఆవు, గంగ, తులసి, పవిత్రురాలు, భీముఁడు, హనుమంతుఁడు
పావలి. దే. చిన్నజాతి గోళికూరాకు
పావలు. త. పావకోళ్లు, పాగలు
పావాడము. దే. పవాడము
పావాలు. త. పాగలు, పావకోళు
పావి. త. పాపి [ల్గవభాగము
పావు. త. వరహాలో నాలుగవభాగము, నా
పావురపుఁబలుకు. దే. మణితము
పావురము } త. పారావతము
పావురాయి }
పావులా. త. రూపాయలో నాల్గవభాగము
పాశకము. స. పాచిక
పాశము. స. త్రాడు, కేశసమూహము
పాశి. స. వరుణుఁడు, యముఁడు, వ్యాధుఁడు, పాశధరుఁడు
పాశుపతము. స. పశుపతి యధిదైవతము గాఁగలయొకయస్త్రము, పశుపతిమతము
పాశుపాల్యము. స. గోమహిష్యాదిపోషణవృత్తి
పాశ్చాత్యుఁడు. స. వరుణుఁడు, పడమటివాఁడు, వెనుకటివాఁడు
పాశ్య. స. పాశముల సమూహము
పాషండము. స. ఒకమతము
పాషండుఁడు } స. వేదబాహ్యుఁడు
పాషండి }
పాషాణదారకుఁడు. స. ఱాయితొలుచుపనివాఁడు, కాసీఁడు [కము
పాషాణదారణము. స. కాసెయ్యులి, టంక
పాషాణము. స. ఱాయి, ఒకవిధమగువిషము
పాసంగు. దే. శాలిధాన్యవిశేషము
పాసనము. త. కడుపువెళ్లుట, విరేచనము
పాసిక. దే. పాచిక
పాసు. దే. పాఁచి
పాసెము. త. పాయసము [పూగుత్తి
పాళ. దే. పోఁకలోనగువానికప్పుడుతోడి
పాళము. దే. విధము. సమయము [కొలఁది
పాళము. త. బంగారులోనగు వానికడ్డీ,
పాళా. త. బంగారులోనగువానికడ్డీ, పాళము [పోఁత.
పాళి. త. జోరదమాడెడుపలక, సారెల,
పాళి. స. అంచు, గురుతు, చోటు, వరుస, చెవితమ్మె, పేను, మీసములుగల ఆఁడుది

పాళియ. త. పాళె, జోదమాడెడుపలక
పాళియము. త. పాళెము
పాళీ. దే. వ్రాసెడి యినుపకలముయొక్క [మొన
పాళీ. త. జోదమాడెడుపలక
పాళీలు. త. జూదము
పాళె. త. జోదమాడెడుపలక
పాళెంబుదిగు. దే. దండువిడియు
పాళెగాఁడు. దే. పాళెముపట్టుదొర
పాళెము. త. కావలి, పాళెగానిపట్టణము, చిన్నపట్టణము, దండు, దండువిడియు చోటు
పాళెముపటు. దే. పాళెగానిరాజ్యము

పి

పింగ. స. గోరోజనము, పార్వతి, ఇంగువ
పింగటించు. దే. పదరు, బడాయిగొట్టు
పింగము. స. కురువేరు, గోరోజనపువర్ణము
పింగలి. దే. వెనుకటిది, వెనుకటివాఁడు
పింగళ. స. దక్షిణప్రదిక్కునందలి ఆఁడేనుఁగు, ఒకనాడి, సంవత్సరవిశేషము
పింగళము. స. గోరోజనమువంటివర్ణము, కోఁతి, ఒకపాము
పింగళుఁడు. స. సూర్యునిప్రక్కనుండు వారిలో నొకఁడు, అగ్ని, శివుఁడు
పింగాణి. దే. ఒకదినుసుతెల్లమట్టిపాత్రము
పించియము } త. నెమలిపురి
పించెము }
పించెము. త. మదము, గర్వము
పించెసేయు. దే. ఛిన్నాభిన్నముచేయు
పింఛము. స. నెమలిపురి, కృష్ణునిశిరోభూ [షణము
పింజ. స. దూది, పసుపు
పింజనము. స. దూదేకుదెల్లు [తినది
పింజము. స. బలము, హింస, కలంతపా
పింజరము. స. బంగారు, హరిదళము, పసుపు గలసినయెఱుపు, కలంతపాఁతినది
పింజలము. స. మిక్కిలి కలంతపాఁతినసేన
పింజించు. దే. పింజెపోయు, నీళ్లచిలుక [రిలుఁజిమ్ము
పింజిక. స. నూలిచుట్ట
పింజూషము. స. కర్ణమలము, గులిమి
పింజె. దే. ముందు చెక్కుకొనెడి వస్త్రపు కుచ్చె, వెనుకఁజెక్కుకొను దోవతికొంగు
పింజె. త. దూదేకువిల్లు, బాణముక్రింది చివర, పుంఖము
పింజెపగ్రోవి. దే. చిమ్మనగ్రోవి
పింజోరి. దే. దూదేకువాఁడు
పింర. స. విటజనసమాశ్రయము, విటులవాడ
పిండపాతికుఁడు } స. బిచ్చమెత్తువాఁడు
పిండాశకుఁడు }
పిండపుష్పము. స. మెట్లనూయి, అశోకపుఁబువ్వు
పిండము. స. బ్రదుకుఁదెరువు, ఇనుము, అన్నపుపిడుచె, పితృదేవతలకిచ్చెడు అన్నపుముద్ద, గర్భము, శరీము, చెండు, గజకుంభము, బలము, సమూహము, దట్టము, గట్టిది, ముద్ద, ఉండ, ఆహారము, బిచ్చము, మాంసము, శరీరము, గుండ్రనిది, వస్తువు, మొత్తము
పిండలి. త. ముద్ద
పిండాభ్రము. స. వానతూర
పిండాలువు. స. చెంబకంద [పిష్టము
పిండి. త. బియ్యములోనగువాని పొడి,
పిండి. స. సమూహము

పిండిక. స. బండికంటినడిమితూము, పిక్క-
యందలిమాంసము
పిండికూడు. త. సంకటి
పిండికూర. దే. ఒకదినుసుకూరాకు
పిండికొండ. త. కొండపిండి, వృక్షవిశేషము
పిండితము. స. దట్టము, ఎంచఁబడినది,
గుణింపఁబడినది, చేర్పఁబడినది
పిండిపోఁకలు. త. గుడపిండములు
పిండిమిరియము. త. పులుసు లేక పలుచేగా
వండినవ్యంజనవిశేషము
పిండిలము. దే. వంతెన
పిండివంటలు. దే. భక్ష్యములు [యము
పిండివడియము. త. పిండితోచేసిన వడి
పిండీకృతము. స. ముద్దగాఁజేయఁబడినది
పిండీతకము. స. మంగచెట్టు, మరువము
పిండు. దే. పాలుపితుకు, రసముపిడుచు
పిండు. త. సమూహము, గుంపు
పిండు. స. చెండు
పిండుగట్టు. దే. గుంపుగూడు
పిందియ, పిందె } దే. కాయయగుటకుముందటిది, అంటుజోళ్లయందు జీవచుట్టు నేర్పఱచెడు తదపయవవిశేషము
పింపిణీ. దే. స్త్రీ వేణీవిశేషము
పింపిసలాడు, పింపిళ్లాడు } దే. నర్తించు
పింపిసలు, పింపిళ్లు, పింపిళులు } దే. గంతులు, పెదవిమీఁదుగా నొకవిధమైన ధ్వని గలిగించుచు బాలికలాడు ఒక యాట
పింపిళ్లగూయు. దే. నర్తించు, బాలకులును
బాలికలును పెదవిమీదుఁగా నొకవిధ
మైన ధ్వనిగలిగించుచు నర్తించు

పికపికలు. దే. చెల్లాచెదరు
పికబంధువు. స. మామిడిచెట్టు
పికము. స. కోకిలము
పికవర్ధనము. స. కాకి
పికిలి. దే. పక్షివిశేషము, పిగిలిపిట్ట [క్క-
పికిలిపువ్వు. దే. పికిలిపిట్టతోఁక క్రిందిఱె
పిక్క-. త. జంఘ, ఒకానొకచెట్టు
పిక్కటిల్లు, పిక్కటిలు } దే. నిండు, అతిశయించు వ్యాపించు, వర్ధిల్లు,పిగులు
పిక్కారుపంట. దే. దాళువాపంట
పిక్కిలి. దే. పికిలి
పిక్కు. దే. వెఱదీయు, వంచించు,మర్మము,
వంచన, కపటము, క్రొత్తబట్టమడకలలో
నున్న తక్కువచెంగు [చినుఁగు
పిగులు. దే. వస్త్రములోనగునది బిగువుచే
పిచండము. స. కడుపు, పఱపు
పిచండికుఁడు. స. తిండిపోతు
పిచండిలుఁడు. స. పెద్దకడుపువాఁడు
పిచిండము. స. కడుపు, మృగములవీఁపు
పించుమందము, పిచుమర్దము } స. వేము, నింబవృక్షము
పిచులము. స. నీరుకాకి, గన్నేరుచెట్టు
పిచువు. స. దూది, కుష్ఠభేదము
పిచ్ఛటము. స. తగరము, సత్తు,కంటి తెవులు
పిచ్చి. త. పిత్తవ్యాధి, ఉన్మాదము
పిచ్చిక. దే. ఊరఁబిచ్చిక
పిచ్చికకుంటు, పిచ్చికుంటు } దే. కాళ్లులేనివాఁడు, అనూరుఁడు
పిచ్చిపట్టు. దే. వెఱ్ఱియెత్తు
పిచ్చిల్లు, పిచ్చిలు } దే. చిప్పిల్లు

పిచ్చివాఁడు. దే. పిచ్చిపట్టినవాఁడు, ఉన్మత్తుఁడు
పిచ్చె. దే. చింతగింజ
పిచ్చె. దే. హీనము
పిచ్చె. త. పిచ్చి
పిచ్చెటిల్లు. దే. చలించు, తల్లడపడు
పిచ్చెపట్టు. దే. లుబ్ధత్వము
పిచ్చెపెసలు. దే. ఒకదినుసు పెసలు
పిచ్చెలించు. దే. అతిశయించు, భయపడు, ప్రశంసించు, అంకురించు
పిచ్చు. దే. చింతవిత్తు
పిచ్చు. త. జంతువులకడుపులోని పిత్తకోశము
పిచ్చుక. దే. పిచ్చిక
పిచ్చుకకాలు. దే. తృణవిశేషము
పిచ్చుకకుంటు, పిచ్చుకుంటు. దే. కాళ్లులేనివాఁడు, అనూరుఁడు
పిచ్చుగుంటివాండ్రు. దే. కమ్మవారిని అడిగికొని జీవించువారు
పిచ్ఛ. స. అరఁటిచెట్టు, ఒఱ, పోక, సమూహము, పాముయొక్క జోల్లు, బూరుగుబంక, వరుస, గంజి మీఁది మీఁగడ
పిచ్ఛందకము. స. రాజగృహరచన, గృహవిశేషము
పిచ్ఛము. స. నెమలిపురి, సిగ, తోఁక
పిచ్ఛిల. స. బూరుఁగుచెట్టు
పిచ్ఛిలము. స. చేమురుగలది, పేరినది, మీఁగడకట్టినది
పిటకము. స. పుండు, చిన్నపెట్టె, చిన్న గంప
పిటము. స. గంప
పిట్ట. త. పక్షి
పిట్టపిడుగు. దే. అనివార్యము, అధికారము
పిట్టు. త. వాసెనమీఁద పక్వముచేసిన పిండి
పితరము. స. కవ్వపుకోల, వంటకుండ, తుంగముస్తె
పిడి. దే. కత్తిపరుఁజే, పిడికిలి, ఆఁడుమృగము
పిడికట్టు. దే. వింటినడుము
పిడికిలి. దే. ముడువఁబడిన వ్రేళ్లుగల అఱచేయి, ముష్టి
పిడికిలించు. దే. పిడికిటఁబట్టు
పిడికిలింతలు. దే. నమస్కారములు
పిడికోల. దే. నాఁగేలులోనగువాని మేఁడి
పిడిగంట. దే. నిడుపుపిడిగలగంట
పిడిగుద్దులు. దే. బాలక్రీడావిశేషము, పిడికిటిపోట్లు
పిడిగోట్టు. దే. ఎద్దుపట్టలుగోట్టు
పిడిమూర. దే. ముడువఁబడిన వ్రేళ్లుగల మూర
పిడియము, పిడెము. దే. బాఁకు
పిడివాళి. దే. పనకట్టలను చేతికోలఁది నెత్తి గింజెలురాలఁగొట్టుట, ఒడంబడిక
పిడివాదము. దే. చండితనము, మూర్ఖము
పిడివేయు. దే. పశువులకటిలో చేయిడి త్రిప్పు
పిడిసాన. దే. వడ్లవాఁడును రాళ్లపనివాఁడును కొయ్యలకును రత్నములకును బెజ్జము వేసెడుసాధనము
పిడిసెలు. దే. ఒకదినుసుపావురములు
పిడుఁజే, పిడుఁదు. దే. పశువులదేహమందు చేరి రక్తముపీల్చెడు జంతువిశేము
పిడుక. దే. పిసికి పిడుచేగాఁజేసి గోడకుతట్టి యెండఁబెట్టిన పేఁడ
పిడుకమొసలి. దే. శింశుమారభేదము
పిడుగు. దే. అశని, నిర్ఘాతము
పిడుగుకైదువు. దే. వజ్రాయుధము
పిడుచే. దే. అన్నములోనగువానిముద్ద

పిడునేపాఁత. దే. అలుకుచుట్ట
పిడుచే. దే. రసము మొదలగువానినిపిండు
పిడుత. దే. మిక్కిలిచిన్నకుండ [బాఁకు
పిడెము. దే. వెదురుపొద, వెదుళ్లమోపు,
పిడ్గు. దే. పిడుగు [మడ్డి
పిణ్యాకము. స. తెలికపిండి, ఇంగువ, చిల్ల
పిత. స. తండ్రి
పితర. త. తండ్రి
పితరదొర. దే. యముఁడు
పితరుఁడు. త. తండ్రి
పితరులచుక్క. త. మఘానక్షత్రము
పితరులు. త. మృతిపొందిన పితృవర్గము
వారు, పితృదేవతలు
పితలాటకము. దే. మోసము
పితామహి. స. తండ్రితల్లి,
పితామహుఁడు. స. తండ్రితండ్రి, తండ్రి,
బ్రహ్మ
పితాళ్లు. త. మృతపిత్రాదులు, పితరులు
పితుకు. దే. పాలుపిండు
పితృపతి. స. యముఁడు
పితృప్రసువు. స. ప్రొద్దుపొడుచుటకు ముందు
అయిదుగడియలవఱకును ప్రొద్దుగ్రుంకిన
వెనుక మూఁడుగడియలవఱకును గల
కాలము
పితృయజ్ఞము. స. పితృతర్పణము
పితృవనము. స. శ్మశానము, ఒలికిమిట్ట
పితృవ్యుఁడు. స. తండ్రితోడఁబుట్టినవాఁడు
పిత్తము. స. ధాతువిశేషము, పైత్యము
పిత్తల. స. నీరుపిప్పలి
పిత్తలము. స. ఇత్తడి, పిచ్చెగలది
పిత్తళి. త. ఇత్తడి

పిత్తు. దే. అపానవాయువువిడుచు, అపాన
వాయువు
పిత్ర్యము. స. తండ్రిది
పిత్సంతము. స. పక్షి, పడనిచ్ఛగలది
పిదప. దే. వెనుక, వెనుకటిది, తరువాత,
తక్కువ, నీచము
పిదపిద. దే. అనుకు, మృదువు
పిదపిదన. దే. అనుకు, అనుకుందనము, మృదు
వు, మృదుత్వము
పిదుకు. దే. పితుకు
పిధానము. స. మఱుఁగు, తిరోధానము,
ఆచ్ఛాదనము, మూఁకుడు
పిన. దే. పిన్న, చిన్న
పినగుమ్ముడు. దే. టేఁకుచెట్టు
పినతండ్రి. దే. తండ్రితమ్ముఁడు
పినద్ధము. స. కట్టఁబడినది, తొడుగఁబడినది
పినాకము. స. శివునివిల్లు, త్రిశూలము,
పినాకి. స. శివుఁడు
పినాకిని. స. పెన్నానది, వీణావిశేషము,
మట్టివాన
పిసుఁగు. దే. లుబ్ధకుఁడు, లుబ్ధుఁడు, లోభి
పిన్న. దే. చిన్న
పిన్నకక్కెర. దే. పక్షివిశేషము
పిన్నగోరఁట. దే. సహావృక్షము
పిన్నగ్రద్ద. దే. పక్షివిశేషము
పిన్నజెమ్మి. దే. నేలజెమ్మి
పిన్నటనాఁడు. దే. పిన్ననాఁడు
పిన్నతుమికి. దే. కాకితుమికిచెట్టు
పిన్ననాఁడు. దే. బాల్యదశ, చిన్ననాఁడు
పిన్ననుదురు. దే. ఏనుఁగు నొసటిబుడిపి
పిన్ననేరెడు. దే. కాకినేరెడు
పిన్నపాఁపర. దే. గోతుంబవృక్షము

పిన్నపాప. దే. కన్యక
పిన్నపాల. దే. చిఱుపాల
పిన్నములక. దే. నేలములకచెట్టు
పిన్నముల్లంగి. దే. క్షుద్రమూలకవృక్షము
పిన్నయిప్ప. దే. మధూళికవృక్షము
పిన్నఱికము. దే. పిన్నతనము
పిన్నవరగోఁగు. దే. కమలవల్లభవృక్షము
పిపాస. స. నీరుత్రావనిచ్ఛ, నీరువట్టు
పిపాసితుఁడు. స. నీరుత్రావ నిచ్ఛగొన్న వాఁడు
పిపాసువు. స. నీరుత్రావ నిచ్ఛించువాఁడు
పిపీలిక
పిపీలి } స. చీమ
పిప్పల. స. పిప్పలిచెట్టు
పిప్పలము. స. జలము, రావిచెట్టు
పిప్పలాశనము. స. ఏనుఁగు
పిప్పలి. స. ఊషణవృక్షము, రావిచెట్టు
పిప్పి. దే. రసముపిండఁగా మిగిలినవస్తువు
పిప్పిక. స. పండ్లగాఁచి, దంతమలము
పిప్పిరి. దే. పిప్పి
పిప్లువు. స. పుట్టుమచ్చ
పిమ్మట. దే. మనోవ్యథ, అనంతరము, పరోక్షమందు
పియ్యి. దే. పీయి
పిర. దే. కానిలో నాల్గవభాగము
పిరంగి
పిరంగీ } దే. సిపాయులు యుద్ధమప్పుడు మందుగుండువేసి గట్టించి కాల్చెడి యనుపక్రోవి
పిరము. త. వెలయెక్కువైనది, ప్రియము
పిరి. దే. మెలి, వెంటి, గోనెలు లోనగునవి కట్టెడుత్రాడు
పిరిగొను. దే. పెనఁగొను, మెలిపెట్టు
పిరువీఁకు. దే. పీఁకులాట, బాధ
పిరువీఁకులాఁడు. దే. పెనఁగులాడు
పిరువీఁకుసేయు. దే. పీఁకులాడు, బాధించు
పిర్వీఁకు. దే. పిరువీఁకు
పిఱికి. త. భయశీలుఁడు, భీరువు
పిఱికికండ. త. అధైర్యము
పిఱికిమెకము. త. జింక
పిఱు. దే. వృత్తియందు పిఱుఁదుశబ్దమునకు అంత్యవర్ణము లోపింపఁగా మిగిలిన రూపము
పిఱుఁదు. దే. మొలకు వెనుకటిభాగము, నితంబము, వెనుక
పిఱుఁదుకొను. దే. వెంబడించు
పిఱుతివియు
పిఱుతివుచు
పిఱుదీయు } దే. వెనుకదీయు, పరాఙ్ముఖమగు
పిఱుము. దే. పరుషభావము, పరుషభాషణము, పరుషము
పిఱువడు. దే. వెనుదీయు, భయపడు
పిఱువెట్టు. దే. అనాదరించు
పిఱువోవు
పిఱుసను } స. వెనుదీయు
పిఱ్ఱ. దే. పిఱుఁదు
పిలపిల. దే. మూఁగుటయందగుననుకరణము
పిలుఁగు. దే. పినుఁగు
పిలుక. త. పక్షిలోనగువానిపిల్ల
పిలుకు. దే. గర్వము
పిలుకుమారు
పిల్కుమారు } దే. చచ్చు, నాశమొందు, పిలుకుమాఱు
పిలుకుమార్చు. దే. చంపు, నాశముచేయు
పిలుచు
పిల్చు } దే. ఆహ్వానించు

పిలుపు
పిలుపుడు } దే. పిలుచుట, ఆహ్వానము

పిల్క. త. పిలుక

పిల్ల. త. పక్షిలోనగువానిసంతతి, ఆఁడుపడుచు, చిన్న, మొలక

పిల్లఁగ్రోలు
పిల్లఁగ్రోవి } దే. పిల్లనగ్రోవి, మురళి

పిల్లకాయ. దే. బాలుఁడు

పిల్లగడ్డము. దే. నడుమమాత్రము కొంచెము వెంట్రుకలు గలగడ్డము

పిల్లగాఁడు. దే. బాలుఁడు

పిల్లగిఱులు. దే. బాలక్రీడావిశేషము

పిల్లజెట్టు. దే. బాలురముందటిసిగ

పిల్లది. దే. ఆఁడుపడుచు

పిల్లదీపు. దే. బాలక్రీడావిశేషము

పిల్లనగ్రోలు
పిల్లనగ్రోవి } దే. ఊఁదుటకనువుగా బెజ్జిములుచేసిన వెదురుగొట్టము

పిల్లనూయి. దే. నూతిలోపలి చిన్ననూయి, కూపకము

పిల్లపీఁచర. దే. శతావరి

పిల్లపెసర. దే. కాకిపెసర

పిల్లము. స. తడికన్ను, తడికన్ను గలది

పిల్లమెఱము. దే. తలక్రిందుగావేసెడులాఁగు, లాఁగు

పిల్లలు. దే. బిడ్డలు

పిల్లవ్రేలు. దే. చిటికెనవ్రేలు

పిల్లాఁడి. దే. పిల్లాణి

పిల్లాకము. స. పక్షిపిల్ల

పిల్లాణి. దే. ఆఁడుదానికాలి నాలుగవవ్రేలియందలి ఆభరణము

పిల్లి. త. మార్జాలము

పిల్లికన్రతనము. దే. వైడూర్యము

34

పిల్లిగడ్డ. త. పునుఁగుచెట్టము

పిల్లు. దే. పుల్లు, గడ్డి

పిల్లేరుగంతు. దే. తలక్రిందుగా వేసెడు లాఁగు

పిశంగము. స. కపిలవర్ణము, గోరోజనవర్ణము

పిశంగిమ. స. పసుపువన్నె

పిశాచము. స. దేవయోనివిశేషము

పిశాచి. స. స్త్రీపిశాచము

పిశిత. స. జటామాంసిమొక్క

పిశితము. స. మాంసము

పిశున. స. కొండవెండచెట్టు, స్పృక్కయనెడి గంధద్రవ్యము

పిశునము. స. సూచించునది, కొండెములు చెప్పునది, నీచము, దుష్టము, ద్రోహము గలది, కుంకుమపువ్వు, కాకి

పిశునుఁడు. స. నారదుఁడు, కొండెకాఁడు, దుష్టుఁడు

పిషాణము. దే. ఒకతరహా మంచిధాన్యము

పిష్టకము. స. పిండివంట, నూఁబొడి, నేత్రరోగము

పిష్టచక్రము. స. గారె, అతిరసము

పిష్టపచనము. స. పిండివంటచేసెడిపాత్రము, బూరెలమూఁకుడు

పిష్టపశువు. స. యజ్ఞార్థముపిండితోఁజేయఁబడినపశువు

పిష్టము. స. పిండి, పొడిచేయఁబడినది, సీసము

పిష్టాతకము. స. వస్త్రములకు వాసనకట్టెడు బుక్కాము, సువాసనగలపొడి

పిష్టికము. స. అప్పము

పిస. దే. అవివేకము

పిసక. దే. చెమటచేత తలవెంట్రుకలు జడగట్టినముటికి

పిసరు. దే. తునుక, లేశము, కడిగినధాన్యములో త్రోపుడుపడినది; విష్ఠ

పిసాసి. త. పిశాచి
పిసాళము. దే. వికాసము, పరిహాసము, వ్యాపనము, దొంగయెత్తు
పిసాళి. దే. ప్రకాశముకలది, వ్యాపనము కలది, దొంగయెత్తుకలది, కుత్సితస్త్రీ, కుత్సితపురుషుఁడు, మూఢుఁడు
పిసాళించు. దే. ప్రకాశించు, పరిమళించు, వ్యాపించు, పరిహాసములాడు, దొంగ యెత్తు వేయు
పిసి. దే. తొలియందుబిగఁగొట్టుటకై చెక్క న స్తంభముపట్టె మొదలగువాని చివర
పిసికిళ్లు. దే. జొన్నలు మొదలగువాని యూఁచేబియ్యము, పిసుకుటలు
పిసిడి. దే. పిసిని
పిసినారి. దే. పిసినిగొట్టు
పిసిని. దే. పిసినివాఁడు
పిసినికాయ. దే. పట్టుపురుగుకాయ
పిసినిగొట్టు. దే. పిసినారి
పిసినిపురుగు. దే. పట్టుపురుగు, లోభి
పిసుకు. దే. పిండిమొదలగువానిని చేతితో మర్దించు, పాదములులోనగువానినొత్తు
పిహితము. స. కనుఱెప్పమూఁత, కప్పఁ బడినది
పిళ్లారి. దే. విఘ్నేశ్వరుఁడు
పిళ్లు. దే. దూడలను కుడువనీనియావులను, దూడలు చేచ్చిన యావులను, మరులు కొలుపుటకై తద్యోనిద్వారమునఁ జొ ప్పించి లాగెడు తోరపు కుఱుచకసవు వెంటి

పీ

పీఁకు. దే. పెఱుగు, తీసివేయు
పీఁకులాట. దే. పీఁకులాడుట
పీఁకులాడు. దే. పెనఁగులాడు
పీఁకుపీఁకాడు. దే. మిక్కిలి పెఱుకులాడు
పీఁకె. దే. నాగసరము మొదలగు వాద్య ముఖమునఁ జొప్పించెడు క్రొవిప్పల్ల, బాఁకావలెఁజుట్టినచిన్న ఆకుచుట్ట, తా గఁగా మిగిలిన పొగచుట్ట, గొట్టము, గొంతుక
పీఁకెవాఱు. దే. చెప్పటయగు, కృశించు
పీఁచము. త. మదము, గర్వము
పీఁచేరి. దే. శతావరి
పీఁచు. దే. నార
పీఁట. త. కూర్చుండెడుపలక, ఆసనము
పీఁటముడి. దే. దట్టముగ వేయఁబడిన ముడి
పీఁటవెట్టు. దే. లేవకయొకచోటనేపాదు కొనియుండు
పీగ్రద్ద. దే. పీతిరిగద్ద
పీఠమర్దుఁడు. స. శృంగారనాయక సచివుల లో నొకఁడు
పీఠము } స. పీఁట, మతాధికారియొక్క
పీఠి } స్థానము, గొప్పసింహాసనము
పీఠిక. స. గ్రంథము మొదటవ్రాసెడు దాని పుట్టుపూర్వోత్తరము
పీడ. స. బాధ, కరుణ, సిగదండ, బాధా కరమైనది
పీడకుఁడు. స. బాధకుఁడు
పీడనము. స. పరులచేఁగలుగురాయిడి
పీడించు. స. బాధించు
పీడితము. స. పీడింపఁబడినది, పిసుకఁబడినది
పీడ్యమానము. స. పీడింపఁబడుచున్నది
పీత. త. ఎండ్రకాయ
పీత. స. పసుపు
పీతదారువు. స. దేవదారువృక్షము
పీతద్రువు. స. మ్రానిపసుపుచెట్టు

పీతనము. స. కుంకుమపువ్వు, హరిదళము, దేవదారువృక్షము

పీతముండము. స. పచ్చ్చతలపిచ్చ్చుక

పీతము. స. ఎంద్రకాయ, పసుపువర్ణము, త్రాగఁబడినది

పీతసాలకము. స. వేఁగిసచెట్టు

పీతాంబరుఁడు. స. విష్ణువు, పీతవస్త్రముగలవాఁడు

పీతి. స. పానము, గుఱ్ఱము

పీతిగోరువంక. దే. పక్షివిశేషము

పీతిరిగద్ద. దే. పీగ్రద్ద

పీతిరిగుంట. దే. ముఱికిగుంట

పీనము. స. సంతోషము, చెమట, బలిసినది

పీనసము. స. రోగవిశేషము, పడిసెము

పీనస్కంధము. స. అడవిపంది

పీనాహము. స. ఇటికె మొదలగు వానిచేత కట్టఁబడిననూతివాతికట్టు, తాగాఁడి

పీనుఁగు. దే. శవము

పీనుఁగుఁదిండి. దే. పిశాచము

పీనోధ్ని. స. పెద్దపొదుఁగు గలయావు

పీన్గు. దే. పీనుఁగు

పీయి. దే. మలము, విష్ఠ

పీయూషము. స. అమృతము, జున్నుపాలు

పీరు. దే. పీలు, పిగులు, క్షీరధార

పీరుచే, పీర్చు } దే. పీలుచే

పీల. దే. బక్క, సన్నము

పీలి. దే. పక్షివిశేషము, ఓడకు దారిచూపెడు చుక్కాని

పీలిక. దే. వస్త్రములోనగువాని ఖండము

పీలికాఁడు. దే. ఓడచుక్కానిత్రిప్పెడువాఁడు

పీలు. దే. పిగులు

పీలుకము. స. పక్షిపిల్ల

పీలుచే, పీల్చు } దే. జుఱ్ఱు, ఊపిరిపట్టి పొడిముక్కులోపలికీడ్చుకొను

పీలుపర్ణి. స. దొండచెట్టు

పీలువాది. స. ఒకమతమువాఁడు

పీలువు. స. గోలుగుచెట్టు, పరమాణువు, బాణము, పుష్పము, ఏనుఁగు

పీవము. స. బలిసినది

పీవరము. స. తాఁబేలు, బలిసినది, క్రొవ్వినది

పీవరి. స. పెద్దపీఁచేర

పీవరుఁడు. స. లావువాఁడు

పు

పుంఖము. స. బాణముక్రిందిచివర, పింజె

పుంఖితము. స. పుంఖాను పుంఖముగాఁ జేయఁబడినది

పుంగవము. స. ఎద్దు

పుంగవుఁడు. స. శ్రేష్ఠుఁడు

పుంగుడు. దే. బొప్పి, తెల్లపొడలకుష్ఠము, పులిపిరి

పుంజము, పుంజి } స. రాశి, ప్రోఁగు

పుంజి. త. సమృద్ధి, సమృద్ధము.

పుంజికొను. దే. గుబురుకొను

పుంజీభవించే. స. రాశిపడు

పుంజెము. త. ముప్పదియెనికలనూలు

పుంజోలదండ. క. స్త్రీకంఠాభరణవిశేషము

పుంజు. దే. మగకోడి

పుంజుదాలుపు. దే. కుమారస్వామి

పుంట. దే. పూఁట, సంధ్య

పుండరీకము. స. తెల్లదామర, తెల్లగొడుగు, తీర్థవిశేషము, ఆగ్నేయపుదిక్కునందలి యేనుఁగు, పెద్దపులి. తియ్యమామిడిచెట్టు

పుండరీకాక్షుఁడు. స. విష్ణువు
పుండలించు. దే. అభూతకల్పనము చేయు
పుండు. దే. వ్రణము, గాయము
పుండ్రగించు. దే. వెలికిఁదీయు
పుండ్రము. స. నలుపుగలసిన యెఱ్ఱచెఱకు, నుదుటినామము, వంగదేశము, పువ్వుల గురివెంద
పుండ్రేక్షువు. స. తెల్లచెఱకు
పుంత. దే. పశుమార్గము, ఉపరథ్య
పుంభావము. స. ప్రౌఢిమము, మగతనము
పుంశ్చలి. స. ఱంకుటాలు
పుంశ్చలీయుఁడు. స. ఱంకుటాలికొడుకు
పుంశ్చలుఁడు. స. వ్యభిచారి
పుంశ్చిహ్నము. స. మగగుఱి, మగవానిలక్షణము
పుంసవనము. స. గర్భచిహ్నము తెలిసిన తోడనే పురుషప్రజగా పుట్టవలెనని చేసెడియొకానొకశుభకర్మము, క్షీరము
పుంస్కామ. స. భర్తనుకోరుచున్నయాఁడుది
పుంస్కోకిలము. స. మగకోయిల
పుంస్త్వము. స. మగతనము
పుకిలించు. దే. పుక్కిలించు
పుకిలింత. దే. పుక్కిలింత
పుక్కసుఁడు. స. చండాలుఁడు, అధముఁడు
పుక్క. దే. బుగ్గ [కథ
పుక్కిటిపురాణము. దే. పనికిమాలినపూర్వపు
పుక్కిలి. దే. బుగతోపలిభాగము
పుక్కిలించు. దే. నీళ్లు మొదలగు వానిని గండూషించు
పుక్కిలింత. దే. పుక్కిలించుట, గండూషము
పుచ్చ. దే. తలపుఱ్ఱె, టెంకాయబొండ్లము మొదలగునవి
పుచ్చ. దే. కాళింగిచెట్టు, పుచ్చచెట్టు
పుచ్చడీక. దే. సిగ్గరి, సిగ్గుగలవాఁడు
పుచ్చడీకతనము. దే. సిగ్గు, బిడియము
పుచ్చు. దే. పుప్పిపట్టు, పోఁజేయు, గ్రహించు, పెఱుకు, ఆముదపుమడ్డి, పుచ్చినది
పుచ్చుకొను. దే. గ్రహించు
పుచ్చుకోలు. దే. పుచ్చుకొనుట
పుచ్ఛకాండకము. స. తేలు
పుచ్ఛటి. స. నెటికవిఱుచుట
పుచ్ఛము. స. తోఁక, వెనుకప్రక్క
పుట. దే. పుస్తకములోని పత్త్రముయొక్క యొకవైపు
పుటపుట. దే. అదురుటయందగునను కరణము
పుటపుటన. దే. అధికము, ప్రవృద్ధము
పుటపుటనగు. త. ప్రవృద్ధమగు
పుటభేదము } స. పట్టణము
పుటభేదనము }
పుటము. త. అశ్వగతివిశేషము
పుటము. స. పూలబుట్ట, దొప్ప, గుఱ్ఱపుకాలి గొరిజె, మడత, లోఁతులేని చేతిగుంట, మూఁత, ఔషధముచేయుటకై చేర్పఁబడిన రెండు డిప్పలు
పుటముబ్బు. దే. మీఁదికుబ్బు
పుటమెగయు. దే. మీఁదికెగయు, దాఁటు
పుటముపెట్టు. దే. పాఠిపెట్టు, లోహాదులను పుటమువేయు
పుటి. స. పూలబుట్ట, దొప్ప
పుటిక } త. చిన్నగంప
పుట్టిక }

పుటితము. స. దోష్పవలెకూర్పఁబడిన రెండు చేతులు,దోసిలి,కుట్టఁబడినది,దొప్పఁగాఁ జేయఁబడినది
పుటుక్కు. దే. తెగుటయందగు ధ్వన్యనుకరణము
పుట్ట.దే.వల్మీకము, చిన్నపొద, జన్మస్థానము
పుట్టకాఁపు. దే. ఎలుగుగొడ్డు
పుట్టకాలివాఁడు. దే. పుట్టకాలుగలవాఁడు
పుట్టకాలు. దే. పుట్టవలె దుర్మాంసము పెరిఁగినకాలు
పుట్టకూడు. దే. చీమగ్రుడ్లతోఁ గలసినపుట్ట మట్టిముద్ద
పుట్టకూడుదిండి. దే. భల్లూకము
పుట్టకొక్కు. దే. పుట్టయందు తెల్లగా మొగ్గవలె మొలచునది, భూస్ఫోటము,కుక్కగొడుగు
పుట్టకోట. దే. కోటకు బలముకొఱకు కోట బయటవేసిన మట్టితిన్నె
పుట్టకోవలు. దే. పుట్టమీఁదిశిఖరములు
పుట్టగొడుగు.దే. పుట్టయందు తెల్లగాగొడుగువలె మొలచునది, ఛత్రాకము
పుట్టగోఁచి. దే. పెద్దకౌపీనము
పుట్టచూలు. దే. వాల్మీకిముని
పుట్టచెండు. దే. ఎగురఁగొట్టియాడెడుబంతి
పుట్టచెండ్లు. దే. బాలక్రీడావిశేషము
పుట్టచేర్పు. దే. పుట్టకొక్కు
పుట్టతమ్మ. దే. ఒకదినుసుతమ్మచెట్టు
పుట్టతేనె. దే. పుట్టలోపెట్టినపెరతేనె
పుట్టతేలు. దే. మండ్రగబ్బ, పెద్దతేలు
పుట్టదిట్ట. దే. పాము
పుట్టపుట్టువు. దే. వాల్మీకిముని
పుట్టము. త. వస్త్రము, స్త్రీవస్త్రభేదము

పుట్టలమ్మ. దే. గ్రామదేవత
పుట్టి. దే. మానవిశేషము, ఏఱు దాఁటించు సాధనము, పెద్దగంప
పుట్టించు. దే. లేనిదికలుగఁజేయు
పుట్టినిల్లు. దే. మాతృగృహము, జన్మస్థానము
పుట్టు. దే. జన్మించు, జన్మము
పుట్టుక. దే. జన్మము
పుట్టుకల్లరి. దే. పుట్టుకమొదలుకల్లలాడువాఁడు
పుట్టుగట్టు. దే. ఉదయాద్రి
పుట్టుగు. దే. పుట్టుక, జన్మము
పుట్టుగొడ్డు. దే. పుట్టుకమొదలు గొడ్డుతనముగలది
పుట్టుగ్రుడ్డి.దే పుట్టుకమొదలు గ్రుడ్డివాఁడైనవాఁడు
పుట్టుచెయువు, పుట్టుచెయువ్వ } దే. జాతకర్మము
పుట్టుపాప. దే. వ్యాధిచే తెల్లనిదేహముకలవాఁడు
పుట్టుబడి. దే. పుట్టుక, ఉత్పత్తి
పుట్టుమచ్చ. దే. పుట్టుకమొదలు దేహమునందు కలిగిననల్లబొట్టు
పుట్టుమూఁగ. దే. పుట్టుకమొదలుబ్రహ్మచారియైనవాఁడు
పుట్టువడుగు. దే. పుట్టుకమొదలుబ్రహ్మచారియైనవాఁడు
పుట్టువు. దే. పుట్టుక, జన్మము
పుట్టువెట్టి. దే. పుట్టుకమొదలు వెట్టివాఁడైనవాఁడు
పుట్నిల్లు. దే. పుట్టినిల్లు
పుడమి. త. నేల, భూమి
పుడమితాలుపు.దే. శేషుఁడు,రాజు, పర్వతము
పుడమిపట్టి.దే.అంగారకుఁడు,నరకాసురుఁడు, సీత

పుడమిపుట్టు. దే. చెట్టు, సీత
పుడమిఱేఁడు. దే. రాజు
పుడమివేలుపు. దే. బ్రాహ్మణుఁడు
పుడమీశుఁడు. గ్రా. రాజు
పుడికిరించు. దే. పుణికిరించు
పుడికిరింత. దే. పుడికిరించుట, పుణికిరింత
పుడికిళ్లు } దే. బాలక్రీడా విశేషము
పుణికిళ్లు }
పుడిసిలి. దే. కుదియఁబట్టిన చేరలో సగము
పుడిసిలించు. దే. పుడిసిటఁబట్టు
పుడుఁకులు. దే. భక్ష్యవిశేషము
పుడుక. దే. పుల్ల, కట్టెపుల్ల
పుడుకబావిలి. దే. స్త్రీకర్ణభూషావిశేషము
పుడుకు. దే. కొంచెముగా ఇచ్చు, ఐదు వ్రేళ్లతో గ్రహించు, ఈవి
పుడుకుఁగల్లు. దే. చింతామణి
పుడుకుఁదోడుకు. దే. కామధేనువు
పుడుకుమ్రాను. దే. కల్పవృక్షము
పుణికిరించు. దే. కొంచెముగా ఇచ్చు, జ్వరదోషముచేత వ్రేళ్లతో గ్రహించు
పుణికిరింత. దే. పుడికిరింత
పుణుఁకులు. దే. పుడుఁకులు, భక్ష్యవిశేషము
పుణుకు. దే. పుడుకు
పుణ్యకము. స. ఉపవాసాది రూపవ్రతము
పుణ్యజనుఁడు. స. నైరృతి, రాక్షసుఁడు, పుణ్యాత్ముఁడగు మనుష్యుఁడు
పుణ్యజనేశ్వరుఁడు. స. కుబేరుఁడు
పుణ్యభూమి. స. వింధ్యమునకును హిమవత్పర్వతమునకును మధ్యదేశము
పుణ్యము. స. ధర్మము, సుకృతము, పవిత్రము
పుణ్యలోకము. స. స్వర్గము
పుణ్యవంతుఁడు. స. ధార్మికుఁడు, సుకృతి
పుణ్యస్త్రీ. స. భర్తగలయాఁడుది, మంచి యిల్లాలు
పుణ్యాత్ముఁడు. స. పుణ్యస్వరూపుఁడు
పుణ్యాహము. స. పుణ్యదినము
పుణ్యాహవాచనము. స. అశుద్ధి నివారక కర్మము
పుతపుత. దే. చలనమునందగు ననుకరణము
పుతపుతపోవు. దే. వివశమగు
పుత్త. త. పృష్ఠము
పుత్తడి. దే. అపరంజి
పుత్తడి. త. బొమ్మ
పుత్తళి. దే. అపరంజి
పుత్తళి. స. బొమ్మ
పుత్తళిక. స. దంతకాష్ఠాదులచేత చేయఁబడినబొమ్మ, సున్నపుగచ్చుతో చేసిన బొమ్మ
పుత్తిక. స. తేనెటీఁగ, చెదలుపురుగు
పుత్తెంచు. దే. పంపించు
పుత్రకామేష్టి. స. కొడుకుపుట్టుటకై చేయు నొకయజ్ఞము
పుత్రకుఁడు. స. కొడుకు. చిన్నపిల్లవాఁడు
పుత్రకృతకుఁడు. స. పెంపుడుకొడుకు
పుత్రాచార్యుఁడు. స. తనకొడుకు తనకు ఉపాధ్యాయుఁడుగాఁగలవాఁడు
పుత్రాన్నాదుఁడు. స. కొడుకుచేఁ బోషింపఁబడువాఁడు
పుత్రి. స. కూఁతురు
పుత్రిక. స. కూఁతురు, బొమ్మ, నకలు
పుత్రిణి. స. కొడుకుగలతల్లి

పుత్రుఁడు. స. కొడుకు
పుత్రేషణ. స. కొడుకుకొఱకుఁగోరిక
పుత్రోత్సవము. స. కొడుకు పుట్టఁగానే చేయుబహుమానాదికము
పుదియబొట్టు. దే. ఊర్ధ్వపుండ్రము
పుదీన. దే. ఒకదినుసు మొక్క
పుద్గలము. స. పదార్థము
పునరుక్తి. స. మరలచెప్పఁబడినది
పునర్నవ. స. గలిజేరుమొక్క
పునర్నవము. స. గోరు
పునర్భవ. స. చంద్రకళ
పునర్భవము. స. గోరు, సంసారము, మరలఁ బుట్టినది
పునర్భువు. స. మాఱుమనువుది, దిధిషువు
పునర్వసు. స. ఒకనక్షత్రము
పునర్వసువు. స. విష్ణువు, శివుఁడు
పునశ్చరణము. స. మంత్రముయొక్క పునః పునః పఠనము
పునస్సంధానము. స. విచ్ఛిన్నమై పోయిన యగ్నిని మరల హోమగుండమునందుఁ గూర్చుట, గర్భాధానము
పునస్సంస్కారము. స. రెండవసారి ఉపనయనాది సంస్కారము
పునస్కారము. స.నమస్కారాదియర్చనము
పునాది. దే. బలమునకై గోడ కడుగున భూమిలో లోఁతుగా త్రవ్వి పెట్టెడు గోడ, మూలబంధము
పునాసలు. త. సూర్యుఁడు పునర్వసునక్షత్రమందుండఁగా విత్తినసజ్జలు లోనగు ధాన్యము
పునీతుఁడు. స. పవిత్రుఁడు
పునుఁగు. దే. పునుగుపిల్లి వలనఁ గలుగు గంధద్రవ్యము
పునుఁగుచట్టము. దే. పునుగుండునట్టికోశము, బిడాలకము
పునుఁగుపిల్లి. దే. పునుఁగుఇచ్చెడుపిల్లి
పునుఁగురాజనాలు. దే. మిక్కిలివాసనగల శాలిధాన్యవిశేషము
పునుక. దే. కపాలము, తలచిప్ప యెముక
పునుకతాలుపు. దే. శివుఁడు
పునెము. త. పున్నెము
పునుక్క. దే. పునుక
పున్న. దే. చిన్న, అల్పము
పున్నమ. త. శుక్లపక్షమునందు పదునేనవతిథి
పున్నాగము. స. సురపొన్నచెట్టు, ఇంద్రుని యేనుఁగు, పురుషశ్రేష్ఠుఁడు
పున్నియము } త. సుకృతము, పుణ్యము,
పున్నెము } సుకృతము కలది
పుప్పము. త. పువ్వు, పుష్పము
పుప్పి. దే. గోరుమొదలగునవి పుచ్చుట
పుప్పించు. దే. పంపించు
పుప్పిపుఱుఁగు. దే. నుసిపురుగు
పుప్పు. దే. పశువుల గొరిజలయందు పురుగులుపడెడువ్యాధి
పుప్పొడి. దే. పుష్పములయందలి ధూళి, పరాగము
పుబ్బ. త. ఒకనక్షత్రము
పుమపత్యము. స. పురుషసంతానము
పుమాంసుఁడు. స. మనుష్యుఁడు
పుయిలోట } దే. వెఱపు యుట, సంకో
పుయిలోటము } చము
పుయిలోడు. దే. వెనుదీయు, సంకోచించు
పుయ్యి. దే. ముండ్లపొద
పురందరుఁడు. స. ఇంద్రుఁడు

పురంధ్రి. స. ఆఁడుది, కుటుంబముగలఆఁడుది

పురఁటు. దే. పూఁట, సంధ్య

పురడించు / పురణించు } త. వర్ధిల్లు, విజృంభించు

పురపుర. దే. పొక్కుటయందగుననుకరణము

పురపురలాడు. దే. మిక్కిలి యపేక్షపడు

పురము. స. పట్టణము, శరీరము, ఇల్లు, మేడ

పురశ్చరణము. స. ప్రారంభమునందు చేయు కర్మము, హోమముచేయుచుదేవత పేరు మాటిమాటికి నుచ్చరించుట

పురస్కరించు. స. ముందిడుకొను, పూజించు

పురస్కారము. స. ముందిడుట, పూజనము, సన్మానము, తడుపుట

పురస్కార్యము. స. పురస్కరింపఁదగినది

పురస్కృతము. స. ముందిడఁబడినది, పూజింపఁబడినది, సన్మానింపఁబడినది, తడుపఁబడినది, నిందింపఁబడినది

పురస్కృతి / పురస్క్రియ } స. పురస్కారము

పురస్సరుఁడు. స. ముందునడచువాఁడు

పురహరుఁడు. స. శివుఁడు

పురాకృతము. స. పూర్వజన్మమందు చేయఁబడినది

పురాణదంపతులు. స. పార్వతీపరమేశ్వరులు

పురాణపురుషుఁడు. స. ముసలివాఁడు, విష్ణువు

పురాణము. స. బ్రాహ్మము మొదలగు గ్రంథము, పదునెనిమిది, పురాతనము

పురాణించు. త. వర్ధిల్లు, విజృంభించు

పురాణించు. స. పురాణముచెప్పు

పురాతనము. స. బహుదినములనాఁటిది

పురాయించు. త. వర్ధిల్లు, విజృంభించు

పురారి. స. శివుఁడు

పురావలోకనము. స. మరలచూచుట, తిరిగి చదువుట

పురావృత్తము. స. తొల్లిటికథ, ఇతిహాసము

పురి. దే. మెలి, నెమిలిపింఛము, ఆక్రమణము, ధాన్యము పోసియుంచుటకు గడ్డితో కట్టినకూటు, గోనెకుట్టెడుత్రాడు

పురి. స. పట్టణము

పురికొను. దే. క్రమ్ము, కవియు

పురికొస. దే. గోనెకుట్టు త్రాడు, విషముగల సాలెపురుగు

పురికొలుపు. దే. కవియఁజేయు, ప్రేరేపించు

పురిడిపిట్ట. దే. పక్షివిశేషము, పూరేడు

పురిపులుఁగు. దే. నెమిలి

పురియెక్కించు దే. ప్రేరేపించు

పురివిచ్చు. దే. వేఱుపడు, పాయు

పురీతత్తు. స. ప్రేగు, అంత్రము

పురీషము. స. మలము, విష్ఠ

పురుగు. త. క్రిమి, కీటకము

పురుటియాలు / పురుటాలు } దే. బాలెంతరాలు

పురుటిల్లు. దే. ప్రసవగృహము, అరిష్టము

పురుడించు. దే. పోలికయగు, పోలు

పురుడు. దే. జాతాశౌచము, జాతాశౌచ సమయము, సమానము, సమానుఁడు

పురుభువు / పురుహువు } స. మిక్కుటము

పురులోము. దే. క్షాత్రము మెఱయించు

పురువు / పుర్వు } త. పురుగు

పురువు / పుర్వు } స. తల, ఒకరాజు, మిక్కుటము

పురుషకారము. స. పురుషప్రయత్నము

పురుషము. స. క్రియలమీఁదివిభక్తులసంజ్ఞ, సురపొన్నచెట్టు, శాస్త్రము

పురుషాదుఁడు. స. మనుష్యులనుతినువాఁడు, రాక్షసుఁడు

పురుషాయితము. స. ఉపరతి

పురుషార్థము. స. పురుషప్రయోజనము

పురుషుఁడు. స. మనుష్యుఁడు, పరమాత్మ

పురుషోత్తముఁడు. స. విష్ణువు, శివుఁడు

పురుహూతుఁడు. స. ఇంద్రుఁడు

పురె / పురే } దే. ప్రశంసనార్థకము

పురోగముఁడు / పురోగామి / పురోగుఁడు } స. ముందునడచేవాఁడు [హూతశేషము

పురోడాశము. స. యజ్ఞార్థమైనఅపూపము,

పురోధసుఁడు / పురోధ } స. పురోహితుఁడు

పురోధిక. స. అనుకూలురాలగుభార్య

పురోభాగి. స. ఎప్పుడును తప్పులు వెదకువాఁడు

పురోహితుఁడు. స. మంచిచెడ్డలను తెలుపుచు వైదికకర్మములను చేయించు నాచార్యుఁడు

పుఱియ / పుఱ్ఱె } త. పుఱక, తలచిప్ప, ఎముక

పుఱ్ఱి. దే. ఎడమ, వామము

పుఱ్ఱియ. త. పుఱ్ఱె

పుఱ్ఱు. దే. పలుచేనిమలము, పలుచేనిపేఁడ, పలుచేనిఖురద, బట్టలు మొదలగునవి చింపునపుడు పుట్టుధ్వని

పుల. దే. పసుపుమించిన తెలుపువన్నెకలది

పులకండము. దే. కండచెక్కెర, పటికబెల్లము

పులకము. స. పులగము, పురుగు, మణిదోషవిశేషము, గగురుపాటు

పులకరము. త. జ్వరము, గగుర్పాటు

పులకించు. స. గగుర్పాటుగలదియగు

పులగము. త. పప్పుబియ్యముకలపి వండిన యన్నము

పులపొడుచు. దే. ఱెప్పవేయకచూచు

పులము. స. గగుర్పాటు, విపులము

పులస. దే. కందగాని నల్లేరుగాని యెనిపి పులుసుపెట్టి

పులసరము. స. పాకముచెడుటవలనఁ గలిగిన పులుసు, అజీర్ణము

పులసరి. దే. గర్విష్ఠుఁడు

పులాకము. స. అన్నపుమెతుకు, పొల్లు, సంక్షేపము, గంజి

పులి. దే. వ్యాఘ్రము

పులికడుగు. దే. పులిసినకడుగునీరు

పులికాఁపు. దే. విగ్రహములను చింకపండుతో తోమి కడుగుట [న్నము

పులికూడు. దే. పులిసినయన్నము, భిక్షా

పులికోచె. దే. సాలెపురుగువంటి యొక పెద్ద పురుగు, పురికోస

పులిగంజి. దే. పుల్లనీళ్లు

పులిగడుగు దే. ముత్యములనుకడుగు, మాలిన్యముపోవునట్లు కడుగు

పులిగాయము. దే. అతిసగంటిమచ్చ

పులిగోరు. దే. వ్యాఘ్రనఖము, వ్యాఘ్రనఖవృక్షము, పతకమునకు మారుగావ్యాఘ్రనఖమును ఉంచినహారము

పులిచించేలము } దే. పులిచింత, చేక్రిక
పులిచెంచేలి

పులిజూదము. దే. ఒకానొక ఆట

పులిత్రేపు. దే. అజీర్ణపుత్రేపు

పులినము. స. ఇసుకదిన్నె

పులినవతి. స. నది

పులినీరు. దే. రక్తము. విఱిగి గాయములో నుండి కాఱెడునీరు

పులిపిరికాయ } దే. దేహమునందుమిరియమువలెపెరిగెడు దుర్మాంసవిశేషము, క్షేమము
పులిపిరి

పులిపులి } దే. పులిపురికాయ
పులిపులికాయ

పులిపెంజెర. దే. కాటుకరేకుపాము

పులిమిపుచ్చు. దే. సంగతిని తేలికగా పోనిచ్చు, అడిగినదానికి ఉత్తరము చెప్పకుండ మాయచేయు

పులిమెకము. దే. మత్స్యవిశేషము

పులిమెట్టు. దే. తేర్చినకడుగుయొక్కయడుగుసి

పులియ. దే. విస్తరాకు, పులివిస్తరాకు

పులియఁడు. దే. కుక్కకీయఁబడిన పేరు

పులియఁబోలు } దే. పుల్లనగు
పులియు

పులిరుసు. దే. పుల్లిరుసు

పులివరుఁగు. దే. పులియఁబెట్టినవరుగు

పులిసరి. దే. పులుఁగుడుచెట్టు

పులిహోర. దే. వ్యంజనములు చేర్చి పులుసుకలిపినయన్నము

పులు. దే. రత్నమాలిన్యము, కసవు, అల్పము

పులుఁగు. దే. పక్షి

పులుఁగుపిట్ట. దే. గుడ్లగూబ

పులుఁగుబోల్లఁడు. దే. గరుత్మంతుఁడు

పులుఁగుతాయి. దే. పచ్చ, గారుత్మతము

పులుఁగురేఁడు. దే. గరుత్మంతుఁడు

పులుకాసిపురువు. దే. పచ్చపెక్కపురుగు, అల్పుఁడు

పులుకాసిపులుఁగు. దే. చిలుక

పులుకుపులుకు } దే. ఉప్పలుమూసిమూసితెఱచుచు చూచుట యందగు ననుకరణము
పుల్కుపుల్కు

పులుగరి. దే. జోడయొఱఁగినవాఁడు

పులుగాకు. దే. ఉపద్రవము

పులుగు. దే. జోడ, గుఱుతు

పులుగుడు. దే. పులిసరిచెట్టు

పులుదిండితాయి. దే. ఇంద్రనీలమణి

పులుప. దే. పలుచేగానూఱినపుల్లయూరుఁబిండి

పులుమానిసి. దే. అల్పమనుష్యుఁడు

పులుము. దే. రుద్దు, నలుపు, ఊసుము,కొట్టు, కుష్ఠరోగము

పులుముడు. దే. రుద్దుడు, వస్త్రాదిమార్జనము

పులుమ్రాను. దే. తాళనారికేళాది తృణద్రుమము

పులుసు. దే. ఒకరసము, ఆమ్లము, వ్యంజనవిశేషము, గర్వము

పులుసుఁగూర. దే. పులుసుపోసి వండినకూర

పులోమజ. స. ఇంద్రునిభార్య

పులోమజిత్తు. స. ఇంద్రుఁడు

పుల్కసుఁడు } స. బోయవాఁడు, మాల
పుల్కశుఁడు } వాఁడు, అధముఁడు

పుల్గము. త. పులగము

పుల్గరి. దే. పులుఁగరి

పుల్పిరి. దే. పులిపిరి

పుల్పొడుచు. దే. పులపొడుచు

పుల్ల. దే. పుడక, సమిధ, పోయినిదుకట్టె, పుల్లనిది, పసుపుమించిన తెలుపువన్నె గలది

పుల్లంటుతాయి. దే. ఇంద్రనీలమణి

పుల్లకంద. దే. ఒకదినుసుకంద

పుల్లకలి. దే. తరవాణి

పుల్లగిల్లు } దే. భయపడు, పుల్లనగు
పుల్లగిలు }

పుల్లగూర. దే. పులుసుఁగూర

పుల్లగొరక. దే. నీరుకోడి

పుల్లతి. దే. సాదనకాండ్రుగుఱికినాటెడు

పుల్లతీఁగ. దే. సోమలత [కోల

పుల్లదానిమ్మ. దే. ఆమ్లదాడిమము

పుల్లన. దే. పులుసుగలది

పుల్లనీళ్లు. దే. కూటిసీళ్లు, ఆరనాళము, తర

పుల్లప్రత్తి. దే. ఒనదినుసుప్రత్తి [వాణి

పుల్లప్రబ్బ. దే. ఆమ్లవేతసము

పుల్లబచ్చలి. దే. ఆమ్లకలంబి

పుల్లమామిడి. దే. కొండమామిడి

పుల్లయుసిరిక. దే. కొండయుసిరిక

పుల్లరి. దే. పశువులు గడ్డి మేయుటకై యిచ్చెడు పన్ను

పుల్లరుజె. దే. మీనభేదము

పుల్లవడు. దే. స్తంభించు

పుల్లవావిలి. దే. తెల్లవావిలి

పుల్లవెలఁగ. దే. ఒకదినుసువెలఁగ

పుల్లసిల్లు } దే. వివర్ణమగు, కలఁగు
పుల్లసిలు }

పుల్లావు. దే. కపిలధేనువు

పుల్లియ } దే. విస్తరాకు, ఎంగిలి విస్త
పుల్లె } రాకు

పుల్లిరుసు. దే. కపిలెకు అడుగుత్రాడు తిరుగు నట్టి చిన్నచక్రము

పుల్లు. దే. కసవు, గడ్డి, చిన్న

పుల్లుడి. దే. ఒకానొకప్పుడు సాగుబడి కుపయోగించెడు పొలము

పుల్లుటుకుపాము. దే. సర్పవిశేషము

పుల్లన. దే. ఒకానొకమందుచెట్టు

పువు. దే. పువ్వు

పువుఁబోఁడి. దే. పువ్వుఁబోడి, స్త్రీ

పువ్వాటు. దే. ముందువెనుకలకు నూఁగా డుట

పువ్వార. దే. తాటిచెట్టుయొక్క పూఁత

పువ్వారుఁబోఁడి. దే. ఆఁడుది

పువ్విలుకాఁడు } దే. మన్మథుఁడు
పువ్విలుతుఁడు }

పువ్వు. త. పుష్పము, ప్రాఁతలోనిగుఱుతు

పువ్వుటెత్తు. దే. పువ్వులపొట్లము

పువ్వులముడుపు. దే. సీమంతకర్మము

పుషితము. స. పోషింపఁబడినది

పుష్కర. స. మెట్టతామర

పుష్కరము. స. ఆకాశము, ఉదకము, తామర, ఏనుఁగుతొండముచివర, బాణ ము, ఒకద్వీపము, తీర్థవిశేషము, బెగ్గురు పక్షి, సర్పవిశేషము, వాద్యముఖము, పంద్రెండు, యుద్ధము, పంజరము

పుష్కరాహ్వము. స. బెగ్గురుపక్షి
పుష్కరిణి. స. ఆఁడేనుఁగు, కోనేఱు, తామరకొలను
పుష్కరుఁడు. స. ఒకరాజు, వరుణుని కొడుకు
పుష్కలము. స. శ్రేష్ఠము, అధికము, సమృద్ధము
పుష్టము. స. పోషింపఁబడినది, బలిసినది
పుష్టి. స. పోషణము, బలుపు, సమృద్ధి
పుష్పంధయము. స. తుమ్మెద
పుష్పకము. స. కుబేరుని విమానము, రత్న కంకణము, కుంపటి
పుష్పకేతువు. స. మన్మథుఁడు [యేనుఁగు
పుష్పదంతము. స. వాయువు దిక్కునందలి
పుష్పదంతుఁడు. స. ఒకవిద్యాధరుఁడు
పుష్పధన్వుఁడు. స. మన్మథుఁడు
పుష్పపుటము. స. అభినయహస్తవిశేషము
పుష్పఫలము. స. వెలఁగచెట్టు
పుష్పమంజరి. స. పూగుత్తి
పుష్పమంజరులు. స. ధాన్యవిశేషము [త్రి
పుష్పము. స. పూవు, స్త్రీరజస్సు, మాచిప
పుష్పరథము } స. క్రీడాయోగ్యమగు
పుష్యరథము } రథము
పుష్పరసము. స. పూఁదేనె
పుష్పలావిక. స. పూలబంతులు సరములు మొదలగునవి గ్రుచ్చి యమ్మెడుఆఁడుది
పుష్పలిహము. స. తుమ్మెద
పుష్పవంతులుఁ. స. సూర్యచంద్రులు
పుష్పవతి. స. రజస్వల, ముట్టుది
పుష్పవాటిక. స. పూలతోఁట
పుష్పశరుఁడు. స. మన్మథుఁడు
పుష్పసమయము. స. వసంతఋతువు, పూఁ
పుష్పహాస. స. ముట్టగుచున్నస్త్రీ [దతితి
పుష్పహీన. స. కానుపుడిగినస్త్రీ
పుష్పించే. స. వికసించే, పూచు
పుష్పిక. స. దంతమలము, లింగమలము
పుష్పిణి. స. పుష్పవతి
పుష్పితము. స. పూచినది
పుష్యమి. స. ఒకనక్షత్రము
పుష్యము. స. పుష్యమీనక్షత్రము, పౌష మాసము, పుష్యరాగము, కలియుగము
పుష్యరాగము. స. శ్వేతమణివిశేషము
పుసి. దే. నేత్రమలము
పుసుకు. దే. తుమ్ముటయందగు ధ్వన్యను కరణము
పుస్తకము. స. కోశము, లిఖితపత్త్రసంపుటము
పుస్తము. స. పుస్తకము, మాంసపు చెక్కులము, లప్పముచేయుట మొదలగుపని
పుస్తు. దే. దుర్గంధము
పుస్తె. దే. మంగళసూత్రము, మంగళసూత్రమున గ్రుచ్చెడు బంగరుబిళ్ల
పుస్తెముడుపు. దే. కంటెబొట్టు, రెండవ తూరి పెండ్లి చేసికొనినది
పుళిందము. స. ఒకదేశము
పుళిందుఁడు. స. ఒకజాతిబోయవాఁడు

పూ

పూ. త. పువ్వు
పూంచే. దే. పూనుచే
పూఁచే. దే. పూను, ఉద్యమించే
పూఁచిపట్టు. దే. పూనుకొను
పూఁజేఁప. దే. మత్స్యవిశేషము

పూఁట. దే. సంధ్య, దినము, కాలము, ఒకఁడు చేయవలసినపనిని నేను చేసెదనని మఱియొకఁడుపూనుట, ప్రతిభూత్వము, పగటిలోఁసగము, ప్రతిభువు

పూఁటకాఁడు. దే. వంటచేసిపెట్టువాఁడు, పాచకుఁడు

పూఁటకాఁపు. దే. ప్రతిభువు, జామీనుదారుఁడు

పూఁటకూళ్లమ్మ. దే. వెలతీసికొనివేళవేళకు అన్నము వండిపెట్టెడువంటలక్క

పూఁటకూళ్లయిల్లు. దే. పూఁటకూళ్లువండిపెట్టెడుగృహము

పూఁటకూళ్లు. దే. డబ్బుతీసికొని వేళవేళకు పెట్టెడు అన్నము

పూఁటపడు. దే. ఒకఁడు చేయవలసినపనిని నేను చేసెదనని మఱియొకఁడు పూనికగొను

పూఁటపాటు. దే. పూఁటపడుట

పూఁటపెట్టు. దే. ఒకఁడు తాను చేయవలసినపనిని మఱియొకనిని నీవు చేయుమని పూనికఁగొలుపు

పూఁడులు
పూండ్లు } దే. అనేకసంవత్సరములు

పూఁత. దే. చర్చ, చందనము, సున్నపుగచ్చు

పూఁదఱి. దే. వసంతఋతువు

పూఁదేనియ
పూఁదేనె } దే. మకరందము, పుష్పరసము

పూఁపు. దే. పూనిక, ఉద్యమము

పూఁబాళ. దే. పూగుత్తి

పూఁబాళలు. దే. ధాన్యవిశేషము

పూఁబిందియ
పూబిందె } దే. మిక్కిలి లేఁతపిందె, పూప

పూఁబోఁడి. దే. పువ్వుఁబోఁడి

పూగము. స. పోఁక, పోఁకమ్రాను, ప్రోగు, గంగరావిచెట్టు

పూగవైరము. స. బహుజనులతోటివిరోధము

పూగీఫలము. స. పోఁకచెక్క, వక్క

పూగుత్తి. త. పుష్పమంజరి

పూచిక
పూచి } దే. తృణవిశేషము

పూచు. త. పుష్పించు, తప్పుసుళ్లుపొడము, నిస్సారమగు

పూచెండు. దే. పుష్పకందుకము

పూజ. స. అర్చన, పూజించుట

పూజకుఁడు. స. అర్చకుఁడు

పూజనము. స. పూజించుట, గౌరవించుట

పూజనీయుఁడు. స. పూజింపఁదగినవాఁడు

పూజించు. స. పూజచేయు, గౌరవించు

పూజితవ్యుఁడు. స. పూజనీయుఁడు

పూజితుఁడు. స. పూజింపఁబడినవాఁడు

పూజె. దే. ఘటములమీఁదను నగలమీఁదను వేయుచిత్రము, వెండిబంగారములచిన్నపూస

పూజెకుండలు
పూజెగులు } దే. ఐరేనికుండలు

పూజెసేయు. దే. ఘటాదులను చిత్రించు

పూజ్యము. స. పూజింపఁదగినది

పూజ్యుఁడు. స. పూజింపఁ దగినవాఁడు, మామ

పూజై. త. అర్చన

పూజేరి
పూజారి } దే. అర్చకుఁడు

పూటము. దే. బరువు

పూడ. దే. మూఁడి, గుదము

పూడిక. దే. నూయి మొదలగువానియందు అడుగునపూడినమన్ను

పూడు. దే. పల్లము మట్టిలోనగువానిచే నిండు, నిండు, పూడిక

పూడుఁబాము. దే. మట్టిలోపూడియుండు ఇరుదలలపాము

పూడుచు / పూడ్చు } దే. పూడఁజేయు, పాఁతు

పూడుపు. దే. పూడ్చుట, నిక్షేపము

పూత. దే. పూచుట. వికసనము

పూతన. స. ఒకానొకరాక్షసి, కరకచెట్టు

పూతనము. స. గజవిశేషము

పూతము. స. తూర్పెత్తఁబడినది, పరిశుద్ధమైనది, వడకట్టఁబడినది

పూతి. స. చెడుకంపుగలది, స్వచ్ఛత

పూతిక. స. కొమ్మన గొజ్జెపిండిచెట్టు

పూతికము / పూతికరజము } స. నెమిలడుగుచెట్టు

పూతికాష్ఠము. స. దేవదారువృక్షము

పూతిగంధము / పూతిగంధి } స. దుర్గంధము

పూతిదారువు. స. దేవదారువృక్షము

పూతిఫలి. స. కారుగచ్చెచెట్టు

పూతుఁడు. స. పవిత్రుఁడు

పూత్యండము. స. కస్తురిమెకము

పూదియ / పూదె } దే. బంగారుపూస

పూదెగట్టు. దే. బంగారుపూసగానేర్పడు

పూనిక / పూనికి / పూన్కి } దే. కడఁక, ఉద్యమము

పూనిగొల్లలు. దే. గొల్లలలో నొకతెగవారు

పూనీరు. త. పన్నీరు

పూను. దే. కడఁగు, ఉద్యమించు, ధరించు, వహించు

పూనుచు / పూన్చు } దే. పూనఁజేయు, వహింపఁజేయు

పూనూక. దే. మిక్కిలి సన్ననూక

పూనూనె. దే. సంపెఁగనూనె

పూనె. దే. బరణి

పూప. దే. పూఁబిందె, శిశువు, కంటిపాప, లేఁత

పూపము. స. భక్ష్యము, పిండివంట

పూపళిక. స. అపూపము, పిండివంట

పూయము. స. చీము, జోరదము, పీసుఁగు

పూయు. దే. చందనము లోనగు దానిని అలఁదు, మన్నులోనగువానిని మెత్తు

పూరకము. స. ఊపిరిఁ బూరించుట, నిండించునది

పూరకుఁడు. స. నిండించువాఁడు

పూరగించు. త. నెరవేర్చు, కడపు

పూరగిల్లు / పూరటిల్లు } దే. పొంగినిండు, పూర్ణమగు

పూరణము. స. నించుట, గుణించుట, పిండివంటల లోపలపెట్టెడు బెల్లము వేసి కలిపిన పప్పుముద్ద మొదలగునవి, గలిజేరు, నిండించునది

పూరణి. స. పేక, బూరుగుచెట్టు

పూరము. స. జలప్రవాహము, వ్రణసంశుద్ధి, గలిజేరు

పూరి. దే. గడ్డి, తృణము, మృగములచనుబాలు

పూరించు. స. నిండించు, పూరగించు, ఊఁదు

పూరిక. స. బూరె, పూరి

పూరితము. స. నిండింపఁబడినది

పూరిల్లు. దే. గడ్డిల్లు
పూరీ. త. భక్ష్యవిశేషము
పూరుదోస్నె. దే. ఒకానొకచెట్టు
పూరుషుఁడు. స. మనుష్యుఁడు
పూరెడు } దే. పక్షివిశేషము
పూరేడు
పూరేకు. దే. పుష్పదళము
పూరేకులు. దే. ధాన్యవిశేషము
పూర్ణ. స. తిథివిశేషము, పున్నమ
పూర్ణగర్భములు. స. బూరెలు
పూర్ణపాత్రము. స. వస్తుసంపూర్ణపాత్రము
పూర్ణమాసము } స. పున్నమనాఁటి యాగము
పౌర్ణమాసము
పూర్ణము. స. వింటినారిని చెవిదాఁక లాగుట, నిండినది సనుస్తము
పూర్ణానకము. స. ఉత్సవకాలమునందు సంతోషముచేత వస్త్రాభరణాదికమును దోఁపుకొనిచ్చుట, తప్పెట, వస్తుసంపూర్ణపాత్రము
పూర్ణిమ. స. పౌర్ణమాసి, పున్నమ
పూర్ణీభవించే. స. పూర్ణమగు, నిండు
పూర్తము. స. చెఱువులు మొదలగునవి త్రవ్వించుట, గుడికట్టించుట, తోఁట పెట్టించుట, అన్నముపెట్టుట, పాలనము, నిండింపఁబడినది
పూర్తి. స. పూర్ణము, నింపు
పూర్ణము. త. పిండివంటలలోపలఁబెట్టెడు బెల్లముకలిపిన పప్పుముద్ద మొదలగునది
పూర్వ. స. తూర్పు, తొలిదిక్కు
పూర్వగంగ. స. నర్మదానది
పూర్వజ. స. అక్క, మొదటఁబుట్టినది
పూర్వజుఁడు. స. అన్న, మొదటఁబుట్టినవాఁడు
పూర్వదేవుఁడు. స. రాక్షసుఁడు, తొలివేల్పు
పూర్వపక్షము. స. వాదము, శుక్లపక్షము
పూర్వపర్వతము. స. తూర్పుకొండ
పూర్వఫల్గుని. స. ఒకనక్షత్రము
పూర్వభద్రపదము. స. ఒకనక్షత్రము
పూర్వము. స. మొదటిది, మొదటిదిక్కుది, మొదటిచోటిది, ముందటికాలముది
పూర్వరంగము. స. నాటకమునకు మొదలు
పూర్వరాగము. స. మిక్కిలి యనురాగము గల నాయికానాయకుల కయోగమునందు శ్రవణాదులవలనఁ గలిగెడు దశావిశేషము
పూర్వరాత్రము. స. ముందటిదినమురాత్రి
పూర్వవయస్సు. స. యౌవనము
పూర్వాషాఢ. స. ఒకనక్షత్రము
పూర్వాహ్ణము. స. దినపూర్వభాగము, లేఁబగలు
పూర్వికులు } స. ముందటివారు
పూర్వులు
పూర్వోత్తర. స. ఈశాన్యదిగ్భాగము
పూర్వోత్తరము. స. ముందువెనుక జరిగిన సంగతి, యావత్తు సంగతి
పూలగురివెంద. దే. వాసంతివృక్షము
పూలమట్ట. దే. మత్స్యవిశేషము
పూలము } స. గడ్డికట్టమోపు
పూలకము
పూలముడుపు. దే. గర్భిణికి చేఁయు పుష్పధారణము

పూలి. దే. ఒకానొకచెట్టు, పూలవరహా
పూవత్తి. త. బాణసంచువిశేషము
పూవింటి
పూవింటివాఁడు
పూవిలుకాఁడు
పూవిలుతుఁడు } దే. మన్మథుఁడు, పుష్పధన్వుఁడు
పూవు. త. పుష్పము, కాఁకరవత్తిలోనగు వానియందలిపువ్వు, కంటియందు కలిగెడు పువ్వు, అందము
పూవుఁబోఁడి. దే. పువ్వుఁబోఁడి
పూవుగట్టు. దే. పూవుగలదియగు
పూషుఁడు. స. ద్వాదశాదిత్యులలోనొకఁడు
పూస. దే. పూదె, రంధ్రముగలిగినమణి, ప్రేలులోనగువానికీలు
పూసకజ్జెము. దే. భక్ష్యవిశేషము
పూసకామంచి. దే. తృణవిశేషము
పూసయెముక. దే. వెన్నుపొడుగుననుండు నెముక
పూసలగురివెంద. దే. గుంజాలత
పూసలవాఁడు. దే. రత్నములసానపెట్టు వాఁడు, మణికారకుఁడు

పృ

పృక్క. స. పిక్కచెట్టు
పృక్తము. స. కూడుకొన్నది, స్పృశింపఁబడినది, నింపఁబడినది, ఆస్తి, భాగ్యము
పృక్తి. స. స్పర్శము, తాకుఁడు
పృక్థము. స. ఆస్తి
పృచ్ఛ. స. ప్రశ్నము, అడుగుట
పృచ్ఛకుఁడు. స. అడుగువాఁడు
పృచ్ఛించే. స. ప్రశ్నముచేయు, అడుగు
పృతన. స. సేన
పృతనాషాట్టు. స. ఇంద్రుఁడు
పృథ. స. కుంతీదేవి
పృథక్పర్ణి. స. కోలపొన్నచెట్టు [పాపి
పృథగ్జనుఁడు. స. నీచుఁడు, మూర్ఖుఁడు,
పృథగ్విధము. స. పెక్కువిధములు గలది
పృథివి. స. భూమి
పృథివీపతి. స. రాజు, యముఁడు
పృథుకము. స. పిల్ల, అడుకులు [లుగలది
పృథురోమము. స. చేఁప, పెద్దవెంట్రుక
పృథులము. స. విరివియైనది
పృథువు. స. నల్లజీలకఱ్ఱ, అగ్ని, ఒకరాజు, గొప్పది, ఇంగువమ్రాను
పృథ్వి. స. విరివియైనది, పుడమి, ఇంగువమ్రాను, నల్లజీలకఱ్ఱ
పృథ్వీక. స. పెద్దయేలకులు
పృదాకువు. స. పాము, తేలు, పులి [పిరి
పృశ్ని. స. కిరణము, బోయవాఁడు, అలి
పృశ్నిపర్ణి. స. కోలపొన్నచెట్టు
పృషతము. స. దుప్పి, నీటిబొట్టు
పృషత్కము. స. బాణము
పృషదంశకము. స. పిల్లి
పృషదశ్వుఁడు. స. వాయువు
పృషదాజ్యము. స. పెరుఁగుతోఁ గలపఁబడిన నెయ్యి
పృష్టచక్షువు. స. పీత
పృష్టము. స. అడుగఁబడినది
పృష్టి. స. తాఁకుడు, కిరణము
పృష్ఠమాంసాదనము. స. కడచిన పనికిచింతించుట
పృష్ఠము. స. మూఁడి, వీఁపు, వెనుకప్రక్క, యజ్ఞసంబంధి స్తోత్రవిశేషము

పృష్ఠ్యము. స. పృష్ఠములనెడి యజ్ఞసంబంధి స్తోత్రవిశేషముల సమూహము, మోపు మోసెడు గుఱ్ఱము

పె

పెన్. దే. పెను, పెద్ద

పెంకి. దే. ఒకానొకతీఁగ

పెంకు. దే. ఇంటికికప్పెడు ఓడుబిళ్ల, కుండ లోనగువాని పెంచిక

పెంకె. దే. మూర్ఖుఁడు, మొండికట్టె

పెంకెపురుగు. దే. కందులు మొదలయిన వానికిఁ బట్టెడు ఒకదినుసు పురుగు

పెంచిక. దే. కుండ మొదలగువాని పెంకు

పెంచెపువండ. దే. ఒకవిధమైనకఱ్ఱ

పెంచు. దే. పెనుచు, పెంచిక, కాపాడు, వృద్ధిపొందించు

పెంచుకొను. దే. దత్తుతీసికొను

పెంజీఁకటి. దే. గాఢాంధకారము

పెంజెర. దే. ఒకదినుసు కొండచిలువ

పెంట. దే. చీఁపురుకట్టచేత ఊడ్చినచెత్త, ఎరువుకుప్ప

పెంటగట్టు. దే. పెంటకై మందగట్టు

పెంటపట్టు. దే. పశువులు మొదలగువాని దొడ్డి

పెంటి. దే. పశుపక్ష్యాదిస్త్రీజాతి

పెంటిక. దే. ఉండఉండగావేసెడు మేఁక మొదలగువాని పేఁడ, శుష్కమలము

పెంటికరడు. దే. చిన్నఅల

పెంటిపడు. దే. కవగూడు, జతగూడు

పెంత్రిక. దే. పెంటిక

పెండ. దే. పేఁడ, గోమయము

పెండరము } పెండారము } దే. కూరులు కాలను ధరించెడియందె

పెండలము. దే. కూరకుఁబనికివచ్చు ఒక దినుసుదుంప

పెండియము } పెండెము } దే. కాలధరించెడు పెండెము, దొడ్డిమొదలయిన వాని వాకిటికిఁబెట్టెడు పెండెము

పెండిలి. దే. వివాహము

పెండిలియగు } పెండ్లియగు } పెండిలియాడు } పెండ్లియాడు } దే. వివాహమగు

పెండిలిసేయు } పెండ్లిసేయు } దే. పెండ్లాడు

పెండె. దే. ఇంటివాసములమీఁద అడ్డముగా వేసికట్టెడుకొయ్య, పొగాకు మొదలయినవాని నగయందు సగము

పెండెకట్లు. దే. పెండెలవలె పట్టెలుగాఁ దీర్చిన విభూతిరేఖలు

పెండెర } పెండేరము } దే. పెండారము

పెండ్లము } పెండ్లాము } దే. వివాహమైనభార్య

పెండ్లాడు. దే. వివాహమగు

పెండ్లి. దే. వివాహము

పెండ్లికుండలు. దే. పూజెలుపెట్టి పెండ్లియందుపయోగించెడు కుండలు

పెండ్లికూఁతురు. దే. వివాహదీక్షితురాలు, వధువు, కోడలు

పెండ్లికొడుకు. దే. వివాహదీక్షితుఁడు, వరుఁడు, అల్లుఁడు

పెండ్లినడక. దే. పెండ్లియందువలె తిన్నగా నడచునడక

పెండ్లియరుఁగు. దే. వివాహవేదిక

పెందలకడ / పెందలాడ } దే. ప్రొద్దుపోకమునుపు

పెందిరువజి. దే. గరుత్మంతుఁడు

పెందెరువు. దే. రాజమార్గము

పెందొడ. దే. ఊరుమూలము

పెంద్రోవ. దే. ముక్తి

పెంపగు. దే. వర్ధిల్లు

పెంపరలాడు. దే. మిక్కుటమగు

పెంపారు. దే. గొప్పయగు

పెంపు. దే. నాశముచేయు, నాశము, సమృద్ధి, అతిశయము, గౌరవము, మహత్త్వము, పాలనము, వృద్ధి

పెంపుడు. దే. పెంపఁబడినది, పాలనము

పెంపుమీఱు. దే. అతిశయించు

పెకలు. దే. పెల్లగిల్లు, ప్రయాణమగు

పెకలుచు / పెకల్చు } దే. పెకలించు, పెల్లగించు

పెక్కండ్రు. త. అనేకులు

పెక్కణము. త. అభినయముతోడి నృత్యము, మల్లరంగము

పెక్కలి. దే. ఒకానొకచెట్టు

పెక్కు. త. అనేకము

పెక్కురు. త. పెక్కండ్రు

పెక్కువ. దే. వర్ధనము, ఆధిక్యము

పెగడ. దే. ప్రెగడ

పెగలు. దే. పెకలు

పెగలుచు / పెగల్చు } దే. పెకలుచు

పెగ్గుమ్మడు. త. పెద్దగుమ్మఁడు

పెగ్గురు. త. బెగ్గురుపక్షి

పెచ్చారి. దే. మూర్ఖుఁడు

పెచ్చు. దే. అక్కఱ అనుబట్టి అధికముగా నిచ్చెడుధనము, పండు మొదలగువాని మీఁదితోలు, అతిశయము, మిక్కిలి

పెచ్చుపెరుఁగు. దే. విజృంభించు

పెటపెట. దే. పండ్లుకొఱుకుట మొదలగు వానియందగు ధ్వన్యనుకరణము

పెటపెటమను. దే. పెటపెటఅను ధ్వనికలదియగు

పెటపెటలాడు. దే. పెటపెటమను

పెటిలు. దే. పెట్లు

పెటుకు. దే. విరసము

పెటులు. దే. పెట్లు, పెట్లుఁగ్రోవి

పెట్ట. దే. పశుపక్షిస్త్రీజాతి, ఆఁడుకోడి

పెట్టమారి. దే. ఆఁడుకోడివలెయుండుపుంజు

పెట్టు. దే. కలుగు, ఉంచు, గ్రుడ్లనుపెట్టు, గ్రుడ్లుపొదిఁగి పిల్లనుచేయు, ధరించు, ఇచ్చు, మోపు, గోడ మొదలగువానిని లేపు, నాటు, కొట్టు, దెబ్బ, వింటిపెట్టు, ఈవి, మాఱు, ఆవృత్తి

పెట్టుఁజెట్టు. దే. కల్పవృక్షము

పెట్టుకొను. దే. ఉంచుకొను

పెట్టుకోలు. దే. పెట్టుకొనుట

పెట్టుడు. దే. త్యాగము

పెట్టుబడి. దే. వ్యాపారమునకై మొదట పెట్టిన ధనము

పెట్టుమందు. దే. స్వవశ మగుటకుఁగాను పెట్టెడుమందు

పెట్టువడు. దే. దెబ్బతిను

పెట్టె / పెట్టియ } త. సొమ్ములు మొదలగునవి యుంచెడుపేటిక, పల్లకినడిమి పెట్టె, బండిపరముమీఁది పెట్టె, పాము చుట్టుకొను చుట్ట

పెట్టెబండి. దే. పరముమీఁద పెట్టెవలె నమర్చినబండి
పెట్టెవెట్టు. దే. పాము చుట్టచుట్టుకొను
పెట్రకొలికికట్టు. దే. పెడరెక్కలు విఱిచి కట్టు
పెట్లకంబము. దే. అదురువేటు గొట్టము
పెట్లదిమ్మె. దే. అదురువేటు గొట్టము, చేలయందు పక్షులను దోలుటకై సర్వాకారముగా పేనిపెట్టుకొని యుండెడు త్రాడు
పెట్లమారి. దే. దెబ్బలుతినుస్వభావముగలవాఁడు
పెట్లాఁగు. దే. మల్లబంధవిశేషము
పెట్లు. దే. కాలి ధ్వని పూర్వకముగ బ్రద్దలగు, బ్రద్దలగు, పెటులు
పెట్లుఁగ్రోవి. దే. అదురువేటు గొట్టము
పెట్లుప్పు. దే. ఒకదినుసుఉప్పు, సురేకారము
పెఱిల్లు. దే. పిడుగుపడుటయందగు ధ్వన్యనుకరణము
పెడ. త. పెద్ద, వెనుకటిది, విపరీతము
పెడఁబాయు. దే. ఎడఁబాయు
పెడక. త. కత్తియొక్కపృష్ఠభాగము, ఆకుయొక్క పృష్ఠభాగము
పెడకంటి. దే. కాఁపువారిజాతివిశేషము
పెడకట్టె. త. మూర్ఖుఁడు
పెడకట్టెమాట. దే. విపరీతవచనము [ట్టుట
పెడకట్లు. దే. చేతులను వెనుకకు విఱిచికట్టుట
పెడకేలు. దే. వెనుకకుఁద్రిప్పిన భుజము
పెడకేలుకొట్టు. దే. పెడరెక్కలువిఱిచికట్టు
పెడగాలు. దే. వెనుకకు మడిచిన కాలు
పెడచెవి. త. చెవివెనుకటిభాగము
పెడచెవినిబెట్టు. దే. వినకుండు, లక్ష్యపెట్టకపోవు
పెడచేయి. త. చేతికి వెనుకటిభాగము, మీఁజేయి
పెడతల. దే. తల వెనుకటిభాగము, అవటుపు
పెడదారి. త. తప్పుత్రోవ, అపథము
పెడనెల. దే. తీర్పరి
పెడబొబ్బ. దే. యుద్ధమునం దుత్సాహముచేఁ జేయుధ్వని, విపరీతధ్వని
పెడమరలు } దే. వెనుకకుతిరుగు, వెనుకకు తిరుగుట
పెడమరులు }
పెడమరించు. దే. వెనుకకుత్రిప్పు
పెడమఱు. దే. వెనుకకు మరలు
పెడమల్లె. త. ఒకజాతిపెద్దమల్లె
పెడము. త. పెడమోము
పెడమోము. త. వెనుకకు తిరిగినమొగము
పెడమోమువడు. త. వెనుకకుతిరిగినమొగమగు
పెడరేఁచు. త. పురికొలుపు
పెడలు. దే. పెరడు
పెడసరకట్టె. దే. మూర్ఖుఁడు, మూర్ఖురాలు
పెడసరము. దే. మౌర్ఖ్యము
పెడిసె. దే. పక్షివిశేషము
పెడులు. దే. పెట్లు, పెట్టులు
పెడ్డ. దే. మట్టిగడ్డ
పెణక. దే. ఇంటియొక్కఒకభాగపుకప్పు
పెణక. త. పెడక
పెతరులచేకట్ట. దే. మఘానక్షత్రము
పెతరులసామి. దే. యముఁడు
పెతరులు. త. పితృదేవతలు
పెత్తనగాఁడు. దే. అధికారి
పెత్తనము. త. అధికారము, వార్ధకము
పెద. త. పెద్ద

పెదతండ్రి. దే. తండ్రియన్న
పెదవి. దే. మోవి
పెద్ద.త. వృద్ధుఁడు, పెద్దవాఁడు, జ్యేష్ఠుఁడు, గొప్పవాఁడు, అధికము, శ్రేష్ఠము, దీర్ఘము, అత్యంతము, తెలిసినవాఁడు, జ్యేష్ఠురాలు, ముసలిది, తెలిసినది, ముఖ్యుఁడు, బిగ్గర
పెద్దకడుపువాఁడు. దే. విఘ్నేశ్వరుఁడు
పెద్దకాఁపు. దే. గ్రామాధికారి
పెద్దచిన్నవాఁడు. దే. పెద్దకొమ్మారుఁడు
పెద్దచిన్నది. దే. పెద్దకూఁతురు, పెద్దప్రకుచే
పెద్దతల. దే. పెద్దగానుండి కార్యములను నడిపించువాఁడు
పెద్దనిదుర, పెద్దనిద్దుర } త. చావు, దీర్ఘనిద్ర
పెద్దనిదురవోవు. దే. చేచ్చు
పెద్దనెల. దే. జ్యేష్ఠమాసము
పెద్దన్న. దే. ఒకానొకకవి, జ్యేష్ఠభ్రాత
పెద్దపులి. దే. బెబ్బులి, వ్యాఘ్రము
పెద్దపులుఁగు. దే. గుడ్లగూబ, మహాపక్షి
పెద్దపొల. త. గోమాంసము
పెద్దమ్మ. త. జ్యేష్ఠాదేవి, పెద్దతల్లి
పెద్దయుం. దే. మిక్కిలి
పెద్దరోగము. దే. దేహమును తెగఁదినెడు వ్యాధివిశేషము, కుష్ఠరోగము
పెద్దఱికము. దే. పెద్దతనము, గౌరవము
పెద్దలు. త. తెలిసినవారు, పూర్వులు
పెద్దవయస్సు. దే. ముసలితనము
పెద్దవాఁడు. దే. జ్యేష్ఠుఁడు, వృద్ధు
పెద్దవాకిలి. దే. గోపురద్వారము
పెద్దవారము. దే. బుధవారము
పెద్దవిన్నపము. త. చెవుడు, బధిరత్వము
పెద్దవిన్నపమువాఁడు. దే. చెవిటివాఁడు
పెద్దవీధి. త. రాజమార్గము
పెద్దవేలుపు. దే. బ్రహ్మ
పెద్దవ్రేలు. దే. బొటనవ్రేలు
పెద్దసేయుం. దే. గౌరవముచేయుం, ఆర్పు
పెద్దాకుచెట్టు. దే. ఒకానొక అడవిచెట్టు
పెద్దింటమ్మ. దే. ఒకగ్రామదేవత
పెన. దే. మెలిక, బాహుయుద్ధము, బంధము, రెండుపశువులను జేర్చి బంధించెడు బంధము
పెనఁకువ. దే. పెనఁగులాట, చుట్టుకొనుట, మేళనము, యుద్ధము, వివాదము, కలయిక
పెనఁగఁబడు. దే. పెనవేసికొను
పెనఁగాఁడు. దే. పెనఁగొను
పెనఁగు. దే. పెనఁగొను, చుట్టుకొను, కలయు, యుద్ధముచేయుు, మాటాడు, పెనఁకువ
పెనఁగులాట, పెనఁగులాటము } దే. పెనఁగొనుట
పెనఁగులాడు. దే. మల్లాడు
పెనఁగువడు. దే. చేరు
పెనఁగొను. దే. మెలిగొను, చేరు
పెనఁచు. దే. పెనఁగఁజేయుం
పెనపరి. దే. వివాదశీలుఁడు, భేదశీలుఁడు
పెనపు. దే. కలపు, పెఁనచు, వాదము, భేదము
పెనము. దే. అట్లు మొదలగునవి కాల్చెడు గుండ్రని యినుపరేకు, పెనఁగు

పెనవెట్టు. దే. మెలిపెట్టు
పెనవేయు. దే. మెలిపెట్టు, పశువులను ఒక టితోనొకటిఁ జేర్చి ముడివేయు
పెనిమిటి. దే. మగఁడు
పెను. దే. పెద్ద, గొప్ప
పెనుఁగొమ్మ. దే. చెట్టుమొదటికొమ్మ
పెనుఁబాము. దే. కొండచిలువ
పెనుచు. దే. పెంచు, వర్ధిల్లఁజేయు
పెనుపడు. దే. అతిశయిల్లు, వర్ధిల్లు
పెనుపరి. దే. వృద్ధిపొందించువాఁడు
పెనుపారు. దే. పెంపారు
పెనుపు. దే. పెంచుట, వృద్ధి, అధిక్యము, [మహాత్వము
పెనుమసనము. దే. కాశి
పెనుమినుకులు. దే. వేదము
పెనుమ్రాను. దే. దుండిగపుచెట్టు
పెనువెల్లి. దే. ప్రళయకాలమందలియేకార్ణ [వము
పెనువ్రేలు. దే. బొటనవ్రేలు
పెన్న. త. పినాకినీనది
పెన్నడపులుఁగు. దే. కురరము
పెన్నిదుర. దే. మరణము
పెన్నిధి. స. పెద్దనిధి
పెన్నుద్ది. దే. సరిసమానుఁడు
పెన్నెరు / పెన్నేరు } దే. అశ్వగంధపుమొక్క
పెన్మిటి. దే. పెనిమిటి
పెమ్మె. దే. పెరమె
పెయ్య. దే. పాలువిడిచిన ఆఁడుదూడ, [దూడ, ఆవు
పెర. దే. తేనెతెట్టె, తేనెపట్టు
పెర. త. అన్యము
పెరక. దే. పెంకు
పెరజు. దే. సర్వవిశేషము
పెరడు. దే. ఇంటివెనుకటిదొడ్డి
పెరయీఁగ. దే. తేనెటీఁగ
పెరయు. దే. కలియు, వ్యాపించు, అంటు
పెరరేచు / పెరరేపు } త. ప్రేరేపణచేయు
పెరవణి. త. నాట్యము
పెరసు. దే. మాంసము
పెరిమ. త. ప్రేమ
పెరిమె. దే. పెద్దఱికము
పెరుఁగాకు. దే. పెరుఁగుతోటకూర, శాకిని
పెరుఁగు. దే. వర్ధిల్లు, ఎదుగు, దధి, ఏండ్లు చెల్లినవాఁడు, ఏండ్లుచెల్లినది, వృద్ధి పొందినది
పెరుఁగుడు. దే. వృద్ధి
పెరుఁగుతోఁటకూర. దే. పెరుగాఁకు, శాకిని
పెరుఁగుసంద్రము. దే. పెరుఁగుసముద్రము
పెరుగు. దే. తెగు
పెరుమాకోయిల. దే. కాంచీపురము
పెరుమాళ్లు. దే. విష్ణువు, దేవుఁడు
పెరువు. దే. వర్ధిల్లు, ఎదుగు, దధి, ఏండ్లు చెల్లినవాఁడు, ఏండ్లుచెల్లినది, వృద్ధి పొందినది
పెర్కు. దే. పెఱుకు
పెర్గు. దే. పెరుఁగు
పెర్వు. దే. పెరువు
పెఱ. త. అన్యము
పెఱగాయ. దే. కుత్సితుఁడు
పెఱమగఁడు. దే. జారుఁడు
పెఱిక. దే. ఎద్దుమొదలగువానిమీఁదవేసి మోయించెడు గోనెమూట

పెటిశాటము. దే. ఎద్లు మొదలగువానిచేత ధాన్యాదులు మోయించుట

పెఱుకు. దే. పీఁకు, పెల్లగించు, మోయు

పెఱుగు. దే. ఉద్యమించు, ప్రయత్నించు, విజృంభించు

పెలుకుఱు. దే. భయాదులచేత అంగములు విలవిలపోవు

పెలుచ. దే. అతిశయము, ఆధిక్యము, కారిన్యము, గట్టిగా

పెలుచన. దే. అతిశయము, ఆధిక్యము, ఆటోపము, కారిన్యము, ఉచ్చైర్నా [దము

పెల్కుఱు. దే. పెలుకుఱు

పెల్చ. దే. పెలుచ

పెల్చన. దే. పెలుచన

పెల్ల. దే. ఎండి పెల్లగిలిన పలుచనిమంటిగడ్డ

పెల్లగించు. దే. పెల్లగిలఁజేయు

పెల్లగిల్లు, పెల్లగిలు } దే. ఉన్మూలితమగు, పాదు ఊడి లేచు, పాఱు

పెల్లిదము. దే. పెల్లు, అతిశయము

పెల్లు. త. అతిశయము, ఆధిక్యము, అధికము

పెల్లుకొను. దే. అతిశయిల్లు

పెసర. దే. సస్యవిశేషము

పెసలు. దే. పెసరధాన్యము

పెళపెళ. దే. ధ్వనివిశేషము, విఱుగుట మొదలగువానియందగు ధ్వన్యనుకరణము

పెళుచు. దే. మూర్ఖుఁడు, విరసము, విఱిగి తునకలై పోఁదగినది

పెళ్లమ్రాను. దే. దున్నినపిమ్మట మిట్టపల్లములు సరిపడ మీఁద నీడ్చెడుపలక

ఫెళ్లు. దే. పెళపెళ

పెళ్లెము. దే. మద్యము చేయుటకు అనేక వస్తువులు చేర్చి చేసినపిండి, మేదకము

పే

పేఁట. త. నగరము, శాఖానగరము, పట్టణములోని యొకభాగము

పేఁటు. దే. బీఁటిక

పేఁడ. దే. గోమయము

పేఁడగువ్వ. దే. పారావతవిశేషము

పేఁడపురుగు. దే. పేడయందుండు ఒకదినుసుఱెక్కపురుగు

పేఁడు. దే. దారము పేను [లు

పేక. దే. వస్త్రములనేఁతలయందలిఅడ్డనూ

పేగు. దే. ప్రేగు, ఆంత్రము

పేగుబాఱు. దే. బుడ్డదిగు

పేచకము. స. గుడ్లగూబ, ఏనుఁగుతోఁక

పేచకి. స. ఏనుఁగు [మొదలు

పేచిక. దే. ఒకానొకచెట్టు

పేట. దే. హారములలోనొకసరము, యష్టి

పేట, పేటము, పేటకము } స. పెట్టె

పేటనఁబెట్టు. దే. ప్రయత్నించు

పేటము. దే. పెద్దగంప

పేటాడు. దే. భేదించు

పేటి. దే. నడికట్టు

పేటి. స. పెట్టె

పేటిక. స. పెట్టె, సమూహము

పేటీ. దే. పేటి

పేటు. దే. సరిగ మొదలగువానితో నేసిన పట్టె, పర్వతశిఖరము

పేడి. త. నపుంసకుఁడు

పేడు. దే. సన్నచెక్క

పేడె. త. గడ్డము మీసములేనివాఁడు
పేడెత్తు. దే. విచ్చు, తొలఁగు
పేణీ. త. భక్ష్యవిశేషము
పేద. త. భటుఁడు, పిఱికి, దరిద్రుఁడు, అనుద్ధతుఁడు, అశక్తుఁడు
పేదరాలు. దే. పేదస్త్రీ, దరిద్ర
పేదర్మి. దే. పేదఱిమి
పేదఱికము. దే. దారిద్ర్యము
పేదఱిమి. దే. దారిద్ర్యము, పిఱికితనము
పేదపడు. త. దారిద్ర్యమునుపొందు, దైన్యమునుపొందు
పేను. దే. దారముపేను, తలయందు పట్టెడుజంతువిశేషము, యూకము
పేన్నీళ్లు. దే. పేఁడకలిపిననీళ్లు
పేపర. దే. పక్షివిశేషము, ఒకదినుసుకొంగ
పేము. దే. ప్రేమ, వేత్రలత
పేముబొద్దు. దే. గోడయంచులయందు పేములవలె నేర్పఱచెడుబొద్దు
పేయ. దే. పెయ్య
పేయము. స. నీళ్లు, పాలు, తేట, గంజి, త్రాఁగఁదగినది
పేరంటము, పేరఁటము, పేరంట్రము } దే. వివాహాదిశుభకార్యములందు ముత్తైదువలు బంధువులయిండ్లకు తాంబూలాదులుపుచ్చుకొనుటకై చేనుట
పేరఁటాలికూర. దే. ఒకదినుసుకూరాకు
పేరఁటాలు, పేరంటాలు } దే. పేరంటమునకు వచ్చిన ముత్తైదువ, మృతసువాసిని
పేరడవి. దే. మహారణ్యము
పేరణము. త. పేరణి, నృత్యము
పేరణి. త. నృత్యము, భాండోపరినృత్యము

పేరణి. దే. అంగీ
పేరము. దే. పేరెము
పేరాముదపుఁజెట్టు. దే. పెద్దఆముదపుఁజెట్టు
పేరాముదము. దే. పెద్దఆముదపువిత్తుల తైలము
పేరాముదాలు. దే. పేరాముదపువిత్తులు
పేరిమి. దే గౌరవము, అతిశయము, ప్రేమ
పేరిమికాఁడు. దే. గొప్పవాఁడు, ఘనుఁడు
పేరివము. దే. శైత్యము
పేరీఁదు. దే. ఖర్జూరవృక్షము, పెద్దయీఁతచెట్టు
పేరు. దే. ఘనీభవించు, సాంద్రమగు, అతిశయించు, నామము, కీర్తి, దండ, పెద్ద, అధికము, వ్రేలుచుండుహారము
పేరుంగరము. దే. పేరుచెక్కినఉంగరము, ముద్రిక
పేరుకొను, పేర్కొను } దే. పేరుపెట్టిపిలుచు, పిలుచు, ఉచ్చరించు, పంచించు, స్తుతించు, గడ్డకట్టు
పేరుకోలు. దే. పేరుకొనుట
పేరుగ్రుచ్చు. దే. పేరుపెట్టిపిలుచు, చెప్పు
పేరుచు, పేర్చు } దే. అతిశయించు, విజృంభించు. ఒకటిమీఁదనొకటిపెట్టు
పేరుడు. దే. పేరుట, ఘనీభవించుట
పేరుపెట్టు. దే. నామకరణముచేయు
పేరుపు, పేర్పు } దే. ఒకటిమీఁద నొకటిబెట్టుట కుండపెంకు
పేరెము. దే. గుఱ్ఱపుపరుగు, పరుగు
పేరెమువాఱు. దే. పరుగెత్తు
పేరొజెము. త. మరకతమణివిశేషము
పేరోజము. స. క్షుద్రమణివిశేషము
పేరోదనము. త. పేరొజెము
పేరోలగము. దే. పెద్దసభ

పేరో్కలు. దే. పేరుకోలు
పేర్మి. దే. పేరిమి
పేర్వేర. దే. ప్రతిమనిషియొక్కయు పేరు పెట్టి
పేలపిండి. దే. పేలాలు విసరి చేసినపిండి, సత్తువు
పేలలు. దే. పేలాలు, ప్రేలలు, లాజలు
పేలవము. స. పలుచేనిది, మృదువైనది
పేలా. దే. ఒకదినుసుగిన్నె
పేలిక. దే. చింపిగుడ్డ
పేలు. దే. సెగచేత వేఁగియుబుకు, ప్రేలు
పేలుచు, పేల్చు } దే. పేలఁజేయు
పేవు. దే. పేగు
పేశలము. స. కోయిల, రోఁకలి, నేర్పుగలది, చక్కనిది
పేశి. స. గ్రుడ్డు, కత్తియొఱ, మాంసపుముద్ద, మొగ్గ, పండ్లతోలు
పేశీకోశము. స. అండము, గ్రుడ్డు
పేషణము. స. నూఱుట
పేషణి. స. నూఱెడుఱాయి, సన్నెకల్లు
పేసెము. త. ఫలాదులయందుండు గుంజు, బేసము

పై

పై, పయి } దే. మీఁదు, ఉపరిభాగము
పైఁట, పయిఁట } త. పయఁట
పైఁడి, పయిఁడి } దే. బంగారు, ధనము
పైఁడికంటి, పయిఁడికంటి } దే. పక్షివిశేషము
పైఁడిచూలాలు, పయిఁడిచూలాలు } దే. భూమి, వసుగర్భ
పైఁడితామర, పయిఁడితామర } దే. మెట్టతామర
పైఁడినెలఁత, పయిఁడినెలఁత } దే. లక్ష్మి
పైఁడిప్రత్తి, పయిఁడిప్రత్తి } దే. కార్పాసభేదము
పైఁడిముడుచే, పయిఁడిముడుచే } దే. నిశ్చితార్థము చేయు
పైఁడిముడుపు, పయిఁడిముడుపు } దే. నిశ్చితార్థము, వివాహమునకు ప్రధానము చేయుట
పైఁడిఱేఁడు, పయిఁడిఱేఁడు } దే. కుబేరుఁడు, ధనాధిపతి
పైకము, పయికము } దే. రెండుకాసుల నాణెము, ధనము సమూహము
పైకము. స. పికములసమూహము
పైకూటమి, పయికూటమి } దే. ఉపరిసురతము
పైకొను, పయికొను } దే. మీఱు, కవియు, యత్నించు, కలుగు
పైకొలుపు, పయికొలుపు } దే. పయికొనఁజేయు
పైజోఱు, పయిజోఱు } దే. ముచ్చె
పైజోఱుమట్ట, పయిజోఱుమట్ట } దే. మత్స్యవిశేషము
పైర. స. ఆఁడువారిపయిఁట
పైరరము. స. పిరరమునందు వండఁబడిన పిండివంట [నది
పైతామహము. స. పితామహసంబంధమై

పైతృకము. స. పితృసంబంధమైనది, పితృ శ్రాద్ధము

పైతృష్వసేయుఁడు / పైతృష్వస్రీయుఁడు } స. మేనత్తకొడుకు

పైత్తము. స. పిత్తమువలనఁ గలిగినవ్యాధి

పైత్యము. స. పిత్తము, పిచ్చి

పైత్రము. స. పితృసంబంధమైనది

పైద / పయిద } దే. పిల్లకాయ

పైదలి / పయిదలి } దే. ఆఁడుది

పైనము / పయినము } త. పయనము

పైపడు / పయిపడు } దే. మీఱు, పయికొను, కవియు

పైపాటు / పయిపాటు } దే. పైపడుట

పైపైగ / పయిపయిగ } దే. సులభముగా

పైర / పయిర } దే. పయిర

పైరు / పయిరు } దే. సస్యము

పైరులయెకిమీఁడు / పయిరులయెకిమీఁడు } దే. చంద్రుఁడు

పైశాచము. స. ఒకవిధమగు వివాహము, పిశాచసంబంధమైనది

పైశున్యము. స. కొండెకానితనము, దుర్మార్గము

పైష్టికము. స. అట్టు, ఒకవిధమగు కల్లు

పైసరము / పయిసరము } దే. రతి, గాఢరతి

పొ

పొన్. దే. వృత్తియందుపొన్ను శబ్దమునకు లుప్తశేషము, పొంబట్టు

పొంకణము. దే. పొంకనము, సంచి

పొంకపడు. దే. పొందికపడు

పొంకపఱచు. దే. పొంకపడఁజేయు

పొంకము. దే. పొందిక, సౌందర్యము

పొంకాయింపు. దే. పొందిక, అందము

పొంకించు. దే. పొంకపఱచు

పొంగటినెల. దే. మార్గశీర్షమాసము

పొంగటిపండుగ. దే. మకరసంక్రాంతి

పొంగట్టు. దే. మేరుపర్వతము, హేమాద్రి

పొంగరము. దే. ఒకదినుసుపిండివంట

పొంగలి. దే. పాలుచేర్చి పొంగించినట్టి యన్నము, పులగము

పొంగలించు. దే. నిక్కు

పొంగారు. దే. ఉబుకు, సంతోషించు, అతిశయించు, నిక్కు, నిండారు

పొంగించు. దే. సంతోషపఱచు, జలాదికమును కాచు

పొంగిలి. దే. పశులయాహారము

పొంగు. దే. ఉల్బణమగు, సంతోషించు, గర్వించు, ఉల్బణము, సంతోషము, గర్వము, ఉడుకు, ఒకవ్యాధి

పొంగునీళ్లు. దే. అన్నము పూర్ణపచనము కాకమునుపు తీసిననీళ్లు, చిట్టుడుకునీళ్లు

పొంగుప్రాలు. దే. ధాన్యవిశేషము

పొంచిక. దే. పొంచు, పొంచుట

పొంచు. దే. ఏదేని నుద్దేశించి మఱుఁగుపడి కనిపెట్టియుండు

పొంజె. దే. పోజె, నారమొదలగువాని నలుసులుపోవ సన్నముగాఁదీయు;చీల్చు

పొంటె. దే. నిమిత్తము, కొఱకు

పొంత. త. సమీపము, తీరము

పొంతకడవ. క. పొయ్యివద్దనుంచు నీళ్ల కుండ

పొంతకత్తె. దే. కుంటెనకత్తె

పొంతనము. దే. గ్రహమైత్రి

పొంతము. దే. పొందు, స్నేహము

పొందామర. దే. బంగారపుఁ గమలము

పొందిక. దే. పొంకము, చేరిక, కలయిక

పొందు. దే. స్నేహము, పొందిక, ప్రాప్తి, కలయు, ప్రాపించు, సంధి, అభేదము, ఆనుకూల్యము, స్నేహితుఁడు, అనుభవించు, కన్నువాలు

పొందుకాఁడు. దే. స్నేహితుఁడు

పొందుకొను. దే. నెలకొను

పొందుపడు. దే. సరిపడు, అనుకూలించు

పొందుపాటు. దే. సరిపడుట, అనుకూలించుట

పొంపిరి. దే. సాంద్రత, సాంద్రము

పొంపిరివోవు. దే. అతిశయించు, వర్ధిల్లు, వ్యాపించు, పుట్టు, సంతోషించు, ప్రసిద్ధికెక్కు

పొంపు. దే. మెడవెనుకటిభాగము, ఒప్పు

పొంపెసలారు. దే. ఒప్పగు

పొంబనఁటులు. దే. బంగారు అరఁటిచెట్లు

పొకారు. దే. నాశమగు, పోకారు

పొకారుచు. దే. పొకారఁజేయు, నాశము చేయు, పోకారుచు

పొకాలు. దే. వెడలు, పోవు

పొక్కలి. దే. ఎత్తుడుపొయ్యి, మూఁడు రాళ్లపెట్టిన పొయ్యి

పొక్కి. దే. గుఱుతు, ఉపాయము [ము

పొక్కిలి. దే. బొడ్డు, గుంట, అక్షరావయవ

పొక్కిలిచూలి. దే. బ్రహ్మ

పొక్కు. దే. దుఃఖించు, బొబ్బలేచు, ఉలుకు, దుఃఖము, బొబ్బ, ఎండిలేచిన పెల్ల, జనశ్రుతివిశేషము

పొక్కుడు. దే. ఎండిలేచినపెల్ల, పొక్కునేత్రము

పొగ. దే. ధూమము [నేత్రము

పొగకన్ను. దే. అగ్నిజనించినశివుని ఫాల

పొగకట్టు. దే. ఇంటిపైకప్పుసందులయందు పొగచేత చుట్టఁబడి కట్టువలెఁ గనఁబడెడు ఎండ

పొగగూఁడు. దే. వంటయింటి కప్పునందు పొగపోవుట కేర్పఱచినసందు

పొగచు. దే. పొగయించు, సాతాళించు

పొగచుట్ట. దే. పొగాకుచుట్ట

పొగచూరు. దే. పొగపట్టు

పొగచెట్టు. దే. పొగాకుచెట్టు, ధూమ్రపత్రిక

పొగడ. త. వకుళవృక్షము

పొగడిక. దే. స్తోత్రము

పొగడికోలు. దే. పొగడికొనుట

పొగడిత. దే. స్తుతి, కీర్తి

పొగడు. దే. స్తుతించు, స్తుతి

పొగడ్త. దే. స్తుతించుట, స్తుతి, కీర్తి

పొగడ్తపడు. దే. స్తుతింపఁబడు

పొగపు. దే. సాతాళించు, తిరుగఁబోత

పొగబాణము. గ్రా. ఒకదినుసు బాణపుసంచు

పొగయు. దే. పొగగలదియగు, కుములు

పొగరు. దే. గర్వము, దర్పము, తీక్ష్ణగంధము, దైర్ఘ్యము

పొగరుఁబోతు. దే. గర్వశీలుఁడు

పొగాకు. దే. ధూమ్రపత్త్రము

పొగులు. దే. పరితపించు, కుములు

పొచ్చెము. దే. న్యూనత, న్యూనము, కపటము, మోసము

పొట. త. దొప్ప

పొటకరించు. దే. అతిశయించు, వర్ధిల్లు, అంకురించు, పైకుబుకు

పొటకఱ } దే. పొట్టకఱ్ఱ
పొటకఱ్ఱ }

పొటపొట. దే. రాలుట మొదలగు వానియందగు ధ్వన్యనుకరణము

పొటమరించు } దే. బొబ్బలోనగునది లేచు,
పొటమరిల్లు } చిగురులోనగునదిపుట్టు

పొటము. దే. పుట్టు, పొడము

పొటము. త. నాసాపుటము

పొటి. త. పొట్టి

పొటిపొటి. త. అల్పము

పొటుకు. దే. ప్రొద్దుపొడుచుటయందును క్రుంకుటయందును చినుకులు పడుటయందును కలుగు ధ్వన్యనుకరణము

పొటుక్కు. దే. పొటుకు

పొటేలు. దే. పొట్టేలు

పొట్ట. దే. కడుపు, వరిపొట్ట

పొట్టకఱ } దే. బయటికిరాక లోపలబలసి
పొట్టకఱ్ఱ } యుండు ఎన్ను, కలమగర్భము

పొట్టకఱుకు. దే. ఎన్నుపొట్టకట్టుపరువము

పొట్టపట్టెడ. దే. టంగువాఱు

పొట్టపెంజెర. దే. ఒకవిధమగు పెంజెర

పొట్టము. దే. గోఁచి, కౌపీనము

పొట్టకూటివాఁడు. దే. కడుపుకూటికిఁ బని చేయువాఁడు

పొట్టకూడు. దే. జీతమునకు మాఱుగాఁ పొట్టకు పెట్టెడియన్నము, కడుపుకూడు

పొట్టక్రొవ్వు. దే. ఆహారమువలనఁ గలిగిన మదము

పొట్టపోసికొను. దే. మానావమానములెంచక కడుపునిండించుకొను

పొట్టవాఁడు. దే. బొజ్జకడుపువాఁడు

పొట్టి. త. వామనుఁడు, వామనము [ణము

పొట్టింపుచీరణము. దే. ఒకదినుసు చిన్నచీర

పొట్టికాఁకర. త. పొట్టికాయలుగలకాఁకర

పొట్టిపిట్ట. త. పక్షివిశేషము

పొట్టియ. దే. తేలు [తోలు

పొట్టు. దే. ఊమక, కాయధాన్యముమీఁది

పొట్టుఁబొరలగు. దే. పీడితమగు

పొట్టెలు } దే. గొఱ్ఱెపోతు
పొట్టేలు }

పొట్రేను. దే. ఒకదినుసుచెట్టు

పొట్ల. త. ఒకానొకటీఁగ, పటోలిక

పొట్లపూరిక్క. త. పుష్యమీనక్షత్రము

పొట్లపూరిక్కనెల. దే. పుష్యమాసము

పొట్లము. త. చూర్ణాదులను ఆకులు మొదలగు వానియందుంచి మడిచినది, గుంపు,

పొట్లు. దే. పాఁచికట్టు, పొట్లిపోవు [సేన

పొడ. దే. రూపు, చూపు, మచ్చ

పొడక. దే. పొణక

పొడకట్టు. దే. కనఁబడు, ప్రత్యక్షమగు

పొడగను } దే. చూచు
పొడగాంచు }

పొడగానుపు } దే. పొడగనుట, దర్శనము
పొడగాన్పు }

పొడచూచు. దే. పొడగాంచు
పొడచూపు. దే. కనఁబడు, ప్రత్యక్షమగు
పొడతెంచు. దే. ఉదయించు, పుట్టు
పొడదామర. దే. మండలాకారకుష్ఠము, ఒకదినుసుపచ్చాకు
పొడనీడ. దే. సందులగుండ తోఁచి పొడ పొడగా నేర్పడునీడ
పొడపత్రి. దే. ఒకానొకచెట్టు
పొడము. దే. పుట్టు, జనించు
పొడయెండ. దే. సందులగుండతోఁచిపొడ పొడగానేర్పడు ఎండ
పొడలమెకము. దే. దుప్పి
పొడవ. దే. తెప్ప
పొడవడఁగు. దే. చెడు, చచ్చు
పొడవడఁచు. దే. చెఱచు, చంపు
పొడవడు. దే. కనఁబడు
పొడవు. దే. రూపు
పొడవుసూపు. దే. ప్రత్యక్షమగు, కనఁబడు
పొడసుత్తె. దే. చిన్నసుత్తె
పొడి. దే. చూర్ణము, ఎండినది
పొడిగొట్టు. దే. చేనియందలి చెట్లుకొట్టు
పొడిచీఁకటి. దే. మసకమసకనిచీఁకటి, అవతమసము
పొడిసేయు. దే. చూర్ణముచేయు
పొడుగు. దే. ఉన్నతమగు, వర్ధిల్లు, మీఁదు, ఉన్నతి, ఎత్తు, ఉన్నతము, ఉత్కృష్టము
పొడుగుమడుఁగు. దే. ఆకాశగంగ
పొడుచు. దే. పోట్లాడు, ఉదయించు, పిడికిలి మొదలగువానితో కొట్టు, బల్లెము మొదలగువానితో గ్రుచ్చు, కొమ్ములు మొదలగువానితో కుమ్ము, కుట్టు, యుద్ధముచేయు, ఆనపెట్టు, వ్రేయు [పోటు
పొడుపు. దే. పొడుచుట, ఉదయము
పొడుపుఁగొండ. దే. ఉదయాద్రి
పొడుము. దే. పూడి, చూర్ణము
పొడువ } దే. దుర్జనుఁడు
పొడువఁడు }
పొడువు. దే. ఉన్నతి, ఎత్తు, మీఁదు, ఉన్నతము, ఉత్కృష్టము
పొడ్డు. దే. పొడము
పొణక. దే. ఈఁతబ్రద్దలులోనగువానితో నల్లినబొట్ట
పొణకుకట్టు. దే. తేలికైనయొకదినుసుకట్టు
పొతక. దే. పొత్తర, త్రాటితోఁ గట్టిన యాకులు మొదలగువానికట్ట
పొతము. త. పొట్లము, గుంపు
పొతుకు. దే. ధాన్యపురాశిచుట్టుగీఁచెడుగిఱి
పొత్తము. త. పుస్తకము, కావ్యము, గ్రంథము
పొత్తర. దే. ఆకులు మొదలగువానికట్ట, పొట్లము
పొత్తరము. త. నూఱెడుగుండ్రాయి
పొత్తరముల్లు. దే. ఒకదినుసుపచ్చిక
పొత్తి. త. మెత్తని సన్నని పాఁతవస్త్రము, చెట్టుమీఁదినార, పోఁక పూగుత్తిమీఁది పట్ట, కొబ్బరిగెలను పోఁకగెలనుపొదిగి యుండునది, విశల్యయనుచెట్టు
పొత్తిక. త. మెత్తనిసన్నని చిన్నవస్త్రము
పొత్తికడుపు. త. క్రీఁగడుపు, వస్తి
పొత్తిగడ్డ. త. పొత్తి, విశల్యయనువృక్షము
పొత్తిచీర. త. నారచీర
పొత్తిదామర. త. ముడుఁగుఁ దామర, నమస్కారి

పొత్తినూలికాయ. దే. పొత్తినూలిగూఁడు

పొత్తినూలు. దే. పట్టుపురుగునేసెడు పట్టునూలు

పొత్తియ. దే. బాలకాచ్ఛాదనవస్త్రము, పొత్తిక

పొత్తిలి. దే. పొత్తిగుడ్డ

పొత్తు. దే. స్నేహము, సంగతి, అవిభక్తత, ఉమ్మడి, స్నేహితము, సహభోజనము, సంతతము

పొత్తుకత్తె. దే. స్నేహితురాలు

పొత్తుకాఁడు. దే. స్నేహితుఁడు

పొత్తుగుడుచు. దే. పనికివచ్చు, కూడభోజనముచేయు

పొత్తుగుడుపు. దే. సహభోజనము, సజగ్ధి

పొత్తుటాలు. దే. భోగముది

పొత్తువు. త. సరస్వతి

పొత్తుసేయు. దే. స్నేహముచేయు

పొత్తెము. దే. గరిడీసాలయందు క్రిందపఱచెడియెఱ్ఱమన్ను

పొత్ర. దే. పొత్తర

పొత్రము. త. పొత్తరము

పొద. దే. ఒకటితోనొకటి పెనఁగొన్న చిన్నమొక్కలగుంపు

పొదక. దే. పెద్దగొంతు

పొదఁడు. దే. పొట్టివాఁడు

పొదరించు. దే. పూచునట్లుచేయు

పొదరిండ్లచుక్క. దే. పునర్వసునక్షత్రము

పొదరిల్లు
పొదరుటిల్లు } దే. ఇంటివలెనుండు పొద

పొదరు. దే. పొద

పొదలాడు. దే. పొదలు, వర్ధిల్లు

పొదలించు. దే. పూనుకొను

పొదలిక. దే. పెంపు, వర్ధనము

పొదలు. దే. వర్ధిల్లు, పెరుఁగు

పొదలుకొను. దే. పెరుఁగు, బలియు

పొదవెట్టు. దే. ఆరోపించు, సూచించు

పొది. దే. పొదుగు, భారము, అమ్ములపొది, సమూహము, మంగలవానిఅడపము

పొదికట్టు. దే. వాకిటిముందఱి పంచెపాళ

పొదిగిలి. దే. ప్రక్కకుసందిటికినినడిమిభాగము, తలవాకిటిప్రక్క

పొదిగొను. దే. గుంపుగూడు, పరివేష్టించు

పొదిటి. దే. పొదడు, పొట్టి

పొదుఁగు. దే. ఆవులోనగువానికి పాలుండెడుచోటు

పొదుఁగుచేయు. దే. పెద్దపొదుఁగు గలదియగు

పొదుక. దే. పొది, భారము, పొట్లము

పొదుగు. దే. క్రమ్ము, రత్నములనుచెక్కు, కప్పు, పక్షులు గ్రుడ్లను ఱెక్కలతో కప్పు, పొత్తిగుడ్డ

పొదుగుడు. దే. కప్పుడు

పొదుపు. దే. వృద్ధి, మితవ్యయము

పొదురు. దే. పూచు, పుష్పించు

పొదువు. దే. కవియు, క్రమ్ము, రత్నములు మొదలగునవిచెక్కు, కప్పు, పక్షులు గ్రుడ్లను ఱెక్కలతోకప్పు, కప్పుడు

పొద్దు. త. ప్రొద్దు

పొన. దే. దృగ్గోచరమైనది

పొన. త. పొన్నచెట్టు

పొనపొన. దే. చూచాయగా

పొనము. దే. పైమినుకు, పైమిసిమి

పొనరారు. దే. ఒప్పు

పొనరు. దే. అగు, పొసఁగు,పొందిక, ఇంపు

పొనరుచు } దే. కావించు, పొసఁగించు,
పొనర్చు } కల్పించు

పొనరువడు. దే. పొందువడు

పొనలు. దే. దగదగమండు

పొనిక దే. ముంజిగడ్డి

పొనుఁగు. దే. పొట్టి, తృణవిశేషము, నిస్తేజము

పొనుఁగుచేఁప. దే. మత్స్యవిశేషము

పొనుఁగువడు. దే. నిస్తేజమగు, నశించు, శూన్యమగు

పొనుఁగువఱచు. దే. పొనుఁగువడఁజేయు

పొనువడు. దే. కాంతిహీనమగు, వ్యర్థమగు, ఉడుగు

పొనుపు } దే. పరాక్రమము
పొంపు }

పొన్న. దే. దృగ్గోచరమైనది

పొన్న. త. పొన్నచెట్టు

పొన్నంగి. దే. పక్షివిశేషము

పొన్నగంటి. దే. ఒకదినుసుకూరాకు, మత్స్యాక్షి

పొన్నట్టు. దే. అబక, చేట్టువము

పొన్నరి } దే. మనోజ్ఞము
పొన్నారి }

పొన్నాడ. దే. ఒకదినుసుచిఱుతపులి

పొన్ను. దే. బంగారు, రోఁకలిమొదలగు వాని మొనను వేసెడు లోహవలయము

పొన్పడు. దే. పొనువడు

పొప్పు. దే. బొప్పు, వెట్టిపొప్పు,మూఢుఁడు

పొమ్ము. దే. నిశ్చయమును తెలుపునది

పొయి } దే. ప్రొయ్యి
పొయ్యి }

పొర. దే. ఉల్లిపొరమొదలగు నావరణవిశేషము, నేత్రరోగవిశేషము, మడత, కపటము, ప్రమాదము, పాముకుబుసము

పొరఁటు. దే. కూరాకు నీళ్లిగురపొర్లించి వండు [కట్ట

పొరక. దే. గడ్డిపోఁచ, ఈనపుడక, చీఁపురు

పొరకచేఁప. దే. మత్స్యవిశేషము

పొరకటి. దే. వాకిటిచేరువగోడ

పొరకసుడి. దే. ఎద్దులు మొదలగువాని మీఁది తప్పుసుడి

పొరచి. దే. చేబదులుగా అడిగి తెచ్చుకొన్నధనాదికము

పొరట. త. పుస్తకపుపత్త్రముయొక్క ఒక్క ప్రక్క

పొరదారి. దే. తప్పుత్రోవ

పొరపడు. దే. ప్రమాదపడు

పొరపాటు. దే. పొరపడుట, ప్రమాదము

పొరపు. దే. భేదము, భిన్నము

పొరపొచ్చెము. దే. కపటకల్మషములు

పొరపోవు. దే. పొరదారినెక్కు, పొరపాటుపడు

పొరయు. దే. కలుగు, పొంచు, పొందు

పొరలఁబడు. దే. పొరలు

పొరలాట. దే. పొరలాడుట

పొరలాడు. దే. పొర్లు

పొరలిక. దే. పొరలుట, లురనము

పొరలు. దే. పొర్లు, ప్రవర్తిల్లు, పొరలిక

పొరలుచు } దే. పొరలించు
పొరల్చు }

పొరలుదండము. దే. పొరలుచు పెట్టెడు దండము

పొరలువెట్టు. దే. పొరలు

పొరి } త. అత్యంతము, దృఢముగా, క్రమముగా, మాటికి
పొలి }

పొరిగొను. దే. చంపు, నాశముచేయు

పొరిచూపు. దే. ఉగ్రదృష్టి, భేదదృష్టి

పొరిమారుచు / పొరిమార్చు } దే. చెంపు

పొరిమాలు. దే. చెచ్చు

పొరిమాలుచు / పొరిమాల్చు } దే. పొరిమాలఁజేయు

పొరివుచ్చు. దే. చెంపు

పొరివోవు. దే. చెచ్చు

పొరుగు / పొరువు / పొర్గు } దే. ప్రక్క, ఇరుగునకుప్రక్క, సమీపము

పొర్లాడు. దే. పొరలాడు

పొర్లిక. దే. పొరలిక

పొర్లు. దే. పొర్లాడు, పశుసురతము

పొర్లుకట్ట. దే. వెల్లువపొరలిరాకుండ అడ్డముగా వేసెడుకట్ట

పొర్లుగాడి. దే. క్రోష్టుపుచ్ఛికవృక్షము

పొఱడు. దే. గూను

పొఱడువోవు. దే. గూనుపడు

పొఱయు. దే. పొరయు, పొందు

పొఱివుచ్చు. దే. కలఁగు

పొల. దే. అల్ల, అదిగో

పొల. త. మాంసము, మాంసపుదుర్గంధము, చేఁపమీఁది పొట్టు

పొలఁకు. దే. తృణశ్రేణివృక్షము

పొలఁతి / పొలఁతుక } దే. ఆఁడుది

పొలకట్టు. దే. దున్నినపొలము

పొలకు. దే. కట్వాంగఫలము

పొలకువ. దే. జాడ, పోఁబడి

పొలదిండి. దే. రాక్షసుఁడు

పొలపము. దే. వ్యాపనము, వాసన, ప్రకాశము

పొలపరి. దే. జాడతెలిసినవాఁడు

పొలపొల. దే. పొక్కుటయందగు ననుకరణము

పొలమరి. దే. పొలముకాఁపు, జాడ తెలిసిన వాఁడు

పొలమారు. దే. ప్రమాదపడు

పొలమార్చు. దే. పొలమారఁజేయు

పొలము. దే. పైరుపెట్టునేల, వరిపైరుపెట్టునేల, పశువులు మేయుబీడు, ప్రదేశము, అడవి, ఊరు, జాడ, విధము

పొలముపాటు. దే. పైరుపెట్టుట

పొలయలుక. దే. ప్రణయకోపము

పొలయించు. దే. వ్యాపింపఁజేయు

పొలయిక. దే. సంచారము, వ్యాపనము

పొలయు. దే. సంచరించు, వ్యాపించు,సమీపించు, ప్రవేశించు

పొలస. దే. మత్స్యవిశేషము

పొలసాడు. దే. సంచరించు

పొలసు. త. మాంసము, చేఁపమీఁదిపొట్టు, శల్కము, మాంసపుదుర్గంధము

పొలసుదిండి. దే. పొలదిండి, క్రవ్యాదుఁడు

పొలసు మేఁతరి / పొలసు మేపరి } దే. రాక్షసుఁడు

పొలి. దే. లాభము, నష్టి

పొలి. త. బలి

పొలికలను. దే. యుద్ధభూమి

పొలిగలుగు. దే. లాభముకలుగు

పొలిమేర. త. గ్రామద్వయమధ్య సీమ, ఎల్ల

పొలియిక. దే. నాశము, మరణము

పాలియించు. దే. చేంపు

పాలియు. దే. చెడు, చేచ్చు

పాలివుచ్చు. దే. పాలివోవఁజేయు, చేంపు

పాలివెట్టు. దే. గుడికేర్పఱచినస్థితి

పాలివోవు. దే. చేచ్చు, చెడు, వ్యర్థమగు, భంగపడు, ఊడుగు

పాలుచు / పాల్చు } దే. ప్రత్యక్షమగు, కనఁబడు, ఒప్పు, స్థిరమగు

పాలునోరు. దే. వంకరనోరు

పాలుపారు / పాల్పారు } దే. ఒప్పారు, ప్రకాశించు

పాలుపు / పాల్పు } దే. ఒప్పు, విధము, స్థిరము, విలాసము, జోడ, వైఖరి

పాలువ. దే. పాడువ, తులువ, దుష్టుఁడు

పాలువడు. దే. క్షయించు, తఱుఁగు

పాల్తి. దే. పాలఁతి

పాల్తుక. దే. పాలఁతుక

పొల్ల. త. బొత్తిగా గింజెపట్టనిధాన్యము, వ్యర్థము, వ్యర్థుఁడు, త్రోపుడైనది

పొల్లవడు. త. వ్యర్థమగు, క్షయించు

పొల్లవుచ్చు. దే. పొల్లవోవఁజేయు, వృథాచేయు

పొల్లవోవు. దే. పొల్లవడు

పొల్లు. త. బొత్తిగా గింజెపట్టనిధాన్యము, నిరర్థకశబ్దము, వ్యర్థము

పొల్లుఁదనము. త. అపౌరుషము

పొల్లువడు. త. క్షయించు, వ్యర్థమగు

పావ. దే. పాగ

పావడ. త. పాగడ

పావడు. దే. పాగడు

పావయు. దే. పాగయు

పావరు. దే. పాగరు

పావులు. దే. పాగులు

పాసఁగు. దే. అనుకూలించు, ఒప్పు, లభించు, చేకూఁబడు, పొందుపడు

పాసఁగుడు. దే. అనుకూల్యము, ప్రాప్తి

పాసపాస. దే. త్వరితముగా

పాసరాకు. దే. దగ్గుకై వాసనచూచు ఒకానొక ఆకు

పో

పో. దే. నిశ్చయమును అనాదరమును తెలుపును, పొమ్ము

పోఁక. త. క్రముకఫలము, క్రముకవృక్షము

పోఁకగంజి. త. కాఁచు

పోఁకపేరు. దే. భక్ష్యవిశేషము

పోఁకబంతిపువ్వు. త. ఒకానొకపుష్పము

పోఁకముడి. దే. నీవీబంధము, కామినీకటివసనబంధనగ్రంథి

పోఁకు. దే. మంచుకవిసినగడ్డి

పోఁకొత్తు. దే. అడకొత్తు

పోఁగు. దే. తంతువు, పోఁగుఁద్రాడు

పోఁగుఁద్రాడు. దే. వేఁటాడుచోట చుట్టిరా నేర్పఱచెడుత్రాడు

పోఁగుపోఁత. దే. పోఁగుపోయుట

పోఁగుపోయు. దే. సంతనకై తిన్నఁగా పోఁగుపాఱించు కట్టు

పోఁగులు. దే. పురుషకర్ణాభరణము

పోఁగువాఱు. దే. ఆవరించుకొను

పోఁగొట్టు. దే. పోకడపెట్టు

పోఁచి / పోఁచీ } దే. మనికట్టుమీఁదిచోటు

పోఁచీలు. దే. స్త్రీహస్తాభరణవిశేషము

పోఁచే. దే. గడ్డిలోనగువానిపరక

పోఁజే / ప్రోఁజే } దే. నారలోనగువాని నలుసులు పోవునట్లు సన్నముగాఁదీయు

పోఁడి. దే. ఒప్పు, ఒప్పిదము [విధము

పోఁడిమి. దే. ఒప్పు, సంపద, సౌఖ్యము,

పోఁత. దే. పోయుట

పోఁపు. దే. పోఁకుగడ్డి

పోక. దే. గమనము, పోవుట

బటారము. త. గొప్ప
బటువు.దే. గుండ్రన, గుండ్రనియుంగరము, బటువుబిళ్ల, గుండ్రనిది
బటువు. త. దృఢము
బటువుఁగైదువు. దే. చక్రాయుధము
బటువుబిల్ల. దే. బిల్లతలగడ
బట్ట. దే. పశువులదేహముమీఁది తెలుపు లోనగువానిచాలు, వెండ్రుకలూడినది
బట్ట. త. వస్త్రము
బట్టకడిమి. దే. ధూళికదంబవృక్షము
బట్టగుత్తు. త. సిగ్గుమాలినవాఁడు, నిర్లజ్జుఁడు, ఇంద్రలుప్తుఁడు
బట్టకలవాఁడు. దే. బట్టతలగలవాఁడు.
బట్టబయలు. త. మిక్కిలి బయలు
బట్టమేఁక. దే. పక్షివిశేషము
బట్టి. దే. వాగ్ధోరణి, ఆవము
బట్టికాఁడు. దే. చిలుక, గోరువంక
బట్టినగోల. దే. ఎడ్లమీఁదగోనెలెత్తివేసెడు కఱ్ఱ, ఎత్తనగోల
బట్టు. త. బట్టువాఁడు, వంది.

బట్టె. దే. కాలువ
బట్లె. దే. ఒకదినుసుమూఁకుడు
బడ. దే. పెద్ద, మిక్కిలి
బడగొండ. దే. కొండవలె పెద్దఆకారము గలిగి నీళ్లుగలిగిన మేఘము
బడప. దే. ఆపద
బడబ. స. ఆఁడుగుఱ్ఱము, బ్రాహ్మణస్త్రీ, తార్చునట్టిమూఁడుది [ణము
బడబడ. దే. పాఱుటయందగు ధ్వన్యనుకర
బడబానలము. స. బడబాగ్ని
బడలించు. దే. బడలునట్లుచేయు
బడలిక. దే. అలయిక, శ్రమము
బడలు. దే. శ్రమపడు, శ్రమము
బడలుపడు } దే. బడలు, శ్రమపడు
బడల్పడు }
బడవా. త. తార్చునది, తార్చువాఁడు, దుర్మార్గుఁడు
బడి. దే. ఒకానొకప్రత్యయము, పాఠశాల, దిట్టము, క్రమము, వెంబడి, స్వల్పము.
బడికోడి. దే. కోడిబడి, ఒకవిధమగుభక్ష్యము
బడికోలు. దే. పోలిక
బడిచేయు. దే. దిట్టముచేయు
బడిత. దే. ఇనుపకట్లగుదియ, దుడ్డుకఱ్ఱ
బడితపాఠము. గ్రా. చేదివినపాఠము.
బడిద్రిప్పు. దే. బడియు, దృష్టిఁదీయు
బడిపనులు. దే. కొలువుడుపనులు
బడిపెద్ద. దే. ఉపాధ్యాయులకు సహాయత్వమును చేయఁగలముఖ్యవిద్యార్థి
బడిమి. దే. బడియుంట, చక్రాకారభ్రమణము, భూతబలి.

బడియ. దే. చిన్నదుడ్డుకఱ్ఱ [దీయు
బడియు. దే. దృష్టిదోషపరిహారార్థము దిగఁ
బడిలి. దే. రంధ్రము [పన్ను
బడివారడి. దే. ప్రతిమనుష్యునకు వేసెడు
బడిశము. స. చేఁపలను బట్టెడుగాలము
బడిసి. దే. రక్ష
బడిసివాటు. దే. దిగఁదీసివేయుట
బడుగు
బడుపు } దే. శవము,కృశము, అశక్తుఁడు
బడువ. దే. బాడువ, పల్లపునేల
బడె. దే. బడియ
బడ్డు. దే. మగగుఱి
బణ్ణము. త. క్రొత్త యిత్తడిపాత్రముల సమూహము
బతము. త. వ్రతము
బతిసీ. దే. ఒకదినుసుపట్టువస్త్రము
బతిమాలిక. దే. బతిమాలుట
బతిమాలు. దే. దైన్యముతో వేఁడుకొను
బతిమాలుచు. దే. బతిమాలఁజేయు
బత్తడిక
బత్తళి
బత్తళిక } దే. అమ్ములపొది
బత్తి. త. భక్తి
బత్తుఁడు. దే. కమసాలెవారిబట్టపుఁబేరు
బత్తుఁడు. త. భక్తుఁడు [వ్యము
బత్తెము. త. భోజనమునకై యిచ్చెడుద్ర
బదనిక. త. చెట్టుమీఁదమొలచునట్టి ఓషధి విశేషము. వృక్షరుహ
బదర. దే. పగులు
బదర. స. ప్రత్తిచెట్టు, పాఁచితీఁగ.
బదరము. స. రేఁగుపండు, ప్రత్తికాయ, ప్రత్తిచెట్టు, ప్రత్తిజేడ
బదరి. స. రేఁగుచెట్టు, గంగరేఁగుచెట్టు,
బదరికము. దే. పెట్టె [ప్రత్తిచెట్టు
బదులు. దే. మాఱు, అప్పు
బద్ద. త. కాయయొక్క ఖండము, వెదురు లోనగువానిఖండము, చీలిక, కాయ ధాన్యములపప్పు, పలుచేనది, బ్రద్ద
బద్దకము. త. పాలుమాలిక
బద్దకించు. త. పాలుమాలు
బద్దకుఁడు. త. సోమరి
బద్దపరి. దే. పేములతో నల్లినకేడెము
బద్దించు. దే. కొలిచినది తిరుగకొలుచు
బద్దింపు. దే. అంచెనా
బద్దు
బద్దుర } దే. అసత్యవచనము
బద్దె. త. వస్త్రముమొదలు, అపరకర్మము చేయునపుడు జందెమువలె వేసికొనెడు వస్త్రఖండము
బద్ర. త. సోగటాలయాటలోపండ్రెండు
బద్రము. త. పదిలము
బధిరము. స. చెవుడు
బధిరితము. స. బధిరముగాఁ జేయఁబడినది
బధిరుఁడు. స. చెవిటివాఁడు [చూచువాఁడు
బద్ధనేత్రుఁడు. స. దేనినైన దృష్టిసారించి
బద్ధము. స. కట్టఁబడినది
బద్ధవైరము. స. మనస్సులో నాటియున్న విశేషమగుపగ
బద్ధుఁడు. స. కట్టఁబడినవాఁడు
బధ్యము. స. నీళ్లురాకుండకట్టినకట్ట
బధ్యుఁడు. స. చావఁదగినవాఁడు
బన్నపడు. త. భంగమునొందు
బన్నము. త. అవమానము, ఆపద

బన్నసరము } త. హారవిశేషము
బన్నసరి

బభ్రువు. స. కపిలగోవు, విష్ణువు, శివుఁడు, అగ్ని, పచ్చనిది, బట్టతలవాఁడు, పింగళవర్ణము, ముంగిస

బమ, త. భ్రమ, భ్రాంతి

బమ్మ. త. బ్రహ్మ

బమ్మరించు } త. భ్రమించు, తిరుగు
బమ్మరిల్లు

బమ్మాసారి. త. బ్రహ్మచారి

బమ్మెర. త. భ్రాంతి

బమ్మెరపోక. దే. భ్రమపడుట

బమ్మెరపోవు. దే. భ్రమపడు

బయకాఁడు. దే. గాయకుఁడు.

బయకారము. దే. యౌవనమందు బయలుపడు శృంగారచేష్ట

బయకారి. దే. విలాసవతి

బయలు. త. బహిః ప్రదేశము, చెట్టుచేమ లేనిచోటు, ఆకాశము, శూన్యము, బహిరంగము, బయలు

బయలుదామర. త. మెట్టదామర

బయలుదేఱు. దే. బయలువెడలు

బయలుపడు } త. ప్రకాశితమగు
బయల్పడు

బయలుమెఱయు. దే. బయలుపడు

బయలువెడలు. దే. బయలుదేఱు

బయలువోవు. దే. బయలుబడు

బయ్యంకలు. దే. వేవిళ్లు

బయ్యఁడు. దే. మందుఁడు

బరక. దే. కఱకైనది, క్షారము

బరకము. దే. దూదిబరువు

బరగడ. దే. ధాన్యపురాసిలోనగు వానిమీఁదవేసెడు మట్టిముద్ర

బరగడము. దే. వృక్షవిశేషము

బరడు. త. గఱుకైనపట్టలోనగునది

బరణి. త. కాటుక మొదలగునవి యుంచుకొనెడు పాత్రము, కరాటము

బరణిచుక్క. త. భరణీనక్షత్రము

బరతుపిట్ట. దే. భరతపక్షి

బరపటాలు. దే. తృణధాన్యవిశేషము

బరమా. దే. కొయ్యలకు రంధ్రములువేయు సాధనము

బరవసము. దే. ధైర్యము, పూనిక

బరాబరి } దే. హెచ్చరిక
బరాబరిక

బరి. దే. పార్శ్వము, దేహాదిపార్శ్వము, గిఱి, బరిగోల, దొంగ, శత్రువు, బడి

బరికట్టె. దే. అలుఁగులేని ఈఁటె, దోఁటికఱ్ఱ

బరికాఁడు. దే. మావటివాఁడు

బరికాయ. దే. కొంటెవాఁడు

బరికె. దే. గఱుకులుగల యెండినతాటిమట్ట చింపిఱి, చేవ్వ

బరిగమ్మి. దే. బరికట్టె

బరిగి. దే. ఏమియులేనిది, శూన్యము

బరిగిరౌతు. దే. పల్లముకట్టని గుఱ్ఱముపై నెక్కువాఁడు

బరిగోల. దే. ఏనుఁగు ప్రక్కలు పొడిచి బెదరించుటకై అలుఁగుగల వేణుదండము, బాణము

బరిచి } దే. ఈఁటె
బరిచీ

బల్లెకోల. దే. పొనచెడియాయుధవిశేషము, బల్లెము

బల్లెము
బల్లియము } త. అలుఁగుగలకఱ్ఱ, ఈఁటె

బవ. స. ఒకకరణము

బవంతము. దే. మోసము, కపటము

బవంతి. దే. నాలుగుప్రక్కల కలిపికట్టిన కట్టడముగల తొట్టికట్టు, చిత్రవర్ణము

బవనిక. త. బదనిక

బవరము. త. యుద్ధము

బవని. దే. జాతరయందలి బవనీలనృత్యము

బవనీఁడు. దే. జాతరయందు సుద్దులు చెప్పుచు బవనియాడువాఁడు, క్షుద్ర సంఘప్రశంసి

బవిర. దే. కర్ణాభరణవిశేషము

బవిరి. దే. గుండ్రము

బవిసి. త. భాగ్యము,గౌరవము, బైసి, సిగ్గు

బవ్రి. దే. బవిరి

బష్కయణి. స. తఱపియావు

బష్కయము. స. తఱపిదూడ

బస. త. వాసస్థానము, ఉనికిపట్టు, కొద్ది దినములుండుటకై కుదుర్చుకొన్న ఇల్లు

బసవఁడు
బసవన
బసవన్న } త. వృషభము

బసివి. త. స్వైరిణి

బసుమము. త. భస్మము

బస్తకము. స. రుమయనెడు గనిలో పుట్టిన యుప్పు

బస్తము. స. మేఁకపోతు

బహిత్రము. స. యానపాత్రవిశేషము

బహిరంగము. స. వెలుపటి అవయవము, బయలుపడినది

బహిర్ద్వారము. స. తలవాకిలి

బహిర్లాపి. స. ఉత్తరము వేఱుమాటలయందు అణఁగియుండునట్లు అడుగునట్టి విషమ సమస్య

బహిర్వాసము. స. ఉత్తరీయము

బహిర్బీజము. స. జీడిచెట్టు

బహివడు. దే. వెలివేయఁబడు

బహివెట్టు. దే. వెలివేయు

బహిష్కరించు. స. వెలివేయు

బహిష్కారము
బహిష్కరణము } స. వెలివేయుట

బహిష్కృతుఁడు. స. బహిష్కరింపఁబడిన వాఁడు

బహుకరుఁడు. స. కళ్ళము నూడ్చువాఁడు

బహుధా. స. అనేకవిధములచేత

బహుధాన్య. స. ఒకసంవత్సరము

బహుపాదము. స. మఱ్ఱిచెట్టు

బహుప్రదుఁడు. స. మిక్కిలిదాత, దాన శౌండుఁడు

బహుమతి
బహుమానము } స. సమ్మానము, పారితోషికము

బహుమూత్రము. స. నీరుడివ్యాధి

బహురూపము. స. ఊసరవెల్లి

బహురూపుఁడు. స. విష్ణువు, శివుఁడు, మన్మథుఁడు, పెక్కురూపములు గలవాఁడు

బహువచనము. స. ఒకటికంటెనధికముగాఁ దెలుపునది

బహువారకము. స. విరిగిచెట్టు

బహువిధము. స. పెక్కుతెఱఁగులు గలది

బహువు. స. అధికము, పెక్కు

బహుశా. స. సాధారణముగా ఒకవేళ

బహుసుత. స. పిల్లపీచఁబేరమొక్క, పెక్కండ్రు సంతానము గలఆఁడుది

బహుస్వనము. స. గుడ్లగూబ

బహుళ. స. ఆవు, ఏలకిచెట్టు, నీలిచెట్టు

బహుళము. స. ఆకాశము, కృష్ణపక్షము, అధికము, తఱచు

బహుళీకృతము. స. తూర్పెత్తినది

బహూకరించు. స. గౌరవించు

బహూకృతి, బహూకరణము } స. గౌరవించుట

బహ్వన్నము. స. విశేషాహారముతో నిండియున్నది

బళకరము. దే. బలకరము

బళా. దే. మెచ్చును తెలుపునది

బళాయి. త. బలవంతుఁడు

బళారె, బళారే } దే. బళా

బళి, బళిర, బళిరా } దే. బళా.

బళిరయ్య, బళిరె, బళీ, బళీరె, బళీరే } దే. బళా

బా

బాండువ. త. కుండ

బాంధకినేయుఁడు. స. ఱంకుటాలికొడుకు, బంధులుఁడు

బాంధవము. స. చుట్టఱికము

బాంధవుఁడు. స. చుట్టము, జ్ఞాతి, మిత్రుఁడు

బాంధవ్యము. స. చుట్టఱికము, సంబంధము

బాఁకు. దే. కటారి

బాఁజె. దే. శ్యేనవిశేషము

బాఁతి. దే. బ్రాఁతి

బాఁదు. త. కొట్టు, ప్రహరించు

బాఁదుకొను. దే. కొట్టు, కొట్టుకొను

బాఁపఁడు. త. బ్రాహ్మణుఁడు

బాఁపత. దే. బ్రాహ్మణస్త్రీ

బాఁపన. త. బ్రహ్మకులము

బాఁపనక్క. త. బ్రాహ్మణస్త్రీ

బాఁపనచీమ. దే. వృక్షములయందుండు గోరోజనపువర్ణముకల ఒకదినుసు పెద్ద చీమ, బ్రాహ్మి

బాఁపనబూరి. దే. వృక్షవిశేషము

బాఁపనయ్య. త. బ్రాహ్మణుఁడు

బాఁపనవాఁడు. త. బ్రాహ్మణుఁడు

బాఁపనుఁడు. త. బాఁపనవాఁడు, బ్రాహ్మణుఁడు

బాఁపఱికము. దే. బ్రాహ్మణత్వము

బాకి. దే. విస్తృతము

బాకినోటిమెకము. దే. సింహము, పంచాస్యము

బాగములు, బాగలు, బాగాలు } త. వక్కపొడి, ఒత్తినపోఁకలు

బాగరి. దే. అందగాఁడు, అందగత్తె

బాగాలు. దే. ముచ్చటగుభార్య

బాగు. త. క్షేమము, అందము, విధము, క్షేమముగలది, అందముగలది

బాగుచేయు. త. చక్కపఱచు, వృద్ధికిఁ దెచ్చు, రోగము కుదురుచు

బాగుదార. త. చిన్నకత్తి
బాగులాఁడి. దే. అందగత్తె
బాగులు. దే. అభినయములు, పనులు
బాగెము. త. సుకృతము
బాజాఉ. త. బజాఉ
బాజీ. త. కాంతి [షణవిశేషము
బాజూబందు. త. సందిటఁగట్టుకొనెడు భూ
బాట. త. రాజమార్గము
బాటసారి. త. దారినడచువాఁడు
బాడబము. స. బడబానసమూహము, బడ
బాడబుఁడు. స. బ్రాహ్మణుఁడు [బానలము
బాడబ్యము } స. బాడబులసమూహము
బాడవ్యము }
బాడాసువు. స. బాడిస
బాడిగ. త. ఇండ్లు మొదలగునవి వాడుక
చేసికొనినందుకు ఇచ్చెడు ధనము, అద్దె
బాడిత. త. బాడిస
బాడిద } త. పారిభద్రకవృక్షము
బాడిదము }
బాడిస. త. వడ్లవాఁడుకొయ్యచెక్కెడు పని
బాడు. దే. ముసుఁగు. [ముట్టు
బాడుగోలు. దే. మానహీనుఁడు
బాడుదల. దే. అవమానించేట
బాడువ. దే. పల్లపునేల
బాడె. దే. బురద
బాఢము. స. ప్రతిజ్ఞ, అధికము, గట్టి
బాణ. స. బాణమూలము, నల్లగోరంట
చెట్టు.
బాణపుంఖి. స. వెంపలిచెట్టు
బాణము. స. అమ్ము, ఆవుపొదుఁగు
బాణలి. దే. పిండివంటలుచేయుట మొద
లగుపనుల కుపయుక్తమగులోహపాత్ర
విశేషము, ఖూరెలమూకుఁడు, మంగ
లము
బాణవిద్య. స. బాణసంచేలను కాల్చుట
బాణసంచే. గ్రా. తుపాకిమందుతో చేసి
వేడుకకు కాల్చెడుపగులువత్తులు, తారా
చువ్వలు మొదలగునవి
బాణా. దే. దండాయంధము
బాణాసనము. స. విల్లు
బాతళించు. దే. తత్తఱపడు
బాతు } దే. జలపక్షివిశేషము
బాతువు }
బాద. త. బాధ
బాదము. త. ఫలవృక్షవిశేషము
బాదరము. దే. జానకిత్రాడుంచెడు కర్ణాట
కపుతుపాకిచెవి [చెట్టు, ప్రత్తిచెట్టు
బాదరము. స. నూలిచేనేయఁబడినది, రేఁగు
బాదరాయణుఁడు } స. వ్యాసముని, వెట్టి
బాదరాయణి } వాఁడు, నిష్ప్రయో
జకుఁడైన పురుషుఁడు
బాదరించు. దే. సమానమగు [తుపాకిచెవి
బాదరు. దే. జానకిత్రాడుంచెడు కర్ణాటకపు
బాదామము. స. బాదముకాయ
బాదాము. త. బాదముచెట్టు
బాధ. స. దుఃఖము, నిషేధము, విరుద్ధము
బాధకము. స. బాధించునది, ఆటంకము,
ఆక్షేపణ
బాధపడు. దే. దుఃఖించు, బాధనొందు
బాధించు. స. బాధపెట్టు, అడ్డగించు,
కొట్టివేయు, రద్దుచేయు, లోఁబఱచు

బాధితము. స. బాధింపఁబడినది
బాధిర్యము. స. బధిరత్వము, చెవుడు
బాధ్యత. స. బాధ్యత్వము, బాధ్యము
బాధ్యమానము. స. బాధింపఁబడుచున్నది
బాధ్యము. స. బాధింపఁదగినది, సంబంధము, స్వాతంత్ర్యము
బాధ్యుఁడు. స. చక్కఁబెట్టువాఁడు, స్వాతంత్ర్యముగలవాఁడు, పూఁటకాఁపు
బాన. త. కడవ, ఏతపుకడవ
బానగిల్లు } దే. బలాత్కృతమగు
బానగిలు }
బానసము. త. వంట, వంటయిల్లు
బానసీఁడు. దే. వంటవాఁడు
బానసీకుఁడు. దే. సేవకుఁడు
బానిస. దే. దాసి
బానిసము. దే. బానిసతనము, దాస్యము
బానిసీఁడు దే. సేవకుఁడు, దాసుఁడు
బాపు }
బాపురె } దే. బళి
బాపురే }
బాబా. త. గుఱ్ఱము
బాబారాతు. త. కుబేరుఁడు
బాబు. త. పూజ్యుఁడు, తండ్రి, పినతండ్రి
బాము. త. జన్మము, దుఃఖము
బాములపెట్టు. త. బాధపెట్టు
బార. దే. అడ్డముగా చాఁపఁబడిన రెండు చేతులతోడిబొమ్మకొలఁత, వ్యామము
బార. త. పండ్రెండు
బారంగి. త. ఒకానొకదినుసుమందుచెట్టు
బారకము. త. బరువు
బారకాఁడి. దే. కోడెలను ఎడ్లతోడఁ జేర్చి మరపుటకు కట్టెడికాఁడి
బారకించు. త. భారమగు, శరీరముబరువుగా తోఁచు
బారపట్టె. దే. స్తంభములమీఁద అడ్డముగా అమర్చెడు నిడుపాటిపట్టె
బారపోయు. దే. చేయిచాఁగునంతకొలఁది నూలువడుకు
బారసాచు. దే. చేతులు చాచు, బారలు
బారసాల. త. నామకరణము
బారసి. త. ద్వాదశి
బారా. త. పండ్రెండు
బారాది. దే. అధికము, అనేకము
బారి. త. ఏనుఁగుకాలుకట్టెడు గొలుసు, నిర్బంధము, హింస, ఉపద్రవము, శత్రుసమ్ముఖము, గొప్ప
బారికె. గ్రా. వెట్టివాఁడు
బారిజము }
బారిదము } త. పారిభద్రకవృక్షము
బారిముద్ర. దే. దీనారభేదము
బారిసమరు. దే. హింసించు
బారిసము. దే. వేషము, వాలకము
బారీ. త. ఏనుఁగుకాలుఁగట్టెడు గొలుసు
బారు. త. సమూహము, వరుస
బారుచేపు. దే. పెక్కుమారలుఁగలచేతు
బారుదూలము. త. నిడుపాటిదూలము
బారువ. త. ఇరువదిమణుఁగులకొలఁది, పుట్టి
బాల. స. ఆఁడుది, నారికేళవృక్షము, పదునాఱేండ్లకులోఁబడినపిల్ల, మూర్ఖురాలు
బాలకుఁడు. స. పదునాఱేండ్లకు లోఁబడిన పిల్లవాఁడు

బాలతంత్రము. స. స్త్రీగర్భవిషయకమగు శాస్త్రము
బాలతనయము. స. చేంద్రచెట్టు
బాలతృణము. స. పచ్చిక
బాలత్వము. స. మూఢునితో చెలిమి
బాలభృత్యుఁడు. స. బాలత్వమునుండి భృత్యుఁడుగా నుండువాఁడు
బాలమూషిక. స. చిట్టెలుక
బాలవ. స. ఒకకరణము
బాలశాల. స. బారసాల
బాలసంగడము. దే. మల్లసాధనవిశేషము
బాలసారె. దే. నామకరణము, బారసాల
బాలాధ్యాపకుఁడు. స. బాలురకు చేదువు చెప్పువాఁడు
బాలిక. స. పదునాఱేండ్లకు లోఁబడినపిల్ల, కన్యక, ఆఁడుది
బాలిశము. స. తలగడ, జ్ఞానశూన్యమైనది
బాలిశుఁడు. స. మూర్ఖుఁడు, బాలుఁడు
బాలీసు. త. ఒఱగుదిండు
బాలుఁడు. స. చిన్నవాఁడు, మూర్ఖుఁడు
బాలెంత. దే. బాలెంతరాలు, ప్రసూత
బాలెంతబోళము. దే. బాలెంత కిచ్చెడు ఔషధవిశేషము, ఒకమందుదినుసు
బాలేయము. స. పిన్నముల్లంగిమొక్క, గాడిద, బాలునికి హితమైనది, మెత్తనిది
బాలేయశాకము. స. బారంగిచెట్టు
బాల్యము. స. చిన్నతనము
బావ. త. అక్కమగఁడు, మగని అన్న. తనకంటె పెద్దవాఁడైన మేనత్త మేనమామల కొడుకు
బావంజి. త. క్రాలుగచ్చచెట్టు
బావి. త. నూయి, దొరువు, చెఱువు, పల్లము
బావిలీ. దే. స్త్రీకర్ణభూషావిశేషము
బావుకొను. దే. అన్నములోనగునది చేతినిండ ఎత్తి నోట నిడుకొను
బావురుఁబిల్లి } దే. మార్జాలవిశేషము
బావురుగాఁడు }
బావురుమను. దే. జనశూన్య మగుటచే బావురుమని మాఱుమ్రోఁతకలదియగు
బాష్పము. స. కన్నీరు, ఆవిరి, ఇనుము, కొయ్యగూర
బాష్పిక. స. ఇంగువమ్రాను
బాస. త. సంస్కృతాదిభాష, ప్రతిజ్ఞ ప్రమాణము, వ్రతము, సంకేతము, మాట
బాసట. దే. సహాయము
బాసనము. త. వంటపాత్రము
బాసము. త. జోలె
బాసవాలు. త. దేవతలు, మునులు, యోగి
బాసవాల్దొర. దే. ఇంద్రుఁడు, ఋషీశ్వరుఁడు
బాసాడు. దే. మాటాడు, భాషించు
బాసికదండ. దే. తలకుముందు ప్రక్కనుంచఁబడిన పుష్పహారము
బాసికబొట్టు. దే. పద్మాసనము, కాళ్లుమడచి కూర్చుండురీతి, బాసికపట్టు
బాసికము. దే. వివాహకాలమునందు వధూవరులకు నొసటఁ గట్టెడుహారవిశేషము, లలామకము
బాహ. స. బాహువు
బాహాటము. త. బయలుపడినది, బహిరంగము
బాహిరపోవు. దే. బయలుపడు, మూర్ఛిల్లు

బాహిరము. త. బయలుపడినది, వెలియైనది
బాహిరుఁడు. స. బాహ్యుఁడు
బాహు. త. బాహువు
బాహుకము. స. సంగడి
బాహుగుణ్యము. స. బహుగుణములు గలది
బాహుజుఁడు. స. రాచవాఁడు, భుజము నందుపుట్టినవాఁడు
బాహుద. స. ఒకయేఱు
బాహుదము. స. బాహుపురి [రము
బాహుపురి. దే. సందికడియము, కేయూ
బాహుభాష్యము. స.విశేషముగా మాటాడు భావము
బాహుమూలము. స. చేంక, కక్షము
బాహులము. స. బాహుత్రాణము, కార్తిక మాసము
బాహులేయుఁడు. స. కుమారస్వామి
బాహుళ్యము. స. బహుళభావము, విస్తారము
బాహువు. స. భుజము
బాహ్యము. స. వెలుపలిది, వెలియైనది
బాహ్లికము, బాహ్లీకము } స. ఇంగువ, కుంకుమపువ్వు, ఒకదేశము, ఆదేశము నందు పుట్టిన గుఱ్ఱము
బాళి. దే. కాంక్ష, విచారము, ప్రేమ, మూర్ఛ, ఆసక్తి, మోహము

బి

బింకము. దే. బిగువు, గర్వము, గర్వోక్తి, నిక్కు [షము
బింగిలు. దే. బడిపంతుల విధించుశిక్షా విశే
బిందము. త. సమూహము
బిందియ, బిందె } దే. గొంతు సన్నముగానుండెడు లోహపాత్రవిశేషము
బిందీ. త. చేయిచుక్క
బిందుకితము. స. చుక్కలతోఁగప్పఁబడినది
బిందుతంత్రము. స. చదరంగము
బిందుఫలము. స. ముత్యము
బిందువాసరము. స. స్త్రీ గర్భిణియైనదినము
బిందువు. స. నీటిబొట్టు, చుక్క, సున్న, శుక్రము, దంతక్షతవిశేషము, భ్రూమధ్యము
బింబము. స. ప్రతిబింబము, దొండపండు, ప్రతిమ, సమానము, సూర్యచంద్రమండలము, ఊసరవెల్లి
బింబిక. స. దొండ
బింబితము. స. ప్రతిబింబించినది
బింబోష్ఠి. స. దొండపండువంటి పెదవిగల ఆఁడుది, ఆఁడుది
బికారి. త. భిక్షకాఁడు, అప్రయోజకుఁడు, వికృతవేషధారి, దరిద్రుఁడు
బికాసి. త. భిక్షకాఁడు
బికిరము. త. భిక్షము [గలవాఁడు
బికిరాలమారి. దే. భిక్షమెత్తు స్వభావము
బిక్కి. దే. అక్షోటవృక్షము
బిక్కిరించు. దే. నిక్కించు
బిగ. దే. బిగియ
బిగాది. దే. బిగియ
బిగాది. దే. ధూర్తుఁడు, భిక్షకుఁడు, దరి
బిగి. దే. బిగువు, గట్టి [ద్రుఁడు
బిగించు. దే. గట్టిగాకట్టు
బిగితము. దే. దృఢము [వేయుబిగువుబద్ద
బిగిబద్ద. దే. రెండుగాఁడికమ్ములకునడుమ
బిగిమానము. దే. బిగువు, కాఠిన్యము
బిగియు. దే. బిగువగు, బిగువుచేయు

బిగుచు. దే. బిగియఁజేయు, బిగించు
బిగుతు. దే. వదులుకానిది
బిగువు. దే. బింకము, బిగిబడ్డ, మోపు
బిగువుకొను. దే. బిగువగు
బిగ్గ. దే. బిగ
బిగ్గర. దే. గట్టిగా, దృఢముగా
బిగ్గలి. దే. గట్టిగా
బిచ్చగాఁడు. దే. భిక్షమెత్తువాఁడు, భిక్షుకుఁడు
బిచ్చము. త. భిక్షము, తిరిపము
బిజాగు. దే. బొంకుట
బిటారము. దే. విలాసవిశేషము
బిటారి. దే. బిటారముకలది
బిటికి. దే. పలువభార్య
బిటుకులాడి. దే. తులువభార్య
బిట్టబిజ్జ. దే. మిక్కిలిబిగువు
బిట్టు. దే. శీఘ్రము, అధికము, దృఢముగా
బిట్టుబిల్లు. దే. తటాలున
బిడ. దే. బిడ్డ, స్త్రీవాచకము
బిడము. స. అట్టుప్పు
బిడారము. దే. వాసస్థానము, విడిది
బిడారు. దే. వాసస్థానము, చేనుప
బిడాలకము. స. హరిదళము, పునుఁగుచట్టము
బిడాలము. స. పిల్లి, కనుగ్రుడ్డు
బిడాలి. స. ఆఁడుపిల్లి
బిడియము, బిడెము. దే. సిగ్గు
బిడువు. దే. అవకాశము
బిడౌజుఁడు. స. ఇంద్రుఁడు
బిడ్డ. దే. శిశువు, కొడుకు, కూఁతురు
బిడ్డఁడు. దే. మగశిశువు, కొడుకు
బిడ్డకుట్టు. దే. ప్రసవవేదన, ఆమనస్యము
బిడ్డతల్లి. దే. బాలెంతరాలు, ప్రసూత
బిడ్డె. దే. బిడ్డ
బిత్తరపోవు. దే. చలించు
బిత్తరము. దే. శృంగారచేష్ట, ప్రకాశము, చంచలము, సరసము
బిత్తరములాడు. దే. ప్రకాశించు
బిత్తరి. దే. శృంగారచేష్టగల ఆఁడుది, స్త్రీ
బిత్తరించు. దే. సరసమాడు, ప్రకాశించు, చలించు, ఊఁగాడు
బిత్తల. దే. దిసమొల
బిత్తలి. దే. దిసమొలవాఁడు, దిసమొలది
బిత్తెడ. దే. చేమురులో వేఁగుపదార్థములను దీయుసాధనము, చట్రము
బిద్దము. త. భిన్నము, పగిలినది
బిద్దు. దే. చేచ్చు
బిద్దె. దే. దుర్గతి, నరకము
బిబ్బరించు. దే. పులికూయు, అఱచు
బిబ్బరింత. దే. పులికూఁత, అఱపు
బిబ్బలికాయ. దే. ఆఁడుదానికాలి మూఁడవవ్రేలియాభరణము
బిబ్బి. దే. తోరణము, తురుష్కుల యంతఃపురస్త్రీ
బిబ్బోకము, బివ్వోకము. స. నాయికకు గర్వాతిశయముచేత ఇష్టవస్తువునందైనను కలిగెడు అనాదరము
బిబ్బోకవతి. స. విలాసవతి, బిబ్బోకిని
బిభక్షయిష. స. తినవలెననునిచ్ఛ
బిభీషక. స. భయము
బిమ్మిటి. దే. వివశత, సంకోచము, వివశము, మనోదుఃఖము

బిమ్మిటిగొను. దే. వివశత్వమునొందు, స్మారకముతప్పు

బిమ్మిటిపోవు. దే. వివశత్వము నొందు, మూర్ఛిల్లు

బియ్యము. దే. పొట్టూడదంచినధాన్యము, తండులము

బిరడ
బిరడా } దే. తంబుఱలోనగువాని తంతి చేర్చెడు తఱిమెనకొయ్య, బుడ్డి, సీసా మొదలగువాని మూతికివేసెడు కొయ్యమూఁత

బిరబిర. దే. అతిత్వరితముగా

బిరికీలు. దే. మెడను ధరించెడు నగ

బిరుదము. స. సామర్థ్యచిహ్నము

బిరుదాయత్తు. త. బిరుదుగలవాఁడు

బిరుదు. త. సామర్థ్యచిహ్నము, ప్రతిజ్ఞ, సమర్థుఁడు, శూరుఁడు

బిరుదులాఁడు. దే. ప్రతిజ్ఞావంతుఁడు

బిరుసు. దే. కాఠిన్యము, కఠినము

బిరుసుఁగ్రోవి. దే. ఒకదినుసు బాణసంచు

బిరుసులు. దే. బిరుసుఁగ్రోవి

బిఱబిఱ. దే. అతిత్వరితముగా

బిఱాన
బిఱీన } దే. త్వరితముగా
బిఱీలున

బిఱుబిఱ్ఱు. దే. ఱాలు లోనగునవి పడుట యందగు ధ్వన్యనుకరణము

బిఱుసు. దే. కాఠిన్యము, కఠినము [గ్రోవి

బిఱుసులు. దే. అగ్నిబాణములు, బిరుసు

బిఱ్ఱు. దే. బిగువు

బిఱ్ఱుబిగియు. దే. మిక్కిలి బిగిసికొను

బిఱ్ఱు దే. బిఱుసగు, దృఢత, ఉద్ధతి, ఏదైన బిగువుగా నిలుచుటకై త్రాఁడు గట్టి యీడ్చి యానించెడుకొయ్య

బిలకము. స. పళ్ళిక

బిలము. స. రంధ్రము, గుహ

బిలిబిలి. దే. ముద్దుముద్దు

బిలుకుమార్చు. దే. చెంపు

బిలుకురఁబట్టు. దే. ఊపిరి తిరుగకుండ నొక్కిపట్టు

బిలుగు. దే. కపటముగల, మాయగల

బిలువము. త. బిల్వము, మారేడుచెట్టు

బిలేశయ. స. ఉడుము

బిలేశయము. స. పాము, ఎలుక

బిల్ల. దే. పలుచనిగుండ్రనివస్తువు, గుండ్రపు తలగడ, ఖండము, నెత్తురుగడ్డ, గుండ్రనిది, సూర్యచంద్రుల బింబము

బిల్లకట్టు. దే. నెత్తురు గడ్డకట్టు

బిల్లకఱ్ఱలు. దే. తములపాకులనుడెలకుక్రిందనుమీఁదను సంతనచేసి కట్టెడుకఱ్ఱలు

బిల్లగోళ్లు. దే. బాలక్రీడావిశేషము

బిల్లచెప్పులు. దే. తోలుఁబిల్లల కుచ్చులమర్చినచెప్పులు

బిల్లవాలు. దే. చక్రాయుధము

బిల్లిక. దే. సూర్యచంద్రులబింబము, బిల్ల

బిల్వము. స. మారేడుచెట్టు

బిళ్ల. దే. బిల్ల, ఓడుబిళ్ళ, గడ్డ

బిళ్లు. దే. సోధ్రకవృక్షము

బిస. దే. యంత్రపుకీలు, యంత్రము, ఉపాయము, కిటుకు

బిసకంఠిక. స. పెద్దకొక్కెర

బిసప్రసూనము. స. పద్మము, తామర

బిసబిస. దే. వేగము

బిసభుక్తి. స. హంస

బిసము. స. తామరతూఁడు, తామరతీఁగ

బిసజము, బిసరుహము } స. పద్మము

బిసి. దే. తడకబిట్టు

బిసిని. స. తామరతీఁగ, తామరకొలను, పద్మము

బిసిబిసి. దే. లగువుబిగువుగలది, ముదుముద్దు

బిసివోవు. దే. పట్టువదలు

బిస్త. దే. దుర్గతి, నరకము

బిస్తము. స. కర్ష మెత్తుబంగారు, మాడ

బిస్సు. దే. వేగమునందగు ధ్వన్యనుకరణము

బీ

బీఁట. దే. బీఁటిక, పగులు

బీఁటగిల్లు, బీఁటగిలు } దే. పగులువాఱు

బీఁటలువాఱు, బీఁటలువోవు } దే. బీఁటగిల్లు

బీఁటిక. దే. బీఁట

బీగము. దే. తలుపు లోనగువానికి వేసెడు తాళము

బీజకృత్తు. స. వీర్యవృద్ధిచేయునది

బీజకోశము. స. తామరపువ్వు, తామరదిమ్మె

బీజపూరము. స. మాదిఫలవృక్షము

బీజము. స. విత్తనము, విత్తుట, ముష్కము, రేతస్సు, హేతువు, బలము, బీజాక్షరము, అంకురము, మూలగ, బీజగణితము, నిజము

బీజాకృతము. స. విత్తిదున్నినపొలము

బీజ్యుఁడు. స. మంచికులమునందుఁ బుట్టినవాఁడు

బీడు. దే. దున్ననిభూమి, ఉక్కురజము, నీచము

బీతు. త. భయము

బీతుకొను. దే. భయపడు

బీతుకొలుపు. దే. భయపఱచు

బీద. త. భయమునొందినది, దరిద్రుఁడు, దరిద్రురాలు

బీదగిల్లు. త. దారిద్ర్యము నొందు

బీదతనము. త. దారిద్ర్యము, బీదఱికము

బీభత్సము. స. ఒకరసము, అసహ్యకరమైనది, వికృతమైనది, అసూయగలది, క్రూరమైనది, మోటైనది, అసహ్యత

బీభత్సు. స. అసహ్యము, చీదర

బీభత్సుఁడు. స. అర్జునుఁడు, వికారముగలవాఁడు, క్రూరుఁడు

బీరము. త. పరాక్రమము

బీరాజే. దే. తుడిచి కుప్పచేయు

బీరిజేము. త. బీజము, ముష్కము

బీరువ. దే. అంతస్తు అంతస్తుగా అడ్డపలకలు అమర్చిన నిలువుపెట్టె

బీరెండ. దే. తీవ్రాతపము

బీఱ. దే. ఒకానొకచెట్టు, ఒకానొకతీఁగ, పెద్ద

బీఱు. దే. వ్యర్థము

బీఱువడు, బీఱువాఱు } దే. వ్యర్థమగు

బీఱువోవు. దే. వ్యర్థమగు, బలహీనమగు

బు

బుంగ. దే. చిన్నమూతిగలకుండ, తాటాకులతోనల్లి పండు మొదలయినవికట్టునది

బుంగనామము. దే. నడుమ ఎడములేక తీర్చిన తిరుమణిబొట్టు

బుంగుడుపఱచు. దే. కూలునట్లుచేయు

బుంద్రము. దే. గుడ్లగూబ

బుక్క } దే. వస్త్రములకు వాసనకట్టెడు
బుక్కా } గందవొడి, గంధచూర్ణము

బుక్కనము. స. కుక్కయొక్క మొఱుగు

బుక్కము. స. శ్రోతమునందు ప్రసిద్ధమైన మాంసము

బుక్కాము. దే. పుప్పొడి, బుక్క, బుక్కాయి

బుక్కావాఁడు. దే. గందవొడి మొదలగు నవి యమ్మువాఁడు

బుగడలు. దే. ఆఁడువారు కొనచెవిని ధరించెడు భూషావిశేషము

బుగులు. దే. గుబులునకు మాఱురూపము, పరిమళము

బుగులుకొను. దే. గుబులుకొను, వ్యాపించు, విజృంభించు

బుగులుపుచ్చు. దే. బయలుపఱచు

బుగులుపోవు. దే. బయలుపడు

బుగ్గ. దే. చెక్కిలి, నీటిబుడ్డ, పర్వతాదుల యందుండి సంతతధారగా పైకుబికి వచ్చెడు నీరు

బుగ్గి. దే. బూడిద

బుచ్చి. దే. చిన్న, అల్పము

బుచ్చిగాఁడు. దే. చిన్నవాఁడు

బుచ్చివాఱు. దే. చిన్నపోవు

బుజే. దే. కుండలీకరణము, సున్న

బుజే. త. భుజము

బుజపత్తిరి. త. భుజపత్త్రవృక్షము

బుజేము. త. భుజము

బుజేముపుట్టువు. దే. క్షత్త్రియుఁడు

బుజ్జగము. దే. ఉపలాలనము, ఓదార్పు

బుజ్జగించు. దే. లాలనముచేయు

బుజ్జగింత. దే. బుజ్జగించుట

బుజ్జవము. దే. ఓదార్పు

బుటుకు } దే. మునుఁగుటయందగు ధ్వన్య
బుటుక్కు } నుకరణము

బుట్ట }
బుట్టి } త. పుష్పాదులుంచెడు కరండము
బుట్టిక }

బుడక. దే. స్నానము, మునుఁగుట

బుడకోడి. దే. నీరుకోడి

బుడగ. దే. బుగ్గ

బుడబుడ. దే. నీళ్లనుండివెడలుట మొదలగు వానియందగు ధ్వన్యనుకరణము

బుడమ. దే. మృగోర్వారువృక్షము

బుడము. దే. మొదలు

బుడికిస్సు. దే. బాలక్రీడావిశేషము

బుడిగ. దే. ఎద్దుమీఁదియొకవైపుసిద్దె, పిడత

బుడిగి. దే. పొట్టి

బుడిపి. దే. శరీరమందుఁబుట్టినబొప్పి,చెఱకు లోనగువానికనుపు, మ్రానియందలిముడి

బుడిబుడి. దే. తొట్రుపాటు, అల్పము

బుడిబుళ్లవోవు. దే. ఆశ్చర్యపడు

బుడిపడు. దే. తొట్రుపడు

బుడుక. దే. మునుక, స్నానము

బుడుకు. దే. భక్ష్యవిశేషము

బుడుగు. దే. పొట్టి

బుడుత. దే. బిడ్డ, బాలుఁడు, పొట్టి

బుడుతఁడు. దే. బిడ్డఁడు, బాలుఁడు

బుడుబుడుక్క. దే. డుబుడక్క

బుడుబుడుక్కలవాఁడు. దే. డుబుడక్క వాఁడు

బుడుమలు. దే. వడ్లలోని భేదము

బుడుసుపోయిన. దే. సన్నమైన
బుడ్డ. దే. నీరుబుగ్గ, అండవృద్ధి
బుడ్డకాఁకర. దే. శక్రవల్లిక
బుడ్డగించే. దే. పందిముట్టెతోఁ త్రోఁగించే కొరాడు, కెల్ల
బుడ్డగింపు. దే. బుడ్డగించేట
బుడ్డపిడుఁదు. దే. పశువులకుపట్టెడు ఒక దినుసుపిడుఁజో
బుడ్డబుడుసర. దే. ఓషధివిశేషము
బుడ్డవాఁడు. దే. అండవృద్ధిగలవాఁడు
బుడ్డి. దే. చిన్నమూతిగల నిడుపాటికాచ పాత్రము, చిన్నమూతిగలపిడత
బుడ్డిగ. దే. బుడ్డి, కమండలువు
బుడ్పి. దే. బుడిపి
బుత్తి. త. భోగము, భుక్తి
బుద్ది. త. మతి, బుద్ధి
బుదుఁడు. త. బుధుఁడు
బుద్బుదము. స. నీరుబుగ్గ, గర్భమునందలి అవయవవిశేషము
బుధవారము. స. ఒకవారము
బుధితము. స. తెలియఁబడినది
బుధుఁడు. స. ఒకగ్రహము, విద్వాంసుఁడు, వేలుపు
బుద్ధము. స. తెలిసినది
బుద్ధి. స. మతి, తెలివి, సలహా
బుద్ధిచెప్పు. దే. సలహాచెప్పు, చీవాట్లుపెట్టు
బుద్ధిపూర్వకము. స. కావలెనని చేసినది
బుద్ధిమంతుఁడు. స. బుద్ధిగలవాఁడు
బుద్ధుఁడు. స. బుద్ధదేవుఁడు, విద్వాంసుఁడు, తెలియఁబడినవాఁడు
బుధ్నము. స. వేరు, ఊఁడ, అడుగుభాగము
బుధ్నుఁడు. స. శివుఁడు
బుభుక్ష. స. భుజింపనిచ్ఛ, ఆఁకలి
బుభుక్షితుఁడు. స. ఆఁకలిగొన్నవాఁడు, క్షుధితుఁడు
బుభుత్స. స. బోధగొనవిచ్ఛ
బుభూర్ష. స. భరింపవలె ననునిచ్ఛ
బుయ్యా. దే. ఆఁడుగుఱి
బుయ్యారము. దే. చెఱసాల, కారాగృహము
బురజే. దే. చిఱుగజ్జె
బురడా. దే. ఒకవిధమైనగుడ్డ
బురద. దే. అడుసు
బురదకమ్మి. దే. కడపక్రిందికమ్మి
బురదపాము. దే. నీరుపాము
బురుక. దే. బిడ్డ, పొట్టి, వామనుఁడు, గుఱ్ఱముతలమీఁదితురాయి
బురుకఁడు. దే. బిడ్డ, వేఁటకుక్క, పొట్టి
బురుజే. దే. కోటకొత్తడము
బురుడా. దే. అసత్యవచనము
బురుడుఁడు. స. మేదరవాఁడు
బురుమా. దే. బరమా
బురులు. దే. న్యూనత
బురుసా. దే. ఎఱ్ఱపట్టు, పట్టు
బుఱటకొమ్ము } దే. చిమ్మనఁగ్రోవి
బుఱ్ఱటకొమ్ము }
బుఱ్ఱ. దే. కొబ్బెరకాయ మొదలయినవాని గుల్ల, ఎండినసొరకాయ, వీణలోనగు వానికాయ, పాములవానినాగసరము, తలపుఱ్ఱె, పెద్ద
బుఱ్ఱకత్తి. దే. గొట్లకొమ్మలునరకెడు మోట కత్తి
బుఱ్ఱకాయ. దే. సొరకాయకమండలువు
బుఱ్ఱటకొమ్ము. దే. చిమ్మనగొట్టము
బుఱ్ఱతలము. దే. బుఱ్ఱయేఁతము, కారెము
బుఱ్ఱపిట్ట. దే. పారావతవిశేషము
బుఱ్ఱబాడిస. దే. తాళ్లుచెక్కెడుబాడిత

బుజ్జిముక్కు. దే. పెద్దరంధ్రములుగలము [క్కు
బుజ్జి. దే. తఱుపావు
బుజ్జు. దే. పక్షి ఎగురుటయందగు ధ్వన్యనుకరణము
బులియు. దే. సుఖించు
బులుపు. దే. సుఖము, వేడుక, వాంఛ, ఉబలాటము
బుల్ల, బుల్లి } దే. బాలునిమగగుఱి, బుల్లకాయ
బువ్వ. దే. అన్నము
బువ్వకుడుపు. దే. అన్నప్రాశనము
బువ్వదిండి. దే. అన్నముతిని జీవించువాఁడు
బువ్వము. దే. వివాహమునందు బంధువులందఱు ఒకటిగాఁ గూర్చుండి వేడుకగా భుజించుట
బువ్వముబంతి. దే. వారిబువ్వము
బుస. దే. సర్పధ్వని, నిట్టూర్పు
బుసకొట్టు. దే. పాముబుస్సను, నిట్టూర్పు, ఏనుఁగుతొండముతో ఫూత్కారము చేయు, సింహము ఫూత్కారముచేయు
బుసబుస. దే. నీళ్లుపొంగుట మొదలగువానియందగు ధ్వన్యనుకరణము
బుసబుసలాడు. దే. బుసపెట్టు
బుసము, బుషము } స. పొల్లు, మీఁగడతీసిన పెరుఁగు, కసపు, పిడుక
బుసి. దే. నిగుఱు, పొల్లు
బుసి. స. పశ్చిమసముద్రమునడుమనుండెడు వరుణోద్యానవది
బుసిపోవు. దే. చెడు
బుసుకుజొన్న. దే. ఒకదినుసుజొన్న
బుస్సు. దే. పాము బుసకొట్టుటయందగు ధ్వన్యనుకరణము

బూ

బూంది. దే. భక్ష్యవిశేషము
బూఁజు. దే. ఎండతగులకపోవుటచే తడివస్తువుల మీఁదఁ గలుగు కొంచెము మాసిన తెలుపు
బూఁజుపట్టు. దే. బూఁజుగలదియగు
బూఁదు. దే. బూఁజు
బూఁదుపారు. దే. బూజుపట్టు
బూక. దే. బూటకము, మాయ
బూగర. దే. తమిఁదలు మొదలగుధాన్యముల మీఁదిపొట్టు, ఇండ్లవాసములకుఁ బెట్టెడు బూసి
బూచి. త. భూతము
బూచిగాఁడు. దే. కుక్కకీయఁబడిన పేరు
బూచివాఁడు. దే. బూచి, భూతము
బూచులఱేఁడు. దే. శివుఁడు
బూటకము. దే. మాయ, వంచన, అసత్యము
బూటకాలమారి. దే. వంచకుఁడు
బూటకీఁడు, బూటకుఁడు } దే. మాయావి, వంచకుఁడు
బూడిద. దే. భస్మము
బూడిదగుమ్మడి. దే. కాయపైన బూడిదగల గుమ్మడి
బూడిదపండు. దే. విభూతియుండ
బూడిదపన్ను. దే. శ్మశానమునందుశవమును కాల్చుటకై యిచ్చెడుపన్ను
బూడ్డ. దే. బూడిద
బూతపిల్లి. త. పూతిమార్జాలము, పునుఁగుపిల్లి
బూతము. త. పిశాచము, ప్రాణి
బూతాటము. దే. బూతులాడుట
బూతి. త. బూది, తిండి

బూతు. దే. కుచ్చితపుతిట్టు. కుచ్చితపుతిట్టు తిట్టువాఁడు, బట్టువాఁడు
బూద. దే. పాలకుండ
బూది. త. బూడిద
బూదిచేఱచు. దే. బూజేపట్టు
బూదె. త. చతుర్దశితిథి, శివరాత్రి
బూమి. త. భూమి
బూమియ } త. మాఱువేషము, మాయ,
బూమె } వంచన
బూమెకత్తియ } త. బూమెలుకలది
బూమెకత్తె }
బూమెకాఁడు. దే. బూమెలుకలవాఁడు
బూమెలాఁడి. దే. బూమెకత్తె
బూమెలాఁడు. దే. బూమెకాఁడు
బూర. త. వాద్యవిశేషము, స్థూలము
బూరఁడు. త. విజృంభించినవాఁడు
బూరకాలివాఁడు. దే. ఏనుఁగుకాలివాఁడు, కాలువాఁచినవాఁడు
బూరకాలు. దే. ఏనుఁగుకాలు అను వ్యాధి విశేషము
బూరగ. త. వాద్యవిశేషము
బూరగడ్డి. దే. తృణవిశేషము
బూరగొమ్ము. దే. వంకరగానుండు వాద్య విశేషము, కొమ్ము
బూరట. త. ఉల్బణము, అతిశయము
బూరటించు. త. బూరటిల్లఁజేయు
బూరటిల్లు } త. నిండు, ఉబ్బు
బూరటిలు }
బూరియ } త. భక్ష్యవిశేషము
బూరె }
బూరుగు. దే. శాల్మలీవృక్షము
బూరుగుదీవి. దే. శాల్మలద్వీపము
బూరువు. దే. బూరుగు
బూల. దే. లేఁతత్రాటిమ్రానిలోని పేఁడు, నిస్సారము
బూలి. దే. నిస్సారమైనది
బూసము. దే. ధాన్యము
బూసి. దే. ఇండ్లవాసములకుపట్టెడు సాలె పట్టు, ముఱికి

బృ

బృంద. స. తులసిచెట్టు
బృందము. స. సమూహము
బృందారకుఁడు. స. వేలుపు, మనోజ్ఞుఁడు, శ్రేష్ఠుఁడు
బృందావనము. స. తులసితోఁట, కృష్ణుఁడు నివసించినపట్టణము
బృందిష్ఠము. స. మిక్కిలి మనోహరమైనది
బృంహితము. స. ఏనుఁగుయొక్క గీఁక
బృంహితుఁడు. స. వృద్ధిపొందినవాఁడు
బృహతి. స. వాఁకుడుచెట్టు, ములకచెట్టు, ఒకఛందస్సు, ఉత్తరీయము, గొప్ప యైనది
బృహతిక. స. ఉత్తరీయము
బృహత్కుక్షి. స. పెద్దకడుపువాఁడు
బృహత్తు. స. గొప్పది
బృహత్పీలువు. స. పెద్దవరగోఁగుచెట్టు
బృహదేల. స. పెద్దయేలకిచెట్టు
బృహద్బీజము. స. అండవృద్ధి, అంబాళపు చెట్టు
బృహద్భానువు. స. అగ్ని
బృహద్వ్యాధి. స. కుష్ఠరోగము
బృహన్నల. స. అర్జునునికి వేషాంతరమునందలి నామము
బృహన్నలము. స. పెద్దకికసమొక్క
బృహన్మరీచము. స. మిరెపకాయ

బృహస్పతి. స. సురగురువు
బృహస్పతివారము. స. గురువారము

బె

బెంగ. దే. విరహవ్యథ, కూఁత
బెంగగొను. దే. మనోవ్యాధిని పొందు
బెంగలిడు. దే. బొబ్బలుపెట్టు
బెండ. దే. ఎద్దునాలుకచెట్టు, గోజిహ్వా వృక్షము
బెండగిల్లు. దే. పెల్లగిల్లు, ప్రయాణమగు
బెండు. దే. జీలుఁగుమొక్క, నిస్సారము, తేలికయైనది
బెండుమానిసి. దే. బలహీనుఁడైన మనుష్యుఁడు
బెండువడు. దే. బలహీనతనొందు
బెందడి. దే. ఖురద, రొంపి
బెకొట్టు. దే. వాపోవు
బెగడు. దే. భయపడు, భయము
బెగడువడు. దే. భయపడు
బెగ్గడిల్లు } దే. భయపడు
బెగ్గడిలు }
బెగ్గడు. దే. బెగడు
బెగ్గలము. త. విహ్వలత, భయము, దిగ్భ్రమ
బెగ్గలించు. త. విహ్వలించు, భయపడు
బెగ్గలికము. త. భయము
బెగ్గిల్లు } త. విహ్వలించు, భయపడు, చింతించు, చలించు
బెగ్గిలు }
బెగ్గురు. త. సారసపక్షి
బెజ్జము. దే. తూఁటు, రంధ్రము
బెట్ట. దే. వేండ్రము, తీక్ష్ణము
బెట్టించు. దే. నిర్బంధమునుండి మరలించు, విడిపించు
బెట్టిదము. దే. ఉద్ధతి, క్రౌర్యము, కఠినము
బెట్టిదములు. దే. నిష్ఠురవచనములు
బెట్టిదుఁడు. దే. ఉద్ధతుఁడు, క్రూరుఁడు, కఠినుఁడు
బెట్టిదురాలు. దే. బెట్టిదముగలది
బెట్టు. దే. గౌరవము, ఉద్ధతి, అతిశయము, ఉద్ధతుఁడు, అత్యంతము, గట్టిగా, దృఢముగా, దుర్లభము, దుస్సహము
బెడఁకు. దే. చలించు, తొలఁగు, చలనము
బెడఁగారు. దే. అందగించు
బెడఁగు. దే. అందగించు, అందము, విలాసము, అధికము, మనోహరము
బెడఁద. దే. బాధ, ఆపద
బెడక. దే. ఉత్తగోనె
బెడద. దే. భత్స్యవిశేషము
బెడిదము. త. భయంకరత్వము, కఠినత్వము, అధికము, కఠినము
బెడిదములు. త. పరుషవచనములు
బెడిదుఁడు. త. భయంకరుఁడు, కఠినుఁడు
బెడిదురాలు. దే. బెడిదముగలది
బెడియు. దే. తప్పు, వికలమగు
బెడ్డ. దే. మంటిగడ్డ
బెణఁకు. దే. బెడఁకు తొలఁగు, చలించు, ఎముకకదలు
బెత్త. త. చతురంగుళమానము
బెత్తము. త. పేము, వేత్రము
బెత్తిక. దే. ఎండిలేచిన మట్టిపెళ్ల
బెత్తిలి. త. తర్జని మొదలైన నాలుగువ్రేళ్ల అడ్డకొలఁత
బెత్తు. దే. బెత్తిక, గౌరవము
బెత్తు. త. బెత్తము
బెత్తులెత్తు. దే. పగుళ్లుపాయు, పెళ్లలులేచు
బెదరింపు. దే. బెదరించుట, జడిపించుట

బెదరు. దే. భయపడు, బెదరు

బెదరుపోతు. దే. భయశీలుఁడు, భయశీలురాలు

బెబ్బులి. దే. వ్యాఘ్రము, పెద్దపులి

బెరడు. దే. వృక్షాదులపైత్వక్కు, బరడు

బెరయు. దే. కలుగు, వ్యాపించు, చేరు, పొందు, తడుపు, ముంచు

బెరసు. త. క్రూరము, ముతక

బెరికి. దే. కొఱఁత, న్యూనత

బెరుకు. దే. భేదము, ప్రయోజనము

బెలము. త. బొక్క, కలుఁగు

బెలయు. దే. వ్యాపించు

బెల్లము. దే. చెఱకురసము కాఁచఁగానైన ముద్ద, గుడము, మగగుఱి

బెల్లి. దే.ఇచ్చకము, లాలనము, వంచకము, వంచకుఁడు, వంచకురాలు

బెల్లించు. దే. వంచించు

బెల్లింపు. దే. బెల్లించుట, వంచనము

బెసుకు. దే. బెడియు

బెస్త. దే. చేఁపలనుబట్టు ఒకజాతివాఁడు, బోయీ

బెహారము. త. వర్తక వ్యాపారము

బెహారి. దే. వర్తకుఁడు

బెళఁకు. దే. చలించు, ఒరయు, చలనము

బెళఁగు. దే. బెడఁగు, మిఱుమిట్లుగొను, కాంతి

బెళగువ్వ } దే. పక్షివిశేషము
బెళవ

బెళుకు. దే. తళతళమని ప్రకాశించు, తళతళమను ప్రకాశము

బే

బే. త. అంబేయొక్కమాఱురూపము

బేఁటు. దే. ఎండిన అడుసులోనగువాని పెళ్ల, కొండలోనగు వానియందలి చీలిక, పేఁటు

బేగడ. దే. కాకిబంగారు, అభ్రకము, రాగవిశేషము

బేడ. దే. పరకరూపాయి

బేడలు. దే. కాయధాన్యముల పప్పు

బేడిగ. దే. పన్ను, అద్దె

బేడిజేము. దే. మాయ, టక్కు

బేడిదము. త. బెడిదము

బేడిస. దే. మత్స్యవిశేషము

బేతాళము. స. పిశాచము, భూతావిష్టమృతశరీరము

బేతాళుఁడు. స. యమకింకరుఁడు

బేది. దే. పాసనము, విరేచనము

బేరకత్తె } త. బేరమాడునది
బేరకత్తియ

బేరకాఁడు. దే. బేరమాడువాఁడు

బేరజేము. దే. కుత్సితపునడక, కుత్సితుఁడు, కుత్సితురాలు

బేరజేములు. దే. పరుషవచనములు

బేరము. త. వర్తకవ్యాపారము, వెలకు వస్తువునిచ్చుకొలఁది నడుగుట, ధరను నిశ్చయము చేయుట

బేరము. స. ప్రతిమ

బేరి. త వాద్యవిశేషము, వైశ్యుఁడు

బేల. త. మూఢుఁడు, ముగ్ధస్త్రీ

బేలరి. దే. మోసకాఁడు

బేలు. దే. మోసము

బేలుపడు }
బేల్పడు } దే. మోసపోవు
బేలుపోవు }

బేలుపఱుచు, బేలుపుచ్చు, బేలువెట్టు } దే. మోసపుచ్చు

బేసము. త. పేసెము, పేశము

బేసరి. దే. ఒకదినుసు ముక్కుఱ

బేసి. దే. సమముకానిది, విషమము

బేసికంటి. దే. శివుఁడు

బేసికైదువుజోదు. దే. మన్మథుఁడు

బేహారము, బేహారము } త. వర్తకవ్యాపారము, బేరము

బేహారి, బేహారి } త. వర్తకవ్యాపారముచేయువాఁడు, వణిజుఁడు, వైశ్యుఁడు

బై

బైకలు, బయికలు } దే. వేవిళ్లు

బైజే, బయిజే } దే. అజ్ఞానము, పిచ్చిపని

బైడాలము, బయిడాలము } దే. కోపము

బైడాలము. స. పిల్లిసంబంధమైనది

బైరవాసము, బయిరవాసము } త. ఉత్తరీయము

బైరాగి, బయిరాగి } త. విరక్తుఁడైన తీర్థవాసి

బైరి, బయిరి } దే. శ్యేనవిశేషము

బైలగు, బయిలగు } దే. బయలుపడు, బైటపడు

బైలు, బయిలు } త. బయలు

బైసణ, బయిసణ } దే. పీణ సారకాయయొక్క బంధనము

బైసి, బయిసి, బవిసి } త. భాగ్యము, గౌరవము, కీర్తి, సిగ్గు

బైసుక, బయిసుక } దే. ప్రతిజ్ఞ, నియమనము

బొ

బొంకణము. త. బొక్కణము

బొంకప్ప. దే. మత్స్యవిశేషము

బొంకరి. దే. అసత్యవాది

బొంకి. దే. బోఁకి

బొంకించు. దే. మోసపుచ్చు, బొంకఁజేయు

బొంకు. దే. అసత్యమాడు, అసత్యము, అసత్యవచనము

బొంకులాఁడి. దే. అసత్యములాడునది

బొంకులాఁడు. దే. అసత్యములాడువాఁడు

బొంగరము. త. బాలురాడుకొను బొమ్మరము

బొంగరాలు. దే. భక్ష్యవిశేషము

బొంగు. దే. ఎండినలావుబోలువెదురు

బొండ, బొండకొయ్య } దే. తప్పుచేసినవారి కాలు చేతులకు తగిల్చెడు దారుయంత్రవిశేషము, ద్రుపదము

బొండము, బొండలము, బొండాము } దే. టెంకాయమీఁదిబోసిక

బొండిగ. దే. తొడిమ, ఈనెమొదలు

బొండు. దే. గుండ్రమైనది

బొండుగ. దే. కంఠనాళము

బొండుమల్లె. దే. గుండుమల్లె

బొండువ. దే. బొండుఁగ

బొండెము. దే. కంచెకై యుపయోగించెడు ముండ్లతడక

బొండ్లము } దే. బొండము, బొండలము
బొండ్లాము }

బొంత. దే. పెద్ద

బొంత. త. దూదిలోనగువానిఁ జేర్చి దట్టముగా కుట్టినగంత

బొంతకాకి. దే. మాలకాకి

బొంతజెముడు. దే. ఒకదినుసు జెముడు

బొంతరఁటి. దే. పెద్దకాయలుగల ఒక దినుసు అరఁటి

బొంతఱాయి. దే. శిలాభేదము

బొంతు. దే. జొన్నలులోనగువానిగింజేల యడుగుననుండు కుమురువంటిపొట్టు

బొంద. దే. రంధ్రము, తాడులోనగుచిన్న చెట్టు, చిన్నగొయ్యి, పిల్లగాఁడు

బొందకోల. దే. మల్లసాధనాయుధవిశేషము

బొందడము } దే. కవచము
బొందళము }

బొందడీఁడు. దే. బొందడము తొడిగిన వాఁడు

బొందపక్కె. దే. మత్స్యవిశేషము

బొందపువ్వు. దే. తాటిమోవుపు పట్టియుం డెడు నూఁగుపూవు

బొంది. దే. శరీరము

బొందియ. దే. పొన్ను

బొందిలీలు. దే. ఒకజాతివాండ్రు

బొందు. దే. దారము, చొక్కా ముడివే సెడుసన్ననాడా, పుష్పసర్పము, వెన్నుఁ దీయుంటకు యోగ్యముగాని వరిలోనగు నది

బొందుపోవు. దే. వరిలోనగునది వెన్నుఁ దీయ యోగ్యము గాకపోవు

బొంజె. దే. అరఁటి ఊఁచ

బొంపిరి. దే. అతిశయము, పూర్ణము

బొక్క. దే. నోరునిండిన పాడియగు తిను బండము

బొక్క. త. బిలము, రంధ్రము, శవమును పూడ్చెడుపల్లము

బొక్కణము. త. సంచి

బొక్కనియ } త. గుఱ్ఱమునకు ఉలవలు పెట్టెడు బొక్కెన, నీళ్లు చేఁదెడియినుపపాత్రము
బొక్కెన }

బొక్కబెరడు. దే. సర్పవిశేషము

బొక్కలాఁడు. దే. సర్పము, కన్నగాఁడు

బొక్కసము. దే. అర్థభారము, భాండాగారము, కోశము

బొక్కి. దే. పండ్లులేనిది, మాంసములేనిది

బొక్కిస } దే. వస్త్రములుపెట్టెడుపెట్టె, చిన్నమూట
బొక్కిసా }

బొక్కు. దే. ఎదేనినోటినిండ వేసికొనితిను, నిండిననోరు, బొక్క

బొక్కులాడు. దే. బొక్కు

బొక్కెన. దే. నీరుపిప్పలిచెట్టు

బొక్కెన. త. గుఱ్ఱమునకు ఉలవలు పెట్టెడుతోలుసంచి, నీళ్లెత్తి పోసెడుతోలు సంచి, నీళ్లు చేఁదెడి యినుపపాత్రము

బొగడ. దే. బుగడ, చూచుకము, మంచెపుఁ గోడుశిఖరము, గందపట్టెమీఁదిగుబ్బ

బొగ్గు. దే. మండిచల్లారినకట్టెతునుక, కాళిక, అంగారము

బొచ్చె. దే కుండలోనగువానిపెంకు, తల పుఱ్ఱె, మీనభేదము

బొచ్చు. దే. రోమము, రోమసమూహము, ఉన్ని

బొజ్జేఁగు. దే. విటుఁడు

బొజెంగుబోటి. దే. విటకత్తె
బొజ్జ. దే. కడుపు
బొజ్జవాఁడు. దే. పెద్దకడుపువాఁడు
బొటనవ్రేలు, బొటమనవ్రేలు, బొటవ్రేలు. దే. పెద్దవ్రేలు, అంగుష్ఠము
బొటిమ. దే. మొటిమ, చిన్నపొక్కు
బొట్ట. దే. వెదురుబద్దలు లోనగు వానిచే నల్లినగాదె
బొట్టడి. దే. దొర్లించెడు నల్లటాయి
బొట్టనగోలలు. దే. బాలక్రీడావిశేషము
బొట్టనవ్రేలు. దే. బొటనవ్రేలు
బొట్టము. దే. గోఁచి
బొట్టవ్రేలు. దే. బొటవ్రేలు
బొట్టియ. దే. బాణముయొక్క చివరనుండు ములికి
బొట్టియ. త. కొడుకు, కూఁతురు
బొట్టియఁడు. త. కొడుకు
బొట్టు. త. తిలకము, బిందువు, జలాదిబిందువు, మంగళసూత్రమునందుగ్రుచ్చెడు స్వర్ణాభరణవిశేషము
బొట్టుగు. త. తిలకవృక్షము
బొట్టుదారము. దే. బొట్టును గ్రుచ్చెడు మంగళసూత్రము
బొట్టువు. త. బొట్టుగు
బొట్టె. త. కొడుకు, కూఁతురు
బొట్టెఁడు. త. బాలుఁడు
బొట్టెకోల. దే. తామరమొగ్గవంటిములికిగల బాణవిశేషము
బొడబొడ. దే. కాఱుటయందగు ధ్వన్యనుకరణము
బొడిగ. త. బాలకుఁడు
బొడిప. దే. చెట్టుయందలి బుడిపి
బొడిమ. దే. పావకోళ్ళబిరడ
బొడియ. దే. రెండు సిద్దెలకువేసెడు పెన
బొడ్డ. దే. అత్తిచెట్టు
బొడ్డనబావి. దే. నడుమ పిల్లనూయిగల కోనేఱు
బొడ్డసరము. దే. పైరులో మొలచు ఒక దినుసు చిన్నచెట్టు
బొడ్డు. దే. నాభి, నూతిచుట్టు ఎత్తుగాపెట్టినగోడ
బొడ్డుఁజెవిక. దే. చుట్టుకొల్లారముపడిమిచొవడి
బొడ్డుపుడక. దే. ఒకదినుసు మ్రానికొఱముట్టు
బొణిగ. దే. సరకుతోనున్న చేతిసిద్దె
బొణిగలు. దే. పొట్టవీడిబద్దలుకానికాయధాన్యము, భక్ష్యవిశేషము
బొత్త. దే. తామ్రాదిపాత్రములబొంద
బొత్తి. దే. మడత, పొర
బొత్తిగ. త. మొదలంట, ఆమూలము
బొద. దే. తృణవిశేషము
బొది. దే. ఓడలుచేసెడుచోటు, ఓడలు బాగుచేయుటకు ఏటిపంచను త్రవ్వు పెద్దగొయ్యి
బొద్ది. దే. ఒకదినుసుకూరాకు
బొద్దిఁక. దే. బరిణెపురుగు
బొద్దు. దే. గోడలు మొదలగువానిఅంచులయందు దేర్పఱచెడు తదవయవవిశేషము, మోఁపు
బొద్దుకీలు. దే. గోడమీఁద బొద్దేర్పఱచి పెట్టెడుకీలు
బొద్దులు. దే. హస్తాభరణవిశేషము
బొనము. దే. మెఱుఁగు
బొప్పఁడు. దే. మూఢుఁడు
బొప్పి. త. పోటుచేత దేహమునందు ఉబ్బుగా లేచెడుబుడిపి, కదుము

బొబ్బ. దే. పొక్కు, కేక, సింహనాదము, పెద్దఅఱపు
బొబ్బమేకము. దే. సింహము
బొబ్బర. దే. చెట్టుమీఁదిబరడు, సస్యవిశేషము
బొబ్బరలు. దే. కాయధాన్యవిశేషము
బొబ్బరించే. దే. బొబ్బవేయు, బొబ్బలు
బొబ్బరింత. దే. బొబ్బరించుట
బొబ్బలి. త. ఒకానొకచెట్టు, బర్బరము
బొబ్బాటము. దే. బొబ్బరింత
బొమ. దే. కనుబొమ, ప్రతిమ, బొమ్మ
బొమముడి. దే. కోపముచేత కలిగెడు బొమలముడి, భ్రుకుటి
బొమముడిపాటు. దే. బొమముడిపడుట
బొమిక. దే. ఎముక
బొమికము. దే. బొమ్మికము
బొమిడిక } దే. కిరీటము
బొమిడికము
బొమిడీకము
బొమ్మ. దే. కనుబొమ్మ, భ్రూవు, ప్రతిమ, బిరుదచిహ్నము, అవమానచిహ్నము, అల్పము
బొమ్మ. త. బ్రహ్మ
బొమ్మంచు. దే. ఎఱుపు, ఎఱ్ఱనిది, వస్త్రాంచలవిశేషము
బొమ్మఁడు, త. బ్రాహ్మణుఁడు
బొమ్మచారి. త. బ్రహ్మచారి, వడుగు
బొమ్మచుక్క. త. అభిజిన్నక్షత్రము
బొమ్మజెముడు. త. సింహుండము
బొమ్మడాయ. దే. మీనభేదము
బొమ్మపెండ్లిండ్లు. దే. బాలికాక్రీడావిశేషము
బొమ్మముడి. దే. బొమముడి
బొమ్మమేడి. దే. కాకిమేడి

బొమ్మరము. త. బాలురాడుకొనుబొంగరము
బొమ్మరములు. దే. బాలక్రీడావిశేషము
బొమ్మరవోవు. దే. భ్రమించు
బొమ్మరాకాసి. త. బ్రహ్మరాక్షసి
బొమ్మరిల్లు. దే. బాలికలు బొమ్మల నుంచి కొనెడి చిన్నయిల్లు
బొమ్మఱాయి. దే. శిలావిశేషము
బొమ్మలాట. దే. బొమ్మనాడించెడు నాటకము
బొమ్మికము } దే. కిరీటము
బొమ్మిడికము
బొమ్మిడీకము
బొమ్మె. దే. మూర్ఖ
బొరిగ. దే. గడ్డిపెల్లగించెడుసాధనము
బొరుగులు } దే. పేలగింజెలు
బొరువులు
బొరుసు. దే. కణిఁతి, వేఁపుడుచేట్టి
బొఱియ. దే. బిలము, పర్వతబిలము, గొయ్యి, లోపలిసీరింకిపోయి యెండిన నారికడపుబొండము
బొఱియచూలి. దే. వాల్మీకి
బొఱ్ఱ. దే. బొజ్జకడుపు
బొఱ్ఱజిట్ట. దే. బొల్లివిశేషము
బొఱ్ఱె. దే. బొఱియ
బొల్లఁడు. దే. బొల్లిగుఱ్ఱము
బొల్లి. దే. తెల్లనిది, తెల్లనివాఁడు, తెల్లనిపొడ
బొల్లికోడి. దే. జలకుక్కుటము
బొల్లిగ్రద్ద. దే. గరుత్మంతుఁడు
బొల్లితనము. దే. అవమానము, శరీరమందలి తెలుపు
బొల్లిపూస. దే. ఇంద్రవల్లివృక్షము
బొల్లిమోముపులుఁగు. దే. గరుత్మంతుఁడు, బొల్లిగద్ద

బొల్లమోరమెకము. దే. భల్లాకము

బొల్లు. దే. అసత్యమాడు, అసత్యము

బొల్లులమారి. దే. అనృతమాడువాఁడు

బొసిక. దే. టెంకాయ మొదలగువాని పైతోలు

బొసుక. దే. బలిసినది, బలిసినవాఁడు

బొసుకు. దే. సిగ్గు

బొళుకుబొళుకు. దే. క్రక్కుట యందగు ధ్వన్యనుకరణము

బో

బోఁకి. దే. కుత్సితపాత్రము, కుండ, జెల గడుగుదోనె

బోఁకె. దే. ఎముక

బోఁటి. దే. వంటి, వంటివాఁడు

బోమ్మె. దే. మూర్ఖ

బోకాణము. స. గుఱ్ఱమునకు ఉలవలు పెట్టెడు బొక్కెన, బొక్కెన

బోగమాట. దే. బోగముదాని నృత్యము

బోగము. త. సుఖము, వెల, లంజెవెల

బోగముది. దే. వెలయాలు

బోగి. దే. సంక్రాంతిపండుగకు తొలిదినము

బోగి. త. భోగముగలవాఁడు,భోగముగలది

బోగు. దే. పూనికి

బోగుబడి. దే. దూఁబఱఁదిండి

బోటి. దే. ఆఁడుది, చెలికత్తె

బోటికత్తియ, బోటికత్తె } దే. చెలికత్తె

బోటితనము. దే. జాణతనము

బోటు. త. కొండ మొదలగు వానియందు ఉబ్బుగ్గానుండుచోటు, ప్రౌఢుఁడు, ధూర్తుఁడు

బోటుఁదనము. త. ధూర్తత్వము,జాణతనము

బోడ. దే. సన్యాసి, మ్రోడు, బోడిది, బోడివాఁడు

బోడఁడు. దే. బోడివాఁడు

బోడతరము, బోడసరము } దే. ఒకానొకచెట్టు

బోడలు. దే. కొమ్ములురానిపశువులు

బోడి. దే. ముండితము, ముండితుఁడు, తల గొఱిగించుకొన్నవిధవ

బోడించు. దే. బోడిచేయు

బోడింపు. దే. బోడించుట

బోడిక. దే. సేవకుఁడు, బాలకుఁడు

బోడు. దే. బోడియైనది, బోడ

బోణి. గ్రా. సరకును తొలుత రొక్కమునకు విక్రయించుట

బోద. త. పక్షిలోనగువానిపిల్ల

బోదన. త. దుర్బోధనము

బోదియ. దే. అడుగునుండి కొమ్మలమొదళ్ల పర్యంతముగల వృక్షభాగము, ప్రకాండము, స్తంభముమీఁదిఅవయవవిశేషము

బోదు. దే. చేమురుసిద్దెలు మోసెడి యెద్దు గంత, గోనె

బోదె. దే. ప్రకాండము, పాదు, స్తంభము మీఁది అవయవవిశేషము, కాలువలేర్పఱచినకట్ట, మళ్లకు కట్టు కాలువ

బోదెకొయ్య. దే. గడపక్రిందికమ్మి

బోధకరుఁడు. స. వేకువను రాజులను నిద్ర మేల్కొలిపెడివాఁడు, వైతాళికుఁడు

బోధకుఁడు. స. ఉపాధ్యాయుఁడు, బోధించువాఁడు

బోధచేయు. దే. బోధించు, ఆలోచనచెప్పు

బోధనము. స. బోధించుట

బోధనీయము. స. బోధింపఁదగినది

బోధనుఁడు. స. బోధించువాఁడు
బోధపడు. దే. తెలియు, ఆకళింతకు వచ్చు
బోధము. స. తెలివి, జ్ఞానము
బోధి. స. రావిచెట్టు, బోధిద్రుమము
బోధించు. స. తెలియఁజేయు, కఱపు
బోధితుఁడు. స. బోధింపఁబడినవాఁడు
బోధిద్రుమము. స. రావిచెట్టు
బోధ్యము. స. బోధనీయము
బోనకత్తియ, బోనకత్తె } త. అన్నము చేసి పెట్టునది, దాసి
బోనకాఁడు. దే. అన్నము చేసిపెట్టువాఁడు
బోనపుట్టిక, బోనపుటిక } దే. భోజనపాత్రము, అన్నము, భక్ష్యములు మొదలగునవి యుంచుకొను బుట్టలోనగునవి
బోనము. త. భోజనము, అన్నము
బోనముకత్తె. త. బోనకత్తె
బోను. దే. మృగములు లోనగువానినిపట్టెడు కపటయంత్రము, పెంపుడుమృగము లుండుటకై చుట్టుకమ్ములమర్చి చేసిన ఒకవిధమైన పెట్టెమొదలగునవి
బోమ. దే. తిమ్మిరి
బోము. దే. బలాత్కారము
బోయ, బోయఁడు, బోయవాఁడు } దే. కిరాతుఁడు, కైవర్తుఁడు
బోయత. దే. బోయది, కిరాతస్త్రీ
బోయి, బోయీ, బోయీఁడు } దే. పల్లకిమోచువాఁడు, బెస్త
బోయెత. దే. బోయత
బోర. దే. ఱొమ్ము
బోరగించు. దే. బోరగిల్లఁజేయు
బోరగిల్లు, బోరగిలు } దే. ఱొమ్ముభూమినాను, ఱొమ్ము భూమినానఁబరుండు
బోరన. దే. శీఘ్రముగా
బోరప్రాఁకుడు. దే. పాము, ఉరగము
బోరిగము. దే. చీఁపురు
బోరు. దే. పెద్ద, వానకురియుటయందగు ధ్వన్యనుకరణము
బోరుక. దే. స్నానము
బోరుకలఁగు. దే. మ్రోఁగు, ధ్వనించు
బోరుకాడించు. దే. బోరుకాడఁజేయు
బోరుకాడు. దే. బిడ్డలుస్నానముచేయు
బోరుకొను. దే. మ్రోఁగు
బోరుకొలుపు. దే. బోరుకొనఁజేయు
బోరుతలుపులు. దే. నగరులోనగువానివాకిటి పెద్దఱెక్కతలుపులు
బోరువ. దే. ఒకదినుసుపెద్దగద్ద
బోరెము. దే. దూదిలోనగువానిమూట
బోర్కాడించు. దే. బోరుకాడించు
బోర్కాడు. దే. బోరుకాడు
బోర్తలుపులు. దే. పోరుతలుపులు
బోలము. స. బాలెంతబోళము
బోలు. దే. లోపలఏమియును లేనిది
బోలె. దే. ఓటికుండ, కుండబొచ్చె
బోలెము. దే. వేగము
బోసి. దే. పండ్లులేనిది, బొక్కి
బోసివడు. దే. బోసివోవు
బోసివాఁడు. దే. దంతహీనుఁడు
బోసివోవు. దే. బోసియగు
బోసేయు. త. భుజించు
బోళము. త. గంధరసము

బౌ

బౌద్ధమతము. స. ఒకానొకమతము

బౌద్ధులు. స. బుద్ధునిమతము నవలంబించే వారు

బ్ర

బ్రక్క. దే. పేదవాఁడు, దీనుఁడు, బక్క

బ్రతికించు. దే. పోషించు, ప్రాణములు కాపాడు

బ్రతుకు. దే. జీవించు, జీవనము, స్థితి

బ్రతుకుఁదెరువు. దే. జీవనోపాయము

బ్రదిమి. దే. జీవనము

బ్రదుకు. దే. బ్రతుకు

బ్రద్ద. దే. తునుక, చీలిక

బ్రద్ద. త. పేము

బ్రద్దపరి. దే. పేములతో నల్లిన కేడెము

బ్రద్దర. దే. తునుక, చీలిక

బ్రద్దలవారు. దే. వేత్రధరులు, బంట్రౌతులు

బ్రధ్నము. స. వేరు, బుధ్నము

బ్రధ్నుఁడు. స. సూర్యుఁడు, శివుఁడు

బ్రమయు. త. భ్రమించు

బ్రమరిదిరుగు } దే. చుట్టివచ్చు
బ్రమరివాఱు }

బ్రమ్మి. త. సోమెదచెట్టు

బ్రమ్మెత. త. బ్రహ్మహత్య

బ్రల్లు. దే. కూలుటయందగు ధ్వన్యనుకరణము

బ్రహ్మ. స. నలువ, విష్ణువు, బ్రాహ్మణుఁడు, ఒక ఋత్విజుఁడు

బ్రహ్మఘాతకుఁడు. స. బ్రాహ్మణుని చంపువాఁడు

బ్రహ్మచర్యము. స. ఆశ్రమవిశేషము

బ్రహ్మచారి. స. బ్రహ్మచర్య వ్రతమునందుండువాఁడు

బ్రహ్మచారిణి. స. బ్రహ్మచర్యము ననుష్ఠించు స్త్రీ

బ్రహ్మజారుఁడు. స. బ్రాహ్మణస్త్రీయొక్క అంకుమగఁడు

బ్రహ్మణ్యము. స. గంగరావిచెట్టు, బ్రాహ్మణహితము

బ్రహ్మణ్యుఁడు. స. వేదమును చేకఁగాఁ జదివినవాఁడు

బ్రహ్మదర్భ. స. ఒకదినుసు ఓమము

బ్రహ్మదారువు. స. గంగరావిచెట్టు

బ్రహ్మనాథుఁడు. స. విష్ణువు

బ్రహ్మనిష్ఠుఁడు. స. బ్రహ్మనిష్ఠగలవాఁడు

బ్రహ్మపుత్రము. స. ఉత్తర హిందూస్థానమందలి యొకనది, విష భేదము

బ్రహ్మపుత్రుఁడు. స. నారదుఁడు, సనకసనందనాదు లగుయోగులు

బ్రహ్మబంధువు. స. అబద్ధపుసాక్ష్యము పలికినందున నిందింపఁబడినవాఁడు, కర్మహీనుఁడైన బ్రాహ్మణుఁడు, దూఱఁబడువాఁడు

బ్రహ్మబిందువు. స. వేదపాఠమునందలినోటితుంపర

బ్రహ్మభూతుఁడు. స. బ్రహ్మత్వమును పొందినవాఁడు

బ్రహ్మభూయము. స. బ్రహ్మత్వము

బ్రహ్మమీమాంస. స. వేదాంతవిచారము

బ్రహ్మము. స. పరమాత్మ, వేదము, తపము, ఒకగ్రహయోగము

బ్రహ్మమేఖలము. స. బ్రహ్మచారులకుమొంజిగా ఉపయోగింపఁబడు తృణవిశేషము

బ్రహ్మయజ్ఞము. స. వేదపాఠము, పితృతర్పణమునకుముందు చేయు నొకకర్మ

బ్రహ్మరంధ్రము. స. నడునెత్తి, మాడపట్టు
బ్రహ్మరథము, స. మృతిపొందిన సన్యాసులను తీసికొని పోయెడు వాహనము
బ్రహ్మరాక్షసుఁడు. స. బ్రహ్మరాక్షసి
బ్రహ్మలిపి. స. తలపుఱ్ఱమీఁది వ్రాఁత, చిక్కుగా నుండువ్రాఁత
బ్రహ్మవర్చసము. స. సదాచారాధ్యయన సమృద్ధి
బ్రహ్మవాది. స. వేదాంతి
బ్రహ్మవిద్య. స. వేదాంతజ్ఞానము
బ్రహ్మవేళ. స. అరుణోదయకాలము
బ్రహ్మసాయుజ్యము. స. బ్రహ్మత్వము
బ్రహ్మసువు. స. మన్మథుఁడు
బ్రహ్మసూత్రము. స. యజ్ఞోపవీతము
బ్రహ్మసూత్రములు. స. ఒకవేదాంత గ్రంథము
బ్రహ్మస్తేయము. స. అక్రమముగా బ్రహ్మ విద్యను సంపాదించుట
బ్రహ్మహత్య. స. బ్రాహ్మణునిచంపుట, అందువలన కలిగినపాపము
బ్రహ్మాంజలి. స. వేదాధ్యయన కాలమందలి మ్రొక్కు
బ్రహ్మాండము. స. భూగోళఖగోళాదికము, గొప్పది
బ్రహ్మాణి. స. సరస్వతీదేవి, నలికండ్లపాము
బ్రహ్మానందము. స. మహాసంతోషము, దేవానందము
బ్రహ్మారణ్యము. స. వేదపారభూమి, మహారణ్యము
బ్రహ్మావర్తము. స. ఢిల్లీపట్టణమునకు వాయవ్యభాగమున నుండెడు దేశవిశేషము
బ్రహ్మాసనము. స. ధ్యానోపాయభూతమైన యాసనవిశేషము

బ్రా

బ్రాఁతి. దే. ప్రేమ, అధికము, దుర్లభము, ప్రియము
బ్రామిక. త. భ్రమ
బ్రాహ్మణకుఁడు. స. అయోగ్యుఁడగు బ్రాహ్మణుఁడు, బ్రాహ్మణమాత్రుఁడు
బ్రాహ్మణబ్రువుఁడు. స. జాతిమాత్రోపజీవియైనబ్రాహ్మణుఁడు, కపటవిప్రుఁడు
బ్రాహ్మణము. స. బ్రాహ్మణసమూహము, వేదభాగము
బ్రాహ్మణయష్టిక. స. చిఱుతేఁకుచెట్టు, బారంగిచెట్టు
బ్రాహ్మణాయనుఁడు. స. విద్వాంసుఁడును సత్కర్మపరుఁడు నైన వంశకర్త వలనఁ బుట్టిన విప్రుఁడు
బ్రాహ్మణి. స. బ్రాహ్మణునిభార్య, నలికండ్లపాము, చిఱుతేఁకుచెట్టు
బ్రాహ్మణుఁడు. స. పాఱుఁడు
బ్రాహ్మణ్యము. స. బ్రాహ్మణసమూహము, బ్రాహ్మణభావము, బ్రాహ్మణకర్మము
బ్రాహ్మణ్యుఁడు. స. శని
బ్రాహ్మము. స. పెద్దవ్రేలి మొదట నుండెడు బ్రహ్మతీర్థము, విద్యయు నాచారముఁ గలవరుని దానే పిలిచి వధూసహితముగ వస్త్రాదులచే నలంకరించి పూజించి కన్య నిచ్చి చేయు వివాహము, బ్రహ్మసంబంధమైనది
బ్రాహ్మి. స. ఒకమాతృక, సరస్వతి, బాఁపనచీమ, పొన్నగంటికూర, బారంగి, సోమిదకూర

బ్రు

బ్రుంగు. దే. ప్రూఁడు, మునుఁగు, మఱుఁగు, చేచ్చు

బ్రుంగుడు. దే. మఱిఁగినది, మునిఁగినది, చేచ్చుట

బ్రుంగుడువడు. దే. మఱుఁగుపడు

బ్రుంగుడుపఱుచు. దే. మఱుఁగుపఱుచు

బ్రుంగుడువాటు. దే. బ్రుంగుడువడుట

బ్రుంగువడు. దే. మగ్నమగు

బ్రుంచు. దే. బ్రుంగఁజేయు, ముంచు

బ్రుయ్యు. దే. నశించు

బ్రుషి, బ్రుసి } స. వ్రతులయాసనము

భ

భ. ఒక అక్షరము

భంగ. స. జేనపవిత్తులు

భంగత. స. అపజయము

భంగపడు. దే. అవమానపడు, ఓడిపోవు

భంగపాటు. దే. భంగపడుట, ఓటమి

భంగపెట్టు. దే. భంగపఱుచు

భంగము. స. చెఱుపు, అల, అవమానము, రోగము, ఓటమి, ఆటంకము, పగులుట, విఱుగుట, త్రుంచుట, వేఱు, భాగము, పడుట, నాశము, తప్పిపోవుట, నిరాకరించుట, పగులు, నిలుపుదల, పారిపోవుట, వంగుట, మోసము, కాలువ, జనుము

భంగి. స. విధము, భంగము, గంజాయి

భంగించు. స. భంగపఱుచు

భంగురము. స. నశించునది, వంకరైనది, నిలుకడలేనిది

భంగ్యము. స. జేనుముపండుభూమి

భంజకము. స. విఱుచునది, చెడఁగొట్టునది

భంజనము. స. విఱుపు, చెడఁగొట్టుట

భంజళి, భంజళిక } స. పామువలె వంకరగాపోయెడి అశ్వగతివిశేషము

భంజించు. స. విఱుచు

భంజిక. స. చిఱుతేఁకుచెట్టు

భంటాకి. స. ములకచెట్టు

భండనము. స. యుద్ధము, దుశ్చేష్ట, కవచము

భండారము. స. బొక్కసము

భండించు. స. బండాటలాడు

భండీరము. స. దిరిసెనపుచెట్టు, చిట్టికూర

భండీరి. స. మంజిటి చెట్టు

భండుఁడు. స. దుశ్చేష్టుఁడు, ఆకతాయి

భంబు. స. నక్షత్రము, ఆకాశము, కిరణము

భంభరాలిక. స. దోమ

భక్తకంసము. స. కంచము

భక్తకారుఁడు. స. వంటవాఁడు

భక్తదాసుఁడు. స. అన్నమునకు కుదిరి పని చేయువాఁడు

భక్తము. స. అన్నము, భాగింపఁబడినది

భక్తవత్సలుఁడు. స. భక్తులయందు ప్రేమ గలవాఁడు, దేవుఁడు

భక్తి. స. భయముతోఁగూడిన స్నేహము, భాగము, సేవ

భక్తుఁడు. స. భక్తిగలవాఁడు

భక్తోపసాధకుఁడు. స. వంటవాఁడు

భక్షకుఁడు. స. తిండిపోతు

భక్షణము. స. భక్షించుట, తిండి

భక్షణీయము. స. భక్ష్యము, తినఁదగినది

భక్షించు. స. భక్షణముచేయు, తిను

భక్షితము. స. భక్షింపఁబడినది

భక్ష్యకారుఁడు, భక్ష్యంకారుఁడు } స. పిండివంటలుచేయువాఁడు

భక్ష్యము. స. తినుబండము, తినఁదగినది
భగందరము. స. మర్మస్థానమునందలి వ్రణము
భగణము. స. నక్షత్రసమూహము, వృత్తముయొక్క చేట్టుకొలఁత
భగము. స. శ్రీ, వీర్యము, ఇచ్ఛ, జ్ఞానము, వైరాగ్యము, కీర్తి, మాహాత్మ్యము, ఐశ్వర్యము, యత్నము, ధర్మము, మోక్షము, యోని, సౌఖ్యము, సౌందర్యము, ప్రేమ, సరసము, నీతి, నిస్పృహ, బలము, అణిమాదిసిద్ధి, ఉత్తరఫల్గునీ నక్షత్రము
భగవంతుఁడు, భగవానుఁడు } స. విష్ణువు, శివుఁడు, దేవుఁడు, బుద్ధదేవుఁడు, పూజ్యుఁడు
భగవతి. స. సరస్వతి, పార్వతి, గంగ. పూజ్యురాలు
భగవద్గీత. స. ఒకవేదాంతగ్రంథము
భగిని. స. తోడఁబుట్టినది, అదృష్టవంతురాలు
భగినిక. స. కడపటిచెల్లెలు
భగినీయుఁడు. స. తోఁడబుట్టినదానికొడుకు
భగుఁడు. స. ద్వాదశాదిత్యులలో నొకఁడు
భగ్గరి. స. భగ్గుమని మండిపడునది
భగ్నము. స. భంగము నొందినది
భజనము. స. సేవించుట, భాగించేట
భజమానము. స. సేవించునది, భాగించునది న్యాయముతోఁ గూడినది
భజించు. స. సేవించు, భాగించు
భజిష్యము. స. సేవింపఁ దగినది, భాగింపఁ దగినది
భటము. స. దినముయొక్క పదునేనవ భాగము
భటిత్రము. స. ఇనుపశలాకకుగ్రుచ్చికాల్చినది, కటకట్లులోనగునవి
భటుఁడు. స. కాలిబంటు, పనివాఁడు
భట్టారకుఁడు. స. సూర్యుఁడు, మునినాట్య పరిభాషయందు రాజు
భట్టారిక. స. గౌరవమైనస్త్రీ, కులదేవత
భట్టిని. స. బ్రాహ్మణుని పెండ్లాము, నాట్య పరిభాషయందు రాజు పెండ్లాము
భట్టు, భట్రాజు } బట్టువాఁడు
భట్టుఁడు. స. బట్టువాఁడు
భణనీయము. స. చెప్పఁదగినది
భద్ర. స. తిథివిశేషము. కృష్ణుని అష్టమహిషులలో నొకతె, గంగానది
భద్రంకరుఁడు. స. ఐశ్వర్యము నిచ్చువాఁడు
భద్రకాళి. స. పార్వతి
భద్రకుంభము. స. రాజద్వారమునందుంచిన జలపూర్ణమైన స్వర్ణకలశము
భద్రదారువు. స. దేవదారువృక్షము
భద్రపర్ణి. స. గుమ్ముడుమొక్క
భద్రబల. స. గొంతెమగోరుచెట్టు
భద్రము. స. శుభము, బంగారు, ఒకకరణము, నాగముస్తె, గజజాతివిశేషము, ఎద్దు, కాటుకపిట్ట, శుభకరము, శ్రేష్ఠము
భద్రయవము. స. కొడిసెకాయ
భద్రశ్రీ. స. చందనము, గంధము
భద్రసురము. స. చేతికటారి
భద్రాకరణము. స. క్షౌరము
భద్రాసనము. స. రాజుకూర్చుండుపీఠము
భద్రుఁడు. స. వీరభద్రుఁడు, పురుషజాతి విశేషము

భము. స. నక్షత్రము, ఆకాశము
భయంకరము. స. భయమును పుట్టించునది
భయము. స. వెఱపు, వెఱపుపుట్టించునది
భయానకము. స. నవరసములలో నొకటి, పులి, రాహువు
భయావహము. స. భయమును గలుగఁ జేయునది
భయోత్పాతము. స. భయమునుకలిగించునది
భరటుఁడు. స. కూలివాఁడు, కుమ్మరవాఁడు
భరణము. స. భరించుట, కూలి, జీతము, అనాథస్త్రీలకు జీవనార్థమై ఇయ్యఁబడు సొమ్ము
భరణి. స. ఒకనక్షత్రము, భూమి
భరణ్యము. స. కూలి, జీతము
భరతంపుటొజ్జ. దే. నాట్యశాస్త్రోపాధ్యాయుఁడు
భరతశాస్త్రము. స. నాట్యశాస్త్రము
భరతుఁడు. స. ఒకానొకరాజు, శ్రీరాముల వారితమ్ముఁడు, మేళముకట్టి జీవించెడి వాఁడు
భరద్వాజము. స. ఏట్రింతపక్షి
భరద్వాజుఁడు. స. ఒకముని, ద్రోణాచార్యుఁడు
భరపడు. స. భారమువహించు
భరము. స. అతిశయము, బరువు, బారువ
భరించు స. మోచు, ప్రోచు, సహించు, పెట్టుకొను
భరితము. స. నిండింపఁబడినది,భరింపఁబడినది
భర్గుఁడు. స. శివుఁడు, ముక్కంటి
భర్జనము. స. వేఁచుట, భృష్టి [పడు
భర్జించు. స. భర్జనముచేయు, వేఁచు, సరి
భర్త. స. మగఁడు, మోచువాఁడు, ప్రోచువాఁడు, ప్రభువు
భర్తృదారకుఁడు. స. నాట్యపరిభాషయందు యువరాజు
భర్తృదారిక. స. నాట్యపరిభాషయందు రాజకూఁతురు
భర్తృమతి. స. భర్తబ్రతికియున్నస్త్రీ
భర్త్సకుఁడు. స. బెదరించువాఁడు
భర్త్సనము. స. బెదరింపుమాట, బెదరించుట
భర్మము. స. బంగారు, జీతము, కూలి
భల్లము. స. బల్లెము, ఎలుఁగుబంటి, బాణము
భల్లాతకి. స. జీడిచెట్టు
భల్లుంగము. స. గట్టివెదురుమొక్క
భల్లుకము } స. ఎలుఁగుబంటి, కోఁతి
భల్లూకము }
భవంతి. స. పుణ్యాత్మురాలు, పుణ్యస్వభావముగల భార్య
భవదీయము. స. నీది
భవనము. స. అగుట, ఇల్లు, స్థానము
భవనీయము } స. కానున్నది
భవితవ్యము }
భవభంగము. స. జన్మరాహిత్యము
భవము. స. పుట్టుక, సంసారము, సత్త, ప్రపంచము
భవాదృశుఁడు. స. నీవంటివాఁడు
భవాని. స. పార్వతి
భవికము. స. శుభము, మేలు
భవిత. స. కాఁగల స్వభావముగలవాఁడు
భవితవ్యము. స. భాగ్యము, శుభము, కాఁదగినది
భవిష్ణువు. స. కాఁగలస్వభావముగలవాఁడు
భవిష్యత్తు. స. కాఁగలది
భవిష్యము. స. భాగ్యము, శుభము, కాఁగలది
భవుఁడు. స. శివుఁడు, వ్రాత్యుఁడు
భవుకము. స. శుభము
భవ్య. స. పార్వతి, గజపిప్పలి

భవ్యము. స. శుభము, ఎముక, శుభమైనది, యోగ్యమైనది, కాఁగలది
భషకము. స. కుక్క
భషణము } స. కుక్కయొక్క మొఱుఁగు
భషితము }
భసలము. స. తుమ్మెద
భసితము. స. బూడిద, బూడిదవర్ణము
భస్త్ర } స. కొలిమితిత్తి, తోలుసంచి
భస్త్రి }
భస్త్రిక. స. చిన్నసంచి
భస్త్రికము. స. ఏటిలోవేసికొని యీదెడు తోలుసంచి
భస్త్రికుఁడు. స. కొలిమితిత్తి ఊఁదువాఁడు
భస్మకారుఁడు. స. చాకలవాఁడు
భస్మగంధిని. స. రేణుకయనుగంధద్రవ్యము
భస్మగర్భ. స. ఇరుగుడుచెట్టు
భస్మము. స ఏదైనను కాలితెల్లగానైన పొడి, బూది, విభూతి
భస్మీకరించు. స. భస్మముచేయు
భళా }
భళి }
భళిర } స. బళా, ప్రశంసనార్థకము
భళీ }

భా

భా. స. సూర్యునివెలుఁగు, కిరణము
భాంగీనము. స. జెనుముపండెడుపొలము
భాండము. స. తొడవు, గుఱ్ఱపుఁదొడవు, కుండ మొదలగుమట్టిపాత్రము, వస్తువు, మొదలిసొమ్ము
భాండాగారము. స. ధనముండుచోటు, బొక్కసము, ఉగ్రాణపుకొట్టు
భాండాగారికుఁడు. స. కోశగృహాధ్యక్షుఁడు
భాండారము. స. సామగ్రులుంచుకొట్టు
భాండి. స. మంజిష్ఠిచెట్టు, మంగలివాని అడపము
భాండికుఁడు. స. మంగలి
భాండీరము. స. ఒకదినుసు మఱ్ఱిచెట్టు
భాక్తికుఁడు. స. ఒకని ననుసరించియుండు వాఁడు
భాగధేయము. స. భాగ్యము, కప్పము, బలి, భాగము
భాగము. స. పాలు, భాగ్యము, ప్రక్క, భాగలబ్ధమైనభూమి
భాగరి. స. పాలివాఁడు, భాగమును తీసికొనువాఁడు
భాగవతము. స. కృష్ణుని చరిత్రముగల గొప్పగ్రంథము, ఒక నాటకము
భాగవతుఁడు. స. దైవభక్తుఁడు
భాగహారము. స. భాగించుట, పంచిపెట్టుట
భాగించు. స. భాగముచేయు, పంచు
భాగితము. స. భాగములుగఁజేయఁబడినది
భాగినేయి. స. మేనకోడలు
భాగినేయుఁడు. స. తోడఁబుట్టినదానికొడుకు, మేనల్లుఁడు
భాగీరథి. స. గంగ, మిన్నేఱు
భాగ్యము. స. అదృష్టము, సుకృతము, భాగింపఁదగినది, ధనము, సౌఖ్యము
భాగ్యవంతుఁడు. స. అదృష్టవంతుఁడు, ధనవంతుఁడు
భాజనత. స. పాత్రత
భాజనము. స. పాత్రము, యోగ్యము, విస్తరి, స్థానము
భాజ్యము. స. భాగింపఁదగినది, భాగము
భాటకము. స. బాడిగ, అవక్రయము, అద్దె, విభాజ్యము
భాణము. స. నాటకభేదము

భాతము. స. ప్రకాశమైనది, ఉదయము
భాతి. స. కాంతి, విధము, వలె
భాద్రపద. స. ఉత్తరభద్రపదానక్షత్రము
భాద్రపదము. స. భాద్రపదమాసము
భాద్రమాతురుఁడు. స. మంచితల్లి కొడుకు
భానము. స. కనఁబడుట, ప్రకాశించుట
భానుఁడు. స. సూర్యుఁడు
భానుమంతుఁడు. స. సూర్యుఁడు, కిరణము గలవాఁడు
భానువు. స. సూర్యకిరణము, సూర్యుఁడు
భామ. స. స్త్రీ
భామము. స. కోపము, సూర్యకిరణము
భామిని. స. క్రీడాసమయమునందుకోపము చూపెడు ఆఁడుది, స్త్రీ
భాముఁడు. స. సూర్యుఁడు
భారకము. స. ముమ్మరము, బరువు
భారకర్త. స. భారమును వహించువాఁడు
భారకుఁడు. స. బరువు మోసెడి కూలివాఁడు
భారతము. స. వ్యాసప్రోక్తమైన ఐదవ వేదము, ఆంధ్రభారతము, హిమవత్పర్వతమునకును దక్షిణసముద్రమునకును నడుమనున్న దేశము అనఁగా హిందూదేశము
భారతి. స. సరస్వతి, ఒక కావ్యవృత్తి, వాక్కు
భారతుఁడు. స. నట్టువుఁడు
భారద్వాజము. స. ఏట్రింతపక్షి
భారద్వాజి. స. అడవిప్రత్తిచెట్టు
భారము. స. బరువు, బారువ
భారయష్టి. స. కావడిబద్ద
భారవాహుఁడు. స. బరువు మోసెడువాఁడు
భారీ. గ్రా. గొప్ప, పొడుగు

భారూపము. స. ఆత్మ, పరబ్రహ్మము
భారోపజీవి. స. బరువు మోసిజీవించువాఁడు
భార్గవి. స. లక్ష్మి, పార్వతి, గఱికగడ్డి
భార్గవుఁడు. స. శుక్రుఁడు, పరశురాముఁడు
భార్గి. స. బారంగిచెట్టు
భార్య. స. అగ్నిసాక్షిగ పెండ్లాడిన పెండ్లాము, పత్ని
భార్యాజితుఁడు } స. పెండ్లాముమాట జవ
భార్యాటికుఁడు } దాఁటనివాఁడు
భార్యాటుఁడు. స. తనభార్యయొక్క జారత్వమువలన జీవించువాఁడు
భాలము. స. ఫాలము, వెలుతురు
భాలూకము. స. భల్లుకము
భావ. స. ఒకసంవత్సరము
భావగర్భము. స. రహస్యార్థము
భావజుఁడు. స. మన్మథుఁడు, తలఁపుచూలి
భావన } స. కలుగఁజేయుట, కారణ
భావనము } ము, వృద్ధిచేయుట, తలంపు, భక్తి, ధ్యానము, ఏర్పాటుచేయుట, జ్ఞాపకము,ఋజువు, వాసనకట్టుట, పండ్లరసము మొదలగువానియందు మందు దినుసులను నానవేయుట
మేము. దే. అస్మచ్ఛబ్ద ప్రథమాబహువచనము
మేముడు. దే. మేకోలు, సమ్మతి
మేమెయి / మైమై } దే. అనాయాసము
మేయము. స. కొలఁతవేయఁదగినది, ఎఱుఁగఁదగినది
మేయు. దే. పశ్వాదులు మేఁతఁదిను
మేర. త. ఎల్ల, మర్యాద, క్రమము, ఏర్పాటు
మేరతప్పు. దే. హద్దుమీఱు
మేరు / మేరువు } దే. సారువ, శిఖరమునందుంచెడు మణి, హారమధ్యమునందు వ్రేలెడుమణి, వీణాగ్రము
మేరువు. స. ఒకానొకపర్వతము, హేమాద్రి
మేలమాడు. దే. పరిహాసము చేయు
మేలము. దే. పరిహాసము
మేలి. దే. శ్రేష్ఠము, మేలైనది
మేలిమి. దే. తప్తకాంచనము, అపరంజి, ఉత్తమత్వము, గౌరవము, ఆధిక్యము
మేలిల్లు. దే. మేడ, సౌధము
మేలు. దే. శుభము, ఉపకారము, పుణ్యము, సుకృతము, విశేషము, లాభము, వలపు, మదము, శుభమైనది, శ్రేష్ఠము, ప్రశంసనార్థకము, అధికము, ఉపరి
మేలుకట్టు. దే. వితానము, సోపానము
మేలుకను / మేల్కాచు } దే. మేలుకొను
మేలుకనుపు / మేల్కానుపు } దే. మేలుకొనఁజేయు, మేలుకొలుపు
మేలుకమ్మిచీర. దే. స్త్రీవస్త్రభేదము

మేలుకాంచు
మేల్కాంచు
మేలుకొను
మేల్కొను } దే. నిద్రఁదెలియు, జాగ్రత్తపడు

మేలుకొలుపు. దే. మేలుకొనఁ జేయు

మేలుకొలుపులు. దే. ఉదయమందు మేలుకొల్పుటకై పాడుపాటలు, సుప్రభాతములు

మేలుకోలు. దే. మేలుకొనుట,అవబోధము

మేలుచేయి. దే. హెచ్చు, హెచ్చైనది, హెచ్చైనవాఁడు, గెలుపుగలవాఁడు, గెలుఁపుగలది

మేలుపడు
మేల్పడు } దే. వలపుగొను, మోహపడు

మేలుబంతి. దే. శ్రేష్ఠము, శ్రేష్ఠుఁడు,విద్యార్థులుచూచివ్రాయ మాదిరికిమీఁద మొదటవ్రాసినఅక్షరములపఙ్క్తి,చూచి యేదేని ఒకపని నేర్చుకొనుటకుఁ గాని చేయుటకుఁగాని మొదట నేర్పడినమాదిరి

మేలుమచ్చు. దే. చంద్రశాల, మేడ

మేలుమచ్చులు. దే. బాలికాక్రీడావిశేషము

మేలురాశి. దే. తూర్పెత్తినధాన్యపుప్రోగు, గట్టిగింజలప్రోగు

మేలువాఁడు. దే. జారుఁడు, వలపుకాఁడు

మేవ. దే. మత్స్యవిశేషము

మేవడి. దే. నమ్రత, ఉపాయము, ఉచితము

మేవడికాఁడు. దే. నమ్రతగలవాఁడు, ఉపాయముగలవాఁడు

మేవు. దే. మేగు

మేషకము. దే. ఒకదినుసు మొక్క

మేషము. స. పొట్టేలు, ఒకరాశి

మేషి. స. ఆఁడుగొఱ్ఱె

మేహనము. స. మగగుఱి, మూత్రము, మూత్రవిసర్జనము

మేహము. స. రోగవిశేషము, మూత్రము, మూత్రవ్యాధి,మూత్రవిసర్జనము, మేఁక

మేళకము. స. సంగమము, కూడిక

మేళగాఁడు. దే. మేళము వాయించువాఁడు, వేశ్యాదిజనసమూహములోనివాఁడు, మేళపుపెద్ద

మేళగించు
మేళవించు } త. జతగూడు, కలియు, జతగూర్చు, కలుపు, నాట్యాద్యారంభమందు శ్రుతులు మొదలగునవి కలుపు

మేళనము. స. కూడిక, మేళకము

మేళము.దే. వేషగాండ్రయొక్కగానినటుల యొక్కగానివాయించువాండ్రయొక్క గాని గుంపు, నాగసరము మొదలగు వాద్యములజత

మేళము. స. కూడిక, రాగానుగుణముగ స్వరస్థానములయందు మెట్లుకుదుర్చుట, వేశ్యాదిజనసమూహము

మేళముచేయు. దే.వాద్యములను వాయించు

మై

మై
మయి } దే. కొన్నియెడల తృతీయావిభక్తియందు వచ్చెడి ప్రత్యయము, దేహము, విధము, పార్శ్వము, ప్రక్కతడవ

మైకము
మయికము } దే. మత్తు

మైకొను
మయికొను } దే. అంగీకరించు, నెఱవేర్చు

మైకోలు
మయికోలు } దే. సమ్మతి, ఇయ్యకోలు

మైజోఱు
మయిజోఱు } దే. చీరమొదటికొంగు

మైతాలుపు
మయితాలుపు } దే. ప్రాణి, శరీరి

మైత్రము. స. దినముయొక్క మూఁడవ భాగము

మైత్రావరుణి. స. అగస్త్యుఁడు

మైత్రి. స. మిత్రభావము, మిత్రకర్మము, అనూరాధానక్షత్రము

మైత్ర్యము. స. మిత్రభావము,మిత్రకర్మము

మైథునము. స. గ్రామ్యధర్మము, కూడిక

మైద
మయిద } దే. గోరంటమొక్క

మైద
మయిద } త. మైకము, మదము

మైదానము
మయిదానము } దే. బయలు

మైదు
మయిదు } త. మాయ, మైకము, చొక్కు పొడి

మైనపుబిడ్డి
మయినపుబిడ్డి } దే. మైనపుగుడ్డ

మైనపువత్తి
మయినపువత్తి } త. దీపము వెలిఁగించుటకు మైనముతో చేసినవత్తి

మైనము
మయినము } త. సిక్థకము, మధూచ్ఛిష్టము

మైనికుఁడు. స. జాలరి, కైవర్తుఁడు

మైపూఁత
మయిపూఁత } దే. అంగరాగము

మైపోక
మయిపోక } దే. తేలిక

మైమఱపు
మయిమఱపు } దే. పారవశ్యము

మైమఱువు
మయిమఱువు } దే. కవచము

మైమై
మయిమయి } దే. అనాయాసము, అనాయాసముగా

మైరేయము. స. చెఱకురసమునఁ జేసిన మద్యము

మైల
మయిల } త. మాలిన్యము, అశుచిత్వము, మలినవస్త్రము, చీఁకటి, మలినము, అశుచి

మైలక్రోవి
మయిలక్రోవి } దే. మురళి

మైలపడు. త. మలినమగు, అశుచియగు

మైలారు
మయిలారు } దే. ఒకక్షుద్రదేవత

మైలావు
మయిలావు } దే. పొగచాయగల ఆవు

మైలుతుత్తము
మయిలుతుత్తము } త. మయూరతుత్థము

మైవడి
మయివడి } దే. సమ్మతి, అనుకూల్యము, విధము, సౌమ్యత, అనుకూలము

మైసాక్షి. దే. పొగవేయుటకు పనికివచ్చు ఒకమందుదినుసు

మొ

మొంటె. దే. బాలిక లాడుకొనెడు చిన్న చేఁట, మొరిఁటె

మొండరి. దే. మొండితనముగలవాఁడు

మొండాడు. దే. మొండాటలాడు

మొండి. త. చేతులు కాళ్లు తెగినవాఁడు, మూర్ఖుఁడు, కొంత తెగినది, మొక్కపోయినది, వట్టిది

మొండికట్టె. త. మొండితనముగలవాఁడు, మూర్ఖుఁడు

మొండిచేయు. దే. మూర్ఖముతో నెదిరించు

మొండు. త. మొండి

మొండెపుగాము. త. రాహువు

మొండెపురక్కసుఁడు. త. కబంధుఁడు

మొండెము, మొండియము } త. తలతెగినశరీరము, కబంధము, ఖండము

మొకమలు, మొకమాలు } దే. ఒకానొక మేలుదినుసు పట్టు

మొకము. త. మొగము

మొకరము. దే. స్తంభము, గడెమ్రాను, మొక్కరము

మొకరి. త. మ్రోఁగునది, అసంబద్ధవచనము లాడునది

మొకరితుమ్మెద. దే. ధ్వనిచేయుతుమ్మెద, గండుతుమ్మెద

మొక్క. త. మొలక, చిగురుమొలక, వ్యర్థము, మొనమడఁగినది

మొక్కఁడు. దే. బలిసినవాఁడు

మొక్కచెడు. దే. అవమానపడు

మొక్కచెఱుచు. దే. భగ్నముచేయు, అవమానపఱుచు

మొక్కచేయు. దే. పదనుచెఱుచు

మొక్కటీఁడు. త. కరినుఁడు, ముష్కరుఁడు

మొక్కట్టు. దే. ముఖవైఖరి

మొక్కడి, మొక్కడీఁడు } దే. చిన్నకొమ్ములు గల యేనుఁగు

మొక్కపడు. త. భంగపడు

మొక్కపఱుచు. త. భంగపఱుచు, ఓడించు

మొక్కపోవు, మొక్కలుపోవు } దే. మొనమడఁగినదగు భంగపడు

మొక్కపుచ్చు. దే. మొక్కపోవఁజేయు భంగపఱుచు

మొక్కమామిడి. దే. జీడిమామిడిచెట్టు

మొక్కము. త. ఒకానొకచెట్టు, ముష్కకము

మొక్కరము. దే. స్తంభము, గడెమ్రాను

మొక్కలము. త. ముష్కరత్వము, శౌర్యము, ధైర్యము, ఉత్సాహము

మొక్కలములు. త. ముష్కరవచనములు

మొక్కలి. త. ముష్కరుఁడు, శూరుఁడు

మొక్కలించు. త. ముష్కరముచేయు ఉత్సహించు

మొక్కలింపు. త. ముష్కరము చేయుట

మొక్కలికాఁడు, మొక్కలీఁడు, మొక్కలుఁడు } దే. ముష్కరుఁడు, శూరుఁడు, కావలివాఁడు

మొక్కలు. దే. ఒకదినుసుజొన్నలు

మొక్కు. దే. దండముపెట్టు, ముడుఁగు దండము, మ్రొక్కు

మొక్కుబడి. దే. దేవతాప్రార్థన, మ్రొక్కుబడి

మొగ. త. అప్రాణివస్తుముఖము, మొదలు ద్వారము, మొగ్గ, మొన, నదీసముద్రాదులముఖము

మొగకట్టు. దే. మ్రోఁగు

మొగకొను. దే. అభిముఖమగు, మొదలుపెట్టు

మొగకొలుపు. దే. మొగకొనఁజేయు

మొగచాటు. దే. మొగముకొట్టునది, వెగటు

మొగడ. త. మొగ్గ, గుబ్బ

మొగడించు. త. మొగడు, ముకుళించు
మొగడు. దే. ఇంటినడికొప్పు, మొండి
మొగతప్పు } దే. పిఱుతివియు, విముఖ
మొగతిరుగు } మగు
మొగదల. దే. ఎదురు, ముందటిభాగము
మొగపడు. త. చూచు
మొగపాళము } దే. ఇల్లు మొదలగువాని
మొగవాళము } ముందటిభాగము, నిస్సరణము
మొగపిఱికి. దే. తాఁబేలు
మొగపు దే. హారాదుల ముఖభాగము
మొగమిచ్చు. దే. సుముఖుఁడగు
మొగము. త. ముఖము, ఎదురు, ద్వారము ముఖ్యము
మొగముట్టు. దే. అశ్వముఖాలంకారము
మొగమున. త. తోడుతో
మొగమోట } దే. దాక్షిణ్యము, సంకో
మొగమోటము } చము
మొగమోడు. దే. దాక్షిణ్యపడు, సంకోచించు
మొగరంబము. దే. తుమ్మెద
మొగరము } దే. వ్యూహము
మొగ్గరము }
మొగరించు. దే. ఆక్రమించు
మొగలి. దే. కేతకీవృక్షము
మొగలింగ. దే. ఉలిమిరిచెట్టు
మొగలిపనస. దే. అనాసచెట్టు
మొగలిఱేకు. దే. స్త్రీ శిరోభూషణవిశేషము, కంఠనఖక్షతము
మొగలివాకిలి. దే. తలవాకిలి, హజారము
మొగలేఱు. దే. నదీవిశేషము, సువర్ణముఖి
మొగవడము. త. ఏనుఁగుమీఁదకప్పెడు నల్లకంబళము

మొగవాడ. దే. గోపురద్వారము
మొగవీణె. త. వాద్యవిశేషము, ముఖవీణ
మొగసరి. త. మొగముట్టు, అశ్వముఖాలంకారము
మొగసల } త. నగరి తలవాకిటి చావడి,
మొగసాల } తలవాకిటిపంచె
మొగసిరి. దే. వశ్యక్రియ
మొగాళము. దే. ఏటి కాలువయొక్క మొగదల
మొగి. త. పూనిక, మొత్తము, విధము, ఆవృత్తి, ముందుగా
మొగియు. త. పూను, కవియు, చేర్చు
మొగుచు. త. ముకుళింపఁజేయు, మొగుడుచు
మొగుడు. త. ముకుళితమగు
మొగుడుచు } త. మొగుడఁజేయు
మొగుడ్చు }
మొగుడుదామర. త. ముడుఁగుదామర, నమస్కారి
మొగులు } దే. మేఘము
మొగిలు }
మొగులుకడిమి. దే. నీరుకడిమిచెట్టు [రము
మొగులుదారి. దే. ఆకాశము, మేఘద్వా
మొగులువిరి. దే. జలము, మేఘపుష్పము
మొగుపు. దే. దండము, నతి
మొగ్గ. త. ముకుళము, వేశ్యాదులు తలపాదములతోఁ జేరునట్టు విల్లువలె వెలికిల వంగుట
మొగ్గతిలు. దే. వంగు
మొగ్గరము. దే. వ్యూహము
మొగ్గలము. దే. మొక్కలము
మొగ్గవాలు. దే. మొగ్గలువేయు
మొగ్గవిచ్చు. దే. వికసించు, యథాయథలగు
మొగ్గు. దే. వంపు, వంగు, ఒఱగు, సమ్మతించు ఇష్టము, విశేషము, తూనికలోపెచ్చు

మొటిక
మొట్టిక } దే. మొలక, తునుక

మొటిమ. దే. ప్రాయమునందు మొగమున లేచెడు చిన్నపొక్కు, అవగండము, పొట్టి

మొట్టమొదలు. దే. అన్నిటికి మొదలు

మొట్టికాయ. దే. తలమీఁదవ్రేళ్లకణుపులతో పొడిచెడుపోటు

మొట్టు. దే. వ్రేళ్లకణుపులతో నెత్తిమీఁద కొట్టు, తలమీఁద వ్రేళ్లకణుపులతో కొట్టుట

మొట్టె. దే. మత్స్యవిశేషము

మొట్లమారి. దే. మొట్టికాయలుతినువాఁడు

మొడికట్టు. దే. విధము

మొత్త. దే. వాకిటిలోపలిప్రక్కగోడ, నీళ్లదగ్గిర పచ్చికపెళ్లలు మొదలగువాని చేత ఏర్పఱుపఁబడినమిట్ట, పిట్టలు

మొత్తపిరి. దే. ఏతపుకడపక్రింద మెత్తగా నుండుటకై అరిణ మొదటనుంచెడుఅల్లిక పిరి

మొత్తము. త. సమూహము, తఱచు, తఱచైనది, అంతకము, కుల్లు

మొత్తు. దే. కొట్టు, నఱకు, దెబ్బ

మొత్తుకొను. దే. దుఃఖముచే మోఁదుకొను

మొత్తుకోళ్లు. దే. ఏడ్పు. పెడబొబ్బలు

మొత్తులాడు. దే. కొట్లాడు

మొత్తువడు. దే. కొట్టువడు

మొదటివేల్పు. దే. బ్రహ్మ, సురజ్యేష్ఠుఁడు

మొదలు. దే. ఆది, పూర్వము, మూలము, వృక్షమూలము, మూలధనము, ప్రభృతి

మొదలుకొను. దే. ప్రారంభించు, మొదలు చేయు, తొట్టు

మొదలుచెడు. దే. అంతయు నశించు

మొదలుపెట్టు. దే. ప్రారంభించు

మొదవ. దే. తృణవిశేషము

మొదవు. దే. పాఁడియావు

మొదుక. దే. కఱకు, దట్టము

మొదుకన. దే. కఱకుఁదనము, బరువు

మొద్దఁడు. త. మూర్ఖుఁడు, లావైనవాఁడు

మొద్దు. త. కొమ్మలునఱికినమ్రాను, దుంగ, మూర్ఖుఁడు, మూర్ఖురాలు, వాఁడిలేనిది, లావు

మొద్దువోవు. దే. వాఁడిలేనిదగు

మొన దే. అగ్రము, వ్యూహము, సైన్యము, ముందు

మొనకట్టు. దే. ఉత్సహించు, ఉత్సాహము, ఒకానొక స్తంభనమూలిక

మొనకాఁడు. దే. సేనాధిపతి, శూరుఁడు, ముఖ్యుఁడు

మొనకొను. దే. మొనయు

మొనగాలు. దే. అశ్వముయొక్క అస్కందితవిశేషము

మొనచేయు. దే. మోహరించు

మొనచేన్ను. దే. చేన్నుమొన

మొనదప్పు. దే. విముఖమగు

మొనపు. దే. మొనయఁజేయు, పూనఁజేయు, కలుగఁజేయు, పూనిక

మొనయు. దే. పూను, కలుగు

మొనరు. దే. ఒప్పు

మొనసరి. దే. శూరుఁడు

మొన్న. దే. కడచినదినమునకు ముందు [దినము

మొప్పలు. దే. చేఁపమెడ కిరుప్రక్కల నుండు ద్వారములు

మొప్పె
మొప్పియ } దే. మూర్ఖుఁడు, గఱకు, ముష్కరురాలు

మొయిలు
మొయులు } దే. మేఘము

మొర. దే. మోర

మొరటు. దే. మోటు, మోటువాఁడు

మొరడు. దే. మ్రోడు, స్థాణువు

మొరపనేల. దే. గులకఱాళ్లనేల

మొరపము. దే. మ్రోఁత, ధ్వని

మొరము. దే. గులకఱాయి, శర్కర, గండ్రయిసుక

మొరయిక. దే. మొరపము, మ్రోఁత

మొరయు. దే. మ్రోయు

మొరలి. దే. మోరటిచెట్టు, ప్రియాల వృక్షము

మొరసు. దే. మొరము, మోటు, మూఢుఁడు

మొరిఁటె. దే. బాలికలాడుకొనెడు చిన్న చేఁట

మొర్సు. దే. మొరము

మొఱ. దే. ఆర్తధ్వని

మొఱఁగు. దే. పొంచు, వంచించు, వంచన, వంచకుఁడు

మొఱక. దే. న్యూనత, న్యూనము

మొఱకడము. దే. దౌష్ట్యము

మొఱకు. త. మూర్ఖుఁడు, పరుషము

మొఱకుఁడు. త. మూర్ఖుఁడు

మొఱమొఱ. త. వస్త్రము మొదలగువాని మ్రోఁత

మొఱమొఱలాడు. దే. మొఱమొఱయని మ్రోయు

మొఱప. దే. మొనమడఁగినది, మొక్క

మొఱపపోవు. దే. మొక్కపోవు

మొఱసడము. దే. ఉడుపకుక్క, మోటకుక్క

మొఱి, మొఱికి } దే. మొఱి

మొఱుఁగు. దే. కుక్కకూయు, కూయు, కుక్కకూఁత, కూఁత

మొఱుఁగుడు. దే. కుక్కకూఁత, భషణము

మొఱువు. దే. మొఱుఁగు

మొఱ్ఱి. దే. మొఱ

మొఱ్ఱి. దే. అంగన్యూనత, అంగన్యూనము

మొఱ్ఱిపోవు. దే. అంగన్యూనమగు

మొల. దే. కటిప్రదేశము, చీల, త్రాసుముల్లు

మొలక. త. అంకురము, అంకురిత బీజము, ఆసనమునందలి దుర్మాంస విశేషము, అర్శరోగము అనఁగా మూలవ్యాధి, వ్రణమునందలి దుర్మాంసవిశేషము, లేఁత

మొలకకట్టు. దే. అడుసునందుఁ జల్లుటకుఁగాను విత్తనము మొలకలెత్త తడిపి ముడియకట్టు

మొలకట్టు. దే. మొలనూలు, కట్టుకోక, నడుమునకు కట్టుకొనునది

మొలకత్తి. దే. బాఁకు

మొలకబంగారు. త. పుట్టలలో పురుగుల వలన కలిగెడుబంగారు

మొలకెత్తు. దే. మొలచు

మొలగులికి. దే. సస్యవిశేషము

మొలగులుకులు, మొలకొలుకులు } దే. ధాన్యవిశేషము

మొలచు. త. మొలకెత్తు, అంకురించు

మొలతెంచు. దే. కలుగు, పుట్టు

మొలత్రాడు. దే. పురుషుని కటిసూత్రము

మొలత్రాసు. దే. మొల అనగా ముల్లుగల త్రాసు

మొలనూలు. దే. ఆఁడువారు అలంకారార్థము ధరించెడు కటిసూత్రము, రశన

మొలవ. త. మొలక, అంకురము

మొలవేయు. దే. విత్తులునాటు

మొలాము. దే. బంగారులోనగువానిపూఁత, పుంటికి పూసెడు మందు

మొలుగు. దే. నల్లచాయచెక్క, మోలుగు

మొల్క. త. మొలక

మొల్చు. త. మొలచు

మొల్ల. దే. కుందము

మొల్లమి. దే. సాంద్రత, సాంద్రము

మొల్లము. దే. తఱచు, తఱచైనది, అధికము

మొల్లము. త. ధనము

మొల్లాము. దే. మొలాము

మొవు. దే. మోవు

మొవుడు. త. మొగుడు, ముకుళితమగు

మొవ్వ. దే. మోవు

మొసలి. దే. జలజంతువిశేషము, నక్రము

మొసలికాటు. దే. మకరముఖాకృతి గల
 ఖడ్గముష్టి, గ్రాహ్యతలము

మొసలిదోరణము. దే. మకరతోరణము

మోసలిరాసి. దే. మకరరాశి

మొసలివాపోఁగులు. దే. మకరకుండలములు

మొసలివాయి }
మొసలివా } దే. మొసలికాటు

మొహదా. దే. అడ్డకత్తి, పట్టిసము

మొహరీ. దే. ముప్పది చిన్నములయెత్తు
 బంగారు నాణెము

మొహాళము. దే. ఒకదినుసుకూరాకుచెట్టు

మో

మోఁకఱించు }
మోఁకఱిల్లు }
మోఁకఱిలు }
మోఁకఱిల్లఁబడు }
మోఁకఱిలఁబడు }
మోఁకారించు } దే. మోఁకాళ్లనేలకాన ముందఱికొఱగు

మోఁకాలి. దే. జానువు

మోఁచేతిమద్దుపట్టిల్లు. దే. రెండిడ్లు కలిపి
 కట్టినకట్టడము

మోఁచేయి }
మోఁచెయి } దే. కూర్పరము

మోఁత. దే. బరువు, భారము

మోఁద. దే. మోఁదుచేతకట్టిన నెత్తురుగడ్డ

మోఁదకట్టు. దే. మోఁదుచేత నెత్తురుకట్టు

మోఁదు. దే. కొట్టు, ప్రహరించు, దెబ్బ

మోక. త. మొలక

మోకు. దే. లావుత్రాఁడు, వరాటము

మోక్షపురి. స. కాంచీపురము

మోక్షము. స. కైవల్యము, విడుపు, మొ
 క్కపుచెట్టు, గ్రహణముయొక్కతుద,
 ఋణవిమోచనము

మోఘ. స. కలిగొట్టుచెట్టు

మోఘపుష్ప. స. గొడ్డురాలు

మోఘము. స. వ్యర్థము, దీనము

మోచ. స. అరఁటిచెట్టు, బూరుగుచెట్టు

మోచక. స. ముచ్చె

మోచకము. స. అరఁటిచెట్టు, మునగచెట్టు
 విడుచేసది, విసుగునది

మోచనము. స. మోక్షము, విడుపు

మోచని. స. ముచ్చె

మోచము. స. మునగచెట్టు

మోచితము. స. విడిపింపఁ బడినది

మోచు. దే. ఆను, వహించు, మొదలుకొను,
 సంభవించు

మోట. దే. ఎడ్లను కట్టినీళ్లుతోడు కపిలె

మోట. త. మొద్దు, ముతక

మోటకత్తి. త. మచ్చుకత్తి

మోటనము. స. ఆక్షేపించుట, పొడిచేయుట

మోటపాటిరెడ్లు. దే. రెడ్లలో నొకతెగవారు

మోటబరి. దే. బరువుమోసెడియెద్దు

మోటాసపడు. దే. మాటువేసికొనిబాణములను వేయు

మోటించు. దే. పోటీగా నిలుపు

మోటిక. దే. మొటిక

మోము. త. మ్రోడు, తట్టువగుజ్జము, పందికెదుట మనుష్యాకారముగా నిలిపినకపటలక్ష్యము, మూర్ఖము, మూర్ఖుఁడు

మోటుకాఁడు. దే. మొరగాఁడు

మోటుతనము. త. మూఢత్వము, మూర్ఖత్వము

మోటువామెకము
మోటుమెకము } దే. అడవిపంది

మోట్టాయితము. స. స్త్రీల శృంగారచేష్టావిశేషము

మోడ. దే. ఉప్పుపండించుచోటు

మోడము. దే. మేఘావరణము, మందారము

మోడి. దే. వేశ్యాదులు మొగ్గవాలి కాలికి సమీపమందుంచినవస్తువు నెత్తుట, బింకము, వ్రాఁతయొక్క వైఖరి, పిప్పలిదంటు

మోడు. దే. స్థాణువు, మొక్క, మ్రోడు

మోడుచు
మోడ్చు } త. మొగుడుచు

మోడుపడు
మోడ్పడు } త. మ్రోడగు, మొక్కయగు, తునుఁగు, ఖండితమగు

మోడుపు
మోడ్పు } దే. మొగుడుట, దండము

మోద. దే. తములపాకులకట్ట

మోదకప్రియుఁడు. స. విఘ్నేశ్వరుఁడు

మోదకము. స. కుడుము, లడ్డు

మోదకిక. స. మిరాయి [షము

మోదనము. స. సంతోషపెట్టుట, సంతో

మోదమానము. స. సంతోషించుచున్నది

మోదము. స. సంతోషము, పరిమళము

మోదయము. దే. తృణవిశేషము

మోదించు. స. సంతోషించు

మోదిల్లు
మోదిలు } స. మోదించు

మోదుగు. దే. కింశుకవృక్షము

మోదుగు తొడిమలు. దే. శాలిధాన్యవిశేషము

మోదుగుమాడలు. దే. శాలిధాన్యవిశేషము, మోదుగువిత్తులు

మోదువు. దే. మోదుగు

మోదెన
మోదెనము } దే. శివమల్లి చెట్టు

మోపరి. దే. మోపుమోయువాఁడు, భారవాహి

మోపాది. దే. అపాయము

మోపి. దే. విధవ, ముండమోసినది

మోపిక. దే. భారము

మోపిడు. దే. విల్లుఎక్కుపెట్టు

మోపు. దే. మోయఁజేయు, మోపించు, ఆనించు, ఆరోపించు, గడ్డిమొదలగువాని పెద్దకట్ట, భారము, వింటినారి, అధికము

మోపుకాఁడు. దే. మోదువాఁడు

మోపుదల. దే. ఆరోపణము, భారము

మోపెట్టు. దే. ఎక్కిడు

మోము. త. మొగము

మోముకొను. ధే. వహించు

మోముముట్టు. దే. మొగముట్టు

మోమోట
మోమోటము } దే. మొగమోట, ముఖప్రీతి

మోమోటపడు
మోమోడు } దే. మొగమోడు

మోయించు. దే. వహింపఁ జేయు

మోయు. దే. భారము వహించు

మోర. దే. పశ్వాదులదీర్ఘముఖము, నిందయందు మనుష్యముఖము

మోరట. స. చాఱచెట్టు

మోరటము. స. ఊడుగుఁబువ్వు, చెఱకువేరు, ఈనిన మూఁడుదినములకు పైఁబడ్డ పాలు, మజ్జిగ

మోరటి. దే. ప్రియాలవృక్షము

మోరటిల్లు
మోరటిలు } దే. మోము మీఁదికెత్తు

మోరత్రోపు. దే. పరాఙ్ముఖత్వము, మూతులు తిప్పుట

మోరపక్కె. దే. మత్స్యవిశేషము

మోరపాక. దే. దూలములు లేకయే గడ్డితాటియాకులతో నేసికట్టిన యిల్లు, ఓరపాక

మోరలి. దే. ఒకవిధమగు ఫలవృక్షము

మోరు. దే. పర్వతశిఖరము, వాచి కదుము కట్టుట

మోరు. త. మజ్జిగ

మోరుండ. దే. భక్ష్యవిశేషము

మోఱకము. త. మూర్ఖత్వము, మూర్ఖము

మోఱకత్తె. త. మూర్ఖురాలు

మోఱకు
మోఱకుఁడు } త. మూర్ఖుఁడు

మోలము
మోళము } దే. మొలాము

మోలుగు. దే. నల్లచాయచెక్క

మోవి. దే. పెదవి, ఒకానొకచెట్టు

మోవు. దే. తాటిచెట్టు మొదలగువానియందు పుట్టెడు ముడుతపడనిలేఁతఆకు, మొలక

మోష. స. దొంగతనము

మోషకుఁడు. స. దొంగ

మోషణము. స. దోఁచుకొనుట, మోసము చేయుట

మోస. త. దొంగతనము, ప్రమాదము, వంచన

మోసగాఁడు. దే. వంచకుఁడు

మోసపోవు. దే. ప్రమాదపడు, వంచింపఁబడు

మోసపుచ్చు. దే. మోసము చేయు

మోసము. త. దొంగతనము, ప్రమాదము, వంచన

మోసల
మోసాల } త. మొగసాల

మోసు. దే. మోవు, మొలక, ఖండము

మోహన. స. రాగవిశేషము

మోహనము. స. మూర్ఛ, మన్మథబాణవిశేషము

మోహనము. దే. చిఱుగడదుంప

మోహనిద్ర. స. అతినమ్మకము

మోహనము. స. అజ్ఞానము, మూర్ఛ, వలపు, చిత్తవైకల్యము, పొరపాటు, ఆశ్చర్యము, బాధ

మోహరము. దే. మొగ్గరము, వ్యూహము

మోహరాత్రి. స. ప్రళయమునాఁటిరాత్రి

మోహరించు. దే. ఎదుర్కొను, ఎదిరించు, వ్యూహముపన్ను

మోహరీ. దే. మొహరీ

మోహశాస్త్రము. స. తప్పుసిద్ధాంతము

మోహి. స. వంచకుఁడు

మోహించు. స. అజ్ఞానముపొందు, మూర్ఛిల్లు, వలచు

మోహితుఁడు. స. మోహమునొందినవాఁడు

మోహిని. స. స్త్రీదేవతావిశేషము, పిశాచస్త్రీ విశేషము

మోళంగి. దే. ములకచెట్టు

మౌ

మౌంజి. స. ముంజదర్భమొలత్రాడు

మౌంజీధరుఁడు. స. బ్రహ్మచారి

మౌండము. స. కొబ్బెర యుండలనెడు భక్ష్యవిశేషము

మౌకలి. స. కాకి, వాయసము

మౌక్తికఫల. స. తెల్లయుప్పిచెట్టు

మౌక్తికము. స. ముత్యము

మౌక్యము. స. మూగతనము

మౌఖము. స. ముఖసంబంధమైనది

మౌఖరి
మౌఖర్యము } స. ముఖరభావము, ముఖరత్వము, అక్కఱలేని మాటలను ప్రేలుట

మౌఖర్యము. స. వదరుబోతుతనము, వాచాలకత్వము, నింద

మౌఖుఁడు. స. శిష్యుఁడు

మౌఖ్యము. స. ముఖ్యత్వము

మౌఢ్యము. స. మూఢత్వము

మౌదకికుఁడు. స. మిఠాయి చేయువాఁడు

మౌద్గీనము. స. పెసలుపండుపొలము

మౌనము. స. మాటాడకుండుట

మౌనవృత్తి. స. నోరుమూసికొని యుండుట

మౌని. స. మౌనముగలవాఁడు, ముని

మౌరజికుఁడు. స. మద్దెలకాఁడు

మౌ.
మవురి } దే. నాగసరము

మౌర్ఖ్యము. స. మూర్ఖత్వము

మౌర్వి. స. అల్లెత్రాడు, వస

మౌలికుఁడు. స. వేళ్లవ్యాపారము చేయువాఁడు, వేళ్లను అమ్మువాఁడు

మౌల్యము. స. మూలబలము, వెల

మౌష్కర్యము. స. ముష్కరత్వము

మౌష్టము. స. పిడిగుద్దులాట

మౌష్టికుఁడు. స. దొంగ, మోసగాఁడు

మౌహూర్తికుఁడు
మౌహూర్తుఁడు } స. జోస్యుఁడు

మౌళి. స. నేల, సిగ, కొప్పు, కిరీటము, అశోకవృక్షము, శ్రేష్ఠుఁడు

మ్ర

మ్రంగ. దే. మంగచెట్టు

మ్రంగఁబడు
మ్రంగు } దే. క్రుంగు, వ్రాలు, తగ్గు

మ్రందించు. దే. చెంపించు

మ్రందిలి. దే. నొచ్చినది

మ్రందు. దే. చెచ్చు, నొచ్చు, చెడియు, పోలు

మ్రక్కు. దే. మక్కు

మ్రక్షము. స. తనతప్పును మఱుఁగుపుచ్చుట

మ్రగ్గు. త. చెచ్చు, నష్టమగు

మ్రదిమము. స. మెత్తన

మ్రబ్బు. దే. మేఘము, మబ్బు

మ్రా

మ్రాఁకు. దే. మ్రాను, వృక్షము

మ్రాఁగన్ను. దే. సోలినకన్ను

మ్రాఁగన్నువడు. దే. మ్రాఁగన్నుగు

మ్రాఁగు. దే. సోలు
మ్రానిపసుపు. దే. మానిపసుపు, దారుహరిద్ర
మ్రానిపోటుపులుఁగు. దే. వడ్రంగిపిట్ట, దార్వాఘాటము
మ్రాను. దే. చెట్టు, వృక్షము, మాను
మ్రానుగోయిల. దే. వడ్రంగిపిట్ట
మ్రానుదేఱు. దే. మ్రానుపడు
మ్రానుద్రిమ్మరి, మ్రాద్రిమ్మరి } దే. కోఁతి
మ్రానుపడు, మ్రాన్పడు } దే. స్తంభించు, నిశ్చేష్టితుఁడగు
మ్రానుపాటు. దే. మ్రానుపడుట, స్తంభనము, నిశ్చేష్టత
మ్రానుపిల్లు, మ్రానుపిలు } దే. స్తంభించు
మ్రానుపెట్టు. దే. మ్రానుపడఁ జేయు
మ్రానుమనికి, మ్రాన్మనికి } దే. కోఁతి
మ్రానుసెందు. దే. మ్రానుపడు
మ్రాలు, మ్రాలుదెంచు } దే. సోలు
మ్రాలుచు, మ్రాల్చు } దే. మ్రాలఁ జేయు

మ్రి

మ్రింగు. దే. కబళించు
మ్రింగుడు. దే. కబళనము
మ్రింగుడువడు. దే. కబళితమగు

మ్రు

మ్రుక్క. దే. చెడిపోయినది, ముక్క ధాన్యము
మ్రుక్కడి. దే. అల్పము, క్షుద్రము
మ్రుగ్గు. దే. ఇల్లు అలికినపిమ్మట చూర్ణము మొదలగువానితో లతాద్యాకారముగా చేయు అలంకరణము, ముగ్గు
మ్రుచ్చిమి, మ్రుచ్చిలి } దే. దొంగతనము
మ్రుచ్చిలించు. దే. దొంగిలించు
మ్రుచ్చిలిపోటు. దే. నిద్రపోవుచుండఁగా పైఁబడిచేయు యుద్ధము
మ్రుచ్చిలు. దే. దొంగిలించు, వంచించు
మ్రుచ్చు. దే. దొంగ, అరఁటిపువ్వులో నుండెడు వస్తువిశేషము
మ్రుచ్చుగొర. దే. పెద్దదొంగ
మ్రుచ్చుప్రొద్దు. దే. అర్ధరాత్రము
మ్రుదమ్రుద. దే. సందిగ్ధము

మ్రె

మ్రేఁగు, మ్రేవు } దే. పూయు, ఆవరించుకొను

మ్రొ

మ్రొక్కు. దే. నమస్కరించు, నమస్కారము
మ్రొక్కుడు. దే. నమస్కారము
మ్రొక్కుబడి. దే. మొక్కుబడి
మ్రొగ్గఁబడు. దే. మ్రొగ్గు
మ్రొగ్గతిల్లఁబడు, మ్రొగ్గతిలఁబడు } దే. మోఁకటిల్లఁబడు
మ్రొగ్గతిల్లు, మ్రొగ్గతిలు } దే. మోఁకటిల్లు
మ్రొగ్గు. దే. మ్రొగ్గతిల్లు, ఎక్కువ

మ్రో

మ్రోగు. దే. మొరయు, శబ్దించు

మ్రోగుడు. దే. మ్రోత, ధ్వని

మ్రోత. దే. ధ్వని

మ్రోడు. దే. స్థాణువు, మొక్క, మొండి, మొరడు

మ్రోడుపడు. దే. మొక్కపోవు, మ్రోడు గానగు

మ్రోయించు. దే. ధ్వనిచేయించు

మ్రోయు. దే. ధ్వనించు, మ్రోగు, మొరయు

మ్రోల. దే. ఎదురు

మ్రోవు. దే. మ్రోగు

మ్లా

మ్లాతము. స. వాడినది, ఆలసినది

మ్లానము. స. వాడినది, వాడిపోవుట

మ్లాని. స. వాడుట

మ్లి

మ్లిష్టము. స. స్పష్టముకానిది, వాడినది

మ్లిష్టము, మ్లేచ్ఛితము } స. అస్పష్టముగా పలుకఁబడినది

మ్లే

మ్లేచ్ఛకందము. స. వెల్లుల్లి

మ్లేచ్ఛదేశము. స. భారతవర్షమునకు తుదనుండెడు కామరూపాది ప్రత్యంతదేశము, హిందూదేశమునకు ఉత్తరమందుండు యవనము తురుష్కము మొదలగు తురకలదేశము

మ్లేచ్ఛభాష. స. తురకభాష, అన్యదేశపు భాష

మ్లేచ్ఛము. స. అపశబ్దము, ఇంగిలీకము

మ్లేచ్ఛముఖము. స. రాగి, తామ్రము

మ్లేచ్ఛుఁడు. స. తురుష్కుఁడు, గోమాంసభక్షకుఁడై సమస్తాచారములను వదలి యవ్యక్తముగా మాటలాడుచు వర్తించువాఁడు, పాపరతుఁడు

య

య. ఒకయక్షరము

యంత. స. తేరుగడపువాఁడు, మావటివాఁడు

యంత్రకారుఁడు. స. యంత్రములుచేయువాఁడు, పిరంగులు కాల్చువాఁడు

యంత్రణము. స. బంధనము, రక్షణము, నియమనము

యంత్రణి, యంత్రిణి } స. భార్యయొక్కచెల్లెలు

యంత్రధారకుఁడు. స. యంత్రమును త్రిప్పువాఁడు

యంత్రపాతితము. స. భక్ష్యవిశేషము, జేంతికలు

యంత్రము. స. కష్టపడి చేయవలసినపనిని కష్టపడక చేయునట్లు ఏర్పఱచిన సాధనవిశేషము, బీజాక్షరచక్రము, సూత్రము, జంతికలుచేసెడు సాధనవిశేషము, తిరగలి, ఎండ్రి, ఉపాయము

యంత్రాలయము. స. యంత్రశాల

యంత్రించు. స. యంత్రణముచేయు, యంత్రము వేయు

యంత్రితము. స. కట్టఁబడినది, బద్ధము

యంత్రోపలము. స. తిరుగలి

యకృత్తు. స. కడుపులో నీరుతిత్తిక్రింద నుండు మాంసఖండవిశేషము, కాలఖండము, కారిజెము

యక్షకర్దమము. స. కర్పూరము, అగురు, చందనము, కస్తూరి, తక్కోలము, కుంకుమపువ్వు వీనితో చేయఁబడిన కలపము

యక్షగానము. స. పద్యములు దరువులుగల పుస్తకము

యక్షధూపము. స. సర్జరసము

యక్షరాట్టు. స. కుబేరుఁడు, జక్కులఱేఁడు

యక్షాక్షి. స. గచ్చచెట్టు

యక్షిణి. స. గతించిన వృత్తాంతములను దెలిపెడు ఒకవిద్య, యక్షునిభార్య,కుబేరునిభార్య

యక్షుఁడు. స. దేవయోనివిశేషము, కుబేరుఁడు

యక్ష్మఘ్ని. స. ద్రాక్షపండు

యక్ష్మము. స. క్షయరోగము

యజనము. స. యజించుట, యజ్ఞము

యజమానుఁడు. స. యజ్ఞకర్త,గృహస్థుఁడు, మగఁడు, ప్రభువు

యజమానురాలు. స. భార్య, ఇంటియధికారముగల స్త్రీ

యజించు / యజియించు } స. యజ్ఞముచేయు, అర్చించు

యజుస్సు / యజుర్వేదము } స. ఒకవేదము

యజ్ఞపురుషుఁడు / యజ్ఞభోక్త } స. విష్ణువు

యజ్ఞము. స. యాగము, వేలిమి

యజ్ఞసూత్రము. స. యజ్ఞోపవీతము

యజ్ఞాంగము. స. మేడిచెట్టు

యజ్ఞియము. స. ముంజదర్భ, ద్వాపరయుగము, యజ్ఞకర్మమునకుఁ దగినది

యజ్ఞేశ్వరుఁడు. స. ఇంద్రుఁడు

యజ్ఞోపవీతము. స. జందెము

యజ్వ. స. విధ్యుక్తముగా యజ్ఞముచేసినవాఁడు

యతతము. స. గుఱ్ఱమెక్కినవాఁడు తన కాళ్లతో దానిప్రక్కలను పొడుచుట

యతనము. స. యత్నము, జతనము

యతము. స. లోఁబఱచుకొనఁబడినది

యతి. స. పద్యవిశ్రమస్థానము, తాళప్రాణకళావిశేషము, నియతి, సన్యాసి

యతిని. స. ఆఁడుసన్యాసి, విధవ

యతేంద్రియుఁడు. స. జితేంద్రియుఁడు

యత్నము. స. ఉద్యోగము, కడఁక, జాగ్రత్త, పట్టుదల, తెలివి, కష్టము, పాటు

యత్నించు. స. ఉద్యోగించు, కడఁగు

యథాక్రమము. స. క్రమము నతిక్రమింపక

యథాజాతుఁడు. స. ఎఱుకలేనివాఁడు, మూర్ఖుఁడు

యథాయథలు. స. చెల్లాచెదరు

యథార్థము. స. సత్యము

యథార్హవర్ణుఁడు / యథార్థవర్ణుఁడు } స. వేగువాఁడు చారుఁడు

యథావిధి. స. శాస్త్రప్రకారము

యథాశక్తి. స. చేతనైనమట్టుకు

యథాస్థితి. స. ఎప్పటియట్లు

యథేచ్ఛము. స. ఇచ్చవచ్చినట్లు

యథేష్టము. స. ఇష్టము వచ్చినట్లు

యథోచితము. స. తగినట్లు

యదృచ్ఛ. స. ఇచ్ఛేచొప్పున
యదృచ్ఛాభిజ్ఞుఁడు. స. ప్రసంగవశమున వచ్చి యెల్ల కార్యములు తెలిసికొనిన సాక్షి, దబ్బాటుసాకిరి
యదృచ్ఛాశబ్దము. స. సంజ్ఞావాచకము, అర్థములేనిపదము
యదృచ్ఛికుఁడు. స. తనను పెంచుకొమ్మని యడుగువాఁడు
యదృవిష్యుఁడు. స. స్వప్రయత్నము లేక అగునది యవునని యుండువాఁడు
యభనము. స. సంభోగము, రతి
యమకము. స. ఒకశబ్దాలంకారము, యమశము, సంయమము, వస్తుద్వయము
యమకీటము. స. కుమ్మరపురుగు
యమదూత. స. మృత్యుదూత, కాకి
యమదూతిక. స. చింతపండు
యమధాటి. స. ఆయుధవిశేషము,జేముదాడి
యమధారము. స. ఇరుప్రక్కలవాదరగల కత్తి
యమపటము. స. నరకబాధలను గనపఱచు పటము
యమము. స. యమళము, హింసాదులవలన నుడుగుట, ఇంద్రియనిగ్రహము, శరీరమునే సాధనముగాఁ గలిగిన యొకయోగాంగము
యమరాట్టు. స. యముఁడు
యమళము. స. యుగళము, కవ, జంట
యమళిక. స. చర్మవాద్యవిశేషము, జేమళిగ
యమి. స. ముని, హంస
యమించు. స. అణఁచు
యమికుఁడు. స. యమపటమును చూపు వాఁడు
యముఁడు. స. కాలుఁడు, శని
యమున. స. ఒకానొకనది, పార్వతి

యమునాభ్రాత. స. యముఁడు
యయువు. స. అశ్వమేధయాగదీక్షితునిచే విడువఁబడినగుఱ్ఱము, గుఱ్ఱము
యవకము. స. కారుమినుములు,అలసందెలు
యవక్యము. స. యవలుపండుపొలము
యవక్షారము. స. యవలవల్లఁగలిగిన ఉప్పు
యవనము. స. ఒకానొకదేశము
యవనిక. స. తెర, తెరచీర, గ్రీకుదేశపు స్త్రీ, యవనదేశపునాఁడుది
యవనుఁడు. స. యవనదేశీయుఁడు, తురుష్కుఁడు
యవఫలము. స. కొండిసెచెట్టు, వెదురు మొక్క
యవలు. స. ధాన్యవిశేషము
యవసము. స. తృణము, గడ్డి
యవాగువు. స. జావ, గంజి
యవాగ్రజము. స. యవక్షారము
యవాని } స. ఓమము, వడిగలది
యవానిక }
యవాసము. స. తీఁటకసిందచెట్టు
యవిష్ఠుఁడు. స. కనిష్ఠుఁడు, తమ్ముఁడు
యవీయసి. స. చెల్లెలు
యవీయసుఁడు. స. తమ్ముఁడు,చిన్నవాఁడు, యంవ
యవ్యము. స. యవలుపండుపొలము
యశఃపటహము. స.వాద్యవిశేషము, డంకా
యశస్కరము. స. కీర్తిని కలుగఁజేయునది
యశస్కాముఁడు. స. యశస్సును కోరువాఁడు
యశస్వి. స. కీర్తిగలవాఁడు
యశస్సు } స. కీర్తి
యశము }
యష్ట. స. యజ్ఞకర్త

యష్టి. స. హారము పేట, ఆయుధవిశేషము, అతిమధురము, చేతికఱ్ఱ, టెక్కెపుకామ

యష్టిక. స. నూఱు పేటలహారము

యష్టిమధుకము. స. అతిమధురము

యా

యాగము. స. యజ్ఞము, వేలిమి

యాచకము. స. భిక్షము. అడుగుకొనుట

యాచకుఁడు. స. అడిగెడువాఁడు, తిరిపెమెత్తువాఁడు

యాచన, యాచనము. స. అడుగుట, బ్రతిమాలఁకొనుట

యాచనకుఁడు. స. యాచకుఁడు

యాచించు. స. అడుగు

యాచిత. స. యాచించువాఁడు, వివాహమునకు కన్యను గోరువాఁడు

యాచితకము. స. ఎరవు

యాచితము. స. అడుగఁబడినది, కోరఁబడినది

యాచిష్ణువు. స. యాచించుస్వభావముగలవాఁడు, దయకోరువాఁడు

యాచ్ఞ. స. యాచన, భిక్ష, వివాహమునకై కన్యనడుగుట

యాజకుఁడు. స. యాజ్ఞికుఁడు, ఋత్విక్కు

యాజనము. స. యజింపఁజేయుట

యాజుషము. స. యజుర్వేదసంబంధమైనది

యాజ్ఞికుఁడు. స. యజ్ఞమునడపువాఁడు

యాజ్యము. స. యజింపఁ దగినది

యాత. స. తోడికోడలు, పోవువాఁడు

యాతన. స. తీవ్రవేదన, కాఱియ, ప్రతీకారము, బాధ, నరకబాధ

యాతనము. స. ప్రతీకారము

యాతము. స. పోయినది, గతము

యాతయామము. స. జీర్ణించినది, విడువఁబడినది, అనుభవించి విడువఁబడినది

యాతాయాతము. స. వచ్చుచుపోవుచున్నది

యాతుధానుఁడు. స. నిరృతి, రాక్షసుఁడు

యాతువు. స. రాక్షసుఁడు, అధ్వగుఁడు, యముఁడు, వాయువు, పోవువాఁడు

యాత్ర. స. పోవుట, పుణ్యక్షేత్రములను గూర్చిపోవుట, కాలముపుచ్చుట, జాతర, ప్రయాణము, దండునడచుట, ముట్టడి, ఉత్సవము, మార్గము, జీవనాధారము, కాలక్షేపము, ఆహారము, వాడుక, సంత

యాత్రికుఁడు. స. తీర్థయాత్ర చేయువాఁడు, మార్గస్థుఁడు

యాదఃపతి, యాదసాంపతి. స. సముద్రుఁడు, వరుణుఁడు

యాదస్సు. స. క్రూరజలజంతువు

యాదృచ్ఛికము. స. యదృచ్ఛగాఁగలిగినది

యాదృశము. స. ఎటువంటిది

యాదోనాథుఁడు. స. సముద్రుఁడు, వరుణుఁడు

యానకరుఁడు. స. వడ్లవాఁడు, బండ్లు చేయువాఁడు

యానపాత్రము. స. జనులెక్కిపోయెడియోడ, జోగు

యానము. స. పోవుట, దండెత్తిపోవుట, గజాదివాహనము, నడక, ప్రయాణము, ఉత్సవము, పల్లకీ

యానిక. స. చిన్నపడవ

యాపన, యాపనము. స. వెడలఁగొట్టుట, రోగమును కుదుర్చుట, కాలమును గడపుట, ఆలస్యము, ప్రాణరక్షణము, వాడుక

యాపితము. స. కాలము జరపఁ బడినది, త్రోసివేయఁబడినది
యాప్యము. స. యాపనము చేయఁదగినది, నికృష్టమైనది
యాప్యయానము. స. పల్లకి
యాప్యుఁడు. స. నికృష్టుఁడు
యామఘోషము. స. కోడి, గంటలనుకొట్టు నట్టి గుండ్రని యినుపరేకు
యామము. స. జాము, యమము, సంయమము
యామయమము. స. ప్రతిగంటకు నిర్ణయమగుపని
యామవతి. స. యామిని, రాత్రి
యామవృత్తి. స. గంటలను కొట్టుపని
యామళము. స. యమళము
యామి. స. కులస్త్రీ, తోడఁ బుట్టినది
యామిక. స. రాత్రి
యామికుఁడు. స. తలారి, ఆరక్షుఁడు
యామిని. స. రాత్రి, పసుపు
యామునము. స. నీలాంజనము, యమునానదీసంబంధి
యామేయుఁడు. స. చెల్లెలికొడుకు
యామ్య. స. దక్షిణపుదిక్కు, భరణీనక్షత్రము, రాత్రి, చందనవృక్షము, యమసంబంధమైనది
యామ్యుఁడు. స. అగస్త్యుఁడు
యాయజూకుఁడు. స. పలుమాఱు యజ్ఞము చేయు స్వభావముగలవాఁడు
యాయవరము. స. ధాన్యయాచన, బిచ్చెము
యాయవరుఁడు. స. బిచ్చెగాఁడు
యాయావరము. స. అయవారము, ధాన్యయాచన
యాయి. స. పోవువాఁడు
యావకము. స. యవకము, కారుమినుములు
యావత్తు. స. అంతయు, సమస్తము
యావనము. స. చిల్లమడ్డి, యవనసంబంధమైనది
యావనాళము. స. జొన్న
యావము. స. లత్తుక, లక్క
యావసము. స. గడ్డివామి
యాశోదేయుఁడు. స. యశోదకొడుకు, కృష్ణుఁడు
యాష్టికుఁడు. స. దుడ్డుకఱ్ఱ ఆయుధముగాఁ గలవాఁడు
యాసము. స. తీఁటకసిందచెట్టు, యత్నము

యి

యియక్షువు. స. యజింప నిచ్ఛగలవాఁడు
యియాసువు. స. పోవనిచ్ఛగలవాఁడు

యు

యు. దే. సముచ్చయాద్యర్థములయందు వచ్చువర్ణకము
యుక్తపడు. దే. అనుకూలపడు
యుక్తము. స. బార, కూడుకొన్నది, న్యాయముతోఁ గూడుకొన్నది, లెక్కకలియఁగూడినది, తగినది
యుక్తరస. స. సన్నరాష్ట్రము
యుక్తి. స. కూడిక, న్యాయము, ఉపాయము
యుక్తుఁడు. స. యోగి, తగినవాఁడు
యుగంధరము. స. బండిలోనగువానినొగ, కూబరము
యుగకీలకము. స. కాఁడిచీల
యుగపత్త్రకము. స. ఎఱ్ఱకాంచనపుచెట్టు
యుగపార్శ్వగము. స. మరపుటకు కాఁడి మోసెడి యెద్దులదాపున కట్టెడియెద్దు
యుగము. స. కృత, త్రేత, ద్వాపర, కలి యుగములు, జెత, బండిమొదలగువాని కాఁడి, వయస్సు, రెండు, బార

యుగళము } స. జేత
యుగ్మము

యుగళి. స. యుగళము, ద్వయము

యుగాంతము. స. ప్రళయము, మహా ప్రళయము

యుగ్యము. స. గజాదివాహనము, కాఁడి మోసెడియెద్దు

యుజ్యము. స. చేరిక, సంబంధము, బంధుత్వము

యుతకము. స. అరణము. జేత, కూడిక, కోకచెఱఁగు,చేల్లడపుచివర, సంశయము

యుతము. స. బార, కూడుకొన్నది, లెక్క కలియఁగూడినది, వేఱువడ్డది

యుద్ధము. స. సమరము, కయ్యము

యుయుత్సు. స. యుద్ధముచేయవలెనను నిచ్ఛ

యువ. స. ఒకసంవత్సరము, ప్రాయపువాఁడు, సహజమైన బలముగలవాఁడు, శ్రేష్ఠుఁడు

యువతి. స. ప్రాయముగలస్త్రీ, ఆఁడుది, మునగచెట్టు

యువరాజు. స. రాజుతరువాతిరాజు, చిన్నరాజు, కర్ణుఁడు

యుష్మదీయము. స. మీసంబంధమగునది

యూ

యూకము. స. పేను

యూతి. స. చేరిక

యూథనాథము } స. తెగకు ముఖ్యమైన యేనుఁగు
యూథపము

యూథము. స. సజాతీయ పశుపక్షిసమూహము, సమూహము

యూథిక. స. అడవిమొల్లచెట్టు

యూపము. స. యజ్ఞమునందు పశుబంధనార్థము నాటిన పైపట్టలేనికొయ్య, గంగరావిచెట్టు

యూషము. స. పప్పుకట్టు

యొ

యొక్క. దే. శేషషష్ఠియందు వచ్చెడు ప్రత్యయము

యో

యోక్త. స. యోగకర్త

యోక్త్రము స. పశువుల మెడపలుపు

యోగక్షేమము. స. క్షేమలాభములు

యోగదృష్టి. స. దివ్యదృష్టి

యోగపట్టము } త. యోగులు జేందెము వలె వేసికొనెడు పట్టు మొదలగువానితో నేసినపట్టె
యోగపట్టె

యోగము. స. అపూర్వవస్తుప్రాప్తి, ధ్యానము, విష్కంభము మొదలగునది, ఉపాయము, కూడిక, కూర్పు, కవచము, ప్రయత్నము, ద్రవ్యము, ఔషధము, నూతనవస్తులాభము, మందు దినుసుల చేరిక, రాజయోగము, అదృష్టము, యోగశాస్త్రము, సంబంధము, ఉపయోగము, పద్ధతి, ఆధారము, కాఁడి, ఫలితము, వాహనము, అర్హతపని, మోము, మంత్రము, పొందుట, సమయము, భాగ్యము, సూత్రము, భక్తి

యోగవాగలు } త. అంతరిక్షమార్గమున పోయెడు యోగసిద్ధులు ధరించే పావకోళ్లు
యోగవాగములు

యోగశాలి. స. అదృష్టవంతుఁడు
యోగాభ్యాసము. స. యోగమాచరించుట
యోగి. స. యోగాభ్యాసము చేయుపురుషుఁడు
యోగిని. స. యోగాభ్యాసముచేయు స్త్రీ, స్త్రీదేవతావిశేషము
యోగేష్ఠము. స. సీసము
యోగ్యము. స. బుద్ధియనెడుగంధద్రవ్యము, తగినది, ఉపాయముగలది, నేర్పుగలది, శక్తిగలది
యోగ్యుఁడు. స. మంచివాఁడు, తగినవాఁడు
యోచన. స. ఆలోచన, యోజన
యోచించు. స. ఆలోచించు, యోజించు
యోజన. స. కూర్పు, యోచన, సంబంధము
యోజనము. స. కూర్పు, ఆమడ, సూది, గొంటువక్క
యోజనవల్లి. స. మంజిష్ఠవృక్షము
యోజించు. స. కూర్చు, చేర్చు, గుఱ్ఱమునుగాని యెద్దునుగాని కాఁడికి కట్టు, ఉపయోగించు, గమనించు, మనస్సునుదేనియందైనను నిలుకడచేయు, సిద్ధపఱచు, ఆలోచించు, అంటుకొను, ధ్యానించు
యోత్రము. స. యోక్త్రము
యోధ } యోధుఁడు } యోద్ధ } స. యుద్ధము చేయువాఁడు, బంటు
యోని. స. ఆఁడుగుఱి, కారణము, గని, గర్భము, జన్మస్థానము, నివాసస్థానము
యోనిసంకరము. స. అశాస్త్రీయమగు ఇతరజాతులవారితో పెండ్లి
యోనిసంబంధము. స. వివాహమువలని సంబంధము, రక్తసంబంధము
యోపనము. స. వ్రాఁతను చెఱుపుట, చెఱుపుటకు పనికివచ్చునది
యోష } యోషిత } యోషిత్తు } స. స్త్రీ, వనిత
యోషాప్రియ. స. పసుపు

యౌ

యౌకము. స. శ్వాసనిరోధకరోగము, ఊపిరి కుట్టు
యౌగపద్యము. స. యుగపద్భావము
యౌగికము. స. యోగమువలనఁగలిగినది, వాడుకరైనది, యుక్తము, ఒకపదము వలన పుట్టినపదము
యౌతకము. స. అరణము, హారణము
యౌతవము. స. త్రాసు, మూర, తూము లోనగుమానము
యౌథికుఁడు. స. స్నేహితుఁడు, కూడనుండువాఁడు
యౌనము. స. పెండ్లివలనఁ గలిగిన బాంధవ్యము
యౌవతము. స. యువతీసమూహము
యౌవతేయుఁడు. స. చిన్నపడుచుయొక్క కొడుకు
యౌవనము. స. మంచిప్రాయము, పదియాఱేండ్లు మొదలు ఏఁబదియేండ్లవఱకుఁ గల వయస్సు
యౌవరాజ్యము. స. యువరాజుదొరతనము
యౌషిణ్యము. స. స్త్రీత్వము, ఆఁడుతనము
యౌష్మికము. స. మీసంబంధమగునది

ర

ర. ఒకయక్షరము
రంకువు. స. తెల్లనిబొంద్రుకలును మెత్తని తోలును గల యిఱ్ఱి
రంగఁడు. త. శ్రీరంగనాథుఁడు
రంగము. దే. సోఁద
రంగము. స. తగరము, యుద్ధభూమి, నాట్యస్థానము, రంగు, శ్రీరంగము, గుంపు గలచోటు, నాట్యము, ఆనందము
రంగరి. దే. రంగువేయువాఁడు
రంగరించు / రంగలించు } దే. ద్రవములేని వస్తువుతో ద్రవవస్తువును చేర్చి చూపుడు వ్రేలికొనతో మర్దించు
రంగవల్లి. స. రచించినముగ్గు
రంగాజీవుఁడు. స. చిత్తరువువ్రాయువాఁడు, నట్టువుఁడు
రంగాయించు. దే. రంగుచేయు
రంగు. త. వర్ణము, కాంతి
రంగోపజీవి. స. నాటకమాడిజీవించువాఁడు
రంజకము. స. ఇంగిలీకము, రంజించునది
రంజకుఁడు. స. రంజించువాఁడు, రంగువేయువాఁడు
రంజన. స. ప్రాభవము, ఉత్సాహము, ఉల్లాసము
రంజనము. స. ఇంగిలీకము, ఎఱ్ఱగందము, రంజించునది
రంజని. స. నీలిచెట్టు
రంజించు. స. రంజిల్లఁజేయు
రంజితము. స. చేక్కఁగా రంగువేయఁబడినది, మచ్చేచైనది
రంజిల్లు / రంజిలు } స. ఎఱ్ఱనగు, అనురాగముపొందు
రంజేకము. దే. కాల్చుటకు తుపాకి చెవియందు పెట్టెడుమందు
రంజేణ / రంజేణి } దే. గాదెవంటి కాఁగు
రండ. స. విధవ, ఎలుకజీడిమొక్క, ఱంకుటాలు
రండుఁడు. స. పురుషసంతానములేనివాఁడు
రంక. స. క్రీడించువాఁడు
రంతు. త. రతి, క్రీడ
రంతుకాఁడు. దే. క్రీడాపరుఁడు
రంధి. దే. చేటు, గాడు, పోరు
రంధ్రము. స. బెజ్జము, సందు, దూఱు
రంధ్రాన్వేషి. స. ఇతరుల దోషములను వెతుకువాఁడు
రంపె / రంపియ } దే. మాదిగవాఁడు తోలుకోసెడు సాధనవిశేషము, తాటాకులం మట్టగించికోసెడు సాధనవిశేషము
రంపెలాఁడి. దే. రాక్షసకృత్యముగల స్త్రీ
రంభ. స. ఒకానొకఅప్సరస్త్రీ, అరఁటిచెట్టు
రంభము. స. బ్రహ్మచారి ధరించెడు వెదురుకోల
రంహణము. స. వేగముగాఁ బోవుట
రంహతి. స. రథవేగము
రంహస్సు. స. వడిగలది, వేగము
రకము. దే. దినుసు, శ్రేష్ఠము, సుందరము
రక్కసి. త. రాక్షసి, రాక్షసుఁడు
రక్కసీఁడు. దే. రాక్షసుఁడు
రక్కసుఁడు. త. రాక్షసుఁడు, నైరృతి
రక్కసులగొంగ. దే. విష్ణువు
రక్కెస. త. రాక్షసస్త్రీ, అయుక్తము
రక్కొను. దే. వర్ధిల్లు, తేఱుకొను, కలుగు

రక్తకము. స. పెద్దగోరంట మొక్క, తోఁపు చీర, మంకెనచెట్టు
రక్తకుఁడు. స. అనురాగముగలవాఁడు
రక్తచందనము. స. ఎఱ్ఱగంధము
రక్తతుండము. స. చిలుక
రక్తదృక్కు. స. పావురము
రక్తనాసిక. స. గుడ్లగూబ
రక్తప. స. జెలగ, ఢాకిని
రక్తపాయి. స. నల్లి
రక్తపాయిని. స. జెలగ
రక్తపుఁడు. స. నైరృతుఁడు
రక్తపుచ్ఛిక. స. నలికండ్లపాము
రక్తఫల. స. దొండచెట్టు
రక్తబీజము. స. దానిమ్మచెట్టు
రక్తము. స. నెత్తురు, కుంకుమ, కుంకుమ పువ్వు, రాగి, ఎఱుపు, ఎఱ్ఱనిది, అను రాగముగలది, రంగువేయఁబడినది
రక్తసంధ్యకము. స. చెంగలువ
రక్తసరోరుహము. స. ఎఱ్ఱదామర, కుంకుమ పువ్వు
రక్తాంగము. స. కుంకుము, పగడము, కంపిల్ల వృక్షము, నల్లి
రక్తాంగుఁడు. స. అంగారకుఁడు
రక్తాక్షి. స. ఒకసంవత్సరము
రక్తాశ్మము. స. కావిఱాయి
రక్తి. స. రాగము, అనురాగము, శ్రావ్యత, గానమాధుర్యము
రక్తిమ
రక్తిమము } స. రక్తవర్ణము
రక్తుఁడు. స. అనురక్తుఁడు, వలపు గొన్న వాఁడు
రక్తైరండము. స. పేరాముదపుచెట్టు

రక్తోత్పలము. స. ఎఱ్ఱదామర, కెందమ్మి
రక్ష. స. రక్షణము, రక్షణమునకై బిడ్డలు మొదలైనవారికి కట్టెడుమాలిక మొద లయినది, రక్షణమునకై నొసటఁబెట్టు కొనుహోమభస్మము, లక్క, వాఁత, జాగ్రత్త, తోరము
రక్షకుఁడు. స. రక్షించువాఁడు
రక్షణము. స. రక్షించుట, కాపు
రక్షరేకు. దే. మంత్రాక్షరములువ్రాసినరేకు
రక్షము. స. కాపాడుట
రక్షస్సు. స. రాక్షసుఁడు
రక్షాధికృతుఁడు. స. అధికారి, పోలీసు అధికారి, దండనాధికారి
రక్షాధిపతి. స. పోలీసు అధికారి
రక్షాపేక్షకుఁడు. స. ద్వారపాలకుఁడు
రక్షి. స. రక్షించువాఁడు
రక్షించు. స. రక్షణముచేయు, కాపాడు
రక్షితము. స. రక్షింపఁబడినది
రక్షితవ్యము. స. రక్షింపఁ దగినది
రక్షివర్గము. స. అంగరక్షకసమూహము
రక్షము. స. రక్షించుట
రక్ష్యము. స. రక్షింపఁ దగినది
రగడ. స. పద్యభేదము, శ్రావ్యత, పోరు
రగులు. దే. మండు, మంటయెత్తు
రగులుచు. దే. రగులఁజేయు
రచన. స. మాల్యాదినిర్మాణము, నిర్మాణము, గద్యపద్యాదిరచన, చేయుట
రచించు
రచియించు } స. నిర్మించు, పన్ను
రచితము. స. రచియింపఁబడినది

రచ్చ. త. రాజమార్గము, మండపము, సభ, గోష్ఠి, కలకలము, కలహము

రచ్చకుఁదీయు. దే. జగడమునకు పిలుచు, రచ్చకీడ్చు

రచ్చకొట్టము. త. రచ్చమంటపము

రచ్చగాను. దే. గుంపుగూడు

రచ్చపట్టు. దే. రచ్చకొట్టము, కొలువుకూటము

రచ్చబండ. దే. రచ్చచేయుకాలమందు పదిమంది కూర్చుండెడు బండ

రచ్చబల్ల. దే. రచ్చచేయుకాలమందు పదిమందికూర్చుండెడు బల్ల

రచ్చమ్రాను. దే. రచ్చచేయుచోట నీడకై పెట్టినమ్రాను

రజక
రజిక } స. చాకలది

రజకుఁడు. స. చాకలవాఁడు

రజతము. స. వెండి, హారము, ఏనుఁగుకొమ్ము, తెల్లనిది

రజతాద్రి. స. వెండికొండ, కైలాసము

రజని. స. రాత్రి, పసుపు, నీలిచెట్టు

రజనీకరుఁడు. స. చంద్రుఁడు

రజనీచరుఁడు. స. రాక్షసుఁడు

రజనీముఖము. స. ప్రదోషము, మునిమాపు

రజనీవల్లభుఁడు. స. చంద్రుఁడు

రజశ్చక్రము. స. సుడిగాలి

రజస్వల. స. ముట్టుది

రజస్వలము. స. దుమ్ముపోతు, దుమ్ముతో కప్పఁబడినది

రజస్సు
రజము } స. ఒకగుణము, దుమ్ము, ముట్టు నెత్తురు, పుప్పొడి

రజహరుఁడు. స. చాకలవాఁడు

రజోబంధము. స. ముట్టురాకుండనిలుపుట

రజ్జువు. స. త్రాడు, ఆఁడుదానిజెడ

రజేన. దే. గడన, సంపాదనము

రజాయి. దే. చేలికి కప్పుకొనెడు దుప్పటి

రజ్జన. దే. ఆత్మస్తుతి, వికత్థనము

రజ్జ. దే. ప్రేలు, వ్యర్థభాషణము

రజ్జిలాఁడి. దే. వ్యర్థభాషణురాలు, ఆత్మస్తుతిపరురాలు

రజ్జేలాఁడు. దే. వ్యర్థభాషణుఁడు, ఆత్మస్తుతిపరుఁడు

రటనము. స. ధ్వని, మ్రోఁత

రటితము. స. నిప్పుమంటమ్రోఁత, రెపరెప

రట్టడి. దే. నింద్యము, అపకీర్తి

రట్టు. దే. దూఱు, నింద

రట్టు. త. ఉపద్రవము

రడి
రడ్డి } దే. రెడ్డి

రడ్డు. త. రాజ్యము

రణగృహము. స. కోటవాఁకిటిమీఁదియిల్లు

రణనము. స. ధ్వని, మ్రోఁత

రణము. స. యుద్ధము, మ్రోఁత

రణరంగము. స. యుద్ధభూమి

రణశిక్ష. స. యుద్ధశాస్త్రము

రణితము. స. మ్రోఁత, మ్రోసినది

రణుఁడు. స. కొడుకు

రతనపుగని. త. సముద్రము, రత్నాకరము

రతనపువిల్లు. దే. ఇంద్రధనుస్సు

రతనము. త. మణి

రతము. స. సురతము, ఆఁడుగుఱి, ఆసక్తము

రతి. దే. పచ్చలతూనికయందొకయెత్తు మణుఁగునందు ఇరువదియైదవభాగము, సురతము, అనురాగము, మన్మథునిభార్య, ఆఁడుగుఱి

రతికరుఁడు. స. సంతోషము గలుగఁజేయువాఁడు

రతికర్మ. స. సంభోగము

రతికుహరము / రత్యంగము } స. యోని

రతికూజితము. స. మణితము

రతిగురుఁడు. స. మగఁడు

రతితస్కరుఁడు స. స్త్రీలను బలాత్కారముగా చెడఁగొట్టువాఁడు

రతిపతి. స. మన్మథుఁడు

రతిహింసకుఁడు. స. స్త్రీలను బలాత్కారము చేయువాఁడు

రత్నకంబళము. స. తివాసీ

రత్నగర్భ. స. భూమి

రత్నగర్భుఁడు. స. సముద్రుఁడు, కుబేరుఁడు

రత్నము. స. మణి, స్వజాతియందు శ్రేష్ఠమైనది

రత్నసానువు. స. మేరుపర్వతము, బంగరుకొండ

రత్నాకరము / రత్నాకరుఁడు } స. సముద్రము, సముద్రుఁడు

రత్ని. స. పిడికెలిమూర

రథకడ్య. స. రథములసమూహము

రథకారుఁడు. స. తేరుచేయువాఁడు, వడ్లవాఁడు

రథగుప్తి. స. రథముమీఁదికప్పు, చక్రరంధ్రములఁ జొప్పించెడు నెమ్ములు

రథద్రువు. స. తినాసవృక్షము

రథము. స. తేరు, శరీరము, తినిశవృక్షము, వేతసవృక్షము

రథాంగము. స. రథచక్రము, చక్రవాకము, విష్ణుచక్రము

రథాంగాహ్వయము. స. చక్రవాకము

రథి. స. రథమునెక్కువాఁడు, రథమునెక్కి యుద్ధము చేయువాఁడు

రథికుఁడు / రథిరుఁడు } స. రథమునెక్కి యుద్ధముచేయువాఁడు

రథిని. స. సేన

రథోత్సవము. స. దేవుఁడు తేరుమీఁదనెక్కు సంబరము

రథ్య. స. రథసమూహము, రాజమార్గము, మార్గము

రథ్యము. స. రథము నీడ్చెడుగుఱ్ఱము లోనగునది

రథ్యావాదము. స. బజారువర్తమానము

రదచ్ఛదము / రదనచ్ఛదము } స. పెదవి, పలుకప్పు

రదనము / రదము } స. పల్లు, దశనము

రద్ది / రద్దు } దే. అల్లరి, గొప్పధ్వని

రపణము. దే. గొప్ప

రపము. దే. చెల్లుబడి, సంబరము, సంతోషము

రపాలు. దే. ఆగడము

రప్పించు. దే. రాఁజేయు

రబ్బ. దే. కాంతి

రభసము. స. వేగము, సంతోషము

రమ. స. లక్ష్మి, భాగ్యము, భార్య

రమణ. త. ఒప్పిదము, ప్రీతి, విధము

రమణ. స. మనోజ్ఞ

రమణి. స. క్రీడించునట్టిఆఁడుది, స్త్రీ, భార్య

రమణించు. త. ఒప్పిదమగు

రమణీయము. స. ఒప్పిదమైనది

రమణుఁడు. స. మగఁడు, మన్మథుఁడు, మనోజ్ఞుఁడు

రమము. స. రక్తాశోకవృక్షము

రమరమి / రమారమి } దే. ఇంచుమించు

రమించు } స. క్రీడించు, సంభోగించు
రమియించు }
రముఁడు. స. మగఁడు, ప్రియుఁడు
రమ్యా. స. రాత్రి
రమ్యకము. స. భారతాదివర్షములలో నొకటి
రమ్యము. స. పొట్లవేరు, సంపెఁగచెట్టు, ఒప్పిదమైనది
రయత్. స. త్వర, వేగము
రయము. స. వేగము, ప్రవాహము
రల్లకము. స. కంబళి
రవ. త. అణువు, ఖండము, వజ్రము, రవగాలు, సన్నము, చిన్నగుండు, గోదుమరవ
రవంత. త. స్వల్పము
రవగాలు. దే. అశ్వగతివిశేషము
రవడి. దే. అప్పు, ఋణము
రవణ. త. రమణ
రవణ. స. అందము, పిడిగంట
రవణము. త. భూషణము
రవణము. స. మ్రోఁగునది
రవణించు. త. రమణించు, అందముగానుండు
రవపాళము. దే. మిక్కిలిసన్నపాటివస్త్రము
రవమంచము. స. సకినలమంచము
రవము. స. ధ్వని, కంఠధ్వని
రవరవ. దే. మొరయుటయందగు ధ్వన్యనుకరణము, కాంతివిశేషము, స్పర్థ
రవళి } త. ధ్వని
రవలి }
రవళించు. త. ధ్వనించు
రవాయి. దే. కృత్రిమపద్మరాగమణి
రవాలు. దే. రవగాలు
రవాళి. త. రవళి
రవాళించు. త. రవళించు
రవి. స. సూర్యుఁడు, జీవుఁడు
రవిక. దే. ఱవిక
రవులు. దే. రగులు
రశన. స. పదియాఱుపేటలుగల ఆఁడుదాని మొలనూలు
రశ్మి. స. వెలుఁగు, పగ్గము, కిరణము
రస. స. భూమి, రసాతలము, నాలుక, అందుగుచెట్టు
రసకర్పూరము. స. కర్పూరరసము
రసగర్భము. స. ఇంగిలీకము, రసాంజనము
రసగుండు. దే. రసముపూసిన గోళాకారవస్తువు
రసజ్ఞ. స. నాలుక
రసజ్ఞత. స. తెలివి, నేర్పు, రసగ్రహణము
రసజ్ఞుఁడు. స. పండితుఁడు, రసికుఁడు
రసదాడి. త. ఒకదినుసుచెఱకు, ఒకదినుసు అరఁటి
రసదాళిక. స. చెఱకుదినుసు
రసన. స. నాలుక, రశన
రసపాచకుఁడు. స. వంటవాఁడు
రసమాతృక. స. నాలుక
రసము. స. పాదరసము, జలము, శృంగారాది, కషాయాది, రుచి, పసరు, అనురాగము, వీర్యము, దేహధాతువిశేషము, ద్రవము, విషము, బోళము, చారు, సారము, పాలు, నాలుక, కోరిక, ప్రేమ, సంతోషము, అందము, బంగారు, రసకర్పూరము, చెఱకురసము, నేయి, అమృతము
రసవతి. స. వంటయిల్లు
రసవాదము } స. పాదరసమునుకట్టి బంగారు చేసెడు విద్య
రససిద్ధి }
రసాంజనము. స. అంజనవిశేషము

రసాతలము. స. పాతాళలోకము
రసాభాసము. స. విరసము, చెడగొట్టుట
రసాయనము. స. ఔషధవిశేషము, మజ్జిగ, విషము
రసాయనుఁడు. స. గరుత్మంతుఁడు
రసాల. స. కొన్నిసంబారువులుచేర్చి పక్వము చేసినమజ్జిగ, చేక్కెర, నాలుక, గఱిక, తెల్లనేలగుమ్ముడుచెట్టు
రసాలము. స. చిల్లమడ్లి, బోళము, చెఱకు, మామిడిచెట్టు
రసావళ్లి. దే. భక్ష్యవిశేషము
రసి } దే. పుంటిచీము
రసిక }
రసిక. స. చెఱకుపాలు, రసికురాలు, సిగరి, అనఁగా కొన్ని సంబారువులు చేర్చి పక్వముచేసిన మజ్జిగ
రసికత. స. రసజ్ఞత
రసికుఁడు. స. రసము నెఱిఁగినవాఁడు
రసితము. స. మేఘగర్జనము, ధ్వని, మొలాము చేయఁబడినది, ధ్వనించినది, రుచి చూడఁబడినది, సారాయి
రసేంద్రము. స. పాదరసము
రసోత్తమము. స. పాలు
రసోద్భవము. స. ముత్యము
రసోనకము. స. వెల్లుల్లి
రస్తు. దే. వస్తుసంభారము
రస్మి. దే. ఆయము, రాబడి
రహాటము. స. రాట్నము
రహాటు. త. రట్టు, రాటు, ఉపద్రవము
రహాణము. స. విడిచిపెట్టుట
రహాస్య. స. ఒక యేఱు
రహాస్యము. స. ఏకాంతము, దాఁచేఁదగినది
రహస్సు. స. ఏకాంతము, సురతము
రహి. దే. ఆనందము, ఆసక్తి, తెలివి, బాగు, రక్తి, విధము, రంజనము
రహించు } దే. ఒప్పు, వర్ధిల్లు
రహియించు }
రహితము. స. విడువఁబడినది

రా

రా. దే. ర అనుదానియొక్క రూపాంతరము, నీచమిత్రోద్దేశములయందు ఉద్దేశ్యవాచకమునకు ఏకత్వంబున అంతాగమంబగు. ఉ—కానీరా, ఏలరా
రా. త. రాచేశబ్దమునకు మీఁది వర్ణము లోపింపఁగా మిగిలినరూపము
రాంకలము. స. ముల్లు
రాంకవము. స. మృగరోమములవలన నేయఁబడినది
రాంభము. స. సన్యాసి చేతఁబట్టెడు వెదురుకోల
రాఁజు. దే. నిప్పు అంటుకొను
రాఁబట్టు. దే. ఇచ్చినదానిని మరలఁదీయు, సేకరించు, ఏదైనసంగతిని వెడలఁదీయు
రాక. దే. ఆగమనము
రాక. స. సంపూర్ణకళలుగల చంద్రునితోఁ గూడిన పున్నమ, తీఁట, సమర్తాడినది
రాకడ. దే. రాక, ఆగమనము
రాకాసి. త. రాక్షసి, రాక్షసుఁడు, రక్కసి
రాకించు. దే. మోఁదు
రాకిడి. దే. జెడబిల్ల
రాకుమారుఁడు. స. రాజకుమారుఁడు
రాకొట్టు. దే. రారాపోరాయని యేకవచనాంతముగా నుచ్చరించు, తిరస్కరించు

రాక్షస. స. ఒకసంవత్సరము

రాక్షసము. స. బలాత్కారముగా కన్య నపహరించుకొనివచ్చి చేసికొనెడు వివాహము

రాక్షసి. స. రక్కసి, బలురక్కసచెట్టు

రాక్షసుఁడు. స. రక్కసుఁడు, నైరృతుఁడు

రాగంట్లమారి. దే. పోకిరి, గండాగొండి

రాగద్రవ్యము. స. రంగుచేయువస్తువు

రాగము. స. పాటలోనగునది,అనురాగము, రంగు, మాత్సర్యము, క్లేశములోనగునది, ఎఱుపు, సంతోషము, అందము, కోపము, అసూయ, రజోగుణము

రాఘవుఁడు. త. రఘువంశజాతుఁ డగు రాముఁడు

రాగసూత్రము. స. త్రాసుత్రాడు

రాగి. దే. తవిదపైరు

రాగి. త. తామ్రము

రాగి. స. అనురాగముగలది, ఎఱుపుగలది

రాగించు. స. రాగిల్లు

రాగిల్లు. స. రంజిల్లు

రాగులు. దే. తవిఁదలు

రాచిలుక. దే. రామచిలుక, చిలుక, రాజకీరము

రాచే. త. రాజసంబంధి

రాచకార్యము. దే. సమాచారము, దొరతనపువారి కార్యము, వ్యవహారము

రాచకుఱుపు } దే. ప్రాణాంతకముగా వీపున
రాచపుండు } లేచెడు మహావ్రణము

రాచకొమరుఁడు. దే. రాజకుమారుఁడు

రాచపుట్టువు. దే. క్షత్త్రియుఁడు

రాచమామిడి. దే. గుజ్జుమామిడి, రాజామ్ర వృక్షము

రాచయుసిరిక. దే. ఆమలకవృక్షవిశేషము

రాచఱికము. దే. రాజభావము, దొరతనము

రాచవాఁడు. దే. క్షత్త్రియుఁడు

రాచవీడు. దే. రాజధాని

రాచు. దే. ఒరసికొను, ఒరయు, చెఱచు, రుద్దు, అలుకు

రాచూలి. దే. రాచకొమారుఁడు,రాజపుత్త్రి

రాజకము. స. రాజులసమూహము

రాజకర్కటి. స. పెద్దదోసమొక్క

రాజకార్యము. స.దివాణపుపని, వ్యవహారము

రాజకుఁడు. స. చిన్నరాజు

రాజకోశాతకి. స. పెద్దబీఱమొక్క

రాజదంతము. స. ముందఱిపల్లు

రాజధర్మము. స. రాజుచేయవలసిన పని, రాజనీతులు

రాజధాని. స. రాజు వసించునట్టి ప్రధాన నగరము

రాజనీలము. స. పచ్చ

రాజన్యకము. స. రాజన్యుల సమూహము

రాజన్యుఁడు. స. పట్టభద్రుఁడైనరాజు, క్షత్త్రియుఁడు

రాజన్వంతము. స. మంచిరాజుగలదేశము

రాజబల. స. గొంతెమగోరుచెట్టు

రాజబీజి. స. రాచకులమునందుఁ బుట్టిన వాఁడు

రాజభూయము. స. రాజత్వము

రాజమార్గము. స. బండ్లు మొదలగునవి పోఁదగిన పెద్దత్రోవ

రాజమాషము. స. అలసందలు

రాజయక్ష్మము. స. క్షయరోగము

రాజయోగము. స. సులభమగుధ్యానపద్ధతి, జన్మకాలమందు మనుజునికి గ్రహయోగమువలనఁ గలుగు మంచిస్థితి

రాజరాజు. స. చక్రవర్తి, కుబేరుఁడు, దుర్యోధనుఁడు, చంద్రుఁడు
రాజర్షి. స. క్షత్రియుఁడగు ముని
రాజవంతము. స. రాజుగలదేశము
రాజవీథి. స. పెద్దవీథి
రాజవృక్షము. స. ఱేలచెట్టు
రాజవ్రణము. స. రాచపుండు
రాజసభ. స. న్యాయసభ
రాజసము. స. రజోగుణమువలనఁ గలిగినది, గర్వము
రాజసూయము. స. ఒకరాజు తక్కిన రాజులను జయించి చేసెడి యజ్ఞము
రాజహంస. స. ఎఱ్ఱనిముక్కు కాళ్లు గల హంస, రాజశ్రేష్ఠుఁడు
రాజాంకుఁడు. స. శివుఁడు
రాజాంగము. స. ప్రభుత్వము
రాజాదనము. స. పాలచెట్టు, మోదుగుచెట్టు
రాజాధికారి. స. దొరతనమువారియుద్యోగి
రాజాన్నము. స. రాజులు భుజింపఁ దగిన యన్నము, రాజనము
రాజామ్రము. స. రాచమామిడిచెట్టు
రాజార్కము. స. వెఱ్ఱిజిల్లేడుచెట్టు
రాజార్హము. స. అగరు, రాజునకుఁ దగినది
రాజి. స. పంక్తి, రేఖ, సమూహము
రాజిక. స. నల్లావాలు, పరిమడి, వరుస
రాజితము. స. ప్రకాశితము
రాజిలము. స. ఇరుదలపాము
రాజిల్లు. స. ప్రకాశించు
రాజీవము. స. తామర, మత్స్యవిశేషము, మృగవిశేషము, రాజును అనుసరించి జీవించునది
రాజ్ఞి. స. రాజుభార్య, సూర్యునిభార్య, ప్రభ్వి
రాజ్యము. స. దొరతనము, దొరతనమునకు లోఁబడిన దేశము
రాజనము. త. సస్యవిశేషము
రాజనములు. త. ధాన్యవిశేషము
రాజు. స. ప్రభువు, పుడమిఱేఁడు, రాచవాఁడు, యక్షుఁడు, ఇంద్రుఁడు, చంద్రుఁడు
రాజోపచారము. స. రాజునకు జరగు శుశ్రూష, లేక సేవ
రాటనము. త. రాట్నము, రాటనము
రాటము. త. జనసమ్మర్దము, రాట్నము
రాటు. త. ఉపద్రవము, జనసమ్మర్దము
రాటుపడు. దే. ఉపద్రవపడు
రాట్టు. స. రాజు
రాట్నపాకు, దే. రాట్నమున కమర్చెడు పలక
రాట్నము. త. నూలువడికెడుయంత్రము లోనగునది
రాట్పడు. త. రాటుపడు
రాడు. దే. గుంజె, స్తంభము
రాణ } త. ఒప్పిదము, ప్రీతి, విధము
రమణ }
రాణి. త. రాజుభార్య, భార్య
రాణించు. త. ఒప్పు
రాణివాసము. త. అంతఃపురము, అంతఃపుర స్త్రీ, భార్య
రాణువ. దే. సేన, పరివారము
రాతి. స. మిత్రుఁడు, అనుగ్రహము, ఈవి, బహుమానము
రాతిగొరక. దే. మత్స్యవిశేషము
రాతియుప్పు. దే. గనులలోనుండి త్రవ్వఁబడినయుప్పు, కొండయుప్పు
రాతిరి. త. రాత్రి, రేయి

రాత్రి. స. నిశ, యామిని, రజని

రాత్రించరుఁడు, రాత్రిచరుఁడు } స. రాక్షసుఁడు, నిర్బతి

రాధ. స. ఒకగొల్లది, కర్ణుని పెంపుడుతల్లి, విశాఖానక్షత్రము, మెఱపు, విష్ణుక్రాంతమొక్క, ఉసిరికచెట్టు

రాధము. స. వైశాఖమాసము

రాధేయుఁడు. స. కర్ణుఁడు

రాద్ధాంతము. స. సిద్ధాంతము

రాపడు. దే. స్తంభించు, ఱాయియగు, దృఢపడు

రాపాడు. దే. రాయు

రాపిడి. దే. ఒరయిక

రాపు. దే. ఒరయిక, రాయిడి

రాపుడు. దే. రాచుట

రాపుడురాయి. దే. గోడలులోనగునవి నును పగుటకై రాచెడుఱాయి

రాపులుఁగు. దే. పక్షివిశేషము, కంకము

రాపువ్వు. దే. అశ్మపుష్పము

రాపొడి. దే. రాపిడివలనఁగలుగుచూర్ణము, ఆకుఱాతితో రాచినపొడి

రాబందు. దే. రాపులుఁగు

రాబడి. దే. వచ్చుబడి, ఆయము

రాభస్యము. స. సంతోషము, బలాత్కారము

రామ. దే. మీనభేదము

రామ. స. రమించునట్టి ఆఁడుది, స్త్రీ

రామకము. స. సంతోషపఱచునది, మనోహరమైనది

రామచంద్రుఁడు, రామభద్రుఁడు } స. మహిమగల శ్రీరాములు

రామరము. స. ఇంగువ

రామణీయకము. స. అందము

రామతమ్మ. దే. చిలుక

రామతాడు. దే. పెద్దతాటిచెట్టు

రామపూగము. స. నిడుపులోఁడిమగలపోఁక

రామబాణము. స. తాటాకుపుస్తకములను తొలిచెడు క్రిమివిశేషము

రామము. స. కుష్ఠము, వాస్తుకవృక్షము, పెద్దదుప్పి, అందమైనది, తెల్లనిది, నల్లనిది

రామసాగరములు. దే. శాలిధాన్యవిశేషములు

రామాయణము. స. దశరథ పుత్రుఁడగు శ్రీరాముని చరిత్రమును దెలుపు నొక గొప్పగ్రంథము

రాముఁడు. స. రఘురాముఁడు, బలరాముఁడు, పరశురాముఁడు

రామునిదాడి. దే. అసంఖ్యము, రామందాడి

రాయంచ. త. రాజహంస

రాయఁడు. త. రాజు

రాయబారము. త. దౌత్యము, సంధికర్మ

రాయబారి. దే. రాయబారము చేయువాఁడు, దూత

రాయసకాఁడు. దే. జాబులువ్రాయునుద్యోగి

రాయసము. దే. వ్రాఁతపని

రాయసము. త. రాజసము, గర్వము, రజోగుణము

రాయి. దే. శిల

రాయిడి. దే. ఒరయిక, ఉపద్రవము

రాయిడించు. దే. అల్లరిచేయు

రాయిడికత్తె. దే. ఉపద్రవము చేయునది

రాయిడికాఁడు. దే. ఉపద్రవము చేయువాఁడు

రాయిడిగిడిగిడి. దే. వాద్యవిశేషము, డిండిమము

రాయు. దే. గొంతుకమ్ము, ఒరయు, ఎదిరించు, కలహించు

రారాజు / రారేఁడు } త. చక్రవర్తి, కుబేరుఁడు, దుర్యోధనుఁడు

రారాపిడి / రారాపు } దే. మిక్కిలి యొరయిక

రారేక. దే. రావిరేక

రాలఁగొట్టు. దే. రాలుచు

రాలు. దే. గళితమగు, పడు

రాలుగాయ. దే. తుంట

రాలుచు / రాల్చు } దే. రాలఁజేయు, రాలఁగొట్టు

రాలుపడు / రాల్పడు } దే. కంపించు

రాలుపాటు. దే. రాలుపడుట, కంపము

రాలుపు. దే. రాలుట

రావడి. దే. ఉపద్రవము

రావడు. దే. రాయియగు, జడుఁడగు

రావణము. స. ఏడ్పుట, పెద్దయఱపు

రావణహస్తము. స. వీణాభేదము

రావణుఁడు. స. లంకేశ్వరుఁడు, హింసకుఁడు, తెలిసినమూఢుఁడు

రావము. స. ధ్వని

రావి / రాగి } దే. అశ్వత్థవృక్షము

రావించు. దే. రప్పించు

రావిరేక. దే. బిడ్డలకు కొండెయందుఁ గట్టెడు రావియాకువంటి పతకము

రావు. త. రాజు, రాయఁడు

రావుత్తు / రావుతు } త. గుఱ్ఱము నెక్కువాఁడు, సాది

రాప్రేక. త. రావిరేక

రాశి. స. ప్రోగు, మేషాది

రాశిత్రయము. స. త్రయరాశికము

రాష్ట్రము. స. దేశము, ఉపద్రవము

రాష్ట్రిక. స. వాఁకుడుచెట్టు

రాష్ట్రియుఁడు. స. నాట్యపరిభాషయందు రాజు పెండ్లాము తోఁడఁబుట్టినవాఁడు

రాసభము. స. గాడిద

రాసభి. స. ఆఁడు గాడిద

రాసము. స. గోపకులక్రీడావిశేషము, రసము, పరిహాసము, సల్లాపము, కలకలధ్వని

రాసి. త. మేషాదిరాశి

రాస్న. స. సన్నరాష్టము, దుంపరాష్టము

రాహిత్యము. స. రహితభావము, లేమి

రాహు. త. రాహువు

రాహుతు. త. గుఱ్ఱపురౌతు

రాహుత్తుఁడు. స. గుఱ్ఱపురౌతు, సాది

రాహువు. స. గ్రహవిశేషము, తలగాము

రాళము. స. సజ్జరసము

రి

రింఖ. స. అశ్వఖురము, అశ్వగతివిశేషము, నృత్యము, దురదగొండి

రింఖణము / రింగణము } స. జాఱుట, స్ఖలనము

రింగు. దే. ఱెక్కలగాలిచేప్పుడు

రింగులు. దే. వస్త్రపుఁగుచ్చె

రింఛోళి. స. సమూహము

రింజె. దే. మల్లబంధవిశేషము.

రింబ. దే. రిమ్మ

రికము. దే. ఱికము
రిక్క. త. నక్షత్రము
రిక్కవెట్టు. దే. ఒళ్లువిఱుచుకొను
రిక్కించు. దే. నిక్కించు
రిక్కు. దే. తోఁకత్రిప్పుటయందగుధ్వన్యనుకరణము
రిక్త. స. తిథివిశేషము
రిక్తము. స. అడవి, పట్టి
రిక్తుఁడు. స. దరిద్రుఁడు
రిక్థము. స. ధనము, విడిముడి, ఆస్తి
రిక్థహారి. స. దాయాది, పిండప్రదాత
రిక్ష. స. సూర్యకిరణములలోఁ గనపడు నలుసు
రిక్షము. స. ఋక్షము
రిత్త. త. పట్టి, కల్ల, ఊరక
రిత్తకత్తె. త. తేరకత్తె, పరాయిది
రిత్తకాఁడు. దే. తేరకాఁడు
రిత్తరించు. దే. చేక్కఁగా నిక్కించే
రిత్తవోవు. దే. వ్యర్థమగు
రిత్తిక. త. తమ్మునిభార్య
రిపువు. స. శత్రువు
రిప్పు. దే. వెలితి
రిమ్మ. దే. ఉన్మాదము
రిరంస. స. రమింపనిచ్ఛ
రిరంసువు. స. రమింప నిచ్ఛగలవాఁడు
రిరక్ష. స. రక్షింపనిచ్ఛ
రిరక్షువు. స. రక్షింప నిచ్ఛగలవాఁడు
రిల్లు. దే. చిమట, ఒకవిధమగుపురుగు
రివ్వట, రివ్వ } దే. ఉపశాఖ, రెమ్మ
రిష్టము. స. క్షేమము, అశుభము, అభావము, ఖడ్గము, కుంకుడుచెట్టు
రిష్టి. స. అశుభము, ఖడ్గము

రీ

రీఢ. స. తిరస్కారము, అమర్యాద
రీణము. స. కాఱినది
రీతి. స. తెఱఁగు, మేర, ఇత్తడి, వైదర్భ్యాది, ఇనుపచిట్టెము, కాఱుట, జాఱుట, ప్రవాహము
రీతిపుష్పము. స. కుసుమాంజనము

రు

రు. దే. ఒకప్రత్యయము
రుంకము. దే. రంధ్రము
రుం . దే. చర్మవాద్యవిశేషము
రుండము. స. తెగినతల
రుంద్రము. స. విరివియైనది
రుక్కు. స. సూర్యకిరణము, కాంతి, ఇచ్ఛ, రోగము
రుక్మకారకుఁడు. స. అగసాలెవాఁడు
రుక్మము. స. బంగారు, లోహము
రుగ్నము, రుగ్ణము } స. విఱిగినది, రోగము జెందినది
రుగ్ణత. స. రోగము
రుగ్మత. స. రోగము
రుచకము. స. సౌవర్చలవణము, సర్జికాక్షారము, అశ్వాభరణ విశేషము, మాల్యము, మంగళద్రవ్యము, దంతము, లవంగపుఁబట్ట, రాజగృహవిశేషము, ఆముదఁపుచెట్టు, మాదీఫలపుఁజెట్టు, కంఠాభరణవిశేషము
రుచి. స. చేవి, ఇచ్ఛ, సూర్యకిరణము, కాంతి, రంగు
రుచించే. స. ఇష్టమగు

రుచితము. స. ప్రకాశించునది, తియ్యనిది, జీర్ణమైనది

రుచిరము } స. ఒప్పిదమైనది, రుచిగలది
రుచ్యము

రుచిష్యము. స. మనోహరమగునది

రుచ్యుఁడు. స. మగఁడు, ప్రియుఁడు

రుజ. స. రోగము, చెఱుపు, బాధ

రుటము. త. రూఢము, దృఢము

రుట్టు. స. కోపము

రుతము } స. ధ్వని
రుతి

రుత్త. దే. నాశము

రుత్తు. దే. కొట్టు

రుదనము. స. ఏడ్పు, ఏడ్చుట

రుదితము. స. రోదనము, ఏడ్పు

రుదురక్క } త. రుద్రాక్షము
రుదురాక
రుదురాచ్చ

రుద్దు. దే. తోము

రుద్దుడు. దే. తోమకము, మార్జనము

రుద్రజట. స. రుద్రజడమొక్క

రుద్రభూమి. స. శ్మశానము, ఒలుకులమిట్ట

రుద్రము. స. భయంకరమైనది, గొప్పది

రుద్రాక్షము. స. రుద్రాక్షపుపూస, ఒకానొక చెట్టు

రుద్రాక్షి. స. సంపెంగమల్లియ

రుద్రాణి. స. పార్వతి

రుద్రుఁడు. స. శివుఁడు

రుధిరము. స. నెత్తురు, చెందిరము

రుధిరామయము. స. మూలవ్యాధి

రుధిరుఁడు. స. అంగారకుఁడు

రుధిరోద్గారి. స. ఒకసంవత్సరము

రుద్ధము. స. అడ్డగింపఁబడినది, చుట్టఁబడినది

రుబ్బు. దే. ఱోటిలోఁబోసి పొత్రముతో మెదుపు

రుబ్బుగుండు } దే. రుబ్బెడు గుండ్రాయి
రుబ్బుపొత్రము

రుబ్బుఱోలు. దే. రుబ్బెడు ఱాతిఱోలు

రుమ. స. ఉప్పళము, ఉప్పుగని, సుగ్రీవుని భార్య

రుమాలు } దే. తలగుడ్డ, చేతపట్టుకొను గుడ్డ
రుమాలువు

రురుదిష. స. ఏడువవలెనను నిచ్ఛ

రురువు. స.నల్లచారలదుప్పి,ఒకరాక్షసుఁడు

రువాణము. దే. కాంతి

రువారము. దే. విలాసవిశేషము, అందము

రువ్వ. దే. డమ్మిడి

రువ్వము. త. తడవ, ఆవృత్తి

రువ్విచ్చు. దే. చిన్నవాండ్రు పసనను వల్లె వేయుటకై ఉపాధ్యాయుల ముందర నొకపర్యాయము చెప్పు

రువ్వు. దే. విసరివైచు

రువ్వు. త. వల్లె, తడవ

రుశతి. స. అశుభమైనవాక్కు

రుష. స. కోపము

రుష్టి. స. కోపము

రుసి. త. ఋషి

రుహ. స. గఱిక, మహామంజిష్ఠవృక్షము

రుహకము. స. రంధ్రము, పగులు

రూ

రూక. త. ధనము, చిన్నమెత్తు వెండిబంగారముల నాణెము

రూక్షము. స. కఱకైనది, ప్రేమలేనిది
రూక్షితము. స. కఱకుగాఁ జేయఁబడినది, మఱికిచేయఁబడినది
రూక్షుఁడు. స. ప్రేమలేనివాఁడు
రూఢి. త. రూఢి
రూఢము. స. మొలకయెత్తినది, ప్రసిద్ధి కెక్కినది, నిశ్చయింపఁబడినది
రూఢి. స. మొలకయెత్తుట, ప్రసిద్ధి, నిశ్చయము, వాడుక
రూణించు. దే. ముల్లులు ఒకవిధముగా బంధించు
రూణింపు. దే. మల్లబంధవిశేషము
రూపకము. స. ఒకయర్థాలంకారము, నాటకము, రూపము, తాళభేదము
రూపకారుఁడు. స. చిత్తరువులను చెక్కువాఁడు
రూపగంధ. స. మూరుకొండమొక్క
రూపగు. దే. వర్ధిల్లు
రూపడఁగు. దే. చెచ్చు, నశించు
రూపడఁచు. దే. చంపు
రూపము. స. ఆకారము, సౌందర్యము, శుక్లపీతాదివర్ణము, చక్షురింద్రియగోచరము, సహజస్థితి, విధము, గుఱుతు, ప్రతిబింబము, పోలిక, పదము
రూపరి, రూపసి. దే. సౌందర్యవంతుఁడు, సౌందర్యవతి
రూపఱు. దే. అంగహీనమగు, నశించు, చెచ్చు
రూపలావణ్యము. స. అందము
రూపవంతుఁడు. స. అందగాఁడు
రూపాజీవ. స. వేశ్య
రూపాభిగ్రాహితము. స. పనిచేయుచుండఁగాఁ బట్టుకొనఁబడినది
రూపాయి. త. పదియాఱు అణాలువెలగల వెండినాణెము
రూపించు. స. నిరూపించు, రూఢిచేయు
రూపు. త. ఆకృతి, చక్కఁదనము, విధము
రూపుమాపు. దే. రూపుమాయఁజేయు
రూపుమాయు. దే. నశించు, చెచ్చు
రూపురూపున. త. సమ్ముఖమున
రూపుసెడు. దే. నశించు
రూప్యము. స. బంగారువెండి లోనగువాని నాణెము, రూపాయి, వెండి, సుందరము
రూప్యాధ్యక్షుఁడు. స. టంకసాలకధికారి
రూషితము. స. ధూళిమొదలగువానిచేఁ గప్పఁబడినది

రె

రె, రే. దే. ప్రశంసార్థకశబ్దముల కను ప్రయుక్తమగును. ఉ. బళిరే, బాపురె
రెంచె. దే. జూదమునందు రెండు
రెంట. దే. రెండగుట, ద్వైధము, జేములు
రెంటత్రాగుడుతిండి. దే. సింహము
రెంటత్రాగుడుమెకము. దే. ఏనుఁగు
రెంటము. దే. మడుపు, చర్మము
రెంటెమి. దే. జెంటనేతవస్త్రము
రెండు. దే. ద్విసంఖ్యాభేదము, ద్వయము
రెంబ. దే. రెమ్మ
రెక్క. దే. ఱెక్క
రెక్కొను. దే. వర్ధిల్లు, తేరుకొను
రెక్కొలు. దే. రెక్కొనుట
రెచ్చెల. దే. జెగడాలమారి
రెచ్చు. దే. విజృంభించు
రెట్ట. దే. భుజము, పక్షిమలము
రెట్టి. దే. ద్విగుణము
రెట్టించు. దే. రెట్టిచేయు, ద్విగుణించు

రెట్టింపు. దే. ఇనుమడి

రెట్టు. దే. ముతుకబట్ట

రెడి / రెడ్డి } దే. కాఁపువారిపట్టపుఁబేరు

రెడ్డిగము. దే. ముడుఁచుకొన్న యొకకాలి తొడమీఁద మోఁకాలుమీఁదుగామడుచుకొన్న మఱియొకకాలి పాదము మోపి ఆకాలిని వీఁపును అంగవస్త్రముతో సిడ్చికట్టుకొని కూర్చుండుట, బాసికపట్టు

రెడ్డిపాలవంకలు. దే. ధాన్యవిశేషము

రెడ్డివారినానఁబ్రాలు. దే. పటుపర్ణివృక్షము

రెపరెప. దే. నిప్పువంటమ్రోఁత, గాలివీచుటయందగు ధ్వన్యనుకరణము

రెపరెపమను. దే. ఆఁకలెత్తు

రెప్ప. దే. ఱెప్ప

రెప్పము. దే. పూర్ణము

రెబ్బ / రెమ్మ } దే. ఉపశాఖ, చిన్నకొమ్మ

రెమ్ము. దే. ఒడిసిలిగుచు, ఒడియు, ఆకర్షించు, పెఱుకు

రెయి. త. రేయి

రెల్ల. దే. మెతుకు

రే

రే. త. రేయి

రేఁగు. దే. ఎగయు, ఉద్రేకించు, బదరీవృక్షము

రేఁగుడు. దే. లింగపొట్లచెట్టు

రేఁచు. దే. రేఁగఁజేయు

రేఁటెము. దే. రంటెము

రేఁపు. దే. రేఁచు

రేక. దే. తాటాకుమట్టతో కట్టినదొప్ప

రేక. త. గీఱ, జోబు, పఙ్క్తి

రేకంటు. దే. సూర్యుఁడు

రేకచీరణము. దే. రేఖలు తీర్చెడు చిన్నయులి

రేకు. దే. ఱేకు

రేక్రుఁడు. స. నీచుఁడు

రేకుమడఁచు. దే. ఱేకుమడఁచు

రేకెత్తు. దే. వర్ధిల్లు

రేఖ. స. వృక్షాదులపంక్తి, చేతియందలి గీఱ, గీఱ, నిలుచున్న శరీరసౌష్ఠవము, సౌందర్యము, వలె

రేఖాగణితము. స. క్షేత్రగణితము

రేగడ / రేగడి } దే. బంకమన్ను

రేగడిదూల. దే. కచ్చురవృక్షము

రేచకము. స. ఊపిరి విడుచుట, ఏనుఁగుచెవి వంటి పాదకంచుకము

రేచకి. స. కరకచెట్టు

రేచనము. స. విరేచనము

రేచని. స. తెల్లతెగడచెట్టు, దంతిచెట్టు

రేచితము. స. అశ్వగతివిశేషము

రేచీఁకటి. దే. రాత్రికన్ను తెలియమి, నిశాంధ్యము

రేణము. దే. దూడపేఁడ

రేణుక. స. గంధద్రవ్యవిశేషము, జమదగ్ని పెండ్లాము

రేణువు. స. దుమ్ము, రేణుక

రేతస్సు / రేతము } స. ఇంద్రియము, పాదరసము

రేతిరి. త. రాత్రి

రేదొర. దే. చంద్రుఁడు

రేద్రిమ్మరి } దే. రాక్షసుఁడు
రేద్రిమ్మరీఁడు }

రేను. దే. రేఁగు, బదరీవృక్షము

రేపకడ } దే. ప్రాతఃకాలము
రేపాడి }

రేపు. దే. ప్రాతఃకాలము, పూర్వాహ్ణము, వెనుకటిదినము

రేపుఁడు. స. అధముఁడు

రేఫము. స. రవర్ణము, అధమము, రోషము, ప్రేమ

రేయి. దే. రాత్రి

రేయు. దే. విజృంభించు, ఖండించు

రేయెండ. దే. వెన్నెల

రేరాయఁడు } దే. చంద్రుఁడు
రేఱేఁడు }

రేవ. స. ఒకయేఱు, నీలిచెట్టు

రేవఁడు. దే. రేవువాఁడు, చాకలవాఁడు, కృపణుఁడు, కుత్సితుఁడు

రేవంతుఁడు. స. అశ్వశిక్షకుఁడు

రేవగలు. దే. అహోరాత్రము

రేవడ. దే. రేగడ

రేవడి. దే. లేగడి

రేవతి. స. ఒకనక్షత్రము, బలరామునిభార్య

రేవతీరమణుఁడు. స. బలరాముఁడు

రేవు. దే. నద్యాదులయందు మనుష్యులు దిగుటకనువుగా నేర్పరిచినదారి, సముద్రమునందు సరకులు ఎగుమతి దిగుమతి చేయుచోటు, కరవాకపట్టణము, రేఁగుచెట్టు

రేవుబోయ. దే. ఓడనడుపువాఁడు

రేవువాఁడు. దే. చాకలవాఁడు

రేవెలుఁగు } దే. చంద్రుఁడు
రేవెల్గు }

రేవెల్గుజోడు. దే. సూర్యుఁడు

రేసు. దే. చేలుకన, చేలుకనిది

రేసుగుడ్డ. దే. చేలిగుడ్డ

రై

రై. స. ధనము, విడిముడి

రైతు } దే. పంటకాఁపు
రయితు }

రైవేశ్మ. స. కోశగృహము

రొ

రొ. దే. సంబోధనయందు స్త్రీవాచకంబుల కనుప్రయుక్తంబగునది

రొంజేడు } దే. ప్రలాపము
రొండుడు }

రొండి. దే నడుముయొక్క పార్శ్వభాగము

రొండు. దే. శ్వాసరోగము, రోఁజు

రొంప. దే. పీనసరోగము, పడిసెము

రొంపి. దే. బురద

రొంపెదుక్కి. దే. నీళ్లు గట్టి అడుసుగా దున్నుట

రొక్కపుదొర. దే. కుబేరుఁడు

రొక్కము. త. చేతివెల, ధనము, సమూహము

రొక్కారొక్కములు. త. బహువిధములు గలవి, ఉచ్చావచము

రొక్కించు. త. రొక్కపఱచు, ఏదేనికొను నపుడు రొక్కమిచ్చు, పైకమునిచ్చివేయు

రొట్ట. దే. చిన్నకొమ్మ, మండ

రొట్టియ } దే. భక్ష్యవిశేషము
రొట్టె }

రొడ్డు. దే. రొండు
రొడ్డువు. దే. రొండుడు
రొద. త. కలకలధ్వని, ధ్వని
రొదాళము. త. ధ్వని
రొదాళించు. త. ధ్వనించు
రొప్పు. దే. కూయు, కోపించు, తఱుము, అఱుచు, పులికూయు
రొమ్ము. త. ఱొమ్ము
రొయి } దే. కట్టెనిప్పుమీఁది నిగుఱు,
రొయ్యి } అపవాదము
రొయ్య. దే. మత్స్యవిశేషము
రొల్లు. దే. ప్రలాపించు
రొల్లుడు. దే. ప్రలాపము, రొండుడు
రొష్టు. దే. తొందర

రో

రో. త. రోయి, రో అనుదానియొక్క రూపాంతరము
రో. స. ధనము, విలువ
రోఁకటిబండ. దే. ఒకపురుగు, పొన్ను లేని చిన్నరోఁకలి
రోఁకలి. త. దంచెడుసాధనము, ముసలము
రోఁజు. దే. నిట్టూర్పు, నిశ్శ్వాసము
రోఁజుడు. దే. రొంజుడు, ప్రలాపము
రోఁత. దే. ఏవము, జుగుప్స, అపవాదము
రోఁతగించు. దే. రోఁతపడు
రోఁతలు. దే. తిట్లు
రోక. దే. మూల, కోణము
రోకము. స. ఓడ బెజ్జము, కదలిక, వెలుఁగు, రొక్కపద్మకము
రోకు. దే. వికాసము
రోగఘ్నము. స. మందు
రోగము. స. వ్యాధి, తెవులు
రోగరాజము. స. క్షయరోగము
రోగశాంతకుఁడు. స. వైద్యుఁడు
రోగశ్రేష్ఠము. స. జ్వరము
రోగహారి. స. జేమచెట్టు, బూడిదగుమ్మడి చెట్టు, వైద్యుఁడు
రోగాంతకుఁడు. స. వైద్యుఁడు
రోగాయతనము. స. శరీరము
రోగి. స. వ్యాధిస్థుఁడు, తెవులుగొంటు
రోగితము. స. రోగము గలది
రోగ్యము. స. ఆరోగ్యముగానిది
రోచకము. స. ఆఁకలిపుట్టించునది, దీపనము, కాంతి, గోరోజనము
రోచన. స. గోరోజనము, ఉత్తమస్త్రీ, ఎఱ్ఱగలువ
రోచనము. స. కొండఖూరుగుచెట్టు, ప్రకాశించునది
రోచని. స. తెల్లతెగడ, కంపిల్లవృక్షము
రోచమానము. స. గుఱ్ఱపుమెడసుడి, ప్రకాశమానము
రోచిష్ణువు. స. ప్రకాశించువాఁడు
రోచిస్సు. స. సూర్యకిరణము, వెలుఁగు
రోటు. దే. కాలుచేతులవంకర
రోటువోవు. దే. ఈఁచేఁబోవు
రోదనము. స. ఏడ్పు, కన్నీరు
రోదని. స. తీఁటకసిందమొక్క
రోదసి } స. భూమి, ఆకాశము, భూ
రోదస్సు } మ్యాకాశమధ్యము
రోదించు. స. రోదనముచేయు, ఏడ్చు
రోధవతి. స. నది
రోధస్సు. స. తీరము, గట్టు
రోధించు. స. అడ్డగించు

రోపకుఁడు. స. మొక్కలను నాటువాఁడు
రోపణము. స. మోపుట, పైరు చేయుట, లేవనెత్తుట, నాటుట, కుదుర్చుట
రోపము. స. బాణము, రోపణము
రోమంథము. స. పశువుల చర్వితచర్వణము, నెమరు
రోమకూపము. స. రోమరంధ్రము
రోమము. స. ముఖము శిరము తక్కఁ దక్కినదేహమునందుఁ గల వెండ్రుక
రోమరాజి / రోమలత } స. నూగారు
రోమవిక్రియ. స. రోమాంచము
రోమశము. స. పంది, గొఱ్ఱె, వెండ్రుకలు గలది
రోమశి. స. ములుఁదోసచెట్టు
రోమశుఁడు. స. శరీరమునందు ఎలుఁగునకు వలె నిండు వెండ్రుకలు గలవాఁడు
రోమహర్షణము. స. రోమాంచము, తాండ్ర చెట్టు
రోమహర్షణుఁడు. స. ఒక సూతుఁడు
రోమాంచము. స. గగుర్పాటు
రోమావళి. స. నూఁగారు
రోయి. త. వేశ్యకిచ్చెడు శుల్కము, పందెము, కుదువ, ఎరవు, చేబదులు
రోయిడు. దే. తాకట్టుపెట్టు
రోయు. దే. రోఁతపడు, నిందించు, విడుచు
రోలంబము. స. తుమ్మెద
రోవెల. దే. ఏర్పాటుచేసికొన్న వెల, లంజకు ఇచ్చెదనని ఒప్పుకొన్న రూక
రోవెలఁది. దే. వేశ్య
రోషగాఁడు. దే. కోపి
రోషము. స. కోపము
రోషించు. స. రోషపడు
రోషితుఁడు. స. ఆగ్రహపడినవాఁడు
రోసము. త. రోషము
రోసించు. త. రోషపడు
రోసుబడి. గ్రా. రోఁతగొట్టు
రోహణము. స. ఎక్కుట, ఒకకొండ
రోహము. స. ఎక్కుట, మొలక, మొగ్గ
రోహి. స. మఱ్ఱిచెట్టు, రావిచెట్టు
రోహిణము. స. చాడిదవృక్షము
రోహిణి. స. ఒకనక్షత్రము, అంగిటిముల్లు, ఆవు, తొమ్మిదేండ్లకన్యక, బలరాముని తల్లి, కటుకరోహిణి
రోహితకము. స. ములుమోదుగుచెట్టు, కెంపు
రోహితము. స. నెత్తురు, కుంకుమపువ్వు, కొరడు, ఎఱుపు, ములుమోదుగుచెట్టు, కేసరిమృగము, ఎఱ్ఱనిది, ఎఱ్ఱమీను
రోహితాశ్వుఁడు. స. అగ్ని, హరిశ్చంద్రుని కొడుకు, ఎఱ్ఱని గుఱ్ఱములు గలవాఁడు
రోహిషము. స. కొండగొఱ్ఱె

రౌ

రౌక్మము. స. బంగారుతోఁ జేయఁబడినది
రౌక్ష్యము. స. కాఠిన్యము
రౌచనికము. స. పండ్లపాఁచి, కొంచెము పచ్చేరంగుగలది
రౌతు / రవుతు } త. గుఱ్ఱము నెక్కువాఁడు, సాది
రౌద్రము. స. నవరసములలో నొకటి, ఎండ, దినముయొక్క మొదటిభాగము, భయంకరము, తీక్ష్ణము

రౌద్రి. స. ఒకసంవత్సరము

రౌద్రుఁడు. స. రుద్రుని పూజించేవాఁడు

రౌప్యము. స. రూప్యము, వెండితోఁ జేయఁబడినది

రౌమకము. స. సంభరిదేశమున రుమయనెడు గనియందుఁ బుట్టిన యుప్పు

రౌరవము. స. నరకవిశేషము, భయంకరము

రౌలు, రవులు } దే. రగులు

రౌలుకోలు, రవులుకోలు } దే. రవులుకొనుట

రౌలుచే, రవులుచే } దే. రగులుచు

రౌహిణము. స. రోహిణి సంబంధమైనది, చందనవృక్షము, అత్తిచెట్టు

రౌహిణేయము. స. దినముయొక్క తొమ్మిదవభాగము, ఆవునకుఁ బుట్టినది

రౌహిణేయుఁడు. స. బలరాముఁడు, బుధుఁడు

రౌహిషము. స. కామంచిగడ్డి, కొండగొఱ్ఱె

ఱ

ఱ. ఒకయక్షరము

ఱంకాట. దే. జారత్వముచేయుట

ఱంకాడు. దే. జారత్వముచేయు

ఱంకు. త. జారత్వము

ఱంకుబోతు. దే. జారుఁడు, జారిణి

ఱంకుటాలు. దే. జారిణి

ఱంకుతెవులు. దే. మేహరోగము

ఱంకుమగఁడు. దే. జారుఁడు

ఱంకులరాట్నము. త. ఉత్సవకాలమునందు వేడుకకు బాలకులు ఎక్కి త్రిప్పించెడు చుట్టుతొట్ల లేర్పఱచిన వలయాకారపు యంత్రవిశేషము

ఱంకులాఁడి. దే. జారిణి

ఱంకువోవు. దే. జారత్వముచేయు

ఱంకె. దే. వృషభధ్వని, కేక

ఱంకెత. దే. జారిణి

ఱంతిల్లు, ఱంతిలు } దే. కలకలధ్వనిచేయు

ఱంతు. దే. కలకలధ్వని

ఱంపకాఁడు. దే. ఱంపముతో పలకలు మొదలగువానిని కోయువాఁడు

ఱంపము. దే. పలకలు మొదలగునవికోసెడు సాధనము, క్రకచము

ఱంపిల్లు, ఱంపిలు } దే. వ్యాపించు, వర్ధిల్లు, అతిశయించు

ఱంపు. దే. రచ్చ, కలకలము

ఱంపె, ఱంపియ } దే. మాదిగవాఁడు తోలుకోసెడుసాధనము, తాటాకులు మట్టగించి కోసెడు సాధనవిశేషము

ఱక్క. దే. గీఱు, గీఱ

ఱట్టు. దే. దూఱు, నింద, అపకీర్తి

ఱప్ప. దే. చిన్నఱాయి

ఱవఱవ. దే. కోపవికారము

ఱవిక. దే. కంచెల, రవిక

ఱవ్వ. దే. అపకీర్తి, నింద

ఱవ్వాడు. దే. నిందించు

ఱా

ఱా. దే. ఱాయి

ఱాఁగ. త. జారిణి, ఉద్ధతుఁడు, ధూర్తుఁడు

ఱాఁగతుంగ. దే. భద్రముస్తకము

ఱాచే. దే. రాపుడుచేయు, రుద్దు

ఱాతిగుండె. దే. కఠినహృదయము

ఱాతినార. దే. ఓషధీవిశేషము

ఱాతిపాచి. దే. ఔషధవిశేషము

ఱాతియుంలి. దే. కాసెయుంలి

ఱాతివాలు. దే. వజ్రాయుధము

ఱాపు. దే. ఱాయిడి

ఱాపువ్వు } దే. అశ్మపుష్పము
ఱాతిపూవు }

ఱాయి. దే. శిల, రాయి

ఱి

ఱింగు. దే. ఱెక్కలగాలి చప్పుడు

ఱికము. దే. భావమునందు వచ్చెడు ఒక ప్రత్యయము

ఱిక్క. దే. పశువులఁ దోలునప్పటిధ్వని

ఱిక్కించు. దే. నిక్కించు

ఱిచ్చ. దే. నిశ్చేష్టత

ఱిచ్చపడు. దే. చేష్టలు దక్కు

ఱిచ్చపాటు. దే. ఱిచ్చపడుట

ఱిప్పు. దే. ఱివ్వు

ఱిమ్ము. దే. చిమ్మఁగ్రోవితో జలాదికమును చిమ్ము

ఱివ్వు. దే. ఎగయుటయందగు ధ్వన్యనుకరణము

ఱివ్వున. దే. శీఘ్రముగా

ఱు

ఱు దే. ఒకానొకబహువచనప్రత్యయము

ఱుప్పు. దే. ఱువ్వు

ఱువ్వు } దే. విసరివైచు, ఱెక్కలగాలి చప్పుడు, కూలుటయందగు ధ్వన్యనుకరణము
ఱూవు }

ఱువ్వఁబులుఁగు. దే. పక్షివిశేషము

ఱె

ఱెక్క. దే. పక్షము

ఱెక్కచేపు. దే. దోవతీఉత్తరీయముగల చేపు

ఱెక్కపాయలు. దే. ధాన్యవిశేషము

ఱెప్ప. దే. కనుఱెప్ప

ఱెప్పపాటు. దే. నిమిషము

ఱెల్లు. దే. తృణవిశేషము

ఱెల్లుదీవి దే. కుశద్వీపము

ఱే

ఱేఁచు. దే. శునకవిశేషము

ఱేఁడు. దే. దొర, మగఁడు

ఱేకు. దే. పుష్పదళము, తగడు, ఈఁక, అంచు కమ్ములులేనివస్త్రము, దుప్పటిలో సగము

ఱేకుమడఁచు. దే. అణఁగఁద్రొక్కు

ఱేపు. దే. ప్రాతఃకాలము, వెనుకటిదినము

ఱేఁగు. దే. అతిశయించు, విజృంభించు

ఱేల. దే. ఆరగ్వధవృక్షము

ఱై

ఱైక } దే. అవిక, రవిక
అయిక }

ఱొ

ఱొచ్చు. దే. తిరస్కారము, బురద, అపవాదము, సందడి

ఱొడ్డ. దే. ఎడమ

ఱొడ్డు. దే. అధికము

ఱొమ్ము. త. వక్షము

ఱ్రో

ఱ్రోలు. దే. బాధచే నఱచే, విలపించే, దంచేట, రుబ్బుట, లోనగువానికి ఉపయోగించెడు సాధనము

ఱ్రోలుమ్రాను. దే. ఉత్తరాసి తిరిగెడు ఉతక

ల

ల. ఒక యక్షరము

ల. దే. ద్వితీయాది బహువచనములయందు వచ్చెడు ప్రత్యయము

లంక. దే. దీవి, కలవాకిటి ప్రక్కగది

లంక. స. రావణునిపట్టణము, ఒకానొక రాక్షసి, అంకుటాలు,ఒకదినుసు సెనగలు

లంకణము. త. జ్వరాదులచేతనుం డెడియుపవాసము

లంకించే. త. తగులు, పెనవేయు, అవమానించే

లంకించుకొను. దే. ఉపాయముచే స్వాధీనపఱచుకొను

లంకియ, లంకె } త. సంగము, తగులుపాటు, పెన

లంకెపలుపు. దే. లంకెవేసెడుపలుపు

లంకెపాటు. త. తగులుపాటు, తగులము

లంకెపీట. త. పెనవేసెడి మ్రానిపలక

లంకెపెట్టు. దే. తగులుపఱచే, పెనవేయు

లంకెమానిసి. త. దాసుడు

లంకోయిక, లంకాసిక } స. పిక్కచెట్టు

లంగ. త. లంఘనము

లంగగొను. దే. లంఘించే, దాటు

లంగము. స. సంగము

లంగరు. త. ఓడలు నిలుచుటకై అడుగున బిగవేసెడు నాగేలువంటి యినుప సాధనము

లంగుడు. స. విటుడు

లంఘ. స. దాటు, లంగ

లంఘనము. స. దాటు, దూకుడు, గుఱ్ఱపు దూకుడు, లంకణము, నేరము, అవమానము

లంఘించే. స. దూకు, దాటు

లంచము. స. లంచేము, ఉత్కోచము

లంచేగొండి. దే. లంచేము తీయువాడు

లంచేము. త. తనపనిచక్కబెట్టుకొనుటకై యొకనికి రహస్యముగా నిచ్చుధనము

లంజ, లంజిక } త. వేశ్య, జారస్త్రీ

లంజియ, లంజె } త. వేశ్య

లంజెకాడు. దే విటకాడు

లంజెత. దే. లంజియ, వేశ్య

లంజెబేడిస. దే. మీనభేదము

లంజెతికము. దే. వేశ్యాసంభోగము

లంజెసవరము. త. గొంతెమగోరుచెట్టు

లండి, లండీ } దే. కుత్సితురాలు, కుత్సితుడు

లండు, లండుబోతు } దే. కుజనుడు

లంద. దే. పొట్టవాడు, తుందిలుడు

లంపట, లంపటము } దే. శ్రమము, ఆపద ఆయాసము

లంపటపడు. దే. శ్రమపడు

లంపటుడు. స. అత్యాసక్తిగలవాడు

లంపతా. దే. దాసీపుత్త్రుడు

లంపాకము. స. ఒకదేశము, ఆసగలది

లంపు. దే. దొంగమేఁత
లంపులమారి. దే. దొంగమేఁత మేయునది
లంబకర్ణము. స. చెవులపిల్లి
లంబనము. స. వ్రేలుట, మెడను వ్రేలాడు హారము లోనగునది
లంబమానము. స. మెడను వ్రేలాడుహారము మొదలగునది, వ్రేలాడునది
లంబము. స. వ్రేలుడు, దీర్ఘము, విశాలము
లంబాడీలు. దే. ఆరణ్యకజాతిభేదము
లంబి. దే. కుటుంబము
లంబిక. స. కొండనాలుక
లంబితము. స. వ్రేలుడు
లంబీ. దే. లంబి
లంబు. త. స్థౌల్యము, గొప్పతనము
లంబుషము. స. ఏడుపేటల ముత్యాలహారము
లంబోదరుఁడు. స. విఘ్నేశ్వరుఁడు
లంభనము. స. తిట్టుట, దూషించుట, పొందుట, సంపాదించుట
లంభించు. స. తిట్టు, దూషించు
లకుచము. స. గజనిమ్మచెట్టు
లకుముకి. దే. పక్షివిశేషము
లకోరి } దే. క్రూరబాణము, పారావత
లకోరీ } విశేషము
లక్క. త. ఒకానొకచెట్టుబంక, జంతువు
లక్కచెవులు. దే. ఒకదినుసుచీడ
లక్కనము. త. వ్యాకరణాది శాస్త్రము, లక్షణము, గుఱుతు
లక్కపెట్టె. త. చిత్రపేటిక
లక్కబియ్యము. దే. లక్కపొడి
లక్కాకు. దే. ఆఁడువారుచుట్టి కమ్మ చెవినుంచుకొనెడు లక్కపూసిన తాటాకు

లక్కిమి. త. లక్ష్మి
లక్కుమనుఁడు. త. లక్ష్మణుఁడు
లక్ష. స. నూఱువేలు
లక్షకము. స. లక్ష్యార్థమును తెలిపెడుశబ్దము
లక్షణ. స. ఒకశబ్దవృత్తి, ఆఁడుబెగ్గురుపక్షి
లక్షణము. స. గుఱి, గుఱుతు, చూపు, వ్యాకరణాదిశాస్త్రము, పేరు, బెగ్గురుపక్షి, అందము, గుణము, నిర్వచనము, అస్పష్టచిహ్నము, స్వభావము, శ్రేష్ఠము, ఫలితము, కారణము
లక్షము. స. గుఱి, నెపము, నూఱువేలు, గుఱుతు, మోసము
లక్షసుప్తుఁడు } స. నిద్రపోవుచున్నట్లు
లక్ష్యసుప్తుఁడు } నటించువాఁడు
లక్షించు. స. గుఱిచేయు, చూచు
లక్ష్మకము. స. చిన్నమచ్చ
లక్ష్మణ. స. ఆఁడుబెగ్గురు
లక్ష్మణము. స. గుఱుతు, పేరు
లక్ష్మణుఁడు స. రామునితమ్ముఁడు, శ్రీమంతుఁడు
లక్ష్మము. స. గుఱుతు, ముఖ్యము
లక్ష్మి. స. రమ, సంపద, వస్త్రభూషణాదులవలనఁ గలిగినశోభ, మెట్టదామర, గొల్లజిడ్డుచెట్టు, ప్రేంకణవృక్షము
లక్ష్మీపతి. స. విష్ణువు, లచ్చిమగఁడు, ప్రభువు
లక్ష్మీవంతుఁడు. స. సంపద గలవాఁడు, ఒప్పిదము గలవాఁడు
లక్ష్మీసఖుఁడు. స. అదృష్టవంతుఁడు
లక్ష్యము. స. గుఱి, లక్షణచేఁ దెలియఁదగినయర్థము, చూడఁ దగినది, కోరఁబడినవస్తువు

లక్ష్యముచేయు. దే. గుఱిపెట్టు, గౌరవము చేయు

లక్ష్యాలక్ష్యము. స. అరుదుగాఁ గనపడునది

లగడ. దే. చిమిడినయన్నము, చిమిడిక

లగనము. త. లగ్నము

లగించు. దే. సరిపడు, ఇముడు

లగుడము. స. దండము, బడిత

లగుడు. దే. శ్యేనవిశేషము

లగువు. త. చులుకన, లాఘవము, గంతు, చేలుక

లగ్గ. త. ముట్టడించి కోటపైకెక్కఁ బ్రాకుట

లగ్గదింపు. దే. కోటమీఁదనుండి శత్రువుల పైదొర్లించెడు ఱాతిబండ లోనగునది

లగ్గపట్టు. దే. ముట్టడి వేసి కోటనెక్కు

లగ్గము. త. లగనము

లగ్గలెక్కు. దే. కోటపైకెక్కఁ బ్రాఁకు

లగ్గు. దే. శుభము, మేలు, ఉత్తరక్రియ

లగ్నకుఁడు. స. పూఁటకాఁపు, ప్రతిభువు

లగ్నము. స. రాశ్యుదయము, మదపు టేనుఁగు, తగులుకొన్నది,నిగ్గుఁబొందినది

లఘిమ
లఘిమము } స. లఘుత్వము, ఒకవిభూతి, చేలకన

లఘిష్ఠము. స. మిక్కిలి చేలకనైనది, మిక్కిలి తక్కువైనది

లఘుకము. స. తోఁట, పోఁకచెట్టు

లఘుకోష్ఠము. స. వట్టికడుపుగలది

లఘుత. స. లాఘవము

లఘులయము. స. నీటివట్టివేరు

లఘువు. స. పిక్కచెట్టు, నల్లఅగరు,శీఘ్రము, వడిగలది, చేలకనిది, చేవలేనిది, ఒప్పిద మైనది, లఘ్వక్షరము

లఘుహస్తుఁడు. స. పనిలో నేర్పరి, నేర్పరి యగు విలుకాఁడు

లఘ్వి. స. బండి, చేలుకనైనది, కుఱుచ యైనది

లచ్చి. త. లక్ష్మీదేవి, సంపద

లచ్చిమగఁడు. దే. విష్ణువు, లక్ష్మీపతి

లచ్చివారము. గ్రా. గురువారము

లచ్చెనము. త. గుఱుతు, వ్యాకరణాది శాస్త్రము

లచ్చెనుఁడు. త. లక్ష్మణుఁడు

లజ్జ. స. సిగ్గు

లజ్జాళువు. స. లజ్జాశీలుఁడు, సిగ్గరి

లజ్జించు. స. సిగ్గుపడు

లజ్జితము. స. సిగ్గుపడినది

లజ్జితుఁడు. స. సిగ్గుపడినవాఁడు

లటకుఁడు
లట్వుఁడు } స. మోసకాఁడు, దుర్మార్గుఁడు

లటక్కు. దే. మ్రింగుటలోనగు వానియందగు ధ్వన్యనుకరణము

లటపటము. దే. జేగడము

లటము. స. తప్పిదము

లటహము. స. వాద్యవిశేషము

లటుఁడు. స. మూర్ఖుఁడు, దొంగ

లట్టము. స. కప్పెర, భిక్షాపాత్రము

లట్టు. దే. పడియ, గాఁడి

లట్టువ. త. చిటితాళము, దుడ్డుకఱ్ఱ

లట్వ. స. వాద్యవిశేషము

లట్వము. స. లడ్డు, చెలిపిండిముద్ద

లడి. దే. నిడుపుగా చుట్టిన సరిగ లోనగు వానిచుట్ట, ముత్యములు మొదలైనవాని పేట లేక సరము

లడ్డిగ } త. ప్రయాణముపోవునపుడు
లడ్డిగము } నెయ్యినూనె మొదలగు
నవి పోసికొనిపోయెడు చిన్నమూతిగల
పాత్రవిశేషము
లడ్డు. త. చక్కెరపాఁగుతోఁ జేసెడు భక్ష్య
విశేషము
లడ్డుకము. స. లడ్డు, లట్వము
లడ్డువము } త. లడ్డు
లడ్వము }
లత. స. తీఁగ, ఎక్కుడుఁదీఁగ, గఱిక,
పూలగురివెంద, ముత్యాలహారపుపేట,
కొమ్మ, పికిలిచెట్టు, ప్రేంకణవృక్షము,
చీమ, సాలెపురుగు, కస్తూరి
లతకూన. దే. లేఁతతీఁగవంటిఆఁడుది, బాలిక
లతాంతము. స. పుష్పము
లతాప్రతానని. స. ఒకటితోనొకటి పెనఁ
గొన్నతీఁగ లోనగునది
లతార్కము. స. పచ్చనిఉల్లి
లతిక. స. తీఁగ, నూఱుపేటలహారము
లత్త. దే. దెబ్బ, ఆపద
లత్తిక. దే. బలుఁపును చేప్పుడును గల ఒక
దినుసు గచ్చకాయ
లత్తిచేఁప. దే. మత్స్యవిశేషము
లత్తుక. త. లాక్షారసము, అలక్తకము
లత్తుకబొత్తులు. దే. ధాన్యవిశేషము
లద్ది. దే. గుఱ్ఱము లోనగువాని మలము
లద్దిపిప్పి. దే. ఒకదినుసు చీడపురుగు
లద్దిపురుగు. దే. మ్రగ్గినకొయ్యలోనగువాని
యందు కలిగెడు తెల్లనిపురుగు
లద్దె } దే. నేయువాఁడు వస్త్రపు చివ
లద్దియ } రను విడిచెడి కచ్చ

లపక. దే. ధనము
లపటాయించు. దే. మ్రింగు. కొల్లగొను
లపనము. స. ముఖము, నోరు మాట
లపితము. స. మాట, మాటాడఁ బడినది
లప్ప. దే. రాసి, ముద్ద
లప్పము. త. మ్రానిపెట్టెలోనగువాని సందు
గొందులకు మెత్తెడు ఒకదినుసు సున్నపు
ముద్ద
లబ్ధము. స. గుణింపఁగా దేఱినలెక్క,
పొందఁబడినది
లబ్ధవర్ణుఁడు. స. విద్వాంసుఁడు, చేదువరి
లబ్ధవ్యము. స. పొందఁ దగినది
లబ్ధావకాశుఁడు. స. తీఱికగలవాఁడు
లబ్ధి. స. లాభము, ప్రాప్తి, కలిమి
లభసము. స. భాగ్యము
లభించు స. ప్రాప్తించు, కలుగు
లభ్యము. స. లభింపఁ దగినది, యుక్తము
లమకుఁడు. స. ప్రియుఁడు, విటుఁడు
లయ. స. తౌర్యత్రికసామ్యము, తాళము
యొక్క కాలము
లయ. దే. మోసము
లయకాఁడు. దే. పాటకుఁడు
లయకారి. దే. మోసకాఁడు
లయనము. స. చేరుట, అంటుకొనుట,
విశ్రాంతి
లయము. స. నీటివట్టివేరు, నాశము, ఆలిం
గనము, కరఁగుట, అదృశ్యమగుట,
దాఁగుట, కలసిపోవుట, అంటుకొనుట,
చేరిక, విశ్రాంతి స్థానము
లయించు, స. నశించు, సక్తమగు
లయ్య. త. వేశ్య, లంజ
లలంతిక. స. మెడను వ్రేలాడుహారము
మొదలగునది

లలన. స. విలసనశీలయైన స్త్రీ, ఆఁడుది, నాలుక

లలనము. స. విలాసము, ఆట, సంతోషము

లలాటము. స. నొసలు, నుదురు

లలాటిక. స. పాపటబొట్టు

లలామకము. స. బాసికము

లలామము. స. గుఱుతు, టెక్కెము, తోడవు, నొసట నుంచుకొనెడు బొట్టు, గుఱ్ఱము నొసటిచుక్క, తోఁక, కొమ్ము, ప్రభావము, గుఱ్ఱము, ప్రాధాన్యము, సుందరము

లలాముఁడు. స. శ్రేష్ఠుఁడు

లలి. దే. క్రమము, ప్రేమ, వికాసము, ఉత్సాహము, అత్యంతము, సొగసు

లలితము. స. స్త్రీలశృంగారచేష్టావిశేషము, ఈప్సితము, మనోజ్ఞము

లవంగము. స. కరాపువు

లవణము, స. ఉప్పు, ఉప్పన, ఉప్పుసముద్రము, ఉప్పది, లావణ్యముగలది

లవణాకరము. స. ఉప్పుసముద్రము. ఉప్పళము

లవణి. దే. బిగువు

లవణిమ. స. లావణ్యము, అందము

లవణోదము. స. ఉప్పుసముద్రము

లవనము. స. పైరు లోనగువాని కోఁత, కోయుట

లవము. స. లేశము, చేటు, కోఁత, భిన్నాంకమునందు హారమునకు పైనుండునది, తునుక, నష్టము

లవలవ. దే. భేదిల్లినది

లవలి. స. ఒకానొకతీఁగె

లవాకము. స. కొడవలి

లవించు. స. కోయు

లవిటి. దే. పెక్కుమొదలు, పఙ్క్తి

లవిత్రము. స. కొడవలి

లశునము. స. వెల్లుల్లి, కెంపునందలిదోషవిశేషము

లషితము. స. కోరఁబడినది

లసిక. స. ఉమ్మి

లసితము. స. ఆడఁబడినది

లసీక. స. చీము, రసము

లసుకు. దే. నాశముచేయు

లస్తకము. స. ధనుర్మధ్యము, పిడికట్టు

లహరి. స. పెద్దఅల, ప్రవాహము, కడలు

లా

లాంగలము. స. నాఁగలి, తాడిచెట్టు, మగగుఱి

లాంగలి. స. తరిగొఱ్ఱచెట్టు, కొబ్బరిచెట్టు, నీరుపిప్పలిచెట్టు, బలరాముఁడు

లాంగూలము. స. తోఁక, మగగుఱి

లాంగూలి. స. కోఁతి

లాంఛనము. స. గుఱుతు, పేరు

లాంపట్యము. స. లంపటభావము

లాఁక. దే. పక్షియీఁక

లాఁకకట్టు. దే. విఱిచికట్టినపెడచేతులకట్టు

లాఁగ. దే. బొఱియ, బిలము

లాఁగడాఁగుడు. దే. సర్పము

లాఁగరి. దే. చెవి

లాఁగించు. త. లంఘించు

లాఁగు. త. లంఘనము, చల్లడము

లాఁచు. దే. కవియు, పొంచు

లాఁత. దే. లాయుట, గర్వము

లాఁతసేయు. దే. లాయు

లాఁతి. దే. వెఱ, అన్యము

లాఁతు. దే. అధికము

లాఁపర. దే. జలద్వారముఖమున తృణాదికము చొరకుండ నమర్చియుండెడు గండ్లతాయి

లాఁపు. దే. లాఁచుట

లాకకట్టు. దే. లాకలతోడ చేట్టియుంచిన పనిముగియని పడుగు

లాకలు. దే. పడుగునం దక్కడక్కడ చొప్పించెడు వెదురుబద్దలు

లాకుడికుఁడు } స. తలారివాఁడు, దుడ్డుకఱ్ఱ
లాగుడికుఁడు } గలవాఁడు

లాక్ష }
రాక్ష } స. లక్క, జతువు

లాక్షణికుఁడు. స. లక్షణజ్ఞుఁడు

లాక్షాప్రసాదనము. స. ఎఱ్ఱలొద్దుగుచెట్టు

లాగను. త. లాఘవము

లాగి. దే. లఘువు, సులభము

లాగించు. దే. కొనిపోవు

లాగు. దే. ఆకర్షించు, ఆకర్షణము, విధము, సమ్మతి, పెనఁగు, ఈడ్చు

లాగుకొను. దే. అపహరించుకొను

లాగులాడు. దే. పెనఁగులాడు

లాగులాట. దే. పెనఁగులాడుట

లాఘవము. స. లఘుత్వము, ఆరోగ్యము, అవమానము

లాచి }
లాచీ } దే. గఱ్ఱము మీఁదగాని గాడిద మీఁదగాని వేసెడుగోనె, చిన్న బండిమీఁద తెచ్చుభారము

లాచు. దే. కాంక్షించు, లాగిపట్టు, ప్రార్థించు

లాజము. స. పట్టివేరు. నానబియ్యము

లాజలు. స. పేలాలు. బొరుగులు

లాటి. దే. పక్షివిశేషము

లాటీ. త. దుడ్డుకఱ్ఱ

లాటుఁడు. స. పండితుఁడు

లాడము. దే. గుఱ్ఱపుగొరిజెలకు కొట్టెడిఇను పతగటిబిల్ల

లాడి. దే. పెద్దపుండు, బలి

లాడె }
లాడియ } దే. బరువుమోసెడి యెద్దువీఁపున బరువెక్కించుట

లాతము. దే. సన్యాసులు చేతఁ బట్టెడు దండము

లాతాము. దే. లాతము

లాపము. స. మాటాడుట

లాభము. స. క్రయవిక్రయముల వలన వచ్చినపెచ్చు, వడ్డి, ప్రాప్తి

లామజ్జకము. స. సీటివట్టివేరు

లాయము. త. అశ్వశాల

లాయు. దే. ఉద్రేకించు

లాల. స. చొంగ

లాలకుఁడు. స. విదూషకుఁడు

లాలనము. స. లాలించుట, బుజ్జగము

లాలము. దే. ఉల్లారు, క్రిందిజోలరు

లాలస. స. అధికేచ్ఛ, ఔత్సుక్యము, యాచన, విషయాసక్తురాలు

లాలసరి. దే. గుఱ్ఱపుపల్లముమీఁది యుల్లారు క్రిందవ్రేలెడు జల్లులదండ

లాలసుఁడు. స. ఆసక్తుఁడు

లాలాటము. స. లలాట సంబంధమగునది

లాలాటికము. స. చేరుచుక్క

లాలాటికుఁడు. స. ప్రభువుయొక్క అభిప్రాయమును దెలిసికొనువాఁడు, కార్యమునందు నేర్పుచాలనివాఁడు

లాలి. దే. ఉయ్యెల, డోలికనూఁచునప్పుడు పాడునది

లాలి. స. స్త్రీలను లాలించేవాఁడు
లాలించే. స. లాలనము చేయు, బుజ్జగించే
లాలిత్యము. స. లలితభావము, అందము
లాలిని. స. విలసన శీలయగు స్త్రీ
లాలు. దే. ఎఱుపు
లావకుఁడు. స. కోయువాఁడు
లావణము. దే. కొలువునకు క్రొత్తగావచ్చిన కొలువుకుకానిని పట్టియందు వ్రాసికొనుట, కొలువునందుఁ జేర్చుకొనుట
లావణి. దే. పశువులు మేసెడి బీటినేలకై ముంగుగా నిచ్చెడుధనము, పుల్లరి
లావణికము. స. ఉప్పులో నూఱవేయఁబడినది
లావణికుఁడు స. ఉప్పువర్తకుఁడు
లావణ్యము. స. ముఖకాంతివిశేషము, ఉప్పన
లావనము. స. లవనము
లావము. స. కోయుట, తుంచుట, పుష్పములనుపోగుచేయుట, నాశముచేయుట
లావరి. దే. బలవంతుఁడు, స్థూలాంగుఁడు, స్థూలాంగి, బలవంతురాలు
లావిక. స. అమ్మునది
లావు. దే. బలము, సామర్థ్యము, ఆధిక్యము, హెక్కుమొదలు, స్థూలము, అశక్యము, అధికము
లావుక. స. ఒకానొకపక్షి
లావుకము. స. లావుకపిట్ట
లాసకము. స. నెమిలి
లాసకుఁడు. స. లాస్యముచేయువాఁడు, ఆటకాఁడు
లాసము. స. ఆట, లాస్యము, నృత్యము
లాసిక. స. లాస్యముచేయునది, ఆటకత్తె
లాస్ఫోటని. స. ఆస్ఫోటని
లాస్యము. స. నృత్యము, తౌర్యత్రికము
లాహిరి } దే. మైకము
లాహిరీ }
లాహిరిమోదము. దే. గంజాయిపొగపట్టెడు పాత్రవిశేషము
లాళము. దే. లాడము

లి

లింగఁడు. త. జంగమయ్య
లింగకట్టుమాత్ర. దే. లింగాకారముగా చేసిన రసవస్తువుల గుళిక
లింగకాయ. దే. లింగధారులు లింగము నుంచి కట్టుకొనెడు వెండిబంగారములతో చేసిన సజ్జకాయ
లింగదొండ. దే. లింగాకారపు ఒకదినుసు దొండమొక్క
లింగధారి. స. లింగవంతుడు, లింగమును కట్టుకొని యుండువాఁడు, వానివంశస్థుఁడు
లింగనము. స. కౌగిలించుకొనుట
లింగపొట్ల. దే. లింగాకారపు విత్తులుగల ఒకదినుసుపొట్ల
లింగబలిజెలు. దే. లింగధారులైన బలిజెవారు
లింగబీజ. స. లింగపొట్లతీఁగ
లింగము. స. పానవట్టముమీఁది శివమూర్తి గుఱుతు, మగగుఱితి, అనుమానము, పంచవింశతి తత్త్వములయందు ఆదియగు ప్రకృతి
లింగరాజే. దే. కూఁకటిమూఁగ
లింగవృత్తి } స. తొఁటదమ్మఁడు, పట్టివేషమునఁ బ్రదికెడువాఁడు
లింగి }
లింగని. స. దూతికావిశేషము

లింపాకుఁడు. స. మూర్ఖుఁడు
లికుచము. స. గజనిమ్మచెట్టు, లకుచము
లిక్కి. దే. గడ్డి లోనగువానిని కోసెడిచిన్న కొడవలి, చిన్నపాత్ర, మొదలైనవి
లిక్కుజిట్ట. దే. పక్షివిశేషము, దర్జీపక్షి
లిక్ష. స. చెమటచేత తలవెండ్రుకలయందు పట్టెడి ఈరు
లిఖించు }
లిఖియించు } స. వ్రాయు
లిఖితము. స. వ్రాఁత, వ్రాయి, వ్రాయఁబడినది
లిఖితవ్యము. స. వ్రాయఁదగినది, లేఖ్యము
లిఖితుఁడు. స. పత్త్రము వ్రాసికొనువానిచే రప్పింపఁబడి పత్త్రమునందు సంతకము చేసిన సాక్షి, వ్రాఁతసాకిరి, ఒకముని
లిగువు. దే. లేడి
లిద్ది. దే. దంచి మిక్కిలి లోఁతుపడినవ్రాని లోటికిఁ గొట్టెడుగూటము, పడిసెము చేత ఊపిరిరాక ముక్కుడఁచేకొనుట
లిపి. స. రేఖారూపమైన యక్షర విన్యాసము, వ్రాయి
లిపికరుఁడు }
లిపికారుఁడు } స. వ్రాయసకాఁడు, లేకరి, సున్నము పూయు
లిపీకరుఁడు } వాఁడు
లిపిజ్ఞుఁడు. స. వ్రాయఁగలవాఁడు
లిప్తకము. స. విషముపూసినబాణము, పూయఁబడినది
లిప్తము. స. పూయఁబడినది, భుజింపఁ బడినది
లిప్తి. స. పూయుంటట్టిమందు
లిప్స. స. ఇచ్ఛ, కోరిక, నిమిషము
లిబ్బి. దే. ధనము, రాశి, నిధి
లిబ్బిపడఁతి. దే. లక్ష్మి
లిబ్బిరాయఁడు. దే. కుబేరుఁడు, ధనాధిపతి
లిబ్బులదొర. దే. కుబేరుఁడు
లిభి. స. లిపి
లిమ్మ. దే. మాంసాదులమీఁద ముసురుకొను ఈఁగలను దోలెడు రెమ్మ
లియ్యము. త. లయించినది, మిత్రభావము
లిలీక్ష. స. చీరపేను, ఆస్వాదనేచ్ఛ
లివ. దే. లాఘవము
లివలివ. దే. దంతములు కదలుటయందగు ధ్వన్యనుకరణము

లీ

లీక్ష. స. ఈరు
లీఢము. స. తినఁ బడినది
లీనము. స. లయించినది, కరఁగినది
లీయము. స. సఖ్యము, లీయత
లీల. స. క్రీడ, శృంగారచేష్ట, క్రియ, సౌలభ్యము
లీల. దే. విధము
లీలాచుంచుఁడు. స. లీలయందు ప్రసిద్ధుఁడు
లీలామనుష్యుఁడు. స. మానుషరూపముతోఁ గనఁబడు దేవుఁడు
లీలారతి. స. ఆట, వినోదము
లీలావతి. స. విలాసవతి

లు

లు. దే. ప్రథమాబహువచనప్రత్యయము
లుంగ. దే. బట్టలమోపు
లుంగము. స. పుల్లమాదీఫలవృక్షము
లుంగి. దే. స్త్రీల యుత్తరీయము, అనఁగా గాగర, కుల్లాయకుప్పసములు చేర్చి కుట్టినపావడ -

లుంచనము. స. వెంట్రుకలు పీఁకివేయుట
లుంచితము. స. తీసివేయఁబడినది, పైపెచ్చు తీయఁబడినది
లుంటాకుఁడు.స.దొంగ, దోఁచుకొనువాఁడు
లుంఠనము. స. దొంగిలించుట, దోఁపిడి
లుంఠాకుఁడు } స. దొంగ
లుంఠకుఁడు }
లుంఠితము. స. హరింపఁ బడినది
లుకలుక. దే. పరుగెత్తుటయందును పురుగులు తొలుచుటయందును నగుధ్వన్యనుకరణము
లుకలుకలాడు. దే. తడఁబడు
లుక్కు. స. లోపము, కోఁత
లుగచెడు. దే. బాగుతప్పు
లుఠనము. స. భూమిమీఁదిపొర్లిక, భూమిమీఁది గుఱ్ఱపుపొర్లిక, ముందు వెనుకలకు జరుగుట
లుఠితము. స. భూమిమీఁద పొర్లాడిన గుఱ్ఱము
లుప్తము. స. దొంగలించిన సొత్తు, దొంగ సొమ్ము, లోపించినది, కోయఁబడినది
లుబ్ధకుఁడు. స. బోయవాఁడు, పిసినివాఁడు
లుబ్ధు } స.బోయవాఁడు, ఆసగలవాఁడు,
లుబ్ధుఁడు } పిసినివాఁడు, లోభి
లులాపము. స. దున్నపోతు
లులాయము. స. కారెనుపోతు
లులి. దే. తక్కువ
లులితము. స. చలించినది
లులివడు. దే. హీనమగు
లుల్లిగాఁడు. దే. కీడ్పడినవాఁడు, అధముఁడు

లూ

లూటాయించు. దే. లూటీచేయు
లూటి } దే. ఉపద్రవము, దౌడయందలి
లూటీ } వ్రణము, వ్రణరంధ్రము, కొల్లపెట్టుట
లూడుపులు. దే చెప్పులు, పాదరక్షలు
లూత. స.సాలెపురుగు, చీమ, రోగవిశేషము
లూతిక. స. సాలెపురుగు
లూనము. స. కోయఁబడినది
లూమము. స. తోఁక, లాంగూలము
లూలామాలము. దే. మోసము, వంచన

లె

లెంక. దే. భటుఁడు, సేవకుఁడు
లెంట. దే. ఒకదినుసు తెల్లతాయి
లెంప. దే. చెంప, ప్రక్క
లెంపకాయ. దే. చెంపకాయ
లెంబి. దే. లంబి, కుటుంబము
లెక్క. త. లక్ష్యము, సంఖ్య, గణన, గణితము
లెక్కగొను. దే. లక్ష్యముచేయు
లెక్కపెట్టు }
లెక్కసేయు } దే.లక్ష్యముచేయు, ఎన్నికచేయు, ఎంచు
లెక్కించు }
లెప్ప } దే. గుఱి, లక్ష్యము
లెప్పము }
లెప్పము. త. లేప్యము, అనఁగా సున్నపుగచ్చు మొదలగునది
లెస్స. దే. క్షేమము, క్షేమయుక్తము, యోగ్యము. శ్రేష్ఠము, అంగీకారవాక్యము, సొగసు
లెస్సవాఁడు. దే. యోగ్యుఁడు

లే

లే. దే. వృత్తియందు లేఁతశబ్దమానకు లుప్తశేషము, నిశ్చయార్థకము

లేఁక. దే. లెంక, భటుఁడు

లేఁగ. దే. క్రొత్తగాఁ గలిగినదూడ, దూడ

లేఁగటియావు దే. లేఁతదూడ గలయావు

లేఁగసవు. దే. బాలతృణము

లేఁజందురుఁడు. దే. బాలచంద్రుఁడు

లేఁత. దే. తరుణము,చేలుకన, సుకుమారము

లేఁబగలు. దే. ప్రాహ్ణము

లేఁబోక. దే. మందగమనము

లేఁబ్రొద్దు. దే. అపరాహ్ణము

లేక. త. జాబు, ఎడము లేక మిక్కిలి చేరికయగు వృక్షాదులవరుస, సమూహము

లేకరి. దే. లేఖకుఁడు

లేకి. దే. రాలినధాన్యపుగింజలు, అప్రయోజకుఁడు

లేకిబ్రతుకు. దే. లేకిగింజలేఱికొని బ్రతికెడు బ్రతుకు, ఉంఛవృత్తి

లేకివాఁడు. దే. లేకిగింజె లేఱికొని బ్రతికెడు వాఁడు, అప్రయోజకుఁడు

లేఖ. స. ఎడములేక మిక్కిలి చేరికయగు వృక్షాదులపంక్తి, లిపి, జాబు, ఇచ్చిపుచ్చుకోలుపత్రము

లేఖకుఁడు
లేఖ్యకుఁడు } స. వ్రాఁతకాఁడు, లేకరి

లేఖనము. స. వ్రాఁత, వాంతి

లేఖని
లేఖిని } స. వ్రాసెడుకలము

లేఖనికుఁడు. స. జాబులు కొనిపోవువాఁడు, తనగుఱుతిడి యొకరిచే వ్రాయించువాఁడు

లేఖనీయము. స. వ్రాయఁ దగినది

లేఖర్షభుఁడు. స. వేల్పుఱేఁడు

లేఖహారకుఁడు. స. జాబులు కొనిపోయి యిచ్చువాఁడు

లేఖితము. స. లిఖితము

లేఖుఁడు. స. వేలుపు

లేఖ్యము. స. వ్యవహారవిషయమైనవ్రాఁత, వ్రాయఁదగినది

లేచు. దే. ఉత్థితమగు, మేలుకొను, పొటమరించు

లేట. దే. కొమ్మ

లేటమొగము. దే. అయిష్టము, రోఁత

లేటమొగమువడు. దే. విముఖమగు

లేటి
లేడి } దే. జింక

లేడికంటి. దే. లేడికన్నులవంటి కన్నులు గలఆఁడుది, స్త్రీ, మృగాక్షి

లేదు. దే. ఎలుఁగుబంటి, కాదు

లేదుబంతి. దే. బొంకు, అసత్యము

లేపకుఁడు. స. సున్నము లోనగువానిని పూయువాఁడు

లేపనము. స. అలుకుట, పూఁత, భోజనము

లేపము. స. పూఁత, భోజనము, సున్నము లోనగునది, అలుకుట, తైలము,పుండుకు వేయుమందు, గచ్చు, మరక, పాపము

లేపించు. దే. చేఱుము, పట్టించు, వెళ్లఁగొట్టు

లేపు. దే. లేవఁజేయు, పఱపు, జోలు

లేప్యము. స. పూఁత, పూయఁ దగినది

లేబరము. దే. శూన్యము

లేమ. త. ఆఁడుది, లేఁత

లేమి. దే. కలుగమి, ఉండమి, దారిద్ర్యము

లేలిహానము
లేలీహానము } స. పాము, మాటిమాటికి లేహనము చేయునది

లేవ. దే. గుజ్జమునకు తలయందుంచెడు తురాయి

లేవడి. దే. లేమి, దారిద్ర్యము, దరిద్రము, నీచము, అల్పము

వంచించు. స. వంచనచేయు, మోసపుచ్చు
వంచితుఁడు. స. వంచింపఁ బడినవాఁడు
వంచె } దే. కసవులోనగునవి కోయు
వంచియ } వారు వాని నుంచుకొనుటకై వెనుకపిఱుఁదులమీఁద బిగ కట్టుకొనెడి యొడి
వంచే } దే. ప్రదేశము, ఒకటి, ము
వంచేము } ఖ్యము
వంచేన. త. వంచన
వంచోడించు. దే. బెదరు
వంచు. త. వంగఁజేయు, వంగఁదీయు
వంజులము. స. అశోకవృక్షము, తినాస వృక్షము, ప్రబ్బచెట్టు
వంజెఱఁగు. దే. స్త్రీపార్శ్వచేలాంచలము
వంజే. దే. గొడుగులోపలి శలాకలకు ఆస రాగా నేర్పఱచినకమ్ములు
వంజే. త. గొడ్రాలు, గొడ్డుటావు
వంజేరము } దే. మత్స్యవిశేషము
వంజో }
వంట. దే. పాకము, వండుట
వంటకట్టియలు } దే. వంటకై పొయ్యి
వంటకట్టెలు } మంటవేసెడుకట్టెలు
వంటకత్తె } దే. వంటచేయునది, పాచకు
వంటకత్తియ } రాలు
వంటకము. దే. అన్నము
వంటకము. స. భాగము
వంటకుఁడు. స. పంచిపెట్టువాఁడు
వంటచెఱకు. దే. వంటకట్టెలు, గుడపాక యోగ్యమైన యిక్షువు
వంటచేమురు. దే. పిండివంటలు తేల్చి మిగి లిననూనె
వంటపుట్టి. దే. వంటచేసిపెట్టి జీవించునది
వంటపూటివాఁడు. దే. వంటచేసిపెట్టి జీవిం చువాఁడు, పూఁటకాఁడు
వంటయిల్లు } దే. వంటచేసెడి చోటు
వంటకొట్టము }
వంటయుప్పు. దే. వండినయుప్పు
వంటరాయి. దే. మన్ను వండి చేసిన మణివిశే షము, పచ్చ
వంటరి. దే. వంటవాఁడు, వంటకత్తె
వంటలక్క. దే. వంటకత్తె, వంట చేసెడు స్త్రీ
వంటలవాఁడు } దే. వంటచేయు వాఁడు,
వంటవాఁడు } పాచకుఁడు
వంటలు. దే ఏఱుపిడుకలు
వంటసరకు. దే. ఇంధనసమూహము, కట్టెలు
వంటసాల. దే. వంటయిల్లు
వంటి. దే. బోఁటి
వంటు. దే. అనుకూల్యము
వంటెము } దే. ఒకని క్రిందిరాజ్యము
వంటియము } నందు కొంతభాగము, తాలూకా
వంట్రము. దే. మందులసంచి
వంరుఁడు. స. బ్రహ్మచారి, సేవకుఁడు, పొట్టి వాఁడు
వండ. దే. ఆపద, చెఱువు లోనగువాని య డుగుననుండెడి యెండినబురద
వండ. స. అంకుటాలు, మొండి
వండలి. దే. ఎండి గట్టిపడిన బురద
వండు. దే. వంటచేయు, ఎండి గట్టిపడిన బురద
వండుఁడు. స. సున్నతీచేయఁబడినవాఁడు
వంత. దే. సంతాపము, ఏడ్పు, బాధ, ఏఱు
వంతు. దే. భాగము, వరుస, స్వామ్యము, పోటి

వంతెన. దే. ఏఱులోనగువానికి నీళ్లుపోవుటకు కన్నులు విడిచి మీఁద నడచిపోవునట్లు కట్టినకట్ట, అట్టెడ, వారధి
వంద. దే. తృణవిశేషము, నూఱు
వంద. స. బదనిక
వందకము. స. చిఱుతేఁకుచెట్టు
వందనమాల. స. ద్వారమందుఁ గట్టినతోరణము
వందనము. స. నమస్కారము, స్తుతి
వందనీయుఁడు. స. వందనమున కర్హుఁడు
వందఱ. దే. ఖండము, తునుక, బీఁట
వందఱలాడు. దే. ఖండించు
వందారువు. స. గోత్రనామములు చెప్పి పాదములు సోఁక మ్రొక్కు వాఁడు, అభివాదకుఁడు
వంది. స. స్తుతిచేసి జీవించువాఁడు, బట్టువాఁడు
వందించు. స. స్తుతించు
వందితుఁడు. స. నమస్కరింపఁబడినవాఁడు, స్తుతింపఁ బడినవాఁడు
వందిలి. దే. ఆపద, చిక్కు
వందు. దే. దుఃఖపడు, సంతాపించు
వందురు. దే. దుఃఖపడు, దుఃఖము
వందె } దే. తృణవిశేషము
వందియ }
వందొందు. దే. మత్స్యవిశేషము
వంద్యము. స. పూజ్యము, కొనియాడఁదగినది
వంద్యుఁడు. స. నమస్కరింపఁ దగినవాఁడు, స్తుతింపఁ దగినవాఁడు
వంద్ర. దే. వందఱ
వంధ్య. స. గొడ్రాలు, గొడ్డుటావు, ఫలింపనిది
వంధ్యము. స. ఫలింపనిది,నిరుపయోగమైనది
వంపు. త. వంగుట, వంకర, వంగినది, వంకరైనది
వంశకరుఁడు. స. సంతానమువలన వంశమును నిలుపువాఁడు
వంశకము. స. అగరువు, అగలు, పెద్దచెఱకుగడ
వంశనర్తి. స. దొమ్మరవాఁడు
వంశము. స. తండ్రి తాతలు మొదలగువారి పరంపర, కులము, వెదురు, పిల్లంగ్రోవి, వెన్నెముక, సమూహము
వంశరోచన. స. త్వక్షీరిచెట్టు
వంశవృక్షము. స. వంశక్రమమును తెలియఁజేయుపథకము
వంశానుచరితము. స. రాజవంశచరిత్రము
వంశావళి. స. వంశక్రమము
వంశి. స. పిల్లంగ్రోవి
వంశికము. స. అగరు, దాశార్హము
వంశీయము. స. వంశసంబంధమగునది
వకవకలు } దే. చెదరుటలు, బ్రద్దలు
వకావకలు }
వకుళము. స. పొగడచెట్టు
వక్క. త. ఉడుకఁబెట్టినపోకచెక్క
వక్కణ. త. వ్యాఖ్యానము, జోఁకునందు మొదటవ్రాయు పద్ధతి
వక్కణించు. త. వచించు
వక్కరము. త. వంకర, వంకరైనది
వక్కరాలు. త. కుటిలస్త్రీ
వక్కరించు } త. తిరుగఁబడు
వక్కళించు }
వక్కలాకులు } దే. తాంబూలము
వక్కాకు }
వక్కాణ. త. వక్కణ

వక్కాణము. త. సమాచారము

వక్కాణించు. త. వ్యాఖ్యానము చేయు, వాక్రుచ్చు

వక్కి. దే. బక్క

వక్కికట్టె / వక్కికట్టియ } దే. బక్కటిల్లినవాఁడు, కృశుఁడు

వక్కిపక్షి. దే. బక్కవాఁడు

వక్కు. దే. బక్కటిల్లు, కృశించు

వక్కు. త. వక్కుకొంగ, బకము

వక్కుపులుఁగు. దే. వక్కుకొంగ, బకము

వక్త. స. మాటలాడువాఁడు, పండితుఁడు

వక్తవ్యము. స. మాట, మాటాడఁ దగినది, నిందింపఁ దగినది

వక్త్రము. స. నోరు, ముఖము

వక్రదృష్టి. స. అసూయగలవాఁడు

వక్రపుచ్ఛిక. స. కుక్క

వక్రము. స. ఏటివంకర, వంకరైనది, క్రూరమైనది

వక్రాంగి. స. కటుకరోహిణి, వంకరైన దేహముగలది

వక్రించు. స. మరలు, మరలఁబడు

వక్రిమ / వక్రిమము } స. వంకర, వంగినది

వక్రుఁడు. స. అంగారకుఁడు, శనైశ్చరుఁడు

వక్షము / వక్షస్సు } స. ఱొమ్ము

వక్షోజము / వక్షోరుహము } స. స్తనము

వక్ష్యమాణము. స. చెప్పఁ బోవునది

వగ. దే. సంతాపము, దుఃఖము, శోకము, ఆలోచన, విధము, గతి, విలాసము, విచారము

వగకత్తె. దే. విలాసవతి

వగకాఁడు. దే. విలాసవంతుఁడు

వగచు. దే. శోకించు, పశ్చాత్తాపపడు, ఏడ్చు, దుఃఖించు, విచారించు, ఆలోచించు, తలఁచు

వగదెంచు. దే. పరిష్కరించు

వగదెగు. దే. పరిష్కారమగు

వగపు. దే. శోకము

వగరము / వగరు } దే. శ్వాసరోగము, ఉబ్బసము

వగరుచు / వగర్చు } దే. నిట్టూర్చు

వగరుపు / వగర్పు } దే. శ్వాసరోగము

వగలాఁడి. దే. శృంగారచేష్టలుగల స్త్రీ, వగకత్తె

వగలాఁడు. దే. శృంగారచేష్టలుగల పురుషుఁడు, వగకాఁడు

వగవగ. దే. చింతతో

వగ్గు. దే. వక్కు, బక్క

వగ్రహము. స. కఱవు, అవగ్రహము

వచ. స. వస, గోరువంక

వచనము / వచస్సు } స. మాట, చెప్పుట, చెప్పఁబడినది, వేదవాక్కు, సూత్రము, ఆజ్ఞ, సొంటి, వ్యాకరణమున సంఖ్యను తెలియఁ జేయునది

వచనస్థితుఁడు / వచనేస్థితుఁడు } స. చెప్పినట్టు చేసెడివాఁడు

వచనీయము. స. చెప్పఁ దగినది, నిందింపఁ దగినది

వచము. స. చిలుక

వచరుఁడు. స. దుర్మార్గుఁడు, శఠుఁడు

వచించు. స. మాటాడు, భాషించు

వచోహరుఁడు. స. రాయబారి, సమాచారములను తీసికొనిపోవువాఁడు
వచ్చె. దే. చెట్టుకుఁబట్టి బొత్తిగా నాశము చేసెడి యొకదినుసుచీడ
వచ్చె. త. ఇచ్ఛ
వచ్చు. దే. దూరమునుండి సమీపమునకు నడచు, కూడు, చేకుఱు, సంభవించు
వచ్చుబడి. దే. ధనాగమము, ఆయతి
వచ్చురాములు. దే. రాకయుఁబోకయు
వజీరుఁడు } దే. జోదు, శూరుఁడు
వజీరు
వజ్జిరము. త. వజ్రము, రవ
వజ్జీరుఁడు. దే. వజీరుఁడు
వజ్రకీటము. స. సాలగ్రామము లోపలనుండి తొలిచెడి పురుగు
వజ్రగార. గ్రా. వజ్రములు నూఱిచేసినగార
వజ్రతుండుఁడు. స. గరుత్మంతుఁడు
వజ్రదండము. స. వ్రణములో పుట్టుపురుగు
వజ్రదేహి. స. గట్టి శరీరముగలవాఁడు
వజ్రద్రువు. స. ఆకుజెముడుచెట్టు
వజ్రనిర్ఘోషము } స. పిడుగు చప్పుడు, ఉఱుము
వజ్రనిష్పేషము
వజ్రపుష్పము. స. నువ్వుపువ్వు
వజ్రము. స. రవ, కులిశము, ఒక గ్రహయోగము, పిడుగు
వజ్రవల్లి. స. నల్లేరు
వజ్రశుంఠుఁడు. స. శుద్ధమూఢుఁడు
వజ్రహాసము. స. శివునికత్తి
వజ్రాంగి. స. వజ్రమయకవచము
వజ్రి. స. ఇంద్రుఁడు, ఆకుజెముడు
వజ్రిక. స. ములుజెముడు
వజ్రీఁడు. దే. వజీరుఁడు
వజె. త. వసమొక్క
వజ్జె. దే. ఉపాయము
వజ్జిరము } దే. ఒక విధమైనబంక, మత్స్యవిశేషము
వజ్రము
వటకము. స. వడియము, మాత్ర
వటగ. దే. నేర్పరి
వటము. స. త్రాడు, దండ, మఱ్ఱిచెట్టు, గవ్వ
వటారము } దే. నగరు, బస
వటారు
వటారి. దే. సమర్థము, సమర్థుఁడు
వటి. స. త్రాడు, వటము
వటించు. దే. పస్తుపడు. ఉపవసించు
వటిక. స. మాత్ర
వటివేరు. దే. వట్టివేరు
వటుకుఁడు } స. బ్రహ్మచారి, బాలకుఁడు
వటువు
వట్ట. దే. చెఱకుగానుగకు వేసెడి అడ్డమ్రాను
వట్టము. గ్రా. నాణెముల చెలామణిచేయుట యందు నిచ్చెడుత్రోపుడు, దానియందు తీసెడిలాభము, తఱుగు, నష్టము
వట్టలు. దే. వృషణము, వట్టకాయలు
వట్టి. దే. ఏమియులేనిది, రిక్తము, ప్రయోజనములేనిది, కేవలము
వట్టికాలు. దే. మోఁకాలిక్రింద ముందరిభాగపుకాలు
వట్టిమాట. దే. లేనిమాట, అపవాదము
వట్టియావు. దే. వట్టిపోయినయావు, పాఁడిలేనియావు
వట్టివరి. దే. సస్యవిశేషము

వట్టివాఁడు. దే. వ్యర్థుఁడు
వట్టివేరు. దే. సువాసనగలయొకవేరు,ఉశీరము
వట్టు. దే. ఇంకు, కృశించు,వరుగు, ఎండిన వస్తువు, దూలము లోనగువానికి బలముకై వేసెడుకట్టు, నిర్జలమగు
వట్ట్నము. దే. ధాన్యాదులు నించిన గోనె
వట్ర. త. గుండ్రము, వర్తులము
వట్రన. త. గుండ్రన, వర్తులత్వము
వట్రపడు. త. తగ్గు
వట్రపెట్టు. దే. తక్కువపఱచు, తగ్గించు, లక్ష్యముచేయు
వట్రము. దే. వక్కకుతిత్తి
వట్రము. త. హ్రస్వము
వట్రించు. త. తిరుగు, పరాఙ్ముఖమగు
వట్రిల్లు } వట్రిలు } త. ప్రవర్తిల్లు, తిరుగు, కలుగు
వట్రువ. త. గుండ్రము
వట్రువసుడి. దే. ఋకారముయొక్క రూపాంతరనామము
వఠర } వఠారి } దే. సమర్థుఁడు, రవర
వఠరుఁడు. స. బుద్ధిహీనుఁడు
వడ. దే. గారె, మిరెపకాయలు లోనగు సంబారువులుచేర్చి చేసినగారె, తాపము, శ్రమము, సెగ, వేఁడిమి
వడఁకాఁడు. దే. వడకు
వడఁకు. దే. కంపించు, కంపము, ఉత్తరపు దిక్కు
వడఁకుగొండ. దే. హిమవత్పర్వతము
వడఁకుత్రోవ. దే. ఉత్తరాయణము
వడఁబోయు. దే. వడిఁగట్టు
వడగల్లు. దే. వానకురియునప్పుడు పడు ఱాయి, కరక
వడగాలి } వడగాడ్పు } దే. వేసవికాలమందలి నిప్పుగాలి, చారవాయువు

వడగొను. దే. తాపముఁ బొందు
వడదెస. దే. ఉత్తరపుదిక్కు
వడదోలు. దే. వేఁటకాఁడు శరీరమునకుఁ గప్పుకొనెడు నిడుపుతోలు, గవుండ్లవాఁడు మొలకు కట్టుకొనెడు నిడుపుతోలు
వడప. దే. జేవట
వడపప్పు. దే. నానఁబెట్టి సంబారువుచేర్చిన పెసరపప్పు
వడపిందెలు. దే. తాపముచు బోఁగొట్టునట్టి ఊరవేసిన మామిడిపిందెలు
వడపు. దే. గుహ
వడము. దే. మోకు, దండ
వడముడి. దే. భీముఁడు
వడలు. దే. పుష్పాదులువాడు, గారెలు
వడవడ. దే. వడకుటయందగు ధ్వన్యనుకరణము
వడసారము. దే. బొత్తిగా, పూర్తిగా
వడారము. దే. బొత్తిగా
వడి. దే. వేగము, శౌర్యము, కాలము, దారము పిరి, పురిబిగువు
వడి. త. పద్యయతి, వళి
వడిఁగట్టు. దే. పాత్రమునోటికి గుడ్డకట్టి నీళ్లు మొదలగువానిని వడియఁ బోయు
వడిఁబెట్టు. దే. వడిఁగట్టు, శోధించు, మెలిపెట్టు
వడికాఁడు. దే. వేగవంతుఁడు, శౌర్యవంతుఁడు
వడిగలతనము. దే. వడిగలవాని తనము, శౌర్యము
వడిగొను. దే. మెలిపడు, వేగము గలుగు
వడిగొల్పు. దే. వడిగొనఁ జేయు

వడిపెట్టు. దే. మెలిపెట్టు, నులుము
వడియఁగట్టు. దే. వడిఁగట్టు
వడియఁబోఁత. దే. వడియఁ బోయుట
వడియఁబోయు. దే. బియ్యము మొదలగు వానిని గడిగి నీళ్లువడియనుంచు
వడియము. త. వ్యంజనవిశేషము, వటకము
వడియు. దే. కాఱు, ఇంకు, కృశించు
వడివడు. దే. శ్రమపడు, బాధపడు
వడివాఁడు. దే. శూరుఁడు
వడివేయు. దే. వడిపెట్టు, మెలివేయు
వడిసుడి. దే. ఆవర్తము, సుడిగుండము
వడుకు. దే. కదురు లోనగువానిని త్రిప్పి దూదిని నూలుగా నీడ్చు
వడుకుడు. దే. వడుకుట
వడుగఁడు. త. బ్రహ్మచారి
వడుగు. దే. విధము
వడుగు. త. బ్రహ్మచారి, ఉపనయనము
వడుచు. దే. కార్చు, నూనె లోనగువానిని దించు
వడుపు. దే. వడియుట
వడువు. దే. విధము
వడువు. త. బ్రహ్మచారి, ఉపనయనము
వడుసు. దే. మోటుతనముగా నుతుకుటచేత వస్త్రమునందు పడుగుపేకలు సందిచ్చి వంకరగా తొలఁగుట
వడుసుడి. దే. రాజులు పుచ్చుకొను దండువు
వడుసుపోవు. దే. వస్త్రము వడుసుకలదియగు
వడె }
వడియ } దే. చిలుకకొయ్య, నాగదంతకము
వడ్డన. దే. వడ్డించుట

వడ్డి. త. అప్పిచ్చినవానికి అప్పుపుచ్చుకొన్నవానివలన నెలకు నూటికింతయని పెచ్చుగావచ్చుధనము, వృద్ధి
వడ్డించు. దే. అన్నాదులనుతినువానియెదుట విస్తరిలో నుంచు
వడ్డికివడ్డి. దే. వడ్డికికలిగినవడ్డి. చక్రవృద్ధి
వడ్డిబ్రతుకు. దే.వడ్డికిచ్చి బ్రతికెడుబ్రతుకు, వృద్ధిజీవిక
వడ్డి మేపరి. దే. వడ్డిచే జీవించువాఁడు
వడ్డెన. దే. వడ్డించుట
వడ్రంగము }
వడ్రము } త. వడ్రంగిపని
వడ్రంగి. త. వడ్లవాఁడు, వర్ధకి
వడ్రంగిపిట్ట, దే. పక్షివిశేషము
వడ్ల. త. వడ్రంగిపని
వడ్లంగి. త. వడ్రంగి
వడ్లంగిపిట్ట. త. వడ్రంగిపిట్ట
వడ్లకంకణము. త. కొంగలలో భేదము
వడ్లచిలుక. త. ఒకానొకపురుగు
వడ్లణ. దే. వడ్లని
వడ్లు. త. శాలిధాన్యము, వరిగింజెలు
వణఁకు. దే. వడఁకు
వణిక్కు. స. వర్తకము,వర్తకుఁడు,ఒక కరణము
వణిగనము. స. వర్తకులు. వైశ్యులు
వణిజుఁడు. స. వర్తకుఁడు
వణిజ్య }
వణిజ్యము } స. వాణిజ్యము. వ్యాపారము
వణితము. దే. ఒకని క్రిందిరాజ్యము, తాలూకా
వతంసము. స. సిగబంతి, పూఁగమ్మ, అవతంసము

వత్త. దే. వరుగు
వత్తి. త. దీపపువత్తి, దశ
వత్సకము. స. కొడిసెచెట్టు
వత్సతరము. స. మోయుటకును దున్నుటకును పనుపఱుపఁదగిన వయసుగలకోడె
వత్సదంతము. స. బాణము
వత్సనాభము. స. విష భేదము
వత్సనాభి. స. వసనాభి
వత్సము. స. ఱొమ్ము, ఏడాఁది, ఏడాఁది లోనిదూడ
వత్సరము. స. సంవత్సరము
వత్సలత. స. స్నేహము
వత్సలము. స. తృణాగ్ని, దయగలది
వత్సలుఁడు. స. వాత్సల్యము గలవాఁడు
వత్సాదని. స. తిప్పతీఁగ
వత్సుఁడు. స. బాలుఁడు
వదంతి. స. లోకప్రవాదము, మాట
వదనము. స. నోరు, మొగము
వదనిక. త. బదనిక
వదర. త. వదరుఁబోతు
వదరు. దే. అదరు, చేఁదిసొరమొక్క, సొరకాయ
వదరు. త. ఉపయోగము లేనిమాటలు ఊరకమాటాడు, ప్రేలు
వదరుఁబోతు దే. ఊరక వదరువాఁడు, ప్రేలరి
వదలించు. దే. విడిపించు
వదలు. దే. ఊడు, వీడు, విడుచు, విడుపు
వదాన్యత. స. దాతృత్వము
వదాన్యుఁడు. స. మిక్కిలి యిచ్చువాఁడు, మనోహరముగా మాటలాడువాఁడు
వదావదుఁడు. స. మాటలాడువాఁడు, వక్త
వదావళి. దే. వదరుఁబోతుతనము

వది. దే. ఏనుఁగుమొదలగువానిని బట్టుటకై త్రవ్వఁబడిన పల్లము
వదినియ, వదినె } త. అన్నభార్య, భార్యయొక్క అక్క, తనకంటె పెద్దదియగు మేనత్త, మేనమామల కూఁతురు
వదుఁడు. స. మాటలాడువాఁడు, వక్త
వదులు. దే. బిగువుతప్పు, సడలు, బిగుతు కానిది
వదె, వదియ } త. తృణభారవిశేషము
వద్ద. దే. ఒద్ద
వద్యము. స. చెప్పఁదగినది
వధ, వధము } స. చంపుట
వధకుఁడు. స. చంపువాఁడు, ఉరితీయువాఁడు
వధించు. స. చంపు
వధువు. స. ఆఁడుది, పెండ్లాము, పెండ్లి కూఁతురు, కోడలు, పిక్కచెట్టు
వధూజనము. స. స్త్రీలు
వధూటి. స. ఆఁడుది, కన్యక, కోడలు
వధూనిక. స. వదినె
వధూయువు. స. పెండ్లికై స్త్రీలను గోరువాఁడు
వధూవరులు. స. క్రొత్తగా పెండ్లాడినదంపతులు
వధ్యుఁడు. స. చంపఁదగినవాఁడు
వధ్రి. స. టంగువాఱు
వనచరము, వనేచరము } స. వానరము, అడవితిరుగుడు
వనజము. స. తామర
వనజాక్షి. స. స్త్రీ
వనట. దే. శోకము

వనతిక్తక. స. అగలుసొంటి, చిఱుబొద్దిచెట్టు
వనదము. స. మేఘము
వనదీపము. స. సంపెఁగపువ్వు
వనధి. స. సముద్రము
వనపు. దే. వనరుట, దుఃఖరూపచింత
వనప్రియము. స. కోయిల, పొఱచెట్టు
వనభోజనము.స. వేడుకకొఱకు మిత్రబాంధవులతోఁ గూడి యొకతోఁటకుఁ బోయి అక్కడ భోజనము చేయుట
వనమాల. స. ఆకులు పువ్వులుచేర్చి కట్టిన తోమాల
వనమాలి. స. వనమాలగలవాఁడు, విష్ణువు
వనము. స. అడవి, తోఁపు, జలము, సెలయూట, పరదేశమునందలి యునికి, ఇల్లు, సమూహము, మొక్కలగుంపు, కలప
వనరు. దే. శోకించు, దీనాలాపములాఁడు, విలపించు
వనశృంగాటము. స. పల్లేరుమొక్క
వనస్పతి. స. పూవకకాచెడుచెట్టు, చెట్టు
వనాటము. స. వనమునందు చరించునట్టి జంతువు
వనాయుజము. స. వనాయుదేశమునందుఁ బుట్టినగుఱ్ఱము
వని. స. అడవి, వనము, వానప్రస్థుఁడు
వనిక. స. అడవి, తోఁపు
వనిత. స. ఆఁడుది, మిక్కిలి యనురాగము గలయాఁడుది, నల్లదింటెనచెట్టు, యాచింపఁబడినది, సేవింపఁబడినది
వనీకుఁడు } స. యాచకుఁడు
వనీపకుఁడు }
వనౌకసము. స. వానరము, అడవినట్టు

వన్నియ } త. తెలుఁగులోనగువర్ణము, వర్ణన,
వన్నె } బంగారముయొక్క మేలిమి వర్ణపుపూఁత, అందము, అలంకారము, కాంతి, వర్ణపుచీర, ప్రసిద్ధి, విధము, అంకెవన్నె
వన్నెకత్తె. త. సౌందర్యవతి, విలాసవతి
వన్నెకాఁడు. దే. సౌందర్యవంతుఁడు, విలాసవంతుఁడు
వన్నెచీర. త. చిత్రవర్ణపువస్త్రము
వన్నెచెట్టు. దే. వర్ణపుష్పవృక్షము
వన్నెపులుఁగు. దే. జీవంజీవము
వన్నెపూలు. త. ధాన్యవిశేషము
వన్నెలాఁడి. దే. విలాసవతి
వన్నెలాఁడు. దే. విలాసవంతుఁడు
వన్నెవెదురు. త. ఒకదినుసుకూరాకుచెట్టు, వృత్తపత్త్రము
వన్య. స. వనసమూహము
వన్యము. స. అడవియందుఁ బుట్టినది
వప. స. కడుపులో బొడ్డుక్రిందనుండెడి యుల్లిపొరవంటి క్రొవ్వు, బెజ్జము
వపనము. స. గొఱుగుట, విత్తుట
వపువు. స. శరీరము, చక్కనిరూపము
వప్త. స. తండ్రి, విత్తెడువాఁడు
వప్రక్రీడ. స. ఏనుఁగు మొదలగునవి దంతములు మొదలగు వానితో భూమిని కోరాడెడియాట
వప్రము. స. సీసము, కోట, కోటకొఱఁడు, పరిమడి, తీరము, కొండనెత్తము
వమథువు. స. ఏనుఁగుతొండపు తుంపురు, వమనము

వమనము. స. వాంతి, పీడనము

వమి. స. వమనము, అగ్ని

వమ్ము. త. నాశము, వ్యర్థము, నష్టము

వమ్ముపోవు. దే. వ్యర్థమగు, నష్టమగు

వమ్రి, వమ్రము. స. వమ్రిక, చెదలు, చెట్టు మీఁదనుండు నల్లచీమ

వయనము. స. నేయుట, నేఁత

వయసు, వయస్సు. స. ప్రాయము, యౌవనము, ఈడు

వయసువాఁడు. దే. తరుణుఁడు

వయస్థ. స. ఉసిరికచెట్టు, కరకచెట్టు, చిట్టెలకిచెట్టు, బూరుగుచెట్టు, తిప్పతీఁగ, ప్రాయపుది

వయస్థుఁడు. స. పిన్నవయసువాఁడు

వయస్య. స. చెలికత్తె

వయస్యుఁడు. స. చెలికాఁడు

వహ్యాళి, వయ్యాళి. త. విహారము, స్వారి

వయు. స. సాలెది

వయుఁడు. స. సాలెవాఁడు

వయ్యంది. దే. కుంపటి, అంగారధానిక

వయ్యము. దే. వ్యర్థము

వర. జే. సస్యవిశేషము

వరండము. స ముఖమునందలిబొటిమ, లోపలితిన్నె, గడ్డివామి, సమూహము, వరండా, వసారా

వరఁకు. దే. చిక్కు

వరఁగలించు. దే. ప్రకాశించు

వరఁత. దే వ్రంత

వరకట్టు. దే బంగారమును ఒరసిచూచుట, సేద్యమునకై భూమిని చక్కఁజేయుట

వరకము. స. వరగ, కోరక, తుడుపుగుడ్డ

వరకు. దే. బంగారు మొదలగువానిజేకు

వరకుఁడు. స. పెండ్లికై పిల్లనడుగువాఁడు

వరగ. త. పెద్దారుగపైరు

వరట. దే. పేడయెండిన చెక్క

వరట. స. ఆఁడుహంస, కడుఁదురీఁగ

వరటము స. హంసము

వరటు. దే. శుష్కించు

వరణ. స. కాశికి నుత్తరపు టెల్లయయిన ఒకయేఱు

వరణము. స. వరించుట, వేష్టనము, ప్రహరి, వంతెన, ఉలిమిరిచెట్టు

వరణీయము. స. వరింపఁ దగినది

వరత్ర. స. టంగువాఱు, ఏనుఁగు నడిమి తోలుమోకు

వరదుఁడు. స. వరము నిచ్చువాఁడు, సమర్థకుఁడు

వరను. దే. చిక్కు, వరఁకు

వరము. స. కుంకుమపూవు, దేవతాదులవలన పొందఁబడుకోరిక, వరించుట, ఒకనిధి, శ్రేష్ఠము, ఇంచుకంత ప్రియమైనది, కోరిక, అందమైనది, ఉత్తమము, బహుమానము, పిచ్చిక

వరవ. దే. నీళ్లువచ్చుటకేర్పఱచినకాలువ

వరవత్సల. స. అత్త

వరవర్ణము. స. బంగారు

వరవర్ణిని. స. భర్తయందనురాగముగల ఉత్తమస్త్రీ, పసుపు, గోరోజనము, లక్క, ప్రేంకణపుచెట్టు

వరవు. త. సేవకుఁడు, దాసి

వరవుడము. త. దాస్యము

వరవుడు. త. దాసి, దాసుఁడు

వరహా } త. వరాహముద్రగల ఒకబంగారునాణెము
వరా }
వరహుఁడు. స. మంచిగుఱ్ఱపురౌతు
వరాంగకము. స. లవంగపుపట్ట, శ్రేష్ఠమైన అంగములు గలది
వరాంగము. స. తల, ఆడుమగలగుఱి, లవంగపుపట్ట, శ్రేష్ఠమైన అంగము, ఏనుఁగు
వరాకము. స. అధమము
వరాకుఁడు. స. నికృష్టుఁడు, దురదృష్టవంతుఁడు, శివుఁడు
వరాటకము } స. గవ్వ, తామరపూస, మోకు
వరాటిక }
వరాటకుఁడు. స. అనామధేయుఁడు
వరారోహ. స. ఉత్తమస్త్రీ, గొప్పపిఱుఁదులుగల ఆఁడుది
వరారోహుఁడు. స. మావటివాఁడు
వరాశి } స. ముదుగుకోక, శ్రేష్ఠమైన కత్తి
వరాసి }
వరాహకర్ణము. స. నగలుతుడుచేటకై యుపయోగింపఁబడు నడవిపందివెండ్రుకలకట్ట, వరాకట్టె
వరాహము. స. పంది, వరహా, ముస్తె, కొండ
వరాహుఁడు. స. విష్ణువు
వరి. త. సస్యవిశేషము
వరి. స. ఝిల్లీఁచరమొక్క
వరించు } స. వరణముచేయు, కోరు
వరియించు }
వరిపొట్ట. దే. కలమగర్భము
వరిమ. స. శ్రేష్ఠత్వము
వరివసితుఁడు. స. ఉపాసింపఁబడినవాఁడు, ఆచార్యుఁడు
వరివస్య. స. సేవ, ఉపాసనము, కాచియుండుట, సన్మానము
వరివస్యితుఁడు. స. ఉపాసింపఁబడినవాఁడు
వరిష్ఠము. స. మిరియము, రాగి, తీతువు, మిక్కిలి యురువైనది, మిక్కిలి పరమైనది
వరిష్ఠుఁడు } స. శ్రేష్ఠుఁడు, మిక్కిలి శ్రేష్ఠుఁడు, మిక్కిలి ప్రాయపువాఁడు
వరీయుఁడు }
వరీయస్సు. స. ఒకగ్రహయోగము
వరీయుఁడు } స. తన తరగతిలోఁ జేరినవాఁడు, తానుచదువుతరగతిలో చేదువువాఁడు
వర్గ్యుఁడు }
వరుఁడు. స. పెండ్లికొడుకు, మగఁడు, రాజే, శ్రేష్ఠుఁడు, పెండ్లికై కన్యను కోరువాఁడు, అల్లుఁడు, వ్యభిచారి
వరుగు. దే. ఎండవేసినకాయలు మొదలగునవి, గృధ్రవిశేషము
వరుగుఁజేఁప. దే. ఉప్పుఁజేఁప, శుష్కమత్స్యము
వరుజే. దే. మళ్లకుకట్టినకట్ట, గనిమ
వరుణము. స. ఉలిమిరిచెట్టు, జలము, దినముయొక్క పదునాల్గవభాగము
వరుణాలయము. స. సముద్రము
వరుణాత్మజ. స. వారుణి, కల్లు
వరుణుఁడు. స. నీటివేల్పు, ద్వాదశాదిత్యులలో నొకఁడు
వరుస. దే. పంక్తి, పరంపర, వంతు, క్రమము, బంధుత్వక్రమము, సామ్యము, విధము, పర్యాయము
వరుసమొగ్గరము. దే. దండవ్యూహము
వరూథము. స. కవచము, గృహము, రక్షణము
వరూథిని. స. సేన, దండు
వరేణ్యుఁడు. స. ముఖ్యుఁడు

వర్గము. స. అధ్యాయము, సజాతీయసమూహము, తెగ, గుంపు, బలము, ఒక సంఖ్యను అంతచేత గుణింపగా వచ్చే లబ్ధము
వర్గించు. స. వర్గుచేయు
వర్గు } స. పేరు వరుసగా వ్రాసిన లెక్క,
వర్గువు } ఒక సంఖ్యను అంతచే గుణింపగా వచ్చేలబ్ధము
వర్చస్కము. స. విష్ఠ, మలము
వర్చస్వి. స. తేజస్సుగలవాఁడు, బలముగలవాఁడు
వర్చస్సు. స. తేజము, రూపము, విష్ఠ, చంద్రునికొడుకు
వర్జనము. స. విడుపు, ఈవి, హింస, వధము
వర్జనీయము. స. వర్జింపఁ దగినది
వర్జము. స. విడుచుట
వర్జించు. స. వర్జనముచేయు, విడుచు
వర్జితము. స. వర్జింపఁ బడినది
వర్జ్యము. స. విడువఁదగిన దోషయుక్తకాలము, విడువఁదగినది
వర్ణకము. స. చందనము, చందనములోనగు వానిపూఁత, తెలుపులోనగువన్నె
వర్ణకుఁడు. స. బట్టువాఁడు
వర్ణనము. స. స్తోత్రము
వర్ణపుష్పము. స. వన్నెచెట్టు
వర్ణమాల. స. అక్షరసమామ్నాయము
వర్ణము. స. అక్షరము, బంగారు, రూపము, చందనములోనగువానిపూఁత, భేదము, రంగు, జాతి, స్తుతి, యశము, గుణము, ఏనుఁగుమీఁదపఱచెడుకంబళము, బ్రాహ్మణాదికులము, కీర్తి, పూఁత
వర్ణరూపిణి. స. సరస్వతి
వర్ణవతి. స. పసుపు
వర్ణసంకరము } స. వివాహాదులవలన అన్య
వర్ణసంయోగము } కులములతో కలయిక
వర్ణసంయోగము. స. ఏకజాతిలోనివారి వివాహము
వర్ణాటుఁడు. స. గాయకుఁడు, చిత్తరువు వ్రాయువాఁడు, ఆఁడుదానివలన బ్రతుకువాఁడు
వర్ణావళి. స. బంగారు మొదలగువానిమచ్చుముక్క
వర్ణాశ్రమములు. స. బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రజాతులు, వారివృత్తులు
వర్ణి. స. బ్రహ్మచారి, చిత్తరువు వ్రాయువాఁడు, వ్రాతకాఁడు, ఋషి
వర్ణించు. స. స్తుతించు, పొగడు [వన్నె
వర్ణిక. స. తెలుపులో నగువన్నె, బంగారు
వర్ణితము. స. స్తుతింపఁ బడినది
వర్ణిని. స. స్త్రీ
వర్ణిలింగి. స. తొంటదమ్ముఁడు
వర్తకము. స. వణిగ్వ్యాపారము, వెలిచెపిట్ట, గుఱ్ఱపుగొరిసె [వాఁడు
వర్తకుఁడు. స. వణిగ్వ్యాపారము చేయు
వర్తనము. స. నడవడి, జీవనము, ఉనికి, స్థితి, వృత్తి
వర్తని. స. త్రోవ, కాలిజోడ, కదురుబిల్ల, కనుఱెప్ప
వర్తనుఁడు. స. పొట్టివాఁడు, వర్తించువాఁడు
వర్తమానము. స. జరుగుచున్నకాలము, సమాచారము
వర్తరూకము. స. కాకిగూఁడు, పడియ
వర్తి. స. దీపపువత్తి, దీపము, అత్తరుబిల్ల, కంటికాటుక, వరుస, వర్తించువాఁడు, వర్తిష్ణుడు
వర్తించు } స. ఉండు
వర్తిల్లు }

వర్తిక. స. మీనవల్లంకి
వర్తిధూపము. స. ఊఁదువత్తి
వర్తిష్ణువు. స. వర్తించేవాఁడు
వర్తులము. స. గుండ్రనిది
వర్తులాభరణము. స. బవిర
వర్త్మము. స. త్రోవ, కనుఱెప్ప
వర్ధంత్యుత్సవము. స. పుట్టినదినముపండుగ
వర్ధకి. స. వడ్లంగి, రథకారుఁడు
వర్ధనము. స. పెరుగుట, నఱకుఁడు, పెరుఁగునది
వర్ధమానకము. స. మూఁకుడు
వర్ధమానము. స. ఆముదపుఁజెట్టు, మూఁకుడు, వృద్ధిపొందింపఁబడినది
వర్ధమానుఁడు. స. విష్ణువు, వృద్ధిపొందువాఁడు
వర్ధించు. స. వర్ధిల్లఁజేయు, పెంచు
వర్ధితము. స. పెంచఁబడినది, నిండినది, నఱకఁబడినది
వర్ధిల్లు. స. వృద్ధిఁబొందు
వర్ధిష్ణువు. స. వృద్ధిఁబొందువాఁడు
వర్ధ్రి. స. టంగువాఱు
వర్మము, వర్మువు } స. కవచము, బొందలము
వర్మితుఁడు. స. కవచము తొడిగినవాఁడు, బొందలీఁడు
వర్య. స. తనంతట మగని వరించునట్టిఆఁడుది, ముఖ్యురాలు
వర్యుఁడు. స. శ్రేష్ఠుఁడు
వర్వరుఁడు. స. నత్తివాఁడు, మూఢుఁడు
వర్ష. స. వానకాలము
వర్షత్రము. స. గొడుగు
వర్షధరుఁడు, వర్షవరుఁడు } స. అంతఃపురపు కావలివాఁడు
వర్షము. స. పేడితనము, వాన, సంవత్సరము, జంబూద్వీపము, భారతాది, మేఘము
వర్షాభువు. స. కప్ప, ఎఱ్ఱ, పట్టుపురుగు, గలిజేరు, వర్షాకాలమునందుఁ బుట్టునది
వర్షాభ్వి. స. ఆఁడుకప్ప
వర్షాశనము. స. విద్వాంసులు లోనగువారికి సంవత్సరమున కొకసారి యిచ్చెడు ద్రవ్యము
వర్షించు. స. వానకురియు
వర్షీయసి. స. ఏండ్లు చెల్లినది, ముసలిది
వర్షీయుఁడు. స. మిక్కిలి యేండ్లు చెల్లినవాఁడు
వర్షోపలము. స. వడగల్లు, కరకము
వర్ష్మము. స. శరీరము, మిక్కిలి చక్కనిరూపము
వఱ. దే. మేర
వఱకము. దే. నీటిచేఁ జేయఁబడినయొడ్డు, కఠినముగ పనిచేయించుచు చెఱలో నుంచుట
వఱకు. దే. దనుఁక, దాఁక
వఱగొడ్డము. దే. వంకరమాట [నక్క
వఱడు. దే. పెద్దజాతినక్క, ముదినక్క,
వఱద. దే. వెల్లువ, ప్రవాహము
వఱదగుడి. దే. సూర్యాదిపరివేషము
వఱదవాఱు. దే. ప్రవహించు
వఱపు. దే. వానలేమి, అవగ్రహము
వఱల. దే. వృద్ధతపస్వి
వఱలు. దే. ప్రకాశించు, ప్రవర్తిల్లు, వ్యాపించు
వఱుపట్లు. దే. మిక్కిలివట్టులు
వఱుపట్లుగాను. దే. మిక్కిలి యెండు
వఱువాత. త. ప్రాతఃకాలమున
వఱ్ఱు. దే. ప్రవాహము
వఱ్ఱె, వఱ్ఱెము } దే. బీఁటిక
వఱ్ఱోడ్డు. దే. ప్రవహించు

వల. దే. మత్స్యములను పట్టెడు జాలము, మృగములు పక్షులు మొదలగువాని బట్టెడు వాగుర, వృత్తియందు వలను శబ్దమునకు లుప్తశేషము

వల. త. కామము

వలఁకు. దే. దిక్కు, వలను

వలఁకువు. దే. వలఁకు, దిక్కు

వలఁతి. దే. ఆఁడుది, నేర్పరి, అధీనము, అనుకూలము

వలకట్టు. దే. అనుకూలపఱచు

వలకడ. దే. దక్షిణపుదిక్కు, కుడిపట్టు

వలకాఁక. దే. మన్మథతాపము

వలకాఁడు. దే. కాముకుఁడు

వలకారి. దే. వలపించువాఁడు, వలపించునది

వలకారితనము. దే. శృంగారభావము

వలగొను. దే. ప్రదక్షిణించు, చుట్టుకొను

వలగ్నము. స. నడుము

వలచేయి. దే. కుడిచేయి

వలచు. దే. వాసనగొట్టు

వలచు. త. కోరు, కామించు

వలచుట్టు. దే. వలగొను, వలగొనుట

వలజ. స. చక్కనిచూపుగల ఆఁడుది, భూమి

వలజము. స. పరిమడి, పైరు, ధాన్యరాశి, పురద్వారము, యుద్ధము

వలతి. దే. స్థానము

వలదు. దే. ఆధిక్యము, అధికము, వద్దు

వలదొర
వలరాయఁడు } దే. మన్మథుఁడు, రతిపతి

వలన. దే. పంచమీవిభక్తిప్రత్యయము

వలనము. స. కంటిపాపతిరుగుడు, తిరుగుడు, ఇట్టి

వలను. దే. దిక్కు, పార్శ్వము, ఉపాయము, నేర్పు, ప్రదక్షిణము, శకునము, విధము, ఒప్పిదము, శుచిత్వము, అనుకూల్యము, కుడిదక్షిణము, యుక్తము

వలపల. దే. దక్షిణభాగము

వలపలగిలుక. దే. రేఫముయొక్కరూపాంతరనామము

వలపలించు. దే. వలగొను, వలచుట్టు

వలపించు. దే. మోహింపఁజేయు

వలపు. దే. వాసన

వలపు. త. కోరిక, కామము

వలపుకత్తె
వలపుకత్తియ } దే. కామముగలది, కాముకి

వలపుకాఁడు. దే. కామముగలవాఁడు, కాముకుఁడు

వలపుకీలు. త. పోఁకముడి, నీవి

వలపుమోపరి. దే. వాయువు, గంధవహుఁడు

వలపురాయఁడు. త. మన్మథుఁడు

వలపురుగు. దే. తేలు

వలభి. స. కొణిగ, చంద్రశాల

వలమానము. స. తిరుగుచున్నది, చలించుచున్నది

వలము. దే. విస్తారము, స్థౌల్యము, స్థూలము

వలమురి. దే. దక్షిణావర్తశంఖము

వలమురితాలుపు. దే. విష్ణువు, శంఖపాణి

వలయము. స. కడియము, కుండలాకారము, కంఠమాల

వలయితము. స. చుట్టఁబడినది

వలయు. దే. ఇష్టమగు, ఆవశ్యకమగు, యుక్తమగు, విహితమగు, కోరు, ప్రేమించు

వలయు. త. వలయితమగు

వలరాచేపని. దే గ్రామ్యధర్మము

వలరాజు
వలరాయఁడు } త. మన్మథుఁడు
వలఱేఁడు

వలరాజుసూడు. దే. శివుఁడు

వలవంత. దే. మన్మథవ్యథ, దుఃఖము

వలవని
వల్వని } దే. అక్కఱలేని, కొఱమాలిన, అమితమైన

వలవల. దే. ఏడ్చుటయందగు ధ్వన్యనుకరణము

వలవలన. దే. వదిలినది, వదులైనది

వలస. త. రాజోపద్రవాదులచే దేశము విడిచి పరదేశమునకుఁ బోవుట

వలసతీయు
వలసపోవు } దే. రాజోపద్రవాదులచేత దేశమువిడిచి పరదేశమునకుఁ బోవు

వలాహకము. స. మేఘము, కృష్ణునిరథ్యములలో నొకటి, పర్వతము

వలాహకుఁడు. స. రాక్షసుఁడు

వలి. దే. శైత్యము, కంపము, శీతము, గొప్ప

వలి. స. కడుపుమీఁదిముడుత, ముడుత

వలికి. దే. సారసపక్షి

వలిగొను. దే. చేలిగొను, వణఁకు

వలిచేలు. దే. పెండేలు

వలితము. స. చుట్టఁబడినది, చలనమునొందినది

వలితిప్ప. దే. హిమాలయపర్వతము

వలిదము. దే. వస్త్రవిశేషము

వలినుఁడు. స. వలులు గలవాఁడు

వలపని. దే. శైత్యోపచారము

వలిపము. దే. మడుఁగువస్త్రము, సన్నని తెల్లవస్త్రము, పరిశుద్ధమైనది, తెల్లనైనది

వలిపిరి. దే. చేలి, వడఁకు

వలిపిరిగొట్టు. దే. వడఁకువాఁడు

వలిభము. స. ఆఁడుదానికోక కుచ్చెళ్లు

వలిభుఁడు. స. వలులుగలవాఁడు

వలిమల. దే. మంచుకొండ, శీతనగము

వలిమిడి. దే. పశురోగవిశేషము

వలిమొలక. దే. భీముఁడు, ఆంజనేయుఁడు

వలియు. దే. సన్నగిలు, డయ్యు

వలివెలుఁగు
వలివెల్గు } దే. చంద్రుఁడు, హిమాంశువు

వలీకము. స. ఇంటిచూరు, నీవ్రము

వలీముఖము. స. వానరము, తఱులమోర మేకము

వలుఁద. దే. స్థూలము, వలము

వలుకు. దే. తగవు, పసకు

వలువ
వలువము } దే. సన్నవస్త్రము, వస్త్రము
వల్వ

వలువు. దే. వలువ

వలె. దే. వలయును, ఉపమావాచకము

వలెవాటు. దే. వల్లెవాటు

వల్కము. స. చెట్టుపట్ట, నార, లవంగపుఁబట్ట, తునియ

వల్గ. స. కళ్లెమునకుఁ దగిలించెడు పగ్గము, నాగ, వాగె

వల్గనము
వల్గితము } స. అశ్వధారావిశేషము

వల్గించు. స. గుఱ్ఱము పరుగెత్తు

వల్గువు. స. మేఁకపోతు, కనుఱెప్పమీఁది వెండ్రుక, చెక్కనివి

వల్చు. దే. వలచు, వాసనగొట్టు

వల్ద. దే. వలుఁద

వల్పము. దే. వలిపము

వల్పు. దే. వలపు

వల్మీకపాదుఁడు. స. పుట్టకాలివాఁడు

వల్మీకము, వల్మికము. స. పుట్ట

వల్మీకశింబి. స. పుట్టతమ్మచెట్టు

వల్ల. దే. వలన, అనుకూలము

వల్లకాడు. దే. శ్మశానము

వల్లకి. స. వీణ

వల్లడి. దే. అకారణమైనయాపద, కొల్ల

వల్లడికాఁడు. దే. అకారణముగ ఆపద చేయువాఁడు, కొల్లపెట్టువాఁడు

వల్లభ. స. ప్రియురాలు

వల్లభము. స. మేలిజాతిగుఱ్ఱము, ప్రియము

వల్లభుఁడు. స. ప్రియుఁడు, అధిపతి, మగండు

వల్లము. దే. వరహాలజోలె, సంచి

వల్లరసి. దే. ఒకానొకచెట్టు

వల్లరి. స. చిగిరించినలేఁతకొమ్మ, పూగుత్తి తీఁగ

వల్లవి. స. గొల్లది

వల్లవుఁడు. స. గొల్లవాఁడు, వంటవాఁడు, భీముఁడు

వల్లి. స. తీఁగ

వల్లించు. దే. వల్లెవేయు, కంఠపాఠము చేయు

వల్లిక. స. తీఁగ

వల్లిగము. దే. బొక్కెనమీఁది యినుపవలయము

వల్లియ. దే. వల్లెత్రాడు

వల్లిసూరణము. స. పుల్లబచ్చలి

వల్లువము. దే. వరహాలజోలె

వల్లూరము. స. కఱవాడు, పందినంజుఁడు, ఎండినమాంసము

వల్లె. దే. పశుబంధనరజ్జువు, వరుణునిపాశము, కంఠపాఠముచేయుట, అంగీకారార్థకము, సమ్మతి

వల్లెతాలుపు, వల్లెతాల్పు. దే. వరుణుఁడు

వల్లెత్రాడు. దే. ఎద్దునుబట్టుకొనుటకు కొమ్ములకుఁ దగిలించు త్రాడు

వల్లెవాటు. దే. వల్లెయొక్క వాటువంటి వాటు, వల్లెవాటుగా మెలిపెట్టి వైచుకొన్న యుత్తరీయము

వల్లెవేయు. దే. వల్లించు

వల్వ, వల్వము. దే. వలువ

వశ. స. ఆఁడేనుఁగు, గొడ్డుటావు, ఆవు. కూఁతురు, పెండ్లాము, ఆఁడుది, లోఁబడినది

వశంవదుఁడు. స. లోఁబడియగునట్లు మాటలాడువాఁడు, విధేయుఁడు

వశక్రియ. స. వశముచేసికొనెడు మంత్రతంత్రాదికర్మము

వశగ. స. లోఁబడియుండుభార్య

వశము. స. లోఁబడు, ఇచ్ఛ, ప్రభుత్వము, లోఁబడినది

వశవర్తి. స. విధేయుఁడు

వశి. స. లోఁబడినవాఁడు, ఇంద్రియనిగ్రహముగలవాఁడు

వశికము. స. శూన్యము

వశిత్వము. స. స్వతంత్రవృత్తి, ఇంద్రియనిగ్రహత్వము

వశిరము, వసిరము. స. ఇందుప్పు, ఉత్తరేణుమొక్క, గజపిప్పలి

వశీకరణము. స. మందుమాఁకులచేత లోఁబడునట్లు చేయుట, స్వాధీనము చేసికొనుట

వశీకరించు. స. మందుమాఁకులచేత లోఁబడునట్లు చేయు

వశ్యము. స. మందుమాఁకుల చేత లోఁకువైనది, అనుకూలము, లోఁబఱచుకొనఁబడినది

వశ్యుఁడు. స. అనుకూలుఁడైనవాఁడు, విధేయుఁడు

వశ్యురాలు. స. విధేయురాలు

వశ్యౌషధము. స. పెట్టుమందు

వషట్కృతము. స. అగ్నియందు వేల్వఁబడినది

వస. త. ఒకమందుదినుసు

వస. స. కడుపులో బొడ్డుక్రింద నుండెడి యుల్లిపొరవంటి క్రొవ్వు, వప

వసంతగంధము. స. తుంగ

వసంతఘోషి. స. కోవెల

వసంతద్రుమము. స. మామిడిచెట్టు

వసంతము. దే. పసుపుసున్నమును కలిపిన ఎఱ్ఱనీళ్లు

వసంతము. స. ఒకఋతువు, ఒకానొక రాగము

వసతి. దే. సౌఖ్యము, సౌఖ్యకరము

వసతి. స. ఇల్లు, ఉనికి, రేయి, బుద్ధాలయము, వృత్తి, భరణము

వసథము. స. నివసించుచోటు, పక్షిగూఁడు

వసనము. స. ఉనికి, వస్త్రము

వసనాభి. త. విషవిశేషము, వత్సనాభి

వసపడు, వసపోవు } దే. శక్యమగు

వసమరు. దే. నిర్వేదించు, వాడిపోవు, అలయు

వసము. త. స్వాధీనత, అధీనము, శక్యము

వసల, వసలా } దే. కొయ్యకు అదుకు వేసెడు కొయ్య

వసాయము. స. క్రొవ్వుతో నిండినది

వసార, వసారా } దే. పంచోవి

వసి. దే. మిక్కిలి

వసి. త. కొనచెక్కిన కొయ్య, మీఁద మొనగా నాటిన మేకు, ముల్లు

వసి. స. ఉనికి

వసించు. స. వాసముచేయు, ఉండు

వసిగొను. దే. పూను, ఉత్సహించు

వసితాఁకు. దే. గొప్పదెబ్బ

వసిమాలు. దే. మిక్కిలి చెడిపోవు

వసిలిపోవు. దే. తొలఁగు

వసివాడు. దే. మిక్కిలివాడు

వసివాఱు. దే. మిక్కిలిపాఱు

వసివాళ్లు. దే. మిక్కిలి వాడుటలు

వసుంధర. స. భూమి

వసుకము. స. చేవుటుప్పు, జిల్లేడుచెట్టు

వసుగర్భ. స. భూమి, పైఁడిచూలాలు

వసుదేవుఁడు. స. కృష్ణునితండ్రి

వసుధ, వసుమతి } స. భూమి

వసులపాఁతఱ. దే. ఒకదినుసుపందెపుపుంజె

వసులు. దే. తొలఁగు, అపసరిల్లు

వసువు. స. బంగారు, రత్నము, ధనము, పలుపు, కిరణము, అగ్ని, ఒకరాజు, గణదేవతావిశేషము, మధురము

వస్తము. స. ఇల్లు

వస్తి. స. బద్దె, పొత్తికడుపు

వస్తువు. స. పదార్థము, బండము, దినుసు, పరమాత్మ

వస్త్యము. స. ఇల్లు

వస్త్రపూతము. స. వడపోయఁ బడినది

వస్త్రభేదకుఁడు. స. చొక్కాలు మొదలైనవి కుట్టువాఁడు

వస్త్రము. స. వలువ, బట్ట
వస్నము. స. వస్త్రము, ధనము, కూలి, వెల
వస్నస. స. సన్నపునరము
వస్నికుఁడు. స. కూలివాఁడు
వహనము. స. వహించుట, ఓడ
వహము. స. ఎద్దుమూఁపురము, వాహనము
వహి. దే. లెక్కపుస్తకము, పుస్తకము, విధము
వహి. స. వహించువాఁడు
వహించు. స. తాల్చు
వహిత్రము. స. తెప్ప, పడవ
వహేలనము. స. తిరస్కారము, తెగడిక
వహ్ని. స. అగ్ని, చిత్రమూలము, జీర్ణశక్తి, జీడిమొక్క
వహ్నిశిఖము. స. కుంకుమపువ్వు
వహ్నిసంజ్ఞికము. స. చిత్రమూలము
వహ్యము. స. పల్లకీ
వళక్షము. స. తెలుపు, తెల్లనిది
వళవు. దే ఉపాయము, మర్మము, జోడ, తంత్రము
వళాగ్రము. దే. క్రముకభేదము
వళావళి. దే. కుతూహలము, విజృంభణము, అడావడి
వళావళికాఁడు. దే. వ్యర్థభాషణుఁడు
వళావళికాయ. దే. కుతూహలముతోనుండు వాఁడు
వళాసము. దే. సంచి
వళి. స. కడుపుమీఁది ముడుత, ముడుత, యత్యక్షరము
వళిరుఁడు } స. మెల్లకంటివాఁడు
వళీరుఁడు }
వళువ. దే. తగవు, మిథ్యాభియోగము, గణము
వళులు. దే. సరుకులు

వా

వా. త. నోరు, ఖడ్గధార, కత్తిమొదలగు వాని వాదర
వాంచు. త. వంచు
వాంఛ. స. కోరిక
వాంఛించు. స. కోరు
వాంఛితము. స. కోరఁబడినది
వాంతము. స. వాంతిచేయఁబడినది, వెడలఁగ్రక్కఁబడినది
వాంతాదము. స. కుక్క
వాంతి. స. వమనము, వెడలఁగ్రక్కుట
వాంతికృత్తు. స. వాంతిగలుగఁజేయుమందు
వాంశికుఁడు. స. పిల్లంగ్రోవియూఁదువాఁడు
వాఁక. దే. వైపు
వాఁక. త. ఏఱు, వంకర
వాఁకతాలుపు. దే. శివుఁడు
వాఁకుడు. త. కంటకారికవృక్షము
వాఁగరత } త. సముద్రతీరప్రదేశము
వాఁగర్త }
వాఁగడుపు. దే. వాఁపుగలకడుపు
వాఁగు. త. వదరు, మ్రోఁగు, సెలయేఱు, సైన్యము
వాఁగుడు. త. వదరుట, ధ్వని
వాఁగులు. త. అలలు
వాఁచు. త ఏఁకరు, ఊఁదు, జాడ్యాదులచే శరీరముబావగు, ఉబ్బు
వాఁడి. దే. పదను, శౌర్యము, పదనైనది, తీక్ష్ణము, క్రూరము
వాఁడిమగఁడు. దే. శూరుఁడు
వాఁడిమి. దే. తేజము, ప్రతాపము, పదను, శౌర్యము
వాఁడు. దే. అపురుషుఁడు

వాఁత. త. తెవులుగొంటులయిన పశ్వాదులకు వేసెడు మాఁదు

వాఁపి. త. వాఁపురోగముగలవాఁడు

వాఁపిరి. దే. ఏఁకరుట, ఏఁకట

వాఁపిరిగొట్టు. దే. వాఁపిరివాఁడు, ఏఁకరువాఁడు

వాఁపు. త. ఊఁదు, శోఫ, ఏఁకట

వాకట్టు. దే. వాగ్బంధనక్రియ, వాగ్బంధనము చేయునది, నోరు తెఱవకుండ చేయుట

వాకము. దే. వాటము, ప్రక్క, అనుకూలము

వాకాటు. దే. వాగ్వాదము

వాకిలి. దే. గృహద్వారము, తలుపు

వాకు. స. పలుకు, వచనము, పలుకుఁజెలి

వాకొను. దే. మాటాడు, అఱచు

వాకొలుపు. దే. వాకొనఁ జేయు

వాక్కు. స. వాకు, మాట

వాక్కేళి. స. సరససల్లాపము

వాక్పతి. స. బ్రహ్మ, బృహస్పతి, కవీశ్వరుఁడు, మిక్కిలి చతురముగ మాటలాడువాఁడు

వాక్యము. స. కర్తకర్మక్రియాసంబంధము గల పదసముదాయము, మాట

వాక్రుచ్చు. దే. పేరుచెప్పు, చెప్పు

వాగ. స. కళ్లెమునకు తగిలించెడు పగ్గము

వాగరుఁడు. స. ముని, పండితుఁడు, శూరుఁడు

వాగఱ. దే. ముచ్చివాఁడు, చిత్తరువు వ్రాసెడు తూలిక

వాగఱా. దే. చెఱువుకు నీళ్లువచ్చు కాలువ

వగళము } వాగళ్లము } త. కళ్లెమునకు ముందు భాగము

వాగాయిత్తము. త. వాగ్వివాదము

వాగీశుఁడు. స. బ్రహ్మ, బృహస్పతి, కవీశ్వరుఁడు, మిక్కిలి చతురముగ మాటాడువాఁడు

వాగుజి. స. కారుగచ్చెచెట్టు

వాగుర. స. మృగములకు పక్షులకు పట్టెడి వల, ఉరి

వాగురికుఁడు. స. వలలు పన్ని మృగములను పక్షులను పట్టెడు వేఁటకాఁడు

వాగె } వాగియ } త. కళ్లెమునకు తగిలించెడు పగ్గము

వాగ్గులికుఁడు. స. అడపకాఁడు

వాగ్దత్తము. స. వాగ్దానము, ఆడిననుడి

వాగ్మి. స. చిలుక, బృహస్పతి, యుక్తియుక్తముగా మాటలాడువాఁడు

వాఙ్ముఖము. స. వాక్యారంభము, ఉపన్యాసము

వాఙ్మూలము. స. వాగ్రూపముగా సాక్షులు మొదలగువారు చెప్పునది

వాచ. స. వాక్కు

వాచంయముఁడు. స. మౌని

వాచకము. స. వాచ్యార్థమును తెలిపెడు శబ్దము, చదువుట, చదివెడుధాటి

వాచకుఁడు. స. మాటలాడువాఁడు, చదువువాఁడు

వాచనికము. స. మాటలతోఁ జెప్పఁబడినది

వాచస్పతి. స. బృహస్పతి

వాచాటుఁడు } వాచాలుఁడు } స. వదరుఁబోతు

వాచాడంబరుఁడు. స. అనగత్యమగు విశేషపుమాటలను మాటాడువాఁడు

వాచాదరిద్రుఁడు. స. కొద్దిగా మాటాడువాఁడు

వాచించు. స. చెప్పు, చేదువు
వాచికము. స. సమాచారము
వాచ్యము. స. చెప్పఁదగినది, నిందింపఁ దగినది, అభిధచేఁ దెలియఁదగిన యర్థము
వాచేరము. దే. పరిదేవనము
వాచేఱచు. దే. మొఱపెట్టు, రోదనముచేయు
వాచోరపము. దే. వాచోరుట, పరిదేవనము
వాచోరు. దే. పరిదేవనముచేయు
వాచోరు. దే. ఇంటిముంజోరు
వాజపేయము. స యాగవిశేషము
వాజము. స. నెయ్యి,నీళ్లు, హవిస్సు, వేగము, ఱెక్క, బాణముఱెక్క
వాజి. స. గుఱ్ఱము, పక్షి, బాణము
వాజిగంధి. స. పెన్నేరు
వాజిదంతకము. స. అడ్డసరపుచెట్టు
వాజినము. స. బలము, శౌర్యము
వాజీకరణము. స. పుంస్త్వమును గలుగఁజేయుట, పుంస్త్వమును గలుగఁజేయు మందు
వాజే. దే. రోఁత, రోఁతగలది
వాజేము. దే. పక్షివిశేషము
వాటపడు. దే. అనుకూలమగు
వాటము. దే. జాఱుపుగా నుండునది, అనుకూలమైనది, పొందికయైనది, ఓర
వాటము. స. కూరలోనగువాని తోఁట, త్రోవ, చెట్టువెలుగువేసిన చోటు, వెలుగు, ఇండ్లవరుస
వాటి. స. కూరలోనగువాని తోఁట, ప్రదేశము
వాటిక. స. తోఁట, ఇండ్లవరుస, స్థలము
వాటు. దే వ్రైచుట, దెబ్బ
వాటుఁగాలు. దే. నడచునపుడు ప్రక్కవాటుగాపోయెడు కాలు
వాటురాయి. దే. దొంగలువ్రైచుటకు అనువుగా ఏఱితీసికొనిపోయెడు ఱాయి
వాటులాడు. దే. కొట్లాడు
వాట్యాలకము. స. చిట్టాముదపుచెట్టు, ముత్తవపులగపుచెట్టు
వాట్లీఁడు. దే. కొట్లాడువాఁడు
వాడ. దే. తావి
వాడ. త. వీధి, ఇండ్లవరుస
వాడఁబాఱు. దే. వాడు
వాడకట్టు. దే. వాడ, వాటిక, వీథి
వాడగన్నేరు. దే. పచ్చగన్నేరుచెట్టు
వాడగాలి. దే. మలయమారుతము
వాడపడిసె. త. వేశ్య, కులట
వాడిక. దే. చెప్పక చూపక యుంచిన భూమిలోనినిధి, ఉపనిధి
వాడు. దే. మ్లానమగు, వాడుట, పనిపఱచుకొను
వాడుక. దే. ఉపయోగము, అభ్యాసము, వ్యవహారము
వాడుకపడు. దే. పనుపడు, అలవడు
వాడుకొను. దే. జనులు ప్రవాదముగా చెప్పుకొను, ఉపయోగపఱచుకొను
వాడుచు. దే. వాడఁజేయు, వాడించు
వాడుదల. దే. వాడుక, అభ్యాసము, వాడిపోవుట
వాడుదెంచు } దే. వాడుపాఱు
వాడుపడు }
వాడుముట్లు. దే. గృహోపకరణములు
వాడెదవ. దే. చెఱకుచివర
వాడ్చు. దే. వాడఁజేయు
వాణి. స. పలుకు, పలుకుఁజెలి, నేఁత

వాణిజుఁడు. స. వర్తకుఁడు
వాణిజ్యము. స. వణిగ్వ్యాపారము
వాణిని. స. ఆటకత్తె, కుంటెనకత్తె, మదించినయాఁడుది, కుట్రగల యాఁడుది, త్రాగుబోతు స్త్రీ, కాముకురాలు, వేశ్య
వాతకము. స. సోమిదపుచెట్టు
వాతకి. స. సోమిదపుచెట్టు, వాతరోగము గలవాఁడు
వాతకుంభము. స. ఏనుఁగు నొసటిబుడిపి, పిన్ననుదురు
వాతగామి. స. పక్షి
వాతఘ్ని. స. పులుగుడుచెట్టు
వాతపోథము. స. మోదుగుచెట్టు
వాతప్రమి. స. వాతమృగము
వాతము. స. వాత పిత్త శ్లేష్మములలో నొకటి, వాతరోగము, వాయువు
వాతమృగము. స. గాలికెదురు నడచెడి యిఱ్ఱివంటిమృగము
వాతరట్టు. దే. వదరుఁబోతు
వాతవాఁడి. దే. అప్రియంవదుఁడు
వాతాయనము. స. కిటికీ
వాతాయువు. స. జింక, వాతమృగము
వాతారి. స. వాలుండుచెట్టు
వాతాశి. స. పాము
వాతికాను. త. లంచేము
వాతిబియ్యము. దే. దహనము చేయునపుడు బంధువులు పీనుఁగునోట వేసెడు బియ్యము
వాతులము } స. గాలి, సుడిగాలి, వెఱ్ఱెత్తినది
వాతూలము }
వాతులాలయము. స. వెఱ్ఱివాండ్రనుంచే గృహము.
వాతెఱ. దే. పెదవి
వాత్య. స. సుడిగాలి
వాత్సకము. స. దూడలసమూహము
వాత్సల్యము. స. వత్సలభావము, పుత్త్రాదులయందుఁ గల స్నేహము
వాదడుచు. దే. వాదాడు, వాదించు
వాదనము. స. వీణాదిచతుర్విధవాద్యధ్వని
వాదము. స. వాగ్వివాదము, రసవాదము, తగవు
వాదర. త. ఖడ్గాదులపదను, తీక్ష్ణధార
వాదాడు. దే. వాదించు
వాది. స. తగవునకుఁబోయినవాఁడు, వాదించువాఁడు
వాదించు. స. వాదాడు, తగవాడు
వాదిత్రము. స. వాద్యచతుష్టయము, వాద్యధ్వని
వాదు. త. వాదము, వీణాదివాదనము, కలహము
వాదులాఁడు. దే. వాదాడువాఁడు
వాపోడు. దే. మాటకుసహాయము, రోగముగల పశువులకు మందుపోయుటకై నోటఁ జొప్పించు వెదురుగొట్టము
వాద్దెము. త. వాద్యము
వాద్యము. స. మృదంగాదివాద్యము
వాన. దే. వర్షము, వర్షాకాలము
వానకాల్లు. దే. వర్షధారలు
వానకోయిల. దే. చాతకపక్షి, సర్పవిశేషము
వానజోలిపులుఁగు. దే. హంస
వానతఱి. దే. వర్షాకాలము
వాననెచ్చెలి. దే. వానకోయిల
వానపాము } దే. ఎఱ్ఱ, మహీలత
వానపేగు }
వానప్రస్థము. స. ఒక ఆశ్రమము, ఇప్పచెట్టు

వానప్రస్థుఁడు } స. వనమందుండెడి యా
వానప్రస్థ } శ్రమముగలవాఁడు
వానము. స. కట్టుపని, చాఁప, వాసన, సారంగము, ఎండినకాయ, అడవిది
వానరము. స. కోఁతి
వానర్గాయి. దే. వడగల్లు
వానస్పత్యము. స. పూచికాచెడుచెట్టు
వానాయుజము. స. వనాయుదేశమునందుఁ బుట్టినగుఱ్ఱము
వాని దే. వాఁడి
వానించు. దే. కుండలు చేయించు, ఇటికలు కోయించు
వానీఁడు. దే. వానెకులమువాఁడు, కుబేరుఁడు
వానీరము. స. ప్రబ్బచెట్టు, ఒకదినుసుపేము చెట్టు
వాను. దే. కుండలుచేయు
వానె. త. వైశ్యకులవిశేషము
వానెత. త. వానెకులమునాఁడుది, హీనకులము కోమటిది
వానేయము. స. కైపడిముస్తె
వాపము. స. గొఱుగుట, విత్తుట, నేయుట
వాపి. స. నడబావి, దీర్ఘిక, కోనేరు
వాపితము. స. గొఱుగఁబడినది, విత్తఁబడినది
వాపు. త. వాయింపు
వాపుచ్చు. దే. నోఱుతెఱచు, చెప్పు
వాపోక. దే. అఱచుట, ఏడ్చుట
వాపోవు. దే. అఱచు, ఏడ్చు
వాప్యము. స. చెంగల్వకోష్టు
వామ. స. ఉత్తమస్త్రీ, సుందరమైనస్త్రీ
వామకము. స. విరుద్ధమైనది
వామకరము. స. ఎడమచేయి
వామదేవుఁడు. స. శివుఁడు

వామనగాయ. దే. లేఁతచింతకాయ, ఊరుఁగాయకు పనికివచ్చు ఒకదినుసుకాయ
వామనగుంటలు. దే. బాలికాక్రీడావిశేషము
వామనగొమ్మ. దే. వామనగాయ ముక్క
వామనపాతుకాఁడు. దే. పక్షివిశేషము
వామనము. స. దక్షిణపుదిక్కునందలి ఏనుఁగు, పొట్టిది
వామనములు. దే. వామనగాయలు
వామనావతారము. స. విష్ణువు యొక్క అయిదవ యవతారము
వామనిక } స. పొట్టియాఁడుది
వామని }
వామనీకృతము. స. పొట్టిగాఁ జేయఁబడినది
వామనుఁడు. స. విష్ణువు, పొట్టివాఁడు
వామము. స. ధనము, ఆవుపొదుఁగు, సవ్యము, సుందరము, వక్రము, హ్రస్వము, ప్రతికూలము, ఎడమది
వామలూరము } స. పుట్ట
వామలూరువు }
వామలోచన. స. చక్కని కన్నులుగల ఆఁడుది, స్త్రీ
వామాన్యకరము. స. కుడిచేయి
వామి. దే. ప్రోగు, రాశి
వామి. స. ఆఁడుగుఱ్ఱము, ఆఁడుగాడిద, ఆఁడునక్క
వాము. దే. చేతులతో కుప్పచేసి యెత్తు, జేవురు
వాయ. త. కొండ సందిచ్చిననేల, దంచుటకై ఱోటిలో నొకతూరిపోసెడు ధాన్యాదులు
వాయకుఁడు. స. నేఁతగాఁడు
వాయదండము. స. సాలెవాఁడు నేఁత సరిపట్టెడు పలక

వాయనము. స. వ్రతాదులయందు ఉపాయనముగా నిచ్చెడు పిండివంట
వాయనీయము. స. వాయుసంబంధమగునది
వాయము. దే. వ్యర్థము
వాయము. స. నేయుట, కుట్టుట
వాయవ్యము. స. వాయుసంబంధమైనది, పశ్చిమోత్తరదిక్కుల నడిమిమూల
వాయసము. స. కాకి, అగరుమ్రాను
వాయసారాతి. స. గుడ్లగూబ
వాయసి. స. కాఁచిచెట్టు
వాయసోలి. స. కాఱుకొల్లిచెట్టు
వాయి. త. నోరు, ముఖము, ఖడ్గధార, వాయువు
వాయించు. త. వాదనముచేయు
వాయింట. దే. ఒకవిసుసుకూరాకు, బర్బరయనుమొక్క
వాయింపు. త. వాయించుట, వీణాదివాదనము
వాయిదము. త. వాద్యము
వాయిదార. త. వంకలుగలకత్తి
వాయివిళంగము. త. విడంగము, క్రిమిఘ్నము
వాయుపథము. స. ఆకాశము
వాయుపుత్త్రుఁడు. స. హనుమంతుఁడు, భీముఁడు
వాయువు. స. గాలి, వాతరోగము
వాయువేగి. స. వాయువువలె వేగముగాఁబోవు కుక్క
వాయుసఖుఁడు. స. అగ్ని
వాయోడు. దే. మాటపీటికియగు
వార. దే. ఎనిమిదిపుంజెములనూలు, లెక్కలయందలి ఎచ్చుతక్కువలు
వారఁబట్టు. దే. ఆపోశించు, చేతిలోనీళ్లు పోయఁగా త్రాగు, ఇంకించు
వారక. దే. ఎడతెగక, ఎల్లప్పుడు, బెదరక
వారకము. దే. లేనికాలమునందు వృద్ధ్యాదులు లేక యుపయోగార్థ మొకరికిచ్చి కలిగినకాలమందు మరలఁబుచ్చుకొనెడు ధనాదికము
వారకము. స. గుఱ్ఱపునడ, వారించునది
వారకాంత. స. వేశ్య, లంజ
వారడ. దే. తాటాకువారిన చిప్ప
వారడి. దే. నష్టి, లోపము, భేదము
వారడు. త. పోలించు
వారణ. స. చెలియలికట్ట
వారణబుస, వారణవృష. స. అరఁటిచెట్టు
వారణము. స. వారించుట, ఏనుఁగు, ఆటంకపఱచుట, ఆటంకము, రక్షించుట, కవచము
వారణాసి. స. కాశి
వారధి. దే. వంతెన
వారము. దే. వారువము
వారము. స. మద్యపాత్రము, సూర్యాదివాసరము, తడవ, సమూహము, వాకిలి, క్షణము, ఏడుదినములకాలము, అచ్ఛాదనము, మంచ, కాలము, వంతు, అనేకసారులు, తరుణము, నదియొక్క ఆవలిదరి, జలసంఘము
వారముఖ్య. స. సౌభాగ్యతనుబట్టి జనులచేత సత్కరింపఁబడిన వేశ్య
వారయాత్రికుఁడు. స. పెండ్లిచుట్టము
వారవాణము. స. కవచము
వారస్త్రీ. స. వేశ్య
వారాన్నిధి. స. సముద్రము
వారాశి, వారిరాశి. స. సముద్రము, నీటితప్ప

వారాహి. స. ఒకమాతృక, అడవి యేఁడు పంది, పాఁచితీఁగ, నేలతాడిచెట్టు

వారి. స. నీళ్లు, కురువేరు, సరస్వతి, కుండ, ఏనుఁగును బట్టెడి గొయ్యి

వారించు. స. అడ్డగించు, నివారించు

వారిజము. స. తామర, ఉప్పు, శంఖము

వారిజేము. త. పారిభద్రవృక్షము

వారిణి. దే. చిన్న చేఁపలను బట్టెడు సాధన విశేషము

వారితస్కరుఁడు. స. మేఘుఁడు, సూర్యుఁడు

వారిదము. త. పారిభద్రవృక్షము

వారిదము. స. మేఘము, ముస్త

వారిధి
వారినిధి } స. సముద్రము

వారిపర్ణి. స. నాఁచు

వారిరథము. స. పడవ, తెప్ప

వారివాహము. స. మబ్బు

వారు. దే రెండుచేతులతో తాటాకు ఓర చివ్వ

వారు. త. ఉడుగు, వడియు, గంజివారు

వారుకొను. దే. పిడికళ్లాదిగా ఎత్తికొను, పొందు, చెందు

వారుచు
వార్చు } దే. ఆచమించు, ప్రతీక్షించు

వారుచు
వార్చు } త. వారఁ జేయు

వారుణి. స. పడమటిదిక్కు, సారాయి, శతభిషఙ్నక్షత్రము, ఒకదినుసు గఱిక

వారుపు. దే. వార్పు

వారువపుజన్నము. దే. అశ్వమేధయాగము

వారువము. దే. గుఱ్ఱము

వార్ణికుఁడు. స. వ్రాఁతగాఁడు

వార్త. స. వృత్తాంతము, వర్తనము, జీవనోపాయము, అర్థానర్థవివేచనవిద్య, వార్తాకము, సంభాషణము

వార్తకాఁడు. దే. మాటకారి

వార్తకెక్కు. దే. ప్రసిద్ధిని పొందు

వార్తము. స. పొల్లు, ఆరోగ్యము, జీవనోపాయముగలది, రోగము తీఱినది

వార్తలాడు. దే. సంభాషించు

వార్తాకము. స. వంగమొక్క

వార్తాకి. స. ములకమొక్క

వార్తాపత్రిక. స. వృత్తాంతములను ప్రకటనచేయు కాగితము

వార్తావహుఁడు. స. కావడి మోసెడువాఁడు, వృత్తాంతమును తెలిసికొనిపోయి చెప్పువాఁడు

వార్తికము. స. అర్థములను స్పష్టపఱచెడు గ్రంథము, పక్షివిశేషము, వ్యాఖ్యానగ్రంథము

వార్తికుఁడు. స. ధ్మాత

వార్ధకము. స. వృద్ధత్వము, వృద్ధిసమూహము

వార్ధక్యము. స. ముసలితనము

వార్ధి. స. వారిధి

వార్ధుషికుఁడు. స. వడ్డికిచ్చి జీవనము చేయువాఁడు

వార్పు. దే. ఆచమనము

వార్పు. త. గంజివార్చుట

వార్మణము. స. కవచముల సమూహము

వార్యుపజీవి. స. నీళ్లుమోసి జీవించువాఁడు

వార్వపుటగ్గి. దే. బడబాగ్ని

వార్వము. దే. వారువము

వార్షికము. స. వానకాలమునఁ బుట్టినది, సంవత్సరకాల పరిమితి గలది, సంవత్సరమున కొకతూరి పండితులకీయఁబడు ధనాదికము, కలుకొ్రంతవృక్షము

వాఱంటువిల్లు. దే. తాళ్లపనివారి వాఱు గట్టిన పెద్ద వింటికోల
వాఱు. దే. సన్నగాఁ గోసినతోలు
వాఱెన. దే. నొగతో కాఁడిని చేర్చికట్టెడు వాఱు లోనగునది, ఏఁడికోలతో కాఁడిని జేర్చికట్టెడు వాఱులోనగునది
వాఱెనపీఁట. దే. ఏఁడికోలను కాఁడికిని నడుమ చేరికగా నుండెడు కొయ్య
వాలకము. దే. మోసము, వేషము
వాలకము. స. ఉంగరము, సూడిగము
వాలధి. స. ఏనుఁగు గుఱ్ఱము లోనగువాని తోఁక
వాలపాశ్య. స. జెడబిళ్ల
వాలము. త. బెబ్బులి
వాలము. స. తోఁక, తలవెండ్రుక, కత్తి
వాలయించు, వాలాయించు } దే. నిర్బంధించు
వాలఱుగుడు. దే. వాలిఁడికోఁతి
వాలహస్తము. స. వెండ్రుకలుగల తోఁక, వెండ్రుకల సమూహము
వాలాయము. దే. నిర్బంధము,అనివార్యము, నిరంతరము, అవశ్యము
వాలారు. దే. వాఁడియైనది
వాలార్చు. దే. కత్తిని ఝుళిపించు
వాలిఁడి. దే. తోఁకలేనికోఁతి, తోఁకలేనిది
వాలిక. దే. దీర్ఘము, వాఁడియైనది
వాలిక. స. అంగిటిగుంట
వాలు. దే. అతిశయించు, క్రిందికి దిగు, ఒఱుగు, వంగు, వ్రాలు, అతిక్రమించు
వాలు. త. కత్తి, దైర్ఘ్యము, వాఁడిమి, దీర్ఘము, వాఁడి, క్రూరము
వాలుఁగంటి. దే. దీర్ఘములైనకన్నులుగల యాఁడుది, స్త్రీ, విశాలాక్షి
వాలుక. స. ఇసుక
వాలుకము. స. సూఁగుదోస, ఇసుకతోఁ జేయఁబడినది
వాలుకొంగ. దే. వక్కుకొంగ
వాలుగ. దే. మత్స్యవిశేషము
వాలుగకంటి. దే. వాలుగవంటి కన్నులుగల యాఁడుది, స్త్రీ
వాలుగటెంకి. దే. మత్స్యవిశేషము
వాలుగడాలు. దే. మన్మథుఁడు
వాలుగడుపు, వాల్గడుపు } దే. బొజ్జ
వాలుగపాము. దే. మత్స్యవిశేషము
వాలుచు, వాల్చు } దే. వాలఁజేయు, వంచు
వాలుచుక్క. దే. శుక్రుఁడు
వాలుఁడు. దే. వాతారివృక్షము, వ్రేలాడుచున్నది
వాలుపు, వాల్పు } దే. వాల్చుట
వాలుప్రొద్దు. దే. లేఁబ్రొద్దు,అపరాహ్ణము
వాలుమగఁడు. దే. శూరుఁడు
వాలుమెకము. త. అడవిపంది
వాలువ. దే. వాలుగ
వాలూరు. దే. ఆలస్యమగు
వాలెము. దే. వాలాయము
వాల్కము. స. చెట్టుపట్టతోఁ జేయఁబడినది
వాల్కలము. స. నారచీర
వాల్గంటి. దే. వాలుఁగంటి
వాల్మీకి. స. సంస్కృత రామాయణమును రచించిన మహర్షి

వాల్లభ్యము. స. ఆధిపత్యము, దొరతనము, జనరంజకత్వము, దయ, ప్రీతి, గౌరవ, విశ్వాసము, బలము, భక్త్యతిశయము

వావదూకుఁడు. స. యుక్తియుక్తముగమాట లాడువాఁడు, వాగ్మి, వక్త

వావాదు. త. ఉపన్యాసము, వాఙ్ముఖము

వావి. దే. బంధుత్వము, బంధువరుస

వావింట. దే. వాయింటమొక్క

వావిక. దే. కుత్తుక మొదటఁగల గుంట

వావిరి. దే. క్రమము, అనుగతి, అధికము, ఉత్కర్షము, ఉత్కృష్టము

వావిలి. దే. శేఫాలివృక్షము

వావురము. దే. గుఱ్ఱము

వావృత్తము. స. వరింపఁబడినది

వాశకము. స. అడ్డసరపుచెట్టు

వాశి. స. బాడిస

వాశిత. స. ఆఁడేనుఁగు, స్త్రీ

వాశితము. స. మృగపక్షిధ్వని, వాసనకట్టఁబడినది

వాస. దే. ఇంటికి మీఁద పఱపెడువాసము

వాసంతము. స ఒంటె, కోయిల, తెమ్మెర, ఉంచఁబడినది, వసంతసంబంధమైనది

వాసంతి. స. అడవిమొల్లచెట్టు, పువ్వుల గురివెందచెట్టు

వాసంతిక. స. వసంతోత్సవము

వాసకము. స. ఇల్లు, అడ్డసరపుచెట్టు

వాసకసజ్జిక. స. నాయికావిశేషము, ఇల్లు

వాసగృహము. స. పడికిల్లు, భోగగృహము, ఇల్లు

వాసన. స. గంధము, ప్రత్యాశ, అనుభవింపఁబడినదాని స్మరణ

వాసనకోడుపు. దే. పెద్దయూఁదువత్తి

వాసనము. స. వాసనకట్టుట, వస్త్రము, వసనసంబంధమైనది

వాసపర్యయము. స. నివాసమును మార్చుట

వాసపోయు. దే. వాసాలుపఱచు, పెండె కట్టు

వాసము. దే. ఇంటికి మీఁదపఱచెడుపట్టె

వాసము, వాసస్సు } స. వస్త్రము, ఇల్లు, అడ్డసరపు చెట్టు, నివాసము

వాసయోగము. స. గంధపొడి, చూర్ణము

వాసరము. స. దినము, ప్రొద్దు

వాసరా. దే. చెల్లుగా ఇచ్చినది

వాసవుఁడు. స. ఇంద్రుఁడు

వాసి. దే. తారతమ్యము, భేదము, ఆధిక్యము, లాభము, ప్రసిద్ధి, పరిమితి, ఉత్కృష్టము, స్వాస్థము, బాగు

వాసి. స. బాడిస, వాశి, కాఁపురముండు వాఁడు

వాసించు. స. వసించు, వాసనకట్టు

వాసికెక్కు. దే. ప్రసిద్ధికెక్కు

వాసిగ. దే. చక్కఁగా

వాసిచేయు. దే. కుదుర్చు, స్వాస్థముచేయు

వాసిత. స. ఆఁడేనుఁగు, స్త్రీ

వాసితనము. దే. యుక్తము, అర్హత

వాసితము. స. మృగపక్షులధ్వని, వాసనకట్టినది, వాసెనకట్టినది, పరిమళించెడివస్తువు

వాసుకి. స. ఒకసర్పరాజు

వాసుదేవుఁడు. స. వసుదేవుని కొడుకు, కృష్ణుఁడు

వాసువు. స. నాట్యపరిభాషయందు బాలిక

వాసె, వాసియ, వాసెగ్రోలు } దే. పిల్లంగ్రోవి

వాసె. త. ఆవిరి పోకుండ ఎసటికుండ మూతిమూసికట్టినగుడ్డ, గుడ్డమూత, నొప్పిపోవుటకై తలకు చుట్టిన గుడ్డ

వాసెనకట్టు. దే. వాసెనగుడ్డకట్టువంటికట్టు

వాసెనకుడుము. దే ఇడ్డెనయనుపిండివంట

వాస్తవము. స. యథార్థము

వాస్తవికము. స. యథార్థమైనది

వాస్తవ్యము. స. వసింపదగినది

వాస్తవ్యుఁడు. స. గృహస్థుఁడు

వాస్తువు. స. ఇండ్లుమొదలైనవి యేర్పఱుపఁదగినభూమి, ఇల్లు, వాస్తుశాస్త్రము

వాస్తోష్పతి. స. ఇంద్రుఁడు

వాస్త్రము. స. వస్త్రముచేతఁ గప్పఁబడినది, వస్త్రసంబంధమైనది, వస్త్రముతోఁ జేయఁబడినది

వాహకుఁడు. స. మోయువాఁడు, పీనుఁగును మోయువాఁడు

వాహద్విషము. స. ఎనుపోతు

వాహనము. స. ఎక్కఁదగినగుఱ్ఱము లోనగునది, పల్లకి

వాహము. స. గుఱ్ఱము, ఎద్దు, వాయువు

వాహసము. స. పెనుఁబాము, తూముకాలువ

వాహితము. స. వహింపఁబడినది

వాహిత్థము. స. ఏనుఁగు కుంభస్థలమునకు క్రిందిచోటు

వాహిని. త. వాగ్ధోరణి

వాహిని. స. నది, సేన

వాహినీపతి. స. సేనానాయకుఁడు, సముద్రుఁడు

వాహ్యము. స. వాహనము, వహింపఁదగినది

వాహ్యాళి. స. స్వారి, విహారము

వాళి. దే. పశువులు పోవుదారి, వాడుక

వి

వింగడము. త. విస్తీర్ణము, సుందరము, విపరీతము, వింత, వేఱు

వింగడించు. త. వేఱుపఱచు, విభజించు

వింజామర } దే. తెల్లనిచామరము
వింజామరము }

వింజిలి. దే. మత్స్యవిశేషము

వింజె. దే. విస్మయము

వింజెము. త. వింధ్యపర్వతము

వింట. దే. వినుట

వింటాలము. దే. మల్లబంధవిశేషము

వింటికోల. దే. జాళ్లపనివానియొక్క ధనురాకారమైన సాధనవిశేషము

వింటిపట్టు దే. అమ్మువేయునేల, ధన్వంతరము

వింటిరాసి. దే. ధనూరాసి

వింటివాఁడు. దే. విలుకాఁడు

వింత. దే. ఆశ్చర్యము, అపూర్వకము, అన్యము

వింతరాలు. దే. అన్యురాలు

వింతవాఁడు. దే. అన్యుఁడు

విందు. దే. చుట్టములు లోనగువారికి పెట్టెడుభోజనము, ఆతిథ్యము, అతిథి, చుట్టము

విందుపురుగు. దే. ఒకదినుసుసాలెపురుగు

విందువు. స. తెలియువాఁడు

వింధ్య. స. ఒకానొకతీఁగ

వింధ్యము. స. పర్వతవిశేషము

వింధ్యుఁడు. స. బోయవాఁడు

వింశతి. స. ఇరువది

వింశము. స. ఇరువదవది

వికంకతము. స. పుల్లవెలఁగచెట్టు

వికచము. స. కేతుగ్రహము, వికసించినది, వెండ్రుకలులేనిది

వికచీకృతము. స. వికసింపఁజేయఁబడినది

వికటకవి. స. వికటముగా మాటలాడు వాఁడు, హాస్యకరుఁడు

వికటము. స. మిక్కిలివంకరైనది, వికృతమైనది, విరుద్ధరూపము, అనారోగ్యము, అక్రమము

వికటించే. స. వంకరయగు, ఎదురుతిరుగు, గిట్టకపోవు

వికత్థనము. స. స్తోత్రము, బడాయికొట్టుట

వికరము. స. రోగము

వికర్తనుఁడు. స. సూర్యుఁడు

వికర్మకుఁడు. స. అంగడిపారుపత్తెకాఁడు

వికలము. స. విచ్ఛేదము నొందినది, అంగహీనము, కలవరము

వికలాంగుఁడు. స. కురూపి, అంగహీనుఁడు

వికలుఁడు. స. కలవరము పొందినవాఁడు

వికల్పము. స. భ్రాంతి, మాఱుదల, అవాంతరకల్పము, సందేహము, అనిశ్చయము, అనుమానము, యుక్తి, విధము, పొరపాటు

వికవిక } దే. నవ్వుటయందగు ధ్వన్యనుకరణము
వికావిక }

వికసనము. స. వికాసము, తెలివి

వికసించే. స. వికాసము పొందు, విరియు

వికసితము. స. వికసించినది

వికసుఁడు. స. చంద్రుఁడు

వికస్వరము. స. వికసించునది

వికారము. స. మనస్సుయొక్కగాని రూపము యొక్కగాని మాఱుపాటు, రోగము

వికారి. స. ఒకసంవత్సరము, వికారముగలది

వికారించే. దే. వికారముపెట్టు, గిట్టకపోవు

వికాలము. స. సాయంకాలము

వికాలిక. స. నిండినప్పుడు మునిఁగి కాలము తెలియఁజేయు రంధ్రములుగల యొక రాగిపాత్రము

వికావికలు. దే. చెల్లాచెదరు

వికాసము. స. వికసనము, తెలివి

వికాసి. స. వికాసముకలది

వికాసితము. స. వికసించినది

వికిరము. స. గజకుంభస్థలమధ్యము, పక్షి, ఖండము, నూయి, తద్దినమునందు భోక్తలు భుజించినపిమ్మట విస్తరకు ముందఱవేసెడు అన్నము

వికిరణము. స. వెదచల్లుట, జిల్లేడుచెట్టు

వికీర్ణము. స. వెదచల్లఁబడినది, చెదరినది

వికుర్వాణుఁడు. స. సంతోషము నొందిన మనస్సుకలవాఁడు

వికృతము. స. వికారమునొందినది, రోగముగలది, రోఁతయైనది

వికృతి. స. వికారము, ఒకసంవత్సరము, వికారము నొందినది

వికృము. స. ఇరువదియేండ్ల వయస్సుగల ఏనుఁగు

విక్కవిరియు. దే. మిక్కిలి విరియు

విక్కు. దే గర్వించు, విజృంభించు, నిక్కు

విక్రమ. స. ఒకసంవత్సరము

విక్రమము. స. అధికబలము, శౌర్యము, ఆక్రమణము, సాహసము, పాదవిక్షేపము

విక్రమించే. స. శౌర్యము చూపు

విక్రముఁడు. స. విష్ణువు, విక్రమార్కరాజే

విక్రయము. స. అమ్మకము
విక్రయి / విక్రయికుఁడు } స. అమ్మెడువాఁడు
విక్రయించు. స. విక్రయముచేయు, అమ్ము
విక్రాంతి. స. విక్రమము, అశ్వగతి
విక్రాంతుఁడు. స. విక్రమించినవాఁడు
విక్రాయకుఁడు స. అమ్ము వాఁడు
విక్రియ. స. వికారము, మార్పు, ఉద్రేకము, కోపము
విక్రీడము. స. ఆటచోటు, ఆట, ఆడుకొను వస్తువు
విక్రీడితము. స. మిక్కిలి ఆడఁబడినది
విక్రీతము. స. విక్రయింపఁ బడినది
విక్రేత. స. విక్రయించువాఁడు
విక్రేయము. స. విక్రయింపఁ దగినది
విక్లబము. స. భయపడినది, పిఱికియైనది, కలవరమునొందినది, దుఃఖమునొందినది
విక్లబుఁడు. స. భయశోకాతురుల చేత చేతులు కాళ్లు విలవిలపోవువాఁడు
విక్షతము. స. గాయము
విక్షావము. స. దగ్గు, తుమ్ము
విక్షిప్తము. స. ఎగురవేయఁబడినది, విసరి వేయఁ బడినది
విక్షేపము. స. ఎగురవేయుట, విసరివేయుట, కదలిక
విక్షేపించు. స. ఎగురవేయు, విసరివేయు
విక్షోభము. స. వ్యాకులత
విఖ్యాతము. స. విఖ్యాతిఁ జెందినది
విఖ్యాతి. స. మిక్కిలి ప్రసిద్ధి
విఖ్యుఁడు / విఖ్రుఁడు } స. ముక్కు పోయినవాఁడు, ముక్కిడి
విగడియ. త. గడియలో అఱువదవభాగము
విగతము. స. బొత్తిగా పోయినది, వెలుఁగు లేనిది, పతీపరుగు, అదృశ్యమైనది
విగతార్తవ. స. ముట్టుడిగిన స్త్రీ
విగణనము. స. లెక్కించుట, చెల్లించుట, ఇచ్చుట
విగదము. స. ఆరోగ్యమైనది
విగమము. స. నాశము, విభజనము
విగళనము. స. మిక్కిలి జాఱుట
విగళితము. స. మిక్కిలి జాఱినది
విగాఢము. స. మునిఁగినది, లోఁతైనది, అతిశయమైనది
విగాహము / విగాహనము } స. మునుఁగుట
విగాహించు. స. మునుఁగు, క్రుంకు
విగాహితము. స. మునిఁగినది
విగుణము. స. విభిన్నగుణముగలది
విగుర్వించు. దే. చక్కఁగా విఱుచు
విగ్రహము. స. శరీరము, విభాగము, విస్తారము, యుద్ధము, షడ్గుణములలో నొకటి, బొమ్మ
విగ్రహించు. స. కలహించు
విగ్రుఁడు. స. ముక్కుపోయినవాఁడు
విఘటిక. స. ఎగడియ
విఘసము. స. దేవతాతిథుల భుక్తశేషము
విఘాతము. స. అడ్డంకి, పెద్ద దెబ్బ, చెఱుపు
విఘాతించు. స. చెఱుచు, చంపు
విఘూర్ణనము. స. గిరగిరతిరుగుట
విఘృష్టి. స. చేలిమిడి
విఘ్నపడు. దే. అడ్డిపడు
విఘ్నము. స. అడ్డి, అంతరాయము
విఘ్నరాజు. స. విఘ్నేశ్వరుఁడు

విఘ్నేశ్వరుఁడు. స. వినాయకుఁడు
విచక్షణ. స. చక్కఁగా నాలోచించుట
విచక్షణము. స. దూరదృష్టిగలది, వివేకము గలది, నేర్పుగలది
విచక్షణుఁడు. స. చదువరి, నేర్పరి
విచయనము. స. వెదుకుట
విచరితము. స. సంచారము
విచర్చిక. స. గజ్జి
విచారకుఁడు. స. నిజమును కనుగొనువాఁడు, పరీక్షకుఁడు, న్యాయాధికారి
విచారణ, విచారణము. స. ప్రమాణములచేత విషయమునుపరిశీలించుట, చర్చ
విచారణీయము. స. విచారణ చేయఁదగినది
విచారపడు. దే. సంతాపించు
విచారము. స. ఆలోచనము, సంతాపము, విచారణము, నిశ్చయము, సందేహము, తెలివి
విచారించు. స. ఆలోచించు, సంతాపించు
విచారితము. స. విచారింపఁ బడినది
విచార్యము. స. విచారింపఁ దగినది
విచికిత్స. స. సంశయము, పొరపాటు
విచికిలము. స. మల్లెమొక్క, దవనము
విచిత్రము. స. ఆశ్చర్యము, ఆశ్చర్యకరము, చిత్రవర్ణము, చిత్రవర్ణము కలది
విచేతనము. స. ప్రాణములేనిది, తెలివి తప్పినది
విచేష్ట, విచేష్టితము. స. ప్రయత్నము
విచేష్టించు. స. మిక్కిలి చేష్టించు
విచ్చేయు. దే. వచ్చు, పోవు, కూర్చుండు
విచ్చే. దే. నూలుకండె, నూలిచేట్టు
విచ్చలవిడి. దే. స్వాతంత్ర్యము, యథేచ్ఛము
విచ్చవిచ్చలు. దే. యథాయథలు
విచ్ఛాయ. త. రత్నదోషవిశేషము
విచ్చు. దే. విరియు, విరియఁజేయు, చీలు, విప్పు
విచ్చుకత్తి. దే. ఒఱదూసినకత్తి
విచ్చుటాకు. దే. చెవ్వాకు
విచ్చుమొగ్గ. దే. విరియుమొగ్గ, చెల్లాచెదరైనది, చెల్లాచెదరు చేయునది
విచ్ఛాయము. స. రత్నదోషవిశేషము, చాయపోయినది
విచ్ఛిత్తి. స. ఎడఁబాటు, నాశము, పూఁత, నఱకుడు, స్త్రీలయొక్క శృంగారచేష్టావిశేషము
విచ్ఛిన్నము. స. ఎడఁబడినది, పూయఁబడినది, నఱకఁ బడినది, వంకరైనది
విచ్ఛురితము. స. కప్పఁ బడినది, పూయఁ బడినది
విచ్ఛేదము. స. ఎడఁబాటు, నఱకుడు
విజననము. స. పుట్టుక, కనుట
విజనము. స. జనులులేనిది, ఏకాంతము
విజయ. స. జయతిథి, పార్వతి, పార్వతియొక్క చెలికత్తె, ఒక సంవత్సరము, దినముయొక్క ఆఱవభాగము
విజయంచేయు. దే. వచ్చు, పోవు
విజయచ్ఛందము. స. ఏనూఱుపేటలు గల హారము
విజయదశమి. స. ఆయుధములు లోనగువానిని బూజించెడు ఆశ్వయుజమాసము శుక్లపక్షమునందలి పదవతిథి
విజయము. స. మిక్కిలి గెలుపు, దినముయొక్క ఆఱవభాగము
విజయముచేయు. దే. వచ్చు, పోవు
విజయస్తంభము. స. జయించి వేసిన స్తంభము

విజయి. స. విజయముగలవాఁడు, జయించినవాఁడు
విజయుఁడు. స. అర్జునుఁడు, విష్ణునిద్వారపాలకులలో నొకఁడు
విజాతి. స. విభిన్నజాతి, విశేషజాతి
విజాతీయము. స. విజాతిసంబంధమైనది
విజిగీష. స. మిక్కిలి జయింప నిచ్ఛ
విజిగీషువు. స. మిక్కిలి జయింపనిచ్ఛగలవాఁడు
విజితుఁడు. స. జయింపఁబడినవాఁడు
విజిలము. స. మీఁగడగట్టినది, పిచ్ఛిలము
విజృంభణము. స. మిక్కిలిజృంభణము, ఆవులించే, వికసించేట, కనఁబఱచేట, వేడుక
విజృంభించే. స. చెలరేఁగు, వికసించే
విజృంభితము. స. వికసించినది, ఆవులించినది
విజ్ఞప్తము } విజ్ఞాపితము } స. విన్నవింపఁ బడినది
విజ్ఞప్తి. స. విజ్ఞాపనము, విన్నపము
విజ్ఞాతము. స. తెలిసికొనఁబడినది, ప్రసిద్ధమైనది
విజ్ఞాతుఁడు. స. ప్రసిద్ధుఁడు
విజ్ఞానము. స. శాస్త్రాదులయందలి జ్ఞానము, విశేషజ్ఞానము, కార్యము
విజ్ఞానుఁడు. స. విశేషజ్ఞానముకలవాఁడు
విజ్ఞాపనము. స. విన్నపము
విజ్ఞాపించే. స. విజ్ఞాపనముచేయు, విన్నవించు
విజ్ఞుఁడు. స. నేర్పరి
విజ్జే. దే. వ్యాపించు
విజ్జెవిజ్జు. దే. నలిసలి
విజ్జోడు. దే. జోడుగానిది, సరికానిది
విజ్జోడుపడు. దే. భేదపడు
విటంకము. స. కొణిగయందలిగువ్వగూఁడు, నీచము
విటంకితము. స. గుఱుతువేయఁబడినది
విటకత్తె. దే. విటి
విటకాఁడు. దే. విటుఁడు
విటకటము } విటతాటము } విటతాటనము } దే. తాఱుమాఱు
విటపము. స. చిగిరించినకొమ్మ, కొమ్మచిగుఱు
విటపి. స. చెట్టు, మఱ్ఱిచెట్టు
విటపుఁడు. స. విటరాయఁడు
విటపురుషుఁడు. స. జారపురుషుఁడు
విటరాయఁడు. త. విటశ్రేష్ఠుఁడు
విటలవణము. స. మందునకు పనికివచ్చే నొకయుప్పు
విటి. స. విటకత్తె
విటుఁడు. స. విటకాఁడు, పల్లవుఁడు
విటుకులాఁడి. దే. విటురాలు
విట్ఖదిరము. స. తుమ్మచెట్టు
విట్చరము. స. ఊరఁబంది
విట్చారిక. స. పీతిగోరువంక
విట్టు. స. విష్ఠ, మలము
విడంగము. స. వాయువిళంగము, వంటయుప్పు, నేర్పరి
విడంబన } విడంబనము } స. అనుకరించుట, మోసపుచ్చుట
విడంబించే. స. అనుకరించు, మోసపుచ్చు
విడంబితుఁడు. స. పీడితుఁడు
విడఁద్రొక్కు } విడనాడు } దే. విడుచు
విడవలి. దే. ఇండ్లకు కప్పెడుతృణవిశేషము
విడాకు. దే. ఒంటిగానుండుఆకు, భార్యాపరిత్యాగపత్రిక
విడారకము. స. పిల్లి

విడి. దే. అరుణకాంతి, ప్రతాపము, క్రోధము, పరాక్రమము, ప్రత్తికాయలోని జేడ, అరుణము, ప్రత్యేకమైనది, విడువఁదగినది, పనినుండి విడిచినది, ఒంటరి

విడిగోలు. దే. మాఱుపు, పనిలేనిది

విడిచివాటుగుదియ. దే. భిండివాలమను నాయుధము

విడిదల. దే. విడియుచోటు, విడిచినచోటు

విడిది. దే. విడియుంట, విడిసినచోటు, దిగుబస

విడిదిచేయు. దే. బసదిగు

విడిపట్టు. దే. విడిదిచోటు

విడిపించుకొను. దే. విదిలించుకొను, తప్పించుకొను

విడిపోవు. దే. వీడు

విడిమట్టు. దే. వాసస్థానము, కాఁపురము, విడిది

విడిముడి. దే. ధనము

విడిమేను. దే. దిసమొల

విడియము } త. తాంబూలము
విడెము }

విడియు. దే. ప్రయాణమైపోవువారు దారిలో నొకచోటదిగు, వీడు, జాఱు

విడిమైదువ. దే. లంజె

విడివడు. దే. వీడు, జాఱు, తెగనుండివేఱుపడు, నిర్బంధమునుండి తొలఁగు

విడివాటుబడియ. దే. విడిచివాటుగుదియ

విడివేఁట. దే. డేగవేఁట

విడివోవు. దే. వదలు, విడివడు

విడీనము. స. పక్షిగతభేదము

విడు. దే. వీఁడు, విడుచు

విడుగడ } దే. విడుపు, విడుదల, విమోచనము
విడుగర }

విడుగు. దే. వికసించు

విడుచు. దే. విడఁజేయు. విమోచనము చేయు

విడుత. దే. తడవ

విడుదల. దే. విడుగడ

విడుపరి. దే. పరిత్యాగశీలుఁడు, త్యాగశీలుఁడు

విడుపు. దే. విమోచనము, విసర్జనము, దానము

విడుమర. దే. విడుదల, నివృత్తి

విడువడు. దే. విడివడు

విడూరము. స. వైడూర్యమణి పుట్టెడు దేశము

విడ్చు. దే. విడుచు

విడ్డూరము. త. మౌర్ఖ్యము, మూర్ఖము

విడ్పు. దే. విడుపు

విడ్యము. త. విడియము

విడ్వరము. స. ఉపద్రవము

విత. త. వ్యర్థము

వితండ. స. స్వపక్షపాతముగ వాదించెడు వాదము, పనికిమాలినవాదము

వితండము. స. తలుపునకు వేసెడు తాళము, ఏనుఁగు

వితంతువు. స. విధవ

వితంత్రి. స. తీఁగలుచెడిన వీణ

వితంసము. స. మృగములను పక్షులను బట్టెడు ఉరిత్రాడు

విततము. స. విరివి చేయఁబడినది

వితతి. స. విరివి, సమూహము

వితథము. స. అసత్యమైనమాట

వితమరి. దే. కార్యదక్షుఁడు

వితము. త. విధము

వితరణము. స. విడుపు, ఈవి

వితరణి. స. దాత

వితర్కము. స. ఊహ, సంశయము

వితర్కించు. స. ఊహించు, సంశయించు
వితర్ది / వితర్దిక } స. అరుగు
వితలము. స. ద్వితీయాధోలోకము
వితస్త. స. పాంచాలదేశమందలి యొకనది
వితస్తి. స. జేన
వితా. త. వ్యర్థము
వితాకు. దే. నిశ్చేష్టత, పారవశ్యము, పరాకు, నిశ్చేష్టితుఁడు, నిశ్చేష్టితురాలు, పరవశుఁడు
వితాకుఁడు. దే. నిశ్చేష్టితుఁడు
వితాకుపడు. దే. నిశ్చేష్టితుఁ డగు
వితానము. స. మేలుకట్టు, విరివి, సమూహము, అవసరము, మందము, శూన్యము, యజ్ఞము
వితావిత. త. మిక్కిలి వ్యర్థము
వితీర్ణము. స. దాఁటఁ బడినది, ఈయఁ బడినది
వితీర్ణి. స. వితరణము, ఈవి
వితున్నకము. స. కొతిమిరి, మయిలుతుత్తము, నేలయుసిరికచెట్టు
వితున్నము. స. నీరుచెంచలిమొక్క
విత్త. స. మిక్కిలి చిన్నగోనె, సంచి
విత్తజాని. స. పెండ్లాడినవాఁడు
విత్తనము. దే. విత్తు, బీజము
విత్తము. స. ధనము, తెలియఁ బడినది, పొందఁ బడినది, ప్రసిద్ధి నొందినది
విత్తి. స. తెలివి, జ్ఞానము, తలఁపు, లాభము
విత్తు. దే. విత్తనములుచల్లు, విత్తనము
విదగ్ధుఁడు. స. నేర్పరి, చోరవకాఁడు
విదరము. స. చీల్చుట, బొమ్మజెముడు
విదర్భ. స. ఒకపట్టణము
విదర్భము. స. ఒకదేశము
విదళనము. స. మిక్కిలి ఖండించుట, మిక్కిలి భేదించుట
విదళము. స. కందులు మొదలగువాని పప్పు, పగిలినది
విదళించు. స. మిక్కిలి ఖండించు, మిక్కిలి భేదించు
విదళితము. స. మిక్కిలి ఖండింపఁ బడినది, మిక్కిలి భేదింపఁ బడినది
విదారకము. స. చెలమ, పిల్లనూయి, చీల్చునది
విదారణము. స. చీల్చుట, చంపుట, యుద్ధము
విదారి. స. తెల్లనేలగుమ్మడిచెట్టు
విదారించు. స. చీల్చు
విదారిగంధ. స. ముయ్యాకుపొన్నచెట్టు
విదారితము. స. బద్దలు చేయఁబడినది
విదాహము. స. మిక్కిలి దప్పిక, కాలుట
విదిక్కు. స. రెండుదిక్కులనడుము, మూల
విదితము. స. తెలియఁ బడినది, అంగీకరింపఁ బడినది
విదితుఁడు. స. తెలియఁబడినవాఁడు, ప్రసిద్ధుఁడు
విదియ. త. పక్షమందు రెండవతిథి
విదిలింపులు. దే. చీవాట్లు
విదీర్ణము. స. చీల్పఁ బడినది
విదుఁడు. స. పండితుఁడు, తెలిసినవాఁడు
విదురము. స. తెలివిగలది
విదురు. దే. విదులు
విదురుఁడు. స. ధృతరాష్ట్రుని తమ్ముఁడు, తెలిసినవాఁడు
విదురుచు / విదుర్చు } దే. విదురఁ జేయు, విదిలించు
విదురుపు / విదుర్పు } దే. విదురుచుట

విదులము / విధులము } స. ప్రబ్బచెట్టు

విదులు. దే. రాలు

విదులుచేయు / విదుల్చు } దే. విదులఁజేయు

విదులుపు / విదుల్పు } దే. విదులుచేట

విదువు. స. ఏనుఁగుకుంభస్థలమధ్యము

విదుషి. స. విద్వాంసురాలు

విదూరము. స. వైడూర్యమణిపుట్టెడు దేశవిశేషము

విదూషకుఁడు. స. శృంగారనాయక సచివులలోనొకఁడు, పరులనుదూఱువాఁడు, హాస్యగాఁడు

విదూషణము. స. చెడఁగొట్టుట, నింద

విదూషితము. స. ముఱికిగలది, వికారమైనది

విదేశము. స. అన్యదేశము

విదేశి / విదేశీయుఁడు } స. అన్యదేశస్థుఁడు

విదేహము. స. దేశవిశేషము, దేహములేనిది

విద్దె. త. విద్య, చదువు, విద్దియ

విద్దెము / విద్దియము } త. బాలక్రీడావిశేషము, శిశువులులేచి నిలువనేర్చుట

విద్య. స. చదువు, జ్ఞానము

విద్యమానము. స. ఉనికి, వర్తమానము

విద్యాకరుఁడు. స. పండితుఁడు

విద్యాకోశగృహము. స. పుస్తకములుంచే గృహము

విద్యాధరుఁడు. స. దేవయోనివిశేషము

విద్యామందిరము. స. పాఠశాల

విద్యార్థి. స. చేదువు కోరువాఁడు, చేదువువాఁడు [వరి

విద్యావంతుఁడు. స. విద్యగలవాఁడు, చేదు

విద్యుత్తు. స. మెఱుపు, సంధ్య, మెఱుఁగులేనిది

విద్యోతము. స. ప్రకాశము

విద్యోతించు. స. ప్రకాశించు

విద్రధి. స. కడుపులోనిబల్ల

విద్రవము. స. యుద్ధమువలనఁ బాఱిపోవుట, నింద, కాఱుట, బుద్ధి

విద్రాణము. స. మేలుకొలుపఁబడినది

విద్రావణము. స. పాఱిపోవునట్లుచేయుట, నీరుగా కరఁగించుట

విద్రావము. స. యుద్ధమువలనఁ బాఱుట

విద్రావితుఁడు. స. యుద్ధమువలనఁ బాఱిపోయినవాఁడు

విద్రుచు. దే. విదురుచు

విద్రుతము. స. కరఁగఁబడినది

విద్రుమము. స. పగడము, పగడపుఁజెట్టు, చిగురు

విద్రుమలత. స. గువ్వగుత్తికచెట్టు

విద్వాంసుఁడు. స. చదువరి, ఎఱుకగలవాఁడు

విద్విషుఁడు. స. శత్రువు

విద్వేషణము / విద్వేషము } స. విరోధము

విద్వేషణి. స. కోపముగలయాఁడుది

విద్వేషణుఁడు. స. విరోధి

విద్వేషి. స. విరోధి

విద్వేషించు. స. విరోధించు

విద్వేష్ట. స. విరోధి

విధ. స. సమృద్ధి, విధము [కబళము

విధము. స. ప్రకారము, విధి, జీతము, గజ

విధవ. స. పెనిమిటిలేనిది

విధవనము. స. కదుపుట, కంపము

విధాత / విధాతృఁడు } స. బ్రహ్మ, మన్మథుఁడు

విధానకము. స. బాధ

విధానము. స. చేయుట, ఆజ్ఞ, పూజ, గజ కబళము, ఉపాయము, ధనము, సృష్టి, విధము, లాభము, భాగ్యము, బాధ
విధాయకము. స. చేయవలసినది, ఏర్పాటు చేయునది
విధాయకుఁడు } స. విధించు వాఁడు,
విధాయి } కావలసినవాఁడు
విధి. స బ్రహ్మ, చేయుట, కాలము, భాగ్యము, ఏర్పాటు, పని, విధము, ఆధారము, ఆజ్ఞ, నిబంధనము. మతవిషయకమగు కర్మ, ప్రవర్తన, స్థితి, ఏర్పాటు, సృష్టికర్త, దురదృష్టము [బలిమి
విధికరుఁడు. స. భృత్యుఁడు
విధిత్స. స. చేయనిచ్ఛ [బడినది
విధిదృష్టము. స. శాస్త్రమందు నిర్ణయింపఁ
విధియోగము.స. దురదృష్టముయొక్కబలిమి
విధివియోగము స. భాగ్యముయొక్కయెడ బాటు, అదృష్టహీనత
విధించే. స. ఏర్పాటుచేయు, ఆజ్ఞాపించే
విధుంతుదుఁడు స. రాహువు [బడినది
విధుతము. స. కదలింపఁబడినది, విడువఁ
విధుర. స. చేక్కెరకలిపిన పెరుఁగు
విధురము. స. ఎడఁబాటు, వైకల్యము, ఎడఁబాటునొందినది
విధురుఁడు. స. భార్యచేచ్చినవాఁడు
విధువనము. స. కదలించుట
విధువు. స. చంద్రుఁడు, విష్ణువు
విధూతము.స.కదలింపఁబడినది,విడువఁబడినది
విధూతి } స. కదలించుట
విధూననము }

విధేయజ్ఞుఁడు. స. తనవిధాయకకృత్యమును ఎఱుఁగువాఁడు
విధేయుఁడు. స. వినయముగలవాఁడు
విద్ధకర్ణి. స. చిఱుబొద్దిచెట్టు
విద్ధకర్ణుఁడు. స కుట్టఁబడినచెవులు గలవాఁడు
విద్ధము. స. తొలువఁబడినది, త్రోయఁబడినది, బాధింపఁ బడినది
విధ్యుక్తము. స. యథావిధియైనది
విధ్వంసము.స.మిక్కిలి ధ్వంసము, నాశనము
వినత. స. గరుత్మంతునితల్లి, వంపుపెట్టె, వంకరైనది, వంగినది, గురుశిక్షితమైనది
వినతి. స. వినయము, నమస్కారము
వినతుఁడు. స. నమ్రుఁడు, వంగినవాఁడు
వినని వాఁడు. దే. చెవిటివాఁడు, బధిరుఁడు
వినమితము. స. మిక్కిలి వంగినది
వినమ్రము స తగరము, మిక్కిలి వంగినది
వినయము. స. వినమ్రత, గురుశిక్ష
వినాడి } స. విగడియ
వినాడిక }
వినాభావము. స. వేఱు
వినాయకుఁడు. స. విఘ్నేశ్వరుఁడు, బుద్ధదేవుఁడు, గరుత్మంతుఁడు, గురువు
వినాశము స. మిక్కిలినాశము
వినిందించే. స. మిక్కిలి నిందించే
వినికి. దే. వినుట, ఆకర్ణనము, ప్రసిద్ధి
వినికిడి. దే. వినికి
వినిద్రాణము. స. హెచ్చరికతో నున్నది
వినిపించే. దే. వినునట్లు చేయు, చేదివి తెలియఁ జేయు, వినవచ్చే
వినిమయము. స. వస్తువులమాఱుపు, కుదువ

వినియుక్తము. స. వినియోగింపఁ బడినది

వినియోగము. స. ఉపయోగము, ఏర్పాటు

వినియోగించు. స. ఉపయోగపఱచు

వినిర్గతము. స. బయలువెడలినది

వినిర్ముక్తము. స. విడువఁ బడినది

వినివర్తనము. స. ఇంటికి మరలుట

వినివారణము. స. నివారణము, అడ్డంకి

వినివేదితము. స. నైవేద్యముచేయఁబడినది

వినిశ్వాసము స. నిట్టూరుపు

వినిష్క్రాంతము. స. బయలు వెడలినది

వినిష్ఠ్యూతము. స. వినిర్గతమైనది, ఉమ్మి వేయఁ బడినది

వినీతము. స. చక్కఁగా మోసెడి గుఱ్ఱము

వినీతుఁడు. స. వర్తకుఁడు, జితేంద్రియుఁడు, వినయముగలవాఁడు, గురువుచేతశిక్షింపబడినవాఁడు, గురువుచేత శిక్షింపఁబడని [వాఁడు

వినీలము. స. నల్లనిది

విను. దే. ఆకర్ణించు, ఆకాశము

వినుకలి. దే. వినికి, ఆకర్ణనము

వినుకలికంటి. దే. పాము, చక్షుశ్శ్రవము

వినుకెంపు. దే. సూర్యుఁడు, ద్యుమణి

వినుచు. దే. వినవచ్చు, వినఁజేయు, వినిపించు, వినఁబడు

వినుచూలి
విన్నుచూలి } దే. వాయువు

వినుద్రిమ్మరి. దే. ఖచరుఁడు, ఆకాశమున [తిరుగువాఁడు

వినుప్రోలు. దే. స్వర్గము

వినుమ్రాను. దే, కల్పవృక్షము

వినువలను
విన్వలను } దే. స్వర్గము

వినువాఁక. దే. గంగ, స్వర్ణది

వినుసిగదేవర. దే. శివుఁడు

వినూతనము
వినూత్నము } స. క్రొత్తది

వినోదము. స. క్రీడాదులచేత ప్రొద్దుపుచ్చుట, వేడుక, క్రీడ [క్రీడించు

వినోదించు. స. క్రీడాదులచేత ప్రొద్దుపుచ్చు,

వినోది. స. ఉల్లాసముగలవాఁడు

విన్కలి. దే. వినుకలి

విన్కి. దే. వినికి

విన్న. త. వివర్ణమైనది, భిన్నమైనది

విన్నఁదనము. త. ఖిన్నత

విన్నఁబడు. త. వివర్ణమగు, చిన్నపోవు

విన్నఁబాటు. త. విన్నఁబడుట, వైవర్ణ్యము

విన్నఁబోవు. దే. వివర్ణమగు

విన్నన. త. వైవర్ణ్యము, ఖిన్నత, న్యూనత

విన్ననువు. త. నేర్పు, విధము

విన్నపత్త్రిక. దే. విజ్ఞాపనపత్త్రిక

విన్నపము. త. మనవి, విజ్ఞాపనము

విన్నపము. స. పొందఁ బడినది, తెలియఁ బడినది, విచారింపఁబడినది

విన్నము. స. ఎఱుఁగఁ బడినది, పొందఁబడినది, ఉంచఁబడినది

విన్నవించు. త. మనవిచేయు, విజ్ఞాపించు

విన్నాణము. త. నేర్పు, మల్లబంధము, ఒప్పిదము, ఒప్పిదమైనది

విన్నాణి. త సన్యాసి, నేర్పరి

విన్ను. దే. ఆకాశము

విన్యసించు. స. ఉంచు

విన్యస్తము. స. ఉంచఁ బడినది, న్యస్తము

విన్యాసము. స. ఉనుచుట, న్యాసము, రచన

విపంచి / విపంచిక } స. వీణ, క్రీడ

విపక్వము. స. పరిపక్వము కానిది, చక్కఁగా పక్వమైనది, ఉడికినది

విపక్షుఁడు. స. శత్రువు, పక్షములేనివాఁడు

విపణము. స. అమ్మకము

విపణి. స. అంగడి, అంగడివీథి, అంగడి యందుండు అమ్ముడుసరకు, వర్తకుఁడు

విపతి. స. విధవ

విపత్తి. స. విపత్తు, యాతన

విపత్తు. స. ఆపద, ఇడుమ

విపథము. స. చెడుత్రోవ

విపన్నము. స. పాము, విపత్తు నొందినది

విపరీత. స. విరుద్ధమగుభార్య, వ్యతిరేక స్వభావము గలస్త్రీ

విపరీతము. స. వ్యత్యస్తము

విపర్యయము. స. వ్యత్యాసము

విపర్యస్తము. స. విపర్యాసము నొందినది

విపర్యాసము. స విపర్యయము

విపశ్చితుఁడు. స. పండితుఁడు

విపాకము. స. పాకము, దుష్పాకము, పరిపాకము, పాకముచెడినది, పరిణామము, భాగ్యము

విపాటనము. స బద్దలుచేయుట

విపాదిక. స. పాదస్ఫోటము, కుష్ఠవిశేషము

విపాశ. స. నదీవిశేషము, విడిచిపోయిన పాశములు గలది

విపినము. స. అడవి

విపుంసి. స. మగవానివంటి యాఁడుది

విపుల. స. నేల, విరివియైనది

విప్పు. దే. విడుచేట, విరియుట, వైశాల్యము, బాహుళ్యము. విడఁదీయు, కథను విప్పు

విప్రకారము. స. తిరస్కారము, అపకారము

విప్రకృతి. స. హాని, అవమానము

విప్రకృతుఁడు. స. తిరస్కరింపఁబడినవాఁడు, అపకారము చేయఁబడినవాఁడు

విప్రకృష్టము. స. దూరము

విప్రతికారము. స. మాఱుసేత, ఎదిరింపు

విప్రతిపత్తి. స. కలఁత, విరోధము

విప్రతీపము. స. మిక్కిలి ప్రతికూలము

విప్రతీసారము. స. పశ్చాత్తాపము, కోపము, అకృత్యము

విప్రయాణము. స. యుద్ధమునఁ బాఱిపోవుట, పలాయనము

విప్రయోగము / విప్రలంభము } స. స్త్రీపురుషుల యెడఁబాటు

విప్రలంభము. స. మిక్కిలి వంచనము

విప్రలబ్ధ. స. వంచింపఁ బడినది, సంకేతస్థలమునందు ప్రియుని గానక మోసపోయి వ్యాకులతఁ బొందునట్టి నాయిక

విప్రలాపము. స. పరస్పర విరుద్ధమైనమాట, అపార్థమైనమాట

విప్రవినోదులు. స హస్తలాఘవము చేసి బ్రాహ్మణులను యాచించునొక తెగవారు

విప్రశ్నిక. స. సోదె చెప్పునది

విప్రావమన్యకుఁడు. స. బ్రాహ్మణులను తిరస్కారబుద్ధితోఁ జూచువాఁడు

విప్రియము. స. అసహ్యమైనది

విప్రుఁడు. స. బ్రాహ్మణుఁడు

విప్రుషము. స. నీటిబొట్టు

విప్లవము. స. కొల్ల మొదలగుదేశోపద్రవము
విఫలము. స. నిష్ఫలము, నిరర్థకము
విబంధము. స. మలమూత్రబంధనరోగము
విబుధుఁడు. స. పండితుఁడు, వేలుపు, చంద్రుఁడు
విబూది. త. బూది, భస్మము
విభ. స. తేజస్సు
విభక్తము. స. విభాగింపఁబడినది
విభక్తి. స. విభాగము, ప్రథమాది
విభక్తుఁడు. స. వేఱుపడ్డవాఁడు
విభజనము. స. విభజించుట, విభాగము
విభజించు. స. విభాగించు, పంచు
విభవ. స. ఒకసంవత్సరము
విభవము. స. సంపద, ధనము గొప్పతనము,
విభాకరుఁడు. స. సూర్యుఁడు, అగ్ని
విభాగపత్రిక. స. పంచుకొని వ్రాసికొన్న కాగితము
విభాగము. స. పాలు, పంపకము
విభాగించు. స. భాగించు, పంచు
విభాజకము. స. విభజించునది, భాగహారమునందు భాగించు సంఖ్య
విభాజితము.స. విభజింపఁబడినది, భాగహారమునందు భాగింపఁగా నేర్పడినసంఖ్య
విభాజ్యము. స. విభజింపఁదగినది, భాగహారమునందు భాగింపఁబడు సంఖ్య
విభాతము స. వేకువ
విభావన. స. ఒకయర్థాలంకారము
విభావము. స. రసోత్పాదనకారణము, కామోద్దీపనము, పరిచయము
విభావరి. స. రేయి, పసుపు, కుంటెనకత్తె
విభావసుఁడు. స. సూర్యుఁడు, అగ్ని
విభాష. స. సూత్రమునకు వైకల్పికవృత్తి
విభీతకము. స. తాండ్రచెట్టు
విభీషణము. స. కిక్కసకసవు, మిక్కిలి భయంకరమైనది
విభీషణుఁడు. స. రావణునితమ్ముఁడు
విభుఁడు స. ప్రభువు, సర్వవ్యాపకుఁడు, బ్రహ్మ, శివుఁడు, పెనిమిటి
విభూతి. స.తిర్యక్పుండ్రధారులు ధరించెడు భస్మము, ఒక యైశ్వర్యము
విభూషణము. స. ఆభరణము
విభేదము. స. విచ్ఛేదము, పృథక్త్వము, వైపరీత్యము, శత్రుత్వము
విభ్రమ. స. ముసలితనము
విభ్రమము. స. భ్రాంతి, విలాసము, శృంగారము
విభ్రాంతి. స. భ్రమము, ఆతురము
విభ్రాజితము. స. ప్రకాశితము
విభ్రాట్టు. స. భూషణాదులచేత ప్రకాశించువాఁడు
విమతుఁడు. స. శత్రువు, విరుద్ధమైన మతము గలవాఁడు
విమనుఁడు. స. అంతర్మనుఁడు
విమయము. స. మార్పు
విమర్దనము. స. చందనములోనగువాని పూయుట, కస్తూరి లోనగువాని నూఱుట
విమర్శనము. స. పరామర్శనము
విమర్శము. స. ఒకనాటకసంధి
విమర్శించు. స. పరామర్శనముచేయు
విమర్షము. స. తలంపు, ఆలోచన, సహింపలేమి
విమలము. స. నిర్మలమైనది
విమలిమ. స. స్వచ్ఛత
విమస్తకితుఁడు. స. తలకొట్టఁబడినవాఁడు

విమాంసము. స. కుక్క మొదలగువాని అశుచిమాంసము
విమాత. స. సవతితల్లి
విమాతృజుఁడు. స. సవతి తల్లికొడుకు
విమానన. స. అగౌరవము
విమానము. స. అంతరిక్షమునందు దేవతలు ఎక్కి సంచరించెడు రథము, చక్రవర్తి యొక్క సౌధము, వాహనము, గుఱ్ఱము, పడవ, దేవళమునందలి గర్భగుడిమీఁది గోపురము, అవమానము
విమార్గగ. స. వ్యభిచారిణి
విమార్గము. స. అమార్గము
విముక్తము. స. మిక్కిలి విడువఁ బడినది
విముక్తి. స. మోక్షము, మిక్కిలి విడుపు
విముఖుఁడు. స. పరాఙ్ముఖుఁడు
విమోచనము. స. మిక్కిలి విడుపు
విమోచితము. స. విడిపింపఁబడినది
విమోహము. స. మిక్కిలి మోహము
విమోహించు. స. మిక్కిలి మోహించు
విమోహితుఁడు. స. మిక్కిలి మోహించిన వాఁడు
వియచ్చరుఁడు. స. ఖచరుఁడు
వియత్తు. స. ఆకాశము
వియద్గంగ. స. ఆకాశగంగ
వియమము, వియామము } స. హింసాదుల వలన నుడుగుట, బాధ
వియాతము. స. సిగ్గులేనిది, విడిచి పెట్టఁబడినది
వియాతుఁడు. స. దిట్టతనము గలవాఁడు
వియుక్తము. స. వియోగముగలది
వియుక్తుఁడు. స. వియోగి, వేఱు చేయఁబడినవాఁడు

వియోగము. స. ఎడఁబాటు, విరహము
వియోగిని. స. మగనినెడఁ బాసియున్న స్త్రీ
వియ్యంకుఁడు. దే. వియ్యమందినవాఁడు
వియ్యంకురాలు. దే. వియ్యమందినది
వియ్యపురాలు, వియ్యపుసాని } దే. వియ్యంకురాలు
వియ్యమందు. దే. సంబంధము చేయు
వియ్యము. దే. వైవాహిక సంబంధము, వియ్యంకుఁడు
విరక్తి. స. రాగములేమి, విరాగము
విరక్తుఁడు.స. విరక్తిగలవాఁడు,అనురాగము లేనివాఁడు
విరచించు. స. విశేషముగా రచించు
విరచితము. స. విశేషముగా రచింపఁ బడినది
విరజ. స.వైకుంఠమునందుండునొకానొకనది
విరజస్క. స. ముట్టుడిగిన స్త్రీ
విరజస్తమసుఁడు. స. రజస్తమోగుణములు లేనివాఁడు, సాత్త్వికుఁడు
విరజాజి, విరజాది } దే. నవమాలికావృక్షము
విరటుఁడు. త. విరాటరాజు
విరతము. స. మిక్కిలి విరతిఁబొందినది
విరతి. స. విశ్రాంతి, విరామము
విరతుఁడు. స. చాలించుకొన్నవాఁడు
విరమించు. స. విశ్రాంతిఁ బొందు, ఉడుగు
విరవాజి, విరవాది } దే. నవమాలికావృక్షము
విరవాయు. దే. వ్రీలు, పాయలగు
విరవాఱు. దే. చెదరిపాఱిపోవు
విరవిర. దే. విరియుటయందగుధ్వన్యనుకరణము
విరవిర త. విలవిల

విరవిరవాఱు } దే. విలవిలవోవు
విరవిరవోవు }

విరసము. స. రసములేనిది, విరుద్ధరసము గలది, స్నేహవైషమ్యము, కలహము

విరసించు స. విరసత్వము నొందు, ద్వేషించు

విరహము. స. ఎడఁబాటు, వియోగము

విరహి స విరహము గలవాఁడు

విరహిణి. స. విరహముగలది

విరహితము. స విడువఁ బడినది, లేనిది

విరహోత్కంఠిత. స. విరహముచేత వేదనఁ బడెడినాయిక

విరళి. స. నల్లయుప్పిచెట్టు

విరళము. దే. ఒకవిధమైనపన్ను

విరళము. స పెరుఁగు, ఎడమైనది, వదులై నది, సున్నితమైనది, అరుదైనది, చిన్నది

విరళి. త. విశాలము

విరాగుఁడు. స. విషయేచ్ఛారహితుఁడు

విరాజమానము. స. మిక్కిలి ప్రకాశించు చున్నది

విరాజితము. స మిక్కిలి ప్రకాశితము

విరాట్టు స. ఆదిదేవుఁడు, పరబ్రహ్మ, గరుత్మంతుఁడు

విరామము. స. విశ్రాంతి, ఊఁదుకువ

విరాలము. స. వలపుఁ బుట్టించునది

విరావము స. మ్రోఁత, ధ్వని

విరాళము. స. ఒకవిధమైనపన్ను, చేంఁదా

విరాళము. త. తలఁపు

విరాళి. త. వలపు, భక్తి

విరి. దే పుష్పము, వికసించినది, పీడినది, తొలఁగినది

విరించనుఁడు. స. బ్రహ్మ

విరించము. స. దినముయొక్కపదవభాగము

విరించి. స. బ్రహ్మ, విష్ణువు, శివుఁడు

విరించుఁడు. స. బ్రహ్మ

విరిఁబోఁడి. దే. పుష్పమువలె మనోజ్ఞురాలైనది, స్త్రీ

విరిగి. దే. శ్లేష్మాతకవృక్షము

విరిదట్టు. దే. ఎడఁబాటునొందినది

విరిపోటు. దే. భేదము

విరిపోటుసేయు. దే. భేదించు

విరియఁ బడు. దే. విరియు, పీఁడు

విరియఁబాఱు. దే. వికసించు, పీడు, వ్యాపించు, పగులు

విరియఁబోయు. దే.తలవెండ్రుకలనువ్రేలాడ విడుచు

విరియు. దే.వికసించు, పగులు, పీఁడు,చెదరు, తొలఁగు, ఉప్పొంగు, వ్యాపించు

విరివాయు. దే. పాయపడు, చీలు

విరివి } దే. విస్మృతి, విస్మృతము
విరివిడి }

విరివిలుకాఁడు. దే మన్మథుఁడు, పుష్పధన్వుఁడు

విరుద్ధము. స. విరోధము గలది

విరూపము. స. విరుద్ధ రూపముగలది, వంకరైనది, చెసి

విరూపాక్షుఁడు. స. శివుఁడు, చేసికంటి

విరేకము. స. భేదిమందు

విరేచకము. స. భేదిని కలుగఁ జేయునది

విరేచనము. స. పాసనము, గొలుగుచెట్టు

విరోకము స. బిలము, రంధ్రము

విరోచనుఁడు. స సూర్యుఁడు, చంద్రుఁడు, అగ్ని, ప్రహ్లాదునికొడుకు

విరోధనము. స. విరోధించుట, పగగొనుట

విరోధము. స. పగ, మాఱు, అడ్డంకి, ఎడఁబాటు
విరోధి. స. పగవాఁడు, సంవత్సరము
విరోధించే. స. ద్వేషించే, పగగొను
విరోధికృత్తు. స. ఒక సంవత్సరము
విఱపనకొయ్య. దే. మొండివాఁడు
విఱిగి. దే. పగుళ్లువాసిన నేల
విఱిచికట్టు. దే. చేతులను వెనుకకు మరలించి కట్టు
విఱిచికట్లు. దే. చేతులను వెనుకకు మరలించి కట్టుట
విఱివి దే. విస్మృతి, విస్మృతము
విఱుగఁబడు. దే. గర్వించే, ఓడు
విఱుగఁబాటు. దే. గర్వించేట, ఓడుట
విఱుగడ. దే. విరామము, ఉడుకువ
విఱుగు, విర్గు } దే. తునియు, ఓడు, పాకము చెడు
విఱుగుఁడు. దే. విఱిగినవస్తువు, విఱుపైనది
విఱిచే. దే. విఱుగఁ జేయు
విఱుపు. దే. విఱుచేట, విఱుగుడు, ఆక్షేపణము, అడ్డము
విఱ్ఱవీఁగు. దే. మిక్కిలి నిక్కు
విలంఘించే. స. లంఘించే
విలంబము, విలంబనము } స. జాగు, ప్రేలుట
విలంబితము. స. నృత్తగీతవాద్యములయందు చౌకపుకాలము, జాగుగలది, ప్రేలునది
విలంభము. స. త్యాగము
విలక్షణత స. భేదము
విలక్షణము. స. కారణము లేని యునికి, వేఱైనది, విశేషమైన లక్షణము గలది, యోగ్యము, సుందరము, మంచి లక్షణములు లేని, అసామాన్యమైనది, చెడులక్షణములు గలది, చూచేట, పనికిమాలిన స్థితి, భేదము
విలక్షుఁడు. స. అభిన్నుఁడు, ఉత్కృష్టుఁడు
విలక్షము. స. ఆశ్చర్యముగలది. సిగ్గుపడినది
విలక్షుఁడు. స. వెఱఁగుపడ్డవాఁడు, సిగ్గుపడ్డవాఁడు
విలగ్నము. స. నడుము, చేక్కాగా తగిలినది
విలపనము. స. విలాపము
విలపించే. స. దుఃఖించే
విలయము. స. ప్రళయము
విలవిల. దే. తన్నుకొనుటయందగు ధ్వన్యనుకరణము
విలవిల. త. విహ్వలత
విలవిలపోవు. దే. విహ్వలతఁ జెందు
విలవిలలాడించే. దే. గిజగిజలాడించే
విలసనము. స. క్రీడ, ప్రకాశము
విలసితము. స. క్రీడితము, ప్రకాశితము
విలసిల్లు. స. ప్రకాశించు, ఒప్పు
విలాతి. దే. దేశము
విలాపము. స. దుఃఖముతోడిమాట
విలాపించే స. విలపించే
విలాసము. దే. జాబుమీఁద వ్రాసెడు చిరునామా
విలాసము. స. క్రీడ, స్త్రీల శృంగారచేష్టావిశేషము
విలాసి. స. మన్మథుఁడు, చంద్రుఁడు, విలాసవంతుఁడు
విలాసిని. స. విలాసవతియైన ఆఁడుది, స్త్రీ, వేశ్య
విలీనము. స. కరఁగినది
విలు. దే. విల్లు
విలుకాఁడు, విల్కాఁడు } దే. విల్లుపూనినవాఁడు

విలుచు / విల్చు } దే. వెలయిచ్చి కొను, అమ్ము
విలుదాలుపు / విలుదాల్పు } దే. విల్లుదాల్చినవాఁడు, ధనుర్ధరుఁడు
విలుప్తము. స. మఱచిపోయినది, లోపము చేయఁబడినది
విలువ / విల్వ } దే. వెల
విలువాఁడు. దే. విలుకాఁడు
విలువకాఁడు / విల్వకాఁడు } దే. వెల యిచ్చి కొను వాఁడు
విలుళితము. స. చలించునది
విలేపనము. స. చందనాదులపూఁత, చందనము
విలేపి. స. కాఁపుడుగంజి, వెలవ
విలోకనము. స. చూచుట, కనిపెట్టుట, దృష్టి
విలోకించు. స. చూచు, ఆలోకించు
విలోచనము. స. కన్ను
విలోమజాతుఁడు స. తండ్రికంటె హెచ్చు కులముగల తల్లికిఁ బుట్టినవాఁడు
విలోమము స. కుక్క. పాము, అవరోహణక్రమముగలది, క్రమమునకుఁదలక్రిందు
విలోముఁడు. స. వరుణుఁడు
విలోలము. స. దొర్లునది, కదలునది
విల్లు. దే. ధనువు
వివక్ష. స. చెప్పనిచ్ఛ, కోరిక, అర్థము, ఉద్దేశము, పని
వివక్ష. దే. భేదము
వివక్షించు. దే. వ్యత్యాసమును కనుఁగొను
వివక్షించు. స. చెప్పనిచ్ఛించు
వివక్షితము. స. చెప్పనిచ్ఛించినది, ఉద్దేశింపఁబడినది, ఉద్దేశము, అర్థము
వివక్షువు. స. చెప్పనిచ్ఛించువాఁడు
వివత్స. స. దూడలేనియావు
వివధము. స. కావడి, త్రోవ, బరువు
వివరణము. స. వ్యాఖ్యానము
వివరము. త. వివరణము
వివరము. స. రంధ్రము, దూషణము
వివరించు. త. వక్కాణించు, విచారించు, విస్తరించి చెప్పు, ఆలస్యముచేయు
వివర్ణుఁడు. స. వెల్లఁబాఱినవాఁడు, అధముఁడు, మూర్ఖుఁడు
వివర్తనము. స. చుట్టివచ్చుట, తిరిగివచ్చుట, నృత్యము, సమూహము, మార్పు, మాఱినస్థితి, నిజముకాని రూపము, తిరుగుట, దొర్లుట
వివర్ధనము. స. విశేషవర్ధనము, అభివృద్ధి
వివశత. స. పరవశత్వము
వివశుఁడు. స. మరణకాలము సమీపించుట చేత కలఁత నొందిన బుద్ధిగలవాఁడు, స్వవశముగాని బుద్ధిగలవాఁడు
వివస్వంతుఁడు. స. సూర్యుఁడు, వేలుపు
వివాకుఁడు. స. న్యాయాధికారి
వివాదము. స. తగవు, వాక్కలహము
వివాహమగు. స. పెండ్లాడు
వివాహము స. పెండ్లి
వివిక్త. స. భర్తయొల్లని స్త్రీ
వివిక్తము. స. ఏకాంతము, విభిన్నము, పవిత్రము, వివేకముగలది
వివిధము. స. అనేకవిధములుగలది
వివీతము. స. పశువులు మేయుకంచె
వివృతము. స. తెఱవఁబడినది, వికసించినది

వివేకము. స. దేహాత్మాదివిభేదజ్ఞానము, విభేదము, విచారము, తెలివి
వివేకి. స. విచారణచేయువాఁడు, వివేకము గలవాఁడు
వివేకించు. స. విచారించు
వివేచన / వివేచనము } స. వివేకించుట
వివేచనీయము. స. వివేకింపఁ దగినది
వివేచించు. స. వివెచనచేయు, వివేకించు
విప్వచ్ఛేము. త. బీభత్సరసము
విప్వచ్ఛోఁడు. త. అర్జునుఁడు
విశంకటము. స. విరివిగలది, గొప్పది
విశంకితము. స. భీతిల్లినది
విశకలితము. స. వికలీకృతము, తాఱుమాఱైనది
విశదము. స. తెల్లనిది, స్పష్టమైనది
విశదీకరించు. స. స్పష్టముచేయు
విశయము. స. వాసస్థానము, సందేహము
విశరఘాతము. స. చంపుట, వధము
విశల్య. స. తిప్పతీఁగ, తెల్లతెగడచెట్టు, దంతిచెట్టు, శల్యములేనిది
విశల్యకరణి. స. చచ్చినవానిని బ్రదికించునట్టి ఓషధివిశేషము, సంజీవి
విశల్యము. స. ఎముకలేనిది, ముల్లులేనిది, బాధలేనిది
విశల్యుఁడు. స నిర్గతశూలుఁడు, బాధలేకుండ చేయఁబడినవాఁడు
విశసనము. స. చంపుట, కత్తి
విశసించు. స. చంపు
విశాఖ. స. ఒకనక్షత్రము, కాఁకరమొక్క
విశాఖము. స. విలుకాఁడు రెండుకాళ్ల నడుమ జేనెఁ డెడముగలుగ నిలుచుట, నూఁలు వడికెడుకదురు, శాఖలులేనిది
విశాఖుఁడు. స. కుమారస్వామి
విశాయము. స. కావలివారు పర్యాయక్రమమున పరుండుట, పర్యాయము
విశారదుఁడు. స. విద్వాంసుఁడు, నేర్పరి
విశాల. స. పెద్దపాఁపరచెట్టు, ఉజ్జయిని
విశాలత. స. వెడల్పు
విశాలత్వక్కు. స. ఏడాకులరఁటిచెట్టు
విశాలము. స. విరివియైనది
విశాలాక్షి. స. పార్వతి, విశాలములైన కన్నులుగలస్త్రీ
విశిఖ. స. రాజమార్గము, పాఱ
విశిఖము. స బాణము, శిఖలేనిది
విశిరస్కుఁడు. స తలనఱకఁబడినవాఁడు
విశిష్టత. స శ్రేష్ఠత
విశిష్టము. స. కూడుకొన్నది, మిక్కిలి శిష్టమైనది
విశీర్ణము. స. వదలినది, శుష్కించినది, శిథిలమైనది
విశీలము. స. దుర్మార్గము
విశుఁడు. స. కోమటి, మనుష్యుఁడు
విశుద్ధము. స. నిర్మలమైనది
విశృంఖలము. స. అడ్డులేనిది
విశేషకము స. నొసటిబొట్టు, విశేషింపఁజేయునది
విశేషణము. స. గుణవాచకశబ్దము
విశేషము. స. అతిశయము, భేదము, అవయవము, వింతరూపము, నొసటిబొట్టు, వృత్తాంతము
విశేషించి. స. విశేషముగ, మిక్కిలి
విశేషించు. స. అతిశయించు
విశేష్యము స వస్తువాచకశబ్దము, నామవాచకము
విశోకము. స. దుఃఖములేనిది, అశోకవృక్షము

విశ్రమము. స పద్యవిరామము, ఊరట
విశ్రమించు. స. ఊరడిల్లు, అలయికతీర్చుకొను
విశ్రాంతము. స. ఊరడిల్లినది
విశ్రాంతి. స. పద్యవిరామము, ఊరట
విశ్రాణనము. స. ఈవి, త్యాగము
విశ్రామము. స. విశ్రమము
విశ్రావము. స. మిక్కిలిప్రసిద్ధి, ప్రఖ్యాతి
విశ్రుతము. స. మిక్కిలిప్రసిద్ధి కెక్కినది, ప్రవహించినది
విశ్రుతి. స. ప్రసిద్ధి ప్రవాహము
విశ్రుతుఁడు. స. ప్రసిద్ధి కెక్కినవాఁడు, తెలియఁ బడినవాఁడు
విశ్లథము. స. వీడిపోయినది
విశ్లేషము. స ఎడఁబాటు ఒడఁగూడమి
విశ్వ. స. భూమి, అతివస
విశ్వంభర. స. భూమి
విశ్వంభరుఁడు. స. విష్ణువు, ఇంద్రుఁడు
విశ్వకద్రువు స. వేఁటకుక్క, ధ్వని, దుర్జనుఁడు
విశ్వకర్మ } స. దేవశిల్పి, సూర్యుఁడు
విశ్వకర్ముఁడు
విశ్వకేతువు. స. అనిరుద్ధుఁడు
విశ్వగంధ. స భూమి
విశ్వగంధము. స. నీరుల్లి
విశ్వజనీనము. స. సర్వజనులకు హితమైనది
విశ్వతోముఖము. స. బ్రహ్మము, అంతట వ్యాపించునది
విశ్వనాథుఁడు.స. కాశీక్షేత్రమునందు నివసించియుండుశివుఁడు
విశ్వభేషజము. స. సొంటి
విశ్వము. స. సొంటి, లోకము, సమస్తము
విశ్వరూపుఁడు. స. విష్ణువు, అన్నిరూపములు గలుగు నుండువాఁడు
విశ్వసనీయము. స. విశ్వసింపఁ దగినది
విశ్వసించు. స. నమ్ము
విశ్వసితము. స విశ్వసింపఁబడినది
విశ్వసృజుఁడు. స. బ్రహ్మ
విశ్వస్త. స. విధవ, విశ్వసింపఁ బడినది
విశ్వస్తము. స. నమ్మఁ దగినది
విశ్వాత్మ. స. బ్రహ్మ
విశ్వామిత్రము. స. కల్పితము, మోసము
విశ్వామిత్రుఁడు. స. ఒకఋషి
విశ్వావసు. స. ఒకసంవత్సరము
విశ్వాసము. స. నమ్మకము, ప్రేమ
విశ్వాసి. స. విశ్వాసము గలవాఁడు
విశ్వుఁడు. స. గణదేవతావిశేషము
విష. స. అతివస
విషక్రిమి. స. విషమునందు పెరిఁగినపురుగు
విషణ్ణుఁడు. స. విషాదము పొందినవాఁడు, శోకముగలవాఁడు
విషధరము స పాము, మబ్బు
విషధరుఁడు. స. శివుఁడు, విషము ధరించినవాఁడు
విషధి. స. సముద్రము
విషపుచ్ఛము స. తేలు, తులువ
విషమచ్ఛదము. స. ఏడాకులరఁటిచెట్టు
విషమము. స. సమముకానిది, బేసి, విరుద్ధము, గట్టిదైనది, అక్రమమైనది, కఠినమైనది, గ్రహించుటకు కష్టమైనది, చోరశక్యముకానిది, బాధాకరమైనది అపాయకరమైనది, చెడ్డది, అనుకూలము కానిది
విషమశరుఁడు. స. మన్మథుఁడు

విషమించే. స. విరోధించే, దోషించే

విషము. స. జలము, గరళము

శతము. స. నూఱు, వంద
శతమూలి. స. పిల్లపీఁచరమొక్క
శతవీర్య. స. తెల్లగఱిక
శతవేధి. స. పుల్లప్రబ్బచెట్టు
శతహ్రద. స. మెఱపు, వజ్రాయుధము

శతాంగము. స. రథము
శతానందము. స. విష్ణురథము
శతానందుఁడు. స. బ్రహ్మ, విష్ణువు
శతానీకుఁడు. స. ముసలివాఁడు
శతాబ్దము. స. నూఱుసంవత్సరములకాలము
శతారము. స వజ్రాయుధము
శతావధాని. స. ఏక కాలమందు నూఱంశములను గమనింపఁగలవాఁడు
శతావరి. స. పిల్లపీఁచర, శచీదేవి
శతాహ్వాయ. స. పెద్దసదాపచెట్టు
శత్రువు. స. పగవాఁడు
శని. స. శనైశ్చరుఁడు
శనివారము. స. ఒకవారము
శనైశ్చరుఁడు. స. శని, ఒకగ్రహము
శపథము } స. ఒట్టు, ప్రతిజ్ఞ, శాపము
శపనము }
శపము. స. శాపము, తిట్టు, ఒట్టు
శపించు. స తిట్టు, శాసించు
శప్తము.స.ఒట్టు పెట్టఁబడినది,నిందింపఁబడినది
శఫము. స. గుఱ్ఱము లోనగువానిగొరిసె, చెట్టువేరు
శఫరి } స. ఎగిసిపడెడు మత్స్యము
శఫరము }
శబరాలయము. స. బోయపల్లె
శబరి. స. శబరస్త్రీ, చెంచుది
శబరుఁడు. స.ఆకులుకట్టుకొనియడవియందు తిరిగెడుబోయవాఁడు, శివుఁడు
శబలము. స చిత్రవర్ణము
శబలి. స. మైలవన్నెయావు
శబ్దగ్రహము. స చెవి

శబ్దనుఁడు. స. శబ్దించువాఁడు
శబ్దపతి. స. నామమాత్రమున అధిపతిగానుండువాఁడు
శబ్దము. స. ధ్వని. వ్యాకరణశిక్షితమైనమాట
శబ్దశాస్త్రము. స. వ్యాకరణము
శబ్దించు. స. శబ్దముచేయు, మ్రోయు
శబ్దితము. స. శబ్దముచేయఁబడినది
శమంతకము. స. విష్ణుహస్తమునందలి మణి
శమథము. స. శాంతి
శమథుఁడు స. మంత్రి
శమనపురి. స. నరకము
శమనము. స. శాంతి, వధము, బాధతగ్గుట
శమనస్వస. స. యమునానది
శమని. స. రాత్రి
శమనుఁడు. స. యముఁడు
శమము. స. కామక్రోధాదులులేక యడఁగియుండుట, శాంతి
శమలము. స. పురీషము
శమి. స. జమ్మిచెట్టు, పెసలు లోనగువానిపైపొట్టు, శమముగలవాఁడు
శమించు. స. అడఁగు, శాంతించు, తగ్గు
శమితము. స. శమించినది
శమీధాన్యము. స. పెసలుమొదలైన కాయధాన్యము
శమీరము. స. నేలజమ్మిచెట్టు
శమ్య. స. యజ్ఞపాత్రవిశేషము, గసిక
శమ్యాకము. స. రేలచెట్టు, ఆరగ్వధవృక్షము
శయనము. స. శయ్య, నిద్ర, సురతము
శయనించు. స. పరుండు, పండుకొను
శయనీయము. స. శయ్య, శయనింపఁదగినది
శయము. స. చేయి, శయ్య, పాము
శయాళువు. స. కుక్క, నక్క, పెనుఁబాము, నిదురపోతు

శయించే. స. శయనించే
శయితుఁడు. స. నిదురపోతు
శయువు. స. పెనుఁబాము, తూముకాలువ
శయ్య. స. పడక, పదగుంఫనము, విధము
శరండము. స. సరడు, తొండ
శరండుఁడు. స. జోదరి
శరజన్ముఁడు. స. కుమారస్వామి, జెల్లుచూలి
శరణము. స. రక్షకము,రక్షణము,గృహము, వధము, రక్షకుఁడు
శరణాగతుఁడు. స. శరణుఁజొచ్చినవాఁడు
శరణీయుఁడు. స. శరణుఁజొరఁదగినవాఁడు, శరణ్యుఁడు
శరణు. స. రక్షకము, శరణాగతి, నమస్కారము
శరణుఁడు. స. రక్షకుఁడు
శరణుఁజొచ్చు. స. శరణాగతిని బొందు
శరణ్యుఁడు. స వాయువు, శరణుఁజొరఁదగినవాఁడు
శరత్తు } స. ఒకఋతువు, సంవత్సరము
శరద }
శరధి } స. సముద్రము, అమ్ములపొది
శరనిధి }
శరభము. స. మిాగండ్లమెకము, ఒంటెపిల్ల
శరము. స. బాణము, జెల్లు, జలము, మిాఁది పెరుఁగు
శరవణోద్భవుఁడు. స. కుమారస్వామి
శరవ్యము. స. గుఱి, లక్ష్యము
శరాగి. స. జలపక్షివిశేషము
శరారువు. స. చేంపునది, ఘాతుకము
శరావతి. స. నదీవిశేషము
శరావము. స. మూఁకుడు
శరాసనము } స. విల్లు
శరాసము }
శరీరజము. స. వ్యాధి, వలపు
శరీరజుఁడు స. కుమారుఁడు
శరీరదండము. స శరీరదండనము
శరీరము. స. దేహము, బలము,మృతశరీరము
శరీరయాత్ర. స. జీవనాధారము
శరీరవైకల్యము. స. రోగము
శరీరి. స. జంతువు, శరీరముకలవాఁడు
శర్కర. స. చెక్కెర, మొరము, మొరపనేల, పెంచిక, వ్రయ్య
శర్కరాంకము. స. తియ్యనిమ్మ
శర్కరిలము. స. మొఱపఱాళ్లుగలనేల
శర్ధనము. స. అపానవాయువువిడుచుట
శర్ధించే. స. అపానవాయువువిడుచే
శర్మ. స. బ్రాహ్మణులపట్టుపేరు
శర్మము. స. సంతోషము, బ్రాహ్మణుల పట్టుపేరు
శర్వరి. స. రాత్రి, పసుపు, ఆఁడుది
శర్వాణి. స. పార్వతి
శర్వుఁడు. స. శివుఁడు
శలకము. స. సాలెపురుగు
శలభము. స. మిడుత
శలము }
శలలము } స. ఏదుపంది, ఏదుపందిముల్లు
శలలి }
శలాక. స. గొడుగులోనగువాని కమ్మి, కొడుపు, బాణము, ఏదుపంది, ఎముక, సన్నని లోహపుకడ్డీ
శలాటువు. స. ఒకదినుసుపేరు, పండని కాయ, కాయ

శల్కము. స. ఖండము, నార, చేపమీఁది పొలుసు
శల్యకము. స. వరాహవిశేషము
శల్యము. స. ఎముక, బాణము, సలాక, విషము, మేకు, చిల్లకోల, ఏదుపంది, మంగచెట్టు, ఈఁటె, ముల్లు, గసిక, శరీరములో గ్రుచ్చుకొని బాధించుచున్న ఇతరపదార్థము, విశేషదుఃఖకారణము, ఆపద, పాపము, నింద
శల్యుఁడు. స. ఒకరాజు
శల్లకి } స. ఏదుపంది
సల్లకి }
శవము. స. జలము, పీనుఁగు
శశకము } స. కుందేలు, బోళము, లొద్దుగుచెట్టు
శశము }
శశధరుఁడు }
శశి } స. చంద్రుఁడు
శశాంకుఁడు }
శశాంకము. స. పచ్చకర్పూరము
శశాదనము. స. డేగ
శశోర్ణము. స. కుందేటిత్రుప్పటితో నేయఁబడిన కంబళి
శశ్వత్. స. ఎల్లపుడు, శాశ్వతముగ, తిరిగి తిరిగి
శష్కులి. స. చేక్కిలము, బయటిచెవి
శష్పము. స. లేఁతకసవు, నల్లగఱిక, ప్రతిభాహాని, అధఃకేశము
శసనము. స యజ్ఞమునందలి పశువధము, ప్రోక్షణము
శస్తము. స. శుభము, శుభకరమైనది, శ్రేష్ఠమైనది, స్తుతింపఁబడినది
శస్త్రకర్మ. స. వ్రణాదులను కోయుపని
శస్త్రమార్జుఁడు. స. ఆయుధములను కడుగువాఁడు, సానపెట్టువాఁడు
శస్త్రము. స. ఆయుధము, ఇనుము, వ్రణచికిత్సచేసెడి యాయుధము, వ్రణము లోనగువానిని కోయుట
శస్త్రవైద్యుఁడు. స. వ్రణచికిత్సకుఁడు
శస్త్రాజీవుఁడు. స. ఆయుధములచేత బ్రదుకువాఁడు, ఆయుధీయుఁడు, శస్త్రజీవి
శస్త్రి. స. చేరకత్తి, శస్త్రమును ధరించువాఁడు

శా

శాంకరి. స. కుమారస్వామి, వినాయకుఁడు, అగ్ని
శాంఖికుఁడు. స. సంకుపూసలు మొదలగునవి చేసి యమ్మెడువాఁడు, శంఖము నూఁదువాఁడు
శాండిల్యము. స. మారేడుచెట్టు
శాండిల్యుఁడు. స. ఒకముని
శాంతము. స. ఒకరసము, శాంతిబొందినది, ఓర్పు
శాంతి. స. కామక్రోధాదిరాహిత్యము, శమము, ఓర్పు, క్రూరగ్రహాదులకు ఉపశమనముగాఁ జేయుకర్మ
శాంతించు. స. శాంతిఁబొందు
శాంబరి. స. మాయ, రతీదేవి, గారడీ
శాంభవి. స. పార్వతి, నల్లగఱిక
శాకటము. స. బండియెద్దు, బండిపని
శాకటికుఁడు. స. బండివాఁడు
శాకము. స. కూర, టేఁకుచెట్టు, ఒకద్వీపము, శక్తి

శాకినము. స. శాకములు పండుపొలము
శాకిని. స. పిశాచస్త్రీభేదము, పెరుఁగుతోటకూర
శాకునము.స. శకునశాస్త్రము, శకునసంబంధమైనది
శాకునికుఁడు. స. పక్షులవేఁటకాఁడు
శాకులికుఁడు, శాఫరికుఁడు } స. చేఁపలను పట్టువాఁడు
శాక్కరము. స. ఎద్దు
శాక్తీకుఁడు. స. శక్త్యాయుధమునుధరించినవాఁడు
శాక్తుఁడు. స. శక్తిమతప్రవర్తకుఁడు
శాక్తేయుఁడు. స. దుర్గపూజచేయువాఁడు
శాక్యముని, శాక్యసింహుఁడు } స. శాక్యబుద్ధదేవుఁడు
శాక్వరము. స. ఎద్దు
శాఖ. స. చెట్టుకొమ్మ, వేదభాగము, చేయి, భాగము, తెగ
శాఖాదండుఁడు. స. అన్యశాఖాపారకుఁడు
శాఖానగరము. స. ఉపనగరము, పేఁట, పాలెము
శాఖామృగము. స. కోఁతి
శాఖి. స. వృక్షము, వేదము, తురక, అంతర్భాగములు గలది
శాటి, శాటిక } స యతులులోనగువారివస్త్రము, దుప్పటి
శాఠ్యము. స. శఠత్వము, కపటము
శాణము, శాణి } స. సానఱాయి, నాలుగుమాషములయెత్తు
శాణికుఁడు, స. సానపెట్టువాఁడు
శాణితము. స. సానపెట్టఁబడినది
శాతకుంభము. స బంగారు, ఉమ్మెత్తచెట్టు
శాతము, సాతము } స. సుఖము, వాఁడిచేయఁబడినది, కృశించినది
శాతోదరి.స.కృశించినకడుపుగలస్త్రీ,ఆఁడుది
శాత్రవము. స. శత్రుత్వము, శత్రుసమూహము
శాత్రవుఁడు. స. శత్రువు
శాదము. స. లేఁతపచ్చిక, అడుసు
శాద్వలము, శాడ్వలము } స. లేఁతపచ్చికకలదేశము
శానము. స. స్వర్ణచ్ఛేదనసాధనవిశేషము
శాపగ్రస్తుఁడు. స. శాపమునొందియున్నవాఁడు
శాపము. స. తిట్టు, ఒట్టు
శాపించే స. శపించే
శాబకము, శాబము } స. శిశువు, పిల్ల, కూన
శాబరము. స. లొద్దుగుచెట్టు, శబరసంబంధమైనది
శాబ్దము. స. శబ్దసంబంధమైనది
శాబ్దికుఁడు స. శబ్దశాస్త్రము తెలిసినవాఁడు
శామనము. స. శాంతి, వధము
శామాకము. స. చామలు
శామిత్రము.స.యజ్ఞపశుబంధనము,యజ్ఞము
శారద. స. సరస్వతి, పార్వతి
శారదము. స. పచ్చపెసర, ఏడాకులరఁటి, శరత్కాలమందుఁ బుట్టినది, క్రొత్తది
శారది. స. ఏడాకులరఁటి, నీరుపిప్పలి
శారదీయము. స. శరత్కాలసంబంధమైనది
శారభటము. స. దినముయొక్క నాలుగవభాగము
శారము. స. చిత్రవర్ణము, జూదపుసారె, వాయువు
శారి. స. గోరువంకపిట్ట, జూదపుసారె, చౌడోలు, ఏనుఁగుమీఁదికంబళము
శారిక. స గోరువంకపిట్ట, నఖక్షతము, వీణలోనగువానిని వాయించుకోడుపు

శారిఫలము. స. జూదమాడెడుపీట
శారిబ. స. మామెనచెట్టు
శారీరకము. స. శరీరసంబంధమైనది
శారీరము. స. కంఠస్వరము, శరీరసంబంధమైనది
శార్కరము స. పాలనురుఁగు, మొరముగలనేల, చేక్కెరతో చేయఁబడినది
శార్కరిలము. స. మొరముగలనేల
శార్ఙ్గము. స. విష్ణువుయొక్కవిల్లు, విల్లు, శృంగసంబంధమైనది
శార్ఙ్గి. స. విష్ణువు
శార్దూలము. స. పులి, శ్రేష్ఠవాచకము
శార్వరము. స. కటికిచీఁకటి, చేంపునది, రాత్రిసంబంధమైనది
శార్వరి. స. రాత్రి, ఒకసంవత్సరము
శాల. స. ఇల్లు, ఇంటియందు కొంతభాగము, చావడి, సభ
శాలము.స. వేగముగాఁ బోయెడుచేఁప,చెట్టు
శాలి. స. ఒకప్రత్యయము, వరి, గంధమార్జాలము
శాలికుఁడు. స. సాలెవాఁడు
శాలిని. స. గృహిణి
శాలిహోత్రము. స. గుఱ్ఱము
శాలిహోత్రుఁడు. స. ఒకసిద్ధుఁడు
శాలీనత స. మర్యాద, అణఁకువ
శాలీనము స. సిగ్గుగలది, వినయము గలది
శాలీనుఁడు. స. దిట్టతనములేనివాఁడు, గృహస్థుఁడు
శాలూకము. స. తామర మొదలగు వాని దుంప, జాజికాయ
శాలూరము, సాలూరము } స. కప్ప, కలువదుంప
శాలేయము. స. సదాపమొక్క, వరిపండు పొలము
శాల్మలి, శల్మలి } స. బూరుగచెట్టు, ఒకద్వీపము
శావము. స. మృతసూతకము, శవసంబంధమైనది
శాశ్వతము. స నాశములేనిది, స్థిరమైనది
శాష్కులికము. స. చేక్కిలములసమూహము
శాష్కులుఁడు. స. మాంసముతినువాఁడు
శాసకుఁడు స. శాసించువాఁడు
శాసనము. స. రాజు తాను దానముచేసిన భూమికై వ్రాసియిచ్చినకవులు, ఆజ్ఞ, శిక్షించుట, శాస్త్రము, ఱాళ్లయందు చెక్కఁబడిన వృత్తాంతములు, అధికారము, తీర్పు, వ్రాఁతమూలకమగు నొడంబడిక, ఇంద్రియనిగ్రహము
శాసనీయము. స. శాసింపఁదగినది
శాసించు. స. ఆజ్ఞాపించు, శిక్షించు
శాస్త స. బుద్ధదేవుఁడు, శాసించువాఁడు, దేశాధిపతి
శాస్తి. స. శాసనము, శిక్ష
శాస్త్రము. స. నియమనగ్రంథము,శాస్త్రమువలనఁ గలిగినది
శాస్త్రవిదుఁడు, శాస్త్రజ్ఞుఁడు, శాస్త్రి } స. శాస్త్రము తెలిసినవాఁడు
శాస్త్రీయము. స. శాస్త్రసంబంధమైనది
శాస్త్రోక్తము. స. శాస్త్రమునందు విధింపఁబడినది, సరియైనది
శాస్యము. స. శాసింపఁదగినది

శి

శింఘాణము } స. ఇనుపచిట్టెము, చీమిడి,
శింహాణము } కాచపాత్రము
శింజ. స. వింటినారిమ్రోత, అందెమ్రోత
శింజానము. స. శింజయనుధ్వనిగలది
శింజితము. స. భూషణముల మ్రోత
శింజిని. స. వింటినారి, కాలియందె
శింబ } స. పెసలులోనగువానిపై పొట్టు
సింబ }
శింబి. స. తంబతీఁగ
శింబికము. స. నల్లపెసలు
శింశుప } స. ఇరుగుడుచెట్టు
శింశప }
శింశుమారము. స. మొసలి, నీరుకోఁతి, గ్రహసంచారమేషాదిరాసులస్థానము
శిక్యము. స. కావడియుట్టి, ఉట్టి
శిక్యితము. స. ఉట్టియందుంచఁబడినది
శిక్ష. స. షడంగములలో నొకటి, శిక్షించుట, విద్యాభ్యాసము బోధించుట,
శిక్షకుఁడు. స. బోధకుఁడు [వినయము
శిక్షణము. స. నేర్చుకొనుట, బోధించుట,
శిక్షించు. స. శిక్షచేయు
శిక్షితుఁడు. స. శిక్షింపఁబడినవాఁడు, నేర్పరి
శిఖ. స. సిగ, నెమలిసిగ, కొన, ఊడ, కొమ్మ, కిరణము, జటిగొట్టిచెట్టు
శిఖండకము } స. పిల్లజుట్టు, నెమలిపురి
శిఖండము }
శిఖండి. స. అడవిమొల్లచెట్టు, ధృష్టద్యుమ్ననియన్న, నెమలి, నెమలిపురి, కోడి, బాణము

శిఖరము. స. కొన, కొండకొన, చెట్టుకొన, మంచెపుకోడుకొన, కచ్చె
శిఖరి. స. కొండ, చెట్టు
శిఖరిణి స. చక్కెర మొదలగునవి చేర్పఁబడిన పెరుఁగు, ఉత్తమస్త్రీ, రోమావళి, మల్లెచెట్టు
శిఖాతరువు. స. దీపస్తంభము [శ్రేష్ఠుఁడు
శిఖామణి స. తలయందుధరించుభూషణము,
శిఖావంతుఁడు. స. అగ్ని
శిఖావళము. స. నెమలి
శిఖి. స. అగ్ని, నెమలి, కోడి, చెట్టు, కేతుగ్రహము, బాణము, ఎద్దు, సిగగలవాఁడు
శిఖిగ్రీవము. స. మయిలుతుత్తము
శిఖిముఖి. స. చెకుముకిఱాయి
శిఖివాహనుఁడు. స. కుమారస్వామి
శిగ్రుజము. స. మునగవిత్తు
శిగ్రువు. స. మునగచెట్టు, కూర
శితద్రువు. స. శతద్రునది
శితము. స. వాఁడియైనది, బక్కయైనది
శితశూకము. స. యవధాన్యము
శితసారకము స. తుమ్మికచెట్టు
శితి. స. తెల్లనిది, నల్లనిది
శితికంఠుఁడు. స. శివుఁడు [వమునైనది
శిథిలము స. సంధులువదలినది, జీర్ణమైనది
శిథిలి. స. పచ్చేవర్ణముగల చెదలు
శిపివిష్టుఁడు. స. విష్ణువు, శివుఁడు, బట్టతలగలవాఁడు [వేఱు
శిఫ. స. ఊడ, పడుగొమ్మ, తామరదుంప,
శిబి. స. హింసించెడిపశువు, ఒకచక్రవర్తి

శిబిక. స. యాప్యయానము, పల్లకి
శిబిరము. స. దండువిడిసినచోటు
శిర. స. నరము, ఈనె
శిరము, శిరస్సు } స. తల, శిఖరము, సేనాగ్రము, ప్రధానము
శిరసావహించు. స. తలయందు ధరించు, ఆమోదించు
శిరస్కము, శిరస్త్రము, శిరస్త్రాణము } స. బొమిడికము
శిరస్తోదము. స. తలనొప్పి
శిరస్యము. స. స్నానాది సంస్కారముచేత పరిశుద్ధమైన తలవెండ్రుక
శిరాలుఁడు. స లావు నరములుగలవాఁడు
శిరీషము. స. దిరిసెనవృక్షము
శిరోగృహము. స. చంద్రశాల, మిద్దెయిల్లు
శిరోజము. స. తలవెండ్రుక
శిరోధి. స. మెడ
శిరోభారము. స. తలనొప్పి
శిరోరుహము. స. తలవెండ్రుక
శిరోవేష్టనము. స. తలగుడ్డ
శిరోశూలము. స. తలనొప్పి
శిల. స. ఱాయి, కడపక్రింది త్రొక్కుడుఁగమ్మి, సెలయేఱు
శిలము, సిలము } స. కోఁతకోసిన మళ్లయందు జాఱిపడిన వెన్ను లోనగువానిని ఏఱికొని బ్రదుకుట
శిలాక్షరము. స. ఱాతిమీఁద చెక్కఁబడిన వ్రాఁత, శాశ్వతమైనది
శిలాజతువు. స. సిలాజిత్తు
శిలాపాకి. స. గురిగింజె
శిలాపుత్రము. స. పొత్రము
శిలాపుష్పము. స. గుగ్గిలము, సాంబ్రాణి
శిలి. స. ఆఁడుఎట్టి
శిలీంధ్రము. స. అరఁటిపువ్వు, పుట్టగొడుగు
శిలీముఖము. స. బాణము, తుమ్మెద
శిలేయము. స. ఱాతిసంబంధమైనది
శిలోచ్చయము. స. పర్వతము
శిల్పము. స. చిత్తరువు వ్రాయుటలోనగు శిల్పులపని, పనితనము, నేర్పు, పని, కార్యము, ఆకారము, సృష్టి
శిల్పి. స. వడ్లంగిలోనగువాఁడు, శిల్పకారుఁడు
శివ. స. పార్వతి, నక్క, ఉసిరికచెట్టు, నేలయుసిరిక మొక్క, జెమ్మిచెట్టు
శివంకరుఁడు. స. శుభకరుఁడు
శివకము. స. పశువునుగట్టుకొయ్య, మేకు
శివతాతి. స. శివంకరుఁడు
శివమల్లి. స. ఒకపుష్పవృక్షము
శివము. స. శుభము, సుఖము, జలము, వేదము, మోక్షము, ఒకగ్రహయోగము, తియ్యమామిడిచెట్టు, మేకు, శుభకరము దేవతావేశము [పెట్టు
శివముపుట్టించు. దే. పురికొలుపు, పుల్లలు
శివరాత్రి. స. మాఘ బహుళ చతుర్దశినాఁడువచ్చు శివసంబంధమైన ఉపవాస దినము
శివశక్తి. దే. ఒక మహాయోగురాలు
శివాలయము. స. శివుని దేవళము
శివుఁడు. స. ఈశ్వరుఁడు
శిశయిష. స. నిద్రింపవలెనను నిచ్ఛ
శిశిరము. స. ఒకఋతువు, చల్లన, చల్లనిది
శిశిరోపచారము. స. శైత్యోపచారము

శిశుకము. స. శిశువు, మీనభేదము, మొసలి
శిశువు. స. బిడ్డ, పిల్ల
శిశ్నము. స. మగగుఱి
శిశ్విదానుఁడు. స. సదాచారుఁడు, దురాచారుఁడు
శిష్టము. స. మిగిలినది, శిక్షింపఁబడినది, ఆజ్ఞాపింపఁబడినది, విధేయత గలది, మర్యాదగలది, శాంతమైనది, పవిత్రమైనది, ప్రధానమైనది
శిష్టాచారము. స. మంచివారియొక్క పద్ధతి
శిష్టి. స. ఆజ్ఞ, శాసనము
శిష్టుఁడు. స. సదాచార సంపన్నుఁడు, విధేయుఁడు, ఆజ్ఞాపింపఁబడినవాఁడు, సాధువు
శిష్యపుత్రుఁడు. స కొడుకుగా భావింపఁబడు శిష్యుఁడు
శిష్యసంచారము. స. వైష్ణవులు తమశిష్యులున్న గ్రామములకుఁ బోవుచుండుట
శిష్యుఁడు. స. విద్యకొఱకు దగ్గఱఁజేరి సేవ చేయుచు శిక్షింపఁబడువాఁడు, చేదువుకొనువాఁడు

శీ

శీకరము. స. తుంపర, ఏనుఁగు తొండము చివరయందు పుట్టెడుమదము, అంబుకణము
శీఘ్రము. స. నీటివట్టివేరు, బండి కంటియాకు, త్వరితముగ, వడిగలది, త్వర
శీత. స. నాఁగటిచాలు
శీతకము. స. చేలికాలము
శీతకరుఁడు. స. చంద్రుఁడు
శీతకుఁడు. స. సోమరి, చింతలేక సుఖముగ నుండువాఁడు
శీతనగము. స. హిమవత్పర్వతము
శీతభీరువు. స. మల్లెచెట్టు
శీతము. స. చేల్లన, ప్రబ్బచెట్టు, చేల్లనిది, అలసమైనది
శీతరశ్మి. స. చంద్రుఁడు
శీతలము. స. చందనము, చేల్లనిది
శీతశివము. స. ఇందుప్పు, తాపువ్వు, జెమ్మిచెట్టు
శీధువు. స. చెఱకుకల్లు, ఏనుఁగు కన్నులయందు పుట్టెడు మదము, పుష్పరసము
శీర్షకము. స. శిరస్త్రాణము, కిరీటము
శీర్షచ్ఛేద్యుఁడు. స. తలకొట్టఁదగినవాఁడు
శీర్షణ్యము. స. శిరస్త్రాణము, స్నానాది సంస్కారముచేత పరిశుద్ధమైన తలవెండ్రుక
శీర్షము. స. తల
శీర్షిక. స. వ్రాయఁబడు నంశముయొక్క పైభాగమందు సంగ్రహపుమాట
శీలనము స. దివ్యప్రబంధముల పరీక్ష, వాడుకచేయుట, సాధకము
శీలము. స. స్వభావము, మంచినడత, నీతి, అందము
శీలించు. స. వాడుకపఱచు, పరిశీలించు

శు

శుంఠ. స. మూఢుఁడు
శుంఠకాయ. దే. దుష్టుఁడగుపిల్లవాఁడు
శుంఠి. స. సొంటి
శుంఠుఁడు. స. మూఢుఁడు
శుండ. స. తొండము, కల్లు, కల్లుత్రాగెడియిల్లు, ఉన్నైమొక్క, వేశ్య
శుండాలము. స. ఏనుఁగు
శుంభత్. స. ప్రకాశించెడు
శుంభము. స. త్రాడు

శుంభుఁడు. స. ఒకఅసురుఁడు
శుకతుండము. స. అభినయహస్తవిశేషము
శుకనాసము. స. దుండిగపుచెట్టు
శుకము. స. మాచిచెట్టు, చిలుక, దిరిసెనపు చెట్టు
శుకవాహుఁడు. స. మన్మథుఁడు
శుకుఁడు. స. వ్యాసునికొడుకు
శుక్కు. స. శోకము
శుక్తము. స. పులికడుగు, మాంసము, పులుసు, పుల్లనిది, పవిత్రమైనది, స్వచ్ఛమైనది
శుక్తి. స. ముత్తెపుచిప్ప, శంఖము నత్తగుల్ల, నేత్రరోగము
శుక్తిమంతము. స. ఒక కులపర్వతము
శుక్రము. స. రేతస్సు, కంటిపువ్వు, జ్యేష్ఠమాసము
శుక్రలము. స. వీర్యవృద్ధిచేయునది
శుక్రలుఁడు. స. వీర్యవృద్ధిగలవాఁడు
శుక్రవారము. స. ఒకవారము
శుక్రశిష్యుఁడు. స. అసురుఁడు
శుక్రుఁడు. స. భార్గవుఁడు, అగ్ని
శుక్ల. స. ఒకసంవత్సరము
శుక్లము. స. వెండి, తెలుపు, మాసమునందు పూర్వపక్షము, తెల్లనిది, వీర్యము
శుక్లిమ స. తెలుపు
శుచి. స. అగ్ని, ఉపధాశుద్ధుఁడైనమంత్రి, శృంగారరసము, గ్రీష్మఋతువు, జ్యేష్ఠమాసము, ఆషాఢమాసము, తెలుపు, తెల్లనిది, పరిశుద్ధమైనది
శుచిర్భూతుఁడు. స. పరిశుద్ధుఁడుగానుండువాఁడు
శుచివ్రతుఁడు. స. తనపనులయందు స్వచ్ఛమైనవాఁడు
శుద్ధము. స. తెలుపు, తెల్లనిది, పరిశుద్ధమైనది, దోషములేనిది, కేవలము, మాసమునందు పూర్వపక్షము
శుద్ధాంతము స. అంతఃపురము, అంతఃపురస్త్రీ, రాజుయొక్క యేకాంతస్థలము
శుద్ధి. స. శోధనము, మార్జనము, నిర్మలత్వము, పవిత్రముగా చేయుట, చక్కఁజేయుట, అప్పుతీర్చుట, నిజేము, కాంతి, ప్రాయశ్చిత్తము
శునకము. స. కుక్క
శునకముద్ర. స. గొప్ప నేరస్థులనొసట శునకరూపముగాఁగాల్చి ముద్రించెడి దండన
శుని. స. కుక్క, ఆఁడుకుక్క
శునీరము. స. ఆఁడుకుక్కలసమూహము
శుభంయువు. స. శుభముతోఁ గూడుకొన్నవాఁడు
శుభకృత్తు. స. ఒకసంవత్సరము
శుభదంతి. స. వాయువు దిక్కునందలి ఆఁడేనుఁగు, చక్కని పండ్లుగలది
శుభము. స. మంగళము, ఒక గ్రహాయోగము, మంగళకరమైనది
శుభలేఖ. స. శుభవార్తగల యుత్తరము
శుభోదర్కము. స. ముందు శుభముగలది
శుభ్రము. స. అభ్రకము, తెలుపు, తెల్లనిది, ప్రకాశించేనది, ఒకగ్రహాయోగము
శుభ్రాంశువు. స. చంద్రుఁడు
శుల్కగ్రాహి. స. పన్నుపోగుచేయువాఁడు
శుల్కము. స. సుంకము, ఉంకువ, వేశ్యకిచ్చెడిధనము, లాభము, బేరముచేసి యిచ్చునంచేకరువు, పెండ్లికొమారుఁడు పెండ్లికొమార్తెకిచ్చే బహుమానము

శుల్బము. స. రాగి, త్రాడు
శుశ్రూష. స. విననిచ్ఛ, సేవ, చెప్పుట
శుశ్రూషకుఁడు. స శుశ్రూషచేయువాఁడు
శుశ్రూషణ } స. వినవిచ్ఛ, సేవ, లోఁబడి
శుశ్రూషణము } యుండుట
శుష్కము. స. వంటచెఱకు, ఎండినది, కేవలము, వట్టి
శుష్కరుదితము. స. కన్నీళ్లు లేకుండునట్టి యేడ్పు
శుష్కించు } స. ఇంకు, ఎండు
శుష్కీభవించు }
శుష్మము. స బలిమి, తేజస్సు, నిప్పు

శూ

శూకకీటము. స. గొంగళిపురుగు, కందురీఁగ, నల్లతేలు
శూకధాన్యము. స. యవలు మొదలగునది
శూకము. స. తేలుకొండి, వరిముల్లు, కనికరము
శూకలము స. శిక్షింపఁబడని దుష్టాశ్వము
శూకశింబి. స. దూలగొండిమొక్క
శూద్ర. స. శూద్రజాతిస్త్రీ
శూద్రి. స. శూద్రునిభార్య
శూద్రుఁడు. స. నాల్గవజాతివాఁడు
శూనము. స. వాచినది, పెరిఁగినది
శూనారము. స. కుక్కయొక్క పాలు, పామయొక్క గ్రుడ్డు
శూన్య. స. మల్లెచెట్టు, గొడ్రాలు
శూన్యగాఁడు. స దయ్యమును పెట్టువాఁడు
శూన్యచిత్తుఁడు. స. పరాకుగలవాఁడు
శూన్యము. స. సున్న, పాడు, వట్టిది, లేనిది, దయ్యములు పెట్టుట

శూన్యవాది. స. దేవుఁడు లేఁడనువాఁడు
శూరంమన్యుఁడు. స. తాను శూరుఁడనని కొనువాఁడు
శూరుఁడు. స. సూర్యుఁడు, రణసాహసము గలవాఁడు, ప్రౌఢుఁడు
శూర్పణఖ. స. ఒకరాక్షసి
శూర్పము. స. చేట, రెండుముంతలకొలఁది
శూర్మము } స. లోహప్రతిమ, దాగలి
శూర్మి }
శూల స. కొఱ్ఱు, వేశ్య
శూలపాణి. స. శివుఁడు
శూలము. స. అమ్మకము, ముమ్మొనవాలు, ఇనుపసలాక, రోగవిశేషము, ఒకగ్రహయోగము, చేవు, టెక్కెము, బల్లెము, నొప్పి, కడుపునొప్పి, కొఱ్ఱు
శూలాకృతము. స. ఇనుప సలాకయందు గ్రుచ్చి పక్వము చేయఁబడినది, కఱుకుట్లు
శూలి స. శివుఁడు, శూలాయుధము ధరించినవాఁడు, శూలరోగముగలవాఁడు
శూల్యము. స. శూలాకృతము

శృ

శృంఖల } స. మగవాని మొలత్రాడు,
శృంఖలము } సంకెల
శృంఖలకము. స. కాళ్లకు బొండకొయ్య వేసిన ఒంటెపిల్ల
శృంఖలితము. స. సంకెలవేయఁబడినది
శృంగబేరము. స. అల్లము
శృంగము. స. కొమ్ము, కొండకొమ్ము, గుఱుతు బూర, ప్రాధాన్యము

శృంగాటకము. స. నాలుగుత్రోవలుకలసిన దారి
శృంగారము. స. గందవొడి, నవరసములలో నొకటి, అలంకారము, సురతము, సౌందర్యము
శృంగారయోని. స. మన్మథుఁడు
శృంగారవనము. స. ఉద్యానవనము
శృంగారి. స. విటుఁడు, ఏనుఁగు, పోఁక మ్రాను, శృంగారముగలవాఁడు
శృంగారించే. స. అలంకరించే
శృంగి. స. అతివస, మీనభేదము, ఏనుఁగు, కొండ, మ్రాను, కొమ్ముగలది
శృంగిణి. స. ఆవు
శృంగీకనకము } స. కడియములోనగుభూషణరూపమైన బంగారు
శృంగికనకము
శృతము. స. కాఁచఁబడిన పాలునెయ్యి లోనగునది

శే

శేఖరమగు. దే. సిద్ధమగు
శేఖరము. స. సిగదండ, శ్రేష్ఠము
శేఖరించే. స. గొప్పపడు
శేఫము. స. మగగుఱి
శేఫాలిక. స. నల్లవావిలిచెట్టు
శేముషి. స. బుద్ధి
శేలువు. స. విరిగిచెట్టు
శేవధి } స. నిధి
సేవధి
శేష. స. అనుగ్రహించి యిచ్చిన అక్షతలు లోనగునది, అనుగ్రహించి అక్షతలు లోనగువాని నిచ్చుట
శేషత. స. దాస్యము
శేషము. స. మిగులు, వధము, తినఁగా మిగిలినది, సంబంధము
శేషశయనుఁడు. స. శేషుఁడే శయ్యగాఁగలవాఁడు, విష్ణువు
శేషాచలము } స. తిరుమల
శేషాద్రి
శేషి. స. సర్వజనసంరక్షకుఁడైన శ్రీమన్నారాయణుఁడు
శేషించే. స. మిగులు, మిగతయగు
శేషుఁడు. స. సర్పరాజు, బలరాముఁడు

శై

శైక్షుఁడు. స. క్రొత్తగాచేదువనారంభించిన శిష్యుఁడు
శైఖరికము. స. ఉత్తరేనుమొక్క
శైత్యము. స. చేలువ, జేలుబు
శైథిల్యము. స. శిథిలత్వము
శైనేయుఁడు. స. సాత్యకి
శైబికుఁడు. స. బోయి, బెస్త,పల్లకిమోయువాఁడు
శైలకన్య. స. పార్వతి
శైలధన్వుఁడు. స. శివుఁడు
శైలము. స. పర్వతము, తాపువ్వు
శైలాటము. స. సింహము
శైలాలి. స. నట్టు
శైలి. స. రచనాకౌశలముగల భాషాసౌష్ఠవము,భాషాసరణి, లేఖనపద్ధతి, విధము, ధోరణి
శైలూషము. స. మారేడుచెట్టు
శైలూషి. స. ఆటకత్తె, నట్టువురాలు
శైలూషుఁడు. స. ఆఁటకాఁడు, నట్టువుఁడు
శైలేయము. స. ఇందుప్పు,తాపువ్వు, తేఁటి, తాలితో సరియైనది

శైవము. స. శివుఁడేదేవుఁడను ఒకమతము, శివసంబంధమైనది

శైవలము
శైవాలము
శేవలము } స. నీటిపాఁచి

శైవలిని
శైవాలిని } స. నది

శైవుఁడు. స. శివభక్తుఁడు

శైశవము స. శిశుత్వము, బాల్యము

శైష్యోపాధ్యాయిక. స. శిష్యోపాధ్యాయుల తనము

శో

శోకము. స. పుత్రమరణాది దుఃఖము చేత తపించుట, వగపు, మనోదుఃఖము

శోకించు. స. పుత్రమరణాదిదుఃఖము చేత తపించు, వగచు

శోచనము. స. శోకించుట

శోచనీయము
శోచితవ్యము
శోచ్యము } స. శోకింపఁదగినది

శోచిష్కేశుఁడు. స. అగ్ని

శోచిస్సు. స. సూర్యకిరణము, వెలుఁగు

శోణకము. స. దుండిగపుమొక్క

శోణము. స. ఎఱుపు, ఎఱ్ఱనిగుఱ్ఱము, నిప్పు, దుండిగపుమొక్క, ఎఱ్ఱనిది

శోణరత్నము. స. కెంపు, పద్మరాగము

శోణితము. స. రక్తము

శోణిమ
శోణిమము } స. ఎఱుపు

శోథము. స. వాఁపురోగము, శోఫ

శోధకుఁడు. స. శోధించువాఁడు

శోధనపత్రము. స. శుద్ధపత్రము

శోధనము. స. శుద్ధిచేయుట, పరిష్కరించుట, వెదకుట, విష్ఠ

శోధని. స. చీఁపురుకట్ట

శోధించు. స. శుద్ధిచేయు, పరిష్కరించు వెదకు

శోధితము. స. శోధింపఁబడినది

శోధ్యము. స. శోధింపఁదగినది

శోఫ. స. వాఁపురోగము, శోథము

శోఫఘ్ని. స. గలిజేరుమొక్క

శోభ. స. వస్త్రభూషణాదిప్రయుక్తమైన కాంతి, కాంతి, ఇచ్ఛ

శోభకృత్తు. స. ఒకసంవత్సరము

శోభనము. స. ఒకగ్రహాయోగము, శుభము, సుందరము, నిషేకము

శోభాంజనము. స. మునగచెట్టు

శోభించు
శోభిల్లు } స ప్రకాశించు

శోభితము. స. ప్రకాశమొందినది

శోభితుఁడు. స. అలంకృతుఁడు

శోషణము. స. శోషిల్లుట

శోషము. స. శోషరోగము, క్షయరోగము, శోషిల్లుట

శోషించు
శోషిల్లు } స. ఇంకు, ఎండు, మూర్ఛపొందు

శోషితము. స. ఎండినది, చిక్కినది, వాఁడినది, అలసినది

శౌ

శౌండర్యము. స. శుంఠత్వము, మూఢత్వము, జడత

శౌండి. స. పిప్పలిచెట్టు

శౌండికుఁడు. స. గవండ్లవాఁడు

శౌండీరుఁడు. స. గర్వి, హెచ్చుస్థితి నొందిన వాఁడు

శౌండుఁడు. స. ప్రసిద్ధుఁడు, కల్లుత్రాగుట చేత మత్తిల్లినవాఁడు, సమర్థుఁడు

శౌకము. స. శుకసమూహము

శౌక్తికము. స. ముత్తెపుచిప్ప

శౌక్తికేయము. స. ముత్యము

శౌక్లికేయము. స. విషభేదము

శౌక్ల్యము. స. శుక్లభావము, శుక్లకర్మము

శౌచకూపము. స. మరుగుదొడ్డి

శౌచము. స. శుచిత, శుచిత్వము, నైర్మల్యము

శౌచికుఁడు. స. శుచిచేయువాఁడు

శౌచేయుఁడు. స. చాకలవాఁడు

శౌటీరుఁడు. స శూరుఁడు, గర్వి

శౌద్ధోదని. స. శాక్యబుద్ధదేవుఁడు

శౌద్రుఁడు. స. శూద్రస్త్రీకిని పైమూఁడు జాతులలో నొకనికిని గలిగినవాఁడు

శౌనకుఁడు. స. ఒకగొప్పఋషి

శౌనికుఁడు. స. కటికవాఁడు, పక్షులను వేఁ [టాడువాఁడు

శౌరి. స. విష్ణువు, కృష్ణుఁడు

శౌర్యము. స. శూరత్వము, ప్రౌఢిమము

శౌల్కికుఁడు. స. శుల్కాధ్యక్షుఁడు, సుంకరి

శౌల్కుఁడు. స. సుంకరి

శౌల్బికుఁడు. స. రాగిపనివాఁడు

శౌష్కలము. స. ఎండినమాంసముయొక్క వెల

శౌష్కలుఁడు. స. ఎండినమాంసము తిను [వాఁడు

శ్చ్యో

శ్చ్యోతము. స. జలాదిధార, కాఱుట

శ్మ

శ్మశానము. స. ఒలికిమిట్ట, పితృవనము

శ్మశ్రుధరుఁడు. స. గడ్డము మీసము పెంచుకొన్నవాఁడు

శ్మశ్రుముఖి. స. గడ్డమును మీసమునుగల [యాఁడుది

శ్మశ్రువు. స. గడ్డము, మీసమును

శ్యా

శ్యామ. స. యౌవనమధ్యస్థురాలు, యమున, నల్లపిచ్చుక, రేయి, నీలిచెట్టు

శ్యామము. స. ఇందుప్పు, మిరియము, ఆకుపసుపు, నలుపు, మబ్బు, కోయిల, ప్రయాగయందలి మఱ్ఱిచెట్టు, ఆకుపచ్చనిది, నల్లనిది

శ్యామల. స. పార్వతి

శ్యామలము. స. నలుపు, రావిచెట్టు, నల్లనిది

శ్యామాకము. స తృణధాన్యవిశేషము, చామలు

శ్యామిక. స. చీఁకటి, కందు, నైల్యము

శ్యాలకుఁడు. స. భార్యతోడఁబుట్టినవాఁడు

శ్యాలకి. స. భార్యతోడఁబుట్టినది

శ్యావము. స. కోఁతివన్నె, కోఁతివన్నెగలది

శ్యై

శ్యైతము. స. తెలుపు, తెల్లనిది

శ్యైనము. స. డేగ, తెలుపు

శ్యో

శ్యోనాకము. స. దుండిగపుమొక్క

శ్ర

శ్రద్ధధానుఁడు. స. శ్రద్ధగలవాఁడు
శ్రథనము. స. కట్టు, కూర్పు, విడుపు
శ్రద్ధ. స. అక్కఱ, ఆసక్తి, నమ్మకము, మర్యాద, భక్తి, మంచికోరిక, వేవిళ్లు
శ్రద్ధాళువు. స. వేవిళ్లుగలఆఁడుది, శ్రద్ధగలది, శ్రద్ధగలవాఁడు
శ్రమణుఁడు. స. సన్యాసి, యతి, నింద్యజీవనము గలవాఁడు
శ్రమము. స. అలసట, అలవాటు, దేహదార్ఢ్యమునకై చేసెడుసాములోనగునది, ప్రయాసము,దుఃఖము,తపస్సు, కష్టించి చేదువుట
శ్రముఁడు. స. అలసినవాఁడు
శ్రయణము. స. ఆశ్రయించుట
శ్రవణము. స చెవి, వినికిడి, ఒకనక్షత్రము
శ్రవణీయము. స. వినఁదగినది
శ్రవము } స. చెవి
శ్రవస్సు }
శ్రవిష్ఠ. స. ధనిష్ఠానక్షత్రము

శ్రా

శ్రాంతము. స. అలసటపొందినది, విశ్రాంతి పొందినది
శ్రాంతి. స. ఊరట, విశ్రాంతి
శ్రాంతుఁడు. స.యతి,శాంతిఁబొందినవాఁడు
శ్రాణ. స కాఁపుడుగంజి, కాఁచేఁబడినది, పక్వమైనది
శ్రాద్ధదేవుఁడు. స. యముఁడు
శ్రాద్ధము. స. పితృకర్మము, శ్రద్ధతోఁగూడినది
శ్రాయము. స. ఆశ్రయించుట, శ్రీసంబంధమైనది
శ్రావకుఁడు. స. వినువాఁడు, శిష్యుఁడు
శ్రావణము. స. వినిపించుట, ఒకమాసము
శ్రావణి. స. శ్రావణపూర్ణిమ, ఒకకర్మము
శ్రావణికము. స. శ్రావణమాసము
శ్రావితము. స. వినిపింపఁబడినది
శ్రావ్యము. స. వినఁదగినది

శ్రి

శ్రితము. స. కలసినది, కాపాడఁబడినది, రక్షింపఁబడినది
శ్రితి. స. సమీపించుట
శ్రితుఁడు. స ఆశ్రితుఁడు, సేవితుఁడు
శ్రియంమన్యుఁడు. స. తాను యోగ్యుఁడననుకొనువాఁడు, గర్వి

శ్రీ

శ్రీ. స. లక్ష్మి, సంపద, ఐశ్వర్యము, వృద్ధి, శోభ, అలంకరణము, సరస్వతి, బుద్ధి, పార్వతి, విషము, మారేడుచెట్టు, ఒకరాగము, గౌరవార్థము కొన్నిపదములకు ముందు వచ్చునది
శ్రీకంఠుఁడు. స. శివుఁడు
శ్రీకము. స. అందము, ఉచ్చస్థితి
శ్రీకరుఁడు. స. సంపత్కరుఁడు
శ్రీకాంతుఁడు. స. విష్ణువు
శ్రీకార్యము. స. గుడిపారుపత్తెము

శ్రీఖండము } స. చందనము
శ్రీగంధము }

శ్రీఘనము. స. మీఁగడపెరుఁగు

శ్రీఘనుఁడు. స. బుద్ధదేవుఁడు

శ్రీచూర్ణము. స. తిరుచూర్ణము

శ్రీతాళము. స. ఒకదినుసు తాటిచెట్టు

శ్రీదుఁడు. స. కుబేరుఁడు

శ్రీధరుఁడు. స. విష్ణువు, బుద్ధదేవుఁడు

శ్రీనివాసుఁడు. స. విష్ణువు, వేంకటేశ్వరుఁడు

శ్రీపతి. స. విష్ణువు, రాజు

శ్రీపర్ణము. స. తామర, మారేడుచెట్టు

శ్రీపర్ణి. స. గుమ్ముడుచెట్టు, టేకుచెట్టు

శ్రీపర్ణిక. స. గుమ్ముడుచెట్టు, కుముదిక వృక్షము

శ్రీపుత్రుఁడు. స. మన్మథుఁడు

శ్రీఫలము. స. మారేడుచెట్టు

శ్రీఫలి. స. ఉసిరికచెట్టు, నీలిచెట్టు

శ్రీమంతము. స. బొట్టుగుచెట్టు, సంపదగలది, ఒప్పిదముగలది

శ్రీమంతుఁడు. స. విష్ణువు, కుబేరుఁడు, ఇంద్రుఁడు, సంపదగలవాఁడు

శ్రీముఖ. స. ఒకసంవత్సరము

శ్రీముఖము. స. సన్న్యాసులుగురువులు మొదలగు పెద్దలు వ్రాసి పంపెడు పత్త్రిక

శ్రీరంగము. స. ఉభయకావేరీమధ్యమున నుండు ఒక దివ్యక్షేత్రము

శ్రీలుఁడు. స. సంపదగలవాఁడు

శ్రీవత్సము. స. విష్ణువుయొక్క ఱొమ్ము నందలి మచ్చ

శ్రీవత్సలాంఛనుఁడు. స. విష్ణువు

శ్రీవాసము. స. కమలము, గుగ్గిలమువంటి దేవదారు బంక

శ్రీవృక్షకము. స. గుఱ్ఱముఱొమ్మునందుగలసుడి

శ్రీవృక్షకి. స. శ్రీవృక్షకమను సుడిగల గుఱ్ఱము

శ్రీవృక్షము. స. మారేడుచెట్టు, రావిచెట్టు

శ్రీవేష్టము. స. దేవదారుబంకతోఁజేసిన ధూపద్రవ్యము

శ్రీశైలము స. ఒకానొక శ్రేష్ఠపర్వతము

శ్రీసంజ్ఞము. స. లవంగము

శ్రీహస్తిని. స. భూరుండివృక్షము

శ్రు

శ్రుతపఱుచు. దే. తెలియఁజేయు

శ్రుతము. స వినికి, శాస్త్రము, వినఁబడినది

శ్రుతి. స. వేదము, చెవి, వినికి, సుతి, సుద్ది

శ్రే

శ్రేణి. స. వరుస, బొక్కెన,గుంపు,వర్తకుల [గుంపు,

శ్రేణిక. స. గుడారము

శ్రేయము } స. శుభము, ధర్మము,
శ్రేయస్సు } మోక్షము, శ్రేష్ఠమైనది

శ్రేయసి. స. కరకచెట్టు, గజపిప్పలి

శ్రేష్ఠము. స ప్రశస్తమైనది, మంచిది

శ్రేష్ఠి. స. కులమునందు శ్రేష్ఠుఁడైనశిల్పి, కులశ్రేష్ఠుఁడైనవాఁడు, కోమట్లబిరుదు పేరు, సెట్టి [వాఁడు

శ్రేష్ఠుఁడు. స. కుబేరుఁడు, మేలిమిబొందిన

శ్రై

శ్రైష్ఠ్యము. స. శ్రేష్ఠత్వము, మేలిమి

శ్రో

శ్రోణి. స. పిఱుఁదు, మొల, మార్గము
శ్రోణిఫలకము. స. మొల
శ్రోణుఁడు. స. పిచ్చుకకుంటు
శ్రోత. స. వినువాఁడు
శ్రోతవ్యము. స. వినఁదగినది
శ్రోత్రము. స. చెవి
శ్రోత్రియము. స. పండితుల కీయఁబడిన యినాము భూమి
శ్రోత్రియుఁడు. స. వేదముఁజదివిన బ్రాహ్మణుఁడు, ఛాందసుఁడు

శ్రౌ

శ్రౌతము. స. వేదమునందు విధింపఁబడినది, వేదచోదితకర్మప్రతిపాదకగ్రంథము

శ్ల

శ్లక్ష్ణము. స. సన్నము
శ్లక్ష్ణుఁడు } స. అల్పుఁడు, ప్రియముపలుకువాఁడు
శ్లక్ష్ణుఁడు
శ్లథము. స. శిథిలము

శ్లా

శ్లాఘ. స. ప్రశంస, పరిచర్య, ఇచ్ఛ, స్తోత్రము
శ్లాఘనము. స. శ్లాఘించుట
శ్లాఘనీయము } స. శ్లాఘింపఁదగినది
శ్లాఘ్యము
శ్లాఘించు. స. పొగడు

శ్లి

శ్లిష్ట } స. కౌఁగిలి
శ్లిష్టి
శ్లిష్టము. స. శ్లేషతోఁగూడినది, మిళితమైనది

శ్లీ

శ్లీలము. స. సంపదగలది

శ్లే

శ్లేష. స. కలయిక, ఒక అర్థాలంకారము
శ్లేషము. స. కౌఁగిలి, చేరిక, శ్లేష, కాలుట
శ్లేష్మణుఁడు } స. శ్లేష్మరోగముగలవాఁడు
శ్లేష్మలుఁడు
శ్లేష్మము. స. కఫము, తెమడ
శ్లేష్మాతకము. స. విరిగిచెట్టు

శ్లో

శ్లోకము. స. సంస్కృతపద్యము, కీర్తి

శ్వ

శ్వక్రీడి. స. వినోదమునకై కుక్కలను పెంచువాఁడు
శ్వదంష్ట్ర. స. పల్లేరుమొక్క
శ్వపచుఁడు. స. చండాలుఁడు
శ్వభ్రము. స. బెజ్జము
శ్వయథువు. స. వాఁపురోగము, శోఫ
శ్వవృత్తి. స. సేవ, కొలువు, సేవాజీవనము
శ్వశురుఁడు. స. మామ
శ్వశురులు. స. అత్తమామలు

శ్వశుర్యుఁడు. స. మగని తోడఁబుట్టువు, ఆలితోడఁబుట్టువు
శ్వశ్రువు. స. అత్త
శ్వశ్శ్రేయసము. స. శుభము, సుఖము, మోక్షము, శుభకరము, మంగళము
శ్వసనము. స. శ్వాసము, వాయువు, మంగ చెట్టు [బడిపది
శ్వసితము. స. శ్వాసము, నిట్టూర్పు, కాచఁ

శ్వా

శ్వానబర్బర. స. కుక్కవాయింటచెట్టు
శ్వానము. స. కుక్క
శ్వాపదము. స. వ్యాఘ్రము, హింసించెడిపశువు
శ్వావిత్తు. స. ముండ్లపంది
శ్వావిధము. స. ఏదుపంది
శ్వాసకాసము. స. ఉబ్బసముతోడిదగ్గు, ఉబ్బసమును పుట్టించెడిదగ్గు
శ్వాసము. స. ఊపిరి, ఉబ్బసము, వాయువు

శ్వి

శ్వితము. స తెలుపు
శ్విత్రము. స. తెల్లపొడల కుష్ఠరోగము
శ్విత్రి. స. శ్విత్రరోగముగలవాఁడు

శ్వే

శ్వేత. స. గవ్వ, కట్లతీఁగ, తెల్లకలిగొట్టుచెట్టు
శ్వేతకాకీయము. స. వినని కనని సంగతి
శ్వేతకుటజము. స. పాలకొడిసచెట్టు
శ్వేతగరుత్తు. స. హంస, తెలిపిట్ట [చెట్టు
శ్వేతపత్త్రము. స. హంస, తెల్లయిరుగుడు
శ్వేతపాకి. స. తెల్లగురిగింజె
శ్వేతపింగళము. స. సింహము
శ్వేతబృహతి స. తెల్లములకచెట్టు
శ్వేతమరిచము. స. మునగవిత్తు, తెల్లమిరియము
శ్వేతము. స. వెండి, తెలుపు, ఒకద్వీపము, కైలాసపర్వతము, తెల్లపులుము, సీసము, శంఖము, తెల్లమబ్బు, తెల్లనిది
శ్వేతవాహనుఁడు. స అర్జునుఁడు, చంద్రుఁడు
శ్వేతసురస స. తెల్లవావిలిచెట్టు
శ్వేతాద్రి. స. హిమాలయపర్వతము
శ్వేతుఁడు. స. శుక్రుఁడు

ష

ష. ఒకయక్షరము
షండము. స. తామర లోనగువాని సమూహము, ఆఁబోతు, పేడి, సమూహము
షండుఁడు. స. నపుంసకుఁడు
షటి. స. గంట్లకచోరము
షట్కము. స. షట్సంఖ్య, ఆఱు
షట్కర్ముఁడు. స యజనయాజనాధ్యయనాధ్యాపనదానప్రతిగ్రహము లనెడు షట్కర్మములుగల స్మార్తబ్రాహ్మణుఁడు
షట్పదము. స. తుమ్మెద
షడభిజ్ఞుఁడు. స. బుద్ధదేవుఁడు
షడాననుఁడు. స. కుమారస్వామి
షడ్గ్రంథ. స. గంట్లకచోరము, వస
షడ్గ్రంథము. స. గంట్లకానుగుచెట్టు
షడ్జము. స. ఒకస్వరము
షఢకుఁడు. స. తోడియల్లుఁడు, షడ్డకుఁడు

షడ్బిందువు. స. మంద్రగబ్బ
షడ్భాగము. స. కప్పము, మిడుఁగురు
షడ్రసములు. స. ఉప్పు, పులుసు, కారము, చేఁదు, ఒగరు, తీపియను ఆఱురుచులు
షణ్ముఖుఁడు. స. కుమారస్వామి
షష్టి. స. అఱువది
షష్టిక. స. అఱువది దినములలో పండెడు ధాన్యము
షష్టిక్యము. స. షష్టికలుపండుపొలము
షష్టిపూర్తి. స. అఱువదియేండ్ల వయసు రాఁగానే చేయు నుత్సవము
షష్టిమము. స. అఱువదవది
షష్ఠము. స. ఆఱవది
షష్ఠాష్టమము. స. విరోధము
షష్ఠి. స. పక్షమునందు ఆఱవతిథి, పార్వతి, ఆఱవది

షా

షాడబము. స. మధురాదిరసము, రుచి
షాడవము. స. ఆఱుస్వరములుగలరాగము
షాడ్గుణ్యము. స. భగవంతుని ఐశ్వర్య వీర్యాది షడ్గుణములు
షాణ్మాతురుఁడు. స. కుమారస్వామి
షాణ్మాసికము. స. ఆఱవనెలయందు పెట్టెడు మాసికము

షి

షిద్గుఁడు. స. విటుఁడు

షో

షోడశము. స. పదునాఱు, పదునాఱవది, మృతునికి పదునొకొండవ దినమందు చేయు శ్రాద్ధకర్మ

ష్ఠీ

ష్ఠీవనము. స. ఉమియుట, ఉమ్మి

స

స. ఒక యక్షరము
సం. సంస్కృతమునందలి సమ్ అనుదానికి వచ్చినరూపము, చక్కని, మిక్కిలి, చక్కఁగా, అనునర్థము నిచ్చుచు ఇది పదములకు ముందు వచ్చును
సంకటపడు. దే. ఇఱుకుపడు, శ్రమపడు
సంకటపాటు. దే. ఇఱుకుపాటు, సంకట పడుట
సంకటపెట్టు. దే. బాధపెట్టు
సంకటము. స. ఇఱుకు, ఇఱుకై, కఠినది నము, రోగము, బాధ
సంకటి. దే. వండిన రాగిపిండిలోనగునది
సంకరము స. భేదము తెలియని కూడిక, కల గలపు, పొరకతో చిమ్మిచేర్చిన కసవు కుప్ప
సంకర్షణుఁడు. స. బలరాముఁడు
సంకలనము. స. సంఖ్యలను కూడుట, కూడిక
సంకలితము. స. కూర్చఁబడినసంఖ్య, భూమి యందు పాఁతినది
సంకలియ. త. సంకెల
సంకల్పము. స. మనోవ్యాపారము, ఎన్నిక, మనోనిశ్చయము
సంకల్పించు. స. ఎంచు, దేవుఁడు కృప చేయు
సంకసుకుఁడు. స. దేనియందును నిలుకడ లేనివాఁడు
సంకారము. స. పెంటకుప్ప, అగ్నిచటా త్కారము

సంకాశము. స. సమానమైనది, సమీపమైనది
సంకీర్ణము. స. ఒకటితోనొకటి కలసినది, వ్యాపించినది
సంకీర్తనము. స. స్తోత్రము
సంకు. త. శంఖము
సంకుచించే. స. సంకోచమునొందు
సంకుచితము. స. సంకోచమునొందినది, ముడుచుకొన్నది
సంకుమదము. స. జేవ్వాజి
సంకుమూలిగుజ్జము. త. గాడిద
సంకులము. స. పూర్వోత్తర విరుద్ధమైన మాట, ఒకటితో నొకటి కలసినది, వ్యాపించినది, వ్యాకులము
సంకులు. త. శంఖవలయము
సంకువు. స. జేవ్వాజిపిల్లి
సంకుసుకుఁడు. స. ఎందును నిలుకడలేని వాఁడు
సంకృతి. స. ఒకఛందస్సు, అగ్నిసంకారము
సంకెల. త. కాలికట్టగు ఇనుపగొలుసు, శృంఖలము
సంకెలవాఁడు. దే. నిగళబంధనముగలవాఁడు
సంకేతము. స. పేరు, ఏర్పాటు, ఒడఁబాటు, సంజ్ఞ, ముందుగామాటాడుకొని నిష్కర్ష చేసికొన్నస్థలము
సంకేతించే. స. పేరుపెట్టు, ఏర్పాటుచేయు, నిర్దేశించే
సంకోచపిశునము. స. కుంకుముపువ్వు
సంకోచము. స. కుంకుముపువ్వు, ముకుళీభావము, సంక్షేపము, సంశయము, బిడియము
సంకోచించే. స. సంకోచమునొందు, అనుమానించే, జంకు
సంక్రందనుఁడు. స. ఇంద్రుఁడు
సంక్రమణము. స. సూర్యుఁడు ఒకరాశి నుండి మఱియొకరాశికి ప్రవేశించుట, చేక్కఁగా నడచుట
సంక్రమము. స. నీటికట్టలోనగునది, సంకరము, సంక్రమణము
సంక్రమించే. స. ప్రవేశించే, చొచ్చు, ఆక్రమించే
సంక్రాంతి. స. మేషాది సంక్రమణము, మకర సంక్రమణము
సంక్రామణము. స. మార్గము, అభివృద్ధి
సంక్రామము. స. సంక్రమము
సంక్షిప్తము. స. సంక్షేపింపఁబడినది
సంక్షేపణము. స. సంక్షేపపఱచుట
సంక్షేపము. స. సంగ్రహము, విడుపు
సంక్షేపించే. స. సంక్షేపముచేయు, విడిచిపెట్టు
సంక్షోభము. స. కలఁత, వ్యాకులత,దుఃఖము
సంక్షోభితము } స. వ్యాకులపఱచఁబడినది
సంక్షుభితము }
సంఖ్య. స. లెక్క, విచారణ, దేహవిలక్షణమైన ఆత్మజ్ఞానము
సంఖ్యము. స. యుద్ధము
సంఖ్యాతము. స. లెక్కపెట్టఁబడినది
సంఖ్యాతిగము. స. లెక్కకు మీఱినది
సంఖ్యానము. స. లెక్కపెట్టుట, గణనము
సంఖ్యావంతుఁడు. స. చేదువరి, లెక్కపెట్టఁబడినవాఁడు
సంఖ్యేయము. స. లెక్కపెట్టఁదగినది, గణనీయము
సంగడము. దే. జెట్టిసాధన కుపయోగమైన ఇనుపగుండు
సంగడము. త. స్నేహము, చేరిక, పరివారము, సమీపము, జేత, సేన, సంకటము, సహాయము

సంగడి. త. స్నేహము, జత, సమీపము, పార్శ్వము, వెనుక,సమూహము,విధము, రెండుతాటిబొండులు జతగాకట్టిన తెప్ప, స్నేహితుఁడు

సంగడికత్తె. దే. చెలికత్తె

సంగడికాఁడు } దే. స్నేహితుఁడు
సంగడీఁడు

సంగతము. స. స్నేహము, చేరిక,యుక్తము, యుక్తి యుక్తమైనమాట, వివాహాదులచే సంబంధించినది, స్త్రీపురుషులకలయిక

సంగతి. స. చేరిక, జ్ఞానము, అంశము, వ్యవహారము, సహవాసము, సంభోగము,తటస్థించినది, అర్థ్వాత

సంగతించు. స. సంభవించు

సంగమడుఁగు. దే. ఊరికి సమీపమునందుండు మడుఁగు

సంగమము. స. చేరిక, స్నేహబృందము, సజ్జనసాంగత్యము, సంభోగము, నదులు కలయుచోటు, అర్థ్వాత, పోట్లాట

సంగము. స. సమీపించుట, చేరిక, కూడిక, స్నేహము, అనురాగము, కోరిక, సాంగత్యము, పోట్లాట, నదులు కలయుచోటు, స్నేహితులగుంపు, ఆటంకము

సంగరము. స. జెమ్మిపండు, యుద్ధము,ప్రతిజ్ఞ, అంగీకారము, ఆపద, బేరము, దురదృష్టము

సంగాతకత్తె } త. స్నేహితురాలు
సంగాతకత్తియ

సంగాతకాఁడు. దే. స్నేహితుఁడు, చెలికాఁడు

సంగాతము. త. స్నేహము

సంగాతి. త. సంగాతకాఁడు

సంగావము. స. సంభాషణము

సంగి. స. సంగము కలవాఁడు

సంగీతము. స. గానము, నృత్తగీతము

సంగీర్ణము. స. అంగీకరింపఁబడినది

సంగోరు. దే. పంటయందు సగముకోరు, కోరులో సగము

సంగ్రహకుఁడు. స. పోగుచేయువాఁడు, గ్రంథమునుసంక్షేపముగ వ్రాయువాఁడు

సంగ్రహణము స. పట్టుకొనుట,రక్షించుట, సంగ్రహము చేయుట, కలియిక, వ్యభిచారము

సంగ్రహము. స. సమ్యగ్గ్రహణము, సంక్షేపము, సంక్షిప్తగ్రంథము,సంపాదించుట, కూడఁబెట్టుట, రక్షణము, అనుగ్రహించుట

సంగ్రహించు. స. చేకూఁగా గ్రహించు, సంక్షేపించు, సంపాదించు

సంగ్రామము. స. కలహము, యుద్ధము

సంగ్రాహము. స. డాలుపిడి, పిడికిలి,పిడికిటఁబట్టుట

సంఘము. స. ప్రాణిసమూహము, గుంపు

సంఘటనము. స. కూడుట, ఘటన,సంప్రాప్తమగుట

సంఘటి. స. సంగడి

సంఘటించు. స. సంభవించు, సంఘటిల్లు

సంఘటిక. స. కుంటెనకత్తె

సంఘట్టనము. స. ఒరసికొనుట, వాయించుట

సంఘర్షి } స. ఒరయిక, పోటి, వివాదము
సంఘర్షము

సంఘాతమరణము. స. గుంపులుగా చేచ్చుట

సంఘాతము. స. సమూహము, గట్టిదెబ్బ
సంఘీభవించు. స. గుంపుగూడు
సంఘీభావము. స. కలసియుండుట
సంచము. స. పుస్తకపు సంచిక
సంచయనము. స. చచ్చినరెండవదినముఎముకలుప్రోగుచేయుట, ప్రోగుచేయుట
సంచయము. స. ప్రోగు,కూడఁబెట్టుట,సమూహము
సంచరణము. స. మార్గము
సంచరించు. స. తిరుగు
సంచలించు. స. కదలు, వణఁకు
సంచారము. స. తిరుగుట, మార్గము,కష్టము
సంచారి. స. శృంగారభావవిశేషము, సంచరించువాఁడు
సంచారిక. స. కుంటెనకత్తె, జెత [తిత్తి
సంచి. దే. ధనము మొదలైనవి యుంచెడు
సంచిక. త. చేర్చికట్టికుట్టిన పుస్తకభాగము, ఒకగ్రంథములోనుండి ఎత్తికట్టినకొన్ని తాటాకులు
సంచికట్టు. దే. మందులసంచి కట్టుకొని యిదేపనిగా ప్రవర్తించు వైద్యుఁడు
సంచితము. స. ప్రోగుచేయఁబడినది, కూడఁబెట్టఁబడినది
సంచిమొదలు. దే. మూలధనము,పరిపణము
సంచీ. దే. సంచి
సంచూర్ణనము. స. చూర్ణముచేయుట
సంచేయము. స. సంచయము చేయఁదగినది
సంచేకరము, సంచేకరువు, సంచేకారము } త. క్రయ విక్రయములు మొదలైన వానిగట్టికై ముందిచ్చెడు ధనము
సంచేము. దే. బంగారు
సంచు. దే. జోడ, అందము, విధము, బాణసంచు, నాణెములయొుక, సూక్ష్మమగు కంఠధ్వని, రతి, గుంపు
సంఛన్నము. స. కప్పఁబడినది
సంజనితము. స. పుట్టినది, కలిగినది
సంజవనము. స. నాలుగిండ్లబవంతి
సంజాతము. స. పుట్టినది, కలిగినది
సంజీవకరణి. స. ఓషధివిశేషము, మరల బ్రతికించు మందు
సంజీవనము స. కలసిజీవించుట,మరలబ్రదుకుట
సంజీవని. స. చచ్చినవారిని బ్రతికించుమందు, ఆహారము
సంజీవి. స. జీవమును కలుగఁజేయునది, ఆయుస్సును వృద్ధిచేయుమందు
సంజ్ఞ. స. చేయిలోనగు వానితోడిసైఁగ, పేరు, తెలివి, పరిభాష, గాయత్రి, సూర్యునిభార్య, సంకేతము
సంజ్ఞపనము. స. చంపుట, విన్నవించుట
సంజ్ఞపితము. స. చంపఁబడినది
సంజ్ఞప్తి. స. చంపుట, విన్నవించుట
సంజ్ఞాపనము. స. తెలియఁజేయుట
సంజ్ఞువు. స. ముట్టికాళ్లవాఁడు
సంజ్వరము. స కాఁక, వేఁడిమి, కాల్చుట
సంజె. త. సంధ్య
సంజెవడు. త. సంధ్యాకాలమగు
సంజోక. దే. ఉభయ ముఖములయందు తాఁకెడి కొనముడిగల డుబుడక్కయొక్కనడిమిత్రాడు
సండీనము. స. పక్షి చెట్టుమొదలైనవాని మీఁదికెగురుట

సంత. దే. చెంత, సమీపము

సంత. త. నిర్ణయింపఁబడిన దినమునందుం జెడి యంగళ్లవరుస, వేదపాఠము

సంతకము. దే. చేవ్రాలు

సంతతము. స. ఎల్లప్పుడు, ఎడతెగనిది

సంతతి. స. కులము, సంతానము, పుత్త్రపౌత్త్రపారంపర్యము, వరుస, విరివి

సంతన. త. చేరిక, కూర్పు

సంతనకట్టు. దే. చేరు, సంఘీభవించు, ఆయిత్తపడు

సంతనచేయు. దే. కూర్చు, చేర్చు

సంతన్యమానము. స. వృద్ధిపొందింపఁబడినది, త్రిప్పఁబడినది

సంతపడు. త. ఒద్దికపడు

సంతపనము. స. వేఁడిచేయుట, బాధించుట

సంతపఱుచు
సంతపెట్టు } దే. ఒద్దికపఱుచు

సంతప్తము. స. మిక్కిలితాపము నొందినది

సంతప్తుఁడు. స. ఎండచేఁగాని ఆఁకలిచేఁగాని పీడింపఁబడినవాఁడు

సంతమసము. స. అంతటనిండిన చీఁకటి

సంతరణము. స. దాఁటుట

సంతరించు. దే. సరిపఱుచు, సేకరించు, కలిగించు, రచించు, ధరించు

సంతర్జితము. స. బెదరింపఁబడినది

సంతర్పణ
సంతర్పణము } స. తృప్తిపఱుచుట, బ్రాహ్మణభోజనము

సంతసపడు. త. సంతోషపడు

సంతసము. త. సంతోషము

సంతసించు
సంతసిల్లు } త. సంతోషపడు

సంతానము. స. బిడ్డ, పుత్త్రపౌత్త్రపారంపర్యము, కులము, సంతతి, ఒక కల్పవృక్షము

సంతానిక. స. పాలమీఁదమీఁగడ

సంతాపనము. స. మన్మథబాణవిశేషము

సంతాపము. స. కాఁక, వేఁడిమి

సంతాపించు. స. మిక్కిలి తపించు

సంతాపితము. స. మిక్కిలితాపమునొందినది

సంతు. త. సంతానము, కులము

సంతులుంగొట్టు. దే. నిందించు

సంతుష్టి. స. సంతోషము

సంతోసము
సంతొసము } త. సంతోషము

సంతోషము. స. సంతసము

సంతోషించు. స. సంతోషపడు

సంతోసిల్లు. త. సంకసిల్లు, సంతోషించు

సంత్రస్తము. స. భయపఱచఁబడినది, భయపడినది

సంత్రాసము. స. భయము

సందంశము. స. పటుకారు

సందడి. దే. రాసికొనుజనసమూహము, సమ్మర్దము, జనసమూహధ్వని, అతిశయము, సంకులము

సందడించు
సందడిల్లు } దే. సందడిచేయు, అతిశయించు

సందడికాఁడు. దే. సామాన్యుఁడు

సందడిగొను. దే. సందడించు

సందడిపడు. దే. సందడించు

సందరము. త. సముద్రము

సందర్భము. స. ప్రబంధముయొక్కకూర్పు, సమయము, సంబంధము

సందర్భించు. స. సమయమగు, సంభవించు
సందర్శించు. స. చూచు, దర్శనముచేయు
సందానము. స. పశువులను గట్టెడుదామెన, పలుపు
సందానితము. స. కట్టఁబడినది, కూర్పఁబడినది
సందావము.స.యుద్ధమువలనఁ బాఱిపోవుట
సంది. త. సందు
సందికడియము. దే. సందిటవేసికొను కడియము
సందిగ్ధము. స. సందేహమైనది
సందితము. స. కట్టఁబడినది, కూర్పఁబడినది
సందిదండ. దే. సందిటఁగట్టుకొనెడు భూషణము, కేయూరము
సందియపడు. త. సందేహపడు, సందేహించు
సందియము. త. సందేహము
సందిలి. దే. దండచేయి
సందు. త. ఇఱుకువీధి, సొరంగము,ఎడము, ఆఁడుగుఱ్ఱి, సందుకట్టు, సందర్భము,చిల్లి
సందుకట్టు. దే. మధ్యకాలము
సందుకొను. దే. వ్యాపించు, కూడు, పరిగ్రహించు
సందుగొట్టు, సందుదవులు } దే. శిశువులకు సందుదోషము తగులు
సందుదోషము. దే. బిడ్డలకు మాస సంధియందుఁగలుగు బాలగ్రహదోషము
సందుసీసము. దే. మల్లబంధవిశేషము
సందె. త. సంధ్య, సాయంకాలము
సందెజాము. త. సంధ్యాకాలము
సందెమల్లియ. త. ఒకతీఁగె, రుద్రాక్షి
సందేశము. స. సమాచారము, పనుపు, ఆజ్ఞ
సందేశహారుఁడు. స. సమాచారమును తీసికొనిపోవువాఁడు, దూత
సందేహము. స. సంశయము
సందేహించు, స. సందేహపడు, సంశయించు
సందోహము. స. సమూహము
సంద్రము. త. సందరము, సముద్రము
సంద్రావము. స. యుద్ధమువలనఁబాఱుట
సంద్రుఁడు త. సముద్రుఁడు
సంధ. స. ప్రతిజ్ఞ, మేర, సంధ్య
సంధర్షణి. స. సాగఁదీసినప్పుడు యథాస్థితికివచ్చు నొకబంకదినుసు, (రబ్బరు)
సంధాత. స. సంధాయకుఁడు
సంధానకరణి. స. ఓషధీవిశేషము, స్వస్థము చేయుమందు
సంధానము. స. కూర్చుట,బాణమును వింటినారియందు కూర్చుట, సంఘటనము, మరలకూడునట్లుచేయునది, స్నేహము చేయునది
సంధానించు. స. చేర్చు, కూర్చు
సంధాయకుఁడు. స. కూర్చువాఁడు
సంధి. స. కూడిక, శత్రువుతోటిపొందు, నాటకసంధి, సందు, సొరంగము, ఆఁడుగుఱ్ఱి
సంధించు. స. కూడు, కూర్చు,ఎదుర్కొను, కలుపు, రోగమతిశయించి దోషించు
సంధితము. స. సంధింపఁబడినది
సంధిత్స. స. సంధింపనిచ్ఛ
సంధిత్సువు. స. సంధింపనిచ్ఛగలవాఁడు
సంధిని. స. వెదావు
సంధిల్లు. స. కూడు, చేరు, ప్రాప్తమగు
సంధుక్షణము. స. రాఁజఁబెట్టుట
సంధుక్షితము. స. రాజఁబెట్టఁబడినది, మండింపఁబడినది

సంధ్య. స. ప్రొద్దుపొడుచుటకు ముందు అయిదుగడియలవఱకును ప్రొద్దుగ్రుంకిన వెనుక మూఁడుగడియలవఱకును గల కాలము, సంధి, ప్రతిజ్ఞ, మేర, చింత, సంధ్యాకాలమందు చేయు నుపాసన

సంధ్యావందనము. స. ప్రాత స్సాయంకాలములయందుఁ జేయఁబడుదైవప్రార్థన

సంపఁగియ } త. సంపెఁగచెట్టు, చంపక వృక్షము
సంపఁగె

సంపతిల్లు. త. సమృద్ధమగు

సంపత్తి. స. సంపద, సమృద్ధి, భాగ్యాతిశయము, జయము, పూర్తి, తగినస్థితి

సంపత్తు } స. ఐశ్వర్యము, గుణోత్కర్షము,అభివృద్ధి, సౌఖ్యము, అదృష్టము, కోరిక నెఱవేఱుట, విస్తారము, ధనము, లాభము
సంపద

సంపన్నము. స. సంపదతోఁ గూడినది, సమృద్ధమైనది

సంపర్కము. స. కలయిక, చేరిక

సంపాకము. స. ఱేలచెట్టు

సంపాటము. స. నూలువడికెడి కదురు

సంపాటము. దే. చెక్కడపు పనియందు ఒమ్మచ్చును అందు చెక్కడు రత్నములును లక్కయుఁ గూడఁ జేర్చి తూఁచెడి తూనిక

సంపాతము. స. చేక్కనిపాటు, పక్షిగతి విశేషము

సంపాదకుఁడు. స. సంపాదించువాఁడు

సంపాదనము. స. సంపాదించుట, గడించుట, నెఱవేర్చుట, భూమిని చేక్కఁ జేయుట

సంపాదము. స. నెఱవేర్చుట, సంపాదించుట

సంపాదించు. స. సంపాదనము, చేయు, గడించు

సంపాదితము. స. సంపాదింపఁబడినది, గడింపఁబడినది

సంపాద్యము. స. సంపాదింపఁ దగినది, గడన

సంపాసారి. త. కోమటి, వైశ్యుఁడు

సంపిండితము. స. ముద్దగా నేర్పడినది

సంపు. దే. చంపు

సంపు. త. సమృద్ధి

సంపుటము. స. బరణి, ముకుళనము, వేఱు గ్రంథముగానున్న గ్రంథములోని భాగము

సంపుటించు. స. ముకుళించు

సంపూజనము. స. మిక్కిలి గౌరవించుట

సంపూర్ణము. స. అఖిలము, సమగ్రము

సంపృక్తము. స. సంయుక్తము

సంపెఁగ. త. చంపకవృక్షము

సంపెఁగలు. త. ధాన్యవిశేషము [సమ్మెట

సంపెట. త. కశ, ఇనుము సాఁగఁగొట్టెడి

సంప్రతి. దే. లెక్కసరిచూచు గ్రామకరణము

సంప్రతించు. దే. లెక్కమొదలైన వానిని సరిచూచు

సంప్రదానము. స. షట్కారకములలో నొకటి, చేక్కని ఈవి

సంప్రదాయము. స. వంశపుతీరు, గురుపరంపరచేత వచ్చిన వాడుక

సంప్రధానము. స. నిశ్చయముగా తెలిసికొనుట, యోచించుట

సంప్రధారణ. స. సమర్థించుట

సంప్రధారణము. స. లిఖితసాక్ష్యాదులు

సంప్రమోషము. స. నాశము, నష్టము
సంప్రయోగము. స. చెక్కనిప్రయోగము, మూలికలితోఁజేసెడు ఉచ్చాటనాది క్రియ
సంప్రహారము. స. యుద్ధము
సంప్రాప్తము. స. పొందఁబడినది, వచ్చినది
సంప్రీతి. స. విశ్వాసము, ప్రేమ
సంప్రేరణము. స. బుద్ధి, బోధన
సంప్రేషణము. స. ద్వాదశాహశ్రాద్ధము
సంప్రేషము. స. నియోగము, పనుపు
సంప్రోక్షణము. స. చిలుకరించుట, పరిశుద్ధిచేయుట, విగ్రహాదులకు జీవప్రతిష్ఠ చేయుట
సంప్రోక్షించు. స. సంప్రోక్షణము చేయు
సంఫుల్లము. స. చక్కఁగా వికసించినది
సంబంధము. స. చుట్టఱికము, కూడిక
సంబంధి. స. సంబంధము చేసినవాఁడు, చుట్టము, సంబంధముకలవాఁడు
సంబంధించు. స. సంబంధపడు, తటస్థపడు
సంబడము. త. దారిబత్తెము, బత్తెము, జీతము
సంబడించు. దే. సంబళించు
సంబరము. త. వేగిరపాటు, సంతోషము, పండుగ, ఉత్సవము
సంబరి. దే. సంబళి
సంబరి. స. ఎలుకజీడిమొక్క
సంబవులు. త. పావకోళ్లు, పాదరక్షలు
సంబళకాఁడు. దే. జీతకాఁడు
సంబళము. త. దారిబత్తెము, బత్తెము, జీతము
సంబళి. దే. తోలఁగుము
సంబళించు. దే. వల్లపడు, తెప్పిఱు
సంబళిక. దే. సంబెళ
సంబాగువు. దే. ఏఱు దాఁటెడుసాధనము
సంబాధము. స. ఇఱుకు, ఆఁడుగుఱి, సంకటము
సంబారము, సంబారు } త. ఉప్పు చింతపండులో నగునది,కూరలోవేసెడు రసవర్గము
సంబావులు. దే. ధాన్యవిశేషము
సంబాళించు. త. ఆదరించు
సంబాళిగలు. త. పావకోళ్లు
సంబుద్ధి. స. సంబోధనము
సంబెళ. దే. వక్కలాకులతిత్తి, అడపము
సంబోధనము. స. పిలుపు, ఆహ్వానము
సంభ్రమము. త. సంబరము
సంభరువు, సంభరుక } స. పావలు
సంభవము. స. పుట్టుక, హేతువు, కూడిక
సంభవించు, సంభవిల్లు } స. పుట్టు, ప్రాప్తమవు
సంభళి. స. శంభలి
సంభారము. స. చక్కఁగా భరించుట, సమూహము, పదార్థసంచయము, సర్వపూర్ణత్వము.కూరలలోవేయురసవర్గము
సంభావన స. సమ్మానము, తలఁపు, ప్రసిద్ధి దక్షిణ
సంభావనీయము. స. సంభావింపఁదగినది
సంభావించు. స. చక్కఁగా తలఁచు, సమ్మానించు
సంభావితము. స. చక్కఁగా తలఁపఁబడినది, సమ్మానింపఁబడినది
సంభావ్యము. స. సంభావింపఁదగినది
సంభావ్యుడు. స. గౌరవింపఁదగినవాఁడు
సంభాషణము. స. చక్కఁగా మాటాడుట
సంభాషించు. స. చక్కఁగా మాటాడు

సంభూతము. స. పుట్టినది, చేరినది, తగినది
సంభూతి. స. పుట్టుక, అర్హత, శక్తి
సంభూయ. స. చేరిన, కలసిన
సంభూయకారి. స. కూడపనిచేయువాఁడు, తోడి యుద్యోగి
సంభూయసముత్థానము. స. వర్తకములోని పాలిభాగము, ద్రవ్యార్జనము కొఱకు చేరిన వర్తకసంఘము
సంభృతము. స. చేక్కఁగా భరింపఁబడినది
సంభృతి. స. చేక్కఁగా భరించుట
సంభేదము. స నదీసంగమము, వికసించుట, కూడిక
సంభోగము. స. మంచిసుఖము, సురతము
సంభోగించు. స. కలియు, రమించు
సంభోజకుఁడు. స. లెస్సఁగా తినువాఁడు
సంభ్రమము. స. వేగిరపాటు, భయము, ఆదరము, ఉత్సాహము
సంభ్రమించు. స. వేగిరపడు, తొందరపడు
సంమంత్రణము. స. ఇతరులతో నాలోచించుట
సంమృష్టము. స. వస్త్రాదులచేత శోధింపఁబడినది, చేక్కఁగా తుడువఁ బడినది, కడుగఁబడినది
సంయతము. స. కట్టఁ బడినది
సంయత్తు. స. యుద్ధము, పోరు
సంయమనము. స. బంధనము, వ్రతము
సంయమని. స. యమునిపట్టణము
సంయమము. స. హింసాదులవలన విరమించుట
సంయమి. స్త. ముని
సంయాత్ర. స. సముద్రప్రయాణము

స్సంయామము. స. సంయమము
సంయావము. స. భక్ష్యవిశేషము
సంయుక్తము. స. కూడుకొన్నది
సంయుగము. స. యుద్ధము, పోరు
సంయుతము. స. మిక్కిలి కూడుకొన్నది
సంయోగము. స. కూడిక, సంగము
సంయోగవిరుద్ధము. స. కలుపుటవలన రోగములను గలుగఁజేయు భోజనపదార్థము
సంయోజనము. స. చేరిక
సంయోజితము. స. మఱియొక దానితో కూర్పఁబడినది
సంరంభము. స. వేగిరపాటు, ఆటోపము
సంరంభి. స. సంరంభము కలవాఁడు
సంరంభించు. స. వేగిరపడు, ఆటోపించు
సంరక్షించు. స. పోషించు, పాలించు, కాపాడు
సంరబ్ధము. స. సంరంభము నొందినది
సంరావము. స. ధ్వని
సంరూఢము. స. పెరిఁగినది, అంకురించినది
సంరోధము. స. ఆటంకము
సంరోధి. స. విఘ్నము చేయునది
సంరోధించు. స. నిరోధించు, ఆటంకము చేయు
సంలాపము. స. ప్రీతితోడి పరస్పరసంభాషణము
సంవత్సరము. స. ఏఁడాది
సంవత్సరాది. స. సంవత్సరముయొక్క మొదటి దినము, ఉగాది
సంవననము } స. వశక్రియ
సంవదనము }
సంవరణము. స. కప్పుట, దాఁచుట, మిష, రహస్యము

సంవరము. స. సంబరము
సంవర్జనము. స. ఇతరులద్రవ్యమును తాను వాడుకొనుట
సంవర్తకము. స. బలరాముని నాఁగలి
సంవర్తము. స. ప్రళయము, మేఘవిశేషము
సంవర్తిక. స. క్రొత్తతామర పూఱేకు
సంవలితము. స. చేరినది
సంవలితుఁడు. స. చుట్టుకొనఁబడినవాఁడు
సంవసథము. స. గ్రామము
సంవాదము. స. సమాచారము, వాదము, సంభాషణ
సంవాసితము. స. పరిమళింపఁ జేయఁబడినది
సంవాహకుఁడు. స. ఒళ్లుపిసుకువాఁడు
సంవాహనము. స. ఒళ్లుపిసుకుట, చేక్కఁగా మోసికొని పోవుట
సంవిక్తము. స. వేఱుచేయఁబడినది
సంవిత్తి. స. తెలివి, అంగీకారము
సంవిత్తు. స. జ్ఞానము, సంకేతము, ప్రతిజ్ఞ, అంగీకారము
సంవిధానము. స. ఏర్పాటు, ఆదరణము, అతిథిసత్కారము చేయుట
సంవీతము.స.హారమువలెవేసికొన్న జేంజెము, చుట్టుకొనఁబడినది
సంవృతము. స. చుట్టుకొనఁబడినది
సంవేగము. స. వేగిరపాటు, త్వర
సంవేదము. స. సుఖదుఃఖాదులను తెలిసికొనుట, వాది ప్రతివాదుల పరస్పర ప్రాగల్భ్యము
సంవేది. స. ఎఱిఁగినవాఁడు
సంవేశము. స. పీఠము, నిద్ర
సంవేశిని. స. తలవాకిటిచోవడి
సంవ్యానము. స. ఉత్తరీయము, వస్త్రము
సంశప్తకుఁడు స. తిరుగనని ఒట్టుబెట్టుకొని యుద్ధము చేయువాఁడు, శూరుఁడు
సంశయము. స. సందేహము
సంశయాళువు. స. సంశయించుస్వభావము గలవాఁడు
సంశయించు. స. సందేహించు
సంశయిత. స. సంశయించువాఁడు
సంశ్రయము. స. ఆశ్రయము, అండ
సంశ్రయించు. స ఆశ్రయించు,అండగొను
సంశ్రవము. స. అంగీకారము
సంశ్రితము. స. ఆశ్రయింపఁ బడినది
సంశ్రుతము. స. అంగీకరింపఁబడినది
సంశ్లిష్టము. స. కౌఁగిలింపఁబడినది, సంశ్లేషింపఁబడినది
సంశ్లేషము. స. ఆలింగనము
సంశ్లేషించు. స. కౌఁగిలించు
సంసక్తము. స. కదిసినది, చేరినది
సంసక్తి. స. చేరిక
సంసత్తు. స. కొలువుకూటము, సభ
సంసరణము. స. సంసారము, బాట పట్టణమునుండివెడలుట, యుద్ధప్రారంభము,
సంసరించు. స. పుట్టు [గవను
సంసర్గము. స. సంబంధము, చేరిక
సంసారచక్రము. స. జననమరణపరంపర
సంసారము. స. ఆలుబిడ్డలతోడి యునికి, పుట్టుక [కులస్త్రీ
సంసారి. స. సంసారముగలగృహస్థు,కాఁపు
సంసిక్తము. స. తడిసినది [మోక్షము
సంసిద్ధి. స. చేక్కనిసిద్ధి, స్వభావము,
సంసిద్ధుఁడు. స. సంపూర్ణుఁడు
సంసృతి. స. సంసారము

సంసృష్టము. స. సంసర్గము నొందినది

సంసృష్టి. స. సంసర్గము, కలయిక

సంసేకము. స. తడుపుట [సవ చేయుట

సంసేవనము. స. పరిచర్యచేయుట, ఉపా

సంస్కరించు. స. చక్కఁజేయు, శవమును దహనముచేయు, పక్వముచేయు

సంస్కారము. స చక్కఁజేయుట,శవమును దహనముచేయుట, పాకము, మునుపను భవించినది తలంపునకు వచ్చుట, సంకల్పము, చేమవు. సిద్ధముచేయుట, వంట, అలంకరించుట, అభిప్రాయము, కర్మ, ఉపనయనము

సంస్కృతము. స. ఒకానొక భాష, చక్కఁజేయఁబడినది, వ్యాకరణశిక్షితమైనది, పక్వము చేయఁబడినది, అలంకరింపఁబడినది, శ్రేష్ఠమైనది

సంస్క్రియ. స. చక్కఁజేయుట, శవమును దహనముచేయుట [యస్త్రవిశేషము

సంస్తంభనము. స. శత్రువును కదలనీయని

సంస్తంభించు. స. స్థాపించు, సిద్ధముచేయు

సంస్తరము. స. పడక, యజ్ఞము

సంస్తవకారి. స. స్తోత్రము చేయువాఁడు

సంస్తవము. స. చక్కని స్తుతి, పరిచయము

సంస్తావము. స. యజ్ఞములయందు బ్రాహ్మణులు వేదబుక్కులను చెప్పుట

సంస్త్యాయము. స. ఇల్లు, విరివి, సమూహము

సంస్థ. స. ఉనికి, మేర, నాశము, గుంపు, స్థితి, స్వభావము, వృత్తి, సత్ప్రవర్తనము, ముగింపు, పోలిక, మరణము, కనబడుట

సంస్థాత. స. చక్కఁగా నిలుచుండువాఁడు

సంస్థానము స. సన్నివేశము, మృత్యువు, రాజ్యము, చతుష్పథము,ఆకృతి, గుంపు, ఉనికి, తావు, గుఱుతు, మంచిస్థితి

సంస్థానికుఁడు. స. సంస్థానాధిపతి, ప్రభువు

సంస్థాపనము. స. స్థాపించుట, నిర్ధారణ చేయుట

సంస్థితము. స. చచ్చినది, చక్కఁగానుండినది

సంస్థితి. స. చావు, చక్కనియునికి

సంస్పర్శ. స. కోరింద మొక్క

సంస్పర్శము. స. చక్కని స్పర్శము

సంస్పృష్టము. స. తాఁకఁబడినది

సంస్పృహ. స. వాంఛ, కోరిక

సంస్ఫాలనము స. చెఱచుట

సంస్ఫోటము. స. యుద్ధము, పోరు

సంహతము. స. చక్కఁగాఁజేరినది

సంహతలము. స. మ్రొక్కుటకువ్రేళ్లుచేఁచి కూర్చిన చేదోయి

సంహతస్తని. స. క్రిక్కిఱిసిన స్తనములు గల స్త్రీ [సమూహము

సంహతి. స. చేరిక, దట్టము, అంగీకారము,

సంహననము. స. శరీరము, ఒడలుపిసుకుట

సంహరణము. స. సంహరించుట

సంహరించు. స. చంపు

సంహర్త, సంహారకుఁడు } స. సంహరించువాఁడు

సంహారము. స. సంహరణము, నాశము చేయుట,చంపుట, యుగాంతము,గుంపు, వెనుకకులాగుట, ముగింపు, నేర్పు

సంహిత. స. వర్ణసంయోగము, వేదమునందు కొంతభాగము, శాస్త్రము

సంహితము. స. చేర్పఁబడినది, సంధింపఁ బడినది

సంహూతి. స. అనేకులు చేరి పిలిచిన [పిలుపు

సంహృతము. స. సంహరింపఁ బడినది

సంహృతి. స. సంహారము

సకలము. స. సర్వము, కలతోఁ గూడినది

సకళాతు } దే. మేలైన కంబళిదినుసు
సకలాతు }

సకాశము. స. సమీపము, ఎదుట, సమక్షము

సకి. త. చెలికత్తె, ఆఁడుది

సకిన. త. కృత్రిమపక్షి, కీఁచు కీఁచుమను ధ్వని, కీఁచుబిళ్ళ, బొమ్మ

సకినంపుఁబులుఁగు. దే. పక్షివిశేషము

సకినము } త. శుభసూచకనిమిత్తము,
సగినము } శుభాశుభసూచకవాక్యము, శకునము

సకినలమంచెము. దే. కీఁచు కీఁచుమని మ్రోఁగెడు మంచెము

సకియ. త. చెలికత్తె, ఆఁడుది

సకిలించు. దే. గుఱ్ఱముకూయు, హేషించు

సకిలింత. దే. గుఱ్ఱపుకూఁత, హేష

సకుఁడు. త. చెలికాఁడు, స్నేహితుఁడు

సకృచ్ఛ్రీము. స. సమస్తము

సకృత్తు. స. ఎప్పుడైననొకమాటు

సకృత్ప్రజము. స. కాకి

సక్తము. స. ఒకటతగిలినమనస్సు, కూడినది

సక్తి. స. చేరిక [గలవాఁడు

సక్తుఁడు. స. తగులుకొన్నవాఁడు, ఆసక్తి

సక్తుఫల. స. జెమ్మిచెట్టు

సక్తువు. స. పేలపిండి, పిండి

సక్థి. స. తొడ

సఖి. స. చెలికత్తె, స్నేహితుఁడు, సహాయుఁడు

సఖిత. స. స్నేహము

సఖుఁడు. స. స్నేహితుఁడు, సహాయుఁడు

సఖ్యపడు. దే. సమాధానపడు, అనుకూలపడు

సఖ్యము. స. స్నేహము

సఖ్యుఁడు. స. స్నేహితుఁడు

సగంధుఁడు. స. స్నేహితుఁడు, గంధముతోఁ గూడినవాఁడు

సగటు. త. చేదరంగమునందు శకటము

సగతు. దే. గుఱ్ఱపుపల్లముమీఁద చేయఁ బడిన బంగారుతీఁగె మోడిపని, తీఁగె మోడిగాఁజేసిన సరిగపని

సగపాలు. దే. సగము

సగము. త. అర్ధము

సగరము. స. విషముగలది [వాఁడు

సగరుఁడు. స. ఒకానొకచక్రవర్తి, విష్ముర

సగర్భ్యుఁడు. స. ఒకతల్లి కడుపునఁ బుట్టిన

సగిన. త. సకిన [తోఁబుట్టువు

సగిలించు. దే. సకిలించు

సగిలింత. దే. సకిలింత

సగుటు. దే. సరాసరి [గుణసహితము

సగుణము. స. గుణములుగలది, సాత్త్వికాది

సగోత్రుఁడు. స. జ్ఞాతి

సగ్గారి. త. నక్క

సగ్గాలము. త. నక్క [తిరుగకుండుట

సగ్గిసముగ్గిసలు. దే. ఉద్దుగుడుపు, ఊపిరి

సగ్గు. దే. అడఁగు, తగ్గు

సగ్గెడ. దే. చెంబు, కూజా

సద్ధి. స. బంతికుడుపు

సచివుఁడు. స. మంత్రి, స్నేహితుఁడు, సహాయుఁడు
సచ్చేమము. దే. చిల్లరరొక్కమప్పు
సచ్చే. దే. చేచ్చే
సచ్ఛూద్రుఁడు. స. తగినమంచియాచారము గలశూద్రుఁడు
సజగ్ధి. స. కొందఱుచేరి యొకటిగా భుజించుట, బంతికుడుపు
సజాతీయము. స. ఏకజాతిలోఁ జేరినది
సజీవుఁడు. స. బ్రతికియున్నవాఁడు
సజ్జ. స. కవచము, అలంకరణము
సజ్జక. స. పడకిల్లు, వాసగృహము
సజ్జన. స. ఆయితము సేయుటకై యేనుఁగు మెడనుగట్టెడు నిడుత్రాడు
సజ్జనము. స. రేవు, బెత్తములవారు సందడి లేక తొలఁగించుట
సజ్జము. స. సిద్ధము
సజ్జనుఁడు. స. మంచికులమునందుఁ బుట్టిన వాఁడు
సజ్జితము. స. కవచము తొడిగినది, అలంకరింపఁబడినది
సజ్జుఁడు. స. కవచము తొడిగినవాఁడు అలంకరింపఁబడినవాఁడు, సిద్ధముగా నున్నవాఁడు
సజ్యము. స. అల్లెగలది, సిద్ధముచేయఁబడినది, వింట బాణము సంధింపఁబడినది
సజ్జె. దే. బుట్ట
సజ్జె. త. సస్యవిశేషము, గంటె, శిరోగృహము, సూతికాగృహము, ఆయితము
సజ్జెకము. దే. మనోజ్ఞము
సజ్జెకట్టు. దే. ఆయితము
సజ్జెనకోల. దే. బెత్తము
సజ్జెరసము. త. ధూపద్రవ్యవిశేషము
సజ్జెలు. త. ధాన్యవిశేషము
సజ్జాకారము. త. సర్జకవృక్షమునఁ దీసెడి యుప్పు
సజ్జారము. త. ఏనుఁగును కట్టుచోటు
సటు. త. కపటము, మోసము
సటు. స. సన్యాసులజడ, జూలు
సటీకము. స. టీక లేక వ్యాఖ్యానముకలది
సడ. దే. దట్టమగునాఱువరుస, తసి
సడపు. దే. అపహరించు
సడలు. త. ఊడు, జాఱు, వదలు, ఊడుట
సడలుచు, సడల్చు } త. సడలఁ జేయు
సడలువడు. త. సడలు
సడవ. దే. మార్గము
సడి. దే. అపకీర్తి, నింద, జాడ, ధ్వని
సడించు. దే. దంచు
సడింపులు. దే. చెక్కుఁగాదంచినబియ్యము
సడికియ, సడికె } దే. కుక్కమెడత్రాడు
సడికుడక. దే. అపూపవిశేషము
సడిసన్న. దే. ప్రసిద్ధిగల, నిందలేని
సడిసన్నవాఁడు. దే. నిందలేనివాఁడు
సడుగులు. దే. వంకరమాటలు, కటిప్రదేశమునందలి కీళ్లు
సడ్డ. త. అక్కఱ, లక్ష్యము
సడ్డకుఁడు. త. తోడియల్లుఁడు
సడ్డసేయు. త. లక్ష్యపెట్టు
సణుగు. దే. బాధ
సత్. స. యోగ్యమైన, మంచి

సత. త. ఏడు, సప్తకము
సతతము స. ఎల్లప్పుడు, ఎడతెగనిది
సతనాల్కలజే దే. అగ్ని, సప్తజిహ్వుఁడు
సతము. త. శాశ్వతము
సతాయించు. దే. బాధించు
సతి. స. పతివ్రత, పార్వతి, స్త్రీ, మంచి భార్య
సతీనకము. స. ధాన్యవిశేషము, లంకలు
సతీర్థ్యుఁడు. స. కూడచదువువాఁడు, సహపాఠి
సత్కరించు. స. సన్మానించు.
సత్కారము } స. సన్మానము
సత్కృతి }
సత్కృతుఁడు. స. సత్కరింపఁబడినవాఁడు
సత్క్రియ. స. సత్కారము
సత్త. త. సత్తువ
సత్త. స. ఉనికి, మంచినము, శక్తి
సత్తమము. స. మిగులశ్రేష్ఠము
సత్తముఁడు. స. శ్రేష్ఠుఁడు
సత్తరువు. త. అన్నప్రదానగృహము, సత్త్రము
సత్తా. త. ఏడు
సత్తి. త. ఆయుధవిశేషము, కాళికాదేవి, బలిమి, పార్వతి, వసిష్ఠునికొడుకు
సత్తితాలుపు. దే. కుమారస్వామి, శక్తిధరుఁడు
సత్తు. దే. సీసము [సిండి
సత్తు. త. సత్త్వము, శరీరబలము, సత్యము,
సత్తు. స. నక్షత్రము, ఉన్నది, పూజ్యము, శ్రేష్ఠము, సత్యము, సాధువు, చేదువరి
సత్తువ. త. దేహమునందలి బలము
సత్పథము.స. మంచిత్రోవ, నక్షత్రమార్గము
సత్యంకారము. స. క్రయవిక్రయముల గట్టిమాట, జెట్టి
సత్యము స. నిజము, ఒట్టు, కృతయుగము, ఒకలోకము, నిజమైనది
సత్యవతి స. వ్యాసునితల్లి, నారదుని పెండ్లాము, సోమెదకూర, సత్యముగలది
సత్యసంధుఁడు. స. ఆడితప్పనివాఁడు, సత్యవంతుఁడు
సత్యాకృతి. స. సత్యంకారము
సత్యానృతము. స. వర్తకము
సత్యాపనము. స. సత్యంకారము
సత్త్రము. స ధర్మార్థ మన్నమిడుగృహము, యజ్ఞవిశేషము, ఎడతెగనియీవి, అడవి, కపటము, మంచివారినికాపాడునది
సత్త్రయాగము. స. 13 మొదలు 100దినములవఱకు జరగు నొకయజ్ఞము
సత్త్రశాల. స. ధర్మార్థముగ బిచ్చము మొదలైనవి పెట్టుచోటు
సత్త్రి స. ఎడతెగక దానముచేయువాఁడు
సత్త్వము. స. సత్త, దేహబలము, ఒకగుణము, స్వభావము, మనస్సు, ప్రాణము, జంతువు, తెలివి, ఉనికి, వస్తువు, శ్రేష్ఠత, ప్రయత్నము, భాగ్యము, పృథివ్యాది ద్రవ్యము, నిజము
సత్వరము. స. త్వరితము, వడిగలది
సద. త. ఆఁకుమీఁది నూఁగు
సదంశము. స. పీఁత
సదనము. స. గృహము, జలము
సదపదమగు. దే నలఁగు
సదమదము. దే. నలఁగినది, నాశనము
సదమదముసేయు } దే. నలఁపు, చంపు
సదమదమొనరించు }
సదము } స. సభ, రాజసభ
సదస్సు }

సదసత్ర్. దే. చిదుగుచిత్ర
సదసత్. స. యుక్తాయుక్తమైన, కల్లనిజేము లైన, ఉండిఉండని, ఉత్తమాధమ మైన
సదసద. దే. సదమదము
సదస్యుడు. స. సభికుఁడు
సదా. స. ఎల్లప్పుడు
సదాగతి. స. వాయువు, మోక్షము, సూర్యుఁడు, సర్వేశ్వరుఁడు
సదాటు. దే. దృఢము
సదాతనము. స. శాశ్వతము
సదాతనుఁడు. స. విష్ణువు, శాశ్వతుఁడు
సదాప. త. ఒకానొకచెట్టు
సదావృత్తి. స. బైరాగులు లోనగువారి కిచ్చెడు వంటసామగ్రి లేక భోజన సామగ్రి
సదాశివుఁడు. స. శివుఁడు
సదుపాయము. స. అనుకూలము, తగినసాధ నము
సదృక్షము. స. సరి, సమానము
సదృశము. స. సమానము, తగినది
సదేశము. స. సమీపము
సద్దు. త. చేప్పుడు, ధ్వని
సద్మము. స. గృహము, జలము
సద్యము. స అప్పుడు
సద్భావుఁడు. స. సద్భావముగలవాఁడు
సధర్మము. స. సమానము, ధర్మముతోఁ గూడినది
సధర్మిణి. స. ధర్మపత్ని, భార్య
సధ్ర్యంచుఁడు. స. కూడఁబోవువాఁడు
సధ్రీచి. స. చెలికత్తె
సనగలు. త. ధాన్యవిశేషము, సెనగలు
సనత్కుమారుఁడు. స. వైద్యశాస్త్రకర్త యగుదేవర్షి

సనాతనము. స. శాశ్వతము, పురాతనము దృఢము
సనాతనుఁడు. స. బ్రహ్మ, విష్ణువు, శివుఁడు, శాశ్వతుఁడు
సనాథ. స. మగఁడుగలస్త్రీ, ముత్తైదువ
సనాథము. స. కూడుకొన్నది
సనాభి. స. జ్ఞాతి, సమానుఁడు
సనాభుఁడు. స. సప్తపురుషమధ్యజ్ఞాతి
సని. స. పూజ, సేవ, ఈవి, బ్రతిమాలుకొనుట
సని. త. శని
సనితము. స. ఇయ్యఁబడినది, పొందఁబడినది
సనీడము. స. సమీపము, నీడముతోఁగూడి నది
సను. దే. చేను
సనె. దే. సన్నె
సనెకలు. దే. సన్నెకల్లు
సన్న. త. హస్తాదులచేత చేసెడుసంజ్ఞ
సన్నకద్రువు. స. మోరటిచెట్టు
సన్నకసన్న. దే. మెల్లగా, సులభముగా
సన్నగాఁడు. దే. చీమ, అల్పుఁడు
సన్నగాలి. దే. మందమారుతము
సన్నగించు, సన్నగిల్లు, సన్నగిలు } దే. సన్నమగు, క్షీణించు
సన్నద్ధుఁడు. స. సిద్ధమైనవాఁడు, యుద్ధ మునకలంకరించుకొన్నవాఁడు, ప్రయత్న పడినవాఁడు
సన్నన. దే. సన్నఁదనము
సన్నపిల్లి. దే సాలెపురుఁగు
సన్నపువాఁడు. దే. అల్పుఁడు
సన్నమండెఁగలు. దే. శాలిధాన్యవిశేషము
సన్నము. దే. సూక్ష్మత్వము, సూక్ష్మము

సన్నము. స. అల్పము, కృశించినది, కూర్చున్నది, చింతనొందినది, బలహీనమైనది, శిథిలమైనది, నాశనమైనది, చలనము లేనిది, సమీపమందలిది, పోయినది

సన్నయము. స. వెనుకనున్నదండు, సమూహము

సన్నయేలకి. దే. చిట్టేలకి

సన్నరాష్ట్రము. దే. రాస్న

సన్నవాఱు. దే. సన్నగిల్లు

సన్నవిడి. దే. సన్నని, చక్కని

సన్నసన. త. సులభము

సన్నసన్నము. త. నెమ్మది. ధ్వనిలేమి, దొంగతనము

సన్నహనము. స. కవచము, ప్రయత్నము

సన్నహితము. స. ప్రయత్నింపఁబడినది

సన్నాయి. దే. నాగసరము

సన్నాసి. త. సన్యాసి

సన్నాహము. స. కవచము, ప్రయత్నము

సన్నాహ్యము. స. యుద్ధమునకుఁ దగిన యేనుఁగు

సన్ని. దే. సన్నీ

సన్నికర్షణము. స. సమీపించుట

సన్నికర్షము. స. సమీపము, చేరువ

సన్నికృష్టము. స. సమీపము, సమీపించినది

సన్నిధానము. స. సమీపము, ఆశ్రయము

సన్నిధి. స. సమీపము, చేరువ, ఎదుట

సన్నిపాతము. స. జేన్ని, కలయిక

సన్నిబద్ధము. స. బాగుగా కట్టఁబడినది

సన్నిభము. స. సమానము

సన్నిమిత్తము. స. మంచిశకునము, మంచి కారణము

సన్నివిష్టుఁడు. స. సమీపించినవాఁడు, కూర్చున్నవాఁడు

సన్నివేశము. స. గృహాదులవెనుక నుండెడు స్థలము, కలయిక, సమీపము, తావు

సన్నిహితము. స. సమీపించినది

సన్నిహితుఁడు. స. సమీపబంధువు

సన్నీ. దే. తుపాకీకొనను చెక్కియుండెడు బాఁకువంటికత్తి

సన్నుతము. స. చక్కఁగా స్తోత్రముచేయఁబడినది

సన్నుతి. స. చక్కనిస్తోత్రము

సన్నుతించు. స. చక్కఁగా స్తోత్రముచేయు

సన్నె, సన్నెకల్లు. దే. పచ్చళ్లు మొదలగునవి నూఱుకొనుఱాయి, పట్టము

సన్మాననము. స. గౌరవించుట

సన్మానము. స. గౌరవము

సన్మానించు. స. గౌరవించు, సమ్మానించు

సన్మానితము. స. గౌరవింపఁబడినది, సమర్పింపఁబడినది

సన్యసించు. స. సంసారమును త్యజించు, కామ్యకర్మములను విడుచు

సన్యస్తము. స. సన్యసింపఁబడినది, సమర్పింపఁబడినది

సన్యాసము. స. ఒకఆశ్రమము, సన్యసించుట, మానుకొనుట

సన్యాసి. స. సన్యాసాశ్రమము కలవాఁడు

సపక్షుఁడు. స. బంధువు, అనుచరుఁడు

సపత్ని. స. సవతి

సపత్నీమాత. స. సవతితల్లి

సపత్నుఁడు. స. పగవాఁడు

సపర్య. స. పూజ

సపాట, సపాటము. దే. మట్టము, సమము

సపాదము. స. పాతికతోఁగూడుకొన్నది

సపిండీకరణము. స. చచ్చిన పండ్రెండవ దినమునందు చేసెడు సంవత్సరాంత శ్రాద్ధము

సపిండుఁడు. స. ఏడుతరములలోపలిజ్ఞాతి
సపీతి. స. కొందఱుచేరి యొకటిగాత్రాగుట, సహపానము
సప్త. స. ఏడుతంతులుగలవీణ, పరివాదిని, ఏడు
సప్తకము. స. ఏడు, ఏడవది
సప్తకి. స. ఏడు పేటలుగల ఆఁడుదాని మొలనూలు
సప్తజిహ్వుఁడు. స. అగ్ని
సప్తతంతువు. స. యజ్ఞము
సప్తతి. స. డెబ్బది
సప్తపది. స. సప్తపదములసమాహారము
సప్తపర్ణము. స. ఏడాకులరఁటిచెట్టు
సప్తమము. స. ఏడవది
సప్తమి. స. పక్షమునందుఏడవతిథి, ఏడవది
సప్తల. స. విరజాజిచెట్టు, కలిగొట్టుచెట్టు
సప్తహస్తుఁడు. స. అగ్ని, ఏడుచేతులవేలుపు
సప్తార్చి. స. అగ్ని, క్రూరదృష్టికలవాఁడు
సప్తాశ్వుఁడు. స. సూర్యుఁడు
సప్తి. స. గుఱ్ఱము
సప్పుఁజొక్క. త. ఆశ్లేషానక్షత్రము
సప్పము. త. పాము
సఫలత. స. కార్యనిర్వహణము, సార్థకము
సఫలము. స. ఫలముతోఁ గూడినది, సార్థకము
సబను. త. పీనుఁగు
సబళము. దే. ఆయుధవిశేషము
సబాము. త. స్వభావము
సబిడీ. దే. ఆయుధవిశేషము
సబ్బండు. దే. అనేకభేదములుకలది
సబ్బు. దే. జిడ్డుపోఁగొట్టెడు ఒకవిధమైనకారము

సబ్బుబియ్యము, సగ్గుబియ్యము } దే. ఒకదినుసుధాన్యము, ఒకమొక్కనుండిఉత్పన్నమగు బియ్యమువంటిగింజలు
సబ్రహ్మచారి. స. వేదాధ్యయనమునందు సహపాఠి, సహపాఠి
సభ. స. కొలువుకూటము, గృహము, సమూహము, జూదము
సభర్తృక. స. మగనాలు, పతిపత్ని
సభాజనము. స. చుట్టములు మొదలగు వారిని ఆలింగనాదులచేత సంతోషపఱచుట, గౌరవించుట
సభాపతి. స. సమాజనాయకుఁడు, కుమారస్వామి
సభాసదుఁడు, సభాస్తారుఁడు } స. సభయందుండు ధర్మజ్ఞుఁడు
సభికుఁడు. స. సభయందుండు ధర్మజ్ఞుఁడు, జూదమాడించువాఁడు, న్యాయవాది
సభ్యత. స. మర్యాద, మంచినడవడి
సభ్యము. స. సభకుఁదగినది, మర్యాదగలది, నమ్మకమైనది, హోమరహితాగ్ని
సభ్యుఁడు. స. సభయందుండువాఁడు,మంచివాఁడు
సమ. స. సంవత్సరము, సమానము, సమస్తము, సాధువు
సమంగ. స. ముడుఁగుదామర
సమంజసము. స. న్యాయము, న్యాయముతోఁగూడినది, తగినది
సమంతదుగ్ధ. స. జెముడు మొక్క
సమంతభద్రుఁడు. స. బుద్ధదేవుఁడు
సమంతము. స. మేర
సమకట్టు. దే. యత్నించు, సిద్ధపఱచు, సేకరించు, చేయు, ఏర్పఱచు, కవచము

సమకాలీనులు. స. ఏకకాలమందున్నవారు
సమకుఱు. దే. సమకూరు
సమకూడు / సమకూరు } దే. లభించు, సిద్ధించు
సమకూరుచు / సమకూర్చు } దే. సమకూరఁజేయు
సమకొను. దే. లభించు, సిద్ధించు
సమకొల్పు. దే. లభింపఁజేయు, సిద్ధపఱచు, వహించు
సమకోలు. దే. లభించుట, సిద్ధించుట
సమక్షము. స. నయనేంద్రియగోచరమైనది, ఎదుట
సమగ్రత. స. పరిపూర్తి
సమగ్రము. స. సమస్తము, సంపూర్ణము
సమగ్రిమ / సమగ్రిమము } స. సమగ్రత
సమచతురస్రము. స. చేదరము
సమజము. స. అడవి,పశుసమూహము,గుంపు
సమజ్ఞ. స. యశము, సమాజ్ఞ
సమజ్య. స. సభ, కీర్తి
సమత. స. సమత్వము
సమదర్శి. స. సర్వభూతములను సమముగాఁ జూచువాఁడు
సమదృష్టి. స. సర్వభూతములను సమముగాఁజూచుచూపు,పక్షపాతములేనిదృష్టి
సమధికము. స. మిక్కిలి యధికమైనది
సమధిగమనము. స. మించుట
సమధిగమము. స. పొందుట
సమధ్వము. స. పదిమందితో ప్రయాణము
సమనుజ్ఞానము.స. పూర్తియైనయంగీకారము
సమన్వితము. స. కూడుకొన్నది
సమపదము. స. విలుకాఁడురెండుకాళ్లతో సమముగా నిలుచుట
సమభిహారము. స. చెప్పినదిత్రిప్పిచెప్పుట, అత్యంతము

సమము. స. సమానము, చేదును
సమయఁజూచు. దే. చంపు
సమయపడు. దే. సంకేతితమగు,యత్నించు
సమయము. స. కాలము, శపథము, సంకేతము, ఆజ్ఞ, ఉచితకాలము,ఆగత్యము, సూత్రము, ఒడంబడిక, సూచన, మేర, సిద్ధాంతము, ముగింపు, జయము
సమయించు. త. చంపు
సమయు. త. చచ్చు, నశించు
సమరత. త. సమర్త
సమరతి. స. ఉపరతికి వ్యతిరిక్తమైనది, సమబంధము
సమరథుఁడు. స. ఒకవిలుకానితో సరిగా నిలిచి పోరెడియోధుఁడు
సమరము. స యుద్ధము
సమరసము. స. సమానరాగము, అభేదము
సమర్ణము. స. బాధింపఁబడినది, అడుగఁబడినది
సమర్త. త. స్త్రీయొక్క ప్రథమఋతువు
సమర్తాడు. దే. ఋతుమతియగు
సమర్థత స సామర్థ్యము, శక్తి
సమర్థనము. స. పట్టినదితగినట్టు నెఱవేర్చుట
సమర్థనీయము. స. సమర్థింపఁ దగినది
సమర్థము. స. అన్వయ యోగ్యమైనయర్థముగలది, హితమైనది
సమర్థించు. స. పట్టినదితగినట్టు నెఱవేర్చు, సాధించు
సమర్థుఁడు. స. గట్టివాఁడు, నేర్పరి
సమర్ధకుఁడు. స. వరము నిచ్చువాఁడు
సమర్పణ. స. పూజ్యులకు ఇచ్చుట
సమర్యాదము. స. సమీపము, సమీపమైనది, మర్యాదతోఁ గూడినది

సమవధానము. స. విశేషశ్రద్ధ

సమవర్తి. స. యముఁడు, అంతట సమము గా వర్తించేవాఁడు

సమవాకారము. స. నాటకభేదము

సమవాయకుఁడు. స. స్నేహితుఁడు

సమవాయము. స. సమూహము, కూడిన సంబంధము

సమవాయి స. వేఱుచేయఁగూడని కారణము

సమవేతము. స కూడినసంబంధము నొంది నది, కలసియున్నది

సమష్టి. స. సమస్తము, మొత్తము, కలసి యుండుట

సమసకము. త. సమాసకము

సమసనము. స. సంక్షేపము, పదములచేరిక

సమసీసము. దే. మల్లబంధవిశేషము

సమసుప్తి. స. యుగాంతరము

సమస్తము. స. సర్వము, అంతయు

సమస్య. స. పరీక్షకు నిచ్చెడు పద్యపాదము, కైపదము

సమాంసమీన. స. ఏఁటేఁటనీ నెడియావు

సమాకర్షి. స. దూరమువ్యాపించేనట్టి పరిమళము

సమాఖ్య. స. యశము, బందుకట్టు, పేరు

సమాగతము. స. చేక్కఁగా వచ్చినది, పొందినది

సమాగమము. స. చేక్కనిరాక, పొందిక

సమాఘాతము. స. యుద్ధము, వధము

సమాచారము. స. చేక్కఁగా నడపుట, వృత్తాంతము, నడవడి

సమాజము .స మనుష్యులగుంపు, ఏనుఁగు, సభ

సమాజికుఁడు. స. సమాజములోఁ జేరియున్న వాఁడు

సమాజ్ఞ. స. కీర్తి

సమాదానము. స. బహుమానములను గ్రహించేట

సమాధానపడు. దే. సమ్మతిపడు

సమాధానము. స. చక్కఁగా ఉంచేట, అంగీకారము, చిత్తముయొక్క స్థైర్యము, ఆక్షేపముకుఁ బ్రత్యుత్తరమిచ్చే

సమాధి. స. మనోలయము, నియమము ధ్యానము, తపస్సు, మానము, ఓర్పు, ధ్యానసంగ్రహణము

సమానము త. సమ్మతి

సమానము. స. నాభియందలి వాయువు, తుల్యము, ఒకటి, సామాన్యము, న్యాయమైనది

సమానయనము. స. చేర్చుట

సమానోదర్యుఁడు. స. ఒక తల్లికడుపునఁ బుట్టిన తోఁబుట్టువు

సమాపకము. స. ముగించేనది, చేంపునది

సమాపత్తి. స. కలసికొనుట, హత్యము

సమాపనము. స. ముగించేట, చేంపుట, సంపాదించేట, నాశము చేయుట, ధ్యానము

సమాపన్నము. స. తటస్థించినది, చేంపఁబడి నది, ముగింపు, పొందఁబడినది, క్లేశము నొందినది

సమాప్తము. స. ముగిసినది, చేచ్చినది

సమాప్తి. స. ముగియిక, చావు

సమాప్తించే. స. ముగించే, చేంపు

సమాప్యము. స. ముగియఁదగినది, చావఁదగి నది

సమాయతము. స. లాగఁబడినది, సాగవేయఁ బడినది

సమాయము. స. వచ్చుట, దర్శించుట

సమాయుతము. స. కూడుకొన్నది, చేర్పఁబడినది

సమాయోగము. స. చేరిక, గుంపు, సిద్ధము చేయఁబడినది

సమారాధనము స. పూజ, బ్రాహ్మణభోజనము

సమాలంబనము. స. ఒక యాధారముపై నుండుట, అంటుకొని యుండుట

సమాలంభము } స. చందనములోనగువానిపూత, నలుగు పెట్టుట
సమాలంభనము

సమావర్తనము. స. వేదాధ్యయనానంతరము వివాహమునకై గురునను జ్ఞ పొందుట

సమావృత్తము. స. సమావర్తనము

సమావృత్తుఁడు. స. వేదాధ్యయనానంతరము వివాహమునకై గురువుచే ననుజ్ఞ పొందినవాఁడు

సమావేశము. స. ఒకచోటకూడ నుండుట, ప్రవేశము, కలయిక

సమావేశితము. స. ఒకచోటకూడనుండినది, ప్రవేశించినది

సమాశ్వాసించు. స. ఊఱడించు

సమాశ్లేషము. స. గాఢాలింగనము

సమాసంజనము. స. తగులము

సమాసంజితము. స. తగిలినది,తగిలింపఁబడినది

సమాసకము.స.శుద్ధాంధ్రపదములసమాసము

సమాసక్తి } స. చేరిక, సంబంధము, మిశ్రితమగుట
సమాసంగము

సమాసము. స. సమర్థములగు పదముల ఏకీభావము, సంక్షేపము, చేరిక, మిశ్రితము, సమాధానముచేయుట, మొత్తము, గుంపు

సమాసర్జనము. స. విడుచుట

సమాసాదనము. స. సమీపించుట, కలసికొనుట, నెఱవేర్చుట

సమాసాదితము. స. పొందఁబడినది

సమాసార్థ. స సమస్య

సమాహర్త. స. పోగుచేయువాఁడు

సమాహారము } స. చెదరినవి ఒకటిగా ప్రోగుచేయుట,సంక్షేపము
సమాహరణము

సమాహితము. స చక్కఁగానుంచఁబడినది, అంగీకరింపఁబడినది

సమాహితుఁడు. స. చక్కఁగా ఉంచఁబడినవాఁడు, అంగీకరింపఁ బడినవాఁడు, సమాధియందున్నవాఁడు

సమాహృతము. స. సంక్షేపింపఁబడినది

సమాహృతి.స.సంక్షిప్తగ్రంథము,సంక్షేపము

సమాహ్వయము. స. నామధేయము,ప్రాణిద్యూతము, యుద్ధము

సమితము. స. కలసికొన్నది, చేరినది, అంగీకరింపఁబడినది, పూర్తిచేయఁబడినది

సమితి. స. సమూహము, యుద్ధము, సంగమము, సమానత్వము, సభ

సమిత్తు. స. యుద్ధము, పోరు

సమిధ. స. చిదుగు, వంటచెఱకు

సమీకము. స యుద్ధము, పోరు

సమీకరణము. స. ఒకటిగాఁ జేయుట, సమానముగాఁ జేయుట

సమీకరించు. స. సమానముచేయు

సమీకృతము. స. ఒకటిగాఁ జేయఁబడినది, సమానముగాఁ జేయఁబడినది

సమీక్షణము. స. చక్కఁగాఁ జూచుట,వెదకుట

సమీక్ష్యకారి. స. ఏపనినేని చక్కఁగా యోచించి చేయువాఁడు

సమీచీనము. స. సత్యము, తగినది, పరిశుద్ధమైనది

సమీపము. స. చేరువ

సమీపస్థుఁడు. స. సమీపమందున్నవాఁడు

సమీపించు. స. చేరువయగు

సమీరణము. స. చక్కఁగా పోవుట, పాఱవేయుట, మరువము

సమీరణుఁడు. స. వాయువు, బాటసారి

సమీరము. స. వాయువు

సమీరితము. స. చక్కఁగా పోయినది, పాఱవేయఁబడినది

సమీరుఁడు. స. వాయువు

సమీహ. స. కోరిక

సమీహితము. స. కోరఁబడినది

సముందనము. స. తడియుట, తేమము

సముఖము. స. ఎదురు, మాటలమారి, సన్నిధి

సముచితము. స చక్కఁగాతగినది

సముచ్చయము. స. చెదరినవానిని ఒకటిగా ప్రోగుచేయుట

సముచ్చయించు. స. సముచ్చయముతో చేర్చు, చేర్చు

సముచ్ఛేదము. స. నిర్మూలముచేయుట, నాశము

సముచ్ఛ్రియము, సముచ్ఛ్రాయము } స. మిక్కిలిపొడుగు, విరోధము

సముచ్ఛ్రితము. స మిక్కిలిపొడుగైనది

సముజ్ఝితము. స. విడువఁబడినది

సముఁడు స. సమానుఁడు

సముతు. దే. కట్టుపాటు, కొన్ని గ్రామముల సమూహము

సముతుకట్టు. దే పనిచేయక కట్టుకట్టు

సముతుపడు దే పట్టుపడు

సముత్కర్షము. స. గొప్పస్థితి

సముత్థానము. స. ప్రయత్నము, సేన, ద్రవ్యార్జనముకొఱకు ప్రయత్నము చేయుట, ద్రవ్యార్జనము, మేలుకొనుట, యుద్ధము

సముత్పతనము. స. ఎగురుట, ఎక్కుట, యత్నము

సముత్పింజము, సముత్పింజలము } స. మిక్కిలికలఁతపాఱిన సేన మొదలగునది

సముత్సవము. స. గొప్పపండుగ

సముదగ్రము. స. ఉన్నతము, స్థూలము

సముదయము. స. చక్కనియుదయము, సమూహము, యుద్ధము

సముదాయము. స సమూహము, యుద్ధము

సముద్గకము స. బరణి, సంపుటము

సముద్ధతి. స. ధూర్తత

సముద్ధతుఁడు. స. గురువుచే శిక్షింపఁబడనివాఁడు, దుడుకువాఁడు

సముద్ధూళించు. స. విబూదిపూసికొను

సముద్భాషించు. స. స్తుతించు

సముద్రనవనీతము. స. చంద్రుఁడు

సముద్రము. స. సాగరము, కడలి

సముద్రియము. స. సముద్రమునది

సముద్వేగము. స గొప్పభయము

సమున్నతి. స. ఎత్తు, హెచ్చు, గర్వము

సమున్నద్ధుఁడు. స. గర్వించినవాఁడు, చేదుపనితన్ను చేదునరిగానెంచుకొనువాఁడు, పుట్టినవాఁడు

సమున్నము స. తడిసినది

సమున్నయము. స. వెనుకనున్నదండు
సమున్మూలనము. స. నిర్మూలము చేయుట
సముపవేశనము. స. గృహము, కూర్చుండఁ బెట్టుట
సముపవేశము. స. కలసి కూర్చుండుట
సమూఢము. స. ప్రోగుచేయఁబడినది, అప్పుడు పుట్టినది, వంగినది, శాంతిపఱుపఁబడినది, శుద్ధిచేయఁబడినది, పెండ్లాడినది
సమూరువు. స. మృగవిశేషము
సమూహ. స. మంచియూహ
సమూహనము. స. చేర్చుట, గుంపు
సమూహని. స. చీఁపురుకట్ట
సమూహము. స. గుంపు
సమూహ్యము. స. యాగాగ్నియందుపయోగింపఁదగిన పేరు
సమృద్ధి. స. మిక్కిలిసంపద, నింపు, అభివృద్ధి
సమృద్ధుఁడు. స. మిక్కిలిసంపదగలవాఁడు, నింపుగలవాఁడు
సమేతము. స. కూడుకొన్నది
సమేలము. త. ఒద్దిక, చేరిక
సమ్మతము. స. సమ్మతియైనది
సమ్మతి. స. అంగీకారము, అనుజ్ఞ, ఇచ్ఛ
సమ్మతించు } స. అంగీకరించు
సమ్మతిల్లు }
సమ్మద, దే. బహుమానము, పారితోషికము
సమ్మదము. స. సంతోషము
సమ్మర్దము. స. రాయిడి, రాపిడి, గుంపు, యుద్ధము, రాచుట, త్రొక్కుట
సమ్మాననము. స. గౌరవించుట
సమ్మానము. స. గౌరవము
సమ్మానించు. స. గౌరవించు
సమ్మానితము. స. గౌరవింపఁబడినది
సమ్మార్జనము. స. శోధనము, కడుగుట, తుడుచుట, శుద్ధిచేయుట, విగ్రహములను కడుగుట
సమ్మార్జని. స. చీఁపురుకట్ట
సమ్మాళికలు. త. పాదరక్షలు
సమ్మితము. స. సమానము, సమానమైనపరిమితిగలది
సమ్మియ } త. కట్టుపాటు, పనిచేయువారు పనిచేయక కట్టుకట్టి తిరుగుబాటు చేయుట
సమ్మె }
సమ్ముఖము. స. ఎదుట
సమ్ముదము. స. మిక్కిలి సంతోషము
సమ్మూర్ఛనము. స. మిక్కిలి మూర్ఛనొందుట, అంతట వ్యాపించుట
సమ్మృష్టము. స. శోధింపఁబడినది
సమ్మెట. దే. పెద్దసుత్తె, ముద్గరము
సమ్మెట. త. కశ
సమ్మెటకోల. దే. ఈఁటె
సమ్మేళనము. స. కలుపుట, కలియుట
సమ్యక్. స. చక్కఁగా, అన్ని, లెస్సగా
సమ్రాట్టు. స చక్రవర్తి
సయించు. దే రుచించు, వహించు
సయితము. దే. సహితము, కూడ
సయితుఁడు. త. సూర్యుఁడు, సవితృఁడు
సయిరణ. త. తాలిమి, సహన
సయ్యాట } దే. సహక్రీడ, లీల, స్త్రీపురుషుల పరిహాసము, సల్లాపము
సయ్యాటము }
సయ్యాటించు. దే. పరిహాసించు
సయ్యోధ } దే. చేరిక, స్నేహము
సయ్యోద్ధ }

సరంగు. దే. ఓడమాలిమికాఁడు

సరంబి. దే. లోపలికప్పు

సర్కటము. దే. తొందర, సంకటము

సరకట్టు. దే. వీణెమెట్టు

సరకము. స. కల్లు,కల్లుత్రాగుట,కల్లుత్రాగెడు గిన్నె

సరకు. దే. అమ్మఁదగినవస్తువు,వస్తువు,లక్ష్యము

సరకుగొను, సరకుసేయు } దే. లక్ష్యపెట్టు

సరగ. త. శీఘ్రముగ

సరగు. త. వేగము

సరఘ. స. తేనెటీఁగ

సరజస్క. స. ముట్టుది

సరటము. స. తొండ

సరడు. త స్త్రీలుమెడనుధరించెడు బంగారు అల్లికతీఁగ, నాను

సరణి. స. త్రోవ, వరుస

సరత్ని. స. పిడివెలితిమూర

సరదారు. త. శూరుఁడు, రౌతు

సరదు. దే. సమభాగముగాపంచు, క్రమముగా నుంచు

సరదుకొను. దే ఉన్నదానితోఁగడపుకొను

సరపణి. దే. గొలుసు

సరపువ్వులు. దే. పుష్పసరములు

సరబడి. దే. ద్వారము, స్నేహము

సరభసము. స. త్వరతోఁ గూడినది

సరభసిల్లు. దే. త్వరపడు

సరమ. త. శ్రమము

సరమ. స. విభీషణుని పెండ్లాము,ఆఁడుకుక్క

సరమగొను. దే. శ్రమపడు

సరము. త. ముక్కుగాలి, స్వరము

సరము. స. హారము, కొలను

సరవడి. దే. గడ్డిమొదలగువానిని తెచ్చెడి బండిపరమువంటి ఈడ్చెడు సాధనవిశేషము, ఈడిక

సరవి. దే. క్రమము, వరుస

సరవెంద. దే. తీక్ష్ణగంధవృక్షము

సరస. దే. సమీపము, అర్ధాసనము

సరస.స. తెల్లతెగడచెట్టు,రసముతోఁగూడినది

సరసము. స. రసయుక్తము, మనోహరము, పరిహాసము, చౌక

సరసర. త. మిక్కిలిశీఘ్రముగ

సరసి. స. సరస్సు, కొలను

సరసిజనాభుఁడు. స. విష్ణువు

సరసిజభవుఁడు. స. బ్రహ్మ

సరసిజము, సరసీరుహము } స. కమలము

సరసు. దే సరదు, సమభాగముగా పంచు

సరసు, సరస్సు } స. కొలను

సరసుఁడు. స. రసికుఁడు

సరస్వంతము. స. సముద్రము

సరస్వంతుఁడు. స. కుబేరుఁడు, రసికుఁడు, తెలిసినవాఁడు

సరస్వతి. స. పలుకుఁజెలి, పలుకు, నదీవిశేషము, స్త్రీలలో శ్రేష్ఠురాలు, మనువు పెండ్లాము

సరళ. స. తెల్లతెగడచెట్టు

సరళము. స. గకారాదివర్గతృతీయవర్ణము, ఔదార్యముగలది, వంకరకానిది

సరళి. స. రాగధోరణి

సరాగము. దే. ఒద్దిక

సరాగము. స. రాగముతోఁ గూడినది

సరాలి. దే. గోడపలె గుడారముచుట్టు నేర్పఱచిన తెర
సరాబు. దే. నగలుమొదలైనవాని నమ్ము వర్తకుఁడు, రూపాయలు మొదలగువాని చెలామణిని పరీక్షించు నుద్యోగియుఁడు
సరాసరి. దే. సరసిచూడఁగా నేర్పడినసమత్వము, సగటు
సరాళము. స. సరళము, సరియైనది
సరి. దే. పగుల్లువాఱినసందు, సందు
సరి. త. హారము, సమము,యుక్తము, సమాప్తము, పూర్ణముగా, అంగీకారార్థకము, మిట్టపల్లములులేనిది,సమసంఖ్య,ఋజువు
సరించు. స. పోవు
సరిక. స. నూఱు పేటలహారము
సరికట్టు. దే. సరిపడు
సరికడచు. దే. మించుమించు, మీఱు
సరిగ. త. హారము, జలతారు
సరిగొను. దే. చెంపు, రూపుమాపు
సరిచేయు. త. నాశముచేయు,చక్కచేయు
సరిచూచు. త. సంప్రతించు
సరితూగు. దే. సమానమగు
సరిత్తు. స. నది
సరిత్పతి. స. సముద్రుఁడు
సరిదాఁకు. దే. సరికట్టు, దృష్టాంతమగు
సరిపడు. త. అనుకూలమగు, యుక్తమగు, సమానమగు
సరిపణి } దే. బంగారుమొదలగువానితోఁ
సరిపణీ } జేయఁబడిన గొలుసు, హార
సరిపెణ } విశేషము
సరిపుచ్చు. దే. సరిపోవఁజేయు, సరిపెట్టు
సరిపోవు. దే. సమానమగు, సమాధానమగు అయిపోవు, నశించు

సరిప్రొద్దు. త. సగమురాతిరి
సరిబిత్తరము. దే. మల్లబంధవిశేషము
సరిబేసులు. దే. బాలక్రీడావిశేషము
సరియ. దే. పగుల్లువాఱినసందు, సందు, రంధ్రము
సరియగు. దే. నశించు, సమానమగు
సరియించు. దే. అఖండదీపమునకు నూనె సిద్ధముచేయు
సరీసృపము. స. పాము, ప్రాఁకెడిజంతువు
సరుగు. దే. పెరుఁగు, వర్ధిల్లు
సరుగుడు. దే. చేలుగుడు
సరుడు. త. బాణము
సరుదు. దే. ఎల్ల, సరిహద్దు
సరువడము. దే. ముద్ద
సరేసు. దే. ఒకవిధసుబంక
సరోజము. స. పద్మము
సరోజిని. స. తామర, తామరకొలను
సరోరుహము. స. తామర, కమలము
సర్గము. స. అధ్యాయము, విసర్జనము, నిశ్చయము, స్వభావము, సృష్టి
సర్జకము. స. వేఁగిసచెట్టు
సర్జకాక్షారము. స సజ్జాకారము
సర్జనము. స. విడుచుట
సర్జము } స. మద్దిచెట్టు, సాలవృక్షపుబంక
సర్జ్యము }
సర్జరసము. స. యక్షధూపము
సర్పణము. స. ప్రాఁకుట, పరుగుట
సర్పము. స. పాము
సర్పరాజు. స. వాసుకి
సర్పశిరము. స. అభినయహస్తవిశేషము

సర్పి. స. నేయి, జలము, గజ్జివంటి రోగ విశేషము
సర్పిణి. స. ఆఁడుపాము
సర్జ్యి. స. బాలెంతకిచ్చెడుమందు,కాయము
సర్వంసహా. స. భూమి
సర్వజనీనము. స. సమస్తజనులకు సంబంధమైనది
సర్వజిత్తు. స. ఒకసంవత్సరము
సర్వజ్ఞుఁడు. స. బుద్ధదేవుఁడు, శివుఁడు, సమస్తము నెఱిఁగినవాఁడు
సర్వతాపనుఁడు. స. మన్మథుఁడు
సర్వతోభద్ర. స. గుమ్ముడుచెట్టు
సర్వతోభద్రము. స. నాలుగుదిక్కుల వాకిండ్లుగల రాజగృహము, వేపచెట్టు
సర్వతోముఖము. స. ఆకాశము, జలము
సర్వతోముఖుఁడు. స. ఆత్మ, బ్రహ్మ, శివుఁడు
సర్వత్ర. స. అంతట
సర్వదా. స. ఎల్లప్పుడు
సర్వథా. స. అన్నివిధములచేత
సర్వధారి. స. ఒకసంవత్సరము
సర్వధురీణము. స. అన్నిబరువులను మోసెడి యెద్దు
సర్వభక్షకుఁడు.స.అగ్ని, అన్నిటిని భక్షించువాఁడు
సర్వమంగళ. స. పార్వతి
సర్వము. స. సమస్తము, అంతయు
సర్వరసము. స. సర్జరసము
సర్వల } శర్వల } స. చిల్లకోల, తోమరము
సర్వలింగి.స వేదబాహ్యుఁడు, పాషండుఁడు
సర్వవేదుఁడు. స. సమస్తధనమును దక్షిణగా నిచ్చి యజ్ఞముచేసినవాఁడు

సర్వాంగీణము.స.ఎల్లయవయవములయందు వ్యాపించినది
సర్వాత్మకత్వము స. సర్వాంతర్యామిత్వము
సర్వానుభూతి. స. తెల్లతెగడచెట్టు
సర్వాన్నీనుఁడు. స. అందఱియన్నమును భుజించువాఁడు
సర్వాభిసారము. స. యుద్ధమునకు సమస్తబలము నాయిత్తపడుట
సర్వార్థసిద్ధుఁడు. స. శాక్యబుద్ధదేవుఁడు
సర్వేశ్వరుఁడు. స. ఈశ్వరుఁడు, సార్వభౌముఁడు
సర్వౌఘము. స. సర్వాభిసారము
సర్షపము. స. ఆవాలు
సజ్జు.దే.స్రుక్కుటయందగు ధ్వన్యనుకరణము
సల. దే. ఏటికాలువ లోనగువానినీళ్లు ఆవలికిఁబోవుటకు నడుమ నడ్డముగా నిలిపెడు జెల్లితడక
సలక. దే. చిన్నగోనె, రెండున్నరతూము
సలగ. దే. సలగపాఱ, పాఱచిప్ప
సలగము. త. విష్ఠ, మలము
సలప. దే. సలగ
సలసల. దే. క్రాఁగుటయందగుధ్వన్యనుకరణము
సలాక. త. బంగారులోనగువాని కమ్మి
సలాపము దే. సముద్రములో ముత్యాల చిప్పలేఱుట
సలాము. దే. హూణమ్లేచ్ఛాదులకుఁ గాని వారిచరులకుఁ గాని చేయువందనము
సలి. దే సందడి
సలించు. త. చలించు
సలికము. దే. అల్పము

సలిగ. దే. ప్రాపు, ఆశ్రయము
సలితము. దే. కొలువుడుకానినికొలువునుండి త్రోయుట
సలిలము. స. ఉదకము
సలుగ. దే. ధాన్యముకొలుచేటప్పుడు ఇంత యని గుఱుతుకై దోసిటితో నెత్తి పోసెడు ధాన్యపుకుప్ప, కొలుచేవానికి పుట్టికింతయని ఇచ్చెడు పెచ్చుధాన్యము, పెచ్చు, దీనినే సలగయనివాడెదరు
సలుగు. త. ఏదుపంది
సలుగుడు. దే చక్రములు లేనిబండి, చేలుగుడు
సలుపు. దే. చేలుపు, బాధ, చేయు
సలువ. దే. సలుగ
సలువు. దే. సలుగు
సల్లకి. స. అందుగుచెట్టు
సల్లపనము. స. సల్లాపము
సల్లాపము. స. పరస్పరసంభాషణము
సల్లాపించు. స. పరస్పరము సంభాషించు
సవ. దే. జోడ
సవడి. దే. సపడి
సవతాలు దే. సవతి
సవతి. త. తోడిపెండ్లాము, సపత్ని
సవతితల్లి దే. మాఱుతల్లి, విమాత
సవతు. త. సామ్యము, సమానము
సవదండవల. దే. ఒకదినుసువల
సవదరించు. త. వహించు, తాల్చు
సవనము స. యజ్ఞము, సోమపానము
సవము. త. సగము
సవము. స యజ్ఞము, కల్లుతేట
సవయస్కుఁడు స. స్నేహితుఁడు, సమాన వయస్సుగలవాఁడు

సవర. దే. చక్కనైనది, చేదునైనది, ఒక మూఢజాతి
సవరచేయు. దే. చక్కఁజేయు, చేదనుచేయు,
సవరణ, సవరణము } దే. వాహనాద్యలంకరణము, పరికరణము, సేవ, సౌమ్యము
సవరణసేయు. దే. వాహనాదులనలంకరించు
సవరణించు. దే. సవరణచేయు
సవరఁదనము, సవరు } దే అందము
సవరన. దే. చేక్కన, చేదును
సవరపుమెకము. త. చమరమృగము
సవరము. త. చమరమృగముతోఁక
సవరించు. దే. అలంకరించు, చేక్కఁబఱుచు, కూర్చు, తాల్చు, చేయు
సవరింత. దే. సవరించుట
సవరింతసేయు. దే. సవరించు
సవరిల్లు. దే. అందమగు, ఒప్పు
సవాయి. దే. ॰మేహరోగవిశేషము
సవి. దే. అని, ఇత్యర్థకము
సవిత, సవితృఁడు } స. సూర్యుఁడు, తండ్రి
సవిత్రి. స. తల్లి, ఆవు
సవిధము, సవేశము } స. సమీపము
సవైలక్ష్యము. స. అస్వాభావికము, బలాత్కారమైనది
సవ్యము. స. ఎడమ, కుడి, ప్రతికూలము, అనుకూలము, ఎడమచేయి, దక్షిణదిక్కు
సవ్యసాచి. స. అర్జునుఁడు
సవ్యేష్ఠ, సవ్యేష్ఠుఁడు } స. సారథి

సవ్వడి. దే జోడ

ససి. దే. బాగు, ఆరోగ్యము, నిగ్గు, ఆరోగ్యముగలది

ససి. త. పైరు, మొలక

ససువు. దే. సాధువు

సస్కాని. దే. రెండుడబ్బులనాణెము

సస్యము / శస్యము } స. పైరు, వృక్షాదిఫలము

సస్యసంవరము. స. మద్దిచెట్టు

సస్సెము. త. పైరు, సస్యము

సహ. స. చేమంతిమొక్క, భూమి

సహకారము. స. తియ్యమామిడిచెట్టు, సహాయము

సహకారి. స. సహాయుఁడు

సహగమనము. స. కూడఁబోవుట, భార్య భర్తతోఁ గూడ చితిఁజొచ్చి చచ్చిపోవుట, సాగుమానము

సహగామి. స. కూడఁబోవువాఁడు

సహచరము. స. ములుగోరంటమొక్క, కూడఁ దిరుగునది

సహచరిత్వము. స. మిత్రత్వము

సహచరి. స. స్నేహితురాలు, భార్య, ములుగోరంట మొక్క

సహచరుఁడు. స. స్నేహితుఁడు, కూడఁ దిరుగువాఁడు

సహజ. స. తోడఁ బుట్టినది

సహజము. స. స్వభావము, కూడఁబుట్టినది, న్యాయము

సహజుఁడు. స. తోడఁబుట్టినవాఁడు

సహత / సహత్వము } స. చేరిక, సహవాసము

సహధర్మిణి. స. అగ్నిసాక్షికముగా పెండ్లాడిన పెండ్లాము

సహనము. స. ఓర్పు, ఓర్చునది

సహపంక్తి. స. కూడా భోజనముచేయుట

సహపాఠి. స. కూడఁ జేసువువాఁడు

సహము. స. బలిమి, వెలుఁగు, వేగము, ఓర్పు, హేమంతఋతువు, మార్గశీర్షమాసము

సహయాయి. స. మార్గమందు కూడఁ బోవువాఁడు

సహవాసము. స. కూడనుండుట, స్నేహము, సంసర్గము

సహసానము. స. ఓర్పుగలది

సహస్యము. స. పుష్యమాసము

సహస్రదంష్ట్రము. స. వేయికోఱలుగల చేఁప

సహస్రపత్రము. స. తామర, కమలము

సహస్రపాదుఁడు. స. విష్ణువు, సూర్యుఁడు

సహస్రము. స. వేయి, అనేకము

సహస్రవీర్య. స. గఱికమొక్క

సహస్రవేధి. స. ఇంగువ, వేయిటిని వేధించునది

సహస్రాంశువు. స సూర్యుఁడు

సహస్రాక్షుఁడు. స. ఇంద్రుఁడు

సహాధ్యాయుఁడు. స. సహపాఠి

సహాయత / సహాయ్యము } స. సహాయులసమూహము, సాహాయ్యము, తోడు పాటు, స్నేహము

సహాయుఁడు. స తోడైనవాఁడు, స్నేహితుఁడు, వెంటవచ్చువాఁడు

సహారువు. దే. జూదమునందలి పరిభాష

సహాసనము. స కూడకూర్చుండుట

సహించు. స. ఓర్పు, సైఁచు

సహితము. స. కూడుకొన్నది, సంయుతము, కూడ

సహిష్ణువు స. ఓర్చువాఁడు

సహృదయుఁడు. స. మంచిమనసుగలవాఁడు

సహోఢుఁడు. స. దొంగిలింపఁబడిన సొత్తుతో పట్టుకొనఁబడిన దొంగ

సహోదరుఁడు. స. తోడఁబుట్టినవాఁడు
సహోరుఁడు. స. మౌని, జ్ఞాని
సహ్యజ. స. కావేరీనది
సహ్యము. స. ఆరోగ్యము, సౌఖ్యము, ఒకా నొకకొండ, సహింపఁ దగినది
సళించు. దే. దుఃఖించు, నిందించు
సళుపరించు. దే. వ్రణములోనగునది పో టెత్తు
సళుపరింత. దే. సళుపరించుట, సళుపు
సళుపు } దే వ్రణములోనగునదిపోటెత్తు,
సలుపు } వ్రణములోనగువాని పోటు, చేలుపు
సళువు. దే. భారమైనది
సళ్లు. త. సడలు

సా

సా. త. వృత్తియందుసామశబ్దముయొక్క లుప్తశేషము, సగము
సాంకర్యము. స. కలసినది
సాంకవము. స. సంకుమదము, జేవాది
సాంకాలిక. స. ప్రతిదినము నిచ్చేడుపడ్డి
సాంకేతికము. స. సంకేతమువలన నేర్పడినది
సాంక్షేపికము. స. సంగ్రహింపఁబడినది
సాంఖ్యము. స. యోగవిశేషము
సాంగతికుఁడు. స. క్రొత్తగావచ్చినవాఁడు, పనిమీఁదవచ్చినవాఁడు, కృతపరిచయుఁడు, అతిథి
సాంగత్యము. స. చేరిక, స్నేహము
సాంగము. స. పూర్ణము
సాంగోపాంగము. స. సంపూర్ణము
సాంగ్రామికశాస్త్రము. స. యుద్ధశాస్త్రము
సాంగ్రామికుఁడు. స. సేనాధిపతి
సాంఘాతికము. స. ప్రాణోపద్రవకరము, విశేషనాశకరము
సాంతపనము. స. ఒకవ్రతము
సాంతానికుఁడు. స. సంతానముకొఱకు పెండ్లిచేసికొను బ్రాహ్మణుఁడు
సాంత్వనము. స. ఓదార్చుట
సాంత్వము. స. సామోపాయము, దాక్షిణ్యము, మధురవాక్య
సాందృష్టికము. స. అప్పుడుగలిగెడుఫలము
సాంద్రము. స. అడవి, దట్టమైనది
సాంధివిగ్రహికుఁడు. స. సంధినో యుద్ధమునో నిర్ణయించుమంత్రి
సాంధ్యము. స. సంధ్యాసంబంధమైనది
సాంపరాయము. స. యుద్ధము, ఆపద, రాఁగలకాలము
సాంపరాయికము. స. యుద్ధము
సాంప్రతము. స. యుక్తము, ఇప్పుడు
సాంప్రదాయికము. స. సంప్రదాయము చేతఁ గలిగినది
సాంబశివుఁడు } స. శివుఁడు
సాంబుఁడు }
సాంబ్రాణి. దే. సంబరేచుచెట్టువలనఁగలిగెడు ధూపద్రవ్యవిశేషము
సాంబ్రాణి. త. ఉత్తమాశ్వము
సాంబ్రాణివత్తి. దే. ఊఁదువత్తి
సాంయాత్రికుఁడు. స. ఓడవర్తకుఁడు
సాంయుగీనుఁడు. స. యుద్ధమునందు నేర్పుగలవాఁడు
సాంవత్సరికము. స. ఆబ్దికము, సంవత్సరాంతమున జేరుగునది

సాంవత్సరుఁడు. స. జ్యోస్యుఁడు, జ్యోతిష్కుఁడు
సాంవాదికుఁడు. స. వాదముచేయువాఁడు
సాంశయికుఁడు స. సంశయము నొందిన మనసుగలవాఁడు
సాంసారికము. స. ప్రపంచసంబంధమగునది
సాంసిద్ధికము. స. స్వాభావికమైనది, తనంతట కలిగినది
సాంస్థానికుఁడు. స. తనదేశస్థుఁడు
సాంహననికము. స. శరీరసంబంధమైనది
సాంహసీనకము. స. శరీరసంబంధమగునది
సాఁకు. దే. కాపాడు, పెంచు
సాఁగఁదీయు. దే. ప్రార్థించు, సాఁగఁగొట్టు
సాఁగిలఁబడు. దే. సాష్టాంగనమస్కారము చేయు
సాఁగు. దే. దీర్ఘమగు, దండాకారముగ నేలకు వ్రాలు, ఆయుధవిశేషము
సాఁడు. దే. రేతస్సు, బుతుజలము
సాఁతు. దే. గోనెలునేయువారిజాతి, సమర్పించు
సాకతము. దే. ఊఁటడింపు, అనుగ్రహము
సాకము. దే. ఉత్సవము, వ్యాజము
సాకల్యము. స. సకలత్వము, సమస్తము
సాకిరి. త. సాక్షి
సాకు. దే. వ్యాజము, మిష
సాకేతము స. అయోధ్య
సాక్షాత్కరించు. స. ప్రత్యక్షమగు
సాక్షాత్కారము. స. సాక్షాత్కరించుట
సాక్షాత్కృతుఁడు. స. సాక్షాత్కరించిన [వాఁడు
సాక్షాత్తుగ. స. ప్రత్యక్షముగ
సాక్షి. స. ఏదేని ఒకకార్యమును విని గాని కనిగాని తెలిసినవాఁడు,నిష్పక్షపాతము చేతఁ జూచువాఁడు
సాక్షిభూతుఁడు. స. చూచుచుండువాఁడు
సాక్ష్యము. స. సాక్షిచెప్పుమాట
సాఖ్యము. స. స్నేహము, సఖ్యము
సాగనంపు. దే. ప్రయాణమై పోవువారిని కొంతదూరము తీసికొనిపోయి విడుచు
సాగరము. దే. నెయ్యినూనె మొదలగునవి నింపిన సిద్దెజోడు
సాగరము. స. సముద్రము, ఏనుఁగు చెవి యందలి మదము
సాగవేయు. దే. పుచ్చు, పంపు
సాగు. దే పోవు, ప్రవర్తిల్లు, యత్నించు, జరగు, వ్యవసాయము
సాగుపాటు. దే. జరగుపాటు, జీవనము, మంచిస్థితి
సాగుబడి. దే. పైరుపెట్టుట, కృషి, సాగుపాటు
సాగ్నికుఁడు. స. అగ్నిహోత్రమును జేయుచుండు గృహస్థుఁడు
సాచివ్యము. స. సచివత్వము
సాజాత్యము. స. సజాతిత్వము, పోలిక
సాజీము. త. సహజము
సాట } దే. వర్తకులు ఒక వస్తువు నిచ్చి
సాటా } మఱియొక వస్తువును మార్చుకొనుట, పరివర్తనము
సాటాకోటి. దే. సాటాబేరము
సాటి } దే. సమానము
సాటిక }
సాతము. స. సంతోషము
సాతల. స. సంబనురేవృక్షము
సాతి. స. అవసానము, దానము, దుఃఖాలము
సాతు. త. వర్తకజనసమూహము, బాట సారులగుంపు
సాత్కరించు. స. అధీనముచేయు
సాత్కృతము. స. అధీనముచేయఁబడినది

సాత్యవతేయుఁడు. స. వ్యాసుఁడు

సాత్రాజితి. స. సత్యభామ

సాత్త్వికము. స. రోమాంచాదికము, సత్త్వ గుణమువలనఁ గలిగినది, సాధుత్వము, నిజమైనది

సాత్త్వికుఁడు. స. తిన్ననివాఁడు

సాదన. త. అభ్యాసము, శరాభ్యాసము

సాదనకాఁడు }
సాదనజోడు } దే. మల్లుఁడు

సాదనము. స. ఇల్లు, అలసటపొందుట, నాశము చేయుట

సాదము. దే. అన్నము

సాదము. స. నైర్మల్యము, విషాదము, శరణము, అడుగున చేరుట, అలసట, కార్శ్యము, నష్టము, నాశము, బాధ, స్వచ్ఛత, పలచేన

సాదరము. స. సస్నానము

సాదరుఁడు. స. సస్నానముచేయువాఁడు

సాది. స. గుఱ్ఱపురౌతు, మావటీఁడు, సారథి, అశ్వశిక్షకుఁడు

సాదు. త. సాధువైన గోమహిష్యాదికము, మంచిది, మంచివాఁడు

సాదృశ్యము. స. సామ్యము, పోలిక, దృష్టాంతము

సాధకము. స. సాధించేనది, ఉపకరణము, అభ్యాసమున కీయఁబడునది

సాధకుఁడు. స. యక్షిణీవిద్య చేయువాఁడు, యోగి, సాధించువాఁడు

సాధనము. స. సాధించుట, ఉపకరణము, ఉపాయము, ధనము, హేతువు, నివర్తనము, మగగుఱి

సాధనీయము. స. సాధింపఁ దగినది

సాధర్మ్యము. స. సామ్యము, పోలిక

సాధారణ. స. ఒక సంవత్సరము

సాధారణము. స. సామాన్యము, సమానము

సాధారణస్త్రీ }
సామాన్యవనిత } స. లంజ, భోగముది

సాధారణ్యము. స. సాధారణత్వము

సాధించు. స. నెఱవేర్చు, సమకూర్చు

సాధితము. స. నెఱవేర్పఁబడినది, పొందఁబడినది, జయింపఁబడినది

సాధితుఁడు. స. దండుగ పుచ్చుకొనఁబడినవాఁడు, సాధింపఁబడినవాఁడు

సాధిమ. స. మంచిది, శ్రేష్ఠ్యము

సాధిష్ఠము. స. మిక్కిలి పదిలము, మిక్కిలి మంచిది

సాధీయసుఁడు. స. మిక్కిలి దిటవుగలవాఁడు, మిక్కిలి మంచివాఁడు

సాధువాదము. స. బాగుగా చెప్పఁబడినదని అఱచుట, స్తోత్రము

సాధువు. స బుద్ధదేవుఁడు, మునీశ్వరుఁడు, మంచివాఁడు, చేకఱనివాఁడు, వడ్డికిచ్చి బ్రదుకువాఁడు, బైరాగి, మంచి, దుష్టుఁడుకాని

సాధ్యము. స. ఒక గ్రహయోగము, సాధింపఁ దగినది

సాధ్యుఁడు. స. గణదేవతావిశేషము, సాధింపఁ దగినవాఁడు

సాధ్వసము. స. భయము

సాధ్వి. స. పతివ్రత, క్రొత్తడి

సాధ్వితుఁడు. స. ముని

సాన. త. కెంపులు మొదలైనవానియొక్క హెచ్చుతగ్గులు మొదలైనవానిని పో

తాచెదుతాయి, కత్తులు మొదలగునవి నూఱెదుతాయి, గంధముతీసెడుతాయి

సానకత్తి. త. సాదనచేయుకత్తి

సానపట్టు. దే. రత్నములకు మెఱుఁగుపెట్టు, పదునుపెట్టు

సానలవాఁడు. దే. మణులను బాగుచేయు వాఁడు

సాని. త. అధిపురాలు, వేశ్య,భార్య,ప్రభు భార్య, అశ్వారోహకుఁడు,మంత్రసాని

సానిక. దే. మట్టికంచేము, మల్ల

సానికరణము. దే. కరణముక్రింది వేఱొక కరణము

సానివాఁడు. దే. బోగము కులమువంటి ఒక కులమువాఁడు

సానునయము. స. మర్యాదగలది

సానుమంతము } స. పర్వతము
సానుమత్తు

సానువు. స. కొండనెత్తము కొన, అడవి

సాన్నాయ్యము. స. హవిస్సు

సాన్నిధ్యము. స. సామీప్యము, ఎదుట

సాపడు. దే. సాపాటుచేయు, భుజించు

సాపత్నేయుఁడు. స. సవతికొడుకు

సాపత్న్యము. స. సపత్నీత్వము, సవతితనము

సాపాటు. దే. సాపడుట, భోజనము

సాప్తపదీనము } స. స్నేహము
సాప్తపదము

సాఫల్యము. స. సఫలత, సఫలత్వము

సాబాలు. దే. సమాంశము, సగము

సామంజస్యము. స. సమంజసత్వము,యుక్తత

సామంతరాగోల. దే. ఆయుధవిశేషము

సామంతుఁడు. స. ఒకదేశము పొలిమేరకు చేరికనున్నరాజు

సామగుఁడు. స. సామవేదపాఠకుఁడు

సామగ్రి. స. సమగ్రత, ఉపకరణము, వస్తువులు

సామజము. స. ఏనుఁగు, సామవేదమువలనఁ బుట్టినది

సామము. స. ఒకవేదము, మంచిమాట, అనుకూల ప్రవర్తనరూపమైన యొక యుపాయము

సామయికము. స. సమయమునకు సంబంధించినది, సరియైనది, ఒడంబడిక ప్రకారము జరుపఁబడునది

సామరస్యము. స. సమరసత్వము, ఒద్దిక

సామరి. త. సామునేర్చినవాఁడు

సామర్థ్యము. స. నేర్పు, యోగ్యత, శక్తి

సామవాయికుఁడు. స. మంత్రి, ముఖ్యుఁడు

సామాజికుఁడు. స. సభయందుండువాఁడు, ఒకసమాజములోఁ జేరియున్నవాఁడు

సామాన్య. స. సర్వసాధారణనాయిక

సామాన్యము. స. సామ్యము, సాధారణము

సామాన్యుఁడు. స. అల్పుఁడు, తుచ్ఛుఁడు

సామి. త. రాజు, ప్రభువు, పెనిమిటి, కుమారస్వామి

సామిధేని. స. అగ్నిని ప్రజ్వలింపఁ జేయు నపుడు పఠించెడు ఋక్కు, సమిధ

సామిమల. త. కుమారస్వామి వసియించి యుండు ఒకానొకపర్వతము

సామీప్యము. స. సమీపత్వము

సామీప్యుఁడు. స. ఇరుగుపొరుగువాఁడు

సామీరి. స. హనుమంతుఁడు, భీముఁడు

సాము. త. సగము, వ్యాయామము, గరిడీ

సాముకంటిచేమక్కు. దే. పుబ్బనక్షత్రము

సాముద్రము. స. భాగ్యసూచకదేహలక్షణము, సముద్రమునఁ బుట్టినది

సాముద్రికము. స. భాగ్యసూచక దేహలక్షణమును తెలుపుశాస్త్రము, సముద్రసంబంధమైనది

సాముద్రికుఁడు. స. సాముద్రికశాస్త్రము నెఱిఁగినవాఁడు

సామెత. త. లోకోక్తి

సామ్యము. స. సమత్వము, పోలిక

సామ్రాజ్యము. స. సమ్రాట్టుతనము, అధికారము

సామ్రాణి. త. ఉత్తమాశ్వము, సాంబ్రాణి

సాయంకాలము. స. మునిమాపు

సాయంతనము. స సాయంకాల సంబంధమైనది

సాయకము. స. బాణము, కత్తి

సాయము. త. సాహాయ్యము

సాయము. స. సాయంకాలము, బాణము

సాయిలవాఁడు. దే. డుబుడక్కవాఁడు

సాయుజ్యము. స. సహాయోగము, పరబ్రహ్మములో లీనమయ్యెడు పదవి

సారంగము. స. ఇఱ్ఱి, ఏనుఁగు, తుమ్మెద, వానకోయిల, చిత్రవర్ణముగలది

సారంగి. దే. వాద్యవిశేషము

సారకము. స. విరేచనకారి

సారఘము. స. నేయివంటి వర్ణముగల తేనె

సారణ స. గొంతెమగోరు చెట్టు

సారణమ్ము. దే. శ్యేనవిశేషము

సారణము. స. అతిసారరోగము

సారణి. స. కాలువ, గొంతెమగోరు చెట్టు, షడ్జస్వరముఁ బలికెడు తంతి

సారణికుఁడు. స. బాటసారి

సారథి. స. తేరుగడపువాఁడు, నియంత

సారము. స. జలము, ధనము, న్యాయ్యము, బలిమి, చేవ, మూలగ, శ్రేష్ఠము, స్థిరాంశము, రసము

సారమేయము. స. కుక్క

సారమేయి. స. ఆఁడుకుక్క

సారవము. స. సరయూనదిసంబంధమైనది

సారసనము. స. మూఁడు పేటలుగల ఆఁడుదాని మొలనూలు, కవచముఁ దొడిగినవాని నడికట్టు

సారసము. స. తామర, బెగ్గురుపక్షి

సారస్యము. స. సరసత్వము

సారస్వతము. స. సరస్వతీ సంబంధమైనది

సారళ్యము. స. సూటి, యోగ్యత

సారా }
సారాయి } త. మద్యము, కల్లు

సారాంశము. స. నిగ్గు, సత్త, స్వారస్యము

సారి. దే. తడవ

సారి. త. యుద్ధయాత్ర

సారి. స. చేదరంగమాడువాఁడు

సారించు. స. చాఁచు, తెఱచు, విసరు, సరిదీయు

సారు. దే. నాట్యగతిభేదము

సారువ. దే. కట్టవలె వేయించెడి యిసుక లోనగువానిదిబ్బ, కట్ట, కాలువ, వంతెన, గట్టు

సారువా. దే. వర్షాకాలమునందు నీరాసరాను పండెడు పల్లపుపంట

సారూప్యము. స. సమానరూపత్వము

సారె. దే. కూఁతురు నత్తగారింటికిఁ పంపునపుడు పంపెడువరుస, కుమ్మరవానిచక్రము, మాటిమాటికి

సారె. త. సొగటాలకాయ, గోరువంక, పాచిక, వీణమెట్టు
సారెకు. దే. మాటిమాటికి
సారెలు. దే. వీణెమెట్లు
సారెసత్తు. దే. జోతిక లనుపిండివంటలోని భేదము
సార్థకము. స. సఫలము, ప్రయోజనము
సార్థము. స. జంతుసమూహము, వర్తకజన సమూహము, అర్థముతోఁ గూడినది
సార్థవాహుఁడు. స. వర్తకుఁడు,ముఖ్యుఁడు
సార్థికుఁడు. స. వర్తకుఁడు
సార్ద్రము. స. తడిసినది
సార్ధము. స. అరతోఁగూడినది, అనఁగా ఒకటిన్నర
సార్వకామికము.స. సమస్తకోరికలనిచ్చునది
సార్వకాలికము. స. ఎల్లకాలముండునది
సార్వజనికము } స. అందఱకు సంబంధించి
సార్వజనీనము } నది, సామాన్యమైనది
సార్వత్రికము. స. ఎల్లచోటులకు సంబంధించినది
సార్వభౌమము. స. ఉత్తరపు దిక్కునం దుండెడి యేనుఁగు
సార్వభౌముఁడు. స. చక్రవర్తి
సాల్లా. దే. కార్యసిద్ధి, అనుకూలము
సాల. త. ఇల్లు, చావడి
సాలగ్రామము.స.విష్ణుమూర్తి చిహ్నితశిలా విశేషము
సాలపర్ణి } స. ముయ్యాకుపొన్నచెట్టు
శాలపర్ణి }
సాలభంజిక. స. వస్త్రదంతకాష్ఠాదులచేఁ జేయఁబడినబొమ్మ
సాలము. స వృక్షము, ప్రాకారము, మద్దిచెట్టు, కోట
సాలారిక. స. యుద్ధమందుజయించితెచ్చిన [స్త్రీ
సాలావృకము. స. కుక్క, నక్క, కోఁతి, తోఁడేలు
సాలీఁడు. దే. సాలెవాఁడు, సాలెపురుగు
సాలు } దే. రాంకవము, సన్నవస్త్రము
శాలు }
సాలువు } దే. సాలు
శాలువు }
సాలె. త. సాలెవానికులము
సాలెపట్టు. దే. సాలెపురుగు నేసిననేఁత, ఆశాబంధము
సాలెపురుగు. త. బొద్దునందలి నూలువిడిచి నేఁతనేసెడియొకపురుగు
సాలెవాఁడు. దే. నేఁతనేయువాఁడు
సాలోక్యము. స. సమానలోకత్వము, దేవునితో నుండుట
సాల్వడు. దే. నిస్సారమగు, ఒఱగు
సావకాశము. స. వ్యవధానము
సావధానము. స. గమనము, శ్రద్ధ
సావలి } దే. డుబుడక్కవాఁడు
సావలీఁడు }
సావాసము. త. సహవాసము
సావాసి. త. సావిదల్లుఁడు
సావి. దే. కాలము, ఇత్యర్థము, తీరాపండక మునుపే ఎండిపోయినపైరు
సావిక. స. మంత్రసాని
సావిత్రము.స.దినముయొక్క ఐదవభాగము
సావిత్రి. స. సరస్వతి, పార్వతి,సత్యవంతుని భార్య
సావిత్రుఁడు స. ఒకవస్తువు, శివుఁడు
సావు. దే. చావు
సాష్టాంగము. స. సాఁగిలఁబడి దండము పెట్టుట

సాసువులు. దే. ఆవాలు

సాస్న. స. గంగడోలు

సాహచర్యము. స. కూడనుండుట

సాహనము. స. సహనము

సాహసము. స. తెగువ, దండోపాయము

సాహసించు స. సాహసము చేయు, తెగించు

సాహసికుఁడు, సాహసుఁడు } స. సాహసము కలవాఁడు, దోఁపిడికాఁడు, దుర్మార్గుఁడు

సాహస్రము. స. సహస్రముల సమూహము

సాహస్రుఁడు. స. సహస్ర బలమునకధికారి

సాహాయకము, సాహాయ్యము } స. తోడుపాటు, సహాయత్వము, స్నేహము

సాహిణము. దే. గుఱ్ఱపుశాల

సాహిణి, సాహిణీ } దే. గుఱ్ఱపువాఁడు

సాహితి, సాహిత్యము } స. అర్థజ్ఞానము, కూడిక, పాండిత్యము

సాహు. దే. సాహుకారు

సాహేబు. దే. ప్రభువు, తురుష్కుఁడు

సాహో దే. చోపుదారు చేసెడు హెచ్చరిక

సాళగము. స. తిలతండుల న్యాయమున నైనరాగమేళనము

సాళగించు. స. మిళితమగు

సాళగింపు. స. మేళనము

సాళువము. దే. శ్యేనవిశేషము

సాళ్వుఁడు. దే. కుక్కకీయఁబడిన పేరు

సాళ్వము. దే. సాళువము

సి

సింగఁడు. త. నృసింహుఁడు, ఎఱుకువాఁడు, కోపించినవాఁడు

సింగపుఁబీఁట. త. సింహాసనము

సింగము. త. సింహము

సింగళము. త. సింహళద్వీపము

సింగాణి. త. ఒకదినుసువిల్లు, విల్లు, కొమ్ముతో చేసినది

సింగారపుఁదోఁట. దే. ఉద్యానవనము

సింగారము. త. అలంకారము, చక్కఁదనము, శృంగారము

సింగారి. త. శృంగారవతియగు స్త్రీ

సింగారించు. త. అలంకరించు

సింగి. త. ఎఱుకుది, కోపము

సింగిణి త. విల్లు

సింగినాదము. త. ఊఁదెడుకొమ్ము వాద్యము, వెఱ్ఱిచేష్ట

సింగిలీకము. దే. పెద్దనల్లకోఁతి

సింగోట. దే దివిదారికొమ్ము

సిందుకము. స. వావిలిచెట్టు

సిందురము. త. సిందూరము, వావిలిచెట్టు

సిందువారము. స. వావిలిచెట్టు

సిందూరము. స. చెందిరము, వావిలిచెట్టు

సిందూరితము. స. ఎఱ్ఱఁగాఁ జేయఁబడినది

సింధురము. స. ఏనుఁగు

సింధువు. స. ఒకానొకయేఱు, సముద్రము, ఏనుఁగు, ఒకదేశము

సింహద్వారము. స. తలవాకిలి

సింహనాదము. స. ఏనుఁగులు మొదలైనవి భయపడుటకై వీరులుచేసెడు ధ్వని, బొబ్బ

సింహపుచ్ఛి. స. నక్కతోఁకపొన్నచెట్టు

సింహము. స. సింగము, ఒకరాశి

సింహాలము. స. తగరము, ఇత్తడి, చెట్టుపట్ట, సింహళద్వీపము

సింహాసంహననుఁడు. స. సర్వాంగసుందరుఁడు

సింహాణము
సింఘాణము } స. ఇనుపత్రుప్పు, చీమిడి

సింహావలోకనము. స. శబ్దాలంకారవిశేషము

సింహాసనము. స. సింహముఖమేర్పఱిచిన స్వర్ణమయమైన యున్నతపీఠము

సింహాస్యము. స. అడ్డసరపుచెట్టు

సింహి. స. రాహుతల్లి, ఆఁడుసింహము, అడ్డసరపుచెట్టు, ములకచెట్టు

సింహుండము. స. జెముడుచెట్టు

సిక. త. సిగ, జుట్టు

సికత. స. ఇసుకనేల, మొరపనేల, ఒకవ్యాధి

సికతలు. స. ఇసుక

సికతిలము. స. ఇసుకగలనేల

సికఫలము. స. సీకాయ

సికా. త. ముద్ర

సికాయుంగరము. దే. ముద్దుటుంగరము

సిక్తము. స. తడిసినది

సిక్థము. స. మైనము, మెతుకు, అన్నము, ముద్ద

సిక్యము. స. ఏనుఁగుయొక్క స్తనాగ్రము నందలిమదము

సిగ. త. సిక

సిగపూలు. దే. శిఖయందుఁ గట్టెడి భూషణము. సికను జుట్టుకొను పుష్పములు

సిగబంతి. దే. సిగదండ, శేఖరము

సిగము. దే. సివము

సిగర
సిగరి } త. దధిశర్కరాదికృతలేహ్యము, కొన్ని సంబారువులు చేర్చి పక్వము చేసిన మజ్జిగ

సిగరము. త. శిఖరము

సిగినాలు. దే. నాణెమైనపక్కలు

సిగ్గరి. దే. లజ్జకలవాఁడు, లజ్జగలది

సిగ్గరికత్తియ
సిగ్గరికత్తె } దే. లజ్జగలది

సిగ్గఱి. దే. సిగ్గుచెడు

సిగ్గిడి. దే లజ్జచెడినవాఁడు, లజ్జచెడినది

సిగ్గు. దే. స్త్ర్యాదులచేఁ గలిగెడు మనస్సంకోచము, లజ్జ

సిగ్గుపడు. దే. సిగ్గుఁజెందు, లజ్జించు

సిగ్గుపాటు. దే. సిగ్గుపడుట

సిగ్గువోవు. దే. సిగ్గుచెడు

సిచయము. స. వస్త్రము, జీర్ణవస్త్రము

సిడము. దే. ధ్వజము, ధ్వజస్తంభము

సిడి. దే. ఏతపుమ్రాను, గ్రామదేవత జాతరలో నొకనివీఁపున గాలము గ్రుచ్చిగాని ఒకనిని గంపలోఁ గూర్చుండఁ బెట్టిగాని త్రిప్పునట్టిదూలము, అంకుశము

సిడిముడి. దే. కోపము

సిత. స. చెక్కెర, వెన్నెల, సారాయి

సితచ్ఛత్ర. స. సదాపమొక్క

సితము. స. తెల్లపులుము, తెలుపులు, తెల్లనిది

సితవీర్య. స. జీలుగుచెట్టు

సితశివము. స. ఇందుప్పు

సితాభము
సితాభ్రము } స. కర్పూరము

సితుఁడు. స. శుక్రుఁడు, తెల్లనివాఁడు

సిద్దాయము. త. వెచ్చపుసొమ్మునందుఁగూడఁ బెట్టినధనము, వ్యయశేషము

సిద్దీ. దే. మంచిబలముగల నల్లనియొకజాతివాఁడు

సిద్దె } దే. తోలుతో కట్టినపాత్రము
సిద్దియ }
సిద్ధక్రియ. స. పరమహంసక్రియ
సిద్ధము. స. ఒకగ్రహయోగము, ఆయిత్త మైనది, ఈడేఱినది, వండఁబడినది
సిద్ధాంతము. స స్థిరమైనపక్షము, నిర్ణయింపఁ బడినది, జ్యోతిషగ్రంథము, నిర్ణయము
సిద్ధాంతి. స. జ్యోతిశ్శాస్త్రము తెలిసినవాఁడు, తత్త్వశాస్త్రమును తెలిసినవాఁడు
సిద్ధాంతీకరించు. స. సిద్ధాంతముచేయు
సిద్ధాయము. స. కప్పము
సిద్ధార్థము. స. తెల్లావాలు
సిద్ధార్థి. స. ఒకసంవత్సరము
సిద్ధార్థుఁడు. స. శాక్యబుద్ధదేవుఁడు
సిద్ధి స. ఈడేఱుట, ఒకగ్రహయోగము, వాంఛితప్రాప్తి. పూర్తి
సిద్ధించు. స. ఈడేఱు, సమకూడు
సిద్ధుఁడు. స. దేవయోనివిశేషము, వ్యాసాది ఋషి
సిధ్మము. స. సిబ్బెము, సిబ్బెముగలది
సిధ్మల. స. ఉప్పుఁజేఁప, సిబ్బెముగలది
సిధ్మలుఁడు. స. శోఫరోగముగలవాఁడు
సిధ్యము. స. పుష్యనక్షత్రము
సినీవాలి. స. చంద్రకళకానవచ్చెడి యమావాస్య, పార్వతి
సిపాయి. దే. కాలిబంటు
సిబ్బి. దే. ఇత్తడిమూఁకుడు
సిబ్బితి. దే. సిగ్గు
సిబ్బితికత్తె. దే. సిగ్గుగలస్త్రీ
సిబ్బితికాఁడు. దే. సిగ్గుగలవాఁడు
సిబ్బెము } త. దేహమునందుఁ గలిగెడి యొకదినుసుపొడ, శోఫ
సిబ్బియము }
సిర. స. నాడి, ఈనె, బోలునరము
సిరంగఁడు. త. శ్రీరంగనాథుఁడు
సిరంగము. త. శ్రీరంగము, దక్షిణదేశము నందలిదివ్యక్షేత్రము
సిరము. త. తల, చేల్లనిది, కర్పూరము
సిరము. స. పిప్పలికట్టె
సిరసు. త. తల
సిరా. దే. మషీరసము, కాగితముమీఁద వ్రాయుటకుపయోగించు ద్రవద్రవ్యము
సిరాజి } దే. దేశవిశేషము, శ్రేష్ఠము
సిరాజీ }
సిరాణము. దే. ఆయుధవిశేషము
సిరి. త. లక్ష్మి, సంపద, శోభ
సిరిగందము. త. శ్రీచందనము, శ్రీచందన వృక్షము
సిరిగట్టు. త. శ్రీశైలము
సిరిచూలి. దే. మన్మథుఁడు
సిరిమంతుఁడు. త. శ్రీమంతుఁడు
సిరిసింగణావత్తి. దే. బాలక్రీడావిశేషము
సిలాజిత్తు. త. ఒకానొకమందుదినుసు
సిలుగు. దే. ఉపద్రవము, ఆపద
సిల్హాము. స. ధూపద్రవ్యవిశేషము, చిల్లమడ్డి
సివఁగి } దే. ఒకానొక మృగము, తరక్షువు
సివంగి }
సివము. దే. దేవతావేశము
సివ్వఁగి. దే. సివంగి
సిషాధయిష. స. ఋజువుపఱుపవలెనను నిచ్ఛ
సిసువు. త. పసిబిడ్డ, శిశువు
సిసృక్ష. స. సృజింపనిచ్ఛ
సిసృక్షువు. స. సృజింప నిచ్ఛగలవాఁడు
సిసృప్స. స. పోవనిచ్ఛ

సిస్పృప్సువు. స. పోవనిచ్ఛగలవాఁడు
సిస్తు. దే అందము, సొంపు
సిల్లి దే. అంకుశము, బరిగోల

సీ

సీ. దే జుగుప్సార్థమందు చెప్పుమాట
సీ. త. శ్రీ
సీకాయ. దే. జిడ్డును పోఁగొట్టెడి యొకా నొకకాయ
సీకారి. త. పాటపాడువాఁడు, గాయకుఁడు
సీత. స. శ్రీరామునిభార్య, నాఁగటిచాలు, ఆకాశగంగ
సీతాశోకచిలుక. దే. పెద్దఱెక్కలు గల యొకపురుగు
సీతాఫలము. స. ఒకానొకపండు
సీతాభోగములు. స. శాలిధాన్యవిశేషము
సీతు / సీతువు } త. చేలి, చేలికాలము
సీత్కారము. స. ధ్వనివిశేషము
సీత్యము. స. ఒకసారిదున్నిన భూమి
సీదరపుఁబెద్ద. దే. శేషుఁడు
సీదరము. దే. దారిద్ర్యము
సీదరము. త. సర్పము, సర్పకంచుకము
సీద్యము. స. సోమరితనము
సీద్రము. దే. సీదరము
సీమ. దే. దేశము, ప్రదేశము, రాజ్యము
సీమ. స. ఎల్ల, పెడతల, పరిమడి, గుఱుతు, ఒడ్డు, దిగంతము, మేర
సీమంతము. స. పాపట, గర్భిణీస్త్రీలకు చేయు నొకకర్మము
సీమంతితము. స. వేఱుచేయఁబడినది, వెండ్రుకలు
సీమంతిని. స. ఆఁడుది
సీమాటి. త. భాగ్యశాలినియైన యాఁడుది
సీరపాణి. స. బలరాముఁడు
సీరము. స. నాఁగలి
సీరాంగము. స. కఱ్ఱు
సీరి. స. నాఁగటిజోదు, బలరాముఁడు
సీల. దే. చీల
సీలమండ. దే. చీలమండ
సీవనము. స బట్టకుట్టుట
సీవని. స. సూది
సీవిరి. దే. వింజామరము, ఆలవట్టము
సీసకము. దే. కిరీటము, మల్లబంధవిశేషము
సీసకము. స. సీసము
సీసము. దే. మల్లబంధవిశేషము, ఒకానొక పద్యము, కోపము
సీసము. స. సత్తు

సు

సు. స. మంచి, మిక్కిలి అనునర్థములను తెలుపునట్టి ఉపసర్గము
సుంకము. త. అమ్ముఁడుసరకులమీఁదిపన్ను, ప్రతిబంధము, శుల్కము
సుంకరి. దే. సుంకముతీయువాఁడు, శుల్కహారి
సుంకరిమెట్టు దే. సుంకము పుచ్చుకొనెడు చోవడి
సుంకరీఁడు / సుంకీఁడు } దే. సుంకము పుచ్చుకొను వాఁడు
సుంకు. దే. సస్యకుసుమము, పెండ్లియందు పళ్లెరమునఁ బోసి వధూవరులమీఁద చెరుగు బియ్యము
సుంకు. త. ప్రతిబంధము
సుంకేసలము. దే. వృక్షవిశేషము
సుంత. దే. కొంచెము, రవంత

సుందరము. స. చేక్కనిది
సుందరి. స. చేక్కనియాఁడుది, స్త్రీ
సుందరుఁడు. స. చేక్కనివాఁడు
సుకందకము. స. నీరుల్లి, మట్టుకాఁకర
సుకత. స. సాధువుకాని యావు
సుకము. త. సౌఖ్యము, భోగము
సుకర. స. సాధువైనయావు
సుకరము. స. సులభము
సుకర్మము.స మంచిపని,ఒకగ్రహయోగము
సుకలుఁడు. స త్యాగభోగవంతుఁడు
సుకవాసి. త. కష్టపడక సుఖముగ నుండు వాఁడు
సుకారి. దే. ఎద్దులమీఁద సరకెత్తించే కొని యూరూరు తిరిగి వర్తకముచేసెడి యొకనీచజాతి
సుకిని. త. సుఖపతి
సుకియ. దే. భక్ష్యవిశేషము, బూరె
సుకుమారము. స. పుండ్రేక్షువు, కోమలము
సుకుమారుఁడు. స. కోమలదేహుఁడు
సుకృతము. స. పుణ్యము, శుభము, చేక్కఁగాఁ జేయఁబడినది
సుకృతి. స. పుణ్యవంతుఁడు,భాగ్యవంతుఁడు
సుక్కురుఁడు. త. శుక్రుఁడు
సుఖ. స, వరుణునిపట్టణము
సుఖజీవనము. స. కష్టములేనివృత్తి
సుఖము.స. సౌఖ్యము, స్వర్గము, సౌఖ్యము గలది, సంతోషము, అభివృద్ధి,క్షేమము, ఆరోగ్యము, దుఃఖోపశమనము
సుఖవర్చ్చకము. స. సజ్జాకారము
సుఖవాసి. స. కారుబుడమమొక్క, సుక వాసి
సుఖి. స. యతి, సుఖముగలవాఁడు
సుఖించు. స. సుఖపడు
సుగంధి. స. నూఁగుదోస, ఇంపైనవాసన గలది
సుగంధిపాల. స. ఒకయౌషధి
సుగంధిమూల. స. మావలిమొక్క
సుగతుఁడు. స. బుద్ధదేవుఁడు
సుగమము. స. సులభము
సుగము. త. సుఖము
సుగుడి. దే. సరసుఁడు
సుగుణి. స. మంచివాఁడు
సుగుమారము. త. కోమలము
సుగ్గడితము. దే. తళుకుచే నేఁతగలవస్త్రము
సుగ్రీవుఁడు. స. ఒకవానరుఁడు, మంచి మెడ గలవాఁడు
సుచకము. స. మొఱిఁగెడికుక్క
సుచరిత్ర. స. పతివ్రత
సుచేలకము. స. సన్నకోక, మంచివస్త్రము కలది
సుజనుఁడు. స. ఇంద్రునిసారథి, మంచి మనుష్యుఁడు
సుడాలము. స. అశ్వగతివిశేషము
సుడి. దే. జలావర్తము, రోమావర్తము, అనిలావర్తము, బుకారపుగుఱుతు
సుడిఁబడు. దే. సుడిపడు
సుడిగట్టు. దే. చక్రవాళపర్వతము
సుడిగాలి. దే. సుడియుగాలి, వాత్య
సుడిగొట్టు. దే. గాలి
సుడిగొను. దే. చుట్టుకొను
సుడిగోరు. దే తంతిమీటుటకు లోహముతోచేసి వ్రేలికి వేసికొనెడుగోరు
సుడియ. దే. తములపాకుల బరువునందు సగము, తుల్లువ

సుడియు. దే. చుట్టిచుట్టిపిచు, చుట్టుకొను
సుడివడు. దే. చుట్టుకొను, కలఁతపడు, చలించు, మూర్ఛిల్లు, చీకాకుపడు
సుడివాలు. దే. చక్రాయుధము
సుడివోవు. దే. వ్యర్థమగు
సుదుము. దే. నూఱుగొట్టెలగుంపు, దివటి
సుణుఁగు. దే. మోసపుచ్చు
సుత. దే. మొదలుకొని
సుత. స. కూఁతురు
సుతనువు. స. కోమలమైన దేహముగల స్త్రీ
సుతము. స పోయఁబడినది, తీయఁబడినది, పుట్టింపఁ బడినది
సుతలము. స. పాతాళలోకము
సుతశ్రేణి. స. ఎలుకచెవిమొక్క
సుతి త. కంఠస్వరాదులకు సహాయమగు తంత్రి మొదలగువాని ధ్వని
సుతికాఁడు. స. సుతిపోయువాఁడు
సుతిని. స. తల్లి
సుతుఁడు. స. కొడుకు, రాజు
సుత్తుమెత్తనివాఁడు. స. సుకుమారుఁడు
సుత్తె, సుత్తియ. దే. ఇనుము మొదలగు వానిని సాగఁగొట్టు సాధనము
సుత్య. స. సోమలతను కొట్టి పిడుచుట, సోమపానము, స్నానము
సుత్రాముఁడు. స. ఇంద్రుఁడు
సుత్వుఁడు. స. యజ్ఞమునందు సోమలతను కొట్టి పిడిచినవాఁడు
సుద. దే. కొన, తుద
సుదతి.స. చక్కనిపలువరుసగల స్త్రీ, ఆఁడుది
సుదర్శనము. స. విష్ణుచక్రము
సుదాయము. స. పెండ్లియందు అల్లునికి ఇచ్చెడి అరణము
సుదూరము. స. మిక్కిలిదవ్వు
సుద్ద. త. తెల్లమన్ను
సుద్దగించు. త. బంగారు లోనగువానిని సుత్తెతో మిట్టపల్లములు లేకశుద్ధపఱచు
సుద్దము. త. నిర్దోషము
సుద్ది. త. వృత్తాంతము, పరిశుద్ధి,మాట, శుచి
సుద్దిగాఁడు. దే. పరిశుద్ధుఁడు
సుద్దిచేయు. త. శుద్ధిపఱచు
సుద్దులకుమారుఁడు. దే. గొల్లసుద్దులు మొదలగునవి చెప్పి జీవించువాఁడు
సుద్దులమారి. దే. ఆకతాయ
సుధ. స. అమృతము, పాలు, సున్నము, జెముడుమొక్క, ఇటిక
సుధర్మ. స. దేవసభ
సుధాంశువు, సుధాకరుఁడు. స. చంద్రుఁడు
సుధాపాణి. స. ధన్వంతరి
సుధి స. విద్వాంసుఁడు
సునాయాసము. స. మిక్కిలి సులభము
సునాసీరుఁడు. స. ఇంద్రుఁడు
సునిషణ్ణకము. స నీరుచెంచలి మొక్క
సున్న. త. అనుస్వారము, అభావము, మణిదోషవిశేషము
సున్నగిల్లు, సున్నగిలు. త. గుండ్రమగు
సున్నపుఁగాయ. దే. సున్నముంచుకొనెడు డబ్బి
సున్నపెట్టు. దే. సున్నను వ్రాయు, వంచించు
సున్నము. త. తెల్లని యొకదినుసు కారపు వస్తువు, చూర్ణము

సున్ని. త. మినుములు లోనగువాని పొడి, నలుఁగుఁ బిండి
సున్నితము. త. కచ్చితము, సరియైనది
సుపక్షము. స. మంచిత్రోవ
సుపర్ణి. స. గరుత్మంతునితల్లి
సుపర్ణము. స. పాలపిట్ట
సుపర్ణుఁడు. స. గరుత్మంతుఁడు
సుపర్వుఁడు స. వేలుపు
సుపాణి. త. ముత్యమునందలి శుభ్రమైన నీరు, శుభ్రమైన నీరుగల ముత్యము
సుపుంసి. స. మంచి భర్తగల స్త్రీ
సుప్తి. స. నిద్ర, తిమ్మిరి
సుప్తుఁడు. స. నిద్రించినవాఁడు
సుప్తోత్థితుఁడు. స. నిద్రనుండిలేచినవాఁడు
సుప్పాణి. త. సుపాణి
సుప్రతీకము. స. ఈశాన్యపు దిక్కునందలి యేనుఁగు, మంచి యవయవములుగలది
సుప్రలాపము. స. మంచిమాట
సుప్రసన్నత. స. ఉల్లాసము, తేట
సుబంతములు. స. నామవాచకపదములు
సుబాణము. దే. ఒకదినుసు ఫిరంగి
సుబ్బు. దే. బయలుపడు
సుబ్రహ్మణ్యుఁడు. స. కుమారస్వామి
సుభగ. స. మనోహరురాలు, భాగ్యవంతురాలు
సుభగము. స. సుందరము, యోగ్యమైనది
సుభగుఁడు. స. భాగ్యవంతుఁడు, అదృష్టవంతుఁడు
సుభద్ర. స. అర్జునుని భార్య
సుభిక్ష. స. ఆరెపువ్వు
సుభిక్షము. స. సులభభిక్షము కలది, మంచి కాలము

సుమంగలి. స. ముత్తయిదువ
సుమనము. స. గోదుమలు [వాఁడు
సుమనస్కుఁడు. స మంచిమనస్సు గల
సుమనస్సు స. పువ్వు, వేలుపు, విద్వాంసుఁడు
సుమనోరజము. స. పుప్పొడి
సుమము. స. పువ్వు
సుమా. దే. చుమీ, సుమీ
సుమాళము. దే. సంతోషాదులవలనఁ గలిగెడుపారవశ్యము, సుఖము, ఆవేశము, అత్యుత్సాహము
సుమాళి. దే. సుమాళముగలవాఁడు
సుమాళించు. దే. సుమాళమునొందు, ఉల్లాసముచే గంతులువేయు
సుముఖత్వము.స.సుముఖత, ప్రసన్నవదనత
సుముఖుఁడు. స. గరుత్మంతుని కొడుకు, విద్వాంసుఁడు, చక్కని ముఖముగలవాఁడు
సుమేరువు. స. మేరుపర్వతము
సుయోధనుఁడు. స దుర్యోధనుఁడు
సుర. దే. గాలిసుడి, గాలి, పెద్ద
సుర.స మద్యము, మద్యపానముచేసెడుగిన్నె
సురంగము. స. సారంగము, కన్నము
సురఁటి, సురఁటీ. దే. వట్రువ, విసనకఱ్ఱ
సురకాని. దే. కానిలో నాల్గవభాగము
సురకోలి. దే. ఒకదినుసు ఫిరంగి
సురగవి. స. కామధేనువు
సురగాలి. దే సుడిగాలి
సురజ్యేష్ఠుఁడు. స. బ్రహ్మ
సురట, సురటి. స. రాగవిశేషము

సురతము. స. స్త్రీపురుషుల కలయిక
సురతాణి. త. ఇంద్రుఁడు, ఇంద్రాణి
సురతుఁడు. స. దయగలవాఁడు
సురదీర్ఘిక. స. ఆకాశగంగ
సురద్విషుఁడు. స. అసురుఁడు
సురనిమ్నగ. స. ఆకాశగంగ
సురపతి. స. ఇంద్రుఁడు
సురపాది. దే. ఒకానొకచెట్టు
సురపున్నాగము. స. సురపొన్నచెట్టు
సురపొన్న. త. ఒకదినుసు పొన్నచెట్టు
సురభి. స. కామధేనువు, ఆవు, అందుగు చెట్టు, బంగారు, వసంతఋతువు, చైత్ర మాసము, సంపెఁగచెట్టు, జాజికాయ మంచివాసనగలది, మనోహరమైనది
సురభితము. స. పరిమళింపఁ జేయఁబడినది
సురభిళము. స. మంచివాసనగలది
సురభీకరించు. స. వాసనగలదానిఁగాఁ జేయు
సురమాయి } దే. మిక్కిలి నల్లనిది
సురమా
సురమాలి. దే. గాలినించిన తలగడ
సురర్షి. స. నారదాదిదేవఋషి
సురలు. స. దేవతలు
సురలోకము. స. స్వర్గము
సురవర్త్మము. స. ఆకాశము
సురస. స. నాగమాత, సర్పాక్షిచెట్టు
సురసము. స. తియ్యనిది
సురళించు. దే. చుట్టు, త్రిప్పు, సురాళించు
సురాచార్యుఁడు. స. బృహస్పతి
సురామండము. స. కల్లుతేట
సురాలయము. స. మేరుపర్వతము

సురాహ్వజము. స. తొగరిమన్ను
సురాళము. దే. కోపావేశము
సురాళించు. దే. దిగఁదుడుచు, నిర్లక్ష్యముతో త్రిప్పిపారవైచు
సురాళింపు. దే. దిగఁదుడుపు
సురిగ. దే. చిన్నకొమ్మ
సురిగి. దే. ఒకానొకచెట్టు
సురియ. త. చురకత్తి
సురియాఁడు. దే. మాలవాఁడు
సురుఁగు. దే. అదృశ్యమగు, పాఱు, జోడగాఁబోవు, చలించు [చెట్టు
సురుగుడు. దే. ఒకానొకఎఱ్ఱచాయచెక్క
సురుడు. దే. దివిటీకిమాఱుగా కాల్చి పట్టుకొనెడు వెలుతురుకట్టెలకట్ట
సురుము. దే. చూర్ణము, పొడి [డు
సురూపుఁడు. స. చక్కనివాఁడు, విద్వాంసుఁ
సురె. త. సురియ
సురెయాఁడు. దే. సురియాఁడు
సురేకారము. దే. ఒకదినుసు ఉప్పు
సురేజ్యుఁడు. స. బృహస్పతి
సురోదము. స. కల్లుసముద్రము
సుఱసుఱ. దే. ప్రక్కటయందగు ధ్వన్యను కరణము
సులభము. స. సుఖముగా లభించునది, సులువు
సులభుఁడు. స. గడుసుమనుష్యుఁడు కాని వాఁడు
సులోచనము. స. ముక్కద్దము
సువర్చల. స. నింగిమిరిచెట్టు
సువర్ణకము. స. జేలచెట్టు
సువర్ణము. స. బంగారు, మాడ, ధనము, ఒక పువ్వు, మంచివర్ణముగలది

సువల్లి. స. కాదుగచ్చేచెట్టు
సువహా. స. అందుగుచెట్టు, నల్లవావిలిచెట్టు, వీణ, సుఖముగ మోవఁదగినది
సువారము. త. వంట
